ఖుర్‌ఆన్ అవగాహనం

7. అల్ ఆరాఫ్ - 12. యూసుఫ్

సంపుటం-3

تفہیم القرآن

مولانا سیّد ابوالاعلیٰ مودودیؒ

(۷) الاعراف — (۱۲) یوسف

(Telugu Version)

Blank

ఖుర్‌ఆన్ అవగాహనం

6 అల్ ఆరాఫ్ - 12 యూసుఫ్

(మూడవ సంపుటం)

తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మతుల్లాహి అలైహి)

తెలుగు రూపం : ఎస్.ఎమ్. మలిక్

TRUST

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డు)

సందేశభవనం, లక్కడ్‌కోట్, ఛత్తాబజార్, హైదరాబాద్ - 500 002.

ఫోన్ : 040-24576237, 24564583

QUR'AAN AVAGAAHANAM (Volume-III)
(Al Araaf to Yousuf)
Tafheemul Qur'aan (Telugu – Volume-III)

TIP Series No. 249

Urdu Rendering : Maulana Sayyid Abul A'la Maududi

Telugu Version : S.M. Mallick

All Rights Reserved with Publishers

First Edition : November, 2010

Copies : 2000

Hadya : Rs.250-00

ISBN : 978-81 - 88241 - 99 - 6

Published by : **Telugu Islamic Publications Trust (Regd.)**
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +40 24576237
E-mail : tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

విషయ సూచిక

	మనవి	....	vii
1.	అల్ ఆరాఫ్	....	01
2.	అల్ అన్‌ఫాల్	....	97
3.	అత్ తౌబా	....	139
4.	యూనుస్	....	223
5.	హూద్	....	279
6.	యూసుఫ్	....	329
	విషయ అనుక్రమణిక (Index of Subjects)	....	385

చిత్రపటాల పట్టిక

1.	చిత్రపటం - 1	....	48
2.	చిత్రపటం - 2	....	64
3.	చిత్రపటం - 3	....	102
4.	చిత్రపటం - 4	....	106
5.	చిత్రపటం - 5	....	108
6.	చిత్రపటం - 6	....	142
7.	చిత్రపటం - 7	....	298
8.	చిత్రపటం - 8	....	334

పాఠకులకు సూచన

- దివ్యఖుర్‌ఆన్‌ని సూరాల (అధ్యాయాల) వారీగా విభజించడంతోపాటు, నెల రోజుల్లో పారాయణం చేయటానికి అనువుగా దాదాపు సమానమయిన 30 భాగాలు (జుజ్‌లు)గా కూడా విభజించడం జరిగింది. సంబంధిత భాగం సంఖ్య పేజీ క్రింది భాగాన ఎడమ ప్రక్కగా సూచించడం జరిగింది.

- సూరాలను ఆయత్‌లతోపాటు 'రుకూ'లుగా కూడా విభజించడం జరిగింది. అరబీ మూలంలో ఆయత్‌ల నెంబర్లు ఆయత్ ముగిసిన తరువాత వృత్తంలో (۴) సూచించడం జరిగింది. అలాగే రుకూల సంఖ్యల అరబీ మూలం ఉన్న చోట మార్జిన్‌లో ఇలా ع² సూచించడం జరిగింది.

- మూలానువాదంలో మౌలానా మౌదూది విషయాన్నిబట్టి విభజించిన పేరాగ్రాఫ్‌ల క్రమాన్ని పాటించడం జరిగింది.

- మూలానువాదంలో ప్రారంభంలో ఉన్న అంకెలు సంబంధిత పేరాలోని ఆయత్‌ల నెంబర్లు.

- 'రుకూ' ముగిసిన చోట మూలానువాదంలో సంబంధిత నెంబరు ఇలా (۶²) సూచించడం జరిగింది.

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

ఈ కాలంలో ఖుర్‌ఆన్ అవగాహనం

'ఖుర్‌ఆన్ అవగాహనం' మూడవ సంపుటం అందజేస్తూ ఆనందంగా ఉంది. ప్రామాణిక వ్యవహార భాషలో 'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్' తెలుగు అనువాదాన్ని అందజేసే ప్రయత్నమే 'ఖుర్‌ఆన్ అవగాహనం'. ఈ సంపుటంలో ఆరు సూరాలున్నాయి. వీటిలో చర్చించిన విషయం, వాటి భాష్యం, ఖుర్‌ఆన్ అధ్యయనానికి, ఇస్లామ్ అవగాహనకు, ఇస్లామీయ బోధన పట్ల సందేహ నివృత్తికి ఎంతో తోడ్పడగలవని ఆశిస్తున్నాను. నేడు 21వ శతాబ్దిలో ఇస్లామ్ మరోసారి ప్రశ్నార్థకమయి ప్రపంచం కళ్ళెదుట నిలిచింది. ఇస్లామీయ సందేశాన్ని గురించి ఏమీ ఎరుగని వారు సయితం ఇస్లామ్ బోధనల పట్ల నిరాధారమయిన అభిప్రాయాల వెల్లడికి అర క్షణం కూడా సంకోచించడం లేదు, ఆక్షేపణలు, అభ్యంతరాలు లేవనెత్తడానికి ఏ మాత్రం జంకడంలేదు. ఇలా జరగటం మొదటిసారి కాదు, వెనుకటికి కూడా అనేక మంది ఖుర్‌ఆన్ పట్ల, దాని బోధనల పట్ల, దాన్ని ప్రపంచానికి అందజేసిన దేవుని అంతిమ ప్రవక్త మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) జీవితం, ఆయన ప్రవేశపెట్టిన విధానాల పట్ల అసంఖ్యాకమయిన ఆశంకలు, పరస్పరం విరుద్ధమయిన అనుమానాలు వెలిబుచ్చారు.

నేడు కూడా అటువంటి పెద్ద మనుషుల శిష్యగణం తమ గురువులకన్నా రెండాకులు ఎక్కువే చదువుకున్న వారు, విషయాన్ని నిష్పక్షపాత దృష్టితో అధ్యయనం చెయ్యడానికి బదులు విషం కక్కడానికే ప్రాధాన్యతనిస్తున్నారు. ఏ విషయాన్నయినా చిత్తశుద్ధితో కూలంకషంగా అర్థం చేసుకునే కృషి అంటూజరిగిన తరువాత కూడా ఏవయినా అనుమానాలు మిగిలి ఉంటే వాటి నివృత్తి కొరకు ప్రశ్నించడం, అభ్యంతరాలు లేవనెత్తడం భావ్యంగా ఉంటుంది, సమంజసంగానూ ఉంటుంది. కాని అటువంటి ప్రయత్నం ఏదీ చెయ్యకుండానే వినికిడి సమాచారం ఆధారంగా లేదా తమ పాశ్చాత్య గురువులు వెలిబుచ్చిన అభిప్రాయాల ప్రాతిపదికగా ఎన్నదగ్గ మేధావులుగా చెలామణి అయ్యే పెద్దలు కూడా సహేతుక సంవాదాన్ని వదలి అవహేళనా పరిభాషను, అసంతులిత వాదనను ఆశ్రయించడం ఎంతయినా గర్హనీయం.

పైన ప్రస్తావించినటువంటి వాదనల్లో కొన్నింటికయినా, ఈ సంపుటంలో సమంజసమయిన, సాధికారమయిన సమాధానాలు లభిస్తాయని నేను హామీనిస్తున్నాను. ఈ ఉద్గ్రంథ రచయిత, ప్రఖ్యాత ఖుర్‌ఆన్ వ్యాఖ్యాత మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూదీ అనుసరించే భావ ప్రకటనా శైలిలో సాధారణత్ణ సహేతుకత కొట్టవచ్చినట్టు కానవస్తుంది. ఆయన ఏ విషయాన్ని చర్చించినా చారిత్రక, గ్రాంథిక ఆధారాలను పేర్కొనడంతోపాటు సహేతుక చర్చా విధానాన్ని ప్రముఖంగా అవలంబిస్తారు. ఆయన వ్యతిరేకులు, ఆయనతో ఏ కారణంవల్లనయినా విభేదించ గలరేమో కాని ఆయన ముందుంచిన ఆధారాలను కాదనలేరు. ఆయన చేసే సహేతుక చర్చకు తలవంచవలసిందే. అందువల్లనే మౌలానా మౌదూదీ అందజేసిన ఇస్లామీయ వాఙ్మయం ద్వారా బహుధా ప్రయోజనం పొందినా

వారు ఆయనపైన, ఆయన శైలిపైన బురద చల్లడానికే ప్రయత్నిస్తారు. ఆయన వ్రాసిన అసంఖ్యాక గ్రంథాలను సరిగ్గా అర్థం చేసుకోకుండానే వాటి పట్ల ప్రజల్లో అపనమ్మకాన్ని పుట్టించడానికి సన్నద్ధులవుతున్నారు. ఈ ధోరణి సర్వత్రా ఖండనీయం.

నేడు ఒక వాస్తవాన్ని ప్రపంచం తన చర్మచక్షువులతో దర్శించగలుగుతోంది. ప్రపంచంలో ఎల్లెడలా, అన్ని వర్గాల్లోనూ, విభిన్న జీవన దృక్పథాలనాశ్రయించిన వారిలోనూ తీవ్రవాదం, ఉగ్రవాదం, పొడసూపుతోంది. దీనికి విభిన్న పరిస్థితులు, విభిన్న పూర్వరంగాల దృష్టా విభిన్న కారణాలున్నాయి. విభిన్న జన సముదాయాల్లో పేరుకుపోయిన అసంతృప్తి, ఆకాంక్షలు ఈ ధోరణుల నేపథ్యంలో పనిచేస్తూ ఉండవచ్చు. కాని నేడు ఏ చోట తలెత్తిన ఉగ్రవాదానికయినా ఇస్లామ్ మూలగ్రంథం ఖుర్‌ఆన్ కారణమని, అది ప్రతిపాదించిన 'జిహాద్' భావనే దీనంతటికీ మూలమని వాదించే ప్రబుద్ధులు లేకపోలేదు. ముఖ్యంగా ముస్లిమ్ దేశాలలో ప్రబలుతున్న అతివాద ధోరణుల వెనక ఈ భావనే పని చేస్తోందని, ఈ శతాబ్దిలో ఈ భావనను ఉత్తేజపరచిన ప్రముఖ ఇస్లామీయ తత్వవేత్త మౌలానా మౌదూదీ భూమిక ఇందులో ప్రధానమయిందని వాదించేవారూ తక్కువ కారు. గత దశాబ్ది కాలమంతా ఈ వాదనను రుజువు చెయ్యడానికే ఇస్లామ్ విరుద్ధ మేధావి వర్గం, పాశ్చాత్యులు, వారి ప్రాచ్య శిష్యగణం నిమగ్నులయి ఉన్నారు.

ఈ వాదనల ఫలితంగా ప్రపంచంలో అంతటా, పాశ్చాత్య దేశాలలో ప్రముఖంగా ఇస్లామ్ పట్ల ఆసక్తి జనించింది. ఖుర్‌ఆన్ అధ్యయనం పట్ల తీవ్రమయిన అభిరుచి ఉత్పన్నమయింది. అలా అధ్యయనం చేసిన వారు విశాల హృదయంతో, ఎటువంటి పక్షపాత బుద్ధి ప్రదర్శించకుండా ఇస్లామ్ స్వీకరించడానికి ఉద్యుక్తులవ సాగారు. నేడు యూరపులో, అమెరికాలో పరదా వ్యవస్థకు వ్యతిరేకంగా చెలరేగిన ఉద్యమం కూడా విలోమ ప్రతిఫలాలనే అందజేస్తోంది.

ఇలా ఇస్లామ్ విరుద్ధ దుష్ప్రచారం బెడిసికొట్టగా మరో ఎత్తుగడ వారు వేశారు. గత శతాబ్దిలో వెలుగులోకి వచ్చిన మౌదూదీ గారి ఇస్లామీయ వాఙ్మయం మరుగునపడి ఉన్న ఇస్లామ్ నిజరూపాన్ని, నిజ నిర్వచనాన్ని ప్రపంచం ముందు ప్రస్ఫుటపరచిన ఆయన రచనలు, ముఖ్యంగా ఆయన ఆధునిక శాస్త్రీయ పరిభాషలో అందజేసిన ఖుర్‌ఆన్ వ్యాఖ్యాన గ్రంథం తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్‌లోనే అసలు 'చెడుగు' ఉందన్న వాదనను బలంగా ప్రవేశపెట్టారు. మరీ మొండిగా, తాలిబాన్ల పుట్టుక కూడా ఈ లిటరేచర్ వల్లనే జరిగిందన్న పిడివాదం వినిపించసాగారు. అందువల్ల అసలుకే ఎసరుపెడితే అంతా సవ్యంగా రూపుదాల్చుతుందని ఈ సాహిత్యానికి వ్యతిరేక ప్రచారం ముమ్మరంగా సాగింది. ఫలితాలు కూడా అక్కడక్కడ, పాశ్చాత్యుల శిష్యులు అధికారంలో ఉన్నచోట కనిపించసాగాయి.

కాని వాస్తవం ఏమిటంటే, అనుక్షణం విజ్ఞాన విస్ఫోటనం సంభవిస్తున్న నేటి యుగంలో ఏ వాదననయినా ఎవరూ గుడ్డిగా (taken for granted) గా స్వీకరించడానికి సిద్ధంగా లేరు. నేటి యువత ప్రతి వాదననూ ప్రశ్నిస్తోంది. స్వయంగా అర్థం చేసుకుని నిర్ణయానికి రావాలని కోరుకుంటోంది. ఇటువంటి నిష్కపట సహృదయుల కొరకే ప్రస్తుత గ్రంథం, ఈ తెలుగు సాహిత్య ప్రచురణ. తెలుగు పాఠకులు నిష్పక్షపాత దృష్టితో ఇస్లామ్ అధ్యయనం చేస్తారన్న అభిమానపూర్వకమయిన మనస్సుతో, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ ఈ కృషి చేస్తోంది. పాఠకులు సాదరంగా ఆహ్వానిస్తారని ఆశిస్తోంది.

హైదరాబాద్
1-8-2010

- ఎస్.ఎమ్. మలిక్

7. అల్ ఆరాఫ్

الأعراف

ప్రవేశిక

7. అల్ ఆరాఫ్

పేరు: ఈ సూరా పేరు ఆరాఫ్ అని పెట్టడానికి కారణం ఇందులోని 46, 47వ ఆయత్‌లలో ఆరాఫ్, అస్‌హాబుల్ ఆరాఫ్ అనే పదాల ప్రస్తావన రావడమే. ఇది 'ఆరాఫ్ సూరా' అంటే అర్థం ఇందులో 'ఆరాఫ్'ని గురించి ప్రస్తావన ఉంది అన్నమాట.

అవతరణ సందర్భం : ఇందులో వచ్చిన విషయాలను పరిశీలిస్తే దీని అవతరణ కాలం కూడా దాదాపు అన్‌ఆమ్ సూరా కాలమే అని అతి స్పష్టంగా బోధపడుతుంది. అయితే మొదట అవతరించింది ఈ సూరానా లేదా ఆ సూరానా అన్నది ఇదమిత్థంగా చెప్పడం కష్టం. కాని ప్రసంగం ధోరణిని బట్టి ఇది ఆ కాలానికి సంబంధించిందే అన్నది మటుకు తేటతెల్లమవుతుంది. కనుక దీని చారిత్రక పూర్వరంగాన్ని అర్థం చేసుకునేందుకు మేము వ్రాసిన అన్‌ఆమ్ సూరా ప్రవేశికను ఒకసారి చూసుకుంటే సరిపోతుంది.

చర్చనీయాంశాలు: ఈ సూరా ప్రసంగానికి ప్రధాన విషయం దైవదౌత్య సందేశం. సంబోధితుల్ని, దైవం నియమించి పంపిన సందేశహరుని అనుసరించమని సమాయత్తపరచడమే మొత్తానికి ఉద్దేశ్యం. అయితే ఈ సందేశంలో ఎక్కువపాలు, 'ఇన్జార్' (హెచ్చరిక, భయంగొలిపే) అంశమే కానవస్తుంది. ఎందుకంటే సంబోధితులయిన వారిని (మక్కా జనుల్ని) బోధపరుస్తూ ఎంతో కాలం దాటిపోయింది. వారి బండ వినికిడి, మంకుతనం, వ్యతిరేకత, మూర్ఖత్వాలు అవధులు దాటిపోయాయి. వారిని సంబోధించడం ఆపివేసి ఇతరుల వైపునకు మరలే ఆదేశాలు అనతి కాలంలోనే దైవప్రవక్తకు జారీ కాబోతున్నాయి. అందువల్ల బోధపరిచే శైలిలో దైవ దౌత్యాన్ని స్వీకరించాలన్న సందేశం ఇవ్వబడింది. దానితో పాటు, మీరు మీవద్దకు వచ్చిన దైవప్రవక్త పట్ల అవలంబిస్తున్న వైఖరిని మీకు పూర్వపు జాతులు తమ ప్రవక్తల పట్ల అవలంబించి, ఘోరమయిన పరిణామాన్ని చవిచూశాయి అని తెలుపడం జరిగింది. పైగా వీరిపైన వాదన పూర్తికావస్తున్నందున ప్రసంగం చివరలో సందేశాన్ని వారి వైపు నుంచి గ్రంథ వహుల వైపునకు మరల్చడం జరిగింది. ఒకచోటనయితే ప్రపంచ ప్రజలనందరినీ సంబోధించడమూ జరిగింది. ఇది, 'హిజ్రత్' ఇక సమీపిస్తోందనడానికి సంకేతం. ఇంకా, ప్రవక్త తన సమీప ప్రజలనే సంబోధించే కాలం అంతమవుతోందనడానికి కూడా ఇది సంకేతం.

ప్రసంగం మధ్యలోనే సంబోధన యూదుల వైపునకు మరలడం వల్ల దైవదౌత్య సందేశానికి సంబంధించిన మరోకోణాన్నీ విశదపరచడం జరిగింది. అంటే దైవ సందేశహరుని విశ్వసించిన తరువాత ఆయనపట్ల ద్వంద్వ వైఖరినవలంబించడం, విధేయతా ప్రమాణం చేసిన తరువాత దాన్ని భంగపరచడం, సత్యాసత్యాల వ్యత్యాసం తెలుసుకున్న తరువాత అసత్యారాధనలో మునిగి ఉండటం-వీటి పరిణామం ఏమవుతుందో అన్న విషయాన్నీ విశదపరచడం జరిగింది.

సూరా చివరలో ప్రవక్త (స)కు, ఆయన సహచరులకు ప్రచార విజ్ఞతకు సంబంధించిన కొన్ని ముఖ్యహితవులు గరపడం జరిగింది. ప్రత్యేకంగా విరోధులు రగుల్కొలిపే ఆగ్రహావేశాలకు, దౌర్జన్యాలకు ప్రతిగా సహనాన్నీ, సంయమనాన్నీ పాటించాలని, భావోద్రేకాలకు లోనయి అసలు లక్ష్యానికి హాని కలిగించే ఏ చర్యకూ పాల్పడరాదని ఉపదేశించడం జరిగింది.

ايَاتُهَا ٢٠٦ (٧) سُوْرَةُ الْاَعْرَافِ مَكِّيَّةٌ (٣٩) رُكُوْعَاتُهَا ٢٤

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓصٓ ۝١ كِتٰبٌ اُنْزِلَ اِلَيْكَ فَلَا يَكُنْ فِيْ صَدْرِكَ حَرَجٌ مِّنْهُ لِتُنْذِرَ بِهٖ وَذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ۝٢

اِتَّبِعُوْا مَآ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ وَلَا تَتَّبِعُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ۭ قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ۝٣

206 ఆయత్‌లు | 7. అల్ ఆరాఫ్ | మక్కా అవతరణ | 24 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 2 అలిఫ్, లామ్, మీమ్, సాద్. ఇదొక పుస్తకం, నీకు అవతరింపజెయ్యడం జరిగింది.[1] కనుక ముహమ్మద్, నీ హృదయంలో దీనిపట్ల ఎలాంటి జంకు కలగరాదు.[2] దీని ఉద్దేశ్యం, నీవు దీని ద్వారా (తిరస్కారుల్ని) హెచ్చరించాలన్నది, విశ్వసించిన వారికి ఇది జ్ఞాపన కాగలగాలన్నదీను.[3]

3 జనులారా, మీ ప్రభువు వద్ద నుండి మీకు అవతరించిన దాన్ని అనుసరించండి, ఆయన్ని వదలి ఇతర సంరక్షకులను అనుసరించకండి.[4] – కాని మీరు హితవును స్వీకరించడం బహుస్వల్పం.

1. పుస్తకం అంటే ఉద్దేశ్యం ఇదే, ఆరాఫ్ సూరా.

2. అంటే ఎలాంటి జంకు గొంకు లేకుండా దీన్ని జనులకు చేరవేయి, విరోధులు దీన్ని ఏ విధంగా సత్కరిస్తారో అన్న విషయాన్ని ఎంతమాత్రం లెక్కచెయ్యకు. వారికి కోపం వస్తే, రానీ, వారు అవహేళన చేస్తే, చేయనీ; రకరకాల మాటలల్లితే అల్లనీ; శత్రుత్వంలో మరింతగా పెచ్చరిల్లితే, అలాగే కానీ; నీవు మటుకు నిరాఘాటంగా ఈ సందేశాన్ని అందజెయ్యి, దీని ప్రచారంలో ఎంతమాత్రం వెనుదీయకు.

మూలంలో ప్రయోగించిన حَرَجٌ **'హరజున్'** అనే పదానికి మేము అనువాదంలో 'జంకు' అనే పదం వాడాము. నిఘంటువు ప్రకారం హరజున్ అంటే దాటనలవికాని దట్టని అడవి అని అర్థం. మనసులో 'హరజ్' కలగటం అంటే విరోధం, ప్రతిఘటనల మధ్య తన దారి తిన్నగా లేకపోవటం చూసి మనిషి హృదయం ముందుకు సాగకుండా ఆగిపోవడమని అర్థం. ఇదే విషయాన్ని చెబుతూ దివ్యఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల "ఎద కుంచించుకుపోవడం" అన్న పదం ప్రయోగించి ఈ అర్థం వ్యక్తం చెయ్యడం జరిగింది. ఉదాహరణకు:

وَلَقَدْ نَعْلَمُ اَنَّكَ يَضِيْقُ صَدْرُكَ بِمَا يَقُوْلُوْنَ (الحجر، آیت ۹۷)

"ముహమ్మద్ మాకు తెలుసు, వీరు చెప్పేమాటలకు నీ ఎద కుంచించుకుపోతుందని." (అల్ హిజ్ర్:97) అంటే నీకు ఆందోళన కలుగుతుంది – ఇలా మంకుగా మొండిగా వ్యవహరించే వారిని సన్మార్గానికి తీసుకురావడం ఎలా సాధ్యమోనని.

فَلَعَلَّكَ تَارِكٌۢ بَعْضَ مَا يُوْحٰٓى اِلَيْكَ وَضَاۗىِٕقٌۢ بِهٖ صَدْرُكَ اَنْ يَّقُوْلُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ كَنْزٌ اَوْ جَاۗءَ مَعَهٗ مَلَكٌ (ہود، آیت ۱۲)

"అలాంటప్పుడు, నీకు వహీ చేసిన దానిలో నుంచి ఏదయినా వదలివేయడం జరగదు కదా, నీ సందేశానికి బదులుగా 'ఇతనికై ఏదయినా నిధి ఎందుకు దిగిరాదు, ఇతని వెంట ఒక దైవదూత ఎందుకు రాలేదు' అని పలికే వీరి మాటలకు నీ ఎద కుంచించుకు పోవడం లేదుకదా?" (హూద్:12)

3. భావమేమంటే ఈ సూరా అసలు ఉద్దేశ్యమయితే హెచ్చరిక చెయ్యడం. అంటే జనులు దైవ సందేశహరుని సందేశాన్ని స్వీకరించకపోతే కలిగే పర్యవసానాలను గురించి భయపెట్టడం, ప్రమత్తతకు లోనయి ఉన్న వారిని హెచ్చరించడం, జాగరూక

وَكَمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا فَجَآءَهَا بَاْسُنَا بَيَاتًا اَوْهُمْ قَآئِلُوْنَ ۝ فَمَا
كَانَ دَعْوٰىهُمْ اِذْ جَآءَهُمْ بَاْسُنَآ اِلَّآ اَنْ قَالُوْٓا اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ۝

4 – 5 ఎన్నో జనావాసాలను మేము అంతమొందించాము. వారిపైన మా విపత్తు అకస్మాత్తుగా రాత్రి వేళ విరుచుకుపడింది; లేదా పట్ట పగలే, వారు విశ్రమిస్తూ ఉండగా వచ్చేసింది. మా ఉపద్రవం వారి మీదికి వచ్చేసినప్పుడు విభ్రాంతితో వారు పలికిన మాట – వాస్తవంగానే మేము అన్యాయవర్తనులము – అన్నదొక్కటే తప్ప మరేదీ కాదు.[5]

పరచడం. పోతే విశ్వాసులకు ఇది ఒక (జ్ఞాపన) 'గుర్తు చెయ్యడం' వంటిది. ఇది ఒక అనుబంధ ప్రయోజనం. ఈ ప్రయోజనం, హెచ్చరిక వల్ల దానంతట అదే సంప్రాప్తిస్తుంది.

4. ఇది ఈ సూరాలోని ప్రధాన విషయం. ఈ ప్రసంగంలో అందజేసిన అసలు సందేశం ఇదే – 'మానవునికి ప్రపంచంలో జీవించడానికి అవసరమయిన పథనిర్దేశన కోసం, మార్గదర్శనం కోసం, తన గురించి, ఈ విశ్వాన్ని గురించిన యదార్థాన్ని, తన ఉనికికి గల ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని, అర్థం చేసుకునేందుకు కావలసిన జ్ఞానం కోసం, తన నైతికత, సభ్యతా సంస్కృతులు, సామాజిక నాగరికతల్ని సరయిన పునాదులపైన నెలకొలుపుకునేందుకు అవసరమయిన సూత్రాల కోసం – వీటన్నింటి కొరకు మానవుడు కేవలం విశ్వప్రభువయిన అల్లాహ్‌నే తన మార్గదర్శకునిగా స్వీకరించాలి; ఆయన తన సందేశహరుల ద్వారా పంపిన మార్గబోధననే అనుసరించాలి. అల్లాహ్‌ను కాదని ఇతర మార్గదర్శకుల వైపునకు మరలడం, వారి మార్గదర్శకత్వానికి తనను అర్పించుకోవడం మౌలికంగా మానవుడవలంబించే దుష్ట విధానం. అది సదా వినాశకరంగానే పరిణమించింది. నిత్యం వినాశకరంగానే పరిణమిస్తుంది.

ఎవరి మార్గదర్శకత్వాన్ని మానవుడు అనుసరిస్తాడో వారిని సూచించడానికి ఇక్కడ 'సంరక్షకులు' అన్నపదం ప్రయోగించడం జరిగింది. మానవుడు తన నోటితో ఆ సంరక్షకుని సంకీర్తన, స్తోత్రగానం చేసినా లేదా అతనిపై దూషణల వర్షం కురిపించినా, అతని సంరక్షణను తాను కోరుతున్నట్లు అంగీకరించినా లేదా గట్టిగా దాన్ని ఖండించినా వాస్తవానికి తాను ఎవరిని అనుసరిస్తాడో వారిని అతను కూడా తన సంరక్షకునిగానే భావిస్తాడు. (మరిన్ని వివరాలకు చూడండి, అష్షూరా: పాదసూచి, 6)

5. అంటే మీ గుణపాఠానికి ఇతర జాతుల దృష్టాంతాలు ఉన్నాయి. అవి దైవ మార్గనిర్దేశనను కాదని, తోటిమానవులు, షైతానుల మార్గదర్శనలో ముందుకుసాగాయి. కడకు అవి ఎంతో అనర్థం పాలయి, వాటి ఉనికే భరింపరాని అభిశాపమయి పోగా, దైవ శిక్ష వచ్చి ఆ మాలిన్యాన్ని దూరం చేసి ప్రపంచాన్ని ప్రక్షాళించింది.

చివరి వాక్యం ఉద్దేశ్యం, రెండు విషయాల పట్ల హెచ్చరించడం. ఒకటి, సరిదిద్దుకునే గడువు దాటిపోయిన తరువాత ఎవరయినా సరే స్పృహలోకి వచ్చి తన తప్పిదాన్ని ఒప్పుకోవడం నిష్ప్రయోజనం. ప్రమత్తతకు లోనయి, దైవం ఇచ్చిన వ్యవధిని విలాసాలలో వ్యర్థం చేసే, సత్య సందేశకుల పిలుపును పెడచెవిన పెట్టే వ్యక్తి అయినా, జాతులయినా, అల్లాహ్ పట్టు తమపై పటిష్ఠమయినప్పుడు స్పృహలోకి వస్తే వారు పరమ మూర్ఖులు. రెండు, వ్యక్తుల జీవితాల్లోనూ, జాతుల జీవితాల్లోనూ సంభవించిన ఉదాహరణలు ఒకటీరెండు కాదు, అసంఖ్యాకమయినవి మీ ముందున్నాయి. ఒకరి దౌష్ట్యాల పాత్ర పొంగి పోయినప్పుడు, తమ గడవు సరిహద్దుకు వారు చేరుకున్నప్పుడు, దైవం పట్టు అకస్మాత్తుగా వచ్చి పట్టుకుంటుంది. ఒకసారి ఆ పట్టులోకి వచ్చేసిన తరువాత దాన్నుండి తప్పించుకునే దారి ఏదీ దొరకదు. చరిత్రలో ఒకసారీ రెండుసార్లూ కాదు వందల సార్లు, వేలసార్లు ఇదే జరిగినప్పుడు మనిషి అదే తప్పును మాటిమాటికీ చేస్తూ పోయే అవసరమేమిటి? స్పృహలోకి వచ్చేందుకు చివరి ఘడియకై నిరీక్షించడం దేనికి? అప్పుడు స్పృహలోకి వచ్చినా నిరాశ నిస్పృహలు, దుఃఖం తప్ప ఏ ప్రయోజనమూ ఉండదే?

فَلَنَسْـَٔلَنَّ الَّذِيْنَ اُرْسِلَ اِلَيْهِمْ وَلَنَسْـَٔلَنَّ الْمُرْسَلِيْنَ ۝ فَلَنَقُصَّنَّ عَلَيْهِمْ بِعِلْمٍ وَّمَا
كُنَّا غَآئِبِيْنَ ۝ وَالْوَزْنُ يَوْمَئِذِ ِالْحَقُّ ۚ فَمَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝
وَمَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ بِمَا كَانُوْا بِاٰيٰتِنَا يَظْلِمُوْنَ ۝

6 – 9 కాగా, మేము ఎవరి వద్దకు సందేశహరుల్ని పంపామో వారిని ప్రశ్నించడం తథ్యం,[6] సందేశ హరుల్ని కూడా ప్రశ్నించడం జరుగుతుంది (వారు సందేశాన్ని అందజేసే విధిని ఏ మేరకు నిర్వర్తించారో, వారికి దాని సమాధానం ఏమని లభించిందో అని).[7] తరువాత స్వయంగా మేము, పూర్తి ఎరుకతో జరిగిన వృత్తాంతాన్నంతటినీ వారి ముందుంచుతాము – మేమేమన్నా అక్కడ లేకుండా పోయామా? ఆ రోజున బరువు ఒక్కటే నిజమయిన సత్యంగా అలరారుతుంది.[8] ఎవరి త్రాసు పళ్ళెరాలు భారంగా ఉంటాయో వారే సాఫల్యం సాధిస్తారు. మరెవరి పళ్ళెరాలు తేలికగా ఉంటాయో వారే తమ్ము తాము నష్టపరచుకున్న వారవుతారు.[9] ఎందుకంటే వారు మా వచనాల పట్ల అక్రమంగా వ్యవహరించేవారు.

6. ప్రశ్నించడం అంటే ప్రళయ దినాన ప్రశ్నించడం అన్నమాట. దుష్టలయిన వ్యక్తులపైనా, జాతులపైనా ప్రపంచంలో వచ్చే విపత్తు నిజానికి వారి చేష్టలకు మందలింపు కాదు, అది వారి అపరాధాలకు పూర్తి శిక్ష కూడా కాదు. అది కేవలం, ఒక అపరాధి తప్పించుకు తిరుగుతూ ఉంటే అకస్మాత్తుగా పట్టుకుని మరింత దౌర్జన్యం, ఉపద్రవం సృష్టించే అవకాశాలు అతని చేజిక్కకుండా చెయ్యడం లాంటిది. మానవ చరిత్ర ఇలాంటి అనేక నిర్బంధాల ఉదాహరణలతో నిండి ఉంది. ఈ ఉదాహ రణలు కూడా, మానవుడిని ఇష్టమయినట్లు వ్యవహరించే కళ్ళెం లేని గుర్రంలా వదలలేదనడానికి స్పష్టమయిన నిదర్శనాలు. పైన మరో శక్తి వుంది; అది అతన్ని ఒక ప్రత్యేక హద్దు వరకు విడుపు నిస్తుంది; అతను తన దౌష్ట్యాలను మానుకోవాలని హెచ్చ రికల తరువాత హెచ్చరికలు చేస్తుంది; అతను ఏ విధంగానూ మానుకోకపోతే అతన్ని అకస్మాత్తుగా పట్టుకుంటుంది. ఎవరయినా ఈ చరిత్ర అనుభవాన్ని కాస్త పరిశీలిస్తే ఎంతో సులువుగా ఒక నిర్ణయానికి వస్తాడు. ఈ విశ్వాన్ని పరిపాలించే విరాట్ ప్రభువు, ఈ నేరస్థులందరికై న్యాయస్థానం ఏర్పరచి, వారు తమ చేష్టలకు జవాబు చెప్పుకునే వీలు కల్పించి, విచారణ జరిపే ఒక సమయాన్ని తప్పకుండా నిర్ధారించి ఉంటాడు. ఈ కారణంగానే ప్రాపంచిక శిక్షను ప్రస్తావించిన ఆయత్‌ను తరువాతి ఆయత్‌తో 'కాగా' అన్న పదంతో కలిపివెయ్యడం జరిగింది. అంటే ఈ ప్రాపంచిక శిక్ష మాటిమాటికీ సంభవిం చడం, పరలోక విచారణ తప్పక జరుగుతుందనడానికి ఒక గట్టి నిదర్శనమన్నమాట.

7. దీనివల్ల తెలిసేదేమిటంటే పరలోక విచారణ పూర్తిగా దైవదౌత్యం ఆధారంగానే జరుగుతుంది. ఒకవైపున దైవ సందేశహరుల్ని, 'మీరు మానవాళి వరకు దైవ సందేశాన్ని చేరవెయ్యడానికి ఏమేమి చేశార'ని అడగటం జరుగుతుంది. మరో వైపున ఎవరెవరి వరకు దైవ సందేశహరుల సందేశం చేరిందో వారినందరినీ, ఆ సందేశం పట్ల మీ వైఖరి ఎలా ఉండిందని అడగటం జరుగుతుంది. ఏ వ్యక్తి, ఏ జాతికయితే ప్రవక్తల సందేశం అందలేదో వారిని గురించి, వారి కేసుకు తీర్పుచెప్పే విధానం గురించి ఖుర్‌ఆన్ మనకు ఏమీ తెలుపదు. ఈ విషయంలో అల్లాహ్ తన తీర్పును భద్రపరచి ఉంచాడు. కానీ ఏ వ్యక్తులు, ఏ జాతులకయితే ప్రవక్తల సందేశం అందినదో వారిని గురించి ఖుర్‌ఆన్ స్పష్టంగా చెబుతోంది – వారు తమ తిరస్కారం, నిరాకరణ, అపరాధం, అవిధేయతలకు ఎలాంటి సంజాయిషీని, వాదనను ముందుంచలేరు. నిరాశ, నిస్పృహ, ఆవేదనలతో చేతులు నులుముకుంటూ నరకానికి పోవడం తప్ప వారి ముగింపు మరోలా ఉండబోదు.

8. దీని భావమేమిటంటే ఆ రోజున దేవుని న్యాయ త్రాసులో

وَلَقَدْ مَكَّنّٰكُمْ فِي الْاَرْضِ وَ جَعَلْنَا لَكُمْ فِيْهَا مَعَايِشَ ؕ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ۝١٠ وَلَقَدْ خَلَقْنٰكُمْ
ثُمَّ صَوَّرْنٰكُمْ ثُمَّ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ ۖ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ؕ لَمْ يَكُنْ مِّنَ السّٰجِدِيْنَ ۝١١

10 మేము పృథ్విపైన మిమ్మల్ని అధికారాలతో సహా వసింపజేశాము, ఇక్కడ మీ కొరకు జీవనసామగ్రిని పొందుపరిచాము; కాని మీరు కృతజ్ఞులవడం బహుస్వల్పం. (ع 1)

11 - 17 మేము మీ సృజనను ప్రారంభించాము, తరువాత మీ రూపాన్ని సరిదిద్దాము, అప్పుడు దైవదూతలకు చెప్పాము, ఆదమ్‌కు సజ్దా చెయ్యండని.[10] ఈ ఆదేశానుసారం అందరూ సజ్దా చేశారు. కాని ఇబ్లీస్, సజ్దా చేసే వారితోపాటు చేరలేదు.

'బరువూ', 'సత్యం' ఈ రెండు సమానార్థకాలయి ఉంటాయి. సత్యం తప్ప మరేదీ అక్కడ బరువుగలదయి ఉండదు. బరువుగలదొక్కటే తప్ప మరేదీ సత్యం కాదు. ఎవరి వద్ద ఎంత సత్యం ఉంటుందో అతను అంతే బరువుగలవాడయి ఉంటాడు. తీర్పు ఏది జరిగినా బరువు ఆధారంగానే జరుగుతుంది. మరే ఇతర వస్తువును ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం జరుగదు. మిథ్యావాద జీవితం ప్రపంచంలో ఎంత దీర్ఘకాలిక మయినదయినా, దాని పుష్టిలో ఎన్నెన్ని, మహత్కార్యాలు ఉన్నా అవన్నీ, ఆ త్రాసులో పూర్తిగా భారహీనమయిపోతాయి. మిథ్యారాధకులు ఆ త్రాసులో తూయబడినప్పుడు వారు తమ కళ్ళతో చూసుకుంటారు - తాము ప్రపంచంలో జీవిత కాలమంతా వెచ్చించి చేసినది ఒక్క ఆవగింజంత బరువు కూడా లేదని. ఈ మాటనే కహ్‌ఫ్ సూరా 103 నుండి 105వ ఆయత్ వరకు తెలుపడం జరిగింది - 'ఎవరయితే ప్రపంచ జీవితంలో చేసినదంతా ప్రపంచం కొరకే చేస్తూ ఉన్నారో, అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించి కడకు పరలోకం (ఆఖిరత్) అన్నది ఏదీ లేదని, ఎవరికీ లెక్కలు చూపవలసి ఉండదని అనుకుంటూ పనిచేశారో వారి జీవన ఆచరణా పత్రానికి మేము పరలోకంలో ఎలాంటి విలువను ఇవ్వబోవటంలేదు' అని.

9. ఈ విషయాన్ని ఈ విధంగా అర్థం చేసుకోవచ్చు. మానవ జీవన కార్యకలాపాల పత్రాన్ని రెండు కోణాలలో విడదీయటం జరుగుతుంది. ఒకటి, సకారాత్మకమయింది, రెండు, నకారాత్మక మయింది. సకారాత్మకమయిన కోణంలో కేవలం సత్యాన్ని కనుగొనటం, నమ్మడం, అనుసరించడం, సత్యం కొరకే పని చెయ్యడం పరిగణనలోకి వస్తాయి. పరలోకంలో విలువ, బరువు గలదేదయినా ఉంటే అది ఇదొక్కటి మాత్రమే. దీనికి భిన్నంగా సత్యం పట్ల ఉపేక్షతో, లేదా సత్యాన్నుండి వైదొలిగి, మనిషి తన మనోవాంఛల ఆధారంగానూ లేదా ఇతర మానవులూ షైతానుల అనుసరణలోనూ సత్య విరుద్ధమయిన మార్గంలోనూ చేసేవన్నీ నకారాత్మక కోణంలో చోటు చేసుకుంటాయి. ఈ నకారాత్మక కోణం స్వయంగా విలువలేకపోవడమే కాక మనిషి చేసిన సకారాత్మక కోణానికీ విలువను తగ్గిస్తుంది.

కనుక పరలోకంలో మానవుడు సాఫల్యం, విజయాలు సాధించాలంటే అతని జీవన కార్యకలాపాల సకారాత్మక కోణం, నకారాత్మక కోణంపైన ఆధిక్యత కలిగి ఉండాలి. సాఫల్యం అన్నది పూర్తిగా ఈ ఆధిక్యత మీదనే ఆధారభూతమయి ఉంటుంది. నకారాత్మకత వల్ల ఉత్పన్నమయిన నష్టాలను పూడ్చి కూడా అతని పద్దులో అది ఎంతో కొంతయినా మిగిలి ఉండాలి. పోతే, ఏ వ్యక్తి జీవితంలోని నకారాత్మక కోణం, సకారాత్మక తనంతటినీ పూర్తిగా మింగి వేసినదో అతని స్థితి దివాలా తీసిన వ్యాపారిలా తయారవుతుంది. అతని మూల ధనమంతా నష్టాలను పూడ్చడానికి, తాను ఇవ్వవలసిన బాకీల చెల్లింపునకే సరిపడక ఇంకా కొన్ని బకాయిలు మిగిలే ఉంటాయి.

10. పోల్చి చూడండి, బకర సూరా: 30-39 ఆయత్‌లు. బకర సూరాలో సజ్దా ప్రస్తావన వచ్చిన తీరును బట్టి, దైవ దూతలకు ఇచ్చిన సజ్దా చేసే ఆదేశం, కేవలం స్వయంగా ఆదమ్ (అ) వ్యక్తిత్వం ఆధారంగా ఇచ్చినట్టు అనుమానం కలుగుతుంది. కాని ఇక్కడ ఆ అనుమానం దూరమయిపోతుంది. ఇక్కడ అవలంబించిన భావ ప్రకటనా విధానాన్ని బట్టి, ఆదమ్ (అ)కు

దైవ దూతల చేత చేయించిన సజ్దా 'ఆదమ్'గా కాదు, మానవ జాతి ప్రతినిధిగానే అని స్పష్టంగా తేలిపోతుంది.

'మీ సృజనను ప్రారంభించాము, తరువాత మీ రూపాన్ని సరిదిద్దాము, అప్పుడు దైవదూతలకు చెప్పాము, ఆదమ్‌కు సజ్దా చెయ్యండ'ని మేము అన్న దానికి భావమేమిటంటే, ముందు మేము మిమ్మల్ని సృజించే పథకాన్ని రూపొందించి మీ పుట్టుకకు కావలసిన మూల పదార్థాన్ని తయారుచేశాము, ఆ పదార్థాలతో మానవ ఆకారాన్ని కల్పించాము. ఆ తరువాత ఒక సజీవ వ్యక్తిలా మానవుడు ఉనికిలోకి రాగా అతనికి సజ్దా చెయ్యమని దైవదూతలను ఆదేశించాము. ఈ ఆయత్‌కు సంబంధించిన ఈ వివరణ స్వయంగా దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల కూడా వచ్చింది. ఉదాహరణకు, 'సాద్' సూరా: 71,72లో

إِذْ قَالَ رَبُّكَ لِلْمَلَٰٓئِكَةِ إِنِّي خَٰلِقٌۢ بَشَرًا مِّن طِينٍ ۝ فَإِذَا سَوَّيْتُهُۥ وَنَفَخْتُ فِيهِ مِن رُّوحِي فَقَعُوا۟ لَهُۥ سَٰجِدِينَ ۝ (ص ۷۱-۷۲)

"కాస్త ఊహించు ఆ సందర్భాన్ని, అప్పుడు నీ ప్రభువు దైవ దూతలతో, నేను ఒక మనిషిని మట్టితో పుట్టించబోతున్నాను. నేను అతన్ని పూర్తిగా రూపొందించి అతనిలో నా ఆత్మను కొంత ఊదినప్పుడు మీరంతా అతని ముందు సజ్దాలో పడిపోవాలి అని అన్నాడు". ఈ ఆయత్‌లోనూ ఆ మూడు దశలనే మరో ఫక్కీలో ప్రస్తావించడం జరిగింది. అంటే ముందు మట్టితో ఓ మనిషిని సృష్టించడం, తరువాత దాన్ని రూపు దిద్దటం, అంటే అతని ఆకారం, ముఖం, అవయవాలు, శక్తుల్ని పొందికగా ఏర్పరచడం. తరువాత అతనిలో తన ఆత్మను కొంత ఊది ఆదమ్‌ని ఉనికిలోకి తీసుకురావడం. ఇదే విషయాన్ని హిజ్ర్ సూరా (28,29)లో ఇలా పలకడం జరిగింది:

وَإِذْ قَالَ رَبُّكَ لِلْمَلَٰٓئِكَةِ إِنِّي خَٰلِقٌۢ بَشَرًا مِّن صَلْصَٰلٍ مِّنْ حَمَإٍ مَّسْنُونٍ ۝ فَإِذَا سَوَّيْتُهُۥ وَنَفَخْتُ فِيهِ مِن رُّوحِي فَقَعُوا۟ لَهُۥ سَٰجِدِينَ (الحجر ۲۸-۲۹)

'ఆ సందర్భాన్నీ కాస్త ఊహించు, అప్పుడు నీ ప్రభువు దైవ దూతలతో ఇలా అన్నాడు: 'నేను బాగా పులిసిన బంకమన్నుతో ఒక జీవిని పుట్టించనున్నాను. నేను దాన్ని పూర్తిగా రూపొందించి అందులో నా ఆత్మను ఊదినప్పుడు మీరంతా దాని ముందు సాష్టాంగ పడండి'.

మానవ సృజనకు సంబంధించిన ఈ ప్రారంభాన్ని దాని వివరాలతోపాటు అర్థం చేసుకోవడం మనకు కష్టమయినదే. భూమిలోని ముడి సరుకుతో మానవాకృతిని ఎలా రూపొందించడం జరిగిందో, దాన్ని రూపుదిద్దడం, అందులో సమతౌల్యం ఏర్పరచడం ఎలా జరిగిందో, అందులో 'ఆత్మ'ను ఊదడం అంటే ఏమిటో – ఇత్యాది వాస్తవాలు మన గ్రహణశక్తికి పూర్తిగా అందనివి. అయితే ఒక విషయం మటుకు ప్రస్ఫుటంగా తెలుస్తోంది. మానవాళి ప్రారంభ స్థితిని గురించి, ఈనాడు డార్విన్ అనుయాయులు సైన్సు పేరుతో ప్రతిపాదించే సిద్ధాంతాలకు దివ్యఖుర్‌ఆన్ వివరణ భిన్నమైనది. ఈ సిద్ధాంతాల ప్రకారం మానవుడు అమానవ, అర్ధమానవ స్థితుల భిన్న దశల్ని దాటి పరిణామం చెందుతూ మానవస్థాయి వరకు చేరుకున్నాడు. ఈ సుదీర్ఘ పరిణామక్రమ రేఖలో ఒక ప్రత్యేక బిందువును సూచించి ఇక్కడ అమానవీయ స్థితి అంతమయిందని నిర్ణయించి అక్కడ 'మానవరాశి' ప్రారంభమయిందని అంగీకరించలేము. దీనికి భిన్నంగా ఖుర్‌ఆన్ మనకు, మానవరాశి ప్రారంభం మానవరాశిగానే జరిగిందని చెబుతుంది. దాని చరిత్రకు ఏ 'అమానవీయ' స్థితితో ఎలాంటి సంబంధం లేదని ఖండితంగా తెలుపుతుంది. మానవుడు ఆదినుంచీ మానవుడుగానే రూపొందాడు అనీ, భూమిపై అతని మనుగడను విభుడు నిండు వెలుగులో, పూర్తి మానవీయ చేతనతో ప్రారంభించాడు అనీ అంటుంది.

మానవ చరిత్రకు సంబంధించిన ఈ రెండు విభిన్న దృక్పథాలున్నాయి. వీటి ద్వారా మానవ జాతికి సంబంధించిన రెండు భిన్నమయిన భావనలు అంకురిస్తాయి. ఒకదాన్ని అనుసరిస్తే మానవుడు పశు మూలంగల ఓ జీవరాశిగా దర్శనమిస్తాడు. అతని జీవన నియమాలను, కడకు నైతిక నియమాల మూల సూత్రాలను కూడా మీరు జంతుజాలం జీవిస్తున్న సిద్ధాంతాల వెలుగులోనే అన్వేషిస్తారు. మనిషి జంతు వైఖరినవలంబించడం మీకు పూర్తిగా సహజ వైఖరిగానే కానవస్తుంది. ఇటు మానవుల వైఖరి, అటు జంతువుల వైఖరుల మధ్య మీరు చూడగోరే వ్యత్యాసం ఏదయినా ఉంటే అది కేవలం ఒక్కటే. జంతువులు ఏ పనులనయితే పనిముట్లు, పరికరాలు, నాగరిక సౌలభ్యాలు, సాంస్కృతిక సౌందర్యాలు లేకుండా చేస్తాయో వాటినన్నింటినీ మనిషి ఈ 'పరికరాల' సహాయంతో చెయ్యాలని మీరు కోరుకుంటారు.

దీనికి భిన్నంగా రెండవ భావనను అనుసరించగానే మీరు మనిషిని జంతువుగా కాక 'మానవుడు'గా చూస్తారు. మీ దృష్టిలో

قَالَ مَا مَنَعَكَ اَلَّا تَسْجُدَ اِذْ اَمَرْتُكَ ؕ قَالَ اَنَا خَيْرٌ مِّنْهُ ۚ خَلَقْتَنِيْ مِنْ نَّارٍ وَّخَلَقْتَهٗ مِنْ طِيْنٍ ﴿۱۲﴾ قَالَ فَاهْبِطْ مِنْهَا فَمَا يَكُوْنُ لَكَ اَنْ تَتَكَبَّرَ فِيْهَا فَاخْرُجْ اِنَّكَ مِنَ الصّٰغِرِيْنَ ﴿۱۳﴾

అడిగాడు: "సజ్దా చెయ్యకుండా నిన్ను అడ్డుకున్నదేమిటి – నిన్ను ఆజ్ఞాపించింది నేనయినప్పుడు?"

పలికాడు: "నేను అతనికన్నా శ్రేష్ఠుణ్ణి, నీవు నన్ను అగ్నితో పుట్టించావు, అతన్నేమో మట్టితో."

సెలవిచ్చాడు: "అయితే సరే, ఇక్కడి నుండి క్రిందికి దిగు. ఇక్కడ నీ పెద్దరికం పట్ల గర్వపడే హక్కు నీకు లేదు. బయటికి వెళ్ళిపో, వాస్తవంగా నీవు, స్వయంగా తమ నైచ్యాన్ని కోరుకునే వారిలోని వాడవు."[11]

అతను 'మాట్లాడే జంతువు' 'నాగరిక జంతువు' (Civilized Animal) కాదు, అతను భువిలో విభుని ప్రతినిధి. మీ దృష్టిలో అతన్ని ఇతర జీవరాసుల నుంచి వేరు పరిచేది అతని మాట్లాడే గుణమో, సాముదాయిక తత్వమో కాదు, అతనికి దైవం అప్పగించిన నైతిక బాధ్యత, అధికారాల పట్ల అతని నిజాయితీ. ఈ అప్పగింత కారణంగా అతను దైవం సమక్షంలో జవాబు దారుగా నిలుస్తాడు. ఈ విధంగా మానవత, దాని సకల సంబంధాల విషయంలో మీ దృష్టి మొదటి దృక్కోణానికి ఆసాంతం భిన్నమయిపోతుంది. మీరు మానవునికి మరో విధమయిన జీవనతత్వాన్ని, భిన్నమయిన నైతిక వ్యవస్థను, నాగరికతా నియమాలను, శాసన సంవిధానాన్ని కోరుతారు. ఈ తత్వం, ఈ వ్యవస్థల ప్రాతిపదికల అన్వేషణలో స్వయంగా మీ దృష్టి, దానంతట అదే అధఃలోకానికి బదులుగా ఊర్ధ్వలోకం వైపునకు మరలుతుంది.

ఇక్కడ ఒక ఆక్షేపణ కలగవచ్చు. "ఈ రెండవ మానవ భావన, నైతికంగా, మనస్తత్వం రీత్యా ఎంత ఉన్నతమయినదయినా, కేవలం ఈ భావన కొరకు, సశాస్త్రీయంగా నిరూపిత సిద్ధాంతాన్ని తిరస్కరించడం ఎలా సాధ్యం?" కాని ఇలా ఆక్షేపించే వారితో మాదొక ప్రశ్న. "డార్విన్ ప్రతిపాదించిన పరిణామ క్రమ సిద్ధాంతం నిజంగానే సశాస్త్రీయంగా నిరూపితమయిందా?" సైన్సు పట్ల ఏదో మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ఈ సిద్ధాంతం నిస్సందేహంగా నిర్ధారిత సశాస్త్రీయ యదార్థం అన్న అపోహలో పడి ఉన్న మాట వాస్తవమే. కాని పరిశోధకులకు బాగా తెలుసు, కొన్ని పదబంధాలు, సవిస్తరమయిన ఎముకల సామగ్రి ఉన్నప్పటికీ ఇది నేటికీ ఒక 'సిద్ధాంతం' మాత్రమే. ఇందులో ప్రతిపాదించే ఆధారాలను పొరపాటుగా నిరూపణలని పేర్కొనడం జరుగుతోంది. అవి నిజానికి, 'ఆ విధంగా సాధ్యం కావచ్చు' అనడానికి ఆధారాలు మాత్రమే. అంటే, డార్విన్ ప్రతిపాదించిన 'పరిణామక్రమం' సంభవించడం సాధ్యమని ఈ ఆధారాల ద్వారా చెప్పడానికి వీలున్నట్లే, 'సృష్టిక్రియ' వల్ల ఒక్కొక్క జీవరాశి వేర్వేరుగా ఉనికిలోకి వచ్చిందని చెప్పడానికీ అంతే వీలుందన్న మాట.

11. మూలంలో صاغرين **'సాగిరీన్'** అన్న పదం ప్రయోగించడం జరిగింది. صَاغِر **'సాగిర్'** అంటే 'నీచత్వాన్ని, హేయాన్ని, చిన్నతనాన్ని, స్వయంగానే స్వీకరించి అవలంబించిన వాడు' అని అర్థం. కనుక అల్లాహ్ సెలవిచ్చిన దాని భావం ఏమిటంటే నీవు సృష్టిరాశిలోని వాడవు, దాసుడవు అయినప్పటికీ నీవు పెద్దతనానికి పొగరుమోతుతనానికి లోనవడం, నీ ప్రభువు ఆదేశాన్ని ధిక్కరించడం, అదీ నీ ఊహాజనిత గౌరవ ప్రతిష్ఠల భావనకు ఆ ఆదేశం అమర్యాదగా అనిపించి అలాచెయ్యడం – దీనంతటికీ అర్థం, నీవు చేజేతులా నీ స్వంత నీచత్వాన్ని కోరుకుంటున్నావన్నమాట. పెద్దరికపు బూటకపు గర్వం, గౌరవ ప్రతిష్ఠల నిరాధారమయిన దావా, ఎలాంటి స్వంత యోగ్యత లేకుండా తనను తాను మహనీయుల స్థానాన ఉన్నట్లు తలపోయడం నిన్ను పెద్దవాణ్ణిగా, గౌరవనీయునిగా, మహనీయునిగా చెయ్యజాలవు. దానికి బదులు ఇదంతా నిన్ను చిన్నవానిగా, హీనమయినవానిగా, నీచునిగా చేసి వేస్తుంది. నీ ఈ నైచ్యానికి, అవమానానికి కారణం స్వయంగా నీవే అవుతావు.

قَالَ اَنْظِرْنِيْٓ اِلٰى يَوْمِ يُبْعَثُوْنَ ﴿١٤﴾ قَالَ اِنَّكَ مِنَ الْمُنْظَرِيْنَ ﴿١٥﴾ قَالَ فَبِمَآ اَغْوَيْتَنِيْ
لَاَقْعُدَنَّ لَهُمْ صِرَاطَكَ الْمُسْتَقِيْمَ ﴿١٦﴾ ثُمَّ لَاٰتِيَنَّهُمْ مِّنْۢ بَيْنِ اَيْدِيْهِمْ وَمِنْ
خَلْفِهِمْ وَعَنْ اَيْمَانِهِمْ وَعَنْ شَمَآئِلِهِمْ ۭ وَلَا تَجِدُ اَكْثَرَهُمْ شٰكِرِيْنَ ﴿١٧﴾

విన్నవించుకున్నాడు: "నాకు గడువునివ్వు, వీరందరూ మళ్ళీ లేపబడే దినం వరకు".
సెలవిచ్చాడు: "నీకు గడువు ఆమోదించడమయినది."
అన్నాడు: "అలాగే, నీవు ఏ విధంగా నన్ను మార్గం తప్పించావో అదే విధంగా నేను కూడా ఇక నీ రుజుమార్గంలో మానవుల కొరకు మాటువేసి కూర్చుంటాను – ముందు నుండి వెనక నుండి, కుడి నుండి, ఎడమ నుండి – అన్ని వైపుల నుండి వీరిని చుట్టుముడుతాను; నీవు వీరిలో అత్యధికుల్ని కృతజ్ఞతాపరులుగా కానలేవు."[12]

12. ఇదీ ఇబ్లీసు దైవం ముందు విసిరన ఆ సవాలు. అతని భావం ఏమిటంటే, 'ప్రళయం వరకు మీరు ఇచ్చిన ఈ గడువును నేను వినియోగించుకుని, నన్ను కాదని మీరు మానవునికి ప్రసాదించిన ఘనతకు అతను అర్హుడు కాడని నిరూపించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను. ఇతను ఎంతటి కృతఘ్నుడో, ఏపాటి నమ్మక ద్రోహియో, చేసిన మేలును విస్మరించే ఎంతటి నీచుడో మీకు రుజువుచేసి చూపిస్తానుండండి' అన్నది. షైతాను కోరగా దైవం ప్రసాదించిన ఈ వ్యవధిలో కేవలం కాల వ్యవధిమటుకే కాదు, షైతాన్ చెయ్యగోరిన పనులకు అవకాశాలు కల్పించడం కూడా ఉంది. అంటే వాడు కోరింది, మానవుణ్ణి దారి తప్పించడానికి, అతని బలహీనతలను ఉపయోగించుకుని అతని అనర్హతను నిరూపించే అవకాశం ఇవ్వాలని. అల్లాహ్ ఆ అవకాశాన్ని వాడికి ఇచ్చాడు. బనీ ఇస్రాయీల్ సూరా 61-65వ వచనాలలో దీని విశదీకరణ ఉంది. దాని ప్రకారం, ఆదమ్‌ను, ఆదమ్ సంతానాన్నీ సన్మార్గం నుండి తొలగించడానికి వాడు ఏ ఏ పన్నాగాలు పన్న కోరుతున్నాడో వాటిని పన్నగలిగే అధికారం వాడికి అల్లాహ్ అనుగ్రహించాడు. వాడిని ఆపడం జరగదు. మానవుడిని పరీక్షా ఉపద్రవంలో వాడు పడవేయగోరే అన్ని మార్గాలూ తెరచే ఉంటాయి. కాని దీనితోపాటు ఒక షరతు విధించడం కూడా జరిగింది. ، اِنَّ عِبَادِيْ لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطٰنٌ అంటే 'నా నిజదాసులపైన నీకు ఎలాంటి సంపూర్ణ అధికారం ప్రాప్తం కాదు'. నీవు వారిని అపోహలలో పడవెయ్యడానికి, పేరాశలకు గురి చెయ్యడానికి, చెడును, అపమార్గాన్నీ అందంగా రూపొందించి చూపగలగడానికి, రుచులు, ప్రయోజనాల నందన వనాలు చూపించి తప్పుడు త్రోవలకు వారిని ఆహ్వానించడానికి నీకు అనుమతి, అధికారాలున్నాయి. కానీ నీవు వారిని చెయ్యిపట్టుకుని బలవంతాన నీ మార్గాన ఈడ్చుకు పోవడాని కయినా, వారు స్వయంగా సన్మార్గాన పయనించదలిస్తే వారిని ఆపడానికయినా నీకు శక్తినివ్వడం జరగదు. ఇదే మాటను ఇబ్రాహీమ్ సూరా 22వ వచనంలోనూ తెలుపడం జరిగింది. దాని ప్రకారం, ప్రళయ సందర్భాన దైవ న్యాయస్థానంలో తీర్పు జరిగిన తరువాత షైతాన్ తన అనుయాయుల్ని ఉద్దేశించి ఇలా అంటాడు.

وَمَا كَانَ لِيَ عَلَيْكُمْ مِّنْ سُلْطٰنٍ اِلَّآ اَنْ دَعَوْتُكُمْ فَاسْتَجَبْتُمْ لِيْ فَلَا تَلُوْمُوْنِيْ وَلُوْمُوْٓا اَنْفُسَكُمْ،

అంటే 'నేను మిమ్మల్ని బలవంతపెట్టడానికి నాకు మీపైన ఎలాంటి ఆధిపత్యమూ ప్రాప్తంకాలేదు. నేను మిమ్మల్ని నా మార్గాన పిలువడం తప్ప మరేమీ చెయ్యలేదు, వెంటనే మీరు నా పిలుపును స్వీకరించారు. కనుక ఇప్పుడు నన్ను నిందించకండి, మిమ్మల్ని మీరే నిందించుకోండి.'

షైతాన్ దైవాన్ని, 'నీవు నన్ను మార్గం తప్పించావు' అని ఆరోపించడంలోగల అర్థం, షైతాన్ తన పాపాల భారం దైవం పైన మోపుతున్నాడన్నమాట. 'ఆదమ్ సమక్షంలో సజ్దా చేసే ఆదేశమిచ్చి నీవు నన్ను పరీక్షా ఉపద్రవంలో పడవేశావు, నాలోని అహాన్ని దెబ్బతీసి నేను నీ అవిధేయతకు పాల్పడేలా చేశావు'

قَالَ اخْرُجْ مِنْهَا مَذْءُوْمًا مَّدْحُوْرًا ؕ لَمَنْ تَبِعَكَ مِنْهُمْ لَاَمْلَئَنَّ جَهَنَّمَ مِنْكُمْ اَجْمَعِيْنَ ﴿۱۸﴾
وَ يٰۤاٰدَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ فَكُلَا مِنْ حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ
فَتَكُوْنَا مِنَ الظّٰلِمِيْنَ ﴿۱۹﴾ فَوَسْوَسَ لَهُمَا الشَّيْطٰنُ لِيُبْدِيَ لَهُمَا مَا وٗرِيَ عَنْهُمَا مِنْ سَوْاٰتِهِمَا
وَ قَالَ مَا نَهٰىكُمَا رَبُّكُمَا عَنْ هٰذِهِ الشَّجَرَةِ اِلَّاۤ اَنْ تَكُوْنَا مَلَكَيْنِ اَوْ تَكُوْنَا مِنَ
الْخٰلِدِيْنَ ﴿۲۰﴾ وَ قَاسَمَهُمَاۤ اِنِّيْ لَكُمَا لَمِنَ النّٰصِحِيْنَ ﴿۲۱﴾ فَدَلّٰىهُمَا بِغُرُوْرٍ ۚ فَلَمَّا ذَاقَا الشَّجَرَةَ
بَدَتْ لَهُمَا سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ وَّرَقِ الْجَنَّةِ ؕ وَ نَادٰىهُمَا رَبُّهُمَاۤ
اَلَمْ اَنْهَكُمَا عَنْ تِلْكُمَا الشَّجَرَةِ وَ اَقُلْ لَّكُمَاۤ اِنَّ الشَّيْطٰنَ لَكُمَا عَدُوٌّ مُّبِيْنٌ ﴿۲۲﴾
قَالَا رَبَّنَا ظَلَمْنَاۤ اَنْفُسَنَا ۖ وَ اِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَ تَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿۲۳﴾

18 – 19 సెలవిచ్చాడు: వెళ్ళిపో ఇక్కడి నుండి, నీచునిగా, తృణీకృతునిగా. నిశ్చయంగా గుర్తుంచుకో, వీరిలో నిన్ను అనుసరించిన వారిని అందరినీ నీతోపాటు చేర్చి, నరకాన్ని నింపివేస్తాను. ఆదమ్! నీవూ నీ భార్య ఈ స్వర్గంలో నివసించండి. ఎక్కడ, ఏది మీ మనసు కోరితే దాన్ని తినండి. కాని ఆ చెట్టు దరికి వెళ్ళకండి, వెళ్ళారా, అత్యాచారుల్లో చేరిపోతారు".

20 – 21 ఆ తరువాత షైతాన్ వారిని చెడుకు ప్రేరేపించాడు – ఒండొకరికి ఆచ్ఛాదితం చేయబడిన వారి మర్మాంగాలు బహిర్గతం చెయ్యాలని. వాడు వారితో ఇలా అన్నాడు, "మీ ప్రభువు మీకు ఆ చెట్టును నిషేధించడానికి కారణం, మీరు దైవ దూతలు అయి పోతారేమో అన్నదో, లేదా మీరు అమర జీవులయిపోతారేమో అన్నదో తప్ప మరేమీ కాదు." వాడు ఒట్టు పెట్టుకుని, "నేను మీ నిజ శ్రేయోభిలాషిని" అని కూడా చెప్పాడు.

22 ఈ విధంగా వంచించి వారిద్దరినీ వాడు క్రమేణ తన దారికి తీసుకు వచ్చాడు. కడకు వారు ఆ చెట్టును చవిచూడగానే వారి ఆచ్ఛాదనలు ఒండొకరి ఎదుట తొలిగిపొయ్యాయి. వారిరువురు తమ శరీరాలను స్వర్గంలోని ఆకులతో మరుగుపరుచుకోసాగారు. అప్పుడు వారి ప్రభువు వారిని సంబోధించి పలికాడు, "నేను మిమ్మల్ని ఆ చెట్టును ముట్టుకోవద్దని వారించలేదా, ఇంకా, షైతాన్ మీకు పచ్చి శత్రువని హెచ్చరించలేదా?" అని.

23 ఇద్దరూ (ముక్త కంఠంతో) అన్నారు, "మా ప్రభూ, మేమే మాకు అన్యాయం చేసుకున్నాము. ఇక నీవు మమ్మల్ని మన్నించకపోతే, కరుణించకపోతే, నిశ్చయంగా మేము సర్వనాశనమయిపోతాము."[13]

అన్నది వాడి ఫిర్యాదు. అంటే ఆ మూర్ఖుడు, తన మనసులోని దొంగ పట్టుబడకుండా ఉండవలసిందని కోరుకుంటున్నాడన్న మాట, తనలో దాగి ఉన్న తప్పుడు గర్వం, తలబిరుసు తనాలపైన అలాగే తెరపడి ఉండనివ్వవలసిందన్నది వాడి అభిలాష. ఇది అత్యంత హేయమయిన విషయమన్నది సుస్పష్టం. దీనికి జవాబు ఇవ్వడం కూడా అనవసరం. అందువల్ల అల్లాహ్ దాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదు.

13. ఈ గాధలో కొన్ని ముఖ్యమైన యదార్థాలు వెలుగు చూస్తున్నాయి :

1) మానవునిలో లజ్జ, వ్రీడా భావాలు సహజమయిన భావాలు. ఇవి ప్రప్రథమంగా, మనిషి తన ప్రత్యేక శరీర భాగాలను ఇతరుల సమక్షంలో బహిర్గతం చెయ్యడానికి సహజంగా సిగ్గుపడడం ద్వారా వ్యక్తమవుతాయి. ఈ 'లజ్జ' మనిషిలో నాగరికతా ప్రగతి వల్ల కృత్రిమంగా జనించలేదని, కొందరు షైతాన్ అనుయాయులు భావించినట్లు ఇది సాధన ద్వారా లభించేదీ కాదని, నిజానికి ఇది ఆది నుండే మనిషిలో ఉన్న లక్షణం అనీ మనకు ఖుర్‌ఆన్ తెలుపుతుంది.

2) మానవుణ్ణి, మానవతా నైజానికి చెందిన సన్మార్గం నుండి తొలగించడానికి షైతాన్ వేసిన తొలి ఎత్తుగడ, అతని ఈ లజ్జాభావాన్ని దెబ్బతీయడం, నగ్నతా మార్గాన అశ్లీలతా ద్వారాలు తెరువడం, లైంగిక విషయాల్లో తప్పుత్రోవ పట్టించడం. మరో మాటలో చెప్పాలంటే తన శత్రు శిబిరంలో పాగా వెయ్యటానికి వాడు ఎన్నుకున్న అత్యంత బలహీనమయిన చోటు అతని జీవితంలోని లైంగిక కోణం. లజ్జా వ్రీడల రూపంలో దైవం మానవునిలో పొందుపరచిన రక్షణా బంధంగా ఉన్న కోట గోడపై వాడు తొలిదెబ్బ తీశాడు. షైతానులూ, వారి అనుచరుల ఈ వైఖరి నేటికీ మారలేదు. స్త్రీని ఆచ్ఛాదనా రహితంగా బజారులోకి తెచ్చి నిలబెట్టనంతవరకు, ఆవిడని ఏ విధంగా నయినా దిగంబర పరచనంత వరకు, వారి దృష్టిలో "ప్రగతి"కి సంబంధించిన ఏ పనీ ప్రారంభం కాజాలదు.

3) ఇదీ మానవుని ప్రకృతి సిద్ధమయిన లక్షణమే. అతను చెడు వైపునకు పిలిచే స్పష్టమయిన ఆహ్వానాన్ని స్వీకరించడం చాలా అరుదు. సాధారణంగా అతన్ని వలలో ఇరికించడానికి ప్రతి దుష్ట సందేశకుడు, శ్రేయోభిలాషి రూపంలోనే రావలసి వస్తుంది.

4) మనిషిలో అన్నిటా ఉన్నత శిఖరాలనధిరోహించే ప్రబల వాంఛ ఉంటుంది. ఉదాహరణకు, మానవతా పరిధులు దాటి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని, లేదా శాశ్వత జీవితాన్ని పొంది అమరుడయి పోవాలని ఒక సహజ పిపాస అతనిలో ఉంది. షైతాన్ మనిషిని వంచించడానికి దీని ద్వారానే విజయం సాధించాడు. వాడు మనిషిలోని ఈ వాంఛను ప్రేరేపించాడు. షైతాన్ వద్ద అత్యధికంగా చెలామణిలో ఉన్న ఆయుధం, మనిషిని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్ళే, ప్రస్తుత స్థితి నుండి ఉచ్చతర స్థితికి చేర్చే ఆశలు గొలుపడం. ఆ తరువాత అతన్ని పతన దిశకు గొనిపోయే దారుల్లోకి తీసుకుపోవడం!

5) సర్వ సాధారణంగా ప్రచారంలో ఉన్న విషయం, షైతాన్ తొలుత మహనీయ హవ్వా (అలైహిస్సలామ్)ను వంచనా బంధంలో బంధించాడని, అలా మహనీయ ఆదమ్ (అలైహిస్సలామ్)ను బంధించడానికి పనిముట్టుగా ఆవిడని వాడుకున్నాడనీను. కాని ఖుర్‌ఆన్ దీన్ని ఖండిస్తుంది. ఖుర్‌ఆన్ ప్రకారం షైతాన్ ఇద్దరినీ వంచించాడు. ఇద్దరూ మోసపోయారు. బాహ్యంలో ఇది చాలా స్వల్పమయిన విషయంగా అగుపిస్తుంది. కాని, మహనీయ హవ్వాకు సంబంధించిన ఈ ప్రఖ్యాత కథనం, ప్రపంచంలో స్త్రీజాతిని నైతికంగా, సామాజికంగా, చట్ట పరంగా, దిగజార్చడానికి ఎంత హేయమయిన పాత్ర వహించిందో ఎరిగిన వారే ఈ ఖుర్‌ఆన్ ప్రకటన విలువను గ్రహించ గలుగుతారు.

6) నిషిద్ధ వృక్షాన్ని చవిచూడగానే ఆదమ్ హవ్వాల ఆచ్ఛాదనలు తొలిగి పోవడం అన్నది ఆ వృక్షంలోని ఏదో ప్రత్యేకత మూలంగా జరిగిందని అనుకోవడానికి ఎలాంటి సమంజసమయిన కారణం కానరావడం లేదు. వాస్తవానికి ఇలా జరగడం, అల్లాహ్ అవిధేయత కారణంగా తప్ప మరేమీ కాదు. మొదట అల్లాహ్, వారిరువురి మర్మాంగాలను తన ఏర్పాటు ద్వారా ఆచ్ఛాదితం చేశాడు. వారు ఆజ్ఞోల్లంఘన చెయ్యగానే దైవరక్షణా కవచం తొలగించడం జరిగింది. ఆచ్ఛాదన తొలిగింది. ఇక వారిని, వారి స్వయానికే వదలి వెయ్యడం జరిగింది. అవసరమనుకుంటే, వారు తమ ఆచ్ఛాదన కొరకు తామే ఏర్పాటు చేసుకోవాలి. వారు అవసరమనుకోక పోయినా లేదా ఆచ్ఛాదన కొరకు కృషి చెయ్యకపోయినా, వారు ఏ స్థితిలో తిరిగినా దైవం ఇక పట్టించుకునేది లేదు. ఇలా ఒక విధంగా చిరకాలానికి గాను ఒక

యదార్థాన్ని ప్రకటించడం జరిగింది. మానవుడు దైవాదేశాలను ఉల్లంఘిస్తే, అలస్యంగానయినా సరే దాని గుట్టు రట్టవుతుంది. మనిషి దైవ విధేయుడయి ఉన్నంత కాలమే అతనికి దైవ సహాయం, దైవ సమర్ధన ప్రాప్తమవుతాయి. విధేయతా పరిధి నుండి అడుగు బయట వేయగానే అతనికి దైవ సహాయం ఎంత మాత్రం ప్రాప్తం కాదు. అతని మానాన అతన్ని వదలి వెయ్యడం జరుగుతుంది. ఈ విషయాన్నే ప్రవక్త మహనీయులు (స) అనేక హదీసుల్లో తెలిపారు. దీన్ని గురించే ప్రార్థించారు కూడా, "దేవా, నేను నీ కారుణ్యాన్ని అర్థిస్తున్నాను. నన్ను ఒక్క క్షణ కాలానికయినా నా 'స్వయానికి' అప్పజెప్పకు" అని.

7) షైతాన్‌కు ప్రతిగా దైవం, మానవునికి ప్రసాదించిన ఘనతకు మానవుడు అర్హుడు కాడని షైతాన్ నిరూపించగోరాడు. కాని తొలి పోటీలోనే వాడు పరాజయం పాలయ్యాడు. ఈ పోటీ పరీక్షలో మానవుడు తన ప్రభువు ఆజ్ఞను పాలించడంలో పూర్తిగా సఫలీకృతుడు కాలేదన్నది నిస్సందేహంగా వాస్తవమే. అతను తన వైరి వంచనకు లోనయి విధేయతా మార్గానికి దూరం కాగలడన్న బలహీనత బయటపడిన మాటా వాస్తవమే. కాని మొత్తానికి ఈ తొలి పోటీలో మానవుడు తన నైతిక స్థాయి రీత్యా ఒక ఉన్నత సృష్టి అన్న విషయం మటుకు నిర్వంద్వంగా తేలిపోయింది. మొదటి విషయం, షైతాన్ తన పెద్దరికాన్ని స్వయంగా చాటి దావా చేశాడు, కాని మానవుడు అలాంటి దావా ఏదీ తాను స్వయంగా చెయ్యలేదు, ఆ పెద్దరికమే అతనికి ప్రాప్తమయింది. రెండవది, షైతాన్ కేవలం గర్వం దురహం కారాల కారణంగా అల్లాహ్ ఆదేశాన్ని స్వయంగా తానే ఐచ్ఛికంగా ఉల్లంఘించాడు. కాని మానవుడు అవిధేయత చేసింది ఐచ్ఛికంగా కాదు, షైతాన్ పురికొల్పడంతో దానికి పాల్పడ్డాడు. మూడవది, మానవుడు స్వీకరించింది, చెడుకై ఇచ్చిన బహిరంగ పిలుపును కాదు. దుష్ట సందేశకుడు శిష్ట సందేశకుడి రూపంలో రావలసి వచ్చింది. మనిషి తన పతనం వైపునకు పతనాన్ని వెదుక్కుంటూ వెళ్ళలేదు, ఆ దారి తనను ఔన్నత్యాల వైపునకు తీసుకు వెడుతుందన్న మోసానికి గురయి అటు వెళ్లాడు. నాల్గవది, షైతాన్‌ని హెచ్చరించినప్పుడు వాడు తన తప్పిదాన్ని ఒప్పుకుని దైవ దాస్యం వైపునకు మరలి రావడానికి బదులు అవిధేయతపైన ఇంకా గట్టిగా నిలబడి పోయాడు. కాని మానవునికి అతని తప్పును గురించి తెలిపి నప్పుడు అతను షైతాన్‌లా తలబిరుసుతనం చూపలేదు, తన తప్పును తెలుసు కోగానే పశ్చాత్తాపం చెందాడు, తన తప్పును ఒప్పుకున్నాడు, దైవధిక్కార వైఖరి నుండి విధేయతా వైఖరి వైపునకు మరలి వచ్చాడు. క్షమాపణను అర్థించి తన ప్రభువు కారుణ్య ఛాయలో శ్రేయాన్ని ఆశించాడు.

8) ఈ విధంగా షైతాన్ మార్గం, ఇంకా మానవునికి యోగ్య మయిన మార్గం, రెండూ పరస్పరం స్పష్టంగా వేర్వేరయ్యాయి. స్వచ్ఛమయిన షైతాన్ మార్గం, దైవ దాస్యానికి వైముఖ్యం చూపడం, దైవం సమక్షంలో తలబిరుసుతనం చూపడం, హెచ్చరించినప్పటికీ నిండు అహంకారంతో తన విద్రోహపూరిత వైఖరి నుంచి వైదొలగకపోవడం, విధేయతా మార్గాన్ని అనుస రించే వారిని సయితం పురికొలిపి పాప పథానికి తెచ్చే ప్రయత్నం చెయ్యడం. దీనికి భిన్నంగా మానవునికి యోగ్యమయిన మార్గం ఏమిటంటే ప్రారంభంలోనే షైతాన్ ప్రేరణల్ని ఎదిరించాలి, తన ఈ శత్రువు ఎత్తుగడల్ని అర్థం చేసుకుని వాటినుండి కాపాడు కోవడానికి అనునిత్యం సావధానంగా ఉండాలి. కాని ఎప్పుడయినా తన అడుగులు దైవదాస్య, విధేయతా మార్గాన్నుండి వైదొలిగినప్పటికీ తప్పును గుర్తించగానే పశ్చాత్తాపం, లజ్జా భావాలతో వెనువెంటనే తన ప్రభువు వైపునకు మరలాలి. తనవల్ల జరిగిన తప్పునకు పరిహారం చెల్లించాలి. ఈ గాధ ద్వారా అల్లాహ్ చెప్పదలచుకున్న పాఠం ఇదే. మీరు సాగిపోతున్న దారి షైతాన్ దారి అన్న విషయాన్ని ప్రబుద్ధం చెయ్యడం దాని ఉద్దేశ్యం. మీరు ఇలా దైవ మార్గదర్శకత్వాన్ని ఉపేక్షించి మానవులూ జిన్నుల రూపంలోగల షైతానుల్ని తమకు మిత్రులుగా, సంరక్షకులుగా ఎంచడం, ఎడతెరపి లేకుండా హెచ్చరికలు చేసినప్పటికీ తమ తప్పుడు విధానానికి పట్టుపట్టడం, స్వచ్ఛ మయిన షైతాన్ వైఖరి. మీరు మీ ఆది శత్రువు వంచనా జాలంలో చిక్కుకున్నారు. వాడి చేతుల్లో సతతం ఓడిపోతున్నారు. దీని పరిణామం అదే - షైతాన్‌కు ఎదురవబోయే పరిణామం. వాస్తవానికి మీరే స్వయంగా మీ శత్రువులు కాకపోతే, మీలో చేతన అన్నది ఏ కాస్త మిగిలి ఉన్నా జాగ్రత్తపడండి. మీ మాతాపితామహులయిన ఆదమ్ హవ్వాలు కడకు అనుసరించిన మార్గాన్ని అనుసరించండి. ఈ విషయాన్ని ప్రబుద్ధం చెయ్యడమే ఈ గాధను ఇక్కడ ప్రస్తావించడంలో గల ఉద్దేశ్యం.

قَالَ اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ وَلَكُمْ فِي الْاَرْضِ مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿٢٤﴾
قَالَ فِيْهَا تَحْيَوْنَ وَ فِيْهَا تَمُوْتُوْنَ وَمِنْهَا تُخْرَجُوْنَ ﴿٢٥﴾ يٰبَنِيْٓ اٰدَمَ قَدْ اَنْزَلْنَا ع ۵
عَلَيْكُمْ لِبَاسًا يُّوَارِيْ سَوْاٰتِكُمْ وَ رِيْشًا ۭ وَلِبَاسُ التَّقْوٰى ۙ ذٰلِكَ خَيْرٌ ۭ ذٰلِكَ مِنْ
اٰيٰتِ اللّٰهِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ﴿٢٦﴾ يٰبَنِيْٓ اٰدَمَ لَا يَفْتِنَنَّكُمُ الشَّيْطٰنُ كَمَآ اَخْرَجَ اَبَوَيْكُمْ
مِّنَ الْجَنَّةِ يَنْزِعُ عَنْهُمَا لِبَاسَهُمَا لِيُرِيَهُمَا سَوْاٰتِهِمَا ۭ اِنَّهٗ يَرٰىكُمْ هُوَ وَ قَبِيْلُهٗ
مِنْ حَيْثُ لَا تَرَوْنَهُمْ ۭ اِنَّا جَعَلْنَا الشَّيٰطِيْنَ اَوْلِيَاۗءَ لِلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ ﴿٢٧﴾

24 – 25 సెలవిచ్చాడు, "దిగిపోండి,[14] మీరు ఒకరికొకరు శత్రువులు. ఒక ప్రత్యేక వ్యవధి వరకు మీకు, భువిలోనే నివాసం, భువిలోనే జీవన సామగ్రి లభిస్తుంది." ఇంకా ఇలా పురమాయించాడు, "మీరు అక్కడే జీవించాలి, అక్కడే మరణించాలి, అందులోనుంచే మిమ్మల్ని చివరికి వెలికి తీయడమూ జరుగుతుంది." ع 2

26 – 27 ఆదమ్ సంతానమా,[15] మేము మీ కొరకు వస్త్రాలను అవతరింపజేశాము, మీ శరీరంలోని లజ్జాకరమయిన భాగాల ఆచ్ఛాదనకు, మీ శరీర రక్షణ, అలంకరణలకూ ఉపయోగపడాలని కూడా. మరి అత్యుత్తమ వస్త్రాలయితే నిష్ఠాపరాయణ వస్త్రాలే. ఇది (వస్త్రం) అల్లాహ్ నిదర్శనాలలో ఒకటి, దీని ద్వారా జనం గుణపాఠం గ్రహిస్తే ఎంత బాగుండేది. ఆదమ్ సంతానమా, షైతాన్ మిమ్మల్ని అదే విధంగా పరీక్షా విపత్తులో పడవేస్తాడేమో జాగ్రత్త – ఏ విధంగానయితే వాడు మీ తల్లిదండ్రుల్ని స్వర్గం నుండి బయటికి నెట్టించాడో, వారి వస్త్రాలను వారి శరీరాల నుండి ఊడదీయించి వేశాడో, వారి మర్మాంగాలు ఒండొకరి సమక్షంలో బయటపెట్టాలని. వాడూ వాడి సహచరులూ మీరు కానలేని చోటి నుండి మిమ్మల్ని కాచుకుని చూస్తూ ఉంటారు. ఈ షైతానుల్ని మేము, విశ్వసించనివారి సంరక్షకులుగా చేశాము.[16]

14. హజ్రత్ ఆదమ్, హవ్వా (అలైహిముస్సలామ్)లను స్వర్గం నుండి దిగి పోవాలని ఇచ్చిన ఈ ఆదేశం శిక్షగా ఇవ్వడం జరిగిందన్న అనుమానం కలుగనవసరం లేదు. దివ్యఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల దీన్ని విశదపరుస్తూ అల్లాహ్ వాళ్ళిద్దరి పశ్చాత్తాపాన్ని స్వీకరించాడని, వారిని క్షమించాడని తెలుపడం జరిగింది. అందువల్ల ఈ ఆదేశంలో శిక్షాభావం ఏదీలేదు. నిజానికి ఇది, మానవ సృజనకు గల అసలు ఉద్దేశ్యాన్ని నెరవేర్చే మార్గం. (వివరాలకు చూడండి, బకర సూరా, పాదసూచికలు: 48, 53).

15. ఇక ఆదమ్ హవ్వాల గాధలోని ఒక ప్రత్యేక కోణాన్ని విడమర్చి తెలుపుతూ, స్వయంగా అరబ్బుల జీవితంలోగల పైశాచిక ప్రేరేపణకు సంబంధించిన ప్రస్ఫుటమయిన ప్రభావాన్ని ఒకదాన్ని వారికి ఎత్తి చూపడం జరుగుతోంది. వారు వస్త్రాలను కేవలం అలంకారానికి, వాతావరణం నుండి శరీర రక్షణకు వాడుకునేవారు. కాని దాని మొట్టమొదటి మౌలిక ఉద్దేశ్యం, అంటే శరీరంలోని మర్మాంగాల ఆచ్ఛాదనకు వాళ్ళ దృష్టిలో ఏమంత ప్రాముఖ్యం లేకపోయింది. వారు తమ ఆచ్ఛాదనీయ

وَإِذَا فَعَلُوا فَاحِشَةً قَالُوا وَجَدْنَا عَلَيْهَا آبَاءَنَا وَاللَّهُ أَمَرَنَا بِهَا ۗ
قُلْ إِنَّ اللَّهَ لَا يَأْمُرُ بِالْفَحْشَاءِ ۖ أَتَقُولُونَ عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٢٨﴾

28 - 30 వీరు ఏదయినా లజ్జావిహీనమయిన చేష్ట చేసినప్పుడు, 'మేము మా తాత ముత్తాతలను ఈ విధానాన్నే పాటిస్తూ ఉండగా చూశాము, ఇంకా, ఇలా చెయ్యమని దైవమే మమ్మల్ని ఆదేశించాడు'[17] అని అంటారు. వీరికి చెప్పు, 'అల్లాహ్ సిగ్గుమాలిన పనులను ఎన్నడూ ఆదేశించదు.[18] (అల్లాహ్ చెప్పినట్లు) మీకు తెలియనటువంటి విషయాలను మీరు అల్లాహ్ పేరిట ఆపాదిస్తున్నారా?'

శరీర భాగాలను ఇతరుల సమక్షంలో బయలుపరచడంలో ఏ విధంగానూ జంకేవారు కారు. దిగంబరులయి బయలు ప్రదేశంలో స్నానం చెయ్యడం, దారి వెంబడి ప్రకృతి సిద్ధమయిన అవసరాలను తీర్చుకోవడానికి కూర్చోవడం, పైజామా ముడి వీడి జారిపోతే మర్మాంగాలు బయటపడినా పట్టించుకోక పోవడం ఇత్యాది విషయాలు వారికి దైనందిన వ్యవహారాలే. ఇంతకన్నా ఘోరం ఏమిటంటే హజ్ సందర్భంలో అనేక మంది దిగంబరులయి కాబా ప్రదక్షిణ చేసేవారు. ఈ విషయంలో వారి స్త్రీలు పురుషులకన్నా, కాస్త అధికంగానే లజ్జావిహీనలయి ప్రవర్తించేవారు. వారి దృష్టిలో ఇదొక మతాచారం, దీన్ని ఒక సత్కర్మగా భావించి ఆచరించే వారు. పైగా ఇది ఒక్క అరబ్బులకే ప్రత్యేకం కాదు. ప్రపంచంలో అనేక జాతులు ఈ లజ్జా విహీనతకు లోనయి ఉండేవి, నేటికీ ఉన్నాయి. అందువల్ల దీని సంబోధన అరబ్బులకు ప్రత్యేకం కాదు. అందరికీ ఇది వర్తిస్తుంది. మానవాళి అంతటినీ హెచ్చరించడం జరుగుతోంది: 'చూడండి, షైతాన్ ప్రేరణకు సంబంధించిన విస్పష్టమయిన సంకేతం మీ జీవితాల్లో ఉంది. మీరు మీ ప్రభువు మార్గ దర్శనానికి దూరమయి, ఆయన సందేశహరుల సందేశానికి విముఖులయి మిమ్మల్ని మీరు షైతాన్‌కు అప్పజెప్పుకున్నారు. వాడు మిమ్మల్ని మానవ ప్రకృతికి చెందిన మార్గాన్నుంచి తొలగించాడు; మీ తొలి మాతాపితామహులను గురి చెయ్యి దలచిన ఆ లజ్జావిహీనతకు మిమ్మల్నీ గురిచేశాడు. దీన్ని కాస్త పరిశీలిస్తే, ప్రవక్తల మార్గదర్శకత్వం లేకుండా మీరు మీ సహజ మౌలిక అవసరాలను సయితం అర్థం చేసుకోవడమయినా, వాటిని నెరవేర్చుకోవడమయినా సాధ్యం కాదనే సత్యం మీకు తేటతెల్లమవుతుంది.

16. ఈ ఆయత్‌లలో సెలవిచ్చిన దాని రీత్యా కొన్ని యదార్థాలు ప్రస్ఫుటమయి ముందుకు వస్తున్నాయి:

ఒకటి, వస్త్రధారణ ఏదో కృత్రిమమయిన విషయం కాదు, నిజానికి ఇది మానవ నైజంలోని ప్రముఖమయిన వాంఛ. దైవం మానవ శరీరంపై జంతువులకు మాదిరిగా పుట్టుకతోనే ఏదయినా ఆచ్ఛాదనను ఏర్పరచలేదు. దానికి బదులు లజ్జా ప్రీడలు అతని నైజంలోనే నిబిడీకృతం చేశాడు. దైవం, మానవుని లైంగిక అవయవాలను కేవలం లైంగిక అవయవాలుగా మాత్రమే సృజించలేదు, వాటిని 'సౌఅత్'గా కూడా చేశాడు. ఈ అరబీ పదానికి, మనిషి బహిర్గత పరచడానికి ఏవగించుకునే వస్తువు (మర్మాంగాలు) అని అర్థం. ఇంకా ఈ సిగ్గుపడే సహజ వాంఛ పరిపూర్తికి, సిద్ధం చేసి ఉంచిన వస్త్రాలను మానవునికి అంద జెయ్యలేదు. దానికి మారుగా అతని ప్రకృతిలో వస్త్రధారణను ప్రేరేపించాడు. أَنزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا (మేము మీ కొరకు వస్త్రాలను అవతరింపజేశాము.) తద్వారా అతను తన బుద్ధినుపయోగించి తన స్వభావం కోరే దాన్ని అర్థం చేసుకుని, అల్లాహ్ సృష్టించిన పదార్థాల సహాయంతో తనకు వస్త్రాలను సిద్ధం చేసుకోవాలని.

రెండు, ఈ సహజమయిన ప్రేరణ రీత్యా మానవునికి ప్రప్రథ మమయినది వస్త్రాలకు సంబంధించిన నైతికావశ్యకత. అంటే మనిషి తన సౌఅత్ (మర్మాంగాల)ను కప్పి పెట్టుకోవాలి. శారీరకావశ్యకత ద్వితీయమైనది. అంటే అతని వస్త్రాలు అతనికి 'రీష్' (శరీరాలంకరణ, వాతావరణ ప్రభావాల నుండి రక్షణ) కాగలగటం అన్నమాట. ఈ విషయంలోనూ మానవుని వ్యవహారం జంతువులకు పూర్తిగా భిన్నమయింది. జంతువులకు ఆచ్ఛాదన కేవలం 'రీష్' కాగలిగితే దాని ఉద్దేశ్యం నెరవేరుతుంది. పోతే, అది వాటికి మర్మాంగాలను కప్పి పుచ్చేది కాగలటం అనే విషయం ఉత్పన్నమే కాదు. ఎందుకంటే వాటి లైంగిక అవయవాలు అసలు 'సౌఅత్' కానేకావు, ఇక వాటిని కప్పి

قُلْ اَمَرَ رَبِّیْ بِالْقِسْطِ ۟ وَاَقِیْمُوْا وُجُوْهَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّادْعُوْهُ مُخْلِصِیْنَ
لَهُ الدِّیْنَ ؕ كَمَا بَدَاَكُمْ تَعُوْدُوْنَ ۝ فَرِیْقًا هَدٰى وَفَرِیْقًا حَقَّ عَلَیْهِمُ الضَّلٰلَةُ ؕ
اِنَّهُمُ اتَّخَذُوا الشَّیٰطِیْنَ اَوْلِیَآءَ مِنْ دُوْنِ اللّٰهِ وَیَحْسَبُوْنَ اَنَّهُمْ مُّهْتَدُوْنَ ۝

ముహమ్మద్, వీరికి ఇలా చెప్పి వెయ్యి, 'నా ప్రభువయితే నిజాయితీ న్యాయాలను ఆదేశించాడు. ప్రతి ఆరాధనలో మీ అభిముఖ దిశను సరిగ్గా ఉంచాలని, మీ ధర్మాన్ని ఆయనకే ప్రత్యేకించుకుని ఆయన్నే వేడుకోవాలని ఆయన మరీ ఆదేశించాడు. ఆయన మిమ్మల్ని ఇప్పుడు పుట్టించినట్లే మళ్ళీ మిమ్మల్ని పుట్టించడం జరుగుతుంది.'[19] ఒక వర్గానికయితే ఆయన సన్మార్గాన్ని చూపించాడు, కాని మరో వర్గానికి మార్గ విహీనత అంటుకుపోయింది, ఎందుకంటే వారు దైవానికి బదులుగా షైతానులను తమ సంరక్షకులుగా చేసుకున్నారు. పైగా తాము సన్మార్గాన ఉన్నామనే వారనుకుంటున్నారు.

పెట్టేందుకు జంతువుల ప్రవృత్తిలో సహజంగా ప్రేరణ కలగటం, దాన్ని నెరవేర్చడానికి వాటి శరీరాలపై ఆచ్ఛాదన ఏర్పరచడం అన్న ప్రసక్తే లేదు. కాని మానవుడు షైతాన్ మార్గదర్శకత్వాన్ని స్వీకరించగానే వ్యవహారమంతా తారుమారయి పోయింది. వాడు తన ఈ శిష్యులలో ఒక అపార్థాన్ని సృజించాడు: 'మీకు వస్త్రధారణ అన్నది, అచ్చంగా జంతువులకు గల 'రీష్' లాంటిదే. అది 'సౌఅత్'కు కూడా ఆచ్ఛాదన కాగలగటానికి ఏ మాత్రం ప్రాముఖ్యం లేదు. జంతువుల లైంగిక అవయవాలు సౌఅత్ కానట్లే మీ ఈ అంగాలూ 'సౌఅత్' (మర్మాంగాలు) కావు, కేవలం లైంగిక అవయవాలే.'

మూడు, మానవునికి దుస్తులు కేవలం ఆచ్ఛాదన, రక్షణ, అలంకరణ కావడంతో సరిపోదు, వాస్తవానికి ఈ విషయంలో మనిషి చేరవలసిన ఉన్నత స్థాయి ఏమిటంటే అతని దుస్తులు నిష్కాపరమయిన దుస్తులు కావాలి. అంటే పూర్తిగా 'సాతిర్' (ఆచ్ఛాదనీయ శరీరభాగాలన్నింటినీ కప్పేవి) కావాలి, అలంకరణ కూడా హద్దుల్ని మించినదిగానూ మనిషి స్థాయి కన్నా దిగజారిందిగానూ కాకుండా ఉండాలి, గర్వం, అహంకారాలను ప్రదర్శించేదిగానూ ఉండరాదు. ఇంకా అది ఒక మానసిక రుగ్మతకు నిదర్శనంగానూ కాకూడదు – ఆ రుగ్మతలో మగవారు మగువలుగా కనబడితే ఆడవారు మగరాయుళ్ళయి దర్శనమిస్తారు; ఒక జాతి మరో జాతిని పోలినదిగా ఉండేందుకు యత్నించి తన హీనస్థాయికి తానే సజీవ సాక్ష్యమై నిలుస్తుంది. దుస్తుల వ్యవహారంలో వీటన్నింటికీ దూరంగా నిష్కాగరిష్ఠమయిన ఉత్కృష్ట స్థాయిని చేరడం, దైవ ప్రవక్తల్ని విశ్వసించి, దైవ మార్గదర్శకత్వానికి తమ్ముతాము సమర్పించుకున్న వారికి తప్ప ఇతరులెవ్వరికీ సాధ్యపడదు. మానవులు దైవ మార్గ నిర్దేశనను కాదన్నప్పుడు షైతానులు వారి సంరక్షకులవుతారు. ఈ షైతానులు వారిని ఏదో ఒక తప్పులోకి, ఊబిలోకి తోసి వేస్తారు.

నాలుగు, దుస్తులు కూడా ప్రపంచంలో నలువైపులా వ్యాపించి ఉన్న దేవుని అసంఖ్యాకమయిన నిదర్శనాల్లోనివే. పరమ సత్యాన్ని చేరడంలో దుస్తులూ మనిషికి తోడ్పడతాయి. అయితే మనిషి స్వయంగా పాఠం గ్రహించేందుకు సిద్ధమయి ఉండాలి. పైన మేము పేర్కొన్న వాస్తవాలను కాస్త నిలకడతో పరిశీలిస్తే దుస్తులు ఏ విధంగా పరమప్రభువు, అల్లాహ్‌ను సూచించే ఒక ముఖ్య చిహ్నమో బోధపడుతుంది.

17. అరబ్బులు దిగంబరులయి కాబా గృహ ప్రదక్షిణ చేసేవారని మేము పైన పేర్కొన్న విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. వారు దాన్ని ఒక మతాచారంగా పాటించేవారు. అలా చెయ్యాలని దైవాదేశముందని వారు భావించేవారు.

18. స్థూలంగా చూస్తే ఇది ఒక చిన్న వాక్యం. కాని వాస్తవానికి ఇందులో తిరస్కారుల మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా దివ్య ఖుర్‌ఆన్ పెద్ద నిదర్శనాన్ని ముందుంచింది. ఈ తర్కాన్ని అర్థం చేసుకునేందుకు రెండు విషయాలు మౌలికంగా అర్థం చేసుకోవాలి:

يٰبَنِيْٓ اٰدَمَ خُذُوْا زِيْنَتَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا ۚ اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ۝٣١ ع ۱۰

31 ఆదమ్ సంతానమా, ప్రతి ఆరాధనా సమయంలోనూ మీ అలంకరణలను ధరించండి.[20] తినండి, త్రాగండి హద్దులు మీరకండి. అల్లాహ్ హద్దులు మీరే వారిని ఇష్టపడడు.[21] ع 3

ఒకటి, అరబ్బులు తాము ఆచరించే కొన్ని మతాచారాలలో నగ్నత్వం అవలంబించినా, దాన్ని ఒక పవిత్రమయిన మతాచార మని భావించినా స్వయాన నగ్నత్వం అన్నది ఒక లజ్జా విహీనమయిన చేష్ట అని వారూ గట్టిగా భావించేవారు. తదను గుణంగా సంస్కారవంతుడూ మర్యాదస్థుడయిన ఏ వ్యక్తీ నాగరికులు నలుగురు కూర్చున్న చోట, బజారులో, లేదా తమ బంధుమిత్రుల మధ్య దిగంబరుడవడాన్ని ఇష్టపడడు.

రెండు, వారు నగ్నత్వాన్ని సిగ్గులేని చేష్టగా భావించినా ఒక మతాచారంగా ఆరాధనా సమయాల్లో దాన్ని పాటించేవారు. తమ మతం దైవం ప్రసాదించిందిగనుక ఆ ఆచారం కూడా దైవం నియమించిందే అని వారనుకునేవారు. దీన్ని పురస్కరించుకుని ఖుర్‌ఆన్ ఇలా తర్కిస్తుంది: ఒకపని నీతి బాహ్యమయిందయినప్పుడు, దాన్ని నీతిబాహ్యమయినదిగా మీరూ నమ్ముతున్నప్పుడు అలాంటి దాన్ని దైవం ఆదేశిస్తాడని మీరెలా అనుకున్నారు? నీతి బాహ్యమయిన ఏ పని ఆదేశమూ దైవం ఇవ్వడానికి వీల్లేదు. ఒకవేళ మీ మతంలో అలాంటి ఆదేశమేదయినా ఉన్నట్లయితే ఆ మతం దైవం తరపున వచ్చింది కాదనడానికి ఇది విస్పష్టమయిన సంకేతం.

19. భావమేమిటంటే దైవ ధర్మానికీ మీ ఈ హేయమయిన ఆచారాలకూ సంబంధమేముంది? ఆయన బోధించిన ధర్మం మౌలిక సూత్రాలు ఇవి:

1) మానవుడు తన జీవితాన్ని న్యాయం, నిజాయితీల ఆధారంగా నిర్మించుకోవాలి.

2) ఆరాధనలో అతనికి దిశ సరయినదిగా ఉండాలి. అంటే దైవం తప్ప మరొకరి దాస్యపు నీడలు కూడా అతని ఆరాధనలపై పడరాదు. నిజ ఆరాధ్యుడు తప్ప ఇతరులెవరి వైపునకూ విధేయతా దాస్యాలు, వినయ వినమ్రతల దిశ మరలరాదు.

3) మార్గదర్శకత్వానికి, సహాయ సాఫల్యాలకు, రక్షణ సంరక్షణలకు దైవాన్నే అర్థించాలి. కాని దీనికి షరతు ఏమిటంటే వీటిని అర్థించే వ్యక్తి మొదట తన ధర్మాన్ని (జీవన విధానాన్ని) దైవం కొరకే ప్రత్యేకించుకోవాలి. జీవన వ్యవస్థ ఏమో అంతా దైవ తిరస్కారం, బహుదైవారాధనామయమయి ఉండి, పాప భూయిష్టమయి, దైవేతర శక్తుల దాస్య బంధనాల్లో చిక్కుకుని ఉండి, ఆ పైన దైవాన్ని – దేవా, నీపై మేము చేస్తున్న తిరుగుబాటులో మాకు సహాయపడు– అని ప్రార్థించే స్థితి ఉండరాదు!

4) ఈ ప్రపంచంలో తాను పుట్టినట్లే మరో లోకంలోనూ తను పుడతానని, అక్కడ తన ఆచరణల లెక్కలు దైవానికి చూపవలసి ఉంటుందని అతను దృఢంగా విశ్వసించాలి.

20. ఇక్కడ అలంకరణ అంటే పూర్తి దుస్తులు అని అర్థం. దైవ ఆరాధనకై నిలబడటానికి మనిషి కేవలం 'తన ఆచ్ఛాదనీయ శరీరాంగా'లను (సతర్‌ను) మటుకు కప్పుకుంటే సరిపోదు. స్తోమత మేరకు తన దుస్తులు మొత్తం ధరించాలి. తద్వారా, అతని ఆచ్ఛాదనీయ భాగాలనూ కప్పుకోవాలి, అలంకరణ కూడా జరగాలి. మూర్ఖులు తమ ఆరాధనల్లో అవలంబించే తప్పుడు వైఖరిని ఖండిస్తుంది ఈ ఆదేశం. అలాంటి ఆచారం నేటికీ కొనసాగుతోంది. దాని ప్రకారం దిగంబరులయి లేదా అర్ధ నగ్నంగా తమ స్వరూపాలను చెరుపుకుని దైవారాధన చెయ్యాలని వారు భావిస్తారు. దీనికి భిన్నంగా దైవం చెప్పేదేమిటంటే, మనిషి తన వేషభూషణలతో, నగ్నత్వం అలా ఉంచి, ఏ మాత్రం అసభ్యత కానరాని రూపంలో ఆరాధన చెయ్యాలి.

21. అంటే, దైవానికి మీరు దారిద్ర్యంలో ప్రగ్గుతూ ఆకలి బాధలు భరిస్తూ, పరిశుద్ధ అన్న పానీయాలకు దూరంగా మెలగటం ప్రియప్రదమయిన విషయం కాదు. ఆయన దాస్యాన్ని పాటించడానికి ఇవి ఏ స్థాయిలోనూ అవసరమయినవి కావు. దీనికి భిన్నంగా ఆయన ప్రసాదించిన ఉత్తమ వస్త్రాలు ధరించడంలోనూ, పరిశుద్ధ భక్షణాలు భుజించడంలోనూ ఆయన ప్రసన్నత,

قُلْ مَنْ حَرَّمَ زِيْنَةَ اللّٰهِ الَّتِيْٓ اَخْرَجَ لِعِبَادِهٖ وَالطَّيِّبٰتِ مِنَ الرِّزْقِ ۭ قُلْ هِيَ لِلَّذِيْنَ
اٰمَنُوْا فِي الْحَيٰوةِ الدُّنْيَا خَالِصَةً يَّوْمَ الْقِيٰمَةِ ۭ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ۝
قُلْ اِنَّمَا حَرَّمَ رَبِّيَ الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَالْاِثْمَ وَالْبَغْيَ بِغَيْرِ الْحَقِّ
وَاَنْ تُشْرِكُوْا بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا وَّاَنْ تَقُوْلُوْا عَلَي اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝

32 ముహమ్మద్, 'అల్లాహ్ తన దాసుల కొరకు పుట్టించిన అలంకరణను ఎవరు హరామ్ చేశారో, ఎవరు దైవం ప్రసాదించిన పరిశుద్ధ పదార్థాలను నిషేధించారో?'[22] వీరిని అడుగు. ఇలా చెప్పు, 'ఈ వస్తువులన్నీ ప్రాపంచిక జీవితంలోనూ విశ్వసించిన వారికి లభించాలి, ప్రళయ దినాన అయితే అచ్చంగా వీరికే ప్రత్యేకం.'[23] ఈ విధంగా మేము మా వచనాలను అతి విశదంగా వివరిస్తాము, విజ్ఞులయిన వారి కొరకు.

33 ముహమ్మద్, వీరికి ఇలా చెప్పు, 'నా ప్రభువు హరామ్ (నిషిద్ధం) చేసిన విషయాలయితే ఇవి: "బట్టబయలుగానయినా[24], దాపరికంగానయినా చేసే సిగ్గుమాలిన పనులు, పాప కార్యం[25], సత్యానికి వ్యతిరేకంగా జరిగే అత్యాచారం[26] ఇంకా, అల్లాహ్ ఏ ప్రమాణమూ అవతరింపజేయనిదే, ఇతరుల్ని అల్లాహ్‌తోపాటు సహవర్తులుగా ఎంచడం, అల్లాహ్ సెలవిచ్చినట్లు నిజంగా మీకు తెలియనిదే ఏ విషయాన్నయినా ఆయన పేరిట చెప్పడం."

సంతోషాలూ ఇమిడి ఉన్నాయి. ఆయన అందజేసిన షరీఅత్ ప్రకారం, అసలు అపరాధం, ఆయన నియమించిన హద్దుల్ని అతిక్రమించడం. ఈ అతిక్రమణ ధర్మ నమ్మతమైన దాన్ని అధర్మమయిందిగా చేసుకోవడమయినా అధర్మమయిన దాన్ని ధర్మసమ్మతమయిందిగా చేసుకోవడమైనా, ఇరు విధాలా దైవ నియమాల అతిక్రమణే అవుతుంది.

22. భావమేమిటంటే, ప్రపంచంలోని సకల అలంకరణలు, పరిశుద్ధ వస్తువులు దేవుడు తన దాసులయిన మానవుల కొరకే సృష్టించాడు. అలాంటప్పుడు వాటిని తన దాసులకు నిషేధించడం అన్నది మటుకు ఎట్టి పరిస్థితిలోనూ దైవేచ్ఛ కాజాలదు. ఇక ఏదయినా మతం, లేదా ఏదయినా నైతిక నియమావళి, లేదా ఏదయినా సామాజిక వ్యవస్థ వీటిని నిషిద్ధాలుగా, లేదా ఏహ్యమయినవిగా, లేదా ఆధ్యాత్మిక వికాసంలో ప్రతిబంధకాలుగా పరిగణిస్తే, అది దైవదత్తమయినది కాదని దాని ఈ చర్య స్వయంగానే రుజువు చేస్తోంది. ఈ తర్కం కూడా, మిథ్యాధర్మాలకు విరుద్ధంగా ఖుర్‌ఆన్ అందజేసే తర్కాలలోని ముఖ్యమయిన తర్కం. దీన్ని అర్థం చేసుకోవడం ఖుర్‌ఆన్ తర్క విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతో అవసరం.

23. యదార్థం రీత్యా దేవుని సృష్టిలోని సకల వస్తువులూ ప్రపంచంలోనూ విశ్వాసుల కొరకే సృష్టించినవి. ఎందుకంటే వారే దేవుని విశ్వసనీయులయిన పాలితులు, విశ్వసనీయులయిన వారికే వారి నమ్మకానికి ప్రతిఫలం లభించాలి. కాని ప్రస్తుత ప్రపంచ వ్యవస్థను పరీక్ష, తత్సంబంధిత వ్యవధుల సూత్రాల ఆధారంగా నిర్మించడం జరిగింది. ఇక్కడ దేవుని శుభవరాలు అధికంగా నమ్మక ద్రోహులయిన వారికి కూడా పంపిణి అవుతాయి. తరచుగా నమ్మకస్థులకన్నా వారికే ఈ వరాలన్నీ బహూకరించబడతాయి. ఇంతకూ పరలోకంలో (అక్కడి వ్యవస్థ కేవలం 'సత్యం' ఆధారంగా నిర్మితమవుతుంది గనక) జీవితపు చక్కదనాలు, ఆహారపు కమ్మదనాలు సమస్తం కేవలం దేవుని విశ్వసనీయులకు మాత్రమే ప్రత్యేకించడం జరుగుతుంది. ప్రభువు

وَلِكُلِّ أُمَّةٍ أَجَلٌ ۖ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُونَ سَاعَةً وَلَا يَسْتَقْدِمُونَ ﴿٣٤﴾
يَا بَنِي آدَمَ إِمَّا يَأْتِيَنَّكُمْ رُسُلٌ مِنْكُمْ يَقُصُّونَ عَلَيْكُمْ آيَاتِي ۙ فَمَنِ
اتَّقَىٰ وَأَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٣٥﴾ وَالَّذِينَ كَذَّبُوا
بِآيَاتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٣٦﴾

34 - 39 ప్రతి జాతికి గడువు కాలం నిర్ణయమయి ఉంది. కనుక ఒక జాతి గడువు పూర్తి కావస్తే ఒక్క గడియ కాలమూ ముందూ వెనకా జరగదు[27] (ఈ మాటను అల్లాహ్, సృష్టి ఆదిలోనే ఇలా స్పష్టం చేశాడు). 'ఆదమ్ సంతానమా, గుర్తుంచుకోండి, మీ వద్దకు స్వయంగా మీలోనుంచే నా వచనాలను వినిపించే సందేశహరులు వచ్చినప్పుడు అవిధేయతకు దూరంగా మెలుగుతూ తన వైఖరిని సంస్కరించుకున్న వానికి ఎలాంటి భయమూ, విచారమూ కలిగే అవకాశం లేదు. మరి మా వచనాలను అబద్ధీకరించే వారు, వాటికి ప్రతిగా పొగరు చూపిన వారు – వారే నరక వాసులు, అక్కడే వారు సదా ఉంటారు.[28]

ప్రసాదించిన జీవిక ద్వారానే ప్రపంచంలో పోషణ పొంది నప్పటికీ ప్రభువుకు వ్యతిరేకంగా తిరుగుబాటును చేసిన నమ్మకద్రోహులు పరలోకంలో ఏదీ పొందలేరు.

24. వివరాలకు చూడండి : అన్‌ఆమ్ సూరా పాద సూచికలు, 128, 131.

25. మూలంలో 'ఇస్మున్' అనే పదం వచ్చింది. దాని అసలు అర్థం 'లోపం'. దీన్నిబట్టే వేగంగా నడవగల శక్తి ఉన్నా కావాలని, సోమరితనంతో, నెమ్మదిగా నడిచే ఒంటెని 'ఆసిమ' అని అంటారు. దీని ద్వారానే ఈ పదంలో అపరాధం, పాపం అన్న భావాలు ఉద్భవించాయి. అంటే మనిషి తన ప్రభువు విధేయత, ఆజ్ఞా పాలనలకు శక్తీ సామర్థ్యాలు కలిగి ఉన్ననప్పటికీ వెనుదీయటం, ఆయన ప్రసన్నత పొందకుండా కావాలని తప్పు చెయ్యడం అన్న మాట.

26. అంటే మనిషి తన పరిమితులను అతిక్రమించి, ప్రవేశించే హక్కులేని, చేరకూడని పరిధుల్లో అడుగు పెట్టడం అని అర్థం. ఈ నిర్వచనం ప్రకారం,

★ దైవ దాస్య హద్దుల్ని దాటి, స్వేచ్ఛా వైఖరిని అవలం బించే వారు కూడా దైవ ధిక్కారులుగానే పరిగణించ బడతారు.

★ అలాగే దేవుని దైవత్వ పరిధుల్లో తమ పెద్దరికపు దండోరా వేయించే వారు కూడా దైవ ధిక్కారులే.

★ ఇంకా దేవుని దాసులయిన మానవుల హక్కుల్ని కబళించే వారు కూడా దైవ ధిక్కారులే అవుతారు.

27. వ్యవధి నిర్ణయమయి ఉందంటే, ఏళ్ళు, నెలలు దినాల లెక్కగట్టి ప్రతి జాతికి ఒక గడువు నిర్ణయమవుతుంది అని అర్థం కాదు; ఇంకా, ఆ గడువు ముగియగానే ఆ జాతిని తప్పనిసరిగా అంతమొందించడం జరుగుతుందన్నదీ అర్థం కాదు. భావమేమిటంటే ప్రతి జాతికి ప్రపంచంలో పని చేసేందుకు ఇచ్చే అవకాశానికి ఓ నైతిక హద్దును నిర్ణయించడం జరుగుతుంది. మరో విధంగా చెప్పాలంటే, దాని ఆచరణలో మంచీ చెడుల కనీసపు నిష్పత్తి ఏ మేరకు భరింపదగినదో అన్న అంశం నిర్ణయమవుతుందన్నమాట. ఒక జాతిలోని దుర్గుణాలు దాని సుగుణాలకు ప్రతిగా ఆ నిర్ణీత పరిమితి కన్నా తక్కువగా ఉన్నంత వరకు, అందులో ఎన్ని చెడులున్నప్పటికీ దానికి గడువు ఇవ్వడం జరుగుతూనే ఉంటుంది. అది ఆ హద్దుల్ని మీరినప్పుడు ఆ దురాచార, దుర్గుణ భూయిష్టమయిన జాతికి మరే మాత్రం వ్యవధినివ్వడం జరగదు. దీన్ని సవివరంగా అర్థం చేసుకునేందుకు నూహ్ సూరా: 4,10,12 ఆయత్‌లను కూడా పరిశీలించాలి.

28. దివ్య ఖుర్‌ఆన్‌లో మహనీయ ఆదమ్ హవ్వాలను స్వర్గం

فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اُولٰٓئِكَ يَنَالُهُمْ نَصِيْبُهُمْ
مِّنَ الْكِتٰبِ ؕ حَتّٰٓى اِذَا جَآءَتْهُمْ رُسُلُنَا يَتَوَفَّوْنَهُمْ ۙ قَالُوْٓا اَيْنَ مَا كُنْتُمْ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ؕ
قَالُوْا ضَلُّوْا عَنَّا وَشَهِدُوْا عَلٰٓى اَنْفُسِهِمْ اَنَّهُمْ كَانُوْا كٰفِرِيْنَ ﴿۳۷﴾ قَالَ ادْخُلُوْا فِيْٓ اُمَمٍ
قَدْ خَلَتْ مِنْ قَبْلِكُمْ مِّنَ الْجِنِّ وَالْاِنْسِ فِى النَّارِ ؕ كُلَّمَا دَخَلَتْ اُمَّةٌ لَّعَنَتْ اُخْتَهَا ؕ حَتّٰٓى
اِذَا ادَّارَكُوْا فِيْهَا جَمِيْعًا ۙ قَالَتْ اُخْرٰىهُمْ لِاُوْلٰىهُمْ رَبَّنَا هٰٓؤُلَآءِ اَضَلُّوْنَا فَاٰتِهِمْ عَذَابًا
ضِعْفًا مِّنَ النَّارِ ؕ قَالَ لِكُلٍّ ضِعْفٌ وَّلٰكِنْ لَّا تَعْلَمُوْنَ ﴿۳۸﴾ وَقَالَتْ اُوْلٰىهُمْ
لِاُخْرٰىهُمْ فَمَا كَانَ لَكُمْ عَلَيْنَا مِنْ فَضْلٍ فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْسِبُوْنَ ﴿۳۹﴾ ع ۴

నిజమే మరి, పచ్చి అబద్ధాలను సృష్టించి అల్లాహ్‌కు ఆపాదించే వానికి, లేదా అల్లాహ్ సత్యవచనాలను అబద్ధీకరించే వానికి మించిన దుర్మార్గుడు మరెవడు కాగలడు? ఇలాంటి వారు తమ విధివ్రాత ప్రకారం తమ వాటా ఏదో పొందుతూనే ఉంటారు.[29] కడకు మేము పంపిన దైవదూతలు★ వారి ఆత్మలను వశపరచుకునేందుకు (వారివద్దకు) వస్తారు. అప్పుడు వారు (దైవదూతలు) వారిని ఇలా అడుగుతారు, 'చెప్పండి, మీరు దైవాన్ని కాదని మొరపెట్టుకుంటూ ఉన్న ఆ మీ ఆరాధ్యులెక్కడ?' వారు, 'అందరూ మాకు దొరక్కుండా జారుకున్నారు' అని పలుకుతారు. ఇంకా తాము నిజంగానే సత్య తిరస్కారులమని వారే స్వయంగా తమకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తారు. అప్పుడు అల్లాహ్ వారిని ఉద్దేశించి, 'పొండి, మీరున్నూ ఆ నరకంలోకే వెళ్ళిపోండి, అందులోనే మీకు పూర్వం గతించిన జిన్నులూ మానవుల వర్గాలూ చేరి ఉన్నాయి' అని పురమాయిస్తాడు. ప్రతి వర్గం నరకంలోకి ప్రవేశించేటప్పుడు తనకు పూర్వపు వర్గాన్ని తిట్టిపోస్తూ ప్రవేశిస్తుంది. చివరికి, అంతా అక్కడ గుమికూడినప్పుడు ముందు వచ్చిన ప్రతి వర్గాన్ని గురించి తరువాతి వర్గం ఇలా అంటుంది, 'ప్రభూ, మమ్మల్ని దారి తప్పించినవారు వీరే కనుక వీరికి నరకాగ్ని శిక్షను రెండింతలు చెయ్యి'. బదులుగా 'ప్రతి ఒక్కరికీ రెండింతల శిక్షే ప్రాప్తిస్తుంది కాని మీరెరుగరు?'[30] అని సెలవీయడం జరుగుతుంది. మొదటి వర్గం తరువాతి వర్గంతో ఇలా అంటుంది, '(మేము నిందార్హులమే అయినట్లయితే)మాకులేని గొప్పదనం మీకు మాత్రం ఏముందనీ, ఇక మీరు సంపాదించుకున్న దాని ఫలితంగా యాతనను మీరూ చవిచూడండి'.[31] (ع 4)

నుండి పంపించి వేసిన ప్రస్తావన వచ్చిన ప్రతి సందర్భంలోనూ ఈ విషయాన్ని తప్పక తెలుపడం జరిగింది. (చూడండి : బకర: 38,39; తాహా:123,124) అందువల్ల ఇక్కడ కూడా దీన్ని ఈ సందర్భంగానే ప్రస్తావించినట్లు భావించవలసి ఉంటుంది.

అంటే మానవాళి జీవితం ప్రారంభం కానున్న సందర్భంలోనే ఈ విషయాన్ని స్పష్టంగా విడమర్చి చెప్పడం జరిగిందన్న మాట. (చూడండి – ఆలి ఇమ్రాన్ : పాదసూచిక 69)

★ మూలంలో 'రుసుల్' అనే పదం ప్రయోగించబడింది. (అను)

29. అంటే ప్రపంచంలో నిర్ణీతమయిన గడువు కాలం గడుపు తారు. చూడటానికి మంచిదయినా, చెడ్డదయినా తమకు సంప్రాప్తమయిన జీవితాన్ని వెళ్ళదీస్తారు.

30. అంటే మీలోని ప్రతి వర్గం వారు, ఒక వర్గానికి తరువాతి వారయితే మరొక వర్గానికి పూర్వీకులు కూడా. పూర్వీకులు తరువాతి వారి కొరకు ఆలోచన, ఆచరణల భ్రష్ట మార్గాలను వారసత్వంగా విడిచివెళ్లినట్లయితే, ఆ తరువాతి వారున్నూ తమ తరువాత వచ్చేవారి కొరకు అలాంటి వారసత్వమే వదలి ప్రపంచం వీడి పొయ్యారు. ఒక వర్గం దారి తప్పడానికి కొంత వరకు దాని పూర్వీకులు బాధ్యులయితే, ఆ వర్గం కూడా దాని తరువాతి వారి మార్గభ్రష్టతకు చాలా మటుకు బాధ్యత వహించవలసి ఉంటుంది. అందువల్లనే ప్రతి వర్గానికీ రెండింతల శిక్ష లభిస్తుందని చెప్పడం జరిగింది. ఒక వంతు శిక్ష స్వయంగా వారు తప్పుదారిని పాటించడం వల్లనూ మరోవంతు ఇతరుల్ని దారి తప్పించడం చేతనూ. ఒకవంతు శిక్ష తమ అపరాధాలకు, మరో వంతు ఇతరులకు అపరాధాల వారసత్వం వదలి వెళ్ళినందుకు.

హదీసులో ఈ విషయాన్నే ఇలా విశదపరచడం జరిగింది:

దైవం, దైవప్రవక్తల దృష్టిలో అవాంఛనీయమయిన కొత్త మార్గభ్రష్టతను ప్రారంభించిన వ్యక్తిమీద, ఆ కొత్త విధానాన్ని అనుసరించే వారందరి పాపభారం మోపబడుతుంది. అయితే ఆ కారణంచేత అలా అనుసరించే వారి బాధ్యతను ఏమాత్రం తగ్గించడం జరగదు. మరో హదీసులో ఇలా ఉంది: ప్రపంచంలో అన్యాయంగా ఏ మనిషి హత్య జరిగినా అతని అధర్మమైన హత్య పాపంలో ఒక వాటా, ఆదమ్ తొలి కుమారునికి చేరుతుంది. ఎందువల్లనంటే, తన సోదరుని హతమార్చి మానవ హత్యామార్గాన్ని ప్రప్రథమంగా తెరచిన వాడు అతనే. దీనివల్ల తెలిసేదేమిటంటే ఏ వ్యక్తి అయినా మరే వర్గమయినా ఒక తప్పుడు భావానికి లేక తప్పుడు వైఖరికి పునాది వేసినట్లయితే వారు కేవలం తమ తప్పుకే కాదు, ప్రపంచంలో దానికి ప్రభావితులయ్యే వారందరి పాపానికీ కొంత బాధ్యత వహించవలసి ఉంటుంది. తప్పుడు ప్రభావాలు కొనసాగినంత కాలం వారి ఖాతాలో ఆ పాపపు వాటాలు నమోదు అవుతూనే ఉంటాయి. దీనివల్ల తేలే మరో అంశం ఏమిటంటే ప్రతివ్యక్తీ తన మంచీ చెడులకు తన వరకు మాత్రమే బాధ్యుడు కాడు, తన మంచీ చెడులు ఇతరుల జీవితాలపై ఏ మేరకు ప్రభావం వేశాయన్న ప్రశ్నకూ అతను జవాబు చెప్పుకోవలసి ఉంటుంది.

ఉదాహరణకు ఒక వ్యభిచారినే తీసుకోండి, ఎవరి శిక్షణవల్ల మరెవరి సహవాసం వల్ల, ఎవరి చెడు దృష్టాంతాలు చూడటం వల్ల, ఎవరి ప్రోద్బలం వల్ల ఈ వ్యక్తిలో వ్యభిచార గుణం దారి చేసుకుందో వారంతా ఇతను వ్యభిచారి అవడంలో తోడ్పడిన వారే. స్వయంగా వారున్నూ ఈ చెడు చూపు, చెడు తలంపు, చెడు నడతల వారసత్వం ఎక్కడి నుండి గ్రహించారో అక్కడి వరకూ దీని బాధ్యత చేరుతుంది. కడకు, మానవాళి కాంక్షాతృప్తికి ఈ చెడుదారి చూపిన తొలి వ్యక్తి వరకూ దీని సంబంధం కొనసాగుతుంది. ఇది ప్రస్తావనలోని ఆ వ్యభిచారి లెక్కలోని సమకాలీనులు, పూర్వీకులకు సంబంధించిన భాగం. పైగా, స్వయంగా అతను కూడా తాను చేసిన వ్యభిచారానికి బాధ్యుడు. అతనికి ఇచ్చిన మంచీ చెడుల విచక్షణాజ్ఞానం, అతనిలో పొందుపరచిన అంతరాత్మ బలం, అతనిలో సహజంగానే సమకూర్చిన మనో నిగ్రహశక్తి, ప్రపంచంలోని సజ్జనుల ద్వారా అతనికి అందిన మంచీ చెడుల తెలివిడి, అతనికి తెలిసిన సత్పురుషుల ఆదర్శాలు, లైంగిక దురాచారం వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి అతనికి అందిన సమాచారం–వీటిలో దేని ద్వారానూ అతను ప్రయోజనం పొందలేదు. అతను మనసు కోరే గుడ్డి కోర్కె ముందు తన్ను తాను బానిసగా సమర్పించుకున్నాడు. మనసు కోరేది దాని తృప్తిమటుకే, అది ఏ విధంగానయినా సరే! ఇదంతా వ్యక్తిగతంగా అతనికి సంబంధించిన లెక్క. ఆ తరువాత తాను సంపాయించి పెంచి పోషించిన ఆ చెడుగును ఇతరుల వరకు వ్యాపింపజెయ్యడం మొదలెడతాడు. ఏదో సుఖవ్యాధిని అంటించుకు వస్తాడు, దాన్ని తన కుటుంబంలోనూ మరెన్నో వంశాలలోనూ వ్యాపింపజేసి ఎన్నో జీవితాలను నాశనం చేస్తాడు. ఒక్కోచోట వ్యభిచరించి తన ఇంద్రియ బిందువును వదలుతాడు. తద్వారా శిశువు కలిగితే, తాను పోషించవలసిన శిశువు భారాన్ని మరొకనిపై మోపుతాడు. ఆ శిశువును ఆ మరొకని సంపాదనలో అక్రమ వాటాదారునిగా, అతని సంతానం హక్కుల్లో బలవంతపు భాగస్వామిగా, అతని

వారసత్వంలో అధర్మపు హక్కుదారుగా చేస్తాడు. ఈ హక్కుల అపహరణ ఎన్నెన్ని తరాల వరకు కొనసాగుతుందో! మాటల గారడితో ఒక కన్యను దుర్నీతి మార్గాన పడవేస్తాడు. ఆమెలో పెంపొందించిన చెడుగుణాలు ఎన్నెన్నో కుటుంబాలలో, మరెన్నో తరాల వరకు వ్యాపించి ఎన్నో ఇండ్లను కూల్చి వేస్తాయి. అలాంటి వ్యక్తి తన సంతానం, తన చుట్టాలు, తన సమాజంలోని ఇతర జనుల సమక్షంలో తన అనైతికత ద్వారా ఒక చెడ్డ దృష్టాంతాన్ని నిలుపుతాడు. ఎందరి నడతనో చెడగొట్టడానికి కారణభూతుడవుతాడు. దాని ప్రభావాలు ఆ తరువాతి తరాలలో చాలా కాలం వరకు ప్రాకుతూనే ఉంటాయి. ఈ వ్యక్తి సమాజంలో రేపిన ఈ సమస్త అల్లకల్లోలం పట్ల న్యాయం కోరేదేమిటి? దీని పాప ఫలితాలన్నీ అతని ఖాతాలో వ్రాయడమే న్యాయం. ఇతను వ్యాపింపజేసిన చెడుగుల దుష్పరిణామాలు ప్రపంచంలో వ్యాపిస్తున్నంత కాలం అతని లెక్కలో అవి నమోదవుతూనే వుండాలి. ఇదే న్యాయం.

ఇలాగే మంచిని కూడా ఊహించుకోవచ్చు. మనకు మన పూర్వీకుల నుంచి ప్రాప్తించిన సచ్ఛీలత వారసత్వానికి పుణ్య ఫలం, సృష్టి ఆది నుండి మన కాలం వరకు తరతరాలుగా దాన్ని అందజేయడంలో పాలుపంచుకున్న వారందరికీ లభించాలి. ఆ వారసత్వాన్ని గ్రహించి దాన్ని భద్రపరచి, వృద్ధి పరచడంలో మనం అందించిన సేవలకుగాను మనకూ దాని ప్రతిఫలం లభించాలి. ఇంకా మన సత్‌ప్రయత్నాల ఛాయల్ని మనం వారసత్వంగా ప్రపంచంలో వదలి వెళ్ళుతున్నందుకు వాటి పుణ్యఫలం కూడా మన పద్దులో జమ అవుతూ ఉండాలి. ఆ ఛాయలు మిగిలి ఉన్నంతకాలం, వాటి ప్రభావం మానవాళిపై పరంపరాగతంగా పడుతున్నంతకాలం, వాటి ప్రయోజనాల వల్ల మానవులు లాభం పొందుతున్నంత కాలం, ఆ పుణ్యఫలం మన లెక్కలో జమ అవుతూ ఉండాలి.

దివ్య ఖుర్‌ఆన్ ప్రతిపాదిస్తున్న ఈ ప్రతిఫల విధానం ద్వారానే సరయిన, సంపూర్ణమయిన న్యాయం సిద్ధించగలదని బుద్ధీ వివేకాలున్న ప్రతి మనిషీ అంగీకరిస్తాడు. ఈ యదార్థాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే మానవ ఆచరణల ప్రతిఫలానికి ప్రస్తుత ఇహలోక జీవితమే చాలని భావించే వారి అపోహలు తొలగి పోతాయి. అలాగే, మానవునికి అతని ఆచరణల పూర్తి ప్రతిఫలం జన్మల చక్రం ద్వారానే లభిస్తుందని అనుకునేవారి అపోహలు కూడా దూరమవుతాయి. నిజానికి ఈ ఇరు వర్గాలున్నూ మానవ ఆచరణలు, వాటి ప్రభావాలు, వాటి పరిణామాల విస్తృతిని అర్థం చేసుకోలేదు, న్యాయవంతమైన ప్రతిఫలం, దానికి అవసరమయిన అంశాలనూ అవగతం చేసుకోలేదు. నేడు ఒక మానవుడు తన యాభయి లేదా అరువయి యేళ్ళ జీవితంలో చేసే మంచి పనులయినా చెడ్డ పనులయినా వాటి బాధ్యత అతని ఒక్కడిదే కాదు, గతించిన పై తరాలలో ఎందరు వాటిలో భాగం పంచుకున్నారో ఎవరికీ తెలీదు. వాటి పుణ్యఫలమయినా శిక్షఅయినా వారికి లభించాలంటే నేడు అది సాధ్యపడదు. అంతేకాదు, ఈ వ్యక్తి నేడు చేస్తున్న సత్క్రియలయినా, దుష్క్రియలయినా అతని మృత్యువుతో అంతమయి పోవడం లేదు. వాటి ప్రభావాలు మున్ముందు శతాబ్దాల తరబడి కొనసాగుతాయి; కోటానుకోట్ల ప్రజల వరకు వ్యాపిస్తాయి. అతని ఆచరణా పత్రంలో వాటి పద్దు ఉంటుంది. అతను చనిపోయినా ఆ ప్రభావాలు కొనసాగుతూ వ్యాపిస్తూ ఉన్నంత కాలం ఆ ఖాతా తెరచే ఉంటుంది. ఈ ప్రపంచ జీవితంలోనే ఆ వ్యక్తికి అతని 'సంపాదన'కు పూర్తి ప్రతిఫలం లభించడం ఎలా సాధ్యమవుతుంది? నిజానికి అతని సంపాదనా పరిణామాల వెయ్యోవంతు కూడా ప్రపంచ జీవితంలో ముందుకు రాదు. పైగా ఈ పరిమిత ప్రపంచ జీవితం, ఇక్కడి పరిమిత అవకాశాలు, ఇక్కడ ఒక వ్యక్తి సంపాదించిన దాని ప్రతిఫలాన్ని పూర్తిగా పొందేందుకు వీలు కల్పించలేవు.

ఈ ప్రపంచంలో ఒక మహా సంగ్రామానికి చిచ్చు పెట్టినటువంటి వ్యక్తి చేసిన అపరాధాన్ని గురించి ఊహించండి, అతను చేసిన ఈ చేష్ట కారణంగా అసంఖ్యాకమయిన దుష్ప్రభావాలు వేనవేల ఏళ్ళ వరకు కోటానుకోట్ల ప్రజల వరకు వ్యాపిస్తూ ఉంటాయి. ఇప్పుడు చెప్పండి ఈ ప్రపంచ జీవితంలో విధించ వీలుగల అతి ఘోరమయిన శారీరక, నైతిక, ఆధ్యాత్మిక, భౌతిక శిక్ష ఏదయినా సరే, అతను చేసిన ఈ అపరాధానికి పూర్తిగా న్యాయవంతమయిన శిక్ష కాగలదా? అలాగే, ఒక వ్యక్తి తన జీవితాంతం మానవాళి మంచి కొరకు పాటుపడుతూనే గడపగా అతని ఈ కృషి ఫలాలను వేనవేల ఏళ్ళ వరకు అసంఖ్యాకజనం అనుభవిస్తూనే వుంటారు. మీరు ఊహించగల మహోన్నత

మయిన ఏ బహుమానమయినా ఈ వ్యక్తికి సరిపోతుందా? ఆచరణ, దాని ప్రతిఫలాల సమస్యను ఈ కోణంలో పరిశీలించిన వ్యక్తి, ప్రతిఫలానికి మరో వ్యవస్థ అవసరమని గట్టిగా నమ్ము తాడు– అక్కడ ముందు తరాలు, తరువాతి తరాలు అన్నీ సమావేశమవ్వాలి; మానవుల ఆచరణల పద్దులు సర్వం మూసివెయ్యాలి, లెక్కలు చూడటానికి సర్వోపరిజ్ఞాని, సకల సమాచార వైదుషి అయిన ప్రభువు న్యాయపీఠాన్ని అలంకరించి ఉండాలి, ఇంకా తన ఆచరణల ప్రతిఫలాన్ని అనుభవించడానికి మనిషికి అపరిమిత జీవితం, అతని చుట్టుప్రక్కల్లో సద్ఫలిత, దుష్ఫలితాలను అనుభవించేందుకు అపరిమిత సాధనాలు ఉండాలి – ఇలాంటి ఒక వ్యవస్థ అవసరమని సాధారణ బుద్ధీ జ్ఞానాలున్న ఏ వ్యక్తి అయినా విశ్వసిస్తాడు.

ఈ కోణంలోనే ఆలోచిస్తే జన్మల చక్రాన్ని నమ్మేవారి ఒక మౌలిక మయిన తప్పు కూడా పరిష్కృతమవుతుంది. ఆ తప్పులోపడి వారు జన్మజన్మల చక్రాన్ని ప్రతిపాదించారు. కేవలం యాభయి ఏళ్ళ స్వల్పమయిన జీవితకాలంలో చేసిన ఆచరణల ఫలాలను పొందడానికి దానికన్నా ఎన్నో వేలరెట్ల సుదీర్ఘ జీవితం అవసరమయినప్పుడు, ఈ యాభయి ఏళ్ళ జీవితం ముగియగానే మరో జీవితం, ఆ తరువాత ఇంకొక జీవితం, ఇలా బాధ్యతా యుతమయిన జీవనకాలాలు ఈ ప్రపంచంలోనే ప్రారంభ మవుతూ వుంటే, ఈ జీవితాల్లోనూ ప్రతిఫలం పొందవలసిన మంచీ చెడు పనులు చేస్తూ ఉంటే ఇక దానికి అంతు ఏది? ఈ విధంగా ఈ జన్మల చక్రం వల్ల లెక్క ముగియటం అలా ఉంచి అది మరింత పెరుగుతూనే ఉంటుంది, అది ముగిసే అవకాశమే ప్రాప్తం కాదు. ఈ ప్రతిపాదన చేసే వారికి ఈ ప్రత్యక్ష యదార్థం బోధపడలేదనే చెప్పవలసి ఉంటుంది.

31. నరకవాసుల ఈ పరస్పర వాదులాటను దివ్య ఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు సబా సూరా: 31-33లో ఇలా సెలవియ్యడం జరిగింది: "నీవు ఆ సందర్భాన్ని చూడగలిగితే ఎంత బావుండేది. అప్పుడు ఈ దుర్మార్గులు తమ ప్రభువు సన్నిధిలో నిలబడి ఉంటారు. ఒకరిపైనొకరు మాటలు విసురుకుంటూ ఉంటారు. ప్రపంచంలో అణచి వెయ్యబడిన వారు, పెద్దవారుగా చెలామణి అయ్యేవారితో, 'మీరు లేకపోతే మేము విశ్వాసులమయి ఉండేవారము', అని అనగా ఆ పెద్దవాళ్ళు ఈ బలహీనులతో సమాధానంగా, 'సద్బోధ మీ వద్దకు వచ్చినప్పుడు మేము మిమ్మల్ని సన్మార్గావలంబన నుండి ఆపామా? అదేమీ కాదు, స్వయంగా మీరే అపరాధులు' అని అంటారు." అంటే, అసలు మీరు సన్మార్గాన్ని ఎప్పుడు కోరుకున్నారనీ? మేము ప్రపంచ ప్రలోభం చూపెట్టి మిమ్మల్ని మా దాసులుగా చేసుకున్నామంటే మీరున్నూ పేరాశాపరులయి ఉన్నందునే మా ఉచ్చులో చిక్కుకు పోయారని అర్థం. మేము మిమ్మల్ని కొన్నామంటే మీరు స్వయాన అమ్ముడుపోవడానికి సిద్ధంగా ఉన్నందువల్లనే కదా! మేము మిమ్మల్ని భౌతికారాధన, ప్రపంచ వ్యామోహం, జాతితత్వం ఇత్యాది ఇతర తప్పుదారులు పట్టించి, దుష్కార్యాలకు గురి చేశామంటే కారణం, మీరే స్వయంగా దైవం పట్ల తిరస్కార భావం, ప్రపంచంపట్ల ఆరాధనా భావం కలిగి ఉన్నారు; అందువల్లనే దైవభక్తి వైపునకు పిలిచేవారిని కాదని మా ఆహ్వానాన్ని మనసారా అంగీకరించారు. ఒకవేళ మేము మత సంబంధమయిన మాయలు చేశామంటే అలాంటి వాటి కోరిక మీలో ముందే ఉండింది గనకనే మేము అలా దాన్ని మీముందుంచగానే మీరు దూకుడుగా వచ్చి పైపైనే అందుకునే వారు. మీరు దైవానికి బదులుగా, మీపైన ఎలాంటి నైతిక నియమాల నిర్బంధం పెట్టకుండా కేవలం మీ అవసరా లను తీర్చే ఆపద్బాంధవుల్ని ఆశించేవారు. మేము అలాంటి ఆపద్బాంధవుల కల్పనచేసి ఇచ్చాము. మీరు దైవాన్ని నిర్లక్ష్యం చేసి ప్రపంచ లాలసలో కుక్కల మాదిరిగా జీవిస్తూ ఉంటే మీ మోక్షానికి బాధ్యత తీసుకునే సిఫారసుదారులు మీకు కావలసి వచ్చింది. మేము అలాంటి సిఫారసుదారుల్ని రచించి మీకు సమకూర్చాము. ఏ రుచీ లేని దండుగ మారి ధార్మికత, నిష్ఠా పరాయణత, త్యాగనిరతి, నిరంతర కృషీ పరిశ్రమలకు బదులుగా సర్వత్రా మనసుకు నచ్చే రుచులే తప్ప మనోకాంక్షలపై ఎలాంటి ఆంక్షలులేని ముక్తిమార్గాన్ని దేన్నయినా చూపెట్టాలని మీరు కోరుకునేవారు. మేము అలాంటి సుందరమయిన మతాలు మీకై సృజించి ఇచ్చాము. మొత్తానికి బాధ్యత మాపైన మాత్రమే లేదు, మీరున్నూ సమంగా బాధ్యులే. మేము అపమార్గాన్ని సమకూర్చేవారమయితే మీరు దాని కొనుగోలుదారులు! అని వారంటారు.

إِنَّ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا لَا تُفَتَّحُ لَهُمْ أَبْوَابُ السَّمَاءِ وَلَا يَدْخُلُونَ
الْجَنَّةَ حَتَّىٰ يَلِجَ الْجَمَلُ فِي سَمِّ الْخِيَاطِ ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُجْرِمِينَ ﴿٤٠﴾ لَهُمْ مِنْ
جَهَنَّمَ مِهَادٌ وَمِنْ فَوْقِهِمْ غَوَاشٍ ۚ وَكَذَٰلِكَ نَجْزِي الظَّالِمِينَ ﴿٤١﴾ وَالَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ لَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ فِيهَا
خَالِدُونَ ﴿٤٢﴾ وَنَزَعْنَا مَا فِي صُدُورِهِمْ مِنْ غِلٍّ تَجْرِي مِنْ تَحْتِهِمُ الْأَنْهَارُ ۖ وَقَالُوا الْحَمْدُ
لِلَّهِ الَّذِي هَدَانَا لِهَٰذَا وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَا أَنْ هَدَانَا اللَّهُ ۖ لَقَدْ جَاءَتْ
رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ۖ وَنُودُوا أَنْ تِلْكُمُ الْجَنَّةُ أُورِثْتُمُوهَا بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿٤٣﴾

الثلثة

40 - 43 నమ్మండి, మా ఆయత్‌లను తృణీకరించిన వారు, వాటిని ఎదిరించి తలబిరుసుతనాన్ని ప్రదర్శించిన వారు– ఇలాంటి వారికై ఆకాశ ద్వారాలు ఎంత మాత్రం తెరువబడవు. వారు స్వర్గంలోకి ప్రవేశించడం– సూది బెజ్జంలో నుంచి ఒంటె దూరడం ఎలాంటిదో అంతే అసాధ్యం. అపరాధులకు మా వద్ద ఈ విధమయిన ప్రతిఫలమే లభిస్తుంది. వారికి నరకమే పడక, నరకమే దుప్పటి. ఇదీ మేము దుర్మార్గులకు ఇచ్చే ప్రతిఫలం. దీనికి భిన్నంగా మా ఆయత్‌లను నమ్మి, మంచి పనులు చేసిన వారు – ఈ విషయంలో మేము ప్రతి ఒక్కరినీ వారి అలవి మేరకే బాధ్యులుగా నిర్ణయిస్తాము– వారు స్వర్గవాసులు, అందులోనే వారు శాశ్వతంగా ఉంటారు. వారి హృదయాలలో ఒండొకరి పట్ల ఏదయినా కల్మషం ఉన్నా దాన్ని మేము తొలగించి వేస్తాము.[32] వారికి దిగువన ఏరులు ప్రవహిస్తూ ఉంటాయి. వారు ఇలా అంటారు, "స్తోత్రం అల్లాహ్‌కే చెల్లు, ఆయనే మాకు ఈ మార్గాన్ని చూపాడు, దైవం మాకు దారి చూపకపోతే మేము స్వయంగా దారి పొందలేకపోయేవారము. మా ప్రభువు పంపిన సందేశహరులు నిజంగా సత్యాన్నే తీసుకు వచ్చారు". అప్పుడు వాణి వినవస్తుంది: "మీకు మీరాశిగా లభించిన ఈ స్వర్గం, మీరు చేస్తూ ఉన్న ఆచరణల ఫలంగా మీకు ప్రాప్తమయింది."[33]

32. అంటే ప్రపంచ జీవితంలో ఈ సదాచారుల మధ్యన ఏవయినా మనస్పర్థలు ఉన్నా, పరస్పర అయిష్టత జనించినా, అపార్థాలు చోటుచేసుకున్నా అవన్నీ పరలోకంలో సమసి పోతాయి. వారి హృదయాలు ఒండొకరిపట్ల నిష్కల్మషమయి పోతాయి. వారు అన్యోన్య ప్రేమానురాగాలుగల మిత్రులుగా స్వర్గంలో ప్రవేశిస్తారు. తమను వ్యతిరేకించిన వారు, తమతో వాదులాడినవారు, తమను విమర్శించినవారు తమతోపాటు ఈ దైవ ఆతిథ్యంలో పాలుపంచుకోవడం పట్ల వారిలో ఎవ్వరికీ ఎలాంటి బాధ కలగదు. ఈ ఆయత్ చదివిన తరువాత హజ్రత్ అలీ (ర.అ), 'నాకూ, ఉస్మాన్, తల్హా జుబైర్ (ర.అ)లకూ మధ్య అల్లాహ్ పొరపొచ్చాలు లేకుండా చూస్తాడని నమ్మకముంది' అని అన్నారు.

ఈ ఆయత్‌ని విస్తృతంగా పరిశీలిస్తే, సజ్జనులయినవారికి ఈ లోకంలో అంటుకునే మరకలతో స్వర్గంలోకి అల్లాహ్ వారిని ప్రవేశింపజేయడని, అక్కడి ప్రవేశానికి పూర్వం తన అపార అనుగ్రహం వల్ల వారిని పరిశుద్ధులుగా చేసి వేస్తాడని,

وَنَادٰٓى اَصْحٰبُ الْجَنَّةِ اَصْحٰبَ النَّارِ اَنْ قَدْ وَجَدْنَا مَا وَعَدَنَا رَبُّنَا حَقًّا فَهَلْ وَجَدْتُّمْ مَّا
وَعَدَ رَبُّكُمْ حَقًّا ؕ قَالُوْا نَعَمْ ۚ فَاَذَّنَ مُؤَذِّنٌۢ بَيْنَهُمْ اَنْ لَّعْنَةُ اللّٰهِ عَلَى الظّٰلِمِيْنَ ﴿۴۴﴾
الَّذِيْنَ يَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ۚ وَهُمْ بِالْاٰخِرَةِ كٰفِرُوْنَ ﴿۴۵﴾

44 – 45 ఆ తరువాత ఈ స్వర్గవాసులు కేకవేసి నరక వాసులతో ఇలా అంటారు, “మా ప్రభువు మాకు చేసిన వాగ్దానాలన్నీ నిజమయినట్లు మేము కనుగొన్నాము. మీ ప్రభువు మీకు చేసిన వాగ్దానాలూ నిజమయినట్లు మీరున్నూ కనుగొన్నారా?” ‘అవును’ అని వారు బదులిస్తారు. అప్పుడు చాటింపు చేసేవాడు ఒకడు వారి మధ్యన ఇలా చాటి చెబుతాడు, “దుర్మార్గులకు దేవుని శాపం కలుగుతుంది. వారు జనులకు దైవ మార్గాన అవరోధాలు కల్పించే వారు, దాన్ని వక్రీకరించదలిచేవారు, ఇంకా వారు పరలోకాన్ని తిరస్కరించేవారు.”

అందులోకి మచ్చలేని జీవితాలతోనే వారు ప్రవేశిస్తారని అర్థం గ్రహించవచ్చు.

33. అక్కడ సంభవించే ఒక సూక్ష్మమయిన వ్యవహారం ఇది. స్వర్గవాసులు, తాము చేసిన ఘనకార్యాల వల్లనే తమకు స్వర్గం తప్పనిసరిగా ప్రాప్తమయిందని ఉబ్బి తబ్బిబ్బయిపోరు. దానికి బదులు వారు దైవాన్ని స్తుతిస్తూ కీర్తిస్తారు, సదా కృతజ్ఞతాభి వందనాలు తెలుపుకుంటూ ఉంటారు. ఇదంతా మా ప్రభు అనుగ్రహం, లేకపోతే మేమేపాటి వారము అని వినమ్రంగా పలుకుతూ ఉంటారు. మరో వైపున అల్లాహ్ కూడా వారికి తన మేలును ఎత్తి చూపడు, వారి కృతజ్ఞతాభి వందనాలకు బదులు మీరు ఈ ఉన్నత స్థానాన్ని మీ సేవలకు ఫలితంగానే పొందారు. మీకు ఇచ్చినదంతా మీ కష్టార్జితము. ఇది భిక్ష కాదు, మీ శ్రమకు ఫలితం. మీ సేవకు ప్రతిమూల్యం; మీరు మీ భుజబలంతో మీ హక్కుగా సంపాదించుకున్న గౌరవప్రద మయిన ఉపాధి అని సమాధానంగా పలుకుతాడు. ఈ విషయం, ఇక్కడ ప్రయోగించిన శైలి వల్ల మరింత సూక్ష్మతను సంతరించుకుంటుంది. ఎందువల్లనంటే దైవం తన సమాధా నాన్ని ‘మేము ఇలా సమాధాన మిస్తామని’ ప్రస్తావించడం లేదు, ఎంతో దయతో – ‘సమాధానంగా, ఈ వాణి వినవస్తుంది’ అని అంటున్నాడు.

వాస్తవానికి, దైవం ఆయన దాసులయిన సజ్జనుల మధ్య ప్రపంచంలోనూ ఇదే జరుగుతుంది. దుర్జనులకు ప్రపంచంలో ప్రాప్తమయ్యే వరాలకు వారు గర్వపడతారు. ఇదంతా తమ సామర్థ్యం, కృషి, ప్రయత్నాల ఫలితమే అని భావిస్తారు. ఈ కారణంగానే ఒక్కొక్క శుభవరం ప్రాప్తిస్తూ పోతే వారు మరింత గర్విష్ఠులుగా, మరింత దుష్టులుగా తయారవుతూ ఉంటారు. దీనికి భిన్నంగా సజ్జనులకు ఏ వరప్రసాదం లభించినా దాన్ని వారు దైవానుగ్రహమని తలుస్తారు. కృతజ్ఞతలు తెలుపుకుం టారు. ఎంతగా వరాల సిరి ప్రాప్తిస్తూ ఉంటుందో వారు అంత గానే వినమ్రులుగా, కరుణామయులుగా, అనురాగ శీలురుగా, దాతృతా స్వరూపులుగా రూపొందుతూ ఉంటారు. ఇంకా పరలోక విషయంలో వారు తమ సత్కార్యాలకుగాను విర్రవీగరు, తాము వాటి మూలంగా తప్పక మోక్షాన్ని సాధించి తీరుతామని తలపోయరు. దానికి భిన్నంగా తమ లోటుపాట్లకుగాను దైవాన్ని మన్నింపు వేడుకుంటూ ఉంటారు. తమ ఆచరణకు బదులు దేవుని కరుణా కటాక్షాలపైన్నే ఆశలు పెట్టుకుంటారు. తమ లెక్కలు తేల్చిన నాడు, తమకు ఏదయినా లాభించడం అలా ఉంచి తామే నష్టపోతామేమోనని భయపడుతూ ఉంటారు. బుఖారీ, ముస్లిమ్ రెండు గ్రంథాల్లోనూ ఒక ఉల్లేఖనం ఉంది. ఇందులో ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు: ‘బాగా తెలుసుకోండి, మీరు కేవలం మీ ఆచరణల ఆధారంగానే స్వర్గంలోకి ప్రవేశించజాలరు’. దానికి అక్కడున్న వారు, దైవ ప్రవక్తా, మీరు కూడానా? అని అడగ్గా ఆయన అవును నేను

وَ بَيْنَهُمَا حِجَابٌ ۚ وَعَلَى الْاَعْرَافِ رِجَالٌ يَّعْرِفُوْنَ كُلًّا ۢ بِسِيْمٰهُمْ ۚ وَنَادَوْا اَصْحٰبَ
الْجَنَّةِ اَنْ سَلٰمٌ عَلَيْكُمْ ۫ لَمْ يَدْخُلُوْهَا وَهُمْ يَطْمَعُوْنَ ﴿٤٦﴾ وَاِذَا صُرِفَتْ اَبْصَارُهُمْ تِلْقَآءَ
اَصْحٰبِ النَّارِ ۙ قَالُوْا رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٤٧﴾ وَ نَادٰۤى اَصْحٰبُ الْاَعْرَافِ ع ۵
رِجَالًا يَّعْرِفُوْنَهُمْ بِسِيْمٰهُمْ قَالُوْا مَاۤ اَغْنٰى عَنْكُمْ جَمْعُكُمْ وَمَا كُنْتُمْ تَسْتَكْبِرُوْنَ ﴿٤٨﴾
اَهٰۤؤُلَآءِ الَّذِيْنَ اَقْسَمْتُمْ لَا يَنَالُهُمُ اللّٰهُ بِرَحْمَةٍ ؕ اُدْخُلُوا الْجَنَّةَ لَا
خَوْفٌ عَلَيْكُمْ وَلَاۤ اَنْتُمْ تَحْزَنُوْنَ ﴿٤٩﴾ وَنَادٰۤى اَصْحٰبُ النَّارِ اَصْحٰبَ الْجَنَّةِ اَنْ
اَفِيْضُوْا عَلَيْنَا مِنَ الْمَآءِ اَوْ مِمَّا رَزَقَكُمُ اللّٰهُ ؕ قَالُوْۤا اِنَّ اللّٰهَ حَرَّمَهُمَا عَلَى
الْكٰفِرِيْنَ ﴿٥٠﴾ الَّذِيْنَ اتَّخَذُوْا دِيْنَهُمْ لَهْوًا وَّلَعِبًا وَّغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا ۚ
فَالْيَوْمَ نَنْسٰىهُمْ كَمَا نَسُوْا لِقَآءَ يَوْمِهِمْ هٰذَا ۙ وَمَا كَانُوْا بِاٰيٰتِنَا يَجْحَدُوْنَ ﴿٥١﴾

46 – 49 ఆ ఇరు వర్గాల మధ్య అడ్డుతెర ఏర్పడుతుంది. దాని ఎత్తుల (ఆరాఫ్)పైన వేరే కొందరు ఉంటారు. వీరు ప్రతి ఒక్కరినీ వారి వర్ఛస్సును బట్టి గుర్తు పడతారు. స్వర్గవాసుల నుద్దేశించి, "మీకు శాంతి కలుగుగాక (సలామున్ అలైకుమ్)" అని అంటారు. వీరు స్వర్గంలో ప్రవేశించక పోయినా దాన్ని ఆశించే అభ్యర్థులయి ఉంటారు.[34] వారి చూపులు నరకవాసుల వైపునకు మరలినప్పుడు, "మా ప్రభూ, మమ్మల్ని ఈ దౌర్జన్యపరుల్లో చేర్చబోకు" అని అర్థిస్తారు. (ع 5) తరువాత ఈ ఆరాఫ్ వారు నరకంలోని కొందరు పెద్ద పెద్ద వ్యక్తుల్ని వారి గుర్తులతో కనిపెట్టి ఎలుగెత్తి అడుగుతారు, "చూసుకున్నారా? నేడు మీకు మీ ముఠాలు కూడా ఏ విధంగానూ ఉపయోగపడలేదు, ఎంతో గొప్పగా భావించే మీ వస్తు సామగ్రి కూడా ఉపయోగపడలేదు. ఈ స్వర్గ వాసుల్ని గురించే కదూ మీరు ప్రమాణాలు చేసి మరీ చెప్పేవారు, 'వీరికి దైవం తన కారుణ్యంలో నుంచి ఏమీ ప్రసాదించడని.' నేడు వీరికే చెప్పడం జరిగింది, 'స్వర్గంలో ప్రవేశించండి, మీకు ఎలాంటి భయమూ లేదు, దుఃఖమూ లేదు" అని.

50 – 51 నరకవాసులు స్వర్గవాసుల్ని పిలిచి అర్థిస్తారు, "కొంచెం నీరయినా మా పైన పడవెయ్యండి, లేదా అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో ఏమయినా ఇటు విసిరివెయ్యండి." దానికి వారిలా సమాధానం ఇస్తారు, "అల్లాహ్ ఈ రెండు పదార్థాలూ సత్యతిరస్కారులకు నిషేధించాడు. వారు తమ ధర్మాన్ని నవ్వులాటగా, వేళాకోళంగా భావించారు. ప్రపంచ జీవితం వారిని వంచనకు గురిచేసింది. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: ఈ రోజున జరిగే ఈ కలయికను వీరు విస్మరించి జీవించినట్లే మేము కూడా వీరిని నేడు విస్మరిస్తాము. పైగా వీరు మా ఆయత్‌లను తిరస్కరిస్తూ ఉండేవారు."[35]

وَلَقَدْ جِئْنٰهُمْ بِكِتٰبٍ فَصَّلْنٰهُ عَلٰى عِلْمٍ هُدًى وَّرَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٥٢﴾ هَلْ يَنْظُرُوْنَ
اِلَّا تَاْوِيْلَهٗ ؕ يَوْمَ يَاْتِىْ تَاْوِيْلُهٗ يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ قَدْ جَآءَتْ رُسُلُ
رَبِّنَا بِالْحَقِّ ۚ فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا لَنَآ اَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ
الَّذِىْ كُنَّا نَعْمَلُ ؕ قَدْ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ﴿٥٣﴾ ع ۶ ۱۲

52 - 53 మేము వీరి వద్దకు ఒక గ్రంథాన్ని తీసుకువచ్చాము. దాన్ని మేము జ్ఞానం ఆధారంగా సవివరమయినదిగా చేశాము.[36] అది విశ్వసించే వారికి మార్గబోధనం, కారుణ్యం కూడా.[37] ఇక వీరు, ఈ గ్రంథం హెచ్చరిస్తున్న అంతిమ పరిణామం ముందుకురావడం తప్ప మరే విషయం కొరకయినా నిరీక్షిస్తున్నారా?[38] ఆ పరిణామం ముందుకు వచ్చేసిన రోజున, మునుపు దాన్ని ఉపేక్షించిన వారే ఇలా అంటారు, "నిజంగానే మా ప్రభు సందేశహరులు సత్యాన్నే తీసుకు వచ్చారు. ఇక మాకు సిఫారసు చెయ్యడానికి ఎవరయినా సిఫారసుదారులు దొరుకుతారా? లేకపోతే మమ్మల్ని మళ్ళీ వెనక్కి పంపించి వెయ్యాలి, మేము లోగడ చేస్తూ ఉన్న దానికి భిన్నంగా ఇప్పుడు మరో పద్ధతిలో ఆచరించి చూపిస్తాము"[39] - వారు తమను తాము బాగా నష్టంలో పడవేసుకున్నారు. వారు సృష్టించుకున్న అబద్ధాలన్నీ నేడు వారి నుండి తప్పిపొయ్యాయి. ﴿6﴾

కూడా అంటూ "నన్ను అల్లాహ్ తన కరుణానుగ్రహాలతో కప్పివేస్తే తప్ప" అని సమాధానమిచ్చారు.

34. అస్‌హాబుల్ ఆరాఫ్ (అంటే ఎత్తయిన స్థానాల వారు) ఎలాంటి వారంటే, వీరి జీవితంలోని సకారాత్మక కోణమూ, వారు స్వర్గంలో ప్రవేశించగలిగేంత బలవత్తరంగా తేలదు. వారి నకారాత్మక కోణమూ నరకంలో పడవేసేంత చెడ్డగా రూపొందదు. అందువల్ల వారు స్వర్గ నరకాల మధ్య ఒక సరిహద్దు ప్రాంతంలో ఉంటారు.

35. స్వర్గ వాసులు, నరక వాసులు, ఆరాఫ్ వాసుల మధ్య సాగే ఈ సంభాషణవల్ల, పరలోక వ్యవస్థలో మానవ శక్తుల పరిమాణం ఎంత విస్తృతమయినదిగా ఉంటుందో ఊహించుకోవచ్చు. వారి కంటి చూపు మేర ఎంతగా పెరిగిపోతుందంటే స్వర్గ, నరక, ఆరాఫ్ వాసులు తాము కోరినప్పుడల్లా ఒకరినొకరు చూసుకోగలుగుతారు. ధ్వని, శ్రవణశక్తులు ఎంతగా వృద్ధి చెందుతాయంటే ఈ విభిన్న లోకాల వారు పరస్పరం అతి సులువుగా సంభాషించుకోగలుగుతారు. ఇవి, ఇంకా ఇలాంటివే అనేక విషయాలు పరలోక వ్యవస్థను గురించి దివ్యఖుర్‌ఆన్‌లో దొరుకుతాయి. మన వ్యక్తిత్వాలు ఇక్కడున్నవే అక్కడా ఉన్నప్పటికీ అక్కడి జీవన నియమాలు ఇహలోక భౌతిక నియమాలకు పూర్తిగా భిన్నమయి ఉంటాయని ఊహించడానికి ఈ ప్రస్తావనలే చాలు. ప్రస్తుత భౌతిక వ్యవస్థ పరిధులకే బందీ అయిన మస్తిష్కాల ప్రజలు, ఈ జీవితం, దాని పరిమిత పరిమాణాల కన్నా విస్తృతమయిన ఏ విషయమూ ఊహించలేరు. అలాంటి వారు ఖుర్‌ఆన్ హదీసుల ఈ వివరాలను సంభ్రమంతో చకితులయి చూస్తారు. తరచూ వాటిని అపహసించి తమ అల్పబుద్ధికి మరిన్ని రుజువులు సమకూర్చుకుంటారు కూడా. పాపం, వీరి బుద్ధి ఎంత సంకుచితమయిందో, వాస్తవానికి జీవన అవకాశాలు అంత సంకుచితమయినవి కావు.

36. అంటే ఇందులో అత్యంత వివరంగా తెలుపడం జరిగింది, మూల యదార్థం ఏమిటో, మానవుడు ప్రపంచంలో అవలంబించవలసిన సరైన వైఖరి ఏదో, సవ్యమయిన జీవన విధానానికి అవసరమయిన మౌలిక సూత్రాలేమిటో అన్న విషయాలు. ఈ

إِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى
عَلَى الْعَرْشِ ۖ يُغْشِي الَّيْلَ النَّهَارَ يَطْلُبُهُ حَثِيثًا ۗ وَالشَّمْسَ وَالْقَمَرَ
وَالنُّجُومَ مُسَخَّرٰتٍ بِأَمْرِهِ ۗ أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ ۗ تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِينَ ﴿٥٤﴾

54 - 56 వాస్తవానికి అల్లాహ్ ఒక్కడే మీ ప్రభువు. ఆయన గగన భువనాలను ఆరు దినాలలో సృజించాడు.[40] ఆపైన తన అధికారపీఠాన్ని అలంకరించాడు.[41] ఆయన రేయిని పగటిపైన కప్పి వేస్తాడు. తిరిగి పగలు రేయి వెనక పరుగెత్తుకు వస్తుంది. ఆయన సూర్య, చంద్ర, నక్షత్రాలను సృజించాడు. అన్నీ ఆయన ఆజ్ఞాబద్ధమయి ఉన్నాయి. జాగరూకులయి మెలగండి, సృష్టి ఆయనదే, పాలనాధికారమూ ఆయనదే.[42] అల్లాహ్ మహాశుభంకరుడు,[43] సకల లోకాలకు స్వామి, పరిపోషకుడు.

వివరాలన్నీ ఏదో ఊహలు, అంచనాలు లేదా మూఢ నమ్మకాల ప్రాతిపదికన ఏర్పడలేదు, దానికి బదులు ఇవన్నీ స్వచ్ఛమయిన 'జ్ఞానం' ఆధారంగా ఏర్పడినవే.

37. భావమేమిటంటే, మొదట ఈ గ్రంథంలోని విషయాలు, దీని బోధనలే ఎంతో స్పష్టంగా ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలించినా చాలు మనిషికి సత్యమార్గం విశదమవుతుంది. పైగా ఈ గ్రంథాన్ని నమ్మేవారి జీవితాల్లోనూ ఒక యదార్థాన్ని ఆచరణాత్మకంగా కళ్ళారా చూడవచ్చు. ఇది మానవునికి ఎలా సరయిన మార్గదర్శకత్వం అందజేస్తుందో, దీని కారుణ్యామృత ప్రభావానికి లోనవగానే మనిషి ఆలోచనా తీరు, అతని నైతికత, అతని స్వరూప స్వభావాలలో ఉత్తమ విప్లవం ఎలా ప్రారంభమవుతుందో గమనించవచ్చు. ఈ గ్రంథాన్ని నమ్మిన తరువాత ప్రవక్త సహచరుల జీవితాలలో వ్యక్తమవుతున్న ఆశ్చర్యకరమయిన ప్రభావాలను ఇక్కడ సూచన ప్రాయంగా తెలుపడం జరిగింది.

38. మరో విధంగా చెప్పాలంటే ఈ విషయాన్ని ఇలా అర్థం చేసుకోవాలి. ఒక వ్యక్తికి, సవ్యమయినది, అపసవ్యమయినది- ఈ రెంటిలోగల వ్యత్యాసాన్ని ఎంతో హేతుబద్ధంగా అతి స్పష్టంగా తెలిపినప్పటికీ ఆ వ్యక్తి దాన్ని అంగీకరించడు. కొందరు సవ్యమయిన మార్గాన్ని అనుసరించి తాము చెడు దారిన నడచిన నాటికి భిన్నంగా నేడు తమ జీవితాలలో ఎంత మంచి మార్పు వచ్చిందో కళ్ళకు కట్టినట్టు చూపిస్తారు కూడా. అప్పటికీ ఆ వ్యక్తి గుణపాఠం గ్రహించడు. అంటే తాను చెడు దారిన నడచి దానికి శిక్షను అనుభవించినప్పుడే అది చెడుదారి అని అతను ఒప్పుకుంటాడన్నమాట. ఒక వ్యక్తి డాక్టరు ఇచ్చే వివేకమయిన సలహాలనూ పాటించడు, లేదా తనలాంటి అనేక మంది వ్యాధిగ్రస్తులు డాక్టరు సలహాలను పాటించి నివారణ పొందడం చూసీ నేర్చుకోడు. ఇక తాను జీవితాన అనుసరించిన విధానాలు నిజంగా ఎంత హానికరమయినవో తాను మరణశయ్యన పడినప్పుడే అంగీకరిస్తాడన్నమాట.

39. అంటే వారు ఈ ప్రపంచంలోకి తిరిగి రావాలని కోరుకుంటారు. 'మాకు తెలిపిన యదార్థాన్ని అప్పుడు మేము నమ్మలేదు, ఇప్పుడు అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాము. అందువల్ల మమ్మల్ని ప్రపంచంలోకి మళ్లీ పంపించినట్లయితే ముందు ప్రవర్తించినట్లు ఇక ప్రవర్తించబోము' అని వేడుకుంటారు. ఈ అభ్యర్థన, దానికి లభించే సమాధానాల కోసం చూడండి, అల్ అన్‌ఆమ్ : 27,28; ఇబ్రాహీమ్ : 44, 45; అస్ సజ్దా: 12,13: ఫాతిర్: 37; అజ్ జుమర్: 56-59; అల్ మూ'మిన్:11,12.

40. ఇక్కడ 'దినం' అనే పదాన్ని ప్రపంచంలో 'దినం'గా పరిగణించే ఇరువయినాలుగు గంటల దినం అనే అర్థంలోనో లేదా 'నియత కాలం (Period) అనే భావంలోనో ప్రయోగించి ఉండవచ్చు. ఉదాహరణకు హజ్జ్ సూరా: 47లో ఇలా ఉంది: యదార్థంగా నీ ప్రభువు దృష్టిలో ఒక దినం, మీ లెక్కల ప్రకారం వెయ్యి సంవత్సరాలకు సమానం. మఆరిజ్: 4లో "దైవ దూతలు, జిబ్రీల్ ఆయన వైపునకు యాభైవేల యేళ్ళకు సమానమయిన

ادْعُوْا رَبَّكُمْ تَضَرُّعًا وَّخُفْيَةً ۚ اِنَّهٗ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ۝۵۵ وَلَا تُفْسِدُوْا فِي
الْاَرْضِ بَعْدَ اِصْلَاحِهَا وَادْعُوْهُ خَوْفًا وَّطَمَعًا ۚ اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ ۝۵۶

మీ ప్రభువుకు మొర పెట్టుకోండి, రోదిస్తూనూ, మౌనంగానూ. నిశ్చయంగా ఆయన హద్దుల్ని అతిక్రమించే వారిని ఏ మాత్రం ఇష్టపడడు. ధరణిలో సంస్కరణ జరిగి సవ్యత ఏర్పడిన తరువాత అందులో అల్లకల్లోలాన్ని రేకెత్తించకండి.[44] దైవాన్నే పిలువండి భయంతోనూ, ఆశతోనూ.[45] అల్లాహ్ కారుణ్యం సదాచారవర్తనుల సమీపానే ఉందన్న విషయంలో సందేహమేలేదు.

ఒక్క దినంలో ఎక్కగలుగుతారు." దీని అసలు అర్థం దైవానికే తెలుసు. (మరిన్ని వివరాలకు చూడండి, హా మీమ్ అస్సజ్దా పాద సూచికలు: 11-15)

41. 'దైవం అధికారాసనాన్ని అలంకరించడం' అన్న పరిస్థితిని సవివరంగా అర్థం చేసుకోవడం మనకు కష్టమే. పరమ ప్రభువు అల్లాహ్ విశ్వ వ్యవస్థను సృష్టించిన తరువాత అందులో ఏదయినా ఒక స్థానాన్ని తన ఈ అనంత సామ్రాజ్యానికి కేంద్రంగా నిర్ణయించి అక్కడే తన జ్యోతి పుంజాలను కేంద్రీకరించి ఉండవచ్చు. ఆ స్థానానికే 'అర్ష్' అని పేరేమో. అక్కడి నుంచే ఈ భువనభాండంపైన ఆయన అస్తిత్వం, శక్తుల అనుగ్రహ తరంగాలు వ్యాపిస్తున్నాయేమో, కార్య నిర్వహణా దేశాలూ అక్కడి నుండే జారీ అవుతున్నాయేమో. అలాగే 'అర్ష్' అన్న దానికి అధికారం, పరిపాలన అని అర్థమూ కావచ్చు. దాన్ని అలంకరించడమంటే, అల్లాహ్ విశ్వాన్ని సృజించి దాని పరిపాలనా పాశాన్ని తన హస్తగతం చేసుకున్నాడని అర్థమూ కావచ్చు. ఇంతకూ అధికార పీఠాన్ని అలంకరించడం అన్న దాని సవివరమయిన భావం ఏదయినప్పటికీ దివ్యఖుర్‌ఆన్‌లో దీని ప్రస్తావనకు అసలు ఉద్దేశ్యం ఏమిటంటే, అల్లాహ్ కేవలం విశ్వసృష్టికర్త మటుకే కాదు, ఆయనే విశ్వ నిర్వహణకర్త కూడా. ఆయన విశ్వాన్ని సృజించి దానితో ఎలాంటి సంబంధం లేకుండా ఎక్కడో మూలన కూర్చోలేదు. ఆయన నిఖిల జగతిలోని ఒక్కొక్క అంశాన్నీ, సర్వస్వాన్నీ పరిపాలిస్తున్నాడు. ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన సర్వాధికారాలు ఆచరణాత్మకంగా ఆయనకే హస్తగతమయి ఉన్నాయి. ప్రతి వస్తువు ఆయన ఆదేశానికి లోబడి ఉంది. అణువణువూ ఆయన ఆజ్ఞాబద్ధమయి ఉంది. సృష్టి రాశిలోని ప్రతి దాని భవితవ్యమూ చిరకాలానికి ఆయన ఆదేశంతోనే ముడివడి ఉంది. ఈ విధంగా ఖుర్‌ఆన్ మౌలిక మయిన ఓ అపార్థాన్ని సమూలంగా తుడిచిపెట్ట దలచింది. ఈ అపార్థం కారణంగానే మనిషి ఒకప్పుడు బహుదైవారాధనా మార్గవిహీనతకు గురయితే, మరొకప్పుడు దైవానికి వ్యతిరేకంగా స్వీయాధికారం, విద్రోహాల కూపంలో పడిపోయాడు. దైవానికి విశ్వ నిర్వహణతో క్రియాశీల సంబంధం లేదని తలచిన దాని పరిణామ ఫలంగా మనిషి తన భవితవ్యాన్ని దైవేతర శక్తులతో ముడి పెట్టి వాటి సమక్షంలో తల ఒగ్గుతాడు లేదా తన సౌభాగ్య దౌర్భాగ్యాలకు తానే స్వామినని భావించి సర్వ స్వతంత్రుడయి వ్యవహరిస్తాడు.

ఇక్కడ మరొక విషయం గమనార్హమయినది. దివ్యఖుర్‌ఆన్‌లో దైవం, సృష్టిరాసుల మధ్య సంబంధాన్ని వర్ణించినప్పుడల్లా మానవ భాషలో రాజ్యం, రాచరికం ఇత్యాది విషయాలకు ప్రయోగించే పదాలు, పరిభాష, ఉపమానాలనే ప్రయోగించడం జరిగింది. ఈ భావ ప్రకటనా విధానం ఖుర్‌ఆన్‌లో ఎంతో ప్రస్ఫుటంగా కానవస్తుంది. ఖుర్‌ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదివే వాడెవ డయినా సరే దీన్ని పసిగట్టకుండా ఉండలేడు. కొందరు బుద్ధి మాంద్యంగల విమర్శకుల వక్ర మేధలో ఇది మరొక విధంగా రూపుదాల్చింది. వారి ప్రకారం, ఈ గ్రంథ "రచన" జరిగిన నాడు మానవ మనస్సుపై రాచరిక వ్యవస్థే తిష్ఠవేసుకుని ఉంది. అందువల్ల "రచయిత" (ఆ దుర్మార్గుల ఉద్దేశ్యంలో మహనీయ ముహమ్మద్-స) దైవాన్ని రాజులా చిత్రించాడు. వాస్తవానికి ఖుర్‌ఆన్ ఒక శాశ్వత స్థాయి యదార్థాన్ని తెలుపుతోంది. అది వీరి ఊహలకు పూర్తిగా భిన్నమయింది. ఆ యదార్థం ఏమిటంటే, భూమ్యాకాశాల్లో రాజ్యాధికారం కేవలం ఒకే ఒక అస్తిత్వానికి ఉంది. ప్రభుసత్తా (Sovereignty) అన్నది కేవలం ఆ ఒక్క అస్తిత్వానికే పరిమితం. ఈ విశ్వవ్యవస్థ ఒక పరిపూర్ణ మయిన కేంద్రీకృత వ్యవస్థ. ఇందులో సకల అధికారాలను ఆ

ఒక్క శక్తిమటుకే వినియోగిస్తోంది. కనుక ఈ వ్యవస్థలో ఏ వ్యక్తి అయినా లేదా ఏ వర్గమైనా తనకు లేదా మరొకరికి ఆంశికంగానో లేక పూర్తిగానో ప్రభుసత్తా ఉందని వాదిస్తే అది కేవలం వంచన మాత్రమే. ఈ వ్యవస్థలో జీవిస్తున్న మానవుడు, ఆ ఒక్క అస్తిత్వాన్నే మత పరిభాషలో ఏకైక ఆరాధ్యుడుగా నమ్మాలి, రాజకీయ నాగరికతా పరిభాషలో ఏకైక ప్రభుసత్తాధారి (Sovereign)గా కూడా అంగీకరించాలి. మనిషి ఈ ఒక్కవైఖరి తప్ప మరే వైఖరినయినా అనుసరించడం సరయినది కాదు.

42. ఇది 'అధికారాసనాన్ని అధిష్ఠించాడు' అన్న పదాల్లో సంగ్రహంగా చెప్పిన విషయానికే వివరణ. అంటే దైవం కేవలం సృష్టికర్త మాత్రమే కాదు, ఆదేశాలిచ్చే అధికారి కూడా. ఆయన తన సృష్టిని సృజించి, ఆజ్ఞలు చెలాయించమని దాన్ని ఇతరులకు అప్పజెప్పలేదు. లేదా మొత్తం సృష్టికో లేదా అందులో ఒక భాగానికో స్వయం ప్రతిపత్తినిచ్చి, అది తన ఇష్టమయినట్టు వ్యవహరించవచ్చు అని వదలి పెట్టలేదు. దానికి బదులు విశ్వవ్యవస్థ నిర్వహణ అంతా స్వయంగా దేవుని హస్తగతమయి ఉంది. రేయింబవళ్ళ భ్రమణం దానంతట అదే జరగటం లేదు. దేవుని ఆదేశానుసారమే జరుగుతోంది. ఆయన కోరితే దాన్ని ఆపివేస్తాడు, ఆయన తలిస్తే ఈ వ్యవస్థనే మార్చి వేస్తాడు. సూర్యచంద్ర నక్షత్రాలు స్వయంగా ఏ శక్తీ కలిగిలేవు. అవి పూర్తిగా దేవుని అధీనంలోనే ఉన్నాయి, వివశ బానిసల్లా దైవం చెయ్యమన్న పనులనే చేస్తూ ఉంటాయి.

43. మూలంలో 'తబారక్' అన్న పదం ప్రయోగించడం జరిగింది. అందులో నుంచి ఉద్భవించినదే 'బర్కత్' అన్న పద ప్రయోగం. దానికి పెరుగుదల, వృద్ధి, అధికమవడం అని అర్థాలు వస్తాయి. వీటితోపాటు ఈ పదంలో ఔన్నత్యం, ఉజ్వలత్వం అన్న భావాలూ స్థిరత్వం, నిలకడ అన్న అంశాలూ ఉన్నాయి. ఈ అర్థాలన్నింటితోపాటు శుభం, శ్రేయం అన్న భావనలు తప్పనిసరిగా తోడయి ఉన్నాయి. కనుక అల్లాహ్ మహా శుభప్రదుడు అన్న దానికి భావం ఏమిటంటే, ఆయనలోని శుభాలూ, శ్రేయాలకు పరిమితే లేదు. ఎనలేని మంచి ఆయన ద్వారా వ్యాపిస్తోంది. ఆయనది మహోన్నతమయిన అస్తిత్వం. ఆయన ఔన్నత్యానికి ఒక హద్దులేదు. ఆయనది చిరస్థాయిగల శుభమూ ఔన్నత్యమూనూ, ఇవి పతనమయ్యే అస్థాయి లక్షణాలుకావు. (మరిన్ని వివరాలకు అల్ ఫుర్‌కాన్: పాద సూచికలు 1, 19 చూడండి.)

44. 'ధరణిలో అల్లకల్లోలాన్ని రేకెత్తించకండి' అంటే, భువిలో ఏర్పడిన సువ్యవస్థను అవ్యవస్థగా రూపొందించకండి అని అర్థం. మానవుడు దైవదాస్య పరిధి నుండి వెలికి వచ్చి, తన ఆత్మ దాస్యానికో లేదా ఇతరుల దాస్యానికో లొంగిపోవడం, దైవ మార్గదర్శకత్వాన్ని కాదని, తన నైతికతను, సామాజిక వ్యవస్థను, నాగరికతను, దైవేతరుల నుండి గ్రహించిన సూత్రాలు, సిద్ధాంతాల ఆధారంగా నిర్మించుకోవడం అన్న అంశమే మౌలికంగా అల్లకల్లోలం. దీని ఫలితంగా భూ వ్యవస్థలో చెడుగు అసంఖ్యాక రూపాల్లో వ్యక్తమవుతుంది. ఈ కల్లోలాన్ని ఆపడమే ఖుర్‌ఆన్ ఉద్దేశ్యం. దీనితోపాటు ఖుర్‌ఆన్ మరొక సత్యం పట్ల కూడా జాగృత పరుస్తుంది. అదేమిటంటే, భూ వ్యవస్థ నిర్వహణలో కల్లోలాన్ని రూపుమాపి సంస్కరణను ప్రవేశపెట్టడానికి అందులో మూలతః నెలకొని ఉన్నది కల్లోలం కాదు, మూల పదార్థం సవ్యతా సంస్కారాలే; మానవుల అజ్ఞానం, మూర్ఖత్వం, మొండితనం మూలాన భువిలో సవ్యతను, సంస్కారాన్ని కల్లోలం ఆక్రమించుకుంటుంది. మరో మాటలో చెప్పాలంటే కల్లోలాన్ని రూపుమాపి క్రమేణ సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందన దానికి ఇక్కడ మానవ జీవితం అజ్ఞానం, మూర్ఖత్వం, బహుదైవారాధన, దైవధిక్కారం, నైతిక అరాచకాలతో ప్రారంభం కాలేదు. వాస్తవానికి మానవ జీవితం సంస్కారంతోనే ప్రారంభమయింది. ఆ తరువాత ఈ సువ్యవస్థను తప్పుత్రోవలో పెట్టిన మనుషులు తమ అవివేకం, తమ దౌష్ట్యం వల్ల దాన్ని అవ్యవస్థపాలు చేశారు. ఈ అల్లకల్లోలాన్ని రూపుమాపి జీవన వ్యవస్థను పునస్సంస్కరించడానికి పరమ ప్రభువు సమయానుకూలంగా తన సందేశహరుల్ని పంపుతూ వచ్చాడు. వారు ప్రతి యుగంలోనూ మానవులకు ఒకే సందేశాన్ని ఇచ్చారు. భూ వ్యవస్థను ఏ 'మంచి' ఆధారంగా స్థాపించడం జరిగిందో దాని స్థానాన కల్లోలాన్ని సృష్టించడం మానుకోండి అన్నదే వారి సందేశం.

ఈ వ్యవహారంలో ఖుర్‌ఆన్ దృక్కోణం, ఇతర దృక్కోణాలకు పూర్తిగా భిన్నమయింది. ఇతరులు పరిణామక్రమానికి సంబంధించిన ఓ తప్పుడు భావనను తీసుకుని, మనిషి చీకటి నుండి క్రమేణ వెలుగులోకి వచ్చాడన్న సిద్ధాంతాన్ని రూపొందించుకున్నారు. మానవ జీవితం చెడుతో మొదలయి క్రమక్రమంగా

وَهُوَ الَّذِيْ يُرْسِلُ الرِّيٰحَ بُشْرًا بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ ۭ حَتّٰٓى اِذَآ اَقَلَّتْ سَحَابًا ثِقَالًا
سُقْنٰهُ لِبَلَدٍ مَّيِّتٍ فَاَنْزَلْنَا بِهِ الْمَاۗءَ فَاَخْرَجْنَا بِهٖ مِنْ كُلِّ الثَّمَرٰتِ ۭ كَذٰلِكَ
نُخْرِجُ الْمَوْتٰى لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۝ وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ نَبَاتُهٗ بِاِذْنِ رَبِّهٖ ۚ
وَالَّذِيْ خَبُثَ لَا يَخْرُجُ اِلَّا نَكِدًا ۭ كَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّشْكُرُوْنَ ۝ ع ۱۴

57 – 58 ఆయనే అల్లాహ్ – తన కారుణ్యానికి మున్ముందుగా శుభవార్తను అందజేసే పవనాలను పంపుతాడు. తరువాత అవి నీటితో బరువెక్కిన మేఘాలను ఎత్తుకున్నప్పుడు వాటిని జీవంలేని నేల వైపునకు నడిపిస్తాడు. అక్కడ వాన కురిపించి (ఆ జీవంలేని నేల నుండే) బహు విధాల ఫలాలను ఉత్పన్నం చేస్తాడు. చూడండి, ఈ విధంగా మేము మృతులను మరణావస్థ నుండి వెలికితీస్తాము. ఈ పరిశీలన ద్వారా మీరు గుణపాఠం గ్రహిస్తే ఎంత బావుండేది. మేలయిన నేల దాని ప్రభువు ఆదేశాను సారం బాగా ఫలపుష్పాల ఉత్పత్తినిస్తుంది. పాడు నేల నుండి హీనమయిన ఉత్పాదన తప్ప మరేమీ వెలికిరాదు.[46] ఈ విధంగా మేము సూచనల్ని మాటిమాటికీ ముందుంచుతాము, కృతజ్ఞులయ్యే జనుల కొరకు. (ع 7)

బాగుపడి ఇంకా బాగుపడుతూనే ఉంది అని సిద్ధాంతీకరించుకున్నారు. దీనికి భిన్నంగా ఖుర్‌ఆన్ చెప్పేదేమంటే మనిషిని దేవుడు పరిపూర్ణ జ్ఞాన కాంతితో భువిలో వసింప జేశాడు. ఒక సువ్యవస్థతో అతని జీవితం ప్రారంభించాడు. ఆ తరువాత మానవుడు స్వయంగానే దానవ మార్గదర్శకత్వాన్ని స్వీకరించి మాటిమాటికీ చీకటిలోకి పోతూ ఉన్నాడు, ఆ సువ్యవస్థను భంగపరుస్తూ ఉన్నాడు. దేవుడు మాటిమాటికీ తన ప్రవక్తల్ని పంపుతూ వారి ద్వారా, మానవుడు చీకటి నుండి వెలుగులోకి వచ్చేందుకు, విచ్ఛిన్నతను మానుకుని నిర్మాణానికి పూనుకునేందుకు సందేశాన్ని అందజేశాడు. (చూడండి: బకర సూరా పాదసూచిక: 230)

45. ఈ వాక్యం వల్ల ఒక విషయం విశదమయింది. పై వాక్యంలో కల్లోలం, విచ్ఛిన్నత అని పేర్కొన్నది మానవుడు దైవానికి బదులు మరెవరినయినా తన సంరక్షకులుగా, సహాయకులుగా, కార్యకారకులుగా, ఆపద్బాంధవులుగా భావించి వారిని సహాయానికై అర్థించడాన్నే. మరి సంస్కరణ అని పేర్కొన్నది మానవుని ఈ అభ్యర్థనలకు కేంద్రం అల్లాహ్ మాత్రమే తప్ప మరెవరూ కారాదనడాన్ని.

భయమూ ఆశలతో పిలువడమంటే భావం, మీకు భయం కలిగినా అల్లాహ్ పట్ల మాత్రమే కలగాలి, మీరు ఆశలు పెట్టుకున్నా కేవలం అల్లాహ్ మీదనే పెట్టుకోవాలి. అల్లాహ్‌కు మొర పెట్టుకునేటప్పుడు మీ అదృష్టమంతా పూర్తిగా ఆయన కటాక్ష వీక్షణాలపైనే ఆధారపడి ఉందని, మీరు సాఫల్య శుభాలకు చేరాలంటే కేవలం ఆయన సహాయం, మార్గదర్శకత్వాల వల్ల మాత్రమే సాధ్యమని, ఒకవేళ మీరు ఆయన సహాయం పొందలేక పోతే ఇక అపజయాలూ వినాశాలూ తప్ప మరే పరిణామమూ సంభవించదని గట్టిగా భావిస్తూ మరీ మొరపెట్టుకోవాలి.

46. ఇక్కడ ఒకసూక్ష్మమయిన విషయం సెలవివ్వడం జరిగింది. అసలు ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకునేందుకు దీన్ని జాగ్రత్తగా పరిశీలించడం ఎంతో అవసరం. వర్షం, దాని వల్ల కలిగే శుభాల ప్రస్తావన ద్వారా ఇక్కడ దేవుని సృష్టి కార్యాల వివరణ, మరణానంతర జీవితం ధృవీకరణలు కూడా ఉద్దిష్ట విషయాలే. వీటితోపాటు ఉపమాన రీతిలో దైవదౌత్యం, దాని శుభాలు, దాని ద్వారా మంచీ చెడుల మధ్య వ్యత్యాసాన్ని, శుద్ధాశుద్ధాల విభేదాన్ని ప్రస్ఫుటపరచడం కూడా ఇక్కడ దృష్టిలో ఉంది. దైవ సందేశహరుని ఆగమనం, దైవదత్త బోధనలు, నిర్దేశాల

لَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَقَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ
اِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝٥٩ قَالَ الْمَلَاُ مِنْ قَوْمِهٖٓ اِنَّا لَنَرٰىكَ فِيْ
ضَلٰلٍ مُّبِيْنٍ ۝٦٠ قَالَ يٰقَوْمِ لَيْسَ بِيْ ضَلٰلَةٌ وَّلٰكِنِّيْ رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۝٦١
اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَ اَنْصَحُ لَكُمْ وَ اَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝٦٢

59 – 64 మేము నూహ్‌ను అతని జాతి వైపునకు పంపాము.[47] అతను ఇలా అన్నాడు, "నా జాతి సోదరులారా, అల్లాహ్ ఆరాధన చెయ్యండి, ఆయన తప్ప మీకు మరో దేవుడు లేడు.[48] ఒక భయంకర దినాన మీకు (రాగల) విపత్తును గురించి నేను భయపడుతున్నాను." అతని జాతి నాయకులు, 'నీవు పచ్చి మార్గవిహీనతకు లోనయి ఉన్నట్లు మాకు కనిపిస్తోంది' అని సమాధానం పలికారు. నూహ్ వారికి చెప్పాడు, "నా జాతి సోదరులారా, నేనెలాంటి మార్గవిహీనతకూ లోనయి లేను. నిజానికి నేను నిఖిల జగతి ప్రభువు పంపిన సందేశహరుణ్ణి, మీకు నా ప్రభు సందేశాలను అందజేస్తూ ఉంటాను. మీ శ్రేయోభిలాషిని, మీకు ఏమాత్రం తెలియని విషయాలెన్నో అల్లాహ్ ద్వారా నాకు తెలుసు.

అవతరణను రుతుపవనాల రాక, కారుణ్య మేఘాలు క్రమ్ము కోవడం, అమృతమయమయిన వర్షపు ధార కురియటంతో పోల్చడం జరిగింది. తరువాత జీవం లేకుండా పడివున్న నేల వానవల్ల ఒక్కసారిగా బ్రతికి లేవడం, నేల కడుపు చీల్చుకుని బతుకు ఊటలు ఉబికి పడటం – ఈ స్థితినంతటినీ ఉపమానంగా తీసుకుని దానితో ప్రవక్త బోధనలు, శిక్షణలు, మార్గ నిర్దేశన ద్వారా మృతి చెందిన మానవత అకస్మాత్తుగా జాగృతమవడం, దాని గుండెల నుండి సదాచార నిధులు బయట పడటాన్ని పోల్చడం జరిగింది. ఆ తరువాత, వర్షం వల్ల కలిగే ఈ సకల శుభాలు కేవలం నీటి లేమివల్ల అణగారిన, సారవంతమయిన నేలకే ప్రాప్తమయినట్లే దైవదౌత్యపు ఈ శుభాల ద్వారా కేవలం మూలతః సజ్జనులయినవారు, కేవలం మార్గ నిర్దేశన లేని కారణాన తమ కార్యశీలతను ప్రదర్శించలేక పోయిన మానవులు మాత్రమే ప్రయోజనం పొందగలరు అని తెలుపడం జరిగింది. పోతే, చౌటినేల కారుణ్య వర్షాల ద్వారా ఎలాంటి ప్రయోజనాన్ని పొందనట్లే, పైగా నీటిజల్లు పడగానే ముళ్ల పొదలద్వారా నిష్ప్రయోజనపు మొక్కల ద్వారా తనలో దాగివున్న విషాన్ని కక్కి వేసినట్లే, చెడును కోరే దుర్జనులకు కూడా దైవదౌత్యం ఆవిర్భావం వల్ల ఎలాంటి ప్రయోజనం ఒనగూడదు. దీనికి భిన్నంగా వీరిలో అణిగి వున్న దౌష్ట్యాలన్నీ ఉబికి బయట పడతాయి.

ఈ ఉపమానాన్ని తరువాత అనేక ఆయత్‌లలో ఎడతెగకుండా చారిత్రక సాక్ష్యాధారాల ద్వారా ఇలా వివరించడం జరిగింది: ప్రతి యుగంలోనూ ప్రవక్త ప్రభవన తరువాత మానవాళి రెండు విభాగాలుగా విడిపోతూ వచ్చింది. ఒకటి సజ్జనులది, అది దైవదౌత్యం శుభాలను గ్రహించి మూడుపువ్వులు, ఆరు కాయలుగా ప్రవర్థమానమయింది. రెండవది దుర్జనులది, ఇది గీటురాయి ముందుకు రాగానే తనలోని కల్తీ, కుళ్ళునంతా బయట పెట్టేసింది. కడకు వెండీ బంగారాల్లోని కల్తీని, మలినాన్ని వేరుచేసి పార వేసినట్లే దాన్నీ ఏరివెయ్యడం జరిగింది.

47. ఈ చారిత్రక వివరణ హజ్రత్ నూహ్ (అ), ఆయన జాతితో మొదలయింది. ఎందువల్లనంటే ఖుర్‌ఆన్ ప్రకారం, హజ్రత్ ఆదమ్ (అ) తన సంతతికి అందజేసిన సదాచార వ్యవస్థలో మొదటిసారిగా హజ్రత్ నూహ్ కాలంలోనే చెడు పొడసూపింది. దాన్ని సంస్కరించడానికే అల్లాహ్ ఆయన్ని ఆవిర్భవింపజేశాడు.

ఖుర్‌ఆన్ సూచనలు, బైబిల్ వివరణలు అన్నింటినీ పరిశీలిస్తే

أَوَعَجِبْتُمْ أَنْ جَاءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلَىٰ رَجُلٍ مِّنكُمْ لِيُنذِرَكُمْ
وَلِتَتَّقُوا وَلَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٦٣﴾ فَكَذَّبُوهُ فَأَنجَيْنَاهُ وَالَّذِينَ مَعَهُ
فِي الْفُلْكِ وَأَغْرَقْنَا الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا ۖ إِنَّهُمْ كَانُوا قَوْمًا عَمِينَ ﴿٦٤﴾ ع ۸ ۱۵

మీకు ఆశ్చర్యకరంగా ఉందా – మీ స్వజాతిలోని ఒక వ్యక్తి ద్వారా మీ ప్రభువు నుండి మీ వద్దకు జ్ఞాపిక రావడం, తద్వారా మిమ్మల్ని హెచ్చరించగా మీరు చెడు వైఖరి నుండి తప్పించుకోవాలని, మీపైన కరుణ కురియాలనీ ఉద్దేశించడం?"[49] కాని వారు అతన్ని అబద్ధీకరించారు. చివరికి మేము అతనికీ, అతని సహచరులకు ఒక పడవలో విముక్తి కలిగించాము. మా ఆయత్‌లను తిరస్కరించిన వారిని నీట ముంచివేశాము.[50] నిశ్చయంగా వారు గుడ్డివారయిపోయిన జనులు. (ع 8)

హజ్రత్ నూహ్ జాతి, నేడు మనం ఇరాక్ అని పిలుస్తున్న భూభాగంలో నివసించేదన్న విషయం నిర్దుష్టంగా తేలిపోతుంది. బాబిలోనియా పురావస్తు పరిశోధనల్లో బైబిల్‌కు పూర్వపు శిలాఫలకాలు కొన్ని లభించాయి. వాటి ద్వారా కూడా ఈ విషయం ధ్రువపడుతుంది. వాటిలోనూ, ఖుర్‌ఆన్, తౌరాత్‌ల మాదిరి గాధ ప్రస్తావన ఉంది. అది సంభవించిన స్థలం నేటి మూసిల్ చుట్టుపట్ల ప్రాంతమని తేలుతోంది. ఇంకా కుర్దిస్తాన్, ఆర్మేనియా ప్రాంతాల్లో ప్రాచీన కాలం నుండి తరతరాల తరబడి పరంపరానుగతంగా వస్తున్న కథనాల ద్వారా తెలిసేదేమిటంటే తుఫాను వెలిసిన తరువాత హజ్రత్ నూహ్ నౌక ఆ ప్రాంతంలోనే ఎక్కడో నిలిచి ఉంటుంది. మూసిల్‌కు ఉత్తరాన ఇబ్ను ఉమర్ ద్వీపానికి దరిదాపులో ఆర్మేనియా సరిహద్దులోని అరారాత్ పర్వత ప్రాంతంలో హజ్రత్ నూహ్ (అ)కు చెందిన విభిన్న నిదర్శనాలు నేటికీ కానవస్తాయి. నఖిచేవాన్ (Nakhichevan) నగర వాసులలో ఆ నగర స్థాపన హజ్రత్ నూహ్ చేతుల మీదుగానే జరిగిందని నేటికీ అక్కడ ప్రతీతి.

హజ్రత్ నూహ్ గాధతో పోలిన కథనాలు గ్రీకు, ఈజిప్ట్, భారత్, చైనా దేశాల ప్రాచీన సాహిత్యంలోను కానవస్తాయి. వీటితో పాటు బర్మా, మలయా, దూర ప్రాచ్య ద్వీపాలు, ఆస్ట్రేలియా, న్యూగని, అమెరికా, యూరపుకు చెందిన అనేక భూభాగాల్లోనూ ఇలాంటి కథనాలే ప్రాచీన కాలం నుండి వస్తున్నాయి. దీనివల్ల తెలిసేదేమిటంటే ఈ గాధ సంభవించినప్పుడు ఆదమ్ సంతతి యావత్తు, ఒకే భూభాగాన నివసిస్తూ ఉండేది. ఆ తరువాత అక్కడి నుండి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో వ్యాపించింది. ఈ కారణంగానే అన్ని జాతుల్లోనూ వాటి ప్రారంభ చరిత్రలో ఓ సర్వ వ్యాపకమయిన తుఫాన్ సూచనలున్నాయి. కాల గమనంలో వారు ఆ తుఫానుకు సంబంధించిన నిజమయిన వివరాలను మరచిపోయి, అసలు గాధపైన ప్రతి ఒక్కరూ తమ తమ కల్పనల కథలు దట్టంగా అల్లివేశారు.

48. ఇక్కడా, ఖుర్‌ఆన్‌లో ఇతర చోట్లా హజ్రత్ నూహ్, ఆయన జాతికి సంబంధించిన వివరాలు తెలిపిన దాన్ని బట్టి ఆ జాతి దేవుని ఉనికినీ కాదనేది కాదు, ఆయన్ని ఎరుగనిదీ కాదు, ఇంకా ఆయన ఆరాధననూ కాదనలేదు. అది "షిర్క్" (బహు దైవారాధన) అపమార్గానికి గురైన జాతి. అంటే అది దైవంతో పాటు ఇతర శక్తుల్నీ దైవత్వంలో ఆయన సహవర్తులని, ఆరాధనా హక్కులో భాగస్వాములని ఎంచింది. ఈ మౌలికమయిన అపమార్గం వల్ల అనేక చెడుగులు ఆ జాతిలో పొడసూపాయి. వారు దైవత్వంలో భాగస్వాములుగా ఎంచిన కాల్పనిక దైవాల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఆ జాతిలో మానవుల ఒక ప్రత్యేక వర్గం ఏర్పడింది. అది మత, రాజకీయ, ఆర్థిక అధికారాలన్నింటికీ స్వామిగా రూపొందింది. అది మానవుల్లో అధములనీ ఉత్తములనీ విభేదాన్ని సృష్టించింది. సాముదాయిక జీవితాన్ని దౌర్జన్యం, కలతలతో నింపివేసింది. నైతిక నేరాలతో, అపరాధాలతో మానవత పునాదులనే కదిలించింది. హజ్రత్ నూహ్ ఈ స్థితిని మార్చడానికి సుదీర్ఘ కాలం వరకు ఎంతో సహనంతో మరెంతో నేర్పుతో ప్రయత్నించారు. కాని ఆ వర్గం

వారు సామాన్య జనుల్ని తమ వంచనా శిల్పంతో కట్టిపడేశారు. సంస్కరణకై చేసిన ఏ యత్నమూ ఫలించలేదు. కడకు హజ్రత్ నూహ్ (అ) దైవాన్ని ప్రార్థించి ఈ తిరస్కారుల్లో ఏ ఒక్కరినీ బ్రతకనివ్వ వద్దని కోరారు. ఎందుకంటే వారిలో ఏ ఒక్కరిని వదలినా వారు దైవదాసుల్ని దారి తప్పిస్తారు. వారి సంతతిలో పుట్టే వారంతా దుర్మార్గులు, విద్రోహులయి పోతారు. (వివరాలకు చూడండి : హూద్ సూరా : 25-35; షూఅరా : 105-122; నూహ్ సూరా మొత్తం).

49. హజ్రత్ నూహ్, ఆయన జాతి వారి మధ్య జరిగిన వ్యవహారంలాంటిదే మక్కాలో ప్రవక్త మహనీయులు (స) ఆయన జాతి వారి మధ్య సంభవిస్తోంది. నూహ్ (అ) అందజేసిన సందేశమే మహనీయ ముహమ్మద్ (స) అందజేస్తున్నారు. మక్కా నాయకులు ప్రవక్త మహనీయుని దైవ దౌత్యం పట్ల వెలిబుచ్చే అనుమానాలనే వేల సంవత్సరాల క్రితం నూహ్ జాతి నాయకులు హజ్రత్ నూహ్ దైవదౌత్యం పట్ల వెలిబుచ్చారు. వాటికి సమాధానంగా హజ్రత్ నూహ్ (అ) పలికిన మాటలనే మహనీయ ముహమ్మద్ (స) కూడా నేడు పలుకుతున్నారు. పోతే ఆపైన ఇతర ప్రవక్తలు వారి జాతుల గాథలు ఒక దాని తరువాత మరొకటి ప్రస్తావించడం జరిగింది. వాటిలోనూ ఇదే విషయం ఉంది. ఆయా ప్రవక్తల జాతుల వైఖరి, మక్కావాసుల వైఖరితోనూ ప్రతి ప్రవక్త చేసిన ప్రసంగం, మహనీయ ముహమ్మద్ చేసిన ప్రసంగంతోనూ సరిగ్గా పోలి ఉన్నాయి. దీని ద్వారా ఖుర్‌ఆన్ బోధించదలచిన విషయం ఏమిటంటే మానవుని మార్గవిహీనత అన్ని కాలాల్లోనూ ఒకేలా ఉండేది. దైవం పంపిన ప్రబోధకుల బోధనలు సయితమూ సర్వ కాలాల్లో సకల దేశాలలో ఒకేలా - చెడు వైఖరి వదలి భయభక్తులతో మెలగాలని-ఉండేవి. అలాగే వారందరి పరిణామ ఫలం కూడా ఒకే మాదిరిగా తేలింది. ఇకపై కూడా ప్రవక్తల సందేశానికి విముఖులయి, తమ మార్గ విహీనతను మొండిగా పట్టుకు వేలాడే వారి ముగింపు అలాగే సంభవిస్తుంది అన్నది దాని సారాంశం.

50. ఖుర్‌ఆన్ భావ ప్రకటనా తీరు బాగా తెలియని వారు తరచుగా అనుమానంలో పడి పోతారు. బహుశా ఈ వ్యవహార మంతా రెండు మూడు గోష్ఠుల్లో ముగిసి ఉంటుందని అనుకుంటారు: ప్రవక్త లేచి తన సందేశాన్ని ప్రకటించి ఉంటాడు, దానికి జనులు ఆక్షేపణలు, అభ్యంతరాలు తెలిపి ఉంటారు, ఆపైన ప్రవక్త వాటికి సమాధానం ఇచ్చి ఉంటాడు, దాన్ని జనులు తిరస్కరించి ఉంటారు. అంతే, అల్లాహ్ తన శిక్షను అవతరింపజేసి ఉంటాడు. ఇలా ఆలోచిస్తారు వారు. కాని వాస్తవానికి ఇక్కడ కొన్ని పంక్తుల్లో ప్రస్తావించిన సంఘటనలు ఒక సుదీర్ఘ కాలాన జరిగాయి. ఖుర్‌ఆన్ తన ప్రత్యేక శైలిలో వీటిని ప్రస్తావిస్తుంది. అది ఈ గాథల్ని కథలు చెప్పడానికి ప్రస్తావించదు. వీటిద్వారా గుణపాఠం నేర్పాలన్నదే దాని ఉద్దేశం. అందువల్ల చారిత్రక గాథల వివరణలో ప్రతి చోటా అది ఆ ఉద్దేశ్యానికి సంబంధించిన ముఖ్య ఘట్టాలనే పేర్కొంటుంది. మిగతా అంశాలను అది వదలి వేస్తుంది. ఏదయినా గాథను విభిన్న సందర్భాలలో విభిన్న ఉద్దేశాలతో ప్రస్తావించినపుడు ప్రతిచోటా ఆయా ఉద్దేశానికనుగుణమయిన వివరాలను కూడా భిన్నంగానే పేర్కొంటుంది. ఉదాహరణకు ఈ నూహ్ (అ) గాథనే తీసుకుందాము. ప్రస్తుతం ఇక్కడ చెప్పదలచుకున్నది, ప్రవక్త సందేశాన్ని తిరస్కరించడం మూలాన సంభవించే పరిణామం ఏమిటీ అన్నది. అందువల్ల ప్రవక్త ఎంతకాలం వరకు తన జాతినుద్దేశించి సందేశాన్ని అందజేశారు అన్న విషయం అప్రధానం. కాని ఈ గాథను తెలిపి ప్రవక్త మహనీయులకు, ఆయన సహచరులకు సహన స్థయిర్యాలు బోధించడం అసలు ఉద్దేశ్యం. కాబట్టి ప్రత్యేకంగా నూహ్ (అ) తన సందేశాన్ని ఎంత సుదీర్ఘకాలం వరకు అందజేస్తూ ఉన్నారో ప్రస్తావించడం జరిగింది. తద్వారా ప్రవక్తశ్రీ(స), ఆయన సహచరులు తమ కొన్నేళ్ళ సందేశ శ్రమకే అది ఫలవంతం కాలేదన్న మనస్తాపానికి గురికాకుండా ఉండాలని, హజ్రత్ నూహ్ (అ) సహనాన్ని గమనించాలని, ఆయన ఎంత కాలం వరకు, అత్యంత నిరాశా జనకమయిన పరిస్థితుల్లో సత్య సందేశాన్ని అందజేస్తూ ఉన్నారో, ఏ మాత్రం ధైర్యం సడలకుండా శ్రమించారో ఆలోచించాలని ఉపదేశించడం జరిగింది. (చూడండి - అన్ కబూత్ : 14)

ఈ సందర్భంలో మరో అనుమానం కూడా కలగవచ్చు. దాన్నీ నివారించడం అవసరం. ఒకజాతి ఒక ప్రవక్తను తిరస్కరించగా ఆ ప్రవక్త శిక్ష రానున్నదని హెచ్చరిస్తాడు, అకస్మాత్తుగా ఒక విపత్తు వచ్చి పడుతుంది, ఆ జాతి నాశనమయి పోతుంది. ఒక వ్యక్తి ఖుర్‌ఆన్‌లో ఈ గాథలు మాటిమాటికీ చదివినప్పుడు

وَ اِلٰى عَادٍ اَخَاهُمْ هُوْدًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا
تَتَّقُوْنَ ﴿٦٥﴾ قَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ فِيْ سَفَاهَةٍ وَّاِنَّا لَنَظُنُّكَ
مِنَ الْكٰذِبِيْنَ ﴿٦٦﴾ قَالَ يٰقَوْمِ لَيْسَ بِيْ سَفَاهَةٌ وَّلٰكِنِّيْ رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ﴿٦٧﴾

65 - 72 ఇంకా 'ఆద్'[51] జాతి వద్దకు మేము వారి సోదరుడు 'హూద్'ని పంపాము. అతను వారితో, 'నా జాతి సోదరులారా, అల్లాహ్ దాస్యం చెయ్యండి, ఆయన తప్ప మీకు మరో దైవం లేదు. అలాంటప్పుడు మీరు చెడు వైఖరికి దూరంగా మెలగరా?' అని అన్నాడు. అతని మాటను కాదంటూ వస్తున్న అతని జాతి ప్రజలు దానికి సమాధానంగా, 'మేమయితే నిన్ను తెలివి తక్కువ వ్యక్తిగా భావిస్తున్నాము. నీవు అబద్ధం పలుకుతున్నావని మేము అనుకుంటున్నాము' అని పలికారు. అప్పుడు అతను ఇలా సంబోధించాడు, "నా జాతి సోదరులారా, నేను తెలివి తక్కువతనానికి లోనయి లేను, పైగా సర్వలోకాల ప్రభువు పంపిన సందేశహరుణ్ణి.

అతనిలో ఓ ప్రశ్న ఉత్పన్నమవుతుంది – నేడు అలాంటి సంఘటనలు ఎందుకు సంభవించవు? నేడు కూడా జాతుల ఉత్థాన పతనాలు సంభవిస్తుంటాయి కాని వాటి తీరు వేరుగా ఉంటుంది. ఒక హెచ్చరిక వచ్చిన తరువాత భూకంపమో, తుఫానో, పెనుగాలియో వచ్చి మొత్తం జాతిని సర్వనాశనం చెయ్యడం అన్నది ఈనాడు జరగటంలేదే?

దానికి సమాధానం ఇది: వాస్తవానికి నైతికంగా, శాసనబద్ధంగా ప్రవక్త ప్రత్యక్షంగా సంబోధించిన జాతి వ్యవహారానికీ, ఇతర జాతులన్నింటి వ్యవహారానికీ చాలా తేడా ఉంది. ఒక జాతిలో ప్రవక్త ఆవిర్భవించి ఆయన ప్రత్యక్షంగా దానికి దాని భాషలోనే దైవ సందేశాన్ని అందజేసి తన వ్యక్తిత్వం ద్వారా, తన సత్యతను సజీవంగా ప్రదర్శించినపుడు ఆ జాతిపై దైవం పక్షాన వాదన పూర్తయిందని అర్థం. ఆ జాతి ఇక ఏ సాకూ చూపజాలదు. దైవ సందేశహరుడిని ముఖతః తిరస్కరించిన తరువాత దాని తీర్పు అక్కడి కక్కడే చేసివెయ్యడానికి తగిన అర్హతను అది సంపాయించుకుంది. ఈ వ్యవహారం, దైవ సందేశం నేరుగా కాక విభిన్న మార్గాల ద్వారా అందిన జాతుల వ్యవహారంతో సరితూగదు. రెండూ మౌలికంగా భిన్నమయినవి. కనుక, ప్రవక్తల కాలంలో సంభవించినటువంటి సంఘటనలు ఇప్పుడు సంభవించడం లేదంటే అందులో ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. ఎందుకంటే ప్రవక్త మహనీయులు ముహమ్మద్ (స) తరువాత దైవదౌత్య పరంపర ఇక ఆగిపోయింది. ఇప్పుడు ప్రవక్తల్ని ముఖతః తిరస్కరించిన జాతులకు మూడినటువంటి శిక్ష ఏ జాతికయినా మూడినట్లయితేనే ఆశ్చర్యపడవలసిన విషయం.

అయితే దైవాన్ని కాదని ఆలోచన రీత్యాను, నైతికత రీత్యాను అపమార్గాలను పట్టి తచ్చాడుతున్న జాతులకు ఇక శిక్షలుపడటం ఆగిపోయిందని కూడా దీనికి అర్థం కాదు. వాస్తవానికి నేటికీ ఇలాంటి జాతులన్నింటికీ దైవం విధించే శిక్షలు పడుతుంటాయి. చిన్న చిన్న హెచ్చరికలు చేసే శిక్షలూ పడుతుంటాయి. పెద్ద పెద్ద నిర్ణయాత్మకమయిన శిక్షలూ పడుతుంటాయి. కాని ప్రవక్తల మాదిరిగా, దైవ గ్రంథాల మాదిరిగా ఈ శిక్షల నైతిక భావం వైపునకు మానవుని దృష్టి మరల్చే వారు నేడు ఎవరూ లేరు. పైగా దీనికి భిన్నంగా బాహ్య దృష్టి మటుకేగల శాస్త్రవేత్తలు, వాస్తవికతను ఎరుగని చరిత్రజ్ఞులు, తత్వవేత్తల ఒక వర్గంవారు మానవాళిని వశపరచుకున్నారు. వారు ఇలాంటి సంఘటనలన్నింటికీ భౌతిక సిద్ధాంతాలు వల్లించి, లేదా చారిత్రక కారణాలు తెలిపి సర్దిచెబుతారు. మానవాళిని దైవం పట్ల ఏమరుపాటుకు గురిచేస్తూ ఉంటారు. దేవుడు అన్నింటికీ పైన

أُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَأَنَا لَكُمْ نَاصِحٌ أَمِيْنٌ ﴿٦٨﴾ أَوَعَجِبْتُمْ أَنْ جَآءَكُمْ ذِكْرٌ
مِّنْ رَّبِّكُمْ عَلٰى رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ ۚ وَاذْكُرُوْٓا إِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنْ بَعْدِ
قَوْمِ نُوْحٍ وَّزَادَكُمْ فِي الْخَلْقِ بَصْۜطَةً ۚ فَاذْكُرُوْٓا اٰلَآءَ اللّٰهِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿٦٩﴾

మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తూ ఉన్నాను. నేను మీరు నమ్మదగ్గ శ్రేయోభిలాషిని. మీకు ఆశ్చర్యం కలుగుతోందా, స్వయంగా మీ జాతికి చెందిన ఒక వ్యక్తి ద్వారా మిమ్మల్ని హెచ్చరించేందుకు మీ వద్దకు మీ ప్రభువు జ్ఞాపన వచ్చిందని? మరచిపోకండి, నూహ్ జాతి తరువాత మీ ప్రభువు మీకు దాని స్థానం కల్పించాడు. మీకు సమృద్ధిగా శరీర దారుఢ్యం ప్రసాదించాడు. కాగా అల్లాహ్ మహిమల్ని గుర్తుంచుకోండి,[52] మీరు సఫలత పొందడం సాధ్యం కావచ్చు.'

ఉన్నాదని అర్థం చేసుకునే అవకాశం మానవాళికి దొరకదు. ఇందువల్ల దుష్టజాతుల దౌష్ట్యాలకుగాను తొలుత భిన్న విధాలుగా హెచ్చరించేందుకు, ఆపైన, వారు ఈ హెచ్చరికల్ని ఖాతరు చెయ్యక తమ చెడు నడతను మొండిగా కొనసాగిస్తూ ఉన్నట్లయితే వారిని వినాశకర పరిణామానికి గురిచేసేందుకు ఇక దేవుడు లేడనే భ్రమకు వారు గురిఅవుతారు.

51. ఇది అరేబియాకు చెందిన అతి ప్రాచీన జాతి. దాని గాథలు అరబ్బుల్లో సర్వ సామాన్యంగా అందరికీ తెలిసినవే. చిన్న పిల్లలకు కూడా దాని గాథలు బాగా తెలుసు. వారి ప్రాభవ వైభవాలు సామెతలుగా చెప్పుకునేవారు. ఆ తరువాత ప్రపంచం నుంచి వారి పేరు కూడా మిగులకుండా తుడుచుకుపోవడం కూడా సామెతగానే మారిపోయింది. ఈ ప్రాచుర్యం కారణంగానే అరబీ భాషలో ప్రతి ప్రాచీన వస్తువుకు 'ఆదీ' అనడం పరిపాటయింది. పురావస్తు నిదర్శనాలను 'ఆదియ్యాత్' అని అంటారు. యజమాని ఎవరూ మిగలక, వినియోగించుకునేవాడు లేని, ఖాళీగా పడివుండే నేలను 'ఆదియ్యుల్ అర్జ్' అని అంటారు. ప్రాచీన అరబీ కవితల్లో ఈ జాతి పేరు ప్రస్తావన తరచూ కానవస్తూ ఉంటుంది. అరేబియాలోని వంశావళుల నిపుణులు తమ దేశంలో రూపుమాసిపోయిన జాతుల్లో అన్నింటికన్నా ముందు ఈ జాతినే పేర్కొంటారు. ఒక హదీసు ప్రకారం, ఒకసారి ప్రవక్త మహనీయులు (స) సన్నిధిలో 'బనీ జుహ్ల్ బిన్ షైబాన్' తెగకు చెందిన ఒక వ్యక్తి వచ్చారు. ఆయన 'ఆద్' ప్రాంతంలో నివసించేవారు. ఆయన తమ ప్రాంతం ప్రజలలో పూర్వకాలం నుండి ప్రసిద్ధమయిన ఆ జాతి గాథలను దైవ ప్రవక్తకు వినిపించారు.

దివ్యఖుర్‌ఆన్ ప్రకారం ఆ జాతి అసలు నివాస స్థలం అహ్‌కాఫ్ ప్రాంతం. అది హిజాజ్, యమన్, యమామల మధ్య "అర్‌రుబ ఉల్ ఖాలి"కి దక్షిణాన ఉంటుంది. ఇక్కడి నుండే విస్తరించి ఆ ప్రజలు యమన్ పశ్చిమ తీరాలు, ఉమ్మాన్, హజర మౌత్ మొదలుకుని ఇరాక్ వరకు తమ ఖ్యాతి పతాకను నాటగలిగారు. చారిత్రకంగా ఆ జాతి నిదర్శనాలు దాదాపు సమసిపోయాయి. కాని దక్షిణ అరేబియాలో అక్కడక్కడ కొన్ని ప్రాచీన శిథిలాలున్నాయి. అవి ఆద్ జాతికి చెందినవిగానే చెప్పుకుంటారు. 'హజర మౌత్'లో ఓ చోట హజ్రత్ హూద్ (అలైహిస్సలామ్) సమాధి ఉన్నట్టు కూడా ప్రతీతి. 1837లో ఒక ఇంగ్లీషు నావికాధిపతి James R.Wellested కు హిస్నె గురాబ్‌లో ఒక పాత శిలా ఫలకం లభించింది. అందులో హజ్రత్ హూద్ (అ) ప్రస్తావన ఉంది. ఫలకంపై ఉన్న విషయాన్ని బట్టి అది, హూద్ షరీఅత్‌ని అనుసరించే జనులు వ్రాసిందని ద్యోతకమవుతోంది. (వివరాలకు, చూడండి అల్‌అహ్‌కాఫ్:పాదసూచిక 25)

52. మూలంలో 'ఆలాఅ' అన్న పదప్రయోగం జరిగింది. దానికి శుభవరాలు అనీ, ప్రకృతి మహిమలనీ, స్తవనీయ సుగుణాలనీ అర్థం వస్తుంది. ఈ వచనానికి, 'దేవుని వరప్రసాదాలను, ఆయన మహోపకారాలను కూడా గుర్తుంచుకోండి, అలాగే ఈ వరాలను ఆయన మీ నుండి వాపసు తీసుకునే శక్తిమంతుడని కూడా మరువకండి' అని అర్థం.

قَالُوْٓا اَجِئْتَنَا لِنَعْبُدَ اللّٰهَ وَحْدَهٗ وَنَذَرَ مَا كَانَ يَعْبُدُ اٰبَآؤُنَا ۚ فَاْتِنَا بِمَا
تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝ قَالَ قَدْ وَقَعَ عَلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ رِجْسٌ
وَّغَضَبٌ ۭ اَتُجَادِلُوْنَنِيْ فِيْٓ اَسْمَاۗءٍ سَمَّيْتُمُوْهَآ اَنْتُمْ وَاٰبَاۗؤُكُمْ مَّا نَزَّلَ اللّٰهُ
بِهَا مِنْ سُلْطٰنٍ ۭ فَانْتَظِرُوْٓا اِنِّىْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝ فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ مَعَهٗ
بِرَحْمَةٍ مِّنَّا وَقَطَعْنَا دَابِرَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَمَا كَانُوْا مُؤْمِنِيْنَ ۝ ع ۹ ۷۳

దీనికి వారు ఇలా బదులిచ్చారు, "నీవు మా వద్దకు వచ్చింది, మేము కేవలం ఒకే అల్లాహ్‌ను ఆరాధించాలనీ, మా తండ్రులూ తాతలూ ఆరాధిస్తూ వచ్చిన వారి నందరినీ వదలిపెట్టాలనేనా?[53] సరే కానివ్వు, నీవు నిజం పలికేవాడివే అయితే నీవు మమ్మల్ని బెదరిస్తున్న ఆ విపత్తును తీసుకురా." అతను అప్పుడు ఇలా పలికాడు, "మీ ప్రభువు అభిశాపం మీపైన దాపురించింది, ఆయన ఆగ్రహమూ మీపై విరుచుకుపడింది. మీరున్నూ మీ తాతముత్తాతలున్నూ పెట్టుకున్న ఆ పేర్ల విషయంలో మీరు నాతో ఘర్షణ పడతారా?[54] వాటి కొరకు అల్లాహ్ ఎలాంటి ప్రమాణాన్నీ అవతరింపజెయ్యలేదే?[55] అయితే సరే మీరున్నూ నిరీక్షించండి, మీతో పాటు నేనూ నిరీక్షిస్తూ ఉంటాను." పరిణామఫలంగా మేము మా అనుగ్రహంతో హూద్‌ను అతని సహచరుల్నీ కాపాడాము. మా ఆయత్‌లను తిరస్కరించిన జనుల వేరు తెగగొట్టాము. వారు ఎంతసేపటికీ విశ్వసించే వారేకారు.[56] (ع 9)

53. ఇక్కడ ఈ విషయాన్ని మళ్లీ గుర్తుంచుకోవాలి. ఈ జాతి కూడా అల్లాహ్‌ను తిరస్కరించిన జాతి లేదా ఆయన్ని ఎరుగని జాతి కాదు, అల్లాహ్ ఆరాధననూ కాదనే జాతి కూడా కాదు. వాస్తవానికి హజ్రత్ హూద్ బోధనల్లో అది అంగీకరించని ఒకే ఒక విషయం, కేవలం ఏకైక దేవునికే దాస్యం చేస్తూ దానితో పాటు మరెవరి పట్లనూ దాస్య భావాన్ని చేర్చరాదు అన్నది మాత్రమే.

54. అంటే 'మీరు ఒకరిని వర్షానికి, మరొకరిని వాయువుకు, ఇంకొకరిని ధన సంపదలకు, వేరొకరిని వ్యాధికి ప్రభువని చెబుతున్నారు. అయితే వీరిలో ఎవ్వరూ వాస్తవంగా దేనికీ ప్రభువు కాదు' అని భావం. దీని ఉదాహరణలు నేడు కూడా మనకు కానవస్తాయి. ఒక మానవుణ్ణి జనం ఆపద్బాంధవుడు (ముష్కిల్ కుషా) అని అంటారు. నిజానికి ఏ ఆపదనూ పరిష్కరించే శక్తి అతని వద్ద లేదు. ఒకరిని ఐశ్వర్యదాత (గంజ్‌బఖ్ష్) అని పిలుస్తారు. యదార్థానికి అతని వద్ద ఏ నిధులూ లేవు దానం చెయ్యడానికి. మరొకరికి 'దాత' అని పేరు పెడతారు. వాస్తవానికి అతని అధీనంలో ఏ వస్తువూ లేదు – దాత అవడానికి. ఇంకొకరిని పేదల పెన్నిధి (గరీబ్ నవాజ్)గా పేర్కొంటారు. పాపం, నిజంగా ఆ దీనుడు, ఏ బీదవానికయినా ఇవ్వగలిగేందుకు ఏ అధికారమూ కలిగిలేడు. వేరొకరిని మొర లాలకించేవాడు (గౌస్) అని అంటారు. వాస్తవ మేమిటంటే ఎవరి మొరనూ అందుకోగల శక్తి అతనికి ఏ మాత్రం ఉండదు. అంటే వాస్తవానికి ఇలాంటి పేర్లన్నీ కేవలం పేర్లే. వీటి వెనక నామధేయుడెవడూ లేడు. వీరి కొరకు పోరాడటం అంటే కేవలం కొన్ని పేర్ల కొరకు పోరాడటమే తప్ప ఏ యదార్థం కొరకూ కాదు.

55. అంటే మీరు దేవదేవుడు, పరమ ప్రభువు (రబ్బె అక్బర్)అని అంటున్న అల్లాహ్ మీ ఈ కాల్పనిక దేవుళ్ళ దైవత్వానికి, వారి ప్రభు సత్తాకు సాధికార ధృవీకరణ ఏదీ అందజెయ్యలేదు. ఆయన, 'ఫలానా వారికి నా దైవత్వపు ఈ విభాగాల మార్పిడి

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَٰلِحًا ۘ قَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا۟ ٱللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥ ۖ
قَدْ جَآءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ هَٰذِهِۦ نَاقَةُ ٱللَّهِ لَكُمْ ءَايَةً ۖ فَذَرُوهَا تَأْكُلْ فِىٓ أَرْضِ
ٱللَّهِ وَلَا تَمَسُّوهَا بِسُوٓءٍ فَيَأْخُذَكُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٣﴾ وَٱذْكُرُوٓا۟ إِذْ جَعَلَكُمْ خُلَفَآءَ
مِنۢ بَعْدِ عَادٍ وَبَوَّأَكُمْ فِى ٱلْأَرْضِ تَتَّخِذُونَ مِن سُهُولِهَا قُصُورًا
وَتَنْحِتُونَ ٱلْجِبَالَ بُيُوتًا ۚ فَٱذْكُرُوٓا۟ ءَالَآءَ ٱللَّهِ وَلَا تَعْثَوْا۟ فِى ٱلْأَرْضِ مُفْسِدِينَ ﴿٧٤﴾

73 - 74 ఇంకా, సమూద్[57] జాతి వద్దకు మేము వారి సోదరుడు సాలిహ్‌ని పంపాము. అతను వారికి ఇలా చెప్పాడు, "జాతి సోదరులారా, అల్లాహ్‌నే ఆరాధించండి, ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీ వద్దకు మీ ప్రభువు (పంపిన) స్పష్టమయిన నిదర్శనం వచ్చేసింది. ఈ అల్లాహ్ ఒంటె మీకు ఒక సూచన లాంటిది.[58] కనుక దీన్ని వదిలి వెయ్యండి, దేవుని నేలపైన అంతటా మేస్తూ తిరగనివ్వండి. ఎలాంటి చెడు తలంపుతో దీన్ని ముట్టుకోకండి, (ముట్టుకుంటే) వ్యధాభరితమయిన యాతన మిమ్మల్ని పట్టుకుంటుంది. కాస్త ఆ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకోండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ఆద్ జాతి తరువాత దాని స్థానంలో నిలబెట్టాడు. భువిలో మీకు ఉన్నత స్థానం ప్రసాదించాడు. ఫలితంగా నేడు మీరు దాని చదునయిన మైదానాల్లో వైభవోపేతమయిన భవనాలు నిర్మిస్తున్నారు, దాని కొండల్ని తొలిచి ఇళ్ళ రూపంలో చెక్కుతున్నారు.[59] కనుక ఆయన సృష్టి మహిమల పట్ల ప్రమత్తులయి మెలగకండి, ధరణిలో కల్లోలం సృష్టించకండి."[60]

చేశాను' అని ఎక్కడా ప్రకటించలేదు; ఎవ్వరికీ ఆపద్బాంధవునిగా, ఐశ్వర్యదాతగా నియామక పత్రం ఆయన అందజెయ్యలేదు. మీరే స్వయంగా, మీ భ్రమలు, ఊహల ఆధారంగా ఆయన దైవత్వంలోని ఎంత భాగం ఎవరికి ఇవ్వాలని అనుకున్నారో ఇచ్చి వేశారు!

56. "వేరు తెగగొట్టాము" (తెలుగులో నిర్మూలించాము అన్న దానికి సమానార్థకం) అంటే సర్వనాశనం చేశాము, ప్రపంచంలో ఊరూ పేరూ ఏదీ మిగులకుండా చేశాము అని భావం. ఈ విషయం స్వయాన అరబ్బుల చారిత్రక కథనాల ద్వారా కూడా రుజువయింది. నేటి పురావస్తు ఆవిష్కారాలు కూడా దీన్ని ధ్రువీకరిస్తున్నాయి. వీటి ప్రకారం, 'ప్రథమ ఆద్' జాతి పూర్తిగా నశించిపోయింది; వారి స్మారక చిహ్నాలు సయితం సమసి పోయాయి. కాగా అరబ్బు చరిత్రకారులు వారిని నశించి పోయిన జాతులలో పరిగణిస్తారు. పోతే అరేబియా చరిత్రలోని అంగీకృత విషయాల్లోని ఒక అంశం ఏమిటంటే, హజ్రత్ హూద్‌ని అనుసరించిన ఆద్ జాతిలోని ఒక భాగమే భద్రంగా మిగిలింది. ఈ ఆద్ జాతి అవశేషాన్ని చరిత్రలో 'ద్వితీయ ఆద్' అని పేర్కొనడం జరిగింది. పైన పేర్కొన్న 'హిస్నె గురాబ్' శిలా ఫలకం కూడా వారి స్మారక చిహ్నాల్లోనిదే. ఈ ఫలకంలో (ఇది దాదాపు క్రీ.పూ. 1800 నాటిదని భావించడం జరుగుతోంది.) పురావస్తు నిపుణులు చదవగలిగిన దానిలోని కొన్ని వాక్యాలు ఇవి:

> "మేము సుదీర్ఘ కాలం వరకు ఈ కోటలో వైభవోపేతంగా గడిపాము. మా జీవితం బీదరికానికీ దారిద్ర్యానికీ బహు దూరంగా సాగింది. మా కాలువలు నదీ జలాలతో సతతం నిండుతూ ప్రవహించేవి... మా పాలకులు దురాలోచనలకు దూరంగా, దుష్టులూ దుర్మార్గుల పట్ల కఠినంగా వ్యవహ

రించే వారు. వారు "హూద్" షరీఅత్ ప్రకారం మమ్మల్ని పరిపాలించారు. విశిష్టమయిన ఉత్తమ నిర్ణయాలు ఒక గ్రంథంలో పొందుపరచబడేవి. మేము మహత్యాలను, మరణానంతర జీవితాన్ని విశ్వసించేవారము".

ఫలకంలోని ఈ వ్రాత నేటికీ ఖుర్‌ఆన్ ప్రకటనను ధ్రువీకరిస్తోంది. అంటే, ఆద్ వైభవ ప్రాభవాలకు, దాని సుసంపన్నతకు వారసులయినవారు కేవలం మహనీయ హూద్‌ని విశ్వసించిన వారే అన్నమాట.

57. ఇది అరేబియాకు చెందిన అత్యంత ప్రాచీన జాతుల్లో, 'ఆద్' జాతి తరువాత బాగా ప్రసిద్ధమయిన రెండవ జాతి. ఖుర్‌ఆన్ అవతరణకు పూర్వం దీని విశేషాలు అరబ్బు ప్రజానీకంలో సర్వసామాన్యంగా కథలుగా చెప్పుకునేవారు. అజ్ఞాన కాలపు కవితలూ, ప్రసంగాలలో తరచుగా దీని ప్రస్తావన వస్తుంది. అసీరియా శిలా ఫలకాలలోనూ, గ్రీకు, అలెగ్జాండ్రియా, రోము చరిత్రకారులు, భౌగోళిక నిపుణులు కూడా దీన్ని ప్రస్తావిస్తారు. క్రీస్తు (అ) పుట్టుకకు కొన్నేళ్ళ క్రితం వరకు ఈ జాతి ప్రజలు కొందరు ఉండేవారు. రోమను చరిత్రకారుల ప్రకారం వీరు రోమను సేనలో చేరి తమ పాత వైరులు సబ్‌తీల (Sabtians)తో పోరాడారు కూడా.

ఈ జాతి నివాస ప్రదేశం అరేబియాలోని వాయవ్య ప్రాంతం. దాన్ని నేడు కూడా అల్ హిజ్ర్ అనే పిలుస్తారు. నేడు మదీనా – తబూక్‌ల మధ్య హిజాజ్ రైల్వే లైనులో ఒక స్టేషను మదాయిన్ సాలిహ్ అని ఉంది. ఇదే సమూద్ జాతి రాజధాని నగరం. ప్రాచీన కాలంలో దాన్ని హిజ్ర్ అని పిలిచేవారు. నేటి వరకు కూడా వేల ఎకరాల భూమి మీద రాతి కట్టడాలున్నాయి. వీటిని సమూద్ ప్రజలు కొండల్ని చెక్కి నిర్మించారు. నేడు ఈ మౌన నగరాన్ని చూసి ఒకప్పుడు ఈ నగర జనాభా నాలుగయిదు లక్షలకు తక్కువ కాకుండా ఉండేదని అంచనా వెయ్యవచ్చు. ఖుర్‌ఆన్ అవతరణ కాలంలో హిజాజ్ నుండి బయల్దేరే వాణిజ్య బృందాలు ఈ ప్రాచీన అవశేషాల మధ్యగా వెళ్ళేవి. ప్రవక్త మహనీయులు (స) తబూక్ సమరం కొరకు అటువైపుగా వెళ్ళినపుడు గుణపాఠం గరిపే ఈ అవశేషాలను ఆయన ముస్లిములకు చూపారు. పురావస్తు అవశేషాలను చూసినప్పుడు అంతర్ దృష్టిగల మనిషి గుణపాఠాన్ని గ్రహించవలసిన తీరును ఆయన తన అనుయాయులకు బోధించారు. ఒకచోట ఓ బావిని చూసి హజ్రత్ సాలిహ్ ఒంటె నీరు త్రాగే బావి ఇదే అని తెలిపారు. ఆ బావి నీళ్ళు మాత్రమే చేదుకోవాలని ఇతర బావుల నీరు త్రాగవద్దనీ ముస్లిములకు ఆదేశించారు. ఒక కొండ కనుమను చూపి ఈ కనుమగుండానే ఆ ఒంటె నీరు త్రాగేందుకు వచ్చేదని చెప్పారు. తదనుగుణంగా నేటికీ ఆ స్థలం 'ఫజ్జున్నాక' (ఒంటెకనుమ) అన్న పేరుతోనే వినుతికెక్కింది. అప్పుడు ఆ శిధిలాలలో తిరుగుతూ ఉన్న ముస్లిములను ఆయన సమావేశపరచి వారి సమక్షంలో ఓ ప్రసంగం చేశారు. అందులో సమూద్‌కు సంభవించిన పరిణామం పట్ల గుణపాఠం గరిపారు, 'ఇది దైవాగ్రహం అవతరించిన జాతికి చెందిన ప్రదేశం, కనుక ఇక్కణ్ణుంచి తొందరగా బయల్దేరండి, ఇది కాలక్షేపం చేసే స్థలం కాదు, శోకించవలసిన చోటు' అని అన్నారు.

58. స్థూలంగా ఈ వచనం వల్ల విశదమయ్యే విషయం, మొదటి వాక్యంలో 'స్పష్టమయిన అల్లాహ్ నిదర్శనం' అని చెప్పినది ఈ ఒంటె గురించే అన్నది, దాన్నే రెండవ వాక్యంలో 'సూచన"గా పేర్కొనడం జరిగింది. 'షుఅరా' సూరా: 154-158 ఆయత్‌లలో విశదంగా ఉంది: సమూద్ ప్రజలు స్వయంగానే ఒక సూచన కావాలని హజ్రత్ సాలిహ్ (అ) ని కోరారు. ఆయన దైవంచేత నియుక్తులయ్యారనడానికి ఆ సూచన స్పష్టమయిన నిదర్శనంగా ఉండాలన్నది వారి అభిలాష. దానికి సమాధానంగానే హజ్రత్ సాలిహ్ ఆ ఒంటెను ముందుంచారు. ఒంటె ప్రత్యక్షమవడం అన్నది మహిమ రూపంలోనే జరిగిందన్నది దీనివల్ల రుజువవుతుంది. కొందరు ప్రవక్తలు తమ దైవ దౌత్యానికి నిరూపణగా తిరస్కారుల సమక్షంలో పెట్టిన మహిమల్లాంటిదే ఇది కూడా. హజ్రత్ సాలిహ్ దీన్ని ప్రత్యక్షపరచి తిరస్కారులకు ఇలా హెచ్చరించారు, 'ఇక ఈ ఒంటె ప్రాణంతోనే మీ జీవితమూ ముడివడి వుంది, ఇది స్వేచ్ఛగా మీ భూముల్లో మేస్తూ తిరుగాడుతుంది. ఒకరోజున ఇదొక్కటే నీరు త్రాగుతుంది రెండవ రోజున జాతి మొత్తానికి చెందిన పశువులు నీరు త్రాగుతాయి. ఒకవేళ మీరు దాని మీద చెయ్యి చేసుకున్నారంటే ఒక్కసారిగా దేవుని విపత్తు మీపై విరుచుకుపడుతుంది'. ఈ విషయం కూడా మహిమ రూపంలోనే ఒంటె పుట్టిందనడానికి నిరూపణ. ఎందువల్లనంటే దాన్ని ఇలా గొప్ప సవాలుగా ముందుంచడమంటే అది అసాధారణమయిందని జనులు కళ్ళారా చూసుకున్నప్పుడే సాధ్యం. అంతేకాదు, చాలాకాలం వరకు అది స్వేచ్ఛగా మేస్తూ

قَالَ الْمَلَاُ الَّذِيْنَ اسْتَكْبَرُوْا مِنْ قَوْمِهٖ لِلَّذِيْنَ اسْتُضْعِفُوْا لِمَنْ اٰمَنَ
مِنْهُمْ اَتَعْلَمُوْنَ اَنَّ صٰلِحًا مُّرْسَلٌ مِّنْ رَّبِّهٖ ؕ قَالُوْٓا اِنَّا بِمَآ اُرْسِلَ
بِهٖ مُؤْمِنُوْنَ ﴿۷۵﴾ قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا بِالَّذِيْٓ اٰمَنْتُمْ بِهٖ كٰفِرُوْنَ ﴿۷۶﴾
فَعَقَرُوا النَّاقَةَ وَ عَتَوْا عَنْ اَمْرِ رَبِّهِمْ وَ قَالُوْا يٰصٰلِحُ ائْتِنَا بِمَا تَعِدُنَآ
اِنْ كُنْتَ مِنَ الْمُرْسَلِيْنَ ﴿۷۷﴾ فَاَخَذَتْهُمُ الرَّجْفَةُ فَاَصْبَحُوْا فِيْ دَارِهِمْ جٰثِمِيْنَ ﴿۷۸﴾

75 - 76 ఆ జాతి నాయకులు, పెద్దలుగా చెలామణి అయ్యేవారు, విశ్వసించిన బలహీన వర్గ ప్రజలతో ఇలా అన్నారు, "మీకు నిజంగా తెలుసా, సాలిహ్ తన ప్రభువు పంపిన సందేశహరుడని?" వారు సమాధానంగా, "నిస్సందేహంగా అతను తీసుకు వచ్చిన సందేశాన్ని మేము నమ్ముతున్నాము" అని అన్నారు. ఆ పెద్దరికం చాటుకునే వారు, "మీరు నమ్మిన దాన్ని మేము తిరస్కరిస్తున్నాము" అని పలికారు.

77 - 79 తరువాత వారు ఆ ఒంటెను చంపివేశారు.[61] ఎంతో తలబిరుసుతనంతో తమ ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించారు. పైగా సాలిహ్‌కు, "నీవు నిజంగానే సందేశహరుల్లోని వాడవయితే మమ్మల్ని బెదిరిస్తూ ఉన్న ఆ యాతనను తీసుకురా" అని సవాలు విసిరారు. చివరికి కుదిపివేసే ఒక విపత్తు[62] వచ్చి వారిని పట్టుకుంది. వారు తమ ఇండ్లల్లో బోర్లాపడే ఉండిపోయారు.

తిరగడాన్ని, ఒక రోజున అది మటుకే నీరు త్రాగి ఇతర దినాలలోనే తమందరి పశువులు నీరు త్రాగడాన్నీ వారు అయిష్టంగానే భరిస్తూ వచ్చారు. తాము భయపడటానికి వాస్తవంగా హజ్రత్ సాలిహ్ వద్ద ఎలాంటి శక్తి లేకపోయినప్పటికీ ఎన్నో సలహా సంప్రతింపులు, మరెన్నో కుట్రలు పన్నిన తరువాత గాని వారు దాన్ని హతమార్చలేక పోయారు. దీనివల్ల ఒక విషయం నిర్ధారితంగా తేలిపోతుంది. ఆ ఒంటె వెనుక ఏదో శక్తి ఉండటం మూలానే అది తమ మధ్య నిర్భయంగా తిరుగాడుతోందని వారికి బాగా తెలుసు. అందువల్లనే వారు దానిపట్ల భయాక్రాంతులయి మెలిగేవారు. అయితే దివ్యఖుర్‌ఆన్ ఆ ఒంటె ఎలాంటిదో, అది ఎలా ఉనికిలోకి వచ్చిందో వివరాలు తెలుపడంలేదు. మరే ప్రామాణిక (సహీహ్) హదీసులోనూ దాని మహిమోపేత పుట్టుకను గురించిన వివరాలు లేవు. అందువల్ల చాలా మంది వ్యాఖ్యాతలు ప్రస్తావించిన దీని పుట్టుక కథనాలను అంగీకరించనవసరం లేదు. ఇంతకు అది ఏదో ఒక విధంగా మహిమ రూపంలోనే ముందుకు వచ్చిన విషయాన్ని మటుకు దివ్యఖుర్‌ఆన్ నిర్ధారిస్తుంది.

59. సమూద్ జాతికి సంబంధించిన ఈ కళ మన దేశంలో ఎల్లోరా, అజంతా, ఇంకా ఇతర ప్రదేశాల్లో కానవచ్చే కళ లాంటిదే. అంటేవారు పైన పేర్కొన్నట్లు కొండల్ని చెక్కి వాటిలో ఎంతో గొప్ప గొప్ప భవంతులు నిర్మించేవారు. మదాయిన్ సాలిహ్‌లో ఇప్పటికీ వారు నిర్మించిన కొన్ని కట్టడాలు యథాతథంగా సురక్షితంగా ఉన్నాయి. వాటిని చూసి ఆ జాతి ఇంజనీరింగ్‌లో ఎంత ఆశ్చర్యకరమయిన ప్రగతిని సాధించిందో ఊహించుకోవచ్చు.

60. అంటే, ఆద్ జాతి అంతిమ పరిణామం ద్వారా గుణపాఠం గ్రహించండి. మీరున్నూ ఆద్ జాతిలా దుర్మార్గులయినట్లయితే ఆ దుష్ట జాతిని సర్వనాశనం చేసి దాని స్థానంలో మిమ్మల్ని సర్వోన్నతం చేసిన శక్తిమంతుడయిన ఆ ప్రభువు మిమ్మల్ని

فَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ يٰقَوْمِ لَقَدْ اَبْلَغْتُكُمْ رِسَالَةَ رَبِّيْ وَ نَصَحْتُ لَكُمْ وَلٰكِنْ لَّا تُحِبُّوْنَ
النّٰصِحِيْنَ ﴿٧٩﴾ وَلُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖۤ اَتَاْتُوْنَ الْفَاحِشَةَ مَا سَبَقَكُمْ بِهَا مِنْ اَحَدٍ
مِّنَ الْعٰلَمِيْنَ ﴿٨٠﴾ اِنَّكُمْ لَتَاْتُوْنَ الرِّجَالَ شَهْوَةً مِّنْ دُوْنِ النِّسَآءِ ؕ بَلْ اَنْتُمْ قَوْمٌ مُّسْرِفُوْنَ ﴿٨١﴾

అప్పుడు సాలిహ్ ఇలా పలుకుతూ ఆ జనావాసాల నుండి వెడలిపోయాడు: "నా జాతి వారలారా, నేను నా ప్రభువు సందేశాన్ని మీకు అందజేశాను, నేను ఎంతగానో మీ శ్రేయాన్ని కోరుకున్నాను. కాని నేనేమి చేయను, మీకు మీ శ్రేయోభిలాషులంటేనే గిట్టదాయె."

80 - 84 ఇంకా, మేము లూత్‌ను సందేశహరునిగా నియమించి పంపాము. అతను తన జాతి వారిని సంబోధించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోండి.[63] "మీరు మరీ సిగ్గులేని వారుగా తయారయ్యారా? ప్రపంచంలో మరెవ్వరూ ఇంతకు ముందు చెయ్యని అశ్లీలమయిన పనికి పాల్పడతారా? మీరు స్త్రీలను వదలి పురుషులతో మీవాంఛను తీర్చుకుంటారా?[64] నిజానికి మీరు మరీ మితిమీరి పోయిన జనులు."

నశింపజేసి ఇతరుల్ని మీ స్థానంలో నిలబెట్టగలడు. (వివరాలకు పాదసూచిక : 51 చూడండి).

61. అల్ కమర్ సూరా, అష్ షమ్స్ సూరాలలో ప్రస్తావించినట్లు, చంపినది ఒక వ్యక్తే అయినప్పటికీ, జాతి మొత్తం ఆ అపరాధికి వెన్నుదన్నుగా ఉన్నందువల్లను, ఈ నేరంలో ఆ వ్యక్తి వాస్తవానికి కేవలం జాతి అభీష్టానికి పనిముట్టుగా పనిచేసినందువల్లనూ జాతి మొత్తంపైన నేరారోపణ జరిగింది. ఏ అపరాధమయినా సరే దానికి పాల్పడినది ఒకే వ్యక్తి అయినప్పటికీ, జాతి కోరిక మేరకు దాన్ని చేసినప్పుడు లేదా దానికి జాతి ఆమోద ముద్ర, మెచ్చుకోలు ప్రాప్తమయి ఉన్నప్పుడు అదొక జాతీయ అపరాధ మయి పోతుంది. ఇంతేకాదు, ఖుర్‌ఆన్ ప్రకారం, జాతి ప్రజల ముందు, బాహాటంగా చేసిన అపరాధాన్ని జాతి సహించినా అది జాతీయ అపరాధమే అవుతుంది.

62. ఈ విపత్తును ఇక్కడ 'రజఫ' (కలత రేకెత్తించేది, కుదిపి వేసేది) అనీ, ఇతర చోట్ల దీనికే 'సైహ' (పెద్ద కేక), 'సాఇక' (మేఘ గర్జన), 'తాగిఅ' (తీవ్ర శబ్దం) అనే పదాలు ప్రయోగించ బడ్డాయి.

63. ఈ జాతి, 'పూర్వ జోర్డాన్' (Trans Jordan) అని నేడు పిలువబడుతున్న చోట నివసించేది. ఇది ఇరాక్, పాలస్తీనా దేశాల మధ్య ఉంది. బైబిల్ ఈ జాతి రాజధానిని 'సదూమ్' అని పేర్కొన్నది. అది బహుశా మృత సముద్రానికి దగ్గరగా ఉండి ఉంటుంది. లేదా మృత సముద్రంలో మునిగిపోయి ఉంటుంది. తల్మూద్ ప్రకారం, సదూమ్ కాక ఇంకా నాలుగు పెద్ద పట్టణాలు ఆ దేశంలో ఉండేవి. ఈ పట్టణాల మధ్య ప్రాంతమంతా పూదోటలతో మైళ్ళ పర్యంతం ఉద్యానవనమయి విరాజిల్లేది. దాని సౌందర్యాలు చూసిన మనిషి అందాల మత్తులో మునిగిపోయేవాడు. కాని నేడు ఆ జాతి ఊరూపేరూ నామరూపా లేకుండా సమసిపోయింది. నేడు ఆ జాతి నివసించిన మహా నగరాలేవో, ఎక్కడ ఉండేవో అన్నది కూడా నిర్ధారించి చెప్పలేని స్థితి ఏర్పడింది. నేడు మృత సముద్రం ఒక్కటే దాని జ్ఞాపికగా మిగిలింది. దాన్ని నేటికీ "లూత్" సముద్రమని కూడా అంటారు.

హజ్రత్ లూత్ (అ), హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) సోదర కుమారుడు. తన పినతండ్రితోపాటు ఇరాక్ నుండి బయల్దేరి కొంత కాలం వరకు సిరియా, పాలస్తీనా, ఈజిప్టు దేశాలలో పర్యటించి సందేశ ప్రచారం అనుభవాన్ని గడించారు. తరువాత స్థాయి రూపంలో ప్రవక్తా బాధ్యతలపైన అలంకృతులయి, దారి కోల్పోయిన ఆ జాతి సంస్కరణకు నియుక్తులయ్యారు. సదూమ్ జాతిని ఆయన జాతిగా పేర్కొనడానికి కారణం, బహుశా ఆ జాతితో ఆయనకు ఏదైనా బంధుత్వం కూడా ఉండేదేమో.

యూదుల ప్రక్షిప్తాలకు గురైన బైబిల్‌లో హజ్రత్ లూత్ (అ)

وَ مَا كَانَ جَوَابَ قَوْمِهٖۤ اِلَّاۤ اَنْ قَالُوْۤا اَخْرِجُوْهُمْ مِّنْ قَرْيَتِكُمْ ۚ
اِنَّهُمْ اُنَاسٌ يَّتَطَهَّرُوْنَ ﴿۸۲﴾ فَاَنْجَيْنٰهُ وَ اَهْلَهٗۤ اِلَّا امْرَاَتَهٗ ۖ كَانَتْ مِنَ
الْغٰبِرِيْنَ ﴿۸۳﴾ وَ اَمْطَرْنَا عَلَيْهِمْ مَّطَرًا ۚ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُجْرِمِيْنَ ﴿۸۴﴾ ع ۱۰

కాని అతని జాతి ఇచ్చిన సమాధానం ఇదే తప్ప మరేమీ కాదు, "వెళ్ళగొట్టండి వీరిని, మన గ్రామాల నుండి. పెద్ద సౌశీల్యవంతులుగా డంబాలు కొడుతున్నారు."[65] చివరికి మేము లూత్‌నీ అతని పరివారాన్నీ (ఇంటి వారినీ) – అతని భార్య తప్ప, ఆమె వెనుక ఉండిపోయిన వారి లోనిది[66] – కాపాడి వెలికి తీశాము. ఆ జాతిపైన ఒక వర్షాన్ని కురిపింపజేశాము[67], ఇక చూడండి, ఆ అపరాధులకు ఎటువంటి శాస్తి జరిగిందో.[68] ع 10

సచ్చరిత్రపైన యూదులు బురదచల్లిన అనేక అంశాలలో ఒకటేమిటంటే ఆయన హజ్రత్ ఇబ్రాహీమ్‌తో కలహపడి సదూమ్ (Sadoom) ప్రాంతానికి వెళ్ళిపొయ్యారన్నది; (ఆది కాండం – 13: 1-12) కాని ఖుర్‌ఆన్ ఈ తప్పుడు సమాచారాన్ని ఖండిస్తుంది. దాని ప్రకారం, దైవమే ఆయన్ని ప్రవక్తగా నియమించి ఆ జాతి వద్దకు పంపాడు.

64. ఇతరచోట్ల ఆ జాతి పాల్పడిన ఇతర నైతిక అపరాధాల ప్రస్తావన కూడా ఉంది. కాని ఇక్కడ దాని మహాపాపాన్ని పేర్కొనడంతో సరిపుచ్చడం జరిగింది. దాని కారణంగానే దేవుని శిక్ష ఆ జాతిపైన అవతరించింది.

జుగుప్సాకరమయిన ఈ చేష్ట కారణంగా ఆ జాతి విశ్వజనీనంగా చెడ్డపేరు గడించింది. దుశ్శీలురయిన వారు దీనికి పాల్పడకుండా ఎలాగూ లేరు. కాని ఈ విషయంలో గ్రీకు దేశానికి ఓ గర్వం దక్కింది. ఆ దేశం తత్వవేత్తలు ఈ హేయమయిన అపరాధాన్ని ఓ సుగుణంగా ఉన్నత స్థాయికి లేవనెత్తే ప్రయత్నం చేశారు. అది చాలదన్నట్టు ఏదయినా కొరత ఉంటే పూర్తి చేయాలని ఆధునిక పాశ్చాత్య నాగరికత దాన్ని సమర్థిస్తూ ఘనంగా ప్రచారం చేసింది. కడకు కొన్ని దేశాల్లో చట్ట సభలు దాన్ని చట్టబద్ధం చేశాయి. స్వలింగసంపర్కం ప్రకృతి నియమానికి పూర్తిగా వ్యతిరేకం అన్నది బహిరంగ యదార్థం. దైవం జీవరాసులన్నింటి లోనూ స్త్రీ పురుష వ్యత్యాసం ఏర్పరచింది కేవలం పునరుత్పత్తి, జీవరాశి మనుగడ కొరకే. మానవాళిలో ఈ వ్యత్యాసానికి మరో లక్ష్యం ఉభయ లింగాల వ్యక్తులు కలిసి ఓ కుటుంబాన్ని నెలకొల్పాలి తద్వారా ఓ నాగరికతకు పునాది ఏర్పడాలి అన్నది. ఈ లక్ష్యంతోనే స్త్రీపురుషుల లింగ భేదం రూపొందించడం జరిగింది. వీరిలో పరస్పర ఆకర్షణను పొందుపర్చడం జరిగింది. వీరి శరీర నిర్మాణం మానసిక స్థితిగతుల రూపకల్పన పరస్పర పూరకాలుగా, దాంపత్య లక్ష్యాలకు అనువుగా రూపొందించడం జరిగింది. వీరిరువురి మధ్య ఆకర్షణలో ఒక మాధుర్యం నిండి ఉంది. అది ప్రకృతి ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి సహజ లక్షణం గానూ ప్రేరకంగానూ పనిచేస్తుంది; ఆ ఆనందం, ప్రకృతి ధర్మాన్ని నెరవేర్చినందుకు ప్రతిఫలం కూడాను. కాని ప్రకృతి ఏర్పరచిన పథకానికి భిన్నంగా స్వలింగ సంపర్కం ద్వారా లైంగిక రుచిని ఆస్వాదించే వ్యక్తి ఆ ఒక్క చర్యతో అనేక నేరాలకు పాల్పడతాడు. మొదటిది, ఆ వ్యక్తి, తన శారీరక మానసిక నిర్మాణంతోనూ తనకు తోడ్పడిన వాని శారీరక, మానసిక వైఖరులతోనూ పోరాడతాడు, ఆ నిర్మాణంలో బృహత్తర కల్లోలాన్ని సృష్టిస్తాడు. దానివల్ల ఇరువురి శరీరాలు, మనస్సులు, నైతికతలపై అత్యంత తీవ్ర దుష్ప్రభావాలు ఏర్పడతాయి. రెండవది, అతను ప్రకృతితో ద్రోహానికి పాల్పడతాడు. ఎందుకంటే ఆ రుచిని మానవ రాశి, నాగరికతల సేవకు ప్రతిఫలంగాను, దాని పొందును విధులు హక్కులు, బాధ్యతలతో ముడిపెట్టి మరీ అందజేసింది ప్రకృతి. ఏ సేవనూ నిర్వర్తించకుండా ఏ హక్కునూ నెరవేర్చకుండా, ఏ బాధ్యతనూ స్వీకరించకుండా, ఆ రుచిని

అతను అపహరిస్తాడు. మూడవది, అతను మానవ సమాజంతో స్పష్టమయిన ద్రోహం తలపెడతాడు. సమాజం నియమించిన నాగరిక వ్యవస్థల ద్వారా ఒక వైపున ప్రయోజనం పొంది తనవంతు వచ్చేటప్పటికి, హక్కులు, బాధ్యతలూ, విధుల భారం ఎత్తకుండానే తన శక్తుల్ని స్వార్థంతో దుర్వినియోగం చేస్తాడు. అది సామూహిక నాగరికత, నైతికతలకు నిష్‌ప్రయోజనం కావడమే కాక ఎంతో కీడు కలుగజేస్తుంది. అతను తన వంశానికీ కుటుంబానికీ సేవ చేసేందుకు తనను తాను అయోగ్యునిగా చేసుకుంటాడు. తనతోపాటు కనీసం ఒక పురుషుణ్ణి అసహజమయిన స్త్రీత్వంలో పడవేస్తాడు, కనీసం ఇద్దరు మహిళల్ని సయితం లైంగిక అపమార్గానికీ నైతిక పతనానికీ గురిచేస్తాడు.

65. దీనివల్ల తేలిందేమిటంటే వారు కేవలం లజ్జా విహీనులు, దుశ్చరితులు, నీతి బాహ్యవర్తనులు మటుకే కాదు, నైతిక పతనంలో ఎంతగా దిగజారారంటే వారు తమ మధ్యన కొందరు రుజువర్తనుల్ని, కొందరు రుజువర్తనం వైపునకు పిలిచేవారిని, చెడును వారించేవారిని కూడా సహించలేక పోయారు. వారు చెడులో బాగా కూరుకుపోయారు. సంస్కరణా సందేశాన్నీ సహించలేకపోయారు. వారు తమ జుగుప్సాకర వాతావరణంలో మిగిలి ఉన్న ఆ కాస్త పరిశుద్ధతా అంశాన్నీ వెలికి తీసివెయ్యాలని కోరుకున్నారు. ఈ అవధులకు చేరుకున్న తరువాతనే అల్లాహ్ వారిని తుదముట్టించే నిర్ణయం చేశాడు. ఒకజాతి సామూహిక జీవితంలో పరిశుద్ధతా అంశం ఏకాస్తా మనలేకపోతే అది భువిలో బతికి నిలబడేందుకు ఏ కారణమూ లేదు. కుళ్ళిపోయిన పళ్ళబుట్టలో కొన్నయినా మంచి పళ్ళు ఉన్నంత వరకు ఆ బుట్టను అట్టే పెట్టవచ్చు. కాని ఆ పళ్ళూ అందులో నుంచి ఏరి వెయ్యబడిన తరువాత ఆ బుట్ట ఉపయోగ మేదీ మిగులదు – దాన్ని చెత్తకుప్పపై పారవెయ్యడం తప్ప.

66. ఇతర చోట్ల ఉన్న వివరణ ప్రకారం, లూత్ భార్య బహుశా అదే జాతికి చెందిన మహిళనేమో, తన తిరస్కారులయిన బంధువులతో ఏకీభావం కలిగి ఉండింది. చివరి వరకు వారి సహచర్యం వదలలేదు. అందువల్ల శిక్ష విధింపునకు పూర్వం అల్లాహ్ హిజ్రత్ లూత్‌ను, ఆయనతోపాటు విశ్వాసులయిన ఆయన సహచరులను హిజ్రత్ (వలస) చేసి వెళ్ళ వలసినదిగా ఆదేశించినప్పుడు ఆ మహిళను తోడుగా తీసుకువెళ్ళరాదని కూడా ఆదేశించాడు.

67. వర్షం అంటే ఇక్కడ నీటివర్షం కాదు, రాళ్ళవర్షం అని భావం. దీనికి సంబంధించిన వివరణ ఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల వచ్చింది. దివ్యఖుర్‌ఆన్‌లో, వారి ఆవాసాలు తలక్రిందులు చెయ్యబడ్డాయని, వాటిని తుదముట్టించడం జరిగిందని కూడా ఉంది.

68. ఇక్కడా, మరి ఇతర చోట్లా దివ్యఖుర్‌ఆన్‌లో, లూత్ జాతి దుష్ చేష్ట అత్యంత హేయమయిన పాపమని, దాని కారణంగా ఒక జాతి అల్లాహ్ శిక్షకు గురయిందని మాత్రమే తెలుస్తోంది. దాని మీదట ప్రవక్త మహనీయుల (స) బోధనల ద్వారా తెలిసేదేమిటంటే, ఈ అపరాధాన్ని సమాజం నుంచి ప్రక్షాలించి సమాజాన్ని పరిశుద్ధంగా ఉంచే ప్రయత్నం చేయడం ఇస్లామీయ ప్రభుత్వ బాధ్యతల్లో ఒక అంశం. ఈ అపరాధానికి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించవలసి ఉంటుంది. దైవ ప్రవక్త నుడివిన అనేక ఉల్లేఖనాల్లో ఒక దానిలో 'చేసే వానినీ చేయించుకునే వానినీ సంహరించండి' అని ఉంటే మరోచోట ఈ ఆదేశాన్ని పెంచి, 'వారు పెళ్ళి అయిన వారయినా కాని వారయినా' అని ఉంది. ఇంకొక దానిలో 'పై వానినీ క్రింది వానినీ రాళ్ళతో చంపండి' అని ఉంది. అయితే ప్రవక్త మహానీయుని కాలంలో ఇలాంటి కేసు ఏదీ రానందున ఈ శిక్షను ఎలా అమలు జరపాలో నిర్దిష్టంగా నిర్ణయించే అవకాశం లేదు. ప్రవక్త సహచరుల్లో హజ్రత్ అలి (ర) ప్రకారం అపరాధిని కత్తితో చంపివెయ్యాలి, శవాన్ని పూడ్చి పెట్టడానికి బదులు కాల్చి వెయ్యాలి. ఈ అభిప్రాయంతో మహనీయ అబూబక్ర్ ఏకీభవించారు. మహనీయ ఉమర్, మహనీయ ఉస్మాన్‌ల అభిప్రాయంలో ఏదయినా శిథిలమవుతున్న కట్టడం కింద వారిని నిలబెట్టి, కట్టడాన్ని వారి మీద పడవెయ్యాలి. నగరంలో ఉన్న పెద్ద కట్టడం మీది నుంచి వారిని తలక్రిందులుగా పడేసి పై నుండి రాళ్ళు కురిపించాలని ఇబ్ను అబ్బాస్ అభిప్రాయపడ్డారు. ధర్మశాస్త్రవేత్తల్లో ఇమామ్ షాఫియీ ప్రకారం చేసేవాడు, చేయించుకునేవాడు ఇద్దరూ మరణ శిక్షకు పాత్రులు, వారు వివాహితులయినా అవివాహితులయినా. షఅబి, జుహరి, మాలిక్, అహ్మద్

وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۚ قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُمْ مِنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ قَدْ جَاءَتْكُمْ
بَيِّنَةٌ مِنْ رَبِّكُمْ ۖ فَأَوْفُوا الْكَيْلَ وَالْمِيزَانَ وَلَا تَبْخَسُوا النَّاسَ أَشْيَاءَهُمْ وَلَا تُفْسِدُوا
فِي الْأَرْضِ بَعْدَ إِصْلَاحِهَا ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَكُمْ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿٨٥﴾ وَلَا تَقْعُدُوا بِكُلِّ
صِرَاطٍ تُوعِدُونَ وَتَصُدُّونَ عَنْ سَبِيلِ اللَّهِ مَنْ آمَنَ بِهِ وَتَبْغُونَهَا عِوَجًا ۚ
وَاذْكُرُوا إِذْ كُنْتُمْ قَلِيلًا فَكَثَّرَكُمْ ۖ وَانْظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِينَ ﴿٨٦﴾

85 - 87 మేము మద్‌యన్[69] వారి వైపునకు వారి సోదరుడు షుఅయ్‌బ్‌ని పంపాము. అతను తన జాతి వారికి ఇలా బోధించాడు: "నా సోదరులారా, అల్లాహ్ దాస్యం చెయ్యండి, ఆయన తప్ప మీకు మరో దైవం లేదు. మీ వద్దకు మీ ప్రభువు వద్ద నుండి స్పష్టమయిన మార్గదర్శకత్వం వచ్చేసింది. కనుక తూనికలూ, కొలతలూ సరిగ్గా న్యాయంగా నిర్వర్తించండి, జనులకు వారి పదార్థాలలో కొరతచేసి ఇవ్వకండి.[70] ధరిత్రిలో సంస్కరణ నెలకొన్న తరువాత అందులో ఉపద్రవాన్ని సృష్టించకండి.[71] ఇందులోనే మీ శ్రేయం ఇమిడి ఉంది - మీరు నిజంగానే విశ్వాసం గలవారయితే.[72] ఇంకా ప్రతి (జీవన) మార్గాన దోపిడీదారులయి కూర్చోకండి, తద్వారా ప్రజల్ని భయాక్రాంతుల్నిచేసి, విశ్వసించే వారిని దైవ మార్గం నుండి తప్పించడానికి, రుజుమార్గాన్ని వక్రీకరించడానికి ఒడిగట్టకండి. ఆ సమయాన్ని గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు మీరు అల్పసంఖ్యలో ఉన్నారు, తరువాత అల్లాహ్ మిమ్మల్ని అధికం చేశాడు. కళ్ళు తెరచి చూడండి, ప్రపంచంలో కల్లోలాన్ని సృష్టించే వారి గతి ఏమయిందో.

(ర.అ.) ప్రభృతుల ప్రకారం వారికి శిక్ష, రాళ్ళతో కొట్టి చంపడం. సయీద్ బిన్ ముసయ్యబ్, అతా, హసన్ బస్రీ, ఇబ్రాహీమ్ నఖయి, సుఫ్యాన్ సౌరి, ఔజాయి ప్రభృతుల అభిప్రాయంలో ఈ అపరాధానికి వ్యభిచారానికి విధించే శిక్షనే విధించాలి. అంటే పెళ్ళి కాని వారయితే 100 కొరడా దెబ్బలు కొట్టి దేశ బహిష్కరణ చెయ్యడం, పెళ్లి అయిన వారయితే రాళ్ళు రువ్వి చంపడం. ఇమామ్ అబూ హనీఫా అభిప్రాయంలో దీనికి దైవం నిర్ణయించిన శిక్ష (హుదూద్) ఏదీ అమలు కాదు. ఇది శిక్షార్హ మయిన నేరం. చట్టం చేసి పరిస్థితులు, అవసరాల కనుగుణంగా గుణపాఠం గరిపే శిక్షను విధించవచ్చు. ఇమామ్ షాఫియీ కూడా ఒకసారి ఇలాగే అన్నట్లు తెలుస్తోంది.

ఇక్కడ మరో విషయాన్ని తెలుసుకోవాలి. మనిషి తన స్వంత భార్యతో లూత్ జాతి అపరాధ క్రియకు పాల్పడడం కూడా హరామే (నిషిద్ధమే). అబూ దావూద్‌లో ప్రవక్త మహనీయులు(స) ఇలా చెప్పినట్లు ఉల్లేఖనముంది, "స్త్రీతో ఈ చర్యకు పాల్పడేవాడు శాపగ్రస్తుడు." ఇబ్నుమాజ, ముస్నద్ అహ్మద్‌లో ప్రవక్త మహనీయులు ఇలా చెప్పినట్లు ఉల్లేఖనముంది: "స్త్రీతో ఈ దుష్క్రియకు పాల్పడే వ్యక్తిని అల్లాహ్ కారుణ్య దృక్కోణంతో ఎన్నటికీ చూడడు." తిర్మిజీలో ప్రవక్త మహనీయులు(స) నుడివిన ఈ ఆదేశముంది, "బహిష్టు అయిన స్త్రీతో సంభోగించిన వ్యక్తి, స్త్రీతో లూత్ జాతి క్రియకు ఒడిగట్టిన వ్యక్తి, జోస్యాలు చెప్పేవాని వద్దకు వెళ్ళి అతను చెప్పిన భవిష్యవాణిని నమ్మిన వ్యక్తి ఈ ముగ్గురు ముహమ్మద్ (స)కు అవతరించిన బోధనల్ని తిరస్కరించారు".

69. అసలు 'మద్యన్' ప్రాంతం హిజాజ్‌కు వాయవ్యదిశన పాలస్తీనాకు దక్షిణాన ఎర్రసముద్రం, అకబా జలసంధి తీరాన ఉండేది. అయితే సినాయ్ ద్వీపకల్పం తూర్పు తీరాలలోనూ దీని ప్రాంతం కొంత ఉండేది. ఇది వాణిజ్యం వృత్తిగాగల

وَ اِنۡ كَانَ طَآئِفَةٌ مِّنۡكُمۡ اٰمَنُوۡا بِالَّذِىۡۤ اُرۡسِلۡتُ بِهٖ وَطَآئِفَةٌ
لَّمۡ يُؤۡمِنُوۡا فَاصۡبِرُوۡا حَتّٰى يَحۡكُمَ اللّٰهُ بَيۡنَنَا ۚ وَهُوَ خَيۡرُ الۡحٰكِمِيۡنَ ﴿۸۷﴾

ఒకవేళ మీలోని ఒక వర్గం నేను తీసుకు వచ్చిన బోధనల్ని విశ్వసించి మరో వర్గం విశ్వసించకపోతే కాస్త ఓపిక పట్టి చూస్తూ ఉండండి – అల్లాహ్ మన మధ్య తీర్పు చేసి వేసే వరకు. ఆయనే అత్యుత్తమంగా తీర్పు చేసేవాడు.”

గొప్పజాతి. ప్రాచీన కాలంలో ఎర్ర సముద్ర తీరాన యమన్ నుండి మక్కా, యన్బో గుండా సిరియా వరకు పోయే వాణిజ్య మార్గం, అటు ఇరాక్ నుండి ఈజిప్ట్‌కు పోయే వాణిజ్య మార్గం ఈ రెంటి కూడలి ప్రాంతాలలో ఈ జాతి పట్టణాలుండేవి. అందువల్లనే అరేబియాలో మద్యన్ అంటే ఎరుగని పసివాడు కూడా ఉండడు. అది రూపు మాసిపోయిన తరువాత కూడా అరేబియాలో దాని కీర్తి తరగలేదు. ఎందుకంటే అరబ్బుల వాణిజ్య బృందాలు అటు ఈజిప్టు వెళ్ళినా ఇటు సిరియా వెళ్ళినా సదా దాని శిథిలాలను దాటి వెళ్ళడం తప్పేది కాదు.

మద్యన్ వాసులను గురించి మరో ముఖ్య విషయం బాగా గుర్తుంచుకోవలసి ఉంటుంది. వారు వాస్తవానికి హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) కుమారుడు ‘మిద్‌యాన్’ సంతతికి చెందినవారు. మిద్‌యాన్ హజ్రత్ ఇబ్రాహీమ్ మూడవ భార్య ‘కతూరా’ కుమారుడు. ప్రాచీన కాలం నియమానుసారం ఓ పెద్ద వ్యక్తితో సంబంధమున్న వారు క్రమేపి ఆయన సంతతిగానే పరిగణించబడి ఆయన పేరు మీదుగానే ఫలానా వారి వంశంగా ప్రతీతి పొందేవారు. ఈ నియమానుసారమే అరేబియాలో ఓ పెద్ద జనాభాని బనీ ఇస్మాయీల్ (ఇస్మాయీల్ వంశం)గా చెప్పుకునేవారు. యాకూబ్ (అ) సంతానం చేతి మీదుగా ఇస్లామ్ స్వీకరించిన వారంతా బనీ ఇస్రాయీల్ అనే సమగ్ర నామంతో పిలువబడేవారు. అలాగే మద్యన్ ప్రాంతంలోని జనాభా అంతా ఇబ్రాహీమ్ కుమారుడు మిద్యాన్ ప్రభావంలో రావడం చేత దాన్ని బనీ మద్యాన్ (మిద్‌యాన్ సంతతి) అని పిలిచేవారు. క్రమేణ వారి దేశంపేరే మద్యన్ లేక మద్యాన్‌గా రూపొందింది. ఈ చారిత్రక సత్యాన్ని తెలుసుకున్న తరువాత, హజ్రత్ షుఅయిబ్ ద్వారానే మొదటిసారి సత్యధర్మం అంది ఉంటుందనే అనుమానానికి తావుండదు. నిజానికి బనీ ఇస్రాయీల్ మాదిరిగా వారున్నూ ముస్లిములే. షుఅయిబ్(అ) ప్రభవన కాలంలో వారి స్థితి మార్గం తప్పిన ముస్లిముల్లాంటిది. మూసా (అ) ప్రభవన కాలంలో బనీ ఇస్రాయీల్ కూడా అలాంటి స్థితిలోనే ఉండింది. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) తరువాత ఆరు ఏడు శతాబ్దుల వరకు బహుదైవారాధకుల మధ్యన, నీతివిహీన జాతుల మధ్యన ఉంటూ వీరున్నూ బహుదైవారాధనకు అలవడ్డారు; చెడు నడతనూ అలవరచుకున్నారు. అయినా తాము విశ్వాసంగల వారమని వాదించడమే కాక దానిపై గర్వపడేవారు కూడా.

70. దీనివల్ల, ఆ జాతిలో రెండు పెద్ద చెడుగులుండేవని తెలుస్తోంది. ఒకటి, బహుదైవారాధన, రెండవది, వ్యాపార వ్యవహారాలలో అవినీతి. ఈ రెండు చెడుగుల నివారణ, సంస్కరణల కోసమే హజ్రత్ షుఅయిబ్ ప్రభవించారు.

71. ఈ వాక్యానికి సమగ్రమయిన వివరణ ఇదే సూరా ఆరాఫ్‌లోని 44,45వ పాద సూచికల్లో వచ్చింది. ఇక్కడ ప్రత్యేకంగా హజ్రత్ షుఅయిబ్ ఉపదేశానికి భావం, గతించిన దైవ ప్రవక్తల బోధనల మార్గదర్శకత్వంలో సత్యధర్మం, రుజు వర్తనం ఆధారంగా ఏర్పడిన జీవన వ్యవస్థను మీ అపవిశ్వాసాలూ దుర్నీతివల్ల భ్రష్టుపట్టించకండి అన్నది.

72. ఈ వాక్యం వల్ల స్పష్టంగా బోధపడే విషయం, వారు విశ్వాసంగల వారుగా ప్రకటించుకునే వారన్నమాట. మేము పైన పేర్కొన్న విధంగా వీరు మార్గభ్రష్టులయిన ముస్లిములు. విశ్వాసపరంగా నైతికంగా చెడిపోయినప్పటికీ వారిలో ఈమాన్ (విశ్వాసం) ఉన్నట్లు వాదించడంతోపాటు దానికి వారు గర్వపడే వారు కూడా. అందువల్లనే హజ్రత్ షుఅయ్‌బ్ వారితో, ‘మీరు విశ్వాసులే అయితే మీ దృష్టిలో శుభశ్రేయాలన్నవి నీతి, నిజాయితీతో మెలగడం ద్వారానే ప్రాప్తమవుతాయి; మీ మంచీ చెడుల

قَالَ الْمَلَاُ الَّذِيْنَ اسْتَكْبَرُوْا مِنْ قَوْمِهٖ لَنُخْرِجَنَّكَ يٰشُعَيْبُ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَكَ مِنْ
قَرْيَتِنَآ اَوْ لَتَعُوْدُنَّ فِيْ مِلَّتِنَا ۭ قَالَ اَوَلَوْ كُنَّا كٰرِهِيْنَ ۝ قَدِ افْتَرَيْنَا عَلَي اللّٰهِ كَذِبًا
اِنْ عُدْنَا فِيْ مِلَّتِكُمْ بَعْدَ اِذْ نَجّٰىنَا اللّٰهُ مِنْهَا ۭ وَمَا يَكُوْنُ لَنَآ اَنْ نَّعُوْدَ
فِيْهَآ اِلَّآ اَنْ يَّشَاۗءَ اللّٰهُ رَبُّنَا ۭ وَسِعَ رَبُّنَا كُلَّ شَيْءٍ عِلْمًا ۭ عَلَي اللّٰهِ
تَوَكَّلْنَا ۭ رَبَّنَا افْتَحْ بَيْنَنَا وَبَيْنَ قَوْمِنَا بِالْحَقِّ وَاَنْتَ خَيْرُ الْفٰتِحِيْنَ ۝
وَقَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖ لَىِٕنِ اتَّبَعْتُمْ شُعَيْبًا اِنَّكُمْ اِذًا لَّخٰسِرُوْنَ ۝

88 - 89 అతని జాతి నాయకులు, తమ పెద్దరికపు పొగరులో మునిగి అతనితో ఇలా అన్నారు, "షుఅయ్‌బ్, మేము నిన్నూ, నీతోపాటు విశ్వాసం గైకొన్న వారినీ మా గ్రామాల నుండి వెలివేస్తాము, లేదా మీరంతా మా సముదాయంలోకి మరలిరావలసి ఉంటుంది." దానికి షుఅయ్‌బ్ సమాధానంగా ఇలా పలికాడు, "మేము ఇష్టపడకపోయినా బలవంతాన మమ్మల్ని మరలించడం జరుగుతుందా? మేము ఒకవేళ మీ సముదాయంలోకి మరలి వచ్చినట్లయితే మేము అల్లాహ్ పట్ల అబద్ధం సృష్టించిన వారమవుతాము – నిజానికి అల్లాహ్ మాకు దాని (మీ సముదాయం) నుండి ముక్తిని కలిగించాడు. మేము దాని వైపునకు మరలడమంటూ ఇప్పుడు ఎట్టి పరిస్థితిలోనూ సాధ్యపడదు – మా ప్రభువయిన దైవం అలా కోరితే తప్ప.[73] మా ప్రభు జ్ఞానం అన్నింటినీ పరివేష్టించి ఉంది. మేము ఆయన్నే నమ్ముకున్నాము. మా ప్రభూ, మాకూ మా జాతికీ మధ్య ఖచ్చితంగా తీర్పు చేసివెయ్యి, నీవు అత్యుత్తమమయిన తీర్పు చేసేవాడివి."

90 - 93 అతని మాటను ముందే నిరాకరించిన అతని జాతి నాయకులు పరస్పరం అనుకున్నారు, "ఒకవేళ మీరు షుఅయ్‌బ్‌ని అనుసరించినట్లయితే సర్వనాశనమయిపోతారు."[74]

ప్రమాణం, దైవాన్నీ, పరలోకాన్నీ విశ్వసించని ప్రపంచ వ్యామోహులయిన వారికి భిన్నమయిందిగా ఉండవలసింది' అని అంటారు.

73. ఈ వాక్యం, "ఇన్షాఅల్లాహ్" (దైవం కోరితే) అనే పద ప్రయోగం లాంటిది. దీన్ని గురించి కహ్ఫ్ సూరా (23,24)లో, ఏ విషయాన్నయినా సరే నేను ఇలా చేసివేస్తాను అని గట్టిగా చెప్పవద్దు, దానికి బదులు, దైవం కోరితే నేనిలా చేస్తాను అని పలకండి అని బోధించడం జరిగింది. కారణం ఏమిటంటే, సర్వసత్తాక అధికారం గలవాడు దేవుడని, మనిషి ఆయనకు కేవలం దాసుడని, విధేయుడని విశ్వాసికి బాగా తెలుసు. తన స్వశక్తి ఆధారంగా ఫలానా పనిచేసి తీరుతానని లేదా ఫలానా పని ఎంత మాత్రం చెయ్యనని విశ్వాసి వాదించలేడు. అతను ఇలా చెప్పవలసి వచ్చినప్పుడల్లా, 'నేను ఇలా చెయ్యాలని లేదా చెయ్యరాదని అనుకుంటున్నాను. కాని నా ఈ సంకల్పం పూర్తవడం నా స్వామి అభీష్టంపై ఆధారపడి ఉంది. ఆయన సద్బుద్ధి ప్రసాదిస్తే నేనందులో నెగ్గుతాను లేకపోతే విఫలుణ్ణవుతాను' అని మాత్రమే పలకాలి.

74. ఈ చిన్న వాక్యాన్ని స్థూలంగా చూసి దాటిపోకండి. ఇది

فَاَخَذَتْهُمُ الرَّجْفَةُ فَاَصْبَحُوْا فِيْ دَارِهِمْ جٰثِمِيْنَ ﴿٩١﴾ اَلَّذِيْنَ كَذَّبُوْا شُعَيْبًا
كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ۚ اَلَّذِيْنَ كَذَّبُوْا شُعَيْبًا كَانُوْا هُمُ الْخٰسِرِيْنَ ﴿٩٢﴾ فَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ
يٰقَوْمِ لَقَدْ اَبْلَغْتُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَنَصَحْتُ لَكُمْ ۚ فَكَيْفَ اٰسٰى عَلٰى قَوْمٍ كٰفِرِيْنَ ﴿٩٣﴾ ع ١١

కాని కుదిపివేసే ఒక విపత్తు వచ్చి వారిని పట్టుకుంది, వారు తమ ఇండ్లల్లో బోర్లాపడే ఉండిపోయారు. షుఅయ్‌బ్‌ని కాదన్న వారు, ఆ ఇండ్లల్లో ఎన్నడూ నివసించలేనట్టుగానే తుడుచుకు పోయారు. షుఅయ్‌బ్‌ని తిరస్కరించిన వారే చివరికి సర్వనాశనమయిపోయారు.[75] మరి షుఅయ్‌బ్ ఇలా పలుకుతూ వారి గ్రామాల నుండి వెడలిపోయాడు, "నా జాతి సోదరులారా, నేను నా ప్రభువు సందేశాలను మీకు చేరవేశాను. మీ మేలును కోరే నా బాధ్యతను నెరవేర్చాను. ఇక నేను సత్యస్వీకారాన్ని నిరాకరించిన జాతి పట్ల ఎలా విచారం వ్యక్తం చెయ్యనూ?"[76] (ع 11)

ఆగి ఆలోచించవలసిన సందర్భం. మద్యన్ నాయకులు, సర్దారులు తమ జాతి ప్రజల్ని నమ్మింపజెయ్యడానికి చెబుతున్నదేమిటంటే, "షుఅయ్‌బ్ బోధిస్తున్న నిజాయితీ సత్యసంధతల్ని, ఆయన మనచేత పాటింపజెయ్యాలని చూస్తున్న నైతికత, సచ్ఛీలతల సూత్రాలను ఒప్పుకుంటే మనమంతా సర్వనాశనమయి పోతాము. మనం పూర్తిగా సత్యాన్ని పాటిస్తూ నికార్సుగా బేరాలు చేస్తే మన వ్యాపారం ఎలా సాగుతుంది? మనం ప్రపంచంలోని రెండు మహా వాణిజ్య మార్గాల కూడలిలో ఉన్నాము. ఈజిప్ట్, ఇరాక్‌లాంటి గొప్ప నాగరిక సామ్రాజ్యాల అంచులపై జీవిస్తున్నాము. బిడారులపైన దెబ్బ కొట్టడం మానివేసి మనం చేతకాని శాంతి జీవులమయిపోతే మనకు ఈ భౌగోళిక స్థానం వల్ల ప్రాప్తమవుతున్న ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలన్నీ అంతమయిపోతాయి. ఇరుగు పొరుగు జాతులపైన నెలకొని ఉన్న మన భయం కూడా మిగులదు" అన్న విషయం. ఇది కేవలం షుఅయ్‌బ్ జాతి నాయకుల వరకే పరిమితం కాదు. అన్ని కాలాల్లోనూ దారి తప్పిన జనులు సత్యాన్నీ, నీతినీ, నిజాయితీని అవలంబిస్తే ఇలాంటి ప్రమాదాలు ఎదురవుతాయనే భావించారు. అన్ని కాలాల్లోనూ వ్యాపార మయినా, రాజకీయాలయినా ఇతర ప్రాపంచిక వ్యవహారాలయినా అబద్ధం, అవినీతి, అనైతికతలు లేనిదే ముందుకు సాగవని కల్లోల జనకులు భావించారు. అన్ని చోట్లా సత్య సందేశాన్ని ఎదిరించిన వారు చూపిన అతి బలమయిన కారణాలలో ఒకటి, నేడు ప్రపంచం తొక్కుతున్న త్రోవల్ని కాదని ఈ సందేశాన్ని అనుసరిస్తే జాతి మొత్తం నాశనమయిపోతుంది అన్నదే.

75. మద్యన్‌కు సంభవించిన ఈ వినాశాన్ని గురించి ఇరుగు పొరుగు జాతులలో బహుకాలం వరకు సామెతగా చెప్పుకునే వారు. కాగా దావూద్ గ్రంథమయిన 'జబూర్' (కీర్తనలు)లో ఇలా ఉంది: దేవా, ఫలానా ఫలానా జాతుల వారు నీకు విరోధముగా నిబంధన చేసుకుని ఉన్నారు. మిద్యానుకు నీవు చేసినట్లు వారికిని చేయుము (చూడండి, కీర్తనలు - 83:5-9) అలాగే యెషయా ప్రవక్త ఒకచోట బనీ ఇస్రాయీల్‌ని ఓదార్చుతూ ఇలా అంటాడు: అష్షూరు వారున్నూ, ఐగుప్తీయులవలెనే మీపై దుర్మార్గం చేస్తున్నప్పటికీ మీరు వారికి భయపడవద్దు. కొద్ది కాలమయిన తరువాత సైన్యములకధిపతి వారిపై తన కొరడా ఝళిపిస్తాడు వారు కూడా మిద్యాను వారిలా హతమయి పోతారు. (యషయా - 10:21-26)

76. ఇక్కడ, ప్రస్తావించిన గాధలన్నిటా "పరాయి ప్రస్తావనలో ప్రియమయిన ముచ్చట్లు" అన్న విధానాన్ని అవలంబించడం జరిగింది. ప్రతి గాధ, ఆనాడు మహనీయ ముహమ్మద్ (స)కు, ఆయన జాతి ప్రజలకు మధ్య సాగుతున్న వ్యవహారానికి పూర్తిగా అద్దం పడుతుంది. ప్రతి గాధలో ఒక వైపున ఒక ప్రవక్త ఉండగా

మొదటి పటం: **అల్ ఆరాఫ్ సూరాలో ప్రస్తావించిన ప్రాచీన తెగల, జాతుల ప్రాంతం**



وَمَآ اَرْسَلْنَا فِيْ قَرْيَةٍ مِّنْ نَّبِيٍّ اِلَّآ اَخَذْنَآ اَهْلَهَا بِالْبَاْسَآءِ وَالضَّرَّآءِ لَعَلَّهُمْ يَضَّرَّعُوْنَ ﴿٩٤﴾
ثُمَّ بَدَّلْنَا مَكَانَ السَّيِّئَةِ الْحَسَنَةَ حَتّٰى عَفَوْا وَّقَالُوْا قَدْ مَسَّ اٰبَآءَنَا الضَّرَّآءُ وَالسَّرَّآءُ
فَاَخَذْنٰهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿٩٥﴾ وَلَوْ اَنَّ اَهْلَ الْقُرٰٓى اٰمَنُوْا وَاتَّقَوْا لَفَتَحْنَا
عَلَيْهِمْ بَرَكٰتٍ مِّنَ السَّمَآءِ وَالْاَرْضِ وَلٰكِنْ كَذَّبُوْا فَاَخَذْنٰهُمْ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿٩٦﴾

94 - 99 మేము ఏదయినా ప్రాంతానికి మా ప్రవక్తను పంపినప్పుడు అక్కడి ప్రజల్ని మొదట ఇబ్బందులకు, కష్టాలకు గురి చెయ్యకపోవడం అంటూ ఎన్నడూ జరగలేదు, ఈ విధంగానయినా వారు వినమ్రులవుతారేమోనని. తరువాత మేము వారి దారిద్ర్యాన్ని సుసంపన్నతగా మార్చివేశాము. దాని మీదట వారు బాగా వృద్ధిచెందారు, పైగా, "మా పూర్వీకులకు కూడా మంచి రోజులూ చెడు దినాలూ వస్తూనే ఉండేవి" అని పలకసాగారు. కడకు మేము వారిని అకస్మాత్తుగా పట్టుకున్నాము, వారికి అసలు తెలియనే లేదు.[77] ఆ జనావాసాల ప్రజలు విశ్వసించి ఉన్నట్లయితే, నిష్ఠా మార్గాన్ని అవలంబించి ఉన్నట్లయితే మేము వారి కొరకు ఆకాశాన్నుండి భూమి నుండి, శుభాలు వర్షించే ద్వారాలు తెరచివేసేవారము. కాని వారు తిరస్కరించారు. కనుక వారు ప్రోగుచేసుకుంటూ ఉన్న ఈ దుష్టార్జన మూలంగా మేము వారిని పట్టుకున్నాము.

మరో వైపున ఒక జాతి కానవస్తుంది. ఆయా ప్రవక్తల బోధనలు, వారి సందేశం, వారి హితవులు, వారి శ్రేయోభిలాష అన్నీ మహనీయ ముహమ్మద్ (స) అందజేస్తున్నవే. అలాగే ఆయా జాతుల సత్యతిరస్కారం, విశ్వాసపరమయిన మార్గవిహీనతలు, నైతిక రుగ్మతలు, మూఢత్వపు మంకుతనాలు, నాయకుల తలబిరుసుతనాలు, తిరస్కారులు తమ మార్గభ్రష్టత పట్ల చూపే మొండి వైఖరులు అన్నీ కురైష్ ప్రజలు లోనయి ఉన్న చెడుగులే. ఆ విధంగా ప్రతి గాధలోనూ తిరస్కార జాతికి ఎదురయిన పరిణామాన్ని ఎత్తి చూపి కురైష్ ప్రజలకు ఇలా గుణపాఠం గరపడం జరిగింది: ఒకవేళ మీరు దైవం పంపిన సందేశహరుని మాట వినక, కళ్ళు మూసుకుని, మొండిగా వ్యవహరించి, స్వయం సంస్కరణ కొరకు ఇస్తున్న అవకాశాన్ని జారవిడుచుకుంటే చివరికి ఏమవుతుంది? మార్గవిహీనత, దౌష్ట్యం పట్ల మంకుగా వ్యవహరించే జాతులకు సదా ప్రాప్తమయ్యే దుష్పరిణామం, సర్వ వినాశం మీకూ ఎదురవుతాయి.

77. ఒక్కొక్క ప్రవక్త వ్యవహారాన్ని, ఒక్కొక్క జాతి తీరు తెన్నుల్ని వేర్వేరుగా వివరించిన తరువాత ఇప్పుడు, అన్ని కాలాల్లోనూ ప్రవక్తల (అ) ప్రభవన సందర్భంలో అల్లాహ్ అవలంబించిన సమగ్రమయిన నియమాన్ని ప్రకటించడం జరుగుతోంది. ఒక జాతిలో ఒక ప్రవక్త ప్రభవించినప్పుడు, ఆ జాతి బాహ్య వాతావరణాన్ని సందేశ స్వీకారానికి అత్యంత యోగ్యమయినదిగా చెయ్యడం జరిగింది. అంటే ఆ జాతి ఆపదలకు, విపత్తులకు లోనయి, కరవు, అంటువ్యాధులు, ఆర్థిక ఇబ్బందులు, యుద్ధంలో పరాజయం ఇంకా ఇలాంటి కష్టాలకు గురయ్యేలా చెయ్యడం జరిగింది. తద్వారా జాతి ప్రజల ఆంతర్యాలు ఆర్ద్రమవ్వాలని, పొగరు, పెద్దరికపు భావనలతో బిగుసుకుపోయిన మెడలు వంగాలని, ధనమదం, బలాహంకారం వదలాలని, శక్తులు, సాధనాలు, సామర్థ్యాలపైగల మితిమీరిన నమ్మకం అణగారాలని, తమ అదృష్టాల పగ్గాలు పట్టుకున్న అత్యున్నత శక్తి మరొకటి ఉందన్న భావం ఏర్పడాలని ఆ విధంగా వారి చెవులు హితవు కొరకు తెరచుకోవాలని, వారు తమ దైవం సమక్షంలో వినమ్రులయి తలవంచడానికి సన్నద్ధులవ్వాలని అలా జరిగింది. ఆ తరువాత ఇలాంటి అనువయిన వాతావరణంలోనూ వారి

أَفَأَمِنَ أَهْلُ الْقُرَىٰ أَن يَأْتِيَهُم بَأْسُنَا بَيَاتًا وَهُمْ نَائِمُونَ ﴿٩٧﴾ أَوَأَمِنَ أَهْلُ الْقُرَىٰ أَن يَأْتِيَهُم
بَأْسُنَا ضُحًى وَهُمْ يَلْعَبُونَ ﴿٩٨﴾ أَفَأَمِنُوا مَكْرَ اللَّهِ ۚ فَلَا يَأْمَنُ مَكْرَ اللَّهِ إِلَّا الْقَوْمُ الْخَاسِرُونَ ﴿٩٩﴾ ع 12

అయితే ఇప్పుడు జనావాసాల ప్రజలు ఎప్పటికయినా రాత్రిళ్ళలో తాము నిద్రిస్తున్న వేళ తమపైన మా పట్టు అకస్మాత్తుగా వచ్చి పడదని నిర్భయులయిపోయారా? లేదా పగటివేళ వారు ఆటలాడుకుంటూ ఉన్నప్పుడు అకస్మాత్తుగా మా చెయ్యి వారి మీద గట్టిగా పడబోదన్న సంపూర్ణ తృప్తి వారికేమయినా కలిగిందా? వీరు అల్లాహ్ ఎత్తుల[78] పట్ల నిశ్చింతగా ఉన్నారా? నిజానికి సర్వనాశనమయ్యే జాతియే అల్లాహ్ ఎత్తుల పట్ల నిర్భయంగా ఉంటుంది. ع12

హృదయాలు సత్య స్వీకారానికి మరలకపోతే ఆ జాతిని సమృద్ధి, సుసంపన్నతల పరీక్షా విపత్తుకు గురిచెయ్యడం జరుగుతుంది. అక్కడి నుండి దాని వినాశానికి భూమిక ఏర్పడుతుంది. జాతి సకల శుభవరాలతో అలరారినప్పుడు తన కష్ట కాలాన్ని మరచిపోతుంది. వక్ర బుద్ధిగల దాని నాయకులు వివేక శూన్యమయిన చరిత్ర భావనను జాతి ప్రజల మనస్సుల్లో నాటుతారు. ఆ భావన ప్రకారం పరిస్థితుల ఈ ఎత్తు పల్లాలు, అదృష్టంలోని సౌభాగ్యదౌర్భాగ్యాలు ఒక వివేచనాపరుడైన స్వామి ఏర్పరచిన నైతిక ఆధారాల మీద సంభవించడం లేదని తద్భిన్నంగా ఒక గుడ్డి శక్తి పూర్తిగా అనైతిక కారణాల ద్వారా ఒక్కోసారి మంచి రోజుల్ని, మరోసారి చెడ్డ రోజుల్ని తీసుకువస్తూ ఉంటుంది కనుక, ఆపదలు, విపత్తుల ద్వారా ఏదయినా నైతిక గుణపాఠం గ్రహించడం, ఒక బోధకుని హితవును స్వీకరించి దైవం ఎదుట ఆవేదన, వినమ్రతలతో మొరబెట్టుకోవడం ఒక విధమయిన మానసిక బలహీనత తప్ప మరేమీ కాదని సూత్రీకరిస్తారు. ఈ అవివేకపు బుద్ధినే దైవ ప్రవక్త (స) ఒక హదీసులో ఇలా చిత్రించారు: "విపత్తు విశ్వాసిని సంస్కరిస్తూ ఉంటుంది. చివరికి అతను ఆ కమ్మటంలో కరిగి అందులో నుంచి వెలుపలికి వచ్చినప్పుడు మలినాలన్నింటి నుండి పరిశుద్ధుడయి వస్తాడు. కాని ద్వంద్వ స్వభావి పరిస్థితి గాడిదలా మారుతుంది. దాని యజమాని దాన్ని ఎందుకు కట్టి ఉంచాడో, ఎందుకు వదిలాడో దానికి ఏ మాత్రం తెలియదు." కనుక ఒక జాతి అంతర్యం, ఆపదలు అనుభవించినప్పటికీ దైవం వైపునకు మొగ్గకపోతే, వరప్రసాదాలు పొందీ దైవానికి కృతజ్ఞతలర్పించకపోతే, ఎట్టి పరిస్థితిలోనూ సంస్కరణను స్వీకరించక పోతే ఇక దాని వినాశం దాని తల మీదనే తిరుగాడుతూ ఉంటుంది – నెలలు నిండిన గర్భవతివలె, ఎప్పుడు ప్రసవిస్తుందో ఏమీ చెప్పనలవికాని స్థితిలో!

ఇక్కడ ఒక విషయాన్ని తెలుసుకోవలసి ఉంది. ఈ ఆయత్‌లలో దైవం తెలిపిన తన నియమాన్ని – సరిగ్గా దాన్నే – ప్రవక్త మహనీయ ముహమ్మద్ (స) ప్రభవన సందర్భంలోనూ ప్రయోగించడం జరిగింది. ఇంకా ఇక్కడ ప్రస్తావించిన శాపగ్రస్త జాతుల వైఖరినే ఆరాఫ్ సూరా అవతరణాకాలంలో కురైష్ ప్రజలు ప్రదర్శించారు. హదీసుల్లో అబ్దుల్లా బిన్ మస్‌ఊద్, అబ్దుల్లా బిన్ అబ్బాస్ ఇరువురూ ఏకగ్రీవంగా ఉల్లేఖించిన దాని ప్రకారం ప్రవక్త మహనీయుల (స) ఆవిర్భావం తరువాత కురైష్ ప్రజలు ఆయన సందేశానికి వ్యతిరేకంగా కఠిన వైఖరిని అవలంబించడం మొదలు పెట్టినప్పుడు ఆయన దైవాన్ని ఇలా ప్రార్థించారు: 'దేవా, (హజ్రత్) యూసుఫ్ కాలంలో వచ్చినటువంటి ఏడేళ్ళ కరవు తెచ్చి ఈ ప్రజలకు ప్రతిగా నాకు సహాయం చెయ్యి.' తదనుగుణంగా అల్లాహ్ వారిని తీవ్రమయిన క్షామానికి గురిచేశాడు. పరిస్థితి ఎంతగా విషమించిందంటే జనం చచ్చిన జంతువుల్ని తినసాగారు, తోళ్ళు, ఎముకలు, ఉన్నీ కూడా తిన్నారు. చివరికి మక్కా ప్రజలు, వారిలో అబూ సుఫ్యాన్ ముఖ్ముందు ఉండగా, దైవప్రవక్త వద్దకు వచ్చి తమ కొరకు దైవాన్ని ప్రార్థించమని అభ్యర్థించారు. అయితే ప్రవక్త మహనీయులు చేసిన ప్రార్థనవల్ల అల్లాహ్ ఆ దుష్టకాలాన్ని దూరంచేసి మంచి రోజులు అనుగ్రహించగానే వారి మెడలు మునుపటికన్నా అధికంగా బిగుసుకు పోయాయి. వారిలో కొందరి హృదయాలు మెత్తబడినా జాతిలోని దుర్మార్గులు వారినీ విశ్వాసం గైకొనకుండా ఆపారు. 'పిచ్చోడా, ఇది కాలం తెచ్చే ఎత్తుపల్లాలు, మునుపు కూడా కరవులు వచ్చేవి,

أَوَلَمْ يَهْدِ لِلَّذِينَ يَرِثُونَ الْأَرْضَ مِنْ بَعْدِ أَهْلِهَا أَنْ لَوْ نَشَاءُ أَصَبْنَاهُمْ بِذُنُوبِهِمْ ۚ
وَنَطْبَعُ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾ تِلْكَ الْقُرَىٰ نَقُصُّ عَلَيْكَ مِنْ أَنْبَائِهَا ۚ
وَلَقَدْ جَاءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنَاتِ ۖ فَمَا كَانُوا لِيُؤْمِنُوا بِمَا كَذَّبُوا مِنْ قَبْلُ ۚ كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ
عَلَىٰ قُلُوبِ الْكَافِرِينَ ﴿١٠١﴾ وَمَا وَجَدْنَا لِأَكْثَرِهِمْ مِنْ عَهْدٍ ۖ وَإِنْ وَجَدْنَا أَكْثَرَهُمْ لَفَاسِقِينَ ﴿١٠٢﴾

100 - 102 పూర్వాసినుల తరువాత భూమికి వారసులయిన వారికి, మేము కోరినట్లయితే, వారి తప్పిదాలకు వారిని పట్టుకోగలమన్న యదార్థ విషయం ఎలాంటి పాఠం గరపలేదా?[79] (అసలు వారు గుణపాఠం గరిపే యదార్థాల పట్ల ప్రమత్తులయి ఉంటారు) మేము వారి హృదయాలపైన ముద్ర వేసేస్తాము, అప్పుడు వారు ఏమీ వినలేరు.[80] నీకు మేము వినిపిస్తున్న గాధలకు చెందిన ఈ జాతులు (నీ ముందు దృష్టాంతాలుగా ఉన్నాయి) వారి సందేశహరులు వారి వద్దకు విస్పష్టమయిన సూచనలు తీసుకువచ్చారు. కాని వారు ముందే ఒకసారి తిరస్కరించిన దాన్ని మళ్ళీ అంగీకరించే వారు కాదు. ఇదో, ఇలాగే మేము సత్య తిరస్కారుల హృదయాలను సీలు చేసివేస్తాము.[81] వారిలో చాలా మందిని మేము మాటను నిలబెట్టుకునే వారిలా గమనించలేదు, పైగా ఎక్కువ మందిని పాపాతురులుగానే కనుగొన్నాము.[82]

ఇది కొత్తేమీ కాదు. కాకపోతే ఈసారి కరవు కాస్త దీర్ఘకాలం వరకు చుట్టుముట్టింది. అందువల్ల ఈ విషయాలకు మోసపోయి ముహమ్మద్ వలలో చిక్కుకోకు' అనేవారు. ఇలాంటి ప్రసంగాలు 'ఆరాఫ్' సూరా అవతరించే కాలంలో జరిగేవి. అందువల్ల దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ ఆయత్‌లు ఈ సందర్భానికి సరిగ్గా అతుకు తాయి. ఈ పూర్వ రంగాన్ని దృష్టిలో ఉంచుకున్నట్లయితే వీటి భావం పూర్తిగా బోధపడుతుంది. (వివరాలకు చూడండి, యూనుస్ : 21; అన్‌నహ్ల్: 112; అల్ మూ'మినూన్ : 5,76; అద్ దుఖ్ఖాన్ : 9,16).

78. మూలంలో 'మక్ర్' అన్న పదం ప్రయోగించబడింది. దాని అర్థం రహస్యయుక్తి అని వస్తుంది. అంటే ఒక వ్యక్తికి వ్యతిరేకంగా పన్నాగం పన్నగా అతనిపైన నిర్ణయాత్మకమయిన గట్టి వేటు పడనంతవరకూ తనకు ముప్పు మూడనుందన్న విషయం తెలుసుకోలేకపోతాడు, మీదు మిక్కిలి, బాహ్య పరిస్థితుల్ని చూస్తూ అంతా సవ్యంగానే ఉందని అతను భ్రమపడుతూ ఉంటాడు. అదీ 'మక్ర్' అంటే.

79. అంటే పతనమయిపోయే జాతి స్థానంలో మరో జాతి ఆవిర్భవిస్తుంది. ముందుండిన జాతి పతనంలో దానికి ఎంతో గుణపాఠం ఉంటుంది, అది ఏ కాస్త బుద్ధినుపయోగించినా గుర్తించగలదు- కొంతకాలం ముందు ఇక్కడ సుఖ విలాసాలలో తేలియాడేవారు, తమ ప్రతిభా ప్రాభవాల జెండాలు ఎగురవేసిన వారు, తాము చేసిన ఆలోచన, ఆచరణల తప్పుల వల్లనే నాశన మయ్యారన్న యదార్థాన్ని అది తెలుసుకోగలుగుతుంది. అలాగే, వారు చేసిన అపరాధాలకు వారిని పట్టుకుని వారున్న స్థానా న్నుంచి వారిని తొలగించిన గొప్ప శక్తి నేడు మరెక్కడికీ వెళ్ళి పోలేదు. దాని అధికారాన్ని కూడా దాన్నుండి ఎవరూ దోచుకో లేదు. ఆ స్థానంలో నేడున్నవారు పూర్వపు వారి తప్పులనే మళ్ళీ చేస్తే వీరిని కూడా ఇక్కడి నుండి తొలగిస్తుందని గ్రహించ గలరు.

80. అంటే వారు చరిత్ర ద్వారా, గుణపాఠం గరిపే అవశేషాల నిదర్శనాల ద్వారా పాఠం గ్రహించకపోతే, తమ్ముతాము మరుపునకు గురిచేసుకున్నట్లయితే ఇక ఆలోచించే, అర్థం చేసుకునే, హితబోధకుని మాటను ఆలకించే సద్బుద్ధి కూడా దైవం తరపున వారికి ప్రాప్తంకాదు. దేవుని ప్రకృతి నియమం

ثُمَّ بَعَثْنَا مِنْۢ بَعْدِهِمْ مُّوْسٰى بِاٰيٰتِنَآ اِلٰى فِرْعَوْنَ وَ
مَلَا۟ئِهٖ فَظَلَمُوْا بِهَا ۚ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ۝

103 పిదప (పైన పేర్కొన్న) ఆ జాతుల తరువాత మేము మూసాను మా నిదర్శనాలతోపాటు ఫిర్‌ఔన్, అతని జాతి నాయకుల వద్దకు పంపాము,[83] కాని వారు కూడా మా సూచనల పట్ల అత్యాచారం జరిపారు.[84] ఇక చూడండి, ఆ కల్లోల జనకుల అంతం ఎలా సంభవించిందో.

ఇదే. కళ్ళు మూసుకున్న వ్యక్తి దృష్టి తెరకు ప్రకాశమానమయిన సూర్యకిరణం ఏదీ చేరజాలదు, స్వయంగానే వినగోరని వానికి ఎవ్వరూ ఏమీ వినిపించలేరు.

81. వెనకటి ఆయత్‌లో "మేము వారి హృదయాలపైన ముద్ర వేసేస్తాము, అప్పుడు వారు ఏమీ వినలేరు" అన్నదాన్ని పరమ ప్రభువు స్వయంగానే ఈ ఆయత్‌లో విశదీకరించాడు. ఈ విశదీకరణ తరువాత హృదయాలకు ముద్ర వెయ్యడం అంటే ఏమిటో స్పష్టమవుతోంది. అంటే, మానవుని మనస్సు ఒకానొక మానసిక నియమానికి లోనవుతుంది. దానికనుగుణంగా మనిషి ఒకసారి అజ్ఞానపు దురభిమానం వల్ల లేదా మనోకాంక్షల వల్ల సత్యానికి విముఖుడయితే ఆ తరువాత మొండివైఖరి, మంకు తనాల చక్రబంధంలోనుంచి బయటపడలేడు; ఏ నిదర్శనం, ఏ పరిశీలన, ఏ పరిశోధన ద్వారానూ అతని హృదయ కవాటాలు సత్య స్వీకారానికి తెరచుకోవు.

82. 'మాటను నిలబెట్టుకునే వారిలా గమనించలేదు' అంటే వారు వాగ్దానాన్ని పాలించినట్లు కానరాలేదు అని అర్థం. ప్రతి మానవుడు పుట్టుకరీత్యా దేవుని దాసుడు, ఆయన పోషణలో ఉన్న వాడవడం చేత, కట్టుబడి ఉండవలసిన సహజ సిద్ధమయిన వాగ్దానాన్ని పాటించడం లేదు. ప్రతి మానవుడు మానవ సమాజంలో సభ్యుడు. ఒక సభ్యునిగా పాలించవలసిన సామూహిక వాగ్దానాన్నీ పాటించడం లేదు. మనిషి ఏదైనా ఆపదకో, ఆందోళనకో గురయిన సందర్భంలో లేదా ఆంతర్యంలో ఏదయినా సద్భావన ఉత్పన్నమయిన క్షణంలో దైవంతో మనిషి స్వయంగా చేసుకునే వాగ్దానాన్నీ పాలించడం లేదు. ఈ మూడు రకాల వాగ్దానాలను భంగపరచడాన్నే ఇక్కడ "ఫిస్క్" (మహాపాపం)గా పేర్కొనడం జరిగింది.

83. పైన పేర్కొన్న గాథల ద్వారా మనోగతం చెయ్యదలచిన ఉద్దేశ్యం ఏమిటంటే దైవ సందేశం అందిన తరువాత దాన్ని తిరస్కరించే జాతిని అంతమొందించక వదలడం జరుగదు. ఇక్కడి నుండి మూసా, ఫిర్‌ఔనుల బనీ ఇస్రాయీల్ గాథ అనేక రుకూల వరకు నిరంతరాయంగా సాగుతుంది. అందులో ఈ విషయాన్ని చర్చించడమే కాక కురైష్ తిరస్కారులకు, యూదులకు, విశ్వాసులకు కొన్ని గుణపాఠాలు కూడా గరపడం జరిగింది.

కురైష్ తిరస్కారులకు ఈ గాథ ద్వారా బోధపరచిన విషయమేమిటంటే సత్యసందేశం ప్రారంభదశల్లో ఉన్నప్పుడు బాహ్యపరంగా కనిపించే సత్యాసత్యాల శక్తుల నిష్పత్తిని చూసి మోసపోరాదు. 'సత్యం' నిర్మించిన చరిత్ర అంతటినీ పరిశీలిస్తే అది, ఒక జాతికి ఒక్క వ్యక్తి చొప్పున, ఇంకా ప్రపంచం మొత్తానికీ ఒక్క వ్యక్తి చొప్పున అల్ప సంఖ్యతో ప్రారంభమవుతుందన్న సాక్ష్యం లభిస్తుంది. ఆ స్థితిలో 'సత్యం' ఎలాంటి సాధనా సంపత్తి లేకుండా మిథ్యా శక్తితో పోరాటాన్ని ప్రారంభిస్తుంది. ఆ మిథ్యా శక్తి వెనక ఘనత వహించిన పెద్ద జాతులు, గొప్ప సామ్రాజ్యాల శక్తి ఉంటుంది. అయినప్పటికీ సత్యమే జయిస్తుంది. ఈ గాథ ద్వారా, సత్యసందేశదాతకు ప్రతిగా పన్నేపన్నాగాలు, ఆ సందేశాన్ని అణచడానికి వినియోగించే కుయుక్తులు అన్నీ ఎలా ఎదురు తిరుగుతాయో వివరించడం జరిగింది. ఇంకా సత్య తిరస్కారుల్ని సంహరించే అంతిమ నిర్ణయం తీసుకునే ముందు, తమ్ముతాము చక్కదిద్దుకునేందుకు వారికి ఎంత సుదీర్ఘ కాలం వరకు పరమ ప్రభువు అవకాశాలనిస్తాడో చెప్పడంతోపాటు, ఆ తరువాత ఎలాంటి హెచ్చరిక, ఏ విధమయిన గుణపాఠం, ఎంతటి ప్రకాశమానమయిన నిదర్శనం ద్వారానూ వారు ప్రభావితం కాకపోతే అప్పుడు ఆయన వారికి ఎటువంటి హేయమయిన శిక్షనిస్తాడో కూడా వివరించడం జరిగింది.

وَقَالَ مُوْسٰى يٰفِرْعَوْنُ اِنِّىْ رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۙ حَقِيْقٌ عَلٰٓى اَنْ لَّآ اَقُوْلَ
عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ؕ قَدْ جِئْتُكُمْ بِبَيِّنَةٍ مِّنْ رَّبِّكُمْ فَاَرْسِلْ مَعِىَ بَنِىٓ اِسْرَآءِيْلَ ۝

104-105 మూసా ఇలా అన్నాడు, "ఫిర్‌ఔన్,[85] విశ్వప్రభువు పంపగా వచ్చిన వాణ్ణి నేను. దైవం పేరిట సత్యవాక్కు తప్ప మరేదీ పలకరాదన్న బాధ్యతపైన నియుక్తుడనయిన వాణ్ణి. నేను మీ వద్దకు మీ ప్రభువు వద్దనుండి స్పష్టమయిన నియామక ప్రమాణం తీసుకుని మరీ వచ్చాను. కనుక బనీ ఇస్రాయీల్‌ని నా వెంట పంపించివెయ్యి."[86]

ప్రవక్త మహనీయుని విశ్వసించిన వారికి ఈ గాధ ద్వారా రెండు విధాల గుణపాఠం గరపడం జరిగింది. మొదటిది, తమ అల్ప సంఖ్యను, బలహీనతను, సత్య విరోధుల అధిక సంఖ్యను వారి పటాటోపాన్నీ చూసి వారు అధైర్యపడరాదు; దైవ సహాయం రావడంలో జాప్యం జరగడం చూసి మనస్సు చిన్నబుచ్చుకోరాదు అన్నది. రెండవది, విశ్వసించిన తరువాత యూదుల వైఖరి నవలంబించే వర్గం, యూదుల్లానే దేవుని అభిశాపానికి కూడా గురవుతారు అన్నది.

బనీ ఇస్రాయీల్‌కు స్వయంగా వారి ఘనమయిన చరిత్రను తెలిపి మిథ్యారాధన వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి హెచ్చరించడం జరిగింది. ఈ సందేశహరుని (ముహమ్మద్‌ను) విశ్వసించేందుకు ఆహ్వానిస్తూ ఈయన పూర్వ ప్రవక్తలు అంద జేసిన ధర్మాన్ని సకల కలుషితాల నుండి ప్రక్షాళించి దాన్ని దాని నిజస్వరూపంలో అందజేస్తున్నాడు అని తెలుపడం జరిగింది.

84. సూచనల పట్ల అత్యాచారం జరిపారు అని అంటే వాటిని నమ్మలేదని, దాన్ని జాల విద్యగా పేర్కొని కొట్టివేసే ప్రయత్నం చేశారని అర్థం. ఒక పరిపూర్ణ కవితను కేవలం పదకూర్పుగా పేర్కొని దాన్ని కించపరచడం, కేవలం ఆ కవితకు మాత్రమే కాక అసలు కవన కళకూ, కవితారసజ్ఞతకూ అన్యాయం చెయ్యడమే. అలాగే దైవికంగా సంభవిస్తున్నట్లు స్పష్టంగా సాక్ష్యమిస్తున్న కొన్ని నిదర్శనాలను, బుద్ధిగల ఏ వ్యక్తీ మాయాజాలం వల్ల సంభవిస్తున్నట్లు భావించలేడు. పైగా, జాల విద్య నిష్ణాతులే ఇది వారి విద్యకు అందని అతీత విషయమని సాక్ష్యమిస్తున్నారు. వాటిని మాయాజాల విషయాలని నిర్ణయించడం, ఆ నిదర్శనాల పట్లనే కాదు, బుద్ధీవివేకాల పట్ల, సత్యత పట్ల కూడా ఘోర మయిన అత్యాచారమని చెప్పక తప్పదు.

85. "ఫిర్‌ఔన్" అనే పదానికి 'సూర్యదేవత సంతానం' అని అర్థం. ప్రాచీన ఈజిప్ట్ ప్రజలు తాము మహా దేవునిగా లేదా మహోన్నత ప్రభువుగా భావించే సూర్యుణ్ణి 'రఅ' అని పిలిచేవారు. 'ఫిర్‌ఔన్' ఆ విధంగా సూర్యునితో సంబంధమున్నవాడయ్యాడు. ఈజిప్ట్ ప్రజల విశ్వాసం రీత్యా పరిపాలనాధికారానికి ఆధారం, ఒక వ్యక్తి 'రఅ'కు (సూర్యునికి) శారీరక ప్రతిబింబమయి, భూలోక ప్రతినిధి అయి ఉండటం తప్ప మరొకటికాదు. అందు వల్ల ఈజిప్ట్‌లో అధికారంలోకి వచ్చే ప్రతి రాజు వంశం తమది సూర్యవంశం అని చాటుకునేది. అలాగే గద్దెనెక్కే ప్రతి పాలకుడు 'ఫిర్‌ఔన్' అనే బిరుదాంకితుడయి నేను మీ మహాప్రభువును, మహాదేవుణ్ణి అని నమ్మింపజేసేవాడు.

ఇక్కడ మరో విషయం అర్థం చేసుకోవడం అవసరం. దివ్య ఖుర్‌ఆన్, హజ్రత్ మూసా గాధలో ఇద్దరు ఫిర్‌ఔన్‌లను ప్రస్తావిస్తుంది. మూసా(అ) పుట్టినప్పటి ఫిర్‌ఔన్ అందులో ఒకడు. ఇతని ఇంటనే మూసా(అ) పెంపకమూ జరిగింది. మూసా(అ) ఇస్లాం సందేశాన్ని అందజేసినప్పటి వ్యక్తి రెండవ ఫిర్‌ఔన్. హజ్రత్ మూసా (అ) ఇస్రాయీల్ సంతతి విడుదలను కోరింది ఈ రెండవ ఫిర్‌ఔన్‌నే. కడకు అతను నీట మునిగి పోయాడు. ఆధునిక పరిశోధకులు సాధారణంగా మొదటి ఫిర్‌ఔన్‌ని రెండవ రామసీస్ అని అంటారు. అతని పరిపాలన క్రీ.పూ. 1292 నుండి 1225 వరకు సాగింది. రెండవ వాడు, ఇక్కడ ఈ ఆయత్‌ల ప్రస్తావనలోని వాడు, మున్‌ఫత లేదా మున్‌ఫతాహ్ అనేవాడు. ఇతను తన తండ్రి రెండవ రామసీస్ జీవితంలోనే ప్రభుత్వాధి

قَالَ اِنْ كُنْتَ جِئْتَ بِاٰيَةٍ فَاْتِ بِهَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝ فَاَلْقٰى عَصَاهُ
فَاِذَا هِيَ ثُعْبَانٌ مُّبِيْنٌ ۝ وَّنَزَعَ يَدَهٗ فَاِذَا هِيَ بَيْضَآءُ لِلنّٰظِرِيْنَ ۝ ع ۱۳ ۹

106 దానికి ఫిర్‌ఔన్, "నీవు నీ వాదనలో సత్యవంతుడివే అయితే, నీవు ఏదయినా సూచన తీసుకువచ్చినట్లయితే దాన్ని ప్రదర్శించు" అని అడిగాడు.

107 - 108 మూసా తన చేతి కర్రను క్రింద పడవేశాడు, అది వెంటనే ఒక బుసలు కొడుతున్న కొండ చిలువ అయింది. అతను తన చెయ్యిని చొక్కాలో నుండి వెలికి తీశాడు, అది మెరుస్తూ చూసే వారికి మిరుమిట్లు గొలిపింది.[87] ع 13

కారాన్ని పంచుకున్నాడు. అతని మరణానంతరం పూర్తి రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఈ అంచనాలు ఇస్రాయీలీ చరిత్ర ననుసరించి సందేహాస్పదమయినవిగా తోస్తున్నాయి. ఎందు కంటే దాని ప్రకారం హజ్రత్ మూసా మరణం క్రీ.పూ. 1272న సంభవించింది. ఇంతకూ ఇవన్నీ చారిత్రక అంచనాలే. ఈజిప్ట్, ఇస్రాయీల్, క్రైస్తవ కేలండర్ల సమన్వయం ద్వారా సరయిన తేదీలను నిర్ధారించడం కష్టం.

86. హజ్రత్ మూసా (అ) ఫిర్‌ఔన్ వద్దకు తీసుకువెళ్ళిన సందేశంలో రెండు అంశాలున్నాయి. ఒకటి, అతను అల్లాహ్ దాస్యాన్ని (ఇస్లామ్‌ను) స్వీకరించాలి. రెండవది, తొలినుంచీ ముస్లిమ్ అయిన బనీ ఇస్రాయీల్‌ని తన దౌర్జన్యపు ఉక్కు పంజా నుండి విముక్తిని కలిగించాలి. దివ్యఖుర్‌ఆన్‌లో కొన్నిచోట్ల రెండు సందేశాలనూ కలిపి ప్రస్తావించడం జరిగింది. కొన్నిచోట్ల సందర్భాన్ని బట్టి, కేవలం ఒక్కదాని ప్రస్తావనే ఉంది.

87. హజ్రత్ మూసా(అ) విశ్వకర్త, విశ్వ పరిపాలకునికి ప్రతినిధి అనడానికి తార్కాణాలుగా ఈ రెండు నిదర్శనాలు చూపబడ్డాయి. ఇంతకు పూర్వం మేము సూచించినట్లు, దైవ సందేశహరులు తమ్ము తాము సకల లోకేశుని దూతలుగా పరిచయం చేసుకున్నప్పుడల్లా జనులు వారిని, 'నీవు నిజంగానే విశ్వప్రభువుకు ప్రతినిధివయితే, ప్రకృతి సిద్ధాంతాలకు భిన్న మయిన ఏదయినా సంఘటన నీచేత జరగాలి. విశ్వప్రభువు నీ సత్యతను నిరూపించడానికి ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని ఆ సంఘటన జరిపించాడని దాని ద్వారా స్పష్టంగా తేలిపోతుంది' అని కోరారు. ఈ కోరికకు సమాధానంగా దైవప్రవక్తలు అనేక నిదర్శనాలను చూపించారు. వాటిని ఖుర్‌ఆన్ పరిభాషలో 'ఆయత్‌లు' అని, ధర్మవేత్తల పరిభాషలో మూ'జిజాత్ (అద్భుతాలు) అని అంటారు. ఇలాంటి నిదర్శనాలను లేదా అద్భుతాలను ప్రకృతి సిద్ధాంతాలకనుగుణంగానే జరిగిన సంఘటనలని నిరూపించడానికి కొందరు ప్రయత్నిస్తారు. వారు వాస్తవంగా దైవగ్రంథాన్ని విశ్వసించడం, విశ్వసించకపోవడం మధ్యన ఒక మార్గాన్ని అవలంబిస్తారు. అది ఏవిధంగానూ సమంజసమయింది కాదు. ఎందువల్లనంటే ఖుర్‌ఆన్ అతి స్పష్టంగా ప్రకృతికి భిన్నమయిన అసాధారణ సంఘటనను గురించి ప్రస్తావిస్తున్నదాన్ని, సందర్భానికి భిన్నంగా సాధారణ సంఘటనగా చూపే కృషి ఒక వికృతప్రయత్నం తప్ప మరేమీ కాదు. ఈ కృషి చేసేవారు, నిజానికి ఇలాంటి అద్భుతాలను ప్రస్తావించే ఏ దైవగ్రంథాన్నీ నమ్మరు, మరోప్రక్కన వంశపారంపర్యంగా వచ్చిన మతాన్ని పుట్టుకతో నమ్ముతున్నందువల్ల అద్భుతాలను ప్రస్తావించే గ్రంథాన్ని పూర్తిగా తిరస్కరించడానికీ సిద్ధమవరు.

అద్భుతాల విషయంలో మౌలికమయిన ప్రశ్న ఏమిటంటే,

1. పరమ ప్రభువు అల్లాహ్, విశ్వవ్యవస్థను ఒక నియమానికి కట్టుబడి నడిచేలా వదిలేసి తాను నిష్క్రియత్వానికి లోనయి పోయాడా? ఇక ఈ వ్యవస్థలో ఎప్పుడూ, ఏ సందర్భంలోనూ ఆయన జోక్యం చేసుకోలేడా?

2. లేదా తన సామ్రాజ్య నిర్వహణా పాశం తన అధీనంలోనే ఉంచుకున్నాడా? తన సామ్రాజ్యంలో అనుక్షణం ఆదేశాలను జారీచేస్తూ తాను కోరినప్పుడు కోరిన విధంగా పదార్థాల రూపాలను, సంఘటనల తీరుతెన్నుల్ని సంపూర్ణంగానో అంశికంగానో

قَالَ الْمَلَاُ مِنْ قَوْمِ فِرْعَوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ عَلِيْمٌ ﴿١٠٩﴾ يُّرِيْدُ اَنْ يُّخْرِجَكُمْ مِّنْ
اَرْضِكُمْ ۚ فَمَاذَا تَاْمُرُوْنَ ﴿١١٠﴾ قَالُوْٓا اَرْجِهْ وَاَخَاهُ وَ اَرْسِلْ فِى الْمَدَآئِنِ حٰشِرِيْنَ ﴿١١١﴾ يَاْتُوْكَ
بِكُلِّ سَحَّارٍ عَلِيْمٍ ﴿١١٢﴾ وَجَآءَ السَّحَرَةُ فِرْعَوْنَ قَالُوْٓا اِنَّ لَنَا لَاَجْرًا اِنْ كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ﴿١١٣﴾

109 - 117 దాని మీదట ఫిర్‌ఔన్ జాతి నాయకులు తమలో తాము అనుకున్నారు, 'ఈ వ్యక్తి నిస్సందేహంగా చెయ్యి తిరిగిన మాంత్రికుడు, మిమ్మల్ని మీ భూమి (దేశం) నుండి వెడలగొట్టాలని భావిస్తున్నాడు,[88] ఇక చెప్పండి, చెప్పేదేమిటో' అని. తరువాత వారంతా కలసి ఫిర్‌ఔన్‌కు ఇలా సలహా ఇచ్చారు, 'ఇతన్నీ, ఇతని సోదరుణ్ణీ వేచి ఉండమనండి, నగరాలన్నింటిలో వేగుల వాళ్ళను పంపి నిపుణుడయిన ప్రతి మాంత్రికుణ్ణీ మీ వద్దకు తీసుకు రమ్మనండి;[89] తదనుగుణంగా మాంత్రికులు ఫిర్‌ఔన్ వద్దకు వచ్చారు.

వారు అడిగారు, "మేము ఆధిక్యతను సాధిస్తే మాకు దాని ప్రతిఫలమయితే తప్పక లభిస్తుందిగా?" అని.

మార్చగలడా? ఈ ప్రశ్నలోని మొదటి అంశాన్ని నమ్మే వారు అద్భుతాలను అంగీకరించడం అసాధ్యం. ఎందుకంటే అద్భుతం అన్నది వారి దైవభావనకూ విశ్వభావనకూ సరిపడదు. ఇలాంటివారు ఖుర్‌ఆన్‌ని గురించి వ్యాఖ్యానాలు, వివరణలు చెప్పడం కన్నా దాన్ని పూర్తిగా తిరస్కరించడం మంచిది. ఎందు వల్లనంటే దివ్యఖుర్‌ఆన్ తన భావప్రకటనా పటిమనంతా, పైన ప్రస్తావించిన మొదటి దాన్ని తిరస్కరించడానికి, తరువాత ప్రస్తావించిన రెండవ దాన్ని నిరూపించడానికే వినియోగించింది. దీనికి భిన్నంగా, ఖుర్‌ఆన్ నిరూపణలకు తృప్తిచెంది రెండవ భావనను స్వీకరించే వ్యక్తికి, అద్భుతాన్ని అర్థం చేసుకోవడం, దాన్ని స్వీకరించడం ఏమంత కష్టం కాదు.

కాస్త ఆలోచించండి, పాములు నిత్యం పుట్టేరీతినే అవి పుట్టగల వని, మరోవిధంగా పామును పుట్టించడం దేవునికి అలవికాని పని అని ఎవరయినా విశ్వసించినట్లయితే అలాంటివారు, ఒక చేతికర్ర పాముగా మారిందని, తిరిగి ఆ పాము చేతికర్రగా మారిపోయిందని అంటే ఆ మాటను పూర్తిగా తిరస్కరిస్తారు. దీనికి భిన్నంగా ఒక జీవంలేని పదార్థం దైవాజ్ఞ మూలంగా జీవం పోసుకు వస్తుందని, దేవుడు ఏ పదార్థానికయినా ఎలాంటి జీవితాన్నయినా ప్రసాదించగలడని విశ్వసించేవారి పరిస్థితి వేరు. వారికి దేవుని ఆజ్ఞ వల్ల చేతి కర్ర పాముగా మారిపోవడం విచిత్రం కాదు. అలాగే కొన్ని జీవంలేని పదార్థాలు నిండి ఉండే గుడ్డులోపల ఆ దేవుని ఆజ్ఞ వల్లనే పాము రూపొందడ మయినా విచిత్రం కాదు. ఒక సంఘటన నిత్యం సంభవించడం చేతనూ మరో సంఘటన కేవలం మూడుమార్లు మాత్రమే సంభవించడం వల్లనూ పెద్ద వ్యత్యాసం ఏర్పడదు. ఇది ఒక సంఘటనను విచిత్రమయిందిగా మరొకదాన్ని విచిత్రంకానిది గాను చెయ్యగల వ్యత్యాసం కాదు.

88. ఇక్కడ ఒక ప్రశ్న ఉదయిస్తుంది. ఒక పాలిత జాతి వ్యక్తి ఎటువంటి సాధనా సంపత్తి లేకుండా అకస్మాత్తుగా లేచి ఫిర్‌ఔన్ లాంటి మహారాజు - సిరియా నుండి లిబియా వరకు, రోము సముద్ర తీరాల నుండి అబిసీనియా వరకు వ్యాపించిన మహా సామ్రాజ్యానికి కేవలం నిరంకుశ పాలకుడే కాదు, ఆరాధ్యుడయినటువంటి మహారాజు- దర్బారులో నిలబడి చేతికర్రను కొండ చిలువగా చేసినంత మాత్రాన ఆ మహా సామ్రాజ్యానికి ప్రమాదం ఎలా ఏర్పడుతుంది? ఈ ఒంటరి మనిషి ఈజిప్ట్ సామ్రాజ్య సింహాసనాన్ని పడగొట్టి పాలక వర్గంతోపాటు రాజవంశాన్నీ అధికారాన్నుండి తొలగించగలుగు తాడా? పైగా ఈ రాజకీయ విప్లవం ఉత్పన్నమయ్యే కారణ మేముందీ? ఈ వ్యక్తి కేవలం దైవదౌత్య ప్రకటనే చేశాడు, బనీఇస్రాయీల్ విడుదలను మటుకే కోరాడు, ఎలాంటి రాజకీయ చర్చనూ మొదలెట్టలేదే?

దీనికి సమాధానం ఏమిటంటే, మూసా(అ) చేసిన దైవదౌత్య ప్రకటనలోనే, ఆయన వాస్తవంగా జీవనవ్యవస్థను సంపూర్ణంగా మార్చదలిచారన్న భావం ఇమిడి ఉంది, అందులో దేశ రాజకీయ వ్యవస్థ కూడా తప్పనిసరిగా చేరి ఉంది. ఒక వ్యక్తి తనను తాను విశ్వప్రభువుకు ప్రతినిధిగా పరిచయం చేసుకోవడంతో అనివార్యంగా ఒక విషయం ముందుకు వస్తుంది- ఆయన మానవులను తనను మాత్రమే అనుసరించాలని కోరుతున్నా డన్నమాట. ఎందుకంటే విశ్వప్రభువు ప్రతినిధి ఎప్పుడూ ఇతరులను అనుసరించడానికి, పాలితుడయి జీవించడానికి రాడు, సదా అనుసరణీయుడుగా, పాలకునిగానే వస్తాడు. ఒక దైవతిరస్కారిని పాలనాధికారిగా స్వీకరించడం ఆయన దైవదౌత్య స్థాయికి పూర్తిగా విరుద్ధమయిన విషయం. ఈ కారణంగానే హజ్రత్ మూసా (అ) నోట దైవదౌత్య ప్రకటన వినగానే ఫిర్‌ఔన్, అతని పరిపాలనాధికారుల సమక్షంలో రాజకీయ, ఆర్థిక, నాగరిక విప్లవ ప్రమాదం మూర్తీభవించి వచ్చి నిలిచింది. పోతే హజ్రత్ మూసా (అ) ప్రకటనకు ఇంత ప్రాముఖ్యం ఎందుకు ఇచ్చినట్లు - అదీ ఆయన వెంట కేవలం ఒక్క సోదరుడు, పాముగా మారే చేతి కర్ర, ఒక మెరిసే చెయ్యి తప్ప మరో సహాయకుడు, సహకారి, ఆయన నియామకానికి మరే గుర్తూ లేని పరిస్థితిలో? దీనికి నా దృష్టిలో రెండు పెద్ద కారణా లున్నాయి. ఒకటి, హజ్రత్ మూసా(అ) వ్యక్తిత్వం గురించి ఫిర్‌ఔన్, అతని సభాసదులకు బాగా తెలుసు. ఆయన పరిశుద్ధ స్థిర చరిత్ర, ఆయనలోని అసాధారణ సామర్థ్యం, పుట్టుకతో వచ్చిన నాయకత్వ లక్షణాలు, పరిపాలనా పటిమ, ఇవన్నీ అందరికీ తెలుసు. తల్ముద్, యూసీఫోస్ ఉల్లేఖనాలు నిజమయినట్లయితే ఈ సహజమయిన శక్తి సామర్థ్యాలతోపాటు హజ్రత్ మూసా (అ) ఫిర్‌ఔన్ ఇంట రాజకుటుంబంలోని వ్యక్తులకు లభించే విభిన్న శాస్త్రాలు, కళలు, పరిపాలన పటిమ, సేనా నాయకత్వం ఇత్యాది వాటికి సంబంధించిన బోధనా శిక్షణల్ని కూడా గడించారు. రాకుమారునిగా అలరారిన కాలంలో అబిసీనియా దండయాత్రలో పాల్గొని ఆయన తనను తాను ఒక సమర్థుడయిన జనరల్‌గా కూడా నిరూపించు కున్నారు. మరేవయిన బలహీనతలు, రాజ భవనాలలో పెరగడం వల్లనూ, ఫిర్‌ఔన్ రాజ్యవ్యవస్థలో నాయకత్వ బాధ్యతలు నిర్వహించడం వల్లనూ ఆయనలో పొడసూపి ఉన్నట్లయితే, మద్‌యన్ ప్రాంతంలో ఎనిమిది, పదేళ్ళపాటు ఎడారి జీవితం గడిపి మేకల్ని మేపడం చేత అవి కూడా దూరమయి పోయాయి. ఇప్పుడు ఫిర్‌ఔన్ దర్బారులో ప్రౌఢ వయస్కుడు, గంభీర స్వభావుడు, సాధుగుణ శీలుడు, రాచరీవి ఉట్టిపడే మూసా(అ) దైవదౌత్య ప్రకటన చేస్తూ నిలబడ్డారు. అతని మాటను ఆషామాషీగా పరిగణించి వదలివెయ్యడానికి ఎట్టి పరిస్థితిలోనూ సాధ్యపడదు. రెండవ కారణం ఏమిటంటే, చేతి కర్ర, మెరిసే చెయ్యి నిదర్శనాలు చూసి ఫిర్‌ఔన్, అతని సభాసదులు భయా క్రాంతులయ్యారు. నిజంగానే ఏదో అసాధారణ శక్తి ఈ వ్యక్తి వెనకాల ఉండటం వల్లనే ఇదంతా సాధ్యమయిందని వారికి దాదాపు పూర్తి నమ్మకం కుదిరింది. వారు హజ్రత్ మూసా(అ)ని మాంత్రికుడని అనడం, ఆ తరువాత ఈయన తమను ఆ భూభాగాన అధికారం నుండి తొలగించ కోరుతున్నాడనే ఆశంకను వ్యక్తం చెయ్యడం పరస్పర విరుద్ధమయిన అంశాలు. ఇది, దైవదౌత్యం తొల్దొలి ప్రదర్శన వల్లనే వారిలో పుట్టుకు వచ్చిన తత్తర పాటుకు తార్కాణం. వారు నిజంగానే హజ్రత్ మూసా(అ)ను మాంత్రికుడు అని అనుకుని ఉంటే ఆయన రాజకీయ విప్లవం తెస్తాడన్న భయం వారికి కలిగేదికాదు. ఎందుకంటే మంత్రతంత్రాల ఆధారంగా ప్రపంచంలో ఎన్నడూ ఏ రాజకీయ విప్లవమూ సంభవించలేదు.

89. ఫిర్‌ఔన్ సభాసదుల ఈ మాటవల్ల, దైవ నిదర్శనానికీ, ఇంద్రజాలానికీగల ప్రత్యేక వ్యత్యాస భావన వారి ఆంతర్యంలో అతి స్పష్టంగా ఉందన్న విషయం ప్రస్ఫుట మవుతోంది. దైవిక నిదర్శనం వల్ల వాస్తవికమయిన పరివర్తనం జరుగుతుందని, ఇంద్రజాలం కేవలం చూపును, మనసును మటుకే ప్రభావితం చేసి వస్తువుల్లో ప్రత్యేకమయిన మార్పు వచ్చినట్టు భ్రమ మాత్రమే కల్పిస్తుందని వారికి బాగా తెలుసు. ఈ కారణంగానే హజ్రత్ మూసా (అ) దైవదౌత్య ప్రకటనను ఖండించడానికి ఈ వ్యక్తి మాంత్రికుడని వారు అన్నారు. అంటే దైవిక నిదర్శనంగా నమ్మడానికి చేతికర్ర నిజంగా పాముగా మారలేదని, అది పాము అయినట్లు మాత్రం అగుపించిందని, ఇది ప్రతి మాంత్రికుడూ

قَالَ نَعَمْ وَإِنَّكُمْ لَمِنَ الْمُقَرَّبِينَ ﴿١١٤﴾ قَالُوا يَا مُوسَىٰ إِمَّا أَنْ تُلْقِيَ وَإِمَّا أَنْ نَكُونَ نَحْنُ
الْمُلْقِينَ ﴿١١٥﴾ قَالَ أَلْقُوا ۖ فَلَمَّا أَلْقَوْا سَحَرُوا أَعْيُنَ النَّاسِ وَاسْتَرْهَبُوهُمْ وَجَاءُوا بِسِحْرٍ
عَظِيمٍ ﴿١١٦﴾ وَأَوْحَيْنَا إِلَىٰ مُوسَىٰ أَنْ أَلْقِ عَصَاكَ ۖ فَإِذَا هِيَ تَلْقَفُ مَا يَأْفِكُونَ ﴿١١٧﴾
فَوَقَعَ الْحَقُّ وَبَطَلَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿١١٨﴾ فَغُلِبُوا هُنَالِكَ وَانْقَلَبُوا صَاغِرِينَ ﴿١١٩﴾
وَأُلْقِيَ السَّحَرَةُ سَاجِدِينَ ﴿١٢٠﴾ قَالُوا آمَنَّا بِرَبِّ الْعَالَمِينَ ﴿١٢١﴾ رَبِّ مُوسَىٰ وَهَارُونَ ﴿١٢٢﴾

ఫిర్‌ఔన్, "అవును, అంతేకాదు, మీరు మా సన్నిధానంలో సన్నిహితులవుతారు" అని బదులిచ్చాడు.

తరువాత వారు మూసాని, "నీవు వేస్తావా, లేదా మమ్మల్ని వెయ్యమంటావా?" అని అడిగారు.

మూసా, "మీరే వెయ్యండి" అని బదులిచ్చాడు.

వారు తమ మంత్రజాలాన్ని అలా వేసి, కళ్ళకు మాయ చేశారు. గుండెల్లో భయం నింపారు, గొప్ప మాయాజాలాన్నే తీసుకు వచ్చారు.

తన చేతికర్రను వెయ్యమని మూసాకు మేము సంజ్ఞ చేశాము. అతను అలా వేశాడో లేదో క్షణాల్లో అది వారి బూటకపు మాయాజాలాన్నంతా మ్రింగివేయసాగింది.[90]

118 - 122 ఈ విధంగా సత్యం సత్యంగా నిర్ధారితమయింది. వారు కల్పించిందల్లా మిథ్యగానే ఉండిపోయింది. ఫిర్‌ఔన్, అతని సహచరులు పోటీలో అందరి సమక్షాన పరాజయం పాలయ్యారు. (గెలుపొందడానికి బదులు) కడు హీనంగా పరాభవం పాలయి వెనుతిరిగారు. ఇక మాంత్రికులనయితే ఏదోశక్తి లోపలినుంచి ప్రేరేపించి సజ్దాలో పడవేసింది. వారిలా పలికారు, "మేము విశ్వసించాము - నిఖిల జగతి ప్రభువును, మూసా, హారూన్‌లు విశ్వసించే ప్రభువును."[91]

చేసేదే అని వారి భావం. అందువల్లనే వారు, దేశంలోని నిపుణులయిన ఇంద్రజాలికుల్ని పిలిపించాలని సలహా ఇచ్చారు. వారి చేత కర్రలు, త్రాళ్ళను పాములుగా మార్చి జనులకు చూపిస్తే సామాన్య ప్రజల్లో ప్రవక్త చూపెట్టిన ఈ అద్భుతం వల్ల ఏర్పడిన భయభావం పూర్తిగా తొలగకపోయినా కనీసం అనుమానాస్పదంగా మారుతుందని ఆశించారు.

90. మాంత్రికులు పడేసిన కర్రలు, త్రాళ్ళు పాములయి, కొండ చిలువలయి పోగా వాటిని మూసా (అ) చేతికర్ర మ్రింగేసిందని భావించడం సరయినది కాదు. కుర్‌ఆన్ ప్రకారం ఆ చేతికర్ర పాముగా మారి వారు కల్పించిన ఆ మాయను మ్రింగివెయ్యడం మొదలెట్టింది. దీనివల్ల ఈ పాము తిరిగిన చోటల్లా కర్రలూ త్రాళ్ళూ పాములుగా మారినట్టు చూపెట్టిన ఇంద్రజాల ప్రభావం సమసిపోసాగిందని అతి స్పష్టంగా తెలుస్తోంది. అది ఒక్క చుట్టు చుట్టేసి వచ్చేటప్పటికి ప్రతి కర్ర కర్రగాను, ప్రతి త్రాడు త్రాడుగాను మారిపోయింది. (వివరాలకు చూడండి, తాహా సూరా; పాదసూచిక:42)

91. ఈ విధంగా ఫిర్‌ఔన్ పరివారం పన్నాగాన్ని అల్లాహ్ వారి పైన్నే త్రిప్పికొట్టాడు. వారు దేశంలోని నిపుణులయిన ఇంద్ర

قَالَ فِرْعَوْنُ اٰمَنْتُمْ بِهٖ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۭ اِنَّ هٰذَا لَمَكْرٌ مَّكَرْتُمُوْهُ فِي الْمَدِيْنَةِ
لِتُخْرِجُوْا مِنْهَآ اَهْلَهَا ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ۝ لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ وَاَرْجُلَكُمْ مِّنْ
خِلَافٍ ثُمَّ لَاُصَلِّبَنَّكُمْ اَجْمَعِيْنَ ۝ قَالُوْٓا اِنَّآ اِلٰى رَبِّنَا مُنْقَلِبُوْنَ ۝ وَمَا تَنْقِمُ مِنَّآ
اِلَّآ اَنْ اٰمَنَّا بِاٰيٰتِ رَبِّنَا لَمَّا جَاۗءَتْنَا ۭ رَبَّنَآ اَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَّتَوَفَّنَا مُسْلِمِيْنَ ۝ ع

123 - 124 ఫిర్‌ఔన్ గద్దించాడు, "మీరు ఇతన్ని విశ్వసించారా? నేను మీకు దీనికి అనుమతించక మునుపే! నిస్సంకోచంగా ఇది ఏదో పెద్ద కుతంత్రం! ఈ రాజధానిలో దాని పాలకుల్ని అధికారం నుండి తొలగించడానికి మీరంతా ఇది చేశారు. సరే, ఇక దీని పరిణామమూ మీకు ఇప్పుడే తెలిసిపోతుంది. నేను మీ చేతుల్నీ కాళ్ళనూ భిన్న దిశల నుండి నరకించి వేస్తాను. ఆ తరువాత మిమ్మల్ని అందరినీ శిలువ నెక్కిస్తాను".

125-126 వారు సమాధానంగా చెప్పారు, "కడకు మేము మరలవలసింది మా ప్రభువు వైపునకే. నీవు మాపై పగ తీర్చుకోవడానికి కారణం, మా ప్రభువు నిదర్శనాలు మా సమక్షంలోకి వచ్చినప్పుడు మేము వాటిని అంగీకరించడం తప్ప మరొకటికాదు. మా ప్రభూ! మాకు సహనాన్ని పుష్కలంగా ప్రసాదించు, మమ్మల్ని నీ ఆజ్ఞాపాలకులయిన ముస్లిములుగానే ప్రపంచం నుండి తీసుకువెళ్ళు."[92] ع 14

జాలికుల్ని పిలిపించి, సామాన్య ప్రజలకు మూసా (అ) మాంత్రికుడన్న నమ్మకం కలిగించడానికి లేదా కనీసం మూసా(అ)ను గురించి అనుమానం సృష్టించడానికి బహిరంగ ప్రదర్శన ఏర్పాటు చేశారు. కాని ఈ పోటీకి వారు పిలిపించిన నిపుణులైన మాంత్రికులు, పరాజయం పాలయిన తరువాత హఠాత్తు మూసా ప్రదర్శించేది ఇంద్రజాలం ఎంత మాత్రం కాదని, నిస్సందేహంగా అది విశ్వ ప్రభువు మహిమే అని, దాని సమక్షంలో ఏ ఇంద్ర జాలమూ నిలువజాలదని ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. మంత్ర విద్యను మాంత్రికులకన్నా అధికంగా అర్థం చేసుకోగల వారెవరు? వారు, తమ అనుభవాన్ని, జరిగిన పరీక్షలను పురస్కరించుకుని అది ఇంద్రజాలం కాదని సాక్ష్యమిచ్చినప్పుడు అంతా తేలిపోయింది. ఇక మూసా (అ) కేవలం ఒక మాంత్రికుడన్న విషయం పట్ల దేశ ప్రజలను నమ్మింపజెయ్యడం ఫిర్‌ఔన్, అతని పరివార జనానికి అసాధ్యమయిపోయింది.

92. ఎత్తుగడ ఫలించకపోవడాన్ని గమనించిన ఫిర్‌ఔన్, చివరి ఎత్తుగా ఈ వ్యవహారాన్నంతటినీ మూసా, మాంత్రికుల ఉమ్మడి కుట్రగా అభివర్ణించాడు. తరువాత మాంత్రికులకు శారీరక హింస, మృత్యుదండనల బెదిరింపులతో సత్కరించి, వారిచేత తన ఈ నిందను ఒప్పించాలని చూశాడు. కాని ఈ ఎత్తు కూడా బెడిసికొట్టింది. మాంత్రికులు ఏ శిక్షకయినా సిద్ధమయి, తాము మూసా (అ)ను విశ్వసించడం కుట్రవల్ల కాదని, అది నిజమయిన సత్య స్వీకారఫలమని నిరూపించారు. ఇక ఫిర్‌ఔన్‌కు మరో మార్గం మిగులలేదు. సత్యం, న్యాయాల నాటకం మానేసి, నేరుగా అన్యాయం, దౌర్జన్యాలకు పాల్పడనారంభించడం తప్ప గత్యంతరం లేకపోయింది.

ఇక్కడ మరో విషయం కూడా గమనార్హమయింది. విశ్వాసం ఆ మాంత్రికుల ఆంతర్యంలో మహత్తరమయిన పరివర్తనను తీసుకు వచ్చింది. కొన్ని క్షణాల క్రితమే ఈ ఇంద్రజాలికులలో అల్పబుద్ధి కానవచ్చింది. వారు తమ పూర్వీకుల మతానికి మద్దతుగా బయల్దేరి వచ్చారు. తమ ధర్మాన్ని మూసా(అ) దాడి నుండి రక్షించుకుంటే ఏలిన వారు తమను బహుమానాలతో సత్కరిస్తారన్న హామీ పొందారు. కాని ఇప్పుడు విశ్వాస సౌభాగ్యం

وَقَالَ الْمَلَأُ مِنْ قَوْمِ فِرْعَوْنَ أَتَذَرُ مُوسَىٰ وَقَوْمَهُ لِيُفْسِدُوا فِي الْأَرْضِ وَيَذَرَكَ
وَآلِهَتَكَ ۚ قَالَ سَنُقَتِّلُ أَبْنَاءَهُمْ وَنَسْتَحْيِي نِسَاءَهُمْ ۚ وَإِنَّا فَوْقَهُمْ قَاهِرُونَ ﴿١٢٧﴾ قَالَ مُوسَىٰ
لِقَوْمِهِ اسْتَعِينُوا بِاللَّهِ وَاصْبِرُوا ۖ إِنَّ الْأَرْضَ لِلَّهِ يُورِثُهَا مَنْ يَشَاءُ مِنْ عِبَادِهِ ۖ
وَالْعَاقِبَةُ لِلْمُتَّقِينَ ﴿١٢٨﴾ قَالُوا أُوذِينَا مِنْ قَبْلِ أَنْ تَأْتِيَنَا وَمِنْ بَعْدِ مَا جِئْتَنَا ۚ
قَالَ عَسَىٰ رَبُّكُمْ أَنْ يُهْلِكَ عَدُوَّكُمْ وَيَسْتَخْلِفَكُمْ فِي الْأَرْضِ فَيَنْظُرَ كَيْفَ تَعْمَلُونَ ﴿١٢٩﴾ ع ۱۵

127 ఫిర్‌ఔన్‌ని అతని జాతి నాయకులు ప్రశ్నించారు, "నీవు మూసాను, అతని జాతిని ఇట్టే వదలిపెడతావా – దేశంలో అల్లకల్లోలం సృష్టించడానికి, నిన్నూ నీ ఆరాధ్యదైవాల ఆరాధనను మానుకోవడానికి?" అని. దానికి ఫిర్‌ఔన్ ఇలా బదులిచ్చాడు, "నేను వారి మగపిల్లల్ని చంపిస్తాను, వారి ఆడకూతుళ్ళను బ్రతుకనిస్తాను.[93] మా అధికారపు పట్టు వారి మీద చాలా బలంగా ఉంది."

128 – 129 మూసా తన జాతి ప్రజలకు ఇలా బోధించాడు, "అల్లాహ్‌ను సహాయం అర్థించండి, సహనం వహించండి, ధరిత్రి అల్లాహ్‌కు చెందినది. తన దాసుల్లో తాను కోరిన వారిని దానికి వారసులుగా చేస్తాడు. ఇంతకు అంతిమ విజయం మటుకు ఆయనకు భయపడుతూ వ్యవహరించే వారికే లభిస్తుంది". అతని జాతి వారు, "నీవు రాక మునుపు కూడా మాకు పీడన తప్పలేదు, ఇప్పుడు నీవు వచ్చినప్పటికీ మేము పీడనకు గురవుతూనే ఉన్నాము" అని వాపోయారు. ఆయన సమాధానంగా, "మీ ప్రభువు మీ శత్రువును సంహరించి మీకు భువిలో ప్రాతినిధ్యాన్నిచ్చే సమయం దగ్గరలోనే ఉంది. అప్పుడు మీరు ఎలా ఆచరిస్తారో ఆయన చూస్తాడు" అని పలికాడు. (ع 15)

ప్రాప్తంకాగానే వారి సత్యప్రేమ, సంకల్పబలిమి ఎంతగానో ఎదిగాయి. కొన్నిక్షణాల ముందు ఏ రాజు సమక్షంలో పేరాశతో మోకరిల్ల సిద్ధమయ్యారో ఇప్పుడు అతని పెద్దరికాన్ని, బలాధిక్య తను కాలరాయడానికి సమాయత్తమవుతున్నారు, అతని బెదిరింపుల్నికాదని, అత్యంత కఠోర శిక్షల్ని అనుభవించడానికి కూడా వెనుకాడటం లేదు. కాని తమకు అవగతమయిన సత్యాన్ని వదలుకోవడానికి సిద్ధంగా లేరు.

93. ఇక్కడ ఒక విషయం విశదం కావాలి. హజ్రత్ మూసా (అ) పుట్టుకకు ముందు రెండవ రామసీస్ హయాంలో పీడన కాలం ఒకటి మొదలయింది. ఇక హజ్రత్ మూసా(అ) ప్రభవన తరువాత ప్రారంభమయిన ఈ పీడనకాలం రెండవది. ఈ రెండు కాలాలలోనూ సమానంగా సంభవించిన ఘోరం ఒకటుంది. బనీ ఇస్రాయీల్ మగసంతానాన్ని ఫిర్‌ఔనీయులు సంహరించే వారు, ఆడ సంతానాన్ని వదలివేసేవారు. ఈ విధంగా క్రమంగా వారి వంశావళి అంతమయిపోయి ఆ జాతి ఇతర జాతుల్లో లీనమయిపోవాలన్నది పథకం. క్రీ.శ.1896లో ఈజిప్ట్ పురావస్తు త్రవ్వకాలలో ప్రాప్తమయింది, బహుశా ఈ కాలానికి చెందిన శిలా ఫలకమే కావచ్చు. అందులో ఫిర్‌ఔన్ మన్ ఫితాహ్ తాను సాధించిన మహత్కార్యాలను, విజయాలను ప్రస్తావించిన తరువాత "ఇంకా ఇస్రాయీల్‌ని పూర్తిగా నిర్మూలించడం జరిగింది. దాని విత్తనం ఒకటి కూడా మిగుల లేదు" అని వ్రాయించాడు. (వివరాలకు చూడండి, అల్ మూ'మిన్ : 25)

وَلَقَدْ اَخَذْنَآ اٰلَ فِرْعَوْنَ بِالسِّنِيْنَ وَنَقْصٍ مِّنَ الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ﴿١٣٠﴾
فَاِذَا جَآءَتْهُمُ الْحَسَنَةُ قَالُوْا لَنَا هٰذِهٖ ۚ وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌ يَّطَّيَّرُوْا بِمُوْسٰى وَمَنْ
مَّعَهٗ ۭ اَلَآ اِنَّمَا طٰۗىِٕرُهُمْ عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿١٣١﴾ وَقَالُوْا مَهْمَا تَاْتِنَا
بِهٖ مِنْ اٰيَةٍ لِّتَسْحَرَنَا بِهَا ۙ فَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِيْنَ ﴿١٣٢﴾ فَاَرْسَلْنَا عَلَيْهِمُ الطُّوْفَانَ وَالْجَرَادَ
وَالْقُمَّلَ وَالضَّفَادِعَ وَالدَّمَ اٰيٰتٍ مُّفَصَّلٰتٍ فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا
مُّجْرِمِيْنَ ﴿١٣٣﴾ وَلَمَّا وَقَعَ عَلَيْهِمُ الرِّجْزُ قَالُوْا يٰمُوْسَى ادْعُ لَنَا رَبَّكَ بِمَا عَهِدَ عِنْدَكَ ۚ
لَىِٕنْ كَشَفْتَ عَنَّا الرِّجْزَ لَنُؤْمِنَنَّ لَكَ وَلَنُرْسِلَنَّ مَعَكَ بَنِيْٓ اِسْرَاۗءِيْلَ ﴿١٣٤﴾

130 - 137 మేము ఫిర్‌ఔన్ జాతి ప్రజల్ని ఏళ్ళతరబడి కరవుకు, ఫలసాయం కొరతకు గురి చేశాము – అప్పటికయినా వారు బుద్ధితో మెలుగుతారేమోనని. కాని వారేమో మంచి రోజులు వస్తే 'ఇదంతా మా యోగ్యతవల్లనే' అని అనుకునేవారు, చెడ్డ రోజులు వస్తే మూసా, అతని సహచరులను తమ పాలిట అపశకునాలుగా భావించేవారు. వాస్తవంగా వారి దౌర్భాగ్యమయితే అల్లాహ్ అధీనంలోనే ఉంది. కాని వారిలో చాలా మంది జ్ఞానహీనులు. వారు మూసాకు, "నీవు మమ్మల్ని భ్రమలో పడవెయ్యడానికి ఏ నిదర్శనాన్ని తీసుకువచ్చినా మేము నీ మాటను నమ్మబోవడం లేదు."[94] అని చెప్పారు. కడకు మేము వారి మీదికి తుఫాను పంపాము[95], మిడతలదండులు వదిలాము, చీడ వ్యాపింప జేశాము[96], కప్పలు తెప్పలుగా పుట్టించాము, రక్తం కురిపించాము – ఈ నిదర్శనాలన్నీ వేర్వేరుగా ప్రదర్శింపజేశాము. కాని వారు దురహంకారానికే పాల్పడ్డారు, వారు మహాపరాధులు. వారిపైన ఏదయినా విపత్తు వచ్చిపడితే, "మూసా, నీకు నీ ప్రభువు ఇచ్చిన హోదాను పురస్కరించుకుని మా కోసం ప్రార్థన చెయ్యి, ఇక ఈసారికి నీవు మా నుండి ఈ విపత్తును తొలగించినట్లయితే మేము నీ మాటను ఒప్పుకుంటాము, బనీ ఇస్రాయీల్‌ని నీ వెంట పంపించి వేస్తాము" అని అంటారు.

94. ఇది మొండితనం, మూఢత్వపు మాటకారితనం. లేకపోతే ఫిర్‌ఔన్ దర్బారీ నాయకులు, ఒక విషయం ఇంద్రజాల ఫలం కాదని తమకు బాగా తెలిసినా దాన్ని ఇంద్రజాలమని అంటారా! దేశం మొత్తాన కరవు ఏర్పడటం, భూ ఉత్పత్తులు నిరంతరం తగ్గుముఖం పట్టడం, ఇంద్రజాలం వల్ల సాధ్యమవుతుందని తెలివిలేని వాడు కూడా నమ్మడు. ఈ కారణంగానే ఖుర్‌ఆన్ ఇలా అంటుంది: "మా నిదర్శనాలు కళ్ళ ఎదుట రాగానే వారు, 'ఇది స్పష్టమయిన ఇంద్రజాలం' అని అన్నారు. వాస్తవంగా వారు లోలోనే (నిజాన్ని) స్వీకరించినప్పటికీ కేవలం దౌష్ట్యం, దుర్మార్గాల కారణంగా వాటిని తిరస్కరించారు." (అన్‌నమ్ల్: 13,14)

95. బహుశా పెద్ద గాలివానయి ఉంటుంది, అందులో వడగళ్ళు కూడా కురిసి ఉంటాయి. తుఫాను ఎన్ని విధాలుగానయినా వచ్చే అవకాశాలున్నా, బైబిల్‌లో మంచురాళ్ళ తుఫాన్ ప్రస్తావన ఉందిగనక మేము ఆ భావానికే ప్రాధాన్యతనిస్తాము.

فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ الرِّجْزَ إِلَىٰ أَجَلٍ هُم بَٰلِغُوهُ إِذَا هُمْ يَنكُثُونَ ﴿١٣٥﴾ فَٱنتَقَمْنَا مِنْهُمْ
فَأَغْرَقْنَٰهُمْ فِى ٱلْيَمِّ بِأَنَّهُمْ كَذَّبُوا۟ بِـَٔايَٰتِنَا وَكَانُوا۟ عَنْهَا غَٰفِلِينَ ﴿١٣٦﴾ وَأَوْرَثْنَا
ٱلْقَوْمَ ٱلَّذِينَ كَانُوا۟ يُسْتَضْعَفُونَ مَشَٰرِقَ ٱلْأَرْضِ وَمَغَٰرِبَهَا ٱلَّتِى بَٰرَكْنَا فِيهَا ۖ
وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ ٱلْحُسْنَىٰ عَلَىٰ بَنِىٓ إِسْرَٰٓءِيلَ ۛ بِمَا صَبَرُوا۟ ۖ وَدَمَّرْنَا مَا كَانَ يَصْنَعُ ع ١٥
فِرْعَوْنُ وَقَوْمُهُۥ وَمَا كَانُوا۟ يَعْرِشُونَ ﴿١٣٧﴾ وَجَٰوَزْنَا بِبَنِىٓ إِسْرَٰٓءِيلَ ٱلْبَحْرَ فَأَتَوْا۟
عَلَىٰ قَوْمٍ يَعْكُفُونَ عَلَىٰٓ أَصْنَامٍ لَّهُمْ ۚ قَالُوا۟ يَٰمُوسَى ٱجْعَل لَّنَآ إِلَٰهًا كَمَا لَهُمْ ءَالِهَةٌ ۚ
قَالَ إِنَّكُمْ قَوْمٌ تَجْهَلُونَ ﴿١٣٨﴾ إِنَّ هَٰٓؤُلَآءِ مُتَبَّرٌ مَّا هُمْ فِيهِ وَبَٰطِلٌ مَّا كَانُوا۟ يَعْمَلُونَ ﴿١٣٩﴾

కాని ఎట్టి పరిస్థితిలోనూ వారు చేరగల నిర్ణీతకాలానికి మేము ఆ శిక్షను తొలగించి వేయగా వెంటనే వారు తమ మాటను దాటవేసేవారు. అప్పుడు మేము వారిమీద ప్రతీకారం తీర్చుకున్నాము, వారిని సముద్రంలో ముంచివేశాము. ఎందువల్లనంటే వారు మా నిదర్శనాలను తిరస్కరించారు, వాటిపట్ల అలక్ష్యంగా వ్యవహరించారు. వారి స్థానే అణచివేతకు లోనయి బలహీనపరచబడిన వారిని మేము సకల శుభాలతో సుసంపన్నం చేసిన భూభాగపు తూర్పు పడమరలకు వారసులుగా చేశాము.[97] ఈ విధంగా బనీ ఇస్రాయీల్ పట్ల నీ ప్రభువు చేసిన శుభ వాగ్దానం, వారు సహనం పాటించినందు వల్ల నెరవేరింది; ఇంకా ఫిర్‌ఔన్, అతని జాతి ప్రజలు కట్టుకున్న వాటినీ, ఎత్తుగా లేవనెత్తిన వాటినీ సర్వనాశనం చేశాము.

138 - 141 బనీ ఇస్రాయీల్‌ని మేము సముద్రం దాటించాము. తరువాత వారు బయలుదేరి, తమ దేవతా విగ్రహాలను కొన్నింటిని అత్యంత భక్తీ శ్రద్ధలతో పూజించే ఒక ప్రజ వద్దకు చేరారు. అప్పుడు వారు, "మూసా మా కొరకు కూడా వీరి దేవతల్లాంటి ఒక వేలుపును చేసి పెట్టు"[98] అని అడిగారు. మూసా, "మీరు అతి మూర్ఖంగా మాట్లాడుతున్నారు, వీరు అనుసరిస్తున్న విధానం నాశనమయ్యే విధానం, వీరు ఆచరిస్తున్నదంతా అసాంతం అనర్థదాయకం" అని అన్నాడు.

96. మూలంలో قُمَّل **'కుమ్మల్'** అనే పద ప్రయోగముంది. దానికి ఎన్నో అర్థాలున్నాయి, పేలు, చిన్న ఈగ, చిన్న మిడత, దోమ, చీడ వగైరా. బహుశా ఈ సమగ్ర పదాన్ని ప్రయోగించడానికి కారణం, ఒకేసారి పేలూ దోమలు మనుషులపైనా, చీడ పురుగులు ధాన్యాగారాలపైనా దాడిచేసి ఉంటాయి, (పోల్చి చూడండి, బైబిల్ -నిర్గమ కాండము: 7-12; ఖుర్‌ఆన్ అవగాహనం అజ్జుఖ్‌రుఫ్: పాదసూచిక-43)

97. అంటే బనీ ఇస్రాయీల్‌ని పాలస్తీనా భూభాగానికి వారసులుగా చేశాము అని అర్థం. కొందరు దీన్నిబట్టి, బనీ ఇస్రాయీల్‌ని ఈజిప్ట్‌కే నాయకులుగా చెయ్యడం జరిగిందని భావించారు. కాని ఈ భావాన్ని స్వీకరించడానికి ఖుర్‌ఆన్‌లోని విశదమయిన సూచనలు ఏవీ లేవు. చరిత్ర, పురావస్తు నిదర్శనాలు ఎలాంటి నిరూపణనూ చూపడంలేదు. అందువల్ల ఈ అర్థం స్వీకారయోగ్యం కాదు. '(చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం అల్ కహ్ఫ్: పాదసూచిక 57; అష్ ఘూఅరా: పాదసూచిక: 45)

قَالَ اَغَيْرَ اللّٰهِ اَبْغِيْكُمْ اِلٰهًا وَّهُوَ فَضَّلَكُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿١٤٠﴾ وَاِذْ
اَنْجَيْنٰكُمْ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ سُوْٓءَ الْعَذَابِ ۚ يُقَتِّلُوْنَ اَبْنَآءَكُمْ
وَيَسْتَحْيُوْنَ نِسَآءَكُمْ ۭ وَفِيْ ذٰلِكُمْ بَلَآءٌ مِّنْ رَّبِّكُمْ عَظِيْمٌ ﴿١٤١﴾ ع ۱۶

ఇంకా ఇలా అన్నాడు, "అల్లాహ్‌ను కాదని మరేదయినా దేవతను నేను మీ కొరకు అన్వేషించనా? వాస్తవంగా ఆ అల్లాహ్ మాత్రమే ప్రపంచ ప్రజలందరిపైనా మీకు మహత్తునిచ్చిన వాడు. (అల్లాహ్ ఏమంటున్నాడో తెలుసా) ఆ సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు మేము ఫిర్‌ఔన్ జనుల బారి నుండి మీకు విముక్తిని కలిగించాము, వారు మిమ్మల్ని కఠిన యాతనకు గురిచేసి ఉంచేవారు, మీ కుమారుల్ని సంహరించేవారు, మీ స్త్రీలను బ్రతకనిచ్చేవారు. ఇందులో మీకు మీ ప్రభువు పెట్టిన ఎంతో కఠిన పరీక్ష ఇమిడి ఉండింది." ع16

98. బనీ ఇస్రాయీల్ వారు ఎర్రసముద్రాన్ని దాటిన స్థలం బహుశా నేటి సూయెజ్, ఇస్మాయీలీయా మధ్యన ఏదో చోటయి ఉంటుంది. ఇక్కడి నుండి తీరం వెంటా బయల్దేరి వీరు సినాయ్ ద్వీపకల్పం దక్షిణానికి వెళ్ళారు. ఆ కాలంలో సినాయ్ ద్వీపకల్పం పశ్చిమ, ఉత్తర భాగం ఈజిప్ట్ సామ్రాజ్యంలోని అంతర్భాగమే. దక్షిణాన నేటి 'తూర్' నగరం, 'అబూజనీమ' మధ్యన రాగి, మైలతుత్తం గనులుండేవి. వీటి వల్ల ఈజిప్ట్ ప్రజలకు బాగా ప్రయోజనం కలిగేది. ఈ గనుల రక్షణ కోసం ఈజిప్ట్ పరిపాలకులు కొన్ని చోట్ల సైనిక స్థావరాలు నిర్మించారు. వీటిలోని ఒక స్థావరం 'మఫ్‌కా' అనే చోట ఉండేది. అక్కడ ఈజిప్ట్ ప్రజల మహాదేవాలయం ఉండేది. దాని శిథిలాలు ద్వీపకల్పం ఈశాన్య ప్రాంతంలో నేటికీ కానవస్తాయి. దీనికి దగ్గరనే మరో చోట 'సామ్' జాతుల 'చంద్రదేవత' మందిరం ఉండేది. బహుశా ఈ ప్రాంతాలను దాటివెడుతూ ఉండగానే, ఈజిప్ట్ ప్రజల దాస్యం వల్ల వారి ప్రభావానికి లోనయిన బనీ ఇస్రాయీల్ ఒక కాల్పనిక దైవం కావాలని కోరి ఉంటుంది.

ఈజిప్ట్‌లో ఉన్నప్పుడు బనీ ఇస్రాయీల్‌ని బానిసత్వపుబుద్ధి ఎంతగా దిగజార్చిందో, ఊహించడానికి ఒక్క విషయం చాలు. ఈజిప్ట్ వదలి వచ్చిన 70 ఏళ్ళ తరువాత హజ్రత్ మూసా (అ) స్థానానికి వారసుడు నూను కుమారుడు యెహూషువ, బనీ ఇస్రాయీల్ జన సామాన్యాన్ని ఒక బహిరంగ సభలో సమావేశ పరచి చేసిన అంతిమ ప్రసంగంలో, వారిని ఉద్దేశించి ఇలా అన్నాడు:

"...కాబట్టి మీరు యెహోవా యందు భయభక్తులుగలవారై, ఆయనను నిష్కపటముగాను సత్యముగాను సేవించుచు, మీ పితురులు నది అద్దరిని ఐగుప్తులోని సేవించిన దేవతలను తొలగద్రోసి యెహోవానే సేవించుడి యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవని సేవించెదరో, ..నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింపకోరు కొనినను నేనును నా యింటి వారును యెహోవాను సేవించెదము." (యెహోషువ 24 : 14-15)

దీన్నిబట్టి ఆ జాతి, హజ్రత్ మూసా (అ) క్రింద నలభయ్యేళ్ళ కాలం, హజ్రత్ యూషా' క్రింద 28 ఏళ్ళ కాలం గడిపి, వారు గరపిన శిక్షణ, మార్గదర్శకత్వాల్లో జీవితం సాగించినప్పటికీ, ఈజిప్టు ఫిర్‌ఔన్ల బానిసత్వపు కాలంలో, అణువణువునా జీర్ణించుకుపోయిన ప్రభావాల నుండి ఆ జాతి విముక్తి పొందలేదని ద్యోతకమవుతోంది. అలాంటప్పుడు, ఈజిప్ట్ నుండి వెలుపలికి రాగానే ఎదురుగా కనబడ్డ విగ్రహాలయాన్ని చూసి, చెడిపోయిన ఆ ముస్లిములు అనేకమంది, ఆ ఆలయాల ముందు సాష్టాంగ పడాలని ఉవ్విళ్ళూరకపోవడం ఎలా సాధ్యం? తమ మాజీ ఏలికలు, అలాంటి ఆలయాలలోనే కదా నుదురు నేలపై రుద్దగా వారు చూశారు!

وَوٰعَدْنَا مُوْسٰى ثَلٰثِيْنَ لَيْلَةً وَّاَتْمَمْنٰهَا بِعَشْرٍ فَتَمَّ مِيْقَاتُ رَبِّهٖٓ اَرْبَعِيْنَ لَيْلَةً ۚ وَقَالَ
مُوْسٰى لِاَخِيْهِ هٰرُوْنَ اخْلُفْنِيْ فِيْ قَوْمِيْ وَاَصْلِحْ وَلَا تَتَّبِعْ سَبِيْلَ الْمُفْسِدِيْنَ ﴿١٤٢﴾
وَلَمَّا جَآءَ مُوْسٰى لِمِيْقَاتِنَا وَكَلَّمَهٗ رَبُّهٗ ۙ قَالَ رَبِّ اَرِنِيْٓ اَنْظُرْ اِلَيْكَ ۭ قَالَ
لَنْ تَرٰىنِيْ وَلٰكِنِ انْظُرْ اِلَى الْجَبَلِ فَاِنِ اسْتَقَرَّ مَكَانَهٗ فَسَوْفَ تَرٰىنِيْ ۚ
فَلَمَّا تَجَلّٰى رَبُّهٗ لِلْجَبَلِ جَعَلَهٗ دَكًّا وَّخَرَّ مُوْسٰى صَعِقًا ۚ فَلَمَّآ اَفَاقَ قَالَ
سُبْحٰنَكَ تُبْتُ اِلَيْكَ وَاَنَا اَوَّلُ الْمُؤْمِنِيْنَ ﴿١٤٣﴾ قَالَ يٰمُوْسٰٓى اِنِّي اصْطَفَيْتُكَ
عَلَى النَّاسِ بِرِسٰلٰتِيْ وَبِكَلَامِيْ ۡ فَخُذْ مَآ اٰتَيْتُكَ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ﴿١٤٤﴾

142 - 144 మేము ముప్పయి రేయింబవళ్ళకుగాను (సినాయ్ కొండపైకి) మూసాను రప్పించాము. తరువాత ఇంకా పది రోజులు పెంచాము. ఈ విధంగా అతని ప్రభువు నిర్ణయించిన వ్యవధి మొత్తం నలభయి రోజులయింది.[99] మూసా బయలుదేరేటప్పుడు తన సోదరుడు హారూన్‌కు ఇలా చెప్పాడు, "నా తరువాత నా జాతి వారి మధ్యన నీవు నా స్థానంలో పనిచెయ్యి. సంస్కారవంతంగా వ్యవహరిస్తూ ఉండాలి. కల్లోల జనకుల విధానాన్ని అనుసరించరాదు."[100] మేము నిర్ణయించిన సమయానికి అతను వచ్చి చేరినప్పుడు అతని ప్రభువు అతనితో సంభాషించాడు, అపుడు అతను, "ప్రభూ, నిన్ను చూసేందుకు నాకు దృచ్ఛక్తినివ్వు" అని వేడుకున్నాడు. ఆయన, ఇలా అన్నాడు, "నీవు నన్ను చూడలేవు, ఆ, కాస్త ముందున్న ఆ కొండవైపునకు చూడు, అది ఒకవేళ తన స్థానాన నిలువగలిగినట్లయితే నీవు నన్ను చూడగలుగుతావు." తదనుగుణంగా అతని ప్రభువు కొండపైన తన తేజాన్ని ప్రదర్శించగా అది దాన్ని పిండి పిండి చేసివేసింది. మూసా సొమ్మసిల్లి పడిపోయాడు. స్పృహ వచ్చిన తరువాత ఇలా అన్నాడు, "పరిశుద్ధుడవయినవాడివి నీవు, నేను పశ్చాత్తాపంతో నీ సన్నిధికి మరలుతున్నాను, మొట్టమొదట విశ్వసించేవాణ్ణి నేనే." ఆయన ఇలా అన్నాడు, "మూసా, నేను అందరిలోకెల్లా ప్రాధాన్యతనిచ్చి నిన్ను ఎన్నుకున్నాను–నా సందేశాన్ని అందజెయ్యడానికీ నాతో సంభాషించడానికి. కనుక నేను నీకు ఇచ్చే దాన్ని తీసుకో, కృతజ్ఞుడవయి మెలుగు".

99. ఈజిప్టు నుండి బయటపడిన తరువాత బనీ ఇస్రాయీల్ మీద ఉన్న బానిసత్వపు బంధనాలు తెగిపోయి, వారు ఒక స్వతంత్రజాతిగా ఏర్పడగానే దైవాదేశానుసారం హజ్రత్ మూసా(అ) సినాయ్ పర్వతం మీదికి రప్పించబడ్డారు. అక్కడ ఆయనకు బనీఇస్రాయీల్ కొరకు షరీఅత్ (ధర్మశాస్త్రం) ఇవ్వడం జరిగింది. ఇక్కడ ప్రస్తావనలోని ఈ పిలుపు దానికి సంబంధించిన తొలి పిలుపు. దీనికి నలభయి రోజుల గడువు నిర్ణయించడానికి కారణం, హజ్రత్ మూసా (అ) పూర్తిగా ఒక నెలా పది రోజుల కాలం (ఛిల్లా) అక్కడ గడపాలన్నది. అక్కడ ఆయన ఉపవాసవ్రతం పాటిస్తూ ఆరాధనలో, చింతన, యోచనల్లో నిమగ్నులయి, మనస్సును మేధను ఏకోన్ముఖం చేసి తనకు అవతరించబోతున్న వచనభారాన్ని గ్రహించడానికి తగిన

రెండవ పటం : ఇస్రాయీల్ నిర్గమం



1. ఈజిప్ట్‌లో ఇశ్రాయేలీయుల్ని ప్రవక్త యూసుఫ్ (అ) వసింపజేసిన స్థలం గోషేన్.
2. ప్రవక్త మూసా (అ) కాలంలో ఈజిప్ట్ రాజధాని మెమ్‌ఫిస్.

وَكَتَبْنَا لَهٗ فِي الْاَلْوَاحِ مِنْ كُلِّ شَيْءٍ مَّوْعِظَةً وَّ تَفْصِيْلًا لِّكُلِّ شَيْءٍ ۚ فَخُذْهَا بِقُوَّةٍ
وَّاْمُرْ قَوْمَكَ يَاْخُذُوْا بِاَحْسَنِهَا ۭ سَاُورِيْكُمْ دَارَ الْفٰسِقِيْنَ ۝ سَاَصْرِفُ عَنْ اٰيٰتِيَ
الَّذِيْنَ يَتَكَبَّرُوْنَ فِي الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ۭ وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا يُؤْمِنُوْا بِهَا ۚ وَاِنْ
يَّرَوْا سَبِيْلَ الرُّشْدِ لَا يَتَّخِذُوْهُ سَبِيْلًا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الْغَيِّ يَتَّخِذُوْهُ سَبِيْلًا ۭ
ذٰلِكَ بِاَنَّهُمْ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَكَانُوْا عَنْهَا غٰفِلِيْنَ ۝ وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
وَلِقَاۗءِ الْاٰخِرَةِ حَبِطَتْ اَعْمَالُهُمْ ۭ هَلْ يُجْزَوْنَ اِلَّا مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝ ع ۱۷

145 - 147 ఆ తరువాత మేము మూసాకు ప్రతి జీవనరంగానికి సంబంధించిన హితవును, ప్రతి కోణానికి సంబంధించిన విశదమయిన బోధనల్ని పలకల మీద వ్రాసి ఇచ్చాము.[101] ఇంకా ఇలా పురమాయించాము:

> "ఈ బోధనల్ని పటిష్ఠంగా, స్థిరంగా పట్టుకో, వీటి ఉత్తమ భావాన్వయాన్ని అనుసరించమని నీ జాతి ప్రజలకు ఆదేశించు.[102] పాపంలో మితిమీరినవారి పాడుపడిన కొంపల్ని అచిర కాలంలోనే నేను మీకు చూపిస్తాను;[103] భువిలో అధర్మంగా పెద్దలయి వ్యవహరించేవారి దృష్టిని నా నిదర్శనాల నుండి మళ్ళిస్తాను.[104] వారు ఏ నిదర్శనం చూసినా దాన్ని ఎన్నడూ విశ్వసించరు. రుజుమార్గం వారి ముందు ప్రత్యక్షమయినా వారు దాన్ని అవలంబించరు; వక్రమార్గం కనిపిస్తే చాలు దాన్ని పాటిస్తారు. ఎందుకంటే, వారు మా నిదర్శనాలను త్రోసిపుచ్చారు, వాటిపట్ల అలక్ష్యం కనబరిచారు. మా నిదర్శనాలను అబద్ధీకరించి నిరాకరించినవారు, పరలోకంలో హాజరయ్యే విషయాన్ని కాదన్నవారు - ఇలాంటి వారి ఆచరణలన్నీ వ్యర్థమయిపోయాయి.[105] తాము చేసిన దానిని అనుభవించడం తప్ప మరే ప్రతిఫలమయినా పొందడానికి వీరు అర్హులవుతారా?" (17)

శక్తి సామర్థ్యాలను ఇనుమడింప చేసుకునేందుకు అలా చెయ్యడం జరిగింది.

హజ్రత్ మూసా (అ) ఈ ఆజ్ఞానుసారం, సినాయ్ కొండపైకి పోతూ బనీ ఇస్రాయీల్‌ని, నేడు బనీసాలెహ్, సినాయ్ పర్వతాల మధ్యన "అష్‌షైఖ్" లోయగా పిలువబడుతున్న స్థలంలో వదలి వెళ్ళారు. ఈ లోయలో బనీ ఇస్రాయీల్ బిడారాలు వేసిన చోటును నేడు "మైదానుర్రాహ" (విశ్రాంతి మైదానం) అంటారు. లోయకు ఒక వైపున ఒక కొండ ఉంది. అది, సమూద్ ప్రాంతాన్ని వదలి హజ్రత్ సాలిహ్(అ) వలస వచ్చినప్పుడు బస చేసిన కొండగా ప్రతీతి. నేడు అక్కడ ఆయన స్మారకంగా ఒక మస్జిద్ నిర్మించారు. మరో వైపున 'జబలుల్ హారూన్' పేరుగల మరో కొండ ఉంది. బనీ ఇస్రాయీల్ ఆవు దూడను ఆరాధించడం మొదలుపెట్టి నప్పుడు తన ఆగ్రహాన్ని ప్రదర్శించడానికి హజ్రత్ హారూన్ (అ) అక్కడికి వెళ్ళి కూర్చున్నారని చెప్పుకుంటారు. మూడో వైపున సినాయ్ పర్వతం ఎత్తుగా దర్శనమిస్తుంది. దాని ఉన్నత శిఖరాలు అధికంగా మేఘావృతమయి

ఉంటాయి. దాని ఎత్తు 7359 అడుగులు. హజ్రత్ మూసా (అ) కూర్చుని నలభై రోజులు ఆరాధన జరిపిన గుహ దాని అత్యున్నత శిఖరం మీద ఉంది. నేటికీ అది దర్శనాస్థలిగా అలరారుతూ ఉంది. దాని దాపునే ఒక మస్జిద్, ఒక చర్చీ కూడా ఉన్నాయి. కొండ అడుగున రోము చక్రవర్తి Caesar Augustus కాలం నాటి ఒక ఆశ్రమం కూడా నేటికీ భద్రంగా ఉంది. (వివరాలకు చూడండి. ఖుర్‌ఆన్ అవగాహనం అన్‌నమ్ల్ : పాదసూచికలు 9, 10)

100. హజ్రత్ హారూన్ (అ), హజ్రత్ మూసా(అ) కన్నా మూడేళ్ళు పెద్దే. అయినప్పటికీ దైవదౌత్య కార్యంలో హజ్రత్ మూసా (అ) క్రింద సహాయకునిగానే వ్యవహరించారు. ఆయన దైవదౌత్యం శాశ్వత స్థాయి కలది కాదు. హజ్రత్ మూసా (అ) అల్లాహ్‌ను వేడుకుని ఆయన్ని తన 'మంత్రి' గా నియమింపజేసు కున్నారు. వివరాలు దివ్యఖుర్‌ఆన్‌లో ముమ్ముందు విశదంగా వస్తాయి.

101. బైబిల్‌లో అవి రెండు ఫలకాలనీ, రెండూ శిలా ఫలకాలనీ వివరణ ఉంది. బైబిల్‌లోనూ, ఖుర్‌ఆన్‌లోనూ ఈ ఫలకాల మీద వ్రాసేక్రియను అల్లాహ్‌కే ఆపాదించడం జరిగింది. ఈ ఫలకాల మీద వ్రాయడం, అనేది అల్లాహ్ నేరుగా తన సృజనశక్తి ద్వారా చేశాడో లేదా దైవదూతల చేత చేయించాడో లేదా స్వయాన హజ్రత్ మూసా (అ) చేత చేయించాడో నిర్ణయించటానికి మావద్ద ఎలాంటి ఆధారాలూ లేవు. (పోల్చి చూడండి: బైబిల్, నిర్గమ కాండము-31:18;32:15,16; ద్వితీయోపదేశ కాండము-5:6-22)

102. అంటే దైవాదేశాలకు స్పష్టమయిన, సాధారణమయిన అన్వయాన్ని గ్రహించాలి- సంకల్ప దోషంలేని, వక్రమనస్సులేని సాధారణ బుద్ధీజ్ఞానాలున్న ఏ వ్యక్తి అయినా ఇట్టే గ్రహించే భావాన్నే గ్రహించాలి. ఈ ప్రతిబంధం ఒక కారణంగా పెట్టడం జరిగింది. కొందరు ఆదేశాల అతి సాధారణ పదాలలో నుండి చట్టపరమయిన డొంకతిరుగుళ్ళను, దొంగ సాకుల్ని, భావోపద్రవానికి దారుల్ని వెదికి తీస్తారు. ఇలాంటి రంధ్రాన్వేషణలో భావాన్వయాన్ని దైవగ్రంథం అనుసరణ అని భావించరాదని ఈ ప్రతిబంధాన్ని పెట్టడం జరిగింది.

103. అంటే ముందుకు వెళ్ళిన తరువాత మీరు, దైవ దాస్యానికి దైవ విధేయతకు విముఖులయి దుర్మార్గాన్ని మొండిగా పాటించిన జాతుల శిథిలాల అవశేషాల మీదుగా వెడతారు. ఆ శిథిలాలను చూసి, ఇలాంటి వైఖరినవలంబించడం వల్ల కలిగే పర్యవసాన మేమిటో మీరు తెలుసుకుంటారు.

104. అంటే నేను చేసిన ప్రకృతి ధర్మం ప్రకారం, ఇలాంటి వ్యక్తులు గుణపాఠం గ్రహించవలసిన విషయం ద్వారా గుణపాఠం గ్రహించరు, నేర్చుకోవలసిన సంఘటనల ద్వారా నేర్చుకోరు.

"పెద్దలుగా వ్యవహరించడం" లేదా "అహంకారం చూపడం" అన్న పదాలు దివ్యఖుర్‌ఆన్‌లో ప్రయోగించిన దానికి అర్థం, మనిషి తనను తాను దైవదాస్య స్థాయికి అతీతునిగా భావించడం, దైవాదేశాలను ఖాతరు చెయ్యకపోవడం, దైవానికి తాను దాసుడు కానట్టు, దైవం తనకు ప్రభువు కానట్టు వ్యవహరించడం అన్నమాట. ఈ అహంకారానికి, ఒక తప్పుడు స్వోత్కర్ష తప్ప మరేమీ కారణం కాదు. ఎందుకంటే, దేవుని ధరిత్రిలో నివసించే దేవుని దాసునికి దేవుని దాసుడుగా కాకుండా మరోవిధంగా జీవించే హక్కు ఏవిధంగానూ సంక్రమించదు. అందువల్లనే, 'వారు భువిలో అధర్మంగా పెద్దలయి వ్యవహరించేవారు' అనడం జరిగింది.

105. 'వ్యర్థమయి పోయాయి' అంటే ఫలవంతం కాలేదు, నిష్ప యోజనం, నిరర్థకం అయ్యాయని అర్థం. ఎందువల్లనంటే మానవ కృషి, ఆచరణలు ఫలవంతమవడమన్నది రెండు విషయాలపైన ఆధారపడి ఉంది. ఒకటి, ఆ కృషి, ఆచరణలు దేవుని శాసనాంగానికి లోబడి చెయ్యాలి. రెండు, ఆ కృషి, ఆచరణల ద్వారా ప్రపంచంలో కాక పరలోకంలో సాఫల్యం పొందే ఉద్దేశ్యముండాలి. ఈ రెండు షరతులు లేనిచోట, తప్పని సరిగా 'ఆచరణ వ్యర్థమవడం' అన్నది సంభవిస్తుంది. ప్రపంచంలో దైవమార్గదర్శకత్వం గ్రహించకుండా, దానికి విముఖుడయి లేదా దైవంపట్ల తిరుగుబాటు ధోరణితో పనిచేసిన వ్యక్తికి, దైవసన్నిధిలో ప్రతిఫలం పొందాలని ఆశించే హక్కు ఏవిధంగానూ లేదు. ఇంకా, చేసినదంతా ప్రపంచం కొరకే చేసి, పరలోకం కొరకు ఏదీ చేయనివ్యక్తి పరలోకంలో ప్రతిఫలం పొందగలనని ఆశిస్తే దానికి ఆస్కారం లేదు. అతను అక్కడ ఏ విధమయిన ప్రతిఫలమూ పొందే కారణమేదీ లేదు. (దీన్ని ఈ

وَاتَّخَذَ قَوْمُ مُوْسٰى مِنْۢ بَعْدِهٖ مِنْ حُلِيِّهِمْ عِجْلًا جَسَدًا لَّهٗ خُوَارٌ ۭ اَلَمْ يَرَوْا اَنَّهٗ لَا يُكَلِّمُهُمْ
وَلَا يَهْدِيْهِمْ سَبِيْلًا ۘ اِتَّخَذُوْهُ وَكَانُوْا ظٰلِمِيْنَ ۝ وَلَمَّا سُقِطَ فِيْٓ اَيْدِيْهِمْ وَرَاَوْا اَنَّهُمْ
قَدْ ضَلُّوْا ۙ قَالُوْا لَىِٕنْ لَّمْ يَرْحَمْنَا رَبُّنَا وَيَغْفِرْ لَنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ۝ وَلَمَّا رَجَعَ
مُوْسٰٓى اِلٰى قَوْمِهٖ غَضْبَانَ اَسِفًا ۙ قَالَ بِئْسَمَا خَلَفْتُمُوْنِيْ مِنْۢ بَعْدِيْ ۚ اَعَجِلْتُمْ
اَمْرَ رَبِّكُمْ ۚ وَاَلْقَى الْاَلْوَاحَ وَاَخَذَ بِرَاْسِ اَخِيْهِ يَجُرُّهٗٓ اِلَيْهِ ۭ قَالَ ابْنَ اُمَّ اِنَّ الْقَوْمَ
اسْتَضْعَفُوْنِيْ وَكَادُوْا يَقْتُلُوْنَنِيْ ۠ فَلَا تُشْمِتْ بِيَ الْاَعْدَاۗءَ وَلَا تَجْعَلْنِيْ مَعَ الْقَوْمِ
الظّٰلِمِيْنَ ۝ قَالَ رَبِّ اغْفِرْ لِيْ وَلِاَخِيْ وَاَدْخِلْنَا فِيْ رَحْمَتِكَ ۡ وَاَنْتَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ۝

ع ۱۸

148 - 153 మూసా లేనప్పుడు[106] అతని జాతి ప్రజలు తమ ఆభరణాలతో ఒక ఆవు దూడ విగ్రహాన్ని తయారు చేసుకున్నారు, అందులో నుంచి ఎద్దు స్వరం వంటిది వెలువడేది. అది వారితో మాటలాడలేదని, ఏ వ్యవహారంలోనూ వారికి మార్గం చూపజాలదని వారికి కానరాకుండా పోయిందా? అయినప్పటికీ వారు దాన్ని ఆరాధ్య దేవతగా భావించారు, వారు పరమ దుర్మార్గులు.[107] తరువాత వారి కళ్ళుగప్పిన మాయాజాలం భగ్నమయి నిజానికి తాము దారి తప్పిపోయామని వారు కనుగొన్నప్పుడు ఇలా అనుకున్నారు: "మా ప్రభువు మమ్మల్ని కరుణించకపోతే, మమ్మల్ని మన్నించకపోతే మేము నిక్కచ్చిగా సర్వమూ కోల్పోతాము." మరేమో, మూసా అటు నుంచి మరలి, క్రోధావేశంతో బాధాక్రాంతుడయి తన జాతి వద్దకు వచ్చాడు. వచ్చీరాగానే, "నేను లేనప్పుడు, నా స్థానంలో మాచెడ్డగా మెలిగారు మీరు! మీ ప్రభువు ఆదేశం వచ్చేవరకు మీరు ఓపిక పట్టలేకపోయారా?" అని గద్దిస్తూ పలకలు విసిరివేశాడు. తన సోదరుడు (హారూన్) జుట్టు పట్టుకుని లాగాడు. హారూన్, "నా మాతృజా, ఈ ప్రజలు నన్ను లోబరచుకున్నారు, వీలయితే నన్ను చంపివేసేవారే. కనుక వైరుల మధ్య నన్ను నగుబాటుపాలు చెయ్యకు. నన్నూ ఈ దుర్మార్గజాతితోపాటు చేర్చకు"[108] అని వేడుకున్నాడు. అప్పుడు మూసా ఇలా ప్రార్థించాడు, "ప్రభూ, నన్నూ నా సోదరుణ్ణీ క్షమించు, మమ్మల్ని నీ కారుణ్య చ్ఛాయలో ప్రవేశింపజెయ్యి. కరుణించే వారందరినీ మించిన కరుణామయుడవు నీవు." (18)

ఉపమానం ద్వారా అర్థం చేసుకోవచ్చు -అను.) నా సొంత భూమిని ఎవరయినా నా ఇష్టానికి విరుద్ధంగా వినియోగిస్తే అతను నేను విధించే శిక్షకు తప్ప దేనికి అర్హుడవుతాడు? ఒక వ్యక్తి ఆ నేలను అక్రమంగా స్వాధీనం చేసుకున్న రోజుల్లో, దాని అసలు యజమాని తన దుస్సాహసాన్ని ఉపేక్షిస్తూ ఉన్నంత వరకు దాన్నుండి ప్రయోజనం పొందాలని భావిస్తూ తన పనులన్నీ చేసుకుంటాడు. ఇంకా యజమానికి ఆ భూభాగం తిరిగి సొంతమయినప్పుడు తాను దాని ద్వారా ఎలాంటి లాభాన్నీ అపేక్షించే, ఆశించే అవకాశం లేదని కూడా అనుకుంటాడు. అలాంటప్పుడు నేను ఆ దురాక్రమణదారు నుండి నా భూమిని

స్వాధీనం చేసుకున్న తరువాత అందులో పండిన పంట నుండి అతనికి అనవసరంగా ఏదయినా వాటా ఎందుకు ఇవ్వాలి?

106. అంటే ఆ నలభయి రోజుల కాలంలో అన్నమాట. అప్పుడు హజ్రత్ మూసా (అ) దైవం పిలువగా సినాయ్ కొండపైకి వెళ్ళారు. ఈ జాతియేమో, కొండ దిగువన 'మైదానుల్రాహ'లో బస చేసి ఉంది.

107. ఈ సంఘటన బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ నుండి బయలు దేరుతూ తెచ్చుకున్న ఈజిప్ట్ ప్రభావానికి రెండవ నిదర్శనం. ఈజిప్ట్‌లో జరిగే గోపూజకు, గోపవిత్రతా సంప్రదాయానికి ఈజాతి ఎంతగానో ప్రభావితమయింది. దీన్ని ఖుర్‌ఆన్ ఇలా ప్రస్తావిస్తుంది: "వారి హృదయాలలో ఆవుదూడ తిష్ఠవేసుకు కూర్చుంది". మరీ ఆశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే వారు ఈజిప్ట్ నుండి బయలుదేరి అప్పటికి ఇంకా మూడు నెలలే గడిచాయి. సముద్రం చీలడం, ఫిర్‌ఔన్ మునగడం, ఏకోశానా ఆశలేనప్పుడు తామంతా క్షేమంగా ఆ బానిసత్వ బంధనాల నుండి బయటపడటం, దానికి సంబంధించిన అనేక సంఘటనలు ఇంకా వారి కళ్ళముందు తేలియాడుతూనే ఉన్నాయి. ఇదంతా జరిగింది కేవలం దేవుని శక్తీ మహిమల వల్లనే తప్ప మరెవరి బలమూ జోక్యాల ప్రసక్తే ఇందులో లేదనీ వారికి బాగా తెలుసు. అయినప్పటికీ వారు తమ ప్రవక్తను తొలుత ఒక కృత్రిమ దేవత కావాలని కోరారు, తరువాత ప్రవక్త అటు తిరగ్గానే తాము స్వయంగానే ఒక కృత్రిమ దైవాన్ని నిర్మించుకున్నారు. ఈ చేష్ట కారణంగానే తన భర్తతో తప్ప మరే పురుషునితోనయినా సరే ప్రణయమాడే, తొలిరాత్రే భర్తకు ద్రోహం చేసే చెడునడతగల స్త్రీతో పోల్చారు తమ జాతిని, బనీ ఇస్రాయీల్ ప్రవక్తలు.

108. హజ్రత్ హారూన్‌పైన యూదులు బలవంతంగా మోపిన ఒక పెద్ద ఆరోపణను ఈ వచనం ద్వారా ఖుర్‌ఆన్ తొలగిస్తోంది. ఆవుదూడ పూజకు సంబంధించిన సంఘటనను బైబిల్, మరోవిధంగా చిత్రించింది. దాని ప్రకారం హజ్రత్ మూసా(అ) కొండనుండి తిరిగి రావడం ఆలస్యమయ్యేసరికి బనీ ఇస్రాయీల్ ప్రజలు, అసహనంతో హజ్రత్ హారూన్‌ని, తమ కొరకు ఒక దేవతను చేసి పెట్టమని కోరారు. హజ్రత్ హారూన్ వారి కోరిక మేరకు ఒక బంగారు ఆవుదూడను చేశారు. దాన్ని చూడగానే బనీ ఇస్రాయీల్, "ఇస్రాయీల్, నిన్ను ఈజిప్ట్ దేశాన్నుండి రక్షించి తీసుకువచ్చిన దైవం ఇదే" అని ఎలుగెత్తి చాటారు. ఆ తరువాత హజ్రత్ హారూన్ దాని కొరకు ఒక బలి పీఠాన్నీ నిర్మించారు. చాటింపు వేసిన మరుసటి రోజున బనీ ఇస్రాయీల్ ప్రజలనందరినీ సమావేశపరిచారు, ఆ ఆవుదూడ సమక్షంలో బలిదానాలు సమర్పించారు. (నిర్గమ కాండము - 32 :1-6) దివ్య ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల ఈ తప్పుడు ప్రస్తావనను విశదంగా ఖండించడం జరిగింది. నిజానిజాలను విడమర్చి తెలుపుతూ ఈ మహా పాతకానికి ఒడిగట్టిన వారు దైవ ప్రవక్త హారూన్ కాదని, దైవ ద్రోహి 'సామిరి' అని తేల్చిచెప్పింది. (వివరాలకు తాహా సూరా : 90-94)

తాము ప్రవక్తగా నమ్మినవారిలో ఏ ఒక్కరి జీవిత చరిత్రనయినా బనీ ఇస్రాయీల్ మచ్చ అంటించకుండా వదలలేదు. ఈ విషయం స్థూలంగా చూస్తే ఆశ్చర్యకరమయినదిగానే తోస్తుంది. వారు అంటించిన మచ్చలు కూడా సాధారణమయినవి కావు, చాలా తీవ్రమయినవి, నైతికత దృష్ట్యా, ధర్మశాస్త్రం రీత్యా అతి హేయమయిన అపరాధాలుగా పరిగణించబడేవి. ఉదాహరణకు, బహుదైవారాధన, మంత్రజాలం, వ్యభిచారం, అబద్ధం, వంచన ఇత్యాది హీనమయిన పాపాలు అంటగట్టారు. ఇలాంటి పాపాలకు ఒక ప్రవక్త అలా ఉంచి, ఒక సాధారణ విశ్వాసి, ఒక సజ్జనుడయిన వ్యక్తి కూడా లోనవడం అత్యంత లజ్జాకరమయిన విషయం. ఇది విచిత్రమయిందనడం నిజమే, కాని బనీ ఇస్రాయీల్ నైతిక చరిత్రను పరిశీలిస్తే వాస్తవానికి ఆ జాతి విషయంలో అది ఆశ్చర్యకరమయింది మాత్రం కాదని తేలిపోతుంది. ఈ జాతి నైతికంగా, ధార్మికంగా పతనావస్థకు గురయినప్పుడు, సామాన్యులు మొదలుకుని, ప్రముఖులు, చివరికి, ధర్మవేత్తలు, మత గురువులు, ధార్మిక హోదాలనలంకరించిన మహనీయులు కూడా మార్గవిహీనత వెల్లువలో కొట్టుకుపోయారు. అప్పుడు వారి అపరాధ కళంకిత అంతరాత్మ తమ ఈ స్థితికి సాకులు వెదకసాగింది. ఈ సందర్భంగానే వారు తాము చేసే అపరాధాలన్నీ ప్రవక్త మహనీయులందరికీ అంటగట్ట సాగారు. ప్రవక్తలే దాన్నుండి తప్పించుకోలేక పోయినప్పుడు సామాన్యులెలా తప్పించుకోగలరు అని చెప్పడానికి! ఈ విషయంలో యూదుల స్థితి దాదాపు హైందవ పౌరాణిక పాత్రల్లా అగుపడుతుంది. హైందవ సమాజంలోనూ

إِنَّ الَّذِينَ اتَّخَذُوا الْعِجْلَ سَيَنَالُهُمْ غَضَبٌ مِّن رَّبِّهِمْ وَذِلَّةٌ فِي الْحَيَاةِ الدُّنْيَا ۚ وَكَذَٰلِكَ
نَجْزِي الْمُفْتَرِينَ ﴿١٥٢﴾ وَالَّذِينَ عَمِلُوا السَّيِّئَاتِ ثُمَّ تَابُوا مِن بَعْدِهَا وَآمَنُوا إِنَّ رَبَّكَ مِن
بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٥٣﴾ وَلَمَّا سَكَتَ عَن مُّوسَى الْغَضَبُ أَخَذَ الْأَلْوَاحَ ۖ وَفِي نُسْخَتِهَا
هُدًى وَرَحْمَةٌ لِّلَّذِينَ هُمْ لِرَبِّهِمْ يَرْهَبُونَ ﴿١٥٤﴾ وَاخْتَارَ مُوسَىٰ قَوْمَهُ سَبْعِينَ رَجُلًا
لِّمِيقَاتِنَا ۖ فَلَمَّا أَخَذَتْهُمُ الرَّجْفَةُ قَالَ رَبِّ لَوْ شِئْتَ أَهْلَكْتَهُم مِّن قَبْلُ
وَإِيَّايَ ۖ أَتُهْلِكُنَا بِمَا فَعَلَ السُّفَهَاءُ مِنَّا ۚ إِنْ هِيَ إِلَّا فِتْنَتُكَ ۖ تُضِلُّ بِهَا مَن
تَشَاءُ وَتَهْدِي مَن تَشَاءُ ۖ أَنتَ وَلِيُّنَا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنتَ خَيْرُ الْغَافِرِينَ ﴿١٥٥﴾

(సమాధానంగా ఇలా సెలవీయడం జరిగింది), "ఆవు దూడను దేవతగా ఎంచుకున్నవారు తమ ప్రభు ఆగ్రహానికి గురవక తప్పదు. ప్రపంచ జీవితంలో పరాభవం పాలవుతారు. అబద్ధాలు కల్పించేవారిని మేము ఈ విధంగానే శిక్షిస్తాము. అయితే దుష్కార్యాలు చేసినవారు, ఆ తరువాత పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలి విశ్వసించినట్లయితే, ఈ పశ్చాత్తాపం, విశ్వాసాల తరువాత నీ ప్రభువు నిస్సందేహంగా ఎంతో క్షమించేవాడూ మరెంతో కరుణించేవాడూను."

154 - 156 పిదప, మూసా ఆగ్రహం శాంతించిన తరువాత అతను ఆ పలకల్ని తీసుకున్నాడు. తమ ప్రభువుకు భయపడేవారి కొరకు వాటి వ్రాతల్లో మార్గదర్శకత్వమూ, కారుణ్యమూ ఉండింది. మూసా తన జాతిలో నుండి డెబ్భయి మందిని ఎన్నుకున్నాడు, మేము నిర్దేశించిన సమయాన (అతని వెంట) హాజరవడానికి.[109] వారిని ఒక తీవ్రమయిన భూకంపం పట్టి కుదిపి వేసినప్పుడు మూసా ఇలా విన్నవించుకున్నాడు, "నా స్వామి! మీరు కోరుకుంటే ఇంతకు ముందే వీరినీ, తోడుగా నన్నూ అంతమొందించగలిగే వారు; మాలోని కొందరు తెలివితక్కువ వారు చేసిన తప్పిదానికి మమ్మల్ని అందరినీ హతమార్చుతారా? ఇది కేవలం మీరు సృష్టించిన ఒక పరీక్షే కదా, తద్వారా తమరు కోరిన వారిని మార్గవిహీనతకు గురిచేస్తారు, తమరు కోరిన వారికి మార్గం చూపుతారు.[110] మా సంరక్షకులయితే తమరే కదా, ఇక మమ్మల్ని మన్నించండి, మాపైన కరుణ చూపండి, మీరు అందరికన్నా అధికంగా క్షమాగుణం గలవారు,

నైతిక పతనం అధమాతి అధమ స్థాయికి చేరుకున్నప్పుడు దేవతలు, రుషులు, మునులు, అవతారపురుషులు- మొత్తానికి జాతి సమక్షంలో అత్యున్నత ఆదర్శవంతులైన వారందరి జీవితాలను నీతి బాహ్యతా పంకిలంతో కలుషితం చేసిన ఐతిహాసిక సాహిత్యం రూపొందసాగింది. తద్వారా, 'ఇలాంటి మహోన్నత వ్యక్తిత్వాలే ఈ చెడులకు లోనవగాలేనిది మాలాంటి సాధారణ నశ్వర మానవులు దారితప్పకుండా ఎలా ఉండగలరు, పైగా ఈచేష్టలు ఆ ఉన్నత స్థానంలోని మహనీయులకు లజ్జాకరం

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَآ اِلَيْكَ ؕ قَالَ عَذَابِيْٓ
اُصِيْبُ بِهٖ مَنْ اَشَآءُ ۚ وَ رَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ؕ فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ
وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَالَّذِيْنَ هُمْ بِاٰيٰتِنَا يُؤْمِنُوْنَ ۝ اَلَّذِيْنَ يَتَّبِعُوْنَ الرَّسُوْلَ
النَّبِيَّ الْاُمِّيَّ الَّذِيْ يَجِدُوْنَهٗ مَكْتُوْبًا عِنْدَهُمْ فِي التَّوْرٰىةِ وَالْاِنْجِيْلِ ۡ
يَاْمُرُهُمْ بِالْمَعْرُوْفِ وَيَنْهٰىهُمْ عَنِ الْمُنْكَرِ وَيُحِلُّ لَهُمُ الطَّيِّبٰتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ
الْخَبٰٓئِثَ وَيَضَعُ عَنْهُمْ اِصْرَهُمْ وَالْاَغْلٰلَ الَّتِيْ كَانَتْ عَلَيْهِمْ ؕ فَالَّذِيْنَ اٰمَنُوْا بِهٖ
وَعَزَّرُوْهُ وَنَصَرُوْهُ وَاتَّبَعُوا النُّوْرَ الَّذِيْٓ اُنْزِلَ مَعَهٗٓ ۙ اُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝ ع ۱۹

మా కొరకు ఇహలోకపు మంచినీ వ్రాసి పెట్టండి, పరలోకపు మంచినీ అనుగ్రహించండి; మేము ఇక మీ వైపునకే మరిలాము." సమాధానంగా ఇలా సెలవీయడం జరిగింది : "శిక్షనయితే నేను కోరిన వారికే ఇస్తాను, కాని నా కారుణ్యం సకల వస్తుసముదాయాన్ని ఆవరించి ఉంది.[111] దాన్ని నేను, అవిధేయతను తప్పించుకు మెలిగే వారి కొరకు, జకాత్ నిచ్చేవారి కొరకు, నా వచనాలను విశ్వసించేవారి కొరకు వ్రాసి పెడతాను."

157 - 158 (కనుక నేడు ఈ కారుణ్యం వీరి సొభాగ్యం:) ఇది ఈ సందేశహరుడు, నిరక్షరాసి ప్రవక్తను అనుసరించే వారికి చెందినది.[112] – ఇతని ప్రస్తావన వారికి తమ వద్ద ఉన్న తౌరాత్‌లోనూ, ఇన్జీల్‌లోనూ వ్రాత మూలకంగా కానవస్తుంది.[113] అతను వారిని సత్కార్యాల కొరకు ఆదేశిస్తాడు, చెడు నుండి నిరోధిస్తాడు. వారి కొరకు పరిశుద్ధ పదార్థాలను ధర్మసమ్మతంగా, అశుద్ధ పదార్థాలను అధర్మమయినవిగా నిర్ణయిస్తాడు.[114] వారు మోస్తున్న బరువుల్ని వారి నుండి దించివేస్తాడు, వారిని బిగించుకున్న బంధనాలను విడదీస్తాడు.[115] కనుక ఇతన్ని విశ్వసించి, ఇతన్ని సమర్ధించి, సహకరించే వారు, ఇతనికి అవతరించిన జ్యోతిని అనుసరించేవారు – వీరే సాఫల్యం పొందేవారు. ع(19)

కానప్పుడు, మాకు మాత్రమే ఎందుకు అవుతాయి' అని చెప్పగలిగే అవకాశం లభించింది.

109. ఇలా పిలువనంపడానికి కారణం, జాతిలోని 70మంది ప్రతినిధులు సినాయ్ పర్వతాన దైవసన్నిధిలో హాజరయి, గోవారాధన అపరాధానికిగాను జాతి పక్షాన క్షమాభిక్షను కోరి దైవ విధేయతా ప్రమాణాన్ని సరికొత్తగా ధ్రువపరచాలన్నది. బైబిల్‌లోనూ, తల్ముద్‌లోనూ దీని ప్రస్తావన లేదు. అయితే హజ్రత్ మూసా (అ) విసిరేసి విరగ్గొట్టిన ఫలకాలకు బదులుగా ఇతర ఫలకాలు ప్రసాదించడానికిగాను ఆయన్ని సినాయ్ కొండపైకి పిలిపించినట్లు ఉంది. (నిర్గమ కాండము – 34వ అధ్యాయం)

110. భావమేమిటంటే పరీక్షకు సంబంధించిన ప్రతి సందర్భం మానవుల మధ్య నిర్ణయాత్మకమయింది. అది ఒక మిశ్రమ మానవ వర్గంలో నుంచి ప్రయోజకులయిన వారినీ అప్రయోజ

కుల్నీ చేటలా చెరిగి వేరుచేసి వేస్తుంది. ఇది దైవిక ఔచితీవిజ్ఞతకు సంబంధించిన అత్యంతావశ్యక విషయం, అప్పుడప్పుడు మానవ సమాజంలో ఇలాంటి సందర్భాలు వస్తూ ఉండాలి. ఈ పరీక్షల్లో సఫలురయినవారు, దైవం కల్పించిన సద్బుద్ధి మార్గదర్శనాల ద్వారానే సాఫల్య మార్గాన్ని పొందుతారు. నిష్ఫలురయిన వారు దైవికంగా సద్బుద్ధి మార్గదర్శనాలు ప్రాప్తం కాకపోవడంచేతనే నిష్ఫలురవుతారు. ఇంతకూ సద్బుద్ధినీ, మార్గదర్శకత్వాన్నీ ప్రసాదించడం, ప్రసాదించకపోవడం కూడా ఒక దైవిక నియమం ప్రకారమే జరుగుతుంది. అది ఆసాంతం ఔచితీ విజ్ఞత, న్యాయ సూత్రాల ఆధారంగానే రూపొందింది. అయినప్పటికీ మనిషి పరీక్షా ఘడియల్లో సాఫల్యమార్గాన్ని పొందడమో, పొందకపోవడమో అల్లాహ్ మార్గదర్శకత్వం మీద, ఆయన సద్బుద్ధి ప్రసాదించడం పైన ఆధారపడి ఉందన్నది మటుకు నిరూపితమయిన యదార్థం.

111. అంటే దైవం తన దైవత్వాన్ని నిర్వహిస్తున్న తీరులో మూల పదార్థం ఆగ్రహమూ కాదు, అందులో అప్పుడప్పుడు కరుణ, అనుగ్రహాలు వ్యక్తమవుతాయన్నది కూడా యదార్థం కాదు, వాస్తవానికి విశ్వవ్యవస్థ అంతటికీ ఆధారభూతమయిన మూల పదార్థం కరుణ. దాసుల పొగరుమోతుతనం అవధులు మీరినప్పుడు మటుకే అందులో ఆగ్రహం వ్యక్తమవుతుంది.

112. హజ్రత్ మూసా (అ) చేసిన ప్రార్థనకు సమాధానం పై వాక్యంతో ముగిసింది. సందర్భానుసారం, బనీ ఇస్రాయీల్‌కు మహనీయ ముహమ్మద్ (స)ని అనుసరించాలని పిలుపు నివ్వడం జరిగింది. ప్రసంగ ఉద్దేశ్యం, దైవ కారుణ్యం ప్రాప్తమవడానికి మూసా (అ) కాలంలో నిర్ణయించిన షరతులే నేటికీ వర్తిస్తున్నాయి. ఆ షరతుల్ని నెరవేర్చడానికే మీరు ఈ ప్రవక్త (ముహమ్మద్)ను విశ్వసించాలి.

★ దేవుని అవిధేయతకు దూరంగా మెలిగే వారికే దైవ కారుణ్యంలో భాగం లభిస్తుందని మీకు చెప్పడం జరిగింది. నేడు అన్నింటికన్నా ప్రధానమయిన అవిధేయత, దైవం నియమించిన ప్రవక్త చూపే మార్గదర్శకత్వాన్ని స్వీకరించడానికి నిరాకరించడం.

★ కనుక ఈ అవిధేయతకు దూరం కానంతవరకు దైవ భయభక్తుల మూలాధారాన్ని నెలకొల్పలేరు. చిన్న చిన్న విషయాల్లో మీరు ఎంత నిష్కాపరత్వాన్ని చాటుతున్నా అది నిజమయిన నిష్ఠ కోవకు చెందదు.

★ దైవకారుణ్యంలో భాగం పొందడానికి జకాత్‌ని చెల్లించడం కూడా ఒక షరతని మీకు చెప్పడం జరిగింది. నేడు ఈ ప్రవక్త నాయకత్వంలో జరుగుతున్న సత్యధర్మ సంస్థాపనా కృషిలో సహకరించనంతవరకు మీరు చేసే దానధర్మాలేవీ జకాత్‌గా పరిగణించబడవు. కనుక ఈ మార్గంలో ధనం వెచ్చించనంతవరకు అసలు జకాత్ ప్రాతిపదికే నెలకొనదు. మీరు ఎన్ని దానధర్మాలు చేసినా, ఎన్ని మొక్కుబడులు చెల్లించినా ప్రయోజనం శూన్యం.

★ అల్లాహ్ వచనాలను విశ్వసించే వారి కొరకే అల్లాహ్ తన కారుణ్యాన్ని వ్రాసి పెట్టాడని మీకు చెప్పడం జరిగింది. అయితే నేడు ఈ ప్రవక్తకు అవతరించిన వచనాలను తిరస్కరించి మీరు దైవ వచనాలను విశ్వసించే వారుగా ఏ విధంగానూ పరిగణించబడరు. కనుక వీటిని విశ్వసించనంతవరకు ఈ చివరి షరతు కూడా నెరవేరదు – మీరు తౌరాత్‌ను విశ్వసిస్తున్నట్లు ఎన్ని ఘోషణలు చేసినా లాభం లేదు.

ఇక్కడ ప్రవక్త ముహమ్మద్ (స)ను ప్రస్తావిస్తూ అరబీలో 'ఉమ్మీ' (నిరక్షరాసి) అనే పద ప్రయోగం జరిగింది. అది చాలా అర్థవంతమయిన ప్రయోగం. బనీ ఇస్రాయీల్ తాము తప్ప అందరినీ 'ఉమ్మీ' (Gentiles) లని అనేవారు. స్వజాతి గర్వం కారణంగా ఒక 'ఉమ్మీ' నాయకత్వాన్ని స్వీకరించడం బహుదూర విషయం, 'ఉమ్మీ'లకు తమతో సమానమయిన హక్కునివ్వడానికీ వారు సిద్ధంగా లేరు. దివ్యఖుర్‌ఆన్‌లోనూ వారి ఈ వైఖరి ప్రస్తావన ఉంది. '(యూదులుకాని) అజ్ఞానజనం (ఉమ్మీల) సొమ్ము కాజేసే విషయంలో మమ్మల్ని పట్టుకోవడం అంటూ జరగదు' అని వారు అంటారు. (ఆలి ఇమ్రాన్:75) అందువల్ల అల్లాహ్ వారి పరిభాషనే ప్రయోగించి, ఇక ఈ ఉమ్మీతోనే మీ సౌభాగ్యం ముడివడి ఉంది. అతన్ని అనుసరిస్తే నా కారుణ్య భాగ్యానికి నోచుకుంటారు. లేకపోతే శతాబ్దుల తరబడి మీరు గురవుతూ వస్తున్న ఆగ్రహానికే పాత్రు లవుతారు.

113. ఉదాహరణకు తౌరాత్ (పాత నిబంధన), ఇన్జీల్ (కొత్త నిబంధన)లోని దిగువ పేర్కొన్న స్థానాలను చూడండి. ఇక్కడ మహనీయ ముహమ్మద్ (స) రాకను గురించి అతి స్పష్టమయిన

قُلْ يٰٓاَيُّهَا النَّاسُ اِنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ جَمِيْعًا الَّذِيْ لَهٗ مُلْكُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ يُحْيٖ وَيُمِيْتُ ۠ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهِ
النَّبِيِّ الْاُمِّيِّ الَّذِيْ يُؤْمِنُ بِاللّٰهِ وَكَلِمٰتِهٖ وَاتَّبِعُوْهُ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ۝
وَمِنْ قَوْمِ مُوْسٰٓى اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ يَعْدِلُوْنَ ۝ وَقَطَّعْنٰهُمُ اثْنَتَيْ
عَشْرَةَ اَسْبَاطًا اُمَمًا ۭ وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اِذِ اسْتَسْقٰىهُ قَوْمُهٗٓ اَنِ اضْرِبْ
بِّعَصَاكَ الْحَجَرَ ۚ فَانْۢبَجَسَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ عَيْنًا ۭ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ
مَّشْرَبَهُمْ ۭ وَظَلَّلْنَا عَلَيْهِمُ الْغَمَامَ وَاَنْزَلْنَا عَلَيْهِمُ الْمَنَّ وَالسَّلْوٰى ۭ كُلُوْا
مِنْ طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ ۭ وَمَا ظَلَمُوْنَا وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ۝

ముహమ్మద్, ప్రకటించు, "మానవులారా, నేను మీ అందరి కొరకు దైవం పంపిన సందేశహరుణ్ణి, ఆయన భూమీ, ఆకాశాల సామ్రాజ్యానికి స్వామి, ఆయన తప్ప మరేదేవుడూ లేడు, ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు, ఆయనే మృత్యువునూ ఇస్తాడు. కనుక అల్లాహ్‌ను, ఆయన పంపిన నిరక్షరాసి ప్రవక్తను విశ్వసించండి, అతను అల్లాహ్‌ను, ఆయన వచనాలను నమ్ముతాడు, అతన్ని అనుసరించండి, తద్వారానే మీరు సన్మార్గాన్ని పొందే అవకాశముంది."

159 - 160 మూసా[116] అనుచర సముదాయంలో ఒక వర్గం ఉండేది. వారు ధర్మబద్ధంగా మార్గం చూపేవారు, తదనుగుణంగానే న్యాయం చేసేవారు.[117] మేము ఆ సముదాయాన్ని పన్నెండు వంశాలలో విభజించి వారికి సుస్థిర వర్గాల స్థాయినిచ్చాము.[118] మూసా జాతి నీళ్ళు కావాలని అతన్ని కోరినప్పుడు, ఫలానా బండరాయి మీద చేతి కర్రతో కొట్టమని సంజ్ఞచేశాము. తదనుగుణంగా ఆ బండరాయి నుండి ఒక్కసారిగా పన్నెండు ఊటలు పెల్లుబికాయి. ఒక్కొక్క వర్గం తాను నీళ్ళు పట్టుకునే చోటేదో నిర్ణయించుకుంది. మేము వారిపైన మేఘచ్ఛాయను ఏర్పరిచాము. వారికి మన్ను సల్వాలను పై నుండి పంపాము,[119] మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధ పదార్థాలను తినండి (అంటూ); కాని ఆ తరువాత వారు చేసిన దౌర్జన్యాలన్నీ మాకు కాదు, తమకు తామే అన్యాయం చేసుకుంటూ ఉన్నారు.

సూచనలున్నాయి. (ద్వితీయోపదేశకాండము - 18:15-19; ముత్తయి-21:33-46; యోహాను-1:19-21; 14:15-17; 25-30; 15:25-26; 16:7-15)

114. అంటే ఏ పరిశుద్ధ పదార్థాలను వీరు నిషిద్ధం చేసుకున్నారో వాటిని అతను హలాల్ (ధర్మయుక్తమయినవి)గాను, మరే అపరిశుద్ధ పదార్థాలను వీరు ధర్మ సమ్మతం చేసుకున్నారో వాటిని హరామ్ (అధర్మమైనవి)గాను నిర్ణయిస్తాడు.

115. అంటే వీరి ధర్మశాస్త్రవేత్తలు తమ శాసనపరమైన రంధ్రాన్వేషణలతోనూ, వీరి ఆధ్యాత్మిక గురువులు అతిశయ పూర్వక మయిన తమ నిష్ఠా ప్రదర్శనలతోను, వీరి మూర్ఖ ప్రజలు తమ

మూఢ నమ్మకాలూ, స్వయంకృత నియమ నిబంధనలతోను వీరి జీవితాలను ఏ అనవసరపు బరువు మోతల క్రింద అణచి పెట్టారో, ఏ ప్రతిబంధకాలు, ఆంక్షలతో బంధించిపెట్టారో, ఈ ప్రవక్త ఆ బరువులనన్నింటినీ దించివేస్తాడు, ఆ బంధనాలన్నింటినీ తెంచి వేస్తాడు, జీవితాన్ని స్వేచ్ఛాయుతం చేసివేస్తాడు.

116. అసలు వచనక్రమం బనీ ఇస్రాయీల్‌కు సంబంధించినది, వారి వృత్తాంతమే కొనసాగుతోంది. మధ్యలో మహనీయ ముహమ్మద్ (స) దైవదౌత్యాన్ని విశ్వసించే ఆహ్వానం, సందర్భాను సారంగా, ఒక అవాంతర వాక్యంలా ప్రవేశపెట్టడం జరిగింది. ఇక ప్రసంగ దిశ తిరిగి వెనకటి అనేక ఆయత్‌ల నుండి వస్తున్న విషయం వైపునకే మరలించడం జరిగింది.

117. చాలా మంది అనువాదకులు ఈ వాక్యాన్ని, 'మూసా జాతిలో ఒక వర్గం ఉంది. వారు ధర్మబద్ధంగా మార్గం చూపుతారు. తదనుగుణంగానే న్యాయం చేస్తారు' అని అనువాదం చేశారు. అంటే ఈ అనువాదకుల దృష్టిలో ఇక్కడ ఖుర్‌ఆన్ అవతరణ కాలంలోని బనీ ఇస్రాయీల్ మనోమయస్థితిని, నైతికతను సూచించడం జరిగింది. కాని పూర్వాపరాలను దృష్టిలో ఉంచుకుని మేము, ఈ వచనంలో హజ్రత్ మూసా (అ) కాలం నాటి బనీ ఇస్రాయీల్ ప్రజల స్థితినే అభివర్ణించడం జరిగిందని భావిస్తున్నాము. ఈ పరిస్థితిని ఇప్పుడు ఎత్తి చూపడంలోగల ఉద్దేశ్యం గోపూజ అపరాధానికి పాల్పడినందుకు గాను ఆ జాతిని దైవం పట్టుకున్నప్పుడు జాతి మొత్తం భ్రష్టుపట్టిపోలేదు. అందులో సజ్జనులు, సదాచారులు చాలా మందే ఉన్నారు అని తెలుపడం.

118. మాఇద సూరా 12వ వచనంలో సూచించిన బనీ ఇస్రాయీల్ జాతి వ్యవస్థీకరణకు సంబంధించిన ప్రస్తావన ఇది. దీని వివరాలు బైబిల్‌లోని సంఖ్యాకాండంలో ఉన్నాయి. దీనివల్ల తెలిసేదేమిటంటే, మహనీయ మూసా (అ) దైవాజ్ఞానుసారం, సినాయ్ కొండ ప్రాంతంలో ఉన్నప్పుడు బనీ ఇస్రాయీల్ జన గణన చేయించారు. వీరిని 12 వంశాలుగా విభజించారు. ఆ వంశాలు, మహనీయ యాకూబ్ పది మంది కుమారులు, మహనీయ యూసుఫ్ ఇద్దరు కుమారులకు చెందినవి. ఈ ప్రవక్తల మనుమళ్ళను వేర్వేరు వర్గాలుగా వ్యవస్థీకరించారు. ప్రతి వర్గానికి ఒక నాయ కుణ్ణి నియమించారు. వారి మధ్యన నైతిక, ధార్మిక, నాగరిక, సామాజిక, సైనిక నియమాల రీత్యా సువ్యవస్థను సంస్థాపించడం ఆ నాయకుని బాధ్యత. ధర్మశాస్త్రం (షరీఅత్) ఆదేశాలను అతను అమలు పరచాలి. హజ్రత్ యాకూబ్ 12వ కుమారుడు 'లావీ' సంతానాన్ని - హజ్రత్ మూసా, హారూన్‌లు దానికి చెందిన వారే - ఒక వేరే వర్గంలో వ్యవస్థీకరించారు. ఈ వర్గం తతిమ్మా వర్గాలన్నింటి మధ్య సత్య జ్యోతిని సదా ప్రకాశమానంగా ఉంచే సేవలు అందజెయ్యాలి.

119. పరమ ప్రభువు అల్లాహ్ బనీ ఇస్రాయీల్‌కు చేసిన మహోపకారాలలో పైన పేర్కొన్న వ్యవస్థీకరణ కూడా ఒక ఉపకారమే. దాని తరువాత ఇంకా మూడు ఉపకారాలను పేర్కొనడం జరిగింది. ఒకటి, సినాయ్ ద్వీపకల్పంలోని ఎడారి ప్రదేశంలో వారి కొరకు అసాధారణమయిన నీటి సరఫరా ఏర్పాట్లు చెయ్యడం. రెండు, ఎండ నుండి, వేడిమి నుండి కాపాడటానికి ఆకాశంలో మేఘాల ఛాయ ఏర్పరచడం. మూడవది, వారి కొరకు అసాధారణ రీతిలో భోజన సామగ్రి సరఫరా అయ్యేలా 'మన్న్' 'సల్వా'లను పంపడం. ఒకవేళ ఈ మూడు అతి ముఖ్యమయిన జీవన అవసరాల ఏర్పాటు జరగకపోతే కొన్ని లక్షల సంఖ్యలోగల ఆ జాతి, ఆ ప్రాంతంలో ఆకలిదప్పుల వాతనపడి పూర్తిగా అంతమయిపోయేది. నేటికీ ఎవరయినా అక్కడికి వెళ్ళి చూస్తే ఆశ్చర్యచకితుడయి పోతాడు. 15, 20 లక్షలమంది అకస్మాత్తుగా వచ్చి అక్కడ నివసిస్తే వారికి నిలువ నీడ, అన్నపానీయాల ఏర్పాటు అసలు సాధ్యమే కాదనే నిర్ణయానికి వస్తాడు. నేడు ఆ ద్వీపకల్పం మొత్తాన ఉన్న జన సంఖ్య 55 వేలకు మించలేదు. నేడు, ఈ 20వ శతాబ్దిలోనూ (వ్యాఖ్యాత దీన్ని క్రీ.శ. 1958లో రచించారు. - అను), ఒక ప్రభుత్వ వ్యవస్థ అక్కడికి అయిదారు లక్షల సైన్యాన్ని తీసుకువెళ్ళదలిస్తే నిత్యావసరాలను చేర్చడం దాని పరిపాలనా నిర్వాహకులకు ఒక తలనొప్పిగా తయారవుతుంది. ఈ కారణంగానే ఆధునిక పరిశోధకులు చాలా మంది, దైవగ్రంథాన్నీ, దైవ మహిమను నమ్మనివారు, బైబిల్, ఖుర్‌ఆన్‌లలో ప్రస్తావించినట్లు సినాయ్ ద్వీపకల్పంలోని ఆ భాగం గుండా బనీ ఇస్రాయీల్ వెళ్ళారన్న విషయాన్నే నమ్మ నిరాకరించారు. వారి అభిప్రాయంలో ఈ సంఘటనలు, పాలస్తీనాకు దక్షిణాన అరేబియాకు ఉత్తరాన ఉన్న ప్రాంతంలో సంభవించి ఉంటాయి. సినాయ్ ద్వీపకల్పం నైసర్గిక, ఆర్థిక, భౌగోళిక పరిస్థితిని గమనిస్తే అక్కడ అంతపెద్ద సంఖ్యలో ప్రజలు బిడారాలు వేసుకుంటూ సంవత్సరాల తరబడి గడపడం

وَاِذْ قِيْلَ لَهُمُ اسْكُنُوْا هٰذِهِ الْقَرْيَةَ وَكُلُوْا مِنْهَا حَيْثُ شِئْتُمْ وَقُوْلُوْا حِطَّةٌ وَّادْخُلُوا الْبَابَ
سُجَّدًا نَّغْفِرْ لَكُمْ خَطِيْٓـَٔتِكُمْ ؕ سَنَزِيْدُ الْمُحْسِنِيْنَ ﴿۱۶۱﴾ فَبَدَّلَ الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ قَوْلًا غَيْرَ
الَّذِيْ قِيْلَ لَهُمْ فَاَرْسَلْنَا عَلَيْهِمْ رِجْزًا مِّنَ السَّمَآءِ بِمَا كَانُوْا يَظْلِمُوْنَ ﴿۱۶۲﴾ وَسْـَٔلْهُمْ عَنِ
الْقَرْيَةِ الَّتِيْ كَانَتْ حَاضِرَةَ الْبَحْرِ ۘ اِذْ يَعْدُوْنَ فِي السَّبْتِ اِذْ تَاْتِيْهِمْ حِيْتَانُهُمْ
يَوْمَ سَبْتِهِمْ شُرَّعًا وَّيَوْمَ لَا يَسْبِتُوْنَ ۙ لَا تَاْتِيْهِمْ ۚ كَذٰلِكَ ۚ نَبْلُوْهُمْ بِمَا
كَانُوْا يَفْسُقُوْنَ ﴿۱۶۳﴾ وَاِذْ قَالَتْ اُمَّةٌ مِّنْهُمْ لِمَ تَعِظُوْنَ قَوْمًا ۙ اللّٰهُ مُهْلِكُهُمْ
اَوْ مُعَذِّبُهُمْ عَذَابًا شَدِيْدًا ؕ قَالُوْا مَعْذِرَةً اِلٰى رَبِّكُمْ وَلَعَلَّهُمْ يَتَّقُوْنَ ﴿۱۶۴﴾

161 - 162 ఆ సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోండి;[120] అప్పుడు వారికి ఇలా చెప్పడం జరిగింది, "ఈ నగరంలోకి వెళ్ళి స్థిర నివాసం ఏర్పరచుకోండి. అక్కడి ఉత్పాదనల్ని మీ ఇష్టానుసారం ఉపాధిగా వాడుకోండి. 'హిత్తతున్, హిత్తతున్' అంటూ వెళ్ళండి; నగర ద్వారంలో వినమ్ర శిరస్సులతో ప్రవేశించండి; మేము మీ తప్పిదాలను మన్నిస్తాము; పైగా సద్వర్తనులయిన వారికి మరిన్ని అనుగ్రహాలనిస్తాము." కాని వారిలోని దుష్ట స్వభావులు, వారికి చెప్పిన మాటను మరో మాటగా మార్చివేశారు. ఫలితంగా మేము వారి దౌష్ట్యానికి శాస్తిగా వారిపైకి ఆకాశాన్నుండి శిక్షను పంపాము.[121] ع 20

163 - 166 వీరిని కాస్త సముద్రపు ఒడ్డున ఉన్న జనవాసాన్ని గురించి అడుగు.[122] వీరికి ఆ సంఘటనను గుర్తుచెయ్యి, అక్కడి ప్రజలు సబ్బ్ (శనివారం) రోజున దైవాదేశాలను ఉల్లంఘించేవారు. చేపలయితే శనివారంనాడే పైపైకి ఎగిరెగిరి వారి ముందుకు వస్తూ ఉండేవి.[123] శనివారం తప్ప ఇతర దినాల్లో వచ్చేవికావు. ఇలాగే జరిగేది; మేము వారి అవిధేయతల కారణంగానే వారిని పరీక్షకు గురిచేస్తూ ఉండేవారము.[124] వీరికి మరో విషయాన్నీ గుర్తు చెయ్యి ; వారిలోని ఒక వర్గం మరో వర్గంతో, "అల్లాహ్ హతమార్చబోతున్న, లేదా కఠినంగా శిక్షించబోతున్న జనులకు మీరు బోధించడం దేనికీ?" అని ప్రశ్నించగా ఆ వర్గం వారు ఇలా బదులిచ్చారు, "మేము ఇదంతా మీ ప్రభువు సమక్షంలో మా సంజాయిషీగానూ, ఈ జనులు దేవుని అవిధేయతకు దూరంగా ఉంటారన్న ఆశతోనూ చేస్తున్నాము."

ఊహాతీతమయిన విషయమని అంటారు. ముఖ్యంగా ఈజిప్ట్ నుండి నిత్యావసరాల సరఫరా మార్గం కూడా లేనప్పుడు, పైగా ఈ ద్వీపకల్పానికి తూర్పున, ఉత్తరాన 'అమాలిక' జన జాతులు కొత్తజాతిని ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మరీ అసాధ్యం అని వారు భావించారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుంటే, ఈ క్లుప్తమయిన వచనాలలో పరమప్రభువు బనీ ఇస్రాయీల్‌కు తాను చేసిన మహోపకారాలేమిటో, అవి ఎంతగా మహత్తరమయినవో సరిగ్గా అంచనావేయ వీలవుతుంది. అలాగే వీటిని పొందినప్పటికీ, దైవకృపానుగ్రహాల ఈ ప్రస్ఫుటమయిన సూచనలు చూసినప్పటికీ ఆ జాతి చరిత్ర అంతటా నిండివున్న

దాని నిరంతర అవిధేయతలూ, విద్రోహాలూ ఎంతటి హేయ మయిన కృతఘ్నతలో ద్యోతకమవుతుంది. (వివరాలకు బకర సురా : పాదసూచికలు 72, 73, 76 చూడండి)

120. ఇక బనీ ఇస్రాయీల్ చరిత్రలోని కొన్ని సంఘటనల్ని సంకేత ప్రాయంగా ప్రస్తావించడం జరుగుతోంది. వీటి ద్వారా, దైవం వారికి చేసిన మహోపకారాలకు బదులుగా వారు ఏ విధమయిన అపరాధాలకు విచ్చలవిడిగా పాల్పడేవారో, ఇంకా ఏ విధంగా క్రమేణ వినాశం వైపునకు జారుతూపోయారో విశదమవుతుంది.

121. వివరాలకు బకర సూరా పాదసూచికలు 74, 75 చూడండి.

122. పరిశోధకులు చాలా మంది ఈ స్థలం 'ఐలా' లేదా 'ఐలాత్' లేదా 'ఐలూత్' అని పిలువబడేది అని అంటారు. అక్కడ నేటి ఇస్రాయీల్ యూదు రాజ్యం అదే పేరుతో ఒక రేవును నిర్మించింది. జోర్డాన్‌లోని ప్రఖ్యాత రేవు పట్టణం 'అకబ', దాని సమీపానే ఉంది. ఎర్ర సముద్రానికి చెందిన ఒక శాఖ, అరేబియా పశ్చిమ తీరానికీ, సినాయ్ ద్వీపకల్పం తూర్పు తీరానికీ మధ్యన జలసంధిలా పోతుంది. దాని చివరి అంచున ఈ పట్టణం ఉంది. బనీ ఇస్రాయీల్ బాగా ఉన్నత దశలో ఉన్నప్పుడు అది గొప్ప వ్యాపార కేంద్రంగా అలరారేది. మహనీయ సులైమాన్ (అలైహిస్సలామ్) ఈ పట్టణాన్నే తన యుద్ధ నౌకలకు, వాణిజ్య నౌకలకు కేంద్రంగా తీర్చిదిద్దారు.

ఇక్కడ పేర్కొన్న సంఘటన, యూదుల పవిత్ర గ్రంథాల్లో ప్రస్తావించబడి లేదు. వీరి చరిత్ర గ్రంథాలు కూడా దీన్ని పేర్కొనలేదు. కాని దివ్యఖుర్‌ఆన్‌లో ఈ సంఘటనను, ఈ సూరాలోనూ బకర సురాలోనూ పేర్కొన్న తీరును గమనిస్తే ఖుర్‌ఆన్ అవతరణ కాలంలో సాధారణంగా బనీ ఇస్రాయీల్‌కు ఈ ఉదంతాన్ని గురించి బాగా తెలుసు. ప్రవక్త మహనీయుని ప్రతిఘటించడానికి యూదులు ఏ అవకాశాన్నీ జారవిడిచేవారు కారన్నది ఓ యదార్థం. కాని ఖుర్‌ఆన్ ప్రస్తావించిన ఈ విషయాన్ని ఎంత మాత్రం వారు ఆక్షేపించలేదు.

123. 'సబ్త్' లేదా 'సబ్బత్' అని శనివారం రోజును అంటారు. ఈ రోజును బనీఇస్రాయీల్‌కు పవిత్ర దినంగా నిర్ణయించడం జరిగింది. అల్లాహ్ తనకూ ఇస్రాయీల్ సంతానానికీ మధ్య తరతరాల వరకు శాశ్వత ఒప్పందానికి ప్రతీకగా ఈ దినాన్ని ఖరారు చేశాడు. ఆ రోజున ఎలాంటి ప్రాపంచిక కార్యం చెయ్యరాదని తాకీదు చేశాడు. చివరికి ఇండ్లల్లో పొయ్యి కూడా రాజెయ్యరాదని, పశువుల చేత, దాస దాసీజనం చేత ఎలాంటి సేవలు చేయించుకోరాదని ఆదేశించాడు. ఈ నియమాన్ని ఉల్లంఘించే వ్యక్తికి మరణ శిక్ష విధించాలని కూడా ఆజ్ఞ అయింది. కాని కాలం గడచిన కొద్దీ బనీ ఇస్రాయీల్, ఈ నియమాన్ని బట్టబయలుగానే అతిక్రమించసాగింది. ఇర్మియా ప్రవక్త కాలంలో (క్రీ.పూ. 628,586 మధ్య కాలం) ప్రత్యేకంగా ఎరుషలేము నగర ద్వారాల గుండా సబ్బత్ రోజున జనులు ధన సామగ్రులు తీసుకుపోయేవారు. అప్పుడు ఆ మహనీయులు దైవం పక్షాన యూదుల్ని హెచ్చరించారు. మీరు ధర్మశాస్త్రాన్ని ఇలా విచ్చలవిడిగా అతిక్రమించడం మానుకోకపోతే ఎరుషలేము దహనానికి గురవుతుంది అని భయపెట్టారు. (యిర్మియా - 17:21-27) హిజ్‌కియేలు (యెహెజ్కేలు) ప్రవక్త కూడా ఇదేమాట అన్నారు. ఈయన క్రీ.పూ.595,536 మధ్యన ప్రభవించారు. కాగా ఆయన గ్రంథంలో సబ్బత్ నియమాన్ని భంగపరచడాన్ని యూదుల జాతీయ నేరాలలో మహానేరంగా పరిగణించడం జరిగింది. (యెహెజ్కెలు - 20:12-24) ఈ వచనాలను బట్టి దివ్యఖుర్‌ఆన్‌లో ప్రస్తావించిన సంఘటన కూడా బహుశా అదే కాలానికి సంబంధించినదయి ఉంటుందని అనుకోవచ్చు.

124. దైవం తన దాసులయిన మానవుల్ని పరీక్షించడానికి అనుసరించే విధానాలలో ఒకటి, ఒక వ్యక్తి లేదా ఒక వర్గానికి దైవ విధేయత పట్ల విముఖత, అవిధేయత పట్ల సుముఖత ఏర్పడినప్పుడు, అవిధేయతా అవకాశాలను సులభతరం చెయ్యడం. తద్వారా ఆ వ్యక్తి లేదా ఆ వర్గంలో దాగివున్న అవిధేయతా ప్రవృత్తులన్నీ పూర్తిగా వ్యక్తమవుతాయి. ఒక వ్యక్తి, తన్ను తాను అపరాధాల ద్వారా మలినపరచుకోదలచినప్పుడు, అలా చెయ్యగల అవకాశాలు లభ్యంకాని కారణంగా మాత్రమే అతను వాటికి దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడరాదని అలా చెయ్యడం జరుగుతుంది.

فَلَمَّا نَسُوْا مَا ذُكِّرُوْا بِهٖٓ اَنْجَيْنَا الَّذِيْنَ يَنْهَوْنَ عَنِ السُّوْٓءِ
وَاَخَذْنَا الَّذِيْنَ ظَلَمُوْا بِعَذَابٍۭ بَـِٔيْسٍۢ بِمَا كَانُوْا يَفْسُقُوْنَ ﴿١٦٥﴾
فَلَمَّا عَتَوْا عَنْ مَّا نُهُوْا عَنْهُ قُلْنَا لَهُمْ كُوْنُوْا قِرَدَةً خٰسِـِٕيْنَ ﴿١٦٦﴾

కడకు వారికి గుర్తు చేసిన బోధనలన్నింటినీ వారు పూర్తిగా విస్మరించివేయగా, చెడు నుంచి వారించే వారిని మటుకు మేము కాపాడుకున్నాము; మిగతా దుర్వర్తనులయిన వారిని, వారి అక్రమాల కారణంగా ఘోరమయిన యాతనలో పట్టుకున్నాము.[125] ఆ తరువాత, వారు పూర్తిగా నిషేధించిన దానినే తలబిరుసుతనంతో చేస్తూ ఉన్నందువల్ల, నీచులయి పరాభవంపాలయి కోతులుగా మారిపోండి, అని వారిని మేము శపించాము.[126]

125. ఈ వివరణ వల్ల తెలిసిందేమిటంటే, ఆ పట్టణంలో మూడు రకాల మనుషులుండేవారు. ఒకటి, విచ్చల విడిగా దైవాదేశాల ధిక్కారానికి పాల్పడేవారు. రెండు, తాము దైవాదేశాలను అతిక్రమించకపోయినా ఇతరులు చేసే దైవాజ్ఞల ఉల్లంఘనను చూస్తూ మౌనం వహించడమేకాక, ఆ ఉల్లంఘనను వారించేవారికి, 'ఈ దౌర్భాగ్యులకు ఎన్ని చెప్పినా ప్రయోజనమేముంది?' అని అడ్డు చెప్పేవారు. మూడు, బట్టబయలుగా జరిగే ఈ దైవాజ్ఞల ఉల్లంఘనను తమ విశ్వాసాభిమానం సహించకపోగా, మంచిని ఆచరించమని, చెడుకు దూరంగా మెలగమని బోధించడంలో సదా నిమగ్నులయి ఉండేవారు, ఈ హితబోధవల్ల అపరాధుల మనసు మారి సన్మార్గాన పడతారేమోనని తలచేవారు. వీరు ఒకవేళ సన్మార్గానికి రాలేకపోయినా మా బాధ్యతను మేము నెరవేర్చామని, కనీసం దేవుని సమక్షంలో నిరూపించుకోగలమని తలచి కూడా వారు ఆ బోధన చేసేవారు. పరిస్థితులు ఇలా ఉండగా ఆ పట్టణం మీదికి దేవుని శిక్ష వచ్చి పడింది. అప్పుడు, ఖుర్‌ఆన్ ప్రకారం, ఈ మూడు వర్గాలలో కేవలం మూడవ వర్గాన్ని మటుకే ఆ శిక్షనుండి కాపాడటం జరిగింది. ఆ వర్గం మాత్రమే, చెయ్యగలిగింది చేశామని దైవం సమక్షంలో చెప్పే యోచన చేసింది. ఆ వర్గమే తనకు ఆ పాపాలతో ఎలాంటి సంబంధంలేదని నిరూపించుకోగలిగింది. మిగతా రెండు వర్గాలను అత్యాచారుల్లో పరిగణించడం జరిగింది. వారు తమ తమ అపరాధాల మేరకు శిక్షకు లోనయ్యారు.

కొందరు వ్యాఖ్యాతలు, మొదటి వర్గం శిక్షకు లోనవడాన్ని, మూడవ వర్గం శిక్ష నుండి విముక్తి పొందడాన్నీ అల్లాహ్ విశద పరిచాడు కాని రెండవ వర్గం గురించి మౌనం వహించాడని అభిప్రాయపడ్డారు. అంటే ఆ వర్గం విముక్తి పొందిన వారిలో ఉందో లేదా శిక్షపొందిన వారిలో ఉందో చెప్పడం అసాధ్యమని వారి అభిప్రాయం. ఒక ఉల్లేఖనంలో, ఇబ్ను అబ్బాస్ (ర), తొలుత రెండవ వర్గం శిక్ష పొందిన వారితో ఉందని నమ్మేవారని, కాని తరువాత ఆయన శిష్యుడు ఇక్రమ, అది విముక్తి పొందిన వారితో ఉన్నట్లు ఆయన్ని సంతృప్తపరిచాడని ఉంది. దివ్యఖుర్‌ఆన్ వచనాలను గమనిస్తే, మహనీయ ఇబ్ను అబ్బాస్ తొలి అభిప్రాయమే సరయినదని తెలుస్తోంది. ఒక గ్రామం మీదికి దేవుని శిక్ష అవతరించిన పక్షంలో బస్తీ ప్రజలందరినీ రెండు వర్గాలుగా విభజించడం మాత్రమే సాధ్యం. ఒకటి, శిక్షకు గురయ్యేది, రెండవది, విముక్తి పొందేది. దివ్యఖుర్‌ఆన్ స్పష్టీకరణవల్ల, విముక్తి పొందే వర్గం మూడవదే అని తేలిపోతే మిగతా రెండు వర్గాలు విముక్తి పొందని వర్గాల జాబితాలో చేరుతాయి. దీన్ని "మీ ప్రభువు సమక్షంలో సంజాయిషీగానూ" అనే మాటలూ సమర్థిస్తున్నాయి. తరువాత వాక్యంలో దేవుడూ దాన్ని ధ్రువీకరిస్తున్నాడు. దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, ఒక జనావాసంలో బట్టబయలుగా దైవాదేశాల ఉల్లంఘన జరుగుతున్నప్పుడు ఆ జనావాసం మొత్తం పట్టుబడుతుంది. దీని పొరుడెవడయినా, తాను ఆజ్ఞోల్లంఘనకు పాల్పడకపోయినంత మాత్రాన ఈ పట్టు నుండి తప్పించుకోలేడు, అతను దైవం

وَاِذْ تَاَذَّنَ رَبُّكَ لَيَبْعَثَنَّ عَلَيْهِمْ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ مَنْ يَّسُوْمُهُمْ سُوْٓءَ
الْعَذَابِ ؕ اِنَّ رَبَّكَ لَسَرِيْعُ الْعِقَابِ ۚ وَاِنَّهٗ لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۶۷﴾ وَقَطَّعْنٰهُمْ فِى الْاَرْضِ
اُمَمًا ۚ مِنْهُمُ الصّٰلِحُوْنَ وَ مِنْهُمْ دُوْنَ ذٰلِكَ ۫ وَبَلَوْنٰهُمْ بِالْحَسَنٰتِ وَالسَّيِّاٰتِ
لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿۱۶۸﴾ فَخَلَفَ مِنْۢ بَعْدِهِمْ خَلْفٌ وَّرِثُوا الْكِتٰبَ يَاْخُذُوْنَ
عَرَضَ هٰذَا الْاَدْنٰى وَ يَقُوْلُوْنَ سَيُغْفَرُ لَنَا ۚ وَاِنْ يَّاْتِهِمْ عَرَضٌ مِّثْلُهٗ
يَاْخُذُوْهُ ؕ اَلَمْ يُؤْخَذْ عَلَيْهِمْ مِّيْثَاقُ الْكِتٰبِ اَنْ لَّا يَقُوْلُوْا عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ
وَدَرَسُوْا مَا فِيْهِ ؕ وَالدَّارُ الْاٰخِرَةُ خَيْرٌ لِّلَّذِيْنَ يَتَّقُوْنَ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿۱۶۹﴾

167 నీ ప్రభువు ఇలా ప్రకటించిన సందర్భాన్ని[127] గుర్తు చేసుకో: "బనీ ఇస్రాయీల్‌ని నికృష్టమయిన యాతనకు గురిచేసేవారిని, వారిమీద (దైవం) ప్రళయం వరకు నియోగిస్తూ ఉంటాడు."[128] శిక్షించడంలో నీ ప్రభువు నిస్సందేహంగా అతి శీఘ్రహస్తుడు. ఆయన నిశ్చయంగా చూపోపు వహించేవాడు, కరుణించేవాడన్నది కూడా యదార్థమే.

168 - 171 మేము వారిని ముక్కచెక్కలు చేసి, అనేక జాతులుగా ధరణిలో విభజించి వేశాము. వారిలోని కొందరు సదాచారులయి ఉండగా మరి కొందరు దానికి భిన్నమయిన వారు. మేము వారిని పరిస్థితుల మంచీచెబ్బరల ద్వారా పరీక్షిస్తూనే ఉన్నాము - వారు మరలి వస్తారేమోనని. ఆ తరువాతి తరాల వెనక వారి స్థానాన వచ్చిన వారు, దైవ గ్రంథానికి వారసులయ్యారు; నీచమయిన ప్రాపంచిక ప్రయోజనాలను సమకూర్చుకుంటూ ఉన్నారు. వారు, "మమ్మల్ని క్షమించడం జరుగుతుంది" అనే అంటూ ఉంటారు. అయితే అలాంటి ప్రపంచశ్రీయే మళ్ళీ ముందుకు వస్తే ఇంకా ముందుకురికి దాన్నీ స్వంతం చేసుకుంటారు.[129] వీరిచేత గ్రంథ ప్రమాణం చేయించడం జరగలేదా - అల్లాహ్ పేరిట సత్యమయిన వాక్కునే తప్ప మరేదీ పలకరాదని? అందులో వ్రాసి ఉన్నదేమిటో స్వయాన వీరే అధ్యయనమూ చేశారు.[130] పరలోక నివాస మయితే నిష్ఠాగరిష్ఠ జనులకే సముచితమయినది.[131] ఈ మాత్రం మీరు అర్థం చేసుకోలేరా?

సమక్షంలో తన సంజాయిషీ చెప్పుకోవడానికి, తాను తన శక్తి సామర్థ్యాల మేరకు సంస్కరణకు, సత్యస్థాపనకు ప్రయత్నం చేసినట్లు సాక్ష్యాధారాలు చూపవలసి ఉంటుంది. ఖుర్‌ఆన్, హదీసులలోని ఇతర నిర్దేశాలవల్లనూ, సామూహిక నేరాలకు సంబంధించిన దైవ శాసనం ఇదే అన్న విషయం విదితమవు తోంది. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది- "ఆ ఉపద్రవ పరీక్షను తప్పించుకోండి, అందులో కేవలం, మీలోని అత్యా చారులు మటుకే ప్రత్యేకంగా చిక్కుకోరు". దీన్ని విశదీకరిస్తూ దైవ సందేశహరులు (స) "పరమకీర్తిమాన్యుడయిన దైవం ప్రత్యేకంగా ఒకవర్గం చేసిన అపరాధాలకుగాను జనసామాన్యాన్ని శిక్షించడు.

అయితే సామాన్య ప్రజలు తమ కళ్ళ ముందర చెడు జరుగుతూ ఉన్నా, దానికి వ్యతిరేకంగా తమ నిరసనను తేలిపే శక్తి ఉన్నప్పటికీ, తమ వ్యతిరేకతను, అయిష్టతను, ఆగ్రహాన్ని వెలిబుచ్చక పోతే అప్పుడు అల్లాహ్ వారినీ, వీరినీ అందరినీ శిక్షిస్తాడు" అని సెలవిచ్చారు.

పైగా మన ముందున్న ఈ వచనాల ద్వారా, దైవశిక్ష ఆ బస్తీ మీదికి రెండు వంతులలో అవతరించిందని తెలుస్తోంది. మొదటి వంతుగా "ఘోరమయిన యాతన" విధించడం జరిగింది. మరొక వంతుగా అవిధేయులయిన మొండి జనుల్ని కోతులుగా చేసి వెయ్యడం జరిగింది. మా అభిప్రాయంలో మొదటివంతు శిక్షకు తొలి రెండు వర్గాలూ గురయ్యాయి. కాని మరొక వంతు శిక్ష కేవలం మొదటి వర్గం ప్రజలనే చుట్టుముట్టింది. (యదార్థమేదో దైవానికే తెలుసు. నేను సరయిన అభిప్రాయాన్ని తెలిపితే అది దైవం తరఫున జరిగింది. నేను పొరబడితే అది కేవలం నా తప్పు మాత్రమే. అల్లాహ్ మన్నించేవాడు, కరుణించేవాడు)

126. వివరాలకు బకర సూరా పాదసూచిక 83 చూడండి.

127. మూలంలో تَاذَّنَ **'తఅజ్జన్'** అనే పద ప్రయోగం ఉంది. దాని భావం దాదాపుగా నోటీసు జారీ చెయ్యడం, లేదా హెచ్చరించడంలాంటిది.

128. బనీ ఇస్రాయీల్‌ని క్రీ.పూ. 8వ శతాబ్ది నుంచి నిరంతరాయంగా హెచ్చరించడం జరుగుతూనే ఉంది. కాగా యూదుల పవిత్ర గ్రంథాలు, యెషయా, యిర్మియా, వీరి తరువాత వచ్చిన ప్రవక్తలందరి గ్రంథాలు ఈ హెచ్చరికతో నిండి ఉన్నాయి. ఇదే హెచ్చరిక క్రీస్తు (అ) కూడా వారికి చేశారు. సువార్తలలోని ఆయన ప్రసంగాలు అనేకంలో ఇవి కానవస్తాయి. చివరన దివ్యఖుర్‌ఆన్ కూడా దీన్ని ధ్రువీకరిం చింది. దీన్నిబట్టి ఆనాటి నుంచి నేటి వరకు చరిత్ర అంతటా, యూదుజాతి ప్రపంచంలో ఎక్కడో ఒకచోట కాలరాయబడు తూనే వచ్చిందన్నది యదార్థమని తేలింది. ఈ విషయం, ఖుర్‌ఆన్, దానికి పూర్వపు దైవ గ్రంథాలు అన్నీ సత్యమయిన వనడానికి అతి స్పష్టమయిన నిదర్శనం.

129. అంటే పాపం చేస్తారు, అది పాపమని తెలిసినప్పటికీ చేస్తారు; 'మమ్మల్ని ఏదో ఒక విధంగా మన్నించడం జరుగుతుంది, మేము దైవానికి ప్రీతిపాత్రులము, మేము ఏది చేసినా కడకు మాకు మన్నింపు ప్రాప్తమవడం తథ్యం' అన్న గుడ్డి నమ్మకంతో పాపానికి పాల్పడుతూ ఉంటారు. ఈ అపోహ ఫలితంగానే వారు పాపం చేసి సిగ్గుపడేవారూ కారు, పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలేవారూ కారు. పైగా అలాంటి పాపపు పని చేసే వీలు మళ్ళీ కలిగితే దానికి దాసోహ మనే వారు. దౌర్భాగ్యులు! తమను ప్రపంచ నాయకులుగా రూపొందించే గ్రంథానికి వారసులయ్యారు. కాని వారి సంకుచితత్వం, నీచ మనస్తత్వం, ఆ పరుసవేది తమ వద్దనున్నా దాని ద్వారా హీనమయిన ప్రపంచ సామగ్రిని సంపాదించడానికి తప్ప మరే ఉన్నత లక్ష్యానికి సాహసించ లేకపోయారు. ప్రపంచంలో సత్యానికీ, న్యాయానికీ ధ్వజవాహకులుగా నిలబడటానికి బదులు, శ్రేయానికీ, సంస్కరణకు మార్గదర్శకులుగా అలరారడానికి బదులు, కేవలం ఊరకుక్కలుగా రూపొందారు!

130. అంటే స్వయాన వారికీ తెలుసు - బనీ ఇస్రాయీల్ జాతికి నిర్నిబంధంగా మోక్షాన్ని ప్రసాదించే ఏ పత్రం ప్రస్తావన తౌరాత్‌లో ఎక్కడా లేదన్న విషయం. దైవమూ వారికి ఎన్నడూ చెప్పలేదు, వారి ప్రవక్తలు కూడా వారికి ఎప్పుడూ భరోసా ఇవ్వలేదు - మీరు ఏది చేసినా ఫరవాలేదు, ఎట్టి పరిస్థితిలోనూ మీకు దైవ క్షమాభిక్ష తప్పక ప్రాప్తమవుతుందని. అలాంటప్పుడు, దైవం ఎన్నడూ పలకని విషయాన్ని దైవానికి ఆపాదించే హక్కు వారికి ఎలా సంక్రమిస్తుంది? దైవం పేరిట సత్య విరుద్ధమయిన ఏ మాటా పలకరాదని నిజానికి వారిచేత ప్రమాణం చేయించడం జరిగింది.

131. ఈ ఆయత్‌ని రెండు విధాలుగా అనువదించడం సాధ్యం. ఒకటి, మేము చేసిన విధంగా; రెండవది, 'నిష్కాపరులకయితే పరలోక నివాసమే ఉత్తమమయింది' అన్నది. మొదటి అనువాదం ప్రకారం భావం, దైవ క్షమాభిక్ష, మోక్షం అన్నవి ఏ ఒక్కరి వ్యక్తిగత లేదా అనువంశిక ఆస్తి కాదు. మీరు శిక్షించదగిన పని చేసి కేవలం యూదులో ఇస్రాయీలీయులో అవడంచేత, మీకు పరలోకంలో మంచి స్థానమే లభించాలన్నది ఏ విధంగానూ సాధ్యంకాని విషయం. మీకు ఏ మాత్రం బుద్ధి ఉన్నా ఈ విషయాన్ని మీరు స్వయంగానే అర్థం చేసుకోగలరు. ప్రపంచంలో దైవభక్తి పరాయణతతో మెలిగిన వారికే పరలోకంలో

وَالَّذِيْنَ يُمَسِّكُوْنَ بِالْكِتٰبِ وَاَقَامُوا الصَّلٰوةَ ۭ اِنَّا لَا نُضِيْعُ اَجْرَ الْمُصْلِحِيْنَ ۝۱۷۰

وَاِذْ نَتَقْنَا الْجَبَلَ فَوْقَهُمْ كَاَنَّهٗ ظُلَّةٌ وَّظَنُّوْٓا اَنَّهٗ وَاقِعٌۢ بِهِمْ ۚ خُذُوْا مَآ اٰتَيْنٰكُمْ بِقُوَّةٍ وَّاذْكُرُوْا مَا فِيْهِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝۱۷۱ ع ۲۱ ۱۱ ۹

గ్రంథాన్ని గట్టిగా పాటించేవారు, నమాజ్‌ను స్థాపించిన వారు–ఇలాంటి సదాచారుల ప్రతిఫలాన్నిమేము నిశ్చయంగా ఎన్నటికీ వృధా చెయ్యము. వీరికి ఆ సందర్భం కూడా ఏమయినా గుర్తుందా? అప్పుడు మేము కొండను కదిలించివేసి, వీరి మీదికి తెచ్చి అదొక గొడుగులా అనిపించేటట్లు చేశాము. వీరేమో అది తమపైకి వచ్చి పడుతుందేమోనన్న భ్రాంతికి లోనయ్యారు. అప్పుడు మేము వారికి ఇలా చెప్పాము, "మేము మీకు అనుగ్రహిస్తున్న గ్రంథాన్ని పటిష్ఠంగా పట్టుకోండి. అందులో వ్రాసి పెట్టినదాన్ని బాగా జ్ఞాపకముంచుకోండి, తద్వారా మీరు అపమార్గాన్నుండి తప్పించుకోవడం సాధ్యమవుతుంది."[132] ع 21

మంచి స్థానం లభించాలన్నది సహేతుకమయిన విషయం. పోతే రెండవ అనువాదం ప్రకారం భావం, ప్రపంచం, దాని ప్రయోజనాలను పరలోకపు ప్రతిఫలాలపైన ప్రాధాన్యతనివ్వడమన్నది దైవభక్తి లేని వారికే చెల్లు. దైవభక్తి పరాయణులయితే ప్రపంచ ప్రయోజనాలపైన పరలోక ప్రయోజనాలకు, ప్రపంచ సౌఖ్యాలపైన పరలోక సౌఖ్యాలకు తప్పనిసరిగా ప్రాధాన్యతనిస్తారు.

132. ఇది మూసా (అ)కు నిబంధనల శిలా ఫలకాలను అందజేసినప్పుడు సినాయ్ పర్వతం దిగువన సంభవించిన సంఘటనకు సంకేతం. బైబిల్‌లో ఈ ఉదంతాన్ని ఇలా పేర్కొనడం జరిగింది:

"దేవునిని ఎదుర్కొనుటకు మోషే పాళెములో నుండి ప్రజలను అవతలకు రప్పింపగా వారు పర్వతము దిగువన నిలిచిరి. యెహోవా అగ్నితో సీనాయి పర్వతము మీదికి దిగి వచ్చినందున అదంతయు ధూమమయమై యుండెను. దాని ధూమము కొలిమి ధూమము వలె లేచెను, పర్వతమంతయు మిక్కిలి కంపించెను." (నిర్గమకాండము 19:17,18)

ఈ విధంగా బనీ ఇస్రాయీల్ చేత గ్రంథాన్ని పాటించే ప్రమాణాన్ని చేయించాడు అల్లాహ్. ప్రమాణం చేయించేటప్పుడు, దేవుని ప్రాభవ వైభవాలు, ఆయన మహోన్నత ప్రతాపాలు ఉట్టిపడేలా బాహ్య వాతావరణాన్ని రూపొందించాడు. తద్వారా ఆ ప్రమాణం ప్రాముఖ్యాన్ని వారు పూర్తిగా అవగతం చేసుకోవాలని, విశ్వసామ్రాట్టు సమక్షంలో ప్రమాణం చేయడాన్ని వారు సాధారణ విషయంగా భావించరాదని అలా చేయడం జరిగింది. దీనివల్ల, వారు దైవంతో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా లేరేమో అనీ, వారిని కట్టడి చేసి, భయోత్పాతం సృష్టించి, బలవంతాన ఆ ప్రమాణం చేయించడం జరిగిందేమో అనీ అపార్థం కలగవలసిన అవసరం లేదు. యదార్థానికి వారంతా విశ్వసించినవారే. ప్రమాణం చెయ్యడానికే కొండ అడుగునకు వెళ్ళారు. కాని ఆ ఒప్పందం, ఆ ప్రమాణం చేయించే తంతు సాధారణంగా ముగించడానికి బదులు, దాని ప్రాముఖ్యాన్ని వారికి బాగా అవగతమయ్యేలా చెయ్యడం సముచితమని ఆ పరమ ప్రభువు భావించాడు. దీనివల్ల తాము ఏ సర్వశక్తి మాన్యుడయిన స్వామి సమక్షంలో ప్రమాణం చేస్తున్నారో, ఆ స్వామితో చేసిన ప్రమాణాన్ని భంగపరచడం వల్ల కలగగల పరిణామం ఏమిటో తెలుసుకుని మరీ సచేతనంగా ప్రమాణం చెయ్యాలన్నదే దీని ఉద్దేశ్యం.

ఇక్కడ బనీ ఇస్రాయీల్‌ని సంబోధించడం ముగిసింది. ఆ తరువాతి రుకూలలో సంబోధనా దిశ మానవులందరి వైపునకు మరలింది. ముఖ్యంగా ప్రవక్త మహనీయుని సమకాలీన, ప్రత్యక్ష సంబోధిత ప్రజల్ని సంబోధించి మాటలాడటం ప్రత్యేకంగా కనిపిస్తుంది.

وَإِذْ أَخَذَ رَبُّكَ مِنْ بَنِي آدَمَ مِنْ ظُهُورِهِمْ ذُرِّيَّتَهُمْ وَأَشْهَدَهُمْ عَلَىٰ أَنْفُسِهِمْ
أَلَسْتُ بِرَبِّكُمْ ۖ قَالُوا بَلَىٰ ۛ شَهِدْنَا ۛ أَنْ تَقُولُوا يَوْمَ الْقِيَامَةِ إِنَّا كُنَّا عَنْ هَٰذَا
غَافِلِينَ ﴿١٧٢﴾ أَوْ تَقُولُوا إِنَّمَا أَشْرَكَ آبَاؤُنَا مِنْ قَبْلُ وَكُنَّا ذُرِّيَّةً مِنْ بَعْدِهِمْ ۖ
أَفَتُهْلِكُنَا بِمَا فَعَلَ الْمُبْطِلُونَ ﴿١٧٣﴾ وَكَذَٰلِكَ نُفَصِّلُ الْآيَاتِ وَلَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿١٧٤﴾

172 - 174 ప్రవక్తా![133] జనులకు ఆ సమయాన్ని గుర్తుచెయ్యి, అప్పుడు నీ ప్రభువు ఆదమ్ సంతానం వెన్నుల నుండి వారి తరాలను వెలికి తీసి, స్వయంగా వారినే వారిపైన సాక్షులుగా చేసి, 'నేను మీ ప్రభువును కానా?' అని అడిగాడు. దానికి వారు, "నిశ్చయంగా, మీరే మా ప్రభువులు, మేము దీనికి సాక్ష్యం పలుకుతున్నాము" అని బదులిచ్చారు.[134] మేము ఇలా చెయ్యడానికి కారణం, మీరు ప్రళయదినాన, "మాకు ఈ విషయం ఏ మాత్రం తెలియదే" అనో, లేదా, "దైవానికి సహవర్తులు కల్పించడమన్నది మాకు పూర్వం మా తాత ముత్తాతలు ప్రారంభించారు; ఆ తరువాత వారి సంతానంగా మేము పుట్టినవారము; అయితే ఎవరో దుర్వర్తనులు చేసిన అపరాధానికి మీరు మమ్మల్ని పట్టుకుంటారా?" అని అనకుండా ఉండాలన్నది.[135] చూడండి, ఈ విధంగా మేము సూచనలను విశదంగా అందజేస్తాము.[136] ఇలాగయినా వీరు మరలుతారన్న ఆశతో చేస్తాము.[137]

133. అల్లాహ్, బనీ ఇస్రాయీల్ చేత దైవదాస్య, దైవవిధేయతా ప్రమాణం చేయించాడు అనే ప్రస్తావనతో పై ప్రసంగం ముగిసింది. ఇప్పుడు సాధరణతః మానవాళినంతటినీ సంబోధించి, ఇది కేవలం బనీ ఇస్రాయీల్ ప్రత్యేకత కాదు, నిజానికి మీరంతా మీ కర్తతో ఒక ఒప్పందానికి కట్టుబడి ఉన్నారు; ఈ ఒప్పందాన్ని ఎంత వరకు పాటించారో మీరంతా ఒక రోజున జవాబు చెప్పుకోవలసి ఉంది అని చెప్పడం జరుగుతోంది.

134. అనేక హదీసుల ద్వారా ద్యోతకమయ్యేదేమిటంటే ఈ వ్యవహారం ఆదమ్ (అ) సృష్టి సందర్భాన సంభవించింది. అప్పుడు దైవ దూతలనందరినీ సమావేశపరచి ఆది మానవునికి మోకరిల్లేలా చేసి, మానవుని ప్రాతినిధ్య పాత్రను చాటిచెప్పినట్లే, ప్రళయ దినం వరకు పుట్టబోయే మానవాళినంతటినీ దైవం ఒకేసారి ఉనికినీ చైతన్యాన్నీ కలిగించి, తన సమక్షంలోకి రప్పించాడు. వాళ్ళచేత తన ప్రభుసత్తాక సాక్ష్యాన్ని తీసుకున్నాడు. హాఫిజ్ ఉబై బిన్ కఅబ్, బహుశా దైవప్రవక్త (స) ద్వారానే సంగ్రహించి వివరించిన వ్యాఖ్యానం ప్రస్తుత ఆయత్ విషయంలో అత్యుత్తమమయిన వ్యాఖ్యానం అని చెప్పవచ్చు. ఆయన ఇలా అన్నారు:

> "అల్లాహ్ మానవాళినంతటినీ సమావేశపరిచాడు. (ఒక్కొక్క తీరుకు లేదా ఒక్కొక్క కాలానికి చెందిన) జనుల్ని వేర్వేరు వర్గాలుగా విభజించి వారికి పూర్తి మానవాకారమూ, సంభాషణా శక్తినీ ప్రసాదించాడు. తరువాత వారి చేత ప్రమాణం చేయించాడు. వారిని తనకు సాక్షులుగా చేసి, 'నేను మీ ప్రభువును కానా?' అని ప్రశ్నించాడు. వారందరూ కలసి, 'మీరు నిస్సందేహంగా మా ప్రభువులే' అని బదులిచ్చారు. అప్పుడు అల్లాహ్ వారికి, 'నేను భూమినీ, ఆకాశాన్నీ స్వయంగా మీ పితామహుడు ఆదమ్‌నూ మీ ఈ మాటకు సాక్ష్యంగా నిలబెడుతున్నాను. ప్రళయం రోజున మాకు ఈ విషయం తెలియదని మీరు అనడానికి ఇక ఆస్కారముండదు. బాగా తెలుసుకోండి, నేను తప్ప మరెవరూ ఆరాధనకు అర్హులు కారు, నేను తప్ప మరెవరూ మీ పరమప్రభువూ కారు. మీరు మరెవరినీ నాకు సహవర్తులుగా ఎంచరాదు. నేను మీ వద్దకు నా సందేశహరుల్ని

పంపుతూ ఉంటాను. మీరు ఇప్పుడు నాతో చేసిన ప్రమాణాన్ని వారు మీకు గుర్తు చేస్తూ ఉంటారు. మీకు నా గ్రంథాలను కూడా అవతరింపజేస్తాను' అని చెప్పాడు. దానికి మానవులంతా ముక్తకంఠంతో 'మేము సాక్షులం, మీరే మా ప్రభువులు, మీరే మా ఆరాధ్యులు, మీరు తప్ప మాకు మరో ప్రభువూలేడు, ఆరాధ్యుడూ లేడు' అని బదులు ఇస్తారు".

ఈ ప్రస్తావనను కొందరు కేవలం ఉపమానంగా భావిస్తారు. వారి అభిప్రాయం ప్రకారం, అల్లాహ్ ప్రభుసత్తాక భావన మానవుని నైజంలో నిబిడీకృతమయి ఉందనే విషయాన్ని, ప్రబుద్ధపరచడానికి, నిజంగానే బాహ్యరూపంలో ఇలా సంభవించినట్లు ఖుర్‌ఆన్‌లో అభివర్ణించడం జరిగిందని వారంటారు. కాని మా దృష్టిలో ఈ వివరణ సరయినది కాదు. ఖుర్‌ఆన్ లోనూ, హదీసుల్లోనూ దీన్ని ఒక వాస్తవ సంఘటనగా పేర్కొనడం జరిగింది. ఈ సంఘటనను ప్రస్తావించడమే కాక, ప్రళయదినాన ఆదిలో జరిగిన ఈ ప్రమాణాన్ని మానవ సంతానం ఎదుట సాక్ష్యంగా నిలబెట్టడం జరుగుతుంది అని కూడా స్పష్టపరచడం జరిగింది. అందువల్ల దీన్ని కేవలం ఒక ఉపమానంగా భావించే కారణం ఏదీ మాకు కానరావడం లేదు. మా దృష్టిలో ఈ సంఘటన మన బాహ్య ప్రపంచంలో సంభవించే సంఘటనల్లానే సంభవించింది. పరమ ప్రభువు అల్లాహ్ నిజం గానే, తాను ప్రళయం వరకు సృష్టించబోయే మానవ లందరికీ ఒకేసారి జీవితం, చైతన్యం, సంభాషణాశక్తిని ప్రసాదించి తన ముందు హాజరుపరచుకున్నాడు; తన పవిత్ర, మహోన్నత ఉనికి తప్ప మరే శక్తీ వారికి ప్రభువు కాదని, తన ఆజ్ఞాపాలన, దాస్యం, విధేయత (ఇస్లామ్) తప్ప మరే జీవన మార్గమూ వారికి సరయినది కాదని – ఈ వాస్తవాలనన్నింటినీ యదార్థంగానే వారికి విశదపరచాడు. ఈ సమావేశాన్ని ఎవరయినా అసాధ్య మని భావిస్తే అది వారి సంకుచిత భావనా పరిధిలోని లోపమే కాని నిజానికి, ప్రళయం వరకు మానవాళిని ఒక క్రమంలో సృష్టించడం ఎంత సుసాధ్యమో అలాగే ఆదిలో వారందరి సామూహిక సృష్టి, అంతంలో వారందరి సామూహిక పునరుత్థానం కూడా అంతే సుసాధ్యం. అంతేకాక, మానవుడి లాంటి బుద్ధివివేకాలుగల జీవిని, ఆచరణాధికారాలు గల సృష్టిని భువిలో తన ప్రతినిధిగా నియమిస్తూ ఉన్న తరుణంలో పరమ ప్రభువు అతనికి యదార్థాన్ని గురించి ఎరుకపరచడం, అతని చేత భక్తి తత్పరతల ప్రమాణం (Oath of allegiance) చేయించడం ఎంతో సమంజసమయిన, సహేతుకమయిన విషయం. ఈ వ్యవహారం సంభవించడం ఏమాత్రం ఆశ్చర్యకరమయిన విషయం కాదు, కాని ఇలా జరగక పోవడం మటుకు ఆశ్చర్యకరమైన విషయమే!

135. ఈ వచనంలో, ఆదిలో మానవ సంతానాన్ని అంతటినీ చేర్చి చేయించుకున్న ప్రమాణానికి ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో చెప్పడం జరిగింది. మానవుల్లో, తమ దైవం పట్ల తిరుగుబాటు వైఖరిని అవలంబించేవారు తాము చేసే ఈ అపరాధానికి తామే బాధ్యులుగా ఎంచబడాలి. వీరు తమ సంజాయిషీలో తమకు యదార్థం తెలియకపోవడాన్ని సాకుగా చెప్పే అవకాశముండ రాదు, లేదా తమ మార్గవిహీనత బాధ్యతను గత తరాలపై వేసి స్వయంగా తప్పించుకునే అవకాశమూ ఉండరాదు. మరో విధంగా చెప్పాలంటే, అల్లాహ్ ఒక్కడే దేవుడనీ, ఆయన ఏకైక ప్రభువనీ తెలిపే సాక్ష్యాధారాలు మానవుల్లోని ప్రతి వ్యక్తీ, వ్యక్తిగత స్థాయిలో తనలోనే కలిగి ఉన్నాడు; దీనికి అల్లాహ్ ఆదిలో చేయించిన ఈ వాగ్దాన ప్రమాణాలను నిదర్శనంగా నిలబెడుతున్నాడన్న మాట. అందువల్ల, ఒక వ్యక్తి పూర్తిగా ఎరుకలేమి వల్లనో లేదా భ్రష్టుపట్టిన వాతావరణంలో పెరగడం మూలంగానో తన మార్గవిహీనత పట్ల బాధ్యతను పూర్తిగా తప్పించుకోలేడు.

ఇప్పుడు ఒక ప్రశ్న. ఆదిలో జరిగిన ఈ ప్రమాణం వాస్తవంగానే సంభవించి ఉంటే దాని జ్ఞాపకాలు మన చేతనావస్థలోనో, మనోకక్ష్యలోనో భద్రంగా ఉన్నాయా? మనలో ఏ వ్యక్తికయినా, తాను సృష్టి ఆదిలో తన ప్రభువు సమక్షాన నిలబడినప్పుడు, తనను اَلَسْتُ بِرَبِّكُمْ 'నేను మీ ప్రభువును కానా?' అని ప్రశ్నించడంగాని, తాను దానికి بَلٰى 'అవును నిజమే' అని బదులు పలుకడంగాని గుర్తుందా? గుర్తు లేకపోతే మన జ్ఞాపక శక్తి నుండి, చేతనావస్థ నుండి పూర్తిగా సమసిపోయిన ఒకానొక ప్రమాణాన్ని మనకు వ్యతిరేకంగా ఓ వాదనగా ఎంచడంలోగల ఔచిత్యమేమిటీ?

దీనికి సమాధానం, ఆ ప్రమాణం గుర్తులు మానవ మనో మస్తిష్కాల్లో భద్రంగా ఉంచినట్లయితే మనిషిని ప్రపంచపు పరీక్షా రంగంలోకి పంపడమే నిరర్థకమవుతుంది. అదంతా జ్ఞాపకమున్న పక్షంలో ఈ పరీక్షకు అర్థమేలేదు. అందువల్ల ఈ సంఘటనా చిహ్నాలను చేతనావస్థలోనూ స్మృతి పథంలోనూ భద్రంగా

ఉండనివ్వలేదు. కాని అది ఉపచేతనావస్థ (Sub-Consious mind) లోనూ అంతర్‌వృత్తి (Intuition) లోనూ నిస్సందేహంగా భద్రమయి ఉంది. అది కూడా మనలోని ఇతర ఉపచేతనావస్థ జ్ఞానం, అంతర్‌వృత్తి జ్ఞానం లాంటి స్థితిలోనే ఉంది.

సంస్కృతీ నాగరికతలు, నీతీ నియమాలు, వ్యవహారాలు తదితర జీవన రంగాల్లో మానవుడు నేటివరకు సాధించినదంతా వాస్తవానికి మానవునిలో అంతర్లీనశక్తిగా (Potentially) ఉన్న అంశాలే. బాహ్య ప్రేరకాలు, అంతర్ ప్రేరణలు కలసి చేసింది కేవలం అంతర్లీనమయి ఉన్న శక్తికి ఆచరణ రూపాన్ని ఇవ్వడం మటుకే. ఏ విద్య అయినా, ఏ శిక్షణ అయినా, ఏ వాతావరణ ప్రభావమయినా, ఏ అంతర్గత ప్రేరణ అయినా మానవునిలో అంతశ్శక్తి (Potentially) రూపంలో లేనిదాన్ని దేన్నీ పుట్టించలేవన్నది యదార్థం. అదేవిధంగా ప్రభావం చూపే అంశాలన్నీ తమ శక్తినంతా వినియోగించి మనిషిలో అంతశ్శక్తి రూపంలో ఉన్న దేన్నీ పూర్తిగా రూపుమాపనూ లేవు; మహా అయితే అవి చెయ్యగలిగేది కేవలం దాన్ని దాని నిజప్రవృత్తి నుండి మరల్చి (Pervert) చెయ్యడం మాత్రమే. అయితే ఆ అంశం ఎన్ని మార్పులకు గురయినా, ఎన్ని చెరిపివేతలకు గురయినా మనిషిలో మటుకు అది ఉనికి కలిగే ఉంటుంది. తన అభివ్యక్తికి యత్నిస్తూనే ఉంటుంది. బాహ్యంలో ఏదయినా ప్రేరణ లభిస్తే దానికి స్పందించడానికి సన్నద్ధంగానూ ఉంటుంది. ఈ వ్యవహారం మనలోని సకల ఉపచేతన, అంతర్ వృత్తులకు సంబంధించిన జ్ఞానసంపదలకూ వర్తిస్తుంది:

★ అవన్నీ మనలో అంతశ్శక్తి రూపంలో ఉన్నాయి, మనం కార్యరూపంలో చేసే వ్యవహారాలనుబట్టి అవి మనలో ఉన్నాయనే నిరూపణ మనకు కానవస్తుంది.

★ అవన్నీ వ్యక్తమవడానికి బాహ్యంలో సంస్మరణ, విద్య, శిక్షణ, సంకలనల్లాంటి ప్రేరకాలు అవసరం. మనవల్ల వ్యక్తమయ్యేదల్లా వాస్తవానికి, బాహ్యంలోని ప్రేరకాలకు మనలో అంతర్లీనమయి ఉన్న శక్తి ఇచ్చే స్పందన, సమాధానం అన్నమాట.

★ మనలోని చెడు కోరికలు, బయటి చెడు ప్రభావాలు వీటినన్నింటినీ అణగద్రొక్కి, ముసుగువేసి, ప్రక్కదోవ పట్టించడమో రూపుమాపడమో చెయ్యగలవు కాని పూర్తిగా సమసిపోయేలా చెయ్యలేవు. అందువల్లనే అంతర్గత అనుభూతి, బాహ్యకృషి రెంటివల్ల సంస్కరణ (Reform), పరివర్తన (Conversion) సాధ్యమవుతాయి.

మనకు విశ్వంలో మన నిజస్థానాన్ని, విశ్వకర్తతో మన సంబంధాన్ని తెలిపే అంతర్ వృత్తి జ్ఞానం కూడా సరిగ్గా ఇదే స్థితిలో ఉంది:

★ ఆ జ్ఞానం మానవుని ఉనికిలోనే ఉందనటానికి నిరూపణ, మానవుని మనుగడ సాగిన ప్రతి యుగంలోనూ, ప్రతి భూభాగంలోనూ, ప్రతి జనావాసంలోనూ, ప్రతి వంశం లోనూ, తరతరాల్లోనూ అది వ్యక్తమవుతూ వచ్చింది. ప్రపంచంలోని ఏ శక్తీ ఎన్నడూ దాన్ని రూపుమాపడంలో కృతార్థం కాలేకపోయింది.

★ అది వాస్తవికతకు అనుగుణంగా ఉందనటానికి రుజువు, అది పైకి కానవచ్చి, మన జీవితాల్లో క్రియాత్మకంగా చోటు చేసుకున్నప్పుడల్లా సవ్యమయిన, ప్రయోజనకరమయిన పరిణామాలనే సృజించింది.

★ ఆ జ్ఞానం బహిర్గతమయి వ్యక్తమవడానికి, క్రియారూపం ధరించడానికి బాహ్యంలో ఒక పిలుపు ఎల్లప్పుడూ అవసరమయింది. కాగా దైవప్రవక్తలు (అలైహిముస్సలామ్) దైవగ్రంథాలు, వారిని అనుసరించే సత్యసందేశదాతలు అందరూ ఈ పిలుపునే అందజేస్తూ వచ్చారు. అందువల్లనే వారిని దివ్య ఖుర్‌ఆన్‌లో ముజక్కిర్ (జ్ఞాపకం చేసే వారు) అని, జిక్ర్ (జ్ఞాపకం) అనీ, తజ్‌కిర (జ్ఞాపిక) అని ప్రస్తావించడం జరిగింది. అలాగే వారు చేసే సేవను తజ్‌కీర్ (జ్ఞాపకం చెయ్యడం) అని పేర్కొనడం జరిగింది. అంటే, ప్రవక్తలయినా, దైవ గ్రంథాలయినా, సత్య సందేశ దాతలైనా మానవునిలో ఏదో కొత్త విషయాన్ని సృజించరు; వారిలో మునుపే నిక్షిప్తమయి ఉన్నదాన్ని పైకి వ్యక్తమయ్యే పరిస్థితులు కల్పిస్తారని భావం.

★ మానవ ఆత్మ, ప్రతి యుగంలోనూ ఈ జ్ఞాపకం చేసే క్రియకు స్పందిస్తూ సకారాత్మకంగా సమాధానమివ్వడం కూడా ఒక నిరూపణే. మానవునిలో నిజంగానే ఏదో 'జ్ఞానం' దాగి ఉంది, అందువల్లనే పిలుపునిచ్చేవాని మాటను అది గుర్తించి సకారాత్మకంగా స్పందించి వ్యక్తమయింది.

★ మరో విషయం: అజ్ఞానం, మూఢత్వం, మనోవాంఛలు,

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ الَّذِيْٓ اٰتَيْنٰهُ اٰيٰتِنَا فَانْسَلَخَ مِنْهَا فَاَتْبَعَهُ الشَّيْطٰنُ فَكَانَ مِنَ
الْغٰوِيْنَ ﴿١٧٥﴾ وَلَوْ شِئْنَا لَرَفَعْنٰهُ بِهَا وَلٰكِنَّهٗٓ اَخْلَدَ اِلَى الْاَرْضِ وَاتَّبَعَ هَوٰىهُ ۚ فَمَثَلُهٗ كَمَثَلِ
الْكَلْبِ ۚ اِنْ تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ اَوْ تَتْرُكْهُ يَلْهَثْ ۭ ذٰلِكَ مَثَلُ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ

175 - 176 ..... ముహమ్మద్, వీరికి ఆ వ్యక్తి వృత్తాంతాన్ని వినిపించు–అతనికి మేము మా వచనాల జ్ఞానాన్ని ప్రసాదించాము.[138] కాని అతను వాటి అనుసరణను వదలివేసి పారిపోయాడు. అప్పుడు షైతాన్ అతని వెంటపడ్డాడు. కడకు అతనేమో మార్గవిహీనులయిన వారిలో చేరిపోయాడు. మేము కోరితే అతనికి ఆ వచనాల ద్వారా ఔన్నత్యాన్ని ప్రసాదించి ఉండేవారము. కాని అతను నేల వైపునకే ఒరిగిపోయాడు, తన మనోకాంక్షలనే అనుసరించాడు. కనుక అతని స్థితి కుక్కలా తయారయింది. దాన్ని మీరు తరిమి కొట్టినా అది నాలుక వేలాడదీసుకునే ఉంటుంది. దాన్ని వదలి వేసినా అది నాలుక వేలాడ దీసుకునే ఉంటుంది.[139] మా వచనాలను అబద్ధాలని తృణీకరించే ప్రజలకు వర్తించే ఉపమానం ఇదే.

దురభిమానాలు, జిన్నులూ, మానవుల్లోని షైతానుల మార్గ విహీన బోధనలు, ప్రేరణలు సదా ఈ జ్ఞానాన్ని అణచి వెయ్యడానికి, దాచి వెయ్యడానికి, పెడదారి పట్టించడానికి, రూపుమాపడానికి కృషి చేశాయి. ఫలితంగా బహుదైవారాధన, నాస్తికవాదం, భౌతికవాదం, దైవధిక్కారభావం, నీతి రాహిత్యం, ఆచరణాత్మక అరాచకత్వం ప్రబలి పోతూ వచ్చాయి. కాని ఈ సమస్త మార్గవిహీన శక్తుల సమైక్య కృషి ఎంత జరిగినా ఆ 'జ్ఞానం' ఆదిలో వేసిన ముద్ర మానవ హృదయ ఫలకంపైన ఎంతో కొంత చెరగకుండా ఉండిపోయింది. అందువల్లనే జ్ఞాపకం చేసే (తజ్‌కీర్), పునరుజ్జీవింపజేసే (తజ్‌దీద్) కృషి దాన్ని పైకి ఉబికి వచ్చేలా చెయ్యడంలో సఫలీకృతం అవుతూ వచ్చింది.

ప్రస్తుత ప్రపంచ జీవితంలో జనులు, సత్యాన్నీ, యదార్థాన్నీ తిరస్కరించడానికే గట్టిగా పూనుకున్నారన్న విషయంలో సందేహం లేదు; వారు తమ పిడివాదం వల్ల ఈ ఆజన్మ ముద్రను కాదనగలరు, లేదా దాన్ని సందేహాస్పదమయినదని నిరూపించ గలరు. కాని గణన దినం స్థాపించబడినప్పుడు వారి సృష్టికర్త, ఆది దినాన జరిగిన ఆ సమావేశానికి సంబంధించిన జ్ఞాపకాలను వారి చేతనలో, వారి జ్ఞాపకశక్తిలో పునరుజ్జీవింపజేస్తాడు. ఆదిలో వారు ఆయన్ని తమ ఒక్కగానొక్క ఆరాధ్యునిగా, ప్రభువుగా స్వీకరించిన విషయాన్ని గుర్తుకు తెస్తాడు; ఆ ఒప్పుకోలు ముద్రపడి వారి అంతర్యాల్లో చిరస్థాయిగా ఉండేదన్న విషయాన్ని వారి ఆత్మలలో నుంచే ముందుకు తెచ్చి రుజువు చేస్తాడు. వారు దాన్ని ఎన్ని విధాలుగా అణచివేశారో, ఎప్పుడెప్పుడు, ఏ ఏ సందర్భాలలో వారి మనస్సులు దాన్ని ధ్రువ పరుస్తూ మూగగా చాటాయో, వారి చుట్టుప్రక్కల వ్యాపించిన మార్గవిహీనతలకు ప్రతిగా వారి ఆంతర్యం ఎక్కడెక్కడ, ఏ ఏ సమయాల్లో నిరసనగా, ఆవేదనగా ఘోషించిందో, సత్య సందేశదాతల ఆహ్వానానికి సకారాత్మకంగా స్పందించడానికి, బాహాటంగా వ్యక్తమవడానికి వారిలో దాగివున్న జ్ఞానం ఎన్నెన్ని సార్లు, ఎన్నెన్ని చోట్ల ఆరాటపడిందో, అలాంటి సందర్భాలన్నింటిలో వారు తమ దురభిమానాలు, మనోకాంక్షల కారణంగా ఎన్నెన్ని సాకులు, కుంటి కారణాలు ముందుంచి దాన్ని వంచించారో, దాని నోరు నొక్కారో, అణగద్రొక్కారో ఇదంతా వారి జీవితాల చిట్టానుండి కళ్ళకు కట్టినట్టు ఆయన ప్రదర్శిస్తాడు. సకల రహస్యాలూ బట్టబయలయ్యే ఆ సమయాన పిడివాదానికి తావుండదు, నేరుగా నేరాన్ని ఒప్పుకోవడం తప్పదు. అందువల్లనే దివ్య ఖుర్‌ఆన్ అంటోంది – అప్పుడు అపరాధులు మాకు వాటి జ్ఞానం లేదనో, మేము ఏమారి ఉన్నామనో అనలేరు. మేము తిరస్కరించాము, తెలిసీ సత్యాన్ని నిరాకరించాము అని అనడం తప్ప వారికి గత్యంతరం మిగులదు.

فَاقْصُصِ الْقَصَصَ لَعَلَّهُمْ يَتَفَكَّرُونَ ۝ سَاءَ مَثَلًا الْقَوْمُ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا
وَأَنفُسَهُمْ كَانُوا يَظْلِمُونَ ۝ مَن يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِي ۖ وَمَن يُضْلِلْ
فَأُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ۝ وَلَقَدْ ذَرَأْنَا لِجَهَنَّمَ كَثِيرًا مِّنَ الْجِنِّ وَالْإِنسِ ۖ
لَهُمْ قُلُوبٌ لَّا يَفْقَهُونَ بِهَا وَلَهُمْ أَعْيُنٌ لَّا يُبْصِرُونَ بِهَا وَلَهُمْ آذَانٌ
لَّا يَسْمَعُونَ بِهَا ۚ أُولَٰئِكَ كَالْأَنْعَامِ بَلْ هُمْ أَضَلُّ ۚ أُولَٰئِكَ هُمُ الْغَافِلُونَ ۝

....176 - 179 నీవు ఈ గాధలు వీరికి వినిపిస్తూనే ఉండాలి. బహుశా వీరు అప్పుడయినా కొంత పరిశీలిస్తారేమో! మా వచనాలను తిరస్కరించిన వారి ఉపమానం మా చెడ్డది. వారు తమకు తామే అన్యాయం చేసుకుంటూ ఉన్నారు. అల్లాహ్ మార్గబోధన చేసిన వ్యక్తి మాత్రమే రుజుమార్గాన్ని పొందుతాడు. అల్లాహ్ తన మార్గదర్శకత్వం దక్కకుండా చేసిన వ్యక్తి మాత్రమే నిష్ఫలుడు, నిష్కామితార్థుడు. యదార్థం ఏమిటంటే, జిన్నులలోనూ మానవులలోనూ అనేకమందిని మేము నరకం కొరకే సృజించాము.[140] వారికి మనస్సులున్నా వారు వాటినుపయోగించి ఆలోచించరు. వారికి కన్నులున్నా వారు వాటితో చూడరు. వారికి చెవులున్నా వారు వాటితో వినరు. వారు పశువుల్లాంటి వారు, కాదు, వాటికన్నా దిగజారినవారు; వీరంతా ఏమరుపాటులో మునిగిపోయినవారు.

وَشَهِدُوا عَلَىٰ أَنفُسِهِمْ أَنَّهُمْ كَانُوا كَافِرِينَ (الانعام ۱۳۰)

'తాము తిరస్కారానికి పాల్పడ్డామని వారు తమ ఆత్మలకు వ్యతిరేకంగా తామే సాక్ష్యం పలుకుతారు'. *(అన్ ఆమ్ : 130)*

136. అంటే మానవుని ఆత్మలో ఉన్న సత్యజ్ఞానానికి సంబంధించిన చిహ్నాలు అతి స్పష్టంగా సూచిస్తున్నాము.

137. అంటే భావం "తిరుగుబాటు, వైముఖ్యాల వైఖరిని మానుకుని దాస్యం, విధేయతా మార్గానికి మరలుతారు" అని.

138. దీనివల్ల తెలిసేదేమిటంటే, ఇందులో సూచించిన వ్యక్తి ఎవరో నిర్దిష్టమయిన వ్యక్తే. కాని ఇది అల్లాహ్, ఆయన సందేశహరుల అత్యంత నైతిక ఔన్నత్యానికి ప్రతీక. వారు ఒకరి చెడుగును ఉదాహరణగా పేర్కొన్నప్పుడు సాధారణంగా అతని పేరును వివరించరు. ఆ వ్యక్తిత్వాన్ని మరుగుపరచి కేవలం అతని దుష్టవైఖరిని ప్రస్తావిస్తారు. తద్వారా అతన్ని అవమాన పరచకుండా అసలు ఉద్దేశ్యాన్ని సాధించవీలవుతుంది. అందువల్లనే ఖుర్‌ఆన్‌లోనూ, ప్రామాణిక హదీసుల్లోనూ ఇక్కడ ప్రస్తావించిన వ్యక్తి ఎవరో తెలుపడం జరగలేదు. ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు కొందరు, ప్రవక్త కాలంలోనూ, అంతకు పూర్వపు చరిత్రలోనూ గతించిన విభిన్న వ్యక్తులకు ఈ ఉదాహరణను వర్తింప జేయజూశారు. ఒకరు 'బల్‌అమ్ బిన్ బాఔరా' ను పేర్కొంటే మరొకరు 'ఉమయ్య బిన్ అబిస్సలత్'ను ఇంకొకరు 'సైఫీ ఇబ్నురాహిబ్'ని ప్రస్తావించారు. కాని వాస్తవానికి ఈ ఉపమానంలో పేర్కొన్న ఆ ప్రత్యేక వ్యక్తి మరుగుననే ఉన్నాడు. అయితే ఈ ఉపమానంలో పేర్కొన్న లక్షణంగల ప్రతి వ్యక్తికీ ఇది వర్తిస్తుంది.

139. క్లుప్తమయిన ఈ రెండు వాక్యాలలో గొప్ప ప్రాముఖ్యంగల విషయాన్ని తెలుపడం జరిగింది. దాన్ని కాస్త వివరంగా అర్థం చేసుకోవడం అవసరం.

ఉదాహరణగా పేర్కొన్న వ్యక్తి దైవ వచనాల జ్ఞానం కలవాడు. అంటే యదార్థాన్ని ఎరిగినవాడు. ఈ జ్ఞానం మూలంగా అతను,

وَ لِلّٰهِ الْاَسْمَآءُ الْحُسْنٰى فَادْعُوْهُ بِهَا ۪ وَ ذَرُوا الَّذِيْنَ يُلْحِدُوْنَ
فِيْۤ اَسْمَآئِهٖ ؕ سَيُجْزَوْنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿۱۸۰﴾ وَ مِمَّنْ خَلَقْنَاۤ
اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَ بِهٖ يَعْدِلُوْنَ ﴿۱۸۱﴾ ع ۲۲ ۱۰ ۱۲ وَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
سَنَسْتَدْرِجُهُمْ مِّنْ حَيْثُ لَا يَعْلَمُوْنَ ﴿۱۸۲﴾ وَ اُمْلِيْ لَهُمْ ؕ اِنَّ كَيْدِيْ مَتِيْنٌ ﴿۱۸۳﴾

180 - 183 అల్లాహ్ మాత్రమే ఉత్తమమయిన పేర్లకు అర్హుడు.[141] ఆయన్ని ఉత్తమమయిన పేర్లతోనే పిలువండి. ఆయనకు పేర్లు పెట్టే విషయంలో సక్రమ మార్గానికి విముఖులయ్యే వారిని వదలివెయ్యండి. తాము చేస్తూ ఉన్న దానికంతటికీ వారు ప్రతిఫలాన్ని అనుభవించి తీరుతారు.[142] మా సృష్టిలోనే ఒక వర్గముంది, అది సరిగ్గా సత్యత కనుగుణంగా బోధిస్తుంది, సత్యం ఆధారంగానే న్యాయం చేస్తుంది. (ع 22) ఇక మా వచనాలను అబద్ధాలని తిరస్కరించిన వారిని మటుకు, వారికి తెలియనయినా తెలియని విధంగా మేము క్రమేణ వినాశం వైపునకు తీసుకుపోతాము. నేను వారికి విడుపు నిస్తున్నాను. నా యుక్తికి ఇక విరుగుడేలేదు.

తనకు తెలిసిన తప్పుడు వైఖరికి దూరంగా ఉండాలి. తనకు సరయినదిగా తెలిసిన వైఖరిని అవలంబించాలి. ఈ జ్ఞానానికి అనుగుణమయిన ఆచరణ కారణంగానే అల్లాహ్ అతన్ని అత్యున్నత మానవీయ స్థానాలకు పదోన్నతినిచ్చేవాడు. కాని అతను ప్రాపంచిక ప్రయోజనాలు, రుచులు, అలంకారాల వైపునకే మొగ్గాడు. మనోకాంక్షలను ఎదిరించి నిటారుగా నిలువ డానికి బదులు వాటికి లొంగిపోయాడు. ఉన్నత సోపానాల సాధన కొరకు, ప్రపంచ వ్యామోహాలకు అతీతంగా వ్యవహరించ డానికి బదులు వాటికి దాసోహమని తన ఉన్నత సంకల్పాల నన్నింటినీ, తన మేధో ప్రగతి, నైతిక వికాసాల అవకాశాలనన్నిం టినీ జారవిడుచుకున్నాడు. అతని జ్ఞానం అతణ్ణి ఏ హద్దుల్ని కాపాడమని కోరుతుందో వాటినన్నింటినీ ఉల్లంఘించి దాటి పోయాడు. అతను కేవలం తన నైతిక బలహీనత కారణంగా తెలిసీ సత్యానికి విముఖుడయి పారిపోతే దాపులోనే కాచుకు కూర్చున్న షైతాన్ అతని వెంటపడ్డాడు. తరువాత అతన్ని ఒక్కొక్క మెట్టు పతనానికే దిగజార్చుతూ పోయాడు. కడకు ఆ తన ఉచ్చులో చిక్కుకుని తమ బుద్ధివివేకాల సిరిని పూర్తిగా కోల్పోయి భంగపడిన వారిలోకి అతన్ని చేర్చనంత వరకు ఆ దుర్మార్గుడు ఊపిరి పీల్చుకోలేదు.

ఆ తరువాత పరమ ప్రభువు ఆ వ్యక్తి స్థితిని ఒక కుక్కకు సమానంగా పోల్చాడు. ఎన్నటికీ ఆరని దాని పేరాశాజ్వాలకు, ఎప్పటికీ తీరని దాని చాపల్యానికి ప్రతీకగా నిత్యం నీరు కార్చుతూ ఉండే దాని నాలుక సదా వ్రేలాడుతూనే ఉంటుంది. ఈ పోలికకు మూలం కూడా తెలిసిందే. ప్రపంచం పట్ల అత్యాశతో గుడ్డివాడయి ప్రవర్తించే వ్యక్తిని మనం సాధారణంగా కుక్కతో పోలుస్తాము. కుక్క నైజం ఏమిటీ? పేరాశ, చావని ఆకలి. ఎటుపోయినా అది నేలను వాసన చూస్తూపోతూ ఉంటుంది- ఎక్కడయినా, ఏదయినా తినే వస్తువు దొరుకు తుందేమోనని. దాని మీదికి రాయి విసిరి తరిమినా దాని ఆశ చావదు. ఆ విసిరిన వస్తువు ఏదయినా ఎముకో, రొట్టెముక్కో కావచ్చని ఆ 'ఆకలి గులాము' ఎగిరి దాన్నీ నోట కరచుకుం టుంది. దాన్ని పట్టించుకోకపోయినా పేరాశాగ్రస్త జీవి ఆశల ప్రపంచం గుండెల్లో దాచుకుని, నాలుక వ్రేలాడదీసి రొప్పుతూ రోజుతూ నిలబడే ఉంటుంది. ప్రపంచం మొత్తాన్ని అది కడుపు కంటితోనే చూస్తుంది. ఏదయినా పెద్ద మృత కళేబరం, ఎన్నో కుక్కలకు సరిపడేదయినా ఏ కుక్క కూడా అందులోంచి కేవలం తన వాటా తీసుకోవడంతో తృప్తిపడదు. దాన్ని కేవలం తన కోసమే ప్రత్యేకించుకోవాలని చూస్తుంది. మరో కుక్కను దాని చేరువకు చేరనివ్వదు. ఉదర కాంక్ష తీరిన తరువాత దాన్ని

లోబరచుకున్నదేదయినా ఉంటే అది కామ వాంఛ. దాని శరీరం మొత్తాన్ని దానికి ఎంతో ఇష్టమయిన అంగం ఏదయినా ఉంటే అది, దాని మర్మాంగం. దాన్ని వాసన చూడటం, నాకడంలోనే అది సదా నిమగ్నమయి ఉంటుంది. కనుక ఈ ఉపమానానికి భావం, ప్రపంచ వ్యామోహపరుడయిన వ్యక్తి జ్ఞానం, విశ్వాసాల పాశాన్ని తెంచుకుని పరిగెత్తి, మనస్సు కోరే గుడ్డి కోర్కెల చేతుల్లో తన పగ్గాలు పట్టించాడంటే ఇక 'కుక్క' స్థితికి దిగజారేంత వరకు ఆగదు. ఆసాంతం ఉదరం, ఆసాంతం మర్మాంగం!

140. అంటే 'మేము వాళ్ళను పుట్టించిందే నరకంలోకి పంప డానికి' అనీ, 'వారిని ఉనికిలోకి తెచ్చినప్పుడే వారిని నరకాగ్నికి ఆహుతి చెయ్యాలని నిర్ణయించుకున్నామ'నీ అర్థం కాదు. దీనికి నిజమయిన భావం, మేము వారిని మనసు, మేధ, కళ్ళూ, చెవులు ప్రసాదించి మరీ పుట్టించాము. దుర్మార్గులు వాటిని ఉపయోగించనేలేదు. తమ దుష్కృత్యాల మూలంగా కడకు నరకానికి ఆహుతి అయ్యారు. ఈ విషయాన్ని చెప్పడానికి, మానవ భాషలో అత్యంత విచారాన్ని, నిస్పృహను తెలిపేందుకు ప్రయోగించే భావప్రకటనా విధానాన్ని అనుసరించడం జరిగింది. ఉదాహరణకు ఒకే తల్లికి చెందిన కొడుకులు కొందరు, యుద్ధానికి వెళ్ళి అందులో అసువులు బాసినట్లయితే ఆయమ్మ కలసిన ప్రతివ్యక్తితో, ఎంతో బాధగా ఇలా అంటూ ఉంటుంది.' 'వీళ్ళను నేను ఈ అగ్నికేళిలో అంతమైపోవడానికే పెంచి పోషించాను!' ఇలా చెప్పడంలోగల ఉద్దేశ్యం, నిజంగానే ఆవిడ వాళ్ళను అందుకే పెంచి పోషించిందనికాదు. వాస్తవంగా ఎంతో నిస్పృహతో ఆవిడ చెప్పదలచుకున్నది, 'నేను ఇన్ని కష్టాలు భరించి, నా గుండెలు పిండి త్రాగించి, ఈ పిల్లల్ని పోషించాను. కాని ఈ యుద్ధం పాడుగాను, నా కష్టాన్ని, నా త్యాగఫలాన్నీ ఇలా పొట్టన పెట్టుకుంది' అని మాత్రమే.

141. ఇక ప్రసంగం ముగింపునకు చేరుకుంటూ ఉంది. అందువల్ల చివరగా బోధన, అధిక్షేపణ రెండూ మేళవించిన ధోరణిలో, జనులను వారి కొన్ని ప్రస్ఫుటమయిన దౌష్ట్యాల పట్ల హెచ్చరించడం జరుగుతోంది. ప్రవక్త సందేశం పట్ల వారు అనుసరిస్తున్న తిరస్కార, అవహేళనావిధానం ఎంత తప్పయినదో ఎత్తి చూపి దాని దుష్పరిణామాన్ని గురించి జాగరూక పరచడం జరుగుతోంది.

142. మానవుడు పదార్థాలకు పెట్టే పేరు, ఆ పదార్థం గురించి అతని మనసులో ఉన్న భావనకు అద్దం పడుతుంది. భావనలో లోటుంటే అది పేరులో లోటుగా వ్యక్తమవుతుంది. పేరులో లోటుంటే భావనలో లోటుందనడానికి నిదర్శనం. అలాగే పదార్థాలతో మనిషి పెట్టుకునే సంబంధం సయితం మనిషి వాటిని గురించి ఏర్పరచుకున్న భావనకనుగుణంగానే ఉంటుంది. భావనలోని తప్పు సంబంధంలో తప్పుగా పరిణమిస్తుంది. భావనలోని సవ్యత, సక్రమతలు సంబంధంలోని సవ్యత సక్రమతలలో ప్రస్ఫుటమవుతాయి. ఈ యదార్థం ప్రపంచంలోని అన్ని పదార్థాల విషయంలో ఎలా వర్తిస్తుందో అదే విధంగా దైవం విషయంలోనూ వర్తిస్తుంది. అల్లాహ్‌కు మనిషి ప్రతిపా దించే పేరు (దేవుని వైయక్తిక పేరయినా గుణ వాచకాలయినా) విషయంలో మనిషి చేసే పొరపాటు, నిజానికి అది అల్లాహ్ వ్యక్తిత్వం పట్ల, ఆయన లక్షణాల పట్ల మనిషి విశ్వాసాల పరిణామ ఫలమే. అలాగే దైవం విషయంలో మనిషి తన భావనలోను, విశ్వాసంలోనూ ఎన్ని తప్పులు, ఎన్ని రకాలుగా చేస్తాడో అన్ని తప్పులు, అన్ని రకాలుగా అతని జీవితంలో నైతిక వైఖరిని రూపొందించుకోవడంలో అతనిచేత జరుగుతాయి. ఎందువల్లనంటే మానవుని నైతిక వైఖరి నిర్మాణం పూర్తిగా , దైవం గురించి మనిషి ఏర్పరచుకున్న భావనల మీద, దైవంతో విశ్వానికీ తనకూగల సంబంధాన్ని గురించి మలచుకున్న భావనల మీద ఆధారపడి ఉంటుంది. అందువల్లనే ఇలా చెప్పడం జరిగింది. దైవానికి పేర్లు పెట్టడంలో తప్పు చెయ్యకండి. దైవానికి మంచి పేర్లే తగినవి. మంచి పేర్లతోనే ఆయన్ని స్మరించాలి. ఆయనకు పేర్లు ప్రతిపాదించడంలో ధర్మభ్రష్టు లయినవారి అంతిమ పరిణామం ఘోరంగా విఫలమయింది.

"మంచి పేర్లు" అంటే దేవుని మహత్తు, గొప్పదనం, ఆయన పవిత్రత, పరిశుద్ధత, ఆయన పరిపూర్ణ గుణగణాలను చాటే పేర్లని ఉద్దేశం. మూలంలో వాడిన الحاد 'ఇల్హాద్' అనే పదానికి అర్థం కేంద్రంనుండి తప్పిపోవడం, సరయిన దిశ నుండి విముఖులవడం అన్నది. బాణం సరయిన లక్ష్యం తప్పి మరో వైపున తగిలితే అరబీలో الحد السهم الهدف، బాణం లక్ష్యం నుండి తప్పుకుంది అని అంటారు. దైవ నామం విషయంలో సవ్యతను తప్పుకోవడం అంటే దైవానికి, ఆయన స్థానానికి తగని పేర్లు పెట్టడం; దేవుని మర్యాదకు తగని పేర్లు, ఆయనకు లోటును, తప్పును, కొరతను ఆపాదించే పేర్లుపెట్టడం లేదా

أَوَ لَمْ يَتَفَكَّرُوا ۗ مَا بِصَاحِبِهِمْ مِّنْ جِنَّةٍ ۚ إِنْ هُوَ إِلَّا نَذِيرٌ مُّبِينٌ ﴿١٨٤﴾
أَوَلَمْ يَنظُرُوا فِي مَلَكُوتِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا خَلَقَ اللَّهُ مِن شَيْءٍ وَأَنْ
عَسَىٰ أَن يَكُونَ قَدِ اقْتَرَبَ أَجَلُهُمْ ۖ فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ يُؤْمِنُونَ ﴿١٨٥﴾
مَن يُضْلِلِ اللَّهُ فَلَا هَادِيَ لَهُ ۚ وَيَذَرُهُمْ فِي طُغْيَانِهِمْ يَعْمَهُونَ ﴿١٨٦﴾

184 - 186 ఈ జనం ఎన్నడూ ఆలోచించలేదా – వీరి తోటిమిత్రునికి మతి భ్రమణం లాంటిది ఏదీ లేదని? అతను ఒక హెచ్చరించే వ్యక్తి, (చెడు పరిణామం ఎదురయ్యేముందే) అతి స్పష్టంగా హెచ్చరిస్తున్నాడు. ఆకాశాలూ భూమీ నిర్వహణను గురించి వీరెన్నడూ లోతుగా పరిశీలించలేదా, దైవం సృష్టించిన మరే వస్తువునయినా కళ్ళు తెరచి చూడలేదా?[143] పోనీ, తమ జీవన వ్యవధి పూర్తి కావచ్చిందేమో అన్న ఆలోచన కూడా వీరికి రాలేదా?[144] మరి ఈ ప్రవక్త హెచ్చరిక తరువాత, ఇక వీరు విశ్వసించే విషయం మరేది కాగలదు?– అల్లాహ్, మార్గబోధనకు దూరం చేసిన వ్యక్తికి మరెవరూ దారి చూపేవాడు లేడు. అల్లాహ్ వారిని వారి పెడసరితనంలోనే దారి తప్పి తిరిగేలా వదలివేస్తాడు.

ఆ పవిత్ర మహోన్నత శక్తి పట్ల ఏదయినా తప్పుడు విశ్వాసం వ్యక్తం చేసే పేర్లు పెట్టడం అని అర్థం. అలాగే కేవలం దైవానికే తగిన పేర్లను సృష్టిలో దేనికైనా పెట్టడం కూడా సక్రమతను తప్పుకోవడమే అనిపిస్తుంది. 'దేవుని పేర్లు పెట్టే విషయంలో సక్రమ మార్గానికి విముఖులయ్యే వారిని వదలివెయ్యండి' అని చెప్పిన దానికి భావమేమిటంటే వారు మంచిగా చెప్పినదాన్ని అర్థం చేసుకోకపోతే వారి పిడివాదనల్లో మీరు చిక్కుకు పోనవసరంలేదు. తమ మార్గవిహీనతకు పరిణామాన్ని వారే స్వయంగా చవిచూస్తారు.

143. 'తోటి మిత్రుడు' అంటే మహనీయ ముహమ్మద్ (స) అని భావం. ప్రవక్త మహనీయులు ఆ జనం మధ్యనే పుట్టారు, వారి మధ్యనే నివసించారు, బాల్యం నుండి యవ్వనం, యవ్వనం నుండి వృద్ధాప్యం వరకు గడిపారు. దైవదౌత్యానికి మునుపు జాతి మొత్తం ఆయన్ని అత్యంత సౌజన్య శీలుడు, బుద్ధి కుశలుడుగా కొనియాడింది. దైవదౌత్యం తరువాత ఆయన దైవ సందేశాన్ని అందజెయ్యగానే అకస్మాత్తుగా ఆయన్ని మతిభ్రమించినవాడు ('జిన్ను'పట్టినవాడు) అని ఆ ప్రజలే ఆరోపించసాగారు. ఈ ఆరోపణ, ఆయన దైవదౌత్య ప్రకటనకు పూర్వపు విషయంలో కాదని, ప్రవక్తగా ఆయన ప్రచారం చేస్తున్న సందేశం విషయంలోనే అని తెలుస్తూనే ఉంది. అందువల్లనే ఇలా ప్రశ్నించడం జరిగింది: వీరెప్పుడయినా ఆలోచించారా? ఈ సందేశంలో ఏ మాట మతిభ్రమణను సూచిస్తోంది? ఏ మాట అర్థరహిత మయింది? ఏది నిరాధారమయింది మరేది అసమంజస మయింది? వీరు భూమీ ఆకాశాల వ్యవస్థ పట్ల యోచించినట్ల యితే, లేదా దైవం సృష్టించిన మరే వస్తువు నయినా కాస్త నిలకడతో పరిశీలించినట్లయితే యదార్థమేమిటో తెలిసేదే! వారి తోటి మిత్రుడు బోధిస్తూ ఉన్న విషయాలన్నీ – బహుదైవారాధన ఖండన అయినా, ఏకేశ్వరోపాసన సమర్థన అయినా, దైవదాస్య సందేశమయినా, మానవుని బాధ్యతా భావమయినా, జవాబు దారీతనమయినా–ఇవన్నీ సత్యమయినవని ఈ విశ్వవ్యవస్థతో పాటు ఇందులోని ఒక్కొక్క కణం సాక్ష్య మిస్తోందే!

144. అవివేకులు ఈ మాత్రం కూడా ఆలోచించలేరా, మరణ కాలం ఎవరికీ తెలియదని, ఎవరి కాలం ఎప్పుడు పూర్తయి అంతం ఎదురవుతుందో ఎవరూ ఎరుగరని? అలాంటప్పుడు తమలో ఒకరి అంతిమ సమయం ఆసన్నమయి అతను తన వైఖరిని చక్కదిద్దుకునేందుకు తనకు లభించిన ఈ గడువు మార్గవిహీనతలో, దుష్కార్యాలలోనే గడచిపోతే కడకు అతని పరిణామం ఎలా ఉంటుందో వీరు ఆలోచించారా?

يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ۭ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ رَبِّيْ ۚ لَا يُجَلِّيْهَا
لِوَقْتِهَآ اِلَّا هُوَ ۭ ثَقُلَتْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ لَا تَاْتِيْكُمْ اِلَّا بَغْتَةً ۭ يَسْـَٔلُوْنَكَ كَاَنَّكَ
حَفِيٌّ عَنْهَا ۭ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝ قُلْ لَّآ اَمْلِكُ
لِنَفْسِيْ نَفْعًا وَّلَا ضَرًّا اِلَّا مَا شَاۗءَ اللّٰهُ ۭ وَلَوْ كُنْتُ اَعْلَمُ الْغَيْبَ لَاسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ ۚۛ
وَمَا مَسَّنِيَ السُّوْۗءُ ۭ اِنْ اَنَا اِلَّا نَذِيْرٌ وَّبَشِيْرٌ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝ ھُوَ الَّذِيْ خَلَقَكُمْ مِّنْ
نَّفْسٍ وَّاحِدَةٍ وَّجَعَلَ مِنْهَا زَوْجَهَا لِيَسْكُنَ اِلَيْهَا ۚ فَلَمَّا تَغَشّٰىهَا حَمَلَتْ حَمْلًا خَفِيْفًا
فَمَرَّتْ بِهٖ ۚ فَلَمَّآ اَثْقَلَتْ دَّعَوَا اللّٰهَ رَبَّهُمَا لَىِٕنْ اٰتَيْتَنَا صَالِحًا لَّنَكُوْنَنَّ مِنَ الشّٰكِرِيْنَ ۝
فَلَمَّآ اٰتٰىهُمَا صَالِحًا جَعَلَا لَهٗ شُرَكَاۗءَ فِيْمَآ اٰتٰىهُمَا ۚ فَتَعٰلَى اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ۝

187 - 188 ఈ జనం నిన్ను అడుగుతున్నారు, ఇంతకూ ఆ ప్రళయ గడియ ఎప్పుడు ఆసన్నమవుతుందని. చెప్పు, "దాని జ్ఞానం నా ప్రభువుకే పరిమితం, నిర్ణీత కాలానికి ఆయనే దాన్ని బహిర్గతపరుస్తాడు. ఆకాశాల్లోనూ భూమిలోనూ అది అత్యంత కఠినమయిన సమయం. అది మీపైన అకస్మాత్తుగానే వచ్చిపడుతుంది." నీవు కూడా దాని అన్వేషణలోనే ఉన్నట్టు వీరు నిన్ను దాన్ని గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు, "దాని నిజ జ్ఞానమయితే కేవలం అల్లాహ్‌కే దక్కుతుంది, కాని చాలా మంది ఈ వాస్తవాన్ని ఎరుగరు." ముహమ్మద్, వీరికి చెప్పు, "నేను నా స్వంత విషయంలోనూ ఎలాంటి లాభనష్టాలపైనా అధీనం కలిగిలేను, అల్లాహ్ మాత్రం ఏది కోరితే అదే జరుగుతుంది. ఒకవేళ నాకు అగోచర విషయ జ్ఞానమున్నట్లయితే నా కొరకు అనేక ప్రయోజనాలను నేను సమకూర్చుకునే వాడిని, నాకు ఎన్నడూ ఎలాంటి హానీ కలిగేది కాదు.[145] నేను, నా మాటను నమ్మే జనానికి కేవలం హెచ్చరిక చేసే వాడినీ, శుభవార్త నిచ్చేవాడిని మాత్రమే." (23)

189 - 198 అల్లాహ్ ఆయనే - మిమ్మల్ని ఒకే ప్రాణి ద్వారా పుట్టించిన వాడు - దాని జాతి తోనే దాని జతను చేశాడు - దాని వద్ద నెమ్మదిని పొందాలని. పురుషుడు స్త్రీని కప్పివేసినప్పుడు ఆమె తేలికపాటి గర్భం దాల్చింది. ఆమె దాన్ని మోస్తూ తిరిగేది. తరువాత ఆమె బరువెక్కినప్పుడు ఉభయులూ తమ ప్రభువయిన అల్లాహ్‌ను ఇలా వేడుకున్నారు: 'నీవు మాకు ఉత్తమ శిశువును ప్రసాదిస్తే మేము నీకు కృతజ్ఞులమయి మెలుగుతాము'. కాని అల్లాహ్ వారికి పరిపూర్ణ శిశువు నిచ్చినప్పుడు వారిరువురు తమకు ప్రాప్తించిన ఈ అనుగ్రహంలో ఇతరుల్ని కూడా ఆయనకు సహవర్తులుగా ఎంచసాగారు. వీరు కల్పించే ఈ సహవర్తులకు అల్లాహ్ అతీతుడు, ఎంతో ఉన్నతుడు.[146]

145. భావమేమిటంటే ప్రళయం సంభవించే సరయిన తేది, అగోచర విషయజ్ఞానం ఉన్నవాడే తెలుపగలడు. నా స్థితి ఏమిటంటే నాకు రేపటి గురించి కూడా తెలియదు. నా పట్లను, నా భార్యా పిల్లల పట్లను ఏమి సంభవించనున్నదో నాకు తెలియదు. మీరే అర్థం చేసుకోగలరు, నాకే ఈ విషయ జ్ఞానం ఉన్నట్లయితే స్వయంగా నేను ఎన్నెన్ని నష్టాలను గురించి తెలుసుకుని వాటి నుండి తప్పించుకునే వాడినో? లేదా ఎన్నెన్ని లాభాలను గురించి, ముందే తెలుసుకుని నా కోసమే వాటిని ప్రోగుచేసుకుని ఉండేవాడినో? అలాంటప్పుడు ఎంత అవివేకులు మీరు, ప్రళయం ఎప్పుడు వస్తుందో అని నన్ను ప్రశ్నిస్తున్నారు!

146. ఇక్కడ బహుదైవారాధకుల అజ్ఞాన పూరితమయిన మార్గవిహీనతలను విమర్శించడం జరిగింది. ప్రసంగ ఉద్దేశ్యం ఏమిటంటే, మానవాళికి ఆదిలో ఉనికిని ప్రసాదించింది పరమ ప్రభువు అల్లాహ్. దీన్ని బహుదైవారాధకులు కూడా కాదనే వారు కారు. అలాగే ప్రతి మనిషికి ఉనికినిచ్చేవాడు కూడా ఆ పరమ ప్రభువే. ఈ విషయమూ బహుదైవారాధకులకు బాగా తెలుసు. స్త్రీ గర్భంలో రేతస్సును నిలుపడం, తరువాత ఆ తేలికపాటి గర్భాన్ని (పిండాన్ని) పోషించి దానికి సజీవ శిశువు రూపాన్ని ఇవ్వడం, ఆ శిశువులో విభిన్న శక్తులు, సామర్థ్యాలు పొందుపరచడం, దాన్ని పరిపూర్ణ మానవునిగా రూపుదిద్ది పుట్టించడం – ఇదంతా అల్లాహ్ అధీనంలో ఉన్నదే. ఒకవేళ అల్లాహ్ స్త్రీ గర్భంలో కోతి, పాము, లేదా మరేదయినా విచిత్రమయిన ప్రాణిని పుట్టించినా, లేదా శిశువుని కడుపులోనే గుడ్డివానిగా, చెవిటివానిగా, కుంటివానిగా, అవిటివానిగా చేసినా, లేదా అతని శారీరక, మానసిక, బౌద్ధిక శక్తుల్లో దేన్నయినా లోపభూయిష్టం చేసినా అల్లాహ్ చేసిన ఈ నిర్మాణాన్ని మార్చగల శక్తి దేనికీ లేదు. ఈ యదార్థం ఏకేశ్వరోపాసకుల వలెనే, బహు దైవారాధకులకు కూడా తెలుసు. ఈ కారణంచేతనే గర్భం దాల్చిన కాలంలో అన్ని ఆశలూ అల్లాహ్ మీదనే పెట్టుకుంటారు–ఆయనే సంపూర్ణమయిన శిశువును పుట్టిస్తాడని. అయినప్పటికీ అజ్ఞానం, అవివేకాల అంధకారం అలుముకున్న కారణాన ఆ ఆశలు నెరవేరగానే, అందమయిన చందమామ లాంటి శిశువు పుట్టగానే దేవీ దేవతలకు, అవతారాలకు, వలీలకు, హజ్రత్ వార్లకు కృతజ్ఞతా సూచకంగా మొక్కుబడులు అర్పించుకుంటారు. శిశువుకు దైవం కాక మరెవరో ప్రసాదించిన సూచనలిచ్చే పేర్లు కూడా పెట్టుకుంటారు. ఉదాహరణకు హుసైన్ బఖ్ష్ (హుసైన్ ప్రసాదు), పీర్ బఖ్ష్ (పీర్ సాహెబ్ ప్రసాదు), అబ్దురసూల్ (రసూల్ దాసుడు), అబ్దుల్ ఉజ్జా (ఉజ్జా దాసుడు) అబ్దుషమ్స్ (సూర్య ప్రసాదు) ఇత్యాదివి.

ఈ ప్రసంగాన్ని అర్థం చేసుకోవడంలో పెద్ద పొరపాటు కూడా జరిగింది. దానికి బలహీనమయిన ఉల్లేఖనాలు మరింత బలం చేకూర్చాయి. మానవ సృష్టి ఒకే ప్రాణితో ప్రారంభమయినట్లు ప్రస్తావన ఉంది. అంటే ఆదమ్ (అలైహిస్సలామ్) సృష్టి అన్న మాట. ఆ వెంటనే ఒక స్త్రీ పురుషుల జంట ప్రస్తావన ఉంది. వారు మొదటనయితే ఒక సంపూర్ణ శిశువు కొరకు అల్లాహ్‌నే ప్రార్థించారు. తరువాత పిల్లవాడు పుట్టగానే అల్లాహ్ వరప్రసాదంలో ఇతరుల్నీ భాగస్వాములుగా చేర్చుకున్నారన్న ప్రస్తావన వచ్చింది. దీని వల్ల ఒక అపార్థం కలిగింది. దైవం తోపాటు ఇతరుల్ని సహవర్తులుగా చేర్చే అపరాధానికి పాల్పడిన ఆ భార్యాభర్తలు తప్పనిసరిగా ఆదమ్, హవ్వా (అలైహిముస్సలామ్)లే అయి ఉంటారని కొందరు అనుకున్నారు. ఈ అపార్థం మీద ఉల్లేఖనాల గలేబు ఒకటి పేరుకుంది. తద్వారా ఒక పూర్తి గాధనే రచించారు. దాని ప్రకారం, హజ్రత్ హవ్వాకు పిల్లలు పుట్టగానే మరణించేవారట, చివరికి ఒక పిల్లవాని పుట్టుక సమయాన షైతాన్ ఆ ఆలుమగల్ని దారి తప్పించి ఆ పిల్లవాని పేరు అబ్దుల్ హారిస్ (షైతాన్ దాసుడు) అని పెట్టమని ప్రేరేపించాడట. జరిగిన ఘోరం ఏమిటంటే ఈ తప్పుడు ఉల్లేఖనాలలో కొన్నింటి ప్రామాణిక పరంపరను దైవ సందేశహరులు (స) వరకు చేర్చారు. కాని వాస్తవానికి ఈ ఉల్లేఖనాలన్నీ పూర్తిగా కల్పితాలు. ఖుర్‌ఆన్ వచనాలూ ఈ కథనాన్ని బలపరచవు. ఖుర్‌ఆన్ చెప్పేదల్లా ఏమిటంటే, మానవాళి ఉనికిని ప్రారంభించిన ఆది దంపతులను సృష్టించినదీ దైవమే. ఆ సృష్టి క్రియలో ఆయనకు తోడ్పడిన వారెవరూ లేరు. ఆ తరువాత ప్రతిసారీ స్త్రీ పురుషుల కలయికవల్ల పుట్టే ప్రతి సంతానాన్నీ సృష్టించేవాడు కూడా ఆ దైవమే. దీన్ని మీ ఆంతర్యాలూ ఒప్పుకుంటాయి. ఇలా ఒప్పుకోవడం చేతనే ఆశానిరాశల మధ్య మీరు డోలలాడేటప్పుడు ఆ ఏకైక దైవాన్నే వేడుకుంటారు. కాని ఆ తరువాత మీ ఆశలు నెరవేరినప్పుడు మీరు బహుదైవారాధన వైపునకు మొగ్గు చూపుతారు అని ఈ ప్రసంగంలో ఏ ప్రత్యేక పురుషుణ్ణీ, ఏ ప్రత్యేక స్త్రీనీ పేర్కొనలేదు. బహుదైవారాధనకు పాల్పడే ప్రతి స్త్రీ పురుషుల స్థితిని ప్రస్తావించడం జరిగింది.

أَيُشْرِكُونَ مَا لَا يَخْلُقُ شَيْئًا وَّهُمْ يُخْلَقُونَ ﴿١٩١﴾ وَلَا يَسْتَطِيعُونَ لَهُمْ نَصْرًا وَّلَآ أَنفُسَهُمْ
يَنصُرُونَ ﴿١٩٢﴾ وَإِن تَدْعُوهُمْ إِلَى الْهُدَىٰ لَا يَتَّبِعُوكُمْ ۚ سَوَآءٌ عَلَيْكُمْ أَدَعَوْتُمُوهُمْ أَمْ أَنتُمْ
صَامِتُونَ ﴿١٩٣﴾ إِنَّ الَّذِينَ تَدْعُونَ مِن دُونِ اللَّهِ عِبَادٌ أَمْثَالُكُمْ فَادْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا
لَكُمْ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٩٤﴾ أَلَهُمْ أَرْجُلٌ يَمْشُونَ بِهَآ أَمْ لَهُمْ أَيْدٍ يَبْطِشُونَ بِهَآ أَمْ لَهُمْ
أَعْيُنٌ يُبْصِرُونَ بِهَآ أَمْ لَهُمْ أُذَانٌ يَسْمَعُونَ بِهَا ۗ قُلِ ادْعُوا شُرَكَآءَكُمْ ثُمَّ كِيدُونِ
فَلَا تُنظِرُونِ ﴿١٩٥﴾ إِنَّ وَلِيِّيَ اللَّهُ الَّذِي نَزَّلَ الْكِتَابَ ۖ وَهُوَ يَتَوَلَّى الصَّالِحِينَ ﴿١٩٦﴾
وَالَّذِينَ تَدْعُونَ مِن دُونِهِ لَا يَسْتَطِيعُونَ نَصْرَكُمْ وَلَآ أَنفُسَهُمْ يَنصُرُونَ ﴿١٩٧﴾
وَإِن تَدْعُوهُمْ إِلَى الْهُدَىٰ لَا يَسْمَعُوا ۖ وَتَرَاهُمْ يَنظُرُونَ إِلَيْكَ وَهُمْ لَا يُبْصِرُونَ ﴿١٩٨﴾

ఎంతటి మూర్ఖులు వీరు, ఏ ఒక్క వస్తువునూ సృష్టించలేని వాటిని, స్వయంగా సృష్టించబడే వాటిని దైవానికి సహవర్తులుగా ఎంచుతున్నారు. అవి వీరికీ సహాయపడజాలవు, తమకు తామూ సహాయం చేసుకోజాలవు. వాటిని రుజు మార్గానికి రమ్మని నీవు పిలుపునిస్తే అవి నీ వెంట రాలేవు. నీవు వాటిని పిలిచినా మౌనం వహించినా రెండూ నీకు సమానమే అవుతాయి.[147] మీరు దైవాన్ని కాదని వేటినయితే పిలిచి మొరపెట్టుకుంటున్నారో అవి కేవలం మీకు పోలినటువంటి దాసులే. వీటిని వేడుకుని చూడండి, వీటిని గురించి మీ అభిప్రాయాలు సరయినవే అయితే ఇవి మీ ప్రార్థనలకు స్పందించి సమాధానాలివ్వాలి. వీటికి కాళ్ళున్నాయా వాటితో నడవడానికి? వీటికి చేతులున్నాయా వాటితో పట్టుకోవడానికి? వీటికి కళ్ళున్నాయా వాటితో చూడటానికి? వీటికి చెవులున్నాయా వాటితో వినటానికి?[148] ముహమ్మద్, వీరికి చెప్పు, "పిలుచుకురండి, మీరు సహవర్తులుగా ఎంచుకున్నవాటిని, తరువాత మీరంతా కలసి నాకు ప్రతికూలంగా కుయుక్తులు పన్నండి, నాకు ఎంత మాత్రం వ్యవధినివ్వకండి. నాకు సహాయకుడూ నా సంరక్షకుడూ ఈ గ్రంథాన్ని అవతరింపజేసిన దైవం; అయన సదాచారులకు మద్దత్తునిస్తాడు.[149] దీనికి భిన్నంగా మీరు దైవాన్ని కాదని పిలుస్తున్నవన్నీ మీకూ సహాయపడలేవు, కనీసం వాటికవి అయినా సహాయం చేసుకునే స్థితిలో లేవు. అంతేకాదు, వాటిని మీరు సన్మార్గాన రమ్మని చెబితే అవి మీ మాటను వినవు కూడా లేవు. అవి మీ వైపునకు చూస్తూ ఉన్నట్లు మీకు అనిపిస్తుంది కాని వాస్తవానికి అవి ఏమీ చూడలేవు."

ఈ సందర్భంలో మరో విషయాన్నీ గమనించడం అవసరం. ఈ వచనాలలో అల్లాహ్ అధిక్షేపించింది, ఖండించింది అరబ్బు బహుదైవారాధకుల్ని. వారి అపరాధం ఒకటే. సంపూర్ణంగా, సర్వాంగ సౌష్ఠవంగా శిశువు పుట్టాలని వారు దైవాన్ని వేడుకునే వారు. పిల్లవాడు పుట్టగానే ఈ అల్లాహ్ బహూకరణకు కృతజ్ఞతాభివందనాల చెల్లింపులో ఇతరుల్ని భాగస్వాములుగా

خُذِ الْعَفْوَ وَأْمُرْ بِالْعُرْفِ وَأَعْرِضْ عَنِ الْجٰهِلِيْنَ ۝ وَإِمَّا يَنْزَغَنَّكَ مِنَ الشَّيْطٰنِ
نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ۚ إِنَّهٗ سَمِيْعٌ عَلِيْمٌ ۝ إِنَّ الَّذِيْنَ اتَّقَوْا إِذَا مَسَّهُمْ طٰٓئِفٌ مِّنَ
الشَّيْطٰنِ تَذَكَّرُوْا فَإِذَا هُمْ مُّبْصِرُوْنَ ۝ وَإِخْوَانُهُمْ يَمُدُّوْنَهُمْ فِي الْغَيِّ ثُمَّ لَا يُقْصِرُوْنَ ۝

199 – 202 ప్రవక్తా, మెతక వైఖరిని, చూపోపు విధానాన్ని పాటించు. ప్రసిద్ధ సత్కార్యాలను బోధిస్తూ ఉండు, మూర్ఖులతో పేచీ పెట్టుకోకు. ఎప్పుడయినా షైతాన్ నిన్ను ప్రేరేపిస్తే అల్లాహ్ శరణు కోరు. ఆయన సమస్తం వింటాడు, సర్వం తెలుసుకుంటాడు. వాస్తవానికి, ధర్మ నిష్ఠగల వారు, షైతాన్ ప్రభావం వల్ల తమకు ఏదయినా దురభిప్రాయం సోకినా వారు వెంటనే జాగరూకులవుతారు. తరువాత సరయిన మార్గమేదో వారు అతి స్పష్టంగా చూడగలుగుతారు. పోతే వారి (అంటే షైతానుల) సోదరులయిన వారు, వారిని దుర్వర్తనలోకే లాక్కుపోతారు. వారిని అలా దారి తప్పించడంలో ఎలాంటి లోటు రానివ్వరు.[150]

ఎంచేవారు. నిస్సందేహంగా ఈ పరిస్థితి ఎంతో హీనమయింది. నేడు ఏకేశ్వరోపాసకులమని చెప్పుకునే వారిలో మనం చూసే బహు దైవోపాసనా పద్ధతులయితే వాటికన్నా హీనమయినవి. ఈ దుర్మార్గులయితే సంతానం కోసం కూడా ఇతరులనే అర్థిస్తారు. గర్భం ధరించిన సమయంలోనూ ఇతరుల పేరిటనే మొక్కులు మొక్కుకుంటారు. పిల్లవాడు పుట్టిన తరువాత మొక్కుబడులూ వారి ఆస్థానాలలోనే చెల్లించుకుంటారు. ఇంత జేసీ వీరు, అజ్ఞాన కాలపు అరబ్బులు బహు దైవారాధకులనీ తాము మటుకు ఏకేశ్వరోపాసకులమనీ చెప్పుకుంటారు. వారికి నరకం తథ్యమని, తమకు మోక్షం గ్యారంటీ అని భావిస్తారు. వారి మార్గ విహీనతలను నిశితంగా విమర్శిస్తారు, తమ పెడదారుల్ని ఎవరయినా ఎత్తి చూపితే మత పీఠాలలో అందోళనా తరంగాలు లేస్తాయి. ఈ స్థితినే "హాలి" తన ముసద్దస్ (షట్పది)లో ఇలా విలపించారు:

విగ్రహారాధన చేసే ఇతరులంతా దైవ తిరస్కారులే
దైవానికి సంతానముందని ఎంచేవారు దైవ తిరస్కారులే
అగ్ని సమక్షంలో మోకరిల్లే వారు తిరస్కారులే
గ్రహాలూ, నక్షత్రాలలో మహిమ ఉందనే వారు తిరస్కారులే
విశ్వాసుల మార్గాలు సర్వత్రా సువిశాలం.
ఉపాసించడం వీరు దేనినయినా అత్యంత సులభం.
ప్రవక్తనే వీరు కోరితే దైవం చెయ్యగలరు,
ప్రవక్త కన్నా ఇమాముల స్థాయినే పెంచగలరు,
మొక్కులు గోరీలకు వెళ్ళి చెల్లించగలరు,
ఏమేమో అమరగతులనందరినీ అర్థించగలరు,
అయినా ఏకేశ్వర వాదానికి ఏ మచ్చరాదు!
ఇస్లామ్‌లో లోటు రాదు, విశ్వాసం సమసిపోదు.

(భావానువాదం)

147. అంటే బహుదైవారాధకుల మిథ్యా దేవుళ్ళ స్థితి ఏమిటంటే, సన్మార్గం చూపడం, తమ అభిమానులకు మార్గదర్శకత్వం వహించడం అలా ఉంచి, పాపం వారు, ఎవరయినా ఒక మార్గదర్శకుడిని అనుసరించే స్థితిలోనూ లేరు. కడకు పిలిచేవాని పిలుపునకు బదులు కూడా పలుకలేరు.

148. ఇక్కడ ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. బహు దైవారాధనా ప్రధానమయిన మతాల్లో మూడు విషయాలు వేర్వేరుగా కనిపిస్తాయి. ఒకటి, పూజనీయాంశాలు (Objects of worship)గా వినియోగించే ప్రతిమలు, చిత్రాలు, చిహ్నాలు. రెండు, ఆరాధ్యులుగా భావించబడే వ్యక్తులు, ఆత్మలు, భావనలు– వీటికి ప్రతీకలుగానే ప్రతిమలు, బొమ్మలు, ఇత్యాదివి వాడతారు. మూడు, ఈ బహుదైవారాధనల వెనక, తత్సంబంధిత ఆచరణల వెనక పనిచేసే విశ్వాసాలు. ఖుర్‌ఆన్ వివిధ రీతుల్లో ఈ మూడు అంశాలపైనా దెబ్బతీస్తుంది. ప్రస్తుత వచనంలో దాని విమర్శనా

దిశ మొదటి అంశానికి సంబంధించింది. బహుదైవారాధకులు తమ ఆరాధనలు, అర్చనలు, మొక్కులూ అర్పించుకునే ప్రతిమలు ఇక్కడ ఆక్షేపణకు కేంద్రమయ్యాయి.

149. మక్కా బహుదైవారాధకులు ప్రవక్త మహనీయుల పట్ల చేసే బెదరింపులకు ఇది సమాధానం. వారు, 'నీవు మా ఈ ఆరాధ్యులను వ్యతిరేకించడం మానుకోకపోతే, వాటిని గురించి జనుల నమ్మకాలను చెడగొడుతూ ఉన్నట్లయితే నీపై వాటి ఆగ్రహం విరుచుకుపడుతుంది. అవి నిన్ను తల్లక్రిందులు చేసి వేస్తాయి అని బెదిరించేవారు.

150. ఈ వచనాలలో ప్రవక్త మహనీయుల (స)కు సందేశ ప్రచారం, మార్గ బోధన, సంస్కరణలకు సంబంధించిన వివేచ నను కొన్ని ముఖ్యమయిన అంశాలుగా తెలుపడం జరిగింది. ఉద్దేశ్యం కేవలం ప్రవక్త మహనీయులకు మాత్రమే శిక్షణ గరపడం కాదు, ఆ మహనీయుని ద్వారా ప్రపంచానికి సన్మార్గం చూపడానికి ఆయన స్థానంలో నిలబడే ప్రతి ఒక్కరికీ ఈ వివేచననే బోధించడం దీని ఉద్దేశ్యం. ఈ అంశాలను ఒక క్రమంలో పరిశీలిద్దాము:

1. సత్య సందేశదాతకు ప్రముఖంగా అవసరమయిన లక్షణాల్లో ఒకటి అతను మృదు స్వభావి, సహనశీలి, విశాల హృదయు డయి ఉండాలి. అతను తోటి సహచరుల పట్ల వాత్సల్యం కలవాడయి, జనసామాన్యం పట్ల కరుణ నిండిన వాడయి, ప్రత్యర్థుల పట్ల ఓర్మిగలవాడయి ఉండాలి. అతను తన సన్నిహిత సహచరుల బలహీనతల్నీ విరోధుల కాఠిన్యాన్నీ భరించేవాడయి ఉండాలి. అతను అత్యంత తీవ్రమయిన ఉద్రిక్త పరిస్థితుల్లోనూ తన నైజాన్ని ప్రశాంతంగా ఉంచాలి. ఎంతగా సహించరాని మాటలనయినా విశాల హృదయంతో దాటవెయ్యాలి. విరోధులు ఎలాంటి కఠోర వచనాలు పలికినా, అభాండాలు వేసినా, బాధలు పెట్టినా, దౌష్ట్యాలకు పాల్పడినా అతను చూపోపు వహించాలి. కాఠిన్యం, పాషాణతత్వం, పరుష సంభాషణ, ప్రతీకారాగ్రహ స్వభావం – ఈ కార్యంలో విషతుల్యమయినవి. దీనివల్ల పని చెడుతుందే తప్ప నెరవేరదు. ఈ విషయాన్నే ప్రవక్త మహ నీయులు (స) ఈ విధంగా వివరించారు, "నా ప్రభువు నన్ను ఇలా ఆదేశించాడు, 'ఆగ్రహంలో ఉన్నా, ఆనందంలో ఉన్నా ఉభయావస్థల్లోనూ న్యాయవంతమయిన మాటే పలకాలి; నాకు దూరమయ్యే వారికి నేను చేరువవ్వాలి; నా హక్కు నాకు దక్కకుండా చేసే వానికి, అతని హక్కును అందజెయ్యాలి; నాపై దౌర్జన్యం జరిపిన వానిని నేను మన్నించాలి". ఈ బోధనే ఆయన తన అనుయాయులకు, తాను ధర్మ కార్యాలకు పంపేవారికీ చేసేవారు. "మీరు వెళ్ళే చోట, మీరాక జనులకు శుభవార్తనిచ్చే దిగా ఉండాలి, విద్వేష కారణం కారాదు; మీరు జనులకు సౌలభ్యాలను సమకూర్చండి ఇబ్బందిని, కష్టాన్నీ కాదు". ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రవక్త మహనీయుని అల్లాహ్ ప్రశంసిం చాడు, 'నీవు వీరికొరకు మృదు స్వభావిగా అలరారడం, ఎనలేని దైవకారుణ్యం. అలాకాక ఒకవేళ నీవు తీవ్రస్వభావివి, పాషాణ హృదయుడివి అయి ఉంటే వీరంతా నీ దరిదాపుల నుండి దూరమయి పోయేవారు.' (ఆలి ఇమ్రాన్ : 159)

2. సత్య సందేశ ప్రచారం విజయవంతం కావాలంటే తాత్విక తర్క వితర్కాలు, సంక్లిష్ట భావ ప్రకటనల విధానాలకు బదులుగా ప్రసిద్ధ సత్కార్యాలను ఉపదేశించాలి. అంటే సాధారణమయిన, స్పష్టమయిన మంచి పనులు, సామాన్యంగా మానవులందరూ మంచివిగా ఎరిగేవి, ప్రతి మానవునిలోని ఇంగిత జ్ఞానం (Common Sense) అర్థం చేసుకోగల మంచితనమన్న మాట. ఈ విధంగా సత్య సందేశ దాత ఇచ్చే పిలుపు శ్రేష్ఠులకు, సామాన్యులకు అందరినీ ప్రభావితం చేస్తుంది. వినే ప్రతి వ్యక్తి వీనుల ద్వారా గుండెల వరకు చేరే దారి దానంతట అదే వెదు క్కుంటుంది. ఇలాంటి ప్రశస్తమయిన సందేశానికి వ్యతిరేకంగా గొడవ చేసే వారే స్వయంగా తమ వైఫల్యానికీ, ఆ సందేశం విజయానికీ దారి సుగమం చేస్తారు. ఎందుకంటే సామాన్య మానవుడు ఎన్ని దురభిమానాలకు గురయిన వాడయినా ఇదంతా తప్పక గమనిస్తాడు; ఒకవైపున ఒక సౌజన్య శీలుడు, ఉన్నత నీతిమంతుడు అయిన ఒక వ్యక్తి అతి సామాన్యమయిన మంచి పనుల వైపునకు ఆహ్వానిస్తున్నాడు. మరొక వైపున అతని విరోధంలో ఎందరో ఏకమయి, నైతికతకు, మానవీయతకు తగని, దిగజారిన సకల కుయుక్తులు ప్రయోగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అతని మనస్సు క్రమంగా సత్య విరోధులకు దూర మయి, సత్య సందేశదాత వైపునకు మరలడం సహజం. చివరికి, తమ స్వప్రయోజనాలు మిథ్యావ్యవస్థతో ముడిపడి ఉన్న వారు మటుకే మైదానంలో మిగులుతారు. లేదా, తాత ముత్తాతల అంధానుకరణలో మ్రగ్గుతూ, అజ్ఞాన పూర్వకమయిన దురభి మానాలలో నిండా మునిగి, ఎలాంటి కాంతినీ స్వీకరించే అవకాశమివ్వని వారే మిగులుతారు. ఈ వివేచనాపూర్వక

మయిన విధానం వల్లనే అరేబియాలో ప్రవక్త మహనీయులకు విజయం లభించింది. ఫలితంగా ఆయన తరువాత కొంత కాలానికే ఇస్లామ్ ఒక వెల్లువలా సమీప దేశాలకు వ్యాపించింది. వెళ్ళిన చోటల్లా 80, 90 శాతం మొదలుకుని 100 శాతం వరకు ప్రజలు సత్య ధర్మ అవలంబీకులయ్యారు.

3. ఈ సందేశ ప్రచార కార్యంలో సత్యాన్వేషికులకు ప్రసిద్ధ సత్కార్యాలను బోధించడం ఎంత అవసరమో అలాగే మూఢులు ఎంతగా వాగ్వివాదానికి తలపడజూసినా వారితో వాదులాటకు తలపడకుండా ఉండటం అంతే అవసరం. సందేశదాత ఈ విషయంలో అత్యంత జాగ్రత్తవహించాలి. సామంజస్యతతో మాట వినే వారిని, అర్థం చేసుకునేందుకు సిద్ధమయిన వారిని మటుకే అతను సంబోధించాలి. ఎవరయినా వితండవాదానికి దిగితే, మూఢంగా వాదులాటకు, ఎత్తి పొడుపులకు, వెటకారానికీ పాల్పడితే సందేశదాత అతనికి ప్రత్యర్థిగా మారరాదు. అతనితో జగడమాడటం వల్ల ప్రయోజనమేమీ ఉండదు. పైగా నష్టమే. సందేశ ప్రచార ప్రసారాలకు వినియోగించవలసిన శక్తిని సందేశదాత ఈ వ్యర్థమయిన పనిలో నష్టపరచవలసి ఉంటుంది.

4. పైన 3వ అంశంలో పేర్కొన్న దానికి అదనంగా ఇచ్చే సూచనలు: విరోధుల అత్యాచారాలు, దౌష్ట్యాలు, మూర్ఖమయిన ఆక్షేపణలు, అపనిందల కారణంగా తనలో ఆగ్రహావేశాలు కలిగినట్లు భావిస్తే ఇది షైతాన్ ప్రేరణ అని సందేశదాత వెంటనే పసిగట్టాలి. అప్పటికప్పుడే దైవశరణుకోరాలి. దైవం తన దాసుణ్ణి ఈ ఉద్వేగంలో కొట్టుకుపోకుండా కాపాడమని, మనసు అదుపు తప్పకుండా నియంత్రించమని, తనవల్ల సత్య సందేశానికి నష్టం కలిగించే ఏ చర్యా జరగకుండా చూడమని అర్థిస్తూ ఉండాలి. సత్య సందేశ ప్రచార కార్యం ఎప్పటికయినా శాంత హృదయంతోనే కాగలుగుతుంది. ఎలాంటి భావోద్రేకాలకు లోనవకుండా సమయం సందర్భాలను పరిగణనలోకి తీసుకుని, బాగా ఆలోచించి తీసుకున్న చర్యవల్లనే సరయిన దిశలో ముందుకు పోగలగడం సాధ్యం. కాని ఒకటి గుర్తుంచుకోవాలి, షైతాన్ ఈ ధర్మ కార్యం వృద్ధివికాసాలు సాధించడం ఓర్వలేడు. తన సోదరులూ, సన్నిహితుల ద్వారా సత్య సందేశదాతల మీదికి రకరకాలుగా దాడులు చేయిస్తూ ఉంటాడు. ప్రతి దాడి తరువాత సందేశదాతను దానికి బదులివ్వాలని ప్రేరేపిస్తూ ఉంటాడు. సందేశదాత ఆంతర్యంలో షైతాన్ చేసే ఈ ప్రేరణ, ఈ అభ్యర్థన అత్యంత మోసపూరితమయిన ఆధారాలతో, ధార్మిక భాష గలేబులు తొడుక్కుని మరీ ముందుకు వస్తుంది. కాని దాని వెనక కేవలం అహంభావం తప్ప మరేమీ ఉండదు. అందువల్లనే చివరి రెండు వచనాలలో నిష్ఠా పరాయణులను గురించి తెలుపడం జరిగింది. అంటే దైవభక్తి తత్పరులు, చెడు నుండి తప్పించుకోగోరే వారు తమ ఆంతర్యంలో ఏదైనా షైతాను ప్రేరణ కలగగానే లేదా ఏదయినా చెడు ఆలోచన రాగానే జాగరూకులవుతారు. ఇలాంటి సందర్భంలో ఏ వైఖరినవలంబించడం ధర్మసందేశ ప్రచారానికి ప్రయోజనకరమో వారికి అప్పుడు స్పష్టంగా అర్థమవుతుంది. సత్య ప్రియత్వం కోరేదేమిటో కూడా బోధపడుతుంది. పోతే, ఆంతర్యంలో అహంభావ బంధనాలుండి, ఈ కారణంగా షైతాన్‌తో సంబంధం కలవారు ఇలాంటి షైతాన్ ప్రేరణలను ఎదిరించి నిలువలేరు. దానికి దాసోహమని తప్పుడు దారిన బయల్దేరుతారు. తరువాత షైతాన్ వారిని తాను కోరిన మైదానాల్లోకి తీసుకుని పోతాడు. వారి అడుగులు ఎక్కడా ఆగవు. విరోధుల ఒక్కొక్క దూషణకు ప్రతి దూషణ, ప్రతి ఎత్తుకు పై ఎత్తు వారి వద్ద సిద్ధంగా ఉంటుంది.

ఈ బోధనలో ఒక సర్వ సాధారణ సందర్భోచిత భావం కూడా ఇమిడి ఉంది. నిష్ఠాపరులు జీవితంలో సామాన్యంగా అవలంబించే విధానం నిష్ఠాహీనులకు భిన్నమయింది. వాస్తవంగా దైవానికి భయపడేవారు, చెడు నుండి దూరంగా ఉండాలని మనసారా కోరుకునేవారు, చెడు ఆలోచన చూచాయగానయినా సరే తమ ఆంతర్యంలో కలగగానే కలత చెందుతారు. ముని వ్రేళ్ళలో ముళ్లు గుచ్చుకున్నట్లుగా, కంటిలో నలుసుపడినట్లుగా కలుక్కుమనే బాధ వారికి కలుగుతుంది. వారు చెడు ఆలోచనలకు, చెడు ఆకాంక్షలకు, చెడు సంకల్పాలకు అలవాటు లేనివారు కావటాన చెడు భావాలు వారి నైజానికి విరుద్ధమయినవిగా పరిణమిస్తాయి – మునివ్రేలిలో ముల్లు గుచ్చుకోవడం, లేదా కంటిలో నలుసుపడటం, పరిశుభ్రత కోరుకునే నైజంగల వ్యక్తి దుస్తులపై సిరామచ్చ పడటం, లేదా ఒక బొట్టు అశుద్ధ పదార్థం పడటం వల్ల తన నైజానికి వ్యతిరేకమయిన అనుభూతిని ఆ వ్యక్తి అనుభవించినట్లే. ఇలా కలుక్కుమనగానే అతని కళ్ళు తెరుచుకుంటాయి, అతని అంతరాత్మ మేల్కొంటుంది. తనపైన పడ్డ దౌష్ట్యధూళిని దులిపివేసుకోవడంలో నిమగ్నమవుతాడు. దీనికి భిన్నంగా దైవానికి భయపడని వారు, చెడు నుండి దూరంగా ఉండగోరని వారు, షైతాన్‌తో సంబంధాలు పెట్టుకున్న

وَاِذَا لَمْ تَاْتِهِمْ بِاٰيَةٍ قَالُوْا لَوْلَا اجْتَبَيْتَهَا ؕ قُلْ اِنَّمَاۤ اَتَّبِعُ مَا يُوْحٰۤى
اِلَىَّ مِنْ رَّبِّىْ ۚ هٰذَا بَصَآئِرُ مِنْ رَّبِّكُمْ وَهُدًى وَّرَحْمَةٌ لِّقَوْمٍ
يُّؤْمِنُوْنَ ۝ وَاِذَا قُرِئَ الْقُرْاٰنُ فَاسْتَمِعُوْا لَهٗ وَ اَنْصِتُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝

203 - 204 ప్రవక్తా, నీవు వీరి సమక్షంలో ఏ సూచననూ (మహత్యాన్ని) ప్రదర్శించకపోవడం చేత వీరు, "నీవు ఏదయినా ఒక అద్భుతాన్ని నీ కొరకు ఎంచుకోలేక పోయావా?" అని అంటారు.[151] వీరికి చెప్పు, "నేను కేవలం నా ప్రభువు నా వద్దకు పంపిన వహీ (వాణి)ని అనుసరిస్తూ ఉంటాను. ఇవి, మీ ప్రభువు వద్ద నుండి అందే అంతర్‌దృష్టినిచ్చే కాంతులు, మార్గదర్శక బోధనలు, కారుణ్య వీచికలు, వీటిని స్వీకరించే జనుల కొరకు.[152] మీ సమక్షంలో ఖుర్‌ఆన్ పారాయణం జరిగినప్పుడు దాన్ని శ్రద్ధగా వినండి, మౌనం పాటించండి, బహుశా మీపైనా కారుణ్యం వర్షించవచ్చు."[153]

వారు, చెడు ఆలోచనలు, చెడు సంకల్పాలు, చెడు ఆశయాలు తమ ఆంతర్యాల్లో పెంచుకుంటూ ఉంటారు. వారు ఈ దౌష్ట్యాల వల్ల తమలో జుగుప్సా భావాన్ని అనుభవించరు. ఒక వ్యక్తి పంది మాంసం వండుతూ ఉన్నప్పుడు తాను వండేదేమిటో అతనికి తెలియకపోతే, లేదా పారిశుధ్య పనివానికి శరీరమూ బట్టలూ మురికితో, మాలిన్యాలతో నిండి ఉన్నా తనకు అంటు కున్నదేమిటో గ్రహింపు లేకపోతే ఎలా ఉంటుంది? అచ్చంగా ఇదే స్థితిలో ఉంటారు దైవభీతి లేనివారు.

151. తిరస్కారుల ఈ ప్రశ్నలో స్పష్టంగా వ్యంగ్యం ధ్వనిస్తోంది. అంటే వారు చెప్పేది, బాబూ, నీవు ప్రవక్తవై కూర్చున్నట్లే ఒక మహత్యాన్ని కూడా స్పష్టించుకు వస్తే బావుండేది కదా, అని. కాని ఈ వ్యంగ్యానికి ఇచ్చే సమాధానం ఎంత హుందాగా ఉందో ముందు గమనించండి.

152. జనం కోరేదాన్ని లేదా నేను అవసరముందనుకునే దాన్ని స్వయంగా సృజించుకోవడమో, రచించడమో నా బాధ్యత కాదు. నేనొక సందేశహరుణ్ణి, నన్ను పంపిన వాని ఆదేశం మేరకు ఆచరించడమే నా బాధ్యత. మహత్యానికి బదులుగా నన్ను పంపిన స్వామి నాకు ప్రసాదించింది ఈ ఖుర్‌ఆన్. ఇందులో కనువిప్పు కలిగించే కాంతులున్నాయి. దీని అతి విశేషమయిన, కొట్ట వచ్చినట్టు కానవచ్చే లక్షణం, దీన్ని నమ్మే వారికి జీవితంలో రుజుమార్గం ప్రాప్తమవడం, వారి సద్గుణాల్లో దైవ కారుణ్య ఛ్ఛాయలు ప్రస్ఫుటమవడం!

153. మీరు ఖుర్‌ఆన్ ధ్వనిని వినగానే చెవుల్లో వ్రేళ్ళు దోపుకుంటారు. మీరున్నూ వినకుండా మరే ఇతరులూ వినకుండా బాగా గలభా సృష్టిస్తారు. ఇదంతా మీరు దురభిమానం, మంకుతనం మూలంగా చేస్తున్నారు. ఈ వైఖరిని మీరు విడనాడండి; ఇది బోధించేదేమిటో కాస్త పరిశీలనగా వినండి. ఈ బోధనలు విన్న తరువాత మీరున్నూ, విశ్వసించిన వారికి సంప్రాప్తించిన కారుణ్యానికి భాగీదారులవుతారేమో, ఎవరికి తెలుసు! విరోధుల ఎత్తి పొడుపుల మాటలకు సమాధానంగా ఇది ఎంతో సున్నితమయిన, సుమధురమయిన, మనోజ్ఞమయిన బోధనావిధానం! దీని విశిష్టతను వివరించడానికి మాటలు చాలవు. ప్రచారంలో కనబరచవలసిన వివేచనను ఎవరయినా నేర్చుకోగోరితే, గమనించగల వారికి ఈ జవాబులో ఆ వివేచన మెండుగా లభిస్తుంది.

ఈ వచనంలో ఉద్దేశించిన అసలు ఆశయమయితే మేము పైన వివరించిందే. కాని అనుబంధంగా మరో ఆదేశం కూడా ఇందులో ఇమిడి ఉంది. దైవ వచనాలు పఠించేటప్పుడు జనులు గౌరవ సూచకంగా మౌనం వహించాలి. శ్రద్ధగా వినాలి. ఈ ఆదేశం ద్వారానే మరో ఆదేశం కూడా అనువర్తించడం జరిగింది. సామూహికంగా (జమాఅత్ తోటి) నమాజ్ చేసేటప్పుడు ఇమామ్ (నమాజ్ చేయించే నాయకుడు) ఖుర్‌ఆన్ పఠిస్తూ ఉన్నప్పుడు ఆయన్ని అనుసరించే వారు (ముక్తదీలు) మౌనంగా దాన్ని వినాలి. అయితే ఈ విషయంలో ధర్మవేత్తల మధ్య విభేదం

وَاذْكُرْ رَّبَّكَ فِيْ نَفْسِكَ تَضَرُّعًا وَّخِيْفَةً وَّدُوْنَ الْجَهْرِ مِنَ الْقَوْلِ
بِالْغُدُوِّ وَالْاٰصَالِ وَلَا تَكُنْ مِّنَ الْغٰفِلِيْنَ ۝ اِنَّ الَّذِيْنَ عِنْدَ
رَبِّكَ لَا يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِهٖ وَيُسَبِّحُوْنَهٗ وَلَهٗ يَسْجُدُوْنَ ۩

205-206 ప్రవక్తా, నీ ప్రభువును స్మరించు – ఉదయాన, సాయంకాలాన – హృదయాంతరాళాల్లో ఆర్తతతో, భయంతో, నోటితోనూ సన్నపాటి శబ్దంతో. నీవు ఏమరుపాటుకు లోనయిన వారిలో చేరిపోరాదు.[154] నీ ప్రభువు సన్నిధిలో సన్నిహితులయిన దైవదూతలు తమ గొప్పతనపు గర్వంచేత ఆయన ఆరాధనకు విముఖులవరు.[155] ఆయన పరిశుద్ధతను కొనియాడుతూ ఉంటారు.[156] ఆయన సమక్షంలో వినమ్రశిరస్సులయి ఉంటారు.[157] ع 24

ఏర్పడింది. ఇమామ్ అబూ హనీఫా, ఆయన సహచరులు ఇలా అభిప్రాయపడ్డారు: నమాజ్‌లో ఇమామ్ మెల్లిగా ఖుర్‌ఆన్ చదివేటప్పుడయినా, వినపడేలా చదివేటప్పు డయినా అనుసరించే వారు మౌనంగా వినాలి. ఇమామ్ మాలిక్, ఇమామ్ అహ్మద్ అభిప్రాయంలో ఇమామ్ ఖుర్‌ఆన్ వినబడేలా పఠించేటప్పుడు మటుకే మౌనంగా వినాలి, కాని ఇమామ్ షాఫియీ ప్రకారం మెల్లిగా చదివేటప్పుడయినా, వినబడేలా చదివేటప్పుడయినా ఇరు సందర్భాలలోనూ అనుసరించే ముక్తదీలు ఖుర్‌ఆన్‌ని మెల్లిగా పఠించాలి. ఎందుకంటే కొన్ని హదీసుల ఆధారంగా, ఫాతిహాసూరా పఠించని వాని నమాజ్ నెరవేరదని ఆయన భావించారు.

154. 'సంస్మరించడం' అంటే నమాజ్ కావచ్చు, ఇతర విధాల సంస్మరణ కూడా కావచ్చు. అది నోటితోనూ కావచ్చు, లోలోనే కావచ్చు. ఉదయం, సాయంత్రం అంటే ఈ రెండు వేళలే కావచ్చు. ఈ వేళల్లో ప్రభు సంస్మరణ అంటే నమాజ్ అని ఉద్దేశ్యం. ఉదయం, సాయంత్రం అన్న పదాలు 'నిత్యత' అనే భావంలోనూ ప్రయోగిస్తారు. దానికి నిత్యం దైవ సంస్మరణలో నిమగ్నులయి ఉండటం అని ఉద్దేశ్యం. ప్రసంగాన్ని ముగిస్తూ ఇస్తున్న చివరి ఉపదేశం ఇది. దీనికి ఉద్దేశ్యంగా 'నీవు ఏమరు పాటుకు లోనయినవారిలో చేరిపోరాదు' అని సెలవియ్యడం జరిగింది.

ప్రపంచంలో వ్యాపించిన మార్గ విహీనతలకు, మానవుని నైతికత లోనూ ఆచరణలోనూ ఏర్పడిన చెడుగుకు కారణం ఒక్కటే: దేవుడే తన ప్రభువని, తాను దేవుని దాసుడని, తనను ప్రపంచంలో పరీక్ష నిమిత్తం పంపడం జరిగిందని, ప్రపంచ జీవితం అంతమయిన తరువాత తాను తన ప్రభువుకు లెక్క చెప్పవలసి ఉందని మనిషి మరచిపోతాడు. కనుక, ప్రపంచంలో సన్మార్గాన నడవదలచి, ప్రపంచాన్ని ఆ మార్గాన నడపదలచిన వ్యక్తి తనకు ఇలాంటి ఏమరుపాటు చుట్టుకోకుండా ఎంతో జాగ్రత్తపడాలి. అందుకే నమాజ్, దైవ సంస్మరణ, నిత్య దైవచింతనలను గురించి మాటిమాటికీ తాకీదు చెయ్యడం జరిగింది.

155. భావమేమిటంటే పెద్దరికపు గర్వం, దైవదాస్యానికి వైముఖ్యం షైతానుల చర్య. దాని ఫలితం నైతికంగా దిగజారడం, పతనమయిపోవడం. దీనికి భిన్నంగా దైవం సమక్షంలో వినమ్రులయి దైవదాస్యంలో స్థయిర్యాన్ని చూపడం దైవ దూతల చర్య. దానికి ఫలితం పురోగతి, ఔన్నత్యం, దైవ సామీప్యం. మీకు ఈ ప్రగతి ఇష్టమయితే మీ వైఖరిని షైతానులకు బదులుగా దైవదూతల వైఖరిలా మలచుకోండి.

156. 'పరిశుద్ధతను కొనియాడుతూ ఉంటారు' అంటే అల్లాహ్ లోపరహితుడని, ఏ కొరతా లేని వాడని, ఏ తప్పూ చెయ్యని వాడని, సకల బలహీనతలకు అతీతుడని, ఆయనకు సహవర్తు డెవడూలేడని, అనన్యుడని, అసమానుడని మనఃపూర్వకంగా నమ్ముతారు. ఇంకా సతతం ఈ నమ్మకాన్ని వ్యక్తపరుస్తూ, ప్రకటిస్తూ ఉంటారని అర్థం.

157. ఇక్కడ ఒక ఆదేశముంది. ఈ ఆయత్‌ని పఠించిన వారు లేదా విన్నవారు సజ్దా చెయ్యాలి. తద్వారా వారి స్థితి సన్నిహిత

దైవదూతలకనుగుణంగా కావాలన్నది ఉద్దేశ్యం. విశ్వ కార్యకలాపాలను నిర్వహించే 'కార్యకర్తలు' అయిన దైవదూతలు, దైవం సమక్షంలో వినమ్రులయినట్లే వారితోపాటు వీరున్నూ వినమ్రులయి తమ ఆచరణ ద్వారా, తాము ఎలాంటి గర్వానికీ గురికాలేదని, దైవదాస్యానికి విముఖులుకామని వెంటనే నిరూపిం చాలన్నది కూడా దీని ఉద్దేశ్యమే.

దివ్యఖుర్‌ఆన్‌లో 'సజ్దా ఆయత్‌లు' (పారాయణం సజ్దా) ఉన్న సందర్భాలు 14. ఈ ఆయత్‌లను పఠించినప్పుడు లేదా విన్నప్పుడు సజ్దా చెయ్యాలనడం షరీఅత్ నియమం. అందులో ఏకాభిప్రాయం ఉంది. కాని అది విధిగా చెయ్యాలన్న విషయంలో మటుకు భేదాభిప్రాయముంది. ఇమామ్ అబూ హనీఫా (ర) పారాయణం (తిలావత్) సజ్దాను 'విధి' అని అంటారు. ఇతర ధర్మవేత్తలు దాన్ని 'సున్నత్' (ప్రవక్త సంప్రదాయం) అని అంటారు. ప్రవక్త మహనీయులు (స) అనేక మార్లు పెద్ద సమూహాల్లో ఖుర్‌ఆన్ పఠించినప్పుడు సజ్దా ఆయత్ వస్తే తాను స్వయంగా సజ్దాకు ఉద్యుక్తులయ్యేవారు. వినేవారంతా ఎక్కడున్న వారక్కడే సజ్దా చేసేవారు. ఎవరికయినా జన సమ్మర్థం వల్ల సజ్దా చేసే చోటు దొరక్కపోతే ఎదుటి వ్యక్తి వీపు మీద తల ఆనించి సజ్దా నెరవేర్చేవారు. ఉల్లేఖనాల ద్వారా ఒక విషయం తెలుస్తోంది. మక్కా విజయం నాడు ప్రవక్త మహనీయులు (స) ఖుర్‌ఆన్ పఠించారు. అప్పుడు సజ్దా ఆయత్ వచ్చింది. నేల మీద నిలబడ్డ వారు అక్కడే నేల మీదనే సజ్దా చెయ్యగా గుర్రాల పైన, ఒంటెలపైన ఉన్నవారు తమ తమ వాహనాల మీదనే సజ్దా చేశారు. ఒక్కొక్కసారి ప్రసంగం చేస్తూ ఉన్నప్పుడు ఖుర్‌ఆన్ పఠించగా సజ్దా ఆయత్ వస్తే ఆయన మింబర్ (వేదిక) దిగి సజ్దా చేసి తిరిగి మింబర్‌నెక్కి ఖుత్బా కొనసాగించేవారు.

తిలావత్ (పారాయణం)లో చేసే ఈ సజ్దా విషయంలో ధర్మవేత్తలందరూ నమాజ్‌కు కావలసిన షరతులే వర్తిస్తాయని ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. అంటే వుజూ చేసి ఉండాలి, కిబ్లా వైపునకు తిరిగి చెయ్యాలి, నమాజ్‌లో మాదిరిగా సజ్దాలో తలను (నుదుటిని) భూమికి ఆనించాలి. కాని తిలావత్‌కు సంబంధించిన సజ్దాను గురించి ఉన్న హదీసులన్నింటినీ పరిశీలిస్తే ఈ షరతులకు వాటిలో ఏ ఆధారమూ కానరాదు. వాటివల్ల తెలిసేదేమిటంటే ఆ ఆయత్‌ని విన్నప్పుడు ఏ వ్యక్తి ఎక్కడుంటే అక్కడే, ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలోనే వినమ్రుడవ్వాలి. వుజూ ఉన్నా లేకపోయినా, కిబ్లా వైపునకు తిరగడం సాధ్యమయినా కాకపోయినా, భూమి మీద శిరస్సు ఆనించే అవకాశమున్నా లేకపోయినా సజ్దా నెరవేరుతుంది. మన పూర్వపు ప్రముఖుల్లోనూ ఈ విధానాన్ని అవలంబించిన వారు మనకు కానవస్తారు. మహనీయ అబ్దుల్లా బిన్ ఉమర్, వుజూ లేకున్నా తిలావత్ సజ్దా చేసేవారని ఇమామ్ బుఖారి తెలిపారు. 'అబూ అబ్దుర్రహ్మాన్ సులమీ' దారిన నడుస్తూ ఖుర్‌ఆన్ పఠించే వారని, వుజూ ఉన్నా లేకున్నా, కిబ్లాకు అభిముఖంగా ఉన్నా లేకపోయినా సజ్దా ఆయత్ వచ్చినప్పుడు కేవలం తలవంచుకునే వారని 'ఫతహుల్‌బారి'లో ఉంది. ఈ కారణాల వల్ల మా అభిప్రాయంలో ధర్మవేత్తల ఏకాభిప్రాయాన్ని అనుసరించడమే ఉత్తమమయిన పద్ధతి. కాని ఎవరయినా దీనికి విరుద్ధంగా ఆచరించినా అలాంటి వారిని తప్పు పట్టరాదు. ఎందుకంటే ధర్మవేత్తల ఏకాభిప్రాయానికి నిదర్శనంగా ప్రామాణికమయిన సున్నత్ (ప్రవక్త సంప్రదాయం) ఏదీ లేదు. పైగా ధర్మవేత్తలందరి ఏకాభిప్రాయానికి భిన్నంగా ఆచరించినవారు పూర్వపు పెద్దల్లో అనేక మంది ఉన్నారు.

8. అల్ అన్‌ఫాల్

اَلْاَنْفَالُ

ప్రవేశిక

8. అల్ అన్‌ఫాల్

అవతరణ కాలం: ఈ సూరా హి.శ.2వ సంవత్సరం బద్ర్ యుద్ధం తరువాత అవతరించింది. ఇందులో ఇస్లామ్-తిరస్కారాల మధ్య జరిగిన తొలి యుద్ధం మీద సవివరమయిన సమీక్ష ఉంది. సూరాలో ప్రస్తావిత విషయాన్ని పరిశీలిస్తే, బహుశా ఇది ఒకే ప్రసంగమయి ఉంటుందని, ఒకేసారి అవతరించి ఉంటుందని అనిపిస్తుంది. కాని మరోలా కూడా సంభవమే. ఇందులోని కొన్ని వచనాలు బద్ర్ యుద్ధం పర్యవసానంగా ఏర్పడిన సమస్యలను గురించి తరువాత అవతరించగా వాటిని ప్రసంగ పాఠంలో తగిన చోట చేర్చి ఒకే ప్రసంగంగా రూపొందించి ఉండవచ్చు. అయితే సూరాలో ఎక్కడా రెండు, మూడు వేర్వేరు ప్రసంగాల సంకలనం అనిపించే అతుకు ఏదీ కనిపించదు.

చారిత్రక పూర్వరంగం: ఈ సూరాను సమీక్షించే ముందు బద్ర్ యుద్ధం, దానికి సంబంధించిన పరిస్థితుల్ని చారిత్రకంగా పరిశీలించడం మంచిది.

ప్రవక్త మహనీయులు(సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తొలి పదిపన్నెండేళ్ళ కాలం మక్కా పుణ్యపురిలో గడిపినప్పుడు, ఆయన అందజేసిన సందేశం ఒక విధంగా పటిష్ఠతను, సుస్థిరతను సిద్ధపరచుకుంది. ఒకవైపున దాని వెనకాల ఒక ఉన్నత చరితుడు, విశాల హృదయుడు, బుద్ధికుశలుడు అయిన సందేశదాత ఉన్నాడు; ఆయన తన వ్యక్తిత్వసిరినంతా ఆ మహత్కార్యంలో ధారపోశాడు; ఆయన వైఖరివల్ల, ఆ సందేశాన్ని, దాని అంతిమ విజయ శిఖరాల వరకు చేర్చే దృఢసంకల్పంతో ఆయనున్నాడని, ఈ లక్ష్య సాధనలో ప్రతి ప్రమాదాన్నీ భరించేందుకు, ప్రతి కష్టాన్నీ ఎదుర్కొనేందుకు సన్నద్ధుడయి ఉన్నాడని తేలిపోయింది. మరో ప్రక్కన ఆ సందేశంలోనే ఎంతో ఆకర్షణ ఉంది. అది హృదయాలనూ, మేధనూ ఆక్రమించుకుంటూ పోతోంది. మూఢత్వం, అజ్ఞానం, దురభిమానాల అడ్డుగోడలు దాని దారిని ఆపలేక పోతున్నాయి. ఈ కారణంగానే అరేబియా మూఢ వ్యవస్థ మద్దతు దారులు ప్రారంభంలో దాన్ని చిన్న చూపు చూసినా మక్కా దశలోని చివరి రోజుల్లో దాన్ని ఒక గంభీర ప్రమాదంగా భావించసాగారు, తమ శక్తినంతా ఉపయోగించి దాన్ని అణచివెయ్యాలని కోరుకునేవారు. అప్పటికీ కొన్ని విధాలుగా ఆ సందేశోద్యమంలో కొన్ని కొరతలు ఉండేవి:

ఒకటి, దాని అనుయాయులకు సంబంధించింది. వారు కేవలం దాన్ని నమ్మేవారు మాత్రమే కాదు, దాని సిద్ధాంతాల పట్ల ప్రగాఢ ప్రేమగల వారయి ఉండటం అవసరం. దాని ఆధిక్యత కోసం, దాన్ని అమలుపరచడం కోసం జరిపే కృషిలో తమశక్తులన్నీ, తమ జీవనశ్రీనంతా ధారపోయడానికి సన్నద్ధులయి ఉండటమూ అవసరమే. దాని కొరకు తమకు చెందిన ప్రతి వస్తువునూ త్యాగం చెయ్యడానికి, ప్రపంచం మొత్తంతో పోరాడటానికి, కడకు తమ ప్రియతమ బంధుత్వాలను సయితం తెంచివేయడానికి వారు సమాయత్తమయి ఉండటం కూడా తప్పనిసరే. ఇలాంటి అనుయాయుల పెద్ద సంఖ్య లభించిందనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదు. మక్కాలో కురైషీయుల దౌర్జన్యాలు, దుర్మార్గాలు ఇస్లామ్ అనుయాయులు భరించి తమ విశ్వాస సత్యతనూ, ఇస్లామ్ పట్ల తమ సుదృఢ సంబంధాన్ని బాగానే నిరూపించు కున్నారు. అయినప్పటికీ తమ ధ్యేయానికి ప్రతిగా మరే వస్తువునూ ప్రియమయినదిగా భావించని ప్రాణత్యాగశీలురయిన అనుయాయులు ఇస్లామీయ సందేశోద్యమానికి లభించారన్న విషయం రుజువు కావడానికి ఇంకా ఎన్నో పరీక్షలు అవసరమయ్యాయి.

రెండు, ఈ సందేశవాణి దేశమంతటా వ్యాపించినప్పటికీ దాని ప్రభావాలు ఇంకా చెల్లాచెదరయి ఉన్నాయి. దాని శక్తి దేశమంతటా అసంఘటితంగా ఉంది. కరుడు గట్టిన పాత అజ్ఞానపు వ్యవస్థతో నిర్ణయాత్మకమయిన పోరాటానికి కావలసిన సామూహిక బలిమి ఇంకా దానికి ప్రాప్తం కాలేదు.

మూడు, ఈ సందేశం నేలలో ఎక్కడా వ్రేళ్ళూనలేదు. అది కేవలం గాలిలో మాత్రమే విస్తరించి ఉంది. దేశంలో ఏ భూభాగానా

అది తన పాదాలు పటిష్ఠం చేసుకుని, తన స్థానాన్ని సుస్థిరం చేసుకుని, ముందుకు సాగే పరిస్థితి ఏర్పడలేదు. అప్పుడు ముస్లిములు ఎక్కడున్నా, తిరస్కార, బహుదైవారాధనా ప్రధానమయిన వ్యవస్థలోనే జీవిస్తున్నారు. వారి స్థితి, పరగడుపున మింగిన చేదు మాత్రలా, కడుపు అనుక్షణం దాన్ని బయటికి కక్కి వెయ్యడానికి యత్నిస్తుండగా నిలకడ దొరికే అవకాశమే దానికి ప్రాప్తం కానట్టుగా ఉంది.

నాలుగు, ఆచరణాత్మక జీవితంలో కాలుమోపి ఎదురయ్యే వ్యవహారాలను చేపట్టి నడిపే అవకాశం అప్పటి వరకు ఈ ఉద్యమానికి ఇంకా ప్రాప్తం కాలేదు. తనదయిన నాగరికతను అది స్థాపించగలగలేదు. తన ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థల్ని కూడా అది ఇంకా పూర్తిగా రూపొందించుకోలేదు. ఇతర శక్తులతో యుద్ధం సంధీ ఒడంబడికల వ్యవహారమూ దానికి ఎదురవలేదు. ఈ కారణాల వల్ల ఈ ఉద్యమం, పూర్తి జీవన వ్యవస్థను ఏ నైతిక సూత్రాల ఆధారంగా నడిపించగోరుతోందో వాటిని ప్రదర్శించే అవకాశమే ప్రాప్తం కాలేదు. ఈ సందేశాన్ని అందజేస్తున్న ప్రవక్త, ఆయన అనుయాయుల వర్గం ప్రపంచాన్ని ఏ విషయాల వైపునకు ఆహ్వానిస్తున్నారో, వాటిని అమలు పరచడంలో స్వయంగా తాము ఎంత వరకు నిజాయితీపరులో అన్న విషయం పరీక్షల గీటురాయిపైన ఇంకా నిగ్గుతేలలేదు.

తరువాతి సంఘటనలు, ఈ నాలుగు అంశాలూ నెరవేరే అవకాశాలను ముందుకు తెచ్చాయి.

మక్కా దశలోని చివరి మూడు, నాలుగు ఏళ్ళుగా యస్రిబ్ (నేటి మదీనా)లోకి ఇస్లామ్ ప్రభాత కిరణాలు నిరంతరం ప్రసరిస్తూ ఉన్నాయి. అక్కడి జనులు అనేక కారణాలవల్ల, అరేబియాలోని ఇతర తెగల కన్నా ఎంతో సునాయాసంగా ఈ కాంతిని స్వీకరిస్తూ ఉన్నారు. చివరికి నబువ్వత్ 12వ సంవత్సరం హజ్జ్ సందర్భంలో 75 మందితో కూడిన ఒక బృందం, ప్రవక్త మహనీయులతో రాత్రివేళ సమావేశమయి ఇస్లామ్ స్వీకరించడమే కాక ఆయనకు, ఆయన సహచరులకు తమ నగరంలో చోటు ఇవ్వడానికి సన్నద్ధత వ్యక్తం చేసింది. ఇది ఇస్లామ్ చరిత్రలో విప్లవాత్మకమయిన సంఘటన. దీన్ని దైవమే తన కృపవల్ల కల్పించాడు. ప్రవక్త మహనీయులు (స) దాన్ని చెయ్యిచాచి వెంటనే అందుకున్నారు. యస్రిబ్ వాసులు దైవప్రవక్తకు ఆశ్రయం కల్పించడానికి కాదు, ఆయన్ని దేవుని ప్రతినిధిగా, తమ నాయకునిగా, పాలకునిగా ఆహ్వానిస్తున్నారు. ఇస్లామ్ అనుయాయుల్ని కూడా వారు కేవలం కొత్త ప్రాంతంలోకి వచ్చే కాందిశీకులుగా పిలువడం లేదు. అరేబియాలోని విభిన్న తెగలలో, ప్రాంతాలలో చెదరి ఉన్న ముస్లిములు యస్రిబ్‌లో ఏకత్రమయి, యస్రిబ్ ముస్లిములతో జతఅయి ఒక ఇస్లామీయ సమాజాన్ని వ్యవస్థీకరించాలన్నది వారి ఉద్దేశ్యం. ఈ విధంగా యస్రిబ్, నిజానికి "మదీనతుల్ ఇస్లామ్" (ఇస్లామ్ మహానగరం)గా రూపొందడానికి తన్ను తాను సమర్పించుకుంది. ప్రవక్త మహనీయులు (స) దాన్ని స్వీకరించి అరేబియాలో తొలి 'దారుల్ ఇస్లామ్' (ఇస్లామ్ నెలవు)ని నిర్మించుకున్నారు.

ఈ విధంగా ముందుకు రావడం అంటే భావమేమిటో మదీనా వాసులకు తెలియనిది కాదు. దీని స్పష్టమయిన అర్థం ఒక్కటే, ఒక చిన్న గ్రామం, దేశం మొత్తం నుండి వచ్చి పడే కరవాలాలకు ఆర్థిక, నాగరిక బహిష్కరణలకు ఎదురొడ్డి నిలువడం అన్నమాట. తదనుగుణంగానే 'బైఅత్ అకబా' (అకబా ప్రమాణం) సందర్భంగా ఆ రాత్రి సమావేశంలో ఇస్లామ్ తొలి సహాయకులు (అన్సార్) ఈ పర్యవసానాన్ని బాగా గుర్తెరిగే దైవప్రవక్త (స) చేతిలో తమ చెయ్యిపెట్టారు. సరిగ్గా బైఅత్ జరుగుతున్న సందర్భంలో యస్రిబ్ బృందంలోని ఒక యువ సభ్యుడు అస్‌అద్ బిన్ జురారా-బృందంలో అందరికన్నా చిన్నవాడు - నిలబడి ఇలా అన్నాడు:

"ఆగండి, యస్రిబ్ వాసులారా, మేము ఈయన వద్దకు వచ్చామంటే ఈయన్ని దైవ సందేశహరుడుగా భావించి వచ్చాము. నేడు ఈయన్ని ఇక్కడి నుండి తీసుకువెళ్ళడమంటే మొత్తం అరేబియాతో శత్రుత్వాన్ని కొనితెచ్చుకోవడమే. ఫలితంగా మీ ముద్దుల సంతానం హతమవుతుంది. మీపై కరవాలాలు కురుస్తాయి. ఇదంతా భరించే శక్తి ఉంటే ఈయన చెయ్యిని అందుకోండి. దాని ఫలితం దైవం వద్ద భద్రంగా ఉంది, మీకు మీ ప్రాణాలే ప్రియమయినవయితే దాన్ని వదలివెయ్యండి; స్పష్టంగా మా వల్ల కాదని చెప్పి వెయ్యండి. ఎందుకంటే ఇప్పుడే వీలుకాదని చెప్పివెయ్యడం దైవంవద్ద స్వీకారయోగ్యమవుతుందేమో!"

ఇదే మాటను బృందంలోని మరో సభ్యుడు అబ్బాస్ బిన్ ఉబాద బిన్ నజ్‌లా ఇలా చెప్పాడు:

"మీకు తెలుసా - ఈ వ్యక్తితో ఏ మాటపైన ప్రమాణం చేస్తున్నారో?

(మాకు తెలుసు అన్న మాటలు వినిపించాయి) మీరు ఈయన చేతి మీదుగా ప్రమాణం చేసి ప్రపంచం మొత్తంతో జగడం కొని తెచ్చుకొంటున్నారు. మీ ధనరాసులు నాశనమయ్యే, మీ శ్రేష్ఠ మయిన జనులు సంహారానికి గురయ్యే ప్రమాదం ఎదురయినప్పుడు ఈయన్ని శత్రువులకు అప్పగించివేద్దామని మీరు అనుకుంటూ ఉంటే ఈ వేళనే ఈయన్ని వదలి వెయ్యడం మంచిది. ఎందుకంటే దైవం సాక్షి, అలా చెయ్యడం ఇహ పర లోకాలలో పరాభవకారణమవుతుంది. అలాకాక ఈ వ్యక్తికి మీరు అందజేస్తున్న ఆహ్వానం, మీ సంపదల వినాశానికి, మీ శ్రేష్ఠ జనుల సంహారానికి కారణమయినా మాటను నిలబెట్టుకుంటా మన్న సంకల్పం మీకు ఉన్నట్లయితే నిస్సందేహంగా ఈయన చెయ్యిని పట్టుకోండి. దైవం సాక్షి, ఇది ఇహపరాలలో శ్రేయస్కర మయింది."

దాని మీదట బృందంలోని జనమంతా ముక్తకంఠంతో ఇలా పలికారు: "ఈయన్ని మేము తీసుకువెళ్ళిన ఫలితంగా మా సంపదల వినాశం జరిగినా, మా శ్రేష్ఠజనుల సంహారం సంభవించినా మేము సిద్ధంగానే ఉన్నాము." అప్పటికి గాని 'బైఅత్ అకబా సానియ' (రెండవ అకబా ప్రమాణం) అని చరిత్ర పేర్కొనే ప్రమాణం జరగలేదు.

రెండవ వైపున ఈ వ్యవహారం మక్కా వాసులకు ఏ విధంగా పరిణమించిందో కూడా ఎవరికీ తెలియని విషయం కాదు. మహనీయ ముహమ్మద్ (స)లో నిగూఢమయిన అసాధారణ సామర్థ్యాలు, అనన్యమయిన ఆయన వ్యక్తిత్వం కురైష్ ప్రజలు బాగా అర్థంచేసుకున్నారు. ఇప్పుడు ఆయనకు ఒక స్థావరం అంటూ దొరకబోతోంది. ఆయన నాయకత్వంలో సుశిక్షితులవుతున్న ఇస్లామ్ అనుయాయుల దృఢ సంకల్పం, స్థిరచిత్తం, త్యాగ నిరతిని కూడా కురైష్ ప్రజలు కొంత వరకు పరీక్షించారు. ఇప్పుడు ఈ అనుయాయులంతా ఒక సంఘటిత సముదాయంగా రూపొందబోతున్నారు. ఇది పురాతన వ్యవస్థకు మృత్యు సందేశం. పైగా మదీనా లాంటి ప్రదేశంలో ముస్లిముల బలాలు మోహరించడం వల్ల కురైష్‌కు మరో ప్రమాదం కూడా ఉంది. యమన్ నుండి సిరియాకు వెళ్ళే వాణిజ్య మార్గం ఎర్ర సముద్ర తీరాన ఉంది. అది కురైష్‌తో పాటు అనేక పెద్ద పెద్ద తెగల ఆర్థిక జీవనానికి ఆయువుపట్టు. అది సురక్షితంగా ఉండటం అనివార్యం. ఇప్పుడు అది కాస్తా ముస్లిముల హస్తగతమవుతుంది. ఈ బృహద్ధ మనిని ముట్టడించి అజ్ఞాన వ్యవస్థ మనుగడను దుర్భరం చెయ్యగలరు ముస్లిములు. ఈ రాచమార్గాన జరిగే వాణిజ్యంలో ఒక్క మక్కా వాసులే సాలీన రెండున్నర లక్షల సవరాలు గడించే వారు. పైపెచ్చు తాయిఫ్ తదితర ప్రాంతాల వ్యాపారం కూడా ఈ మార్గంపైనే ఆధారపడి ఉంది.

కురైష్‌కు ఈ పర్యవసానాలన్నీ బాగా తెలుసు. బైఅతె అకబా జరిగిన రాత్రికి రాత్రే ఆ సమాచారం చూచాయగా మక్కా వాసులకు చేరింది. అంతే, అంతా అతలాకుతలమయి పోయింది. మొదట వారు మదీనా వాసుల్ని ప్రవక్త మహనీయుల నుండి వేరు చెయ్యడానికి యత్నించారు. ఆ తరువాత ముస్లిములు ఒక్కరొక్కరే మదీనాకు మకామ్ మార్చబోతున్నారని, ఇక ముహమ్మద్ కూడా అక్కడికే చేరబోతున్నారని కురైష్‌కు గట్టినమ్మకం కలిగింది. వారు ఈ ప్రమాదాన్ని వారించేందుకు అంతిమ నివారణోపాయాన్ని అనుసరించడానికే సమాయత్త మయ్యారు. ప్రవక్త వలస వెళ్ళడానికి కొన్ని రోజులకు ముందుగా కురైష్ సలహా మండలి సమావేశం జరిగింది. అందులో ఎంతో చర్చ తరువాత కడకు ఒక నిర్ణయం గైకొన్నారు. దాని ప్రకారం, బనీ హాషిమ్‌ని మినహాయించి కురైష్‌కు చెందిన ప్రతి వంశంలో నుంచి ఒక్కొక్క వ్యక్తిని ఎన్నుకోవాలి. వారంతా కలిసి ముహమ్మద్ (స)ను అంత మొందించాలి. ఈ విధంగా బనీ హాషిమ్ (ప్రవక్త వంశం) అన్ని వంశాలతో ఒంటరిగా పోరాడటం కష్టతరమవుతుంది. అప్పుడు ప్రతీకారానికి బదులు హత్య పరిహారానికి ఒప్పుకోవడం తప్ప మార్గాంతరం మిగలదు. అయితే దైవానుగ్రహం వల్ల, ప్రవక్త మహనీయులు(స) దైవంపై మోపిన భరోసా వల్ల, ఆయన అవలంబించిన యుక్తివల్ల ఈ పన్నాగం వమ్మయిపోయింది. దైవప్రవక్త (స) సురక్షితంగా మదీనా చేరిపోయారు. ఈ విధంగా 'హిజ్రత్' (వలస)ను అడ్డుకోవడంలో విఫలమవడంచేత కురైష్ ప్రజలు మదీనాలోని ఒక నాయకుడు అబ్దుల్లా బిన్ ఉబైకు ఉత్తరం వ్రాశారు. (ఇతన్ని ఇతఃపూర్వం మదీనా ప్రజలు తమ రాజుగా ఎన్నుకుని పట్టాభిషేకం చేసే సన్నాహాలు చేసుకున్నారు. కాని ప్రవక్త మహనీయులు (స) మదీనా చేరడం వల్లను, మదీనాలోని రెండు పెద్ద తెగలు ఔస్, ఖజ్‌రజ్‌లు అత్యధికంగా ముస్లిములవడం చేతను, ఇతని ఆశలన్నీ అడియాసలయ్యాయి.) కురైష్ ఆ ఉత్తరంలో ఇలా వ్రాశారు, "మీరు మా మనిషికి ఆశ్రయమిచ్చారు. మేము దైవం మీద ఒట్టు వేసుకుని చెబుతున్నాము,

మూడవ పటం : కురైష్ వర్తక బిడారాలు పయనం చేసిన మార్గాలు



మీరు అతనితో పోరాటమయినా చేయాలి లేదా అతన్ని బహిష్కరించాలి. లేకపోతే మేమంతా కలిసి మీపైకి దాడిచేస్తాము. మీ పురుషుల్ని సంహరించి, స్త్రీలను బానిసలుగా చేసుకుంటాము." ఇది చూసి అబ్దుల్లా బిన్ ఉబైకి దుష్ట బుద్ధి కలిగింది. కాని ప్రవక్త మహనీయులు (స) సకాలంలో అతని దౌష్ట్యాన్ని అరికట్టారు. ఆ తరువాత మదీనా నాయకుల్లో ఒకరు, సఅద్ బిన్ ముఆజ్ ఉమ్రా కోసం మక్కా వెళ్ళారు. అక్కడ సరిగ్గా హరమ్ (పవిత్ర మస్జిద్) ముఖద్వారానే అబూ జహల్ ఆయన్ని నిరోధించాడు- "నీవేమో ధర్మభ్రష్టులకు ఆశ్రయమిస్తావు, వారికి సహాయ సహకారాలు అందజేస్తావు. మేమేమో నీకు ప్రశాంతంగా మక్కాలో ప్రదక్షిణ చేసుకోనివ్వాలి?! నీవు ఉమయ్య బిన్ ఖలఫ్ అతిథివి కాకపోయి ఉంటే నిన్ను బట్టకట్టనిచ్చే వాళ్ళం కాము. నీవు తిరిగి వెళ్ళే వాడవూ కావు." దానికి సఅద్ ఇలా బదులిచ్చారు, "దైవం సాక్షి, నీవు నన్ను ఇప్పుడు అడ్డుకున్నావంటే నీకు దీనికన్నా ఎంతో ప్రముఖమయినదానికి నేను అవాంతరాలు సృష్టిస్తాను. అంటే మదీనా ప్రాంతం మీదుగా మీ వాణిజ్య మార్గం." ఈ సంభాషణకు భావం, ముస్లిములు దైవగృహాన్ని దర్శించుకోలేరని మక్కా వాసులు ప్రకటిస్తే దానికి ప్రతిగా మదీనావాసులు ఇస్లామ్ విరోధులకు సిరియా వాణిజ్య మార్గాన్ని ప్రమాదకరమయినదిగా ప్రకటించారన్న మాట.

నిజానికి ముస్లిములకు అదొక్క మార్గం తప్ప గత్యంతరం లేకపోయింది. ఆ వాణిజ్య మార్గాన్ని తమ అదుపులోకి తీసుకుని దానిపైన తమ పట్టును పటిష్ఠం చేసుకోవడం అవసరం. కురైష్ తదితర తెగల ప్రయోజనాలు ఈ మార్గంతోనే ముడివడి ఉన్నాయి. అందువల్ల ఆ దారిని తమ గుప్పెట్లో పెట్టుకుంటే ఈ విరోధులు, ఇస్లామ్ పట్ల, ముస్లిముల పట్ల, తమ శత్రుత్వాన్నీ, వ్యతిరేకతను పునఃపరిశీలించడానికి సిద్ధమవుతారు. అందువల్ల మదీనా వెళ్ళగానే ప్రవక్త మహనీయులు (స) ఈ సరికొత్త ఇస్లామీయ సమాజం పరిపాలనా సమస్యల్ని, మదీనా చుట్టుపట్ల నున్న యూదు జనవాసాలతో వ్యవహారాలను చక్కబెట్టుకున్నారు. ఆ తరువాత వెంటనే ఈ రాచమార్గం గురించి శ్రద్ధ చూపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మహనీయ ముహమ్మద్ (స) రెండు ముఖ్యమయిన ఉపాయాలు అవలంబించారు.

ఒకటి, మదీనాకు, ఎర్రసముద్రం తీరానికీ మధ్యన రాచబాట చుట్టూ ఉన్న తెగలవారితో సంప్రతింపులు ప్రారంభించారు. వారు ఒప్పందమయినా చేసుకునేలా, లేదా కనీసం అలీన విధానాన్ని పాటించేలా ప్రయత్నం చేశారు. ఇందులో ఆయన (స) కృతకృత్యులయ్యారు. తొట్టతొలిగా 'జుహైనా' అనే తెగతో తటస్థంగా ఉండే ఒప్పందం జరిగింది. అది సముద్ర తీరానికి సమీపాన కొండల్లో నివసించే ప్రముఖమయిన తెగ. తరువాత హి.శ.1వ సంవత్సరం చివరన 'బనీ జమ్రా' రక్షణ సహాయానికి (Defensive Allience) ఒప్పందం జరిగింది. ఆ తెగ ప్రాంతం, యంబో, 'జుల్ ఉషైరా' ప్రక్కనే ఉండేది. తరువాత హి.శ.2వ సంవత్సరం మధ్యన 'బనీ ముద్‌లిజ్' కూడా ఈ ఒప్పందంలో చేరిపోయారు. వారు బనీ జమ్రాకు పొరుగువారే కాక వారితో ఒప్పందం కూడా చేసుకున్నవారు. పైగా ఇస్లామ్ పరిచయ కార్యక్రమాల వల్ల ఈ తెగల్లో ఇస్లామ్ సమర్థకులు, అనుయాయులు కూడా బాగానే పైకిరాసాగారు.

ఆయన అవలంబించిన రెండవ విధానం, కురైష్ వర్తక బృందాలను హెచ్చరించడం. దీనిగ్గాను ఆయన ఆ వాణిజ్య మార్గాన చిన్న చిన్న దళాలను పంపేవారు. కొన్ని దళాలతోపాటు స్వయాన ఆయన కూడా వెళ్ళారు. తొలి సంవత్సరం ఇలాంటి దళాలు నాలుగు వెళ్ళాయి. యుద్ధ చరిత్ర గ్రంథాల్లో ఇవి సరియ్య హమ్జా, సరియ్య ఉబైదా బిన్ హారిస్, సరియ్య సఅద్ బిన్ అబీ వక్కాస్, గజ్వతుల్ అబ్వా★ అన్న పేరుతో పిలువబడతాయి. రెండవ సంవత్సరం ప్రారంభంలో మరి రెండు పురోగమనాలు ఆ వైపునకు జరిగాయి. వాటిని 'గజ్వా బువాత్' అనీ, 'గజ్వాజుల్ ఉషైర' అనీ అంటారు. ఈ సైనిక ఘటనలన్నింటిలో రెండు ప్రత్యేకతలు కానవస్తాయి. వీటిలో రక్తపాతమూ జరగలేదు, ఏ బృందాన్నీ దోచుకోవడమూ జరుగలేదు.

వీటి అసలు ఉద్దేశ్యం కురైష్‌కు గాలివాటం ఎటుందో తెలుపడం మాత్రమే. రెండవ విషయం, ఈ ఘటనల్లో దేనిలోనూ మహాప్రవక్త (స) మదీనాకు చెందిన ఒక్క వ్యక్తినీ పంపలేదు. అన్ని దళాలు కేవలం మక్కా ముహాజిర్లతోనే ఏర్పరిచేవారు. కారణం, ఈ సంఘర్షణ వీలయినంత మటుకు కురైష్ కుటుంబాలకే పరిమిత

★ ఇస్లామీయ చరిత్ర పరిభాషలో ప్రవక్త మహనీయులు తన సహచరుల నాయకత్వంలో పంపిన సైనిక ఘటనను 'సరియ్య' అని అంటారు. ప్రవక్త స్వయంగా నాయకత్వం వహించిన ఘటనను 'గజ్వా'అని అంటారు.

మవ్వాలన్నది అయన ఉద్దేశం, ఇతర తెగలు ఇందులో జోక్యం చేసుకుంటే మంటలు వ్యాపించి శాంతి కరవవుతుందన్న శంక. అటువైపు నుండి మక్కా వాసులు కూడా మదీనా వైపునకు వినాశ కర దళాలను పంపుతూ వచ్చారు. అలాంటి ఒక దళం 'కుర్జ్ బిన్ జాబిర్ అల్ ఫిహరీ' నాయకత్వంలో సరిగ్గా మదీనా దరి దాపుల్లో దోపిడి చేసే ఉద్దేశ్యంతో దాడి చేసింది. వారు మదీనా ప్రజల పశువుల్ని దోచుకుని పారిపోయారు. కురైష్ ప్రజలు, ఇతర తెగల వాళ్ళను సయితం ఈ మహా సంఘర్షణలో జోక్యం చేసు కునేలా ప్రయత్నించారు. పైగా వారు కేవలం బెదరింపులతో ఆగక దోపిడికి కూడా ఒడిగట్టారు.

పరిస్థితులు ఇలా రూపుదాల్చాయి. షాబాన్ నెల హి.శ.2వ సంవత్సరం (క్రీ.శ.623, ఫిబ్రవరి లేదా మార్చి నెల) కురైష్‌కు చెందిన పెద్ద వాణిజ్య బృందం ఒకటి సిరియా నుంచి తిరిగి మక్కాకు వస్తూ మదీనా అదుపులో ఉన్న ప్రాంతాన్ని చేరుకుంది. అందులో 50 వేల సవరాల సరుకు ఉంది. రక్షకులు మాత్రం ముప్ఫయి, నలభయి మంది కన్నా అధికంగా లేరు. సరుకు ఎక్కువగాను, రక్షకులు తక్కువగాను ఉండటం మూలాన, గత అనుభవాల దృష్ట్యా ముస్లిముల బలోపేతమయిన దళం ఏదయినా దాడిచేసే ప్రమాదం లేకపోలేదు. ఈ సంశయంతో బృందం నాయకుడు అబూ సుఫ్యాన్ ఆ ప్రమాదభరితమయిన ప్రాంతానికి చేరుకోగానే ఒక వ్యక్తిని మక్కా వైపునకు దౌడు తీయించాడు. అక్కడి నుండి మద్దతు సమీకరించి తీసుకు రావాలని పురమాయించాడు.

ఆ వ్యక్తి మక్కా చేరగానే అరబ్బుల ప్రాచీన ఆచారం ప్రకారం తన ఒంటె చెవులు కోశాడు. దాని ముక్కుచీరివేశాడు, దానిపైన వేసే గూడు తిరగవేశాడు. తన చొక్కాను ముందు భాగాన, వెనుక భాగాన చించి అరవడం మొదలెట్టాడు. "కురైష్ ప్రజలారా, మీ వాణిజ్య బృందాన్ని కాపాడుకోండి, అబూ సుఫ్యాన్ వెంట వస్తున్న మీ వ్యాపార సరుకులన్నీ ముహమ్మద్ కాజెయ్యడానికి ఉద్యు క్తుడవుతున్నాడు. మీరు వాటిని కాపాడుకోగలరని నమ్మకం లేదు. పరుగెత్తండి, పరుగెత్తండి, సహాయానికి పరుగెత్తండి." దీనికి మక్కా అంతా అట్టుడికిపోయింది. కురైష్ మహానాయకులంతా యుద్ధా నికి సన్నద్ధులయ్యారు. దాదాపు ఒక వెయ్యి మంది సిపాయిలు ముందుకు వచ్చారు. వారిలో 600 మంది కవచ ధారులు, వంద మంది వాహనాలుగల దళమూ ఉంది. మహా ఆర్భాటంగానే యుద్ధానికి బయలుదేరారు. వారి దృష్టిలో కేవలం తమ వ్యాపార బృందాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యం మటుకేలేదు. అంతకుమించి, అనుదినం వెంటాడుతున్న ఈ ప్రమాదాన్ని శాశ్వతంగా అంతమొందించాలని, మదీనాలో ఇప్పుడిప్పుడే సమాయత్తమవుతున్న ఈ కొత్త వ్యతిరేక శక్తిని అణచి వెయ్యాలని, ఆ ప్రాంతంలోని తెగల్ని బాగా భయపెట్టి ముస్ముందు ఈ వాణిజ్య మార్గం సురక్షితం అయ్యేలా చెయ్యాలని సంకల్పించి మరీ బయల్దేరారు.

పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్న ప్రవక్త మహ నీయులు(స) ఇక నిర్ణయాత్మకమయిన సమయం ఆసన్న మయిందని భావించారు. ఈ సందర్భంలో సాహసోపేతమయిన చర్యతీసుకోలేకపోతే ఇస్లామీయ ఉద్యమం చిరకాలానికి నిర్వీర్య మయిపోతుంది; ఈ ఉద్యమం తలెత్తడానికి మరో అవకాశం కూడా దొరకకపోవచ్చు. అని కూడా భావించారాయన. దారుల్ హిజ్రత్★కు వలస వచ్చి ఇంకా రెండేళ్ళు కూడా పూర్తికాలేదు. ముహాజిర్లు (వలస వచ్చిన వారు) ధనసామగ్రి లేమితో అవస్థ పడుతున్నారు. అన్సారులు (ఆశ్రయమిచ్చిన 'సహాయకులు') ఇంకా ఎలాంటి పరీక్షలలో నిలువలేదు. యూదులు విరోధంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తూ ఉన్నారు, ఇటు మదీనాలోనూ శక్తిమంతులయిన ద్వంద్వనీతిపరులూ, బహుదైవారాధకులూ ఉన్నారు. చుట్టుపట్ల ఉన్న తెగలవారు కురైష్ ఆధిక్యత చేత భయాక్రాంతులవడమే కాక వారి మతపరమయిన పెద్దరికాన్ని సమర్థించే వారు కూడా. ఈ పరిస్థితులలో ఈ కొత్త సమస్య ఎదురయింది. ఇలాంటి తరుణంలో కురైష్ ప్రజలు మదీనా పైకి దాడిచేస్తే పిడికెడు మంది ముస్లిముల సంఘం అంతమయి పోవచ్చు. ఇంకా వారు దాడి చెయ్యకపోయినా, తమ వర్తక బృందాన్ని బలాన్నుపయోగించి రక్షించుకుపోతూ ఉంటే ముస్లిములు ఏమీ చెయ్యలేని స్థితిలో చూస్తూ ఉండిపోయినా- ఒక్కసారిగా ముస్లిముల పట్ల చులకన భావం ఏర్పడుతుంది. ఫలితంగా అరేబియాలోని చిన్న కుర్రకుంక కూడా వారిపై కళ్ళెర్ర చేసే స్థాయికి ఎదుగుతాడు. వారికి దేశంలో మరెక్కడా తలదాచు కునే స్థానం ప్రాప్తం కాదు. చుట్టుపట్లనున్న తెగలన్నీ కురైష్ కనుసన్నల కనుగుణంగా ఆడడం మొదలెడతాయి. మదీనాలోని

★ దారుల్ హిజ్రత్ = వలస వచ్చిన ప్రదేశం.

యూదులు, ద్వంద్వనీతిపరులు, బహుదైవారాధకులు ఒక్కసారిగా తలెత్తగలరు. దారుల్ హిజ్రత్‌లోనూ జీవించడం దుర్భరమయిపోతుంది. ముస్లిములంటే ఎవరికీ ఎలాంటి భయంగాని, ముస్లిముల ప్రభావంగాని మిగలదు. పర్యవసానంగా ఎవరయినా సరే వారి ధనమాన ప్రాణాలకు ఎసరు పెట్టడానికి వెనుకాడరు. ఈ కారణాల వల్ల ప్రవక్త మహనీయులు (స) స్థిర సంకల్పం చేసుకున్నారు - ఉన్న బలిమిని కూడదీసుకుని బయల్దేరాలని, మనగలిగే సత్తా ఎవరికి ఉందో, ఎవరికి లేదో మైదానంలోనే తేల్చుకోవాలని!

ఈ నిర్ణయాత్మకమయిన చర్యను సంకల్పించుకుని ఆయన ముహాజిర్లను, అన్సారుల్నీ సమావేశపరిచారు. వారి సమక్షంలో పరిస్థితుల్ని కూలంకషంగా చర్చించారు. 'ఉత్తరాన వాణిజ్య బృందముంది. దక్షిణాన కురైష్ సైన్యం పురోగమిస్తూ వస్తోంది. ఈ రెంటిలో ఏదో ఒకటి మీకు సంప్రాప్తిస్తుందని అల్లాహ్ వాగ్దానం చేశాడు. ఇక చెప్పండి మీరు ఎటు వైపున ఎవరిని ఎదుర్కోవాలని కోరుకుంటున్నారో' అని అడిగారు. ఒక పెద్ద వర్గం వర్తక బృందాన్ని ఎదుర్కోవాలన్న వాంఛను వెలిబుచ్చింది. ప్రవక్త మహనీయుల దృష్టిలో మరో విషయం ఉండటం చేత ఆయన తన ప్రశ్నను రెట్టించారు. దాని మీదట ముహాజిర్లలో నుండి మిక్దాద్ బిన్ అమ్ర్ లేచి నిలబడి ఇలా ప్రకటించారు, "దైవప్రవక్తా, మీ ప్రభువు ఎటు వైపునకు ఆదేశిస్తే అటు వైపునకే బయల్దేరండి. మీరు ఎటు వెళ్ళినా మేము మీకు తోడుగానే ఉంటాము. మేము బనీ ఇస్రాయీల్ మాదిరిగా, 'వెళ్లండి, మీరున్నూ మీ దైవం ఇరువురూ పోరాడండి, మేము ఇక్కడే కూర్చుని ఉంటాము' అనే వారము కాము. మేము అలా అనము; పదండి, మీరున్నూ మీ దైవమున్నూ. మీరిరువురూ పోరాడండి, మీతోపాటే మేమూ ప్రాణాలొడ్డి పోరాడతాము. మాలోని ఒక్కొక్క కనుగుడ్డు జీవంతో కదలాడ గలుగుతున్నంత వరకు పోరాడతాము. అని అంటాము." అయితే అన్సారుల మనోభావం తెలుసుకోకుండా యుద్ధం చెయ్యాలన్న నిర్ణయం గైకొనడానికి వీల్లేదు. ఇంతవరకు తీసుకున్న సైనిక చర్యల్లో వారి సహాయాన్ని పొందలేదు. ఇది వారికి మొదటి పరీక్షా సమయం. ఇస్లామ్‌ను సమర్థిస్తామని వారు తొలి రోజున చేసిన ప్రమాణం ఎంత వరకు నిలబెట్టుకుంటారో దీనివల్ల తెలిసి పోతుంది. అందువల్ల ప్రవక్త మహనీయులు నేరుగా వారిని సంబోధించకుండా తన ప్రశ్నను మళ్ళీ వినిపించారు. దాని మీదట సఅద్ బిన్ ముఆజ్ లేచి నిలబడి ఇలా విన్నవించుకున్నారు, "బహుశా ప్రవక్త మహనీయులు (స) మమ్మల్ని (అన్సారుల్ని) ఉద్దేశించి అడుగుతున్నారేమో" అనగానే ప్రవక్త అవునని బదులిచ్చారు. అప్పుడు ఆయన ఇలా పలికారు, "మేము మిమ్మల్ని విశ్వసించాము. మీరు అందజేసినదంతా సత్యమయినదని మిమ్మల్ని ధ్రువపరిచాము. మీమాట వింటామని, మిమ్మల్ని అనుసరిస్తామని గట్టి ప్రమాణం చేశాము. కనుక దైవప్రవక్తా, మీరు సంకల్పించుకున్న దాన్ని నెరవేర్చండి. మిమ్మల్ని సత్యంతోపాటు పంపిన శక్తి (దైవం) మీద ఒట్టు, మీరు మమ్మల్ని తీసుకుని సముద్రం వద్దకు వెళ్ళి అందులో కాలిడితే మేమూ అందులోకి దుముకుతాము. మాలో ఒక్కడూ వెనుకాడడు. మీరు మమ్మల్ని తీసుకుని రేపు శత్రువుల్ని మార్కొనడం మాకు ఎంత మాత్రం అయిష్టమయినది కాదు. మేము యుద్ధంలో స్థిరంగా నిలబడ తాము. శత్రువును ఎదుర్కొన్నప్పుడు నిజంగానే ప్రాణాలొడ్డి పోరాడతాము. మీ కళ్ళకు చలువనిచ్చే కార్యాలు దైవం మాచేత చేయిస్తాడని మాకు గట్టి నమ్మకముంది. కనుక దైవం శుభాన్ని ప్రసాదిస్తాడన్న నమ్మకంతో మీరు మమ్మల్ని తీసుకుని బయలు దేరండి."

ఈ ఉపన్యాసాల తరువాత, వర్తక బృందానికి బదులు కురైష్ సైనిక దళాన్నే ఎదుర్కోవాలని నిర్ణయమయింది. కాని ఈ నిర్ణయం సాధారణమయిన నిర్ణయంకాదు. ఆ అతి స్వల్ప మయిన వ్యవధిలో పోరాటానికి సిద్ధమయిన వారి సంఖ్య 300పై చిలుకు. (ముహాజిర్లు 86, ఔస్‌తెగ 61; ఖజ్‌రజ్‌తెగ 170) వీరిలో ఇద్దరు ముగ్గురి వద్ద గుర్రాలున్నాయి. మిగతా వారి కొరకు ఒంటె వాహనాలు 70కి మించిలేవు. వాటిపైన ముగ్గురేసి, నలుగురేసి యోధులు, వంతులవారీగా కూర్చునేవారు. యుద్ధ సామగ్రి కూడా చాలినంతగా లేదు. కేవలం 60మంది వద్ద కవచాలున్నాయి. ఈ కారణంగానే కొందరు యోధులు తప్ప ఈ ప్రమాదభరిత మయిన సైనిక చర్యలో పాల్గొన్న చాలామంది లోలోనే భయపడుతూ ఉన్నారు. వారికి, తాము చూస్తూ చూస్తూ మృత్యు నోటిలోకి పోతున్నామా అనిపించేది. స్వార్థప్రియులైన వారు, ఇస్లామ్ పరిధిలోకి వచ్చేసినా, ధనప్రాణాల నష్టం కలిగించే విశ్వాసం పట్ల నమ్మకంలేక ఈ చర్యను మతిభ్రమించిన చర్యగా అభివర్ణించసాగారు. 'ధార్మిక భావన' వారిని మతి చలించేలా

4వ పటం : మక్కా నుండి మదీనా నుండి సిరియాకు వెళ్ళే వ్యాపార బిడారాల మార్గం



చేసిందని వారు అభిప్రాయపడేవారు. కాని ప్రవక్త, నిజమయిన విశ్వాసులు, ఇది ప్రాణాలు ధారపోయవలసిన సమయమే అన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చారు. అందువల్లనే దైవంపైన భారం మోపి వారు బయల్దేరారు. వారు నేరుగా నైరుతి దిశలోని దారి పట్టారు. కురైష్ సైన్యాలు అటువైపు నుంచే వస్తున్నాయి. ఒకవేళ తొలుత వర్తక బృందాన్ని దోచుకోవాలని అనుకుని ఉన్నట్లయితే వాయవ్య దిశలో బయల్దేరేవారు.★

రమజాన్ 17న బద్ర్ అనే స్థలంలో ఇరు వర్గాలు మార్కొన్నాయి. ఇరు సైన్యాలు ఎదురెదురు వచ్చిన సమయాన ప్రవక్త మహనీయులు (స) గమనించారు, ముగ్గురు తిరస్కారులకు ఎదురుగా ఒక ముస్లిమ్ యోధుడున్నాడు. అతనూ సకల అస్త్ర శస్త్ర సన్నాహాలతో లేడు. అప్పుడు ఆయన దైవం సమక్షాన చేతులెత్తి, ఎంతో శ్రద్ధా వినమ్రతలతో, ఆర్ద్రతతో ఇలా విన్నవించుకోసాగారు, "దేవా, వీరు కురైష్ జనులు, తమ అహంకార సామగ్రితో వచ్చారు, నీ సందేశహరుణ్ణి అసత్యవాదిగా నిరూపించడానికి వచ్చారు; స్వామి, నీవు నాకు చేసిన వాగ్దానం ప్రకారం నీ సహాయం అందే ఘడియ ఇక వచ్చేసింది. దేవా, ఈ పిడికెడు మంది నేడు అంతమయిపోతే ఇక భూతలంపైన నీ ఆరాధన జరగదు."

ఆ మహా యుద్ధభూమిలో అత్యంత తీవ్రమయిన పరీక్ష మక్కా ముహాజిర్లకు ఎదురయింది. వీరి సోదర సంబంధీకులు ప్రత్యర్థి వర్గంలో ఎదురుగా కాలుదువ్వి నిలబడ్డారు. ఒకరి తండ్రి, మరొకరి తనయుడు, ఒకరి మామ, మరొకరి బాబాయి. ఒకరి సోదరుడు అతని కరవాలం వేటున పడుతూ ఉంటే మరొకడు సొంత రక్తాన్ని, తన పుత్రరత్నాన్ని చేతులారా చెండాడ వలసి వస్తోంది. ఈ కఠిన పరీక్షలో నెగ్గగలవారు సామాన్యులు కారు. సత్యంతో తమ సంబంధబాంధవ్యాలను ఎంతో గంభీరంగా గ్రహించి మరెంతో పటిష్ఠంగా నిర్మించుకున్న వారు, మిథ్యపట్ల తమ సంబంధాలనన్నింటినీ తెంచుకోడానికి సన్నద్ధులయినవారు - ఇలాంటివారు మటుకే ఈ పరీక్షలో నెగ్గగలరు. అన్నారుల పరీక్ష కూడా సామాన్యమయింది కాదు. ఇంతవరకు వారు, అరేబియాలోని అత్యంత శక్తిమంతమయిన తెగ కురైష్‌తోను, దాని ఒడంబడికదారులయిన తెగలతోనూ కొనిదెచ్చుకున్న శత్రుత్వం పరిమితమయింది, వారి ఇష్టానికి విరుద్ధంగా ముస్లిములకు శరణు ఇవ్వడం మాత్రమే చేశారు. కాని ఇప్పుడు ఇస్లామ్‌కు మద్దతుగా వారిని ఎదిరించి పోరాడవలసి ఉంది. దాని అర్థం ఏమిటీ? ఒక చిన్న గ్రామం, కేవలం కొన్ని వేల మంది జనాభా గల గ్రామం, మొత్తం అరేబియాతో పోరాటాన్ని కొనిదెచ్చుకుందన్న మాట. ఒక సత్యాన్ని విశ్వసించి దానికోసం తమ స్వప్రయోజనాలను ఏ మాత్రం ఖాతరు చెయ్యని వారే ఇలాంటి సాహసం చెయ్యగలరు. చివరికి విశ్వాసం పట్ల వారి నిజాయితీ దేవుని సహాయాన్ని బహుమానంగా పొందగలిగింది. కురైష్ జనులు తమ శక్తి మదంతో విర్రవీగుతున్నప్పటికీ నిరాయుధులయిన ఆ త్యాగమూర్తుల చేతుల్లో చిత్తుగా ఓడిపోక తప్పలేదు. కురైషీలు 70 మంది హతులయ్యారు, 70 మంది బందీలయ్యారు. వారి సామగ్రి యుద్ధప్రాప్తిగా భారీ ఎత్తున ముస్లిముల చేజిక్కింది. కురైష్ మహానాయకులు అనేకమంది, వారి సమాజ శిఖామణులనదగినవారు, ఇస్లామ్ వ్యతిరేకోద్యమ ధ్వజవాహకులు, ఈ రణరంగంలో అంతమయిపోయారు. ఈ నిర్ణయాత్మకమయిన విజయం ఇస్లామ్‌ను అరేబియా మొత్తాన గణనీయమయిన శక్తిగా రూపొందించింది. ఒక పాశ్చాత్య పరిశోధకుడు అన్నట్లు, "బద్ర్‌కు పూర్వం ఇస్లామ్ కేవలం ఒక మతంగాను, ఒక రాజ్యంగాను అలరారింది. కాని బద్ర్ తరువాత అది ఒక రాజ్యానికి మతంగా... కాదు, స్వయానా ఒక రాజ్యంగా రూపొందింది."

చర్చనీయాంశాలు: ఈ మహోజ్వలమయిన పోరాటాన్ని గురించే దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ సూరాలో సమీక్షించడం జరిగింది. కాని ఈ సమీక్ష, ప్రపంచిక రాజులు తమ సైన్యాలు గడించిన విజయా

★ బద్ర్ యుద్ధప్రస్తావనలో కొందరు చరిత్రకారులు యుద్ధ గాధల పుస్తకాలలోని ఉల్లేఖనాలను ఆధారం చేసుకుని అనేక వృత్తాంతాలు వ్రాశారు. కాని ఆ ఉల్లేఖనాలలో చాలా భాగం దివ్యఖుర్‌ఆన్‌కు భిన్నంగా ఉంది. విశ్వసనీయమయింది కాదు. బద్ర్ యుద్ధానికి సంబంధించిన ఖుర్‌ఆన్ వివరాలను మేము కేవలం విశ్వాసం రీత్యా మటుకే సర్వం సరయినవేనని నమ్మడం లేదు. చారిత్రకంగా కూడా అత్యంత విశ్వసనీయమయిన వివరణ ఏదయినా ఉందంటే అది ఈ అన్ఫాల్ సూరాయే. ఎందుకంటే ఇది యుద్ధం తరువాత వెంటనే అవతరించింది. స్వయంగా యుద్ధంలో పాల్గొన్నవారు, విరోధులు, సమర్థకులు అందరూ దీన్ని చదివారు, విన్నారు. దైవం మన్నించుగాక, ఇందులో ఒక్క మాట అయినా సత్యదూరమయితే వేలాది నోళ్ళు దాన్ని ఖండించేవి.

5వ పటం : బ్రిడ్జి యుద్ధం



లను పురస్కరించుకుని చేసే సమీక్షలన్నింటికీ భిన్నమయింది. ఇందులో ప్రప్రథమంగా ముస్లిముల్లో ఇంకా నైతికంగా మిగిలి ఉన్న కొరతలను ఎత్తి చూపడం జరిగింది. తద్వారా ముస్లిములు తాము పరిణతి సాధించడానికి కృషి చేయాలన్నది ఉద్దేశ్యం.

తరువాత ఈ విజయంలో దైవ సహాయం పాత్ర ఎంత ఘనమయినదో తెలుపడం జరిగింది. తద్వారా వారు తమ ధైర్య సాహసాలకు మిడిసిపడకుండా దైవంపై భారం మోపడం, దైవం, దైవ ప్రవక్తల విధేయతను పాటించడం నేర్చుకోవాలని ఉద్దేశించడం జరిగింది.

సత్యాసత్యాల ఈ పోరాటాన్ని నెరపడంలో గల నైతిక లక్ష్యాన్ని విశదపరచడంతోపాటు ఇలాంటి పోరులో విజయం ప్రాప్తం కావాలంటే అవసరమయిన నైతిక గుణగణాలను విపులీకరించడం కూడా జరిగింది.

ఆ తరువాత, బహుదైవారాధకులను, ద్వంద్వస్వభావులను, యూదుల్ని, యుద్ధంలో పట్టుబడి వచ్చిన యుద్ధఖైదీలను ఉద్దేశించి ఎంతో సుబోధకంగా సంబోధించడం జరిగింది.

తరువాత యుద్ధంలో ప్రాప్తమయిన ధన సామగ్రిని గురించి ముస్లిములను ఇలా ఆదేశించడం జరిగింది: ఆ సంపదను తమ స్వంత సంపదగా వారు భావించరాదు, దేవుని సొత్తుగా ఎంచాలి. దైవం అందులోనుంచి తమకు కేటాయించిన వాటాను కృతజ్ఞతా పూర్వకంగా స్వీకరించాలి. దైవం తన కార్యం కొరకు, తన దాసులయిన నిరుపేదల సహాయం కొరకు కేటాయించిన వాటాను సంతోషంగా అంగీకరించాలి.

ఆ తరువాత యుద్ధం, సంధి ఇత్యాది విషయాల శాసనాలకు సంబంధించిన నైతిక ప్రబోధాలున్నాయి. ఇస్లామీయ సందేశ ఉద్యమం ఆ దశలో ప్రవేశించిన తరువాత ఈ విశదీకరణ ఎంతో అవసరమయింది. ముస్లిములు యుద్ధాల్లోనూ, సంధుల్లోనూ అజ్ఞాన విధానాలను వదలడానికి, ప్రపంచంలో వారి నైతిక ఆధిక్యత ప్రస్థాపితమవడానికి అది అవసరం. తొలినాటి నుంచీ నైతికత ఆధారంగానే ఆచరణాత్మక జీవితాన్ని నిర్మించుకోవాలని ఇస్లామ్ ఇచ్చే సందేశానికి క్రియాశీల నిర్వచనమేమిటో అప్పుడే ప్రపంచానికి తెలిసివస్తుంది.

దాని మీదట ఇస్లామీయ రాజ్య సంవిధానానికి సంబంధించిన కొన్ని అధికరణల్ని వివరించడం జరిగింది. దీని ద్వారా ఇస్లామీయ రాజ్య పరిధిలో ఉండే ముస్లిముల సంవైధానిక స్థితి, స్థాయి, ఇస్లామీయ రాజ్యం వెలుపల ఉండే ముస్లిములకు లేదని తెలుపడం జరిగింది.

سُوْرَةُ الْاَنْفَالِ مَدَنِيَّةٌ (٨٨) (٨) ايَاتُهَا ٧٥ رُكُوعَاتُهَا ١٠

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يَسْـَٔلُوْنَكَ عَنِ الْاَنْفَالِ ؕ قُلِ الْاَنْفَالُ لِلّٰهِ وَالرَّسُوْلِ ۚ فَاتَّقُوا اللّٰهَ وَاَصْلِحُوْا ذَاتَ بَيْنِكُمْ ۠
وَاَطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗۤ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۝ اِنَّمَا الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ
قُلُوْبُهُمْ وَاِذَا تُلِيَتْ عَلَيْهِمْ اٰيٰتُهٗ زَادَتْهُمْ اِيْمَانًا وَّعَلٰى رَبِّهِمْ يَتَوَكَّلُوْنَ ۚ

75 ఆయత్‌లు | **8. అల్ అన్‌ఫాల్** | మదీనా అవతరణ | 10 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 6 నిన్ను అన్‌ఫాల్ (యుద్ధప్రాప్తి)ని గురించి ప్రశ్నిస్తున్నారు. చెప్పు, 'ఈ అన్ఫాల్ అన్నవి అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికి చెందినవి. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి, మీ పరస్పర సంబంధాలను చక్కదిద్దుకోండి; అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికి విధేయత పాటించండి– మీరు విశ్వాసులే అయితే.'[1] నిజమయిన విశ్వాసులు ఎవరంటే, అల్లాహ్ ప్రస్తావన వచ్చినప్పుడు వారి హృదయాలు వణకిపోతాయి. వారి సమక్షంలో అల్లాహ్ వచనాల పారాయణం జరిగినప్పుడు వారిలోని విశ్వాసం అధికమవుతుంది.[2] వారు తమ ప్రభువుపైన నమ్మకం కలిగి ఉంటారు;

1. ఇది ఈ యుద్ధ సమీక్షకు వింతయిన ఉపోద్ఘాతం. 'బద్ర్'లో కురైష్ సైన్యాల నుండి లభించిన యుద్ధ ప్రాప్తి విషయంలో ముస్లిముల మధ్య వివాదం తలెత్తింది. ఇస్లామ్ స్వీకరించిన తరువాత ఇస్లామ్ పతాకం క్రింద మొదటిసారిగా ఈ పోరాటం సంభవించింది. అందువల్ల ఈ పంథాలో యుద్ధం, తత్సంబంధిత సమస్యలకు సంబంధించిన నియమావళి ఏమిటో ముస్లిములకు తెలియదు. కొన్ని ప్రాథమిక ఆదేశాలు 'బకరా' సూరాలోనూ 'ముహమ్మద్' సూరాలోనూ ఇవ్వడం జరిగింది. అయినా 'యుద్ధ సంస్కారాని'కి ఇంకా పునాది ఏర్పడవలసి ఉంది. అనేక నాగరిక వ్యవహారాల్లానే యుద్ధం విషయంలోనూ ముస్లిములు ఇంకా ప్రాచీన అజ్ఞానపు భావనలనే కలిగి ఉన్నారు. ఈ కారణంగా 'బద్ర్' పోరాటంలో తిరస్కారుల పరాజయానంతరం ఎవరికి చేజిక్కిన యుద్ధప్రాప్తి వారిదేనని, ప్రాచీన అరేబియా విధానాన్ననుసరించి, అది తమ సొత్తుగానే వారు భావించారు. అయితే మరోవర్గం వారు, యుద్ధ ప్రాప్తి కొరకు ప్రాకులాడక తిరస్కారుల్ని తరిమికొట్టడంలో నిమగ్నమవడంచేత, తమకు కూడా యుద్ధ ప్రాప్తిలో సమానమయిన వాటా కావాలని దావా వేశారు. ఎందువల్లనంటే వారు శత్రువుల్ని వెంబడించి వారిని దూరంగా తరిమికొట్టి ఉండకపోతే, వీరిలా యుద్ధప్రాప్తి కొరకు విరుచుకు పడినప్పుడు శత్రువులు వెనుతిరిగి మళ్ళీ దాడి జరిపేవారు, విజయం పరాజయంగా పరిణమించేది. మరో మూడవ వర్గం దైవ సందేశహరుల్ని (స) రక్షించడంలో నిమగ్న మయి ఉండింది. అది కూడా తన దావాను ముందుం చింది: అందరినీ మించిన గొప్ప విలువయిన సేవయితే ఈ యుద్ధంలో మేము చేశాము. మేము దైవప్రవక్త చుట్టూ మా ప్రాణాలొడ్డి రక్షణ వలయం సృష్టించి ఉండకపోతే, దైవప్రవక్తకు ఏదైనా హాని కలిగి ఉంటే అసలు ఈ విజయం ఎలా ప్రాప్తించేది, ఈ యుద్ధప్రాప్తి ఎక్కడ లభించేది, దీన్ని విభజించుకునే ప్రశ్నే ఎలా తలెత్తేది. అన్నది వారి వాదన. ఇంతకు, ధనం క్రియాత్మకంగా ఏ వర్గం అధీనంలో ఉందో దాని 'స్వామ్యా'నికి మటుకు ఎలాంటి నిరూపణ అవసరం లేదన్నది ఆ వర్గం వాదన. ఎలాంటి బలోపేతమయిన సహేతుక

ఆధారానికయినా సరే ఈ వాస్తవికతను మార్చగల హక్కు ఉందంటే ఆ వర్గం ఒప్పుకోవడానికి సిద్ధంగా లేదు. చివరికి ఈ వివాదం వికృత రూపం ధరించసాగింది. నోటి మీది వెగటు మనస్సుల వరకు ప్రాకింది.

ఇదీ అన్ఫాల్ సూరాను అవతరింపజేయడానికి అల్లాహ్ ఎన్నుకున్న మానసిక స్థితుల సందర్భం. తన యుద్ధ సమీక్షను ఈ సమస్యతోనే ప్రారంభించాడు. సెలవిచ్చిన తొలి వచనంలోనే ప్రశ్నకు సమాధానం ఉంది: "నిన్ను అన్ఫాల్‌ని గురించి ప్రశ్నిస్తున్నారు" అని ఉంది. ఆ ధనాన్ని "గనాయిమ్" (శత్రువు వదలి వెళ్ళగా ప్రోగు చేసుకున్న సొమ్ము) అనడానికి బదులు "అన్ఫాల్" అన్నపదంతో పోల్చడంలోనే సమస్యకు పరిష్కారం ఉంది. 'అన్ఫాల్' అన్నది 'నఫ్ల్' అన్న పదానికి బహువచనం. అరబీలో 'నఫ్ల్' అంటే 'విధి' అయినదానికన్నా లేదా హక్కు కన్నా అధికమయినది లేదా (అదనం) అని అర్థం. ఇది విధేయుని పక్షంలో ప్రయోగించినట్లయితే, ఒక స్వామిపట్ల దాసుడు సంతోషంగా భక్తిపురస్సరంగా చేసే అదనపు సేవలు అన్న భావం వస్తుంది. అలాకాక స్వామి తరఫున ప్రయోగించినట్లయితే స్వామి, తన దాసునికి అతని హక్కునుమించి అదనంగా అందజేసే ప్రసాదం, బహుమానం అని అర్థం. కనుక ఈ వచనానికి భావమేమిటంటే, ఈ రభస అంతా, ఈ వివాదం, ఈ ప్రశ్నలు, అన్నీ దైవం ప్రసాదించిన బహుమానాల విషయం లోనా? ఇదే నిజమయితే స్వయంగానే దీని విభజనకు తీర్పుచేసుకోవడానికి దీనికి స్వాములు, అధికారులు మీరు ఎలా అవుతారు? సొమ్ము ఎవరిదో ఆయనే తీర్పు చేస్తాడు - ఎవరికి ఇవ్వాలో, ఎవరికి కూడదో, ఎవరికి ఇచ్చినా ఎంత ఇవ్వాలో అన్న విషయాలన్నీ ఆయనే నిర్ణయిస్తాడు.

యుద్ధం విషయంలో ఇది పెద్ద నైతిక సంస్కరణ. ముస్లిములు చేసే పోరాటం ప్రాపంచిక, భౌతిక ప్రయోజనాలను ప్రోగుచేసుకోవడానికి కాదు, ప్రపంచంలోని నైతిక, నాగరిక అపసవ్యతను సత్య సూత్రాలకనుగుణంగా తీర్చిదిద్దడానికి. ప్రతీప శక్తులు సందేశ ప్రచారాల ద్వారా సంస్కరణను అసాధ్యం చేసివేసినప్పుడే ఈ అంతిమ చర్యను (పోరాటాన్ని) గత్యంతరంలేక తీసుకోవలసి వస్తుంది. అందువల్ల సంస్కర్తల దృష్టి తమ అసలు ధ్యేయం మీద లగ్నమయి ఉండాలి కాని, లక్ష్య సాధనకై చేసే కృషిలో బహుమానంగా దైవం ప్రసాదించే ప్రయోజనాల మీద కాదు. ఈ ప్రస్తావన ఎందుకు వచ్చిందంటే ప్రారంభంలోనే ఈ ప్రయోజనాల నుండి దృష్టిని మరలించకపోయినట్లయితే అతి త్వరగా నైతిక పతనమేర్పడి ఈ ప్రయోజనాలే అసలు లక్ష్యాల స్థానంలో తిష్ఠవేస్తాయి.

అదీగాక యుద్ధం విషయంలో ఇది, పరిపాలనా పరమయిన ఒక పెద్ద సంస్కరణ కూడా. ప్రాచీన కాలంలోని విధానం ప్రకారం ఎవరి చేజిక్కిన సొమ్ము వారిదే. లేకపోతే రాజు లేదా సైన్యాధిపతి యుద్ధప్రాప్తినంతటినీ స్వాధీపరచుకునేవాడు. లేదా ఎవరికి చేజిక్కింది వారు తీసుకుంటే విజయం పొందిన సైన్యాల్లో యుద్ధ ప్రాప్తిని గురించి తీవ్ర విభేదాలు ఏర్పడి చివరికి అంతర్యుద్ధానికి దారితీయడం కద్దు. ఫలితంగా విజయం పరాజయంగా పరిణమిస్తుంది. అలాకాక, రాజులో, సైన్యాధిపతులో స్వాధీనం చేసుకుంటే, సైనికులు దొంగతనానికి దిగుతారు. వారు చేజిక్కిన సొత్తును దాచడానికి ప్రయత్నాలు చేస్తారు. ఖుర్‌ఆన్ అన్ఫాల్‌ని, దైవం, దైవప్రవక్తల సొమ్ముగా పరిగణిస్తుంది. తద్వారా ముందు ఒక నియమాన్ని చేసింది. యుద్ధ ప్రాప్తినంతా దొరికింది దొరికినట్టుగా తెచ్చి నాయకుని సమక్షంలో పెట్టాలి. ఒక్క సూది అయినా సరే దాన్ని దాచి పెట్టరాదు. ఆ తరువాత ఆ సొమ్మును విభజించే నియమాలు చేసింది. అంటే అందులో అయిదవ వంతు దైవకార్యం కొరకు, బీద ప్రజల సహాయం కొరకు బైతుల్‌మాల్ (ఇస్లామీయ ప్రభుత్వ ధనాగారం) లో కూడబెట్టాలి. మిగతా నాలుగు భాగాలు యుద్ధంలో పాల్గొన్న సైనికులందరి మధ్య పంచి పెట్టాలి. ఈ విధంగా అజ్ఞాన కాలపు విధానంలోని రెండు చెడుగులూ దూరమయ్యాయి.

ఈ సందర్భంలో ఒక సూక్ష్మమయిన అంశం కూడా గుర్తించాలి. ఇక్కడ 'అన్ఫాల్' వివాదాన్ని, 'ఇవి అల్లాహ్, ఆయన సందేశహరునికి చెందినవి' అనడంతో సరిపుచ్చడం జరిగింది. విభజన సమస్యను ఇక్కడ ప్రస్తావించలేదు. ఈ విధంగా ప్రథమంగా, విధేయత, స్వీకారభావం పూర్తి కావాలన్నది దైవేచ్ఛ. ఆపైన కొన్ని ఆయత్‌ల తరువాత ఆ ధనాన్ని ఎలా పంచిపెట్టాలో తెలుపడం జరిగింది. అందువల్లనే ఇక్కడ వాటిని 'అన్ఫాల్' అని అన్నా 41వ ఆయత్‌లో విభజన ఆదేశాన్ని ఇచ్చిన చోట ఈ ధనాన్నే 'గనాయిమ్'గానే అభివర్ణించడం జరిగింది.

2. అంటే దైవాదేశం మనిషి ఎదుటికి రాగానే అతను దాన్ని సత్యమని నమ్మి అనుసరణలో తలవంచినప్పుడల్లా అతని విశ్వాసం అధికమవుతుంది. దైవగ్రంథం, దైవ ప్రవక్తల ఆదేశంలో మనిషి ఇష్టానికి భిన్నంగా, అతని అభిప్రాయం, ఊహలు, ఆలోచనలకు భిన్నంగా, అతనికి ఇష్టమయిన

الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ۝ اُولٰٓئِكَ هُمُ الْمُؤْمِنُوْنَ حَقًّا ۭ لَهُمْ دَرَجٰتٌ عِنْدَ
رَبِّهِمْ وَمَغْفِرَةٌ وَّرِزْقٌ كَرِيْمٌ ۝ كَمَآ اَخْرَجَكَ رَبُّكَ مِنْۢ بَيْتِكَ بِالْحَقِّ ۠ وَاِنَّ فَرِيْقًا مِّنَ الْمُؤْمِنِيْنَ
لَكٰرِهُوْنَ ۝ يُجَادِلُوْنَكَ فِي الْحَقِّ بَعْدَ مَا تَبَيَّنَ كَاَنَّمَا يُسَاقُوْنَ اِلَى الْمَوْتِ وَهُمْ يَنْظُرُوْنَ ۝

వారు నమాజ్‌ను స్థాపిస్తారు; మేము వారికి ప్రసాదించిన దాన్నుండి (మా మార్గంలో) ఖర్చు పెడతారు. ఇలాంటివారే నిజమయిన విశ్వాసులు. వీరి ప్రభువు సన్నిధిలో వీరి కొరకు ఉన్నత స్థానాలున్నాయి, అపరాధాలకు క్షమాభిక్ష ఉంది,[3] అత్యుత్తమ ఆహారముంది. (ఈ యుద్ధప్రాప్తిని గురించి కూడా మునుపు ఏర్పడినటువంటి పరిస్థితే ఏర్పడింది; అప్పుడు) నీ ప్రభువు నిన్ను సత్యంతోపాటు నీ ఇంటి నుండి వెలికి తీసుకువచ్చేశాడు. విశ్వాసుల్లో ఒక వర్గానికి ఇది సుతరామూ ఇష్టంలేదు. వారు ఆ సత్యం విషయంలో నీతో వాదులాడారు – నిజానికి అది అతి ప్రస్ఫుటంగానే వ్యక్తమయింది. కళ్ళారా చూస్తూ ఉండగానే తమను మృత్యువు ముఖంలోకి తోలుకుపోతున్నారా అన్నట్టుగా వారి పరిస్థితి రూపొందింది.[4]

అలవాట్లకు భిన్నంగా ఉన్నదేదయినా కానవస్తే అతని ప్రయోజనాలు, రుచులు, సౌలభ్యాలకు వ్యతిరేకంగా, అతని ప్రేమ, స్నేహాలకు వ్యతిరేకంగా ఏదయినా ఎదురయితే మనిషి దాన్ని స్వీకరించి దైవం, దైవప్రవక్తల ఆదేశాన్ని మార్చడానికి బదులు తన్ను తాను మార్చుకోవాలి. దాన్ని స్వీకరించడంవల్ల కలిగే కష్టాన్ని సహించినట్లయితే ఇలాంటి ప్రతి సందర్భంలోనూ మనిషి విశ్వాసంలో వికాసం సంప్రాప్తమవుతుంది. దీనికి భిన్నంగా మనిషి ఇలా ప్రవర్తించడంలో జాప్యం చేసినట్లయితే అతని విశ్వాసం నిస్సారమవడం మొదలవుతుంది. దీనివల్ల తెలిసే దేమిటంటే విశ్వాసం అన్నది జడపదార్థం, స్తబ్దావస్థ కాదు. ఇంకా నమ్మడమయినా నమ్మకపోవడమయినా ఒక్కసారి జరిగే ప్రక్రియకాదు. మనిషి నమ్మకపోతే ఇక ఎప్పటికీ నమ్మనట్లే అనీ లేదా నమ్మితే ఎప్పటికీ నమ్మినట్లే అనీ అనడానికి వీల్లేదు. దీనికి ప్రతిగా నమ్మడంలోనూ, తిరస్కరించడంలోనూ ఉభయత్రా పతనమూ, ప్రవర్ధమానమూ సంభవమే. ప్రతి తిరస్కారస్థితి తరగనూ వచ్చు, పెరగనూ వచ్చు. అలాగే ప్రతి ఒప్పుకోలు, అంగీకారాలలోనూ ప్రగతీ సాధ్యమే, పతనమూ సంభవమే. అయితే ధర్మశాస్త్రం (ఫిక్‌హ్) దృష్ట్యా నాగరిక వ్యవస్థలో అధికారాలు, స్థానాలు నిర్ణయించేటప్పుడు స్వీకార, అస్వీకార స్థితులను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది; (అందులో తరుగుదల, పెరుగుదలలను చూడరు). ఇస్లామీయ సమాజంలో నమ్మేవారందరికీ చట్టపరమయిన హక్కులు, అధికారాలు, సమానంగానే లభిస్తాయి. వారి మధ్య విశ్వాస 'స్థాయి'ని బట్టి ఎన్ని తారతమ్యాలున్నా లెక్కలోకి రావు. అలాగే తిరస్కారులందరూ ఒకే స్థాయికి చెందిన వారు – జిమ్మీలయినా,[1] హరబీలయినా,[2] ముఆహిద్‌లయినా,[3] ముసాలిమ్‌లయినా.[4] వారి మధ్య తిరస్కారస్థాయిని బట్టి ఎన్ని వ్యత్యాసాలున్నా వాటిని చట్టం అనువర్తనంలో పట్టించుకోవడం జరుగదు.

3. అపరాధం అన్నది, మహాగొప్ప, అత్యుత్తమ విశ్వాసి వల్ల కూడా జరగవచ్చు. అలా జరిగాయి కూడా. మనిషి మనిషిగా ఉన్నంత వరకు, అతని ఆచరణపత్రం పూర్తిగా అన్నీ ఉత్తమ మయిన కార్యకలాపాలతోనే నిండి ఉండటం, ఎలాంటి తప్పు, దోషం, కొరత లేకుండా పోవడం అన్నది అసాధ్యం. కాని అల్లాహ్ కారుణ్యంలో ఇదీ ఒక భాగమే–మనిషి దైవదాస్యానికి సంబంధించిన తప్పనిసరి విధుల్ని నెరవేర్చినప్పుడు అల్లాహ్ అతని పొరపాట్ల పట్ల చూపోపు వహిస్తాడు. అతని సేవలకు

1. జిమ్మీలు = ఇస్లామీయ రాజ్యంలోని ముస్లిమేతర పౌరులు. వీరిపైన షరీఅత్ విధులు విధించబడవు. కాని ఇస్లామీయ రాజ్య రక్షణ వారికి లభిస్తుంది.

2. హరబీలు = ఇస్లామీయ రాజ్యంతో పోరు సలుపుతున్న దేశంలోని ముస్లిమేతర పౌరులు.

3. ముఆహిద్‌లు = ఇస్లామీయ రాజ్యంతో ఒడంబడిక చేసుకున్న ముస్లిమేతర రాజ్య ప్రజలు.

4. ముసాలిములు = ఇస్లామీయ రాజ్యంతో పోరులో పరాజయం పొంది, లొంగిపోయిన ముస్లిమేతర రాజ్య ప్రజలు. (- అను.)

وَاِذْ يَعِدُكُمُ اللّٰهُ اِحْدَى الطَّآئِفَتَيْنِ اَنَّهَا لَكُمْ وَتَوَدُّوْنَ اَنَّ غَيْرَ
ذَاتِ الشَّوْكَةِ تَكُوْنُ لَكُمْ وَيُرِيْدُ اللّٰهُ اَنْ يُّحِقَّ الْحَقَّ بِكَلِمٰتِهٖ
وَيَقْطَعَ دَابِرَ الْكٰفِرِيْنَ ۙ لِيُحِقَّ الْحَقَّ وَيُبْطِلَ الْبَاطِلَ وَلَوْ كَرِهَ الْمُجْرِمُوْنَ ۚ

7 – 8 ఆ సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు అల్లాహ్ మీకు వాగ్దానం చేస్తున్నాడు – ఇరు వర్గాల్లో ఏదో ఒకటి మీకు లభిస్తుందని.[5] బలహీన వర్గం మీకు లభించాలని మీరు కోరుకున్నారు.[6] కాని అల్లాహ్ మరో విధంగా సంకల్పించాడు, ఆయన తన ఉపదేశాల ద్వారా సత్యాన్ని సత్యం చేసి చూపాలని, తిరస్కారుల మూలం నరికివేయాలని, తద్వారా సత్యాన్ని సత్యమని రూఢపరచాలని, మిథ్య మిథ్యగా ధ్రువపడాలని ఆయన సంకల్పించాడు – అది దోషులకు ఎంతగా అప్రియమయినా సరే.[7]

తగిన ప్రతిఫలం కన్నా అధికంగానే ప్రతిఫలాన్ని తన అనుగ్రహంతో ప్రసాదిస్తాడు. అలాకాక ప్రతి తప్పుకు శిక్ష, ప్రతి సేవకు బహుమానం వేర్వేరుగా ఇవ్వాలన్న నియమం చేసి నట్లయితే ఎంత గొప్ప సదాచార సంపన్నుడయినా శిక్షను తప్పించుకునేవాడు కాడు.

4. అంటే వారు ఆనాడు ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి జంకు తున్నట్లే నేడు యుద్ధ ప్రాప్తిని వదలడం కూడా వారికి దుర్భరమవు తోంది. వాస్తవానికి అప్పుడూ వారు ప్రమాదాన్ని ఢీకొనాలనే సత్యం కాంక్షించింది. నేడూ యుద్ధప్రాప్తిని వదలిపెట్టి, ఆదేశం కొరకు నిరీక్షించాలనే సత్యం వీరిని కోరుతోంది. దీనికి మరో అర్థం కూడా కావచ్చు. అల్లాహ్‌కు విధేయులయితే, తమ మనోకాంక్షలకు బదులు ప్రవక్త చెప్పినట్లు వింటే, ఇటీవల బద్ర్‌యుద్ధంలో చూసిన ఉత్తమ పర్యవసానాన్నే ఇప్పుడూ చూడగలుగుతారు. కురైష్‌ని ఎదిరించడం మీకు ఏ మాత్రం ఇష్టంలేకపోయింది, దాన్ని మీరు వినాశ సందేశంగా భావించారు. కాని మీరు దైవం, దైవప్రవక్తల ఆదేశాన్ని పాటించినప్పుడు అదే ప్రమాదభరితమయిన పని మీకు జీవన దాయకంగా పరిణమించింది.

కుర్‌ఆన్ తెలిపిన ఈ విషయాల వల్ల బద్ర్‌యుద్ధం గురించి చరిత్ర పుస్తకాల్లోనూ, యుద్ధ వివరాల గ్రంథాల్లోనూ సాధారణంగా ఉల్లేఖించిన అనేక కథనాల ఖండన కూడా జరిగింది. ప్రారంభంలో ప్రవక్త మహనీయులు (స), విశ్వాసులు కలసి వర్తక బృందాన్ని మదీనా నుండి ఎదుర్కొనేందుకు బయల్దేరారని, కొంత దూరం పయనించిన తరువాత వర్తక బృందాన్ని రక్షించుకోవడానికి కురైష్ సైనికులు బయల్దేరారన్న సమాచారం విని అప్పుడు వ్యాపార బృందాన్ని ముట్టడించాలా లేదా సైన్యాన్ని ఎదుర్కోవాలా అని సంప్రతింపులు జరిపారనీ ఆ కథనాలు తెలుపుతున్నాయి. వీటికి భిన్నంగా ఖుర్‌ఆన్ ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) ఇంటి నుండి బయల్దేరినప్పుడే ఆయన దృష్టిలో, కురైష్ సైన్యాన్ని ఎదుర్కొని నిర్ణయాత్మకమయిన పోరు సలపాలన్న సత్య నిర్ణయమే ఉందని, వర్తక బృందం, సైన్యం ఈ రెంటిలో దేన్ని ఎదుర్కోవాలి? అన్న సంప్రతింపులు కూడా ఆ సందర్భంలోనే జరిగాయని, సైన్యాన్ని ఎదుర్కోవడం తప్పదన్న వాస్తవం ముస్లిములందరికీ విశదమయినప్పటికీ వాళ్ళల్లో ఒక వర్గం దాన్ని తప్పించుకోవాలని వాదిస్తూ ఉండిందని, చివరికి సైన్యాల వైపునకే పయనమవ్వాలన్న అంతిమ నిర్ణయం జరిగిన తరువాత, ఈ వర్గం 'మమ్మల్ని నేరుగా మృత్యు ముఖంలోకే తోలుకు పోతున్నా'రని భావిస్తూనే బయలుదేరిందని తెలుస్తోంది.

5 అంటే ఆ వ్యాపార బృందమో లేదా కురైష్ సైన్యమో అని భావం.

6 అంటే వ్యాపార బృందం. దాని వెంట కేవలం 30 లేక 40 మంది రక్షకులున్నారు.

7 దీన్నిబట్టి అప్పుడు వాస్తవ పరిస్థితి ఎలా రూపుదాల్చిందో అంచనా వెయ్యవచ్చు. మేము సూరా ప్రవేశికలో తెలిపినట్లు, కురైష్ సైన్యం రావడం వల్ల వాస్తవానికి ఒక ప్రశ్న తలెత్తింది– ఇస్లామీయ ఉద్యమమా లేదా అజ్ఞాన వ్యవస్థనా? రెంటిలో ఏది

إِذْ تَسْتَغِيثُونَ رَبَّكُمْ فَاسْتَجَابَ لَكُمْ أَنِّي مُمِدُّكُمْ بِأَلْفٍ مِّنَ الْمَلَائِكَةِ مُرْدِفِينَ ⑨
وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا بُشْرَىٰ وَلِتَطْمَئِنَّ بِهِ قُلُوبُكُمْ ۚ وَمَا النَّصْرُ إِلَّا مِنْ عِندِ اللَّهِ ۗ
إِنَّ اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ⑩ إِذْ يُغَشِّيكُمُ النُّعَاسَ أَمَنَةً مِّنْهُ وَيُنَزِّلُ عَلَيْكُم مِّنَ السَّمَاءِ
مَاءً لِّيُطَهِّرَكُم بِهِ وَيُذْهِبَ عَنكُمْ رِجْزَ الشَّيْطَانِ وَلِيَرْبِطَ عَلَىٰ قُلُوبِكُمْ وَيُثَبِّتَ بِهِ
الْأَقْدَامَ ⑪ إِذْ يُوحِي رَبُّكَ إِلَى الْمَلَائِكَةِ أَنِّي مَعَكُمْ فَثَبِّتُوا الَّذِينَ آمَنُوا ۚ سَأُلْقِي فِي
قُلُوبِ الَّذِينَ كَفَرُوا الرُّعْبَ فَاضْرِبُوا فَوْقَ الْأَعْنَاقِ وَاضْرِبُوا مِنْهُمْ كُلَّ بَنَانٍ ⑫

ع ۱۵

9 – 10 ఆ సందర్భాన్ని కూడా – అప్పుడు మీరు మీ ప్రభువుకు మొరబెట్టుకుంటున్నారు. దానికి సమాధానంగా ఆయన, నేను మీ సహాయార్థం వెంటవెంటనే ఒక వెయ్యి మంది దైవదూతల్ని పంపుతున్నా నని అన్నాడు. ఈ విషయాన్ని అల్లాహ్ మీకు తెలిపింది, మీకు శుభవార్త అందడానికి తద్వారా మీ హృదయాలు తృప్తిచెందడానికి మాత్రమే. నిజానికి సహాయం ఎప్పుడు లభించినా అది అల్లాహ్ తరఫుననే లభిస్తుంది. నిస్సందేహంగా అల్లాహ్ బలోపేతుడు, జ్ఞానధనుడు. (ع 1)

11 ఆ సమయాన్నీ గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు నిద్రమత్తు రూపంలో సంతృప్తినీ, నిర్భీతినీ మీపై నెలకొనేలా చేశాడు అల్లాహ్.[8] ఆకాశాన్నుండి మీపైన వర్షాన్ని కురిపించాడు. తద్వారా మిమ్మల్ని పరిశుద్ధపరచాలని, మీపైన షైతాన్ వేసిన మాలిన్యాన్ని దూరం చేయాలని, మీకు ధైర్యం కూడగట్టాలని, మీ కాళ్ళకు నిలకడ కలగజేయాలనీను.[9]

12–14 ఆ సందర్భం కూడా–అప్పుడు మీ ప్రభువు దైవదూతలకు ఇలా సంజ్ఞ చేస్తున్నాడు, "నేను మీకు తోడుగా ఉన్నాను, మీరు విశ్వసించిన వారికి సుస్థిరత కలగజెయ్యండి, ఇప్పుడే నేను ఈ తిరస్కారుల అంత ర్యాల్లో భయాన్ని నింపుతాను, కాగా మీరు వారి మెడలపైన వేటువెయ్యండి, కీలుకీలు పైనా దెబ్బ కొట్టండి.[10]"

అరేబియాలో సజీవమయి ఉండాలి? అన్నది. ఒకవేళ ముస్లిములు అప్పుడు ధీరోదాత్తంగా ఎదుర్కోవడానికి బయల్దేరక పోతే ఇస్లామ్ మనుగడకు అవకాశం మిగిలేదికాదు. దీనికి భిన్నంగా ముస్లిములు బయల్దేరటం చేత, తొలిదాడిలోనే కురైష్ శక్తిపై దెబ్బ తీయటంచేత ఇస్లామ్ నిలదొక్కుకోగలిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తరువాత అజ్ఞాన వ్యవస్థ ఒకదాని వెంట మరొక పరాజయాన్నే చవిచూస్తూ పోయింది.

8. ఇదే అనుభవం ఉహుద్ పోరాటంలో ముస్లిములకు ఎదురయింది. దీన్ని ఆలి ఇమ్రాన్ సూరా 154వ ఆయత్‌లో చర్చించడం జరిగింది. రెండు సందర్భాల్లోనూ కారణం ఒక్కటే, అత్యంత భయానక పరిస్థితుల్లో, ఆందోళనకర స్థితిలో అల్లాహ్ ముస్లిముల హృదయాలను సంతృప్తితో నింపాడు. వారిని కునుకుపాటు ఆవహించింది.

9. తెల్లవారితే బద్ర్ యుద్ధం సంభవిస్తుందనగా ఆ రాత్రి జరిగిన వృత్తాంతమిది. ఆ వాన వల్ల మూడు ప్రయోజనాలు ఒనగూడాయి. ఒకటి, ముస్లిములకు అధిక పరిమాణంలో నీరు దొరికింది, వారు కుంటలు నిర్మించుకుని నీరు నిల్వ చేసు కున్నారు. రెండు, ముస్లిములు లోయ ఎత్తుభాగాన ఉన్నందువల్ల

ذٰلِكَ بِاَنَّهُمْ شَآقُّوا اللّٰهَ وَ رَسُوْلَهٗ ۚ وَمَنْ يُّشَاقِقِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَاِنَّ اللّٰهَ
شَدِيْدُ الْعِقَابِ ۝١٣ ذٰلِكُمْ فَذُوْقُوْهُ وَ اَنَّ لِلْكٰفِرِيْنَ عَذَابَ النَّارِ ۝١٤ يٰۤاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا لَقِيْتُمُ الَّذِيْنَ كَفَرُوْا زَحْفًا فَلَا تُوَلُّوْهُمُ الْاَدْبَارَ ۝١٥
وَمَنْ يُّوَلِّهِمْ يَوْمَئِذٍ دُبُرَهٗۤ اِلَّا مُتَحَرِّفًا لِّقِتَالٍ اَوْ مُتَحَيِّزًا اِلٰى
فِئَةٍ فَقَدْ بَآءَ بِغَضَبٍ مِّنَ اللّٰهِ وَمَاْوٰىهُ جَهَنَّمُ ؕ وَبِئْسَ الْمَصِيْرُ ۝١٦

ఇది ఎందుకంటే వారు అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణీ ఎదిరించారు. అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణీ ఎదిరించే వారి పట్ల అల్లాహ్ ఎంతో కఠినంగా వ్యవహరిస్తాడు[11] – ఇదీ[12] మీ శిక్ష, ఇక దీన్ని చవి చూడండి, ఇంకా తెలుసుకోండి, సత్య తిరస్కారులకు నరకయాతన తప్పదు.

15 – 16 విశ్వసించిన వారలారా, మీరు ఒక సైన్యం రూపంలో తిరస్కారుల్ని మార్కొంటున్నప్పుడు వారికెదురుగా వెన్నుచూపి మరలకండి. ఇలాంటి సందర్భాన – రణనీతిగానో లేదా ఇతర దళంతో జతచేరడానికో తప్ప – ఇలా చేసిన వ్యక్తి అల్లాహ్ ఆగ్రహంలో చిక్కుకుంటాడు, అతని నివాసం నరకం, అది అతి దుష్టమయిన పునరావాస స్థలం.[13]

వర్షం వల్ల ఇసుకనేల గట్టిపడింది. పాదాలు మోపడానికి నేల బాగా ఉపకరించింది, నడవడం సులభమయింది. మూడు, తిరస్కారుల సైన్యం లోతట్టున ఉండటం మూలాన అక్కడ నేలంతా బురద బురదగా మారింది. కాళ్ళు నేలలో జొరబడ సాగాయి.

'షైతాన్ వేసిన మాలిన్యం' అంటే ప్రారంభంలో ముస్లిములను ఆవహించిన భయం, ఆందోళనా స్థితి అని భావం.

10. ఖుర్‌ఆన్ ద్వారా తెలిసే సూత్రప్రాయమయిన విషయాల వెలుగులో మా అభిప్రాయం ఏమిటంటే దైవదూతలు పాల్గొన్న ఈ పోరులో వారు స్వయంగా సశస్త్రంగా పోరాడటం జరిగి ఉండదు. బహుశా, ముస్లిములు తిరస్కారులపైన వేసే వేటు దైవదూతల సహాయంతో సరిగ్గా తగిలి వారికి బాగా హాని కలిగించి ఉంటుంది. యదార్థమయితే దైవానికే తెలుసు.

11. ఇంతవరకు బద్ర్ యుద్ధానికి సంబంధించిన సంఘటనల్ని ఒక్కొక్క దానిని జ్ఞాపకం చెయ్యడంలోగల ఉద్దేశ్యం, 'అన్ఫాల్' పదంలోని భావ నిగూఢతను విశదీకరించడమే. యుద్ధప్రాప్తిని మీ శ్రమ ఫలితమని భావించి దానిపై స్వామ్యం, ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నారా? ఇది వాస్తవానికి దైవప్రసాదం; ప్రసాదించినవాడే స్వయంగా తన సొత్తుకు స్వామి అని ప్రారంభంలో తెలిపి, ఇక దానికి ఆధారాలుగా ఈ సంఘటనలన్నీ ఎత్తిచూపి, 'మీరే లెక్కలేసి చూసుకోండి', ఈ విజయంలో మీ ధీరోదాత్తత, మీ సాహసం, శూరత్వంపాలు ఎంతో, అల్లాహ్ అనుగ్రహంపాలు ఎంతో?' అని మేల్కొలపడం జరిగింది.

12. సంబోధన అకస్మాత్తుగా తిరస్కారుల వైపునకు మరలింది. వారు శిక్షార్హులన్న విషయం, పైవాక్యంలో ప్రస్తావనకు వచ్చింది.

13. శత్రువు మరీ వత్తిడి తెస్తే 'క్రమబద్ధమయిన వెనుకంజ' (Orderly Retreat) వెయ్యడం అధర్మం కాదు. ముఖ్యంగా దాని ఉద్దేశ్యం, వెనుక ఉన్న తమ స్థావరం వైపునకు మరలడమో లేదా తమ సొంత సైనికదళం మరొక దానిని కలుసుకోవడమో అయినప్పుడు అది సమంజసమయినదే కాగలదు. అయితే నిషేధించిన అంశం వెనుపరుగు, త్రొక్కిసలాట (Retreat in Panic). అది రణనీతిగా కాదు, కేవలం పిరికితనం, పరాజయ

فَلَمْ تَقْتُلُوْهُمْ وَلٰكِنَّ اللّٰهَ قَتَلَهُمْ ۪ وَمَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى ۚ وَلِيُبْلِيَ
الْمُؤْمِنِيْنَ مِنْهُ بَلَآءً حَسَنًا ۭ اِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ۝ ذٰلِكُمْ وَاَنَّ اللّٰهَ مُوْهِنُ كَيْدِ
الْكٰفِرِيْنَ ۝ اِنْ تَسْتَفْتِحُوْا فَقَدْ جَاۗءَكُمُ الْفَتْحُ ۚ وَاِنْ تَنْتَهُوْا فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَاِنْ تَعُوْدُوْا
نَعُدْ ۚ وَلَنْ تُغْنِيَ عَنْكُمْ فِئَتُكُمْ شَيْـــًٔا وَّلَوْ كَثُرَتْ ۙ وَاَنَّ اللّٰهَ مَعَ الْمُؤْمِنِيْنَ ۝ ع ۹ ۱۶

17 - 19 కాగా, వాస్తవమేమిటంటే వారిని మీరు సంహరించలేదు, అల్లాహ్ సంహరించాడు. విసిరిందేదో నీవు కాదు, అల్లాహ్ విసిరాడు[14] (ఈ పనిలో విశ్వసించిన వారిని వినియోగించింది) విశ్వసించిన వారిని అల్లాహ్ ఒక శ్రేష్ఠమయిన పరీక్ష నుండి విజయవంతంగా దాటవెయ్యాలని మటుకే. నిస్సందేహంగా అల్లాహ్ సర్వం వినగలవాడు, సమస్తం తెలిసినవాడు. ఇదయితే మీతో జరిగిన వ్యవహారం; తిరస్కారుల ఎడల జరిగిన వ్యవహారంలో అల్లాహ్ వారి పన్నాగాలను ఇట్టే బలహీనపరచనున్నాడు. (తిరస్కారులకు చెప్పు) "మీరు నిర్ణయమే కోరుతున్నట్లయితే ఇదో, నిర్ణయం మీ ముందుకు వచ్చేసింది.[15] ఇప్పటికయినా మానుకుంటే సరి, అది మీకే మేలు. అలాకాక, మళ్ళీ అలాగే తెలివిలేనితనంగా తిరిగి ప్రవర్తిస్తే మేము కూడా అదే శిక్షను మళ్ళీ విధిస్తాము. మీ సామూహిక శక్తి ఎంత అధికంగా ఉన్నా మీకు ఏ విధంగానూ ఉపయోగపడదు. అల్లాహ్ విశ్వసించిన వారికే తోడుగా ఉన్నాడు." ع 2

తత్వం వల్ల జరుగుతుంది. దానికి కారణం, పారిపోయే వ్యక్తికి ఆశయం కన్నా ప్రాణమే ప్రీతికరమయి ఉండటం. ఇలాంటి పలాయనాన్ని మహాపాతకంగా పరిగణించడం జరిగింది. కాగా ప్రవక్త మహనీయులు (స) మూడు పాపాలు క్షమార్హం కావని, వీటికి ఏ సత్కార్యం తోడయినా ఉపకరించదు అని పలికారు. ఒకటి, షిర్క్ (దేవునికి సహవర్తులు కల్పించడం); రెండు, తల్లిదండ్రుల హక్కుల ఉల్లంఘన; మూడు, దైవమార్గంలో పోరు సలుపుతూ రణరంగం నుండి పారిపోవడం. ఇదే విధంగా మరో హదీసులో ఆయన ఏడు మహాపాతకాలను ప్రస్తావించారు. అవి మనిషికి వినాశకరమయినవి, అతని పరలోక పరిణామం రీత్యా విపత్కరమయినవి. వాటిలో ఒకటి, మనిషి, ఇస్లామ్ తిరస్కారాల పోరులో తిరస్కారులకు వెన్నుచూపి పారిపోవడం. ఈ చేష్టను ఇంత పెద్ద పాపంగా నిర్ణయించడానికి కారణం, అదొక పిరికి తనపు చర్య అవటం మటుకే కాదు, ఒక్కోసారి, ఒక వ్యక్తి పారిపోవడం, ఒక్కోదళం పరారీకే కారణమవుతుంది, ఒక దళం వెన్నుచూపు వల్ల మొత్తం సైన్యం భయాక్రాంతమయి వెనుదొక్కడానికి మూలమవుతుంది. ఒకసారి సైన్యంలో త్రొక్కిసలాట మొదలయిందంటే అది వినాశపు ఏ అంచులకు పోయి ఆగుతుందో చెప్పలేము. ఇలాంటి త్రొక్కిసలాట కేవలం సైన్యానికే వినాశకరం కాదు, ఓటమిపాలయిన దేశానికీ అది చేటే.

14. బద్ర్ పోరాటంలో ముస్లిములు తిరస్కారుల్ని మార్కొన్నప్పుడు పోరు సాధారణ రూపు ధరించగానే ప్రవక్త మహనీయులు (స) పిడికెడు ఇసుక తీసుకుని, 'షాహతిల్ వుజూహ్' అంటూ తిరస్కారుల వైపునకు విసిరారు. ఆ వెంటనే ఆయన సంజ్ఞతో ముస్లిములు ఒక్కసారిగా తిరస్కారుల మీదికి లంఘించారు. ఆ ఉదంతాన్నే ఇక్కడ సూచించడం జరిగింది.

15. బహుదైవారాధకులు మక్కా నుండి బయల్దేరేటప్పుడు కాబా గలేబును పట్టుకుని దైవానికి మొరపెట్టుకున్నారు, 'దేవా, రెండు వర్గాల్లో ఉత్తమమయిన దానికి విజయాన్ని చేకూర్చు' అని. అబూ జహల్ అయితే ప్రత్యేకంగా ఇలా వేడుకున్నాడు, 'దేవా, మాలో ధర్మపరులయిన వారికి విజయం చేకూర్చు, అన్యాయ పరులయిన వారిని పరాభవం పాలుజెయ్యి'. కాగా అల్లాహ్ వారు కోరుకున్న వేడుకోళ్ళను అక్షరాలా నిజం చేశాడు. ఇరు

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗ وَلَا تَوَلَّوْا عَنْهُ وَاَنْتُمْ تَسْمَعُوْنَ ۝٢٠
وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ قَالُوْا سَمِعْنَا وَهُمْ لَا يَسْمَعُوْنَ ۝٢١ اِنَّ شَرَّ الدَّوَآبِّ عِنْدَ اللّٰهِ الصُّمُّ
الْبُكْمُ الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ۝٢٢ وَلَوْ عَلِمَ اللّٰهُ فِيْهِمْ خَيْرًا لَّاَسْمَعَهُمْ ۭ وَلَوْ اَسْمَعَهُمْ لَتَوَلَّوْا
وَّهُمْ مُّعْرِضُوْنَ ۝٢٣ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَجِيْبُوْا لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ
لِمَا يُحْيِيْكُمْ ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَحُوْلُ بَيْنَ الْمَرْءِ وَقَلْبِهٖ وَاَنَّهٗٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ۝٢٤

20 - 23 విశ్వసించిన వారలారా, అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికీ విధేయత పాటించండి; ఆదేశం విన్న తరువాత దాన్ని ఉల్లంఘించకండి. మేము విన్నాము అని చెప్పి నిజానికి అసలే వినని వారిలా తయారవకండి.[16] నిస్సందేహంగా చెవిటి, మూగజనులు[17] దైవం దృష్టిలో బుద్ధినుపయోగించలేని అధమాతి అధమ రకానికి చెందిన జంతువులు. వారిలో ఏ మాత్రమయినా శుభం ఉందని అల్లాహ్‌కు తెలిస్తే వారికి వినే సద్బుద్ధిని ప్రసాదించేవాడు (కాని శుభమేదీ లేకుండానే) వారికి వినిపించి ఉన్నట్లయితే వారు ఏమీ పట్టించుకోకుండా ముఖం త్రిప్పుకుపోయేవారు.[18]

24 - 29 విశ్వసించిన జనులారా, దైవసందేశహరుడు మీకు జీవనదాయకయమయిన విషయం వైపునకు మిమ్మల్ని పిలుస్తున్నప్పుడు అల్లాహ్, ఆయన సందేశహరుల పిలుపునకు మీరు అనుకూలంగా బదులివ్వండి. బాగా గుర్తుంచుకోండి, మనిషికీ అతని మనుస్సుకు మధ్యన అల్లాహ్ అడ్డుగా ఉన్నాడు. ఆయన వైపునకే మిమ్మల్ని అందరినీ సమీకరించి తీసుకుపోవడం జరుగుతుంది.[19]

వర్గాల్లో ఎవరు ఉత్తములో ఎవరు ధర్మపరులో తీర్పుచేసి మరీ చూపాడు.

16. ఇక్కడ వినడమంటే ఒప్పుకోవడం, పాటించడం అనే భావంలో 'వినడం' అన్నమాట. విశ్వసించినట్లు ప్రకటించినా ఆదేశాల పాలనకు విముఖులయ్యే ద్వంద్వ నీతిపరులను ఇక్కడ సూచించడం జరిగింది.

17. అంటే సత్యం వినరు, సత్యం పలకరు, వారి చెవులూ, నోళ్లూ, సత్యం పట్ల చెవిటివి, మూగవి.

18. అంటే వీరిలో స్వయంగానే సత్యపరాయణత, సత్యం కొరకు కృషి చేసే భావన లేనప్పుడు వీరిలో ఆజ్ఞాపాలనా తత్వాన్ని, యుద్ధానికి బయల్దేరే సద్బుద్ధిని సృజించినా వీరు ప్రమాద సూచిని చూడగానే జంకులేకుండా వెనక్కి దౌడు తీసేవారు. వీరి సహ చర్యం నీకు ప్రయోజనకరం కాకపోగా హానికరంగా పరిణ మించేది.

19. ద్వంద్వ వైఖరి నుండి మనిషిని కాపాడే అత్యంత ప్రభావ వంతమయిన యుక్తి ఏదయినా ఉంటే, అది కేవలం ఒక్కటే; మనిషి ఆంతర్యంలో రెండు విశ్వాసాలు గట్టిగా చోటు చేసు కోవాలి. ఒకటి, వ్యవహారమంతా, మనిషి ఆంతర్యాల పరిస్థితిని కూడా బాగా ఎరిగిన దైవానికి సంబంధించింది, ఆయన గొప్ప మర్మజ్ఞుడు. మనిషి తన హృదయంలో దాచి పెట్టుకునే సంక ల్పాలు, ఉద్దేశ్యాలు, కాంక్షలు, ఆశయాలు, లక్ష్యాలు, ఆలోచనలు అవన్నీ ఆయనకు బట్టబయలయినవే. రెండు, కడకు వెళ్లవలసింది దైవం సమక్షానికే. ఆయన్ని తప్పించుకుని ఎక్కడికీ పారిపోలేము. ఈ రెండు విశ్వాసాలు ఎంత గట్టిగా పాదుకుంటే మనిషి అంతగానే ద్వంద్వవైఖరికి దూరంగా ఉంటాడు. అందు వల్లనే ద్వంద్వవైఖరి, కాపట్యగుణాలకు వ్యతిరేకంగా హితవు గరిపే సందర్భంలో దివ్యఖుర్‌ఆన్, ఈ రెండు విశ్వాసాలను మాటిమాటికీ ప్రస్తావిస్తుంది.

وَاتَّقُوْا فِتْنَةً لَّا تُصِيْبَنَّ الَّذِيْنَ ظَلَمُوْا مِنْكُمْ خَآصَّةً ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ
الْعِقَابِ ۝ وَاذْكُرُوْٓا اِذْ اَنْتُمْ قَلِيْلٌ مُّسْتَضْعَفُوْنَ فِى الْاَرْضِ تَخَافُوْنَ اَنْ
يَّتَخَطَّفَكُمُ النَّاسُ فَاٰوٰىكُمْ وَاَيَّدَكُمْ بِنَصْرِهٖ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝

ఆ ఉపద్రవ పరీక్ష నుండి తప్పించుకోండి, దాని పీడ కేవలం మీలో అపరాధం చేసిన వారి వరకే ప్రత్యేకంగా పరిమితం కాదు.[20] తెలుసుకోండి, అల్లాహ్ ఎంతో కఠినంగా శిక్షించేవాడు. జ్ఞాపకం చేసుకోండి, అప్పుడు మీరు అల్ప సంఖ్యలో ఉండేవారు, మిమ్మల్ని భువిలో బలహీనులయిన వారుగా ఎంచడం జరిగేది. జనులు మిమ్మల్ని సమూలంగా తుడిచిపెట్టి వేస్తారేమోనని మీరు భయపడుతూ ఉండేవారు. అల్లాహ్ మీకు ఆశ్రయాన్ని కల్పించాడు, తన సహాయంతో మీ చేతుల్ని బలోపేతం చేశాడు, మీకు పరిశుద్ధమయిన ఉపాధినిచ్చాడు, మీరు కృతజ్ఞులు కాగలగాలని.[21]

20. మహమ్మారిలా వ్యాపించే సామూహిక ఉపద్రవాలని దీని ఉద్దేశ్యం. ఇవి తెచ్చే దుష్టఫలాలకు కేవలం పాపం చేసినవారు మాత్రమే గురికారు, పాపభూయిష్టమయిన సమాజంలో నివసించడాన్ని సహించిన వారు కూడా అందులో కొట్టుకు పోతారు. ఉదాహరణగా దాన్ని ఇలా అర్థం చేసుకోవచ్చు: ఒక పట్టణంలో అక్కడక్కడ కొన్ని చోట్ల మాత్రమే మురికి ఉన్నట్లయితే దాని ప్రభావం పరిమితమయి ఉంటుంది. ఆ మురికి వల్ల తమ దేహాలను, తమ ఇండ్లను కలుషితం చేసుకున్న వారే దానికి ప్రభావితులవుతారు. కాని మురికి, పట్టణమంతా వ్యాపిస్తే ఆ పట్టణంలో ఈ చెడుగును, మలినాన్ని నివారించి పారిశుధ్యపు ఏర్పాట్ల కొరకు కృషిచేసేందుకు ఏ వర్గమూ ముందుకు రాకపోతే గాలిలో, నీటిలో, నేలపైనా ప్రతిచోటా దాని విషం వ్యాపిస్తూ పోతుంది. ఫలితంగా మలినాన్ని వ్యాపింపజేసే వారు, మలినంగానే ఉండేవారు, మలిన వాతావరణంలో జీవితం గడిపే వారు అందరూ దాని వాతన పడతారు. ఇదే స్థితి నైతిక మాలిన్యాలది. అవి కేవలం వ్యక్తిగత స్థాయిలో కొందరు వ్యక్తుల వరకే పరిమితమయి ఉంటే, సంస్కారవంతమయిన సమాజం వేసే ప్రతాప ప్రభావం చేత అవి అణగి వున్నట్లయితే వాటి నష్టాలు పరిమితమయ్యే ఉంటాయి. కాని సమాజంలో సామూహిక అంతరాత్మ బలహీనపడి, నైతిక రుగ్మతల్ని అణచిపెట్టే శక్తి అందులో లేకపోతే, అందులో దుష్టులు, లజ్జావిహీనులు, అవినీతిపరులు తమ అంతర్యాల్లోని మాలిన్యాలను బాహాటంగా వ్యాపింపజేస్తూ తిరుగుతూ ఉంటే, సంస్కారవంతులయిన వారు తమకు పట్టనట్టు క్రియాశూన్యత (Passive attitude)ను ప్రదర్శిస్తూ, తమ వ్యక్తిగత మంచితనానికి సంతుష్టులయి, సామూహిక చెడుగుల పట్ల నిరాసక్తులయి ఉంటే మొత్తం మీద సమాజం అంతటికీ ముప్పుమూడుతుంది. అప్పుడు సర్వ సామాన్య ఉపద్రవం వ్యాపిస్తుంది. అందులో చీడతోపాటే శనగలు కూడా పిండవుతాయి.

కాగా దైవం నుడివిన దాని భావం, ప్రవక్త ఏ సంస్కరణ, ఏ మార్గనిర్దేశన కోసం ఉద్యమిస్తున్నారో, ఏ సేవ కొరకు మిమ్మల్ని తోడ్పడమని పిలుస్తున్నారో అందులోనే వాస్తవానికి మీకు వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ ఉభయత్రా జీవనముంది. ఇందులో హృదయ పూర్వకంగా, చిత్తశుద్ధితో పాల్గొనకపోతే, సమాజంలో వ్యాపించిన చెడుగుల్ని సహిస్తూ ఉన్నట్లయితే అందరినీ చుట్టుముట్టే ఆ ఉపద్రవం సర్వసాధారణమయి పోతుంది. మీలో చాలా మంది చెడుకు పాల్పడేవారు, చెడును వ్యాపింపజేసేవారు కాకపోయినప్పటికీ, తమ వ్యక్తిగత స్థాయిలో ఆచరణలో మంచి వారే అయినప్పటికీ ఈ ఉపద్రవానికి అందరూ గురికావడం తప్పదు. ఇదే విషయాన్ని ఆరాఫ్ సూరా 163-166వ ఆయత్‌లలో సబ్బత్ ప్రజల చారిత్రక ఉదాహరణతో వివరించడం జరిగింది. ఇస్లామ్ ప్రతిపాదించే సంస్కరణా ప్రధానమయిన సంఘర్షణకు ప్రాతిపదిక సిద్ధాంతంగా దీన్ని పేర్కొనవచ్చు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَخُوْنُوا اللّٰهَ وَالرَّسُوْلَ وَ تَخُوْنُوْٓا اَمٰنٰتِكُمْ وَاَنْتُمْ
تَعْلَمُوْنَ ۝ وَاعْلَمُوْٓا اَنَّمَآ اَمْوَالُكُمْ وَ اَوْلَادُكُمْ فِتْنَةٌ ۙ وَّاَنَّ اللّٰهَ
عِنْدَهٗٓ اَجْرٌ عَظِيْمٌ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنْ تَتَّقُوا اللّٰهَ يَجْعَلْ لَّكُمْ ع ۹ ۱۷
فُرْقَانًا وَّيُكَفِّرْ عَنْكُمْ سَيِّاٰتِكُمْ وَيَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ۝

విశ్వసించిన వారలారా, తెలిసీ అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికీ ద్రోహం తలపెట్టకండి. మీ అప్పగింతల్లోనూ[22] విద్రోహానికి పాల్పడకండి. బాగా తెలుసుకోండి, మీ సంపదలు, మీ సంతానం, వాస్తవానికి పరీక్షా సామగ్రి.[23] మరి ఇవ్వడానికి అల్లాహ్ వద్దనయితే మహత్తరమయిన ప్రతిఫలముంది. (ع 3) విశ్వసించిన జనులారా, మీరు దైవనిష్ఠా పరాయణతను అవలంబిస్తే అల్లాహ్ మీకు గీటురాయిని సమకూరుస్తాడు,[24] మీలోని చెడుగుల్ని మీ నుండి దూరం చేస్తాడు, మీ పొరపాట్లను మన్నిస్తాడు. అల్లాహ్ ఎంతో గొప్ప అనుగ్రహశీలి.

21. ఇక్కడ 'కృతజ్ఞత' అన్న పదం పరిశీలనార్హమయినది. పై ప్రసంగ క్రమాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే కొన్ని విషయాలు ప్రత్యేకంగా తేటతెల్లమవుతాయి. ఈ సందర్భంలో కృతజ్ఞత అంటే భావం, బలహీనస్థితి నుండి జనుల్ని వెలికితీసి, మక్కా ప్రమాద భూయిష్టమయిన జీవితం నుండి తప్పించి, పరిశుద్ధ ఉపాధి లభిస్తున్న శాంతిప్రదమయిన చోటికి తీసుకు వచ్చిన అల్లాహ్ మహోపకారాన్ని అంగీకరించడం మాత్రమే కాదు, దానితోపాటు, ఈ కృతజ్ఞతా భావంలో మరో అంశమూ చేరి ఉంది. ముస్లిములు తమకు ఈ మహోపకారాలు చేసిన దైవం, దైవ ప్రవక్తలకు విధేయులయి ఉండాలి, దైవ సందేశహరుని ఉద్యమకార్యంలో అంకిత భావంతో ఆత్మార్పణ భావంతో పనిచేయాలి, ఈ మహత్కార్యంలో ఎదురయ్యే ప్రమాదాలు, అపాయాలు, విపత్తులు అన్నింటినీ ధీరోదాత్తంగా ఎదుర్కోవాలి, ఇతఃపూర్వం కూడా తమను ఇలాంటి ప్రమాదాల నుండి క్షేమంగానే కాపాడిన దైవం పైన భారంమోపి వాటిని ఎదుర్కోవాలి. దైవకార్యం చిత్తశుద్ధితో, దీక్షతో చేస్తే దేవుడే తప్పక తమకు సంరక్షకుడూ, సహాయకుడూ అవుతాడని గట్టిగా నమ్మాలి. అంటే కృతజ్ఞత అన్నది కేవలం ఒప్పుకోలు రూపంలోనే కాక చేతల రూపంలోనూ ముందుకు రావడం అవసరం. ఉపకారాన్ని అంగీకరించిన తరువాత కూడా ఉపకారి ప్రసన్నతను పొందటానికి కృషి చెయ్యకపోవడం, ఆయన సేవలో దీక్ష, చిత్తశుద్ధి కనబరచకపోవడం, ముమ్మందు కూడా ఆయన ఉపకారం చేస్తాడో లేదో అన్న అనుమానం కలిగి ఉండటం ఎంతమాత్రం కృతజ్ఞత అనిపించుకోదు. దీన్ని కృతఘ్నతగానే పరిగణించడం జరుగుతుంది.

22. "మీ అప్పగింతలు" అనే పదం ద్వారా, ఒకరిపైన నమ్మకం (Trust)తో వారికి అప్పగించే బాధ్యతలన్నీ ఇక్కడ ఉద్దేశించ బడినవి. ఆ బాధ్యతలు వాగ్దాన పరిపూర్తికి సంబంధించి నవయినా, సామూహిక ఒడంబడికలవయినా, సంస్థాగత రహస్యాలతో ముడివడినవయినా, వ్యక్తిగత లేదా సంస్థాగత సొమ్ము, ఆస్తిపాస్తులకు సంబంధించినవయినా, ఒక వ్యక్తిని నమ్మి సంస్థ అప్పగించే పదవీ బాధ్యతలవయినా– అన్నీ దీనికి వర్తిస్తాయి. (మరిన్ని వివరాలకు నిసా సూరా : పాదసూచిక 88 చూడండి).

23. మానవుడు విశ్వాస శుద్ధిపొందడంలో సాధారణంగా అంతరాయం కలిగించేది, ధనప్రయోజనాల పట్ల, సంతాన ప్రయోజనాల పట్ల అతని మితిమీరిన ఆసక్తి. దీనికారణంగా మనిషి తరుచుగా ద్వంద్వనీతికి, ధార్మిక విద్రోహానికి, నిజాయితీ లేమికి లోనవుతాడు. అందువల్లనే ఇక్కడ ఇలా బోధించడం

وَإِذْ يَمْكُرُ بِكَ الَّذِينَ كَفَرُوا لِيُثْبِتُوكَ أَوْ يَقْتُلُوكَ أَوْ يُخْرِجُوكَ ۚ وَيَمْكُرُونَ وَيَمْكُرُ اللَّهُ ۖ
وَاللَّهُ خَيْرُ الْمَاكِرِينَ ﴿٣٠﴾ وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا قَالُوا قَدْ سَمِعْنَا لَوْ نَشَاءُ لَقُلْنَا مِثْلَ
هَٰذَا ۙ إِنْ هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٣١﴾ وَإِذْ قَالُوا اللَّهُمَّ إِنْ كَانَ هَٰذَا هُوَ
الْحَقَّ مِنْ عِنْدِكَ فَأَمْطِرْ عَلَيْنَا حِجَارَةً مِنَ السَّمَاءِ أَوِ ائْتِنَا بِعَذَابٍ أَلِيمٍ ﴿٣٢﴾

30 – 37 ఆ సమయమూ గుర్తు తెచ్చుకోదగింది. అప్పుడు సత్య తిరస్కారులు నీకు వ్యతిరేకంగా పన్నాగాలు యోచిస్తున్నారు – నిన్ను చెరపట్టాలని లేదా నిన్ను హత మార్చాలని లేదా దేశ బహిష్కరణ చెయ్యాలని.[25] వారు తమ ఎత్తుగడలు వేస్తున్నారు. అల్లాహ్ తన ఎత్తులు తాను వేస్తున్నాడు. అల్లాహ్ ఎత్తులు వేయడంలో దిట్ట. మా వచనాలు వారికి వినిపించినప్పుడు ఇలా అనేవారు, "ఆఁ, విన్నాము, తలచుకుంటే ఇలాంటి మాటలే మేమూ రచించగలము. ఇవన్నీ ఆ పురాతన గాధలే, పూర్వం నుంచీ జనులు వీటిని చెప్పుకుంటూనే వస్తున్నారు." ఇంకా వారు పలికిన ఈ మాటలూ గుర్తున్నాయి: "దైవమా, ఇది నిజంగానే సత్యమయినట్లయితే, నీవు పంపినదే అయినట్లయితే మాపైన ఆకాశాన్నుండి రాళ్ళు కురిపించు లేదా ఏదయినా వ్యధాభరితమయిన యాతన మమ్మల్ని చుట్టుముట్టేలా చెయ్యి."[26]

జరిగింది: ఈ ధనం, ఈ సంతానం పట్ల ప్రేమలో పడి మీరు సామాన్యంగా సన్మార్గానికి దూరమవుతారు; వాస్తవానికి ఇవి ఈ ప్రపంచ పరీక్షాస్థలిలో మీ పరీక్షా వస్తువులు. మీరు కొడుకు అనీ, కుమార్తె అనీ చెప్పుకునే వారు యదార్థానికి ఒక్కొక్కరు ఒక పరీక్షాపత్రం. మీరు సంపద, ఆస్తులు, వ్యాపారం అని చెప్పేవి కూడా నిజానికి మరొక పరీక్షా పత్రం. ఇవన్నీ మీకు అప్పగించడానికి కారణం కూడా మిమ్మల్ని పరీక్షించాలన్నదే. మీరు ఏ మేరకు హక్కులు, హద్దులూ పాటిస్తారో, బాధ్యతా భారాన్ని మోస్తూ మనో భావనల ఆకర్షణలున్నప్పటికీ సన్మార్గాన పయనిస్తారో పరిశీలించడం జరుగుతుంది. అలాగే తమ మనస్సులు ఈ ప్రాపంచిక వ్యామోహాల ఖైదులో ఉన్నప్పటికీ వాటిని మీరు ఎలా అదుపులో పెడతారో, తద్వారా మీరు పూర్తిస్థాయి సత్య సేవకులయి ఉంటూ, వీటి నిజస్వామి నిర్ణయించిన హక్కుల పరిధుల్లో వాటి హక్కుల్ని కూడా ఎలా నెరవేరుస్తూ ఉంటారో అన్నదే పరీక్ష.

24. గీటురాయి అంటే కల్తీ మేలిమిని ప్రస్ఫుటపరిచే సాధనం. ఇదే భావం మూలంలోని పదం 'ఫుర్‌కాన్'కు వర్తిస్తుంది. అందువల్లనే మేము దీన్ని ఇలా అనువదించాము. దైవోపదేశానికి భావం ఏమిటంటే, మీరు ప్రపంచంలో దైవానికి భయపడుతూ పనిచేస్తూ ఉండగా, మీచేత దేవుని అభీష్టానికి భిన్నమయిన ఏ పనీ జరుగరాదని మీ మనోకామన అయినట్లయితే పరమ ప్రభువు అల్లాహ్ మీలో విచక్షణా శక్తిని సృష్టిస్తాడు. తద్వారా అడుగడుగునా ఏ వైఖరి సరయినదో మరేది తప్పయినదో మీరు స్వయంగానే తెలుసుకోగలుగుతారు, ఏది దైవ ప్రసన్నతా మార్గమో, ఏది దైవాగ్రహపథమో తెలిసిపోతుంది. జీవితంలోని ప్రతి మలుపులో, ప్రతి కూడలిలో మెట్టపల్లాల్లో మీ అంతర్‌దృష్టి మీరు ఎటు అడుగు వెయ్యాలో, ఎటు వెయ్యకూడదో, ఏ దారి సత్య పథమో దైవం వైపునకు గొనిపోయేదో, ఏది మిథ్యామార్గమో షైతాన్ వద్దకు చేరవేసేదో చెబుతుంది.

25. ప్రవక్త మహనీయులు (స) కూడా ఇక మదీనాకు వెళ్ళిపోతారన్న కురైష్ ప్రజల సంశయం కాస్తా గట్టి నమ్మకంగా మారుతున్న సందర్భంలోని ప్రస్తావన ఇది. ఈ వ్యక్తి మక్కానుండి బయటపడితే ఇక ప్రమాదం మా చెయ్యిదాటిపోతుంది అని వారు పరస్పరం అనుకునేవారు. అందువల్ల మహనీయ

وَمَا كَانَ اللّٰهُ لِيُعَذِّبَهُمْ وَاَنْتَ فِيْهِمْ ۚ وَمَا كَانَ اللّٰهُ مُعَذِّبَهُمْ وَهُمْ يَسْتَغْفِرُوْنَ ﴿٣٣﴾

నీవు వారి మధ్యన ఉన్న ఆ సమయాన అయితే అల్లాహ్ వారి మీద శిక్షను అవతరింపజేసేవాడు కాదు. ఇంకా జనం మన్నింపును కోరుతూ ఉండగా వారిని శిక్షించడమూ అల్లాహ్ విధానం కాదు.[27]

ముహమ్మద్ (స) విషయంలో అంతిమ నిర్ణయం గైకొనడానికి గాను 'దారున్నద్వ' (సంప్రతింపుల చావిడి)లో జాతి నాయకులంతా సమావేశమయ్యారు. ఈ ప్రమాదాన్ని ఎలా ఆపాలి అన్న అంశం మీద చర్చించారు. ఒక వర్గం, ఆయనకు బేడీలు తొడిగించి ఒక చోట ఖైదు చేయాలని, బ్రతికుండగా విడుదల చెయ్యరాదని అభిప్రాయపడింది. ఈ అభిప్రాయాన్ని ఎవరూ అంగీకరించలేదు; 'ఈయన్ని మనం ఖైదుచేసి వేస్తే ఖైదుకు వెలుపల ఉండే ఇతని సహచరులు తమ కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉంటారు. కాస్త బలం పుంజుకుంటే, ఇతన్ని విడిపించుకోవడానికి ప్రాణాలకు తెగించి ప్రయత్నించడానికీ వెనుకాడరు' అని దాన్ని కొట్టిపారేశారు. మరో వర్గం అభిప్రాయంలో, 'ఈయన్ని మనదేశం నుండి గెంటివెయ్యాలి. ఇతను ఇక్కడ లేకపోతే ఎక్కడున్నా, ఏమి చేసుకున్నామనకేమిటీ? ఇతనివల్ల మన జీవన వ్యవస్థలో అంతరాయం కలగటం మాత్రం అంతమవుతుంది.' దీన్ని కూడా ఎవరూ స్వీకరించలేదు; 'ఈ వ్యక్తి మాటల మాంత్రికుడు, హృదయాలను వశపరచుకోవడంలో నిష్ణాతుడు, ఇతను ఇక్కడినుండి బయటపడితే అరేబియాలోని ఏ ఏ తెగల్ని తన అనుయాయులుగా చేసుకుంటాడో, ఎంతశక్తి కూడగట్టుకుంటాడో చెప్పలేము, ఆ తరువాత అరేబియా కేంద్రాన్ని (మక్కా ప్రాంతాన్ని) వశపరచుకునేందుకు మీపైకి దండెత్తి వస్తాడు!' అని చెప్పి దాన్నీ ఖండించారు. చివరికి అబూ జహల్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు, 'మనం మన తెగలన్నింటి నుండి ఒక్కొక్క ఉన్నత వంశీయుడిని, చురుకయిన యువకుడిని ఎన్నుకోవాలి. వీరంతా కలిసి ఒక్కసారిగా ముహమ్మద్‌పై విరుచుకుపడాలి, అతన్ని హతమార్చాలి. ఈ విధంగా ముహమ్మద్ హత్యాబాధ్యత అన్ని తెగలపైనా పడుతుంది. అబ్దుమునాఫ్ తెగవారు అందరితో పోరాడటం అన్నది అసంభవం. గత్యంతరంలేక హత్యాపరిహారానికి రాజీపడతారు.' ఈ అభిప్రాయాన్ని అందరూ అంగీకరించారు. హత్యకు యువకుల్ని ఎన్నుకోవడమూ జరిగింది. హత్యా సమయం కూడా నిర్ణయమయింది. చివరికి హత్యకై నిర్ణయమయిన రాత్రికి హంతకుల ముఠా తన విధి నిర్వహణకు సరయిన సమయానికి కూడా చేరింది. కాని వారి చెయ్యి పడకమునుపే ప్రవక్త మహనీయులు(స) వారి కళ్ళల్లో దుమ్ము కొట్టి బయటపడ్డారు. విరోధులు వేసుకున్న పథకం సమయం వచ్చేసరికి బెడిసికొట్టింది.

26. ఈ మాటను వారు వేడుకోలుగా కాదు, సవాలుగా పలికే వారు. వారి భావమేమిటంటే, వాస్తవంగా ఇది సత్యమే అయితే, దైవం పంపినదే అయితే దీన్ని తిరస్కరించినందుకు మాపై ఆకాశం నుండి రాళ్ళు కురియవలసింది, బాధా కరమయిన యాతన మమ్మల్ని చుట్టుముట్టవలసింది. ఇలా జరగటం లేదంటే ఇది సత్యమయినది కాదనీ, దైవం వద్ద నుంచి వచ్చినది అంతకన్నా కాదని అర్థం.

27. పైన చూడటానికి ప్రార్థనలా అనిపించే పై సవాలుకు సమాధానమిది. ఈ సమాధానంలో, మక్కా కాలంలో అల్లాహ్ యాతనను ఎందుకు పంపలేదో చెప్పడం జరిగింది. దీనికి కారణాలున్నాయి. ఒకటి, ఒక ప్రవక్త ఒక భూభాగం మీద ఉన్నంతవరకు, ఆయన సత్య సందేశాన్ని అందజేస్తూ ఉన్నంత వరకు, ఆ జనావాసం ప్రజలకు గడువునివ్వడం జరుగుతుంది. యాతనను పంపి, వారు సంస్కరించుకోవడానికి కావలసిన అవకాశాన్ని గడువుకు ముందే పరిహరించడం జరగదు. రెండు, జనావాసంలో తమ గత విస్మరణకు, ఏమరుపాటుకు, తప్పిదాలకు పశ్చాత్తాపపడి అల్లాహ్‌ను మన్నింపునకై అర్థించే వారు, భావిలో తమ వైఖరిని సంస్కరించుకునే వారు, ఒకరి తరువాత మరొకరు ముందుకు వస్తూ ఉన్నంతవరకు అల్లాహ్ ఆ జనావాసాన్ని అనవసరంగా రూపుమాపడానికి ఎలాంటి సహేతుకమయిన కారణం లేదు. అయితే యాతన లేదా శిక్ష రావడానికి సరయిన సమయం ఇది - ఆ జనావాసంలో సత్యవాదనను పూర్తిచేసిన తరువాత ప్రవక్త నిరాశచెంది అక్కడ

وَمَا لَهُمْ اَلَّا يُعَذِّبَهُمُ اللّٰهُ وَهُمْ يَصُدُّوْنَ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ وَمَا كَانُوْٓا اَوْلِيَآءَهٗ ؕ
اِنْ اَوْلِيَآؤُهٗٓ اِلَّا الْمُتَّقُوْنَ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ۝ وَمَا كَانَ صَلَاتُهُمْ عِنْدَ الْبَيْتِ
اِلَّا مُكَآءً وَّتَصْدِيَةً ؕ فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ۝ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا
يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ لِيَصُدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ ؕ فَسَيُنْفِقُوْنَهَا ثُمَّ تَكُوْنُ عَلَيْهِمْ حَسْرَةً
ثُمَّ يُغْلَبُوْنَ ؕ وَالَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى جَهَنَّمَ يُحْشَرُوْنَ ۝ لِيَمِيْزَ اللّٰهُ الْخَبِيْثَ مِنَ الطَّيِّبِ
وَيَجْعَلَ الْخَبِيْثَ بَعْضَهٗ عَلٰى بَعْضٍ فَيَرْكُمَهٗ جَمِيْعًا فَيَجْعَلَهٗ فِيْ جَهَنَّمَ ؕ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ۝ ع ۹ ۱۸

కాని ఇప్పుడు వారు పవిత్ర మస్జిద్ మార్గంలో అవరోధాలు సృష్టిస్తూ ఉండగా, అల్లాహ్ వారికి శిక్ష ఎందుకు విధించకూడదూ? నిజానికి వారు ఆ మస్జిద్‌కు ధర్మబద్ధమయిన ముతవల్లీలు(ధర్మకర్తలు)కారు. దాని ధర్మబద్ధమయిన ముతవల్లీలయితే కేవలం నిష్ఠాపరులయిన వారే కాగలరు. కాని చాలా మంది ఈ విషయాన్ని ఎరుగరు. దైవగృహం వద్ద వారు చేసే ఆరాధన ఏమిటీ? ఈలలు వెయ్యటం, చప్పట్లు కొట్టడం తప్ప![28] కాగా, ఇదో, మీరు అవలంబిస్తున్న సత్యతిరస్కారానికి శాస్తిగా ఈ శిక్షను చవి చూడండి.[29] సత్యాన్ని స్వీకరించడానికి అంగీకరించనివారు తమ సొత్తును దైవమార్గంలో అవరోధాలు కల్పించడానికి వినియోగిస్తున్నారు; ఇంకా ముమ్ముందు కూడా ఖర్చు చేస్తూనే ఉంటారు. కాని చివరికి ఈ ప్రయత్నాలే వారికి పశ్చాత్తాప కారణమవుతాయి; తరువాత వారు లొంగిపోతారు; అప్పుడు ఈ తిరస్కారుల్ని చుట్టుముట్టి నరకం వైపునకు తీసుకురావడం జరుగుతుంది, తద్వారా అల్లాహ్ అశుద్ధాన్ని పరిశుద్ధమయిన దాని నుండి వేరుచేయడానికి, అన్ని రకాల మాలిన్యాలను ఏకత్రం చేసి, ఆ మూటను నరకంలో పడవెయ్యడానికి. ఈ జనులే నిజమయిన దివాలా తీసినవారు.[30] ع 4

నుండి వెడలిపోయినప్పుడు, లేదా ప్రజలు ఆయన్ని వెళ్ళ గొట్టినప్పుడు, లేదా ఆయన్ని హతమార్చినప్పుడు, ఇంకా, ఆ జనావాసం వైఖరి ద్వారా, అది ఇక సంస్కారవంతుల్ని సహించేందుకు సిద్ధంగా లేదని తేలిపోయినప్పుడు.

28. జనుల్లో దాగి ఉన్న ఒకానొక అపోహకు ఖండనగా, ఈ సంజ్ఞ చెయ్యడం జరిగింది. ఈ అపోహ మూలంగానే సాధారణతః అరబ్బులు మోసపోతూ ఉన్నారు. ఖురైష్ ప్రజలు దైవగృహం (బైతుల్లా) కు పీఠాధిపతులు, ధర్మకర్తలు, అక్కడ ఆరాధనలు చేస్తూ ఉంటారు. కనుక వారిపైన దైవానుగ్రహం ఉందని జనులు భావించేవారు. దాన్ని ఖండిస్తూ ఇలా చెప్పడం జరిగింది, కేవలం వారసత్వంగా పీఠాధిపత్యం, ధర్మకర్తృత్వం లభించడం వల్ల ఏ వర్గమయినా లేదా ఏ వ్యక్తి అయినా ఒక ఆరాధనాలయానికి ధర్మబద్ధంగా పీఠాధిపతి లేదా ధర్మకర్త కాలేడు. కేవలం దైవభక్తి పరాయణులు, నిష్ఠాపరులయిన వారే ధర్మబద్ధంగా పీఠాధిపతులు, ధర్మకర్తలు కాగలరు. ఇక వీరి పరిస్థితి చూస్తే స్వచ్ఛంగా కేవలం దేవుని ఆరాధనకై మాత్రమే ప్రత్యేకించిన ఆరాధనాలయంలోకి స్వచ్ఛంగా, దేవుని ఆరాధనే చేసే వర్గాన్ని ప్రవేశించకుండా నిరోధిస్తున్నారు వీరు. ఈ విధంగా వీరు ధర్మకర్తలు లేదా సేవకులు అవడానికి బదులు ఈ ఆరాధనాలయానికి స్వాములయి కూర్చున్నారు. తాము ఇష్టపడని

قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْٓا اِنْ يَّنْتَهُوْا يُغْفَرْ لَهُمْ مَّا قَدْ سَلَفَ ۚ وَاِنْ يَّعُوْدُوْا فَقَدْ مَضَتْ سُنَّتُ
الْاَوَّلِيْنَ ۝ وَقٰتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ كُلُّهٗ لِلّٰهِ ۚ فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ
بِمَا يَعْمَلُوْنَ بَصِيْرٌ ۝ وَاِنْ تَوَلَّوْا فَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ مَوْلٰىكُمْ ۭ نِعْمَ الْمَوْلٰى وَنِعْمَ النَّصِيْرُ ۝

38 ప్రవక్తా, ఈ తిరస్కారులకు చెప్పు, ఇప్పటికయినా మానుకుంటే మునుపు జరిగినదేదో దాన్ని మన్నించడం జరుగుతుంది. కాని వీరు తమ పాత వైఖరినే గనక మళ్ళీ అవలంబిస్తే గతించిన జాతుల పట్ల జరిగినదేమిటో అందరికీ తెలిసిన విషయమే.

39 – 40 విశ్వసించిన వారలారా, ఈ తిరస్కారులతో పోరాడండి, చివరికి ఎలాంటి కలత, పీడన మిగులరాదు, ధర్మం పరిపూర్ణంగా అల్లాహ్‌కు చెందినదేకావాలి.[31] ఆ తరువాత వారు పీడనను మానుకుంటే వారు చేసేదేమిటో పరిశీలించేందుకు అల్లాహ్ ఉన్నాడు. వారు మాట వినకపోతే బాగా తెలుసుకోండి, అల్లాహ్ మీకు సంరక్షకుడుగా ఉన్నాడు. ఆయన అత్యుత్తమ సంరక్షకుడు, అత్యుత్తమ సహాయకుడూను.

వారిని ఆరాధనాలయంలోకి అనుమతించకుండా ఆపడానికి తమ్ముతాము సాధికార స్వాములుగా భావిస్తున్నారు. వీరు దైవభక్తులుకారని, నిష్కాపరులు అసలే కారని ఈ చేష్ట రుజువు చేస్తోంది. పోతే వీరు దైవ గృహంలో చేసే ఆరాధన చూస్తే, అందులో ఏకాగ్రత దీక్ష, మనోలగ్నత భావాలు లేవు; దైవధ్యానం, దైవ సంస్మరణలూ లేవు. అర్థం పర్థంలేని శబ్దాలు, పెద్ద పెద్ద ధ్వనులు, ఆటలు పాటలు తప్ప మరేమీ కాదు. దీన్నే వీరు ఆరాధనగా పేర్కొంటున్నారు. ఇలాంటి దైవగృహ సేవ, ఇలాంటి బూటకపు ఆరాధన ద్వారా వీరు దైవానుగ్రహానికి పాత్రులెలా అవుతారు? ఇదంతా వీరిని దేవుని అభిశాపాన్నుండి ఎలా రక్షించగలదు?

29. దేవుని శిక్ష కేవలం ఆకాశం నుండి రాళ్ళ వాన రూపంలోనో లేదా ప్రకృతి శక్తుల విజృంభణ రూపంలోనో వస్తుందని వారు భావించేవారు. కాని బద్ర్ యుద్ధంలో వారికి నిర్ణయాత్మకమయిన పరాజయం కలగటం, తద్వారా ఇస్లామ్ సజీవంగా మనగలిగేందుకు, ప్రాచీన అజ్ఞానం నిర్జీవమయి పడి ఉండేందుకు నిర్ణయమవటం వాస్తవంగా వారి పాలిట దేవుని శిక్షే అన్న నిజం వారికి ఇక్కడ తెలుపడం జరిగింది.

30. ఇంతకు మించిన దివాలాకోరుతనమేముంటుంది? మనిషి ఒక మార్గంలో తన సమయమంతా, తన శ్రమనంతా, తన సామర్థ్యమంతా, తన జీవన సంపదనంతా ధారపోసి దాని చరమాంకంలో చేరినప్పుడు, ఆ దారి తనను నేరుగా వినాశం వైపునకు తీసుకు వచ్చిందని, ఆ మార్గంలో తాను వెచ్చించిన దంతా వృథాపోగా దాని మీద వడ్డీయో లాభమో దొరకడం అలా ఉంచి పైపెచ్చు జరిమానా చెల్లించవలసి వచ్చిందని తెలుసుకుంటే ఎలా ఉంటుంది?

31. ఇక్కడ, తిరిగి, బకరా సూరా 193వ ఆయత్‌లో వివరించిన ముస్లిముల ఏకైక యుద్ధ లక్ష్యాన్ని పునరుక్తం చెయ్యడం జరిగింది. ఆ లక్ష్యంలో నకారాత్మక అంశం, ఫిత్నా మిగులరాదన్నది; సకారాత్మక అంశం, ధర్మం పూర్తిగా అల్లాహ్ కొరకే ప్రత్యేకం కావాలన్నది. కేవలం ఈ ఒక్క నైతిక లక్ష్యం కొరకు మాత్రమే ముస్లిములు పోరాడటం ధర్మసమ్మతం, విధి కూడా. ఇది వినా మరే ఇతర లక్ష్యానికి పోరాడటం ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు, అందులో పాల్గొనడం విశ్వసించిన వారికి శోభించదు కూడా. (వివరాలకు బకర సూరా పాదసూచిక 204, 205 చూడండి)

وَاعْلَمُوْٓا اَنَّمَا غَنِمْتُمْ مِّنْ شَيْءٍ فَاَنَّ لِلّٰهِ خُمُسَهٗ وَلِلرَّسُوْلِ وَلِذِي الْقُرْبٰى
وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَابْنِ السَّبِيْلِ ۙ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ وَمَآ اَنْزَلْنَا عَلٰى
عَبْدِنَا يَوْمَ الْفُرْقَانِ يَوْمَ الْتَقَى الْجَمْعٰنِ ۭ وَاللّٰهُ عَلٰي كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝

41 మీరు తెలుసుకోవాలి, మీకు లభించిన యుద్ధప్రాప్తి అంతటిలో అయిదవ భాగం (ఖుమ్స్), అల్లాహ్, ఆయన ప్రవక్తకు, బంధువులు, అనాధలు, నిరుపేదలు, బాటసారులకు చెందినది.[32] మీరు అల్లాహ్‌నూ, నిర్ణయ దినాన అంటే రెండు సైన్యాలూ మార్కొన్న దినాన మేము మా దాసునికి అవతరింప జేసిన దాన్నీ[33] విశ్వసించిన వారే అయితే (ఈ భాగాన్ని సంతోషంగా చెల్లించండి). అల్లాహ్ అన్నింటిపైనా అధికారం గలవాడే.

32. ఇక్కడ యుద్ధప్రాప్తి విభజనకు సంబంధించిన చట్టం తెలుప బడింది. ప్రసంగ ప్రారంభంలో, దీన్ని దైవ వరప్రసాదమని అభివర్ణించడం జరిగింది. దీన్ని గురించి నిర్ణయం చేసే అధికారం అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు మాత్రమే ఉందని కూడా చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆ నిర్ణయమేదో తెలుపబడింది. యుద్ధం తరువాత సైనికులంతా అన్నిరకాల యుద్ధప్రాప్తిని సేనా నాయకుని సమక్షంలో కూడబెట్టాలి. ఒక్క వస్తువునూ దాచి పెట్టరాదు. ఈ మొత్తం సొమ్ములో నుంచి అయిదవ వంతు (20 శాతం) ఆయత్‌లో సూచించిన లక్ష్యాల కోసం కేటా యిస్తారు. మిగతా నాలుగు భాగాలు పోరులో పాల్గొన్న సైనికు లందరికీ సమానంగా పంచిపెడతారు. అందువల్ల ఈ ఆయత్ ఆదేశానుసారం ప్రవక్త మహనీయులు (స) సదా యుద్ధం ఆగిన తరువాత "ఈ యుద్ధప్రాప్తి సొమ్ము మీ కొరకే, నా వ్యక్తిగత అవసరాలకు కాదు. అయితే అయిదవ వంతు మాత్రం ప్రత్యేకం. అది కూడా మీ సామూహిక అవసరాలకే ఖర్చు అవుతుంది. అందువల్ల ఒక్క సూది అయినా, దారం ముక్క అయినా తెచ్చి జమ చేయండి. చిన్న పెద్ద వస్తువు ఏదీ దాచి పెట్టకండి. ఇలా చెయ్యడం సిగ్గుచేటు. దాని పరిణామం నరకం" అని ఆదేశించే వారు.

ఈ పంపకంలో అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు కలిపి ఒకే వాట. అదే 'ఖుమ్స్'. దీని ఉద్దేశ్యం, 'ఖుమ్స్' లేదా అయిదవ వంతులో కొంత భాగం దైవ వచనోన్నతికి, ధర్మ సంస్థాపనకు ఖర్చు కావాలన్నదే.

బంధువర్గం అంటే ప్రవక్త మహనీయుని (స) జీవితకాలంలో నయితే ఆయన బంధువులనే అర్థం. ఆయన తన సమయమంతా ధర్మకార్యకలాపాల్లో వెచ్చించి తన ఉపాధి కొరకు ఏదయినా చెయ్యడం సాధ్యమయ్యేదికాదు. అందువల్ల ఆయన, ఆయన భార్యాపిల్లలు, ఆయనపై ఆధారపడ్డ ఇతర బంధువర్గం వారి అవసరాలు తీర్చే ఏర్పాటు ఏదయినా చెయ్యడం తప్పనిసరి అయింది. అందువల్ల 'ఖుమ్స్' (అయిదవ వంతు)లో ఆయన బంధువర్గం వాటా కూడా నియమించడం జరిగింది. అయితే ప్రవక్త మహనీయులు (స) దివంగతులయిన తరువాత 'బంధు వర్గపు' ఈ వాటా ఎవరికి చెందుతుంది అన్న విషయంలో భేదాభిప్రాయముంది. ఒకవర్గం ప్రకారం ప్రవక్త(స) తరువాత ఈ వాటా రద్దయింది. మరో వర్గం అభిప్రాయంలో ప్రవక్త తరువాత ఈ వాటా ప్రవక్త స్థానంలో ఖలీఫాగా సేవలందించే వ్యక్తి బంధువులకు చేరాలి. మూడవ వర్గం దృష్టిలో ఈవాటా ప్రవక్త మహనీయుని కుటుంబంలోని బీదవారికి చెందాలి. నేను పరిశోధించినంత వరకు, సన్మార్గగాములయిన ఖలీఫాల కాలంలో ఈ మూడవ అభిప్రాయాన్నే అమలుపరచేవారు.

33. అంటే, మీ విజయ ప్రాప్తికి కారణభూతమయిన సహాయ, సహకారాలని భావం.

إِذْ أَنتُم بِالْعُدْوَةِ الدُّنْيَا وَهُم بِالْعُدْوَةِ الْقُصْوَىٰ وَالرَّكْبُ أَسْفَلَ مِنكُمْ ۚ وَلَوْ تَوَاعَدتُّمْ
لَاخْتَلَفْتُمْ فِي الْمِيعَادِ ۙ وَلَٰكِن لِّيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ مَفْعُولًا ۗ لِّيَهْلِكَ مَنْ هَلَكَ
عَن بَيِّنَةٍ وَيَحْيَىٰ مَنْ حَيَّ عَن بَيِّنَةٍ ۗ وَإِنَّ اللَّهَ لَسَمِيعٌ عَلِيمٌ ﴿٤٢﴾ إِذْ يُرِيكَهُمُ اللَّهُ
فِي مَنَامِكَ قَلِيلًا ۖ وَلَوْ أَرَاكَهُمْ كَثِيرًا لَّفَشِلْتُمْ وَلَتَنَازَعْتُمْ فِي الْأَمْرِ وَلَٰكِنَّ اللَّهَ سَلَّمَ ۗ
إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿٤٣﴾ وَإِذْ يُرِيكُمُوهُمْ إِذِ الْتَقَيْتُمْ فِي أَعْيُنِكُمْ قَلِيلًا
وَيُقَلِّلُكُمْ فِي أَعْيُنِهِمْ لِيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ مَفْعُولًا ۗ وَإِلَى اللَّهِ تُرْجَعُ الْأُمُورُ ﴿٤٤﴾ ع 5

42 ఆ సమయాన్ని గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు మీరు లోయకు ఈవల ఉన్నారు, వారేమో ఆవలి వైపున మకాం వేశారు, బిడారు మీకు దిగువ (తీరం) వైపున ఉండింది. మీకూ వారికీ మధ్యన పోరు జరిగే ఒప్పందం ముందే జరిగి ఉన్నట్లయితే మీరు ఆ సందర్భాన తప్పుకుపోయేవారు. కాని జరిగిన దాన్నంతటికీ కారణం, అల్లాహ్ చేసి పెట్టిన నిర్ణయాన్ని వ్యక్తంచేసి తీరాలన్నది– తద్వారా అంతం కావలసినది విస్పష్టమయిన నిదర్శనంతో అంతమయి, సజీవమయి ఉండవలసినది ప్రకాశమానమయిన నిదర్శనంతో సజీవమయి ఉండాలన్నది.[34] నిస్సందేహంగా దేవుడు సమస్తం వినేవాడు, సర్వం తెలుసుకునే వాడు.[35]

43 ప్రవక్తా, ఆ సందర్భాన్నీ జ్ఞాపకం చేసుకో, అల్లాహ్, నీ కలలో వారిని తక్కువ సంఖ్యలో చూపించాడు.[36] వారి సంఖ్యాబలాన్ని గనక ఎక్కువగా చూపించి ఉంటే మీరు తప్పక ధైర్యం కోల్పోయేవారు, పోరాటం విషయంలో వివాదానికి దిగేవారు. కాని దేవుడే దాన్నుండి మిమ్మల్ని కాపాడాడు, నిస్సందేహంగా ఆయన ఆంతర్యాల్లోని స్థితినీ ఎరిగినవాడు.

44 ఇంకా జ్ఞాపకం చేసుకోండి, వారితో కలబడినప్పుడు, అల్లాహ్ మీ కళ్ళకు శత్రువుల్ని తక్కువగా చూపించాడు, అలాగే మిమ్మల్నీ వారి కళ్ళకు తక్కువచేసి చూపాడు. తద్వారా జరగవలసిన దాన్ని అల్లాహ్ ఎలాగూ జరిపించాలని. కడకు వ్యవహారాలన్నీ అల్లాహ్ వైపునకే మరలిపోతాయి. ع 5

34. అంటే, జీవించి ఉన్నది జీవించి ఉండవలసిందేనని, నాశనమయినది నాశనం కావలసిందేనని రుజువయి పోవడమన్న మాట. ఇక్కడ జీవించి ఉండేది, నాశనమయ్యేది అంటే ఉద్దేశ్యం మనుషులు కాదు, ఇస్లామ్, అజ్ఞానాలు అని అర్థం చేసుకోవాలి.

35. అంటే, దేవుడు గుడ్డివాడు, చెవిటివాడు, ఏమీ ఎరుగని వాడుకాడు; సర్వజ్ఞుడు, సర్వాంతరద్రష్ట; ఆయన దైవత్వ సామ్రాజ్యంలో గుడ్డిగా ఏ పనీ జరగటం లేదు అని భావం.

36. ప్రవక్త మహనీయులు (స) ముస్లిములను వెంటతీసుకుని మదీనా నుండి బయలుదేరినప్పుడో లేదా దారిలో ఏదయినా మజిలీ వద్ద ఉన్నప్పుడో జరిగిన విషయం ఇది. అప్పటికి తిరస్కారుల సైన్యం ఏ మాత్రం ఉందో ఇంకా ధ్రువపడలేదు. అప్పుడు ప్రవక్త (స) కలలో ఆ సైన్యాన్ని చూశారు. ఆయనకు కనిపించిన దాన్నిబట్టి శత్రు సైన్యం ఎంతో పెద్దదికాదని ఆయన అంచనా వేశారు. ఈ కల వివరాలను ఆయన (స) ముస్లిము లందరికీ వినిపించారు. తద్వారా ముస్లిములకు ధైర్యం కలిగి ముందుకు సాగారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا لَقِيتُمْ فِئَةً فَٱثْبُتُوا۟ وَٱذْكُرُوا۟ ٱللَّهَ كَثِيرًا لَّعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٤٥﴾
وَأَطِيعُوا۟ ٱللَّهَ وَرَسُولَهُۥ وَلَا تَنَٰزَعُوا۟ فَتَفْشَلُوا۟ وَتَذْهَبَ رِيحُكُمْ ۖ وَٱصْبِرُوٓا۟ ۚ
إِنَّ ٱللَّهَ مَعَ ٱلصَّٰبِرِينَ ﴿٤٦﴾ وَلَا تَكُونُوا۟ كَٱلَّذِينَ خَرَجُوا۟ مِن دِيَٰرِهِم
بَطَرًا وَرِئَآءَ ٱلنَّاسِ وَيَصُدُّونَ عَن سَبِيلِ ٱللَّهِ ۚ وَٱللَّهُ بِمَا يَعْمَلُونَ مُحِيطٌ ﴿٤٧﴾

45 – 47 విశ్వసించిన వారలారా, ఏదయినా వర్గాన్ని మీరు ఎదుర్కోవలసి వచ్చినప్పుడు సుస్థిరపాదంతో నిలువండి, అల్లాహ్‌ను సమధికంగా సంస్మరించండి, ఆ విధంగా మీకు విజయం ప్రాప్తమవుతుందన్న నమ్మకముంది. అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికీ విధేయత పాటించండి, పరస్పరం వాదులాడుకోకండి, అలా అయితే మీలో బలహీనత ఏర్పడుతుంది, మీ గాలివాటం ఎగిరిపోతుంది, సహనం వహించండి,[37] నిస్సందేహంగా అల్లాహ్ సహనశీలురకే తోడుగా ఉంటాడు. నీలుగుతూ, జనులకు దర్పాన్ని చూపుతూ తమ ఇళ్ళ నుండి బయల్దేరిన వారి తీరుతెన్నులు అవలంబించకండి, అల్లాహ్ మార్గంలో అవరోధాలు సృష్టించడం వీరి వైఖరి.[38] వీరు చేసేదంతా అల్లాహ్ పట్టునకు వెలుపల లేదు.

37. అంటే భావోద్రేకాలను, వాంఛల్ని అదుపులో ఉంచుకో. తొందరపాటు, వేగిర పాటు, బెదురుపాటు, దురాశ, అనవసరపు ఉద్వేగంలాంటి వాటికి దూరంగా మెలుగు. ప్రశాంత హృదయం, సమతుల్యంగల నిర్ణయశక్తితో వ్యవహరించు. ప్రమాదాలు, విపత్తులు ఎదురయితే నీ అడుగులు తడబడకూడదు. రెచ్చిపోయే సందర్భాలు వస్తే కోపోద్రేకంచేత సంయమనం కోల్పోయి అనవసరపు చేష్టలకు పాల్పడరాదు. ఆపదలు దాడిచేసి, పరిస్థితులు చేజారినట్టు కనిపిస్తే తత్తరపాటు వల్ల నీ ఇంద్రియ శక్తులు విచ్ఛిన్నం కారాదు. ఆశయసిద్ధి పట్ల ఆసక్తి వల్ల కలిగే అసహనం చేతనో లేదా అపరిపక్వమయిన ఉపాయం ఫలవంత మయినట్లు స్థూల దృష్టితో చూడటంవల్లనో, సంకల్పాలు శీఘ్రగతి పరివర్తనలకు గురికారాదు. ఎప్పుడయినా ప్రాపంచిక ప్రయోజనాలు, లాభాలు, మనోభిరుచుల ప్రేరణలు నిన్ను మోహిస్తే, నీ మనస్సు బలహీనపడి అసంకల్పితంగా వాటి వైపునకు ఆకర్షించబడరాదు. ఈ అర్థాలన్నీ కేవలం ఒక పదం 'సహనం'(సబ్ర్)లో నిక్షిప్తమయి ఉన్నాయి. దైవం చెప్పేది, ఇన్ని విధాలుగా సహనశీలురయిన వారికే నా సహాయ సహకారాలు అందుతాయి అని!

38. ఇది కురైష్ తిరస్కారులను సూచించే సంకేతం. వారి సైనికదళం మక్కాపురి నుండి బయలువెడలినప్పుడు ప్రదర్శించిన ఠీవిని ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఆడేపాడే దాసీలు వెంటరాగా, అప్పుడప్పుడు ఆగి, నాట్యగాన పానీయాల వేడుకలు జరుపుకుంటూ వచ్చారు. దారిలో కనిపించిన తెగలపైన, ఊళ్ళ జనాలపైన తమశక్తి, ఠీవి, సైన్యాధిక్యత, యుద్ధ సామగ్రి ఆధిక్యతలతో గొప్పదనపు ముద్ర వేస్తూ వచ్చారు. మాకెదురుగా ఎవరు నిలుస్తారనీ ప్రగల్భాలు పలుకుతూ వచ్చారు. ఇదీ వారి నైతిక స్థితి. ఘోరమయిన విషయమేమిటంటే, వారి ఆశయం వారి నైతికత కన్నా అశుద్ధమయింది. సత్యాన్ని, నీతిని, న్యాయాన్ని నిలుపడానికి ప్రాణాలొడ్డి పోరాడాలని వారు బయలుదేరలేదు. దానికి భిన్నంగా వారు, సత్యం కొరకు లేచి నిలబడిన ఆ ఒక్క వర్గం కూడా ప్రపంచంలో మిగులరాదని కోరుకుని బయలుదేరారు. దీని ఆధారంగా ముస్లిములను హెచ్చరించడం జరిగింది. 'మీరు కూడా ఇలా మారిపోతారేమో, జాగ్రత్త! విశ్వాసం, సత్యసంధతల మహావరప్రసాదాన్ని మీకు దేవుడు అనుగ్రహించాడు. దాని బాధ్యత మీపైన ఉంది. మీ నైతికత పరిశుద్ధంగా ఉండాలి, మీ యుద్ధ లక్ష్యం కూడా పరిశుద్ధమయి ఉండాలి.'

ఈ ఆదేశం కేవలం ఆ కాలానికే పరిమితం కాదు. నేటికీ అదే

وَاِذْ زَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ اَعْمَالَهُمْ وَقَالَ لَا غَالِبَ لَكُمُ الْيَوْمَ مِنَ النَّاسِ وَاِنِّيْ جَارٌ لَّكُمْ ۚ
فَلَمَّا تَرَاۗءَتِ الْفِئَتٰنِ نَكَصَ عَلٰي عَقِبَيْهِ وَقَالَ اِنِّىْ بَرِيْۗءٌ مِّنْكُمْ اِنِّىْٓ اَرٰي مَا لَا
تَرَوْنَ اِنِّىْٓ اَخَافُ اللّٰهَ ۭ وَاللّٰهُ شَدِيْدُ الْعِقَابِ ۝ اِذْ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَالَّذِيْنَ فِيْ ع ۲
قُلُوْبِهِمْ مَّرَضٌ غَرَّ هٰٓؤُلَاۗءِ دِيْنُهُمْ ۭ وَمَنْ يَّتَوَكَّلْ عَلَي اللّٰهِ فَاِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝

48 - 54 కాస్త ఊహించండి ఆ సమయాన్ని, అప్పుడు షైతాన్, వారి చేష్టల్ని వారి దృష్టిలో సొగసయినవిగా చేసి చూపెట్టాడు, ఇంకా వారితో ఇలా అన్నాడు కూడా, "నేడు మిమ్మల్ని వశపరచుకునేవాడు ఎవడూ లేడు, పైగా నేనూ మీకు తోడయి ఉన్నాను." అయితే ఇరువర్గాలు మార్కొన్నప్పుడు వాడు మడిమల మీదుగా వెనిక్కి మరలి, 'నాకు మీ పట్ల ఏ బాధ్యతా లేదు, మీరు చూడలేనిది నేను చూస్తున్నాను. నాకు దైవం పట్ల భయం కలుగుతోంది. దైవం మరీ కఠినంగా శిక్షిస్తాడు' అని అన్నాడు.(ع) కాని అప్పుడు, ద్వంద్వ స్వభావులు, రోగగ్రస్త హృదయులు, 'వీరి ధర్మం వీరిని పిచ్చిలో పడవేసింది.'[39] అని అంటూ ఉన్నారు. వాస్తవానికి ఎవరయినా అల్లాహ్‌ను గనక నమ్ముకున్నట్లయితే, నిస్సందేహంగా అల్లాహ్ ఎంతో శక్తిమంతుడు, మరెంతో వివేకవంతుడు.

వర్తిస్తుంది. ఎన్నటికయినా అదే చెల్లుతుంది. తిరస్కారుల సైన్యాలు నాడూ అంతే నేడూ అంతే. వేశ్యాబృందాలు, నీతి బాహ్యమయిన కార్యకలాపాలు, సారా డ్రమ్ములు వీరితోపాటు తప్పనిసరిగా ఉంటాయి. ఇదంతా ఏదో గోప్యంగా జరగదు. అంతా బాహాటంగా, నిర్లజ్జగా సాగుతుంది. మగువల్నీ మత్తు మందునీ వీరు అత్యధికంగా కోరుకుంటారు. సైనికులు తమ కామ కాంక్షల తృప్తికి పావులుగా మారడానికి స్వయంగా తమ జాతి కూతుళ్ళను అశించేందుకు సంకోచించరు. అలాంటప్పుడు ఇతర జాతీయులు వీరిపట్ల సద్భావం కలిగి ఉండటం సాధ్యమా? వీరు తమ నైతికతా పంకిలంతో వారి జాతిని రొచ్చుగా మార్చరని నమ్మకమేమిటి? పోతే వీరిలోని అహంకారాన్నీ గర్వాన్నీ దర్శించాలంటే వీరి ప్రతి సిపాయి, ప్రతి సైన్యాధికారి నడతలోను, నడకలోను, మాట తీరులోను ప్రస్ఫుటంగా చూడవచ్చు. వీరిలోని ప్రతి జాతి నాయకుడి ప్రగల్భాలలో 'నేడు మనల్ని అధిగమించేవాడెవడు' 'మాకన్నా బలవంతుడెవడు' అన్నధోరణి వినవస్తుంది. ఈ నైతికతా రొంపి కన్నా అశుద్ధమయినవి వారి యుద్ధ ఆశయాలు. వీరిలో ప్రతి ఒక్కడు ఎంతో వంచనా శిల్పంతో, తన సమక్షంలో మానవ సాఫల్యం తప్ప మరేదీ లేదని ప్రపంచాన్నంతటినీ నమ్మజేస్తాడు. కాని నిజానికి వీరి ఆశయంలో ఆ ఒక్క మానవ సాఫల్యం తప్ప అన్నీ ఉంటాయి. దైవం మానవులందరి కోసం ప్రపంచంలో పుట్టించిన దాన్నం తటినీ కేవలం తమ జాతి ఒక్కటే వాడుకోవాలన్నదీ, మిగతా వారంతా తమ జాతికి ఊడిగం చేస్తూ దాని అదుపు ఆజ్ఞల్లో ఉండాలన్నది మాత్రమే వీరి యుద్ధలక్ష్యం. కనుక విశ్వసించిన వారికి ఇది శాశ్వత బోధన. వారు ఈ అపరాధులు, దుర్మార్గుల తీరు తెన్నులకు దూరంగా మెలగాలి, వీరి అశుద్ధ యుద్ధ లక్ష్యాలలో తమ ధన ప్రాణాలను ధారపోయకుండా వాటికి దూరంగా మెలగాలి.

39. ముస్లిములు పిడికెడు మంది, యుద్ధ సామగ్రి ఏదీ లేకుండా కురైష్ లాంటి బలవత్తర శక్తిని మార్కొనబోవటాన్ని చూసి, మదీనాలోని ద్వంద్వ నీతిపరులు, ప్రపంచ వ్యామోహం కారణంగా దైవం పట్ల మరపు రోగం సోకిన వారు పరస్పరం, ఇలా అనుకునే వారు: 'వీరు తమ ధర్మం పట్ల ఉన్మత్తులయి పోయారు, ఈ పోరులో వీరి సర్వనాశనం తథ్యం, కాని ఈ

وَلَوْ تَرٰٓى اِذْ يَتَوَفَّى الَّذِيْنَ كَفَرُوا ۙ الْمَلٰٓئِكَةُ ۙ يَضْرِبُوْنَ وُجُوْهَهُمْ وَاَدْبَارَهُمْ ۚ
وَذُوْقُوْا عَذَابَ الْحَرِيْقِ ۝ ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ۝
كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۭ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ۭ
اِنَّ اللّٰهَ قَوِيٌّ شَدِيْدُ الْعِقَابِ ۝ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ لَمْ يَكُ مُغَيِّرًا نِّعْمَةً اَنْعَمَهَا عَلٰي قَوْمٍ
حَتّٰى يُغَيِّرُوْا مَا بِاَنْفُسِهِمْ ۙ وَاَنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ۝ كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ
مِنْ قَبْلِهِمْ ۭ كَذَّبُوْا بِاٰيٰتِ رَبِّهِمْ فَاَهْلَكْنٰهُمْ بِذُنُوْبِهِمْ وَاَغْرَقْنَآ اٰلَ فِرْعَوْنَ ۚ وَ
كُلٌّ كَانُوْا ظٰلِمِيْنَ ۝ اِنَّ شَرَّ الدَّوَاۗبِّ عِنْدَ اللّٰهِ الَّذِيْنَ كَفَرُوْا فَهُمْ لَا يُؤْمِنُوْنَ ۝

దైవదూతలు హతులయిన తిరస్కారుల ఆత్మలను వశపరచుకుంటున్నప్పటి పరిస్థితిని నీవు చూడగలిగి ఉంటే ఎంత బావుండేది! వారు, వారి ముఖాలపైన ముడుములపైన చరుస్తూ ఇలా అంటూ పోతారు: 'ఇదో ఇక మండే శిక్షను చవిచూడండి. ఇది, స్వయాన మీ చేతులు ముందే సమకూర్చి పంపిన దాని ప్రతిఫలం. లేకపోతే అల్లాహ్, తన దాసులకు అన్యాయం చేసేవాడు కాడు.' ఈ వ్యవహారం, ఫిర్‌ఔన్ అనుయాయులకూ, వారి పూర్వపువారికీ ఎదురయినట్లే వీరి విషయంలోనూ సంభవించింది; వారంతా అల్లాహ్ వచనాలను నమ్మడానికి నిరాకరించారు, మరి అల్లాహ్ వారి పాపాలకుగాను వారిని పట్టుకున్నాడు. అల్లాహ్ బలోపేతుడు, కఠిన శిక్షనిచ్చేవాడు. ఇది అల్లాహ్ సంప్రదాయానుసారం జరిగింది; ఆయన ఒక వరప్రసాదాన్ని ఏదయినా జాతికి అనుగ్రహిస్తే, ఆ జాతి స్వయంగా తన వైఖరిని మార్చుకోనంతవరకు దాన్ని మార్చడు.[40] అల్లాహ్ సర్వం వినేవాడు, సమస్తం తెలుసుకునేవాడు. ఫిర్‌ఔన్ అనుయాయులకు, వారి పూర్వపు జాతులకు సంభవించినదంతా ఈ నియమానుసారమే జరిగింది. వారు తమ ప్రభు సూచనలను అబద్ధాలుగా తిరస్కరించారు; అప్పుడు వారి పాపాలకు శాస్తిగా మేము వారిని సంహరించాము, ఫిర్‌ఔన్ అనుయాయుల్ని నీట ముంచివేశాము. వీరందరూ దుర్మార్గులయిన జనం.

55-59 నిస్సందేహంగా, నేలపైన సంచరించే సృష్టిరాశిలోకెల్లా హీనమయినవారు దైవం దృష్టిలో, సత్యాన్ని నమ్మడానికి నిరాకరించి, ఆపైన దాన్ని ఏ విధంగానూ స్వీకరించడానికి సిద్ధంకాని వారు.

ప్రవక్త వీరిపై చేసిన ఇంద్రజాలం వల్ల వీరందరి బుద్ధి మంద గించిపోయింది. చూస్తూ చూస్తూ వీరు చావు నోటిలోకి అడుగిడ బోతున్నారు.'

40. అంటే ఒక జాతి స్వయంగా తాను దైవ వరప్రసాదానికి అనర్హమయినదిగా తయారు కానంత వరకు అల్లాహ్ ఆ జాతి నుండి తన వరప్రసాదాన్ని పరిహరించడు అని అర్థం.

اَلَّذِيْنَ عٰهَدْتَّ مِنْهُمْ ثُمَّ يَنْقُضُوْنَ عَهْدَهُمْ فِيْ كُلِّ مَرَّةٍ وَّهُمْ لَا
يَتَّقُوْنَ ۝ فَاِمَّا تَثْقَفَنَّهُمْ فِي الْحَرْبِ فَشَرِّدْ بِهِمْ مَّنْ خَلْفَهُمْ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ۝
وَاِمَّا تَخَافَنَّ مِنْ قَوْمٍ خِيَانَةً فَانْۢبِذْ اِلَيْهِمْ عَلٰى سَوَآءٍ ۭ اِنَّ اللّٰهَ لَا
يُحِبُّ الْخَاۗىِٕنِيْنَ ۝ وَلَا يَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْا سَبَقُوْا ۭ اِنَّهُمْ لَا يُعْجِزُوْنَ ۝ ع ۳

(ముఖ్యంగా) వీరిలో నీవు ఒడంబడిక చేసుకున్నవారు, తరువాత దాన్ని వారు ప్రతి సందర్భాన భంగపరుస్తారు, ఏ కాస్తా దైవానికి భయపడరు.[41] కనుక వీరు యుద్ధంలో ఎదురుపడితే వీరికి గట్టి పాఠం నేర్పు – వీరి తరువాత ఇలాంటి వైఖరి నవలంబించగోరే వారికి బాగా బుద్ధి వికలమయ్యేలా ప్రవర్తించు.[42] వాగ్దాన భంగం చేసిన వారికి సంభవించే ఈ పరిణామం ద్వారా వారు గుణపాఠం గ్రహిస్తారని ఆశించవచ్చు. ఒకవేళ ఎప్పుడయినా ఏదయినా జాతి విద్రోహాన్ని తలపెడుతుందన్న సంశయం నీకు కలిగితే దాని ఒడంబడికను బహిరంగంగా దాని సమక్షంలో విసిరివెయ్యి.[43] నమ్మకద్రోహులంటే అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు. (ع) సత్య తిరస్కారులు, తాము నెగ్గుకుపోయామన్న అపోహలో పడిపోరాదు. నిశ్చయంగా వారు మమ్మల్ని లోబరచుకోలేరు.

41. ఇది ప్రత్యేకంగా యూదుల్ని సూచిస్తున్న అంశం. ప్రవక్త మహనీయులు (స) మదీనా పవిత్ర నగరానికి రాగానే మొట్ట మొదట, మంచి పొరుగువారిగా మెలగడానికీ, పరస్పర సహాయ సహకారాలకూ యూదులతో ఒప్పందం చేసుకున్నారు. వారితో సుహృద్భావపూరిత సంబంధాలు నెలకొని ఉండాలని తన వంతుగా ఎంతో కృషి చేశారు. పైగా ధార్మికంగాను బహుదైవారాధకుల కన్నా యూదులు సన్నిహితులని ఆయన తలపోసే వారు. అన్ని వ్యవహారాల్లోనూ బహుదైవారాధకులకు బదులుగా గ్రంథవహుల విధానాలకే ప్రాధాన్యతనిచ్చేవారు. కాని వారి పండితులు, మత గురువులకు, ప్రవక్త మహనీయులు (స) చేసే స్వచ్ఛమయిన ఏకేశ్వర వాద ప్రచారం, ఉత్తమ నైతికతా బోధన, విశ్వాసం, ఆచరణల్లోని మార్గవిహీనతల పట్ల విమర్శన, ధర్మ సంస్థాపనా కృషి ఒక్క క్షణమూ సహించేవి కావు. ఈ కొత్త ఉద్యమం ఏ విధంగానూ విజయం సాధించ రాదన్నదే వారి నిరంతర ప్రయత్నం. ఈ ఉద్దేశ్యంతోటే వారు మదీనాలో ద్వంద్వ నీతిపరులయిన కపట ముస్లిములతో కలసి పన్నాగాలు పన్నేవారు. దీని కోసమే, వారు ఇస్లామ్‌కు పూర్వం ఔస్ ఖజ్‌రజ్‌ల మధ్య రక్తపాతాలకు కారణమయిన ప్రాచీన వైషమ్యాలను రేకెత్తించేవారు. దీని కోసమే వారు కురైష్‌తోనూ, ఇతర ఇస్లామ్ వ్యతిరేక తెగలతోనూ గోప్యంగా కుయుక్తులు పన్నేవారు. ప్రవక్త మహనీయులతో తాము చేసుకున్న ఒప్పందాలను ఉపేక్షిస్తూ ఈ చేష్టలన్నింటికీ వారు పాల్పడేవారు. బద్ర్ యుద్ధం సంభవించినప్పుడు, కురైష్ వేసే ఈ మొదటి దెబ్బకే ఇస్లామీయ ఉద్యమం అంతమయి పోతుందని ఆశించారు. కాని పరిణామం వారి ఆశలకు భిన్నంగా తేలినప్పుడు వారి అంతర్యాల్లోని ఈర్ష్యాజ్వాల మరింత మండింది. బద్ర్‌లో ప్రాప్తమయిన విజయం ఇస్లామ్ శక్తిని నిత్య ప్రమాదంగా రూపొందిస్తుందని వారు భయపడ్డారు. ఆ కారణంగా తమ వ్యతిరేక కార్యకలాపాలను మరింత వేగిరం చేయసాగారు. అవి అన్ని మేరలను దాటాయి. చివరికి వారి నాయకుడు ఒకడు, కఅబ్ బిన్ అష్రఫ్, (ఇతను కురైష్ పరాజయాన్ని వినగానే 'నేడు మనకు నేల వీపుకన్నా దాని కడుపు యోగ్యమయినది' అని కేక వేశాడు) స్వయంగా మక్కా వెళ్ళాడు. అక్కడ అతను అత్యంత ఉద్రేక పూర్వకమయిన మృత్యుశోక గానాలాపన చేశాడు. కురైష్ ప్రజల్ని పగ తీర్చుకునేందుకు పురికొలిపాడు. అంతటితో వారు ఆగ లేదు, యూదుల తెగ బనీ కైనుకా 'మంచి పొరుగు'

وَ اَعِدُّوْا لَهُمْ مَّا اسْتَطَعْتُمْ مِّنْ قُوَّةٍ وَّمِنْ رِّبَاطِ الْخَيْلِ تُرْهِبُوْنَ بِهٖ
عَدُوَّ اللّٰهِ وَعَدُوَّكُمْ وَ اٰخَرِيْنَ مِنْ دُوْنِهِمْ ۚ لَا تَعْلَمُوْنَهُمْ ۚ اَللّٰهُ يَعْلَمُهُمْ ؕ
وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فِيْ سَبِيْلِ اللّٰهِ يُوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ ۝

60 మీకు సాధ్యమయినంత మేరకు మీరు ఇతోధిక శక్తినీ, సన్నద్ధమయిన గుర్రాలనూ వారిని మార్కొనడానికి పొందుపరచి ఉంచండి.[44] తద్వారా అల్లాహ్‌కూ మీకూ శత్రువులయినవారిలోనూ, ఇతర శత్రువుల్లోనూ భయోత్పాతం సృష్టించగలగటానికి, వారిని మీరెరుగరు, దైవం బాగా ఎరుగు. దైవ మార్గంలో మీరు ఖర్చు చేసిన దానంతటికీ పరిపూర్ణ ప్రతిఫలం మీ వైపునకు మరలించబడుతుంది, మీకు ఎంత మాత్రం అన్యాయం జరుగదు.

ఒప్పందాన్ని ఖాతరు చెయ్యక తమ వాడలో ఏదయినా పనిబడి వచ్చే ముస్లిమ్ మహిళల్ని వేధించసాగారు. ప్రవక్త మహనీయులు (స) ఈ చేష్ట విషయంలో వారిని మందలించినప్పుడు సమాధానంగా బెదరించారు, 'మేము కురైషులము కాము, మేము పోరాడుతాం, మట్టు పెడతాం, పోరు తెలిసిన వారం. మాకెదురుగా వస్తేగాని మగవారంటే ఎవరో మీకు బోధపడదు' అన్నారు.

42. దీని ప్రకారం, ముస్లిముల రాజ్యంతో ఒడంబడిక చేసుకున్న జాతి, ఒడంబడిక పట్ల తన బాధ్యతను మరచి ముస్లిమ్ రాజ్యానికి వ్యతిరేకంగా ఏదయినా యుద్ధంలో పాల్గొన్నట్లయితే ముస్లిమ్ రాజ్యానికీ ఆ ఒడంబడిక పట్ల ఏ నైతిక బాధ్యతా మిగులదు. ఆ జాతితో పోరాడే హక్కు ముస్లిమ్ రాజ్యానికి లభిస్తుంది. అలాగే ముస్లిమ్ రాజ్యం మరే జాతితోనయినా పోరాడుతూ ఉన్నప్పుడు, శత్రువులతోపాటు, తమతో ఒడంబడిక చేసుకున్న జాతి ప్రజలూ చేరిఉన్నట్లు కానవస్తే ముస్లిమ్ రాజ్య సైనికులు వారిని సంహరించడంలోను, వారి ఎడల శత్రువులా వ్యవహరించడంలోనూ వెనుకాడనవసరం లేదు. వారు తమ వ్యక్తిగత స్థాయిలో నయినా సరే తమ జాతి చేసుకున్న ఒడంబడికను ఉల్లంఘించారు. ఈ విధంగా వారు తమ జాతికీ ముస్లిమ్ రాజ్యానికీ మధ్యన జరిగిన ఒడంబడిక దృష్ట్యా తమ ధన, ప్రాణ రక్షణ పట్ల ముస్లిమ్ రాజ్యం పాటించవలసిన మర్యాదను పొందే హక్కును కోల్పోయారు.

43. ఈ ఆయత్ రీత్యా, ముస్లిములతో ఒడంబడిక చేసుకున్న వ్యక్తి లేదా సముదాయం లేదా దేశం తన వాగ్దానాన్ని పాటించక పోయినా లేదా అవకాశం దొరకగానే ముస్లిముల పట్ల అకస్మాత్తుగా ద్రోహానికి పాల్పడే ప్రమాదమున్నా, ముస్లిములు తమకూ వారికీ మధ్య ఒడంబడిక సమసిపోయిందని నిర్ణయించుకోవడం సరికాదు; ఇంకా ఒడంబడిక లేని పరిస్థితుల్లో అవలంబించే వైఖరిని అవలంబించడం ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు. దీనికి భిన్నంగా ముస్లిములు ఇలాంటి పరిస్థితుల్లో ఒడంబడికదారుల పట్ల వ్యతిరేక చర్య తీసుకోవడానికి బదులు, ముందుగా, 'మీకూ మాకూ మధ్య ఇక ఒడంబడిక లేదు' అని ప్రత్యర్థికి స్పష్టంగా తెలిపివెయ్యాలి. తద్వారా ఒడంబడిక రద్దయినట్లు ముస్లిములకు తెలిసినట్లే వారికీ తెలిసిపోతుంది. ఒడంబడిక ఉన్నదన్న అపార్థం మిగులదు. ఈ దైవాదేశానుసారమే ప్రవక్తశ్రీ (స) ఇస్లామ్ ప్రతిపాదించే అంతర్జాతీయ పాలిసీకి శాశ్వత సూత్రంగా ఇలా ప్రకటించారు: "ఒక జాతితో ఒప్పందం చేసుకున్నవారు ఒప్పందం గడువు ముగియక మునుపు ఒప్పందాన్ని రద్దు చేయరాదు. లేకపోతే ఒప్పందంలో సమానత దృష్ట్యా వారి ఒప్పందాన్ని వారికే త్రిప్పిగొట్టాలి". తరువాత ఇదే సూత్రాన్ని మరింత విస్తృత పరచి అన్ని వ్యవహారాల్లోనూ ఒక సామాన్య సూత్రాన్ని నియమించారు. 'నీ పట్ల విద్రోహానికి ఒడిగట్టిన వానిపట్ల నీవూ విద్రోహానికి పాల్పడకు'. ఈ సూత్రం కేవలం ఉపదేశంగా బోధించడానికి, పుస్తకాల శోభగా అలంకారానికి కాదు, క్రియా జీవితంలో దీన్ని పాటించడం జరిగేది. ఒకసారి అమీర్ ముఆవియా (ర) తన పరిపాలనా కాలంలో రోము సరిహద్దుల వద్ద సైన్యాలను మోహరించారు. ఒప్పందం గడువు ముగియగానే రోమను

ప్రాంతం మీద దాడి చెయ్యాలన్నది ఆయన ఆలోచన. కాని ఈ చర్యను, ప్రవక్త సహచరులు 'అమ్ర్ బిన్ అంబస' (ర) ఖండించి నిరసన తెలిపారు. అప్పుడు దైవప్రవక్త (స) నుడివిన ఈ హదీసు వినిపించి ఒప్పందం గడువు లోపల ఈ శత్రువైఖరి నవలంబించడం విద్రోహం అని హెచ్చరించారు. చివరికి అమీర్ ముఆవియా (ర) ఈ సూత్రం ముందు తలవంచవలసి వచ్చింది. సరిహద్దుల వద్ద సైన్యాల మోహరింపును వెంటనే ఉపసంహరించుకున్నారు.

ఏకపక్షంగా ఒప్పందాన్ని భంగపరచడం, యుద్ధప్రకటన చేయకుండానే దాడిచేయడం పురాతన అజ్ఞాన కాలంలోని విధానం. అధునాతన అజ్ఞాన పంథాలోనూ ఆ ఆచారం ఉంది. అతి సమీపకాలంలో జరిగిన సంఘటనల్ని దీనికి ఉదాహరణలుగా గమనించవచ్చు.

రెండవ ప్రపంచయుద్ధంలో రష్యా మీద జర్మని చేసినదాడిని, ఈరాన్‌కు వ్యతిరేకంగా రష్యా, బ్రిటన్‌ల సైనికచర్యను ఈ సందర్భంలో పేర్కొనవచ్చు. ఇలాంటి చర్యలకు సాకులుగా సాధారణంగా ఎన్ని మాటలనయినా చెబుతారు. దాడిని గురించి మొదటే తెలిసినట్లయితే ప్రత్యర్థి జాగ్రత్తపడి ధాటిగా ఎదుర్కొంటాడనీ, మేమలాచెయ్యకపోతే మా ప్రత్యర్థి మాపైన దెబ్బతీసేవాడనీ అంటారు. ఇలాంటి సాకులవల్ల నైతిక బాధ్యతలు తొలగిపోయే మాటయితే ప్రపంచంలో ఏదో ఒక సాకుతో చేయ వీలుకాని అపరాధమే లేదు. ప్రతి దొంగ, ప్రతి దోపిడిదారు, ప్రతి వ్యభిచారి, ప్రతి హంతకుడు, ప్రతి మోసగాడు తన నేరానికి ఇలాంటి 'ఔచిత్యా'న్ని దేన్నయినా మిషగా చూపగలడు. కాని విచిత్రమయిన విషయం ఏమిటంటే ఈ పెద్దలు అంతర్జాతీయ స్థాయిలో జాతులు చేసే ఎన్నో చర్యలు ధర్మసమ్మతమని భావిస్తారు. అవే చర్యలు జాతీయ స్థాయిలో వ్యక్తుల వల్ల జరిగినప్పుడు వాటిని అధర్మమయినవిగా పరిగణిస్తారు.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని తెలుసుకోవడం అవసరం. ప్రత్యర్థికి తెలుపకుండా దాడి జరపడానికి ఇస్లామీయ శాసనం, కేవలం ఒక్క పరిస్థితిలోనే అనుమతినిస్తుంది. ఎదుటి పక్షం బహిరంగంగా ఒప్పందాన్ని భంగపరచి, ఇస్లామీయ రాజ్యానికి వ్యతిరేకంగా అతిస్పష్టమయిన విద్వేషపూర్వక చర్య గైకొంటే అలాంటి సందర్భంలో ఇస్లామీయ రాజ్యం, పైఆయత్ ననుసరించి ఒప్పందం భంగమయిన ప్రకటన చెయ్యనవసరముండదు. ముందుగా తెలియపరచకుండా సైనిక చర్య తీసుకునే అధికారం దానికి ప్రాప్తిస్తుంది. ఇస్లామీయ షరీఅత్‌వేత్తలు ఈ మినహాయింపును దైవ ప్రవక్త (స) చేసిన ఒక చర్య ద్వారా గ్రహించారు. కురైష్ ప్రజలు బనీ ఖుజాఅ వ్యవహారంలో హుదైబియా ఒప్పందాన్ని బహిరంగంగా భంగపరచినప్పుడు, ఆయన (స) వారికి ఒప్పందం ఉల్లంఘనను గురించి నోటీసు ఇచ్చే అవసరం లేదని భావించారు. ముందుగా తెలుపకుండానే మక్కా యాత్రకు బయల్దేరారు. ఆయితే ఒక ముస్లిమ్ రాజ్యం ఈ మినహాయింపు ద్వారా ప్రయోజనం పొందగోరితే, ప్రవక్తశ్రీ (స) ఈ చర్యగైకొన్నప్పటి పరిస్థితులన్నీ దాని ముందుండాలి. అప్పుడే ఆయన్ని పూర్తిగా అనుసరించినట్లవుతుంది. అంతేకాని ఏదో తమకు లాభకరించే అంశాన్ని మాత్రమే అనుసరించడం భావ్యం కాదు. హదీసు గ్రంథాలు, ప్రవక్తశ్రీ (స) జీవిత చరిత్ర గ్రంథాల ద్వారా రుజువయ్యే విషయం ఇది:

మొదటిది, కురైష్ చేసిన ఉల్లంఘన చాలా స్పష్టమయింది. అది ఒప్పందాన్ని భంగపరచిందనడంలో ఎవరికీ ఎలాంటి అనుమానం లేదు. స్వయంగా కురైష్ ప్రజలు కూడా నిజంగానే ఒప్పందం ఉల్లంఘన జరిగిందని ఒప్పుకున్నారు. వారు స్వయాన ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి అబూసుఫ్యాన్‌ని మదీనాకు పంపారు. అంటే వారి దృష్టిలోనూ ఒప్పందం భంగపడిందనే భావించాలన్నమాట. అయినా ఒప్పందాన్ని భంగపరచిన జాతి తాను ఒప్పందాన్ని భంగపరచినట్లు అంగీకరించవలసిన అవసరం ఉండదు. ఇంతకూ ఒప్పందం భంగపాటు మాత్రం స్పష్టంగా జరగాలి, అందులో ఎలాంటి అనుమానం మిగులరాదు.

రెండవది, కురైషీల పక్షాన ఒప్పందం భంగమయిన తరువాత, ప్రవక్త మహనీయులు (స) వారి ఈ ఉల్లంఘన తరువాత కూడా వారిని ఒప్పందమున్న జాతిగా భావిస్తున్నట్లు, వారితో ఒప్పందపు సంబంధాలు కలిగి ఉన్నట్లు అనుమానం కలిగే ఏ చర్య కూడా తన పక్షంగా విశదంగానో, సూచనప్రాయంగానో, సంకేత ప్రాయంగానో తీసుకోలేదు. ఉల్లేఖనాలన్నీ ఏకగ్రీవంగా తెలిపే దాన్నిబట్టి, అబూసుఫ్యాన్ మదీనా వచ్చి, ఒప్పందాన్ని తిరిగి పునరుద్ధరించాలని అభ్యర్థించినప్పుడు ఆయన దానికి సమ్మతించలేదు.

మూడవది, కురైష్‌కు వ్యతిరేకంగా సైనిక చర్య ఆయనే స్వయంగా తన పక్షంగా తీసుకున్నారు, అది బహిరంగంగా తీసుకున్నారు. ఆయన వైఖరిలో ఛాయామాత్రంగా కూడా వంచన కానరాదు,

وَاِنْ جَنَحُوْا لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا وَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝ وَاِنْ
يُّرِيْدُوْٓا اَنْ يَّخْدَعُوْكَ فَاِنَّ حَسْبَكَ اللّٰهُ ۭ هُوَ الَّذِيْٓ اَيَّدَكَ بِنَصْرِهٖ وَبِالْمُؤْمِنِيْنَ ۝ وَاَلَّفَ
بَيْنَ قُلُوْبِهِمْ ۭ لَوْ اَنْفَقْتَ مَا فِي الْاَرْضِ جَمِيْعًا مَّآ اَلَّفْتَ بَيْنَ قُلُوْبِهِمْ وَلٰكِنَّ اللّٰهَ اَلَّفَ
بَيْنَهُمْ ۭ اِنَّهٗ عَزِيْزٌ حَكِيْمٌ ۝ يٰٓاَيُّهَا النَّبِيُّ حَسْبُكَ اللّٰهُ وَمَنِ اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝ ع

61 - 64 ప్రవక్తా, వైరులు సయోధ్యకు, శాంతికి సిద్ధపడితే నీవు కూడా దానికి సమ్మతించు, అల్లాహ్‌ను నమ్ము, నిస్సందేహంగా సర్వం వినేవాడు, సమస్తం తెలిసినవాడు ఆయనే. ఒకవేళ వారు నిన్ను మోసపుచ్చాలని అనుకుంటే నీకు ఒక్క అల్లాహ్ చాలు.[45] ఆయనే కదా తన సహాయంతోనూ. విశ్వాసుల ద్వారానూ నీకు తోడ్పడినవాడు, విశ్వాసుల అంతర్యాలను పరస్పరం అనురాగ భరితం చేసినవాడూ ఆయనేగా. నీవు భూమండలంలోని సంపదనంతా ఖర్చు పెట్టినా వీరి హృదయాలలో ప్రేమను సృష్టించలేకపోయేవాడివి, కాని వీరి హృదయాలను సన్నిహితం చెయ్యడం అల్లాహ్‌కే సాధ్యమయింది.[46] నిజానికి ఆయన మహామహిమాన్వితుడు, పరమ వివేచనా ధురంధరుడు. ప్రవక్తా, నీ కొరకు, నీ అనుయాయులయిన విశ్వాసుల కొరకు కేవలం అల్లాహ్ ఒక్కడే చాలు. (ع8)

బయటికి సంధి చేసుకున్నట్లు కనిపిస్తూ లోలోనే యుద్ధ సన్నాహాలు చేసే ఏ విధానమూ అగుపడదు.

ఈ వ్యవహారంలో ప్రవక్త మహనీయుని ఆదర్శనీయ విధానం ఇదే. కనుక పైన ఉదాహరించిన ఆయత్‌లోని సాధారణ ఆదేశానికి భిన్నంగా ఏదయినా చర్య తీసుకునే అవకాశముంటే అది అలాంటి ప్రత్యేక పరిస్థితుల్లోనే సాధ్యం. అదీ ప్రవక్తశ్రీ (స) అనుసరించిన ఇలాంటి అతిసాధారణ సౌజన్యశీల విధానంలోనే సాధ్యం!

పైగా ఒప్పందం చేసుకున్న ఒక జాతితో ఇస్లామీయ రాజ్యం ఏదయినా వివాదంలో పడితే, పరస్పరం సంప్రతింపుల ద్వారానో, అంతర్జాతీయ మధ్యవర్తిత్వం ద్వారానో ఆ వివాదం పరిష్కారం కాకపోతే లేదా ఎదుటి పక్షం దాన్ని శక్తినుపయోగించి పరిష్కరించదలిస్తే ఇస్లామీయ రాజ్యం ఆ విషయంలో బలాన్నుపయోగించడం ధర్మసమ్మతమే. కాని పైన పేర్కొన్న ఆయత్ రీత్యా ఇస్లామీయ రాజ్యం మీద ఒక నైతిక బాధ్యత ఉంటుంది. బలాన్నుపయోగించడం స్పష్టమయిన ప్రకటన ద్వారా, బాహాటంగా జరగాలి. దొంగచాటుగా సైనిక చర్యలు గైకొనడం, వాటిని ఒప్పుకోక పోవడం అనైతిక విధానం. ఇస్లామ్ బోధనలు దీన్ని సమ్మతించవు.

44. భావమేమంటే, మీవద్ద యుద్ధ సామగ్రి, స్థిరస్థాయిసేన (Standing Army) సతతం సిద్ధంగా ఉండాలి. అప్పుడే అవసర మేర్పడినప్పుడు అప్పటికప్పుడు సైనిక చర్య గైకొనడం సాధ్యమవు తుంది. అలాకాకపోతే ప్రమాదం ముంచుకువచ్చినప్పుడు ఆదరాబాదరాగా, తొందరలో స్వచ్ఛంద సైన్యాన్నీ, ఆయుధాలను, ఇతర యుద్ధసామగ్రిని ప్రోగుచేసే ప్రయత్నం చేసుకుంటూ ఉన్నట్లయితే, ఇదంతా సిద్ధం అయ్యేలోపున శత్రువు తన పని ముగించుకుపోవడం జరగవచ్చు.

45. అంటే అంతర్జాతీయ వ్యవహారాలలో మీ పాలిసీ పిరికి తనాన్ని సూచించరాదు. దైవంపైన భారం మోపి, దాన్ని ధైర్య, శౌర్య, సాహసోపేతమయినదిగా రూపొందించాలి. శత్రువు సంధి సంప్రతింపుల్ని కోరితే మొగమాటం లేకుండా దానికి సిద్ధపడాలి, సయోధ్యకు చెయ్యి చాపేందుకు, ఎదుటి వర్గంలో చిత్తశుద్ధిలేదని, వారు మోసపుచ్చే బుద్ధితో ముందుకువస్తున్నారని తిరస్కరించ రాదు. ఒకరి మనసులోని మాట, సంకల్పం ఖచ్చితంగా తెలుసుకోలేము. ఎదుటి వర్గంవారు నిజంగానే సంధిని కోరు

يَاَيُّهَا النَّبِيُّ حَرِّضِ الْمُؤْمِنِيْنَ عَلَى الْقِتَالِ ۭ اِنْ يَّكُنْ مِّنْكُمْ عِشْرُوْنَ صٰبِرُوْنَ يَغْلِبُوْا مِائَتَيْنِ ۚ وَاِنْ يَّكُنْ مِّنْكُمْ مِّائَةٌ يَّغْلِبُوْٓا اَلْفًا مِّنَ الَّذِيْنَ كَفَرُوْا بِاَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُوْنَ ۝ اَلْـٰٔنَ خَفَّفَ اللّٰهُ عَنْكُمْ وَعَلِمَ اَنَّ فِيْكُمْ ضَعْفًا ۭ فَاِنْ يَّكُنْ مِّنْكُمْ مِّائَةٌ صَابِرَةٌ يَّغْلِبُوْا مِائَتَيْنِ ۚ وَاِنْ يَّكُنْ مِّنْكُمْ اَلْفٌ يَّغْلِبُوْٓا اَلْفَيْنِ بِاِذْنِ اللّٰهِ ۭ وَاللّٰهُ مَعَ الصّٰبِرِيْنَ ۝

65 – 66 ప్రవక్తా, విశ్వాసులను యుద్ధానికి ప్రేరేపించు. మీలో ఇరువయి మంది స్థయిర్యశీలురుంటే రెండు వందల మందిని లోబరచుకోగలరు. మరి వంద మంది ఇలాంటి వారుంటే సత్యతిరస్కారులయిన వెయ్యిమందినీ వశపరచుకోగలరు. ఎందుకంటే ఆ జనం అవగాహనాశూన్యులయినవారు.[47] సరే, ఇప్పుడు అల్లాహ్ మీ భారాన్ని తగ్గించాడు, మీలో ఇంకా బలహీనత ఉన్నట్లు ఆయనకు తెలిసిపోయింది. కనుక మీలో వందమంది స్థిరచిత్తులయిన వారుంటే వారు రెండు వందల మంది మీద, వెయ్యి మంది ఇలాంటివారుంటే రెండువేల మంది మీద దైవాజ్ఞతో ఆధిక్యతను సాధించగలరు.[48] అల్లాహ్ సహనస్థయిర్యాలు చూపేవారి పక్షాన్నే ఉంటాడు.

కుంటూ ఉంటే అనవసరంగా వారి బుద్ధిని శంకించి, రక్తపాతాన్ని ఎందుకు పొడిగించాలి? కాని ఒకవేళ వారు వంచించే బుద్ధితో వస్తే మీరు మటుకు దైవంపైన భారంమోపి సాహసోపేతంగా వ్యవహరించాలి. సంధి కొరకు చాచిన చెయ్యికి సమాధానంగా మీరున్నూ చెయ్యిచాపండి. అప్పుడు మీ నైతిక ఆధిక్యత రుజువవుతుంది. అలాగే పోరాడటానికి ఎత్తే చెయ్యిని మీ చేతిబలంతో తెగ్గొట్టండి, మోసకారి అయిన జాతి ఏదీ మిమ్మల్ని మెత్తని మేతగా భావించకుండా ఉంటుంది.

46. ఒక విషయాన్ని ఇక్కడ సూచనప్రాయంగా తెలుపడం జరిగింది. విశ్వసించిన అరబ్బు తెగల మధ్య అల్లాహ్ ఏర్పరచిన సోదర భావం, ప్రేమానురాగాల ప్రస్తావన ఇది. వీటి ద్వారా వారందరూ ఒక పటిష్ఠమయిన సంఘంగా ఏర్పడ్డారు. నిజానికి ఈ సంఘటిత వర్గంలో, శతాబ్దులుగా వైషమ్యాలు కొనసాగుతున్న విభిన్న తెగల నుండి వచ్చిన వ్యక్తులున్నారు. దేవుని ఈ అనుగ్రహం ప్రత్యేకంగా అందరికన్నా, 'ఔస్', 'ఖజ్‌రజ్' తెగల విషయంలో కొట్టవచ్చినట్లు కానవచ్చింది. ఈ రెండు తెగలవారు రెండేళ్ల క్రితం వరకు ఒకరి రక్తాన్ని మరొకరు కళ్ళ చూడాలని పరితపించే వారు. ప్రఖ్యాత 'బుఆస్' యుద్ధం జరిగి ఇంకా ఎన్నో రోజులు గడవలేదు. అందులో ఔస్, ఖజ్రజ్‌ని; ఖజ్‌రజ్, ఔస్‌ని భూమండలం నుండి తుడిచి పెట్టాలని సంకల్పించుకున్నాయి. ఇలాంటి తీవ్రమయిన శత్రుత్వాన్ని మూడేళ్ళలోపున ప్రగాఢ మైత్రిగా, సోదరభావంగా మార్చివేయడం, విద్వేషించుకునే వారిని కలిపి ఒక కంచుకోట నిర్మించడం నిస్సందేహంగా మానవ శక్తికి మించిన విషయం. అది ప్రవక్త మహనీయుని కాలం నాటి ఇస్లామీయ సంఘంలో సాధించ వీలయింది. ప్రాపంచిక సాధనాసంపత్తితో ఈ ఘనకార్యం సాధ్యమయ్యేది కాదు. కాగా, దైవం చెప్పేది, మా సహాయసహకారాలు ఇదంతా చేసి చూపించగా ఇక మీదట కూడా మీ చూపు ప్రాపంచిక సాధనా సంపత్తి మీద కాక, దేవుని సహాయం మీదనే నిలవాలి. ఏ పని అయినా దాని వల్లనే సాధ్యపడుతుంది.

47. ఆధునిక పరిభాషలో నైతిక శక్తి (Morale) అనే దాన్ని అల్లాహ్ అవగాహన, తెలివితేటలు (Understanding)గా అభివర్ణించాడు. ఈ పదం నిర్దిష్ట భావ వ్యక్తీకరణకు ఆధునిక పదం కన్నా అధికంగా సశాస్త్రీయమయింది. తన ధ్యేయంపట్ల సరయిన అవగాహనగల వ్యక్తి, తొందరపడకుండా బాగా ఆలోచించి మరీ పోరాడుతున్న వ్యక్తి, తాను ప్రాణాలొడ్డి దేనికోసం పోరాడుతున్నాడో అది తన వ్యక్తిగత జీవితం కన్నా విలువయిందని, అది కోల్పోతే బ్రతుకుకే విలువ లేదని పోరాడే వ్యక్తి, చైతన్య శూన్యుడయి పోరాడే వ్యక్తి కన్నా ఎన్నో రెట్లు అధికంగా శక్తి కలిగి ఉంటాడు. శారీరకంగా ఇద్దరి మధ్య పెద్ద వ్యత్యాసం లేకపోయినప్పటికీ ఈ మానసిక భావనా

مَا كَانَ لِنَبِيٍّ اَنْ يَّكُوْنَ لَهٗٓ اَسْرٰى حَتّٰى يُثْخِنَ فِى الْاَرْضِ ۭ تُرِيْدُوْنَ عَرَضَ الدُّنْيَا ۡ وَاللّٰهُ يُرِيْدُ الْاٰخِرَةَ ۭ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ۝ لَوْلَا كِتٰبٌ مِّنَ اللّٰهِ سَبَقَ لَمَسَّكُمْ فِيْمَآ اَخَذْتُمْ عَذَابٌ عَظِيْمٌ ۝ فَكُلُوْا مِمَّا غَنِمْتُمْ حَلٰلًا طَيِّبًا ۠ وَّاتَّقُوا اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ ع ۹

67 – 69 శత్రువుల్ని నేల మీద బాగా అణగద్రొక్కనంతవరకు ఒక ప్రవక్త వద్ద ఖైదీలు పట్టుబడటం అతనికి శోభించదు. మీరు ప్రాపంచిక ప్రయోజనాలు కోరుకుంటున్నారు, వాస్తవానికి అల్లాహ్ దృష్టిలోనయితే పరలోకముంది; అల్లాహ్ సర్వాధికుడు, వివేచనాశీలుడు. అల్లాహ్ వద్ద ముందే గ్రంథస్థమయి ఉండకపోతే మీరు తీసుకున్న దానికి శాస్తిగా మీకు పెద్ద శిక్ష విధించబడేది. ఇప్పుడు, మీరు సాధించుకున్న ధనమేదయితే ఉందో దాన్ని తినండి, అది ధర్మసమ్మతమయిందీ, పరిశుద్ధమయింది కూడా; అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి.[49] నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు కూడా. (ఆ)

వ్యత్యాసం శక్తిలో తారతమ్యానికి కారణమవుతుంది. పోతే వాస్తవికతా చేతన ఉన్న వ్యక్తి, తన అస్తిత్వాన్నీ, దైవంతో తన సంబంధాన్నీ, ప్రపంచ జీవితంలోని యదార్థాన్నీ, మృత్యువులోని యదార్థాన్నీ, మరణానంతర జీవితం యదార్థాన్నీ బాగా ఎరిగిన వ్యక్తి, సత్య అసత్యాల వ్యత్యాసం, సత్యం అధిక్యత పొందడం వల్ల కలిగే పరిణామాలు కూడా సరయిన విధంగా అవగతం చేసుకున్న వ్యక్తి – ఇలాంటి వ్యక్తి శక్తి స్థాయిని ఎవరూ అందుకోలేరు. జాతీయతను, దేశభక్తిని, వర్గపోరాటాన్ని చేతనలో నింపుకుని యుద్ధమైదానంలోకి వచ్చిన వారు కూడా ఈ శక్తి స్థాయిని అందుకోలేరు. అందువల్లనే బుద్ధీజ్ఞానాలు, అవగాహన గల విశ్వాసీ అవిశ్వాసుల మధ్య చేతన అచేతనల కారణంగా సహజంగానే ఒకటీ పదుల నిష్పత్తిలో తేడా ఉంటుంది. అయితే ఈ నిష్పత్తి కేవలం అవగాహన వల్ల ఏర్పడదు, దానితోపాటు సహన స్థయిర్యాలు కూడా అనివార్య గుణాలుగా ఉండాలి.

48. మునుపు ఒకటికి పది అనే నిష్పత్తి నిర్ణయిస్తే నేడు మీలో బలహీనత ఏర్పడినందున ఒకటికి రెండు నిష్పత్తిని నిర్ణయించడం జరిగిందని దీని భావం కాదు. అసలు భావం, 'సూత్ర ప్రాయంగా, ప్రామాణికంగానయితే విశ్వాసులూ తిరస్కారుల మధ్య ఒకటికి పది అనే నిష్పత్తియే సరయినది. కాని ఇంకా మీ నైతిక శిక్షణ పూర్తికాకపోవడం చేత, ఇంకా మీ చేతన, మీ బుద్ధి కుశలతల ప్రమాణం, ప్రాజ్ఞతా స్థాయికి చేరకపోవడం చేత ప్రస్తుతానికి నిష్పత్తిని తగ్గించి రెండింతల శక్తిని మార్కొనాలని మిమ్మల్ని కోరడం జరుగుతోంది. దీనికి మీలో జంకుగొంకు జనించరాదు' అన్నది. ఇది హి.శ. 2వ సంవత్సరం ఇస్తున్న ఆదేశమని మరువరాదు. ఆనాటి ముస్లిములో అప్పుడప్పుడే ఇస్లామ్ మార్గాన ప్రవేశించినవారు అధికం. వారి శిక్షణ ఇంకా ప్రారంభదశలోనే ఉంది. తరువాత వారంతా మహనీయ ముహమ్మద్(స) మార్గదర్శకత్వంలో పరిపక్వతకు చేరుకున్నప్పుడు నిజంగానే వారికీ తిరస్కారులకీ మధ్య ఒకటికి పది నిష్పత్తి ఏర్పడింది. తదనుగుణంగా ప్రవక్తశ్రీ(స) చివరి దశలోనూ సన్మార్గగాములయిన ఖలీఫాల కాలం లోనూ, జరిగిన పోరాటాలను పరిశీలిస్తే అనేక పర్యాయాలు దీని ప్రత్యక్ష అనుభవం కలిగినట్లు ద్యోతకమవుతుంది.

49. ఈ ఆయత్‌ని వ్యాఖ్యానిస్తూ వ్యాఖ్యాతలు అనేక భాష్యాలు చెప్పారు. వాటికి వారు ఉటంకించిన ఉల్లేఖనాల వల్ల తెలిసే విషయం ఇది: బద్ర్ యుద్ధంలో పట్టుబడిన కురైష్ ప్రజల పట్ల ఎలా వ్యవహరించాలి అనే విషయం ఆ తరువాత చర్చకు వచ్చింది. పరిహారం తీసుకుని వారిని వదలివెయ్యాలన్నది హజ్రత్ అబూబక్ర్ సలహా అయితే హజ్రత్ ఉమర్ మటుకు వారిని హతమార్చాలని సలహా ఇచ్చారు. ప్రవక్త మహనీయులు (స) హజ్రత్ అబూ బక్ర్ సలహాను స్వీకరించి పరిహారం విషయాన్ని నిర్ణయించారు. దాని మీదట దైవం ఆగ్రహించి ఈ ఆయత్‌లను అవతరింపజేశాడు. కాని వ్యాఖ్యాతలు ఆయత్‌లోని "అల్లాహ్ గ్రంథంలో ముందే వ్రాసి ఉండకపోతే" అనే భాగానికి

يَاَيُّهَا النَّبِيُّ قُلْ لِّمَنْ فِيْٓ اَيْدِيْكُمْ مِّنَ الْاَسْرٰٓى ۙ اِنْ يَّعْلَمِ اللّٰهُ فِيْ قُلُوْبِكُمْ خَيْرًا يُّؤْتِكُمْ خَيْرًا مِّمَّآ اُخِذَ مِنْكُمْ وَيَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ وَاِنْ يُّرِيْدُوْا خِيَانَتَكَ فَقَدْ خَانُوا اللّٰهَ مِنْ قَبْلُ فَاَمْكَنَ مِنْهُمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝

70 – 71 ప్రవక్తా, నీ అధీనంలో ఉన్న ఖైదీలకు చెప్పివెయ్యి, 'మీ ఆంతర్యాల్లో ఏదయినా శుభం ఉన్నట్లు అల్లాహ్‌కు తెలిసినట్లయితే, మీ నుండి తీసుకున్నదాని కన్నా ఎంతో అధికంగా మీకు ప్రసాదిస్తాడు, మీ తప్పుల్ని మన్నిస్తాడు; అల్లాహ్ క్షమాశీలి, దయానిధి.' కాని ఒకవేళ వారు నీపట్ల ద్రోహం తలపెట్టినట్లయితే – లోగడ వారు దైవం పట్ల ద్రోహం చేసినవారే, దానికి శిక్షగానే వారు నీ అధీనంలోకి వచ్చారు కూడా – అల్లాహ్ సర్వమూ తెలిసినవాడు, వివేచనాపరుడు.

సహేతుకమయిన భాష్యం చెప్పలేకపోయారు. దీని భావం, 'దైవం నిర్ణయించిన విధి' అనీ, లేదా 'దైవం ముందుగానే, ముస్లిములకు యుద్ధప్రాప్తిని ధర్మసమ్మతం చెయ్యాలని నిర్ణయించుకున్న విషయం ప్రస్తావించబడిందనీ' అంటున్నారు. షరీఅత్ ఆదేశాన్ని అందజేసే దైవవాణి (వహి) ద్వారా దేన్నయినా అనుమతించ నంతవరకు దాన్ని గ్రహించడం ధర్మ సమ్మతం కాజాలదు. అలాంటి పరిస్థితిలో దైవప్రవక్తతోపాటు మొత్తం ఇస్లామీయ సముదాయం, ఈ భాష్యం ప్రకారం, నేరం చేసినట్లు పరిగణించవలసి వస్తుంది. ఇలాంటి భాష్యాన్ని ఒక్క ఆధారంతో దొరకిన ఉల్లేఖనాన్ని నమ్మి స్వీకరించడం చాలా తీవ్రమయిన విషయం.

నా దృష్టిలో ఈ ఆయత్‌కు సరయిన వ్యాఖ్యానం ఇది: బద్ర్ యుద్ధానికి ముందు 'ముహమ్మద్' సూరాలో యుద్ధానికి సంబంధించిన తొలి ఆదేశాలు వచ్చాయి: "కాగా ఈ తిరస్కారుల్ని మీరు మార్కొన్నప్పుడు మీరు చేయవలసిన తొలి పని మెడలు నరకడం, అలా కడకు మీరు వారిని బాగా అణచివేసినప్పుడే ఖైదీలను గట్టిగా బంధించండి. ఆ తరువాత (మీకు అధికారం ఉంది) ఉపకారం చేసినా, పరిహార వ్యవహారం చేసినా సరే, యుద్ధం దాని అస్త్రశస్త్రాలు పడవేసే వరకు." (47:4) వాటిలో యుద్ధఖైదీల నుండి పరిహారం గ్రహించే అనుమతి అయితే ఉంది కాని దానికి ఒక షరతు విధించబడింది. ముందు శత్రు బలాన్ని బాగా అణగ్గొట్టాలని ఆ తరువాతనే ఖైదీలను పట్టుకునే ప్రయత్నాలు చెయ్యాలని చెప్పడం జరిగింది. ఆ ఆదేశానికను గుణంగా ముస్లిములు బద్ర్‌లో ఖైదీలను పట్టుకోవడం, ఆ తరువాత వారి నుండి పరిహారం గ్రహించడం అంతా ఆ అనుమతి కనుగుణంగానే సాగింది. కాని 'శత్రు బలాన్ని అణగ్గొట్టే' ముఖ్యమయిన షరతును నెరవేర్చడంలో లోపం వల్ల తప్పు జరిగింది. యుద్ధంలో కురైష్ సేనలు వెనుతిరిగి పారిపోయి నప్పుడు ముస్లిముల ఒక పెద్ద వర్గం యుద్ధప్రాప్తిని ప్రోగు చెయ్యడంలోనూ తిరస్కారుల్ని పట్టి బంధించడంలోనూ నిమగ్నమయింది. శత్రువును వెంబడించి కొంత దూరం వరకు పారదోలిన వారు చాలా తక్కువ మంది. అలా కాక ముస్లిములు బలాన్నంతా ఉపయోగించి వారిని వెంబడించి ఉంటే కురైష్ బలం ఆ రోజే అంతమయిపోయేది. ఈ తప్పిదానికే అల్లాహ్ ఆగ్రహిస్తున్నాడు ఇక్కడ. ఈ ఆగ్రహం దైవప్రవక్త (స) మీద కాదు, ముస్లిముల మీద. ఈ దైవాదేశానికి ఉద్దేశ్యం, "మీరింకా ప్రవక్త ధ్యేయాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేదు. పరిహారాలు, యుద్ధ ప్రాప్తులు పరిగ్రహించి ఖజానాలు నింపడం ప్రవక్త అసలు పని కాదు. ఆయన ధ్యేయంతో ప్రత్యక్ష సంబంధం గల అంశం, తిరస్కార శక్తి భంగపడటం. కాని ప్రపంచలాలస మాటిమాటికీ మీమీద ఆవహిస్తూ ఉంది. ముందేమో శత్రు సైన్యాన్ని ఎదుర్కోవడానికి బదులు వాణిజ్య బృందంపైన దాడి చెయ్యాలని అనుకున్నారు. ఆ తరువాత శత్రుబలాన్ని అణగ్గొట్టడానికి బదులు యుద్ధ ప్రాప్తిని పోగుచెయ్యడంలోనూ, ఖైదీలను పట్టి బంధించడంలోనూ నిమగ్నులయ్యారు. ఇప్పుడేమో యుద్ధ ప్రాప్తి పట్ల వాదులాటకు దిగారు. మేము పరిహారం తీసుకునే అనుమతి ముందే ఇచ్చి ఉండకపోతే మీ ఈ చర్యకు మిమ్మల్ని కఠినంగా శిక్షించేవారము. సరే, మీరు పొందిన దాన్నయితే తినండి, కాని భావిలో దైవం దృష్టిలో అఖిలషణీయంకాని వైఖరికి దూరంగా మెలగండి." నేను ఈ అభిప్రాయానికి వచ్చిన తరువాత ఇమామ్

اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَهَاجَرُوْا وَجٰهَدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَالَّذِيْنَ اٰوَوْا وَّنَصَرُوْٓا اُولٰٓئِكَ بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ ۭ وَالَّذِيْنَ اٰمَنُوْا وَلَمْ يُهَاجِرُوْا مَا لَكُمْ مِّنْ وَّلَايَتِهِمْ مِّنْ شَيْءٍ حَتّٰى يُهَاجِرُوْا ۚ وَاِنِ اسْتَنْصَرُوْكُمْ فِي الدِّيْنِ فَعَلَيْكُمُ النَّصْرُ اِلَّا عَلٰي قَوْمٍ بَيْنَكُمْ وَبَيْنَهُمْ مِّيْثَاقٌ ۭ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝

72 - 73 విశ్వాసం స్వీకరించి, హిజ్రత్ చేసి, అల్లాహ్ మార్గాన తమ ధన ప్రాణాలొడ్డి పోరు సలిపిన వారు, అలాగే హిజ్రత్ చేసిన వారికి స్థానం కల్పించి సహాయ పడినవారు – వీరే వాస్తవంగా ఒకరికొకరు సన్నిహిత మిత్రులు. పోతే, విశ్వసించినప్పటికీ హిజ్రత్ చేసి ఇంకా దారుల్ ఇస్లామ్ లోకి రాని వారి విషయమయితే, వారు హిజ్రత్ చేసి వచ్చి చేరనంతవరకు వారితో మీకు ఏ సన్నిహిత మైత్రీ సంబంధం ఏర్పడదు.[50] అయితే వారు ధార్మిక విషయాల్లో మీ సహాయాన్ని అర్థిస్తే వారికి తోడ్పడటం మీ విధి – ఇంతకు మీరు ఒప్పందం చేసుకున్న జాతికి దేనికి విరుద్ధం గానూ (ఈ సహాయం సంభవం కాదు.)[51] మీరు చేసేదేదో అంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు.

జస్సాస్ గ్రంథం 'అహ్‌కామిల్ ఖుర్‌ఆన్'లో, ఇమామ్ గారు కూడా ఈ భాష్యాన్ని గణనీయంగా భావించారని చూసి నాకు మరింత తృప్తికలిగింది. తరువాత ఇబ్ను హిష్షామ్ విరచిత ప్రవక్త చరిత్రలో ఒక ఉల్లేఖనం చూశాను. ఇస్లామ్ యోధులు యుద్ధ ప్రాప్తిని ప్రోగు చేస్తూ తిరస్కారుల్ని పట్టి బంధిస్తున్నప్పుడు, హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ ముఖం మీద అసహన భావాలు ప్రవక్త మహనీయులు గమనించారు. ప్రవక్తశ్రీ ఆయన్ని, 'సఅద్, వీళ్ళ ఈ పని నీకు నచ్చనట్టుగా అగుపిస్తోంది' అని అడిగారు. దానికి ఆయన, 'అవును దైవప్రవక్తా; ఇది బహుదైవారాధకులకు దైవం ఓటమినిచ్చిన మొదటి సంఘటన; ఈ సందర్భంలో వారిని ఖైదీలుగా చేసి వారి ప్రాణాలు కాపాడడం కన్నా వారిని పూర్తిగా అణచివేస్తే బాగుండేది.' (రెండవ సంపుటం, 280, 281వ పేజీలు)

50. ఈ ఆయత్ ఇస్లామీయ రాజ్యాంగ శాసనంలోని ముఖ్య మయిన అధికరణ. ఇందులో ఒక సూత్రం తెలుపడం జరిగింది. 'విలాయత్' (రక్షణాబాధ్యతగల మైత్రీ అనుబంధం)కు సంబం ధించిన అధికరణ ఇది. దీని ప్రకారం ఈ సంబంధం కేవలం దారుల్ ఇస్లామ్ (ఇస్లామీయ రాజ్యం) పౌరులయిన ముస్లిముల మధ్య ఏర్పడుతుంది, లేదా బయటి నుండి వచ్చిన వారయితే హిజ్రత్ చేసి వలస వచ్చేసిన వారయి ఉండాలి. పోతే, ఇస్లామీయ రాజ్య పరిధులకు ఆవల ఉన్న ముస్లిములతో ధార్మిక సోదర భావమయితే తప్పక ఉంటుంది. కాని 'విలాయత్' సంబంధం మటుకు ఏర్పడదు. అలాగే హిజ్రత్ చేసి వచ్చేసినవారు కాక కేవలం ఇస్లామేతర రాజ్యం పౌరులుగా మాత్రమే ఇస్లామీయ రాజ్యం (దారుల్ ఇస్లామ్)లోకి వచ్చిన వారితోనూ ఈ విలాయత్ సంబంధం నెలకొనదు. 'విలాయత్' అనే పదం అరబీలో సమర్థన, సహాయం, సహకారం, వెన్నుదన్ను, మైత్రి, బంధుత్వం, సంరక్షణ, ఇంకా ఇలాంటి సమానార్థకాలయిన భావంలో ప్రయోగించ బడుతుంది. ఈ ఆయత్ సందర్భాన్ని బట్టి చూస్తే స్పష్టంగా దీని ఉద్దేశ్యం ఒక ప్రత్యేకమయిన రాజకీయ సంబంధం. అది ఒక రాజ్యం, దాని ప్రజల పట్ల లేదా ప్రజలు తమ రాజ్యం పట్ల కలిగి ఉండే, పౌరులు పరస్పరం తమ మధ్య కలిగి ఉండే సంబంధం.

ఈ ఆయత్ కనుగుణంగా "రాజ్యాంగ బద్ధమయిన, రాజకీయ మయిన" విలాయత్ ఇస్లామీయ రాజ్య నైసర్గిక సరిహద్దులకే పరిమితం. ఈ పరిధులకు ఆవల ఉండే ముస్లిములను ఈ ఆయత్ ఇలాంటి సంబంధానికి దూరం చేస్తుంది. ఈ విలాయత్ లేకపోవడం చేత అనేక శాసనపరమయిన విస్తృత పరిణామాలు ముందుకు వస్తాయి. వాటిని వివరించే అవకాశం ప్రస్తుతం లేదు. ఉదాహరణకు ఒక సూచన సరిపోతుందని అనుకుంటు

وَالَّذِيْنَ كَفَرُوْا بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ ۭ اِلَّا تَفْعَلُوْهُ تَكُنْ فِتْنَةٌ فِي الْاَرْضِ
وَفَسَادٌ كَبِيْرٌ ۝ وَالَّذِيْنَ اٰمَنُوْا وَهَاجَرُوْا وَجٰهَدُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ
وَالَّذِيْنَ اٰوَوْا وَّنَصَرُوْٓا اُولٰۗىِٕكَ هُمُ الْمُؤْمِنُوْنَ حَقًّا ۭ لَهُمْ مَّغْفِرَةٌ وَّرِزْقٌ
كَرِيْمٌ ۝ وَالَّذِيْنَ اٰمَنُوْا مِنْۢ بَعْدُ وَهَاجَرُوْا وَجٰهَدُوْا مَعَكُمْ فَاُولٰۗىِٕكَ مِنْكُمْ ۭ
وَاُولُوا الْاَرْحَامِ بَعْضُهُمْ اَوْلٰى بِبَعْضٍ فِيْ كِتٰبِ اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝ ع 10

సత్య తిరస్కారులయిన వారు పరస్పరం సహాయాన్ని అందజేసుకుంటూ ఉంటారు. మీరు ఒకవేళ ఇలా వ్యవహరించకపోతే భువిలో కలతలు (చెలరేగుతాయి), మహా కల్లోలం ఉత్పన్నమవుతుంది.[52]

74 - 75 విశ్వసించిన వారు, దైవ మార్గంలో ఇల్లూ వాకిలీ వదలి అవిరళ కృషి సలిపిన వారు, ఇంకా వీరికి ఆవాసం కల్పించి సహాయపడినవారు – వీరే నిజమయిన విశ్వాసులు. వీరికి వారి తప్పులకు క్షమాభిక్ష ఉంది, అత్యుత్తమ జీవికా ఉంది. ఇక, ఆ తరువాత విశ్వసించి హిజ్రత్ చేసి వచ్చేసి, మీతోపాటు కృషిలో పాల్గొంటున్నవారు – వారున్నూ మీలోని వారే. కాని దైవ గ్రంథం ప్రకారం రక్త సంబంధీకులు ఒకరి పట్ల మరొకరు అత్యధికంగా హక్కుగలవారు,[53] నిస్సందేహంగా అల్లాహ్‌కు ప్రతి విషయమూ బాగా తెలుసు. ع 10

న్నాము. ఈ 'విలాయత్' లేకపోవడం చేత ఇస్లామీయ రాజ్యం లోని ముస్లిములు, ఇస్లామేతర రాజ్యంలోని ముస్లిములు పరస్పరం వారసులు కాలేరు. ఒకరికొకరు చట్టం రీత్యా సంరక్షకులు (Guardians) కాలేరు. పరస్పరం పెళ్ళిళ్ళు చేసుకోలేరు. ఇస్లామీయ రాజ్యం, తన పాలనా వ్యవస్థలో, ఇస్లామేతర రాజ్యపౌరసత్వం వదలని వ్యక్తికి బాధ్యతాయుతమయిన పదవి నివ్వజాలదు. ఇంతేకాకుండా ఈ ఆయత్ వల్ల ఇస్లామీయ రాజ్య విదేశాంగ రాజకీయాలు సయితం ప్రభావితమవుతాయి. దీని ప్రకారం ఇస్లామీయ రాజ్య బాధ్యత దాని సరిహద్దుల్లో ఉండే ముస్లిముల వరకే పరిమితం, దానికి వెలుపల నుండే ముస్లిముల బాధ్యతా భారం దీని మీద లేదు. ఈ మాటనే ప్రవక్త మహనీయులు (స) ఓ హదీసులో ఇలా నుడివారు: "నేను, బహుదైవారాధకుల మధ్య నివసించే ముస్లిముల రక్షణకు, మద్దతుకు బాధ్యుణ్ణికాను." ఈ విధంగా ఇస్లామీయ శాసనం వల్ల, సాధారణంగా అంతర్జాతీయ వివాదాలకు కారణభూతమయ్యే సమస్య సమూలంగా తుడిచిపెట్టుకుపోతుంది. ఒక ప్రభుత్వం తన పాలనా పరిధులకు బయట నుండే కొన్ని అల్ప సంఖ్యాకుల బాధ్యత తన నెత్తిన వేసుకున్నప్పుడు దాని కారణంగా పుట్టే చిక్కుల్ని మాటిమాటికీ జరిగే యుద్ధాలు కూడా పరిష్కరించజాలవు.

51. పై ఆయత్‌లో ఇస్లామీయ రాజ్య పరిధికి బయట నుండే ముస్లిములకు రాజకీయ రక్షణ (విలాయత్) నుండి దూరం చెయ్యడం జరిగింది. ఈ ఆయత్‌లో, ఆ సంబంధం లేకపోయినప్పటికీ వారు ధార్మిక సోదరభావానికీ, తత్సంబంధిత అనుబంధానికీ దూరం కారు అనే విషయాన్ని విశదపరచడం జరిగింది. ఎక్కడయినా వారి మీద దౌర్జన్యం జరుగుతూ ఉంటే, వారు ఇస్లామీయ సోదర భావాన్ని పురస్కరించుకుని ఇస్లామీయ రాజ్యాన్ని, దాని పౌరుల్ని సహాయం అర్థిస్తే తమ బాధిత సోదరుల సహాయం చెయ్యడం ఇస్లామీయ రాజ్యం, దాని పౌరుల విధి. కాని దాన్ని మరింత విశదపరుస్తూ ఇలా చెప్పడం జరిగింది, ఈ ధార్మిక సోదరుల సహాయం కళ్ళు మూసుకుని చెయ్యడం

జరుగదు. అంతర్జాతీయ బాధ్యతల్ని, నైతిక పరిధుల్ని, దృష్టిలో ఉంచుకుని మరీ వ్యవహరించడం జరుగుతుంది. ఒకవేళ దౌర్జన్యంచేసే జాతితో ఇస్లామీయ రాజ్యం ఒప్పందం చేసుకుని ఉన్నపక్షంలో ఈ ఒప్పందం వల్ల తారసిల్లే నైతిక బాధ్యతలకు వ్యతిరేకంగా బాధిత ముస్లిములకు ఎలాంటి సహాయమూ అందజెయ్యడం జరుగదు.

ఆయత్‌లో ఒప్పందానికి مِيْثَاق 'మీసాక్' అనే పదప్రయోగం జరిగింది. దాని ధాతువు వసూక్. అరబీలో మాదిరిగానే ఉర్దూలోనూ ఈ పదం, నమ్మకం, భరోసా అనే భావంలో ప్రయోగిస్తారు. తదనుగుణంగా, ఒక రాజ్యం, తనకూ ఇస్లామీయ రాజ్యానికీ మధ్య యుద్ధం జరగదని ప్రసిద్ధ రీతిలో నమ్మకం కలిగి ఉండటానికి ఆధారమయిన ఏ విషయాన్నయినా 'మీసాక్' అనవచ్చు – దానికీ ఇస్లామీయ రాజ్యానికీ మధ్య నిర్యుద్ధ సంధి జరిగినా జరగకపోయినా సరే.

ఇంకా ఆయత్‌లో بَيْنَكُمْ وَبَيْنَهُمْ مِّيْثَاق 'మీకూ వారికీ మధ్య ఒప్పందం జరిగి ఉంటే' అని చెప్పడం జరిగింది. దీనివల్ల ఒక విషయం అతి స్పష్టంగా విదితమవుతోంది. ఇస్లామీయ రాజ్యం ఒక ఇస్లామేతర రాజ్యంతో చేసుకున్న ఒప్పందం కేవలం రెండు రాజ్యాల మధ్య సంబంధాన్నే కాదు, రెండు జాతిప్రజల మధ్య సంబంధాన్నీ సూచిస్తుంది. ఆ సంబంధాల నైతిక బాధ్యతల్లో ముస్లిమ్ ప్రభుత్వంతోపాటు ఆ రాజ్య ముస్లిములు ఒక జాతిగా, వ్యక్తిగతంగా కూడా భాగీదారులే. ముస్లిమ్ ప్రభుత్వం ఒక దేశం లేదా ఒక జాతితో చేసుకున్న వ్యవహార నిర్ణయాల నుండి, వాటి నైతిక బాధ్యతల నుండి ఆ ముస్లిమ్ జాతి లేదా దాని వ్యక్తులు దూరం కావడాన్ని ఇస్లామీయ షరీఅత్ ఎంత మాత్రం ధర్మసమ్మతమని భావించదు. అయితే ఇస్లామీయ రాజ్యం చేసుకున్న ఒప్పందపు నిర్బంధాలు కేవలం దాని పరిధిలో నివసించే ముస్లిములపైనే పడతాయి. ఆ పరిధులకు ఆవల ప్రపంచంలో నివసించే మిగతా ముస్లిములు ఏ విధంగానూ ఈ బాధ్యతలకు భాగీదారులు కారు. మక్కా తిరస్కారులతో హుదైబియా ఒప్పందం దైవప్రవక్త (స) చేసుకున్నారు. ఆ కారణంగా దాని బాధ్యత హిజ్రత్ అబూ బుసైర్, అబూ జన్దల్, ఇంకా ఇతర ముస్లిములపైన తారసిల్లదు. వారు ఇస్లామీయ రాజ్య పౌరులు కారు.

52. ఈ వాక్యానికి అతిసమీప వాక్యంతో సంబంధముందని అనుకుంటే భావం, తిరస్కారులు ఒకరికొకరు మద్దతు తెలుపుకున్నట్లే విశ్వాసులయిన మీరు కూడా అలాగే ఒకరికొకరు మద్దతు తెలుపుకోకపోతే భువిలో అల్లకల్లోలం, మహా ఉపద్రవం సంభవిస్తుంది అనివస్తుంది. అలాకాక దీని సంబంధంపైన 72వ ఆయత్ నుండి ఇక్కడి వరకు ఉన్న ఆదేశాలన్నింటితో ఉందని భావిస్తే దీనిభావం ఏమిటంటే, ● ఒకవేళ దారుల్ ఇస్లామ్ (ఇస్లామీయ రాజ్యం)లోని ముస్లిములు పరస్పరం సన్నిహిత మిత్రులు కాకపోయినట్లయితే, ● హిజ్రత్ చేసి దారుల్ ఇస్లామ్‌లోకి రాకుండా ఇస్లామేతర రాజ్యంలో నివసించే ముస్లిముల్ని, ఇస్లామీయ రాజ్యంలోని ముస్లిములు, తమ రాజకీయ రక్షణా పరిధికి దూరం అని భావించకపోతే, ● బయటి బాధిత ముస్లిములు సహాయాన్నర్థిస్తే వారికి సహాయం అందజెయ్యకపోతే, కాని దీనికి తోడుగా ● తాము ఒప్పందం చేసుకున్న జాతికి వ్యతిరేకంగా సహాయాన్ని అర్థించే ముస్లిములకు సహాయం అందజెయ్యడం జరగదన్న నియమాన్ని పాటించకపోతే, ● అలాగే ముస్లిములు తిరస్కారులతో పరస్పర సన్నిహితమైత్రీ సంబంధాలను పెంచుకోవడం మానుకోకపోతే– భువిలో అల్లకల్లోలం, మహా ఉపద్రవం సంభవిస్తాయి అన్నమాట.

53. భావమేమిటంటే, కేవలం ఇస్లామీయ సోదరభావం వల్ల వారసత్వపు హక్కులు ఏర్పడవు. అలాగే వంశం కారణంగా, వారసత్వపు నియమాల కారణంగా ఏర్పడే హక్కులు కూడా ఉనికిలోకి రావు. ఈ విషయంలో ఇస్లామీయ సంబంధానికి బదులు బంధుత్వపు సంబంధమే శాసన పరమయిన హక్కులకు మూలాధారమవుతుంది. ఈ ఆదేశానికి ఒక కారణముంది. హిజ్రత్ తరువాత ప్రవక్త మహనీయులు (స) ముహాజిర్లు, అన్సారులు – ఉభయుల మధ్య సోదరత్వాన్ని ఏర్పరిచారు. ఈ కారణంగా కొందరు, ఈ ధార్మిక సోదరులు ఒకరికొకరు వారసులు కూడా అవుతారేమో అని తలపోయసాగారు.

9. అత్ తౌబా

التَوْبَة



ప్రవేశిక

9. అత్ తౌబా

పేరు: ఈ సూరాకు రెండు పేర్లని ప్రఖ్యాతి. ఒకటి 'తౌబా', రెండు 'అల్ బరాఅ'. 'తౌబా' అన్న పేరుకు కారణం ఇందులో ఒకచోట కొందరు విశ్వాసుల పశ్చాత్తాపం, తప్పుల మన్నింపు ప్రస్తావన ఉండటం. 'బరాఅ' అనడానికి కారణం, దీని ప్రారంభంలో దైవానికి దైవప్రవక్తకు బహుదైవారాధకుల పట్ల బాధ్యత లేదన్న ప్రకటన ఉండటం.

'బిస్మిల్లాహ్' వ్రాయకపోవడానికి కారణం: ఈ సూరా ప్రారంభంలో 'బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్' వ్రాయడం జరగదు. దీనికి అనేక కారణాలు వ్యాఖ్యాతలు చెప్పారు. వాటిలో చాలా విభేదాలున్నాయి. కాని సరయిన మాట ఇమామ్ రాజి చెప్పినదే. ప్రవక్త మహనీయులు (స) స్వయంగా దీని ప్రారంభంలో బిస్మిల్లాహ్ వ్రాయించలేదు. అందువల్ల సహచర మహనీయులు (ర) కూడా వ్రాయలేదు. తరువాతి వారు కూడా దాన్నే అనుసరిస్తూ వచ్చారు. దివ్యఖుర్‌ఆన్‌ని ప్రవక్త మహనీయుల (స) నుండి యథాతథంగా గ్రహించడానికి, అందింది అందినట్లే భద్రపరచడానికి ఏ మేరకు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందో నిరూపించడానికి ఇది మరొక తార్కాణం.

అవతరణ కాలం, సూరా భాగాలు: ఈ సూరాలో మూడు ప్రసంగాలున్నాయి. మొదటి ప్రసంగం సూరా ప్రారంభం నుంచి 37వ ఆయత్ వరకు సాగుతుంది. దీని అవతరణ కాలం హి.శ. 9 'జిల్ కఅద' నెల లేదా ఆ దరిదాపుల్లో ఉంటుంది. దైవప్రవక్త (స) ఆ సంవత్సరం హజ్రత్ అబూబక్రిని 'అమీరుల్ హజ్జ్' (హజ్జ్ చేసేవారి నాయకుడు)గా నియమించి మక్కాకు పంపారు. ఆ తరువాత ఈ ప్రసంగం అవతరించింది. అప్పుడు ప్రవక్తశ్రీ (స) వెంటనే హజ్రత్ అలీ (ర)ని ఆయన వెనకాలే పంపారు. హజ్జ్ సమయంలో అరేబియా అంతటికీ ప్రాతినిధ్యం వహించే ఆ సమావేశంలో ఈ సూరా భాగాలను వినిపించాలని, దాని ఆధారంగా ప్రతిపాదించిన ఆచరణా వైఖరిని ప్రకటించాలని ఆదేశమిచ్చి పంపారు.

రెండవ ప్రసంగం 38వ ఆయత్ మొదలుకుని 72వ ఆయత్ వరకు సాగుతుంది. ఇది హి.శ. 9 రజబ్ నెల లేక దానికి ముందు అవతరించి ఉంటుంది. అప్పుడు దైవప్రవక్త (స) తబూక్ యుద్ధ సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో ముస్లిములను 'జిహాద్' (నిరంతర కృషి) కొరకు పురికొలపడం జరిగింది; ద్వంద్వ స్వభావంచేత లేదా విశ్వాస బలహీనత కారణంగా లేదా అలసత్వం, సోమరితనం మూలంగా దైవమార్గంలో ధన ప్రాణాల హానిని భరించడానికి వెనుకాడుతున్న వారిని కఠినంగా అభిశంసించడం జరిగింది.

మూడవ ప్రసంగం 73వ ఆయత్‌న మొదలయి సూరా చివరన అంతమవుతుంది. ఇది తబూక్ పోరాటం నుండి తిరిగి వచ్చిన తరువాత అవతరించింది. ఇందులో కొన్ని భాగాలు ఆ రోజుల్లోనే విభిన్న సందర్భాల్లో అవతరించాయి. తరువాత ప్రవక్త మహనీయులు (స) దైవసూచన మేరకు వాటినన్నింటిని ఏకత్రం చేసి ఒక ప్రసంగం రూపంలో క్రోడీకరించారు. అవన్నీ ఒకే విషయం, ఒకే సంఘటనా క్రమానికి చెందినవి గనక ప్రసంగం ఉరవడిలో ఎక్కడా అంతరాయం ఏర్పడదు. ఇందులో ద్వంద్వ స్వభావుల చేష్టల మీద హెచ్చరిక ఉంది, తబూక్ పోరాటంలో వెనకనే ఉండిపోయిన వారి మీద ఆగ్రహం, మందలింపు లున్నాయి. అలాగే విశ్వాసంలో సత్యవంతులే అయినప్పటికీ దైవమార్గంలో జరిగే పోరాటంలో పాల్గొనలేకపోయిన వారిని అభిశంసించడంతోపాటు వారికి క్షమాభిక్ష ప్రకటన కూడా ఉంది.

అవతరణ క్రమాన్ని అనుసరించి మొదటి ప్రసంగం అన్నింటికీ చివరన రావలసింది. కాని విషయం ప్రాముఖ్యతను బట్టి అదే ప్రధానమయింది. అందువల్ల గ్రంథ సంకలనంలో దైవప్రవక్త (స) మొదట దాన్నే పెట్టి మిగతా రెండు ప్రసంగాలను తరువాత పెట్టారు.

చారిత్రక పూర్వరంగం: అవతరణ కాలం నిర్ణయమయిన తరువాత ఈ సూరా అవతరణకు చారిత్రక పూర్వరంగాన్ని పరిశీలించాలి. దీనికి సంబంధమున్న సంఘటనల క్రమం హుదైబియా ఒప్పందంతో ప్రారంభమవుతుంది. హుదైబియా ఒప్పందానికి పూర్వం ఆరు సంవత్సరాలు నిరంతరాయంగా జరిగిన కృషికి ఫలితంగా అరేబియాలోని దాదాపు మూడవ

ఆరవ పటం : తబూక్ యుద్ధ కాలంలో అరేబియా చిత్రం



వంతు భూభాగాన ఇస్లామ్ ఒక సుసంఘటిత సమాజానికి ధర్మంగా, ఒక సమగ్రమయిన సంస్కృతిగా, నాగరికతగా ఒక సంపూర్ణ స్వతంత్ర రాజ్యంగా రూపొందింది. హుదైబియా ఒప్పందం జరిగిన తరువాత ఈ ధర్మం ప్రభావాలను మరింత శాంతియుతమయిన, సంతృప్తికరమయిన వాతావరణంలో నలువైపులా వ్యాపింపజేసే అవకాశం ప్రాప్తమయింది.[1] ఆ తరువాత సంభవించిన సంఘటనల గమనం రెండు మార్గాలు అనుసరించింది. అవి ముస్ముందు ప్రముఖమయిన ఫలితాలుగా పరిణమించాయి. వాటిలో ఒకటి అరేబియాకు సంబంధించింది, రెండవది రోమను సామ్రాజ్యానికి సంబంధించింది.

అరేబియా విజయం: హుదైబియా తరువాత అరేబియాలో సందేశ ప్రచారానికి, శక్తిని సుసంఘటితం చేసుకునేందుకు యత్నాలు కొనసాగాయి. వాటి మూలంగా రెండేళ్ళ లోపుగానే ఇస్లామ్ పరిధి విస్తృతమయి, దాని శక్తి బలవత్తరమయి ఎంతో ప్రభావవంతమయింది. ప్రాచీన అజ్ఞానపు వ్యవస్థ దాని సమక్షంలో వివశమయిపోయింది. చివరికి కురైష్‌లోని ఉద్విగ్నభరితులయిన వ్యక్తులు కొందరు ఓటమి దగ్గరపడుతున్న ఛాయలు కనిపించగానే నిగ్రహించుకోలేకపోయారు. వారు హుదైబియా ఒప్పందాన్ని భంగపరిచారు. వారు ఈ బంధనాల నుండి విముక్తి పొంది చివరిసారిగా నిర్ణయాత్మకమయిన పోరు సలపాలని కోరుకున్నారు. కాని ఇలా ఒప్పందాన్ని భంగపరచిన తరువాత వారికి తేరుకునే అవకాశాన్ని ఇవ్వలేదు ప్రవక్త మహనీయులు (స). ఆయన అకస్మాత్తుగా మక్కా పైకి దాడి జరిపి 8వ హిజ్రీ రమజాన్ నెలలో దాని మీద విజయం సాధించారు.[2] ఆ తరువాత ప్రాచీన అజ్ఞాన వ్యవస్థ చివరిసారిగా హునైన్ మైదానంలో కంఠం తెగిన జంతువులా అల్లలాడింది. అక్కడ హవాజిన్, సకీఫ్, నజ్ర్, జుషమ్, ఇంకా ఇతర అజ్ఞానారాధకులయిన తెగలు తమ శక్తినంతా ధారపోశాయి. ఇలా మక్కా విజయం తరువాత పరిపూర్ణమవుతున్న సంస్కరణా విప్లవాన్ని ఆపాలని అవి కోరుకున్నాయి. కాని ఈ దుశ్చేష్ట కూడా విఫలమయింది. హునైన్‌లో ఎదురయిన పరాభవంతోనే అరేబియా భవితవ్యం కూడా నిర్ణయమయింది. అది ఇకపై దారుల్ ఇస్లామ్ (ఇస్లామీయ రాజ్యం)గా మాత్రమే మనగలుగుతుందని తేలిపోయింది. ఇది జరిగి ఇంకా ఒక సంవత్సరం కూడా పూర్తికాక మునుపే అరేబియాలోని అత్యధిక భాగం ఇస్లామ్ పరిధిలోకి ప్రవేశించింది. అజ్ఞానపు వ్యవస్థలోని కొన్ని ఛిన్నాభిన్నమయిన శక్తులుమటుకు దేశంలోని విభిన్న మూలల్లో మిగిలిపోయాయి.

ఈ ఫలితాలు పరిపూర్ణత సంతరించుకునేందుకు, అదే కాలంలో ఉత్తరాన రోమను సామ్రాజ్య సరిహద్దుల్లో జరిగిన సంఘటనలు ఇతోధికంగా దోహదపడ్డాయి. అక్కడికి దైవప్రవక్త (స) ముప్ఫయి వేల మందితో కూడిన గొప్ప సైన్యం తీసుకుని సాహసోపేతంగా వెళ్ళారు. రోమనులు ఎదుర్కొనడానికి బదులు తప్పించుకుని బలహీనత కనబరిచారు. ఈ సంఘటన మొత్తం అరేబియాపైన ఆయన(స)ను గురించి, ఆయన ధర్మాన్ని గురించి గొప్ప ఘనమయిన ప్రభావం వేసింది. ఫలితంగా తబూక్ నుండి తిరిగి రాగానే ప్రవక్తశ్రీ(స) సన్నిధిలో అరేబియాలోని మూలమూలల నుంచి బృందాలు, బృందాలుగా జనం రాసాగారు. వారు ఇస్లామ్ స్వీకరించి ఇస్లామీయ రాజ్యానికి విధేయత కనరబరచసాగారు.[3] కాగా ఈ స్థితినే దివ్యఖుర్‌ఆన్‌లో "దైవ సహాయం అందినప్పుడు, విజయం ప్రాప్తమవగా నీవు చూశావు, జనం తండోపతండాలుగా ఇస్లామ్‌లో ప్రవేశించసాగారు" (110:1,2) అని పేర్కొనడం జరిగింది.

తబూక్ యుద్ధం: రోమను సామ్రాజ్యంతో ఘర్షణ మక్కా విజయానికి పూర్వమే మొదలయింది. ప్రవక్త మహనీయులు (స) హుదైబియా ఒప్పందం తరువాత ఇస్లామ్ సందేశ వ్యాప్తి కొరకు అరేబియాలోని విభిన్న ప్రాంతాలకు పంపిన ప్రచార బృందాలలో ఒకటి ఉత్తరాన సిరియా సరిహద్దులలోని తెగల వద్దకు కూడా వెళ్ళింది. ఆ తెగలవారు అత్యధికంగా క్రైస్తవులు. రోమను సామ్రాజ్యానికి లొంగి ఉన్నవారు. వీరు 'జాతుత్తలహ' (లేదా జాతు అత్‌లాహ్) అనేచోట ప్రచార బృందంలోని 15 మందిని హత్య చేశారు. కేవలం బృందం నాయకుడు కఅబ్ బిన్ ఉమైర్ గిఫారి తప్పించుకుని తిరిగి రాగలిగారు. అదే కాలంలో ప్రవక్తశ్రీ (స), బుస్రా అధినేత అయిన షురహ్‌బీల్ బిన్ అమ్ర్ పేరిట కూడా ఇస్లామ్ సందేశాన్ని పంపారు. కాని అతను సందేశం తీసుకువెళ్ళిన రాయబారి హారిస్ బిన్ ఉమైర్‌ని హతమార్చాడు. ఈ నేత కూడా క్రైస్తవుడే. ఇతను నేరుగా రోమన్ కైసర్ ఆజ్ఞలకు లోబడి వ్యవహరించేవాడు. ఈ కారణాల వల్ల

1. వివరణకు మాఇద సూరా, ఫత్‌హ్ సూరాల ప్రవేశికలు చూడండి.
2. అన్ఫాల్ సూరా, పాదసూచిక :43 చూడండి.
3. హదీసువేత్తలు ఈ సందర్భంలో ప్రస్తావించిన తెగలు, నాయకులు, చిన్నచిన్న రాజుల సంఖ్య 70 వరకు చేరుతుంది. వీరిలో అరేబియా ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమరల, అన్ని ప్రాంతాల నుంచి వచ్చినవారున్నారు.

హి.శ. 8, జుమాదిల్ ఊలా నెలలో మూడువేల యోధుల ఒక సైనిక దళాన్ని సిరియా సరిహద్దుల వైపుగా పంపారు ప్రవక్తశ్రీ (స). ముస్లిముల కొరకు ఆ ప్రాంతం, శాంతియుతంగా మారాలన్న ఉద్దేశ్యంతోనూ, ఇక్కడి జనం ముస్లిముల్ని బలహీనులుగా భావించి వారిపై దౌర్జన్యానికి పాల్పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతోనూ ప్రవక్త మహనీయులు (స) ఈ చర్య గైకొన్నారు. ఈ సైనిక దళం 'మఆన్' అనే ప్రాంతం సమీపానికి వెళ్ళినప్పుడు, షురహ్‌బీల్ బిన్ అమ్ర్ ఒక లక్ష మంది సైనికులతో మార్కొనడానికి వస్తున్నాడన్న సమాచారం అందింది. స్వయంగా రోమను చక్రవర్తి కైసర్, 'హమిస్' అనేచోట మకామ్ వేసి ఉన్నాడని తెలిసింది. అతను తన సోదరుడు థియోడర్ నేతృత్వంలో ఒక లక్షమంది సైనికుల్ని కుమ్మక్కుగా పంపించాడని కూడా తెలిసింది. ఈ భయంకర సమాచారం అందినప్పటికీ 3 వేల మంది యోధుల ఈ దళం ముందుకు సాగుతూనే పోయింది. 'మూతా' అనేచోట షురహ్‌బీల్ వెంట వచ్చిన ఒక లక్షమందిని మార్కొన్నది. ఈ పోరులో ఇస్లామీయ యోధులు పూర్తిగా నలిగిపోవలసింది. కాని అరేబియా మొత్తమూ, మధ్య ప్రాచ్య దేశాలన్నీ ఆశ్చర్యచకితులయ్యాయి. ఒకరికి 33 మంది చొప్పున ఎదుర్కొన్నప్పటికీ తిరస్కారులు ఇస్లామీయ యోధుల్ని జయించలేకపోయారు. ఈ కారణంగానే సిరియా, దాని చుట్టుపట్ల ఉన్న స్వేచ్ఛాయుత తెగలు, కిస్రా ప్రభావంలో ఉన్న నజ్ద్ ప్రాంతపు తెగలు కూడా ఇస్లామ్ వైపునకు మొగ్గుచూపాయి. అప్పుడు జనం వేల సంఖ్యలో ఇస్లామ్ స్వీకరించారు. బనీ సులైమ్ (వీరి నాయకుడు అబ్బాస్ బిన్ మిద్దాస్ సులైమీ) అష్‌జ, గతఫాన్, జబియాన్, ఫజార, తెగల ప్రజలు ఆ కాలంలోనే ఇస్లామ్ స్వీకరించారు. ఆ కాలంలోనే రోమనులకు చెందిన అరేబియా సేనల ఒక కమాండర్, ఫర్వా బిన్ అమ్ర్ అల్‌జుజామి ముస్లిమయ్యాడు. ఇతను తన విశ్వాసాన్ని నిరూపించిన తీరు ఆ చుట్టుపట్ల ఉన్న ప్రాంతంలోని ప్రజలందరినీ సంభ్రమంలో ముంచెత్తింది. ఫర్వా ఇస్లామ్ స్వీకరించిన సమాచారం కైసర్‌కు అందగానే అతడు అతన్ని నిర్బంధించి తన దర్బారుకు రప్పించాడు. రెంటిలో ఏదో ఒకదాన్ని ఎన్నుకోమని కోరాడు. ఇస్లామ్‌ను విసర్జిస్తే ఫలితంగా కేవలం విడుదల చెయ్యడమేకాక అదే పదవిపైన అతని పునర్నియామకం కూడా జరుగుతుంది. లేదా ఇస్లామ్‌ను ఎన్నుకుంటే ఫలితంగా మరణదండన లభిస్తుంది. ఆయన ప్రశాంత హృదయంతో ఇస్లామ్‌నే ఎన్నుకున్నాడు, ధర్మమార్గంలో ప్రాణాలర్పించుకున్నాడు. ఈ సంఘటనలన్నీ కైసర్‌ని హెచ్చరించాయి. అరేబియా నుండి బయల్దేరి అతని సామ్రాజ్యం వైపునకు ముంచుకువస్తున్న ఈ ప్రమాదంలోని ప్రాముఖ్యత కైసర్‌కు బాగా అవగతమయింది.

మరుసటి సంవత్సరమే 'మూతా గజ్వా'కు ప్రతీకారంగా ముస్లిముల్ని శిక్షించడానికి సిరియా సరిహద్దులో సైనిక సన్నాహాలు ప్రారంభించాడు కైసర్. అతని సామంతులయిన గస్సాని, ఇతర అరబ్బు నాయకులు సైన్యాలు సమీకరించ సాగారు. ప్రవక్త మహనీయులకు (స) ఇదంతా తెలియనిదికాదు. ఆయన సర్వదా అత్యంత స్వల్పమయిన సమాచారాన్ని కూడా సంగ్రహిస్తూ ఉంటారు. ఇస్లామీయ ఉద్యమం మీద సానుకూలంగానయినా, ప్రతికూలంగానయినా ప్రభావం వేసే ఏ విషయమూ ఆయనకు తెలియకుండా ఉండేది కాదు. ఈ సైనిక సన్నాహాలకు అర్థం ఏమిటో ఆయన (స) వెంటనే గ్రహించారు. ఇక ఏ మాత్రం జాప్యం చెయ్యకుండా కైసర్ అఖండ శక్తిని ఎదుర్కోవాలని నిశ్చయించుకున్నారు. ఈ సమయంలో ఎంతమాత్రం బలహీనత కనబరచినా ఇంతవరకు చేసినదంతా వృథా పోతుంది. హునైన్ పోరులో చివరి వేటు పడి అంతిమ శ్వాస పీల్చుతున్న అరేబియా అజ్ఞానం ఒకవైపున మళ్ళీ ప్రాణం పోసుకుని లేచి కూర్చుంటుంది. మరోవైపున మదీనాలోని ద్వంద్వ నీతిపరులు, అబూ ఆమిర్ సన్యాసి ద్వారా గస్సాన్‌లోని క్రైస్తవ రాజుతోను, స్వయాన కైసర్‌తోనూ లోపాయికారిగా కుట్రలు పన్నుతున్నవారు, తమ కుతంత్రాల మీద మతం పూత పూయడానికి మదీనాకు దాపులోనే మస్జిదుజ్జిరార్ కట్టుకున్నవారు, పక్కలో బల్లెమయి పొడవడానికి సిద్ధంగా ఉన్నారు. ఇంకోవైపున ముందు నుంచి కైసర్ దాడి చెయ్యగలడు. అతడు ఈరానీయుల్ని జయించిన తరువాత, దూర సమీప ప్రాంతాలన్నీ అతనంటే భీతావహం చేత దద్దరిల్లుతున్నాయి. ఈ మూడు ప్రమాదాలు గట్టిగా సంయుక్తంగా దాడి చేసినట్లయితే ఇస్లాం గెలిచిన పోటీని అకస్మాత్తుగా ఓడిపోవలసి వచ్చేది. అందువల్ల దేశంలో క్షామం ఉన్నా, వేసవి పూర్తిగా విజృంభించి తల్లడిల్లజేస్తూ ఉన్నా, ఫలాలు (ఖర్జూర ఫలాలు) పండి కోతకు సిద్ధంగా ఉన్నా, వాహనాలు, యుద్ధ సామగ్రి సిద్ధం చేసుకోవడం కష్టతరమయినా, నిధులు పూర్తిగా కొరవడినా, ప్రపంచంలోని ఆనాటి అగ్రరాజ్యాలు రెంటిలో ఒకదాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. ఇది సత్యసందేశానికి జీవన్మరణాల సంకట సమయమని తెలుసుకున్న దైవప్రవక్త (స) ఆ పరిస్థితుల్లోనే యుద్ధ సన్నాహాల ప్రకటన చేశారు.

ఇంతకుముందు జరిగిన గజ్వాలన్నింటి సందర్భంలో, ప్రవక్తశ్రీ (స) తన నియమం ప్రకారం చివరి వరకు ఎటువెళ్ళవలసి ఉందో, ఎవరిని ఎదుర్కోవలసి ఉందో ప్రకటించేవారు కాదు. ఒక్కొక్కసారి మదీనా నుండి వెలుపలికి బయల్దేరినా గమ్యానికి నేరుగా వెళ్ళే దారిని కాక డొంక తిరుగుడు దారిని అవలంబించేవారు. అలాంటిది ఈసారి ఆయన ఇలాంటి దాపరికం ఏదీ లేకుండా రోమను సామ్రాజ్యాన్ని ఎదుర్కోవలసి ఉందని, సిరియా వైపుగా వెళ్ళవలసి ఉందని కూడా ప్రకటించారు.

ఈ పరిస్థితుల సున్నితత్వాన్ని అరేబియాలో అందరూ గమనిస్తున్నారు. ప్రాచీన అజ్ఞాన వ్యవస్థ ప్రియులుగా మిగిలిన వారు ఇదే చివరి ఆశాకిరణంగా భావించారు. రోమను, ఇస్లామీయ రాజ్యాల ఈ ఘర్షణ వల్ల కలిగే పరిణామం కొరకు వారు ఆతురతగా వేచి చూస్తున్నారు. వారికీ తెలుసు, ఈ సమయం దాటిపోతే మళ్ళీ ఆశలు చిగురించే అవకాశమేదీ లేదని. ద్వంద్వ స్వభావులూ తమ అంతిమ కుతంత్రాన్ని ఉపయోగించారు. వారు తమ మస్జిదుజ్జిరార్ నిర్మించి నిరీక్షిస్తున్నారు. అటు సిరియా యుద్ధంలో ఇస్లామ్ ఓటమి పాలవగానే ఇటు దేశంలో అంతర్గతంగా ఉపద్రవాలను లేవనెత్తాలని చూస్తున్నారు. అంతేకాదు, ఈ యుద్ధాన్ని విఫలం చెయ్యడానికి సాధ్యమయిన యత్నాలన్నీ చేశారు. ఇటు సత్యప్రియులయిన విశ్వాసులకూ తెలుసు, తాము గత 22 ఏళ్ళుగా అరచేతిలో ప్రాణాలు పట్టుకుని ఏ ఉద్యమం కొరకు కృషి చేశారో దాని భవితవ్యం విషమ పరీక్షలో ఉంది. ఈ సందర్భంలో సాహసం చూపడమంటే ఈ ఉద్యమం కొరకు ప్రపంచమంతటా వ్యాపించే ద్వారాలను తెరవడమన్నమాట. ఇప్పుడు బలహీనత కనబరచడమంటే అరేబియాలో కూడా దాన్ని తల్లక్రిందులు చెయ్యడంతో సమానమన్నమాట. అందువల్ల సత్యప్రియులు ఈ భావనలు, భావాలతోటే అత్యంత ఉత్తేజపూరితంగా, ఉద్విగ్నభరితంగా యుద్ధసన్నాహాలు చేశారు. సామగ్రి సంపదలు సమకూర్చడంలో ప్రతి ఒక్కరూ తమ శక్తిని మించి పాలుపంచుకున్నారు. హజ్రత్ ఉస్మాన్ (ర), హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ర) పెద్ద మొత్తాలలో ధనం సమర్పించారు. హజ్రత్ ఉమర్ (ర) తాను జీవితాంతం సంపాదించిన దానిలో సగభాగం తెచ్చి పెట్టారు. హజ్రత్ అబూబక్ర్ (ర) తన వద్దనున్న సంపదనంతా తనకోసం ఏమీ మిగల్చుకోకుండా అర్పించుకున్నారు. నిరుపేద సహచరులు తమ కష్టార్జితమంతా సమర్పించుకున్నారు. మహిళలు తమ నగలు తీసి అందజేశారు. ప్రాణ త్యాగానికయినా సిద్ధపడిన స్వచ్ఛంద యోధులు సైన్యాలుగా నలువైపుల నుండి పెల్లుబికి రాసాగారు. వారు వచ్చి, ఆయుధాలు, వాహనాలు సమకూర్చినట్లయితే తాము ప్రాణాలు అర్పించడానికి సంసిద్ధులమే అని మొరపెట్టుకోసాగారు. వాహనాలు దొరకని వారు ఆవేదనతో రోదించేవారు; వారు తమ చిత్తశుద్ధిని ప్రదర్శించే తీరుకు ప్రవక్త మహనీయుల (స) హృదయం ఆర్ద్రమయ్యేది. ఈ సందర్భం, విశ్వాసం కాపట్యం రెంటి మధ్య వ్యత్యాసానికి గీటురాయిగా రూపొందింది. ఈ సందర్భంలో వెనుకపడిపోవడమంటే ఇస్లామ్ పట్ల మనిషి సంబంధంలో నిజాయితీయే సందేహాస్పదమయి పోవడమన్న మాట. 'తబూక్' వైపుగా వెళ్ళేటప్పుడు, ప్రయాణం మధ్యలోనూ వెనుకబడి ఉండే వ్యక్తిని గురించి సహచరులు ప్రవక్త (స)కు తెలిపేవారు. దానికి సమాధానంగా వెంటనే ప్రవక్తశ్రీ (స) ఇలా పలికేవారు, "పోనీ, అతనిలో మేలు అన్నది ఏమాత్రమున్నా అల్లాహ్ అతన్ని మీతోపాటు వచ్చి కలుసుకునేలా చేస్తాడు. అలాకాక అతని స్థితి మరోలా అయినట్లయితే దైవానికి ధన్యవాదాలర్పించుకోండి, అల్లాహ్ అతని బూటకపు సహచర్యం నుండి మీకు విముక్తిని కలిగించాడు."

హి.శ. 9, రజబ్ నెలలో 30 వేల యోధులతో మహనీయ ముహమ్మద్ (స) సిరియా వైపునకు బయలుదేరారు. వీరిలో 10 వేల మంది మాత్రమే వాహనాలు గలవారు. ఒంటెలు చాలా తక్కువగా ఉండేవి. ఒక్కొక్క ఒంటె మీద అనేకమంది వంతులవారీగా స్వారీ చేసేవారు. పైగా పెరిగిన ఉష్ణోగ్రత, దానిమీద నీటి కొరత. కాని ఈ సున్నిత సమయంలో ముస్లిములు చూపిన సంకల్పనిరతికి సద్భలితం 'తబూక్' చేరిన తరువాత వారికి ప్రత్యక్షంగానే ప్రాప్తమయింది. అక్కడికి చేరిన తరువాత అందిన సమాచారం ప్రకారం కైసర్, అతని అనుయాయులు ఎదురొడ్డి మార్కొనడానికి బదులు తమ సైన్యాలను సరిహద్దు ప్రాంతాల నుంచి వెనక్కి తిప్పుకున్నారు. ఇప్పుడు అక్కడ పోరాడటానికి శత్రువంటూ ఎవరూ లేరు. కొందరు చరిత్రకారులు ఈ సంఘటన ప్రస్తావనలో రోమను సైన్యాల మోహరింపును గురించి ప్రవక్త మహనీయులకు (స), అందిన సమాచారమే తప్పు అన్నట్టుగా వ్రాశారు. కాని వాస్తవం అదికాదు. కైసర్, సైన్యాల మోహరింపు ప్రారంభించాడు. ఇంకా అతను సన్నాహాలు పూర్తి చేసుకోక మునుపే దైవప్రవక్త (స) మార్కొనడానికి సన్నద్ధులయి సరిహద్దులకు వచ్చి చేరారన్న సమాచారం అతనికి అందగానే సరిహద్దుల నుండి సైన్యాన్ని ఉపసంహరించుకోవడం తప్ప మార్గాంతరం లేకపోయింది.

'మూతా' యుద్ధంలో మూడు వేల మంది సైనికులు ఒక లక్ష సైన్యాన్ని ప్రతిభావంతంగా ఎదుర్కోవడం అతను గమనించిన విషయమే. ఆ తరువాత ప్రవక్త (స) నేతృత్వంలో 30 వేల మంది సైనికులు వస్తున్నప్పుడు లక్షా రెండు లక్షల మందితో మైదానంలో దిగడానికి అతను సాహసించలేకపోయాడు.

కైసర్ ఈ విధంగా తప్పించుకుపోవడంచేత కలిగిన నైతిక విజయంతో తత్సమయానికి ప్రవక్త మహనీయులు (స) తృప్తి చెందారు. అప్పుడు తబూక్‌ని దాటి సిరియా సరిహద్దుల్లోకి ప్రవేశించడానికి బదులు, ఆయన (స) ఈ విజయం ద్వారా సాధ్యమయిన మేరకు రాజకీయ, సైనిక లబ్ధిని పొందడానికే ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన 'తబూక్'లో 20 రోజులు బసచేసి రోమను సామ్రాజ్యం, ఇస్లామీయ రాజ్యానికి మధ్య రోమనులకు లోబడి ఉన్న చిన్నచిన్న రాజ్యాలపైన సైనిక ఒత్తిడి తెచ్చి తద్వారా ఇస్లామీయ రాజ్యానికి సామంతరాజ్యాలుగా, కప్పం కట్టేలా ఒప్పందాలు చేసుకున్నారు. ఈ సందర్భంలో 'దూమతుల్ జన్దల్' క్రైస్తవ నాయకుడు ఉకైదిర్ బిన్ అబ్దుల్ మలిక్ కింది ఐలా ఈసాయి నాయకుడు యోహాను బిన్ రూబా, అలాగే 'మత్నా', 'జర్బా', 'అజ్‌రజ్'ల క్రైస్తవ నాయకులు కూడా కప్పంకట్టి మదీనా రాజ్యానికి లోబడి ఉండేందుకు సమ్మతించారు. ఫలితంగా ఇస్లామీయ అధికార పరిధులు నేరుగా రోమను సామ్రాజ్య సరిహద్దుల వరకు చేరాయి. రోమను చక్రవర్తులయిన కైసర్లు అరేబియాకు వ్యతిరేకంగా ఏ తెగలను వినియోగిస్తూ వచ్చారో వారిలో చాలా మంది ఇప్పుడు రోమన్లను కాదని ముస్లిములకు సహాయకులుగా మారారు. పైగా దీని మరో పెద్ద ప్రయోజనం, రోమను సామ్రాజ్యంతో సుదీర్ఘ సంఘర్షణలో చిక్కుకోవడానికి మునుపే ఇస్లామ్ అరేబియాపైన తన పట్టును పటిష్ఠం చేసుకునే అవకాశం పూర్తిగా లభించింది. యుద్ధం లేకుండానే తబూక్‌లో లభించిన ఈ విజయం, అరేబియాలో ప్రాచీన అజ్ఞానం పునరుజ్జీవిస్తుందని ఆశతో కూర్చున్న వారి నడుములు విరగ్గొట్టింది. వారిలో బహిరంగ బహుదైవారాధకులున్నారు, ఇస్లామ్ తెరచాటున ఉన్న ద్వంద్వ స్వభావులూ ఉన్నారు. ఈ అంతిమ దశలో ఎదురయిన నిరాశ వల్ల వారిలో అత్యధికులకు ఇస్లామ్ ఛాయలో శరణు పొందడం తప్ప గత్యంతరం లేకపోయింది. వారు విశ్వాస వరప్రసాదాన్ని గ్రహించలేకపోయినా వారి తరువాతి తరాలు పూర్తిగా ఇస్లామ్‌లో సంలీనమయి పోయే అవకాశాలు మెరుగయ్యాయి. ఆ తరువాత పేరుకు మాత్రమే మిగిలిన బహుదైవారాధకులు, అజ్ఞాన ధ్వజవాహకులు తమ నమ్మకాలపైన ఎంతోకాలం నిలకడ చూపలేకపోయారు. వారు వివశులయ్యారు. దైవం తన ప్రవక్త ద్వారా తెచ్చిన సంస్కరణాత్మక విప్లవాన్ని ఏ మాత్రం అడ్డుకోలేకపోయారు.

సమస్యలు, చర్చనీయాంశాలు: ఈ పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ సమయంలో ఎదురయిన పెద్ద సమస్యల్ని, ఈ సూరాలో చర్చించిన వాటిని సునాయాసంగా పరిశీలించడం సాధ్యమవుతుంది.

1. ఇప్పుడు అరేబియా పరిపాలన అంతా పూర్తిగా విశ్వాసుల హస్తగతమయింది. సకల ప్రతీపశక్తులు అశక్తులయిపోయాయి. ఇక అరేబియానంతటినీ పూర్తిగా ఇస్లామీయ రాజ్యం (దారుల్ ఇస్లామ్)గా రూపొందించవలసి ఉంది. దానికి అవసరమయిన పాలిసీ విశదంగా ముందుకు రావలసి ఉంది. దాన్ని ఈ దిగువ పేర్కొన్న విధంగా సూచించడం జరిగింది:

అ) అరేబియా నుండి బహుదైవారాధనను పూర్తిగా తుడిచి పెట్టాలి. ప్రాచీన బహుదైవారాధనా ప్రధానమయిన వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, తద్వారా ఇస్లామీయ కేంద్రాన్ని చిరకాలానికి గాను స్వచ్ఛమయిన ఇస్లామీయ కేంద్రంగా రూపొందించి ప్రకటించాలి. అప్పుడే మరే ఇతర అంశమయినా దాని ఇస్లామీయ స్వరూపంలో జోక్యం చేసుకోజాలదు, మరే ప్రమాద సమయంలోనూ అది అంతర్గత ఉపద్రవానికి కారణమూ కాదు. ఈ ఉద్దేశ్యంతోటే బహుదైవారాధకుల పట్ల సంబంధరాహిత్యాన్ని, వారితో ఒప్పందాలు అంతమయిన విషయాన్నీ ప్రకటించడం జరిగింది.

ఆ) కాబా నిర్వహణ విశ్వాసుల చేతుల్లోకి వచ్చిన తరువాత, స్వచ్ఛమయిన దైవారాధనకు ప్రత్యేకమయిన ఆ గృహంలో ఇంకా బహుదైవారాధన జరగటం ఎంతమాత్రం సహింపరానిది. దాని నిర్వహణ, పీఠాధిపత్యం కూడా బహుదైవారాధకుల చేతుల్లో ఉండటం అభిలషణీయం కాదు. అందువల్ల ఇకపై కాబా నిర్వహణ బాధ్యతలు కూడా ఏకేశ్వరోపాసకుల అధీనంలోనే ఉండాలని ఆదేశమివ్వడం జరిగింది. బైతుల్లాహ్ (దైవగృహం) పరిసర పరిధుల్లో బహుదైవారాధన, అజ్ఞానపు సమస్త ఆచార వ్యవహారాలు అంతమయిపోవాలి. అంతేకాదు, ఇక మీదట బహుదైవారాధకులు ఆ గృహం దరిదాపుల్లోకి కూడా కాలు పెట్టరాదు. ఆ విధంగా ఇబ్రాహీమ్ (అ) నిర్మించిన ఆ కట్టడం బహు దైవారాధనతో కలుషితమయ్యే ఏ అవకాశమూ మిగులదు.

ఇ) అరేబియా నాగరికతలో అజ్ఞానపు ఆచారాలు, వాటి ఛాయలయినా సరే ఏవి మిగిలివున్నా అవి ఆధునిక ఇస్లామీయ కాలంలోనూ కొనసాగటం ఏ విధంగానూ సబబుకాదు. అందు వల్ల వాటి నిర్మూలన వైపునకు దృష్టి మళ్ళించడం జరిగింది. 'నసీ' నియమం వాటిలో అత్యంత హీనమయినది. అందువల్ల దాని మీద నేరుగా దెబ్బతీయడం జరిగింది. మిగతా అజ్ఞానపు ఆచారాల పట్ల ముస్లిములు ఎలా వ్యవహరించవలసి ఉందో అనే విషయం కూడా దీని ద్వారానే వారికి తెలుపడం జరిగింది.

2. అరేబియాలో ఇస్లామీయ ఉద్యమం పరిపూర్ణ స్థాయికి చేరిన మీదట, ఆ తరువాతి రెండవ ముఖ్యమయిన దశ, అరేబియాకు ఆవల సత్యధర్మ పరిధిని విస్తృతపరచడం. ఈ వ్యవహారంలో రోమను, ఈరానీయుల రాజకీయ శక్తి పెద్ద అడ్డుగోడయి నిలిచింది. అరేబియాలో పని పూర్తికాగానే దాన్ని మార్కొనడం అనివార్యమయింది. ఇంకా మున్ముందు, ఇతర ఇస్లామేతర రాజకీయ, నాగరిక వ్యవస్థల పట్ల కూడా ఇలాగే వ్యవహరించ వలసి ఉంటుంది. అందువల్ల అరేబియాకు ఆవల సత్యధర్మాన్ని అవలంబించని వారి స్వేచ్ఛాయుత పరిపాలనాధికారాన్ని శక్తితో అంతమొందించమని ముస్లిములను ఆదేశించడం జరిగింది. ఆ విధంగా ఇస్లామీయ అధికారానికి తల ఒగ్గి జీవించేలా వారిని అంగీకరింపజేయాలి. సత్యధర్మాన్ని స్వీకరించే విషయం మటుకు వారి ఇష్టానికి వదలిపెట్టడం జరిగింది. వారు విశ్వసించినా విశ్వసించకపోయినా స్వేచ్ఛ ఉంటుంది. కాని దేవుని నేల మీద తమ ఆజ్ఞలు జారీచేసే అధికారం మటుకు వారికి మిగులరాదు. వారు మానవ సమాజాల పరిపాలనా పాశాలు తమ చేతుల్లో పెట్టుకుని, దేవుని దాసులయిన మానవులపైన, వారి రాబోవు తరాలపైన తమ మార్గవిహీనతల్ని బలవంతాన రుద్దడానికి వారికి ఎటువంటి హక్కులేదు. వారికి ఇచ్చే స్వేచ్ఛ, కేవలం తాము మార్గవిహీనులయి జీవించదలిస్తే అలా జీవించడానికి పరిమితం. అయితే వారు జిజ్‌యా (కప్పం) కట్టి ఇస్లామీయ అధికార పరిధిలో విధేయులయి జీవించవలసి ఉంటుంది.

3. మూడవ ప్రముఖమయిన సమస్య ద్వంద్వ నీతిపరులది. వారి పట్ల ఇంతవరకు తాత్కాలిక అవసరాలు ఔచిత్యాలకను గుణంగా చూపోపు, మన్నింపు వైఖరి వహించడం జరిగింది. ఇప్పుడు బయటి ప్రమాదాల ఒత్తిడి తగ్గింది; అసలు లేనట్టే. కనుక ఇకపైన వారిపట్ల మెతక వైఖరినవలంబించరాదని, బహిరంగ సత్యతిరస్కారుల పట్ల వ్యవహరించేలా, కఠినంగానే ఈ రహస్య తిరస్కారుల పట్లనూ వ్యవహరించాలని ఆదేశించడం జరిగింది. ఈ పాలిసీ కనుగుణంగానే ప్రవక్త మహనీయులు (స) తబూక్ యుద్ధ సన్నాహాల సందర్భంలో 'సువైలమ్' ఇంటికి నిప్పంటింపజేశారు. అక్కడ ద్వంద్వ నీతిపరుల ఒక వర్గం సమావేశమయి ముస్లిములు యుద్ధంలో పాల్గొనకుండా ప్రయత్నాలు చేసేది. ఈ పాలిసీ రీత్యానే తబూక్ యుద్ధం నుండి తిరిగి రాగానే ప్రవక్త మహనీయులు (స) మొదటి పనిగా 'మస్జిదుజ్జిరార్'ని కూలగొట్టి కాల్చివేసే ఆదేశాలిచ్చారు.

4. సత్యవిశ్వాసులయిన వారిలో మిగిలివున్న ఏ కాస్త సంకల్ప బలహీనతకయినా చికిత్స అవసరమయిందే. ఇస్లామ్ విశ్వజనీన ఉద్యమ దశలో ప్రవేశించనుంది. ఈ దశలో అరేబియా ముస్లిములే సమస్త ముస్లిమేతర ప్రపంచంతో తలపడవలసి ఉంది. విశ్వాస బలహీనతకు మించిన అంతర్గత ప్రమాదం ఇస్లామీయ సమాజానికి మరొకటి కాజాలదు. అందువల్ల తబూక్ సందర్భంలో అలసత్వం, బలహీనత కనబరచిన వారిని అత్యంత తీవ్రంగా అభిశంసించడం జరిగింది. ఎలాంటి సహేతుక కారణం లేకుండా వెనుక ఉండిపోయిన వారి ఈ చర్యను ద్వంద్వ నీతిపరమయిన వైఖరికి ప్రతీకగా, విశ్వాసంలో నిజాయితీ లేని చర్యకీ స్పష్టమయిన తార్కాణంగా పరిగణించడం జరిగింది. ఇకపైన, దైవ వచన సమున్నతికి జరిగే కృషి, ఇస్లామ్ తిరస్కారాల మధ్య జరిగే సంఘర్షణలే నిజమయిన గీటురాయని, దానిమీదనే ఒక విశ్వాసి ఈమాన్ (ఇస్లామ్ ప్రకటన)ను పరిశీలించడం జరుగుతుందని అతిస్పష్టంగా విశదపరచడం జరిగింది. ఈ సంఘర్షణలో ఇస్లామ్ కొరకు ధన ప్రాణాలను, సమయం, శ్రమలను వెచ్చించడానికి వెనుకాడే వారి విశ్వాసం విశ్వసనీయం కాజాలదని, ఈ కోణంలోని కొరతను మరే ధార్మిక ఆచరణ ద్వారానూ పూర్తి చేయడానికి వీలుపడదని తేటతెల్లం చేయడం జరిగింది.

ఈ అంశాలను ముందుంచుకుని తౌబా సూరాను అధ్యయనం చేస్తే దాని విషయాలన్నీ సునాయాసంగా అవగతమవుతాయి.

ايا تها ١٢٩ | (٩) سُوْرَةُ التَّوْبَةِ مَدَنِيَّةٌ (١١٣) | ركوعاتها ١٦

بَرَآءَةٌ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖٓ اِلَى الَّذِيْنَ عٰهَدْتُّمْ مِّنَ الْمُشْرِكِيْنَ ۝١ فَسِيْحُوْا فِي الْاَرْضِ

اَرْبَعَةَ اَشْهُرٍ وَّاعْلَمُوْٓا اَنَّكُمْ غَيْرُ مُعْجِزِي اللّٰهِ ۙ وَاَنَّ اللّٰهَ مُخْزِي الْكٰفِرِيْنَ ۝

129 ఆయత్‌లు | 9. అత్ తౌబా | మదీనా అవతరణ | 16 రుకూలు

1 – 2 ఇది సంబంధరాహిత్య ప్రకటన[1], అల్లాహ్, ఆయన సందేశహరుని పక్షాన – నీవు ఒప్పందాలు చేసుకున్న బహుదైవారాధకుల పేరిట:[2] "ఇదిగో, మీరు దేశంలో ఇంకా నాలుగు నెలలపాటు స్వేచ్ఛగా తిరుగాడగలరు;[3] బాగా తెలుసుకోండి, మీరు అల్లాహ్‌ను వివశపరచలేరు, ఇంకా సత్య తిరస్కారుల్ని అల్లాహ్ పరాభవం పాలు చేయనున్నాడు."

1. ఈ సూరా ప్రవేశికలో తెలిపినట్లు, 37వ ఆయత్ వరకు సాగే ఈ తొలి ప్రసంగం, హి.శ.9లో హజ్రత్ అబూబక్రిని ప్రవక్త మహనీయులు (స) హజ్జ్ కొరకు సాగనంపిన తరువాత అవతరించింది. హజ్రత్ అబూబక్ర్ అటు వెళ్ళిన తరువాత ఇది అవతరించడం మూలాన ప్రముఖ సహచరులు (ర) దీన్ని ఆయన వద్దకు పంపించ మని, దాన్ని హజ్‌లో వినిపించే అవకాశం కలుగుతుందని ప్రవక్తశ్రీ (స) కు విన్నవించుకున్నారు. కాని ఆయన ఈ ప్రముఖ విషయాన్ని తన పక్షాన తన కుటుంబం వారే ఎవరయినా ప్రకటించాలని అభిలషించారు. తదనుగుణంగా హజ్రత్ అలీ(ర)ని ఈ సేవ కొరకు నియమించడం జరిగింది. దీనితో పాటు, హాజీల బహిరంగ సమావేశంలో దీన్ని వినిపించిన తరువాత దిగువ నాలుగు విషయాలు కూడా ప్రకటించాలని ఆదేశించారు: 1) ఇస్లామ్ ధర్మాన్ని స్వీకరించడానికి నిరాకరించే వ్యక్తి ఎవడూ స్వర్గంలో ప్రవేశించలేడు. 2) ఈ సంవత్సరం తరువాత మరెన్నడూ బహు దైవా రాధకులెవరయినా సరే హజ్జ్‌కు రాకూడదు. 3) బైతుల్లాహ్ (దైవగృహం) చుట్టూ దిగంబరులయి ప్రదక్షిణం చెయ్యడం నిషిద్ధం. 4) దైవ సందేశహరులతో ఒడంబడిక చేసుకున్న వారు ఇంతవరకు దాని భంగపాటుకు పాల్పడకపోతే, ఒడంబడిక గడువు వరకు దాన్ని (ప్రవక్త పక్షాన కూడా) పాలించడం జరుగుతుంది.

ఈ సందర్భంలో ఒక విషయం తెలుసుకోవడమూ మంచిదే. మక్కా విజయం తరువాత ఇస్లామీయ పరిపాలనా కాలంలో తటస్థించిన మొదటి హజ్జ్ హి.శ. 8లో ప్రాచీన పద్ధతిలోనే జరిగింది. తరువాత హి.శ.9లో రెండవ హజ్జ్ ముస్లిములు తమ పద్ధతి ప్రకారం చేయగా బహుదైవారాధకులు తమ పద్ధతిని పాటించారు. ఆ తరువాత 3వ హజ్జ్ హి.శ.10లో పూర్తిగా ఇస్లామీయ పద్ధతిలో జరిగింది. ఇదే హజ్జతుల్ విదాగా ప్రసిద్ధి చెందిన హజ్జ్. ప్రవక్త మహనీయులు (స) మొదటి రెండు సంవత్స రాలు హజ్జ్‌కు వెళ్ళలేదు. మూడవ సంవత్సరం బహుదైవా రాధన పూర్తిగా సమసిపోయిన తరువాత ఆయన హజ్జ్ నెరవేర్చారు.

2. అన్ఫాల్ సూరా, 58వ ఆయత్‌లో స్పష్టంగా తెలుపడం జరిగింది: ఒక జాతి ముస్లిములతో చేసుకున్న ఒప్పందాన్ని భంగపరచి లేదా తిరుగుబాటు చేసి విద్రోహానికి పాల్పడే ప్రమాదం ఏర్పడితే దాని ఒప్పందాన్ని బట్టబయలుగానే దాని ముఖాన విసిరివేయాలి. ఇకపై తమకూ వారికీ మధ్య ఎలాంటి ఒప్పందమూ ఉండబోదని వారిని

وَ اَذَانٌ مِّنَ اللّٰهِ وَ رَسُوْلِهٖۤ اِلَى النَّاسِ يَوْمَ الْحَجِّ الْاَكْبَرِ اَنَّ اللّٰهَ بَرِيْٓءٌ
مِّنَ الْمُشْرِكِيْنَ ۙ وَرَسُوْلُهٗ ؕ فَاِنْ تُبْتُمْ فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَاِنْ تَوَلَّيْتُمْ
فَاعْلَمُوْٓا اَنَّكُمْ غَيْرُ مُعْجِزِى اللّٰهِ ؕ وَ بَشِّرِ الَّذِيْنَ كَفَرُوْا بِعَذَابٍ اَلِيْمٍ ۙ

3 – 4 ఇది అల్లాహ్ ఆయన సందేశహరుని పక్షాన, గొప్ప హజ్జ్ దినాన[4], ప్రజలందరికీ అందజేయ బడుతున్న బహిరంగ ప్రకటన: అల్లాహ్, బహుదైవారాధకుల పట్ల ఏ మాత్రం బాధ్యుడు కాడు, ఆయన సందేశహరుడూ కాడు. ఇప్పుడు మీరు తౌబా చేసుకున్నట్లయితే (పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలినట్లయితే) అది మీకే మంచిది. అలాకాక మీరు విముఖులయితే బాగా తెలుసుకోండి, మీరు అల్లాహ్‌ను వివశపరచలేరు. ప్రవక్తా, తిరస్కారులకు కఠిన యాతన ప్రాప్తమయ్యే శుభవార్తను అందజెయ్యి.

హెచ్చరించాలి కూడా. ఇలాంటి ప్రకటన చేయకుండా ఒప్పందం చేసుకున్న జాతికి వ్యతిరేకంగా సైనిక చర్యలు గైకొనడం విద్రోహంగానే పరిగణించబడుతుంది. ఈ నైతిక నియమానుసారమే ఈ ప్రకటన. ఒప్పందాలు, ప్రమాణాలు చేసుకున్నప్పటికీ ఇస్లామ్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతూ ఉండే తెగలన్నింటినీ ఉద్దేశించి ఒప్పందాల రద్దుకు సంబంధించిన ఈ బహిరంగ ప్రకటన చేయడం జరిగింది. అవకాశం దొరికినప్పుడల్లా ఒప్పందాలను అలా పక్కకు పెట్టి ఈ తెగలు శత్రుత్వానికి ఒడిగట్టేవి. బనీకినాన, బనీ జమ్ర, ఇంకా ఒకటీ అరా తెగలు తప్ప, అప్పటిలో బహుదైవారాధనాగ్రస్తమయి ఉన్న తెగలన్నింటి స్థితి ఇలాగే ఉండేది.

ఈ సంబంధరాహిత్య ప్రకటన ద్వారా అరేబియాలో బహుదైవారాధనను, బహుదైవారాధకులను ఆచరణాత్మకంగా చట్ట విరుద్ధమయినట్లు (Outlaw) ప్రకటించినట్లే. వీరికి దేశం మొత్తాన ఆశ్రయమిచ్చే స్థలం ఏదీ లేదు; కారణం, అప్పటికే దేశంలో దాదాపు అన్ని ప్రాంతాలూ ఇస్లామ్ పరిపాలనా పరిధిలోకి వచ్చాయి. వీరంతా అసలు వేచి చూస్తున్నది, రోమను, పర్షియా ప్రభుత్వాలు ఇస్లామీయ రాజ్యానికి ప్రమాదంగా పరిణమించాలని, లేదా ప్రవక్త మహనీయులు (స) దివంగతులవ్వాలని. ఆ పరిస్థితుల్లో అకస్మాత్తుగా ఒప్పందాన్ని భంగపరచి దేశంలో అంతర్గత సంక్షోభాన్ని సృష్టించాలని అనుకున్నారు. కాని అల్లాహ్, ఆయన సందేశహరుడు వారు నిరీక్షిస్తున్న గడియరాకపూర్వమే వారి ఎత్తుల్ని త్రిప్పి కొట్టారు. ఈ సంబంధరాహిత్య ప్రకటన చేసి వారికి గత్యంతరంలేని స్థితిని కల్పించారు, ఇక వారు పోరాటానికి సిద్ధమయి ఇస్లామీయ శక్తితో తలపడి నేలపైన నామరూపాల్లేకుండా సమసిపోవాలి, లేదా దేశం వదలి వెళ్ళిపోవాలి, లేదా ఇస్లామ్ స్వీకరించి, అప్పటికే దేశంలో అత్యధిక భాగాన పట్టును పటిష్ఠం చేసుకున్న ఇస్లామీయ పరిపాలనా వ్యవస్థకు తామూ తమ ప్రాంతమూ లోబడి పోవాలి. ఇంతే తప్ప మార్గాంతరం లేదు.

ఈ మహత్పూర్వకమయిన యుక్తిలో దాగి ఉన్న ఔచితీ విజ్ఞతను అర్థం చేసుకోవడానికి, ఈ ప్రకటన చేసిన ఒకటిన్నర సంవత్సరం తరువాత, ప్రవక్త మహనీయులు దివంగతులయినప్పుడు దేశంలో పలుచోట్ల తలెత్తిన మత భ్రష్టతా ఉపద్రవాన్ని గమనించవలసి ఉంటుంది. దానివల్ల కొత్తగా నిర్మితమయిన ఇస్లామీయ సౌధం ఒక్కసారిగా కదలిపోయింది. హి.శ.9లో ఈ సంబంధరాహిత్య ప్రకటన ద్వారా సుసంఘటితమయిన బహుదైవారాధనా శక్తిని అంతమొందించి, దేశం మొత్తాన ఇస్లామీయ శక్తి ప్రాబల్యాన్ని పరిపూర్ణం చేసి ఉండకపోతే, హజ్రత్ అబూబక్ర్ (ర) ఖిలాఫత్ కాలంలో తలెత్తిన ధర్మభ్రష్టతా ఉపద్రవం అంతకన్నా కనీసం పది రెట్ల బలంతో తిరుగుబాటుగా, అంతర్యుద్ధంగా పరిణమించి ఉండేది. ఆపైన బహుశా ఇస్లామీయ చరిత్ర మరో రూపంలో దర్శనమిచ్చి ఉండేది.

إِلَّا الَّذِينَ عَاهَدتُّم مِّنَ الْمُشْرِكِينَ ثُمَّ لَمْ يَنقُصُوكُمْ شَيْئًا وَلَمْ يُظَاهِرُوا
عَلَيْكُمْ أَحَدًا فَأَتِمُّوا إِلَيْهِمْ عَهْدَهُمْ إِلَىٰ مُدَّتِهِمْ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَّقِينَ ۝٤
فَإِذَا انسَلَخَ الْأَشْهُرُ الْحُرُمُ فَاقْتُلُوا الْمُشْرِكِينَ حَيْثُ وَجَدتُّمُوهُمْ
وَخُذُوهُمْ وَاحْصُرُوهُمْ وَاقْعُدُوا لَهُمْ كُلَّ مَرْصَدٍ ۚ فَإِن تَابُوا وَأَقَامُوا
الصَّلَاةَ وَآتَوُا الزَّكَاةَ فَخَلُّوا سَبِيلَهُمْ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ۝٥

కాని ఏ బహుదైవారాధకులతో మీరు ఒప్పందం చేసుకున్నారో, వారు ఆపైన మీ పట్ల తమ మాటను నిలబెట్టుకోవడంలో ఏ మాత్రం కొరత రానివ్వక, మీకు విరుద్ధంగా ఇతరులెవరికీ సహాయం అందజేయక ఉన్నట్లయితే వారి ఎడల మీరు కూడా వారితో పెట్టుకున్న గడువు వరకు ఒప్పందాన్ని పాటించండి. అల్లాహ్ ధర్మనిష్ఠాపరులంటేనే ఇష్టపడతాడు.[5]

5 – 6 కనుక నిషిద్ధ మాసాలు కడిచిన తరువాత[6] బహుదైవారాధకులు ఎక్కడ ఎదురయితే అక్కడ వారిని హతమార్చండి, వారిని పట్టుకోండి, చుట్టుముట్టండి, ప్రతి మాటులో వారిపై దెబ్బతీయడానికి కాచుకు కూర్చోండి. కాని వారు పశ్చాత్తాపంతో మరలినట్లయితే, నమాజ్‌ని స్థాపిస్తూ, జకాత్‌ని చెల్లించినట్లయితే వారిని వదలివేయండి.[7] అల్లాహ్ అమితంగా మన్నించేవాడు ఎంతో కరుణించేవాడు.

3. ఈ ప్రకటన హి.శ.9, జిల్ హజ్జ 10వ తేదీన జరిగింది. ఆనాటి నుండి హి.శ.10, రబీ ఉస్సాని 10వ తేదివరకు నాలుగు నెలల గడువు వారికి ఇవ్వడం జరిగింది. ఈ మధ్యన వారు తమ స్థితిని గురించి బాగా ఆలోచించుకుని ఒక నిర్ణయానికి రావలసి ఉంది. పోరాడ దలిస్తే పోరాడటానికి సిద్ధం కావాలి. దేశం వదలివెళ్ళ దలిస్తే తమ శరణుపొందవలసిన స్థలం వెదుక్కోవాలి. ఇస్లామ్ స్వీకరించదలిస్తే బాగా ఆలోచించి మరీ నిర్ణయించుకోవాలి.

4. అంటే జిల్ హజ్జ 10వ తేది అన్నమాట. దాన్ని యౌమున్నహ్ర్ అంటారు. ప్రామాణిక హదీసుల ప్రకారం హజ్జతుల్ విదాలో దైవప్రవక్త (స) ప్రసంగిస్తూ జనుల్ని సంబోధించి నేడు ఏ దినం అని అడిగారు. దానికి అక్కడున్న జనం, యౌమున్నహ్ర్ అని పలికారు. అప్పుడు ఆయన, "నేడు హజ్జుల్ అక్బర్ (గొప్ప హజ్జ్) దినం" అని పురమాయించారు. 'హజ్జుల్ అక్బర్' అన్నది 'హజ్జుల్ అస్గర్' (చిన్న హజ్జ్)కు వ్యతిరేకార్థంలో ప్రయోగించేపదం. అరబ్బులు ఉమ్రాను 'హజ్జుల్ అస్గర్' అని అంటారు. దీనికి సదృశంగా జిల్‌హజ్జ నెల నిర్ణీత తేదీలలో జరిగేది 'హజ్జుల్ అక్బర్' అనిపించుకుంటుంది.

5. మీ విషయంలో వాగ్దానభంగం చెయ్యనివారి పట్ల మీరు వాగ్దానభంగం చెయ్యడం నిష్ఠాపరత్వానికి తగని పద్ధతి. ఎట్టిపరిస్థితిలోనూ 'తక్‌వా'ని (నిష్ఠాపరత్వాన్ని) స్థిరంగా పాటించేవారే అల్లాహ్ దృష్టిలో ప్రేమపాత్రులు.

6. మూలంలో ప్రయోగించిన اَشْهُرُ الْحُرُمُ **'అష్‌హురుల్ హురుమ్'** (నిషిద్ధ లేక పవిత్ర మాసాలు) అంటే ఇక్కడ, హజ్జ్, ఉమ్రాల కొరకు ప్రత్యేకించి పవిత్రంగా నిర్ణయించిన పవిత్రమాసాలు 'అష్‌హరు హురుమ్' కాదు. బహుదైవారాధకులకు ఇచ్చిన నాలుగు నెలల గడువు అని అర్థం. ఈ నాలుగు నెలల కాలంలో ముస్లిములు బహుదైవారాధకులను ముట్టడించడం నిషిద్ధం. గనక వీటిని నిషిద్ధ మాసాలని పేర్కొనడం జరిగింది.

وَاِنْ اَحَدٌ مِّنَ الْمُشْرِكِيْنَ اسْتَجَارَكَ فَاَجِرْهُ حَتّٰى يَسْمَعَ كَلٰمَ اللّٰهِ ثُمَّ اَبْلِغْهُ مَاْمَنَهٗ ؕ
ذٰلِكَ بِاَنَّهُمْ قَوْمٌ لَّا يَعْلَمُوْنَ ۝٦ كَيْفَ يَكُوْنُ لِلْمُشْرِكِيْنَ عَهْدٌ عِنْدَ اللّٰهِ وَعِنْدَ
رَسُوْلِهٖۤ اِلَّا الَّذِيْنَ عٰهَدْتُّمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ ۚ فَمَا اسْتَقَامُوْا لَكُمْ فَاسْتَقِيْمُوْا
لَهُمْ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ۝ كَيْفَ وَاِنْ يَّظْهَرُوْا عَلَيْكُمْ لَا يَرْقُبُوْا فِيْكُمْ
اِلًّا وَّلَا ذِمَّةً ؕ يُرْضُوْنَكُمْ بِاَفْوَاهِهِمْ وَتَاْبٰى قُلُوْبُهُمْ ۚ وَاَكْثَرُهُمْ فٰسِقُوْنَ ۝٨

మరి బహుదైవారాధకుల్లో ఎవరయినా శరణు కోరి నీ వద్దకు (దైవవాణి వినడానికి) రాగోరితే అతనికి శరణు ఇవ్వు, అతడు దైవవాణి వినే వరకు ఉండనిచ్చి తరువాత అతన్ని అతని భద్రమయిన నెలవు వరకు చేరవెయ్యి. ఇలా చెయ్యడానికి కారణం ఈ జనం ఏమీ ఎరుగని వారు కావడమే.[8] ع 1

7 – 12 ఈ బహుదైవారాధకుల పట్ల అల్లాహ్, ఆయన సందేశహరుల దృష్టిలో ఏదయినా ఒప్పందం చేసుకోవటం ఏ విధంగా సాధ్యమవుతుంది? – అయితే మీరు మస్జిదుల్ హరామ్ వద్ద ఒప్పందం చేసుకున్న వారు[9] తప్ప; మీ పట్ల వారు సవ్యంగా వ్యవహరిస్తూ ఉన్నంతవరకు మీరున్నూ వారి ఎడల చక్కగా వ్యవహరిస్తూ ఉండాలి, అల్లాహ్ ధర్మనిష్ఠగలవారినే ఇష్టపడతాడు – కాని వీరు తప్ప ఇతర బహుదైవారాధకులతో ఏ విధమయిన ఒప్పందమయినా ఎలా సాధ్యం– నిజానికి వారు మీపైన ఆధిక్యత పొందినట్లయితే మీ వ్యవహారంలో ఎలాంటి బంధుత్వాన్నీ ఖాతరు చెయ్యరు, మరే ఒప్పందపు బాధ్యతనూ పట్టించుకోరు. వారు తమ నోటితో మిమ్మల్ని సమ్మతింపజెయ్యాలని ప్రయత్నిస్తారు కాని వారి హృదయాలు ఒప్పుకోవు,[10] మరి వీరిలో అత్యధికులు పాపాతురులు.[11]

7. అంటే కేవలం తిరస్కారాన్ని, బహుదైవారాధనను వదలి, పశ్చాత్తాపం చెంది సత్యం వైపునకు మరలడం (తౌబా చెయ్యడం) తో సరిపోదు; వారు క్రియాత్మకంగా నమాజ్‌ని స్థాపించాలి, జకాత్‌నివ్వాలి. ఇలా చెయ్యనిదే వారు తిరస్కారాన్ని వదలి, ఇస్లామ్ స్వీకరించారని ఒప్పుకోవడం జరగదు. హజ్రత్ అబూబక్ర్ (ర) కాలంలో ధర్మభ్రష్టతా ఉపద్రవం విజృంభించినప్పుడు, ఆయన ఈ ఆయత్‌నే నిదర్శనంగా చూపి తర్కించారు. ప్రవక్త మహనీయుల (స) నిష్ర్కమణ తరువాత ఈ ఉపద్రవాన్ని లేవనెత్తిన వారిలో ఒక వర్గం వారు, తాము ఇస్లామ్‌ని తిరస్కరించడం లేదని, నమాజ్ చెయ్యడానికీ సిద్ధంగా ఉన్నామని అనేవారు. కాని జకాత్ ఇవ్వడానికి నిరాకరించేవారు. సహచర మహనీయులకు సాధారణంగా ఈ విషయం బాధించేది. ఇలాంటి వారిని ఎదిరించి పోరాడటం ఎంతవరకు సబబు అని చర్చించేవారు. అప్పుడు మహనీయ అబూబక్ర్ (రజి) ఈ ఆయత్‌ని పేర్కొనే వాదించారు. వారు షిర్క్ (బహుదైవారాధన)ను వదలి ఇస్లామ్ వైపునకు మరలి రావడంతో పాటు నమాజ్‌ని స్థాపించి, జకాత్ ఇచ్చిన పక్షంలోనే వారిని వదలివేసే ఆదేశం మనకు ఇవ్వడం జరిగిందని, వారు ఈ మూడు షరతుల్లో ఏ ఒక్కదాన్ని కాదన్నా మేము వారిని ఎలా వదలగలం? అన్నది ఆయన వాదన.

8. అంటే యుద్ధకాలంలోనూ శత్రువు ఎవరయినా ఇస్లామ్‌ను అర్థం చేసుకోగోరితే ముస్లిములు అతనికి

اِشْتَرَوْا بِاٰيٰتِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا فَصَدُّوْا عَنْ سَبِيْلِهٖ ؕ اِنَّهُمْ سَآءَ مَا كَانُوْا
يَعْمَلُوْنَ ۝ لَا يَرْقُبُوْنَ فِيْ مُؤْمِنٍ اِلًّا وَّلَا ذِمَّةً ؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُعْتَدُوْنَ ۝
فَاِنْ تَابُوْا وَاَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ فَاِخْوَانُكُمْ فِي الدِّيْنِ ؕ وَنُفَصِّلُ
الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ۝ وَاِنْ نَّكَثُوْٓا اَيْمَانَهُمْ مِّنْۢ بَعْدِ عَهْدِهِمْ وَطَعَنُوْا
فِيْ دِيْنِكُمْ فَقَاتِلُوْٓا اَئِمَّةَ الْكُفْرِ ۙ اِنَّهُمْ لَآ اَيْمَانَ لَهُمْ لَعَلَّهُمْ يَنْتَهُوْنَ ۝

వారు అల్లాహ్ వచనాలకు మారుగా అత్యల్ప ప్రతి మూల్యాన్ని స్వీకరించారు,[12] ఆ పైన దైవ మార్గంలో అవరోధాలయి నిల్చున్నారు.[13] వీరు చేస్తూ ఉన్నవన్నీ చాలా చెడ్డ చేష్టలు. ఏ విశ్వాసి విషయంలోనూ వీరు బంధుత్వాన్నీ లెక్కజెయ్యరు, మరే ఒప్పందపు బాధ్యతనూ ఖాతరు చెయ్యరు. అక్రమం ఎప్పుడు జరిగినా వారి తరఫునే జరిగింది. అందువల్ల వీరు పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలి, నమాజ్ స్థాపించి, జకాత్ చెల్లించినట్లయితే మీ ధార్మిక సోదరులవుతారు. అవగాహనాపరులయిన వారి కొరకు మేము మా ఆదేశాలను విడమర్చి తెలుపుతాము.[14] మరి ఒప్పందం చేసుకున్న తరువాత కూడా వీరు తమ ప్రమాణాలను భంగపరిస్తే, మీ ధర్మం మీద దాడులు ప్రారంభిస్తే తిరస్కార ధ్వజవాహకులతో పోరాడండి; వారి ప్రమాణాలు నమ్మదగ్గవి కావు. బహుశా (బలప్రయోగం వల్లనే) వీరు మాను కుంటారేమో![15]

భద్రత కల్పించి తమ దేశంలోకి రానివ్వాలి. అతనికి ఇస్లామ్‌ను బోధపరచాలి. అతను ఇస్లామ్ స్వీకరించకపోతే తమ భద్రతా కవచంలో అతన్ని అతని బసకు తిరిగి చేర్చాలి. ఫిక్‌హ్ (ఇస్లామీయ ధర్మశాస్త్రం)లో ఇలా భద్రత పొంది దారుల్ ఇస్లామ్‌లోకి వచ్చే వ్యక్తిని 'ముస్తా'మిన్' అంటారు.

9. అంటే బనీ కినాన, బనీ ఖుజాఅ, బనీ జుమ్రా అని భావం.

10. అంటే బయటికి సంధి షరతులు ఒప్పుకుంటారు కాని ఆంతర్యంలో వాగ్దాన భంగం చెయ్యాలన్న తలంపు ఉంటుంది. దీని నిర్ధారణ అనుభవపూర్వకంగానే జరిగింది. వారు ఎప్పుడు ఒప్పందం చేసినా దాన్ని భంగపరచడానికే చేశారు.

11. అంటే వీరు నైతిక బాధ్యతాభావం లేనటువంటి, నైతిక నియమాలను ఉల్లంఘించడంలో ఎలాంటి జంకు గొంకు లేనటువంటి జనులు.

12. అంటే ఒక వైపున అల్లాహ్ వచనాలు వారికి మంచిని, నిజాయితీని, ధర్మనియమాన్ని పాటించే పిలుపు నిస్తున్నాయి, మరోవైపున మనోకాంక్షల విశృంఖల అనుసరణవల్ల ప్రాప్తమయ్యే ప్రాపంచిక జీవితపు మూన్నాళ్ళ ముచ్చట్లు మరులుగొలుపుతున్నాయి. వీరు ఈ రెంటినీ బేరీజు వేసి మొదటిదాన్ని కాదని, రెండవ దాన్ని తమ కొరకు ఎన్నుకున్నారు.

13. అంటే ఈ దుర్మార్గులు, రుజుమార్గానికి బదులు అపమార్గాన్ని ఎన్నుకోవడంతో ఆగలేదు, పైగా సత్య సందేశ కార్యం ముందుకు సాగరాదని, శుభాన్నీ, శ్రేయాన్నీ అందజేసే ఈ పిలుపును ఎవరూ వినరాదని ప్రయత్నించారు. ఇంకా ఈ పిలుపునిచ్చే నోళ్ళనే శాశ్వతంగా మూయించాలని కూడా ప్రయత్నించారు.

اَلَا تُقَاتِلُوْنَ قَوْمًا نَّكَثُوْٓا اَيْمَانَهُمْ وَ هَمُّوْا بِاِخْرَاجِ الرَّسُوْلِ وَهُمْ بَدَءُوْكُمْ
اَوَّلَ مَرَّةٍ ؕ اَتَخْشَوْنَهُمْ ۚ فَاللّٰهُ اَحَقُّ اَنْ تَخْشَوْهُ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿۱۳﴾ قَاتِلُوْهُمْ
يُعَذِّبْهُمُ اللّٰهُ بِاَيْدِيْكُمْ وَيُخْزِهِمْ وَيَنْصُرْكُمْ عَلَيْهِمْ وَيَشْفِ صُدُوْرَ قَوْمٍ مُّؤْمِنِيْنَ ﴿۱۴﴾

13 – 16 మీరు ఇటువంటి జనంతో పోరాడరా[16] – తమ ప్రమాణాలను భంగపరుస్తూ ఉన్న వారు, దైవసందేశహరుని దేశం నుండి వెలివెయ్యాలని సంకల్పించిన వారు, ఇంకా మొదట అత్యాచారాన్ని ప్రారంభించినవారూ వీరే అయినప్పుడూ – వీరితో పోరాడరా? వీరంటే మీరేమయినా భయ పడుతున్నారా? మీరు విశ్వాసులే అయితే మీరు భయపడటానికి అధికంగా హక్కుగలవాడు అల్లాహ్ ఒక్కడే. వీరితో పోరాడండి, అల్లాహ్ వీరికి మీచేత శిక్ష విధింపజేస్తాడు, వీరిని పరాభవంపాలు చేస్తాడు, వీరికి ప్రతిగా మీకు సహాయపడతాడు, విశ్వాసులనేకమంది గుండెలు చల్లబరుస్తాడు,

అల్లాహ్ భువిలో స్థాపించగోరిన శుభకరమయిన జీవన వ్యవస్థ సంస్థాపననే అడ్డుకోవడానికి వారు శాయశక్తులా కృషిచేశారు; ఈ వ్యవస్థను సత్యమయినదని గ్రహించి దాన్ని అనుసరిస్తున్న వారి జీవితాలనే దుర్భరం చేశారు.

14. నమాజ్, జకాత్‌లను పాటించకుండా కేవలం తౌబా (పశ్చాత్తాపంతో మరలడం) వల్ల వారు మీ ధార్మిక సోదరులు కాజాలరని, ఇక్కడ మరోసారి విశదంగా ముస్లిములకు తెలుపడం జరిగింది.

ఐతే, ఇలా చేస్తే వారు మీ ధార్మిక సోదరులవుతారు అన్నదానికి భావం విస్తృతమయినది: ఈ నిబంధనలు పూర్తయిన దాని ఫలితంగా, వారి మీద చెయ్యెత్తడం, వారి ధనప్రాణాలను ముట్టుకోవడం మీకు ఎలాగూ నిషిద్ధమే. అంతేకాక దీని ప్రయోజనంగా ఇస్లామీయ సమాజంలో వారికి సమాన అధికారాలు ప్రాప్తమవు తాయి. సామాజికంగా, నాగరికంగా, చట్టపరంగా వారు ఇతర ముస్లిములకు సమాన స్థాయినే పొందుతారు. ఎలాంటి భేదమూ, వివక్ష వారి ప్రగతి మార్గంలో అవరోధం కాజాలదు.

15. ఇక్కడ సందర్భాన్నిబట్టి, ప్రమాణం, వాగ్దానం అంటే తిరస్కారాన్ని వదలి ఇస్లామ్ స్వీకరించే ఒప్పందం అని స్పష్టంగా విదితమవుతోంది. ఎందువల్లనంటే వారితో ఇక మరెలాంటి ఒప్పందమూ చేసుకునే ప్రశ్న మిగల్లేదు. వెనుకటి ఒప్పందాలన్నీ వారు భంగపరిచారు. వారి వాగ్దానభంగ పరంపర కారణంగానే అల్లాహ్, ఆయన సందేశహరుని పక్షాన సంబంధరాహిత్య ప్రకటన వారికి స్పష్టంగా వినిపించడం జరిగింది. ఇలాంటి వారితో మరే ఒప్పందమయినా చేసుకోవడం ఎలా సాధ్యం అనికూడా చెప్పడం జరిగింది. పైగా, వారు తిరస్కారాన్ని, బహుదైవా రాధనను వదలి, పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలి నమాజ్‌ని స్థాపించే, జకాత్‌ని చెల్లించే కట్టుబాటుకు ఒప్పుకుంటేనే వారిని వదలడం జరుగుతుందని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అందువల్ల ఈ ఆయత్‌లో ధర్మభ్రష్టులయినవారితో యుద్ధం జరిపే ఆదేశం అతి స్పష్టంగా ఉందని చెప్పవచ్చు. ఇందులో వాస్తవానికి, ఒకటిన్నర సంవత్సర కాలం తరువాత, హజ్రత్ అబూబక్ర్ (ర) ఖిలాఫత్ ప్రారంభదశలో రానున్న ధర్మభ్రష్టతా ఉపద్రవానికి సంకేతమూ ఉంది. హజ్రత్ అబూబక్ర్ (ర) అవలంబించిన వైఖరి సరిగ్గా ఈ ఆయత్‌లో అందజేసిన నిర్దేశన కనుగుణంగానే ఉంది. (ఇంకా వివరాలకు రచయిత వ్రాసిన 'ముర్తద్‌కి సజా ఇస్లామీ కానూన్‌మే' (ఇస్లామీయ శాసనంలో ధర్మభ్రష్టునికి శిక్ష) అనే ఉర్దూ పుస్తకం చూడండి)

16. ఇక ప్రసంగం ముస్లిముల వైపునకు మరలింది. వారిని యుద్ధానికి ప్రేరేపిస్తూ ధర్మం విషయంలో ఏ బంధుత్వాన్నీ, మరే సంబంధాన్నీ లేక ఏ ప్రాపంచిక ఆవశ్యకతనూ పరిగణనలోకి తీసుకోరాదని గట్టి హితోపదేశం చెయ్యడం జరిగింది. ఈ ప్రసంగభాగంలోని నిజసారాన్ని గ్రహించడానికి ఆ సమయంలో నెలకొన్న పరిస్థితుల స్వరూపాన్ని మరోసారి పరికించి చూడాలి. అప్పుడు ఇస్లామ్, దేశంలోని పెద్ద భూభాగాన్ని ఆక్రమించుకున్న విషయం నిజమే, అరేబియాలో ఇస్లామ్ మీద సవాలు విసరగల పెద్దశక్తి ఏదీ ఇక మిగల్లేదన్నది కూడా వాస్తవమే. అయినప్పటికీ ఆ సందర్భంలో ఏ నిర్ణయాత్మకమయిన చర్య, అత్యంత విప్లవాత్మకమయిన చర్య గైకొనడం జరుగుతున్నదో అందులో ప్రమాదంతో కూడుకున్న అనేక కోణాలు బాహ్యపరమయిన దృష్టికి కానవస్తున్నాయి:

ఒకటి, ఒప్పందాలన్నీ రద్దుచేస్తూ బహుదైవారాధకులయిన సమస్త తెగలను ఒకేసారి ఛాలెంజి చెయ్యడం, బహుదైవారాధకులు హజ్జ్ చెయ్యకుండా నిర్బంధించడం, కాబా నిర్వహణాధికారాల్లో మార్పు చెయ్యడం, అజ్ఞాన కాలపు ఆచారాలను పూర్తిగా అంతమొందించడం– ఇదంతా దేశమంతటా నిప్పంటించడంతో సమానం. ఇంకా బహుదైవారాధకులు, ద్వంద్వనీతిపరులు తమ ప్రయోజనాలను, దురభిమానాలను పరిరక్షించుకునేందుకు తమ చివరి నెత్తుటి బొట్టును సయితం చిందించడానికి సన్నద్ధులయ్యే విషయం.

రెండు, హజ్జ్‌ను కేవలం ఏకేశ్వరోపాసకులకే ప్రత్యేకించి, ముష్రికుల (బహుదైవారాధకుల) కొరకు కాబా దారి మూసివెయ్యడమంటే దేశ జనాభాలో ఇంకా బహుదైవారాధకులుగానే ఉన్న ఓ పెద్ద సంఖ్యను కాబా వైపుగా సంచరించకుండా నిరోధించడం అన్నమాట; ఇది కేవలం ధార్మిక కారణాలవల్లనే కాక ఆర్థిక కారణాల వల్ల కూడా అసాధారణ ప్రాముఖ్యమున్న విషయం. దాని మీదనే ఆ కాలంలో అరబ్బుల ఆర్థిక జీవితం చాలా మటుకు ఆధారపడి ఉండేది.

మూడు, హుదైబియా ఒప్పందం, మక్కా విజయాల తరువాత విశ్వాసం స్వీకరించిన వారికి ఈ వ్యవహారం కఠోర పరీక్షలాంటిది. వారి సోదరీసోదరులు, బంధువులూ సంబంధీకులు చాలామంది ఇంకా బహుదైవారాధకులుగానే ఉన్నారు. ఇస్లామ్ స్వీకరించినవారిలో కొందరి ప్రయోజనాలు ప్రాచీన అజ్ఞానకాలపు హోదాలు, పదవులతో కూడా ముడివడి ఉన్నాయి. ఇప్పుడు దాదాపు అరేబియా బహుదైవారాధకులందరి నిర్మూలనకు సన్నాహాలుగా అగుపిస్తున్నదంతా చూస్తూ ఉంటే, ఈ కొత్త ముస్లిములు స్వయంగా తమ చేతులారా, తమ కుటుంబాలను, తమ శరీరంలో భాగమయిన వారిని నేల మట్టం చెయ్యవలసి వస్తుంది. తమకున్న పదవుల్ని, హోదాలను, శతాబ్దాలుగా వస్తున్న తమ పెద్దరికపు ప్రత్యేకతల్ని అంతమొందించవలసి ఉంటుంది.

అయినప్పటికీ వాస్తవంగా వీటిలో ఏ ప్రమాదమూ క్రియారూపం ధరించి ముందుకు రాలేదు. సంబంధరాహిత్య ప్రకటనతో దేశంలో అంతటా యుద్ధజ్వాలలు ప్రజ్వరిల్లడానికి బదులు విషయం మరోలా పరిణమించింది. అరేబియా చుట్టుపట్ల ప్రాంతాలన్నింటి నుండి మిగిలిన బహుదైవారాధకుల తెగల నాయకులు, పెద్దలు, బృందాలు బృందాలుగా రాసాగారు. వారు ప్రవక్త మహనీయుని (స) సమక్షంలో ఇస్లామ్ స్వీకారం, విధేయతా ప్రమాణాలు చెయ్యసాగారు. వారు ఇస్లామ్ స్వీకరించిన తరువాత ప్రవక్త మహనీయులు ప్రతిఒక్కరినీ వారివారి హోదాలపైన కొనసాగనిచ్చారు. (ఇవన్నీ తరువాతి పరిణామాలు) ఇంతకూ ఈ పాలిసీ ప్రకటన చేస్తున్న సమయాన ఎవరూ ఈ పరిణామాలను ముందుగానే ఊహించలేదు. పైగా ఈ ప్రకటనతోపాటే, శక్తినుపయోగించి దాన్ని అమలు జరపడానికి ముస్లిములు పూర్తిగా సన్నద్ధులు కాకపోతే, బహుశా ఈ పరిణామాలు వెలుగులోకి వచ్చేవి కూడా కాదేమో. అందువల్ల ఆ సమయాన ముస్లిములను దైవ మార్గంలో నిరంతర కృషి సలిపేందుకు మహోద్వేగ పూర్వకంగా ప్రేరేపించడం అవసరం. వారికి ఈ పాలిసీని అమలు జరిపే విషయంలో కానవస్తున్న సంశయాలనన్నింటినీ దూరం చెయ్యడం కూడా అవసరమే. ఇంకా దైవాభీష్టాన్ని నెరవేర్చడంలో దేన్నీ ఖాతరు చేయరాదన్న

وَيُذْهِبْ غَيْظَ قُلُوْبِهِمْ ۭ وَيَتُوْبُ اللّٰهُ عَلٰي مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ عَلِيْمٌ
حَكِيْمٌ ۝ اَمْ حَسِبْتُمْ اَنْ تُتْرَكُوْا وَلَمَّا يَعْلَمِ اللّٰهُ الَّذِيْنَ جٰهَدُوْا مِنْكُمْ
وَلَمْ يَتَّخِذُوْا مِنْ دُوْنِ اللّٰهِ وَلَا رَسُوْلِهٖ وَلَا الْمُؤْمِنِيْنَ وَلِيْجَةً ۭ وَاللّٰهُ
خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ۝ مَا كَانَ لِلْمُشْرِكِيْنَ اَنْ يَّعْمُرُوْا مَسٰجِدَ اللّٰهِ شٰهِدِيْنَ ع
عَلٰٓي اَنْفُسِهِمْ بِالْكُفْرِ ۭ اُولٰۗىِٕكَ حَبِطَتْ اَعْمَالُهُمْ ۚ وَفِي النَّارِ هُمْ خٰلِدُوْنَ ۝

వారి గుండెల మంటను శమింపజేస్తాడు, తాను కోరిన వారికి పశ్చాత్తాపంతో మరలే సద్బుద్ధిని కూడా కలుగజేస్తాడు.[17] అల్లాహ్ సర్వజ్ఞాని, వివేకి. మీరు ఏమనుకున్నారు, మిమ్మల్ని ఇట్టే వదలివేయడం జరుగుతుందని భావిస్తున్నారా? నిజానికి ఇంకా అల్లాహ్ పరిశీలించనేలేదే – మీలో (ఆయన మార్గాన) ప్రాణాలొడ్డి పోరాడినవారెవరో, అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణీ, విశ్వాసుల్ని తప్ప మరెవరినీ తమ ప్రాణమిత్రులుగా చేసుకోని వారెవరో పరీక్షించనేలేదే?[18] మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరిగినవాడే. ع 2

17 - 22 అల్లాహ్ మస్జిదులకు రక్షకసేవకులవడం బహుదైవారాధకులకు తగిన పని కాదు, వాస్తవంగా వారు తమకు వ్యతిరేకంగా తామే తిరస్కారపు సాక్ష్యాన్నిస్తున్నారు.[19] వారి ఆచరణలయితే అన్నీ వృధా అయ్యాయి,[20] నరకంలోనే వారు సదా ఉండవలసి ఉంది.

విషయమూ వారికి నిర్దేశించడం కూడా అవసర మయింది. ఇదే ఈ ప్రసంగంలోని విషయం.

17. ఇది, ముమ్ముందు నిజం కాబోతున్న విషయాన్ని సంకేతప్రాయంగా సంభావ్యమని తెలుపడం మాత్రమే. ఈ ప్రకటన ఇలా చెయ్యగానే అలా దేశంలో రక్తపుటేరులు ప్రవహిస్తాయని అనుకుంటున్న ముస్లిముల ఈ అపోహను దూరం చేయడానికి సంకేతప్రాయంగా ఇలా తెలుపడం జరిగింది: ఈ పాలిసీని అవలంబించడం వల్ల యుద్ధ వాతావరణం ఏర్పడే ఆస్కారమున్నట్లే పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలే భాగ్యం జనులకు ప్రాప్తమయ్యే అవకాశం కూడా ఉంది. కాని ఈ సంకేతాన్ని చాలా స్పష్టంగా వ్యక్తం చేయలేదు. అలా చేసినట్లయితే ఒకవైపున ముస్లిముల యుద్ధ సన్నాహాలు మందగిస్తాయి, మరో వైపున బహుదైవారాధకులకు ఇచ్చిన హెచ్చరిక కూడా పల్చబడుతుంది. ఆ హెచ్చరిక కారణంగానే వారు తమ స్థితిని గురించి, దాని సున్నితత్వాన్ని గురించి ఎంతో గంభీరంగా పరిశీలించడానికి, కడకు ఇస్లామీయ వ్యవస్థలో ఇమిడిపోవడానికీ సన్నద్ధులయ్యారు.

18. సమీపకాలంలో ఇస్లామ్ స్వీకరించిన వారిని సంబోధించి ఇలా సెలవీయడం జరిగింది: ఈ పరీక్షను దాటి మీరు దైవాన్నీ, ఆయన ధర్మాన్నీ తమ ధన ప్రాణాల కన్నా, తమ బంధుజనం కన్నా ప్రియమయినవిగా భావిస్తున్నట్లు నిరూపించుకోనంతవరకు మీరు నిజమయిన విశ్వాసులుగా పరిగణించబడరు. ఇప్పటి వరకు కనిపిస్తున్న దాన్ని బట్టి సత్యప్రియులయిన విశ్వాసుల, ప్రప్రథమ అగ్రగాముల త్యాగాల ఫలితంగా ఇస్లామ్ ఆధిక్యతపొంది దేశమంతటా ప్రాబల్యం పొందింది, ఫలితంగా మీరూ ముస్లిములయ్యారు, అంతే.

19. అంటే, దైవంతోపాటు, దేవుని లక్షణాలు, అధికారాలు, హక్కులలో ఇతరుల్నీ భాగస్వాములుగా

إِنَّمَا يَعْمُرُ مَسٰجِدَ اللّٰهِ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى
الزَّكٰوةَ وَلَمْ يَخْشَ اِلَّا اللّٰهَ فَعَسٰٓى اُولٰٓئِكَ اَنْ يَّكُوْنُوْا مِنَ الْمُهْتَدِيْنَ ﴿١٨﴾ اَجَعَلْتُمْ
سِقَايَةَ الْحَآجِّ وَعِمَارَةَ الْمَسْجِدِ الْحَرَامِ كَمَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَجٰهَدَ
فِيْ سَبِيْلِ اللّٰهِ ؕ لَا يَسْتَوٗنَ عِنْدَ اللّٰهِ ؕ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿١٩﴾

అల్లాహ్ మస్జిదులకు (ఆవాస) శోభ చేకూర్చే(రక్షక సేవకులు) వారయితే కేవలం అల్లాహ్‌ను, అంతిమ దినాన్నీ నమ్మేవారు, నమాజ్‌ని స్థాపించేవారు, జకాత్‌ని చెల్లించేవారు, అల్లాహ్‌కు తప్ప మరెవరికీ భయపడని వారే కాగలరు. వీరే సన్మార్గాన్ని అనుసరిస్తారని ఆశించవీలుంది. హాజీలకు నీళ్లు త్రాగించడమయినా, పవిత్ర మస్జిద్ సేవ చేయడమయినా, అల్లాహ్‌నూ అంతిమ దినాన్నీ విశ్వసించి, దైవ మార్గంలో ప్రాణాలొడ్డి శ్రమించే వాని కృషికి సమానమని మీరు పరిగణిస్తున్నారా?[21] దైవం దృష్టిలో వీరిరువురు సమానం కాదు, మరి అల్లాహ్ అత్యాచారులకు సన్మార్గం చూపడు.

ఎంచేవారు, ఒకే దైవం ఆరాధనకు నిర్మించిన మస్జిదులకు ముతవల్లీలు (నిర్వాహకులు)గా, ముజావర్‌లు (కాపలా దారులు)గా, సేవకులుగా, ఆవాసితులుగా అలరారేందుకు ఎలా యోగ్యులవగలరు? మరీ ముఖ్యంగా వారు స్వయం గానూ ఏకేశ్వరోపాసనా సందేశాన్ని స్వీకరించడానికి నిరాకరించినప్పుడు, 'మేము మా ఆరాధన, దాస్యాలు ఒకే దైవానికి ప్రత్యేకించడానికి అంగీకరించ'మని వారు స్పష్టంగా ప్రకటించినప్పుడు, కేవలం దేవుని ఆరాధనకు మాత్రమే నిర్మించిన ఆరాధనాలయానికి ముతవల్లీలుగా ఉండటానికి వారికి హక్కు ఎక్కడిది?

ఇక్కడ ఈ విషయం సర్వసామాన్యంగా వర్తించేలా చెప్పినప్పటికీ, వాస్తవికత రీత్యా కూడా అది సర్వ సామాన్యమయినదే అయినప్పటికీ, ముఖ్యంగా ఇక్కడ ప్రస్తావనకు గల ఉద్దేశ్యం, కాబా గృహం, మస్జిదుల్ హరామ్‌ల నుండి బహుదైవారాధకుల నిర్వహణాధికారాల (తవల్లియ్యత్)ను అంతమొందించడం, దాని మీద చిరకాలానికిగాను ఏకేశ్వరోపాసకుల తవల్లియ్యత్ (నిర్వహణ కర్తృత్వం)ని సుస్థాపితం చెయ్యడం.

20. అంటే వారు చేసిన కొద్దో గొప్పో దైవగృహ సేవలు కూడా వృధా పోయాయి. కారణం, వారు సేవతో పాటు బహుదైవారాధనా పద్ధతులు, అజ్ఞానపు రీతులు కూడా కలగాపులగం చేయడం. వారు చేసిన కొద్దిపాటి మంచిని వారి పెద్ద చెడుగు హరించివేసింది.

21. అంటే ఏదయినా యాత్రా స్థలానికి పీఠాధిపత్యం, కాపుదల, కొన్ని ప్రదర్శనా ప్రధానమయిన మతాచారాలు నిర్వహించడాన్ని ప్రపంచంలోని స్థూల దృష్టి కలవారు సాధారణంగా, ఉత్కృష్టతకు పవిత్రతకు ఆధారాలుగా భావిస్తారు. కాని దైవం దృష్టిలో వాటికి ఏ మాత్రం స్థానం, విలువా లేవు. అసలు విలువయితే, విశ్వాసం, దైవ మార్గంలో త్యాగశీలతకు లభిస్తుంది. ఈ సద్గుణ సంపన్నుడు ఏ వ్యక్తి అయినా విలువయినవాడే. అతను ఏ అగ్ర వంశానికి చెందిన వాడూ కాకపోయినా, ఎలాంటి విశేష కలికితురాయిలు అతనికి లేకపోయినా సరే. కాని ఈ గుణగణాలు లేనివారు, కేవలం ఒక మహనీయుని సంతానమవడం చేతనో, పీఠాధిపత్యం వారి వంశంలో తరతరాలుగా వస్తున్నందువల్లనో, వారు కొన్ని ప్రత్యేక సందర్భాలలో కొన్ని మతపరమయిన ఆచారాల ప్రదర్శన అతి వైభవంగా చేస్తున్నందువల్లనో వారు ఎలాంటి

اَلَّذِيْنَ اٰمَنُوْا وَهَاجَرُوْا وَجٰهَدُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ۙ اَعْظَمُ
دَرَجَةً عِنْدَ اللّٰهِ ؕ وَاُولٰٓئِكَ هُمُ الْفَآئِزُوْنَ ۝ يُبَشِّرُهُمْ رَبُّهُمْ بِرَحْمَةٍ مِّنْهُ وَرِضْوَانٍ
وَّجَنّٰتٍ لَّهُمْ فِيْهَا نَعِيْمٌ مُّقِيْمٌ ۝ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ؕ اِنَّ اللّٰهَ عِنْدَهٗٓ اَجْرٌ عَظِيْمٌ ۝
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوْٓا اٰبَآءَكُمْ وَاِخْوَانَكُمْ اَوْلِيَآءَ اِنِ اسْتَحَبُّوا الْكُفْرَ
عَلَى الْاِيْمَانِ ؕ وَمَنْ يَّتَوَلَّهُمْ مِّنْكُمْ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ۝ قُلْ اِنْ كَانَ اٰبَآؤُكُمْ
وَاَبْنَآؤُكُمْ وَاِخْوَانُكُمْ وَاَزْوَاجُكُمْ وَعَشِيْرَتُكُمْ وَاَمْوَالُ ۨ اقْتَرَفْتُمُوْهَا وَتِجَارَةٌ
تَخْشَوْنَ كَسَادَهَا وَمَسٰكِنُ تَرْضَوْنَهَآ اَحَبَّ اِلَيْكُمْ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖ وَجِهَادٍ
فِيْ سَبِيْلِهٖ فَتَرَبَّصُوْا حَتّٰى يَاْتِيَ اللّٰهُ بِاَمْرِهٖ ؕ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْفٰسِقِيْنَ ۝ ع ٣ ٩

విశ్వసించి, దైవ మార్గంలో ఇల్లూ వాకిలి వదలి, ధన ప్రాణాలతో పోరాడిన వారి స్థాయి, అల్లాహ్ దృష్టిలో ఘనమయినది. వీరే సఫలత పొందేవారు. వారి ప్రభువు వారికి, తన కారుణ్యం, ప్రసన్నతాభాగ్యం, శాశ్వత విలాస సామగ్రి పొందుపరచిన స్వర్గాల శుభవార్తను అందజేస్తున్నాడు. వాటిలోనే వారు సదా ఉంటారు. సేవలకు ప్రతిఫలమివ్వడానికి, నిస్సందేహంగా అల్లాహ్ వద్ద పుష్కలంగా ఉంది.

23 – 24 విశ్వసించిన జనులారా, విశ్వాసానికి బదులుగా తిరస్కారానికి ప్రాధాన్యతనిస్తే, మీ తండ్రులూ సోదరుల్ని కూడా మీ సన్నిహితులుగా చేసుకోకండి. మీలో ఎవరయితే వారిని తమ సన్నిహితులుగా చేసుకుంటారో నిస్సందేహంగా వారే దుర్మార్గులు. ప్రవక్తా చెప్పివెయ్యి, ఒకవేళ మీ తండ్రులు, మీ తనయులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ బంధు వర్గంలోని వారు, మీరు సంపాదించుకున్న మీ సంపదలు, మందగిస్తాయని మీరు భయపడుతున్న మీ వ్యాపారాలు, మీకు ఎంతో ఇష్టమయిన మీ ఇండ్లు – అన్నీ, అల్లాహ్, ఆయన సందేశహరుడు, ఆయన మార్గాన సతతసమరం కన్నా మీకు ప్రియ పాత్రమయినవయితే, నిరీక్షించండి, అల్లాహ్ తన తీర్పును మీ ముందుకు తీసుకువచ్చే వరకు.[22] అల్లాహ్ పాపాతురులకు మార్గం చూపడు. ع 3

స్థానానికయినా అర్హులు కాజాలరు. పైగా, వారి అవాస్తవమయిన 'అనువంశిక' హక్కుల్ని అంగీకరించి, పవిత్ర స్థలాలను, మత సంస్థల్ని ఇలాంటి అయోగ్యులయిన వారి చేతుల్లో పెట్టడం ధర్మసమ్మతమూ కాజాలదు.

22. అంటే 'మిమ్మల్ని తొలగించి నిజమయిన ధార్మికతా వరప్రసాదాన్ని, దాని ఉన్నతి కొరకు నడుం కట్టి నిలబడే గౌరవాన్ని, ధర్మబోధన, మార్గనిర్దేశనకు నాయకత్వాన్ని మరేదయినా వర్గానికి ప్రసాదించే వరకు వేచి ఉండండి' అని భావం.

لَقَدْ نَصَرَكُمُ اللّٰهُ فِيْ مَوَاطِنَ كَثِيْرَةٍ ۙ وَّيَوْمَ حُنَيْنٍ ۙ اِذْ اَعْجَبَتْكُمْ كَثْرَتُكُمْ
فَلَمْ تُغْنِ عَنْكُمْ شَيْـًٔا وَّضَاقَتْ عَلَيْكُمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ ثُمَّ وَلَّيْتُمْ
مُّدْبِرِيْنَ ۝ ثُمَّ اَنْزَلَ اللّٰهُ سَكِيْنَتَهٗ عَلٰى رَسُوْلِهٖ وَعَلَى الْمُؤْمِنِيْنَ وَ اَنْزَلَ
جُنُوْدًا لَّمْ تَرَوْهَا وَعَذَّبَ الَّذِيْنَ كَفَرُوْا ۭ وَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ۝
ثُمَّ يَتُوْبُ اللّٰهُ مِنْۢ بَعْدِ ذٰلِكَ عَلٰى مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝

25 – 27 ఇంతకు పూర్వం అనేక సందర్భాలలో అల్లాహ్ మీకు సహాయపడి ఉన్నాడు. ఇటీవలనే 'హునైన్' పోరాటం నాడు (ఆయన ఆదుకున్న గొప్ప విధానాన్ని మీరు చూసే ఉన్నారు.)[23] ఆ రోజున మీరు మీ అధిక సంఖ్యాబలం పట్ల విర్రవీగారు. కాని అది మీకు ఏ విధంగానూ తోడ్పడలేదు. నేల ఎంతో విశాలమయినప్పటికీ మీకొరకు కుంచించుకుపోయింది. మీరు వెనుతిరిగి పరుగుతీశారు. తరువాత అల్లాహ్ తన ప్రవక్త మీదను, విశ్వాసుల మీదను తన పక్షంగా నెమ్మదిని నెలకొనజేశాడు, మీకు కానరాని సైన్యాలను అవతరింపజేశాడు, సత్య తిరస్కారులను శిక్షించాడు – సత్యాన్ని తిరస్కరించే వారికి ఇదే సరయిన ప్రతిఫలం. ఇంకా (మీరు ఇదీ గమనించే ఉంటారు) ఈ విధంగా శిక్షించిన తరువాత అల్లాహ్ తాను తలచిన వారికి పశ్చాత్తాపంతో మరలే సద్బుద్ధినీ ప్రసాదిస్తాడు.[24] అల్లాహ్ చూపోపు వహించేవాడు, కనికరించేవాడూను.

23. 'సంబంధరాహిత్య ప్రకటన' వంటి ప్రమాదకర మయిన పాలిసీని అమలు జరుపగానే అరేబియా అంతటా, మూల మూల నుంచి యుద్ధజ్వాలలు చెలరేగు తాయని, వాటిని ఎదుర్కోవడం మహా కష్టమని భయపడు తున్న వారినుద్దేశించి ఇలా సెలవీయడం జరుగుతోంది: 'ఈ సంశయాలతో భయకంపితులవడం దేనికీ? దీనికన్నా భయానక సందర్భాలలో మీకు సహాయం చేసిన దైవం మీ సహాయానికి ఇప్పుడూ ఉన్నాడు. ఈ ధర్మ కార్యం కేవలం మీ శక్తిపైనే ఆధారపడి ఉంటే మక్కాను దాటి ముందుకు సాగేది కాదు. లేకపోతే బద్ర్‌లోనయితే తప్పక అంతమయి పోయేది. కాని దీని వెనకాల అల్లాహ్ శక్తి పనిచేస్తోంది. పూర్వపు అనుభవాల ద్వారా ఈ పాటికి మీకు బోధపడే ఉంటుంది– అల్లాహ్ శక్తి మాత్రమే ఇంతవరకు దీన్ని వికసింపజేసింది అని. అందువల్ల నమ్మకంగా నిలబడండి, నేడు కూడా ఆయనే దాన్ని వికసింపజేస్తాడు.

హునైన్ పోరాటాన్ని ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. అది షవ్వాల్ హి.శ.8లో ఈ ఆయత్‌ల అవతరణకు కేవలం 12, 13 నెలల ముందు మక్కా, తాయిఫ్‌ల మధ్య, హునైన్ లోయలో సంభవించింది. ఈ గజ్వా (ప్రవక్త పాల్గొన్న యుద్ధం)లో ముస్లిములు 12 వేల సేనతో పాల్గొన్నారు. ఇంతకు పూర్వం ఇంతపెద్ద సేన ఏ గజ్వాలోనూ సమకూరలేదు. మరోవైపున తిరస్కారులు వీరి కన్నా ఎంతో తక్కువగా ఉన్నారు. అయినప్పటికీ హవాజిన్ తెగవారి విలుకాండ్రు ముస్లిములను వెను త్రిప్పారు. ఇస్లామీయ సేన మాచెడ్డగా ఛిన్నాభిన్నమయి పోయి పూర్తిగా దెబ్బతిన్నది. అప్పుడు కేవలం ప్రవక్త మహనీయులు (స), పిడికెడు మంది త్యాగధనులయిన సహచరులు (ర) మాత్రమే నిలకడ చూపగలిగారు. వారి స్థయిర్యం కారణంగానే ముస్లిమ్ సేనలు మళ్ళీ క్రమబద్ధ మయ్యాయి. చివరికి విజయం ముస్లిముల చేజిక్కింది,

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّمَا الْمُشْرِكُوْنَ نَجَسٌ فَلَا يَقْرَبُوا الْمَسْجِدَ الْحَرَامَ بَعْدَ
عَامِهِمْ هٰذَا ۚ وَاِنْ خِفْتُمْ عَيْلَةً فَسَوْفَ يُغْنِيْكُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖٓ اِنْ شَآءَ ۭ
اِنَّ اللّٰهَ عَلِيْمٌ حَكِيْمٌ ۝ قَاتِلُوا الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَلَا بِالْيَوْمِ الْاٰخِرِ
وَلَا يُحَرِّمُوْنَ مَا حَرَّمَ اللّٰهُ وَرَسُوْلُهٗ وَلَا يَدِيْنُوْنَ دِيْنَ الْحَقِّ مِنَ الَّذِيْنَ
اُوْتُوا الْكِتٰبَ حَتّٰى يُعْطُوا الْجِزْيَةَ عَنْ يَّدٍ وَّهُمْ صٰغِرُوْنَ ۝ وَقَالَتِ الْيَهُوْدُ ع ۴
عُزَيْرُ ۨ ابْنُ اللّٰهِ وَقَالَتِ النَّصٰرَى الْمَسِيْحُ ابْنُ اللّٰهِ ۭ ذٰلِكَ قَوْلُهُمْ بِاَفْوَاهِهِمْ ۚ
يُضَاهِـُٔوْنَ قَوْلَ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَبْلُ ۭ قٰتَلَهُمُ اللّٰهُ ۚ اَنّٰى يُؤْفَكُوْنَ ۝

28 విశ్వసించిన వారలారా, బహుదైవారాధకులు అపరిశుద్ధులు. అందువల్ల ఈ సంవత్సరం తరువాత వీరు పవిత్ర మస్జిద్ దరిదాపులలో కూడా తారసపడరాదు.[25] ఒకవేళ మీకు లేమి ఆవహిస్తుందన్న భయముంటే, అల్లాహ్ తన అనుగ్రహంతో మిమ్మల్ని కలవారుగా చెయ్యడం, ఆయన కోరుకుంటే అసంభవమేమీకాదు. అల్లాహ్ సర్వజ్ఞాని, వివేచనాశీలి.

29 – 35 పోరాడండి, గ్రంథవహులలో అల్లాహ్‌నీ, అంతిమదినాన్నీ విశ్వసించనివారితో,[26] అల్లాహ్, ఆయన సందేశహరుడు నిషిద్ధమని నిర్ణయించిన దాన్ని నిషిద్ధమయినదిగా పరిగణించని వారితో,[27] సత్యధర్మాన్ని తమ ధర్మంగా స్వీకరించనివారితో– వారు తమ చేజేతులా జిజ్‌యా అందజేసి అల్పులయి మెలిగే వరకు ఎదురొడ్డి పోరాడండి.[28] (ع 4) ఉజైర్ అల్లాహ్ కుమారుడని యూదులు అంటారు.[29] క్రయిస్తవులేమో క్రీస్తు అల్లాహ్ కుమారుడని అంటారు. ఇవి నిరాధారమయిన మాటలు, వీరు తమనోటికి వచ్చినట్లు పలుకుతుంటారు, తమకు ముందు తిరస్కారానికి లోనయినవారిని చూసి వారి అనుకరణలో పలికేమాటలు ఇవి.[30] దైవం వీరిని నాశనం చేయ, వీరు ఎందుకు ఇలా మోసపోతున్నారో.

లేకపోతే మక్కా విజయం తరువాత సాధించినదంతా హునైన్‌లో కోల్పోవలసి వచ్చేది.

24. హునైన్ గజ్వాలో గెలుపొందిన తరువాత ప్రవక్త మహనీయులు (స) ఓడిపోయిన శత్రువుల ఎడల అనుగ్రహశీలురుగా, విశాల హృదయులుగా ప్రవర్తించిన తీరు ఫలవంతమయింది. వారిలో చాలా మంది ముస్లిములయ్యారు. ఈ ఉదాహరణ ద్వారా ముస్లిములకు చెప్పదలచిన దేమిటంటే, 'ఇక అరేబియాలోని బహుదైవారాధకులందరినీ తరిమివెయ్యడం జరుగుతుందని మీరెందుకు భావిస్తున్నారు? అలా కాదు, మునుపటి అనుభవాల దృష్ట్యా ఒక విషయం మీరు గుర్తించగలగాలి. అజ్ఞాన వ్యవస్థ వృద్ధికీ, మనుగడకు మరో ఆశ ఏదీ జనంలో మిగులనప్పుడు, వారు అజ్ఞానాన్ని పట్టుకు వ్రేలాడే ఆధారాలన్నీ మటుమాయమయినప్పుడు, వారు

తమంతటతామే ఇస్లామ్ కారుణ్యచ్ఛాయలో శరణు పొందడానికి వస్తారని ఆశించాలి.'

25. అంటే ముస్మందు, వారు హజ్జ్ చేయడం, దర్శనార్థం రావడం మటుకేకాదు, మస్జిదుల్ హరామ్ (పవిత్ర కాబా గృహం) సరిహద్దుల్లోకి వారి ప్రవేశం కూడా నిషిద్ధమే. తద్వారా బహుదైవవాద విధానాలు, అజ్ఞాన రీతులు పునరావృతమయ్యే అవకాశం మిగులదు. 'అపరిశుద్ధులు' అంటే వారు స్వయాన అపరిశుద్ధులని అర్థం కాదు. వారి విశ్వాసాలు, వారి నైతిక విధానం, వారి ఆచరణ, వారి అజ్ఞానపూర్వక జీవన విధానం అపరిశుద్ధమయినవి అని భావం. ఈ మాలిన్యం కారణంగానే హరమ్ (కాబా) సరిహద్దుల్లో వారి ప్రవేశాన్ని నిషేధించడం జరిగింది. ఇమామ్ అబూ హనీఫా దృష్టిలో, వారు హజ్జ్, ఉమ్రా, అజ్ఞానపుటాచారాలు నిర్వహించడానికి మాత్రమే హరమ్ సరిహద్దుల్లోకి వెళ్ళరాదన్నది దీని ఉద్దేశ్యం. ఇమామ్ షాఫియీనానుసరించి, వారు ఎప్పటికీ మస్జిదుల్ హరామ్ లోకి ప్రవేశించలేరు. ఇమామ్ మాలిక్ అభిప్రాయంలో మస్జిదుల్ హరామ్‌లోనే కాదు, మరే మస్జిద్‌లోనూ వారి ప్రవేశం సరయినది కాదు. కాని ఈ చివరి అభిప్రాయం సరయినదికాదు. ఎందుకంటే స్వయంగా ప్రవక్త మహనీయులే (స) ప్రవక్త మస్జిద్‌లో వారి ప్రవేశానికి అనుమతినిచ్చారు.

26. గ్రంథవహులు దైవాన్నీ పరలోకాన్నీ నమ్ముతున్నట్లు ప్రకటించినా వాస్తవానికి వారు అటు దైవాన్నీ నమ్మరు, మరి పరలోకాన్నీ నమ్మరు. దైవాన్ని నమ్మడమంటే మనిషి కేవలం దేవుడున్నాడని నమ్మడం మాత్రమే కాదు, దేవుడు ఒక్కడే ఆరాధ్యుడని, ఆయన ఒక్కడే ప్రభువని అంగీకరించాలి; ఆయన ఉనికిలోను, గుణగణాల్లోనూ, ఆయన హక్కులూ అధికారాల్లోనూ తానూ భాగస్వామికారాదు, ఇతరుల్నీ భాగస్వాములుగా ఎంచరాదు. కాని క్రైస్తవులు, యూదులు ఉభయులూ ఈ అపరాధానికి పాల్పడుతుంటారు. తరువాతి ఆయత్‌లలో దీన్ని విశదంగా వివరించడం జరిగింది. అందువల్ల వారు దైవాన్ని నమ్మడం అర్థరహితం. దాన్ని ఎట్టి పరిస్థితిలోనూ దైవ విశ్వాసమని అనడానికి వీలుపడదు. అలాగే పరలోకాన్ని నమ్మడమంటే, మనిషి మరణించిన తరువాత తాను మళ్ళీ లేపబడతానని నమ్మడం మాత్రమేకాదు, దానితోపాటు ఈ విషయాలూ నమ్మాలి: అక్కడ సిఫారసు చేసే ఏ కృషి, ఏ పరిహారం, మత పెద్దలతో గల ఏ సంబంధం ప్రయోజనకరం కావు; అక్కడ ఎవరూ మరెవరికీ పాప పరిహారం కాజాలరు; దేవుని న్యాయ పీఠంలో నిష్పక్ష పాతమయిన న్యాయమే జరుగుతుంది; అక్కడ మనిషి విశ్వాసమూ, ఆచరణలు తప్ప మరేదీ పరిగణనలోకి రాదు. ఈ పూర్తి విశ్వాసాన్ని కాదని పరలోకాన్ని నమ్మడం నిష్ప్రయోజనం. కాని యూదులూ క్రైస్తవులు ఈ కోణంలోనే తమ పరలోక విశ్వాసాన్ని కలుషితం చేసుకున్నారు. అందువల్ల వారి పరలోక విశ్వాసం కూడా పరిపక్వం కాదు.

27. అంటే, అల్లాహ్ తన సందేశహరుని ద్వారా అవతరింపజేసిన షరీఅత్‌ని (ధర్మశాస్త్రాన్ని) తమ జీవన నియమావళిగా చేసుకోరు.

28. అంటే, పోరుకు లక్ష్యం వారు విశ్వసించి సత్యధర్మ అనుయాయులు కావాలన్నది కాదు. వారి స్వీయాధికారం, ఆధిక్యతలు అంతమయిపోవాలి; వారు భువిలో పాలకులుగా, అధికారులుగా చెలామణి కారాదు, ప్రపంచ జీవన వ్యవస్థ నిర్వహణాపాశాలు, పరిపాలన, నాయకత్వపు అధికారాలు సత్యధర్మ అనుయాయుల చేతుల్లోకి రావాలి, వారేమో వీరి పాలితులుగా, ఆజ్ఞా పాలకులుగా, విధేయులుగా జీవించాలి – ఇదీ ఈ పోరుకు లక్ష్యం.

ఇస్లామీయ రాజ్యంలో 'జిమ్మీ' (దాని ముస్లిమేతర ప్రజ)లకు ప్రభుత్వం కల్పించే రక్షణ, భద్రతలకు బదులుగా చెల్లించే రుసుము 'జిజ్‌యా' అనబడుతుంది. పైగా అది వారు విధేయతకు సమ్మతించినట్లు గుర్తు కూడా. చేజేతులా 'జిజ్‌యా' అందజేయడం అన్న దానికి భావం, బుద్ధిగా విధేయతాభావంతో జిజ్‌యా చెల్లించడం అన్నది. అల్పులయి మెలగటం అన్న దానికి భావం, భువిలో పెద్దలుగా చెలామణికావలసింది వారు కారు, దైవ ప్రాతినిధ్య విధిని నిర్వర్తిస్తున్న విశ్వాసులే పెద్దలుగా అలరారాలి అని.

ప్రారంభంలో ఈ ఆదేశం యూదులూ, క్రైస్తవుల విషయంలో ఇవ్వడం జరిగింది. కాని తరువాత ప్రవక్త మహనీయులు (స) అగ్ని పూజారులు జిజ్‌యా చెల్లించగా వారినీ జిమ్మీలుగా ఆమోదించారు. ఆ తరువాత మహనీయ సహచరులు (ర) ఏకగ్రీవంగా అరబ్బేతర ప్రదేశాలలోని ముస్లిమేతర జాతులన్నింటికీ ఈ ఆదేశాన్ని వర్తింపజేశారు.

'జిజ్‌యా' విషయంలో పెద్ద రాద్ధాంతం జరిగింది. 19వ శతాబ్దిలోని పతనావస్థలో ముస్లిములు దీనికిగాను పెద్దగా క్షమాయాచనా పద్ధతి నవలంబించారు. ఆనాటి 'జ్ఞాపిక'లుగా ఇంకా కొందరు అలాంటి వారు మిగిలి ఉన్నారు. వారు దానికి ఏమేమో కారణాలు చెప్పుకోవడంలో నిమగ్నులయి ఉన్నారు. కాని దైవధర్మం ఇలాంటి వైఖరికి అతీతమయింది. దైవధిక్కారుల సమక్షంలో క్షమాపణ చెప్పుకునే అవసరం దానికి లేదు. ఇది చాలా సవ్యమయిన స్పష్టమయిన విషయం. దైవధర్మాన్ని అవలంబించని వారు, తాము సృష్టించుకున్న లేక ఇతరులు కల్పించిన అపమార్గాలను అనుసరించేవారు మహా అయితే పరిమిత స్వేచ్ఛకే అర్హులు. తాము చేసుకోదలిచిన తప్పును వారు చేసుకోవచ్చు. ఆ మేరకే వారికి స్వేచ్ఛ. కాని దేవుని ఈ నేల మీద ఎక్కడయినా సరే వారు అధికారం కలిగి, పరిపాలనా పాశాలు చేతపట్టి, మానవుల సామూహిక జీవనవ్యవహారాల వ్యవస్థను తమ మార్గవిహీనతల ప్రకారం నెలకొలిపి నడపగలిగే హక్కు మాత్రం వారికి దక్కరాదు. ఈ అవకాశం వారికి ఎక్కడ లభించినా అక్కడ అల్లకల్లోలం బయల్పడుతుంది. వారిని అక్కడి నుండి తొలగించడం, సౌజన్యశీలమయిన వ్యవస్థకు విధేయులుగా చేయడానికి ప్రయత్నించడం విశ్వాసుల విధి. పోతే, ఈ 'జిజ్‌యా' దేనికి ప్రతిమూల్యం అన్న ప్రశ్నకు వస్తే, ఇస్లామీయ సత్తా క్రింద ఉంటూ మార్గ విహీనతలపైనే స్థిరపడి జీవించేందుకు వారికి ఇచ్చిన స్వేచ్ఛకు ఇది ప్రతిమూల్యం. వారికి ఆ స్వేచ్ఛను ఉపయోగించుకునే అనుమతినిచ్చి వారి హక్కుల్ని కాపాడే ఆ సౌజన్యశీల ప్రభుత్వ వ్యవస్థలో పరిపాలనా యంత్రాంగం కొరకు ఈ మూల్యం ఖర్చు కావాలి. దాని ఫలితంగా ఏటేటా జిజ్‌యా చెల్లించే సందర్భాన జిమ్మీలలో ఒక భావన కలుగుతూ ఉంటుంది. తాము దైవ మార్గంలో జకాత్‌నిచ్చే గౌరవప్రదమయిన అవకాశాన్ని కోల్పోయి దానికి బదులు, మార్గవిహీనతల మీద సుస్థిరంగా మనడానికి మూల్యం చెల్లించడం ఎంత దురదృష్టకరమో అన్న భావన వారిని అనునిత్యం వెంటాడుతూ ఉంటుంది.

29. 'ఉజైర్' అంటే ఎజ్రా(EZRA). ఈయన్ని యూదులు యూదుధర్మ పునఃస్థాపకుడుగా నమ్ముతారు. ఈయన కాలం దాదాపు క్రీ.పూ. 450 సంవత్సరాలు అని చెబుతారు. ఇస్రాయీలీయుల ఉల్లేఖనాల ప్రకారం మహనీయ సులైమాన్ (అ) తరువాత బనీ ఇస్రాయీల్‌కు ఎదురయిన పరీక్షా ఉపద్రవకాలంలో తౌరాత్ ప్రపంచం నుంచి మరుగున పడిపోవడమేకాక, యూదులు బాబిలోనియాలో బందీలవడం మూలంగా ఇస్రాయీలీయులు తరాలకు తరాలుగా తమ షరీఅత్ (ధర్మశాస్త్రం)ని, తమ సంప్రదాయాలను, తమ జాతీయ భాష హెబ్రూను సయితం మరచిపోయారు. కడకు ఈ ఉజైర్ లేక ఎజ్రా బైబిల్‌లోని పాతనిబంధనను సంకలనం చేశాడు. ధర్మశాస్త్రాన్ని పునరుజ్జీవింపజేశాడు. ఈ కారణంగానే బనీ ఇస్రాయీల్ ఈయన్ని చాలా గౌరవించేవారు. ఈ గౌరవాదరణల హద్దులు దాటి కొన్ని యూదు తెగలు ఈయన్ని దేవుని కుమారునిగా మార్చివేశాయి. ఇక్కడ ఖుర్‌ఆన్ ఉద్దేశ్యం, యూదులంతా ఏకగ్రీవంగా ఎజ్రాను దేవుని కుమారునిగా భావించారన్నది కాదు. అసలు ఉద్దేశ్యం, దైవానికి సంబంధించిన యూదుల విశ్వాసాలు అపసవ్యమయిన తీరు మేరలు దాటి వృద్ధి చెందింది; చివరికి ఎజ్రాను దేవుని కుమారునిగా భావించేవారు కూడా వారిలో బయల్దేరారు అన్నది.

30. అంటే ఈజిప్ట్, గ్రీకు,రోము, ఈరాన్ ఇంకా ఇతర దేశాలలో దారితప్పిన జాతుల తాత్విక చింతనలు, మూఢ విశ్వాసాలు, ఆలోచనా విధానాలకు ప్రభావితులయి వారు కూడా అలాంటి మార్గవిహీన విశ్వాసాలను సృష్టించుకున్నారు. (వివరాలకు చూడండి, అల్ మాఇద: పాద సూచిక 101)

اِتَّخَذُوْٓا اَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ وَالْمَسِيْحَ ابْنَ مَرْيَمَ ۚ وَمَآ اُمِرُوْٓا
اِلَّا لِيَعْبُدُوْٓا اِلٰهًا وَّاحِدًا ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۭ سُبْحٰنَهٗ عَمَّا يُشْرِكُوْنَ ۝ يُرِيْدُوْنَ اَنْ يُّطْفِـُٔوْا
نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَيَاْبَى اللّٰهُ اِلَّآ اَنْ يُّتِمَّ نُوْرَهٗ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ۝ هُوَ الَّذِيْٓ
اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ ۙ وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ ۝

వీరు అల్లాహ్‌ను కాదని తమ పండితుల్నీ, సన్యాసుల్నీ తమ ప్రభువులుగా చేసుకున్నారు,[31] అలాగే మర్యమ్ కుమారుడు క్రీస్తును కూడా. వాస్తవానికి ఒకే దైవాన్ని తప్ప మరెవరినీ ఆరాధించే ఆదేశం వారికి ఇవ్వబడలేదు. ఆయనే తప్ప మరెవ్వడూ ఆరాధనకు అర్హుడు కానటువంటి వాడాయన, వీరు చేసే బహుదైవారాధనా విధానాలకు అతీతుడు, పరిశుద్ధుడాయన. అల్లాహ్ (పంపిన)జ్యోతిని తమనోళ్ళతో ఊది ఆర్పివెయ్యాలని వీరంతా కోరుకుంటున్నారు, కాని అల్లాహ్ తన (ప్రసాదిత) కాంతిని పరిపూర్ణం చెయ్యకుండా మానుకోడు – తిరస్కారులకు ఇది ఎంతగా ఇష్టం లేకపోయినా సరే. ఆయనే తన సందేశహరుణ్ణి మార్గదర్శనం, సత్యధర్మంతో పాటు పంపినవాడు – యావత్తు 'ధర్మ పదార్థం' మీద దానికి ఆధిక్యత కలగజెయ్యడానికి,[32] బహు దైవారాధకులకు ఇది ఎంతగా రుచించకపోయినా సరే.

31. ఒక హదీసు ప్రకారం, క్రైస్తవులయిన మహనీయ అదీ బిన్ హాతిమ్, దైవప్రవక్త (స) వద్దకు వచ్చి ఇస్లామ్ స్వీకరించారు. ఆ సందర్భంలో ఆయన వేసిన ప్రశ్నల్లో ఒకటి, 'మేము మా పండితుల్ని, ధార్మిక పురుషుల్ని దైవంగా చేసుకున్నామనే ఆరోపణ ఈ ఆయత్‌లో ఉంది దాని వాస్తవికత ఏమిటీ?' అన్నది. సమాధానంగా ప్రవక్తశ్రీ(స), 'ఈ మత పెద్దలు హరామ్ చేసినదాన్ని మీరు హరామ్‌గా స్వీకరించడం, వీరు హలాల్‌గా నిర్ణయించిన దాన్ని హలాల్‌గా ఒప్పుకోవడం నిజం కాదా?' అని అడిగారు. దానికి ఆయన, 'ఇలా మేము చేసిన మాట మాత్రం వాస్తవమే' అన్నారు. 'ఇదే వారిని దైవంగా ఎంచడమంటే' అని ఆయన (స) వివరించారు. దీన్ని బట్టి, దైవగ్రంథం ప్రామాణికత లేనిదే, మానవ జీవితానికి ధర్మాధర్మాల పరిధులు నిర్ణయించేవారు నిజానికి తమ్ము తాము దైవం స్థానంలో కూర్చోబెట్టుకునే దుస్సాహసం చేస్తున్నారన్న మాట. మరి వారికి ఇలా షరీఅత్‌ని నిర్మించే అధికారం కలదని అంగీకరించేవారు వాస్తవంగా వారిని దైవంగా పరిగణిస్తున్నారన్నమాట.

32. మూలంలో الدِّيْن **'అద్దీన్'** అనే పదప్రయోగం జరిగింది. దాన్ని 'ధర్మ పదార్థం' అని అనువదించడం జరిగింది. లోగడ కూడా వివరించినట్లు అరబీలో 'దీన్' అనే పదం జీవన వ్యవస్థ లేక జీవన విధానం అనే అర్థంలో ప్రయోగిస్తారు. దాన్ని స్థాపించే వానిని ప్రామాణిక వ్యక్తిగాను, అనుసరణీయునిగాను స్వీకరించి అతన్ని అనుసరించడం కూడా ఆ అర్థంలో ఇమిడి ఉంది. కనుక దైవ సందేశహరుని ఆవిర్భావానికి ఉద్దేశ్యం ఈ ఆయత్‌లో ఇలా స్పష్టపరచడం జరిగింది: ఆయన దైవం వద్ద నుండి అందజేస్తున్న బోధనావళిని, సత్యధర్మాన్ని, 'ధర్మం' లాంటి సకల విధానాలు, వ్యవస్థల మీద

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّ كَثِيْرًا مِّنَ الْاَحْبَارِ وَ الرُّهْبَانِ لَيَاْكُلُوْنَ اَمْوَالَ النَّاسِ بِالْبَاطِلِ
وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ ؕ وَالَّذِيْنَ يَكْنِزُوْنَ الذَّهَبَ وَالْفِضَّةَ وَلَا يُنْفِقُوْنَهَا
فِيْ سَبِيْلِ اللّٰهِ ۙ فَبَشِّرْهُمْ بِعَذَابٍ اَلِيْمٍ ۙ﴿۳۴﴾ يَّوْمَ يُحْمٰى عَلَيْهَا فِيْ نَارِ جَهَنَّمَ فَتُكْوٰى
بِهَا جِبَاهُهُمْ وَ جُنُوْبُهُمْ وَظُهُوْرُهُمْ ؕ هٰذَا مَا كَنَزْتُمْ لِاَنْفُسِكُمْ فَذُوْقُوْا مَا كُنْتُمْ
تَكْنِزُوْنَ﴿۳۵﴾ اِنَّ عِدَّةَ الشُّهُوْرِ عِنْدَ اللّٰهِ اثْنَا عَشَرَ شَهْرًا فِيْ كِتٰبِ اللّٰهِ يَوْمَ خَلَقَ السَّمٰوٰتِ
وَ الْاَرْضَ مِنْهَآ اَرْبَعَةٌ حُرُمٌ ؕ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ ۙ فَلَا تَظْلِمُوْا فِيْهِنَّ اَنْفُسَكُمْ
وَقَاتِلُوا الْمُشْرِكِيْنَ كَآفَّةً كَمَا يُقَاتِلُوْنَكُمْ كَآفَّةً ؕ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ مَعَ الْمُتَّقِيْنَ﴿۳۶﴾

విశ్వసించినవారలారా, ఈ గ్రంథవహుల పండితులూ సన్యాసులు చాలామంది, జనుల సొమ్మును అధర్మ విధానాలతో కబళిస్తారు, వారిని దైవ మార్గం అనుసరించకుండా వారిస్తారు.[33] వెండి బంగారాలు ప్రోగుచేసి పెట్టి, వాటిని దైవమార్గంలో ఖర్చు పెట్టనివారికి బాధాకరమయిన శిక్ష లభించే శుభవార్త నివ్వు. ఒక రోజు రానున్నది, ఆనాడు వెండి బంగారాల మీదనే నరకాగ్ని మండించబడుతుంది; దానితోనే వారి నుదుళ్ళ మీద, ప్రక్కల మీద, వీపుల మీద చురకలు వెయ్యబడతాయి – ఇదీ మీరు మీ కోసం కూడబెట్టుకున్న నిధి. ఇదిగో, ఇక మీరు ప్రోగు చేసుకున్న సంపదను చవిచూడండి (అంటూ).

36 - 37 వాస్తవమేమిటంటే నెలల సంఖ్య, అల్లాహ్ భూమీ ఆకాశాలను సృష్టించిన నాటి నుంచీ అల్లాహ్ గ్రంథంలో పన్నెండే;[34] వీటిలోని నాలుగు నెలలు పవిత్రమయినవి; ఇదే సరయిన నియమం. అందువల్ల ఈ నాలుగు నెలలలో మీ మీద మీరే అత్యాచారానికి పాల్పడకండి,[35] అందరూ కలసి బహుదైవారాధకులతో పోరాడండి – వారంతా కలసి మీతో పోరాడినట్లు;[36] ఇంకా, బాగా తెలుసుకోండి, అల్లాహ్ ధర్మనిష్ఠగలవారికి తోడుగానే ఉన్నాడు.

ఆధిక్యతను కలగజెయ్యడం అని చెప్పడం జరిగింది. మరో మాటలో చెప్పాలంటే, దైవ సందేశహరుడు తీసుకువచ్చిన జీవన వ్యవస్థ మరో జీవన వ్యవస్థకు లోబడి దాని అధీనంలో ఉండటానికి, అది ఇచ్చే రాయితీలు, అవకాశాలకు పరిమితమయి మనడానికి ఆయన ఆవిర్భావం జరగలేదు. ఆయన భూమీ ఆకాశాల పాలకునికి ప్రతినిధిగా వస్తాడు, తన ప్రభువు ఇచ్చిన సత్యవ్యవస్థను సర్వాధిక స్థానంలో చూడడానికి ఇష్టపడతాడు. మరో జీవన వ్యవస్థ ఏదయినా ప్రపంచంలో ఉన్నా అది దైవికమయిన జీవన వ్యవస్థ ప్రసాదించిన అవకాశాలకు పరిమితమయి మనగలగాలి. ఉదాహరణకు ఇస్లామీయ రాజ్య వ్యవస్థలో ముస్లిమేతర సముదాయాల (జిమ్మీల) జీవన వ్యవస్థ జిజ్‌యా చెల్లించి ఇస్లామీయ రాజ్య రక్షణలో మనగలిగినట్లు. (చూడండి, అజ్ జుమర్ : పాద సూచిక 3; అల్ మోమిన్: పాద సూచిక 43; అష్ షూరా: పాద సూచిక 20).

33. ఈ దుర్మార్గులు కేవలం ఫత్వాలు (ధర్మ ప్రధానమయిన తీర్పులు) అమ్మే అక్రమం మాత్రమే చేయరు,

إِنَّمَا النَّسِيٓءُ زِيَادَةٌ فِي الْكُفْرِ يُضَلُّ بِهِ الَّذِينَ كَفَرُوا يُحِلُّونَهُ عَامًا وَّ
يُحَرِّمُونَهُ عَامًا لِّيُوَاطِـُٔوا عِدَّةَ مَا حَرَّمَ اللَّهُ فَيُحِلُّوا مَا حَرَّمَ
اللَّهُ ۚ زُيِّنَ لَهُمْ سُوٓءُ أَعْمَالِهِمْ ۚ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الْكَافِرِينَ ﴿٣٧﴾ ع ٥

'నసీ' అన్నది తిరస్కారంలోనే మరింత తిరస్కార చేష్ట, దీని మూలంగా ఈ తిరస్కారుల్ని మార్గవిహీనతకు గురిచేయడం జరుగుతుంది. ఒక్కొక్క సంవత్సరం ఒక నెలను హలాల్ (ధర్మ సమ్మతం) చేసుకుంటారు, మరొక సంవత్సరం దాన్ని నిషిద్ధమయినదిగా పరిగణిస్తారు, ఈ విధంగా అల్లాహ్ నిషేధించిన నెలల సంఖ్యను పూర్తి చెయ్యాలనీ మరి అల్లాహ్ నిషేధించిన దాన్ని ధర్మసమ్మతమూ చేసుకోవాలనీ కోరుకుంటారు.[37] వారి దుశ్చేష్టలు వారికి అలంకారప్రదమయినవిగా చెయ్యబడ్డాయి, అల్లాహ్ సత్యతిరస్కారులకు మార్గనిర్దేశన చెయ్యడు. ع 5

లంచాలు తీసుకుంటారు, మొక్కుబడులు, అర్పణలు దోచుకుతింటారు, రకరకాల మతపరమయిన నియమాలు, ఆచారాలు కల్పించి తద్వారా జనులు తమ మోక్షాన్ని వీరి వద్ద 'కొనుక్కునే'లా, వారి జనన మరణాలు, పెళ్ళి పేరంటాలు, సుఖ దుఃఖాలు, ఏవయినా వారిని మెక్కించనిదే జరగకుండా వారి సౌభాగ్య దౌర్భాగ్యాల గుత్తాధిపత్యం వీరి చేతుల్లోనే ఉన్నదని భావించేలా చేస్తారు. అంతేకాదు, తమ స్వార్థప్రయోజనాల కొరకు ఈ మహానుభావులు దేవుని దాసుల్ని అపమార్గాల చక్రవ్యూహంలో పడవేస్తారు. సమాజ సంస్కరణ కోసం సత్యసందేశం ప్రారంభమయినప్పుడల్లా అందరికంటే ముందు వీరే తమ పాండిత్యపు వంచనతో, కుయుక్తుల ఆయుధాలతో దాని మార్గాన అడ్డుగోడలయి నిలుస్తారు.

34. అంటే సూర్య, చంద్ర, భూగోళాలను దైవం సృష్టించిన నాటి నుంచే దీని లెక్క ప్రారంభమయింది. ప్రతి నెల ఒక్కసారే చంద్రుడు నెలవంక రూపంలో ఉదయిస్తాడు. ఈ లెక్క ప్రకారమే సంవత్సరంలో 12 నెలలు పూర్తవుతాయి. ఈ మాట చెప్పడానికి కారణం ఒకటుంది. అరబ్బులు 'నసీ' ఏర్పాటు కొరకు నెలల సంఖ్య 13 లేక 14 చేసుకునేవారు. తద్వారా తాము ధర్మసమ్మతంగా చేసుకున్న నిషిద్ధ మాసాన్ని ఆ సంవత్సరపు కేలండరులో సర్దేవారు. ఈ విషయానికి సంబంధించిన వివరణ ముందుంది.

35. అంటే ఏ కారణాలు, ఏ విజ్ఞతా ఔచితీననుసరించి ఈ నెలల్లో యుద్ధాన్ని నిషేధించడం జరిగిందో వాటిని వ్యర్థం కానివ్వకండి. ఆ రోజుల్లో అశాంతిని చెలరేపి మిమ్మల్ని మీరు అన్యాయం చేసుకోకండి. ఆ నాలుగు నిషిద్ధ మాసాలలో, హజ్జ్ కొరకు జీకఅద, జిల్‌హజ్జ, ముహర్రమ్ నెలలు, ఉమ్రా కొరకు రజబ్ నెల ఉద్దేశించబడ్డాయి.

36. అంటే బహుదైవారాధకులు ఈ (నిషిద్ధ) మాసాల్లోనూ పోరాడటాన్ని మానుకోకపోతే, వారు అంతా ఏకమయి మీతో పోరాడుతున్న విధంగానే మీరున్నూ ఏకమయి వారితో పోరాడండి అని భావం. బకరా సూరాలోని 194వ ఆయత్, ఈ ఆయత్‌ని విశదీకరిస్తుంది.

37. అరేబియాలో 'నసీ' (అనే ప్రక్రియతో నెలల లెక్కల్లో మార్పులు చేసుకునే వారు. అది) రెండు విధాలుగా చెలామణిలో ఉండేది. ఒకటి, యుద్ధకాండ, వినాశకర చర్యలు, హత్యాప్రతీకారాలకుగాను యుద్ధం కొరకు నిషిద్ధమయిన మాసాన్ని ధర్మసమ్మతం చేసుకునేవారు. దానికి మారుగా మరో ధర్మసమ్మతమయిన నెలను నిషిద్ధం చేసుకుని, నిషిద్ధమాసాల సంఖ్యను పూర్తి చేసుకునే వారు. మరొక విధానం ప్రకారం, చంద్రమాన సంవత్సరాన్ని సూర్యమాన సంవత్సరంతో సరిజేయడానికి చంద్ర మానంలో 'కబీసా' అనే ఒక నెలను పెంచేవారు. ఆ

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا مَا لَكُمْ اِذَا قِيْلَ لَكُمُ انْفِرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ
اثَّاقَلْتُمْ اِلَى الْاَرْضِ ؕ اَرَضِيْتُمْ بِالْحَيٰوةِ الدُّنْيَا مِنَ الْاٰخِرَةِ ۚ فَمَا مَتَاعُ
الْحَيٰوةِ الدُّنْيَا فِي الْاٰخِرَةِ اِلَّا قَلِيْلٌ ﴿٣٨﴾ اِلَّا تَنْفِرُوْا يُعَذِّبْكُمْ عَذَابًا اَلِيْمًا ۙ
وَّ يَسْتَبْدِلْ قَوْمًا غَيْرَكُمْ وَلَا تَضُرُّوْهُ شَيْـًٔا ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٣٩﴾

38 - 41 విశ్వసించిన జనులారా[38], మీకేమయింది, దైవ మార్గంలో బయల్దేరండని మిమ్మల్ని కోరినప్పుడు మీరు నేలకు అంటుకుపోయారు? మీరు పరలోకానికి ప్రతిగా ప్రపంచ జీవితాన్ని ఇష్టపడ్డారా? అలా అయితే మీరు తెలుసుకోవాలి, ప్రపంచ జీవితంలోని ఈ సరంజామా అంతా పరలోకంలో బహుస్వల్పమయినదిగా తేలుతుంది.[39] మీరు లేవకపోతే దైవం మీకు బాధాకరమయిన శిక్ష విధిస్తాడు,[40] మీ స్థానంలో మరేదయినా వర్గాన్ని లేపి నిలబెడతాడు.[41] మీరు మాత్రం ఆయనకు ఎలాంటి హానీ చేయలేరు. దేవుడు ప్రతి దానిపైనా సర్వాధికారం కలవాడు.

విధంగా హజ్జ్ ప్రతి సంవత్సరం ఒకే రుతువులో రావాలన్నది వారి కోరిక. అలా చేస్తే చంద్రమానం ప్రకారం విభిన్న రుతువుల్లో హజ్జ్ నెల పరిభ్రమించడం చేత కలిగే అసౌకర్యాల నుండి తప్పించుకోవడం సాధ్యమయ్యేది. ఈ విధంగా 33 ఏళ్ళ వరకు హజ్జ్ దాని అసలు సమయానకాక ఇతర తేదీల్లో జరిగేది. కేవలం 34వ సంవత్సరం ఒకసారి జిల్‌హజ్జ 9, 10 తేదీల్లో ఆచరించే వారు. ఈ విషయాన్నే హజ్జతుల్ వదా (చివరి హజ్జ్) సమయాన ప్రవక్త మహనీయులు (స) తన ఖుత్బా (ప్రసంగం)లో ఇలా సెలవిచ్చారు. హజ్జ్ సమయం పరిభ్రమిస్తూ ఈ సంవత్సరం సరిగ్గా దాని అసలు తేదీలకు వచ్చి చేరింది. సృష్టి లెక్కల ప్రకారం దాని నిజమయిన తేదీ ఇదే.

ఈ ఆయత్‌లో 'నసీ' విధానాన్ని నిషేధించి, హరామ్‌గా నిర్ణయించి, పైన పేర్కొన్న అరేబియా అజ్ఞానకాలపు రెండు లక్ష్యాలనూ అధర్మమయినవిగా నిర్ణయించడం జరిగింది. మొదటి లక్ష్యమయితే అతి స్పష్టంగా పాపం, అపరాధం. దాని ప్రకారం, దైవం హరామ్ చేసిన దాన్ని హలాల్ చేసుకోవడం, దానికి ఒక సాకు వెదకి అదే నియమబద్ధం అయినట్టు బాహ్యరూపం కల్పించుకోవడం లాంటిది. రెండవ లక్ష్యమయితే స్థూలంగా చూస్తే చాలా నిర్మలమయిందిగా అగుపడుతుంది, పైగా అది విజ్ఞతతో కూడుకున్నదిగా కూడా అనిపిస్తుంది. కాని వాస్తవంగా అది కూడా దైవాదేశాలపట్ల కడు నీచమయిన తిరుగుబాటు లాంటిది. అల్లాహ్ విధించిన విధినిషేధాలకు సూర్య మానానికి బదులు చంద్రమానం లెక్కలు నిర్ణయించడంలో గల ఔచితీ విజ్ఞతలు అనేకమున్నాయి. వాటిలో ఒకటి, తన దాసులు కాలభ్రమణంలోని అన్ని రుతువుల్లోనూ, సర్వకాల సర్వావస్థల్లోనూ తన ఆదేశాల పాటింపునకు ఇచ్ఛుకులయి, సన్నద్ధులయి ఉండాలన్నది. ఉదాహరణకు రమజాన్ నెలనే తీసుకుందాం. అది ఒకప్పుడు వేసవిలో, మరొకప్పుడు వానా కాలంలో, ఇంకొకపుడు చలికాలంలో వస్తుంది. విశ్వాసులు ఈ మారుతున్న పరిస్థితులన్నింటిలో రోజా వ్రతాలు పాటించి తమ దైవ విధేయతా భావనను నిరూపిస్తుంటారు. దానితోపాటు అత్యుత్తమ నైతిక శిక్షణనూ పొందుతుంటారు. అలాగే హజ్జ్ కూడా చంద్ర మానం ప్రకారం విభిన్న రుతువుల్లో వస్తుంది. ఆయా కాలాల అనుకూల ప్రతికూల పరిస్థితుల్లో, దైవ ప్రసన్నత కొరకు ప్రయాణం చేసి దాసులు తమ ప్రభువు పెట్టిన పరీక్షలో నిగ్గుతేలుతారు. జీవితంలోనూ పరిపక్వత

సాధిస్తారు. అలాంటిది, ఒక వర్గం తన వ్యాపారం, తన ప్రయాణ సౌలభ్యం, తన సంతలూ సంతర్పణల కొరకు హజ్జ్‌ని ఏదయినా సుఖప్రదమయిన రుతువులోనే సదా స్థిరమయి వచ్చేలా నిర్ణయిస్తే అది విచిత్రమయిన పరిస్థితి. ఇది, ముస్లిములు ఒక అంతర్జాతీయ మహాసభ ఏర్పరచి అందులో ఇకపైన రమజాన్ నెల నిత్యం డిసెంబరులోనో జనవరిలోనో వచ్చేలా సర్దివెయ్యాలని నిర్ణయం తీసుకోవడం లాంటిదే. దీని భావం, దైవదాసులు తమ దైవం పట్ల తిరుగుబాటు ప్రకటించి స్వతంత్రులయ్యారన్న మాట. దీన్నే కుఫ్ర్ లేదా తిరస్కారం అంటారు. అంతేకాక మానవాళి అంతటికీ వర్తించే సర్వజనీనమయిన ధర్మం సూర్య మానంలో ఏ నెలను రోజాలకని, ఏ నెలను హజ్జ్‌కని నిర్ణయిస్తుంది? ఏ నెలను నిర్ణయించినా అది భూవాసులందరికీ సమంగా సౌకర్యప్రదమయి ఉండదు. ఒక చోట అది వేసవి అయితే మరొక చోట చలి కాలంగాను మరో చోట వానా కాలంగాను, ఇంకొక చోట పొడి కాలంగానూ ఉంటుంది. కొన్ని చోట్ల అది పంటలు కోతకు వచ్చే కాలమయితే మరికొన్ని చోట్ల విత్తనాలు నాటే కాలమయి ఉంటుంది.

మరో విషయం కూడా గుర్తుంచుకోవలసి ఉంటుంది. 'నసీ'ని రద్దు చేస్తున్న ఈ ప్రకటన హి.శ. 9వ సంవత్సరం హజ్జ్ సమయాన చెయ్యడం జరిగింది. మరుసటి సంవత్సరం హి.శ. 10వ సంవత్సరం హజ్జ్ చంద్రమానం ప్రకారం సరయిన తేదీల్లో జరిగింది. ఆ తరువాత నేటి వరకు హజ్జ్ దాని సరయిన తేదీల్లోనే జరుగుతోంది.

38. ఇక్కడి నుండి, 'తబూక్ గజ్వా' సన్నాహాల సందర్భంలో అవతరించిన ప్రసంగం మొదలవుతుంది.

39. దీనికి రెండు అర్థాలు. ఒకటి, పరలోకపు అనంత జీవితం, దాని అగణ్యమయిన వస్తుసామగ్రిని మీరు చూడగానే ఒక విషయం మీకు తెలిసిపోతుంది. ప్రపంచపు స్వల్పమయిన జీవన వ్యవధిలో రుచులు ఆస్వాదించేందుకు లభించిన అత్యంత ఘనమయిన అవకాశాలు, ప్రాప్తమయిన అత్యధిక విలాసవంతమయిన జీవన సౌలభ్యాలు, అన్నీ ఈ అంతులేని అవకాశాల ముందు, ఈ బహుమానాల మహా గొప్ప వస్తు సంపద సమక్షంలో ఏ మాత్రం విలువ లేనివని బోధపడుతుంది. అప్పుడు మీ ముందు చూపు లేమిని గురించి, మీ సంకుచిత దృష్టిని గురించి మీరు ఎంతో బాధపడతారు. మేమెంతగా నచ్చ జెప్పినా తాత్కాలిక, అత్యల్ప ప్రాపంచిక ప్రయోజనాలకు ప్రతిగా ఈ శాశ్వత, ఇతోధిక ప్రయోజనాలను మీరు ఎందుకు దూరం చేసుకున్నారో అని ఆనాడు మీకు విచారం కలుగుతుంది. రెండు, ప్రాపంచిక జీవితపు సకల సామగ్రి పరలోకంలో ఉపకరించేది కాదు. ఇక్కడ ఎన్ని సంపదలు, ఎంత సామగ్రి మీరు సమకూర్చుకున్నా మృత్యువు తెచ్చే అంతిమ శ్వాసతోపాటే ప్రతి దాన్నీ వదలుకోవలసి ఉంటుంది. మరణానికి ఆవలి వైపున విలసిల్లే మరో ప్రపంచంలోకి వీటిలోనిదేదీ మీతోపాటు రాదు. ఈ ప్రపంచ సామగ్రిలో నుంచి అక్కడ మీకు ప్రాప్తమయ్యేదేమయినా ఉంటే అది కేవలం ఒక్కటే. ఈ ప్రపంచ సామగ్రిలో దేన్నయితే మీరు దైవ ప్రసన్నత కోసం త్యాగం చేశారో, దేని ప్రీతిపైన దైవం, దైవ ధర్మం పట్ల ప్రేమకు ప్రాధాన్యతనిచ్చారో అదొక్కటి మాత్రమే.

40. దీని ద్వారానే ఒక ధార్మిక ఆదేశం రూపొందింది. దాని ప్రకారం, సైనిక సేవల కొరకు సర్వసామాన్యమయిన పిలుపునివ్వనంత వరకు, లేదా ఒక ప్రాంతంలోని ముస్లిమ్ జనావళికి లేదా ముస్లిముల ఒక వర్గానికి 'జిహాద్'(సతత సమరం) కొరకు బయలుదేరవలసిందిగా ఆదేశమివ్వనంత వరకు 'జిహాద్' ఫర్జుల్ కిఫాయగానే పరిగణించబడుతుంది. అంటే కొందరు దాన్ని నెరవేరుస్తూ ఉంటే ఆ విధి నిర్వహణాభారం మిగతా ముస్లిముల నుండి తొలగిపోతుంది. కాని సర్వజనీన ముస్లిమ్ నాయకుడు సర్వసామాన్యమయిన జిహాద్ పిలుపు నిచ్చినప్పుడు లేదా ఒక ప్రత్యేక వర్గం లేదా ప్రత్యేక ప్రాంతంలోని వారికి పిలుపునిచ్చినప్పుడు ఆ పిలుపు ఉద్దేశించిన వారందరికీ జిహాద్ విధిగా వర్తిస్తుంది. ఇలాంటి సందర్భాలలో వాస్తవికమైన కారణం లేకుండా జిహాద్ కొరకు బయల్దేరని వారి విశ్వాసం కూడా విశ్వసనీయం కాదు.

41. అంటే దైవకార్యం మీరు చేస్తేనే నెరవేరుతుంది, లేకపోతే కాదు అనుకోవడానికి అది మీపైన మాత్రమే ఆధారపడి లేదు. వాస్తవంగా దైవధర్మ సేవ చేసే సువర్ణావకాశాన్ని మీకు కల్పించడం ఆయన అనుగ్రహం,

إِلَّا تَنصُرُوهُ فَقَدْ نَصَرَهُ اللَّهُ إِذْ أَخْرَجَهُ الَّذِينَ كَفَرُوا ثَانِيَ اثْنَيْنِ إِذْ هُمَا
فِي الْغَارِ إِذْ يَقُولُ لِصَاحِبِهِ لَا تَحْزَنْ إِنَّ اللَّهَ مَعَنَا ۖ فَأَنزَلَ اللَّهُ سَكِينَتَهُ عَلَيْهِ
وَأَيَّدَهُ بِجُنُودٍ لَّمْ تَرَوْهَا وَجَعَلَ كَلِمَةَ الَّذِينَ كَفَرُوا السُّفْلَىٰ ۗ وَكَلِمَةُ
اللَّهِ هِيَ الْعُلْيَا ۗ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٤٠﴾ انفِرُوا خِفَافًا وَثِقَالًا وَجَاهِدُوا
بِأَمْوَالِكُمْ وَأَنفُسِكُمْ فِي سَبِيلِ اللَّهِ ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٤١﴾

మీరు ఒకవేళ ప్రవక్తకు సహాయపడకపోతే ఫరవాలేదు, తిరస్కారులు అతన్ని వెళ్లజేసినప్పుడు అల్లాహ్ అతనికి సహాయపడి ఉన్నాడు, అప్పుడు అతను కేవలం ఇద్దరిలోని ఒకడుగా ఉన్నాడు, అప్పుడు వారిద్దరూ గుహలో ఉన్నారు, అప్పుడు అతను తన సహచరునితో "విచారపడకు, అల్లాహ్ మనకు తోడయి ఉన్నాడు"[42] అని అంటూ ఉన్నాడు. అప్పుడు అల్లాహ్ అతనిపైకి మనశ్శాంతిని ఆవహింపజేశాడు, మీకు కనబడని సేనలతో అతనికి సహాయపడ్డాడు, తిరస్కారుల వాక్కును అవనతపరిచాడు. దైవవాక్కు అయితే ఉన్నతమయినదే; అల్లాహ్ అపార శక్తిసంపన్నుడు, వివేచనాపరుడు – బయల్దేరండి, తేలికగానో బరువుగానో[43] మీ ధన సంపత్తితోనూ, మీ ప్రాణ ధనంతోనూ దైవ మార్గంలో నిరంతర సమరం సలపండి, ఇది మీకే మేలయినది, మీరు గ్రహించగలిగితే.

మహోపకారం. మీరు, మీ అవివేకం వల్ల ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే దైవం మరేదైనా జాతిని నిలబెట్టి దానికి ఈ సేవ చేసే సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. మీరు మటుకు నిష్ఫలురయిపోతారు.

42. ఇది, మక్కా తిరస్కారులు ప్రవక్త మహనీయుని (స) హత్య చెయ్యాలని సంకల్పించుకున్న సందర్భంలో జరిగిన సంఘటన. సరిగ్గా హత్య కోసం నిర్ణయించిన రాత్రికే ఆయన మదీనాకు వలస వెళ్ళడానికి మక్కా నుండి బయల్దేరారు. ముస్లిములు ఇద్దరేసి, నలుగురేసి బయల్దేరి పెద్ద సంఖ్యలో ముందే మదీనా చేరుకున్నారు. మక్కాలో ఉండిపోయిన వారు కేవలం పూర్తిగా వివశులయిన ముస్లిములు, లేదా ద్వంద్వ ప్రమాణాల విశ్వాసం గలవారు మాత్రమే, వారిపైన ఏ మాత్రం భరోసా చేయలేని స్థితి. ఈ పరిస్థితిలో ఆయనకు తన హత్యా నిర్ణయం జరిగిందని తెలిసినప్పుడు ఆయన కేవలం ఒక సహచరుడు హజ్రత్ అబూబక్ర్ (ర)ని తోడుగా తీసుకుని మక్కా నుండి బయల్దేరారు. తమను తప్పక వెంబడిస్తారన్న అభిప్రాయంతో ఆయన మదీనాకు వెళ్ళే ఉత్తర దిశ మార్గాన్ని వదలి దక్షిణ మార్గాన బయల్దేరారు. ఇక్కడ ఆయన మూడు రోజులపాటు సౌర్ గుహలో గోప్యంగా గడిపారు. రక్త పిపాసులయిన ఆయన శత్రువులు అన్ని వైపులా గాలిస్తూ తిరిగారు. మక్కా చుట్టూ ఉన్న లోయల్లోని ఏ మూలనూ ఆయన్ని వెదక్కుండా వదల్లేదు. ఈ వెదుకులాటలోనే ఒకసారి, వారిలోని కొందరు ఆయన దాగి ఉన్న గుహ ద్వారం వరకు కూడా వచ్చేశారు. హజ్రత్ అబూబక్ర్(ర)కు చాలా భయం వేసింది. వారిలో ఏ ఒక్కడయినా ముందుకు వచ్చి, గుహలోకి తొంగిచూసినా వారిని చూసుకోగలిగే వాడే. కాని ప్రవక్త మహనీయుల(స) గుండె నిబ్బరం ఏ మాత్రం సడలలేదు. ఆయన మహనీయ అబూబక్ర్(ర)కు, 'ఆవేదన చెందకు, దైవం మనకు తోడయి ఉన్నాడు' అని ఊరడించారు.

43. తేలిక, బరువు అనే పదాలు చాలా విస్తృత అర్థాలు

لَوْ كَانَ عَرَضًا قَرِيْبًا وَّسَفَرًا قَاصِدًا لَّاتَّبَعُوْكَ وَلٰكِنْۢ بَعُدَتْ عَلَيْهِمُ الشُّقَّةُ ؕ
وَسَيَحْلِفُوْنَ بِاللّٰهِ لَوِ اسْتَطَعْنَا لَخَرَجْنَا مَعَكُمْ ۚ يُهْلِكُوْنَ اَنْفُسَهُمْ ۚ وَاللّٰهُ يَعْلَمُ اِنَّهُمْ
لَكٰذِبُوْنَ ﴿۴۲﴾ عَفَا اللّٰهُ عَنْكَ ۚ لِمَ اَذِنْتَ لَهُمْ حَتّٰى يَتَبَيَّنَ لَكَ الَّذِيْنَ صَدَقُوْا
وَتَعْلَمَ الْكٰذِبِيْنَ ﴿۴۳﴾ لَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ
اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ ﴿۴۴﴾ اِنَّمَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ لَا
يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَارْتَابَتْ قُلُوْبُهُمْ فَهُمْ فِيْ رَيْبِهِمْ يَتَرَدَّدُوْنَ ﴿۴۵﴾

42 ప్రవక్తా, ప్రయోజనం సులభసాధ్యమయ్యేదయితే, ప్రయాణం తేలికపాటిదయితే వారు తప్పక నీతో పాటు వెళ్ళడానికి సన్నద్ధులయ్యేవారే, కాని వారికి ఈ మార్గం చాలా కఠినమయిపోయింది.[44] ఇప్పుడు వారు దైవం మీద ఒట్టు వేసుకుని మరీ చెబుతారు – 'మేము బయల్దేరగలిగి ఉంటే నిశ్చయంగా మీతోపాటు వచ్చేవారము' అని. వారు తమ్ము తాము వినాశానికి గురి చేసుకుంటున్నారు. అల్లాహ్‌కు బాగా తెలుసు, వారు అబద్ధం పలుకుతున్నారని. ع 6

43 – 45 ప్రవక్తా, దైవం నిన్ను మన్నించుగాక, నీవు వారికి అనుమతి ఎందుకు ఇచ్చావు? (నీవయి వారికి అనుమతి నివ్వవలసింది కాదు) తద్వారా నీకు తేటతెల్లమయ్యేది, సత్యం పలికే వారెవరో; మరి అబద్ధాలాడే వారినీ నీవు తెలుసుకోగలిగేవాడివి.[45] అల్లాహ్‌ను, అంతిమ దినాన్నీ విశ్వసించేవారు, తమ ధన ప్రాణాలతో జిహాద్ (నిరంతర సమరం) సలపకుండా ఉండే వినాయింపు, మన్నింపు తమకు కావాలని నిన్ను ఎన్నడూ అభ్యర్థించేవారు కాదు. అల్లాహ్ నిష్కాపరులయిన వారిని బాగా ఎరుగు. ఇలాంటి అభ్యర్థనలు చేసే వారంతా, కేవలం అల్లాహ్‌ను, అంతిమ దినాన్నీ విశ్వసించని వారు, తమ హృదయాలలో అశంక ఉన్న వారు, వారు తమ అశంకలోనే సందిగ్ధావస్థకు గురయి ఉన్నారు.[46]

గల పదాలు. భావమేమిటంటే, బయలుదేరే ఆదేశ మయినప్పుడు ఎట్టి పరిస్థితిలోనూ బయలుదేరవలసిందే. అది సంతోషంగా ఇష్టపూర్వకంగానయినా లేదా అయిష్టంగానయినా; కలిమిలోనూ, లేమిలోనూ; సాధనా సంపత్తి సమృద్ధిగా ఉన్నా లేకపోయినా; అనుకూల పరిస్థితుల్లోనూ ప్రతికూల వాతావరణంలోనూ; యువ కులూ ఆరోగ్యవంతులయినా వృద్ధులూ బలహీనులయినా – సర్వకాల సర్వావస్థల్లో బయలుదేరవలసిందే.

44. అంటే, ఎదురుగా రోమను శక్తినీ, నిండు ఎండా కాలాన్నీ, దేశంలోని కరవునూ, ఆశపెట్టుకున్న కోతకు వచ్చిన కొత్తకారు పంటల్నీ చూస్తూ ఉంటే వారికి 'తబూక్' ప్రయాణం ఎంతో భారమనిపిస్తూ ఉంది.

45. కొందరు మునాఫిక్ (ద్వంద్వ స్వభావు)లు బూటకపు కారణాలు చూపి ప్రవక్త మహనీయుల (స) వద్ద సెలవు తీసుకున్నారు. వారు కేవలం సాకులు చెబుతున్నారని బాగా ఎరిగినప్పటికీ ప్రవక్త శ్రీ(స) తన స్వాభావిక సహన గుణంచేత వారికి సెలవు ఇప్పించారు. దీన్ని అల్లాహ్ సమ్మతించలేదు. ఇలాంటి మెతక వైఖరి సముచిత

وَلَوْ اَرَادُوا الْخُرُوْجَ لَاَعَدُّوْا لَهٗ عُدَّةً وَّلٰكِنْ كَرِهَ اللّٰهُ انْۢبِعَاثَهُمْ
فَثَبَّطَهُمْ وَقِيْلَ اقْعُدُوْا مَعَ الْقٰعِدِيْنَ ﴿٤٦﴾ لَوْ خَرَجُوْا فِيْكُمْ مَّا زَادُوْكُمْ
اِلَّا خَبَالًا وَّلَاْ اَوْضَعُوْا خِلٰلَكُمْ يَبْغُوْنَكُمُ الْفِتْنَةَ ۚ وَفِيْكُمْ
سَمّٰعُوْنَ لَهُمْ ۗ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ﴿٤٧﴾ لَقَدِ ابْتَغَوُا الْفِتْنَةَ مِنْ قَبْلُ
وَقَلَّبُوْا لَكَ الْاُمُوْرَ حَتّٰى جَآءَ الْحَقُّ وَظَهَرَ اَمْرُ اللّٰهِ وَهُمْ كٰرِهُوْنَ ﴿٤٨﴾

46 - 48 వారు నిజంగానే బయలుదేరాలని అనుకుని ఉంటే దాని కొరకు కొంతయినా సన్నాహాలు చేసి ఉండేవారు. కాని అల్లాహ్‌కు వారు లేవటమే ఇష్టం లేకపోయింది;[47] అందువల్ల ఆయన వారిని అలసత్వానికి గురిచేశాడు, కూర్చుండిపోయిన వారితో పాటు కూర్చుండి పోండి అని వారికి చెప్పడం జరిగింది. ఒకవేళ వారు మీతోపాటు బయలుదేరి ఉన్నట్లయితే మీలో చెడును తప్ప మరి దేన్నీ పెంచి ఉండేవారు కారు. వారు మీ మధ్యన ఉపద్రవ సృష్టికి సక్రియులయి పోయేవారు; ఇక మీ వాళ్ళ పరిస్థితి చూస్తే వారిలో చాలా మంది ఇంకనూ వారి మాటల్ని చెవులొగ్గి వినేవారున్నారు, ఈ దుర్మార్గులెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు. ఇతఃపూర్వం కూడా వీరు ఉపద్రవ సృష్టికి ప్రయత్నాలు చేశారు, నిన్ను అపజయంపాలు చెయ్యాలని అన్ని రకాల కుయుక్తులు మార్చి మార్చి పన్నారు, కడకు వారు ఎంత ఇష్టపడకపోయినా సత్యం వచ్చేసింది, దైవకార్యం నెరవేరితీరింది.

మయింది కాదని ఆయనకు హెచ్చరికచేశాడు. సెలవు ఇప్పించడం మూలాన ద్వంద్వ స్వభావులకు తమ ఈ స్వభావాన్ని కప్పిపుచ్చే అవకాశం దొరికింది. వారికి సెలవు ఇప్పించకపోయినా వారు ఇంట కూర్చుండిపోయినట్ల యితే వారి బూటకపు విశ్వాసం బట్టబయలయిపోయేది.

46. దీనివల్ల తెలిసిందేమిటంటే తిరస్కారం, ఇస్లామ్‌ల మధ్య జరిగే సంఘర్షణ, ముస్లిమ్‌లలో నికార్సయిన వారెవరో, కపట ముస్లిములెవరో విడమర్చి తేల్చివేసే గీటురాయి లాంటిది. ఈ సంఘర్షణలో మనఃపూర్వకంగా ఇస్లామ్‌కు వెన్నుదన్నుగా ఉంటూ తన శక్తి సామర్థ్యాలను, తన సాధనా సంపత్తిని - అన్నింటినీ దీని సమున్నతికి వినియోగిస్తూ, దీని కొరకు ఎలాంటి త్యాగానికయినా వెరువనివాడు మాత్రమే నిజమయిన విశ్వాసి. దీనికి భిన్నంగా మరో వ్యక్తి, ఈ సంఘర్షణలో ఇస్లామ్‌కు తోడ్పాటు నివ్వడానికి ముఖం చాటేసుకుపోతాడు, తిరస్కార వ్యవస్థ బలోపేతమయ్యే ప్రమాదం ముంచుకు రావడాన్ని గమనిస్తూ కూడా ఇస్లామ్ ప్రాబల్యానికి ధన ప్రాణాలు పణంగా పెట్టడానికి వెనుకంజవేస్తాడు; ఇలాంటి వ్యక్తి అవలంబించే వైఖరి ద్వారానే అతని ఆంతర్యంలో విశ్వాసం లేదన్న యదార్థం విశదమవు తుంది.

47. అంటే అన్యమనస్కంగా లేవడం అల్లాహ్‌కు ఇష్టం లేదు. వారు జిహాద్‌లో పాల్గొనే భావోత్సాహం సంకల్పాలు లేకుండా, మనసులో ధర్మ సందేశోన్నతి కొరకు ప్రాణా లొడ్డి పోరాడే తపన లేకుండా, కేవలం ముస్లిముల ముందు మొగమాటం చేత అన్యమనస్కంగానే లేదా ఏదయినా చెడు ఆలోచనతోనే చురుగ్గా లేచి వున్నట్లయితే అది లెక్కలేనన్ని చెడుగులకు హేతువయ్యేది. దీన్ని తరువాతి ఆయత్‌లో విశదీకరించడం జరిగింది.

وَ مِنۡهُمۡ مَّنۡ يَّقُوۡلُ ائۡذَنۡ لِّىۡ وَلَا تَفۡتِنِّىۡ ؕ اَلَا فِى الۡفِتۡنَةِ سَقَطُوۡا ؕ وَاِنَّ جَهَنَّمَ
لَمُحِيۡطَةٌ ۢ بِالۡكٰفِرِيۡنَ ۝ اِنۡ تُصِبۡكَ حَسَنَةٌ تَسُؤۡهُمۡ ۚ وَاِنۡ تُصِبۡكَ مُصِيۡبَةٌ يَّقُوۡلُوۡا
قَدۡ اَخَذۡنَاۤ اَمۡرَنَا مِنۡ قَبۡلُ وَ يَتَوَلَّوۡا وَّهُمۡ فَرِحُوۡنَ ۝ قُلۡ لَّنۡ يُّصِيۡبَنَاۤ
اِلَّا مَا كَتَبَ اللّٰهُ لَنَا ۚ هُوَ مَوۡلٰىنَا ۚ وَعَلَى اللّٰهِ فَلۡيَتَوَكَّلِ الۡمُؤۡمِنُوۡنَ ۝

49 వీరిలో ఒకడు, "నాకు సెలవు ఇప్పించండి, నన్ను ఉపద్రవ పరీక్షకు గురి చెయ్యకండి" అని అంటాడు[48] – జాగ్రత్త, ఉపద్రవానికే వీరు లోనయి ఉన్నారు,[49] మరి నరకం ఈ తిరస్కారుల్ని చుట్టుముట్టి ఉంది.[50]

50 - 51 నీకు ఏదయినా మేలు ఒనగూడితే వీరికి దుఃఖం కలుగుతుంది, నీకు ఏదయినా ముప్పుమూడినట్లయితే వీరు ముఖం చాటేసుకుని సంతోషంగా తిరిగి వెడుతూ 'ఇంకా నయం, మేము ముందే మా వ్యవహారం చక్కబెట్టుకున్నాము' అని అనుకుంటూ పోతారు. వీరికి చెప్పు, "మాకు ఏదయినా (మేలయినా కీడయినా) కలిగిందంటే అది అల్లాహ్ మా కొరకు వ్రాసిపెట్టినదే తప్ప మరేదీ కాదు. అల్లాహ్ మాత్రమే మా సంరక్షకుడు, విశ్వసించినవారు ఆయననే నమ్ముకోవాలి.[51]"

48. వెనుక ఉండిపోవడానికి అనుమతికోరుతున్న ద్వంద్వనీతిపరుల్లో కొందరు సిగ్గ లేకుండా దైవ మార్గాన వెనుకంజ వెయ్యడానికి మతపరమయిన, నైతిక ప్రధానమయిన సాకులు కూడా కల్పించారు. అలాంటి వారిలో ఒకడు, 'జద్ బిన్ కైస్' అనే వాని గురించి ఉల్లేఖనాల్లో ప్రస్తావన ఉంది. అతడు ప్రవక్త మహనీయుల (స) సన్నిధిలోకి వచ్చి, 'నేను సౌందర్య పిపాసిని, నాజాతి వారికి నా ఈ బలహీనతను గురించి తెలుసు. స్త్రీ విషయంలో నేను సహనం వహించలేను. రోమను స్త్రీలను చూస్తే నా కాళ్ళు తడబడతాయేమోనని భయపడు తున్నాను. అందువల్ల నన్ను మీరు పరీక్షలో పడవెయ్య కండి. ఈ జిహాద్‌లో పాల్గొనడం నా వల్ల కాదని విన్న వించుకుంటున్నాను, నన్ను మన్నించండి' అని మనవి చేసుకున్నాడు.

49. అంటే పరీక్ష నుండి తప్పించుకోవాలన్నది కేవలం సాకు మాత్రమే. నిజానికి వారు ద్వంద్వ వైఖరి, అబద్ధం, ప్రదర్శనాబుద్ధి లాంటి అవగుణాల ఉపద్రవంలో నిండామునిగి ఉన్నారు. రాగల ఈ చిన్నచిన్న పరీక్షా ఉపద్రవాల పట్ల భయాన్ని, ఆందోళనను ప్రకటించి తాము మహా ధర్మనిష్ఠాపరులమని నిరూపించు కుంటున్నట్లు వారు భావిస్తున్నారు. వాస్తవానికి తిరస్కారం, ఇస్లామ్‌ల మధ్య నిర్ణయాత్మకమయిన సంఘర్షణ జరుగుతున్న సమయంలో ఇస్లామ్‌ను సమర్థించడం పట్ల ముఖం చాటేసే వారే ఎంతో పెద్ద పరీక్షకు గురవుతు న్నారు. అంతకన్నా పెద్ద పరీక్ష మరొక దాన్ని ఊహించడం కూడా కష్టమే.

50. అంటే నిష్ఠాగరిష్ఠతల ఈ ప్రదర్శన వారిని నరకానికి దూరం చెయ్యలేదు. ఈ ద్వంద్వనీతి అభిశాపం వల్ల వారు నరకపు ఉచ్చులో మరింత గట్టిగా చిక్కుకున్నారు.

51. ఇక్కడ ప్రపంచ పూజారి, దైవ భక్తుల ఆలోచనా విధానాల మధ్య తేడాను విడమర్చి తెలుపడం జరిగింది. ప్రపంచ ప్రియుడు ఏది చేసినా తన మనసును సంతుష్ట పరచడానికి చేస్తాడు. అతని మనసు సంతోషించడం అన్నది కొన్ని ప్రాపంచిక లక్ష్యాల సాధనపైన ఆధారపడి ఉంటుంది. ఈ లక్ష్యాలు మనసుకు ప్రాప్తమయితే అది ఉబ్బిపోతుంది; ప్రాప్తించకపోతే కుంచించుకుపోతుంది.

قُلْ هَلْ تَرَبَّصُوْنَ بِنَآ اِلَّآ اِحْدَى الْحُسْنَيَيْنِ ۭ وَنَحْنُ نَتَرَبَّصُ بِكُمْ اَنْ يُّصِيْبَكُمُ اللّٰهُ بِعَذَابٍ مِّنْ عِنْدِهٖٓ اَوْ بِاَيْدِيْنَا ۚ فَتَرَبَّصُوْٓا اِنَّا مَعَكُمْ مُّتَرَبِّصُوْنَ ۝۵۲

52 వీరికి చెప్పు, "మా విషయంలో మీరు ఎదురు చూస్తున్నదేమిటీ – అది రెండు మేళ్ళల్లో ఏదో ఒకటి తప్ప[52]? మరి మీ వ్యవహారంలో మేము నిరీక్షిస్తున్నది మాత్రం, అల్లాహ్ స్వయంగానే మిమ్మల్ని శిక్షిస్తాడా లేదా మాచేత ఇప్పిస్తాడా అన్నదొక్కటే. సరే, ఇక మీరూ నిరీక్షించండి, మేమూ మీతోపాటు నిరీక్షిస్తుంటాము."

ఇంకా అతను పూర్తిగా భౌతిక సాధనా సంపత్తి మీద ఆధారపడతాడు. అవి అనుకూలిస్తే అతని ఆంతర్యం వికసిస్తుంది. అవి ప్రతికూలించేలా కనిపిస్తే అతని ధైర్య సాహసాలుడిగిపోతాయి. దీనికి భిన్నంగా దైవభక్తుడయిన వ్యక్తి ఏది చేసినా దేవుని ప్రసన్నత కొరకు చేస్తాడు. ఈ కార్యనిర్వహణలో అతను తన భుజబలం మీదనో భౌతిక సాధనాలమీదనో ఆధారపడక అల్లాహ్ మీద భారం మోపుతాడు. సత్య మార్గంలో కృషి చేస్తూ ఉండగా అతనిపై కష్టాలు విరుచుకుపడినా, విజయాల వర్షం కురిసినా ఉభయసందర్భాల్లోనూ అతను అదంతా దేవుని అభీష్టం మేరకే జరుగుతున్నదని భావిస్తాడు. కష్టాలు అతని సాహసాన్ని సడలింపజేయలేవు. విజయాలు అతన్ని నీల్గజేయలేవు. మొదటగా అతను ఈ రెంటినీ దైవం తరఫున అందినవిగానే భావిస్తాడు. ఏ పరిస్థితిలోనయినా దైవం పెట్టిన ఈ పరీక్షను సురక్షితంగా దాటిపోవాలన్న చింత అతన్ని పట్టుకుంటుంది. రెండవది, అతని దృష్టిలో ప్రాపంచిక లక్ష్యాలుండవు. వాటికనుగుణంగా తన జయాపజయాలను బేరీజు వేసుకోడు. అతని సమక్షంలో దైవ ప్రసన్నత అనే ఏకైక లక్ష్యం మాత్రమే ఉంటుంది. ఈ లక్ష్యానికి అతను చేరువయ్యాడో దూరమయ్యాడో అనేందుకు ప్రమాణం, ప్రాపంచికంగా విజయం సాధించడమో సాధించకపోవడమోకాదు. దైవమార్గంలో ధనప్రాణాలను ధారపోయవలసిన తన విధిని అతను ఎంతవరకు సవ్యంగా నిర్వర్తించాడు అన్నదొక్కటే దానికి ప్రమాణం. అతను ఈవిధిని నిర్వర్తించినట్లయితే ప్రపంచంలో అతను పూర్తిగా ఓడిపోయినా అతను నష్టపోయేదేమీ లేదు. తాను ఏదైవం కొరకు తన ధనాన్ని ధారపోశాడో, ప్రాణాలను అర్పించాడో ఆ దైవం తన ప్రతిఫలాన్ని వృధా చెయ్యడు అన్న ధీమా అతనికి ఉంటుంది. అతను ప్రాపంచిక సాధనా సంపత్తి మీద ఆశపెట్టుకోనేలేదు. అవి అనుకూలించినా ప్రతికూలించినా అవి అతన్ని సంతోషపెట్టలేవు, బాధనూ కలిగించలేవు. అతని భరోసా అంతా దైవం మీదనే. ఆయన సకల సాధనా సంపత్తికి స్వామి. ఆయన మీద నమ్మకంతో అతను ప్రతికూల వాతావరణంలోనూ పూర్తి స్థాయి ధైర్యసాహసాలతో, సడలని సంకల్ప బలంతో తన పని చేసుకుంటూ పోతాడు. ప్రాపంచిక ప్రయోజనాల నాశించినవారయితే అలాంటి ధైర్యసాహసాలను, స్థిరసంకల్పాన్ని కేవలం తమకు అనుకూల వాతావరణంలోనే ప్రదర్శించగలుగుతారు. అందువల్ల అల్లాహ్ సెలవిచ్చేదేమిటంటే, ఈ ప్రపంచ వ్యామోహపరులయిన కపటాచారులతో ఇలా చెప్పివెయ్యండి, మా వ్యవహారం, మీ వ్యవహారంతో మౌలికంగా భిన్నమయింది. మీ సంతోష, సంతాప నియమాలువేరు, మా నియమాలు వేరు. మీ సంతృప్తి అసంతృప్తుల ఆధారాలు వేరు మా ఆధారాలువేరు.

52. మునాఫికులు (కపట నీతిపరులు) తమ అలవాటు ప్రకారం, ఈ సందర్భంలోనూ ఇస్లామ్, తిరస్కారాల ఈ సంఘర్షణలో పాలుపంచుకునే బదులు తమ అభిప్రాయంలో, మితిమీరిన విజ్ఞతతో, దూరం కూచొని ఈ సంఘర్షణ ఎటు తేలుతుందో చూడాలని అనుకుంటున్నారు. దైవ ప్రవక్త, ఆయన అనుచరులు గెలుపొంది వస్తారా లేదా రోమను సేనల శక్తిని ఎదుర్కొని పిండి పిండయి పోతారా? వారి ఈ ప్రశ్నకు జవాబుగా ఇలా చెప్పడం జరిగింది: 'రెండు పరిణామాల్లో ఏది ముందుకు

قُلْ اَنْفِقُوْا طَوْعًا اَوْ كَرْهًا لَّنْ يُّتَقَبَّلَ مِنْكُمْ ۭ اِنَّكُمْ كُنْتُمْ قَوْمًا فٰسِقِيْنَ ۝ وَمَا مَنَعَهُمْ
اَنْ تُقْبَلَ مِنْهُمْ نَفَقٰتُهُمْ اِلَّآ اَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَبِرَسُوْلِهٖ وَلَا يَاْتُوْنَ الصَّلٰوةَ اِلَّا
وَهُمْ كُسَالٰى وَلَا يُنْفِقُوْنَ اِلَّا وَهُمْ كٰرِهُوْنَ ۝ فَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَلَآ اَوْلَادُهُمْ ۭ
اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُعَذِّبَهُمْ بِهَا فِي الْحَيٰوةِ الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ۝

53 – 55 వీరికి చెప్పు, "మీరు మీ సొత్తును సంతోషంతో ఖర్చుపెట్టినా లేదా అయిష్టంగా ఖర్చుపెట్టినా[53] ఎట్టి పరిస్థితిలోనూ అది స్వీకరించబడదు. ఎందుకంటే మీరు మహాపరాధులయిన జనులు." వీరు అర్పించుకున్న సొమ్ము స్వీకరించబడకపోవడానికి కారణం, వీరు అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణీ నిరాకరించిన వారవడం, నమాజ్‌కు వచ్చినా బద్ధకంతో కసమసలాడుతూ రావడం, దైవమార్గంలో ఖర్చుపెట్టినా అయిష్టంగా ఖర్చుపెట్టడం తప్ప మరేమీకాదు. వీరి సిరి సంపదలు, వీరి సంతానాధిక్యతను చూసి మోసపోకండి, వీటి ద్వారానే వీరిని ప్రాపంచిక జీవితంలోనూ యాతనాగ్రస్తులుగా చెయ్యాలని[54], వీరు అసువులు బాసినా సత్య తిరస్కార స్థితిలోనే అది జరగాలని అల్లాహ్ కోరుకుంటున్నాడు.[55]

వస్తుందోనని మీరు నిరీక్షిస్తున్నారు; అయితే విశ్వాసులకు ఈ రెండు కూడా ఆసాంతం శుభప్రదమయినవే, వారు విజయులయితే అందులోని శుభం విదితమే. కాని తమ లక్ష్యసాధనా మార్గంలో ప్రాణాలొడ్డి కృషి సలుపుతూ వారంతా మట్టిలో కలసిపోయినా, ప్రపంచం దృష్టిలో అది అత్యంత తీవ్రమయిన పరాజయమే అయినా, వాస్తవికతరీత్యా అదీ మరో విధంగా విజయమే. విశ్వాసి దృష్టిలో విజయమంటే అతను ఏదయినా సాధించాడా లేదా ఏదయినా ప్రభుత్వ స్థాపన చెయ్యగలిగాడా లేదా అన్నవి కావు. అతని కొలమానం, తాను తన దైవ వచనాన్ని సమున్నత పరచడానికి తన మనో మస్తిష్కాలు, శరీరం, ప్రాణం, శక్తులన్నీ ధారపోశాడా లేదా అన్నది మాత్రమే. అతను ఇది సాధించగలిగినట్లయితే వాస్తవంగా అతను విజయుడయ్యాడు. ప్రపంచం దృష్టిలో అతని కృషికి ఫలితం శూన్యమే అయినా!

53. కొందరు ద్వంద్వనీతిపరులు తమ్ముతాము ప్రమాదంలో పడవెయ్యటానికయితే ఎలాగూ సిద్ధంగా లేరు. కాని ఈ పోరాటంలో, ఈ కృషిలో అసలు భాగం పంచుకోకుండానే ఉంటూ ముస్లిముల దృష్టిలో తమకున్న ఆ కాస్త విలువనూ సాంతం కోల్పోరాదని కూడా కోరుకుంటున్నారు. ఈ విధంగా తమ కపట నీతిని బాహాటంగా వ్యక్తపరచడమూ వారికి ఇష్టంలేదు. అందువల్ల వారు చాకచక్యంగా మాట్లాడేవారు. 'మేము ప్రస్తుతం యుద్ధంలో పాల్గొని సేవలందించే పరిస్థితిలోనయితే లేము కాని ధన రూపేణ సహాయం అందజెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము' అనేవారు.

54. అంటే ధనం, సంతానాల ఈ వ్యామోహంలోపడి వారు అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి వల్ల ముస్లిమ్ సమాజంలో వారు అత్యంత నీచంగా పరాభవం పాలవుతారు. నేడు అరేబియా సమాజంలో వారికి ప్రాప్తమయి ఉన్న అధికార దర్పం, గౌరవం, పేరు ప్రతిష్ఠలు, పరపతి, పెద్దరికం, నాయకత్వం – అన్నీ కొత్తగా ఏర్పడనున్న ఇస్లామీయ వ్యవస్థలో నేలపాలు కాబోతున్నాయి. విశ్వాస శుద్ధిని, ఆచరణా శుద్ధినీ నిరూపించుకున్న నేటి ఈ అల్ప మయిన బానిసలు, బానిస సంతానం, రైతులు, పశు కాపరులు, ఆ కొత్త వ్యవస్థలో గౌరవం గల వారవుతారు. వంశం రీత్యా నాయకులయిన వారంతా తమ ప్రపంచ వ్యామోహం కారణంగా గౌరవహీనులయి పోతారు.

وَيَحْلِفُوْنَ بِاللّٰهِ اِنَّهُمْ لَمِنْكُمْ ؕ وَمَا هُمْ مِّنْكُمْ وَلٰكِنَّهُمْ قَوْمٌ يَّفْرَقُوْنَ ﴿٥٦﴾
لَوْ يَجِدُوْنَ مَلْجَاً اَوْ مَغٰرٰتٍ اَوْ مُدَّخَلًا لَّوَلَّوْا اِلَيْهِ وَهُمْ يَجْمَحُوْنَ ﴿٥٧﴾

56 - 57 వారు దైవం మీద ఒట్టు వేసుకొంటూ మరీ చెబుతారు, మేము మీలోని వారమేనని, నిజానికి వారు మీలోని వారు కానేకారు. వాస్తవంగా వారు, మీరంటే భయవిహ్వలురయిన జనులు. వారికి ఏదయినా తలదాచుకునే చోటు దొరికితే లేదా ఏదయినా బిలం లేదా దూరికూర్చునే స్థలం దొరికితే పరుగెత్తుకు వెళ్ళి అందులో దాక్కుంటారు.[56]

ఈ స్థితిని సూచించే ఒక ఆసక్తికరమయిన ఉదంతం హజ్రత్ ఉమర్ (ర) సదస్సులో సంభవించింది. కురైష్‌కి చెందిన కొందరు పెద్ద పెద్ద నాయకులు, సుహైల్ బిన్ అమ్ర్, హారిస్ బిన్ హిష్షామ్ లాంటి వారు హజ్రత్ ఉమర్ (ర)ని కలసుకోవడానికి వెళ్ళారు. అక్కడ ఎదురయిన పరిస్థితి విచిత్రమయింది. అన్సారులు, ముహాజిర్లలోని ఏ సాధారణ వ్యక్తి వచ్చినా హజ్రత్ ఉమర్ (ర) అతన్ని తనకు దగ్గరగా కూర్చోబెట్టుకునేవారు. అతని కోసం చోటు కల్పించడానికి కురైష్ పెద్దలను జరగవలసిందని చెప్పేవారు. ఈ విధంగా ఈ పెద్దలు జరుగుతూ, జరుగుతూ సదస్సు చివరికి వెళ్లి పోవలసి వచ్చింది. బయటికి వచ్చి హారిస్ బిన్ హిష్షామ్ తన మిత్రుల్ని సంబోధించి, 'చూశారా, నేడు మన పట్ల ఎలాంటి వ్యవహారం జరిగిందో' అని ఎత్తి పొడిచాడు. దానికి సుహైల్ బిన్ అమ్ర్ ఇలా జవాబిచ్చాడు, 'తప్పు ఉమర్ (ర)ది కాదు, తప్పంతా మనదే. మనల్ని ఒకనాడు ఈ ధర్మం వైపునకు ఆహ్వానిస్తే మనం వైముఖ్యం చూపాము. వీరేమో దాని వైపునకు పరుగిడిపోయారు.' ఆ తరువాత వారిద్దరూ తిరిగి హజ్రత్ ఉమర్(ర) వద్దకు వెళ్లారు. అక్కడ, 'మేము ఈవేళ మీ ప్రవర్తన గమనించాము. మాకు తెలుసు, ఇదంతా మా తప్పుల పర్యవసానం. కాని ఇప్పుడు దీన్ని సరిదిద్దుకునే మార్గం కూడా ఏదయినా ఉందా?' అని ఆయన్ని అడిగారు. హజ్రత్ ఉమర్ (ర) నోటితో ఏమీ పలకలేదు. రోమ్ సరిహద్దు దిశగా సైగ చేశారు. అంటే, ఇక పోరాటపు మైదానంలో ధన ప్రాణాలను ధార పోయడానికి సిద్ధమయినట్లయితే బహుశా మీరు కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందగలరేమో అని భావం.

55. అంటే ఈ హైన్య స్థితిని, పరాభవాలను మించిన మరో విపత్తు వారికి దాపురిస్తుంది. వారు తమలో పెంచి పోషించుకునే ద్వంద్వ నీతి గుణాల కారణంగా మృత్యు ఘడియ ఆసన్నమయ్యే వరకు కూడా వారికి నిజ విశ్వాసాన్ని పొందే సద్బుద్ధి ప్రాప్తం కాదు. తమ ప్రపంచాన్ని ఎలాగూ పాడుచేసుకుని వారు ఇహలోకం వీడిపోతే పరలోకం అంతకన్నా చెడ్డగా ఎదురవుతుంది.

56. మదీనాలోని ఈ ద్వంద్వనీతిపరులు సాధారణంగా అందరూ ధనవంతులు, వయసు మీరిన వారు. ఇబ్ను కసీర్, తన గ్రంథం, 'అల్‌బిదాయ వన్నిహాయ'లో వీరి పట్టిక నొకదాన్ని ఇచ్చాడు. అందులో కేవలం ఒక్కడే యువకుడు, బీదవాడు ఒక్కడూ లేడు. వీరికి మదీనాలో ఆస్తులూ, బాగా విస్తరించిన వ్యాపారాలున్నాయి. లోకానుభవం వారిని అవకాశవాదులుగా మార్చివేసింది. మదీనాకు ఇస్లామ్ చేరినప్పుడు అత్యధిక జనులు పూర్తి చిత్తశుద్ధితో, విశ్వాసోద్వేగంతో దాన్ని స్వీకరించారు. అప్పుడు ఈ ద్వంద్వనీతిపరులు విచిత్రమయిన డోలాయమాన స్థితిలో పడిపోయారు. ఒకవైపున అత్యధికంగా స్వయాన వారి తెగల ప్రజలు, నిజానికి వారి సొంత కొడుకులూ కూతుళ్ళూ, ఈ కొత్త ధర్మాన్ని స్వీకరించి దాని విశ్వాసపు మధువుతో తన్మయులయిపోయారు. వీరికి ప్రతికూలంగా తాము తిరస్కారం మీద నిలకడ చూపిస్తే తమ అధికారం, గౌరవం, ఖ్యాతి అన్నీ మట్టిలో కలసిపోతాయి. కడకు తమ ఇండ్లల్లోనే తిరుగుబాటు బావుటా ఎగిరే ప్రమాదముంది. మరో వైపున ఈ ధర్మానికి చేయూతనిస్తే అరేబియా మొత్తాన్నుండి, చుట్టపట్ల ఉన్న

وَ مِنۡهُمۡ مَّنۡ يَّلۡمِزُكَ فِى الصَّدَقٰتِ ۚ فَاِنۡ اُعۡطُوۡا مِنۡهَا رَضُوۡا وَاِنۡ لَّمۡ يُعۡطَوۡا مِنۡهَاۤ
اِذَا هُمۡ يَسۡخَطُوۡنَ ۝ وَلَوۡ اَنَّهُمۡ رَضُوۡا مَاۤ اٰتٰٮهُمُ اللّٰهُ وَرَسُوۡلُهٗ ۙ وَقَالُوۡا
حَسۡبُنَا اللّٰهُ سَيُؤۡتِيۡنَا اللّٰهُ مِنۡ فَضۡلِهٖ وَرَسُوۡلُهٗۤ ۙ اِنَّاۤ اِلَى اللّٰهِ رٰغِبُوۡنَ ۝ ع ۷

58 - 60 ప్రవక్తా, వీరిలో కొందరు "సదకాత్" పంపిణీ విషయంలో నీ వైఖరిని ఆక్షేపిస్తున్నారు. వారికి ఈ ధనంలో నుంచి కొంత ఇచ్చివేస్తే సంతోషిస్తారు లేకపోతే రుసరుస లాడతారు.[57] దైవం, దైవ ప్రవక్త వారికి ఇచ్చిన దాని మీదనే వారు సంతుష్టులయి ఉంటే ఎంత బావుండేది,[58] "అల్లాహ్ మా కొరకు చాలు; ఆయన తన అనుగ్రహంతో మాకు ఇంకా ఎంతో ప్రసాదిస్తాడు, ఆయన సందేశహరుడు కూడా మాపై కృప చూపుతాడు;[59] మేము అల్లాహ్ వైపునే దృష్టి నిలుపుకున్నాము"[60] అని పలికి ఉన్నా ఎంతో బావుండేది! ع 7

జాతులు, రాజ్యాల నుండి వైరం కొని తెచ్చుకున్నట్లే. ఇదీ వారి ఇరకాటం. మానసిక వాంఛాలోలత్వం, వారిలోని విచక్షణా శక్తిని హరించివేసింది. వ్యవహారానికి సంబంధించిన మరో కోణాన్ని పరిశీలించే సామర్థ్యం వారిలో మిగుల లేదు. ధర్మం, సత్యం అన్నవి స్వయాన విలువయినవని, వాటి ప్రేమలో పడి మనిషి ప్రమాదాలు కూడా కొనితెచ్చుకోగలడని, ధన ప్రాణాల త్యాగాలకు సన్నద్ధుడవగలడని వారు గ్రహించలేకపోయారు. వారు ప్రపంచంలోని సకల వ్యవహారాలను కేవలం స్వార్థ ప్రయోజనాల ఔచితి దృష్ట్యా మాత్రమే చూడడానికి అలవాటుపడ్డారు. అందువల్ల తమ స్వార్థ ప్రయోజనాల రక్షణకు ఒకే ఉత్తమ మార్గం కానవచ్చింది వారికి. విశ్వసించినట్లు ప్రకటించాలి, తద్వారా తమ జాతి ప్రజల మధ్య తమ గౌరవం, తమ ఆస్తిపాస్తులు, తమ వ్యాపారాలు సవ్యంగా నిలువగలుగుతాయి. అయితే చిత్తశుద్ధితో విశ్వాసాన్ని అవలంబించరాదు, తద్వారా, చిత్తశుద్ధి మార్గాన అనివార్యంగా రాగల ప్రమాదాలకు, నష్టాలకు గురి కాకుండా తప్పించుకోవచ్చు. వీరి ఈ మానసిక స్థితినే ఇక్కడ ఈ విధంగా అభివర్ణించడం జరిగింది. 'వాస్తవంగా వీరు మీతోపాటు లేరు, కేవలం నష్టాల భయం ఒక్కటే వీరిని మీతోపాటు బలవంతాన కట్టిపడ వేసింది. విధిలేక ముస్లిములుగా ప్రకటించుకునేందుకు వీరిని ప్రేరేపించిన విషయం కేవలం భయం. మదీనాలో ఉంటూ బాహాటంగా ముస్లిమేతరులుగా మనగలిగితే తమ గౌరవ ప్రతిష్ఠలు మట్టిపాలవడమే కాక భార్యాపిల్లలతో సంబంధాలను సయితం తెంచుకోవలసి వస్తుందన్న భయం. మదీనా వదలిపోతే తమ ఆస్తిపాస్తుల్ని, వ్యాపారాలను వదలుకోవలసి వస్తుందన్న భయం. పైగా వారిలో తిరస్కార స్థితి పట్లనూ అంతగా చిత్తశుద్ధిలేదు, దాని కోసం ఆ నష్టాలను భరించడానికీ సిద్ధమవలేరు. ఈ డోలాయమాన స్థితి వారిని ఒక విధంగా బంధించి పడ వేసింది. మదీనాలోనే ఉంటున్నారు; అయిష్టంగానే నమాజులు చేస్తున్నారు; జకాత్‌ని 'జుల్మానా' గా భావించి చెల్లించుకుంటున్నారు; అనుదినం దాపురించే పోరాటాలు, అనుదినం ఆసన్నమయ్యే ఏదో ఒక శత్రువు దాడి, అనుదినం అవసరమయ్యే ధన ప్రాణాల త్యాగం – ఈ విపత్తునుండి తప్పించుకునేందుకు అసహనంగా మార్గాన్ని అన్వేషిస్తూంటారు. ఎక్కడయినా తప్పించుకుని తలదాచుకునే ఒక బిలమయినా, చిన్న బెజ్జమయినా దొరికితే చాలు, అందులో శాంతి లభిస్తుందన్న నమ్మకం కలిగితే అందులోకి దూరిపోయి కూర్చోవాలనిచూస్తుంటారు.

57. దేశ ప్రజల్లో ఒక నిర్ణీత రాశికి మించిన ధనం గల వారికి నియమబద్ధంగా 'జకాత్' చెల్లింపును విధించడం అరేబియాలోనే మొట్టమొదటగా జరిగిన సందర్భం ఇది;

إِنَّمَا الصَّدَقَاتُ لِلْفُقَرَاءِ وَالْمَسَاكِينِ وَالْعَامِلِينَ عَلَيْهَا وَالْمُؤَلَّفَةِ قُلُوبُهُمْ وَفِي الرِّقَابِ وَالْغَارِمِينَ وَفِي سَبِيلِ اللَّهِ وَابْنِ السَّبِيلِ ۖ فَرِيضَةً مِّنَ اللَّهِ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ۝

వాస్తవంగా ఈ "సదకాత్" నిధులయితే నిరుపేదలు,[61] నిరాధారుల[62] కొరకు, దాని వసూళ్ళకు నియుక్తులయిన కార్యకర్తల కొరకు,[63] హృదయాకర్షణ అవసరమయిన వారి కొరకు,[64] ఇంకా మెడల విడుదలకు[65] రుణగ్రస్తుల సహాయానికి,[66] దైవ మార్గంలోను[67], బాటసారుల ఆదరణకు[68] ప్రత్యేకించ బడినవి. ఇది అల్లాహ్ నియమించిన విధ్యుక్త ధర్మం. అల్లాహ్ అంతా తెలిసినవాడు, ఎంతో వివేచన గలవాడు.

వారి వ్యావసాయిక ఉత్పాదన నుండి, వారి పశు సంపద నుండి, వారి వ్యాపార సరకు నుండి, వారి ఖనిజ సంపద నుండి, వారి వెండి బంగారు నిధుల నుండి – 2.5 శాతం, 5 శాతం, 10 శాతం, 20 శాతం – విభిన్న రేట్ల కనుగుణంగా దాన్ని వసూలు చెయ్యడం జరిగింది. ఈ జకాత్ నిధులు పకడ్బందీగా క్రమానుసారం వసూలు చేసి ఒక కేంద్ర స్థలంలో ఏకత్రం చేసి అలాగే క్రమానుసారం ఖర్చు చేయబడేవి. ఈ విధంగా ప్రవక్త మహనీయుల (స) వద్ద దేశం నలుమూలలనుండి ఎంతో ధనరాశి ప్రోగయ్యేది, ఆయన చేతి మీదుగానే అంతా ఖర్చయిపోయేది. అరేబియాలో మునుపెన్నడూ ఇలా ఒకే వ్యక్తి వద్ద ప్రోగవడం, అతని చేతి మీదుగానే పంపిణీ జరగడం ఎవరూ చూడలేదు. ఈ ధనం చూసి ప్రపంచ ప్రియులయిన ద్వంద్వ స్వభావుల నోట నీరూరేది. వారు నిండా పారే ఈ యేటి నుండి గొంతుదాకా నీరు త్రాగాలని కోరుకునే వారు. కాని ఇక్కడేమో నీరు త్రాగించే వ్యక్తి స్వయంగా తనకూ తన ఇంటి వారికీ ఈ యేటి నీటి చుక్కను సయితం నిషిద్ధం చేసుకున్నాడు. ఈయన చేతి మీదుగా అర్హులయిన వారికి తప్ప ఇతరుల నోటికి నీటి పాత్ర అందగలదని ఎవరూ ఆశించలేరు కూడా. ఈ కారణంగానే ద్వంద్వనీతి పరులు, ప్రవక్త మహనీయుల్ని (స) 'సదకాత్' పంపిణీ చేస్తూ ఉండగా చూసి లోలోనే కుమిలిపోయేవారు. పంపిణీ సమయంలో, ఎటూ పాలుపోక ఆయన మీద రకరకాల నిందలు మోపేవారు. వారికున్న అసలు ఫిర్యాదు, ధనంలో చెయ్యి వేసే అవకాశం తమకు ఇవ్వడం లేదన్నది. కాని ఈ నిజమైన ఫిర్యాదును దాచిపెట్టి, ఈ ధనం న్యాయవంతంగా పంపిణీ జరగటంలేదని, ఇందులో పక్షపాతం చూపెడుతున్నారని నిందలు మోపేవారు.

58. అంటే ప్రవక్త మహనీయులు (స) తమకు యుద్ధ ప్రాప్తి నుండి ఇచ్చిన దాని మీద సంతుష్టులయి ఉంటారు; దైవానుగ్రహం వల్ల తాము సంపాదించుకునేదీ, దైవం ప్రసాదించిన మార్గాల వల్ల తమకు ప్రాప్తమయిన సంపన్నత – అదే తమకు చాలని భావించేవారు.

59. అంటే, జకాత్ కాక ప్రభుత్వ ఖజానాలోకి చేరే ఇతర నిధులలో నుంచి మన హక్కులమేరకు లాభపడే అవకాశం ఇదివరకటిలా ఇప్పుడూ ఉంటుంది అని భావం.

60. అంటే మా దృష్టి ప్రపంచం, దాని అల్పమయిన సరకు మీద లేదు, దైవం, ఆయన కృపానుగ్రహాల మీదనే ఉంది. ఆయన ప్రసన్నతనే మేము కోరుకుంటున్నాము. ఆయన్నే నమ్ముకున్నాము. ఆయన ప్రసాదించిన దానికే సంతుష్టులమయి ఉన్నాము.

61. మూలంలో **'ఫకీర్'** అనే పద ప్రయోగం జరిగింది. ఫకీర్ అంటే తన ఆర్థిక అవసరాల కొరకు ఇతరుల సహాయం మీద ఆధారపడిన వాడు. ఈ పదం సకల రకాల అగత్యపరులకు వర్తిస్తుంది. వారు శారీరక వైకల్యం వల్ల లేదా వృద్ధాప్యం వల్ల శాశ్వతంగా ఇతరుల సహాయానికి పాత్రులయిన వారయినా లేదా ఏదయినా తాత్కాలిక కారణం చేత ప్రస్తుతానికి సహాయపాత్రత గల వారయినా; వీరికి కాస్త ఊతం అందజేస్తే ముమ్ముందు తమ కాళ్ళ మీద నిలబడగలుగుతారు. ఉదాహరణకు అనాథ

బాలలు, వితంతువులు, నిరుద్యోగులు, తాత్కాలిక విపత్తుకు గురయినవారు.

62. మూలంలో مَسَاكِين **'మసాకీన్'** అన్న పదం ప్రయోగించడం జరిగింది. ఇది 'మిస్కీన్'కు బహు వచనం. (దాని నామవాచకం మస్కనత్ – అను) 'మస్కనత్'లో అశక్తత, వివశత, నిస్సహాయత, హీనస్థితి అనే భావాలు ఇమిడి వున్నాయి. ఈ భావం రీత్యా 'మసాకీన్' అంటే సాధారణ అగత్యపరులకన్నా అధికంగా బీదవారు. ప్రవక్త మహనీయులు (స) ఈ పదాన్ని విశదీకరిస్తూ ప్రత్యేకంగా, తమ అవసరాలకనుగుణంగా సాధనాలను సమకూర్చుకో లేని లేమికి గురయినవారు అనీ, వీరు సహాయానికి అర్హులనీ తెలిపారు. ఇలాంటి వారి ఆత్మాభిమానం ఇతరుల సమక్షంలో చెయ్యి చాపనివ్వదు. ఎవరయినా సహాయపడేందుకు ముందుకు రావాలన్నా వారి బాహ్యరూపం కూడా అగత్యపరులుగా అనిపించదు. హదీసులో దీని విశదీకరణ ఇలా ఉంది. "మిస్కీన్' అంటే తన అవసరం మేరకు సంపాదన లేనివాడు, అతనికి సహాయం చేయాలన్నా 'మిస్కీన్'గా గుర్తించడం సాధ్యపడదు, నిలబడి జనుల్ని అర్థించడు కూడా." అంటే బీదవాడయినా సౌజన్యశీలుడు అన్న మాట.

63. అంటే ప్రభుత్వం తరఫున జకాత్ వసూలు చెయ్యడానికి, వసూలు చేసిన సంపత్తిని పరిరక్షించడానికి, దాని లెక్కలు వ్రాసి పెట్టడానికి, జకాత్ పంపిణీ నిర్వహించడానికి నియుక్తులయిన సిబ్బంది అన్నమాట. ఇలాంటి వారు అగత్యపరులో, నిరుపేదలో కాకపోయినప్పటికీ వారి జీతభత్యాలు జకాత్ పద్దులో నుంచే చెల్లించబడతాయి. ఈ పదాల వల్లను, ఇదే సూరాలోని 103వ ఆయత్‌లోని పదాల వల్లనూ జకాత్ వసూలు చెయ్యడం, దాన్ని పంచి పెట్టడం ఇస్లామీయ రాజ్యం విధుల్లో అంతర్భాగమయిన విషయం అని నిర్ధారితమవుతోంది.

ఈ సందర్భంలో ఒక విషయం గమనార్హమయింది. ప్రవక్త మహనీయులు (స) తనకు, తన వంశం (అంటే బనీహాషిమ్) వారికీ జకాత్ సొమ్ము తినడాన్ని నిషేధించుకున్నారు. తదనుగుణంగా స్వయంగా ఆయన కూడా జకాత్ వసూలు చేసే, పంపిణీ చేసే సేవలు సదా వేతనం లేకుండానే అందజేశారు. ఇతర బనీ హాషిమ్ వారు కూడా ఈ సేవలు వేతనం లేకుండా చెయ్యడమయితే ధర్మ సమ్మతమే కాని వేతనం పుచ్చుకుని ఈ విభాగంలో ఏ సేవలు అందజెయ్యడమయినా వారికి ధర్మసమ్మతం కాదని నియమం చేశారు. ఆయన వంశం వారు జకాత్ ఇచ్చే స్తోమతగల వారయితే వారు జకాత్ నివ్వడం విధి. కాని వారు నిరుపేదలు, అగత్యపరులు, రుణగ్రస్తులు లేదా ప్రయాణీకులయితే జకాత్ తీసుకోవడం వారికి నిషిద్ధం. అయితే బనీ హాషిమ్‌కు చెందిన జకాత్ కూడా బనీ హాషిమ్ ప్రజలు తీసుకోవచ్చునా లేదా అన్న విషయంలో ధర్మవేత్తల మధ్య అభిప్రాయభేదముంది. ఇమామ్ అబూ యూసుఫ్ అభిప్రాయం ప్రకారం తీసుకోవచ్చు; కాని అనేక మంది ధర్మవేత్తలు దీన్ని కూడా ధర్మ సమ్మతం కాదని అంటారు.

64. మూలంలో **'ముఅల్లఫతుల్ కులూబ్'** అనే పద ప్రయోగం జరిగింది. (దానికి మేము హృదయాకర్షణ అవసరమయిన వారు అని అనువదించాము – అను.) 'తాలీఫుల్ కల్బ్' అంటే హృదయాలను ఆకట్టుకోవడం అని భావం. ఈ ఆదేశానికి ఉద్దేశ్యం, (ఈ పద్దులో దిగువ పేర్కొన్న వారికి ఖర్చుపెట్టవచ్చు అని...) ● ఇస్లామ్ వ్యతిరేకతలో సక్రియులయి ఉన్న వారికి ధన సాయం చేసి వారి వైషమ్యాన్ని చల్లార్చవీలయినపుడు, ● ధన పేరాశ వల్ల తిరస్కారుల శిబిరంలో ఉంటున్న వారికి ధన సాయం చేసి మరల్చడం సాధ్యమయితే, వారు మరలి ముస్లిముల సహాయకులుగా మారే అవకాశమున్నప్పుడు ● అప్పుడప్పుడే ఇస్లామ్‌లోకి ప్రవేశించిన వారి వెనుకటి వైషమ్యం లేదా వారి మునుపటి బలహీనతల దృష్ట్యా ధన సాయం చెయ్యకపోతే తిరిగి తిరస్కారంలోకి మరలు తారన్న సంశయమున్నప్పుడు – ఇలాంటి వారందరికీ శాశ్వత పింఛనులాంటిదో లేదా తాత్కాలిక విరాళమో ఇచ్చి ఇస్లామ్ మద్దతుదారులుగా, విధేయులుగా లేదా కనీసం హాని తలపెట్టని విరోధులుగా చేసుకోవాలన్నది. ఈ పద్దులో యుద్ధ ప్రాప్తి నుండి, ఇతర ఆదాయ పద్దుల నుండి కూడా ధనం ఖర్చు పెట్టవచ్చు. అవసరమయితే జకాత్ నుంచి కూడా ఖర్చు పెట్టవచ్చు. ఇలాంటి వారు

అగత్యపరులు, నిరుపేదలు, ప్రయాణీకులు అయితేనే జకాత్ నుండి ధన సాయం చేయాలన్న నిర్బంధం లేదు. ఇలాంటి వారు ధనవంతులు, శ్రీమంతులయినప్పటికీ జకాత్ పొందడానికి అర్హులే.

ఒక విషయం మటుకు సర్వాంగీకృతమే. ప్రవక్తశ్రీ (స) కాలంలో అనేక మందికి 'ముఅల్లఫతుల్ కులూబ్' పద్దు నుండి పింఛనులు, విరాళాలు ఇవ్వబడేవి. కాని ఆయన (స) తరువాత కూడా ఈ పద్దు అవసరమా లేదా రద్ద యిందా అన్న విషయంలో అభిప్రాయభేదముంది. ఇమామ్ అబూ హనీఫా, ఆయన అనుయాయుల అభిప్రాయం ప్రకారం, హజ్రత్ అబూబక్ర్ (ర), హజ్రత్ ఉమర్ (ర) కాలం నుండి ఈ పద్దు రద్దయిపోయింది. ఇప్పుడు 'ముఅల్లఫతుల్ కులూబ్'కు ఏమయినా ఇవ్వడం ధర్మ సమ్మతం కాదు. ఇమామ్ షాఫియీ అభిప్రాయంలో ధర్మాదేశాలను ఉల్లంఘించిన ముస్లిములకయినా జకాత్ నుండి ఈ పద్దులో ధన సహాయం చెయ్యడం సరయినదే కాని తిరస్కారులకు మటుకు కాదు. ఇంకా ఇతర ధర్మ వేత్తల దృష్టిలో అవసరం కలిగితే నేడు కూడా 'ముఅల్లఫతుల్ కులూబ్' పద్దును కొనసాగించవలసిందే.

హనఫీ ధర్మవేత్తల వాదనకు ఆధారం ఒక సంఘటన. ప్రవక్త మహనీయులు (స) పరమపదించిన తరువాత 'ఉయైనా బిన్ హిస్న్' 'అక్రఅ బిన్ హాబిస్' అనే వ్యక్తులు హజ్రత్ అబూబక్ర్ (ర) వద్దకు వచ్చి ఒక నేల భాగాన్ని కోరారు. ఆయన వారికి దానం ఇచ్చినట్లు ఫర్మానా వ్రాసి ఇచ్చారు. దాని పుష్టీకరణకుగాను ఇతర ప్రముఖ సహాబా కూడా ఆ ఫర్మానాపైన సాక్షులుగా సంతకం చేయాలని వారు కోరారు. అలాగే సాక్షుల సంతకాలు కూడా అయ్యాయి. కాని వారు హజ్రత్ ఉమర్(ర) దగ్గరికి వెళ్ళి సాక్షిగా సంతకం పెట్టమని కోరినప్పుడు ఆయన దాన్ని చదివి వారికళ్ళ యెదుటే చింపివేశారు, ఇంకా "వాస్తవమే, ప్రవక్తశ్రీ (స) మీ హృదయాకర్షణ కోసం మీకు దానం చేసేవారు. అది ఇస్లామ్ బలహీనంగా ఉన్న కాలం. ఇప్పుడు ఇస్లామ్‌కు మీలాంటి వారి అవసరం లేకుండా చేశాడు అల్లాహ్" అని అన్నారు. దాని మీదట వారిద్దరు హజ్రత్ అబూబక్ర్ (ర) వద్దకు ఫిర్యాదు చెయ్యడానికి వెళ్లారు. పైగా ఆయన్ని ఎత్తి పొడిచారు కూడా – 'ఖలీఫా మీరా లేదా ఉమరా?' అని. కాని హజ్రత్ అబూబక్ర్(ర) ఆ ఎత్తిపొడుపునకు ఎలాంటి ప్రాధాన్యమివ్వలేదు, పోగా ఇతర సహాబా కూడా హజ్రత్ ఉమర్ (ర) మాటను వ్యతిరేకించలేదు. దీన్ని బట్టి హనఫీ ధర్మవేత్తలు చేసేవాదన ఏమిటంటే, ముస్లిములు అధిక సంఖ్యాకులయి, వారు తమ శక్తి ఆధారంగా నిలబడగల బలాన్ని పుంజుకున్న తర్వాత, ప్రారంభ కాలంలో 'ముఅల్లఫతుల్ కులూబ్' పద్దుకు భాగం కేటాయించడానికి కారణమయిన విషయం ఇక లేకపోయింది. అందువల్ల సహాబా అందరి అభిప్రాయానుసారం ఈ పద్దు శాశ్వతంగా రద్దయి పోయింది. ఇమామ్ షాఫియీ వాదన ప్రకారం 'ముఅల్లఫతుల్ కులూబ్'కు భాగంగా తిరస్కారులకు జకాత్ ధనాన్ని ఇవ్వడం ప్రవక్త మహనీయుల (స) చర్యవల్ల రూఢమవదు. హదీసు గ్రంథాల్లో లభ్యమయ్యే సంఘటనలన్నింటి వల్ల తెలిసేది ప్రవక్తశ్రీ(స) తిరస్కారుల హృదయాకర్షణకు ఏది ఇచ్చినా అది యుద్ధ ప్రాప్తినుండే ఇచ్చారు గాని జకాత్ ధనం నుండి కాదు.

మా దృష్టిలో సత్యం ఇది: 'ముఅల్లఫతుల్ కులూబ్' పద్దు ప్రళయం వరకు శాశ్వతంగా రద్దయినట్లు ఏ ఆధారమూ లేదు. హజ్రత్ ఉమర్ (ర) చెప్పింది నిస్సందేహంగా నిజమయినదే. ఒకవేళ ఇస్లామీయ రాజ్యం 'ముఅల్లఫతుల్ కులూబ్' పద్దులో ధనం ఖర్చుపెట్టే అవసరం లేదని తలిస్తే తప్పనిసరిగా ఆ పద్దులో ఎంతో కొంత ఖర్చు చెయ్యాలని దానికి 'విధి' కాదు. కాని ఎప్పుడయినా దాని అవసరం ఏర్పడితే, అల్లాహ్ దీనిగ్గాను పెట్టిన అవకాశం భద్రంగా ఉండాలి. హజ్రత్ ఉమర్ (ర), తతిమ్మా సహాబా (ర) ఏకాభిప్రాయానికి వచ్చిన అంశం, ఆ కాల పరిస్థితుల్లో 'ముఅల్లఫతుల్ కులూబ్' పద్దులో నుంచి ఎవరికయినా ఏమయినా ఇచ్చే అవసరం లేదన్నది మాత్రమే. ఈ అభిప్రాయం ఆధారంగా, దివ్యఖుర్‌ఆన్‌లో కొన్ని ముఖ్య మయిన ధార్మిక ప్రయోజనాల దృష్ట్యా పొందుపరచిన ఈ పద్దును అందరూ సహాబా ఏకాభిప్రాయంతో, ప్రళయం వరకు రద్దు చేశారన్న నిర్ణయానికి రావడానికి సహేతుకమయిన కారణమేదీలేదు.

పోతే ఇమామ్ షాఫియీ అభిప్రాయం ఒక మేరకు సరయినదిగానే తోస్తోంది. అంటే ప్రభుత్వ ఖజానాలో

ఇతర పద్దుల ఆదాయం పుష్కలంగా ఉన్నట్లయితే 'ముఅల్లఫతుల్ కులూబ్'కు జకాత్ ధనాన్ని ఖర్చుపెట్టరాదు అన్నది సరయినదే. కాని ఒకవేళ జకాత్ ధనం ఈ పద్దులో ఖర్చుపెట్టవలసిన అవసరం ఏర్పడితే అలా ఖర్చుపెట్టవచ్చు. ఎందువల్లనంటే షరీఅత్‌ని ఉల్లంఘించే పాపాతురులయిన ముస్లిముల కొరకు దాన్ని ఖర్చుపెట్టడం, తిరస్కారుల కొరకు ఖర్చుపెట్టక పోవడం అన్న వ్యత్యాసం పాటించడానికి ఎలాంటి కారణం లేదు. ఎందుకంటే దివ్యఖుర్‌ఆన్‌లో 'ముఅల్లఫతుల్ కులూబ్' వాటా పొందుపరచడానికి కారణం వారి ఇస్లాం ప్రకటన కాదు, వారి మనస్సుల్ని ఆకట్టుకోవడం ఇస్లామ్ ప్రయోజనాల దృష్ట్యా ఏర్పడిన అవసరం. వారి మనస్సుల్ని ఆకర్షించుకోవడం అనేది కేవలం ధనం ద్వారానే సాధ్యమయ్యేటటు వంటి మనుషులు వారు. ఈ అవసరం, ఈ లక్షణం ఎక్కడ ఉన్నట్టు నిర్ధారణ జరిగితే అక్కడ, అవసరం మేరకు జకాత్ ధనాన్ని ఖర్చు చేయడానికి ముస్లిముల నాయకుడు ఖుర్‌ఆన్ ప్రకారం అధికారం కలిగి ఉన్నాడు. ప్రవక్త మహనీయులు (స) ఈ పద్దునుండి తిరస్కారులకు ఏమీ ఇవ్వలేదంటే దానికి కారణం, ఆయన వద్ద వేరే పద్దుల్లోని ధనం పుష్కలంగా ఉండటం మాత్రమే. అలాకాక, తిరస్కారులకు ఈ పద్దునుండి ఖర్చుపెట్టడం ధర్మసమ్మతం కాదని ఆయన భావించి ఉన్నట్లయితే ఈ విషయాన్ని ఆయన విశదీకరించి ఉండేవారు.

65. 'మెడల విడుదల' అంటే బానిసల విముక్తి కోసం జకాత్ ధనాన్ని వెచ్చించాలి అని భావం. దీనికి రెండు విధానాలున్నాయి. ఒకటి, బానిస స్వేచ్ఛ పొందడానికి తన స్వామికి కొంత సొమ్ము చెల్లించే ఒప్పందం చేసుకుంటే స్వేచ్ఛకు అవసరమయిన ఆ సొమ్ము చెల్లించడానికి సహాయం అందజేయడం. రెండు, జకాత్ ధనం ద్వారా బానిసల్ని కొనుగోలు చేసి వారిని విడుదల చేయడం. వీటిలో మొదటి విధానం పట్ల ధర్మవేత్తలందరూ (ఇది ధర్మసమ్మతమే అని) ఏకాభిప్రాయం కలిగిఉన్నారు. కాని రెండవ విధానం విషయంలో హజ్రత్ అలి (ర), సయీద్ బిన్ జుబైర్ (ర), లైస్, సౌరి, ఇబ్రాహీమ్ నఖయి, షఅబి, ముహమ్మద్ బిన్ సీరీన్, ఇతర హనఫీ, షాఫియీ ధర్మవేత్తలు ఇది ధర్మసమ్మతం కాదని అంటున్నారు. ఇబ్ను అబ్బాస్, హసన్ బసరీ, మాలిక్, అహ్మద్, అబూసౌర్ ధర్మసమ్మతమని అభిప్రాయపడుతున్నారు.

66. అంటే, ఒక రుణగ్రస్తుడు తన మొత్తం ఆస్తి ద్వారా తన మొత్తం అప్పును తీర్చివేసినా, జకాత్ చెల్లించే పరిమితి కన్నా తక్కువ ధనం అతని వద్ద మిగిలినట్లయితే, రుణగ్రస్తుడని అర్థం. అలాంటి వారు సంపాదనాపరులయినా, నిరుద్యోగులయినా, ప్రసిద్ధ రీతిలో నిరుపేదలయినా లేదా కలవారయినా ఎట్టి పరిస్థితిలోనూ వీరికి జకాత్ నుండి ధన సహాయం అందజేయవచ్చు. కాని చాలా మంది ధర్మవేత్తల ప్రకారం, దుష్కృత్యాల వల్ల, వృధా ఖర్చుల వల్ల ధనాన్నంతా తగిలేసి అప్పుల పాలయిన వాడు తౌబా (పశ్చాత్తాపం)తో మరలనంత వరకు అతనికి ధన సహాయం చేయరాదు.

67. 'దైవ మార్గం' అనేది సర్వ సాధారణ వర్తింపుగల పదం. అల్లాహ్ ప్రసన్నత కూడివున్న సకల సత్కార్యాలు దీని భావంలో చేరి ఉన్నాయి. ఈ కారణంగా కొందరు, ఈ ఆదేశానుసారం జకాత్ ధనం అన్ని రకాల సత్కార్యాల్లో వినియోగించవచ్చు అని అభిప్రాయపడ్డారు. కాని వాస్తవంగా పూర్వపు ఇమాముల్లో (ధర్మవేత్తల్లో) అత్యధికులు ఇక్కడ 'దైవ మార్గం' అంటే 'దైవ మార్గంలో అవిరళ కృషి' (జిహాద్) అని అభిప్రాయపడ్డారు. అంటే దైవ తిరస్కార ప్రధానమయిన వ్యవస్థను నిర్మూలించి దాని స్థానే దైవ విధేయతా వ్యవస్థను స్థాపించేందుకు జరిగే నిరంతరకృషి అన్నమాట. ఈ కృషిలో సేవలందించేవారి ప్రయాణ ఖర్చులకు, వారి వాహనాల ఖర్చులకు, వారికి అవసరమయిన యంత్రాలు, ఆయుధాలు, తదితర అవసర సామగ్రి సమకూర్చడానికి జకాత్ నుండి సహాయం అందించవచ్చు. వారు స్వయంగా కలిగిన వారయినప్పటికీ, వారి స్వంత అవసరాలకు సహాయం అవసరం కానప్పటికీ దీన్ని ఖర్చు పెట్టవచ్చు. అలాగే తమ సేవలనన్నింటినీ, తమ సమయాన్నంతటినీ తాత్కాలికంగానో లేదా శాశ్వతంగానో ఈ కార్యం కొరకు అంకితం చేసే వారి అవసరాలను పూర్తి చేయడానికి కూడా జకాత్ నుండి తాత్కాలికంగా లేదా నిరంతరాయంగా సహాయం అందజేయవచ్చు.

وَمِنْهُمُ الَّذِيْنَ يُؤْذُوْنَ النَّبِيَّ وَيَقُوْلُوْنَ هُوَ اُذُنٌ ۭ قُلْ اُذُنُ خَيْرٍ
لَّكُمْ يُؤْمِنُ بِاللّٰهِ وَ يُؤْمِنُ لِلْمُؤْمِنِيْنَ وَ رَحْمَةٌ لِّلَّذِيْنَ اٰمَنُوْا
مِنْكُمْ ۭ وَالَّذِيْنَ يُؤْذُوْنَ رَسُوْلَ اللّٰهِ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝

61 వీరిలో కొందరు తమ మాటలతో ప్రవక్తకు బాధ కలుగజేసేవారున్నారు. 'ఈ వ్యక్తి చెప్పుడు మాటలు వింటాడు' అని అంటారు.[69] వారికి చెప్పు, "అతను అలా ఉండటం మీకే మేలు,[70] అల్లాహ్‌ను విశ్వసిస్తాడు, విశ్వసించేవారిని నమ్ముతాడు;[71] మీలో విశ్వాసులయిన వారికి అతను కారుణ్య స్వరూపుడు; పోతే అల్లాహ్ సందేశహరుణ్ణి బాధించే వారికి వ్యధాభరితమయిన శిక్ష పొంచివుంది."

ఇక్కడ మరో విషయం అర్థం చేసుకోవలసి ఉంది. పూర్వపు ఇమాముల (ధర్మవేత్తల) రచనల్లో సర్వసాధారణంగా ఈ సందర్భంలో 'గజ్వా' అనే పద ప్రయోగం జరిగింది. అది యుద్ధానికి సమానార్థక పదం. అందువల్ల జకాత్ పద్దుల్లో దైవ మార్గం అనే పద్దు కేవలం యుద్ధానికే పరిమితం అని కొందరు అనుమానించసాగారు. కాని వాస్తవానికి దైవ మార్గంలో సతతశ్రమ (జిహాద్ ఫీసబీలిల్లాహ్) యుద్ధం కన్నా విస్తృతమయిన విషయం. తిరస్కార వచనాన్ని అణచి దైవ వచనాన్ని ఉన్నతపరిచే, దైవ ధర్మాన్ని ఒక జీవన వ్యవస్థగా స్థాపించే మార్గంలో జరిపే ప్రయత్నాలన్నింటికీ ఇది వర్తిస్తుంది. అది ధర్మ సందేశ ప్రచారాల ప్రారంభ దశ అయినా కావచ్చు, యుద్ధం చేయవలసిన అంతిమ దశ అయినా కావచ్చు.

68. ప్రయాణీకుడు తన ఇంట శ్రీమంతుడే అయినప్పటికీ ప్రయాణావస్థలో సహాయానికి అర్హుడయినట్లయితే అతనికి జకాత్ పద్దు నుండి సహాయం అందజేయాలి. ఇక్కడ కొందరు షరీఅత్‌వేత్తలు ఒక షరతుపెట్టారు. అతను చేసే ప్రయాణం పాప కార్యాలకు కానప్పుడే ఆ వ్యక్తికి ఈ ఆయత్ రీత్యా సహాయం చేయతగునన్నారు. కాని ఖుర్‌ఆన్, హదీసుల్లో ఇలాంటి షరతు ఏదీ లేదు. ధర్మంలోని సూత్రప్రాయమయిన బోధనల వల్ల తెలిసేదేమిటంటే, అగత్యపరుడయిన వ్యక్తిని ఆదుకోవడంలో అతని పాప వైఖరి అడ్డు రాకూడదు. వాస్తవానికి, పాపులు, నైతిక పతనావస్థకు గురయినవారు తదితరుల్ని కష్ట కాలంలో ఆదుకోవడం వారిని సంస్కరించే విషయంలో చాలా ఉపయోగకరమవుతుంది. వారిపట్ల సద్వర్తన ద్వారా వారి ఆత్మల్ని పరిశుద్ధపరిచే ప్రయత్నం జరగాలి.

69. ద్వంద్వ స్వభావులు ప్రవక్త మహనీయుని (స) గురించి ఆక్షేపించిన లోపాలలో ఒకటి, ప్రవక్తశ్రీ (స) ప్రతి వ్యక్తి మాట వింటారు, ప్రతి ఒక్కరికీ తన మాటను చెప్పే అవకాశం ఇస్తారన్నది. ఈ మంచితనం వారి దృష్టిలో చెడుగా కనిపించింది. "మీరు చెప్పుడు మాటలన్నీ నిజమని భావిస్తారు, ఎవడనుకుంటే వాడు మీ వద్దకు చేరగలడు. తన ఇష్టం వచ్చినట్లుగా మీ చెవులు కొరుకుతాడు. మీరు అతని మాటను నమ్మేస్తారు" అని అనేవారు. నిజమయిన విశ్వాసులు ఈ మునాఫికుల కుట్రలు, వారి దౌష్ట్యాలు, వారు విరోధ భావంతో చేసే మంతనాలను గురించిన సమాచారం దైవ ప్రవక్త (స)కు చేరవేస్తూ ఉండేవారు. కాబట్టి ఆ ద్వంద్వ స్వభావులు ఎక్కువగా ఇలా నిందించేవారు. విశ్వాసుల ఈ చర్య వల్ల వారికి అరికాలి మంట నెత్తికెక్కేది. 'మాలాంటి శ్రేష్ఠులకు, ప్రముఖులకు వ్యతిరేకంగా ప్రతి దరిద్రుడు, బికారి అందజేసే సమాచారాన్ని మీరు విశ్వసిస్తారు' అని వాపోయేవారు.

70. సమాధానంగా ఒక సమగ్రమయిన మాట పురమాయించడం జరిగింది. ఇందులో రెండు కోణాలున్నాయి. ఒకటి, అతను కలహం, కలతలకు సంబంధించిన మాటలు వినే మనిషి కాడు. కేవలం శుభశ్రేయాలు నిండిఉన్న మాటల పట్లనే శ్రద్ధ చూపుతాడు. వాటిలో

يَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ لِيُرْضُوْكُمْ ۚ وَاللّٰهُ وَرَسُوْلُهٗٓ اَحَقُّ اَنْ يُّرْضُوْهُ اِنْ كَانُوْا
مُؤْمِنِيْنَ ﴿٦٢﴾ اَلَمْ يَعْلَمُوْٓا اَنَّهٗ مَنْ يُّحَادِدِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَاَنَّ لَهٗ نَارَ جَهَنَّمَ
خَالِدًا فِيْهَا ۭ ذٰلِكَ الْخِزْيُ الْعَظِيْمُ ﴿٦٣﴾ يَحْذَرُ الْمُنٰفِقُوْنَ اَنْ تُنَزَّلَ عَلَيْهِمْ
سُوْرَةٌ تُنَبِّئُهُمْ بِمَا فِيْ قُلُوْبِهِمْ ۭ قُلِ اسْتَهْزِءُوْا ۚ اِنَّ اللّٰهَ مُخْرِجٌ مَّا تَحْذَرُوْنَ ﴿٦٤﴾
وَلَىِٕنْ سَاَلْتَهُمْ لَيَقُوْلُنَّ اِنَّمَا كُنَّا نَخُوْضُ وَنَلْعَبُ ۭ قُلْ اَبِاللّٰهِ وَاٰيٰتِهٖ
وَرَسُوْلِهٖ كُنْتُمْ تَسْتَهْزِءُوْنَ ﴿٦٥﴾ لَا تَعْتَذِرُوْا قَدْ كَفَرْتُمْ بَعْدَ اِيْمَانِكُمْ ۭ
اِنْ نَّعْفُ عَنْ طَاۗىِٕفَةٍ مِّنْكُمْ نُعَذِّبْ طَاۗىِٕفَةًۢ بِاَنَّهُمْ كَانُوْا مُجْرِمِيْنَ ﴿٦٦﴾ ع ۸

62 – 63 వీరు మీ సమక్షంలో ప్రమాణాలు చేసి మిమ్మల్ని సంతోషపరచజూస్తారు. వాస్తవంగా వీరు నిజమయిన విశ్వాసులే అయితే, అల్లాహ్ ఆయన సందేశహరులే వీరు సంతోషపరిచే ప్రయత్నం చెయ్యడానికి అధికంగా హక్కు గలవారు. వీరికి తెలియదా – అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణి ఎదిరించే వాని కొరకు నరకాగ్ని వేచి ఉందని, అతడు అందులోనే సదా పడి ఉంటాడని? – ఇది మహా ఘోర పరాభవం.

64 – 66 ఈ మునాఫిక్‌లు భయపడుతున్నారు, ముస్లిములకు ఏదయినా సూరా అవతరించి తమ ఆంతర్యాల్లోని రహస్యాన్ని అది బట్టబయలు చేస్తుందేమోనని వారి భయం.[72] ప్రవక్తా, వారికి చెప్పు, "ఇంకా అవహేళన చెయ్యండి, బయటపడిపోతుందేమోనని మీరు భయపడుతున్న విషయాన్ని అల్లాహ్ ఎలాగూ బయటపెట్టనున్నాడు." 'మీరు మాట్లాడుకుంటున్నదేమిటీ' అని వీరిని అడిగితే వెంటనే 'అబ్బే, మేమేదో నవ్వులాటగా పరాచికాలాడుకుంటున్నాము' అని అంటారు.[73] వీరికి చెప్పు, "మీ పరిహాసాలు అల్లాహ్, ఆయన ఆయత్‌లు, ఆయన సందేశహరుని విషయంలోనేనా? ఇక మీ సాకులు చాలించండి, మీరు విశ్వసించిన తరువాత తిరస్కారానికి ఒడిగట్టారు, మీలో ఒక వర్గాన్ని మేము క్షమించినా మరో వర్గాన్నయితే తప్పక శిక్షిస్తాము, వారు మహాపరాధులు."[74] ع 8

ఆసక్తి కనబరచడం సముదాయానికి శ్రేయస్కరమయితే, ధర్మ ప్రయోజనాల దృష్ట్యా సముచితమయితేనే అటు మొగ్గుతాడు. రెండవది, అతను అలాంటి వాడు కావడం మీకే మంచిది. అతను ప్రతి ఒక్కరి మాటను వినేవాడు, నిగ్రహం, సంయమనాలను పాటించేవాడు కాకపోతే, మీరు చేసే అసత్య విశ్వాస ప్రకటనల్ని, కలుపుగోలుతనపు పైపై మాటల్ని, దైవ మార్గం నుండి పారిపోవడానికి చూపే కుంటిసాకుల్ని ఓపికతో వినడానికి బదులు మీ సంగతి అక్కడికక్కడే తేల్చివేసేవాడు; మీరు మదీనాలో జీవించడం కష్టతరమయిపోయేది. ఇతని ఈ గుణం మీ విషయంలో మంచిదే తప్ప ఇందులో చెడుగులేదు.

71. అంటే, అతను ప్రతి ఒక్కరి మాటను విశ్వసిస్తాడన్న మీ అభిప్రాయం సరయినది కాదు. అతను అందరి మాటల్ని విన్నప్పటికీ విశ్వసించేది మటుకు నిజమయిన

اَلْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ بَعْضُهُمْ مِّنْۢ بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمُنْكَرِ وَيَنْهَوْنَ
عَنِ الْمَعْرُوْفِ وَيَقْبِضُوْنَ اَيْدِيَهُمْ ۭ نَسُوا اللّٰهَ فَنَسِيَهُمْ ۭ اِنَّ الْمُنٰفِقِيْنَ
هُمُ الْفٰسِقُوْنَ ۝ وَعَدَ اللّٰهُ الْمُنٰفِقِيْنَ وَالْمُنٰفِقٰتِ وَالْكُفَّارَ نَارَ
جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ۭ هِىَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ اللّٰهُ ۚ وَلَهُمْ عَذَابٌ مُّقِيْمٌ ۝

67 - 70 మునాఫిక్ పురుషులు, మునాఫిక్ స్త్రీలు – ఎల్లరూ ఒకరికొకరు పోలినవారే; చెడును ఆదేశిస్తారు, మంచిని వారిస్తారు; (సత్కార్యాలు తమ ముందుకు వస్తే) చేతులు ముడుచుకుంటారు.[75] వీరు అల్లాహ్‌ను మరచిపోయారు, కనుక అల్లాహ్ కూడా వీరిని విస్మరించాడు; నిస్సందేహంగా ఈ ద్వంద్వనీతిపరులే పాపశీలురు. ఈ ద్వంద్వ స్వభావులయిన పురుషులూ, స్త్రీలూ, తిరస్కారుల కొరకు అల్లాహ్ చేసిన వాగ్దానం నరకాగ్ని. అందులోనే వారు సదా ఉంటారు, అదే వారికి సరయినది; అల్లాహ్ ఛీత్కారం వారికి, స్థిరంగా కలిగే యాతన వారికి –

విశ్వాసులనే. అతనికి అందిన మీ దౌష్ట్యాల సమాచారాలను అతను నమ్మాడు. అవన్నీ నీతిమాలినవారు, చాడీలు చెప్పేవారు అందజేసిన మాటలు కావు, సదాచారులయిన వారు, విశ్వసించినవారు అందజేసినవి, అవి నిస్సంశయంగా నమ్మతగినవి.

72. వీరు ప్రవక్త మహనీయుని (స) దైవ దౌత్యాన్ని మనస్ఫూర్తిగానయితే నమ్మేవారు కారు. కాని కడచిన ఎనిమిది తొమ్మిదేళ్ళుగా వీరికి ఎదురయిన అనుభవాల కారణంగా ఆయన వద్ద ఏదో ప్రకృతికి అతీతమయిన సమాచార సాధనముంది అనే గట్టి నమ్మకం మటుకు వారికి ఏర్పడింది. దాని ద్వారానే ఆయనకు వారి గోప్యమయిన రహస్యాలు కూడా తెలిసిపోతున్నాయని, వారు ప్రవక్తశ్రీ (స) రచనగా భావించే ఖుర్‌ఆన్‌లో పలుమార్లు వారి ద్వంద్వనీతిని, వారి కుట్రల్ని సయితం ఆయన బహిర్గతం చేసి వేస్తున్నాడని నమ్మేవారు.

73. తబూక్ యుద్ధ కాలంలో తరచుగా తమ కూటముల్లో కూర్చొని దైవ ప్రవక్త (స)ను, ముస్లిములను పరిహసించే వారు. ఈ పరిహాసం వల్ల చిత్తశుద్ధితో జిహాద్‌కు సమాయత్తమవుతున్న వారి ధైర్యాన్ని కుంగదీసేవారు. ఈ సందర్భంలో వీరి మాటలు అనేకం ఉల్లేఖించబడ్డాయి. ఉదాహరణకు, ఒక కూటమిలో కొందరు ద్వంద్వ నీతిపరులు కూర్చొని వేళాకోళం చేసుకుంటున్నారు. ఒకడు, "అరె, నీవు రోమన్లను అరబ్బులని భావించావా? రేపు చూద్దువుగాని, పోరాడాలని అరుదెంచిన ఈ శూరులంతా తాళ్ళతో బందీలయి ఉంటారు" అని అంటే మరొకడు, "పైగా నూరేసి కొరడా దెబ్బలు కూడా కొట్టే ఆదేశమయితే మరీ మజాగా ఉంటుంది" అని అన్నాడు. మరో ద్వంద్వ నీతిపరుడు, ప్రవక్తశ్రీ (స) చురుకుగా యుద్ధ సన్నాహాలు కొనసాగిస్తూ ఉండటాన్ని చూసి తన మిత్ర బృందంతో ఇలా అన్నాడు, "కాస్త ఈయన గారిని తిలకించండి, ఈయనే రోము, సిరియాల కోటలు జయించబోతున్నారు!"

74. తమ దృష్టిలో ప్రపంచంలోని ఏ విషయమూ గంభీరమయినది కానేకాదని భావించి ఇలాంటి మాటలు పలికే, వాటిలో ఆసక్తి కనబరిచే తెలివి తక్కువ విదూషకుల్ని మన్నించివేయడం కూడా సాధ్యమే; కాని తెలిసీ, కావాలని ఇలా మాటలాడే వారు ఎంత మాత్రం క్షమార్హులు కారు. వారు దైవ సందేశహరుడిని, ఆయన అందజేసే ధర్మాన్ని తాము విశ్వసిస్తున్నట్లు ప్రకటించినా ఇదంతా ఒక ప్రహసనం అని తలపోస్తారు. వారు దీన్నంతటినీ పరిహసించడం వెనుక అసలు ఉద్దేశ్యం, విశ్వసించిన వారి

كَالَّذِيْنَ مِنْ قَبْلِكُمْ كَانُوْٓا اَشَدَّ مِنْكُمْ قُوَّةً وَّاَكْثَرَ اَمْوَالًا وَّ اَوْلَادًا ؕ
فَاسْتَمْتَعُوْا بِخَلَاقِهِمْ فَاسْتَمْتَعْتُمْ بِخَلَاقِكُمْ كَمَا اسْتَمْتَعَ الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ
بِخَلَاقِهِمْ وَخُضْتُمْ كَالَّذِيْ خَاضُوْا ؕ اُولٰٓئِكَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَ
الْاٰخِرَةِ ۚ وَ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ۝ اَلَمْ يَاْتِهِمْ نَبَاُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ قَوْمِ
نُوْحٍ وَّعَادٍ وَّثَمُوْدَ ۙ وَ قَوْمِ اِبْرٰهِيْمَ وَاَصْحٰبِ مَدْيَنَ وَالْمُؤْتَفِكٰتِ ؕ اَتَتْهُمْ
رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ۚ فَمَا كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ۝

మీ[76] తీరుతెన్నులూ, మీకు పూర్వంవారి విధంగానే ఉన్నాయి. వారు మీ కన్నా ఎంతో బలాఢ్యులు, మీ కన్నా అధికంగా సిరులూ, సంతానమూ కలిగినవారు. వారు ప్రపంచంలో తమ వంతు రుచులు జుర్రుకున్నారు. మీకు పూర్వంవారిలానే మీరు కూడా మీ వంతు రుచులు జుర్రుకున్నారు; వారు ఎలాంటి వాదోపవాదాల్లో పడి ఉండేవారో మీరున్నూ అలాంటి వాదోపవాదాల్లోనే పడి కొట్టుమిట్టాడు తున్నారు. వారికి కలిగిన పరిణామం, ప్రపంచంలోనూ పరలోకంలోనూ వారు చేసుకున్నదంతా వ్యర్థమయిపోవడం; వారు ఇక నష్టాల్లోనే ఉన్నారు – వీరికి[77] తమ పూర్వీకుల చరిత్ర అందలేదా? నూహ్ జాతి, ఆద్, సమూద్, ఇబ్రాహీమ్ జాతి, మద్యన్ ప్రజలు, తల్లక్రిందులుగా పడవెయ్యబడిన జనావాసాలు.[78] వీరి ప్రవక్తలు వీరి వద్దకు ప్రస్ఫుటమయిన నిదర్శనాలను తీసుకు వచ్చారు; పోతే, వారి ఎడల అన్యాయం చెయ్యడం అల్లాహ్‌కు తగని పని, నిజానికి తమకు తాము అన్యాయం చేసుకున్న వారు వారే.[79]

ధైర్యసాహసాలను సన్నగిల్ల చేయడం, వారు పూర్తిగా శక్తి వెచ్చించి సన్నాహాలు చేయకుండా వారించడం మాత్రమే. ఇలాంటి వారిని ఎంత మాత్రం మన్నించ వీలులేదు; వీరు కేవలం విదూషకుల్లాంటి వారు కారు, అపరాధులు.

75. ఇది మునాఫికులందరి ఉమ్మడి ప్రత్యేకత. వీరందరికీ చెడుగు పట్ల ఆసక్తి, మంచి పట్ల విరక్తి ఉంటుంది. ఒక వ్యక్తి చెడు పని చేయదలిస్తే వీరి సానుభూతి, సలహాలు, సహాయాలు, సిఫారసులు, ప్రోత్సాహాలు, ప్రశంసలు, పొగడ్తలు అన్నీ అతనికే అంకితమవుతాయి. మనఃపూర్వకంగా ఆ చెడు పనిలో పాలుపంచుకుంటారు. ఇతరుల్ని కూడా అందులో పాలుపంచుకునేందుకు ప్రేరేపిస్తారు, చేసే వానికి ధైర్యసాహసాలు నూరిపోస్తారు. ఈ చెడుగు ప్రవర్ధమానమవడం వల్లనే వారి మనస్సుకు కాస్త శాంతి, కంటికి చలువ లభిస్తాయని వారి ప్రతిచేష్ట వల్ల వ్యక్తమవుతూ ఉంటుంది. దీనికి భిన్నంగా ఏదయినా మంచి పని జరుగుతూ ఉంటే దాని సమాచారం తోటే వారికి హృదయాఘాతం కలుగుతుంది. దాని ఊహవల్ల వారి ఆంతర్యం బాధపడుతుంది. దాని ప్రతిపాదన కూడా వారికి రుచించదు. ఎవరయినా దాని వైపునకు పురోగమిస్తూ ఉంటే వారి ఆత్మ ఆందోళన చెందుతుంది. వీలయినన్ని విధాలా అతని మార్గంలో అవాంతరాలు సృష్టిస్తారు. అతను ఏ విధంగానయినా దాన్ని మానుకునేలా, మానుకోకపోతే అందులో విజయం సాధించక పోయేలా ఎన్ని ఉపాయాలనయినా ఉపయోగించి

وَ الْمُؤْمِنُوْنَ وَ الْمُؤْمِنٰتُ بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَ
يَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُقِيْمُوْنَ الصَّلٰوةَ وَ يُؤْتُوْنَ الزَّكٰوةَ وَ يُطِيْعُوْنَ اللّٰهَ وَ
رَسُوْلَهٗ ؕ اُولٰٓئِكَ سَيَرْحَمُهُمُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝ وَعَدَ اللّٰهُ الْمُؤْمِنِيْنَ
وَالْمُؤْمِنٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَمَسٰكِنَ
طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ؕ وَرِضْوَانٌ مِّنَ اللّٰهِ اَكْبَرُ ؕ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ ع ۹ ۱۵

71 – 72 విశ్వసించిన పురుషులు, విశ్వసించిన స్త్రీలు – వీరంతా ఒకరి కొకరు తోడ్పడే సహచరులు. మంచిని ఆదేశిస్తారు, చెడును వారిస్తారు; నమాజ్‌ని స్థాపిస్తారు, జకాత్‌నిస్తారు; అల్లాహ్‌కు, ఆయన సందేశహరునికి విధేయత పాటిస్తారు.[80] అల్లాహ్ కారుణ్యం తప్పనిసరిగా అవతరించేది వీరిపైనే; నిస్సందేహంగా అల్లాహ్ సర్వాధికుడు, బుద్ధికుశలుడు, వివేచనాధురంధరుడు. విశ్వసించే ఈ పురుషులూ స్త్రీలకు అల్లాహ్ వాగ్దానం: దిగువన కాలువలు ప్రవహించే తోటలు వారికి అనుగ్రహిస్తాడు, వారు వాటిలో ఎల్లప్పుడూ ఉంటారు. ఆ నిత్యవసంత విలసిత ఉద్యానాలలో వారికొరకు పరిశుద్ధ వసతీ గృహాలుంటాయి, అన్నింటినీ మించి అల్లాహ్ ప్రసన్నత వారికి ప్రాప్తిస్తుంది. ఇదే మహత్తర సాఫల్యం. (ع۹)

యత్నిస్తారు. ఇంకా వీరందరి ఉమ్మడి ప్రత్యేకత మరొకటి కూడా ఉంది. సత్కార్యంలో ఖర్చుపెట్టడానికి వారి చెయ్యి ఎన్నడూ విప్పారదు. వారు పిసినారులయినా, విరివిగా ఖర్చు చేసేవారయినా వారి సిరి కేవలం బొక్కసాల్లో బందీ అయినా అవుతుంది లేదా అధర్మ మార్గాలనుండి వచ్చి, అధర్మ మార్గాల్లోనే ప్రవహిస్తుంది. చెడుకోసం వారు అపర కుబేరులే అయినా మంచి కోసం వారిని మించిన దరిద్రుడు మరొకడుండడు.

76. మునాఫికులను తృతీయ పురుషలో ప్రస్తావిస్తూ అకస్మాత్తుగా వారిని నేరుగా సంబోధించడం మొదలయింది.

77. ఇక్కడి నుండి తిరిగి వారి ప్రస్తావన తృతీయ పురుషలో మొదలయింది.

78. మూలంలో **'మూతఫికాత్'** అనే పద ప్రయోగముంది. ఇది లూత్ జాతి ఆవాసాలకు సంబంధించిన సంకేతం.

79. అంటే వారి నిర్మూలన, వినాశాలకు కారణం అల్లాహ్‌కు వారి పట్ల ఏదయినా శత్రుత్వం ఉండటం, ఆయన వారిని తుడిచిపెట్టాలని కోరడం కాదు. నిజానికి స్వయంగా వారే తమను వినాశానికి గొనిపోయే జీవన విధానాన్ని ఎంచుకున్నారు. అల్లాహ్ వారికి ఆలోచించే, అర్థం చేసుకునే, చక్కదిద్దుకునే అవకాశాన్ని బాగానే ఇచ్చాడు. వారి బోధనకు దైవ సందేశహరుల్ని పంపాడు. దైవ సందేశహరుల ద్వారా చెడు నడతవల్ల కలిగే దుష్పరిణామాలను వారికి ఎరుకపరిచాడు. సాఫల్య మార్గమేదో, నిర్మూలన, వినాశాల దారి ఏదోవారికి అత్యంత విశదంగా విడమర్చి తెలిపాడు. కాని వారు పరిస్థితుల్ని చక్కదిద్దుకునే అవకాశాన్ని దేన్నీ వినియోగించుకోనప్పుడు, నిర్మూలనా పథాన్నే అనుసరిస్తామని మొండికి వేస్తే అనివార్యంగా జరగవలసిన పర్యవసానమే జరిగితీరింది. ఇది వారికి అల్లాహ్ చేసిన అన్యాయం కాదు, వారు తమకు తామే చేసుకున్న అన్యాయం.

80. మునాఫికులు వేరే ఒక సముదాయం అయినట్లే విశ్వసించిన వారు కూడా మరొక వేరే సముదాయం. బాహ్యంలో విశ్వాస ప్రకటన, ఇస్లామ్‌ను అనుసరించే వ్యక్తీకరణ ఇరు వర్గాల్లోనూ ఉమ్మడి అంశాలు. కాని ఇరు వర్గాల సాముదాయిక నైజం, నైతికత, ఆచారాలు,

يَاَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِيْنَ وَاغْلُظْ عَلَيْهِمْ ؕ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ؕ
وَبِئْسَ الْمَصِيْرُ ۝ يَحْلِفُوْنَ بِاللّٰهِ مَا قَالُوْا ۚ وَلَقَدْ قَالُوْا كَلِمَةَ الْكُفْرِ وَكَفَرُوْا
بَعْدَ اِسْلَامِهِمْ وَهَمُّوْا بِمَا لَمْ يَنَالُوْا ۚ وَمَا نَقَمُوْٓا اِلَّآ اَنْ اَغْنٰىهُمُ اللّٰهُ وَرَسُوْلُهٗ مِنْ
فَضْلِهٖ ۚ فَاِنْ يَّتُوْبُوْا يَكُ خَيْرًا لَّهُمْ ۚ وَاِنْ يَّتَوَلَّوْا يُعَذِّبْهُمُ اللّٰهُ عَذَابًا
اَلِيْمًا ۙ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَمَا لَهُمْ فِي الْاَرْضِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ۝

73 - 74 ప్రవక్తా[81], తిరస్కారుల్నీ, కపటుల్నీ పూర్తిశక్తితో ఎదిరించు, వారి పట్ల కఠినంగా వ్యవహరించు,[82] చివరికి నరకమే వారి నివాసం, అది అతి హీనమయిన నివేశన స్థలం. 'మేము ఆ మాట అనలేదు' అని వారు దైవం మీద ఒట్టుపెట్టుకుని మరీ మరీ చెబుతారు. నిజానికి, తిరస్కార ప్రాయమయిన ఆ మాట వారు వాస్తవంగా చెప్పే ఉన్నారు.[83] వారు ఇస్లామ్ స్వీకరించిన తరువాత తిరస్కారానికి పాల్పడ్డారు; మరి వారు చెయ్య సంకల్పించినదేమీ చేయలేకపోయారు.[84] వారి ఈ కోపమంతా, అల్లాహ్ ఆయన ప్రవక్త తన అనుగ్రహంతో వారిని స్థితిపరులుగా చేసినందుకేనా![85] ఇక వీరు తమ ఈ వైఖరిని మానుకుంటే వీరికే మంచిది. కాని వీరు మానుకోకపోతే అల్లాహ్ వీరికి అతి బాధాకరమయిన శిక్షను విధించనున్నాడు– ప్రపంచంలోనూ, పరలోకంలోనూ; మరి వీరిని సమర్థించి తోడ్పడేవాడు భువిలో ఎవ్వడూ లేడు.

అలవాట్లు, ఆలోచన, ఆచరణా విధానాలు ఒకదానికొకటి పూర్తిగా భిన్నమయినవి. నోటి మీద విశ్వాస ప్రకటన హృదయాలలో నిజవిశ్వాసం పూజ్యం. ఇలాంటి చోట జీవితంలోని రంగులూ హంగులూ అన్నీ వాటి ఒక్కొక్క కదలికతో విశ్వాస ప్రకటనను అబద్ధీకరిస్తున్నాయి. లేబుల్‌పైన కస్తూరి అని వ్రాసి ఉంటే లోపల ఉన్నదంతా దాని ఉనికి ద్వారా అది పేడ తప్ప మరేమీ కాదని నిరూపిస్తోంది. దీనికి భిన్నంగా విశ్వాసం దాని నిజస్వరూపంలో ఉన్న చోట కస్తూరి తన స్వరూపం, తన సుగంధం, తన సులక్షణాల ద్వారా ప్రతి పరీక్షలో, ప్రతి వ్యవహారంలో అది కస్తూరియే అని తేటతెల్లపరుస్తోంది. ఇస్లామ్ ప్రసిద్ధ నామం రెండు వర్గాలనూ బయటికి ఒకే సముదాయంగా రూపొందించింది; కాని వాస్తవంగా ద్వంద్వనీతిపరులయిన కపట ముస్లిముల నైతిక నైజం, లక్షణవైనం వేరయినవి, నిజమయిన విశ్వాసుల గుణగణాలు వేరయినవి. అందువల్లనే ద్వంద్వ స్వభావులయిన స్త్రీ పురుషులు వేరొక ముఠాగా రూపొందారు. దైవం పట్ల ఏమరుపాటు, చెడు పట్ల ఆసక్తి, మంచితనం పట్ల విరక్తి, సత్కార్యాల పట్ల సహాయ నిరాకరణ లాంటి ఉమ్మడి ప్రత్యేకతలు వారిని పరస్పరం ఏకం చేసి, విశ్వాసులకు దూరం చేశాయి. మరో వైపున నిజమయిన విశ్వాసులు స్త్రీ పురుషులు మరో వర్గంగా ఏర్పడ్డారు. దాని వ్యక్తులందరిలో సమిష్టి ప్రత్యేకత, మంచి పట్ల ఆసక్తి, చెడు పట్ల విరక్తి; దైవ ధ్యానం వారికి ఆహారంలా అనివార్య జీవితావసరాల్లో భాగం; దైవ మార్గంలో ఖర్చుపెట్టడానికి వారి ఆంతర్యాలు, వారి చేతులు సదా తెరుచుకునే ఉంటాయి; దైవం, ఆయన సందేశహరుల విధేయత వారి జీవన విధానం. ఈ సమిష్టి నైతిక నైజం, ఈ జీవన విధానం వారిని పరస్పరం సన్నిహితం చేశాయి, మునాఫికుల వర్గం నుంచి దూరం చేసివేశాయి.

81. ఇక్కడ,తబూక్ యుద్ధం తరువాత అవతరించిన మూడవ ప్రసంగం మొదలవుతుంది.

82. ఇప్పటి వరకు మునాఫిక్‌ల పట్ల అధికంగా చూపోపు వహించడం జరిగింది. దీనికి రెండు కారణాలున్నాయి. ఒకటి, ముస్లిముల శక్తి ఇంకా పటిష్ఠం కాలేదు, అదీ బయటి శత్రువుల్ని ఎదిరించడంతోపాటు ఇంటి శత్రువుల తోనూ పోరు కొనితెచ్చుకునే స్థితిలో లేకపోయింది. రెండు, వారిలో సందేహాలు, సంశయాల్లో పడి ఉన్న వారికి పూర్ణ విశ్వాసం, అందులో పటిష్ఠత సాధించేందుకు చాలినంత అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశ్యమూ ఉండింది. ఇప్పుడు ఆ రెండు కారణాలూ లేవు. ముస్లిముల బలం ఇప్పుడు ఇనుమడించింది, అది మొత్తం అరేబియా పైన పట్టు సాధించింది. ఇక అరేబియాకు వెలుపలి శక్తులతో సంఘర్షణ ప్రారంభమవుతోంది. అందువల్ల ఈ చాపకింది నీటిని అరికట్టడం ఇప్పుడు సాధ్యమూ అయింది, తప్పని సరి కూడా అయింది. వీరు బయటి శక్తులతో కుమ్మక్కయి దేశంలో అంతర్గత ప్రమాదాన్ని సృష్టించకుండా చూడాలి. పైగా ఆలోచించడానికి, అర్థం చేసుకోవడానికి, సత్య ధర్మాన్ని పరీక్షించడానికీ వీరికి పూర్తిగా 9 ఏళ్ళ వ్యవధి నివ్వడం జరిగింది. మంచిని కోరే అభిలాష వీరిలో ఏ మాత్రమున్నా దాన్నుండి ప్రయోజనం పొందగలిగే వారే. దీని తరువాత వీరికి మరింత రాయితీనివ్వడానికి ఏ కారణమూ లేదు. అందువల్ల తిరస్కారులతోపాటు ఈ ద్వంద్వ నీతిపరులతో కూడా జిహాద్ (సతత సమరం) ప్రారంభించాలని, ఇప్పటి వరకు వారి వ్యవహారంలో అవలంబిస్తూ వచ్చిన మృదువైఖరిని మానుకుని కఠినంగా వ్యవహరించాలని ఆదేశమివ్వడం జరిగింది.

ద్వంద్వ నీతిపరులతో జిహాద్, కఠిన వైఖరి, అంటే వారితో యుద్ధం చెయ్యాలని భావం కాదు. వారి ద్వంద్వనీతి వైఖరి పట్ల ఇప్పటి వరకు చూపోపు వహించడం, దాని కారణంగా వారు ముస్లిములతో కలసిమెలిసి మెలగడం, ఫలితంగా వారిని సాధారణ ముస్లిములు తమ సమాజం లోని అంతర్భాగంగా పరిగణించడం, వారికి సాము దాయిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోనివ్వడం, ఆ విధంగా సమాజంలో తమ ద్వంద్వ నీతి విషాన్ని వ్యాపింప జేసే అవకాశం లభించడం – దీన్నంతటినీ ఇక మీదట కొనసాగనిచ్చేది లేదు, దీన్ని అంతమొందించాలన్నదే దీని అసలు ఉద్దేశ్యం. ఇక ఎవరయినా ముస్లిముల్లో కలిసి ఉంటూ ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తే అతని నడవడి వల్ల అతను దైవమూ, దైవ ప్రవక్త (స), విశ్వసించిన వారికీ నిష్కపట మిత్రుడు కాడని తెలిసిపోతే అలాంటి వారి పాత్రను అందరి ముందు బాహాటంగా బట్టబయలు చేయాలి. బహిరంగంగా అధిక్షేపించాలి. సమాజంలో అతనికి గౌరవ మర్యాదల స్థానం ఏదీ దక్కకుండా చేయాలి, సమాజంలో అతన్ని వెలివేయాలి, సాము దాయిక సలహా సంప్రతింపులకు దూరంగా ఉంచాలి. న్యాయస్థానాల్లో అతని సాక్ష్యాన్ని స్వీకరించరాదు. హోదాలు, పదవులు అతనికి ప్రాప్తం కారాదు. సభల్లో అతన్ని పలుకరించే వారూ ఉండరాదు. ముస్లిములు అతని పట్ల వ్యవహరించే తీరువల్ల, బస్తీ మొత్తాన ఎక్కడా తనకు విలువలేదని, ఏ హృదయంలోనూ తనకు గౌరవప్రద స్థానం లేదని అతనికి తెలిసిపోవాలి. ఇంకా వారిలో ఎవరయినా నిజంగా ద్రోహానికి పాల్పడితే అతని అపరాధాన్ని కప్పిపుచ్చరాదు, అతన్ని మన్నించనూరాదు, సాక్ష్యాధారాలతో అతని మీద కేసు నడపాలి, అతనికి తగిన శిక్ష విధించాలి.

ఇది చాలా ప్రముఖమయిన ఆదేశం. ఈ దశలో ముస్లిములకు ఈ ఆదేశం ఇవ్వడం ఎంతో అవసరం. ఇది ఇవ్వకపోతే ఇస్లామీయ సమాజాన్ని అవనత, పతనాల అంతర్గత కారణాల నుండి రక్షించడం సాధ్యం కాదు. ద్వంద్వనీతిపరుల్నీ, విద్రోహుల్నీ పెంచి పోషించే, ఇంటి దొంగలకు కొంగుచాటుగా గౌరవప్రదమయిన, భద్ర మయిన చోటు కల్పించే ఏ సముదాయమయినా నైతిక పతనానికి, కడకు పూర్తి వినాశానికి గురికాకుండా ఉండదు. నిఫాక్ లేక ద్వంద్వనీతి లేక కాపట్యం ప్లేగు లాంటిది. మునాఫిక్ లేక ద్వంద్వ నీతిపరుడు కపటి దాని క్రిముల్ని మోసుకుతిరిగే ఎలుకవంటివాడు. దానికి జనావాసంలో స్వేచ్ఛగా తిరుగాడే అవకాశమివ్వడం మొత్తం జనావాసాన్ని మృత్యువాతకు గురి చెయ్యడం

వంటిదే. ఒక ద్వంద్వనీతిపరునికి ముస్లిమ్ సమాజంలో గౌరవప్రద స్థానం ప్రాప్తమవడమంటే వేలకొద్ది ప్రజలు విద్రోహానికి, ద్వంద్వవైఖరికి సాహసించడమని అర్థం. అంతేకాదు, ఈ సమాజంలో గౌరవం పొందడానికి, చిత్తశుద్ధి, శ్రేయోభిలాష, సత్య విశ్వాసం లాంటివేమీ అవసరం లేదన్న అభిప్రాయం ప్రబలిపోవడమన్న మాట. బూటకపు విశ్వాసం, వంచన, విశ్వాస ఘాతుక వైఖరితో కూడా మనిషి ఇక్కడ వృద్ధివికాసాలు పొందగలడన్న ఆలోచన సామన్యమయిపోవడమన్న మాట. ఇదే మాటను దైవ సందేశహరులు (స) తన సంగ్రహ సూక్తిలో ప్రవచించారు. "ధర్మంలో నవ్యతను (బిద్‌అత్‌ని) కల్పించిన వానికి గౌరవమర్యాదలు చేసేవారు ఇస్లామ్ సౌధం విధ్వంసానికి సహాయకులు."

83. ఇక్కడ సూచించిన మాట ఏది? దీన్ని గురించి ఎలాంటి విశ్వసనీయ సమాచారం మన వరకు చేరలేదు. అయితే తిరస్కారపూరితమయిన మాటలు అనేకం మునాఫిక్‌లు పలికినట్లు ఉల్లేఖనాల్లో ప్రస్తావన ఉంది. ఉదాహరణకు, ఒక కపటిని గురించి ఇలా ఉల్లేఖించబడి ఉంది. అతను తనకు చుట్టమయిన ఒక ముస్లిమ్ యువకునితో మాట్లాడుతూ, "ఈవ్యక్తి (అంటే ప్రవక్త) (స) అందజేసేదంతా నిజంగా సత్యమయినదే అయినట్లయితే మనమంతా గాడిదల కన్నా హీనం." మరో ఉల్లేఖనం ప్రకారం, తబూక్ ప్రయాణంలో ఒకచోట ప్రవక్త మహనీయుల (స) ఒంటె తప్పిపోయింది. ముస్లిములు దాన్ని వెదుకుతున్నారు. దాన్ని, మునాఫికులు కొందరు తమ కూటమిలో కూచుని బాగా అపహసించారు. పరస్పరం ఇలా అనుకున్నారు, "ఈ మహనీయుడు, ఆకాశపు కబుర్లయితే బాగా వినిపిస్తాడు కాని పాపం, ఈయనకు తన ఒంటె ఎక్కడుందో అన్న సమాచారమే తెలియదు!"

84. మునాఫికులు తబూక్ యుద్ధం సందర్భంలో పన్నిన కుట్రలను ఇది సూచిస్తోంది. వాటిలో మొదటి కుట్ర విషయాన్ని హదీసువేత్తలు ఇలా వివరిస్తారు: తబూక్ నుండి తిరిగి వచ్చేటప్పుడు ముస్లిముల సైన్యం ఒకచోట కొండల మధ్య, కనుమల గుండా పోయే దారికి చేరువయినప్పుడు కొందరు మునాఫికులు పరస్పరం మాట్లాడుకుని, రాత్రి వేళ ఏదయినా కొండ మీది నుండి వెడుతున్నప్పుడు ప్రవక్త మహనీయుని (స) లోతయిన గుంతలో పడవేద్దామని నిర్ణయించుకున్నారు. ప్రవక్తశ్రీ(స)కి దీని సమాచారం తెలిసిపోయింది. ఆయన సైన్యం మొత్తాన్ని ఆ లోయ దారి గుండా దాటి పోవాలని ఆదేశించారు. స్వయంగా తాము, అమ్మార్ బిన్ యాసిర్ (ర), హుజైఫా బిన్ యమాన్ (ర)ను తీసుకుని కొండ మీదుగా బయల్దేరారు. పది, పన్నెండు మంది ద్వంద్వనీతిపరులు ముఖాలకు గంతలు కట్టుకుని వెనకనే వస్తున్నారని దారిలో అకస్మాత్తుగా తెలిసింది. ఇది చూసి హుజైఫా (ర) వారి వైపునకు లంఘించారు. వారి ఒంటెల్ని కొట్టి వాటిని వెనక్కి మళ్లించాలని అనుకున్నారు. కాని వారు దూరాన్నుంచే హుజైఫా రాకను గమనించి భయపడ్డారు. తమను గుర్తిస్తారన్న భయంతో వెంటనే వెనక్కి పరిగెత్తారు. ఈ సందర్భంలో పేర్కొన్న మరో కుట్ర ఇది: రోమనులను ఎదుర్కొని దైవ ప్రవక్త (స) తన నమ్మకస్తులయిన సహచరులతోపాటు క్షేమంగా తిరిగి వస్తారని అనుకోలేదు మునాఫికులు. ఆ కారణంగా వారు పరస్పరం మాట్లాడుకుని అటు ఏదయినా దుర్ఘటన జరగగానే ఇటు మదీనాలో అబ్దుల్లా బిన్ ఉబై నెత్తిన రాజమకుటం పెట్టాలని నిర్ణయించుకున్నారు.

85. దైవప్రవక్త (స) హిజ్రత్ చెయ్యకమునుపు మదీనా, అరేబియాలోని గ్రామాల్లో ఒక సాధారణ గ్రామం. ఔస్, ఖజ్రజ్ తెగలు ధన సంపత్తి దృష్ట్యా అయినా, సామాజిక స్థితి రీత్యా అయినా గొప్ప స్థితిపరులేమీ కారు. కాని ప్రవక్తశ్రీ(స) అక్కడికి వెళ్ళినప్పుడు అన్సారులు ఆయనకు తోడ్పడి తమ్ముతాము ప్రమాదాలకు గురిచేసుకోగానే తొమ్మిది సంవత్సరాలలోపుగానే ఈ సాధారణ స్థాయి గ్రామమే అరేబియా అంతటికీ రాజధానిగా రూపొందింది. ఆ ఔస్, ఖజ్రజ్ రైతులే రాజ్య పరిపాలనలో అధికారులు, నాయకులయ్యారు. అన్ని వైపులనుండి విజయాలు, యుద్ధ ప్రాప్తులు, వాణిజ్య శుభాలు ఆ కేంద్ర నగరం మీద ఏకధాటిగా వర్షించసాగాయి. అల్లాహ్ వారిని ఈ విషయాన్ని గురించే సిగ్గిల్లజేస్తున్నాడు. 'మా ప్రవక్త మీద

وَ مِنْهُمْ مَّنْ عٰهَدَ اللّٰهَ لَئِنْ اٰتٰىنَا مِنْ فَضْلِهٖ لَنَصَّدَّقَنَّ وَ لَنَكُوْنَنَّ مِنَ
الصّٰلِحِيْنَ ﴿٧٥﴾ فَلَمَّاۤ اٰتٰىهُمْ مِّنْ فَضْلِهٖ بَخِلُوْا بِهٖ وَ تَوَلَّوْا وَّ هُمْ مُّعْرِضُوْنَ ﴿٧٦﴾
فَاَعْقَبَهُمْ نِفَاقًا فِيْ قُلُوْبِهِمْ اِلٰى يَوْمِ يَلْقَوْنَهٗ بِمَاۤ اَخْلَفُوا اللّٰهَ
مَا وَعَدُوْهُ وَ بِمَا كَانُوْا يَكْذِبُوْنَ ﴿٧٧﴾ اَلَمْ يَعْلَمُوْۤا اَنَّ اللّٰهَ يَعْلَمُ سِرَّهُمْ
وَ نَجْوٰىهُمْ وَ اَنَّ اللّٰهَ عَلَّامُ الْغُيُوْبِ ﴿٧٨﴾ اَلَّذِيْنَ يَلْمِزُوْنَ الْمُطَّوِّعِيْنَ
مِنَ الْمُؤْمِنِيْنَ فِي الصَّدَقٰتِ وَالَّذِيْنَ لَا يَجِدُوْنَ اِلَّا جُهْدَهُمْ فَيَسْخَرُوْنَ
مِنْهُمْ ؕ سَخِرَ اللّٰهُ مِنْهُمْ ۫ وَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٧٩﴾ اِسْتَغْفِرْ لَهُمْ اَوْ لَا
تَسْتَغْفِرْ لَهُمْ ؕ اِنْ تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِيْنَ مَرَّةً فَلَنْ يَّغْفِرَ اللّٰهُ لَهُمْ ؕ ع ١٠
ذٰلِكَ بِاَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَ رَسُوْلِهٖ ؕ وَ اللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْفٰسِقِيْنَ ﴿٨٠﴾ ع

75 – 80 వీరిలో కొందరు, 'అల్లాహ్ తన కటాక్షంతో మమ్మల్ని అనుగ్రహిస్తే మేము దానధర్మాలు చేస్తాము, సజ్జనులుగా జీవిస్తాము' అని అల్లాహ్‌తో వాగ్దానం చేసిన వారూ ఉన్నారు. కాని అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని ఐశ్వర్యవంతులుగా చేస్తే వారు పిసినారితనానికి దిగజారారు. తమ వాగ్దానానికి వారు ఎంతగానో విముఖులయ్యారు, వారు దాన్ని ఏ మాత్రం లెక్కజెయ్యడం లేదు.[86] ఫలితంగా, వారు అల్లాహ్‌తో చేసిన వాగ్దాన భంగం కారణంగాను, వారు చెబుతూ వచ్చిన అబద్ధం కారణంగాను అల్లాహ్ వారి హృదయాల్లో ద్వంద్వ బుద్ధిని తిష్టవేయించాడు. వారు ఆయన సమక్షంలో హాజరయ్యే రోజు వరకు అది, వారిని వెంటాడుతూనే ఉంటుంది. అల్లాహ్‌కు వారి గుప్త రహస్యాలు, చాటుగా చేసుకునే గుసగుసలూ అన్నీ తెలుసని, ఆయన సమస్త అగోచర విషయాలను పూర్తిగా ఎరిగిన వాడని వీరికి తెలియదా? (పిసినారులయిన ఈ శ్రీమంతుల్ని ఆయన బాగా ఎరుగు), సంతోషంగా, ఐచ్ఛికంగా ప్రదానం చేసే విశ్వాసుల ధన త్యాగాల పట్ల వారు ఎత్తి పొడుస్తుంటారు, (దైవ మార్గంలో ఇవ్వడానికి) తాము కష్టాలు భరించి ఇవ్వగలిగిందేదో తప్ప మరేమీ లేని వారిని గురించి పరిహసిస్తూ ఉంటారు.[87] అల్లాహ్ ఇలా పరిహసించే వారిని పరిహసిస్తున్నాడు, వారికి వ్యధాభరితమయిన శిక్ష లభించనుంది. ప్రవక్తా, నీవు ఇలాంటి వారి మన్నింపునకై అర్థించినా అర్థించకపోయినా, వారి క్షమాపణకై నీవు డెబ్భయి సార్లు అభ్యర్థించినా అల్లాహ్ వారిని ఎంత మాత్రం క్షమించడు. ఎందుకంటే వారు అల్లాహ్ పట్లను, ఆయన సందేశహరుని పట్లను తిరస్కారాన్ని అవలంబించారు. హద్దులు మీరి వ్యవహరించే వారికి అల్లాహ్ మోక్ష మార్గాన్ని చూపడు. ع10

فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَ
اَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِي الْحَرِّ ۭ قُلْ نَارُ جَهَنَّمَ اَشَدُّ حَرًّا ۭ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ ۝
فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَاۗءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝ فَاِنْ رَّجَعَكَ اللّٰهُ
اِلٰى طَاۗىِٕفَةٍ مِّنْهُمْ فَاسْتَاْذَنُوْكَ لِلْخُرُوْجِ فَقُلْ لَّنْ تَخْرُجُوْا مَعِيَ اَبَدًا وَّلَنْ
تُقَاتِلُوْا مَعِيَ عَدُوًّا ۭ اِنَّكُمْ رَضِيْتُمْ بِالْقُعُوْدِ اَوَّلَ مَرَّةٍ فَاقْعُدُوْا مَعَ الْخٰلِفِيْنَ ۝

81 - 83 ఎవరికయితే వెనకనే ఉండిపోయేందుకు అనుమతించడం జరిగిందో వారు దైవ సందేశహరునికి తోడునివ్వకుండా ఇంట కూర్చుండిపోవడం పట్ల ఆనందభరితులయ్యారు; దైవమార్గంలో ధన ప్రాణాలతో సతత సమరంలో పాల్గొనడాన్ని వారు ఇష్టపడలేదు. వారు జనంతో, "ఈ తీవ్ర తాపంలో బయల్దేరకండి" అని అన్నారు. వారికి చెప్పు, నరకాగ్ని ఇంతకన్నా ఎంతో తీవ్రంగా మండుతుంది. ఓహ్, వీరికి దీని స్పృహ కలిగితే ఎంత బాగుండేది. ఇప్పుడు వీరు నవ్వడం తగ్గించి అధికంగా శోకించాలి. ఎందుకంటే వీరు సంపాదిస్తూ ఉన్న చెడుగుకు ప్రతిఫలమే అలాంటిది (దానికి వారు ఏడ్వటం తప్పదు). దైవం నిన్ను వారి మధ్యకు తిరిగి తీసుకువెడితే, ముమ్మందు వీరిలో ఏదయినా వర్గం సతతసమరంలో పాల్గొనేందుకు బయల్దేరే అనుమతిని నిన్ను అర్థించినట్లయితే స్పష్టంగా చెప్పివెయ్యి, "ఇప్పుడు మీరు నాతోపాటు ఎంత మాత్రం బయలు వెడలలేరు, నాతోపాటు కలసి ఏ శత్రువుతోనూ పోరాడనూ లేరు. మునుపు మీరు కూర్చుండిపోవడానికే ఇష్టపడినారు, ఇక ఇంట కూర్చుండిపోయే వారితోపాటే కూర్చుండి పోండి."

మీ ఈ క్రోధానికి కారణం, అతని మూలంగా మీకు ఈ శుభ వరాలన్నీ ప్రసాదించబడటమేనా? ఇదేనా అతను చేసిన అపరాధం?!'

86. పై ఆయత్‌లో ఈ ద్వంద్వనీతిపరుల వరప్రసాద నిరాకరణనూ, ఉపకారి పట్ల ఘాతుకబుద్ధినీ అధిక్షేపించడం జరిగింది. దానికి సంబంధించిన మరో నిరూపణను వారి జీవితాలనుంచే గ్రహించి, వారసలు నేర ప్రవృత్తి గలవారని ఇక్కడ చూపెట్టడం జరిగింది. వారి నైతిక నియమావళిలో కృతజ్ఞతాభావం, వరప్రసాద అంగీకారం, వాగ్దాన బద్ధత లాంటి మేళ్ళు మచ్చుకయినా కానరావు అని ఎత్తి చూపడం జరిగింది.

87. తబూక్ యుద్ధం సందర్భంలో ప్రవక్త మహనీయులు (స) విరాళాల కోసం విజ్ఞప్తి చేసినప్పుడు పెద్ద పెద్ద ధనవంతులయిన మునాఫికులు చేతులు ముడుచుకున్నారు. కాని చిత్తశుద్ధిగల విశ్వాసులు ముందుకు వచ్చి పోటీపడి విరాళాలు ఇస్తున్నప్పుడు వీరు వారిపైన మాటలు విసరడం మొదలెట్టారు. ధనవంతుడయిన ముస్లిమ్ తన స్థితి కనుగుణంగా లేదా దానికి మించి పెద్ద మొత్తం సమర్పిస్తే అతని మీద ప్రదర్శనాబుద్ధి నిందను మోపే వారు. ఒక నిరుపేద ముస్లిమ్, తానూ తన సంతానం పస్తులుండి ఏదయినా చిన్న మొత్తాన్ని అర్పించుకుంటే లేదా రాత్రి అంతా కూలి చేసి కొన్ని ఖర్జూరపు పళ్ళే సంపాదించి అర్పించుకుంటే ఇలాంటి వారిని, 'ఈ పిచ్చుక కూడా చెయ్యివేసింది, ఇక దీనితో రోమను కోటలు జయించాలి!' అంటూ ఎత్తి పొడిచేవారు.

وَلَا تُصَلِّ عَلٰٓى اَحَدٍ مِّنْهُمْ مَّاتَ اَبَدًا وَّلَا تَقُمْ عَلٰى قَبْرِهٖ ۭ اِنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَمَاتُوْا وَهُمْ فٰسِقُوْنَ ۝ وَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَاَوْلَادُهُمْ ۭ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ اَنْ يُّعَذِّبَهُمْ بِهَا فِي الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ۝ وَاِذَآ اُنْزِلَتْ سُوْرَةٌ اَنْ اٰمِنُوْا بِاللّٰهِ وَجَاهِدُوْا مَعَ رَسُوْلِهِ اسْتَاْذَنَكَ اُولُوا الطَّوْلِ مِنْهُمْ وَقَالُوْا ذَرْنَا نَكُنْ مَّعَ الْقٰعِدِيْنَ ۝

84 – 85 మరెప్పుడయినా వారిలో ఎవరయినా మరణిస్తే ఎట్టి పరిస్థితిలోనూ అతని జనాజా నమాజ్ కూడా నీవు చేయకూడదు, ఎన్నడూ అతని గోరి వద్ద కూడా నీవు (ప్రార్థనకు) నిల్చోరాదు, ఎందువల్లనంటే వారు అల్లాహ్ పట్లను, ఆయన సందేశహరుని పట్లనూ తిరస్కార భావం కనబరిచారు. వారు పాపాత్ములయిన స్థితిలోనే మరణించారు.[88] వారి సంపన్నత, వారి సంతానాధిక్యత నిన్ను వింతగొలిపి మోసపుచ్చరాదు. ఈ ధనం, ఈ సంతానం ద్వారా వారిని ఈ ప్రపంచంలోనే శిక్షించాలని అల్లాహ్ సంకల్పించుకున్నాడు; తిరస్కారులయి ఉండగానే వారి ప్రాణాలు పోవాలని నిర్ణయించాడు.

86 – 89 అల్లాహ్‌ను విశ్వసించమని, ఆయన సందేశహరునితో కలసి సతత సమరం జరపమని బోధించే విషయంగల ఏదయినా సూరా అవతరించినప్పుడల్లా, నీవు చూసే ఉంటావు, వీరిలో సమర్థవంతులే తమను సతత సమరంలో పాల్గొనకుండా మన్నించాలని నిన్ను అభ్యర్థిస్తారు. వారు, 'మమ్మల్ని వదలివేయండి, మేము కూర్చుండిపోయే వారితో ఉండిపోతాము' అని అర్థిస్తారు.

88. తబూక్ నుండి తిరిగి వచ్చిన తరువాత అచిరకాలంలోనే మునాఫికుల నాయకుడు అబ్దుల్లా బిన్ ఉబై చనిపోయాడు. అతని కుమారుడు అబ్దుల్లా బిన్ అబ్దుల్లా చిత్తశుద్ధిగల ముస్లిమ్. ప్రవక్త మహనీయుని (స) వద్దకు వచ్చి 'కఫన్' (శవ వస్త్రాల) కొరకు ప్రవక్తశ్రీ (స) చొక్కా కావాలని ప్రాధేయపడ్డారు. ఆయన ఎంతో ఉదారంగా దాన్ని దానం చేశారు. అతని జనాజా నమాజ్ కూడా చేయించమని అబ్దుల్లా వచ్చి ప్రవక్తశ్రీ (స)నే ప్రాధేయపడ్డారు. ఆయన దానికీ సంసిద్ధత వ్యక్తం చేశారు. హజ్రత్ ఉమర్ (ర), 'దైవప్రవక్తా, మీరు ఈ వ్యక్తి జనాజా నమాజ్ చేయిస్తారా? ఇతను ఫలానా ఫలానా దౌష్ట్యాలు చేశాడే' అని పట్టుపట్టి మాన్పించ ప్రయత్నించారు. కాని కారుణ్య మూర్తి ఆయన చెప్పిన దానంతటికీ చిరునవ్వే సమాధానంగా విన్నారు. మిత్రులు, శత్రువులు అందరికీ సమానంగా అందే తన కారుణ్యం కారణంగా ఆయన (స) ఆ అతి నికృష్ట సత్య విరోధి విషయంలోనూ క్షమాపణ కొరకు దైవాన్ని వేడుకోవడానికి వెనుకాడ లేదు. చివరికి ఆయన (స) జనాజా నమాజ్ కొరకు నిలబడినప్పుడు ఈ ఆయత్ అవతరించింది. నేరుగా దైవాదేశం ద్వారా ఆయన్ని వారించడం జరిగింది. ఎందుచేతనంటే ఇప్పుడు నిర్ణయమయిన శాశ్వత పాలిసీ ప్రకారం, ముస్లిముల సముదాయంలో మునాఫికులకు నిలువ నీడ లేకుండా చెయ్యాలి. ఆ వర్గానికి ప్రోత్సాహం లభించే ఏ కార్యమూ చెయ్యరాదు.

ఈ ఆయత్ ద్వారానే మరో ఆదేశం కూడా సిద్ధమయింది. అపరాధ శీలురు, అత్యాచారులు, పాపప్రతిష్ఠులు మరణిస్తే వారి జనాజా నమాజ్ చేయించడం, చేయడం ముస్లిముల నాయకులు, అగ్రగణ్యులయిన వారికి తగదు. ఈ ఆయత్‌ల అవతరణ తరువాత ప్రవక్త మహనీయుల (స)ను ఎవరి జనాజా నమాజ్‌కి పిలిచినా ఆయన మృతుని

رَضُوْا بِاَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ وَطُبِعَ عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَفْقَهُوْنَ ۝ لٰكِنِ الرَّسُوْلُ
وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ جٰهَدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ۚ وَاُولٰٓئِكَ لَهُمُ الْخَيْرٰتُ ۚ وَ
اُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝ اَعَدَّ اللّٰهُ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ
فِيْهَا ۚ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ وَجَآءَ الْمُعَذِّرُوْنَ مِنَ الْاَعْرَابِ لِيُؤْذَنَ لَهُمْ وَقَعَدَ
الَّذِيْنَ كَذَبُوا اللّٰهَ وَرَسُوْلَهٗ ۚ سَيُصِيْبُ الَّذِيْنَ كَفَرُوْا مِنْهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝

వారు ఇంట ఉండిపోయే మహిళలతో చేరిపోవడానికే ఇష్టపడ్డారు. వారి హృదయాలకు ముద్ర వేయడం జరిగింది. అందువల్ల వారికి ఇక ఏమీ బోధపడదు.[89] దీనికి భిన్నంగా, దైవ సందేశహరుడు, ఆయనతోపాటు విశ్వసించిన వారు ధన ప్రాణాలతో సతత సమరం జరిపారు. ఇక మేళ్ళన్నీ వారికే, వారే సాఫల్యం పొందేవారు. అల్లాహ్ వారి కొరకు దిగువన సెలయేరులు పారుతున్న తోటలు సిద్ధం చేసిపెట్టాడు. వారు వాటిలో ఎల్లకాలం ఉంటారు. ఇదీ మహోన్నతమయిన సాఫల్యమంటే. ع 11

90 పల్లెవాసులయిన (బదవీ)[90] అరబ్బుల్లోని వారు కూడా చాలా మంది వచ్చి సాకులు చెప్పారు, తమకూ వెనకనే ఉండిపోయే అనుమతి కావాలని. ఈ విధంగా కూర్చుండిపోయినవారు, తాము విశ్వసించినట్లు అల్లాహ్‌కూ ఆయన సందేశహరునికీ అసత్యప్రమాణం చేసిన వారే. ఈ బదవీలలో ఎవరెవరయితే తిరస్కార వైఖరినవలంబించారో[91] వారంతా అతి త్వరలో బాధాకరమయిన శిక్షను ఎదుర్కోబోతున్నారు.

గురించి అతను ఎలాంటి వ్యక్తియో తెలుసుకునే వారు. అతడు చెడు నడతగల వ్యక్తి అని తెలిస్తే ఆయన అతని ఇంటి వారికి మీ ఇష్టమయిన విధంగా అతన్ని ఖననం చెయ్యండి అని చెప్పివేసేవారు.

89. బాగా బలమున్న, గట్టి శరీరమున్న వారు, ఆరోగ్య వంతులూ, ధనవంతులయిన వారు విశ్వాస ప్రకటన చేసి ఉన్నప్పటికీ అవసరం ఏర్పడినప్పుడు రంగంలోకి దిగడానికి బదులు ఇండ్లల్లో ఒదిగి కూర్చోవడం, స్త్రీలలో చేరిపోవడం చాలా లజ్జాకరమయిన విషయమే. అయినా వీరు స్వయాన మనఃపూర్వకంగా తమ ఈ వైఖరినే ఇష్టపడటం చేత, ప్రకృతి నియమం ప్రకారం, ఇలాంటి నీచపు పోకడలకు పాల్పడటం పట్ల సిగ్గిల్లజేసే పవిత్ర భావాలు వారి నుండి పరిహరించబడ్డాయి.

90. బదవీ అరబ్బులంటే, మదీనా చుట్టుపట్ల నుండే పల్లెవాసులు, ఎడారి వాసులయిన అరబ్బులని ఉద్దేశ్యం. వీరిని సాధారణంగా 'బద్దు' అనే వారు.

91. ద్వంద్వనీతి ప్రధానమయిన విశ్వాస ప్రకటన కూడా, వాస్తవికత రీత్యా తిరస్కారం, అనంగీకారమే. దాని మూలంలో యదార్థంగా నిజ నిర్ధారణ, స్వీకరణ, చిత్త శుద్ధి, విధేయతా భావం ఉండవు. బాహ్యంలో విశ్వాసాన్ని ప్రకటించినప్పటికీ మానవునికి దైవం, ఆయన ధర్మంకన్నా తన స్వప్రయోజనాలు, ప్రాపంచిక అభిరుచులే ప్రియతమమవుతాయి. దైవసన్నిధిలో తిరస్కారులు, విద్రోహుల పట్ల వ్యవహరించే తీరే ఇలాంటి వారి విషయంలోనూ అవలంబించడం జరుగుతుంది. ప్రపంచంలో ఇలాంటి వారు తిరస్కారులుగా పరిగణించబడకపోయినా, వీరి

لَيْسَ عَلَى الضُّعَفَآءِ وَلَا عَلَى الْمَرْضٰى وَلَا عَلَى الَّذِيْنَ لَا يَجِدُوْنَ مَا يُنْفِقُوْنَ حَرَجٌ اِذَا
نَصَحُوْا لِلّٰهِ وَرَسُوْلِهٖ ؕ مَا عَلَى الْمُحْسِنِيْنَ مِنْ سَبِيْلٍ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝٩١

91 - 93 బలహీనులు, వ్యాధిగ్రస్తులు, సతత సమరంలో పాల్గొనే వనరులు సమకూర్చుకోలేని వారు వెనక ఉండిపోతే అది అభ్యంతరకరం కాదు, ఇంతకూ వారు చిత్తశుద్ధితో అల్లాహ్ పట్ల, ఆయన సందేశహరుని పట్ల విశ్వసనీయత కలిగి ఉండాలి.[92] ఇలాంటి సదాచార సంపన్నులయిన వారి విషయంలో అభ్యంతరానికి అవకాశం లేదు. అల్లాహ్ మన్నించేవాడు, కరుణించేవాడూను.

ఎదల ముస్లిముల మాదిరి వ్యవహారమే జరుగుతూ ఉన్నా, అంతం రీత్యా మటుకు వారు తిరస్కారులే. ప్రపంచ జీవితంలో ముస్లిమ్ సామాజిక వ్యవస్థకు ఆధారమయిన శాసనాంగం రీత్యా ఇస్లామీయ రాజ్యం, దాని న్యాయ మూర్తులు (కాజీలు), షరీఅత్ ఆదేశాలు అమలు జరిపి స్తారు, దాని ప్రకారం, ద్వంద్వనీతిని తిరస్కారంగా లేదా తిరస్కారపు ఆశంక ఉన్నట్లుగా ఆరోపించడం జరగదు. అలా ఆరోపించడం కేవలం ఒకే విధంగా సాధ్యం, మునాఫికులచేత తిరస్కారం, తిరుగుబాటు, విద్రోహం, వంచన స్పష్టంగా వ్యక్తం కావాలి. అందువల్ల ద్వంద్వనీతికి సంబంధించిన అనేక రూపాలు, స్థితులు తిరస్కార ఆరోపణకు దూరమయి షరీఅత్ పరిధి నుండి తప్పించు కుంటాయి. కాని ఒక మునాఫిక్, షరీఅత్ పరిధిలో తిరస్కారపు ఆరోపణ నుండి తప్పించుకున్నాడంటే దేవుని నియమానుసారం కూడా అతను ఆరోపణ, దాని శిక్ష నుండి తప్పించుకున్నాడని అర్థం కాదు.

92. దీనివల్ల తెలిసేదేమిటంటే బాహ్యంలో అశక్తులయిన వారి క్షమాపణకు కూడా కేవలం బలహీనత, వ్యాధి, లేదా బీదరికం మాత్రమే సరిపోవు. వాటితోపాటు వారు దైవానికీ, ఆయన సందేశహరునికీ నిజమయిన నమ్మకస్తు లయినప్పుడే వారి ఈ అశక్తత క్షమాపణకు ఆధారం కాగలదు. నమ్మకస్తుడుకాని వ్యక్తి విధి నిర్వహణ సమయాన కేవలం వ్యాధిగ్రస్తుడయి ఉండటాన లేదా బీదవాడయి ఉన్నందున క్షమార్హుడు కాడు. దైవం కేవలం బాహ్య స్థితిని మటుకే చూడడు. వ్యాధిగ్రస్తుడయినట్లు వైద్య నిర్ధారణా పత్రం అంజేసిన వారినీ, వృద్ధాప్యం, శారీరక వైకల్యాలను సాకుగా చూపెట్టిన వారినందరినీ ఆయన సన్నిధానంలో సమానంగా అశక్తులుగా నిర్ణయించడం జరుగదు, వారిని అక్కడ ప్రశ్నించడమూ తప్పదు. ఆయన వారిలో ఒక్కొక్కరి హృదయానుశీలన చేస్తాడు. అతని గోప్యమయిన, వ్యక్తమయిన నడవడిని చూస్తాడు. అతను చూపెట్టిన కారణం ఒక నమ్మకస్తు డయిన దాసుని సమంజసమయిన కారణమా లేదా ఒక ద్రోహి, తిరుగుబాటుదారు వెలిబుచ్చే సాకులా అని పరిశీలిస్తాడు. ఒక వ్యక్తి విధి నిర్వహణకు పిలుపు విని దైవానికి లక్షలాది ధన్యవాదాలు అర్పించుకుంటాడు, "మంచి తరుణంలో మంచానపడ్డాను, లేకపోతే ఈ పీడ తప్పేది కాదు; అనవసరంగా విపత్తులో పడవలసి వచ్చేది" అని అనుకుంటాడు. మరో వ్యక్తి ఈ పిలుపు వినగానే తహతహలాడుతాడు. "అయ్యో, ఎంత మంచి అవకాశం! ఇప్పుడే ఈ పాడు వ్యాధి నన్ను చుట్టుకుందే. మైదానంలోకి దూకి సేవ అందజేయవలసిన సమయం, మంచానపడి వ్యర్థం అవుతోందే!" అనుకుంటాడు. ఒకనికి, సేవ నుండి తప్పించుకునేందుకు సాకు ఎలాగూ దొరికింది, దానికి తోడు ఇతరుల్ని కూడా ఆపడానికి ప్రయత్నించాడు. మరొకడు, తాను స్వయంగా విధిలేక మంచానపడి ఉన్నాడు, కాని తన బంధుమిత్రుల్ని, సోద రుల్ని ధార్మిక కృషిలో పాల్గొనేందుకు ఉత్తేజపరుస్తున్నాడు. తనకు శుశ్రూష చేసే వారికి కూడా చెబుతున్నాడు, "నాకు దేవుడున్నాడు, మందు మాకు ఏర్పాటు ఎలాగో జరుగు తుంది. నా ఒక్కని కోసం మీరు ఈ విలువయిన అవకాశాన్ని జారవిడువకండి, ఈ సమయం ధర్మసేవలో గడపవలసింది" అని అంటున్నాడు. ఒకడు వ్యాధి సాకుతో

وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَآ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَآ اَجِدُ مَآ اَحْمِلُكُمْ
عَلَيْهِ ۖ تَوَلَّوْا وَّ اَعْيُنُهُمْ تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا
يُنْفِقُوْنَ ﴿٩٢﴾ اِنَّمَا السَّبِيْلُ عَلَى الَّذِيْنَ يَسْتَاْذِنُوْنَكَ وَهُمْ اَغْنِيَآءُ ۚ رَضُوْا
بِاَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ ۙ وَطَبَعَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٩٣﴾

అలాగే, స్వయంగా వచ్చి తమకు వాహనాలు సమకూర్చవలసిందని నిన్ను అభ్యర్థించిన వారి విషయంలోనూ ఎలాంటి ఆక్షేపణకు అవకాశం లేదు, ఎందుకంటే నేను మీ కొరకు వాహనాల ఏర్పాటు చేయలేనని నీవు చెప్పినప్పుడు వారి కళ్ళ నుండి అశ్రువులు రాలుతుండగా వారు గత్యంతరం లేక వెనుతిరిగి వెళ్లిపోయారు, తమ ఖర్చుతో సతత సమరంలో పాల్గొనే శక్తి తమకు లేకపోయిందే అని వారు ఎంతగానో చింతాగ్రస్తులయ్యారు.[93] అయితే అభ్యంతరం ఏర్పడితే ధనవంతులయిన వారి పట్ల ఏర్పడుతుంది, వారు డబ్బుగల వారయినప్పటికీ తమకు సమరంలో పాల్గొనే విషయంలో మన్నింపు నివ్వాలని నిన్ను అభ్యర్థిస్తూ ఉంటారు. వారు ఇంట కూర్చుండిపోయే స్త్రీలలో చేరి పోవడానికే ఇష్టపడ్డారు. అల్లాహ్ వారి హృదయాలకు ముద్రవేశాడు. అందువల్ల (వారి ఈ వైఖరి అల్లాహ్ వద్ద ఏ విధంగా పరిణమిస్తుందో) ఇక వారేమీ ఎరుగరు.

ఇంటకూర్చొని యుద్ధ కాలమంతా మనోస్థయిర్యాన్ని సడలింపజేసే మాటలు వ్యాపింపజేస్తాడు. దుర్వార్తల్ని ప్రబలజేస్తాడు. యుద్ధ సన్నాహాలను చెడగొట్టడానికి, సమరయోధులు లేని సమయాన వారి ఇండ్ల సువ్యవస్థను చెడగొట్టడానికి సమయం వెచ్చిస్తాడు. మరో వ్యక్తి, తాను సమర రంగాన పోలేకపోయినందుకు అంతరంగ వ్యవస్థ (Home front)ను పటిష్ఠంగా ఉంచడానికి తను చేయ గలిగినంత అత్యధిక సేవలను అందజేస్తాడు. బాహ్యంలో వీరిరువురూ అశక్తులే కాని దైవం దృష్టిలో ఈ రెండు రకాల వారు సమానం కాజాలరు. దైవ సన్నిధిలో క్షమాపణ లభిస్తే కేవలం రెండవ వ్యక్తికే లభిస్తుంది. మరో వ్యక్తి తాను అశక్తుడే అయినప్పటికీ ద్రోహం, అపనమ్మకపు వైఖరులకు పాల్పడి అపరాధి అయ్యాడు.

93. ధర్మసేవ చేయడానికి తహతహలాడే వారు ఏదయినా వాస్తవ అశక్తత కారణంగా లేదా వనరులు లేకపోవడం వల్ల ఆచరణాత్మకంగా సేవ చేయలేకపోతే వారి మనస్సుకు ఎంతో బాధ కలుగుతుంది. ఒక ప్రపంచ వ్యామోహపరునికి ఉపాధి కోల్పోవడం వల్ల లేదా ఏదయినా పెద్ద లాభం గడించే అవకాశం తప్పిపోవడం వల్ల కలిగే బాధ కన్నా అధిక బాధ ఇది. ఇలాంటి వారిని దైవ సన్నిధిలో సేవలు అందజేసిన వారుగానే పరిగణించడం జరుగుతుంది. వారు క్రియాత్మకంగా ఎలాంటి సేవ చేయకపోయినా వారి స్థానం మాత్రం అదే. వారు కాళ్ళు చేతులతో ఏ పనీ చేయలేకపోవచ్చు. హృదయ పూర్వకంగా వారు సేవ చేస్తూనే ఉన్నారు. ఈ మాటనే తబూక్ పోరాటం తరువాత తిరిగి వచ్చేటప్పుడు దారి మధ్యలో ప్రవక్త మహనీయులు (స) తన సహచరుల్ని సంబోధిస్తూ ప్రవచించారు: "మదీనాలో కొందరున్నారు. మీరు పయనించిన ఏ లోయలోనైనా, మీరు మొదలెట్టిన ఏ పయనంలోనైనా వారు మీకు తోడుగా లేకుండా లేరు." సహచరులు ఆశ్చర్యంతో "మదీనాలో ఉంటూనేనా?" అని ప్రశ్నించారు. "అవును మదీనాలో ఉంటూనే. వారిని వారి అశక్తత పట్టుకుంది, లేకపోతే వారు అలా ఉండిపోయేవారు కారు" అని బదులిచ్చారాయన (స).

يَعْتَذِرُوْنَ اِلَيْكُمْ اِذَا رَجَعْتُمْ اِلَيْهِمْ ؕ قُلْ لَّا تَعْتَذِرُوْا لَنْ نُّؤْمِنَ لَكُمْ قَدْ نَبَّاَنَا اللّٰهُ
مِنْ اَخْبَارِكُمْ ؕ وَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ ثُمَّ تُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ
فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ سَيَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ اِذَا انْقَلَبْتُمْ اِلَيْهِمْ لِتُعْرِضُوْا
عَنْهُمْ ؕ فَاَعْرِضُوْا عَنْهُمْ ؕ اِنَّهُمْ رِجْسٌ ۙ وَّمَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝ يَحْلِفُوْنَ
لَكُمْ لِتَرْضَوْا عَنْهُمْ ۚ فَاِنْ تَرْضَوْا عَنْهُمْ فَاِنَّ اللّٰهَ لَا يَرْضٰى عَنِ الْقَوْمِ الْفٰسِقِيْنَ ۝ اَلْاَعْرَابُ
اَشَدُّ كُفْرًا وَّنِفَاقًا وَّاَجْدَرُ اَلَّا يَعْلَمُوْا حُدُوْدَ مَاۤ اَنْزَلَ اللّٰهُ عَلٰى رَسُوْلِهٖ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝

94 - 96 నీవు మరలి వారి వద్దకు వెళ్ళినప్పుడు వారు రకరకాల సాకులు చెబుతారు. కాని నీవు స్పష్టంగా చెప్పివెయ్యాలి, "సాకులు చెప్పకండి, మేము మీ మాటను దేన్నీ నమ్మబోము. అల్లాహ్ మాకు మీ స్థితిగతులన్నీ తెలిపాడు. ఇక అల్లాహ్ ఆయన సందేశహరుడు మీ వ్యవహార శైలిని గమనిస్తారు. తరువాత, అగోచర, గోచర విషయాలనన్నింటినీ ఎరిగిన ఆయన వద్దకు మీరు మరలింపబడతారు. అప్పుడు, మీరు చేస్తూ ఉన్నదంతా ఏమిటో ఆయన మీకు తెలుపుతాడు." నీవు మరలి వెళ్ళినప్పుడు నీవు వారి పట్ల చూపోపు వహించాలని వారు నీ ముందు ప్రమాణాలు చేస్తారు. అప్పుడు నీవు నిస్సందేహంగా వారిపట్ల పూర్తిగానే చూపోపు వహించు;[94] ఎందుకంటే వారసలు మాలిన్యం; వారి నిజస్థానం నరకం, అది వారికి వారు సంపాయించుకున్న దాని ఫలితంగా ప్రాప్తిస్తుంది. వారు నీ ముందు ప్రమాణాలు చేస్తారు నీవు వారిపట్ల సంతుష్టుడువి కావాలని. వాస్తవానికి నీవు ఒకవేళ సంతుష్టుడివి అయినా అల్లాహ్ ఇలాంటి పాపాతురుల పట్ల ఎన్నటికీ సమాధానపడడు.

97-99 ఈ పల్లె వాసులయిన (బదవీ) అరబ్బులు తిరస్కారంలోనూ, ద్వంద్వనీతిలోనూ చాలా మొండి ఘటాలు. దైవం తన సందేశహరునికి అవతరింపజేసిన ధర్మం పరిధుల్ని గురించి వారు ఎరుగకపోయే అవకాశాలే మెండుగా ఉన్నాయి.[95] అల్లాహ్‌కు సర్వం తెలుసు, ఆయన వివేచనాపరుడు, జ్ఞాన సంపన్నుడు.

---

94. మొదటి వాక్యంలో 'చూపోపు' అంటే 'చూసీచూడ నట్టు వ్యవహరించడం' అని అర్థమయితే రెండవ వాక్యంలో 'సంబంధాలను తెంపుకోవడం' అని భావం. అంటే మీరు వారిని పట్టించుకోరాదని వారు కోరుకుంటు న్నారు. కాని మీరు వారితో ఎలాంటి సంబంధమూ పెట్టుకోకపోవడం, మీరు వారితోనూ, వారు మీతోనూ తెగతెంపులు చేసుకున్నట్లు భావించడం ఇంకా మంచిది.

95. మేము లోగడ తెలిపినట్లు బదవీ అరబ్బులంటే మదీనా చుట్టుపట్ల ఉండే పల్లెవాసులు, ఎడారివాసు లయిన అరబ్బులని భావం. మదీనాలో ఒక పటిష్ఠ మయిన, సుసంఘటితమయిన శక్తి ఆవిర్భవించడం చూసి వీరు ముందు జడుసుకున్నారు. తరువాత ఇస్లామ్-తిరస్కారాల సంఘర్షణా కాలంలో చాలా రోజుల వరకు అవకాశవాదుల్లా, గోడమీది పిల్లి వాటం వ్యవహరించారు. తరువాత హిజాజ్, నజ్ద్ ప్రాంతాలలో పెద్ద భూభాగాన ఇస్లామీయ రాజ్యాధికారం స్థాపితమయినపుడు,

وَ مِنَ الْاَعْرَابِ مَنْ يَّتَّخِذُ مَا يُنْفِقُ مَغْرَمًا وَّ يَتَرَبَّصُ بِكُمُ الدَّوَآئِرَ ؕ
عَلَيْهِمْ دَآئِرَةُ السَّوْءِ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ۝ وَمِنَ الْاَعْرَابِ مَنْ يُّؤْمِنُ بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ وَ يَتَّخِذُ مَا يُنْفِقُ قُرُبٰتٍ عِنْدَ اللّٰهِ وَ صَلَوٰتِ الرَّسُوْلِ ؕ اَلَاۤ
اِنَّهَا قُرْبَةٌ لَّهُمْ ؕ سَيُدْخِلُهُمُ اللّٰهُ فِيْ رَحْمَتِهٖ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ ع 12

ఈ పల్లెవాసులు, దైవ మార్గంలో ఏదయినా ఖర్చుపెడితే అది తమపైన బలవంతాన రుద్దిన జరిమానాగా భావించేటటువంటి వారూ వారిలో ఎందరో ఉన్నారు.[96] (నీవు ఏదయినా చక్రవ్యూహంలో చిక్కుకుంటే, నీవు వారిని బంధించిన విధేయతా బంధనాలను తమ మెడల నుండి తీసిపారవేద్దామని) నీ విషయంలో కాలభ్రమణం తమకు కలసివస్తుందేమోనని నిరీక్షిస్తున్నారు. వాస్తవానికి స్వయంగా వారి మీదనే చెడుగు చక్రం అల్లుకుపోయింది. అల్లాహ్ అంతా వింటాడు, అన్నీ తెలుసుకుంటాడు. ఈ పల్లెవాసుల్లోనే కొందరు, అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించేవారూ ఉన్నారు. ఖర్చు చేసే దానంతటినీ అల్లాహ్ సాన్నిహిత్యానికీ, ప్రవక్త నుండి కారుణ్య దీవెనలకు సాధనంగా చేసుకుంటారు. నిజమే, అది తప్పనిసరిగా వారికి సాన్నిహిత్య సాధనమవుతుంది; అల్లాహ్ వారిని తప్పనిసరిగా తన కారుణ్యంలో ప్రవేశింపజేస్తాడు; అల్లాహ్ నిస్సందేహంగా మన్నించేవాడు, కరుణించేవాడు కూడా. ع 12

దానికెదురుగా విరోధి తెగల బలం తగ్గుముఖం పట్టి నప్పుడు వారు సందర్భ ఔచితినిబట్టి ఇస్లామ్ పరిధిలో ప్రవేశించడమే భావ్యమని తలిచారు. కాని ఈ ధర్మాన్ని సత్యధర్మంగా భావించి మనఃపూర్వకంగా విశ్వసించిన వారు, చిత్తశుద్ధితో దాని విధి నిషేధాలను నెరవేర్చడానికి సన్నద్ధులయిన వారు వారిలో బహుస్వల్పం. చాలామంది బదవీలు, ఇస్లామ్ స్వీకరించడం, విశ్వాసం, నమ్మకాల కారణంగా కాదు. అది వారి సమయోచిత పాలిసీ మాత్రమే. అధికార సముదాయంలో చేరడం వల్ల ఒన గూడే ప్రయోజనాలు తమకు దొరకాలన్నది వారి కోరిక. కాని వారికి ఇష్టంకాని కొన్ని విషయాలున్నాయి. ఇస్లామ్ విధించే నైతిక బంధనాలు, ఈ ధర్మాన్ని స్వీకరించగానే తారసిల్లే నమాజ్ రోజాల నియమాలు, నియమబద్ధంగా తహసీల్దార్ల ద్వారా వారి ఖర్జూరపు తోటల నుండి, వారి పశుమందల నుండి వసూలు చేసే జకాత్, చరిత్ర యావత్తులో మొదటిసారిగా తాము బంధించబడిన క్రమశిక్షణ, కేవలం దైవ మార్గాన జరిపే నిరంతర కృషిలో వారి నుండి కోరబడే ధన ప్రాణాల త్యాగాలు (లోగడ లూటీ, దోపిడీకి సంబంధించిన పోరాటాల్లో వీటిని కోల్పోయే వారు) – ఇవన్నీ వారికి అత్యంత అయిష్టకర మయినవి; వారు వీటి నుండి తప్పించుకోవడానికి సకల విధాల ఎత్తుగడలు వేసేవారు, ఎన్నో సాకులు కల్పించేవారు. సత్యం ఏదో, వీరికీ సకల మానవాళికి సంబంధించిన వాస్తవ సాఫల్యం ఎందులో ఉందో దానితో వారికి ఎలాంటి సంబంధంలేదు. వారికి ఆసక్తి అంటూ వుంటే కేవలం తమ ఆర్థిక ప్రయోజనాలు, తమ సౌకర్యాలు, తమ భూములు, తమ ఒంటెలు, మేకలు, తమ గుడారాల చుట్టుపట్ల నుండే పరిమిత ప్రపంచం పట్లనే వుండేది. వీటికి అతీతమయిన దాన్ని గురించి వారు భక్తి భావం కలిగి ఉండటం సంభవమే. ఉదాహరణకు మత గురువులు, ఫకీరులు, భిక్షువుల పట్ల కలిగి ఉండే భక్తిభావంలా, వారికి మొక్కుబడులు చెల్లించి వాటికి ప్రతిగా ఉపాధిలో పెరుగుదలను, విపత్తుల నుండి రక్షణను కోరుకుంటారు; ఇంకా ఇలాంటి ఇతర ఉద్దేశ్యాల

وَ السّٰبِقُوْنَ الْاَوَّلُوْنَ مِنَ الْمُهٰجِرِيْنَ وَالْاَنْصَارِ وَالَّذِيْنَ اتَّبَعُوْهُمْ
بِاِحْسَانٍ ۙ رَّضِيَ اللّٰهُ عَنْهُمْ وَ رَضُوْا عَنْهُ وَ اَعَدَّ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ
تَحْتَهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ؕ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ وَمِمَّنْ
حَوْلَكُمْ مِّنَ الْاَعْرَابِ مُنٰفِقُوْنَ ۛ وَمِنْ اَهْلِ الْمَدِيْنَةِ ۛ مَرَدُوْا عَلَى النِّفَاقِ ۖ لَا
تَعْلَمُهُمْ ؕ نَحْنُ نَعْلَمُهُمْ ؕ سَنُعَذِّبُهُمْ مَّرَّتَيْنِ ثُمَّ يُرَدُّوْنَ اِلٰى عَذَابٍ عَظِيْمٍ ۝

مع وقف لازم ۱۲

100 విశ్వాస సందేశం అందగానే మొట్టమొదటగా స్వీకరించడంలో అగ్రగణ్యులయిన ముహాజిరులు, అన్సారులు, వారి తరువాత నిజాయితీగా వారి వెనువెంట వచ్చిన వారు – అల్లాహ్ వీరందరి ఎడల ప్రసన్నుడయ్యాడు, వారున్నూ అల్లాహ్ ఎడల సంతుష్టులయ్యారు; అల్లాహ్ వారి కొరకు దిగువన సెలయేరులు పారే ఉద్యానవనాలు పొందుపరచి ఉంచాడు, వారు వాటిలో సదా ఉంటారు. ఇదే మహోజ్వలమయిన సాఫల్యం.

101 నీ చుట్టుపట్ల ఉండే పల్లె జనుల్లో చాలా మంది ద్వంద్వనీతిపరులు. అలాగే స్వయాన మదీనా పురవాసుల్లోనూ ద్వంద్వ స్వభావులున్నారు, వీరు తమ కాపట్య వైఖరిలో బాగా ఆరితేరినవారు. వారెవరో నీకు తెలియదు, మాకు తెలుసు.[97] మేము వారికి రెండింతల శిక్షనిచ్చే సమయం అతి సమీపంలోనే ఉంది.[98] తరువాత మరింత పెద్ద శిక్షకు వారు మళ్ళీ వెనక్కి రప్పింపబడతారు.

కొరకు వారు తాయిత్తులు వగైరా పొందడం, వారి దీవెనలు ఆశీర్వాదాలు పొందడం వరకు బాగానే ఉంటుంది. కాని వారి నాగరిక, ఆర్థిక, సామాజిక జీవితాన్ని కూడా నైతిక నియమాల్లో, శాసన బంధనాల్లో బిగించడంతోపాటు ఒక విశ్వజనీన సంస్కరణోద్యమం కొరకు ధన ప్రాణాల త్యాగాలను కోరే భక్తి విశ్వాసాలు కలిగి ఉండడానికి వారు సిద్ధంగాలేరు.

వారి ఈ స్థితినే ఇక్కడ ఈ విధంగా ప్రస్తావించడం జరిగింది. పట్టణవాసులకన్నా పల్లెవాసులు, ఎడారి వాసులయిన జనం ద్వంద్వనీతి వైఖరికి అధికంగా పాల్పడుతారు; సత్యాన్ని తిరస్కరించే మనస్తత్వం వారిలో ఇతోధికంగా కానవస్తుంది. దీనికి కారణం కూడా తెలుపడం జరిగింది. పట్టణవాసులయితే పండితులు, సత్య పథగాములయిన వారి సహచర్యం ద్వారా ప్రయోజనం పొంది, ధర్మాన్నీ దాని పరిధుల్నీ కాస్త తెలుసుకుంటారు. కాని ఈ బదవీలు జీవిత కాలమంతా జీవిక ప్రధానమయిన జీవులుగా, రేయింబవళ్ళు బ్రతుకు తెరువు చక్రవ్యూహంలోనే పడి ఉంటారు. పాశవిక జీవిత అవసరాలకు మించి మరే ఇతర విషయం వైపు ఆసక్తి కనబరిచే అవకాశమే వారికి దొరకదు. అందువల్ల ధర్మం దాని పరిధులను గురించి వారి ఎరుకలేమికే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఇక్కడ మరో యదార్థాన్ని సూచించడం కూడా అసందర్భం కాదు. ఈ ఆయత్‌ల అవతరణ జరిగిన దాదాపు రెండేళ్ళ తరువాత హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖిలాఫత్ ప్రారంభ కాలంలో, ధర్మ విసర్జన, జకాత్ నిరాకరణల ఒక తుఫాను చెలరేగింది. దాని మూలకారణాలలో ఒక పెద్ద కారణం ఈ ఆయత్‌లలో ప్రస్తావించినదే.

96. భావమేమిటంటే, తమ నుండి వసూలు చేసే జకాత్‌ని వీరు ఒక విధమయిన దండనగా భావిస్తారు.

وَ اٰخَرُوْنَ اعْتَرَفُوْا بِذُنُوْبِهِمْ خَلَطُوْا عَمَلًا صَالِحًا وَّ اٰخَرَ سَيِّئًا ؕ عَسَى اللّٰهُ
اَنْ يَّتُوْبَ عَلَيْهِمْ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۰۲﴾ خُذْ مِنْ اَمْوَالِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ
وَتُزَكِّيْهِمْ بِهَا وَصَلِّ عَلَيْهِمْ ؕ اِنَّ صَلٰوتَكَ سَكَنٌ لَّهُمْ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿۱۰۳﴾ اَلَمْ
يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ هُوَ يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهٖ وَيَاْخُذُ الصَّدَقٰتِ وَاَنَّ اللّٰهَ هُوَ
التَّوَّابُ الرَّحِيْمُ ﴿۱۰۴﴾ وَقُلِ اعْمَلُوْا فَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَ رَسُوْلُهٗ وَالْمُؤْمِنُوْنَ ؕ
وَ سَتُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۱۰۵﴾

102 - 105 ఇంకా కొందరున్నారు, వారు తమ తప్పిదాలను ఒప్పుకున్నారు. వీరి ఆచరణ కలివిడిగా ఉంది, కొంత మంచి, కొంత చెడు. అల్లాహ్ వారిని మళ్ళీ కటాక్షించడం అసంభవం కాదు, ఎందుకంటే ఆయన క్షమాశీలి, దయానిధి. ప్రవక్తా, నీవు వారి సొమ్ముల నుంచి సదకా (దానం) తీసుకుని వారిని పరిశుద్ధపరచు (సదాచార మార్గంలో) వారిని ముందుకు సాగని, వారికి దైవ కారుణ్యం ప్రాప్తం కావాలని ప్రార్థించు, నీ ప్రార్థన వారికి ఊరటను కలిగిస్తుంది; అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. వీరికి తెలియదా, తన దాసుల పశ్చాత్తాప పరివర్తనను స్వీకరించేవాడు, వారి దాన ధర్మాలకు స్వీకృతిని ప్రసాదించేవాడు అల్లాహ్ మాత్రమేననీ? ఇంకా అల్లాహ్ ఎంతో మన్నించేవాడు, మరెంతో కరుణించేవాడూ అనీను? ప్రవక్తా వీరికి చెప్పివెయ్యి, మీరు ఆచరిస్తూ ఉండండి, అల్లాహ్, ఆయన సందేశహరుడు, విశ్వాసులు, అందరూ చూస్తారు మీ ఆచరణ ఎలా ఉంటుందో.[99] తరువాత మీరు ఆయన వైపునకు మరలింపబడతారు, ఆయన వ్యక్తమయ్యే వాటినీ గుప్తమయిన వాటినీ అన్నింటినీ బాగా ఎరుగు, మీరు ఏమి చేస్తూ ఉన్నారో ఆయన మీకు తెలుపుతాడు.[100]

బాటసారుల ఆతిథ్యం, ఆతిథేయ బాధ్యతను వారి హక్కుగా విధించడం వీరికి ఏ మాత్రం రుచించదు. ఏ యుద్ధం సందర్భంలోనయినా వీరు ఏదయినా విరాళం ఇచ్చినా మనఃపూర్వకంగా, దైవ ప్రసన్నత కొరకు ఇవ్వరు. అయిష్టంగా, తమ విశ్వసనీయత పట్ల నమ్మకం కలిగించడానికి ఇస్తారు.

97. అంటే వారు తమ ద్వంద్వనీతిని దాచడంలో ఎంతో నేర్పు గడించారు. అత్యున్నత స్థాయి బుద్ధి కుశలతగల దైవ ప్రవక్త (స) కూడా వారిని గుర్తించలేకపోయేవారు.

98. రెండింతల శిక్ష అంటే ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక వైపున ఏ ప్రపంచ వ్యామోహంలో పడి వారు విశ్వాసం, చిత్తశుద్ధి మార్గానికి బదులు ద్వంద్వనీతి, విద్రోహ వైఖరిని అవలంబించారో ఆ ప్రపంచం వారికి దక్కకుండా పోవడం; ఇంకా ఈ సంపద, ఐశ్వర్యాల ద్వారా గౌరవ ప్రతిష్ఠలు లభించడానికి బదులు పరాభవం, పరాజయాలు ప్రాప్తమవడం. రెండో వైపున ఏ ఉద్యమం పరాజయం పాలవ్వాలని అనుకుంటున్నారో, తమ కుతంత్రాల వల్ల దేన్ని పరాజయంపాలు చెయ్యాలని కోరుకుంటున్నారో అది వారి కోరికలు, ప్రయత్నాలకు భిన్నంగా, వారి కళ్లముందరే ప్రగతి శిఖరాలనందుకోవడం.

99. ఇక్కడ, అబద్ధపు విశ్వాసవాదన చేసేవాడు, అపరాధి అయిన విశ్వాసి-వీరిద్దరి మధ్య వ్యత్యాసాన్ని అతిస్పష్టంగా

విశదపరచడం జరిగింది. ఈమాన్ (విశ్వాస) వాదన చేసినప్పటికీ వాస్తవంగా దైవం పట్ల, ఆయన ధర్మం పట్ల, విశ్వాసుల సముదాయం పట్ల అభిమానం లేని వ్యక్తిలో చిత్తశుద్ధి లేదన్న నిరూపణ అతని వైఖరి వల్ల ద్యోతక మయితే అతని పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగు తుంది. దైవ మార్గంలో ఖర్చు పెట్టడానికి అతను ధనం సమర్పిస్తే అది స్వీకరించబడదు. మరణిస్తే ముస్లిములు అతని జనాజా నమాజ్ చెయ్యరు. అతడు తన తండ్రి అయినా లేదా తన సోదరుడయినా ఏ విశ్వాసీ అతనికై దేవుని క్షమాభిక్షను అర్థించడు. దీనికి భిన్నంగా విశ్వాసి అయిన వ్యక్తిలో చిత్తశుద్ధిలేమిని సూచించే ఏ చేష్ట అతనిచేత జరిగినా అతను తన అపరాధాన్ని అంగీకరిస్తే అతన్ని క్షమించడం జరుగుతుంది. అతని దాన ధర్మాలూ స్వీకరించబడతాయి. అతని కోసం దైవ కారుణ్యాన్ని అర్థించడం కూడా జరుగుతుంది. పోతే, ఒక వ్యక్తిని, అతని వల్ల చిత్తశుద్ధిలేని చేష్ట జరిగినప్పటికీ మునాఫిక్ అనడానికి బదులు కేవలం అపరాధి అయిన విశ్వాసి అనడానికి ఆధారాలేమిటీ? అన్న ప్రశ్నకు సమాధానం మూడు ప్రమాణాల ఆధారంగా పరీక్షించడం ద్వారా ప్రాప్తమవుతుంది. అవి ఈ ఆయత్‌లలోనే సూచన ప్రాయంగా తెలుపబడ్డాయి:

1. అతను తన అపరాధానికి కుంటిసాకులు, డొంక తిరుగుడు భావార్థాలు, కారణాలు ముందుంచడు. దానికి బదులుగా జరిగిన తప్పును నేరుగా స్పష్టంగా ఒప్పు కుంటాడు.

2. అతని గత చరిత్రను పరిశీలించి ఇతను చిత్తశుద్ధి రాహిత్యానికి అలవాటుపడిన అపరాధి కాదు కదా అని చూడటం జరుగుతుంది. పూర్వం అతను సముదాయంలో సజ్జనుడయిన పౌరుడుగా ఉంటూ అతని జీవన వ్యవహారాల రికార్డులో చిత్త శుద్ధిగల సేవలు, త్యాగనిరతి, మంచి వైపునకు ముందడుగు వెయ్యడం లాంటి గుణాలు ఉన్నట్లయితే, ఈ సందర్భంలో అతని వల్ల జరిగిన తప్పిదం, విశ్వాసం, చిత్తశుద్ధిలో లోపం ఫలితంగా కాదు కేవలం తాత్కాలికమయిన బలహీనత వల్ల జరిగిందని భావించడం జరుగుతుంది.

3. అతని భావి వైఖరిని కూడా గమనించడం జరుగు తుంది. అతని తప్పు ఒప్పుకోలు కేవలం నోటి మాత్రంగా వచ్చిందా లేక వాస్తవంగానే అతనిలో ప్రగాఢ పశ్చాత్తాప భావన జనించిందా అని చూడటం జరుగుతుంది. అతను తన పాప ప్రాయశ్చిత్తానికి వ్యాకులతకు లోనయి ఉంటే, తన జీవితంలో బహిర్గతమయిన విశ్వాస లోపం కోణాన్ని రూపుమాపడానికీ, అది ముమ్మందు ఏర్పడకుండా జాగ్రత్తపడడానికి అతను తీవ్రంగా కృషి సలుపుతూ ఉంటే అతను యదార్థంగానే సిగ్గుపడుతున్నాడని, అతని ఈ పశ్చాత్తాపమే అతని విశ్వాసానికి చిత్తశుద్ధికి నిదర్శనం అని భావించడం జరుగుతుంది.

హదీసువేత్తలు ఈ ఆయత్ అవతరణ సందర్భానికి సంబం ధించిన సంఘటనను పేర్కొన్నారు. దాన్నిబట్టి దీని ప్రధాన విషయం అద్దంలా తేటతెల్లమయిపోతుంది. వారి ప్రకారం ఈ ఆయత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్, అతని ఆరుగురు మిత్రుల వ్యవహారంలో అవతరించింది. అబూ లుబాబ, 'బయతె అకబ', సందర్భంలో హిజ్రత్‌కు పూర్వం ఇస్లామ్ స్వీకరించిన వ్యక్తి. బద్ర్ యుద్ధం, ఉహుద్ యుద్ధం, ఇతర పోరాటాల్లో పాల్గొన్న వ్యక్తి. కాని తబూక్ పోరాటం సందర్భంలో అతన్ని మానసిక బలహీనత లోబరచుకుంది, షరీఅత్ పరిధిలోని ఎలాంటి కారణం లేకుండానే ఇంట కూర్చుండిపోయారు. ఈయన మిత్రులు కూడా ఇలాంటి చిత్తశుద్ధికలవారే. వారి వల్ల కూడా ఇదే బలహీనత బయటపడింది. ప్రవక్త మహనీయులు (స) తబూక్ నుండి తిరిగి వచ్చిన తరువాత, వెనక ఉండి పోయిన వారిని గురించి దైవం, దైవ ప్రవక్త (స) అభిప్రాయమేమిటో తెలిసిపోగానే వారందరికి ప్రగాఢ పశ్చాత్తాపం కలిగింది. వారిని పిలిచి ప్రశ్నించకమునుపే వారు తమ్ముతాము ఒక స్థంభానికి కట్టుకున్నారు. మాకు నిద్రాహారాలు నిషిద్ధం, మమ్మల్ని క్షమించడమయినా జరగాలి లేదా మేము మరణించడమయినా జరగాలి. తదనుగుణంగా ఎన్నో రోజులు వారు అన్నం మెతుకూ నీటి చుక్కా ముట్టకుండా, నిద్రపోకుండా స్థంభానికే కట్టుకుని గడిపారు. స్పృహతప్పి పడిపోయారు కూడా. చివరికి, దైవం, దైవప్రవక్త (స) వారిని క్షమించారని

وَ اٰخَرُوْنَ مُرْجَوْنَ لِاَمْرِ اللّٰهِ اِمَّا يُعَذِّبُهُمْ وَاِمَّا يَتُوْبُ عَلَيْهِمْ ؕ وَ اللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝

وَ الَّذِيْنَ اتَّخَذُوْا مَسْجِدًا ضِرَارًا وَّ كُفْرًا وَّ تَفْرِيْقًۢا بَيْنَ الْمُؤْمِنِيْنَ وَاِرْصَادًا لِّمَنْ حَارَبَ

اللّٰهَ وَرَسُوْلَهٗ مِنْ قَبْلُ ؕ وَلَيَحْلِفُنَّ اِنْ اَرَدْنَاۤ اِلَّا الْحُسْنٰى ؕ وَ اللّٰهُ يَشْهَدُ اِنَّهُمْ لَكٰذِبُوْنَ ۝

106 ఇంకా మరికొందరున్నారు, వీరి వ్యవహారం దైవాదేశం మేరకు ఇంకా అనిశ్చితమయి ఉంది, ఆయన వారిని శిక్షించనూవచ్చు, లేదా వారిని సరికొత్తగా కటాక్షించనూ వచ్చు. అల్లాహ్ సర్వోపరిజ్ఞాని, విచక్షణాశీలి, వివేకి.[101]

107 - 110 మరికొందరున్నారు, వారు మస్జిద్ నిర్మించారు, దాని ఉద్దేశ్యం (సత్యసందేశానికి) హాని కలిగించడం, (దైవదాస్యానికి బదులు) తిరస్కారాన్ని అనుసరించడం, విశ్వాసుల్లో చీలిక తేవడం, (ఈ 'ఆరాధనాలయా'న్ని) ఇంతకు ముందు దైవం దైవ సందేశహరులతో ఘర్షణకు దిగిన వ్యక్తికి రహస్య స్థావరంగా మార్చడం. వారు ప్రమాణాలు చేసి మరీ మరీ తప్పక చెబుతారు, మేము మంచిని తప్ప మరి దేన్నీ ఉద్దేశించలేదని; కాని వారు పచ్చి అబద్ధాలాడుతున్నారనడానికి అల్లాహ్ సాక్షి.

తెలిపితే వారు ప్రవక్త (స) వద్దకు వచ్చి ఇలా నివేదించుకున్నారు: "మా తౌబా, పశ్చాత్తాపంలో మరో విషయం కూడా ఉంది. మమ్మల్ని మా విధి నిర్వహణ పట్ల ఏమరుపాటుకు గురి చేసిన ఇంటి సుఖాలను, మా సంపత్తినీ దైవ మార్గంలో అర్పించుకోవాలని అనుకున్నాము." దానికి కారుణ్యమూర్తి (స), 'సంపత్తినంతా ఇవ్వవలసిన అవసరం లేదు. కేవలం మూడవ వంతు చాలు' అని పురమాయించారు. తదనుగుణంగా వారు అక్కడిక్కడే దాన్ని దైవ మార్గంలో అంకితం చేసివేశారు. ఈ గాథను గమనిస్తే, దైవసన్నిధిలో ఎలాంటి బలహీనతలకు క్షమాపణ లభిస్తుందో స్పష్టంగా బోధపడుతుంది. ఈ మహనీయులంతా చిత్తశుద్ధి రాహిత్యానికి అలవాటుపడినవారు కారు. వారి పూర్వపు జీవితగాధ వారు విశ్వాసంలో చిత్తశుద్ధి గలవారే అనడానికి నిదర్శనం. వీరిలో ఎవ్వరూ సాకులు కల్పించలేదు. తమ తప్పును స్వయంగానే ఒప్పుకున్నారు. తప్పును ఒప్పుకోవడంతోపాటు, వారు ఎంతో సిగ్గిల్లుతున్నారని, తమ ఈ పాపపరిహారానికి ఎంతో ఆత్రుత చెందుతున్నారని తమ వైఖరి ద్వారా నిరూపించుకున్నారు కూడా.

ఈ సందర్భంలో, ఈ ఆయత్‌లలో ప్రవచించిన మరో ప్రయోజనకరమయిన అంశాన్నీ గుర్తుంచుకోవాలి. పాపాల పరిహారానికిగాను నోటితో తౌబా (పశ్చాత్తాపం) ప్రకటించడంతోపాటు, మనస్సులో తౌబా భావాన్ని కలిగి దైవ మన్నింపును వేడుకోవడంతోపాటు, క్రియాత్మకంగానూ తౌబా జరగాలి. ఈ క్రియాశీల తౌబాకు ఒక రూపం దైవ మార్గంలో ధనం దానం చెయ్యడం. ఈ విధంగా మనసులో పెరుగుతున్న మాలిన్యం, మనిషిచేత పాపం చేయించిన చెడుగు దూరమవుతాయి, మంచి వైపునకు మరలే యోగ్యత పెరుగుతుంది. పాపం చేసిన తరువాత దాన్ని అంగీకరించడం, గుంతలో పడిపోయిన వ్యక్తి తాను పడిపోయిన విషయాన్ని తెలుసుకుని గుర్తించటం లాంటిది. అతను తన అపరాధానికి సిగ్గుపడటం, ఆ గుంతను చాలా చెడ్డ స్థలంగా భావిస్తున్నాడనడానికి, తన ఈ స్థితికి ఎంతో బాధపడుతున్నాడనడానికి తార్కాణం. అతను దానధర్మాలు చెయ్యడం, ఇతర సత్కార్యాలాచరించడం, అతను ఆ గుంతలో నుంచి బయటపడటానికి కాళ్లు చేతులు కొట్టుకోవడం లాంటి దన్నమాట.

100. భావమేమిటంటే, ఎట్టకేలకు వ్యవహారం ఆ

لَا تَقُمْ فِيْهِ اَبَدًا ؕ لَمَسْجِدٌ اُسِّسَ عَلَى التَّقْوٰى مِنْ اَوَّلِ يَوْمٍ اَحَقُّ اَنْ تَقُوْمَ فِيْهِ ؕ فِيْهِ رِجَالٌ يُّحِبُّوْنَ اَنْ يَّتَطَهَّرُوْا ؕ وَاللّٰهُ يُحِبُّ الْمُطَّهِّرِيْنَ ۝

నీవు ఆ కట్టడంలో ఎంత మాత్రం (ప్రార్థనకు) నిల్చోరాదు. తొలినాటి నుండి భయభక్తుల ఆధారంగా నిలబెట్టిన మస్జిద్, నీవు (ప్రార్థనకు) నిల్చోడానికి ఇతోధికంగా అనువయినది; అందులో పరిశుద్ధులుగా ఉండగోరే వారే ఉన్నారు, పరిశుద్ధతను అవలంబించే వారంటేనే అల్లాహ్‌కు ఇష్టం.[102]

దైవానికి సంబంధించినదే. ఆయన్నుండి ఏ విషయమూ దాగజాలదు. అందువల్ల మాట వరసకు ఎవరయినా తన ద్వంద్వ నీతిని ప్రపంచంలో దాచిపెట్టడంలో సఫలు డయినా, విశ్వాసాన్నీ, చిత్తశుద్ధినీ మానవులు పరీక్షించ గలిగే ప్రమాణాలన్నింటి దృష్ట్యా అతను పూర్తిగా నెగ్గినా తన ద్వంద్వ నీతికి అతను పరలోక శిక్షను పొందకుండా తప్పించుకున్నాడని అనుకోరాదు.

101. వీరి వ్యవహారం సందేహాస్పదమయినది. వీరు అటు మునాఫికు (ద్వంద్వనీతిపరు)లని నిర్ణయించడానికీ వీలులేదు, ఇటు అపరాధులయిన విశ్వాసులుగా తేల్చి చెప్పడమూ సాధ్యంకాదు. ఈ రెండు విషయాల చిహ్నాలేవీ ఇంకా పూర్తిగా పైకి బయల్పడలేదు. అందువల్ల అల్లాహ్ వారి వ్యవహారాన్ని అనిశ్చితంగా పెట్టాడు. అంటే దైవం సమక్షంలో కూడా ఈ వ్యవహారం వాస్తవంగా సందేహా స్పదమయినదని దీని భావం కాదు. అయితే దీని భావం, ఇటువంటి ఒక వ్యక్తి లేక ఒక వర్గం విషయంలో ముస్లిములు తమ వైఖరిని నిర్ణయించేటప్పుడు జాగ్రత్త వహించాలని, అగోచర జ్ఞానం ద్వారా కాక ఇంద్రియ జ్ఞానం, బౌద్ధిక జ్ఞానం ద్వారా తెలుసుకోగల చిహ్నాల వల్ల అతని స్థితి స్పష్టం కానంతవరకు, అతని పట్ల ఎలాంటి నిర్ణయం గైకొనరాదని తెలుస్తోంది.

102. ప్రవక్త మహనీయులు (స) మదీనాకు వెళ్లే ముందు 'ఖజ్‌రజ్' తెగలో 'అబూ ఆమిర్' అనే వ్యక్తి ఉండేవాడు. అతను అజ్ఞాన కాలంలో క్రైస్తవ సన్యాసిగా మారినవాడు. అతను గ్రంథవహుల పండితునిగా పరిగణింపబడేవాడు. సన్యాసత్వం కారణంగా అతని పాండిత్య దర్పంతోపాటు అతని వైరాగ్యపు ముద్ర కూడా మదీనా, దాని చుట్టుపట్ల నున్న మూఢ అరబ్బుల మీద బాగా ప్రభావం వేసింది. ప్రవక్త మహనీయులు (స) మదీనా చేరినప్పుడు అతని ధార్మిక వైశిష్ట్ బాగా చెలామణిలో ఉంది. కాని అతని పాండిత్య, వైరాగ్య భావం అతనిలో సత్యావగాహన, సత్యాన్వేషణలను జనింపజేయడానికి బదులు ఇవే అతనికి అడ్డు తెరగా పరిణమించాయి. ఫలితంగా ప్రవక్తశ్రీ (స) వచ్చిన తరువాత అతను విశ్వాస మహాప్రసాదానికి దూర మవడమే కాక, ప్రవక్త(స)ను తన ధార్మిక గురుత్వానికి ప్రత్యర్థిగా, తన వైరాగ్య వ్యాపారానికి విరోధిగా భావించి ఆయన్ని (స), ఆయన కార్యక్రమాన్నీ వ్యతిరేకించడానికి నడుం కట్టుకున్నాడు. అతను మొదటి రెండేళ్ళు కురైష్ తిరస్కారులు వస్తారని, వాళ్ళ శక్తి ఒక్కటే చాలు, అదే ఇస్లామ్‌ను రూపుమాపడానికి సరిపోతుందని ఆశతో గడిపాడు. కాని బద్ర్ యుద్ధంలో కురైష్ ఘోర పరాజయాన్ని చవిచూడగానే అతను నిగ్రహం కోల్పో యాడు. ఆ సంవత్సరమే అతను మదీనా నుండి బయల్దేరాడు; కురైష్ తదితర అరబ్బు తెగలలో ఇస్లామ్‌కు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాడు. ఉహుద్ యుద్ధం జరగడానికి ప్రముఖంగా కృషి సలిపిన వారిలో ఇతనూ ఉన్నాడు. ఉహుద్ మైదానంలో గుంతలు త్రవ్వించిన వాడు ఇతడే అని కూడా అంటారు. ఆ గుంతల్లో ఒక దానిలో పడి దైవప్రవక్త (స) గాయపడ్డారు. ఆ తరువాత 'అహ్‌జాబ్' యుద్ధంలో మదీనా పైకి అన్ని వైపుల నుండి దండెత్తి వచ్చిన సైన్యాలను పురికొల్పడంలోనూ ఇతని పాత్ర గణనీయమయింది. ఆ తరువాత 'హునైన్' పోరాటం వరకు, అరబ్బు బహుదైవారాధకులు, ముస్లిముల మధ్య జరిగిన పోరుల్లో ఈ క్రైస్తవ సన్యాసి, ఇస్లామ్‌కు వ్యతిరేకంగాను, బహుదైవారాధనకు పెద్ద

అండగాను నిలిచాడు. చివరికి, అరబ్బులోని ఏ శక్తీ ఇస్లామ్ వెల్లువను ఇక ఆపజాలదన్న తీవ్ర నిరాశే అతనికి మిగిలింది. అందువల్ల అతను అరేబియాను వదలి రోము వైపునకు మరిలాడు. అరేబియాలో తలెత్తుతున్న ఈ ప్రమాదాన్ని గురించి అక్కడ కైసర్‌ను హెచ్చరించాలన్నది అతని ఉద్దేశ్యం. సరిగ్గా ఆ కాలంలోనే కైసర్ అరేబియా మీద దాడికి సన్నాహాలు చేస్తున్నాడన్న వార్తలు మదీనాకు చేరసాగాయి. ఆ దాడిని అడ్డుకోవడానికే ప్రవక్త మహనీయులు (స) 'తబూక్' పోరుకు బయల్దేరవలసి వచ్చింది.

సన్యాసి అబూ ఆమిర్ నిర్వహించిన ఈ కార్యకలాపాలన్నింటిలోనూ మదీనాలోని మునాఫికుల ఒక వర్గం ఈ కుట్రలో అతనికి తోడుగా నిల్చింది. ఈ చివరి ప్రతిపాదనలోనూ, అతను తన ధార్మిక పరపతిని ఉపయోగించి కైసర్ నుండి, ఉత్తర అరేబియాలోని క్రైస్తవ రాజ్యాల నుండి ఇస్లామ్‌కు వ్యతిరేకంగా సైనిక సహాయం పొందాలనుకున్నప్పుడు కూడా వీరు అతనికి బాసటగా నిలిచారు. అతను రోము వైపునకు బయల్దేరినపుడు అతనికీ ఈ మునాఫికులకీ మధ్యన ఒక ఒప్పందం జరిగింది. దాని ప్రకారం వీరు మదీనాలో తమ కొరకు వేరుగా ఒక మస్జిద్‌ని నిర్మించుకోవాలి. దాని ద్వారా సాధారణ ముస్లిములను తప్పించుకుని ముస్లిముల్లోనే వేరొక ముఠాను ఏర్పరచగలగాలి. దాని మీద 'మతం' ముసుగు కూడా ఉండాలి. అలా దాన్ని ఎవరూ సులువుగా అనుమానించనూ లేరు, ఆ మస్జిద్ కేంద్రంగా మునాఫికులు (ద్వంద్వనీతిపరులు) సంఘటితమవడమే కాక తమ భావి కార్యక్రమాలకు సలహా సంప్రతింపులు కూడా అక్కడే జరుపుకోగలరు. ఇంకా, అబూ ఆమిర్ వద్ద నుండి ఆదేశాలు, సమాచారం తెచ్చే ఏజెంట్లు కూడా ఎలాంటి అనుమానానికి గురికాకుండా ఫకీరులు, బాటసారుల రూపంలో ఆ మస్జిద్‌లో బస చెయ్యడం కూడా సాధ్యమే. ఇదీ, ఈ ఆయత్‌లలో ప్రస్తావించిన మస్జిద్ నిర్మాణం వెనుక ఉన్న ఆ అపరిశుద్ధ కుతంత్రం.

మదీనాలో అప్పుడు రెండు మస్జిదులున్నాయి. ఒకటి 'కుబా' మస్జిద్. ఇది పట్టణ శివారులో ఉండేది. రెండవది మస్జిదున్నబవి (ప్రవక్త మస్జిద్). ఇది పట్టణంలోపల ఉండేది. ఈ రెండు మస్జిదులుండగా మూడవ మస్జిద్ నిర్మించే అవసరం ఏదీ లేదు. ఆ కాలం, అవసరం ఉన్నా లేకున్నా మస్జిద్ పేరిట ఒక కట్టడాన్ని నిర్మించడమే పుణ్యకార్యంగా భావించే అవివేకపు మత భావనల కాలం కాదు. దీనికి భిన్నంగా ఒక కొత్త మస్జిద్ నిర్మించడమంటే ముస్లిముల్లో అనవసరంగా భేదభావాన్ని రూపొందించడమన్నమాట. ఇలాంటి విషయాన్ని ఒక సుగుణశీలమయిన ఇస్లామీయ వ్యవస్థ ఎన్నటికీ సహించజాలదు. అందువల్ల, తమ ప్రత్యేక మస్జిద్‌ని నిర్మించే ముందు దాని ఆవశ్యకతను నిరూపించడం వారికి తప్పనిసరి అయింది. తదనుగుణంగా వారు దైవ ప్రవక్త (స) సమక్షంలో కొత్త కట్టడానికి అవసరమేమిటో వివరించారు. వానాకాలంలోనూ, చలికాలం రాత్రిళ్ళలోనూ రెండు మస్జిదులకు దూరంగా ఉండేవారు, సాధారణంగా అందరూ ముఖ్యంగా బలహీనులు, వికలాంగులూ, అయిదు వేళలా మస్జిదులకు హాజరవడం కష్టమయిపోయింది; అందువల్ల కేవలం నమాజ్ చేసే వారి సౌకర్యార్థం ఈ కొత్త మస్జిద్‌ని నిర్మించదలిచాము, అని చెప్పారు.

ఈ పవిత్ర సంకల్పాల ప్రదర్శనతో ఈ 'మస్జిదుజ్జిరార్' నిర్మాణమయి సిద్ధమయినప్పుడు ఈ దుష్టులు ప్రవక్త మహనీయుని(స) సన్నిధిలోకి వచ్చి, ఆయన ఒకసారి వచ్చి స్వయంగా నమాజ్ చేయించి మస్జిద్‌ని ప్రారంభించాలని అర్థించారు. అప్పుడు ఆయన, తాను యుద్ధ సన్నాహాల్లో ఉన్నందువల్ల, పెద్ద పోరు ముందుంది గనుక, పోరు నుండి తిరిగి వచ్చి చూస్తానని బదులిచ్చి దాటవేశారు. ఆ తరువాత ఆయన తబూక్‌కు బయల్దేరారు. వీరేమో ఆ మస్జిద్‌లో తమ ముఠాని ఏర్పరచుకోవడంలోనూ, కుతంత్రాల పన్నుగడలోనూ నిమగ్నమయి ఉన్నారు. అటు రోమనుల చేతుల్లో ముస్లిములు కుప్పకూలిపోగానే ఇటు అబ్దుల్లా బిన్ ఉబై నెత్తిన కిరీటం పెట్టాలని కూడా నిర్ణయించుకున్నారు. కాని తబూక్‌తో సంబంధించిన వ్యవహారం వారి ఆశలన్నింటినీ నీటముంచివేసింది. తిరిగి వస్తూ ప్రవక్త మహనీయులు (స) మదీనా దాపుల్లో 'జీఅదాన్' అనే చోట చేరినప్పుడు ఈ ఆయత్‌లు అవతరించాయి. ఆయన అప్పటికప్పుడే కొందరు వ్యక్తుల్ని

أَفَمَنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ تَقْوَىٰ مِنَ اللَّهِ وَرِضْوَانٍ خَيْرٌ أَم مَّنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ شَفَا
جُرُفٍ هَارٍ فَانْهَارَ بِهِ فِي نَارِ جَهَنَّمَ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ﴿١٠٩﴾ لَا يَزَالُ
بُنْيَانُهُمُ الَّذِي بَنَوْا رِيبَةً فِي قُلُوبِهِمْ إِلَّا أَن تَقَطَّعَ قُلُوبُهُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١١٠﴾ ع ١٣

మరి నీ అభిప్రాయం ఏమిటీ, దైవం పట్ల భయభక్తుల్ని, ఆయన ప్రసన్నత బడయటాన్నీ తన కట్టడానికి పునాదిగా వేసుకున్న వ్యక్తి ఉత్తమమయినవాడా, లేదా ఎవరయితే తన కట్టడం పునాదుల్ని ఒక లోయలోని నిలువలేని బోలు గట్టు నేలపైన[103] కట్టుకోగా అది అతన్ని తీసుకుని నేరుగా నరకాగ్నిలో పడిపోతుందో అటువంటి వ్యక్తియా? ఇలాంటి దుర్మార్గులకు అల్లాహ్ ఎన్నటికీ సన్మార్గం చూపడు.[104] వీరు కట్టుకున్న ఈ కట్టడం సదా వారి హృదయాలలో విశ్వాసరాహిత్యపు వేరుగా పాదుకుని ఉంటుంది. (అది ఇప్పుడు వెలికి వచ్చే మార్గమేదీ లేదు) వారి హృదయాలు ముక్కచెక్కలయిపోతే తప్ప.[105] అల్లాహ్ ఎంతో ఎరిగినవాడు, మరెంతో తెలివిడి కలవాడు. ع 13

మదీనాకు పంపించారు. ఆయన (స) నగరంలో ప్రవేశించే ముందు వారు ఆ మస్జిదుజ్జిరార్‌ను నేలమట్టం చెయ్యాలని ఆదేశమిచ్చారు.

103. మూలంలో **جُرُف 'జురుఫ్'** అనే పదం ప్రయోగించడం జరిగింది. ఒక యేరు లేక నదీ తీరంలోని క్రింది భాగపు మన్ను నీటి తాకిడికి కొట్టుకుపోగా ఆధారం లేకుండా మిగిలిన పైభాగాన్ని జురుఫ్ అంటారు. దైవం పట్ల నిర్భీతి, ఆయన ప్రసన్నత పట్ల అలక్ష్యభావాన్ని తమ ఆచరణకు ఆధారంగా చేసుకున్న వారి జీవన నిర్మాణాన్ని ఇక్కడ, అలాంటి దొల్ల, నిరాధారమయిన నదీ తీరాన నిర్మించిన కట్టడంతో పోల్చడం జరిగింది. ఇది అనన్యమయిన ఉపమానం. ఆ పరిస్థితిని అంతకన్నా మేలయిన రీతిలో చిత్రించడం సాధ్యంకాదు. దాని పూర్తి భావాన్ని అవగతం చేసుకోడానికి ఇలా అనుకోవచ్చు. బాహ్యంలో కనిపించే ప్రాపంచిక జీవితపు స్థాయి, ప్రపంచంలో కట్టడాలన్నీ నిర్మించే నేల ఉపరితలం లాంటిది. జీవితపు ఈ స్థాయిలోనే నిజ విశ్వాసి అయినా, కపటవిశ్వాసి అయినా, తిరస్కారి అయినా, సదాచారుడయినా, పాపాతురుడయినా – మానవులంతా పని చేస్తారు. ఈ ఉపరితలం స్వయాన స్థిరమయినది కాదు. దాని క్రింద గట్టినేల ఉంటేనే అది స్థిరమయినదిగా రూపొందుతుంది. ఉదాహరణకు ఒక భూతలానికి క్రింది నేల నదీ ప్రవాహం వల్ల కొట్టుకుపోయినట్లయితే, యదార్థం ఎరుగని వ్యక్తి దాని బాహ్యస్థితిని చూసి మోసపోయి దాని మీద ఇల్లు నిర్మించుకుంటే, అది అతన్ని ఆ ఇంటితో సహా కూలగొడుతుంది. అతడు స్వయంగా చావడమే కాక ఆ అస్థిర పునాదులను నమ్మి తన జీవితాంతం సంపాదించి ఆ ఇంటిలో దాచిన సొమ్ము సొంతం నాశనమవుతుంది. ఈ ఉపమానం ప్రకారం మనమంతా మన జీవిత కార్య కలాపాల కట్టడాన్ని నిర్మించుకునే భూతలం స్వయంగా సుస్థిరమయినది కాదు. దాని సుస్థిరత పటిష్ఠతలు, దైవభీతి, దేవుని సమక్షంలో జవాబు చెప్పుకోవలసిన బాధ్యతా భావం, ఆయన అభీష్టాన్ని అనుసరించే భావాల గట్టి మహాశిలలపైన్నే ఆధారపడి ఉంటాయి. అవివేకి అయిన వ్యక్తి కేవలం ప్రపంచ జీవితపు బాహ్యస్వరూపాన్ని నమ్మి దైవభీతి లేకుండా దేవుని అభీష్టం పట్ల అలక్ష్యం కనబరుస్తూ ప్రపంచంలో బతుకు వెళ్లదీస్తాడు. ఇలాంటి వ్యక్తి వాస్తవంగా తన బ్రతుకు కట్టడం క్రింద నుండే దాని పునాదుల్ని దొల్లచేస్తాడు. అతని అంతిమ పరిణామం ఒక్కటే. అతను తన జీవిత కాలపు ఆచరణా సంపదను నిరాధారమయిన భూతలంపైన కూడబెడతాడు; అది ఒక రోజున అకస్మాత్తుగా కూలిపోతుంది, అతన్ని, అతని సంపదతోపాటు నేలమట్టం చేసివేస్తుంది.

إِنَّ اللَّهَ اشْتَرَىٰ مِنَ الْمُؤْمِنِينَ أَنفُسَهُمْ وَأَمْوَالَهُم بِأَنَّ لَهُمُ الْجَنَّةَ ۚ يُقَاتِلُونَ فِي سَبِيلِ
اللَّهِ فَيَقْتُلُونَ وَيُقْتَلُونَ ۖ وَعْدًا عَلَيْهِ حَقًّا فِي التَّوْرَاةِ وَالْإِنجِيلِ وَالْقُرْآنِ ۚ وَمَنْ أَوْفَىٰ
بِعَهْدِهِ مِنَ اللَّهِ ۚ فَاسْتَبْشِرُوا بِبَيْعِكُمُ الَّذِي بَايَعْتُم بِهِ ۚ وَذَٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١١١﴾

111 - 112 వాస్తవానికి, అల్లాహ్, విశ్వాసుల నుండి వారి ప్రాణాలను, వారి ధన సంపత్తిని, స్వర్గం ప్రతిమూల్యంగా కొనుక్కున్నాడు.[106] వారు దైవ మార్గంలో పోరాడతారు, చంపు తారు, చంపబడతారు. వారికి (స్వర్గ వాగ్దానం) అల్లాహ్ పూచీ ఉన్న గట్టి వాగ్దానం – తౌరాత్ లోను, ఇంజీల్‌లోను, ఖుర్‌ఆన్‌లోనూ (చెయ్యడం జరిగింది).[107] తన ప్రమాణాన్ని నెరవేర్చ డంలో అల్లాహ్‌ను మించిన వాడెవడు? ఇక సంతోషించండి, దైవంతో మీరు కుదుర్చుకున్న మీ ఈ బేరం విషయంలో సంబరాలు జరుపుకోండి, ఇదే అత్యంత ఘనమయిన సాఫల్యం.

104. 'సన్మార్గం', అంటే మనిషి ఆశయసిద్ధిని పొంది, వాస్తవ సాఫల్యాన్ని చేరే మార్గమన్నమాట.

105. అంటే జనం, ద్వంద్వనీతి పరమయిన కుట్ర, వంచనల మహాపరాధం చేసి, తమ హృదయాలను శాశ్వతంగా విశ్వాస యోగ్యతకు దూరం చేసుకున్నారు. విశ్వాసరాహిత్య రోగం వారి హృదయాలలో కణకణాన తిష్టవేసుకుంది; వారి ఈ హృదయాలు ఉన్నంత వరకు ఆ రోగం కూడా వారిలో ఉంటుంది. దైవాన్ని తిరస్కరిం చడానికి బాహాటంగా విగ్రహాలయం నిర్మించే వ్యక్తి లేదా దైవధర్మంతో పోరాడేందుకు విచ్చలవిడిగా స్థావరాలు, కందకాలు తయారు చేసే వ్యక్తికి ఎప్పుడయినా మార్గ బోధన జరగడం సాధ్యమే. ఎందుకంటే నిజాయితీ, చిత్తశుద్ధి, నైతిక సాహసం లాంటి గుణాల సారమయితే మౌలికంగా అతనిలో భద్రమయి ఉంటుంది. అది మిథ్యావాదనకు ఉపకరించినట్లే సత్యవాదనకు కూడా ఉపకరించడానికి వీలుంది. కాని పిరికివాడు, అబద్ధాల కోరు, పచ్చిమోసగాడయిన వ్యక్తి తిరస్కారానికి మస్జిద్ నిర్మించినా, దైవ ధర్మంతో పోరాడటానికి దైవభక్తి వంచనా వస్త్రం ధరించినా ద్వంద్వనీతి చెదలు అతని శీల స్వభావా లను పూర్తిగా తినివేస్తుంది. ఇక చిత్తశుద్ధిగల విశ్వాస భారాన్ని సహించగల శక్తి అతనిలో ఎక్కడుంటుంది?

106. ఇక్కడ, దైవం, దేవునిదాసుడయిన మానవుడికి మధ్య జరిగే 'ఈమాన్' లేదా విశ్వాస వ్యవహారాన్ని 'బేరం'గా అభివర్ణించడం జరిగింది. అంటే 'విశ్వాసం' కేవలం ఒక భౌతికాతీత విషయం కాదు, వాస్తవంగా అది ఒక ఒప్పందం. దాని ద్వారా దాసుడు తన స్వయాన్ని, తన సొమ్మును దైవానికి అమ్మివేస్తాడు. దానికి ప్రతి మూల్యంగా మరణానంతర జీవితంలో స్వర్గం ప్రసాది స్తానన్న దైవ వాగ్దానాన్ని స్వీకరిస్తాడు. ఈ ముఖ్యమయిన వ్యవహారం వల్ల ఏర్పడే పర్యవసానాలను అర్థం చేసుకునేం దుకు ముందు ఈ 'బేరం'లోగల యదార్థం ఏమిటో బాగా అవగతం చేసుకోవడం అవసరం.

వాస్తవికత రీత్యా పరమ ప్రభువయిన అల్లాహ్ మాత్రమే మానవుని ధన ప్రాణాల స్వామి. ఎందుకంటే మనిషిని, మనిషి వద్ద ఉన్న సకల వస్తువులను సృష్టించిన వాడు ఆయనే. మానవుడు వినియోగించేవన్నీ దేవుడే అతనికి అనుగ్రహించాడు. అందువల్ల ఈ యదార్థం దృష్ట్యా అసలు క్రయవిక్రయాల ప్రశ్నే తలెత్తదు. మానవుడు అమ్మడానికి మానవుని వద్ద తనదంటూ ఏమీలేదు, అలాగే దైవం కొనడానికి దైవానికి చెందనిది ఏమీలేదు. కాని అల్లాహ్ పూర్తిగా మానవునికే స్వంతం చేసివేసిన వస్తువు మానవునిలో ఒకటుంది. అది అతని 'ఇచ్ఛ'. అంటే మనిషి దేన్నయినా ఎన్నుకోవడానికీ, ఏదయినా సంకల్పించుకోవ డానికీ స్వతంత్రుడు కావడం (Free Will and Freedom of Choice). ఈ స్వేచ్ఛ కారణంగా విషయ

వాస్తవికత అయితే మారదు. కాని మానవునికి స్వేచ్ఛాయుత సత్తా లభిస్తుంది. అతను కోరుకుంటే అసలు వాస్తవికతను స్వీకరించనూ వచ్చు లేదా నిరాకరించనూ వచ్చు. మరో మాటలో చెప్పాలంటే, ఈ స్వేచ్ఛవల్ల మానవునికి తన స్వవిషయంలోను, తన బౌద్ధిక, శారీరక శక్తుల విషయంలోను, ప్రపంచంలో తనకు సంప్రాప్త మయి ఉన్న అధికారాల విషయంలోను నిజంగానే పూర్తి స్వామ్యం లభించిందని భావం కాదు. అలాగే ఈ వస్తువులన్నింటినీ తాను కోరుకున్నట్లు వినియోగించుకునే అధికారం అతనికి దొరికిందని కూడా అర్థం కాదు. వాస్తవంగా దీని భావం ఇది: దైవం పక్షాన ఎలాంటి బలవంతం లేకుండా, మనిషి తన స్వవిషయం లోను, తనకు చెందిన ప్రతి వస్తువు విషయంలోను దైవానికి గల 'స్వామ్యం' అధికారాలను స్వీకరించదలిస్తే స్వీకరించ వచ్చు లేదా తానే, తనకు చెందిన సర్వస్వానికీ స్వామి అయిపోవచ్చు. అతనికి ఈ స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది. అంతేకాక, మనిషి, దైవం పట్ల నిరపేక్షాపరుడయి, తన స్వేచ్ఛాపరిధిలో, తోచిన విధంగా వ్యవహరించగల అధికారం తనకు ఉందని తన భ్రమావేశంలో భావించు కోనూవచ్చు. ఈ దశలోనే క్రయవిక్రయాల ప్రశ్న ఉత్పన్న మవుతుంది. ఈ బేరానికి భావం, మానవునికి చెందిన వస్తువును దేన్నయినా దైవం కొనగోరుతున్నాడన్నది కాదు. ఈ వ్యవహారాన్ని సరయిన కోణంలో చూడాలి. దాని ప్రకారం, దైవం తనకు చెందిన వస్తువునే, మానవునికి తాను అమానతుగా అప్పగించాడు. ఆ అప్పగింత పట్ల నిజాయితీగానయినా లేదా విద్రోహంగా నయినా వ్యవహరించే స్వేచ్ఛ ఇచ్చి పెట్టాడు. ఆ వస్తువునే ఈ వ్యవహారంలో ప్రస్తావిస్తున్నాడు. దాన్ని గురించి ఆయన మానవుణ్ణి ఇలా కోరుతున్నాడు: నీ యిష్ట పూర్వకంగా (బలవంతంగా కాదు) నా వస్తువును నా వస్తువుగా అంగీకరించు; దాని స్వేచ్ఛాయుత స్వామిగా కాకుండా అమానతుదారునిగా దాన్ని జీవిత పర్యంతం వినియోగించుకోవడానికి ఒప్పుకో; నేను నీకు ఇచ్చిన స్వేచ్ఛను, నా పట్ల విద్రోహం తలపెట్టే స్వేచ్ఛను నీవే ఐచ్ఛికంగా పరిత్యజించు. ఈ విధంగా నీవు ప్రపంచ జీవితంలో నీ స్వతంత్ర ప్రతిపత్తిని (అదీ నీవు సంపా దించుకున్నది కాదు, నేను ప్రసాదించినదే) నాకు అమ్మివేస్తే నేను తరువాతి శాశ్వత జీవితంలో స్వర్గాన్ని దీనికి మూల్యంగా చెల్లిస్తాను. దైవంతో ఈ లావాదేవీ వ్యవహారాన్ని కుదుర్చుకున్న మానవుడే విశ్వాసి. ఈ బేరానికి మరో పేరే విశ్వాసం లేదా 'ఈమాన్'. ఈ బేరాన్ని తిరస్కరించిన మానవుడు లేదా అంగీకరించినా ఈ బేరం జరగకపోతే అవలంబించే వైఖరినే అవలంబించే మానవుడు తిరస్కారి అనబడతాడు. అతన్నే కాఫిర్ అని అంటారు. ఈ బేరానికి దూరమవడమే పారిభాషికంగా కుఫ్ర్ లేదా తిరస్కారం అనబడుతుంది.

బేరంలోని ఈ వాస్తవికతను అర్థం చేసుకున్న తరువాత దీనివల్ల తారసిల్లే పర్యవసానాలను విశ్లేషించండి:

1. ఈ వ్యవహారం ద్వారా మానవునికి రెండు పెద్ద పరీక్షలు పెట్టాడు అల్లాహ్. మొదటి పరీక్ష, మనిషిని స్వేచ్ఛగా వదలిపెడితే, నిజ స్వామిని స్వామిగా భావించి, విద్రోహానికీ తిరుగుబాటుకు పాల్పడకుండా సౌజన్యాన్ని ప్రదర్శిస్తాడా లేదా అన్నది. రెండవది, ఇతను తన దైవం మీద ఏ మాత్రమయినా నమ్మకం కలిగి ఉంటాడా లేదా అన్నది. అంటే నేడు నగదుగా దొరకని మూల్యానికి, మరణానంతరం మరో జీవితంలో చెల్లిస్తానని దైవం వాగ్దానం చేసే ముల్యానికి తన స్వాతంత్ర్యాన్ని, దాని రుచుల్నీ అమ్మివేసేందుకు సంతోషంగా ఇష్టపడతాడా లేదా అన్నది.

2. ప్రపంచంలో ధర్మశాస్త్రబద్ధమయిన శాసనం రీత్యా ఇస్లామీయ సమాజం ఏర్పడుతుంది. దాని ప్రకారం విశ్వాసం అన్నది కొన్ని నమ్మకాలను అంగీకరించడం మాత్రమే. వాటిని అంగీకరించిన తరువాత ఏ ధర్మశాస్త్ర బద్ధుడయిన న్యాయమూర్తి కూడా ఎవరినీ విశ్వాసి కాదని, ముస్లిమ్ సముదాయానికి చెందినవాడు కాడని తీర్మానించ లేడు. ఆ వ్యక్తి చేసిన అంగీకారం అబద్ధమయిందని అతి స్పష్టమయిన ఆధారాలతో రుజువు కానంతవరకు అలా చెయ్యడం సాధ్యపడదు. కాని దైవం సమక్షంలో 'ఈమాన్' విశ్వసనీయం కావాలంటే, మనిషి యదార్థంగా ఆలోచన రీత్యాను, ఆచరణ రీత్యాను తన స్వేచ్ఛా స్వాతం త్ర్యాలను దైవానికి అమ్మివేయాలి. వాటిమీద తనకున్న

అధికారాలను దైవం కొరకు పూర్తిగా వదలు కోవాలి. ఒక వ్యక్తి ఇస్లామ్ కలిమాను (సద్వచనాన్ని) స్వీకరించి, నమాజ్ రోజా తదితర ఆదేశాల పాలన చేస్తూ ఉంటాడు; అయితే తన శరీరం, ప్రాణం, మనోమేధాశక్తులకు, తన ధనం, వనరులూ సాధనాలకు, తన అధీనంలోని, అధికారంలోని సకల వస్తువులకు తానే స్వామినని భావిస్తూ ఉంటాడు; వాటిని తన ఇష్టం ప్రకారం వినియోగించుకునే స్వేచ్ఛ తనకు ఉందని తలపోస్తాడు; ఇలాంటి వ్యక్తి ప్రపంచంలో ముస్లిమ్‌గా పరిగణించ బడటం సాధ్యమే కాని దేవుని వద్ద అతడు నిస్సందేహంగా అవిశ్వాసిగానే పరిగణించబడతాడు. ఎందుకంటే, అతడు దైవంతో ఈ బేరం నెరపనేలేదు, ఖుర్‌ఆన్ రీత్యా ఈ బేరం జరపడమే విశ్వాసానికి యదార్థ రూపం. దైవానికి ఇష్టమయిన చోట ధన ప్రాణాలను వెచ్చించ డానికి వెనుకాడటం, ఆయనకు ఇష్టంలేని చోట ధన ప్రాణాలను ధారపోయడం – ఈ రెండు వైఖరుల వల్ల నిష్కర్షగా తేలేదేమిటంటే, ఈమాన్ స్వీకరించినట్లు ప్రకటించేవ్యక్తి నిజానికి ధన ప్రాణాలను దైవానికి అమ్మలేదు, లేదా అమ్మే ఒడంబడిక చేసుకున్నా అమ్మివేసిన దాన్ని ఇంకా అతను తనదిగానే భావిస్తున్నాడు అన్నమాట.

3. 'ఈమాన్' (విశ్వాసం)కు సంబంధించిన ఈ వాస్తవికత, ఇస్లామీయ జీవన వైఖరినీ, తిరస్కార ప్రధానమయిన జీవన వైఖరినీ ఆది నుండి అంతం వరకు ఒక దాన్నుండి మరొక దాన్ని పూర్తిగా వేరుచేసి వేస్తుంది. నిజభావంతో దైవాన్ని విశ్వసించిన ముస్లిమ్, తన జీవితపు ప్రతి విభాగంలో దేవుని అభీష్టానికి అధీనుడై మెలుగుతాడు. అతని వైఖరిలో ఎక్కడా స్వేచ్ఛాయుత విధానం చూచాయగా కూడా కానరాదు. అయితే తాత్కాలికంగా ఎప్పుడయినా అతన్ని ఏమరుపాటు ఆవహించి, అతను దైవంతో తాను చేసుకున్న ఒప్పందాన్ని మరచి, ఏదయినా స్వేచ్ఛాయుత చర్యకు పాల్పడటం సాధ్యమే. అలాగే విశ్వసించిన వారితో కూడిన సముదాయం సామూహి కంగా కూడా అదే విధానాన్ని అనుసరిస్తుంది. తాము అవలంబించే పాలిసీ, రాజకీయ వ్యవహారం, నాగరిక సాంస్కృతిక విధానం, ఆర్థిక, సామాజిక పద్ధతి, అంతర్జా తీయ వైఖరి, దేవుని అభీష్టం, ఆయన నియమించిన షరీఅత్ శాసనానికి లోబడితప్ప స్వేచ్ఛగా అవలంబించ జాలదు. ఏదయినా తాత్కాలిక ఏమరుపాటు వల్ల అవలం బించినా, అది తెలిసి వచ్చిన వెంటనే తన స్వేచ్ఛాయుత వైఖరిని వదలి దైవదాస్య వైఖరి వైపునకు మరలుతుంది. దైవాన్ని కాదని స్వేచ్ఛాయుతంగా పని చేయటం, తమను గురించి, తమకు సంబంధించిన విషయాలను గురించి, తాము ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తామే స్వయంగా నిర్ణయించుకోవడం, ఎట్టి పరిస్థితిలోనూ తిరస్కారపరమయిన జీవన వైఖరిగానే పరిగణించబడు తుంది. దాన్ని అవలంబించేవారు "ముస్లిము"ల పేరుతో వ్యవహరించినా "ముస్లిమేతరులు"గా వ్యవహరించడం జరిగినా వారి ఈ వైఖరి తిరస్కార వైఖరిగానే నమోదవు తుంది.

4. ఈ బేరం ప్రకారం, మనిషి తప్పనిసరిగా అనుసరించ వలసిన 'దేవుని అభీష్టాన్ని' మనిషి తానుగా ప్రతిపాదించు కోలేడు, అది దైవం స్వయంగా తెలిపిన అభీష్టమే కాగలదు. మనిషి తానే ఏదయినా విషయాన్ని దేవుని అభీష్టంగా నిర్ణయించుకోవడం, దాన్ని అనుసరించడం దేవుని అభీష్టాన్ని కాదు తన అభీష్టాన్ని అనుసరించడమే అవుతుంది. ఇది బేరంలో చేసుకున్న ఒప్పందానికి పూర్తిగా విరుద్ధమయింది. తన జీవన వైఖరి మొత్తాన్ని దేవుని గ్రంథం, ఆయన ప్రవక్త (స) మార్గదర్శకత్వం ద్వారా గ్రహించే వ్యక్తి లేదా సముదాయం మాత్రమే దైవంతో చేసుకున్న ఒప్పందానికి కట్టుబడి ఉన్నట్లు భావించబడు తుంది.

ఇవి ఈ బేరం వల్ల తప్పనిసరిగా తారసిల్లే పర్యవసానాలు. వీటిని అర్థం చేసుకున్న తరువాత, ఈ క్రయవిక్రయ వ్యవహారంలో ప్రతిమూల్యాన్ని (స్వర్గాన్ని) నేటి ప్రాపంచిక జీవితం ముగిసిన తరువాత చెల్లించేలా వాయిదా ఎందుకు వేయడం జరిగిందో దానంతట అదే బోధపడుతుంది. "అమ్మేవాడు తన ప్రాణాన్నీ ధనాన్నీ దైవానికి అమ్మి వేశాడు" అనే ఒప్పుకోలుకు మాత్రమే లభించే ప్రతి మూల్యం కాదు స్వర్గం. ఇది ఆచరణకు సంబంధించిన మూల్యం: "అమ్మేవాడు తన ప్రాపంచిక జీవితంలో ఇలా అమ్మివేసిన వస్తువుల మీద తన స్వేచ్ఛాయుత అధికారాన్ని

వదలివేయాలి; దాన్ని దేవుని అమానుతుదారుగా ఆయన అభీష్టానికి అనుగుణంగా వినియోగించాలి." అందువల్ల ఈ వ్యవహారం పూర్తవడానికి అమ్మేవాని ప్రాపంచిక జీవితం అంతమవాలి, అతను బేరానికి సంబంధించిన ఒప్పందం చేసిన తరువాత తన ప్రాపంచిక జీవితంలోని చివరి క్షణం వరకు బేరంలోని నిబంధనలన్నింటినీ పాటించాడన్న విషయం యదార్థంగా రుజువుకావాలి. న్యాయం ప్రకారం అతను ప్రతి మూల్యాన్ని పొందేందుకు అంతకు ముందు అర్హుడు కాడు.

ఈ వివరాలు విశదమయిన తరువాత, ఈ ప్రసంగ క్రమంలో ఈ విషయం ఏ కారణం వల్ల చోటు చేసుకున్నదో కూడా తెలుసుకోవడం అవసరం. పైన పేర్కొన్న ప్రసంగంలో విశ్వసించినట్లు ప్రకటించిన వారి ప్రస్తావన వచ్చింది. పరీక్షకు సంబంధించిన సున్నితమయిన సమయం రాగానే వారిలో కొందరు అలసత్వం కారణంగా, మరి కొందరు అంకిత భావం కొరవడటం చేత, ఇంకా కొందరు పూర్తిగా ద్వంద్వ స్వభావం మూలంగా దైవం కొరకు, ఆయన ధర్మం కొరకు తమ సమయం, సొమ్ము స్వప్రయోజనాలు, ప్రాణాలు త్యాగం చేయడానికి వెనుకాడారు. అందువల్ల ఈ విభిన్న వ్యక్తులూ, వర్గాల వైఖరిని విమర్శించిన తరువాత వారికి అతి స్పష్టంగా తెలుపడం జరుగుతోంది: మీరు విశ్వాసం స్వీకరించామని ఒప్పుకున్నారంటే, నిజానికి దేవుడు ఉన్నాడని, ఆయన ఒక్కడే అని ఒప్పుకోవడం మాత్రమే కాదు. దేవుడే మీ ప్రాణాలకు, సొమ్ముకు స్వామి అన్న విషయాన్నీ ఒప్పుకోవడమన్నమాట. అలాంటప్పుడు మీరు ఇలా త్యాగం చేయడానికి జంకుతున్నారంటే, అంతేకాక మీలోని శక్తుల్నీ, మీ వద్ద ఉన్న ఒనరుల్ని దేవుని అభీష్టానికి వ్యతిరేకంగా వినియోగిస్తున్నారంటే మీ ఒప్పుకోలులో మీరు సత్యవంతులు కాదనడానికి ఇది నిదర్శనం. నిజమయిన విశ్వాసులు నిజంగానే తమ ప్రాణం, ధనం దైవానికి అమ్మివేసి, వీటికి ఆయనే స్వామి అని భావిస్తారు; ఆయన ఆదేశమయినప్పుడు వీటిని ధారాళంగా త్యాగం చేస్తారు; ఆయన ఆదేశంకాని చోట తమ శక్తుల్లోని అత్యల్ప అంశమయినా, తమ ధనవనరుల్లోని లేశభాగ మయినా వ్యయపరచడానికి సిద్ధంకారు.

107. ఈ విషయంలో చాలా అభ్యంతరాలు వచ్చాయి. ఇక్కడ ప్రస్తావించిన వాగ్దానం తౌరాత్, ఇన్జీల్ (సువార్తలు) లలో లేదని వాదించడం జరిగింది. ఇన్జీల్ వరకు ఈ అభ్యంతరాలు నిరాధారమయినవి. ప్రపంచంలో నేడున్న ఇన్జీల్ పుస్తకాల (సువార్తలు)లో మహనీయ క్రీస్తు(అ) ప్రవచించిన ఎన్నో సూక్తులు మనకు లభిస్తాయి. అవి ఈ ఆయత్‌కు సమానార్థకాలని చెప్పవచ్చు. ఉదాహరణకు:

- నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. *(మత్తయి 5 : 10)*
- తన ప్రాణము దక్కించుకొనువాడు దాన్ని పోగొట్టుకొనును, గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దానిని దక్కించుకొనును. *(మత్తయి - 10 : 39)*
- నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్క చెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లల నైనను భూములనైనను ఇండ్లనైనను విడిచిపెట్టిన ప్రతివాడును నూరు రెట్లు పొందును; ఇదిగాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును. *(మత్తయి 19: 29)*

అయితే తౌరాత్‌లో, ఇప్పుడున్న రూపంలో నిస్సందేహంగా ఈ విషయం లేదు. ఈ ఒక్క విషయమే కాదు, మరణానంతర జీవితం, లెక్క అడిగే దినం, పరలోక సద్భలిత దుష్ఫలితాల భావనలు కూడా అందులో లేవు. వాస్తవంగానయితే ఈ విశ్వాసాలు, సదా సత్యధర్మంలోని విడదీయరాని అంశాలుగా అలరారాయి. కాని నేడున్న తౌరాత్‌లో ఈ విషయం లేకపోవడం చేత నిజంగానే తౌరాత్‌లో ఇది లేదన్న నిర్ణయానికి రావడం సరయినది కాదు. వాస్తవానికి, యూదులు తమ పతన కాలంలో భౌతికారాధనకు ప్రపంచ భోగభాగ్యాలకు ఎంతో అర్రులు చాచారు. వారి దృష్టిలో వరప్రసాదమన్నా దేవుని బహుమానమన్నా ఈ ప్రపంచంలో లభించేవే అన్న అర్థం తప్ప మరొకటి లేకుండా పోయింది. అందువల్ల దైవ గ్రంథంలో దైవ దాస్యానికి, దైవ విధేయతకు బదులుగా ఏ ఏ బహుమానాలనిచ్చే వాగ్దానాలను వారికి చెయ్యడం

اَلتَّآئِبُوْنَ الْعٰبِدُوْنَ الْحٰمِدُوْنَ السَّآئِحُوْنَ الرّٰكِعُوْنَ السّٰجِدُوْنَ الْاٰمِرُوْنَ
بِالْمَعْرُوْفِ وَالنَّاهُوْنَ عَنِ الْمُنْكَرِ وَالْحٰفِظُوْنَ لِحُدُوْدِ اللّٰهِ ؕ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ﴿١١٢﴾

అల్లాహ్ వైపునకు మాటిమాటికీ మరలేవారు,[108] ఆయనకు సేవా దాస్యం అర్పించుకునేవారు, ఆయన స్తోత్రం కీర్తించేవారు, ఆయన కొరకు భువిలో భ్రమించేవారు,[109] ఆయన సమక్షంలో రుకూ, సజ్దా (ప్రార్థన)లు చేసేవారు, మంచిని ఆదేశించేవారు, చెడును వారించేవారు, అల్లాహ్ (నియమించిన) పరిధుల్ని కాపాడేవారు,[110] (ఈ విధమయిన ఉత్తములు విశ్వాసులు, అల్లాహ్‌తో క్రయవిక్రయాల ఈ వ్యవహారం నెరిపేవారు). ప్రవక్తా, ఈ విశ్వాసులకు శుభవార్తను అందజెయ్యి.

జరిగిందో వాటినన్నింటినీ వారు ప్రపంచంలోనే అన్నట్టుగా భువిలోకి దించివేశారు. స్వర్గానికి చెందిన ప్రతి నిర్వచనాన్ని వారు పాలస్తీనా భూభాగానికి వర్తింపజేశారు. వారు దాన్నే కోరుకున్నారు. ఉదాహరణకు తౌరాత్‌లో ఈ విషయం పలుచోట్ల కానవస్తుంది:

> ఇస్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. నీపూర్ణ హృదయము తోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను.
>
> *(ద్వితీయోపదేశకాండము - 6 : 4,5)*

> ఇంకా : ఆయన నిన్ను సృష్టించిన తండ్రి కాడా? ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను.
>
> *(ద్వితీయోపదేశకాండము-32 : 6)*

కాని దేవునితో ఈ సంబంధానికి ప్రతిఫలంగా చెప్పబడిన విషయం, మీరు పాలు, తేనె పారే దేశానికి, అంటే పాలస్తీనాకు స్వాములవుతారన్నది. దీనికి అసలు కారణం, నేటి రూపంలో మన ముందున్న తౌరాత్ సంపూర్ణం కాదు. పైగా అందులో కేవలం దైవ వచనం మాత్రమే లేదు; అందులో వ్యాఖ్యాన వచనాలూ దైవ వచనాలతోపాటు కలిపివేయడం జరిగింది. అందులో యూదుల జాతీయ సంప్రదాయాలు, వారి జాతి దురభిమానాలు, మూఢ విశ్వాసాలు, వారి ఆకాంక్షలు, కోరికలు, అపార్థాలూ, ధర్మశాస్త్రపరమయిన అన్వయింపులు ఇవన్నీ కూడా చాలా మటుకు దైవ వచనంతోపాటు పఠనాక్రమంలో సంవిలీనమయి పోయాయి. అనేకచోట్ల అసలు మూల వచనాన్ని ఈ అధిక ప్రసంగాల నుంచి వేరుచేసి చూడటం ఎంత మాత్రం సాధ్యపడదు. *(ఇంకా ఆలి ఇమ్రాన్ పాద సూచిక 2 చూడండి)*

108. మూలంలో اَلتَّآئِبُوْن **'అత్తాయిబూన్'** అనే పదప్రయోగం జరిగింది. దాని శాబ్దిక అనువాదం తౌబా చేసేవారు (పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలేవారు) అని వస్తుంది. కాని ఈ పదప్రయోగం జరిగిన వచన శైలి సందర్భాన్ని బట్టి తౌబా చెయ్యడం విశ్వసించేవారి శాశ్వత లక్షణాల్లో ఒకటని స్పష్టంగా తెలుస్తోంది. అందువల్ల దీని సరయిన భావం వారు ఒకసారి తౌబా చేస్తారన్నది కాదు సతతం తౌబా చేస్తూ ఉంటారు అన్నది. తౌబా అంటే అసలు అర్థం మరలడం అన్నది. అందు వల్ల ఈ పదంలోని యదార్థ సారాన్ని వ్యక్తం చేయడానికి మేము దాని భావానువాదం, 'అల్లాహ్ వైపునకు మాటిమాటికీ మరలేవారు' అని చేశాము. విశ్వాసి పరిపూర్ణ చేతనావస్థలో, సంకల్ప నిరతితో, దైవంతో తన ధనప్రాణాల క్రయవిక్రయ వ్యవహారం నెరపుతాడు. అయినప్పటికీ బాహ్యంలో ప్రాణం తన స్వంతమయి నదిగా, ధనం కూడా తనదిగా భావిస్తున్నట్లు అగుపడు తుంది. వాస్తవానికి ఈ ధన ప్రాణాలు అసలు దైవానికి చెందినవన్న విషయం అనుభూతిపరమయిన విషయం కాక కేవలం హేతుబద్ధమయిన విషయం మటుకే కావడం చేత, విశ్వాసి జీవితంలో తరచుగా వేర్వేరు సందర్భాలు వచ్చినప్పుడు తన క్రయ విక్రయ వ్యవహారం మరచి పోతాడు. ఏమరుపాటులో ఏదయినా స్వేచ్ఛాయుత వైఖరి

నవలంబిస్తాడు. కాని ఒక నిజమయిన విశ్వాసి లక్షణం, తాత్కాలిక మరపు దూరమవగానే ఈ ఏమరుపాటు నుండి మేల్కొనడం. తాను అచేతనంగా తన ప్రమాణాన్ని ఉల్లంఘించాడు అన్న విషయం అతని అనుభూతిలోకి వస్తుంది. అప్పుడు అతనికి సిగ్గు కలుగుతుంది. బిడియంతో అతను దైవం వైపునకు మరలుతాడు, క్షమాభిక్షను అర్థిస్తాడు, తన ప్రమాణాన్ని పునరుద్ధరించు కుంటాడు. ఇలా మాటిమాటికీ తౌబా చేయడం, ఇలా పలుమార్లు దైవం వైపునకు మరలడం, ప్రతి పొరపాటు తరువాత విశ్వసనీయతా మార్గాన మరలిరావడం – ఇదే విశ్వాసంలో నిత్యతకు, స్థిరత్వానికి హామీగా నిలుస్తుంది. మనిషి సృజనలోనే మానవీయ బలహీనతలు అంతర్భా గమయి ఉన్నాయి. అందువల్ల దైవానికి ధనప్రాణాలు అమ్మివేసిన వ్యవహారం, దాని పర్యవసానంగా ఏర్పడే అవసరాలను సతతం పూర్ణచేతనావస్థలో నెరవేర్చడం, ఏ సమయాన కూడా ఏమరుపాటో, మరుపో అతనికి సోకకుండా ఉండటం అన్నది అతని అధీనంలో లేని విషయం. అందువల్లనే మోమిన్ లేదా విశ్వాసిని ప్రశం సిస్తూ అతను దాస్యమార్గాన వస్తే మరెన్నడూ జారి పోకుండా ఉండడు అని అనడు దైవం. దానికి బదులు అతను మాటిమాటికీ జారిపోవడం, తిరిగి మాటిమాటికీ దారిలోకి రావడమే ప్రశంసనీయ లక్షణమని అంటాడు. మానవునికి సాధ్యమయిన అత్యంత మహత్తుగల మంచితనం ఇదే.

ఈ సందర్భాన విశ్వాసుల లక్షణంగా మొట్టమొదట తౌబాను ప్రస్తావించడంలో మరో ఔచిత్యమూ ఉంది. పైనుండి వస్తున్న ప్రసంగ క్రమంలో విశ్వాసానికి వ్యతిరేకత వ్యక్తం చేసిన వారిని సంబోధించడం జరిగింది. కనుక వారికి విశ్వాసంలోని యదార్థాన్నీ దాని మౌలిక ఆవశ్యకతనూ తెలిపి ఇప్పుడు ఈ హితబోధ చెయ్యడం జరుగుతోంది. విశ్వసించిన వారిలో తప్పనిసరిగా చోటుచేసుకోవలసిన లక్షణాల్లో మొట్టమొదటి లక్షణం, వారి అడుగు దాస్యమార్గాన్నుండి తప్పినప్పుడల్లా వారు వెంటనే ఆ మార్గం వైపునకు మరలి రావడమే కాని తమ దారి తప్పడాన్ని ఇంకా సుస్థిరం చేసుకుని మరిన్ని దూరాలకు వెళ్ళిపోవడం కాదు.

109. మూలంలో اَلسَّآئِحُوْن **'అస్సాయిహూన్'** అన్న పదప్రయోగం జరిగింది. దాని వ్యాఖ్యానంలో కొందరు వ్యాఖ్యాతలు اَلصَّآئِمُوْن **'అస్సాయిమూన్'** (ఉపవాసవ్రతం పాటించేవారు) అనే భావం పలికారు. కాని 'సియాహత్' అన్న దానికి ఉపవాస వ్రతం అనే అర్థం భావార్థమే కాని నిఘంటువు అర్థంకాదు. ప్రవక్త మహనీయులు (స) ఈ పదానికి ఇదే అర్థాన్ని సెలవిచ్చారని చెప్పే హదీసును ప్రవక్తశ్రీ(స)కి ఆపాదించడం సరికాదు. అందువల్ల దీని నిఘంటువు అర్థాన్నే గ్రహించడం భావ్యమని భావిస్తు న్నాము. మరో విషయం కూడా గమనార్హం. ఖుర్‌ఆన్‌లో పలు మార్లు కేవలం 'ఇన్ఫాక్' అనే పదం ప్రయోగించడం జరిగింది; దీనికి 'ఖర్చుపెట్టడం' అని అర్థం. కాని ఉద్దేశ్యం దైవ మార్గంలో ఖర్చుపెట్టడమన్నది. అలాగే ఇక్కడ 'సియాహత్' అంటే కేవలం పర్యటనచేయడం కాదు, పరిశుద్ధమయిన, ఉన్నతమయిన ఆశయాల కొరకు, దైవ ప్రసన్నత బడయటానికి ఉద్దేశించిన పర్యట నలు జరపడం. ఉదాహరణకు దైవ ధర్మసంస్థాపనకు నిరంతరకృషి జరుపుతూ చేసే పర్యటనలు; తిరస్కార ప్రాయమయిన ప్రాంతాల నుండి గత్యంతరం లేని స్థితిలో చేసే హిజ్రత్ కొరకు, ధర్మ సందేశ ప్రచారం కొరకు, మానవాళి సంస్కరణ కొరకు, విద్యార్జనకు, దైవ నిదర్శ నాల పరిశీలనకు, ధర్మసమ్మతమయిన ఉపాధి సంపాద నకు జరిపే పర్యటనలు. ఈ లక్షణాన్ని విశ్వాసుల లక్షణంగా ప్రత్యేకంగా ఇక్కడ తెలుపడానికి కారణం, ఈమాన్ లేదా విశ్వాస ప్రకటన చేసినప్పటికీ ధర్మ సంస్థాపనా కృషికి పిలుపు ఇచ్చినప్పుడు తమ ఇండ్లనుండి బయల్దేరకపోయిన వారిని హెచ్చరించడం. నిజవిశ్వాసి విశ్వాసాన్ని ప్రకటించి తన స్థానాన స్థిమితంగా కూర్చుండి పోలేడు. అతను దైవ ధర్మాన్ని స్వీకరించిన తరువాత దాన్ని సమున్నతపరచడానికి లేచి నిలబడతాడు. దాని ఆవశ్యకతల్ని నెరవేర్చేకృషిలో నలువైపులా సంచరిస్తాడు.

110. అంటే విశ్వాసాలు, ఆరాధనలు, నైతిక, సామాజిక, నాగరిక విషయాలు, ఆర్థిక రాజకీయ రంగాలు, న్యాయం, యుద్ధం, సంధి వ్యవహారాలు – వీటన్నింటిలో

مَا كَانَ لِلنَّبِيِّ وَ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنْ يَّسْتَغْفِرُوْا لِلْمُشْرِكِيْنَ وَلَوْ كَانُوْٓا اُولِيْ قُرْبٰى مِنْۢ بَعْدِ مَا
تَبَيَّنَ لَهُمْ اَنَّهُمْ اَصْحٰبُ الْجَحِيْمِ ﴿١١٣﴾ وَمَا كَانَ اسْتِغْفَارُ اِبْرٰهِيْمَ لِاَبِيْهِ اِلَّا عَنْ مَّوْعِدَةٍ
وَّعَدَهَآ اِيَّاهُ ۚ فَلَمَّا تَبَيَّنَ لَهٗٓ اَنَّهٗ عَدُوٌّ لِّلّٰهِ تَبَرَّاَ مِنْهُ ۭ اِنَّ اِبْرٰهِيْمَ لَاَوَّاهٌ حَلِيْمٌ ﴿١١٤﴾

113 - 114 ప్రవక్త అయినా, విశ్వసించేవారయినా, బహుదైవారాధకులకు క్షమాభిక్షకై ప్రార్థన చేయడం – వారు వారి బంధువులే అయినప్పటికీ, ఏమీ శోభించదు – ముఖ్యంగా వారు నరక పాత్రులన్న విషయం వారి సమక్షంలో పూర్తిగా తేలిపోయిన సందర్భంలో.[111] ఇబ్రాహీమ్ తన తండ్రికి క్షమాభిక్ష కోసం ప్రార్థన చేయడం అన్నది, అతను తన తండ్రితో చేసుకున్న వాగ్దానం కారణంగా జరిగింది.[112] కాని తన తండ్రి దైవానికి శత్రువు అన్న మాట తేలిపోయినప్పుడు అతను, అతనికి దూరమయిపోయాడు. యదార్థం ఏమిటంటే, ఇబ్రాహీమ్ చాలా ఆర్ద్ర హృదయుడు, దైవభక్తి పరాయణుడు, నిగ్రహశీలుడయిన వ్యక్తి.[113]

దైవం నిర్ణయించిన పరిధుల్ని కట్టుదిట్టంగా పాటిస్తారు. తమ వ్యక్తిగత, సామూహిక ఆచరణను ఆ పరిధులకే పరిమితం చేస్తారు. వాటిని ఉల్లంఘించి తమ ఇష్టాను సారమూ పనులు చేపట్టరు, లేదా దేవుని శాసనాలకు బదులు స్వయంకల్పిత శాసనాలనో, మానవులు కల్పించిన ఇతర శాసనాలనో తమ జీవితపు నియమాలుగా చేసుకోరు. ఇంతేకాకుండా, దేవుని పరిధుల పరిరక్షణలో ఆ పరిధుల్ని సుస్థిరపరచాలన్న భావం, అవి భంగపడకుండా చూడాలన్న భావం కూడా ఇమిడి ఉంది. అందువల్ల నిజమయిన విశ్వాసుల నిర్వచనం, వారు స్వయంగా దేవుని పరిధుల్ని పాటిస్తారన్నది మాత్రమే కాదు, ఇంకా ముందుకు వెళ్ళి, ప్రపంచంలో దైవం నిర్ణయించిన పరిధుల్ని సంస్థాపించడానికి ప్రయత్నిస్తారు, వాటిని సంరక్షిస్తారు, అవి భంగపడకుండా చూడటానికి తమ శక్తులన్నీ వినియోగిస్తారు అన్న అంశం కూడా వారి లక్షణాల్లో చేరి ఉంది.

111. ఒక వ్యక్తికి క్షమాభిక్ష కావాలని ప్రార్థించడం అంటే తప్పనిసరిగా దానికి కొన్ని ఉద్దేశాలున్నాయన్నమాట. ఒకటి, మనకు అతని పట్ల సానుభూతి, ప్రేమ ఉండటం; రెండు, మనం అతని అపరాధాన్ని క్షమార్హమయినదని భావించడం. విశ్వసనీయులైన వారిలోని వాడు అపరాధి అయినట్లయితే అతని వ్యవహారంలో ఈ రెండు విషయాలు సరయినవే. కాని అతి స్పష్టంగా తిరుగుబాటుదారు అయిన వ్యక్తి పట్ల సానుభూతి, ప్రేమ కలిగి ఉండటం, అతని అపరాధాన్ని క్షమార్హమని భావించడం సూత్రప్రాయంగా తప్పు మాత్రమే కాదు, దీని వల్ల స్వయంగా మన విశ్వసనీయత కూడా సందేహాస్పదమయిపోతుంది. కేవలం అతను మన బంధువని అతన్ని క్షమించివేయాలని మనం కోరితే దాని భావం, మన దృష్టిలో బంధుత్వపు సంబంధం దేవుని పట్ల విశ్వసనీయత కన్నా ఎంతో విలువయినది. ఆ విశ్వసనీయత ఆవశ్యకతలకు కూడా మనం విలువనిస్తున్నామన్నమాట. ఇంకా దైవం, ఆయన ధర్మం పట్ల గల మన ప్రేమ నిష్పక్షపాతమయింది కాదని, దేవుని ధిక్కారులతో మనం పెట్టుకున్న సంబంధాన్ని దైవం కూడా అంగీకరించాలని మనం కోరుతున్నామన్నమాట. ఇంకా మన బంధువునయితే ఎలాగయినా క్షమించివేయాలని, ఆ అపరాధం చేసిన ఇతర నేరస్థులను నరకంలో త్రోసివేసినా ఫర్వాలేదని మనమంటున్నామన్నమాట. ఇవన్నీ సరయిన విషయాలు కావు, చిత్తశుద్ధికీ, విశ్వసనీయతకీ వ్యతిరేకమయిన విషయాలు. దైవం, ఆయన ధర్మం పట్ల మన ప్రేమ పూర్తిగా నిష్పక్షపాతమయినదయి ఉండాలని, దైవానికి

సన్నిహితుడే మనకు సన్నిహితుడవ్వాలని, ఆయన శత్రువు మనకూ శత్రువు కావాలని కోరే విశ్వాసానికి ఇది పూర్తిగా విరుద్ధమయినది. అందువల్లనే అల్లాహ్, "బహుదైవారాధకుల కొరకు మన్నింపు ప్రార్థన చేయకండి" అని పురమాయించలేదు. దానికి ప్రతిగా, "వీరి క్షమాభిక్షకై ప్రార్థించడం మీకు శోభించదు"అనడం జరిగింది. అంటే మేము వారించినందుకు మీరు ఆగిపోతే అందులో ప్రత్యేకత ఏముంది? మీలో స్వయంగానే విశ్వసనీయతా స్పృహ ఎంతో బలోపేతమయి ఉండాలి. మా తిరుగు బాటుదారుని పట్ల సానుభూతి కలిగి ఉండటం, అతని అపరాధాన్ని క్షమార్హమని భావించడం శోభనీయం కాదని మీకు అనిపించాలి.

ఇక్కడ మరో విషయం కూడా అర్థం చేసుకోవాలి. దేవుని తిరుగుబాటుదారుల పట్ల సానుభూతి నిషిద్ధమవడం, ఆ సానుభూతి ధర్మసంబంధమయిన విషయాల్లో జోక్యం చేసుకునే సందర్భంలో మాత్రమే. కాని మానవీయ సానుభూతి, ప్రాపంచిక సంబంధాల్లో బంధుత్వపు అనురాగం, సహాయ సహకారాలు దయాదాక్షిణ్యాలు చూపడం – ఇవన్నీ నిషిద్ధం కావు. పైగా ఇవి అభిలషణీయమయినవి. బంధువు విశ్వాసి అయినా తిరస్కారి అయినా అతని ప్రాపంచిక హక్కులు తప్పక నెరవేర్చాలి. బాధాగ్రస్తుడయిన మనిషిని ఎట్టి పరిస్థితి లోనూ ఆదుకోవలసి ఉంటుంది. అగత్యపరునికి అన్ని వేళలా ఆదరువు కల్పించవలసి ఉంటుంది. వ్యాధిగ్రస్తుడు, క్షతగాత్రుల సహాయంలో ఎలాంటి లోపం రానివ్వరాదు. అనాథునికి వాత్సల్య హస్తం తప్పక అందించాలి. ఇలాంటి వ్యవహారాలన్నింటిలో ముస్లిములూ ముస్లిమేతరులన్న వివక్ష కనబరచడం ఎంత మాత్రం తగదు.

112. హజ్రత్ ఇబ్రాహీమ్, బహుదైవారాధకుడయిన తన తండ్రితో సంబంధాలు తెంచుకుంటూ పలికిన మాటల ప్రస్తావన ఇది. "సలాములు మీకు, నేను నా ప్రభువును వేడుకుంటాను మిమ్మల్ని క్షమించమని. ఆయన నా మీద ఎంతో దయగలవాడు." (మర్యమ్ :47). "నేను మీ కొరకు క్షమాభిక్షను తప్పక అర్థిస్తాను. నా అధీనంలో ఏమీ లేదు, మిమ్మల్ని దేవుని పట్టునుండి విడిపించు కోవడానికి." (ముమ్‌తహిన :4). ఈ వాగ్దానం మేరకే ఆయన తన తండ్రి కొరకు ప్రార్థించారు. "ఇక నా తండ్రిని మన్నించు, నిస్సందేహంగా అతను దారి తప్పిన వారిలోనివాడే, మానవులంతా లేపబడే ఆ రోజున నన్ను పరాభవంపాలు చెయ్యకు. ఆ రోజున ఏ ధనమూ, ఏ సంతానమూ ఎవరికీ ఉపకరించదు. తన దైవం సమక్షంలో, విద్రోహంలేని పరిశుద్ధ హృదయంతో హాజరయినవారే మోక్షాన్ని పొందగలరు." (అష్ షుఅరా: 86-89). స్వయంగా ఈ ప్రార్థన ఎంతో జాగ్రత్తగా కూర్చిన పదజాలంతో, మరెంతో జాగ్రత్త ధ్వనించే స్వరంలో ఉంది. కాని ఆ తరువాత, హజ్రత్ ఇబ్రాహీమ్ దృష్టి మరో సత్యం వైపునకు మరలింది. తాను ఎవరి కొరకు ప్రార్థిస్తున్నాడో అతను విచ్చలవిడిగా దైవధిక్కారానికి పాల్పడేవాడు, దైవ ధర్మం పట్ల తీవ్ర వైషమ్యంగలవాడు. ఇది గుర్తుకు రాగానే ఆయన ఆ ప్రార్థననూ మానుకున్నారు. ఒక నిజమయిన విశ్వాసిలా, ఒక విద్రోహి పట్ల సానుభూతి తెలుపడానికి స్పష్టంగా నిరాకరించారు. ఆ విద్రోహి తన తండ్రి అయినప్పటికీ, ఒకప్పుడు తనను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పోషించిన వాడయినప్పటికీ ఆయన ధోరణి మారలేదు.

113. మూలంలో أَوَّاهٌ **'అవ్వాహున్'** حَلِيمٌ **'హలీమున్'** అనే పదాలు ప్రయోగించబడ్డాయి. అవ్వాహున్ అంటే దుఃఖంతో బాగా హాహాకారాలు చేసేవాడు, రోదించేవాడు, భయపడేవాడు, నిస్పృహ చెందేవాడు అని అర్థం. హలీమ్ అంటే తన స్థితిపైన అదుపుగల వ్యక్తి అని అర్థం. కోపంలో, శత్రుత్వంలో, వ్యతిరేకతలో తన్ను తాను మరచి వ్యవహరించనివాడు; ప్రేమలోనయినా, స్నేహం, సత్సంబంధాలలోనయినా సంతులనా పరిధిని దాటని నిగ్రహం గలవాడు. ఈ రెండు పదాలు ఇక్కడ రెండు విధాల అర్థాలనిస్తున్నాయి. హజ్రత్ ఇబ్రాహీమ్(అ) తన తండ్రి మన్నింపు కొరకు ప్రార్థించడానికి కారణం ఆయన చాలా ఆర్ద్రహృదయుడు; తన తండ్రి నరక సమిధ అవుతాడన్న ఊహతోనే కంపించిపోయేవారు. ఆయన సహనశీలుడు కూడా. ఇస్లామ్‌కు వ్యతిరేకంగా,

وَمَا كَانَ اللّٰهُ لِيُضِلَّ قَوْمًا بَعْدَ اِذْ هَدٰىهُمْ حَتّٰى يُبَيِّنَ لَهُمْ مَّا يَتَّقُوْنَ ؕ اِنَّ اللّٰهَ بِكُلِّ شَىْءٍ
عَلِيْمٌ ۝ اِنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ يُحْىٖ وَيُمِيْتُ ؕ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِىٍّ
وَّلَا نَصِيْرٍ ۝ لَقَدْ تَّابَ اللّٰهُ عَلَى النَّبِىِّ وَالْمُهٰجِرِيْنَ وَالْاَنْصَارِ الَّذِيْنَ اتَّبَعُوْهُ فِىْ سَاعَةِ الْعُسْرَةِ
مِنْۢ بَعْدِ مَا كَادَ يَزِيْغُ قُلُوْبُ فَرِيْقٍ مِّنْهُمْ ثُمَّ تَابَ عَلَيْهِمْ ؕ اِنَّهٗ بِهِمْ رَءُوْفٌ رَّحِيْمٌ ۝

115 – 116 జనులకు సన్మార్గం చూపిన తరువాత వారు ఏ ఏ విషయాలకు దూరంగా మెలగాలో వారికి అతి స్పష్టంగా తెలియపరచనంతవరకు[114] తిరిగి వారిని అపమార్గంపాలు చెయ్యడం అల్లాహ్ విధానం కాదు. నిజానికి అల్లాహ్‌కు సమస్త విషయాలు బాగా తెలుసు. ఇదీ వాస్తవమే, భూమీ ఆకాశాల పరిపాలనా వ్యవస్థ అంతా అల్లాహ్ అధీనంలోనే ఉంది, జీవన్మరణాలూ ఆయనకే హస్తగతమయి ఉన్నాయి, ఆయన్నుండి మిమ్మల్ని కాపాడేవాడు మరో సంరక్షకుడూ సహాయకుడూ ఎవడూ లేడు.

117 – 118 అల్లాహ్ మన్నించాడు, ప్రవక్తను, అతి కష్టకాలంలో ప్రవక్తకు తోడు నిలిచిన ముహాజిర్లను, అన్సారుల్నీ.[115] వీరిలో కొందరి హృదయాలు వక్రతవైపునకు మొగ్గుచూపినప్పటికీ[116] (వారు ఈ వక్రతను అనుసరించక ప్రవక్తకు తోడ్పాటు అందజేసినందుకు) అల్లాహ్ వారినీ క్షమించి వేశాడు;[117] వీరి పట్ల ఆయన వాత్సల్యపూర్వకంగా దయాభరితంగా వ్యవహరిస్తాడనడంలో సందేహం లేదు.

అవరోధంగా తన తండ్రి తనపైన ఎన్ని దౌర్జన్యాలు చేసినా, ఎన్ని బాధలు పెట్టినా అతని కొరకు ఆయన నోరు సద్భావనా వచనాలనే పలికింది. అయితే తన తండ్రి దేవుని శత్రువని గమనించి అతనితో తనకు సంబంధం లేదని ప్రకటించారు. – ఎందుకంటే ఆయన దేవునికి భయపడేవారు, ఎవరి ప్రేమలోనూ పడి అవధులు అతిక్రమించేవారు కారు.

114. అంటే జనులు ఏ ఆలోచనలు, ఏ ఆచరణలు, ఏ విధానాలకు దూరంగా మెలగాలో అల్లాహ్ తొలుత తెలుపుతాడు. ఆ తరువాత వారు మానుకోకపోతే, తప్పుడు ఆలోచనలకే తప్పుడు పనులకే పట్టుబడితే, అల్లాహ్ కూడా మార్గం చూపడం విరమించుకుంటాడు. వారు పోదలచుకున్న చెడు దారిలోనే వారిని త్రోసివేస్తాడు.

ఈ నిర్దేశన ఒక సామాన్య నియమాన్ని తెలుపుతుంది. సన్మార్గం చూపడమయినా అపమార్గాన వదలివేయడ మయినా దైవం తన చర్యగా పేర్కొన్న దివ్యఖుర్‌ఆన్‌లోని సందర్భాలను దీని ద్వారా చక్కగా అర్థం చేసుకోవడం సాధ్యమవుతుంది. దైవం సన్మార్గం చూపడమంటే తన ప్రవక్తలు, గ్రంథాల ద్వారా సరయిన ఆలోచనా విధానం, ఆచరణా రీతులు ప్రజల ముందు విశదంగా తెలుపడ మన్నమాట. అప్పుడు ఆ విధానాన్ని తామయి అనుసరించడానికి సన్నద్ధులయిన వారికి దాని సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. దైవం అపమార్గాన వదలివేయడమంటే, తాను చూపిన సరయిన ఆలోచన, ఆచరణా విధానాలకు వ్యతిరేకంగానే ఎవరయినా నడవాలని పట్టు పట్టినట్ల యితే, సన్మార్గాన్ని అనుసరించడానికి ఇష్టపడకపోతే, అలాంటి వారిని బలవంతాన సన్మార్గ ద్రష్టలుగా, సన్మార్గగాములుగా మార్చడు. వారు ఎటు పోదలిస్తే ఆ వైపునే పోయే బుద్ధినిస్తాడు.

ఈ ప్రత్యేక సందేశ క్రమంలో ఈ విషయాన్ని ప్రస్తావించే ఔచిత్యం ఏమిటో అర్థం చేసుకోడానికి దీనికి ముందు

وَّعَلَى الثَّلٰثَةِ الَّذِيْنَ خُلِّفُوْا ؕ حَتّٰٓى اِذَا ضَاقَتْ عَلَيْهِمُ الْاَرْضُ
بِمَا رَحُبَتْ وَضَاقَتْ عَلَيْهِمْ اَنْفُسُهُمْ وَظَنُّوْٓا اَنْ لَّا مَلْجَاَ مِنَ اللّٰهِ
اِلَّآ اِلَيْهِ ؕ ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوْبُوْا ؕ اِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ﴿١١٨﴾ ع ١٤

లోగడ ఎవరి వ్యవహారాన్ని అనిశ్చితంగా వదలివేయడం జరిగిందో ఆ ముగ్గురిని కూడా ఆయన క్షమించాడు.[118] నేల దాని విరివిడితోపాటు వారి కొరకు ఇరుకయిపోయింది; వారి ప్రాణాలూ వారికి భారమయిపోయాయి, అల్లాహ్ పట్టు నుండి కాపాడే ఆశ్రయం, స్వయంగా అల్లాహ్ కారుణ్యచ్ఛాయ తప్ప మరేదీ లేదని వారు తెలుసుకున్నారు. అప్పుడు అల్లాహ్ వారి వైపునకు దయతో మరిలాడు, వారున్నూ తన వైపునకు మరలి రావాలని. నిస్సందేహంగా ఆయన అమిత క్షమాశీలి, దయానిధి.[119] ع 14

ప్రసంగాన్నీ తరువాతి ప్రసంగాన్నీ గమనించవలసి ఉంటుంది. ఇది ఒక విధమయిన హెచ్చరిక– అత్యంత సముచిత రీతిలో వెనుకటి ప్రసంగానికి ముగింపుగా పరిగణించ సాధ్యమవుతుంది; అలాగే ముందు వస్తున్న సందేశానికి భూమిక కూడా కావచ్చు.

115. అంటే తబూక్ పోరాటం సందర్భంలో ప్రవక్త మహనీయులు (స), ఆయన సహచరుల వల్ల జరిగిన చిన్న చిన్న పొరపాట్లనన్నింటినీ, వారి ఉన్నత సేవల దృష్ట్యా అల్లాహ్ మన్నించివేశాడు. ప్రవక్త మహనీయుల వల్ల జరిగిన పొరపాటు ప్రస్తావన 43వ ఆయత్‌లో వచ్చింది. అది, తమకు వీలున్నప్పటికీ పోరాటానికి పోకుండా కూర్చుండిపోవాలని అనుమతి కోరిన వారికెల్లా ఆయన అనుమతినివ్వడం.

116. అంటే కొందరు ఎంతో సచ్ఛీలురయిన సహచరులు కూడా కఠిన సమయాన యుద్ధంలో పాల్గొనడానికి ఎంతో కొంత వెనుకాడసాగారు. కాని వారి హృదయాల్లో విశ్వాస దీపం జ్వలిస్తూ ఉన్నందువల్లనూ వారు హృదయ పూర్వకంగా సత్యధర్మం పట్ల ప్రేమగల వారయినందు వల్లనూ చివరికి వారు తమ ఈ బలహీనతను అధిగమించగలిగారు.

117. అంటే వారి హృదయాలు వక్రత వైపునకు ఎందుకు మొగ్గు చూపాయన్న విషయంలో అల్లాహ్ వారిని ఇప్పుడు ప్రశ్నించబోవటం లేదన్న మాట. ఎందుకంటే, మనిషి తాను స్వయంగా సంస్కరించుకున్న తన బలహీనత పట్ల అల్లాహ్ అతన్ని పట్టుకోడు.

118. ప్రవక్త మహనీయులు (స) తబూక్ నుండి మదీనాకు తిరిగి విచ్చేసినప్పుడు వెనుక ఉండిపోయిన వారు తమ చర్యకు సమాధానాలు చెప్పుకోవడానికి హాజరయ్యారు. వారిలో 80 మందికి పైగా ద్వంద్వనీతి పరులున్నారు. ముగ్గురు నిజ విశ్వాసులూ ఉన్నారు. కపటులు అబద్ధపు సాకులు చెబుతూ వచ్చారు. ప్రవక్తశ్రీ(స) వారి సమాధానాలను స్వీకరిస్తూ పోయారు. కడకు ఆ ముగ్గురు విశ్వాసుల వంతు వచ్చింది. వారు నేరుగా తమ అపరాధాన్ని ఒప్పుకున్నారు. ప్రవక్త మహనీయులు ఈ ముగ్గురి వ్యవహారానికి తీర్పు చెప్పడం వాయిదా వేశారు. సాధారణ ముస్లిములందరికీ, దైవాదేశం రానంతవరకు వారితో ఎలాంటి సామాజిక సంబంధాలు పెట్టుకోరాదని ఆదేశమిచ్చారు. ఈ వ్యవహారానికి తీర్పుగానే ఈ ఆయత్ అవతరించింది. (ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. ఈ ముగ్గురి వ్యవహారం, మరో ఏడుగురి వ్యవహారానికీ భిన్నమయింది. వారి ప్రస్తావన పాదసూచి 99లో వచ్చింది. వారు తమ విచారణ జరగక మునుపే స్వయంగా తమ్ముతాము శిక్షించుకున్నారు.)

119. వీరు ముగ్గురు, కఅబ్ బిన్ మాలిక్, హిలాల్ బిన్ ఉమయ్య, మురార బిన్ రుబై అనే సహచరులు (ర).

మేము పైన పేర్కొన్నట్లు వీరు ముగ్గురూ నిజమయిన విశ్వాసులు. ఇంతకు పూర్వం తమ చిత్తశుద్ధిని అనేకమార్లు నిరూపించుకున్న వారు. ఎన్నో త్యాగాలు సమర్పించు కున్నవారు. చివరి ఇద్దరయితే బద్ర్ యుద్ధంలో పాల్గొన్న యోధులు, వీరి విశ్వాస సత్యత ప్రతి సంశయానికీ అతీత మయింది. తొలి మహనీయుడు బద్ర్‌లో పాల్గొనక పోయినా బద్ర్ తరువాత ప్రతి 'గజ్‌వా'లోనూ ప్రవక్త మహనీయులకు తోడుగా ఉన్నారు. ఈ సేవలు అందించి ఉన్నప్పటికీ ఆ సున్నిత సందర్భంలో, యుద్ధంలో పాల్గొనగల ప్రతి విశ్వాసి పోరుకు బయల్దేరాలన్న ఆదేశం ఇచ్చినప్పుడు, ఈ మహనీయులు చూపిన అలసత్వం, దైవం చేత గట్టిపట్టుకు కారణమయింది. ప్రవక్త మహ నీయులు (స) తబూక్ నుండి తిరిగి వచ్చి, ముస్లిము లెవ్వరూ ఆ ముగ్గురితో మాట్లాడనూ రాదు, సలామ్ చెయ్యనూ రాదని ఆదేశమిచ్చారు. 40 రోజుల తరువాత వారి భార్యల్ని కూడా వారితో వేరుగా ఉండమని ఆదేశ మివ్వడం జరిగింది. యదార్థానికి, మదీనా పవిత్ర నగరంలో వీరి స్థితి ఈ ఆయత్‌లో చిత్రించిన విధంగానే రూపొందింది. చివరికి వీరి సామాజిక బహిష్కరణ జరిగి 50 రోజులు గడిచిన తరువాత క్షమాపణకు సంబంధిం చిన ఈ ఆదేశం అవతరించింది.

ఈ ముగ్గురు మహనీయులలో హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ తన వృత్తాంతాన్ని చాలా వివరంగా ఉల్లేఖించారు. అది అత్యంత గుణపాఠం గరిపేదిగా ఉంది. తన వృద్ధాప్యం కాలంలో, తాను చూపు కోల్పోయినప్పుడు ఆయన తన చేయి పట్టుకుని నడిపే తన తనయుడు అబ్దుల్లాహ్‌తో ఈ గాధ స్వయంగా చెప్పుకున్నారు:

> *"తబూక్ పోరాటానికి సన్నాహాలు జరుగుతున్నప్పుడు ప్రవక్త మహనీయులు (స) ముస్లిములను పోరులో పాల్గొనేందుకు విజ్ఞప్తి చేసిన ప్రతిసారీ నేను బయల్దేరే సన్నాహాలు చేయాలని సంకల్పించుకునేవాడిని. కాని తిరిగి వచ్చి అలసత్వానికి గురయ్యేవాణ్ణి; 'ఇప్పుడే తొందరేమిటి, బయల్దేరే సమయం వస్తే తయారవ డానికి ఎంత సమయం పడుతుంది?' అనుకునేవాణ్ణి. ఇదే విధంగా సమయం దాటుతూ పోయింది. కడకు సైన్యం బయల్దేరే సమయం రానే వచ్చింది; కాని నేను సిద్ధంగా లేను. 'సైన్యం బయల్దేరనీ, నేనొక రోజు తరువాత బయల్దేరినా దారిలోనే దాన్ని కలుసు కుంటాను' అనుకున్నాను. తిరిగి అదే అలసత్వం ఆవహించింది. చివరికి సమయమంతా దాటి పోయింది.*
>
> *ఆ కాలంలో నేను మదీనా పవిత్ర నగరిలో ఉండగా నా ఆంతర్యం బాధతో అమితంగా కుమిలిపోయేది. నాతో పాటు వెనక ఉండి పోయిన వారు కపట ముస్లిములు లేదా అతి వృద్ధులు లేదా మరీ అశక్తు లయిన వారు, అంగ వైకల్యంగలవారు తప్ప మరెవరూ కారు.*
>
> *ప్రవక్త మహనీయులు తబూక్ నుండి తిరిగి వచ్చి నప్పుడు తన సంప్రదాయాన్ననుసరించి ఆయన ముందుగా మస్జిద్‌కు వచ్చి రెండు రక'తుల నమాజ్ చేశారు. తరువాత జనులను కలసుకోవడానికి కూర్చున్నారు. ఆ సమావేశంలో ద్వంద్వ స్వభావులు వచ్చి తమ సాకులు పెద్ద పెద్ద ప్రమాణాలతో జత చేసి ముందుంచనారంభించారు. వీరు 80 మందికి మించే ఉన్నారు. ప్రవక్తశ్రీ(స) వారిలో ఒక్కొక్కరి కాల్పనిక గాధలు విన్నారు. వారి బాహ్య కారణాలు స్వీకరించారు. వారి ఆంతర్యాన్ని దైవానికి వదిలేసి 'దైవం మిమ్మల్ని మన్నించుగాక' అంటూ పోయారు. తరువాత నా వంతు వచ్చింది. నేను ముందుకు వచ్చి సలామ్ చేశాను. ఆయన నా వైపు చూసి మంద హాసంతో, "విచ్చేయండి, తమకు వచ్చిన అవాంతర మేమిటో?" అన్నారు. నేను ఇలా విన్నవించు కున్నాను, "దైవం సాక్షి, నేను ప్రపంచంలోని వారెవరి ఎదుటనయినా ఇలా హాజరయి ఉంటే ఏదో ఒక మాట కల్పించి తప్పక తప్పించుకునేవాణ్ణి, అతన్ని సంతోషపెట్టేందుకు ప్రయత్నించేవాణ్ణి. మాటలు*

నేనూ కల్పించగలను. ప్రస్తుతం ఏదయినా అబద్ధపు సాకు చెప్పి నేను తప్పించుకున్నా అల్లాహ్ తప్పక మీకు నా మీద కోపం కలుగజేస్తాడు. మీ విషయంలో నాకున్న దృఢ విశ్వాసం ఇది. అయితే నిజం చెప్పివేస్తే మీరు కోపగించుకున్నా, నా మన్నింపునకు అల్లాహ్ ఏదయినా మార్గం చూపుతాడని నాకు నమ్మకముంది. వాస్తవానికి నాకు చెప్పుకోదగ్గ సాకు ఏదీ లేదు. నేను పోరాటంలో పాల్గొనేందుకు అన్నీ అనుకూలంగానే ఉన్నాయి." దానికి ప్రవక్త మహనీయులు (స), "ఈ వ్యక్తి ఒక్కడు నిజం చెప్పాడు. సరె, అల్లాహ్ నీ విషయంలో ఏదో నిర్ణయించే వరకు నిరీక్షించు" అని సెలవిచ్చారు. నేను లేచి మా తెగవారిలోకి వెళ్లి కూర్చున్నాను. అక్కడ అందరూ నా వెంట పడ్డారు. అందరూ నన్ను నిందించసాగారు, అక్కడ ఏదయినా సాకు ఎందుకు చెప్పలేదని. ఆ మాటలు విని నా మనసు కూడా కాస్త అటు మొగ్గసాగింది. మళ్లీ వెళ్లి ఏదయినా సాకు చెబుదామా అనుకోసాగాను. కాని మరో ఇద్దరు సత్పురుషులు (మురార బిన్ రుబై, హిలాల్ బిన్ ఉమయ్యా) కూడా నేను పలికిన సత్య వాక్కునే పలికారని తెలుసుకున్న తరువాత నాకు తృప్తి కలిగింది. నేను నా సత్యత మీద స్థిరంగా నిలబడ్డాను.

"ఆ తరువాత ప్రవక్త మహనీయులు (స) ప్రకటన చేయించారు. మా ముగ్గురితో ఎవరూ మాట్లాడ రాదని. మిగతా ఇద్దరయితే ఇంటనే కూర్చుండి పోయారు. నేను మటుకు బయటికి వచ్చేవాణ్ణి, జమాఅత్‌తోపాటు నమాజ్ చేసే వాణ్ణి, బజారులో తిరిగేవాణ్ణి, కాని నాతో ఎవరూ మాట్లాడేవారుకారు. ఈ ప్రదేశం పూర్తిగా మారి పోయినట్లు అనిపించ సాగింది. నేను అపరిచితుణ్ణిగా, బస్తీలో నన్నెరిగిన వాడు ఎవడూ లేనట్టుగా తోచసాగింది. మస్జిద్‌కు నమాజ్ కోసం వెళ్ళేవాణ్ణి, ప్రవక్త శ్రేష్ఠులకు సలామ్ చేసే వాణ్ణి, ప్రతిసలామ్‌కు ఆయన పెదాలయినా కదలుతాయేమోనని నిరీక్షిస్తూనే ఉండిపోయే వాణ్ణి. నమాజ్ చేసుకునేటప్పుడు కొనచూపుతో ప్రవక్తశ్రీని చూసేవాణ్ణి ఆయన నా వైపు ఏమయినా చూస్తున్నా రేమో అన్న ఆశతో. ఆయనేమో నేను నమాజ్ చేస్తున్నంత సేపు నా వైపు చూస్తూ ఉండేవారు. తిరిగి సలామ్‌తో ముగించగానే నా వైపు నుండి చూపు త్రిప్పుకునేవారు.

"ఒక రోజున నేను చాలా వ్యాకులపడి నా పిన తండ్రి కొడుకు, చిన్ననాటి మిత్రుడు అబూ కతాదా వద్దకు వెళ్లాను. అతని తోట గోడనెక్కి సలామ్ చేశాను. కాని ఆ పెద్ద మనిషి నా సలామ్‌కు సమాధానం కూడా పలకలేదు. అప్పుడు నేను, "అబూ కతాదా, దైవం మీద ఒట్టుపెడుతున్నాను, చెప్పు, నేను దైవాన్నీ దైవ ప్రవక్తను ప్రేమించేవాణ్ణి కానా?" అని ప్రాధేయపడ్డాను. అతను మౌనం వహించాడు. నేను రెట్టించాను. మౌనమే ఆయన సమాధానమయింది. మూడవ మారు నేను తిరిగి ఒట్టుపెట్టి అదే ప్రశ్న వేశాను. అప్పుడు అతను కేవలం, "దైవం, దైవప్రవక్తకు బాగా తెలుసు" అని మాత్రమే పలికాడు. దానికి నాకు కన్నీరు ఆగలేదు, నేను గోడదిగి వచ్చేశాను.

"ఆ రోజుల్లోనే ఒకసారి నేను బజారులో పడి నడుస్తు న్నాను. సిరియాకు చెందిన నిబ్బీయులలోని ఒక వ్యక్తి నాకు ఎదురయ్యాడు. అతను గస్సాన్ ప్రభువు ఉత్తరం ఒకటి పట్టుబట్టలో చుట్టి ఉన్నది అందజేశాడు. దాన్ని తీసి చదివాను. అందులో ఇలా ఉంది: "మీ అయ్య వారు మిమ్మల్ని హింసిస్తున్నారని మాకు తెలిసింది. మీరు నీచులయిన వారేమీ కారు. మిమ్మల్ని వ్యర్థ పరచడం కూడా తగినది కాదు. మా వద్దకు విచ్చే యండి. మేము మీకు తగిన విలువ, స్థానమిస్తాము." ఇదో మరో విపత్తు వచ్చి పడిందని అనుకున్నాను. అప్పుడే ఆ పత్రాన్ని పొయ్యిలో పడవేశాను.

"నలభయి రోజులు ఇదే స్థితిలో గడిచాయి. ప్రవక్త మహనీయుని వద్ద నుండి కార్యకర్త, "భార్యకు వేరుగా ఉండాలి" అనే ఆదేశం తీసుకువచ్చాడు. 'తలాక్

ఇవ్వాలా?' అని అడిగాను. దానికి 'అవసరం లేదు, వేరుగా ఉంటేచాలు' అని సమాధానం వచ్చింది. తదనుగుణంగా నేను మా ఆవిడను, "మీ పుట్టింటికి వెళ్ళిపో, అల్లాహ్ ఈ వ్యవహారంలో తీర్పు వచ్చే వరకు నిరీక్షించు" అని కోరాను.

"యాభయివ రోజున ఉదయం నమాజ్ తరువాత నేను మా ఇంటి కప్పు పైన కూర్చుని ఉన్నాను. నాకు జీవితం పట్ల విరక్తి కలుగుతోంది. అకస్మాత్తుగా ఒక వ్యక్తి కేక వేశాడు. "శుభాకాంక్షలు, కఅబ్ బిన్ మాలిక్!" నేను ఈ మాటలు వినగానే సజ్దాలో పడిపోయాను. నాకు క్షమాభిక్ష ప్రాప్తమయిందని తెలిసిపోయింది. జనం గుంపులు గుంపులుగా పరుగెత్తుకు రాసాగారు. ప్రతి ఒక్కడు ఇతరుని కన్నా ముందు వచ్చి నన్ను అభినందిస్తున్నాడు – నీ తౌబా స్వీకృతి పొందింది అని. నేను లేచి నేరుగా ప్రవక్త మస్జిద్‌కు బయల్దేరాను. అక్కడ ప్రవక్త మహనీయుని ముఖారవిందం ఆనందంతో నిగనిగలాడుతోంది. నేను సలామ్ చేయగా, "శుభం, నీకు శుభం, ఈ దినం నీ జీవితంలో అత్యుత్తమమయింది" అని బదులిచ్చారు. నేను, "ఈ క్షమాభిక్ష ప్రవక్తశ్రీ ఇచ్చిందా లేక దైవం తరఫునా?" అని అడిగాను. "దైవం తరఫునే" అని నుడివి, ఈ ఆయత్‌లు వినిపించారు. "దైవప్రవక్తా, నా పశ్చాత్తాపంలో, నా సర్వసంపద దైవ మార్గంలో దానం చెయ్యడం కూడా చేరి ఉంది" అని విన్నవించుకున్నాను. "కొంత ఉండనివ్వు అది నీకే మేలు" అని సెలవిచ్చారు. నేను ఈ ఆదేశానుసారం నా ఖైబరు వాటాను ఉంచుకుని మిగతా అంతా దానం చేసివేశాను. ఆ తరువాత నేను దైవం సమక్షంలో "ఏ సత్యం పలికిన దానికి ఫలితంగా అల్లాహ్ నాకు ఈ క్షమాభిక్ష ప్రసాదించాడో దాన్ని జీవితాంతం నిలకడగా పాటిస్తా"నని ప్రమాణం చేసుకున్నాను. కనుక నేటి వరకు నేను తెలిసీ ఏ మాటా వాస్తవానికి భిన్నంగా పలుకలేదు. ఇక ముందు కూడా దైవం నన్ను ఇలా చేయకుండా కాపాడతాడని ఆశిస్తున్నాను."

ఈ గాధలో అనేక గుణపాఠాలున్నాయి. అవి ప్రతి విశ్వాసికి మనోగతమయి ఉండటం అవసరం: మొట్టమొదటి విషయం, ఇస్లామ్ తిరస్కారాల మధ్య సంఘర్షణా వ్యవహారం ఎంత ప్రముఖమయిందో, ఎంత సున్నిత మయిందో తెలుస్తోంది. ఈ సంఘర్షణలో తిరస్కారానికి తోడివ్వడం అన్నది అలా ఉంచి, ఇస్లామ్‌కు తోడుగా నిలువడంలో లోపం కనబరచడం వల్ల ఒక వ్యక్తి జీవితాంతం చేసిన ఆరాధనా విశేషాలు, ధార్మిక నిష్ఠాపరత్వపు విధానాలు ప్రమాదానికి గురవుతాయి. అదీ దుష్ట సంకల్పంతో కాదు, సత్సంకల్పంతోనే; ఇంకా జీవితమంతా కాదు, కేవలం ఒకే ఒక సందర్భంలో; అశ్రద్ధ కనబరచినందుకు, చివరికి బద్ర్, ఉహుద్, అహ్జాబ్, హునైన్ లాంటి మహత్పూర్వకమయిన కఠిన పోరాటాల్లోనూ ప్రాణాలను ఖాతరు చేయని యోధులు, విశ్వాసం రీత్యా, చిత్తశుద్ధి దృష్ట్యా ఏ మాత్రం అనుమానింప శక్యం కాని ఉన్నతశ్రేణి వారు కూడా ఈ పట్టు నుండి తప్పించుకోలేరు.

దీనికన్నా ఏ మాత్రం తీసిపోని రెండవ విషయం, విధి నిర్వహణలో అలసత్వం చూపడం సాధారణమయిన విషయంకాదు. అలసత్వంలోనే మనిషి తరచూ ఏదయినా తప్పిదానికి పాల్పడతాడు. అది మహాపరాధాలలో పరిగణించబడుతుంది. అయితే అతను ఆ తప్పు ఏదో దుష్ట సంకల్పంతో చేయలేదనే విషయం అతన్ని పట్టు నుండి తప్పించజాలదు.

ఈ గాధ దైవ సందేశహరుల నాయకత్వంలో తయారయిన సమాజంలోని ప్రత్యేకతను, ఆ సమాజంలో క్రియాశీలమయి ఉన్న స్ఫూర్తిని మనముందు ఎంతో భవ్యంగా చిత్రీకరిస్తుంది. ఒక వైపున ద్వంద్వ స్వభావులున్నారు, వారి విద్రోహక చర్యలు అందరికీ తెలిసినవే. కాని వారి బాహ్యాపరమయిన సాకుల్ని విని వారిని మన్నించి వేయడం జరుగుతుంది. ఎందుకంటే వారి నుండి

చిత్తశుద్ధిని ఎన్నడూ ఆశించడం జరగలేదు, ఇప్పుడు అది కొరవడిందన్న నింద కూడా లేదు. రెండవ వైపున అనుభవపూర్వకంగా సఫలుడయిన విశ్వాసి ఉన్నాడు. అతని ప్రాణధార, సన్నద్ధత పట్ల అనుమానం కలిగే ఆస్కారం కూడా లేదు. అతను అసత్యపు సాకుల్నీ కల్పించడు. స్పష్టంగా తన తప్పును ఒప్పుకుంటాడు. కాని అతని మీద ఆగ్రహ వర్షం కురుస్తుంది. అది, అతను విశ్వాసి అవడంలో అనుమానం వచ్చి కాదు; అతను విశ్వాసి అయినప్పటికీ ద్వంద్వ స్వభావులు చేయతగిన పని ఎందుకు చేశాడని! భావమేమిటంటే, భూసారమంటే నీవే కదా, నీ వల్లనూ సారం ప్రాప్తంకాకపోతే ఇక సారం ఎక్కడి నుండి లభిస్తుంది?

చిత్రమేమిటంటే, నాయకుడు ఎంత హుందాగా శిక్షిస్తాడో, అనుయాయుడు ఎంత హుందాగా ఆ శిక్షను అనుభవిస్తాడో, మొత్తం సామూహిక వ్యవస్థ ఆ శిక్షను ఎంత హుందాగా అమలు జరుపుతుందో – వీటిలోని ప్రతి కోణం అనన్యమయింది. ఎవరిని అధికంగా ప్రశంసించాలో చాలా కష్టమయిపోతుంది. నాయకుడు ఎంతో కఠినమయిన శిక్ష విధిస్తున్నాడు. ఆగ్రహంతోనూ కాదు, విద్వేషంతోనూ కాదు. ప్రగాఢ ప్రేమతో. తండ్రిలా, మండే చూపుల మూలనుండి ఒక సందేశం వినిపిస్తూ ఉంటుంది, నీ పట్ల వైరం లేదు; నీ అపరాధానికి, నీ కోసమే మనసు బాధపడుతోంది. నీ సంస్కరణ జరిగితే గుండె నిన్ను ఆలింగనం చేసుకోడానికి ఆత్రుతపడుతోంది. అనుయాయి కఠిన శిక్షకు విలవిల్లాడుతున్నాడు. కాని అతని అడుగు అనుసరణామార్గం నుండి క్షణమయినా తప్పడం కాదుగదా, అతనిలో గర్వం ఏ కోశానా కానరాదు. అజ్ఞానపు ఆత్మాభిమానాల జ్వాల జనించడం కాదు, బహిరంగంగా పొగరు చూపించడం కాదు, తన ప్రియమయిన నాయకునికి వ్యతిరేకంగా అక్షర మాత్రంగానూ నిందా భావం జనించనివ్వకపోవడమూ కాదు, అతని ఆంతర్యం తన నాయకుని ప్రేమతో మరింతగా నిండిపోయింది. ఈ యాభయి రోజుల శిక్షాకాలం అతని కళ్ళు అన్నింటి కన్నా అధికంగా ఆత్రంతో అన్వేషించింది, తన నాయకుని కళ్ళల్లో ప్రేమపూర్వకమయిన అభిమానం ఓ మూల తన కోసం మిగిలి ఉందా లేదా అన్న దానినే. అదే అతని ఆశలకు అంతిమ ఆధారం. అతను ఒక కరవు బాధితుడయిన రైతు లాంటివాడు. అతని ఆశల సంపద అంతా కేవలం ఆకాశపుటంచున దర్శనమిచ్చే ఒక మేఘం తునక. పోతే అప్పటి సమాజాన్ని చూస్తే మరీ అబ్బురమనిపిస్తుంది. దాని క్రమశిక్షణ, సంస్కారవంతమయిన దాని నైతిక భావన చూసి మనిషి ఆశ్చర్యచకితుడవుతాడు. ఎంత గట్టి క్రమశిక్షణ! అటు నాయకుడి నోట బహిష్కరణ ఆదేశం వెలువడగానే ఇటు సంఘమంతా ఏకమయి అపరాధి నుండి చూపు మరల్చుకుంది. అందరి ముందేకాదు, ఏకాంతంలోనూ అత్యంత సమీప బంధువు, అత్యంత ఆప్తమిత్రుడు కూడా కలసి మాట్లాడడు. భార్య కూడా దూరమయిపోతుంది. దేవుని మీద ఒట్టు వేసి అడుగుతాడు, 'నా చిత్తశుద్ధిపట్ల మీకు అనుమానం లేదుగదా' అని. కాని జీవితాంతం అతన్ని శుద్ధ చిత్తుడని ఎరిగిన వారు కూడా, 'మమ్మల్ని కాదు, దైవమూ దైవ ప్రవక్తను అడిగి నీ చిత్తశుద్ధికి ప్రమాణ పత్రం తెచ్చుకో' అని ఖరాఖండిగా చెప్పి వేస్తారు. మరో వైపు ఎంతో ఉన్నత పరిశుద్ధ నైతికతా ప్రదర్శన కనిపిస్తుంది. ఒక వ్యక్తి ఏదో కారణంగా కాస్త సామాజిక స్థాయిని తప్పిపోతే అతన్ని పీక్కుతినడానికి, చీల్చి చెండాడడానికి ఏదయినా దుష్ట వర్గం ముందుకు ఉరకదు. ఈ శిక్షాగ్రహ కాలమంతా సంఘంలో ఒక్కొక్క వ్యక్తి తమ శిక్షితుడయిన సోదరుని బాధపట్ల దుఃఖితుడయి ఉంటాడు. అతన్ని తిరిగి అక్కున చేర్చుకోడానికి ఆత్రంగా ఎదురుచూస్తూ ఉంటాడు. మన్నింపు ప్రకటన వినగానే జనం పరుగులు తీసి వస్తారు– తొందరగా వెళ్లి అతన్ని కలుసుకోవాలని, శుభవార్త నివ్వాలని ఉవ్విళ్లూరుతుంటారు. ఖుర్‌ఆన్ ప్రపంచంలో స్థాపించదలచిన సత్సమాజానికి ఇదీ ఆదర్శం.

ఈ పూర్వరంగంలో మన చర్చలోని ఈ ఆయత్‌ని పరిశీలిస్తే ఒక విషయం తేటతెల్లమవుతుంది. ఈ మహా

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَكُوْنُوْا مَعَ الصّٰدِقِيْنَ ﴿١١٩﴾ مَا كَانَ لِاَهْلِ الْمَدِيْنَةِ وَمَنْ
حَوْلَهُمْ مِّنَ الْاَعْرَابِ اَنْ يَّتَخَلَّفُوْا عَنْ رَّسُوْلِ اللّٰهِ وَلَا يَرْغَبُوْا بِاَنْفُسِهِمْ عَنْ نَّفْسِهٖ ؕ
ذٰلِكَ بِاَنَّهُمْ لَا يُصِيْبُهُمْ ظَمَاٌ وَّلَا نَصَبٌ وَّلَا مَخْمَصَةٌ فِيْ سَبِيْلِ اللّٰهِ وَلَا يَطَـُٔوْنَ
مَوْطِئًا يَّغِيْظُ الْكُفَّارَ وَلَا يَنَالُوْنَ مِنْ عَدُوٍّ نَّيْلًا اِلَّا كُتِبَ لَهُمْ بِهٖ عَمَلٌ
صَالِحٌ ؕ اِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ﴿١٢٠﴾ وَلَا يُنْفِقُوْنَ نَفَقَةً صَغِيْرَةً وَّلَا
كَبِيْرَةً وَّلَا يَقْطَعُوْنَ وَادِيًا اِلَّا كُتِبَ لَهُمْ لِيَجْزِيَهُمُ اللّٰهُ اَحْسَنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٢١﴾

119 - 121 విశ్వసించిన జనులారా, అల్లాహ్‌కు భయపడండి, సత్యవంతులకు తోడునివ్వండి. మదీనావాసులు, దాని పరిసర ప్రాంతాల పల్లెవాసులు అల్లాహ్ సందేశహరుణ్ణి వదిలేసి ఇంట కూర్చుండిపోవడం, ఆయన పట్ల నిశ్చింతతో తమతమ స్వవిషయానికి అంకితమయిపోవడం వారికి ఏ మాత్రం శోభించలేదు. ఎందుకంటే, అల్లాహ్ మార్గంలో ఆకలిదప్పులు, శారీరక శ్రమ లాంటి కష్టం ఏదయినా వారు అనుభవించినా, సత్య తిరస్కారులకు అయిష్టమయిన మార్గాన ఏదయినా చర్య వారు తీసుకున్నా, ఏ శత్రువు పట్లనయినా (సత్య వైషమ్యానికి) వారు ప్రతీకారం తీర్చుకున్నా దానికి మారుగా వారి లెక్కలో ఒక సత్కార్య పుణ్యం వ్రాయకపోవడం అనేది ఎన్నటికీ సంభవించదు. నిశ్చయంగా సదాచార తత్పరులయినవారి సేవాఫలం అల్లాహ్ వద్ద ఎన్నడూ కొట్టివేయబడదు. అలాగే (దైవమార్గంలో) కొద్దోగొప్పో ఏదయినా ఖర్చు వారు భరించగా, (సతత సమర కృషిలో) ఏదయినా లోయ వారు దాటగా దాన్ని వారి లెక్కలో వ్రాసుకోకపోవడం అన్నదీ ఎన్నడూ జరగదు – తద్వారా వారు చేసిన ఈ సత్కార్యానికి అల్లాహ్ వారికి సత్ఫలితాన్ని ప్రసాదించడానికి.

నీయులకు దైవ సన్నిధి నుంచి లభించిన మన్నింపునకు, ఆ మన్నింపు ప్రకటనా శైలిలో ఉట్టిపడే కారుణ్యం, వాత్సల్యాలకు కారణం ఆ వ్యక్తుల చిత్తశుద్ధి, దైవభక్తి మాత్రమే. దాన్ని వారు తమ యాభయి రోజుల కఠిన శిక్షననుభవిస్తూ నిరూపించారు. అపరాధం చేసి వారు తలబిరుసుతనం చూపించలేదు. తమ నాయకుని అసమ్మతికి ప్రతిగా కోపతాపాలు ప్రదర్శించలేదు. శిక్ష విధించినందుకు ఒక స్వయోత్కర్షాతురుడయిన వ్యక్తి గర్వం దెబ్బతిని విజృంభించినట్లు విజృంభించలేదు. బహిష్కార దినాల్లో వారి వైఖరి, 'మేము సంఘం నుండి విడిపోవటానికి సిద్ధమే కాని మా ఆత్మ గర్వ దేవతకు గాయం తగలడం ఇష్టపడం' అన్నట్టుగా వ్యవహరించ లేదు. ఇంకా ఈ శిక్షాకాలంలో సంఘం లోపల అసంతృప్తిని వ్యాపింపజేయడానికి ఎటువంటి కృషి జరపలేదు. అసంతృప్తులయిన వారిని వెదికి వెదికి, తమతోపాటు చేర్చుకుని ఒక ముఠాలా తయారవలేదు. ఒకవేళ ఇలా జరిగి ఉంటే, వారికి మన్నింపు కాదుకదా సంఘం నుంచే ఏరివేయటం జరిగేది. పైగా శిక్షా కాలం ముగిసిన తరువాత వారు మనసారా కోరుకున్న శిక్షగా, వారిని తమ 'ఆత్మ దేవత'ను పూజించుకునేందుకు వదలి

وَمَا كَانَ الْمُؤْمِنُونَ لِيَنفِرُوا كَافَّةً ۚ فَلَوْلَا نَفَرَ مِن كُلِّ فِرْقَةٍ مِّنْهُمْ طَائِفَةٌ
لِّيَتَفَقَّهُوا فِي الدِّينِ وَلِيُنذِرُوا قَوْمَهُمْ إِذَا رَجَعُوا إِلَيْهِمْ لَعَلَّهُمْ يَحْذَرُونَ ﴿١٢٢﴾
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا قَاتِلُوا الَّذِينَ يَلُونَكُم مِّنَ الْكُفَّارِ وَلْيَجِدُوا فِيكُمْ غِلْظَةً ۚ
وَاعْلَمُوا أَنَّ اللَّهَ مَعَ الْمُتَّقِينَ ﴿١٢٣﴾ وَإِذَا مَا أُنزِلَتْ سُورَةٌ فَمِنْهُم مَّن يَقُولُ أَيُّكُمْ
زَادَتْهُ هَٰذِهِ إِيمَانًا ۚ فَأَمَّا الَّذِينَ آمَنُوا فَزَادَتْهُمْ إِيمَانًا وَهُمْ يَسْتَبْشِرُونَ ﴿١٢٤﴾

122 విశ్వాసులయిన వారు ఎల్లరికి ఎల్లరూ కలసి బయల్దేరే అవసరమేమీ లేకపోయింది. కాని వారి జనావాసాల్లోని ప్రతిభాగం నుండి కొందరు వచ్చి ధర్మావగాహన పెంచుకోవడం, తిరిగి వెళ్లి తమ ప్రాంతాల సామాన్య పౌరులలో జాగరూకత కలిగించడం ఎందుకు జరగలేదు, అలా జరిగి ఉంటే వారు (ముస్లిమేతర వైఖరికి) దూరంగా మెలిగేవారు.[120] ع15

123 - 127 విశ్వసించిన వారలారా, మీకు దగ్గరగా ఉన్న సత్య తిరస్కారులతో మీరు పోరాడండి.[121] వారు మీలో కాఠిన్యాన్ని చవిచూడటం అవసరం.[122] అల్లాహ్ నిష్ఠాపరులయిన వారికే తోడయి ఉన్నాడని తెలుసుకోండి.[123] ఏదయినా కొత్త 'సూరా' అవతరించినప్పుడు వారిలోని కొందరు (వేళాకోళంగా, ముస్లిములను) అడుగుతారు, 'చెప్పండి, దీనివల్ల మీలో ఎవరి విశ్వాసంలో ఎంతగా వృద్ధి జరిగిందో?' అని. (దీనికి ఇదే సమాధానం) ఎవరయితే నిజంగానే విశ్వసించారో వారిలో (అవతరించే ప్రతి కొత్తసూరా వల్ల)యదార్థంగానే విశ్వాస వృద్ధి తప్పక జరిగింది, వారు దీనిపట్ల సంతుష్టులయి సంతసిస్తున్నారు కూడా.

వెయ్యడం జరిగేది. సత్యవాక్కు సమున్నతి కొరకు జరిగే కృషిలో వారికి భాగం పంచుకునే సౌభాగ్యం ఎన్నటికీ ప్రాప్తం కాకపోయేది. కాని ఈ ముగ్గురు మహనీయులు ఈ కఠిన పరీక్షా ఘడియల్లో ఈ మార్గాన్ని అనుసరించ లేదు. నిజానికి ఈ దారి కూడా వారికి తెరచుకునే ఉండింది. దీనికి బదులు వారు అవలంబించిన వైఖరిని మనం ఇప్పుడే పరిశీలించాము. ఈ వైఖరి ద్వారా నిజ దైవభక్తి తమ ఆంతర్యాల్లో పూజనీయమయిన ఏ విగ్రహాన్నీ వదలిపెట్టలేదని, తాము తమ సమస్త వ్యక్తిత్వాన్ని దైవ మార్గ సంఘర్షణకు అంకితం చేశామని వారు నిరూపించారు. తాము తిరిగి వెనక్కి వెళ్లే పడవలు అన్నీ కాల్చి వేసి మరీ ఇస్లామీయ ఉద్యమంలోకి వచ్చేశా మని, ఇక్కడి నుండి మరెక్కడికీ వెళ్ళలేమని, ఇక్కడే ఎదురు దెబ్బలెన్నయినా తింటామని, చచ్చినా బతికినా ఇక ఇక్కడే అని, మరెక్కడయినా అత్యున్నత గౌరవస్థానం లభించినా ఇక్కడి అవమానాన్ని వదలి దాన్ని స్వీకరించడానికి వెళ్ళమని కూడా నిరూపించుకున్నారు. అలాంటప్పుడు వీరిని లేవనెత్తి రొమ్ముకు హత్తుకోకపోతే మరేం చేయతగు! ఈ కారణంగా అల్లాహ్ వారి మన్నింపు ప్రస్తావన ఎంతో ప్రేమపూర్వకమయిన పదాలలో చేశాడు, 'మేము వారి వైపునకు మరిలాము – వారు మా వైపునకు మరలాలని.' ఈ కొన్ని పదాలలోనే అప్పటి స్థితినంతా చిత్రించడం జరిగింది. ముందయితే స్వామి తన ఈ దాసుల నుండి చూపును మరల్చుకున్నాడు. కాని వారు పారిపోవడానికి బదులు భగ్న హృదయులయి తన గడపనే కూర్చుండి పోగా, వారి భక్తి తత్పరతను పరిశీలించిన స్వామి తన్ను

తాను ఆపుకోలేకపోయాడు. ప్రేమోద్వేగంతో కళవళపడి తానే బయటికి వచ్చాడు వారిని వాకిటి నుంచి లేవనెత్తి లోనికి తెచ్చుకోవడానికి.

120. ఈ ఆయత్ ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకునేందుకు ఇదే సూరాలోని 97వ ఆయత్‌ని పరిశీలించాలి. అందులో ఇలా ఉంది. "పల్లెవాసులయిన బదవీ అరబ్బులు తిరస్కారంలోను, ద్వంద్వనీతిలోను చాలా మొండి ఘటాలు. దైవం తన సందేశహరునికి అవతరింపజేసిన ధర్మం పరిధుల్ని గురించి ఎరుగకుండా ఉండే అవకాశాలే వీరి విషయంలో మరింత అధికంగానే ఉన్నాయి."

అక్కడ కేవలం ఈ ఒక్కమాట చెప్పడంతో సరిపుచ్చడం జరిగింది. ఇస్లామీయ రాజ్యం (దారుల్ ఇస్లామ్)లోని పల్లెవాసులు అత్యధికంగా ద్వంద్వ స్వభావ రోగంలో పడి ఉండటానికి కారణం వీరంతా అజ్ఞానంలో కొట్టుమిట్టాడు తుండటం మాత్రమే. జ్ఞాన కేంద్రంతో సంబంధం లేకపోవడం చేతను, జ్ఞాన సంపన్నుల సాంగత్యం లభించకపోవడం చేతను దైవ ధర్మ పరిధులేవో వీరికి తెలియవు అని అక్కడ చెప్పడం జరిగింది. ఇక్కడేమో పల్లెవాసుల్ని ఇలాంటి స్థితిలో పడి ఉండనివ్వరాదని, వారిలోని అజ్ఞానాన్ని పారద్రోలడానికి, వారిలో ఇస్లామీయ చేతన ఉత్పన్నం చేయడానికి, ఇప్పుడు సక్రమంగా ఏర్పాట్లు జరగాలని పురమాయించబడుతోంది. ఈ ఉద్దేశ్యానికి, అరబ్బులోని పల్లెవాసులంతా తమతమ ఇండ్లు వదలి మదీనా వచ్చేసి ఇక్కడ జ్ఞాన సముపార్జన చేయనవసరం లేదు. దీనికి బదులు ప్రతి జనపదం నుండి, ప్రతి జనావాసం నుంచి, ప్రతి తెగ నుంచి బయల్దేరి, కొందరు మక్కా మదీనా లాంటి జ్ఞాన కేంద్రాలకు, ఇంకా ఇలాంటి ఇతర ప్రదేశాలకు వెళ్లి ధర్మ జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, తిరిగి తమ తమ జనవాసాలకు వెళ్లి జన సామాన్యంలో జాగృతి తేవడానికి స్పష్టంగా కృషి చేయాలని బోధించడం జరిగింది.

ఇది చాలా ప్రముఖమయిన నిర్దేశన. ఇస్లామీయ ఉద్యమాన్ని పటిష్ఠపరిచేందుకు సరయిన సమయాన దీన్ని ప్రకటించడం జరిగింది. ప్రారంభంలో, అరేబియాలో ఇంకా ఇస్లామ్ కొంగ్రొత్త ధర్మంగా పరిచయమయినపుడు, అత్యంత వ్యతిరేక వాతావరణంలో మెల్లిమెల్లిగా వ్యాపిస్తూ ఉండేది. అప్పుడు ఈ ఆదేశానికి అవసరం కలగలేదు. ఆనాడు ఇస్లామ్‌ను పూర్తిగా అర్థం చేసుకున్న వారే దాన్ని స్వీకరించే వారు. అన్ని కోణాలలో దాన్ని పరిశీలించి తృప్తిచెందేవారు. కాని ఇప్పుడు ఈ ఉద్యమం విజయ పతాక నెగురవేస్తూ ఉన్న దశల్లో నేలమీద దానికి అధికారం ప్రాప్తమయిన సందర్భంలో పెద్ద పెద్ద జనావాసాలు మూకుమ్మడిగా అందులో ప్రవేశించసాగాయి. వారిలో ఇస్లామ్‌ను దాని సమస్త వివరాలతో అర్థం చేసుకుని విశ్వసించే వారు చాలా కొద్దిమంది మాత్రమే. నిజానికి చాలా మంది కాలపు వెల్లువలో అసంకల్పితంగా కొట్టుకువస్తున్న వారే. నవ ముస్లిములు మహావేగంతో వ్యాపించడం చూస్తే ఇస్లామ్ అనుయాయుల సంఖ్య పెరగడం కారణంగా అది శక్తిదాయకంగానే అగుపించినా, వాస్తవానికి ఇస్లామీయ వ్యవస్థకు ఇలాంటి జన బాహుళ్యం ప్రయోజనకరం కాదు పైగా నష్టదాయకం. కారణం, అది ఇస్లామీయ చేతన లేనిదై, ఆ వ్యవస్థ కోరే నైతిక అవసరాలను తీర్చడానికి సిద్ధంగా లేనిదయి ఉండటం. కనుక ఈ నష్టం తబూక్ యుద్ధ సన్నాహాలు జరిగేటప్పుడు స్పష్టంగా ముందుకు వచ్చింది. అందువల్ల సరయిన సమయానికి అల్లాహ్ నిర్దేశన వచ్చింది. ఇస్లామీయ ఉద్యమ విస్తృతి జరుగుతున్న వేగానికను గుణంగానే దాని పటిష్ఠతకు కూడా సన్నాహాలు జరగాలి. ఆ ఏర్పాటు ప్రకారం, ప్రతి జనావాసం నుంచి కొందరు వ్యక్తుల్ని ఎన్నుకుని వారికి బోధన శిక్షణలు గరపాలి. వారు తమతమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళి జనసామాన్యానికి బోధన శిక్షణ అందజేయాలి. ఆ విధంగా ముస్లిముల జన బాహుళ్యమంతా ఇస్లామీయ స్పృహతో చైతన్యవంతులయి వారిలో దైవం నియమించిన షరీఅత్ అవధుల జ్ఞానం విస్తరిల్లాలి.

ఇక్కడ మరో విషయం కూడా అర్థం చేసుకోవడం అవసరం. ఇక్కడ ఈ ఆయత్‌లో ఇచ్చిన సామాన్య విద్య

గరిపే ఆదేశం వెనకనున్న అసలు ఉద్దేశ్యం, జన సామాన్యాన్ని కేవలం అక్షరాస్యులుగా చెయ్యడం, వారిలో పుస్తక పఠనంలాంటి జ్ఞానం వ్యాపింపజేయడం కాదు. దీని వాస్తవ ఆశయం నిర్ధారితంగా తెలుపడం జరిగింది. జనుల్లో ధార్మిక అవగాహన పెంపొందించాలి; వారు ఇస్లామేతర జీవన వైఖరి నుంచి తప్పించుకోగలిగేంత మేరకు వారిలో మెలుకువ కలుగజేయాలి. ఇది ముస్లిముల్లో విద్యకు సంబంధించిన లక్ష్యం. దీన్ని అల్లాహ్ ఎల్ల కాలాలకుగాను తానే నిర్ణయించాడు. ఏ విద్యా వ్యవస్థ నయినా అది ఈ లక్ష్యాన్ని ఎంత వరకు నెరవేరుస్తున్నదో అనే దృష్టితోనే పరిశీలించడం జరుగుతుంది. ఇస్లామ్, జనుల్లో అక్షరాస్యతను, పుస్తక పఠనాన్ని, ప్రాపంచిక జ్ఞానాన్ని వ్యాపింపజేయ కోరదని దీని భావం కాదు. భావమేమిటంటే, ఇస్లామ్ వ్యాపింపజేయగోరే విద్య, పైన పేర్కొన్న లక్ష్యసాధనకు అనువయినదిగా ఉండాలి. అలాకాక విద్య గడించిన ప్రతి వ్యక్తి అపర 'అయిన్‌స్టయిన్' అయినా 'గొప్ప ఫ్రాయిడ్' లాంటి వాడయినా ధర్మ అవగాహనా శూన్యుడయి ఇస్లామేతర జీవనమార్గంలో తచ్చాడుతూ ఉంటే ఇలాంటి విద్యను ఇస్లామ్ అతిహీనంగా చూస్తుంది.

ఈ ఆయత్‌లో لِّيَتَفَقَّهُوا فِي الدِّينِ **లియతఫక్కహూ ఫిద్దీన్** (ధర్మావగాహన పెంచుకునేందుకు) అనే పద ప్రయోగం ఉంది. దానివల్ల తరువాతి వారిలో ఓ అపార్థం జనించింది. దాని విషపూరిత ప్రభావాలు బహుకాలంగా ముస్లిముల ధార్మిక విద్యను మాత్రమే కాదు, ధార్మిక జీవితాన్నీ ఆక్రమించుకున్నాయి. పరమ ప్రభువు, అల్లాహ్ ఏమో 'తఫక్కుహ్ ఫిద్దీన్'ని విద్యా లక్ష్యంగా సూచించాడు. దీనిభావం ధర్మాన్ని అవగతపరచుకోవడం, దాని వ్యవస్థలో అంతర్దృష్టిని సాధించడం, దాని నైజం, దాని స్ఫూర్తి, సారం ఏదో గ్రహించడం, ఆలోచన ఆచరణల ప్రతికోణంలో, జీవితంలోని ప్రతి రంగంలో, ఏ ఆలోచనా విధానం, ఏ ఆచరణా వైఖరి ధర్మసారానికి అనుగుణంగా ఉందో తెలుసుకునే యోగ్యత సాధించటం. కాని ఆ తరువాత, చట్టపరమయిన జ్ఞానమే, పారిభాషికంగా 'ఫిక్‌హ్' పేరుతో ఖ్యాతి గడించింది. అదే క్రమేణ ఇస్లామీయ జీవితపు బాహ్యరూపానికి (దాని సారం, స్ఫూర్తికి భిన్నంగా) సవివరమయిన జ్ఞానంగా రూపొందింది. పదాల మధ్య సమత్వం కారణంగా భ్రమకు లోనయ్యారు జనం; దైవాదేశానుసారం సాధించవలసిన విద్య ముఖ్యాశయం ఇదేనని తలచారు. నిజానికి అది పూర్తి ఆశయం కాదు. అది కేవలం లక్ష్యంలో ఒక అంశం మాత్రమే. ఈ మహత్తరమైన అపార్థంవల్ల ధర్మానికి, ధర్మానుయాయులకు కలిగిన అపారమయిన నష్టాలను విశ్లేషించి పరిశీలించడానికి ఒక గ్రంథమే అవసరమవుతుంది. కాని దాన్ని గురించి హెచ్చరించడానికి కేవలం క్లుప్తమయిన రీతిలో, సూచనప్రాయంగా ఒక విషయం చెబుతున్నాము. ముస్లిముల ధార్మిక విద్యను జీవం లేనిదిగా చేసివేసినది చాలా వరకు ఈ అపార్థమే. ఇక ధార్మిక విద్య కేవలం ధర్మశరీరం, ధర్మరూపాలకు వివరణగా కేంద్రీకృతం అయిపోయింది. ఫలితంగా ముస్లిముల జీవితంలో కేవలం జీవంలేని ప్రదర్శనా ప్రధానమయిన వైఖరి ధార్మిక జీవితానికి అంతిమ గమ్యంగా రూపొందింది.

121. ఆయత్‌లోని పదాల బాహ్యపరమయిన భావం ప్రకారం, దారుల్ ఇస్లామ్ (ఇస్లామీయ రాజ్యం)లోని ఏ ప్రాంతానికి ఇస్లామ్ విరోధుల ఏ ప్రాంతం సరిహద్దులు కలసి ఉంటాయో వారితో పోరాడే ప్రాథమిక బాధ్యత ఆ ప్రాంతంలోని ముస్లిముల మీదనే పడుతుంది. కాని ముందువస్తున్న వచనక్రమంతో కలిపి ఈ ఆయత్‌ని చదివినట్లయితే ఇక్కడ, తిరస్కారులంటే సత్యతిరస్కారం పూర్తిగా బహిర్గతమయి ముందుకు వచ్చేసిన ద్వంద్వ స్వభావులను ఉద్దేశించడం జరిగిందని తెలుస్తోంది. వారు ఇస్లామీయ సమాజంలో కలసి మెలసి జీవించటం మూలాన తీవ్రమయిన నష్టాలు సంభవిస్తున్నాయి. 73వ ఆయత్ నుండి ప్రారంభమయిన ఈ ప్రసంగ క్రమంలో మొదటి మాటగా, పక్కలో బల్లెం లాంటి వీరి నిర్మూలనకు క్రమబద్ధంగా పోరు ప్రారంభించాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు ప్రసంగం ముగిస్తూ తాకీదుగా ఆ మాట

وَ اَمَّا الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ فَزَادَتْهُمْ رِجْسًا اِلٰى رِجْسِهِمْ وَمَاتُوْا وَهُمْ
كٰفِرُوْنَ ۝ اَوَلَا يَرَوْنَ اَنَّهُمْ يُفْتَنُوْنَ فِيْ كُلِّ عَامٍ مَّرَّةً اَوْ مَرَّتَيْنِ ثُمَّ لَا يَتُوْبُوْنَ
وَلَا هُمْ يَذَّكَّرُوْنَ ۝ وَاِذَا مَاۤ اُنْزِلَتْ سُوْرَةٌ نَّظَرَ بَعْضُهُمْ اِلٰى بَعْضٍ ؕ هَلْ يَرٰىكُمْ
مِّنْ اَحَدٍ ثُمَّ انْصَرَفُوْا ؕ صَرَفَ اللّٰهُ قُلُوْبَهُمْ بِاَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُوْنَ ۝

అయితే ఎవరి అంతర్యాలకు (కాపట్య) రోగం సోకిందో వారిలోని కల్మషానికి (ప్రతి కొత్తసూరా) మరింత కల్మషాన్నే చేర్చి పెంచింది.[124] వారు తుది శ్వాస వరకూ తిరస్కారంలోనే పడి ఉండిపోయారు. వీరు గమనించడం లేదా, ప్రతి ఏటా ఒకటీ రెండు మార్లు వీరిని పరీక్షకు గురిచెయ్యడం జరుగుతోందని?[125] అయినా వీరు తౌబా (పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలడం) చెయ్యరు, గుణపాఠమూ గ్రహించరు. ఏదయినా సూరా అవతరించినప్పుడు వీరు తమలో తాము, మమ్మల్ని ఎవరూ చూడటం లేదు కదా అని అనుకుంటూ కనుసైగలతోనే సంభాషించుకుంటారు. తరువాత మెల్లిగా జారుకుని పారిపోతారు.[126] అల్లాహ్ వారి హృదయాలను పరివర్తింపజేశాడు, ఎందుకంటే వీరు అవగాహనా శూన్యులయిన జనం.[127]

పునరుద్ఘాటన చెయ్యడమే జరుగుతోంది. ముస్లిములు దీని ప్రాముఖ్యాన్ని గ్రహించి, ఈ మునాఫికులకూ తమకూ మధ్య ఉన్న అనువంశిక సంబంధాలను, తెగ సంబంధ మయిన బాంధవ్యాలను, సామాజిక అనుబంధాలను ఖాతరు చేయకుండా వ్యవహరించాలని తెలుపడం జరిగింది. అక్కడ, వారిని ఎదిరించి 'జిహాద్' (నిరంతరం కృషి) చేయాలని ఆదేశించడం జరిగింది. ఇక్కడేమో అంతకన్నా తీవ్రమయిన పదం 'కితాల్' (యుద్ధం) ప్రయోగించబడింది. అంటే వారిని పూర్తిగా నిర్మూలించాలన్నది, వారిని తుదముట్టించడంలో ఎలాంటి లోపం రానివ్వరాదన్నది ఉద్దేశ్యం. అక్కడ తిరస్కారులు, ద్వంద్వ స్వభావులు అన్న రెండు పదాలు వేర్వేరుగా ప్రయోగించబడ్డాయి. ఇక్కడ కేవలం ఒకే పదం 'తిరస్కారు'లతో సరిపుచ్చడం జరిగింది. ఈ పదప్రయోగం ద్వారా ద్వంద్వ నీతిపరుల సత్యతిరస్కారం స్పష్టంగా తేలిపోయింది. కాగా వారి బాహ్యపరమయిన విశ్వాస ప్రకటనల తెరచాటున దాగివున్న సత్యతిరస్కారం ఎలాంటి రాయితీలకూ అర్హమయినదిగా భావించబడరాదు అన్నది ఉద్దేశ్యం.

122. వీరికి ఇంతకాలం లభిస్తూ ఉన్న మెతక వైఖరి ఇక ప్రాప్తం కారాదు. ఇదేమాట పైన పేర్కొన్న 73వ ఆయత్‌లోనూ చెప్పడం జరిగింది: వగ్‌లిజ్ అలైహిమ్ 'వీరి పట్ల కఠినంగా వ్యవహరించు.'

123. ఈ హెచ్చరికకు రెండు అర్థాలున్నాయి. రెండూ సమానంగానే ఉద్దేశించబడ్డాయి కూడా. ఒకటి, ఈ సత్య తిరస్కారుల వ్యవహారంలో మీరు మీ వ్యక్తిగత, కుటుంబ, ఆర్థిక సంబంధాల దృష్ట్యా వ్యవహరిస్తే అది 'తక్‌వా' (ధర్మనిష్ఠ)కు వ్యతిరేక వ్యవహారమవుతుంది. ఒక వ్యక్తి ధర్మనిష్ఠ గలవాడయి ఉంటూ దేవుని వైరులతో సన్నిహిత బాంధవ్యాలను కలిగి ఉండటం రెండూ పరస్పర వైరుధ్యాలు. అందువల్ల దైవ సహాయ సహకారాలు తోడుగా ఉండాలని కోరుకుంటే ఇలాంటి అనుబంధాలకు దూరంగా ఉండాలి. రెండు, కఠినంగా వ్యవహరించాలని, యుద్ధం చేయాలని ఇచ్చే ఈ ఆదేశానికి భావం, వీరిపట్ల కఠినంగా వ్యవహరించడంలో నైతికత, మానవతల అన్ని బంధనాలూ తెంచివేయాలని కాదు. దేవుని అవధులను కాపాడటం సర్వావస్థల్లోనూ, సర్వ వ్యవహారాల్లోనూ

لَقَدْ جَآءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم بِالْمُؤْمِنِينَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٢٨﴾

فَإِن تَوَلَّوْا فَقُلْ حَسْبِيَ اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ عَلَيْهِ تَوَكَّلْتُ وَهُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ ﴿١٢٩﴾ ع ١٦ ١٥

128 – 129 చూడండి, మీ వద్దకు ఒక సందేశహరుడు వచ్చాడు, అతను స్వయంగా మీలోని వాడే, మీకు హానికలగడం అతనికి ఎంతమాత్రం సయించదు; మీ సాఫల్యం పట్ల అతను మిక్కిలి ఆశపడుతున్నాడు, విశ్వసించే వారి పట్ల వాత్సల్యం, కరుణ కలవాడు – ఇక ఈ జనం, ఒకవేళ నీ పట్ల విముఖులయితే, ప్రవక్తా వీరికి చెప్పివెయ్యి, 'అల్లాహ్ మాత్రమే నాకు చాలు, ఆయన తప్ప మరే ఆరాధ్యుడూ లేడు, ఆయన్నే నేను నమ్ముకున్నాను; మహోన్నత విశ్వపరిపాలనా ఆసనానికి స్వామి ఆయన!' (ع16)

తప్పక దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. మీరు దాన్ని వదలి వేస్తే అల్లాహ్ మీకు తోడ్పాటునూ మానుకుంటాడని అర్థం చేసుకోవాలి.

124. ఈమాన్‌లోను, తిరస్కారంలోనూ, నిఫాక్ (ద్వంద్వ స్వభావం)లోనూ హెచ్చుతగ్గులకు భావమేమిటో వివరణను అన్‌ఫాల్ సూరా : పాద సూచిక 2 చూడండి.

125. అంటే ప్రతి సంవత్సరం ఒకసారో రెండు సార్లో కొన్ని పరిస్థితులు ఏర్పడటం, వాటిలో వారి ఈమాన్ (విశ్వాసం) ప్రకటనను పరీక్షా గీటురాయి మీద నిగ్గు తేల్చడం, అందులోని కల్తీ రహస్యం బయటపడటం జరుగుతూనే ఉంది. ఒక్కోసారి ఖుర్‌ఆన్‌లో వచ్చే ఆదేశం కారణంగా వారి మనోకాంక్షల మీద ఒక కొత్త ప్రతిబంధం విధించడం జరుగుతుంది. మరొకసారి ఏదయినా ధార్మిక అవసరం ముందుకు వస్తుంది, దానివల్ల వారి ప్రయోజనాలకు విఘాతం కలుగుతుంది. ఇంకొకసారి ఏదయినా అంతర్గత తగాదా ఏర్పడుతుంది, అందులోనూ ఓ పరీక్ష దాగి ఉంటుంది. వారికి తమ ప్రాపంచిక సంబంధాలకు, తమ వ్యక్తిగత, కుటుంబ, తెగపరమయిన ప్రయోజనాలకు అభిరుచులకు బదులుగా దైవం, ఆయన ప్రవక్త, ఆయన ధర్మం ఎంత ప్రియమయినవో అని పరీక్షించడం జరుగుతుంది. మరెప్పుడయినా ఏదయినా యుద్ధం వచ్చేస్తుంది, అందులో తాము ఏ ధర్మాన్ని విశ్వసించామని ప్రకటిస్తున్నారో ఆ ధర్మం కొరకు, ధన ప్రాణాలు, సమయం, సామర్థ్యాలు, కృషి పరిశ్రమలను ఎంతగా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారో పరీక్షించడం జరుగుతుంది. ఇలాంటి సందర్భాలన్నింటిలోనూ వారి బూటకపు విశ్వాస ప్రకటన చాటున దాగి ఉండే కాపట్యపు మాలిన్యం బట్టబయలవుతుంది. అంతేకాక వారు ఇలా విశ్వాసం కోరే అవసరాలకు విముఖులయి పలాయనమవుతున్న ప్రతిసారి వారిలోని మాలిన్యం మరింతగా పెరిగిపోతుంది.

126. నియమం ప్రకారం, ఏదయినా సూరా అవతరించినప్పుడు ప్రవక్త మహనీయులు (స) ముస్లిములను సమావేశపరచేందుకు ప్రకటన చేయించేవారు. తరువాత ఆ బహిరంగ సమావేశంలో ప్రసంగ రూపంలో ఆ సూరాను వినిపించేవారు. ఆ సమావేశంలో విశ్వసించిన వారేమో శరీరమంతా చెవులు చేసుకొని ఆ ప్రసంగమంతా వినేవారు, అందులో విలీనమయిపోయేవారు. కాని మునాఫికుల తీరు తెన్నులు వేరుగా ఉండేవి. వారు హాజరయ్యే ఆదేశాన్ని పురస్కరించుకుని రావడానికయితే వచ్చేవారు. అలాకాక సమావేశంలో హాజరు కాకపోతే తమ ద్వంద్వ స్వభావాన్ని తామే బహిరంగపరచినట్లయ్యే దని వచ్చేవారు. కాని ఈ ప్రసంగం పట్ల వారికి ఎలాంటి ఆసక్తి ఉండేది కాదు. ఎంతో అన్యమనస్కంగా, అసహనంతో కూర్చునేవారు. తమ్ముతాము హాజరయిన వారిలో గణింపజేసుకుని ఇక అక్కడి నుండి ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పారిపోదామని ఆలోచిస్తూ ఉండే వారు. వారి ఈ స్థితినే ఇక్కడ చిత్రించడం జరిగింది.

127. ఈ మూర్ఖులు స్వయంగా తమ ప్రయోజనమేమిటో కూడా గ్రహించలేదు. తమ సాఫల్యం విషయంలో ప్రమత్తులయి, తమ బాగుపట్ల నిశ్చింతగా జీవిస్తున్నారు. ఈ ఖుర్‌ఆన్ ద్వారా, ఈ సందేశహరుని ద్వారా తమకు ఎంత గొప్ప వరప్రసాదం అందజెయ్యబడుతున్నదో వారికి స్పృహలేదు. తమ అతి స్వల్పమయిన ప్రపంచంలో దాని అతి హీనమయిన అభిరుచులలో వీరు బావిలోని కప్పల్లా పడి మునిగి తేలుతున్నారు. ఈ మహత్తర జ్ఞానం, ఈ బలవత్తర మార్గదర్శకత్వం విలువ వీరికి బోధపడటం లేదు. దీని మూలంగా వీరు అరేబియా ఎడారి చీకటి మూలల నుండి వెడలి మానవాళి అంతటికీ మార్గదర్శకులు, నాయకులు కాగలరన్న విషయం గ్రహించలేక పోతున్నారు. ఈ నశ్వర లోకంలోనే కాక దీని తరువాతి అనంత శాశ్వత జీవితంలోనూ సదా ఉన్నత పురస్కృతులయి మనగలరన్న మాట తెలుసుకోలేకపోతున్నారు. ఈ అవివేకం, మూర్ఖత్వాల సహజ పరిణామంగా అల్లాహ్ వారికి ప్రయోజనం పొందే సద్బుద్ధి కలగజేయకుండానే వదలివేశాడు. సాఫల్యం, విజయాల, శక్తీ ఔన్నత్యాల ఈ ఖజానా ఉచితంగా బట్వాడా అవుతూ ఉంటే, సౌభాగ్యవంతులు రెండు చేతులా దాన్ని సొంతం చేసుకుంటూ ఉంటే, ఈ దౌర్భాగ్యుల అంతర్యాలు మరెటో ఆసక్తి చూపుతూ ఉంటాయి. తాము ఎలాంటి సంపదను కోల్పోతున్నారో వారికి స్పృహ కూడా కలగడం లేదు.

10. యూనుస్

يُونُس



ప్రవేశిక

10. యూనుస్

పేరు: సూరా పేరును మామూలు ప్రకారం కేవలం సంకేతంగా 98వ ఆయత్ నుండి గ్రహించడం జరిగింది. ఆ ఆయత్‌లో సూచనప్రాయంగా హజ్రత్ యూనుస్ (అలైహిస్సలామ్) ప్రస్తావన ఉంది. కాని సూరా చర్చనీయాంశం హజ్రత్ యూనుస్(అ) గాధ కాదు.

అవతరణ స్థలం : ఈ సూరా పూర్తిగా మక్కాలోనే అవతరించినట్లు ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది. ఇందులోని ప్రధాన వస్తువు ద్వారా కూడా అది బలపడుతోంది. కొందరి అభిప్రాయంలో ఇందులోని కొన్ని ఆయత్‌లు మదీనా కాలం నాటివి. కాని ఇది కేవలం స్థూలమయిన ఊహ మాత్రమే. వచన క్రమాన్ని పరిశీలిస్తే ఇది విభిన్న ప్రసంగాలో లేక విభిన్న సమయాల్లో అవతరించిన ఆయత్‌ల సంచయనమో కాదని, తొలి నుంచి తుది వరకు ఒకే సమగ్రమయిన ప్రసంగమని, అది ఒకేసారి అవతరించి ఉంటుందని స్పష్టంగా తెలుస్తోంది. ఇందులో ప్రధాన వస్తువు కూడా ఇది మక్కా కాలం నాటిదని విస్పష్టంగా రూఢీపరుస్తోంది.

అవతరణ కాలం : అవతరణ కాలాన్ని సూచించే ఏ ఉల్లేఖనమూ మాకగుపడలేదు. కాని విషయాన్నిబట్టి చూస్తే ఇది ప్రవక్త (స) మక్కాలో నివాసమున్న చివరి రోజుల్లో అవతరించి ఉంటుంది. దీని వచన శైలిని బట్టి, ప్రతీపశక్తులతో సంఘర్షణ అతి తీవ్ర స్థాయిలో జరుగుతున్నట్టు స్పష్టంగా ద్యోతకమవుతోంది. వారు ప్రవక్తను, ప్రవక్త అనుయాయుల్ని తమ మధ్య సహించడానికి సిద్ధంగాలేరు. వారు బోధన, అవగాహనా కృషి ద్వారా సన్మార్గాన వస్తారన్న ఆశ కూడా ఇక మిగులలేదు. ప్రవక్తను కడసారిగా తెంచేసినట్టు నిరాకరిస్తే ఏ పరిణామాన్ని చవి చూడవలసి వస్తుందో హెచ్చరించవలసిన సమయం ఇప్పుడు వచ్చేసింది. సూరా ప్రధాన విషయంలోని ఈ ప్రత్యేకతలే ఏ సూరాలయినా మక్కా కాలంలోని చివరి రోజులకు సంబంధించినవని విశద పరుస్తాయి. అయితే ఈ సూరాలో హిజ్రత్‌కు సంబంధించిన సూచన కూడా ఏదీ కానరాదు. అందువల్ల, స్పష్టంగానో అస్పష్టంగానో హిజ్రత్‌కు సంబంధించిన సూచన కానవచ్చే సూరాలకు పూర్వమే దీని కాలమని భావించవలసి ఉంటుంది. ఇలా కాల నిర్ణయం జరిగిన తరువాత చారిత్రక పూర్వరంగాన్ని తెలిపే అవసరం ఉండదు. ఆ కాలపు చారిత్రక పూర్వ రంగం అన్‌ఆమ్, ఆరాఫ్ సూరాల ప్రవేశికల్లో వివరంగా ఉంది.

ప్రధాన విషయం : ఈ ప్రసంగంలోని విషయాలు, సందేశం, ప్రబోధన, హెచ్చరికలు. ప్రసంగం ఇలా ప్రారంభమవుతుంది:

జనులు, దైవదౌత్య సందేశాన్ని ఒక మానవుడు అందజేయడం పట్ల వింత ప్రకటిస్తున్నారు. దాన్ని అనవసరంగా ఇంద్రజాలంగా తూలనాడుతున్నారు. వాస్తవానికి అతను అందజేసే విషయంలో ఏదీ వింతయినదీ లేదు, జాల విద్యకో, జ్యోతిష్యానికో సంబంధించిందీ లేదు. అతను మీకు రెండు యదార్థాలను గురించి ఎరుక పరుస్తున్నాడు. ఒకటి, ఈ విశ్వానికి సృష్టికర్త, దీని ఆచరణాత్మక నిర్వహణ కర్త అయిన దైవం ఒక్కడే మీ స్వామి. మీరు సేవించడానికి కేవలం ఆయన మాత్రమే అర్హుడయినవాడు. రెండు, ఈ ప్రాపంచిక జీవితకాలం ముగిసిన తరువాత మరో జీవన కాలం రానుంది. అందులో మీరు మళ్ళీ పుట్టించబడతారు. ఈ జీవితపు కార్యకలాపాల లెక్కలన్నీ అక్కడ చూపవలసి ఉంటుంది. మీరు ఆ దైవాన్నే తమ స్వామిగా నమ్మి ఆయన అభీష్టానికనుగుణంగానే సద్వర్తన అవలంబించారా లేదా దానికి వ్యతిరేకంగా వ్యవహరించారా? అన్న మౌలిక ప్రశ్న ఆధారంగా సద్ఫలితమో, దుష్పరిణామమో అక్కడ మీకు లభిస్తుంది. ఈ ప్రవక్త మీ ముందుంచుతున్న ఈ రెండు యదార్థాలు స్వయంగా వాస్తవ విషయాలు. వీటిని మీరు నమ్మినా నమ్మకపోయినా వాటిలో మార్పురాదు. వాటిని నమ్మమని, వాటికనుగుణంగా జీవితాన్ని మలచుకొమ్మని ఆయన మీకు పిలుపునిస్తున్నాడు. ఇతని ఈ పిలుపును మీరు స్వీకరిస్తే మీ అంతిమ పరిణామం శుభప్రదమవుతుంది. లేకపోతే మీరే దుష్పరిణామాన్ని చవి చూస్తారు.

చర్చనీయాంశాలు: ఈ తొలి వచనాల తరువాత దిగువ పేర్కొన్న చర్చనీయాంశాలు ప్రత్యేక క్రమంలో ముందుకు వస్తాయి.

1) దేవుని ఏకత్వం, పరలోక జీవితాలకు సంబంధించిన నిదర్శనాలు. అజ్ఞానపు దురభిమానానికి గురికాకుండా, చర్చలో ఓడటమో నెగ్గటమో ముఖ్యం కాదని భావిస్తూ దోషభూయిష్ట మయిన దృష్టి, దాని చెడు పరిణామాల నుండి రక్షణ పొందగోరే వారి బుద్ధికి, అంతరాత్మకు ఈ నిదర్శనాలు సంతృప్తిని కలగ జేస్తాయి. 2) దేవుని ఏకత్వం, పరలోక విశ్వాసాలను అంగీకరిం చడంలో జనులకు అడ్డంకులుగా నిలిచిన అపార్థాల తొలగింపు, ఏమరుపాటుల పట్ల హెచ్చరిక. (సదా ఇవే అడ్డంకులుగా నిలుస్తుంటాయి కూడా). 3) మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) దైవదౌత్యం, ఆయన అందజేసే సందేశం పట్ల ముందుకు వచ్చే సందేహాలు సంశయాల నివృత్తి. 4) మరో జీవితంలో సంభవించబోయే దాన్ని గురించి మున్ముందే సూచన. తద్వారా మనిషి దాని పట్ల అప్రమత్తుడయి నేడు తన వైఖరిని సరిజేసుకోగలగాలి, తరువాత పశ్చాత్తాపపడే పరిస్థితి ఏర్పడ కుండా ఉండాలన్నది ఉద్దేశ్యం. 5) ప్రపంచంలోని ప్రస్తుత జీవితం వాస్తవానికి పరీక్షా జీవితం. మీరు ఈ ప్రపంచంలో శ్వాస పీల్చే వరకు మాత్రమే ఈ పరీక్ష కొరకు మీకు లభించే గడువు. ఈ గడువు కాలాన్ని మీరు వృధా చేసినట్లయితే, ప్రవక్త ఉపదేశాన్ని స్వీకరించి పరీక్షలో నెగ్గే ఏర్పాట్లు చేసుకోలేకపోతే మీకు మరో అవకాశం దొరకడం కల్ల. ఈ ప్రవక్త ప్రభవించడం, ఈ ఖుర్‌ఆన్ ద్వారా మీకు సత్యజ్ఞానం అందటం - ఇదొక్కటే మీకు దొరికే అత్యుత్తమ ఏకైక అవకాశం. దీనివల్ల ప్రయోజనం పొందకపోతే తరువాత వచ్చే శాశ్వత జీవితంలో సదా పశ్చాత్తాప పడటం తప్ప ఏమీ చేయలేరు. 6) జనం దైవ మార్గదర్శకత్వం లేకుండా జీవితం గడపడం మూలంగానే ఏర్పడిన అజ్ఞాన, మార్గ విహీన విధానాల పట్ల సూచన.

ఈ సందర్భంలో 'నూహ్' (అలై) గాధ క్లుప్తంగాను, మూసా (అ) గాధ కాస్త వివరంగానూ చెప్పడం జరిగింది. దీని ద్వారా నాలుగు విషయాలు ప్రబుద్ధం చేయడం ముఖ్యోద్దేశ్యం. మొదటిది, మహనీయ ముహమ్మద్ (స) పట్ల మీరు చేసే వ్యవహారం, నూహ్, మూసా (అ) విషయంలో మీ పూర్వీకులు వ్యవహరించి నటువంటిదే. బాగా గుర్తుంచుకోండి, ఈ వైఖరి వల్ల వారు చవిచూసిన పరిణామమే మీరున్నూ చవిచూడవలసి ఉంటుంది. రెండవది, నేడు మీరు ముహమ్మద్ (స) సహచరుల్లో చూస్తున్న అశక్తత, బలహీనస్థితి నిత్యం ఉంటుందని అనుకోకండి; మీకు తెలియదు, మూసా, హారూన్‌లకు వెనుక నుండి తోడ్పాటు అంద జేసిన దైవమే వీరికీ తోడుగా ఉన్నాడు. ఆయన, పరిస్థితుల్ని ఎవరికీ అంతుపట్టని విధంగా తల్లక్రిందులు చేసివేస్తాడు. మూడవది, మీరు చక్కబడటానికి దైవం మీకు ఇస్తున్న వ్యవధిని వ్యర్థపరచినట్లయితే, ఫిర్‌ఔన్ మాదిరిగా పట్టుబడిన తరువాత చివరి క్షణంలో దైవం వైపునకు మరలి తౌబా చేసినా మన్నించడం జరగదు. నాల్గవది, మహనీయ ముహమ్మద్ (స)ని విశ్వసించిన వారు వ్యతిరేక వాతావరణంలోని అత్యంత తీవ్రతను, దానికెదు రుగా తమ శక్తి లేమినీ చూసి నిరాశ చెందరాదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా పనిచేయాలో వారు తెలుసుకోవాలి. ఇందులో వారికి హెచ్చరిక కూడా ఉంది; అల్లాహ్ తన అనుగ్రహం వల్ల వారిని ఈ పరిస్థితుల నుండి బయటపడజేసినప్పుడు వారు, బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ నుండి విముక్తులయి అవలంబించిన వైఖరిని అనుసరించరాదు.

చివరగా ఈ ప్రకటన చెయ్యడం జరిగింది. ఈ విశ్వాసం, ఈ పంథానే అనుసరించాలని దైవం తన ప్రవక్తను నిర్దేశించాడు. ఇందులో ఎలాంటి సవరణ అంటూ జరుగదు. దీన్ని స్వీకరించిన వారు స్వయంగా తమకే మేలు చేసుకుంటారు. దీన్ని కాదని తప్పుడు దారిన తచ్చాడేవారు తమకే హాని కలుగజేసుకుంటారు.

سُوْرَةُ يُوْنُسَ مَكِّيَّةٌ (١٠) (٥١)

ركوعاتها ١١ | آياتها ١٠٩

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْحَكِيْمِ ۝١ اَكَانَ لِلنَّاسِ عَجَبًا اَنْ اَوْحَيْنَآ
اِلٰى رَجُلٍ مِّنْهُمْ اَنْ اَنْذِرِ النَّاسَ وَبَشِّرِ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنَّ لَهُمْ
قَدَمَ صِدْقٍ عِنْدَ رَبِّهِمْ ۭ قَالَ الْكٰفِرُوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ مُّبِيْنٌ ۝٢

109 ఆయత్‌లు | 10. యూనుస్ | మక్కా అవతరణ | 11 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 అలిఫ్ లామ్ రా; ఇవి వివేచనా విజ్ఞతా సంపన్నమయిన గ్రంథంలోని వచనాలు.[1]

2 ఇది జనులకు వింతగా ఉందా – మేము వారిలో నుంచే ఒక వ్యక్తికి సూచన చేసి, (ఏమరుపాటుకు లోనయి ఉన్న) జనుల్ని హెచ్చరించమని, నమ్మే వారికి, వారి ప్రభువు వద్ద వారి కొరకు నిజమయిన గౌరవోన్నత స్థానాలున్నాయన్న శుభవార్తనివ్వమని సందేశమివ్వడం ఆశ్చర్యకరమయిపోయిందా?[2] (ఈ విషయం ఆధారంగానేనా) తిరస్కారులు, ఈ వ్యక్తి వట్టి మంత్రగాడని అంటున్నారు?[3]

1. ఈ తొలి పలుకులో ఒక సున్నితమయిన హెచ్చరిక సంక్షిప్తమయి ఉంది. ప్రవక్త, ఖుర్‌ఆన్ పేరుతో వినిపిస్తున్న వచనాలు కేవలం భాషాపరమయిన మంత్రజాలం అని, కావ్యపరమయిన భావ విహారమని, జ్యోతిష్కుల వంటి ఊర్ధ్వలోకాల కబుర్లని భావిస్తున్నారు మూర్ఖులు. దీనికిగాను వారిని హెచ్చరించడం జరుగుతోంది. ఇది మీరు ఊహించేదేదీ కాదు. ఇవి వివేచనా పూర్వకమయిన గ్రంథంలోని వచనాలు. వీటిపట్ల శ్రద్ధచూపక పోతే మీరే వివేచనకు దూరమయి పోతారు.

2. అంటే, ఇందులో వింతయిన విషయమేముంది? మానవుల్ని అప్రమత్తులు చేయడానికి మానవుణ్ణి కాకపోతే దైవదూతను లేదా జిన్నును, లేదా జంతువును నియమిస్తారా? మానవులు యదార్థం పట్ల ప్రమత్తులయి తప్పుడు విధానాన్ని అనుసరించి జీవితం గడుపుతూ ఉంటే, వారి సృష్టికర్త, ప్రభువు వారిని వారి మానాన వదలివేయడమా లేదా వారి మార్గదర్శకత్వం, మార్గ బోధనల కొరకు ఏదయినా ఏర్పాటు చేయడమా, ఏది ఆశ్చర్యకరమయిన విషయం? దైవం పంపగా ఏదయినా మార్గ బోధన అవతరిస్తే గౌరవ మర్యాదలు ఎవరికి ప్రాప్తం కావాలి? దాన్ని స్వీకరించిన వారికా లేదా దాన్ని తిరస్కరించిన వారికా? ఆశ్చర్యపడేవారు కాస్తయినా ఆలోచించాలి, ఇంతకూ తాము ఆశ్చర్యపడుతున్న విషయం ఏమిటో అని?

3. అంటే, మాంత్రికుడనే ఎత్తి పొడుపునయితే వారు ఇతనిపైన విసిరారు కాని అది అతుకుతుందా లేదా అని కూడా ఆలోచించ లేదు. ఒక వ్యక్తి అత్యుత్తమ ప్రసంగపాటవంతో మనస్సుల్నీ, మస్తిష్కాలనూ వశపరచుకుంటూ ఉన్నంత మాత్రాన అతను జాల విద్యను ప్రయోగిస్తున్నాడన్న నింద మోపడం సరికాదు కదా. గమనించవలసింది ఆ ఉపన్యాసంలో అతను చెప్పేదేమిటో చూడాలి, తన ప్రసంగ పటిమను ఏ లక్ష్యానికి ప్రయోగిస్తున్నాడో పరిశీలించాలి, అతని ప్రసంగానికి ప్రభావితులయిన విశ్వసించే వారి జీవితాలపై ఎలాంటి ప్రభావాలు పడుతున్నాయో గమనించాలి. ఏదయినా అక్రమ లక్ష్యంతో ప్రసంగ తంత్రాన్ని

إِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ وَ الْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ يُدَبِّرُ
الْأَمْرَ ۖ مَا مِنْ شَفِيعٍ إِلَّا مِنْ بَعْدِ إِذْنِهِ ۚ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ فَاعْبُدُوهُ ۚ أَفَلَا تَذَكَّرُونَ ۝٣

3 యదార్థం ఏమిటంటే, మీ ప్రభువే ఆ దైవం, ఆరు దినాలలో ఆకాశాలను, భూమిని సృష్టించిన వాడు, తరువాత పరిపాలనాసనాన్ని అలంకరించినవాడు, విశ్వవ్యవస్థను నడిపిస్తున్నవాడు.[4] ఆయన అనుజ్ఞ తరువాత సిఫారసు చెయ్యడమే తప్ప ఏ సిఫారసు చేసేవాడూలేడు.[5] ఈ అల్లాహ్ మాత్రమే మీ ప్రభువు, కనుక మీరు ఆయన్నే ఆరాధించండి.[6] మరి ఇంకా మీరు స్పృహలోకి రారా?[7]

ప్రయోగించే ఉపన్యాసకుడు హద్దుపద్దు లెరుగని, కళ్ళింలేని, బాధ్యతా రహితుడయిన అధిక ప్రసంగి కాగలడు. సత్యానికి, వాస్తవికతకు, న్యాయానికి దూరమయి, వినేవారిని ప్రభావితం చేసే ప్రతి విషయాన్నీ చెబుతాడు, అది ఎంతటి అబద్ధమయినా, అతిశయోక్తులతో కూడుకున్నదయినా, అన్యాయపరమయిన దయినాసరే. అతని మాటల్లో వివేచనకు బదులు ప్రజా వంచన నిండి ఉంటుంది. ఒక సమగ్ర ఆలోచనా విధానానికి బదులు పరస్పర విరుద్ధ, అసమాన భావాలుంటాయి. సంతులనానికి బదులు అసంతులనముంటుంది. అతను కేవలం తన ముద్ర గట్టిగా పడేలా మాత్రమే వాగ్ధాటిని ఉపయోగిస్తాడు, లేదా జనుల్ని పోరాడజెయ్యడానికి ఒకరిని మరొకరికి విరుద్ధంగా రేకెత్తించ డానికి ప్రసంగ మత్తులో పడవేస్తాడు. దాని ప్రభావంతో జనంలో నైతిక ఉన్నతీ జనించదు, వారి జీవితాల్లో ప్రయోజనకరమయిన పరివర్తనా రూపొందదు. వారిలో ఏ విధమయిన సదాలోచనా విధానమూ, సదాచరణా స్థితీ ఏర్పడదు. పైగా జనం మునుపటి కన్నా హీనమయిన లక్షణాలను ప్రదర్శిస్తారు. కాని మీరు ఇక్కడ చూస్తూనే ఉన్నారు. ప్రవక్త అందజేస్తున్న వచనాల్లో వివేచన ఉంది. ఒక సముచిత సమగ్ర ఆలోచనా విధానముంది. అత్యు న్నత స్థాయి సంతులనముంది. సత్యం, వాస్తవికతలు అనివార్య అంశాలుగా ఉన్నాయి. ఒక్కొక్క మాట ఆచితూచి పలికినట్లు, అక్షరమక్షరం నికరంగా దిద్దినట్లు కానవస్తుంది. అతని ప్రసంగంలో సృష్టిరాశి సంస్కరణ తప్ప మరే ఉద్దేశ్యమూ మీరు చూపలేరు. అతను పలికే ఏ మాటలోనూ అతని వ్యక్తిగత, కుటుంబ, జాతీయ–ఎలాంటి ప్రాపంచిక లక్ష్యం మచ్చుకయినా అగుపడదు. జనం ఏ ప్రమత్తతలో పడిపోయారో దాని దుష్పరిణామాలను గురించి హెచ్చరించాలని మాత్రమే అతను కోరుకుంటున్నాడు. స్వయంగా వారి మేలు ఇమిడి ఉన్న మార్గం వైపునకే పిలువాలని అభిలషిస్తున్నాడు. ఇంకా అతని ఉపన్యాసం వల్ల ఏర్పడిన ప్రభావాలు కూడా మాంత్రికుల ప్రభావాలకు పూర్తిగా భిన్నమయినవి. ఇక్కడ ప్రభావితుడయిన ప్రతి వ్యక్తి జీవితం అందంగా రూపుదిద్దుకుంది. ఈ వ్యక్తి మునుపటి కన్నా నీతిమంతుడయిన వ్యక్తిగా తయారయ్యాడు. ఇతని వైఖరి అంతటా శుభశ్రేయాలు, సంస్కరణలే గోచరిస్తున్నాయి. ఇక మీరే ఆలోచించండి, మాంత్రికులు చెప్పే మాటలు ఇలాగే ఉంటాయా? వారి మంత్రతంత్రాల వల్ల ఇలాంటి పరిణామాలే ముందుకు వస్తాయా?

4. అంటే పుట్టించి ఆయన క్రియాశూన్యుడయి పోలేదు. తాను సృష్టించిన విశ్వవ్యవస్థ పరిపాలనాసనం మీద తానే స్వయంగా కొలువు తీరాడు. ఇప్పుడు యావత్తు జగతి నిర్వహణ అంతా ఆచరణాత్మకంగా ఆయన చేతుల్లోనే ఉంది. దైవం జగతిని సృష్టించి, దాని ఇష్టానుసారం అది కొనసాగడానికి ఇట్టే వదలి పెట్టాడని, లేదా ఇతరులు తమకు తోచిన విధంగా దాన్ని వినియోగించి నిర్వహించడానికి వారికి అప్పగించాడని మూర్ఖులు భావిస్తుంటారు. ఖుర్‌ఆన్ దీనికి పూర్తిగా భిన్నమయిన వాస్తవాన్ని ముందుంచుతుంది. పరమ ప్రభువు అల్లాహ్ తన సృష్టి కర్మాగారం మొత్తాన్ని తానే పరిపాలిస్తున్నాడు. సర్వాధికా రాలు ఆయనకే హస్తగతమయి ఉన్నాయి. అధికారసత్తా పాశం పూర్తిగా స్వయంగా ఆయన అధీనంలోనే ఉంది. విశ్వంలో మూలమూలన అనుక్షణం జరిగేదంతా నేరుగా ఆయన ఆజ్ఞ లేదా అనుజ్ఞ వల్ల సతతం జరుగుతూ ఉంటుంది. కళకళలాడే ఈ ఉనికి పట్టును ఒకప్పుడు పుట్టించడం వరకే ఆయన పాత్ర పరిమితం కాదు. అనునిత్యం ఆయనే దాని యాజమాన్యం

إِلَيْهِ مَرْجِعُكُمْ جَمِيعًا ۖ وَعْدَ اللَّهِ حَقًّا ۚ إِنَّهُ يَبْدَأُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ لِيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ بِالْقِسْطِ ۚ وَالَّذِينَ كَفَرُوا لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيمٍ وَعَذَابٌ أَلِيمٌ بِمَا كَانُوا يَكْفُرُونَ ۝

4 ఆయన వైపునకే మీరంతా మరలి పోవలసి ఉంది,[8] ఇది అల్లాహ్ చేస్తున్న గట్టి వాగ్దానం. నిస్సందేహంగా, సృష్టిని ప్రారంభించేవాడు ఆయనే; తిరిగి ఆయనే పునఃసృష్టి కూడా చేస్తాడు[9] – తద్వారా విశ్వసించి సదాచార పరాయణులయిన వారికి సంపూర్ణ న్యాయబద్ధంగా ప్రతిఫలమివ్వాలని, మరెవరయితే తిరస్కార వైఖరి నవలంబించారో వారు తాము పాల్పడుతూ ఉన్న సత్య తిరస్కారానికి శాస్తిగా మరిగే నీరు త్రాగాలని, బాధాకరమయిన శిక్షననుభవించాలని.[10]

నెరుపుతున్నాడు. ఆయన నిలుపడం చేతనే అది నిలబడి ఉంది. ఆయన నడపడం చేతనే అది నడుస్తూ ఉంది. (వివరాలకు అల్ ఆరాఫ్ సూరా : పాద సూచికలు. 40, 41 చూడండి)

5. అంటే, ప్రపంచ నిర్వహణలో ఇతరులు జోక్యం కలుగజేసుకోవడం అలా ఉంచి, దైవానికి సిఫారసు చేసి ఆయన నిర్ణయాన్ని దేన్నయినా మార్చగలగడానికి లేదా ఒకరి అదృష్టాన్ని తీర్చిదిద్దగలగడానికి లేదా చెరపగలగడానికి కూడా ఎవరికీ ఏ అధికారమూ లేదు. ఎవరయినా ఏదయినా చేయగలిగితే అది కేవలం దైవానికి వేడుకోలు పెట్టుకోవడం. కాని వేడుకోలును ఆమోదించడం, ఆమోదించకపోవడం అన్నది దైవం అభీష్టం మీద ఆధారపడి ఉంటుంది. దేవుని సామ్రాజ్యంలో, తన మాటను చెల్లించి తీరగలవాడు, తన సిఫారసుకు తిరుగులేనివాడు, దైవ పాలనా పీఠం కోడును పట్టుకుని తన మాటను చెల్లింపనంత వరకు తిష్ఠవేసుకుని కూర్చోగలవాడు–అంతటి శక్తిశాలి ఎవ్వడూ లేడు.

6. పైన వచ్చిన మూడు వ్యాక్యాల్లో 'దైవమే వాస్తవంగా మీ ప్రభువు' అనే విషయ వాస్తవికతకు సంబంధించిన వివరణ ఉంది. ఇప్పుడేమో ఈ వాస్తవికత దృష్ట్యా మీ వైఖరి ఏమయి ఉండాలి అనేది తెలుపడం జరుగుతోంది. ప్రభుసత్తా పూర్తిగా దైవానికే చెందినదవడం వాస్తవమయినప్పుడు మీరు కేవలం ఆయన్నే ఆరాధించడం దాని అనివార్యపరిణామం. ఏ విధంగా ప్రభుసత్తా అనే పదంలో పరిపోషణ, స్వామ్యం, పరిపాలన అనే మూడు భావాలు ఇమిడి ఉన్నాయో, అలాగే దీనికి ఎదురుగా 'ఆరాధన' (ఇబాదత్) అనే పదంలోనూ మూడు భావాలు ఇమిడి ఉన్నాయి. పూజ, దాస్యం, విధేయత. దేవుడు ఒక్కడే పరిపోషకుడు అయినప్పుడు అనివార్యంగా మనిషి ఆయనకే కృతజ్ఞుడయి మెలగాలి; ఆయన్నే వేడుకోవాలి; ఆయన సమక్షంలోనే ప్రేమపూర్వకంగానూ భక్తి ప్రతిపత్తులతోనూ తల వంచాలి. ఇది ఇబాదత్ లేక ఆరాధనకు మొదటి భావం.

దేవుడు ఒక్కడే స్వామి, యజమాని అని ఒప్పుకుంటే అనివార్యంగా మానవుడు ఆయనకు సేవకుడయి, దాసుడయి జీవించాలి. ఆయనకు ప్రతిగా స్వతంత్ర వైఖరిని అవలంబించ రాదు. ఆయనకు తప్ప మరెవరికీ బుద్ధిపరంగానూ ఆచరణాత్మ కంగానూ దాస్యం చేయరాదు. ఇది ఆరాధనకు రెండవ భావం. దేవుడు ఒక్కడే పరిపాలకుడవడం చేత అనివార్యంగా మానవుడు ఆయన ఆజ్ఞాపాలన, ఆయన శాసనానుసరణ చేయాలి. తాను స్వయంగా తన పాలకుడూ కారాదు, ఆయన తప్ప ఇతరుల పాలనాధికారాన్నీ స్వీకరించరాదు. ఇది ఆరాధనకు మూడవ భావం.

7. అంటే, ఈ యదార్థాన్ని మీ ముందు స్పష్టంగా విడమర్చి తెలిపిన తరువాత, ఈ యదార్థం సమక్షంలో మీరు అనుసరించ వలసిన వైఖరి ఏమయి ఉండాలో తేటతెల్లంగా చెప్పిన తరువాత, ఇప్పుడు కూడా మీరు కళ్ళు తెరువరా, మీ జీవిత విధానమంతా ఇప్పటివరకూ యదార్థానికి వ్యతిరేకంగా నెలకొనడానికి కారణమయిన అపోహల్లోనే పడి కొట్టుమిట్టాడుతూ ఉంటారా?

8. ఇది ప్రవక్త బోధనలోని రెండవ మౌలిక సూత్రం. మొదటి మౌలిక అంశం, మీ ప్రభువు కేవలం అల్లాహ్ ఒక్కడే కనుక ఆయన్నే ఆరాధించండి అన్నది. రెండవ మౌలికాంశం, మీరు ఈ ప్రపంచం నుంచి నిష్క్రమించి, మీ ప్రభువు వద్దకు తిరిగివెళ్లి లెక్క చూపవలసి ఉంది అన్నది.

هُوَ الَّذِیْ جَعَلَ الشَّمْسَ ضِیَآءً وَّ الْقَمَرَ نُوْرًا وَّ قَدَّرَهٗ مَنَازِلَ لِتَعْلَمُوْا عَدَدَ السِّنِیْنَ وَ
الْحِسَابَ ؕ مَا خَلَقَ اللّٰهُ ذٰلِكَ اِلَّا بِالْحَقِّ ۚ یُفَصِّلُ الْاٰیٰتِ لِقَوْمٍ یَّعْلَمُوْنَ ۝ اِنَّ
فِی اخْتِلَافِ الَّیْلِ وَ النَّهَارِ وَ مَا خَلَقَ اللّٰهُ فِی السَّمٰوٰتِ وَ الْاَرْضِ لَاٰیٰتٍ لِّقَوْمٍ یَّتَّقُوْنَ ۝

5 - 6 ఆయనే సూర్యుణ్ణి ప్రకాశమానమయినదిగా చేశాడు, చంద్రుణ్ణి జ్యోతిర్మయం చేశాడు. చంద్రుని పెరిగే తరిగే దశల్ని సరిగ్గా క్రమబద్ధంగా నిర్ణయించాడు; తద్వారా మీరు సంవత్సరాల, తేదీల లెక్కలు కనుగొనాలని. ఇదంతా అల్లాహ్ (ఏదో నవ్వులాటగా కాదు) ఉద్దేశ్య విహితంగానే చేశాడు. ఆయన తన సూచనల్ని జ్ఞానం కలవారికి విడమర్చి మరీ తెలుపుతున్నాడు. నిస్సందేహంగా రేయింబవళ్ల పరివర్తనలో, భూమ్యాకాశాల్లో అల్లాహ్ సృష్టించిన ప్రతి వస్తువులో (వక్రదృష్టి, వక్రగమనం) నుండి తప్పించుకోవాలని కోరుకునే వారికి ఎన్నో సూచనలున్నాయి.[11]

9. ఈ వాక్యంలో వాదనా ఉంది, దానికి నిదర్శనమూ ఉంది. వాదన, దేవుడు మానవుణ్ణి తిరిగి పుట్టిస్తాడన్నది. దానికి నిదర్శనం, ఆయనే మానవుణ్ణి తొలిసారి పుట్టించాడన్నది. దేవుడే సృష్టిని ప్రారంభించాడని అంగీకరించే వ్యక్తి ఆ దేవుడే ఈ సృష్టిని తిరిగి సృష్టిస్తాడంటే అసాధ్యమని, బుద్ధికందని విషయమని వాదించలేడు. (ఫాదరీలు బోధించే మతం బారి నుండి పలాయనం అవడానికి 'కర్తలేని సృష్టి' వంటి అవివేక సిద్ధాంతాన్ని స్వీకరించిన నాస్తికులు తప్ప దీన్ని నిరాకరించే వారెవరు?)

10. అల్లాహ్ మానవుణ్ణి తిరిగి సృష్టించడానికి ఏర్పడిన అవసరం ఇది. పైన పేర్కొన్న నిదర్శనంలో, సృష్టికి పునస్సృష్టి సాధ్యం అనడానికీ, దాన్ని అసాధ్యమని భావించడం సరికాదన డానికీ చాలినంత నిరూపణ ఉంది. అయినా ఇప్పుడు పునస్సృష్టి బౌద్ధికంగాను, న్యాయపరంగానూ అవసరమని, ఈ ఆవశ్యకతను పునస్సృష్టి ద్వారా తప్ప మరే విధంగానూ నెరవేర్చడం సాధ్యం కాదని తెలుపడం జరుగుతోంది. దైవాన్ని తమ ఏకైక ప్రభువుగా ఎంచి సరయిన దాస్యమార్గం అవలంబించేవారు, తమ ఈ సముచిత వైఖరికి పూర్తిస్థాయి ప్రతిఫలానికి అర్హులు. సత్యాన్ని తిరస్కరించి దానికి భిన్నంగా జీవితం గడిపేవారు కూడా తమ ఈ అనుచిత వైఖరికి దుష్పరిణామాన్ని చవిచూడటానికీ పాత్రులు. ఈ ఆవశ్యకత ప్రస్తుత ప్రాపంచిక జీవితంలో నెరవేరకపోతే (ఇది నెరవేరడం లేదన్న విషయం మొండివానికి తప్ప ప్రతి వ్యక్తికీ తెలుసు) దాన్ని నెరవేర్చడానికి నిస్సంకోచంగా మరో జీవితం అనివార్యం. *(వివరాలకు అల్ ఆరాఫ్ సూరా: పాద సూచిక 30; హూద్ సూరా: పాదసూచిక105 చూడండి)*

11. ఇది పరలోక విశ్వాసానికి మూడవ నిదర్శనం. విశ్వంలో అల్లాహ్ నిర్వహించే కార్యాలన్నీ నలువైపులా కానవస్తున్నాయి. వాటి పెద్ద పెద్ద చిహ్నాలు సూర్యుడు, చంద్రుడు, రేయింబవళ్ళ భ్రమణం రూపంలో ప్రతి వ్యక్తి సమక్షంలోనూ ఉన్నాయి. వీటిని బట్టి తెలిసేదేమిటంటే, ఈ మహోన్నత సృష్టి కర్మాగారాన్ని సృష్టించిన వాడు ఏదో చిన్న పిల్లవాడు కాడు, కేవలం ఆటగా దీన్ని సృజించి, మొగమొత్తిన తరువాత ఈ మొత్తం ఇసుక గూడును కుప్పగా కూలదోయడానికి! ఆయన చేసే ప్రతి పనిలో సువ్యవస్థ ఉన్నట్లు, వివేచన, ఔచితీ విజ్ఞతలు ఉన్నట్లు, ఒక్కొక్క అణువు సృజనలో లోతయిన లక్ష్యం ఇమిడి ఉన్నట్లు స్పష్టంగా ద్యోతకమవుతోంది. ఆయన వివేచనాపరుడు అయినట్లు, ఆయన వివేచనా చిహ్నాలు మీ ముందు తేటతెల్లంగా బహిర్గతమవుతున్న ప్పుడు, ఆయన మానవునికి బుద్ధి, నైతిక స్పృహ, స్వేచ్ఛాయుత మయిన బాధ్యతలు, ప్రపంచాన్ని వినియోగించుకునే స్వేచ్ఛ ఇచ్చి అతని జీవన కార్యకలాపాల లెక్కలు ఎన్నడూ చూడడని ఎందుకనుకుంటున్నారు? తత్కారణంగా బుద్ధిపరంగా, నీతి పరంగా అనివార్యమయి రూపొందే సద్ఫలితానికి లేదా దుష్ఫలితానికి సంబంధించిన యోగ్యతలను లెక్కచేయక ఇట్టే వదలిపెడతాడని మీరు ఎలా ఆశిస్తున్నారు?

إِنَّ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا وَرَضُوا بِالْحَيَاةِ الدُّنْيَا وَاطْمَأَنُّوا بِهَا
وَالَّذِينَ هُمْ عَنْ آيَاتِنَا غَافِلُونَ ۝ أُولَٰئِكَ مَأْوَاهُمُ النَّارُ بِمَا كَانُوا يَكْسِبُونَ ۝

7 – 8 వాస్తవానికి మమ్మల్ని కలుసుకోవడం పట్ల నమ్మకం లేని వారు, ప్రపంచ జీవితానికే రాజీపడి సంతుష్టులయిపోయినవారు, మా సూచనల పట్ల ప్రమత్తులయి ఉన్నవారు– (తమ తప్పుడు విశ్వాసం, తప్పుడు ఆచరణా విధానం కారణంగా) సంపాదించుకున్న చెడుగులకు శాస్తిగా వారి అంతిమ నివాసం నరకమే కాగలదు.[12]

ఈ విధంగా ఈ ఆయత్‌లలో పరలోక విశ్వాసాన్ని పొందుపర చడంతోపాటు దానికి మూడు నిదర్శనాలు సరయిన, సహేతుక క్రమంలో ముందుంచడం జరిగింది:

ఒకటి, మొదటి జీవితం 'సాధ్యమ'న్న విషయం 'వాస్తవ' రూపంలో కానవస్తోంది గనక రెండవ జీవితం కూడా సాధ్యమే.

రెండు, రెండవ జీవితం అవసరం. ప్రస్తుత జీవితంలో మనిషి తన నైతిక బాధ్యతను సరయిన విధంగానో లేదా తప్పుడు రీతిలోనో నిర్వహించినందుకు బహుమానానికో శిక్షకో పాత్రు డవుతాడు. ఆ కారణంగా బుద్ధి చెప్పేది, న్యాయం కోరేదీ మరో జీవితం కావాలనే, అందులో ప్రతి వ్యక్తీ తన నైతిక ప్రవర్తనకు తాను పాత్రుడయిన ఫలితమేమిటో చవిచూడాలి.

మూడు, బుద్ధీ న్యాయాల రీత్యా రెండవ జీవితం అవసరమయితే ఈ ఆవశ్యకతను తప్పక నెరవేర్చడం జరుగుతుంది. మనిషీ, విశ్వం – ఈ రెంటి సృష్టికర్త వివేచనాపరుడు. వివేచనా పరు డయిన వాడు, వివేచన, న్యాయాలు కోరే దాన్ని నెరవేర్చకుండా మానివేస్తాడని ఆశించలేము.

పరిశీలనగా చూస్తే మరణానంతర జీవితాన్ని హేతుబద్ధ నిదర్శనా లతో నిరూపించడానికి ఈ మూడు నిదర్శనాలే సాధ్యం, ఇవే సరిపోతాయి కూడా. ఈ నిదర్శనాల తరువాత ఇక మిగిలిన 'కొరత' కేవలం మనిషికి కళ్ళ ఎదుట చూపించడం మాత్రమే. అంటే 'సాధ్యమయిన విషయం, రూపొందడం అవసరమయిన విషయం, రూపొందించడంలో విజ్ఞతా వివేచనల ఆవశ్యకతగల విషయం, ఇదో, అదీ నీ కళ్ళ ముందర ప్రత్యక్షమయింది' అని చూపించడం ఒక్కటే తరువాయి. కాని ఈ 'కొరత' ఎట్టి పరిస్థితి లోనూ ప్రస్తుత ప్రాపంచిక జీవితంలో నేరవేర్చడం జరగదు. చూసి విశ్వసించడంలో అర్థమే లేదు. అల్లాహ్, మనిషిని పరీక్షించాలని కోరుతున్నది ఇదే, ఇంద్రియ జ్ఞానానికి, అనుభవా నికి అతీతమయిన వాస్తవాలను మనిషి కేవలం చింతన, ఆలోచనా ప్రధానంగాను, హేతుబద్ధమయిన, సరయిన నిర్ధారణల ద్వారాను విశ్వసిస్తాడా లేదా అన్నదే.

ఈ సందర్భంలో మరో ముఖ్యమయిన విషయం కూడా వివరించడం జరిగింది. దీన్ని లోతుగా పరిశీలించవలసి ఉంటుంది. "అల్లాహ్ తన సూచనల్ని విజ్ఞులయిన వారికి విడమర్చి తెలుపుతున్నాడు" అనీ ఇంకా "అపదృష్టి నుండి, అపగమనం నుండి కాపాడుకోవాలనుకునే వారికి అల్లాహ్ సృష్టించిన ప్రతి వస్తువులోనూ సూచనలున్నాయి" అనీ చెప్పడం జరిగింది. దీని భావమేమిటంటే, జీవకళతో నవనవలాడే సకల సృష్టితాల్లోనూ నలువైపులా నిదర్శనాలను వ్యాపింపజేసి పెట్టాడు దేవుడు. అవి ప్రదర్శితాల వెనక దాగి ఉన్న వాస్తవాలను అతి స్పష్టంగా సూచిస్తూ ఉంటాయి. కాని ఈ సూచనల ద్వారా వాస్తవాల వరకు చేరగలగాలని కోరుకునే వారిలో ఈ రెండు గుణాలుండాలి :

ఒకటి, వారు అజ్ఞాన పూర్వకమయిన దురభిమానాలకు దూరంగా ఉంటూ నిజ జ్ఞాన సముపార్జన కొరకు అల్లాహ్ మానవునికి ప్రసాదించిన సాధనాలను ఉపయోగించుకోవాలి.

రెండు, తాము అపమార్గాన్ని తప్పించుకుని సన్మార్గాన్ని అవలం బించాలన్న అభిలాష స్వయంగా వారిలో ఏర్పడాలి.

12. ఇక్కడ మరోసారి వాదనతో పాటు దాని నిదర్శనం కూడా సూచనప్రాయంగా తెలుపడం జరిగింది. వాదన, పరలోక విశ్వాసాన్ని తిరస్కరించినందుకు తప్పనిసరి అంతిమ పరిణామం నరకం అన్నది. దానికి నిరూపణ, ఈ విశ్వాసాన్ని తిరస్కరించి నందుకు లేదా మనసులో దాని స్పృహ లేని కారణంగా చెడులనే

కొనితెచ్చుకుంటాడు, అవి నరక శిక్షకు తప్ప మరెటూ గొని పోవు.ఇది వాస్తవం. వేనవేల సంవత్సరాల మానవ ప్రవర్తనకు సంబంధించిన అనుభవం దీనికి సాక్షి. తమ్ము తాము దైవం ఎదుట జవాబుదారులుగా, బాధ్యతాయుతులుగా భావించని వారికి, అంతిమంగా తమ జీవితపు కార్యకలాపాల చిట్టానంతా దైవానికి సమర్పించుకోవలసి ఉందనే భయం అసలే ఉండదు. జీవితమంటే ఇహలోక జీవితమే అని భావిస్తారు; సఫలత కయినా, నిష్ఫలతకయినా గీటురాయి, ప్రపంచంలో మానవుడు సుసంపన్నతతో, సౌలభ్యాలతో, సౌభాగ్యాలతో, కీర్తి ప్రతిష్టలతో, బలసంపదతో జీవించడమే అన్న భ్రమల ఆధారంగా బ్రతికే వారు; తమ ఈ భౌతిక వ్యామోహ ప్రధానమయిన భావాల కారణంగా దైవ వచనాలను అలక్ష్యపరచేవారు – ఇలాంటి వారి జీవితమంతా అపమార్గం పాలయి పోతుంది. వారు ప్రపంచంలో కళ్ళెం లేని గుర్రాలయి పోతారు. అత్యంత హేయ మయిన గుణాలు, నడవడి వీరికి అబ్బుతాయి. వీరు దేవుని నేలను దౌష్ట్యం, దౌర్జన్యాలతో; అత్యాచారం, అతిక్రమణలతో నింపివేస్తారు. ఈ కారణంగా నరకపాత్రులవుతారు.

ఇది పరలోక విశ్వాసానికి మరో విధమయిన నిదర్శనం. మొదటి మూడు నిదర్శనాలు హేతుపరమయినవి; ఇది అనుభవ పరమయింది. ఇక్కడ దీన్ని కేవలం సూచనప్రాయంగా తెలుపడం జరిగింది. కాని ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల దీని వివరణ దొరుకు తుంది. ఈ నిదర్శనం క్లుప్తంగా ఏమిటంటే, మానవుని వ్యక్తిగత వైఖరి అయినా, మానవ వర్గాల సామూహిక వైఖరి అయినా సంస్కరించబడాలంటే ఒకటే మార్గం; తమ ఆచరణల విషయంలో మానవులు దైవం సమక్షాన జవాబు చెప్పుకోవలసి ఉంది అనే చైతన్యం, దృఢవిశ్వాసం మానవుల్లో ఏర్పడాలి, మానవ శీల నిర్మాణపు పునాదుల్లో అవి నాటుకుపోనంత వరకు ఇది సాధ్యంకాదు. ఇలా ఎందుకు జరుగుతుంది అన్నదే గమనార్హ మయిన విషయం. ఈ చేతన, ఈ విశ్వాసం లుప్తమయినా, బలహీనపడినా మానవ స్వభావం, ప్రవర్తనలు చెదుల దారిని అనుసరించడానికి కారణమేమిటి? పరలోక విశ్వాసం మౌలిక విషయ వాస్తవికతకు అనుగుణంగా లేకపోతే, దాని తిరస్కారం ఈ వాస్తవికతకు విరుద్ధం కాకపోతే, ఈ స్వీకార తిరస్కారాల ఈ పరిణామాలు, అనివార్యంగా నిరంతరాయంగా ఇలా మన అనుభవంలోకి రావడం సాధ్యమయ్యేది కాదు. ఒకే విషయం వల్ల సతతం సరయిన ఫలితాలు వెలువడటం, అది లేకపోతే ఫలితాలు సదా తప్పుగా రూపొందడం, స్వయంగా ఆ విషయమే సరయినదనడానికి ఖచ్చితమయిన నిరూపణ.

దీనికి ప్రతిగా ఈ ఒక నిరూపణను తరచూ చూపెట్టడం జరుగు తుంది: చాలా మంది పరలోక తిరస్కారులున్నారు, వారి నైతికతాతత్వం, ఆచరణా నియమావళి ఆసాంతం నాస్తికత్వం, భౌతిక తత్వం ఆధారంగా ఏర్పడింది; అయినా వారి స్వరూప స్వభావాలు పరిశుద్ధమయినవి; వారిచేత అత్యాచారంగాని, అల్లకల్లోలంగాని, పాపకార్యాలు గాని ఏ మాత్రం జరగవు; వారు తమ వ్యవహారాలన్నింటిలో సచ్ఛీలురుగా, తోటి మానవుల సేవకులుగా అలరారుతారు. ఈ నిదర్శనం ఎంత బలహీన మయిందో కాస్త ఆలోచిస్తే తేటతెల్లమవుతుంది. సమస్త భౌతిక తత్వాలను, ధర్మవిహీన భావాలను, ఆలోచన విధానాలను పరిశీలించి చూడాలి. ఆ నైతిక సుగుణాల పునాదిలో, ఆచర ణాత్మక సౌజన్యాల భూమికలో ఎక్కడా ఏ పటిష్ఠ ఆధారమూ దొరకదు. 'సౌజన్యశీలుర'యిన ఈ నాస్తికులకు అందజేసే ప్రశంసాంజలికి మూలాధారమే కానరాదు. వీరి మత రహిత తత్వాలలో, సత్యసంధతకు, నిజాయితీకి, వాగ్దాన పాలనకు. న్యాయశీలతకు, కరుణకు, అనుగ్రహానికి, త్యాగానికి, సానుభూతికి, ఆత్మ నిగ్రహానికి, సౌశీల్యానికి, సత్యజ్ఞతకు, హక్కుల నిర్వర్తనకు ఏవయినా ప్రేరకాలున్నాయని ఏ తర్కం ద్వారానూ నిరూపించడం సాధ్యం కాదు. దైవాన్నీ, పరలోకాన్నీ కాదన్న తరువాత నైతికతకు ఏదయినా ఆచరణీయమయిన వ్యవస్థ నిర్మాణం సాధ్యమయితే, అది ప్రయోజన ప్రధానమయిన (Utilitarionism) ఆధారమే కాగలదు. మిగతా తాత్విక సిద్ధాంతాలన్నీ కేవలం ఊహాజనితమయిన కబుర్లు; పుస్తకాలకు పరిమితమయిన సూత్రాలే తప్ప ఆచరణీయమయినవి కావు. ప్రయోజన తత్వం సృష్టించే నైతికతకు ఎంత విస్తృతి నిచ్చినా అది పరిమితమే కాగలదు. దాని ప్రకారం, మనిషి చేసే ఏ పని వల్లనయినా అతనికో, అతనితో సంబంధమున్న సమాజా నికో ప్రయోజనం ఇహలోకంలోనే ప్రాప్తమయ్యే అవకాశం ఉండాలి. అలాంటప్పుడే ఆ పని చేయాలి. ఈ పరిమిత భావాన్ని ఆ నైతికతత్వం ఎంత సేపటికీ దాటిపోజాలదు. ఏ పనినయినా

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ يَهْدِيهِمْ رَبُّهُم بِإِيمَانِهِمْ
تَجْرِي مِن تَحْتِهِمُ الْأَنْهَارُ فِي جَنَّاتِ النَّعِيمِ ۝٩ دَعْوَاهُمْ فِيهَا سُبْحَانَكَ
اللَّهُمَّ وَتَحِيَّتُهُمْ فِيهَا سَلَامٌ ۚ وَآخِرُ دَعْوَاهُمْ أَنِ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ۝١٠ ع ١

9 – 10 ఇది కూడా వాస్తవమే, విశ్వసించిన వారిని, (అంటే ఈ గ్రంథంలో పొందుపరచిన యదార్థాలను స్వీకరించిన వారిని), సదాచార తత్పరులయిన వారిని, వారి ప్రభువు వారి విశ్వాసం కారణంగా, సన్మార్గాన నడిపిస్తాడు, వరప్రసాదాలు నిండిన తోటల్లోకి, వాటి దిగువన కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి.[13] అక్కడ వారి కీర్తనా వచనం, "పరిశుద్ధుడవు నీవు దేవా" అన్నది; అక్కడ వారి శుభాభివాదం, "శాంతి కలుగు గాక" అన్నది, వారి మాటల చివరి పలుకులు, "సమస్త స్తోత్రాలు నిఖిల జగతికి ప్రభువయిన అల్లాహ్‌కే చెందుతాయి" అన్నవి.[14] ع 1

లాభం కలిగే ఆశ, నష్టం కలిగించే భయం ఆధారంగానే చేస్తాడు మనిషి. అంటే–నిజం, అబద్ధం; నిజాయితీ, వంచన; నమ్మకం, అపనమ్మకం; విశ్వసనీయత, విద్రోహం; న్యాయం, అన్యాయం; మొత్తానికి ఏ సత్కార్యాన్నయినా, దానికి విరుద్ధకార్యాన్నయినా, సమయానుకూలంగా మనిషి చేత చేయిస్తుంది ఈ ప్రయోజన తత్వ నైతికత. ఈ నైతికతకు అత్యుత్తమ ఉదాహరణగా ప్రస్తుత కాలంలో ఇంగ్లీషు జాతిని తీసుకోవచ్చు. దాన్ని ఈ విషయంలో దృష్టాంతంగా చూపిస్తారు కూడా. పరలోక భావన లేకుండా భౌతికవాద జీవన సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ఉన్నప్పటికీ ఈ జాతి ప్రజలు సాధారణంగా ఇతరులకన్నా సత్యవంతులు, నిష్కర్ష వ్యవహర్తలు, నిజాయితీపరులు, వాగ్దాన పాలకులు, న్యాయ శీలురు, విశ్వసనీయ వ్యవహారతత్పరులు అని అంటారు. కాని వాస్తవమేమిటంటే ప్రయోజన ప్రధానమయిన నైతికత అస్థిరమయినది. దీనికి అత్యంత ప్రస్ఫుటమయిన ఆచరణాత్మక నిదర్శనం కూడా ఇంగ్లీషు జాతి చరిత్రలోనే దొరుకుతుంది. వాస్తవంగా ఇంగ్లీషు వాళ్ళలో సత్యసంధత, న్యాయశీలత, నిజాయితీ తత్పరత, వాగ్దాన పాలన వంటి గుణాలు, శాశ్వత నైతిక సుగుణాలు అనే విశ్వాసం ఆధారంగా ఏర్పడలేదు. అలాగనక రూపొంది ఉంటే, ఒక్కొక్క ఇంగ్లీషు వ్యక్తి తన వ్యక్తిగత శీల స్వభావాల్లో వీటిని అనుసరించేవాడు అయినప్పుడు, జాతి మొత్తం కలసి తమ ప్రతినిధులు, తమ సామూహిక కార్య కలాపాల అధినేతలుగా నియమించిన వారు పెద్ద ఎత్తున దాని రాజ్యాన్నీ, దాని అంతర్జాతీయ వ్యవహారాలను దానికి భిన్న మయిన విధంగా నడిపేవారు కావడం సాధ్యమయ్యేదా? వారు ఈ వ్యవహారాలను నడపడంలో విచ్చలవిడిగా అబద్ధానికి, వాగ్దాన భంగానికి, అత్యాచారానికి, అన్యాయానికి, అవినీతికి పాల్పడుతూ ఉంటే జాతి మొత్తం దాన్ని చూస్తూ వారి పట్ల విశ్వసనీయత కనబరచడం ఎలా సాధ్యమయ్యేది? ఈ జాతి ప్రజలు శాశ్వత నైతిక ప్రమాణాలను నమ్మరనడానికి ఇది స్పష్టమయిన నిరూపణ కాదా? దానికి బదులు ప్రాపంచిక లాభనష్టాల రీత్యా ఒకేసారి రెండు విరుద్ధ నైతిక వైఖరుల్ని అవలబిస్తారని, అవలంబించగలరని అనడానికి ఇంతకన్నా వేరే దృష్టాంతం కావాలా?

అయినప్పటికీ, దైవాన్ని, పరలోకాన్ని తిరస్కరించిన వ్యక్తి కొన్ని శాశ్వత సుగుణాలను పాటించేవాడు, కొన్ని దుర్గుణాలకు దూరంగా ఉండేవాడు ఎవడయినా ప్రపంచంలో ఉన్నాడంటే, నిజానికి అతని ఈ సదాచార అవలంబన, దురాచార విసర్జన అతని భౌతికవాద జీవన సిద్ధాంతం వల్ల అబ్బినవి కావు. వాస్తవంగా అవి అతని ఆంతర్యంలో అచేతనంగా తిష్టవేసుకున్న ధార్మిక ప్రభావాల ఫలితం. అతని నైతిక సుసంపన్నత అంతా ధర్మబోధనల నుండి గ్రహించినదే. దాన్ని అతను అసమంజసంగా ధర్మరాహిత్య భావంలో వినియోగిస్తున్నాడు. ఎందుకంటే అతను తన ధర్మరహిత, భౌతిక వాద ఖజానాలో ఈ సంపద ఎక్కడి నుండి వచ్చిందో ఎంత మాత్రం ఎత్తిచూపలేదు.

13 ఈ వాక్యాన్ని స్థూలంగా వదలి ముందుకుసాగకండి. ఇందులోని విషయ క్రమం లోతుగా అధ్యయనం చేయతగినది:

వీరికి పరలోకంలో స్వర్గం ఎందుకు ప్రాప్తిస్తుంది? – వీరు ప్రపంచంలో సన్మార్గాన నడిచారు. ప్రతి పనిలో, ప్రతి జీవన రంగంలో, ప్రతి వ్యక్తిగత, సామూహిక వ్యవహారంలో వారు సత్యప్రధానమయిన విధానాన్ని అనుసరించారు, అసత్య విధానాలను వదలిపెట్టారు.

ఇలా అడుగడుగునా, జీవితపు ప్రతి మలుపులో, ప్రతి కూడలిలో వీరికి సరయిన, తప్పయిన విధానాలలో వ్యత్యాసం సత్యాసత్య భేదం, రుజుమార్గం, అపమార్గాల విచక్షణ ఎలా ప్రాప్త మయింది? ఆ విచక్షణ కనుగుణంగా రుజుమార్గాన నిలకడ, వక్రమార్గం నుండి రక్షణకు అవసరమయిన శక్తి వీరికి ఎక్కడి నుండి లభించింది? – వారి ప్రభువు వద్ద నుండి, ఎందుకంటే ఆయనే సైద్ధాంతిక మార్గదర్శకత్వానికీ ఆచరణాత్మక సద్బుద్ధికీ మహాసరోవరం, మూలస్థానం.

వారి ప్రభువు వారికి ఈ మార్గబోధన, ఈ సద్బుద్ధి ఎందుకు ప్రసాదించాడు? – వారి విశ్వాసం కారణంగా.

పైన పేర్కొన్న ఫలితాలు ఏ విశ్వాసం (ఈమాన్) వల్ల ఏర్పడిన ఫలితాలు? – అది కేవలం అంగీకరించడం, నమ్మడం అనే అర్థంలో 'విశ్వాసం' కాదు. వాస్తవానికి అది శీల స్వభావాల్లో ఊపిరిగా విలసిల్లే విశ్వాసం. దాని శక్తి వల్ల మనిషి నైతిక ప్రవర్తనలో, ఆచరణలో సముద్ధరణ వెలిసే విశ్వాసం. మీ శారీరక జీవితంలో మీరు స్వయంగానే గమనిస్తారు, ఉనికిని నిలుపడం, ఆరోగ్యం, కార్యకుశలత, జీవన మాధురీ ఆస్వాదన – వీటి సంప్రాప్తి సరయిన ఆహారం మీద ఆధారపడి ఉంటుంది. కాని ఈ ఫలితాలు కేవలం 'తినడం' అనే ప్రక్రియకు లోనయిన ఆహారం వల్ల ఏర్పడవు. జీర్ణమయి, రక్తంగామారి, నరనరాల్లోకి వెళ్లి శరీరంలోని ప్రతి అవయవం, తన పని సక్రమంగా చేయ టానికి అవసరమయిన శక్తినిచ్చే ఆహారం వల్ల ఏర్పడతాయి. ఇదే రీతిలో నైతిక జీవనంలోనూ సన్మార్గ గ్రహణం, సవ్యదృష్టి, సవ్య గమనం, చివరికి సాఫల్య విజయాలు సాధించడం సరయిన విశ్వాసాల మీద ఆధారపడి ఉంటుంది. కాని ఈ ఫలితాలు, కేవలం నోటితో వెలువడే, లేక మనో మస్తిష్కాల్లో ఏదో మూలన క్రియాశూన్యమయి పడి ఉండే విశ్వాసాల వల్ల రూపొందవు. ఆంతర్యంలో అంతర్లీనమయి, ఆలోచనా తీరుగా, సహజాభిరుచిగా, స్వభావ లక్షణంగా రూపొంది వ్యక్తి చరిత్రలో, శీలంలో, జీవన వైఖరిలో వ్యక్తమయ్యే విశ్వాసాల మూలంగా రూపొందుతాయి. దైవం నియమించిన శరీర ధర్మం రీత్యా, తిని జీర్ణించుకున్న వ్యక్తికే ప్రత్యేకమయిన బహుమానాలకు, తిని కూడా తినని వాడిలానే ఉండే వ్యక్తి అర్హుడు కాడు. అలాంటప్పుడు ఆయన చేసిన నైతిక నియమంలో ఇది ఎలా సాధ్యం? విశ్వసించి సదాచారుడయ్యే వ్యక్తికి కేటాయించిన బహుమానాలకు విశ్వసించి కూడా విశ్వసించని వాడిలానే మెలిగే వ్యక్తి అర్హుడవుతాడని ఎందుకు ఆశించాలి?

14 ఇక్కడ చాలా సున్నితంగా ఒక విషయాన్ని తెలుపడం జరిగింది. ప్రపంచపు పరీక్షా స్థలి నుండి విజయులయి బయలుదేరి, శుభ వరప్రసాదాల స్వర్గాలలోకి ప్రవేశించినప్పుడు ఇలా ఎన్నటికీ జరగదు– అక్కడ ఈ జనం చేరీచేరగానే విలాస సామగ్రి మీద ఆకలిగొన్న వారిలా విరుచుకుపడరు. 'హూర్ కన్యలను ఇలా పంపండి, మధుపానం ఇటు తేండి, సంగీత వాయిద్యాలన్నీ ప్రారంభించండి' అనే నినాదాలూ చేయడం మొదలెట్టరు. స్వర్గం పేరు వినగానే కొందరు వక్రబుద్ధుల మస్తిష్కాల్లో తాండవించే ఇలాంటి దృశ్యంలా అక్కడేమీ జరగదు. వాస్తవానికి సజ్జనులయిన విశ్వాసులు ప్రపంచంలో ఉన్నత ఆలోచనలను, ఉత్తమ నైతికతను అవలంబించి, తమ భావోద్రేకాలను సంస్కరించుకుని, తమ వాంఛల్ని క్రమబద్ధం చేసుకుని, తమ శీల స్వభావాలను పరిశుద్ధ పరచుకుని, తమలో పెంపొందించుకున్న ఉన్నత వ్యక్తిత్వాలు, ప్రపంచ వాతావరణానికి భిన్నమయిన స్వర్గపు పవిత్ర వాతావరణంలో మరింత ఉజ్వల మానమయి ముందుకు వస్తాయి. వారు ప్రపంచంలో పెంచి పోషించిన లక్షణాలు అక్కడ పూర్ణవికాసం ద్వారా పరిణతి చెందిన సద్గుణాలయి వారిలో ఉజ్వలమానంగా దర్శనమిస్తాయి. అక్కడ వారికి అత్యంత ప్రీతిపాత్రమయిన నిమగ్నత అల్లాహ్ స్తోత్రగానం, పరిశుద్ధతా సంకీర్తనమే అవుతుంది. ప్రపంచం లోనూ వీరికి సుపరిచితమయిన అంశం ఇదే. వారు ప్రపంచంలో తమ సామూహిక వైఖరికి ఊపిరిగా విలసిల్లజేసిన పరస్పర శ్రేయోభిలాషా భావమే అక్కడి సమాజంలోనూ పరిఢవిల్లుతూ ఉంటుంది.

وَ لَوْ يُعَجِّلُ اللّٰهُ لِلنَّاسِ الشَّرَّ اسْتِعْجَالَهُمْ بِالْخَيْرِ لَقُضِيَ اِلَيْهِمْ اَجَلُهُمْ ؕ
فَنَذَرُ الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا فِيْ طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ۝ وَاِذَا مَسَّ
الْاِنْسَانَ الضُّرُّ دَعَانَا لِجَنْۢبِهٖۤ اَوْ قَاعِدًا اَوْ قَآئِمًا ۚ فَلَمَّا كَشَفْنَا عَنْهُ ضُرَّهٗ
مَرَّ كَاَنْ لَّمْ يَدْعُنَاۤ اِلٰى ضُرٍّ مَّسَّهٗ ؕ كَذٰلِكَ زُيِّنَ لِلْمُسْرِفِيْنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝

11 - 14 ప్రపంచ ప్రయోజనాలను[15] అర్థించడానికి జనులు ఎంత తొందరపడతారో అల్లాహ్ కూడా వారి పట్ల చెడుగా వ్యవహరించడంలో అంతే తొందరపడినట్లయితే వారి ఆచరణా వ్యవధి ఎప్పుడో అంతమొందించబడి ఉండేది; (కాని ఇది మా విధానం కాదు). అందువల్ల మమ్మల్ని కలుసుకోవడం పట్ల నమ్మకం లేనివారిని తమ తలబిరుసుతనంలో తేరగా తిరగాడటానికి వదులునిచ్చి వేస్తాము. మానవుని స్థితి ఏమిటంటే, అతని మీద ఏదయినా విపత్కర పరిస్థితి తారసపడితే, నిల్చున్నా, కూర్చున్నా, నడుం వాల్చినా మమ్మల్ని పిలుస్తాడు. కాని మేము అతని విపత్తును తొలగించి వేయగానే తాను ఎప్పుడూ తన కష్టకాలంలో మమ్మల్ని పిలువనే పిలువనట్టు దాటిపోతాడు. ఈ విధంగా హద్దులు మీరిన వారికి వారి చేష్టల్ని సొగసయినవిగా చెయ్యడం జరిగింది.

15 పైన వచ్చిన పరిచయ వాక్యాల తరువాత ఇప్పుడు ఉపదేశం, అవగాహనలకుగాను అసలు ప్రసంగం మొదలవుతోంది. ఈ ప్రసంగాన్ని చదివే ముందు దాని పూర్వరంగాన్ని గురించి రెండు విషయాలు దృష్టిలో ఉంచుకోవడం సమంజసం:

ఒకటి, ఈ ప్రసంగానికి కొన్నాళ్ళ ముందే నిరంతరాయంగా సాగిన అత్యంత కఠినమయిన, బాధాకరమయిన కాటకం ముగిసింది. ఆ విపత్తును మక్కావాసులు భరించలేక రోదించారు. ఈ కాటక కాలంలో కురైష్ గర్విష్ఠుల నిక్కబొడుచుకున్న మెడలు చాలా మటుకు వంగిపోయాయి. ఆవేదనతో శోకిస్తూ దైవాన్ని వేడుకునేవారు. విగ్రహారాధన తగ్గిపోయింది. ఒకే దైవం వైపునకు మరలడం పెరిగింది. పరిస్థితులు ఏ స్థాయికి చేరాయంటే చివరికి అబూ సుఫ్యాన్ ప్రవక్త మహనీయులు (స) వద్దకు వచ్చి, మీరు ఈ విపత్తును తొలగించమని దైవాన్ని ప్రార్థించండి అని అభ్యర్థించాడు. కాని కరవు తొలిగిపోయి వానలు కురిసి మంచి రోజులు రాగానే వారు తమ పాత తలబిరుసుతనానికి, దుష్కార్యాలకు, సత్య ధర్మం పట్ల వ్యతిరేక కార్యకలాపాలకు ఒడిగట్టసాగారు. దైవం వైపునకు మరలిన హృదయాలు తిరిగి తమ పాత ప్రమత్తతలో మునిగిపోయాయి. (వివరాలకు *అన్‌నహ్ల్: 113; అల్‌మూమినూన్ : 75-77; అద్ దుఖాన్ : 10-16)*

రెండు, ప్రవక్త మహనీయులు (స) వారిని సత్య తిరస్కారానికి శాస్తిగా జరిగే పరిణామాన్ని గురించి హెచ్చరించినప్పుడల్లా వారు సమాధానంగా, నీవు భయపెట్టే ఆ దైవ శిక్ష ఇంతకూ అసలు రావడం లేదు ఎందుకు, అది రావడంలో ఇంత ఆలస్యం దేనికీ? అని వెటకారంగా అనేవారు.

దీనికి బదులుగా, 'దైవం జనంపైన దయాదాక్షిణ్యాలు చూపడంలో కనబరచే తొందర వారిని శిక్షించడంలోనూ, పాపాలకుగాను వారిని పట్టుకోవడంలోనూ కనబరచడు. మీ వేడుకోలు విని కరవు ఆపదను త్వరగా తొలగించినట్లు మీరు విసిరే సవాలును విని, మీ తలబిరుసుతనాలను చూసి, మీ మీదికి శిక్షను కూడా వెంటనే పంపాలని మీరు కోరుకుంటున్నారు. కాని దైవ విధానం అది కాదు. జనం ఎంతగా తలబిరుసుతనాన్ని చూపెట్టినా, ఆయన వారిని పట్టుకునే ముందు చక్కదిద్దుకునే అవకాశాలను వీలయినంత విరివిగా ఇస్తూ ఉంటాడు. నిరంతరం హెచ్చరికలు పంపుతూ ఉంటాడు.

وَلَقَدْ اَهْلَكْنَا الْقُرُوْنَ مِنْ قَبْلِكُمْ لَمَّا ظَلَمُوْا ۙ وَ جَآءَتْهُمْ رُسُلُهُمْ
بِالْبَيِّنٰتِ وَمَا كَانُوْا لِيُؤْمِنُوْا ۭ كَذٰلِكَ نَجْزِي الْقَوْمَ الْمُجْرِمِيْنَ ۝
ثُمَّ جَعَلْنٰكُمْ خَلٰۗىِٕفَ فِي الْاَرْضِ مِنْۢ بَعْدِهِمْ لِنَنْظُرَ كَيْفَ تَعْمَلُوْنَ ۝

జనులారా, మీకు పూర్వపు జాతులను[16] (అవి ఆయా కాలాల్లో ప్రగతి శిఖరాలను అధిరోహించి ఉన్నప్పుడు) మేము సర్వనాశనం చేశాము– కారణం, వారు దౌర్జన్యకర వైఖరిని అవలంబించారు[17], వారి సందేశహరులు వారి వద్దకు ప్రస్ఫుటమయిన సూచనలు తీసుకువచ్చారు, అయినా వారసలు విశ్వసించడానికే సిద్ధం కాలేదు. ఈ విధంగా మేము అపరాధులకు వారి అపరాధాలకు ప్రతిఫలాన్ని ఇస్తాము. ఇప్పుడు వారి తరువాత మేము మీకు భువిలో వారి స్థానమిచ్చాము – మీరేవిధమయిన ఆచరణ చేస్తారో చూడాలని.[18]

అవకాశపాశం వదులుగా విడిచిపెడుతూ ఉంటాడు. చివరికి రాయితీలన్నీ హద్దులు దాటినప్పుడు, చేష్టలకు శాస్తినిచ్చే నియమాన్ని విధించడం జరుగుతుంది. ఇదీ దైవ విధానం. దీనికి భిన్నంగా సంకుచిత మానవుల వైఖరి అయితే మీరు అవలంబించింది. కష్టం వచ్చి పడితే దైవం గుర్తుకు వచ్చాడు. తల్లడిల్లసాగారు, రోదించసాగారు. అది కాస్తా పోయి నెమ్మది నెలకొనగానే అంతా మరచిపోయారు. 'జాతులు దైవ శిక్షకు పాత్రులయ్యే లక్షణాలు ఇవే' అని సెలవివ్వడం జరిగింది.

16 మూలంలో قَرن **'కర్న్'** అనే పద ప్రయోగం జరిగింది. సర్వసాధారణంగా అరబీ భాషలో దానికి భావం ఒక 'యుగం లోని జనం' అని. కాని దివ్యఖుర్‌ఆన్‌లో ఈ పదాన్ని విభిన్న సందర్భాలలో ప్రయోగించిన తీరును బట్టి చూస్తే 'కర్న్' అంటే ఉద్దేశ్యం, తన కాలంలో ప్రగతి శిఖరాల మీద ఉంటూ పూర్తి స్థాయిలోనో, ఆంశికంగానో ప్రపంచ నాయకత్వ పీఠాన అలరారిన జాతి అని అనిపిస్తోంది. ఇలాంటి జాతి వినాశం జరగటం అంటే తప్పనిసరిగా ఆ జాతి మొత్తాన్ని సమూలంగా నాశనం చెయ్యడం అని అర్థం కాదు. దాన్ని దాని ఉన్నత స్థాయి, నాయకత్వపు స్థాయి నుండి పడదోయడం, దాని సంస్కృతీ నాగరికతలు నాశనమవడం, దాని ప్రత్యేకత సమసిపోవడం, అది విచ్ఛిన్నమయి ముక్కచెక్కలయి ఇతర జాతులలో సంలీనమయిపోవడం అని భావం; ఇది కూడా దాని వినాశానికి ఒక రూపమే.

17 మూలంలో ظلم **'జుల్మ్'** అనే పదం ప్రయోగించడం జరిగింది. సాధారణంగా దీన్ని ప్రయోగించి ఉద్దేశించే పరిమిత భావంలో ఇక్కడ ప్రయోగించలేదు. మానవుడు దైవ దాస్య పరిధులను దాటి పాల్పడే సమస్త పాపకార్యాలకు దీని భావం విస్తరించింది. (వివరాలకు అల్ బకర: పాద సూచిక 49 చూడండి).

18 అరబ్బులను ఉద్దేశించి సంబోధించడం జరుగుతోందన్న విషయం మరువరాదు. ఇక్కడ వీరికి చెప్పింది ఏమిటంటే, గతించిన జాతులకు ఆయా కాలాల్లో పని చేసే అవకాశం ఇవ్వడం జరిగింది. కాని వారు చివరికి దౌర్జన్య విధానాన్ని, విద్రోహ వైఖరిని అవలంబించారు. సన్మార్గాన్ని చూపడానికి పంపిన ప్రవక్తల మాటను వారు వినలేదు. అందువల్ల వారు మా పరీక్షలో విఫలురయ్యారు, రంగం నుండి తొలగించబడ్డారు. ఇక, అరేబియా వాసులారా మీ వంతు వచ్చింది. వారి స్థానంలో పనిచేసే అవకాశం మీకు ఇవ్వడం జరుగుతోంది. పూర్వపు జాతులు విఫలమయి తరిమివేయబడిన పరీక్షా స్థానంలో ఇప్పుడు మీరు నిలుచున్నారు. మీ పరిణామం కూడా వారిలా రూపొంద కూడదని మీరు కోరుకున్నట్లయితే మీకు ఇవ్వ బడుతున్న అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకోండి. గతించిన జాతుల చరిత్ర ద్వారా గుణపాఠం గ్రహించండి. వారి సర్వ వినాశానికి కారణమయిన తప్పుల్ని మీరు తిరిగి చేయకండి.

وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيَاتُنَا بَيِّنٰتٍ ۙ قَالَ الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا ائْتِ بِقُرْاٰنٍ غَيْرِ هٰذَآ
اَوْ بَدِّلْهُ ؕ قُلْ مَا يَكُوْنُ لِيْٓ اَنْ اُبَدِّلَهٗ مِنْ تِلْقَآئِ نَفْسِيْ ۚ اِنْ اَتَّبِعُ اِلَّا مَا يُوْحٰٓى اِلَيَّ ۚ
اِنِّيْٓ اَخَافُ اِنْ عَصَيْتُ رَبِّيْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝ قُلْ لَّوْ شَآءَ اللّٰهُ مَا تَلَوْتُهٗ
عَلَيْكُمْ وَلَآ اَدْرٰىكُمْ بِهٖ ۖ فَقَدْ لَبِثْتُ فِيْكُمْ عُمُرًا مِّنْ قَبْلِهٖ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ۝

15 – 17 వారికి అతి స్పష్టమయిన మా మాటలను వినిపించినప్పుడు, మమ్మల్ని కలుసుకునే ఆశలేని వారు, "ఇది కాక మరే ఖుర్‌ఆన్‌నయినా తీసుకురండి, లేదా ఇందులో ఏదయినా సవరణ చెయ్యండి,"[19] అని అంటారు. ముహమ్మద్, వారికి చెప్పు,"ఇందులో నా తరఫున ఏవయినా మార్పులు చేర్పులు చేసుకోవడం నా పని కాదు, నేను కేవలం నా వద్దకు పంపించే వహీని అనుసరించేవాడిని మాత్రమే. నేను నా ప్రభువుకు అవిధేయత చూపినట్లయితే ఒక మహా విపత్కర దినాన దాపురించే శిక్ష భయం నాకుంది."[20] ఇంకా ఇలా చెప్పు, "ఒకవేళ అల్లాహ్ అభీష్టం ఇదే అయినట్లయితే నేను మీకు ఈ ఖుర్‌ఆన్‌ని అసలు వినిపించేవాడినే కాను, అల్లాహ్ మీకు దీని సమాచారాన్ని కూడా అందనిచ్చేవాడు కాదు. ఇంతకూ నేను ఒక వయోకాలాన్ని మీ మధ్యనే గడిపాను, మీరు బుద్ధిని ఏ మాత్రం వినియోగించరా?[21]

19 వారిలా పలకడానికి ఆధారమయిన కారణం ప్రథమంగా ఒక అపోహ. మహనీయ ముహమ్మద్ (స) అందజేసేదంతా దైవం తరఫున కాక ఆయన స్వంత మేధో రచన అని వారు భావిస్తున్నారు. తన మాటలో వైశిష్టిని పెంచడానికి మాత్రమే ఆయన దాన్ని దైవానికి ఆపాదిస్తున్నారు అని కూడా వారను కుంటున్నారు. ద్వితీయంగా వారి ఉద్దేశ్యం ఏమిటంటే, నీవు దేవుని ఏకత్వం, పరలోకం, నైతిక నియమాలు అని ఏదో వాదన మొదలెట్టావేమిటీ? మార్గదర్శకత్వమే చేయాలనుకుంటే జాతికి పనికి వచ్చే విషయమేదయినా చూపెట్టు, దానివల్ల జాతి బాగు పడేది ఏదయినా ముందుకు రావాలి. అయినప్పటికీ నీవీ సందేశాన్ని ఏమాత్రం మార్చడానికి ఒప్పుకోకపోతే అందులో కనీసం కాస్త పట్టు విడుపు నివ్వు, నీకూ మాకూ మధ్య అప్పుడు ఏదయినా సయోధ్య కుదరవచ్చు. మేము కాస్త నీ మాట వింటాము, నీవూ మామాట కాస్త ఒప్పుకో. నీ 'దేవుని ఏకత్వ' వాదనలో మా బహుదైవారాధన భావానికి, నీ దైవ భక్తిలో కాస్త మా కాంక్షా దాస్యం, ప్రపంచ వ్యామోహాలకు, నీ పరలోక విశ్వాసంలో మా ఆశలకూ కాస్త అవకాశం ఉండాలి; ప్రపంచంలో మేము చేసేదేమో చేస్తూ ఉంటాము, పరలోకంలో ఎలాగయినా మాకు ముక్తి లభించాలి. పైగా నీవు ప్రతిపాదించే ఈ ఖచ్చితమయిన, మార్పులేని నైతిక నియమాలు కూడా మాకు స్వీకారయోగ్యం కావు. వాటిలో కాస్త మా అభిమాన దురభిమానాలకు, కొంత మా ఆచార వ్యవహారాలకు, మా వ్యక్తిగత, జాతీయ ఆశయాలు కొన్నింటికీ, మా మనోకాంక్షలు కొన్నింటికీ చోటు లభించాలి. ధార్మిక వ్యవహారాలలో, ఆవశ్యక తలలో ఒక సముచితమయిన పరిధి మాకూ నీకూ మధ్య పరస్పర ఆమోదంతో ఎందుకు నిర్ణయించుకోకూడదూ? ఆ పరిధిలో మేము దేవుని హక్కును నిర్వర్తిస్తాము ఆ తరువాత మమ్మల్ని వదలిపెట్టాలి. మా ప్రాపంచిక వ్యవహారాలన్నీ మాకు తోచిన విధంగా మేము నడుపుకుంటాము. కాని నీవు చేసే ఘోరం ఏమిటంటే, మొత్తం జీవితాన్ని, సమస్త వ్యవహారాలను, దేవుని ఏకత్వం, పరలోక విశ్వాసాలతో, ఇస్లామీయ శాసనాంగం (షరీఅత్)తో ముడిపెట్టి నిర్బంధించగోరడం.

20. ఇది పైన వచ్చిన రెండు మాటలకు సమాధానం, ఇందులో, 'నేను ఈ గ్రంథ రచయితను కానని, ఇది 'వహి' (దైవవాణి) ద్వారా నాకు చేరుతుందని, ఇందులో ఎలాంటి మార్పు చేసే అధికారం నాకు లేదని' ప్రవక్త చేత చెప్పించడం జరిగింది.

ఇంకా, ఈ వ్యవహారంలో ఎలాంటి సయోధ్యకు తావు లేదని, స్వీకరించదలిస్తే ఈ ధర్మాన్ని పూర్తిగా, యథాతథంగా స్వీకరించాలి లేదా దాన్ని పూర్తిగా నిరాకరించాలని కూడా చెప్పడం జరిగింది.

21. మహనీయ ముహమ్మద్ (స) ఖుర్‌ఆన్‌ని రచించి దైవానికి ఆపాదిస్తున్నారన్న వారి అభిప్రాయాన్ని ఖండిస్తూ ముందుంచిన బలవత్తరమయిన నిరూపణ ఇది. తాను దీని రచయితను కానని, ఇది దైవం పక్షాన వహీ ద్వారా తనకు అవతరిస్తోందని మహనీయ ముహమ్మద్ (స) చేసే వాదనను సమర్థించే నిరూపణ కూడా. ఇతర నిదర్శనాలు కాస్త దూరపు విషయాలు. కాని మహాప్రవక్త ముహమ్మద్ (స) జీవితమయితే వారి కళ్ళ ముందరే ఉంది. ప్రవక్తగా నియుక్తులయ్యే వరకు ఆయన పూర్తిగా నలభయ్యేళ్ళు వారి మధ్యనే గడిపారు. వారి నగరంలోనే పుట్టారు. వారి కళ్ళ ఎదుట బాల్యం గడిచింది, యవ్వనం దాటిపోయింది, మధ్యవయసుకు చేరారు. రోజువారీ బ్రతుకు గడపడం, అందరితో కలసి మెలసి ఉండటం, ఇచ్చి పుచ్చుకోవడాలు, పెళ్ళీ పేరంటాలు అన్ని విధాల సామాజిక సంబంధాలు వారితోనే సాగాయి. ఆయన జీవితంలోని ఏకోణమూ వారికి తెలియనిది కాదు. ఇలా సకల విధాలా తెలిసిన, అన్ని విధాలా చూసిన విషయం కన్నా అధికంగా ప్రస్ఫుటమయిన సాక్ష్యం మరేది కాగలదు?

ఆయన గడిపిన ఈ జీవితంలో రెండు విషయాలు చాలా వరకు పూర్తిగా బట్టబయలయినటువంటివి. వాటిని మక్కాలోని ఒక్కొక్క వ్యక్తీ బాగా ఎరుగు:

ఒకటి, దైవ దౌత్యానికి పూర్వం పూర్తిగా నలభయ్యేళ్ళ జీవిత కాలంలో ఆయనకు ఎటువంటి బోధన, శిక్షణ, ప్రత్యేక సాంగత్యం లభించలేదు. అలాంటప్పుడు దైవదౌత్య ప్రకటన చేయడంతోపాటే అకస్మాత్తుగా ఆయన నోటి నుండి సెలయేరులయి పారిన జ్ఞాన సంపద ఆయనకు ఎక్కడిదీ? అది ప్రాప్తమవడానికి, ఒకదాని తరువాత మరొకటిగా వస్తున్న ఖుర్‌ఆన్‌లో నిరంతరాయంగా సూరాలలో చర్చించబడుతున్న విషయాలను గమనిస్తే ఇంతకు పూర్వం ఆయన ఆ విషయాల పట్ల అభిరుచి చూపించినట్లుగాని, ఆ సమస్యల్ని చర్చించినట్లు గాని, అలాంటి అభిప్రాయాలను వ్యక్తపరచినట్లుగాని దాఖలాలు లేవు. చివరికి, ఆయన అకస్మాత్తుగా తన నలభయ్యవ యేట మొదలు పెట్టిన మహోన్నత సందేశానికి తొలిమెట్టుగా అనిపించే విషయమేదీ, ఆయన మాటల్లోగాని ఆయన చేతల్లోగాని కానవస్తున్నట్లు ఆయన ఆత్మీయుడయినా మిత్రుడయినా, ఆయన అతి సమీప బంధువయినా ఈ నలభయ్యేళ్ళల్లో ఎన్నడూ గమనించ లేదు. ఖుర్‌ఆన్ ఆయన మస్తిష్క సృజన కాదనడానికి ఇది అతి స్పష్టమయిన నిదర్శనం. ఇది బయటి నుండి ఆయనలో ప్రవేశించిన విషయమే. ఎందువల్లనంటే, వయసు ప్రారంభ దశల్లో ఒక విషయం పెరుగుతూ, వృద్ధి చెందుతూ, వికసిస్తూ ఉన్నట్టు స్పష్టమయిన సంకేతాలు కానరాకపోతే అటువంటి విషయాన్ని మరే తరువాతి దశలో మానవ మస్తిష్కం అసలే ప్రదర్శించజాలదు. అందువల్లనే మక్కాలోని కొందరు తెలివయిన వారు, ఖుర్‌ఆన్‌ని ప్రవక్త రచన అని చెప్పడం నిరాధారమయిన, అర్థంలేని ఆరోపణ అని స్వయంగా గ్రహించగానే, ఎటూ పాలుపోక, మరో వ్యక్తి ఎవరో వచ్చి ముహమ్మద్ (స)కు ఇదంతా నేర్పిపోతున్నాడు అని చెప్పడం మొదలెట్టారు. కాని ఈ రెండవ ఆరోపణ తొలి ఆరోపణ కన్నా ఎంతో అర్థ విహీనమయింది. ఎందుకంటే, ఫలానా వ్యక్తి ఈ మహత్పూర్వక రచనకు కర్త కావచ్చు అని, వ్రేలెత్తి చూపగలగటానికి తగిన యోగ్యుడు ఒక మక్కాలోనే కాదు అరేబియా మొత్తాన ఎవడూ లేడు. ఇంతటి సామర్థ్యం గలవాడు ఏ సమాజంలోనయినా దాగి ఉండగలగటం సాధ్యమా?

రెండవ విషయం, ఆయన గత జీవితంలో అతి బాహాటంగా కనిపించే విషయం, అబద్ధం, మోసం, వంచన, జిత్తుల మారీతనం, కుతంత్రాలు పన్నడం తదితర గుణాలేవయినా సరే ఆయన శీలంలో మచ్చుకయినా కానరావు. ఈ నలభయ్యేళ్ళ సామాజిక జీవితంలో ఆయనలో ఇలాంటి గుణం ఏదయినా అనుభవంలోకి వచ్చిందని చెప్పగలవాడు మొత్తం సంఘంలో ఒక్కడూ లేడు. దీనికి భిన్నంగా ఆయనతో ఎవరెవరు సంపర్కంలోకి వచ్చారో వారంతా ఆయన్ని అత్యంత సత్యవంతుడు (సాదిక్), శీలవంతుడు, విశ్వసనీయుడు (అమీన్) గానే గుర్తించారు. దైవదౌత్య ప్రకటనకు ఐదేళ్ళ పూర్వమే కాబా గృహ నిర్మాణ సందర్భంలో ఒక ప్రసిద్ధ సంఘటన జరిగింది. కాబా గోడలో హజ్రెఅస్వద్ (నల్లని రాయి) అమర్చే వ్యవహారంలో కురైష్ వంశాలు వాదులాడుకున్నాయి. చివరికి వారంతా కలసి ఒక నిర్ణయానికి వచ్చారు. మరుసటి రోజు తెల్లవారు హరమ్ (దైవగృహ పరిధి)లోకి ప్రప్రథమంగా ఎవరు ప్రవేశిస్తాడో అతన్ని

فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الْمُجْرِمُوْنَ ﴿۱۷﴾

పైగా ఒక అబద్ధాన్ని కల్పించి అల్లాహ్‌కు ఆపాదించే వానికన్నా లేదా అల్లాహ్ నిజమయిన వచనాలను అబద్ధాలని నిర్ణయించేవానికన్నా మించిన దౌర్జన్యపరుడెవడు?[22] దోషులు నిస్సందేహంగా ఎన్నడూ సాఫల్యం పొందజాలరు."[23]

న్యాయనిర్ణేతగా ఎన్నుకోవాలని తీర్మానించుకున్నారు. మరుసటి రోజు అక్కడ ప్రవేశించిన తొలి వ్యక్తి మహనీయ ముహమ్మద్ (స). ఆయన్ని చూడగానే అందరూ ముక్త కంఠంతో, "ఇతడు అమీన్, పూర్తిగా నిజాయితీపరుడు, మాకు ఇష్టమే, ఇతను ముహమ్మద్" అని ఎలుగెత్తి పలికారు. ఈ విధంగా ఆయన్ని ప్రవక్తగా నియమించే ముందు, పెద్ద సమూహం సమక్షంలో ఆయన్ని 'అమీన్' (విశ్వసనీయుడు, నిజాయితీపరుడు) అనేందుకు సాక్ష్యం కురైష్ తెగ ద్వారా ఇప్పించాడు అల్లాహ్. అలాంటప్పుడు, ఒక వ్యక్తి జీవిత కాలమంతా ఎన్నడూ, అత్యంత స్వల్పమయిన విషయంలోనూ అబద్ధం, మోసం, వంచనకు పాల్పడనప్పుడు అకస్మాత్తుగా ఇంత పెద్ద అబద్ధానికి, ఇంత గొప్ప వంచనా శిల్పానికి పాల్పడతాడని అనుమానించేందుకు అసలు ఆస్కారమేముంది? ఇలాంటి వ్యక్తి తన ఊహా శక్తితో కొన్ని విషయాలు కల్పించి, శక్తిమంతంగా, తిరుగులేని విశ్వసనీయతతో వాటిని దైవానికి ఆపాదిస్తాడా?

ఈ కారణంగానే అల్లాహ్, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) చేత, ఈ నీచమయిన అపనిందకు జవాబుగా ఇలా చెప్పించాడు, "అయ్యా, సజ్జనులారా, మీరు కాస్త బుద్ధి నుపయోగించండి, నేనేదో బయటి నుండి వచ్చిపడిన అపరిచిత వ్యక్తిని కాను. దీనికి పూర్వం మీ మధ్యన నా జీవితమంతా గడిచింది. నా గత జీవితాన్ని చూస్తూ, నేను దేవుని బోధన, ఆయన ఆదేశం లేనిదే, ఈ ఖుర్‌ఆన్‌ని మీ ముందుంచగలనని ఎలా ఊహించారు?" (వివరాలకు కసస్ సూరా : పాద సూచి. 109 చూడండి)

22. అంటే, ఒకవేళ ఈ వచనాలు దైవప్రోక్తమయినవి కాకపోతే, నేను స్వయంగానే వీటిని రచించి దేవుని వచనాలుగా మీ ముందుంచుతున్నట్లయితే, నా కన్నా పెద్ద అత్యాచారి మరొకడు లేడు. కాని ఇవి నిజంగా అల్లాహ్ వచనాలే అయి, మీరు వీటిని తిరస్కరిస్తున్నట్లయితే మీ కన్నా దుర్మార్గుడు కూడా మరెవడూ కాలేడు.

23. కొందరు అవివేకులు 'ఫలాహ్' లేదా 'సాఫల్యం' అంటే భావం, దీర్ఘాయుష్షు, ప్రాపంచిక సంపన్నత, ప్రాపంచిక ప్రగతి అని అనుకుంటారు. దాన్నిబట్టి, ఈ ఆయత్ ద్వారా ఒక నిర్ణయానికి వస్తారు, ఒక వ్యక్తి తాను దైవ ప్రవక్తనని ప్రకటించి, బ్రతకగలిగితే లేదా ప్రపంచంలో వృద్ధి వికాసాలు చెందితే లేదా అతని సందేశానికి జనామోదం లభిస్తే- అతన్ని సత్యప్రవక్తగా ఒప్పుకోవాలి, ఎందుకంటే అతను ఇలా 'సాఫల్యం' పొందాడు. అతను సత్య ప్రవక్త కాకపోతే, అబద్ధపు ప్రకటన చెయ్యగానే చంపబడేవాడు, లేదా ఆకలి చావుకు గురయ్యేవాడు, లేదా ప్రపంచంలో అతని మాట అసలు చెల్లుబాటే కాకపోయేది. కాని ఈ మూర్ఖమయిన వాదన చేసే వాడు మాత్రం ఖుర్‌ఆన్ పరిభాషలో 'ఫలాహ్' లేదా 'సాఫల్యం' అనే పదానికి అర్థమే తెలియనివాడయి ఉంటాడు, దివ్యఖుర్‌ఆన్ ప్రకారం దోషులకు దైవం ఇచ్చే వ్యవధీ నిబంధన కూడా ఏమాత్రం ఎరుగనివాడయి ఉంటాడు, ఇంకా ప్రస్తుత ప్రసంగ సందర్భంలో ఈ వాక్యం అసలు ఏ భావంలో వచ్చిందో గ్రహించనివాడయి ఉంటాడు.

మొదటి విషయం, ఈ సందర్భంలో "దోషులు సాఫల్యం పొందలేరు" అనే మాటను, దైవ దౌత్య ప్రకటనను పరీక్షించే ప్రమాణం రూపంలో ప్రస్తావించడం జరగలేదు. దైవదౌత్య ప్రకటనను జన సామాన్యం పరిశీలించి అలా ప్రకటన చేసే వ్యక్తి 'సాఫల్యం' పొందినట్లయితే అతని మాటను నమ్మాలని, సాఫల్యం పొందకపోతే అతని మాటను తిరస్కరించాలని నిర్ణయించుకునేందుకు ఈ వాక్యాన్ని ఇక్కడ పేర్కొనలేదు. ఇక్కడ ప్రస్తావనకు భావం ఇది: "అపరాధులకు సాఫల్యం ఎంత మాత్రం ప్రాప్తం కాదని నాకు గట్టిగా తెలుసు. అలాంటప్పుడు నేను స్వయంగా అబద్ధపు దైవదౌత్య ప్రకటన చేసే అపరాధానికి పాల్పడలేను. ఇంతకూ మీరు మాత్రం ఒక నిజ ప్రవక్తను నిరాకరించే అపరాధాన్ని చేస్తున్నారని, అందువల్ల మీకు

సాఫల్యం ప్రాప్తం కావడం అసంభవం అని నాకు రూఢీగా తెలుసు."

ఇంకా, ఫలాహ్ లేక సాఫల్యం అనే పదం ఖుర్‌ఆన్‌లో ప్రాపంచిక సాఫల్యం అనే పరిమిత అర్థంలో ప్రయోగించబడలేదు. దీనికి, ఎలాంటి నష్టానికి ఎన్నడూ గురికాని సుస్థిర సాఫల్యమనే భావమే వర్తిస్తుంది. ప్రాపంచిక జీవితంలోని ఈ ప్రారంభదశలోనూ ఆ సఫలత భావం ఏదయినా ఇందులో ఉన్నా లేకపోయినా సరే. అపమార్గానికి పిలుపునిచ్చే ఒక వ్యక్తి ప్రపంచంలో సుఖ భోగాలతో జీవించడం, బాగా వృద్ధి వికాసాలు పొందడం, అతను బోధించే అపమార్గం కూడా బాగా వృద్ధి చెందడం సాధ్యమే కాని ఇది ఖుర్‌ఆన్ పరిభాషలో సాఫల్యం కాదు. ఇది నిక్కచ్చిగా పూర్తి స్థాయి నిష్ఫలతే. ఒక సత్య సందేశ దాత ప్రపంచంలో కఠోర విపత్తులను ఎదుర్కోవడం, ఆపదల తీవ్రత వల్ల సొలసి పోయి లేదా దుర్మార్గుల అత్యాచారానికి గురై ప్రపంచం నుండే నిష్క్రమించడం, పైగా అతని సందేశాన్ని ఎవరూ స్వీకరించక పోవడం – అంతా సంభావ్యమే, కాని ఇది ఖుర్‌ఆన్ పరిభాషలో 'నిష్ఫలత' కాదు, సరిగ్గా ఇదే సాఫల్యం.

ఇంతేకాకుండా, అల్లాహ్ అపరాధుల్ని పట్టుకోవడంలో తొందర పడడు అనే విషయాన్ని ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల సవివరంగా తెలుపడం జరిగింది. ఆయన వారికి సర్దుకుని సంస్కరించుకునేందుకు వ్యవధిని మెండుగా ఇస్తాడు. వారు ఒకవేళ ఈ వ్యవధిని దుర్వినియోగపరచి మరింతగా చెడిపోతే అల్లాహ్ వారికి వదులునిస్తూ పోతాడు. కొన్ని సందర్భాలలో వారికి ప్రాపంచిక భాగ్యాలను కూడా ప్రసాదించడం జరుగుతుంది. తద్వారా వారు తమ ఆంతర్యంలో దాగి వున్న సమస్త దౌష్ట్యాలను పూర్తిగా ప్రదర్శిస్తారు. ఫలితంగా తమ చెడు గుణాల కారణాన వారు వాస్తవంగా ఏ శిక్షకు అర్హులో దానికి తమ ఆచరణవల్ల అర్హులయిపోతారు. కనుక ఒకవేళ అసత్య సందేశదాత ఎవడికయినా వదులు లభిస్తూ ఉండటం, ప్రాపంచిక 'సాఫల్యం' వర్షమయి కురియడం, అతను సన్మార్గాన ఉన్నాడనేందుకు తార్కాణాలుగా భావిస్తే అది ఘోరమయిన తప్పు. దైవం ఏర్పరచిన వ్యవధీ నియమమయినా, వర్గీకృతక్రమం అయినా, అపరాధు లందరిలానే అబద్ధపు దైవదౌత్య ప్రకటన చేసేవారికీ వర్తిస్తుంది. వారి పట్ల దాని మినహాయింపు ఉందనడానికి ఆధారమేదీ లేదు. పైగా షైతాన్‌కు ప్రళయం వరకు దైవం ఇచ్చిన గడువులోనూ దీనికి సంబంధించిన మినహాయింపు ఏదీ లేదు – నీవు చేసే సకల వంచనా శిల్పాలు చెల్లుతాయి కాని నీవు ఎవరినయినా అబద్ధపు ప్రవక్తగా నిలబెడితే ఈ వంచన చెలామణి కాజాలదు – అన్న ప్రస్తావన ఎక్కడా లేదు.

మా ఈ వాదనకు ప్రతిగా ఎవరయినా 'అల్‌హాక్క' సూరాలోని 44-47వ ఆయత్‌లలోని విషయాన్ని ప్రస్తావించవచ్చు. వాటిలో, "ముహమ్మద్ స్వయంగా ఏదయినా మాట కల్పించి మా పేరిట పలికి ఉన్నట్లయితే మేము అతని చెయ్యి పట్టుకునే వారము; అతని గుండె రక్తనాళాన్ని తెగకోసివేసే వారము" అని ఉంది. కాని ఇక్కడ చెప్పిన విషయం వేరు. ఒక వ్యక్తి వాస్తవంగానే దైవం తరఫున ప్రవక్తగా నియుక్తుడయి అబద్ధాలు సృష్టించి దైవవాణిగా జనం ముందు ఉంచినట్లయితే వెంటనే పట్టుబడతాడని ఇందులోని విషయానికి సారాంశం. అందువల్ల ప్రవక్తనని ప్రకటించిన ఏ వ్యక్తి అయినా పట్టుబడక పోతే అతను తప్పక నిజమయిన ప్రవక్త అని దీని ఆధారంగా తర్కించడం ఒక తార్కిక భ్రమ తప్ప మరేమీ కాదు. దేవుని వ్యవధీ నియమంలోనయినా, వర్గీకృతక్రమంలోనయినా మినహాయింపు ఏదయినా ఈ ఆయత్ ప్రకారం రుజువయితే అది కేవలం సత్య ప్రవక్తకే పరిమితం. దీనివల్ల, దైవ ప్రవక్తనని అబద్ధపు ప్రకటన చేసిన వ్యక్తికీ ఈ మినహాయింపు ఉందని తర్కించడానికి వీల్లేదు. ప్రభుత్వోద్యోగుల కొరకు పాలకులు చేసిన చట్టం, నిజంగా ప్రభుత్వోద్యోగులయిన వారికే వర్తిస్తుంది. పోతే, తాము ప్రభుత్వాధికారులమని వంచనతో ఎవరయినా ముందుకు వస్తే వారి మీద ఉద్యోగ నియమాలేవీ అమలు కావు. క్రిమినల్‌లా ప్రకారం సాధారణ రౌడీలు, అపరాధులతో వ్యవహరించినట్లే వ్యవహరించడం జరుగుతుంది. పైగా 'అల్‌హాక్క' సూరాలోనూ, ప్రవక్తను పరీక్షించే ప్రమాణాన్ని ప్రజలకు అందజేయడానికి ఈ వచనాలు రాలేదు. అజ్ఞాత తెరలనుండి ఒక చెయ్యి బయట పడి గుండె రక్తనాళాన్ని కత్తిరించినట్లయితే అతన్ని అసత్య వాదిగా భావించాలని లేకపోతే అతను సత్యవంతుడని నమ్మాలని బోధించడానికి ఈ ఆయత్‌లు ప్రవచింపబడలేదు. ప్రవక్త సత్యవంతుడా, అసత్యవాదియా అనే విషయాన్ని పరీక్షించడానికి

وَيَعْبُدُونَ مِن دُونِ اللَّهِ مَا لَا يَضُرُّهُمْ وَلَا يَنفَعُهُمْ وَيَقُولُونَ هَٰؤُلَاءِ
شُفَعَاؤُنَا عِندَ اللَّهِ ۚ قُلْ أَتُنَبِّئُونَ اللَّهَ بِمَا لَا يَعْلَمُ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ ۚ
سُبْحَانَهُ وَتَعَالَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿١٨﴾ وَمَا كَانَ النَّاسُ إِلَّا أُمَّةً وَاحِدَةً فَاخْتَلَفُوا ۚ
وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ فِيمَا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٩﴾

18 వీరు, అల్లాహ్‌ను కాదని తమకు నష్టాన్నీ చేకూర్చలేని, లాభాన్నీ అందజేయలేని వాటిని పూజిస్తున్నారు; పైగా, వీరు అల్లాహ్ సన్నిధిలో మాకు సిఫారసు చేసేవారు అని అంటారు. ప్రవక్తా, వారికి చెప్పు, "ఆకాశాల్లోనూ భూమిలోనూ (ఉన్నట్టు) అల్లాహ్ ఎరుగనటువంటి సమాచారాన్ని మీరు ఆయనకు అందజేస్తున్నారా?"[24] పరిశుద్ధుడాయన, వీరు చేసే బహుదైవోపాసనా క్రియలకు అతీతుడు, ఉన్నతుడు.

19 ఆదిలో మానవులంతా ఒకే సముదాయంగా ఉండేవారు, తరువాత వారు విభిన్న విశ్వాసాలు, పంథాలు రూపొందించుకున్నారు.[25] నీ ప్రభువు వద్ద తొలినుంచే ఒక విషయం నిర్ణయమయి ఉండకపోతే వారు విభేదించుకుంటున్న విషయంలో తీర్పు చేసివేయబడేది.[26]

అతని సచ్చరిత, అతని కార్యకలాపాలు, అతను అందజేసే సందేశం, దైవ వచనాల ద్వారా సాధ్యం కాకపోతే ఇలాంటి అసమంజస ప్రమాణాన్ని ప్రతిపాదించే అవసరం కలిగేదేమో మరి!

24. ఏదయినా విషయం అల్లాహ్ జ్ఞాన పరిధిలో లేదంటే భావం, అసలు దాని ఉనికే లేదని తేలుతుంది. ఎందువల్లనంటే ఉనికి గల ప్రతిదీ ఆయన జ్ఞాన పరిధిలోనిదే. కనుక సిఫారసు చేసేవారు అసలే లేరు అనడానికి ఇది ఎంతో సున్నితమయిన శైలి; భూమ్యాకాశాల్లో ఎవరయినా దైవం సన్నిధానంలో మీ కొరకు సిఫారసు చేసేవారు ఉన్నారన్న విషయం మరి దైవాని కయితే తెలియదు, అలాంటప్పుడు ఏ సిఫారసు చేసే వారిని గురించి మీరు ఆయనకు ఈ సమాచారం అందజేస్తున్నారో?

25. వివరాలకు అల్ బకర సూరా: పాద సూచి. 230; అల్ అన్‌ఆమ్ సూరా: పాద సూచి. 24 చూడండి.

26. యదార్థాన్ని మానవుల ఇంద్రియ జ్ఞానానికి దూరంగా మరుగున ఉంచి, వారి బుద్ధీ వివేకాలు, అంతరాత్మ, అంతర్ ప్రవృత్తుల్ని పరీక్షకు పెట్టాలని, ఈ పరీక్షలో తప్పిపోయి తప్పుడు దారుల్లో పోగోరిన వారిని ఆ దారిన వెళ్ళే, ముందుకు సాగే అవకాశాన్ని ఇవ్వాలని దైవం ముందే నిర్ణయించాడు. ఇలా ముందే నిర్ణయించకుండా ఉంటే యదార్థాన్ని ఈ రోజే బయట పెట్టి సమస్త వివాదాల పరిష్కారం జరపడం సాధ్యమయ్యేది అని దీని భావం.

ఇక్కడ ఒక పెద్ద అపోహను తొలగించడానికి ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. నేడు కూడా చాలా మంది సాధారణంగా ఇలాంటి చిక్కులో పడి ఉన్నారు, ఖుర్‌ఆన్ అవతరణ కాలంలోనూ ఉన్నారు. ప్రపంచంలో అనేక మతాలున్నాయి. ప్రతి మత అనుయాయి తన మతాన్నే సత్యమయినదిగా భావిస్తాడు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఏది సత్యం, ఏది అసత్యం అనే విషయాన్ని నిర్ణయించే మార్గమేది? ఈ మీమాంస అందరినీ వేధిస్తుంది. దీని విషయంలో ఇలా తెలుపడం జరుగుతోంది: ఈ మతాల భిన్నత్వం నిజానికి తరువాత పుట్టింది. ప్రారంభంలో మానవాళి అంతటికీ చెందిన మతం ఒక్కటే. ఆ మతమే సరయినది, సత్యమయినది. తరువాత ఆ సత్యంలో జనం విభేదాలు సృష్టించి విభిన్న విశ్వాసాలు, మతాలు ఏర్పరచుకుంటూ పోయారు. ఇప్పుడు, ఇక ఈ మతాల సందడిని పరిష్కరించడం, బుద్ధీవివేచనల సరయిన ఉపయోగం ద్వారా కాక మీ దృష్టిలో దైవం స్వయంగా సత్యాన్ని బట్టబయలు

وَيَقُوْلُوْنَ لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ۚ فَقُلْ اِنَّمَا الْغَيْبُ لِلّٰهِ فَانْتَظِرُوْا ۚ
اِنِّيْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝٢٠ وَاِذَآ اَذَقْنَا النَّاسَ رَحْمَةً مِّنْۢ بَعْدِ ضَرَّآءَ مَسَّتْهُمْ اِذَا
لَهُمْ مَّكْرٌ فِيْٓ اٰيَاتِنَا ۭ قُلِ اللّٰهُ اَسْرَعُ مَكْرًا ۭ اِنَّ رُسُلَنَا يَكْتُبُوْنَ مَا تَمْكُرُوْنَ ۝٢١

20 ఈ ప్రవక్తకు అతని ప్రభువు వద్ద నుండి ఏదయినా సూచన ఎందుకు అవతరించలేదని వీరు అడుగుతున్నారు,[27] వీరికి చెప్పు, "అజ్ఞాత విషయాలకు స్వామి, వాటి మీద అధికారం గల వాడయితే అల్లాహ్ ఒక్కడే. సరే, మీరూ నిరీక్షించండి, నేను కూడా మీతోపాటు నిరీక్షిస్తూ ఉంటాను."[28] ع 2

21 – 30 జనుల పరిస్థితి ఎలా ఉందంటే, కష్టాల తరువాత కారుణ్యాన్ని మేము రుచి చూపించినప్పుడు వెంటనే వారు మా సూచనల విషయంలో మాట మార్చి ఎత్తులు వేయడం మొదలుపెడతారు.[29] వీరికి చెప్పు, "ఎత్తులు వేయడంలో అల్లాహ్ మిమ్మల్ని మించిన వేగం గలవాడు, ఆయన దూతలు మీ ఎత్తులన్నింటినీ గ్రంథస్థం చేస్తున్నారు."[30]

చెయ్యడం ద్వారానే సాధ్యమయినట్లయితే, ఇది ప్రస్తుత ప్రాపంచిక జీవితంలో జరగదు. ఈ ప్రాపంచిక జీవితమే పరీక్ష వంటిది. మీరు సత్యాన్ని కళ్ళారా చూడకుండా, బుద్ధీ వివేచనల ద్వారానే కనుగొంటారా లేదా అన్నదే అసలు పరీక్ష.

27. 'సూచన' అంటే, ఇతను వాస్తవంగానే సత్యబద్ధంగా వచ్చిన ప్రవక్త అని, ఇతను అందజేసేదంతా పూర్తిగా సత్యమయినదని తెలిపే 'సూచన' అన్న మాట. ఈ సందర్భంలో ఒక మాట గుర్తుంచుకోవాలి. వారు సూచన కావాలని కోరుతుంది తాము మనఃపూర్వకంగా సత్య సందేశాన్ని స్వీకరించడానికి కాదు; తమ శీల స్వభావాలను, తమ నడవడిని, తమ సామాజిక, నాగరిక వ్యవస్థను అంటే తమ జీవితం మొత్తాన్ని దాని ఆవశ్యకతల మేరకు మలచుకోడానికి సిద్ధంగా ఉన్నారనీ కాదు. కేవలం ఆయన దైవదౌత్యం నిజమయినదని నమ్మకం కలిగించే ఏదయినా సూచన వారికి కానరాక పోవడం చేతనే ఇప్పటి వరకు ఆగి ఉన్నారనీ దీని భావం కాదు. అసలు విషయం, సూచన కావాలని కోరడం కేవలం విశ్వసించకపోవడానికి ఒక సాకు మాత్రమే. వారికేదయినా చూపించినా ఆ తరువాత మాకు 'సూచన' ఏదీ చూపెట్టలేదే అనే అనేవారు. కారణం వారసలు విశ్వసించగోరటంలేదు. ప్రాపంచిక జీవితంలో స్థూలమయిన కోణాన్ని అవలంబించడంలోనే వారికి స్వేచ్ఛ ఉంది. దాని ప్రకారం వారు తమ మనోకాంక్షలు, అభిరుచుల కనుగుణంగా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించవీలుంది. తమకు రుచులు, ప్రయోజనాలు ఒనగూడే విషయాల వెంటపడి జీవించే అవకాశముంది. దీన్ని కాదని అగోచర యదార్థాలను (దేవుని ఏకత్వం, పరలోక జీవితం) నమ్మడానికి వారు సిద్ధంగా లేరు. వారు తమ జీవన వ్యవస్థనంతటినీ శాశ్వత నైతిక సూత్రాలలో బంధించవలసి వచ్చే ఏ విషయాన్నీ అంగీకరించడానికి సమాయత్తం కారు.

28. అంటే, దైవం అవతరింపజేసినదంతా నేను మీ ముందుంచాను. ఆయన అవతరింపజేయనిది నాకూ, మీకూ "అగోచర మయింది". దాని విషయంలో దైవానికే తప్ప మరెవరికీ ఎలాంటి అధికారం లేదు. ఆయన కోరుకుంటే అవతరింపజేస్తాడు, లేకపోతే లేదు. మీరు విశ్వసించడం అన్నది, దైవం అవతరింపజెయ్యనిది అవతరించాలన్న దాని మీదనే ఆధారపడి ఉన్నట్లయితే, నిరీక్షిస్తూ కూర్చోండి, నేనూ చూస్తాను, మీ ఈ మొండి కోరిక నెరవేర్చడం జరుగుతుందో లేదో.

29. ఇది మళ్ళీ ఆ కరవు ప్రస్తావనే; దాన్ని గురించి పైన 11,12వ ఆయత్‌లలో కూడా ప్రస్తావించడం జరిగింది. భావ మేమిటంటే, మీరు ఏ ముఖంపెట్టుకుని సూచన కోరుతున్నారు? ఇప్పుడిప్పుడే ఒక కాటకం మిమ్మల్ని పట్టుకు వదలింది. అప్పుడు మీరు మీ ఆరాధ్యుల పట్ల నిరాశకు లోనయ్యారు. నిజానికి వారిని మీరు దైవం సమక్షంలో సిఫారసు చేసేవారుగా

هُوَ الَّذِيْ يُسَيِّرُكُمْ فِي الْبَرِّ وَالْبَحْرِ ۭ حَتّٰٓى اِذَا كُنْتُمْ فِي الْفُلْكِ ۚ وَجَرَيْنَ بِهِمْ بِرِيْحٍ
طَيِّبَةٍ وَّفَرِحُوْا بِهَا جَاۗءَتْهَا رِيْحٌ عَاصِفٌ وَّجَاۗءَهُمُ الْمَوْجُ مِنْ كُلِّ مَكَانٍ وَّظَنُّوْٓا اَنَّهُمْ
اُحِيْطَ بِهِمْ ۙ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ڬ لَىِٕنْ اَنْجَيْتَنَا مِنْ هٰذِهٖ لَنَكُوْنَنَّ مِنَ
الشّٰكِرِيْنَ ۝ فَلَمَّآ اَنْجٰىهُمْ اِذَا هُمْ يَبْغُوْنَ فِي الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ۗ يٰٓاَيُّهَا النَّاسُ اِنَّمَا بَغْيُكُمْ
عَلٰٓي اَنْفُسِكُمْ ۙ مَّتَاعَ الْحَيٰوةِ الدُّنْيَا ۡ ثُمَّ اِلَيْنَا مَرْجِعُكُمْ فَنُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝

అల్లాహ్ ఒక్కడే మిమ్మల్ని నేలపైనా నీటిలోనూ పయనింపజేస్తున్నవాడు. మీరు ఓడలనెక్కి అనుకూల వాయువులు వీచినప్పుడు ఆనందోత్సాహాలతో పయనిస్తున్న సందర్భంలో అకస్మాత్తుగా ఎదురు గాలులు బలం పుంజుకుంటాయి, అన్ని వైపులా అలల తాకిడి ఎక్కువవుతుంది, ఇక తుఫానులో చిక్కుకున్నామన్న విషయాన్ని ప్రయాణీకులు గట్టిగా అర్థం చేసుకుంటారు. అప్పుడు అందరూ తమ ధర్మాన్ని అల్లాహ్ కొరకే ప్రత్యేకం చేసి ఆయన్నే వేడుకుంటారు, "నీవు మమ్మల్ని ఈ విపత్తు నుండి విముక్తి కలిగిస్తే మేము నీకు కృతజ్ఞులమయిన దాసులుగా మెలుగుతాము" అని అర్థిస్తారు.[31] కాని ఆయన వారిని కాపాడుకోగా ఆ జనాలే సత్యానికి విముఖులయి భువిలో విద్రోహానికి పాల్పడతారు. జనులారా, మీ ఈ తిరుగుబాటు మీకే వ్యతిరేకంగా తిరగబడుతుంది. ప్రపంచ జీవితంలో స్వల్పకాలికమయిన రుచులివి (విరగదోచుకోండి) తిరిగి మా వైపునకే మీరు మరలి రావలసి ఉంది. అప్పుడు మేము మీకు చూపుతాము మీరు ఏమేమి చేస్తూ ఉన్నారో.

ఎంచేవారు; వారిలో ఫలానా వారి సన్నిధానంలో మొక్కుబడి చేసుకుంటే అది తిరుగులేని పరిష్కారమని, ఫలానా దర్గాహ్‌కు నైవేద్యాలు చదివింపులు చేసుకుంటే సరి కోరికలన్నీ తీరిపోతాయని మీరు వారిని గురించి అనుకునేవారు. చూసుకున్నారుగా, దైవాలని మీరు చెప్పుకునే వీరి చేతుల్లో ఏమీలేదు, సర్వాధికారాలు కేవలం అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. అందుకేగా మీరు చివరికి అల్లాహ్‌నే వేడుకోసాగారు; మహనీయ ముహమ్మద్ (స) మీకు అందజేసే బోధనలు సత్యమయినవని నమ్మడానికి ఈ ఒక్క సూచన మీకు చాలదా? కాని ఈ సూచనను చూసి మీరు చేసిందేమిటీ? క్షామం దూరమవగానే, దైవ కారుణ్య వర్షం కురిసి మీ ఇక్కట్లను అంతమొందించగానే, మీరు ఈ విపత్తు రాకడ, దాని పోకడను గురించి వేల కొద్ది కారణాలు, (మోస పూరిత) హేతువులు చెప్పుకోసాగారు. ఈ విధంగా దేవుని ఏకత్వాన్ని నమ్మకుండా తప్పించుకోజూశారు, బహుదైవారాధన పైన స్థిరంగా నిలువాలని కోరుకున్నారు. తమ అంతరాత్మను ఈ స్థాయికి దిగజార్చుకున్న వారికి ఇంతకూ ఏ సూచన చూపెట్టాలి, అలా చూపెట్టడం వల్ల ప్రయోజనమేమిటి?

30. అల్లాహ్ ఎత్తులు అంటే, మీరు యదార్థాన్ని నమ్మకపోతే, దాని కనుగుణంగా మీ వైఖరిని సరిదిద్దుకోకపోతే, ఈ తిరుగుబాటు మార్గాన ముందుకు సాగడానికి ఆయన మీకు వదులునిస్తూ పోతాడు; మీ బ్రతుకు తెరువుకు తన ఉపాధి మార్గాలను మీకై తెరచి, తన వరప్రసాదాలను మీకు అనుగ్రహిస్తూ ఉంటాడు. ఫలితంగా మీ జీవన మత్తు మిమ్మల్ని ఇలాగే మైమరపింప చేస్తుంది. ఈ ఉన్మాదంలో మీరు చేసేదంతా దైవ దూతలు గప్‌చిప్‌గా వ్రాసిపెడుతూ ఉంటారు. చివరికి అకస్మాత్తుగా మరణ సందేశం వచ్చేస్తుంది. మీరు మీ చేష్టల లెక్కలు చూపడానికి పట్టుబడతారు.

31. దేవుని ఏకత్వం సత్యమయినదనే ఈ సూచన ప్రతి

إِنَّمَا مَثَلُ الْحَيٰوةِ الدُّنْيَا كَمَآءٍ أَنزَلْنٰهُ مِنَ السَّمَآءِ فَاخْتَلَطَ بِهٖ نَبَاتُ الْأَرْضِ مِمَّا
يَأْكُلُ النَّاسُ وَالْأَنْعَامُ ؕ حَتّٰٓى إِذَآ أَخَذَتِ الْأَرْضُ زُخْرُفَهَا وَازَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَا
أَنَّهُمْ قٰدِرُوْنَ عَلَيْهَآ ۙ أَتٰىهَآ أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنٰهَا حَصِيْدًا كَأَنْ لَّمْ تَغْنَ
بِالْأَمْسِ ؕ كَذٰلِكَ نُفَصِّلُ الْأٰيٰتِ لِقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ﴿٢٤﴾ وَاللّٰهُ يَدْعُوْٓا إِلٰى دَارِ السَّلٰمِ ؕ
وَيَهْدِيْ مَنْ يَّشَآءُ إِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿٢٥﴾ لِلَّذِيْنَ أَحْسَنُوا الْحُسْنٰى وَزِيَادَةٌ ؕ
وَلَا يَرْهَقُ وُجُوْهَهُمْ قَتَرٌ وَّلَا ذِلَّةٌ ؕ أُولٰٓئِكَ أَصْحٰبُ الْجَنَّةِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿٢٦﴾

ఈ ప్రపంచ జీవితపు (మత్తులోనే మీరు మైమరచి మా సూచనల పట్ల ఏమరుపాటు చూపు తున్నారు), దీని ఉపమానం ఇది: మేము ఆకాశాన్నుండి వాన కురిపించగా నేలపైని ఉత్పత్తులు, మనుషులు, పశువులూ సర్వం తినేవి, బాగా గుబురుగా పెరిగాయి; సరిగ్గా భూమి సస్యశ్యామలమయి కళకళలాడుతూ ఉన్నప్పుడు, పొలాలు ఏపుగా పెరిగి సొగసుగా నిల్చున్నప్పుడు, వాటి యజమానులు ఇక లాభాలు గడించేందుకు సన్నద్ధులమయి ఉన్నామని తలపోస్తున్న తరుణంలో అకస్మాత్తుగా రాత్రిలోనో, పగటివేళనో మా ఆదేశమయింది, మేము కడచిన రోజున అక్కడ ఏమీ లేనట్టుగా దాన్ని సర్వనాశనం చేసి పెట్టాము. ఈ విధంగా మేము సూచనల్ని విడమర్చి మరీ ముందుంచుతుంటాము – ఆలోచించే అర్థంచేసుకోగలిగే వారి కొరకు. (మీరు ఈ నశ్వర జీవితపు మోసంలో పడిపోయారు) అల్లాహ్ మిమ్మల్ని నెమ్మది నెలవు వైపునకు పిలుపునిస్తున్నాడు.[32] (మార్గం చూపడం ఆయన అధీనంలో ఉంది) తాను తలచిన వారికి రుజు మార్గాన్ని చూపుతాడు. మంచిని అవలంబించిన వారికి మంచే జరుగుతుంది, ఇంకా అదనంగా అనుగ్రహం కూడా.[33] వారి ముఖాలకు మసిముసురుకోదు, పరాభవం సోకదు. వారు స్వర్గానికి అర్హులు, అక్కడ వారు చిరకాలం ఉంటారు.

మానవుని ఆంతర్యంలో ఉంది. సాధనాలన్నీ సానుకూలంగా ఉన్నంతవరకు మనిషి దైవం పట్ల మరపుకు లోనయి, ప్రపంచ జీవితం వలపులో పడి ఉబ్బిపోతాడు. సాధనాలు తోడు వదలిపోగానే, తన బ్రతుకుకు మూలమయిన ఆధారాలన్నీ తెగి పోగానే, మరీ పచ్చి బహుదైవారాధకుడు, కరడుగట్టిన నాస్తికుడి హృదయంలో నుంచి ఈ సాక్ష్యం పెల్లుబికిరావడం మొదలవు తుంది– ఈ సాధనా జగతినంతా ఏలే దేవుడు ఒకడున్నాడని, ఆయన ఒక్కడేనని, ఆయన సర్వాధికుడు, సర్వశక్తిమాన్యుడని అతని హృదయం పలుకనారంభిస్తుంది. *(అల్ అన్‌ఆమ్: పాదసూచి 29 చూడండి)*

32. మూలంలో دارالسلام **'దారుస్సలామ్'** అనే పదాన్ని ప్రయోగించడం జరిగింది. అంటే పరలోక జీవితంలో మిమ్మల్ని దారుస్సలామ్‌కు అర్హులుగా చేసే ప్రాపంచిక జీవిత విధానం వైపునకు అన్నమాట. దారుస్సలామ్ అంటే స్వర్గం అని ఉద్దేశ్యం; అర్థం, శాంతికి నెలవు, ఎలాంటి ఆపదగాని, బాధగాని, నష్టంగాని, కష్టంగాని కలగని చోటు అని భావం.

33. అంటే వారికి కేవలం వారి సత్క్రియల కనుగుణంగా మాత్రమే ఫలితం దొరకదు, అల్లాహ్ తన అనుగ్రహం చేత వారికి మరింత బహుమానం కూడా ప్రసాదిస్తాడు అని అర్థం.

وَالَّذِيْنَ كَسَبُوا السَّيِّاٰتِ جَزَآءُ سَيِّئَةٍ بِمِثْلِهَا ۙ وَتَرْهَقُهُمْ ذِلَّةٌ ۭ مَا لَهُمْ مِّنَ اللّٰهِ مِنْ عَاصِمٍ ۚ
كَاَنَّمَآ اُغْشِيَتْ وُجُوْهُهُمْ قِطَعًا مِّنَ الَّيْلِ مُظْلِمًا ۭ اُولٰۗىِٕكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا
خٰلِدُوْنَ ۝ وَيَوْمَ نَحْشُرُهُمْ جَمِيْعًا ثُمَّ نَقُوْلُ لِلَّذِيْنَ اَشْرَكُوْا مَكَانَكُمْ اَنْتُمْ
وَشُرَكَاۗؤُكُمْ ۚ فَزَيَّلْنَا بَيْنَهُمْ وَقَالَ شُرَكَاۗؤُهُمْ مَّا كُنْتُمْ اِيَّانَا تَعْبُدُوْنَ ۝ فَكَفٰى بِاللّٰهِ
شَهِيْدًۢا بَيْنَنَا وَبَيْنَكُمْ اِنْ كُنَّا عَنْ عِبَادَتِكُمْ لَغٰفِلِيْنَ ۝ هُنَالِكَ تَبْلُوْا كُلُّ نَفْسٍ
مَّآ اَسْلَفَتْ ۚ وَرُدُّوْٓا اِلَى اللّٰهِ مَوْلٰىهُمُ الْحَقِّ ۭ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ۝ ع

మరెవరయితే చెడులు సంపాయించుకుంటారో వారు తాము చేసిన చెడుకు సమానంగా ప్రతిఫలం పొందుతారు.[34] పరాభవం వారిని అలుముకుంటుంది, వారిని అల్లాహ్ (శిక్ష) నుండి కాపాడే వాడెవడూ ఉండడు, వారి ముఖాలపైన రాత్రి నలుపు తెరలు క్రమ్ముకున్నట్లు కారు చీకటి అలుముకుంటుంది,[35] వారు నరకపాత్రులు, వారు అక్కడే సదా ఉంటారు. మేము వీరినందరినీ ఏకంగా (మా న్యాయస్థానంలో) సమావేశపరచిన రోజున దైవానికి సహవర్తులు కల్పించిన వారిని, 'మీరున్నూ మీరు ఏర్పరచుకున్న సహవర్తులున్నూ ఆగండి' అని అంటాము; తరువాత మేము వారి మధ్యనున్న పరిచయ లేమి తెరను తొలగిస్తాము;[36] అప్పుడు వారు కల్పించిన సహవర్తులు ఇలా అంటారు, "మీరు మమ్ములనయితే ఆరాధించేవారు కాదుగా; మీకూ మాకూ మధ్య అల్లాహ్ సాక్ష్యమే చాలు, (మీరు మా ఆరాధనే చేసినప్పటికీ) మీ ఆ ఆరాధనను గురించి మేము ఏమీ ఎరుగము."[37] అప్పుడు ప్రతి వ్యక్తి తాను చేసుకున్న దాన్ని చవిచూస్తాడు, అందరు తమ నిజస్వామి వైపునకు మరలింపబడతారు, వారు కల్పించుకున్న అబద్ధాలన్నీ సమసిపోతాయి. (ع 3)

34. అంటే సదాచారులకు భిన్నంగా, దుర్మార్గుల ఎడల జరిగే వ్యవహారంలో, వారు ఏ మేరకు చెడుగు చేశారో ఆ మేరకే శిక్షనివ్వడం జరుగుతుంది. వారి అపరాధానికి అణుమాత్రం కూడా అధికంగా శిక్షించడం జరగదు. *(వివరాలకు అన్ నమ్ల్: పాదసూచిక 109 అ. చూడండి)*

35. అపరాధులు పట్టుబడి, రక్షణ పొందే ఏ ఆశా లేకపోవడం చేత వారి ముఖాలపై ఆవరించే చీకటి.

36. మూలంలో فَزَيَّلْنَا بَيْنَهُمْ **'ఫజయ్యల్నా బయ్‌నహుమ్'** అనే పదాలు వచ్చాయి. కొందరు వ్యాఖ్యాతలు దీనికి, 'మేము వారి మధ్య పరస్పర సంబంధాన్ని తెంచి వేస్తాము, దానివల్ల వారు ఒకరి పట్ల మరొకరు అనుబంధాన్ని పాటించకుండా ఉంటారు' అని భావం చెప్పారు. కాని ఈ అర్థం అరబీ నుడికారానికి అనుగుణంగా లేదు. అరబీ నుడికారం ప్రకారం దీని భావం, మేము వారిలో ఒకరినొకరి మధ్య విచక్షణను సృష్టిస్తాము, లేదా వారిని ఒకరి నుండి మరొకరిని విస్పష్ట పరుస్తాము అని వస్తుంది. ఈ అర్థాన్ని స్ఫురింపజేయడానికే మేము ఈ శైలిని అనుసరించాము– 'వారి మధ్యనున్న పరిచయ లేమి తెరను తొలగిస్తాము,' అంటే బహుదైవారాధకులు, వారి ఆరాధ్యులు ఎదురుబొదురుగా నిల్చుంటారు. ఇరు వర్గాల ప్రత్యేక స్థితి ఒండొకరికి విశదమవుతుంది. మేము ప్రపంచంలో ఆరాధ్యులుగా చేసుకున్నవి, ఇవేననీ బహుదైవారాధకులు, అలాగే

قُلْ مَنْ يَّرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَ الْاَرْضِ اَمَّنْ يَّمْلِكُ السَّمْعَ وَ الْاَبْصَارَ وَ مَنْ يُّخْرِجُ
الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَمَنْ يُّدَبِّرُ الْاَمْرَ ؕ فَسَيَقُوْلُوْنَ
اللّٰهُ ۚ فَقُلْ اَفَلَا تَتَّقُوْنَ ﴿۳۱﴾ فَذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمُ الْحَقُّ ۚ فَمَاذَا بَعْدَ الْحَقِّ اِلَّا الضَّلٰلُ ۚۖ
فَاَنّٰى تُصْرَفُوْنَ ﴿۳۲﴾ كَذٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِيْنَ فَسَقُوْٓا اَنَّهُمْ لَا يُؤْمِنُوْنَ ﴿۳۳﴾

31 - 33 వీరిని అడుగు, మీకు ఆకాశాన్నుండి, భూమి నుండి భుక్తినిచ్చేవాడెవడు? ఈ శ్రవణ దృశ్యశక్తులు ఎవరి అధీనంలో ఉన్నాయి? ఎవరు నిర్జీవమయిన దాని నుండి జీవిని, సజీవమయిన దాని నుండి నిర్జీవమయిన దానిని వెలువరిస్తాడు? ఈ జగతి వ్యవస్థను నిర్వహిస్తున్నవాడెవడు? వారు తప్పక 'అల్లాహ్' అనే బదులిస్తారు. వారికి చెప్పు, "అయితే మీరు (వాస్తవికతకు విరుద్ధంగా మసలు కోకుండా) తప్పించుకోరా? అలా అయితే ఈ అల్లాహ్ ఒక్కడే మీ నిజ ప్రభువు.[38] అలాంటప్పుడు సత్యం పోగా మార్గవిహీనత తప్ప మరేమి మిగిలి ఉంది? మరి ఇలా మీరు ఎటు వైపునకు మరలించబడుతున్నారు?"[39] (ప్రవక్తా, చూడు), ఇలా అవిధేయతనవలంబించే వారి విషయంలో, వారు అసలు విశ్వసించబోరనే[40] నీ ప్రభువు మాట నిజమయింది.

వారి ఆరాధ్యులేమో, తమను ఆరాధ్యులుగా చేసుకున్న వారు వీరేననీ తెలుసుకుంటారు.

37. అంటే, ప్రపంచంలో దేవీ దేవతలుగా ఎంచి ఏ దైవదూతల్ని పూజించడం జరిగిందో ఆ దైవదూతలు, దైవిక లక్షణాలలో సహవర్తులుగా నిర్ణయించి, వాస్తవానికి దేవునికి చెందవలసిన హక్కుల్ని ఎవరికయితే అందజేయడం జరిగిందో ఆ జిన్నులు, ఆత్మలు, గతించినవారు, పూర్వీకులు, ప్రవక్తలు, వలీలు, షహీదులు తదితరులంతా తమ ఆరాధకులకు స్పష్టంగా చెప్పివేస్తారు, 'మీరు మా ఆరాధన చేస్తున్నారని మాకు తెలియ నయినా తెలియదే. మీరు చేసుకున్న ఏ వేడుకోలు, ఏ మొర, ఏ పిలుపు, ఏ ఫిర్యాదు, ఏ మొక్కుబడి, ఏ చదివింపు, ఏ పొగడ్త, ఏ ప్రశంస, మాపేరుతో చేసిన ఏ జపం, మా సన్ని ధానంలో చేసిన ఏ సాష్టాంగ ప్రణామం, ఏ మ్రొక్కు, ఏ ప్రదక్షిణ మాకు చేరలేదే' అని.

38. మీరు స్వయంగా ఒప్పుకున్నట్లు ఈ పనులన్నీ దైవం చేసేవయితే, మీ నిజ ప్రభువు, స్వామి, దాత, మీ దాస్యభావనకు, ఆరాధనకు హక్కుగలవాడు దైవమే కదా. ఈ పనుల్లో ఎలాంటి భాగీదారులుకాని ఈ ఇతరులంతా ఏ విధంగా దేవుని ప్రభు సత్తాలో సహవర్తులవుతారు?

39. గుర్తుంచుకోవలసిన విషయం, ఇక్కడ జన సామాన్యాన్ని సంబోధించడం జరిగింది. వారి నుద్దేశించి "మీరు ఎటువైపు మరలిపోతున్నారు?" అని ప్రశ్నించడం లేదు, "మీరు ఎటు వైపునకు మరలించబడుతున్నారు?" అన్నది ప్రశ్న. దీనివల్ల జనాన్ని సరయిన దిశ నుండి తప్పించి తప్పుడు దిశకు మరల్చు తున్న మార్గ భ్రష్టుకుడయిన ఒక వ్యక్తియో లేదా వర్గమో ఉన్న విషయం స్పష్టంగా ద్యోతకమవుతోంది. ఆ కారణంగానే జనాన్ని ఉద్దేశించి, మీరు గుడ్డిగా, తప్పుడు దారి చూపే వారి వెంట పడి ఎందుకు పోతున్నారని, వాస్తవికత ఒకటయితే మరొక వైపునకు మిమ్మల్ని ఎందుకు నడిపింపడం జరుగుతోందో మీరు మీ బుద్ధి ముడిని విప్పి ఆలోచించరెందుకూ అని విజ్ఞప్తి చేయడం జరుగుతోంది. ఈ ప్రశ్నించే విధానాన్ని ఇలాంటి సందర్భాలలో, దివ్యఖుర్‌ఆన్‌లో పలుచోట్ల ప్రయోగించడం జరిగింది. ఇలాంటి ప్రతి చోటా అపమార్గం పట్టించే వారిని పేరు పెట్టి చూపడానికి బదులు వారిని కర్మార్థకక్రియ (కర్త అజ్ఞాతంగా ఉండే క్రియ) తెరల మధ్య దాచడం జరిగింది. దీనివల్ల వారి అనుయాయులు

قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ؕ قُلِ اللّٰهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ
فَاَنّٰى تُؤْفَكُوْنَ ۝ قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّهْدِيْٓ اِلَى الْحَقِّ ؕ قُلِ اللّٰهُ يَهْدِيْ لِلْحَقِّ ؕ اَفَمَنْ
يَّهْدِيْٓ اِلَى الْحَقِّ اَحَقُّ اَنْ يُّتَّبَعَ اَمَّنْ لَّا يَهِدِّيْٓ اِلَّآ اَنْ يُّهْدٰى ۚ فَمَا لَكُمْ ۫ كَيْفَ تَحْكُمُوْنَ ۝

34 వీరిని అడుగు, మీరు సహవర్తులుగా ఎంచేవారిలో ప్రారంభ సృష్టినీ చేయగలవాడు, తిరిగి దానిని మలి సృష్టినీ చేయగలవాడు ఎవడయినా ఉన్నాడా? – చెప్పు, కేవలం అల్లాహ్ మాత్రమే సృష్టిని ప్రారంభించేవాడున్నూ మలి సృష్టిని చేయగలవాడున్నూ.[41] మరలాంటప్పుడు మీరు ఇలా ఏ వక్రమార్గాన నడిపింపబడుతున్నారు?[42]

35 వీరిని అడుగు, మీరు సహవర్తులుగా ఎంచేవారిలో సత్యం వైపునకు మార్గ నిర్దేశన చేయగల వాడు కూడా ఎవడయినా ఉన్నాడా?[43] – చెప్పు, సత్యం వైపునకు మార్గనిర్దేశన చేయగలవాడు, ఆయన కేవలం అల్లాహ్ ఒక్కడే. అలాంటప్పుడు ఇక చెప్పండి, సత్యం వైపునకు మార్గం చూపేవాడు అనుసరణకు యోగ్యతగలవాడా లేదా తనకు దారిచూపనిదే స్వయంగా తానూ దారి కానలేని వాడా? ఇంతకూ మీకేమయిపోయింది? ఎలాంటి అడ్డదిడ్డమయిన తీర్మానాలు చేస్తున్నారు మీరు?

కాస్త చల్లని గుండెలతో తమ వ్యవహారాన్ని గురించి ఆలోచించ గలుగుతారు. అలాగే, ఈ పద్ధతి నవలంబించి, 'చూడండి, మీ పూర్వీకుల్ని, గురువుల్ని ఎత్తి పొడుస్తున్నారు' అని చెప్పి ఎవరయినా వారిలో క్రోధాన్ని రేకెత్తించి, వారి మానసిక సంతులనాన్ని చెరిపివేసే అవకాశం లభించకుండా చేయడం కూడా జరిగింది. ఈ విధానంలో ప్రచార కార్యంలో చూపెట్ట వలసిన వివేచనకు సంబంధించిన ముఖ్యమైన అంశం కూడా దాగి ఉంది, దీనిపట్లనూ ప్రమత్తులయి ఉండరాదు.

40. అంటే, ఎంతో స్పష్టమయిన, అందరికీ అవగతమయ్యే ఇలాంటి నిదర్శనాల ద్వారా మాటను బోధపరచడం జరుగు తోంది. అయినా అసలు అంగీకరించరాదని నిర్ణయించుకున్న వారు తమ మొండితనం మూలంగా ఎట్టి పరిస్థితిలోనూ నమ్మరు.

41. ప్రారంభ సృష్టి కేవలం అల్లాహ్ వల్ల అయ్యే పనే తప్ప తాము కల్పించుకున్న సహవర్తులకు ఎవరికీ ఇందులో ఎలాంటి భాగం లేదని బహుదైవారాధకులు అంగీకరించేవారే. పోతే పునస్సృష్టికి సంబంధించిన విషయం, తొలుత పుట్టించిన వానికే దాని మలిపుట్టుక కూడా సాధ్యం అవుతుందన్నది సుస్పష్టం. కాని మొదటనే పుట్టించలేకపోయినవానికి ఏ విధంగా మలి పుట్టుక సుసాధ్యం అవుతుంది? ఈ మాట బాహాటంగా కనిపిస్తున్న సమంజస విషయమే, స్వయంగా బహుదైవారాధకుల అంతర్యాలు కూడా లోలోన ఇది నిక్కమయిన మాట అని సాక్ష్య మిచ్చేవి. కాని దీన్ని ఒప్పుకోవడానికి వెనకాడుతున్నారంటే కారణం, దీన్ని అంగీకరించిన తరువాత పరలోకాన్ని తిరస్క రించడం కష్టం. ఈ కారణంగానే పై ప్రశ్నలకు 'వారు స్వయం గానే ఈ పనులన్నీ అల్లాహ్ చెయ్యతగ్గ పనులే అని అంటారు' అని అల్లాహ్ సెలవిచ్చాడు. కాని ఇక్కడ దానికి బదులు, దైవ ప్రవక్త (స) నుద్దేశించి, 'ఈ సృష్టి ఆది అయినా పునస్సృష్టి అయినా దైవం చేసేవే అని ఘంటాపథంగా చెప్పు' అని సెలవియ్యడం జరిగింది.

42. అంటే మీ తొలి కొన కూడా దైవం చేతిలోనే, తుది కొన కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పుడు, స్వయంగా మీరే మీ శ్రేయోభిలాషులయి ఆలోచించండి, మీ చేత ఏ విషయాన్ని నమ్మింప చూస్తున్నారో. ఈ రెండు కొనల మధ్యన అల్లాహ్ కాక ఇతరు లెవరికో మీరు చేసే దాస్యం, ప్రకటించే వినమ్ర భావాలు స్వీకరించే హక్కు ఉందా?

وَمَا يَتَّبِعُ أَكْثَرُهُمْ إِلَّا ظَنًّا ۚ إِنَّ الظَّنَّ لَا يُغْنِي مِنَ الْحَقِّ شَيْئًا ۚ إِنَّ اللَّهَ عَلِيمٌ بِمَا يَفْعَلُونَ ﴿٣٦﴾

36 వాస్తవం ఏమిటంటే, వీరిలో చాలా మంది కేవలం ఊహలనే అనుసరిస్తూ పోతున్నారు,[44] నిజానికి సత్యం తీర్చే ఆవశ్యకతను 'ఊహ' ఎంత మాత్రం నెరవేర్చజాలదు. వీరు చేసేదానంతటినీ అల్లాహ్ బాగా ఎరుగు.

43. ఇది ఎంతో ముఖ్యమయిన ప్రశ్న, దీన్ని కాస్త వివరంగా అర్థం చేసుకోవడం అవసరం. ప్రపంచంలో మానవునికి ఆహార పానీయాలు, వస్త్రాలు, జీవితం గడిపే వస్తు సామగ్రి లభించడం వరకు, ఆపదలు, విపత్తులు, నష్టాల నుండి అతను సురక్షితమయి ఉండటం వరకు మాత్రమే అతని అవసరాల పరిధి పరిమితం కాదు. ఇంతేకాక అతని మరో ఆవశ్యకత (వాస్తవానికి అన్నింటి కంటే ముఖ్యమయిన ఆవశ్యకత) కూడా ఉంది. ప్రపంచంలో జీవితం గడిపే సరయిన విధానం అతనికి తెలియాలి; ఇంకా తన వ్యక్తిత్వం పట్ల, తన శక్తులూ సామర్థ్యాల పట్ల, ప్రపంచంలో తన అధీనంలో ఉన్న వస్తు సామగ్రిపట్ల, విభిన్న రూపాల్లో తనకు ఎదురయ్యే అసంఖ్యాక మానవుల పట్ల ఏది ఏమయినా ఏ విశ్వ వ్యవస్థకు తాను లోబడి పని చేయవలసి ఉందో, మొత్తానికి దానిపట్ల, తాను ఏ విషయంలో ఎలా నడుచు కోవాలో తెలుసుకో వలసి ఉంటుంది. ఇదంతా తెలిసినప్పుడే అతని జీవితం మొత్తం మీద సఫలమవుతుంది; అతని ప్రయత్నాలు, శ్రమలు అపమార్గాలలో వ్యర్థమయి వినాశకరంగా పరిణమించకుండా ఉంటాయి. ఈ సరయిన పద్ధతినే 'హక్' లేక సత్యం అని అంటారు. మానవుణ్ణి ఈ విధానం వైపునకు గొనిపోయే మార్గ దర్శకత్వమే "సత్య పథ దర్శనం". ఇప్పుడు ఖుర్‌ఆన్ బహు దైవారాధకులనందరినీ, ప్రవక్త బోధనను నమ్మడానికి నిరాకరించిన వారినందరినీ ఈ ప్రశ్న అడుగుతోంది: మీరు దైవాన్ని కాదని ఎవరెవరికయితే దాస్యం చేస్తున్నారో వారిలో మీకు సత్యపథ దర్శనానికి సాధనమయ్యే వారు లేదా సాధనం కాగలవారు ఎవరయినా ఉన్నారా? దీనికి సమాధానం నకారాత్మకంగా తప్ప మరే విధంగానూ రాదు. ఎందుకంటే మానవుడు దైవాన్ని కాదని ఎవరి దాస్యం చేస్తాడో వారు రెండు రకాలకు చెందినవారు:

ఒకటి, మానవులు పూజా పురస్కారాలు జరిపే దేవీ దేవతలు, మృతి చెందిన లేదా, సజీవులయిన మానవులు. వీరు ప్రకృతికి అతీతమయిన విధానాల ద్వారా తమ అవసరాలను తీర్చాలని, తమను ఆపదల నుండి కాపాడాలని మాత్రమే మానవులు వారి వైపునకు మరలుతారు. 'సత్యపథ దర్శనం' అన్నది ఎన్నడూ వారి ద్వారా ప్రాప్తమూ కాలేదు, ఏ బహుదైవారాధకుడయినా దీనికోసం ఎన్నడూ వారిని అర్థించనూ లేదు, ఇంకా తమ ఈ ఆరాధ్యులు, తమకు నైతికత, సామాజికత, నాగరికతలను, ఆర్థిక, రాజకీయ వ్యవహారాలను, చట్టం, న్యాయం, తదితర విషయాల నియమాలను నేర్పుతారని కూడా ఏ బహుదైవా రాధకుడూ అనడు.

రెండు, ఎవరు చేసిన నియమాలను, చట్టాలను పాటించడం, అనుసరించడం జరుగుతుందో ఆ మానవులు. వీరు మార్గదర్శ కులే కాని వీరు నిజంగా "సత్యపథనిర్దేశకులేనా?" అన్నదే ప్రశ్న. మానవ జీవితానికి కావలసిన సరయిన నియమాలను రూపొందించగల సమస్త సత్యాలను ఆవరించిన జ్ఞానం వీరిలో ఎవరికయినా ఉందా? మానవ జీవితపు సమస్యలన్నీ విస్తరించిన ఆవరణ అంతటా వ్యాపించిన దృష్టి వీరిలో ఎవరికయినా ఉందా? మానవ సమాజం కొరకు న్యాయ బద్ధమయిన చట్టాలను రూపొందించడంలో అవరోధాలు కాగల బలహీనతలకు, దురభిమానాలకు, వ్యక్తిగత లేదా వర్గపరమయిన ఆశలూ ఆసక్తులకు, ఆశయాలు ఆకాంక్షలకు, ప్రవృత్తులకు, అభిరుచులకు అతీతమయిన వారు వీరిలో ఏ ఒక్కరయినా ఉన్నారా? ఒకవేళ వీటికి సమాధానం నకారాత్మకమయితే – మతి స్థిమితమున్న ఏ మనిషి కూడా ఈ ప్రశ్నలకు సకారాత్మక సమాధానాలివ్వలేడు – అలాంటప్పుడు వీరంతా 'సత్య పథ నిర్దేశన'కు మూలస్థానాలెలా కాగలరు?

ఈ కారణంగానే ఖుర్‌ఆన్ ప్రశ్నిస్తోంది, జనులారా, మీ ఈ ధార్మిక ఆరాధ్యులు, నాగరికతా దేవతలలో సన్మార్గం వైపునకు మీకు దారి చూపే వాడెవడయినా ఉన్నాడా? అని. పై ప్రశ్నలతో పాటు ఈ చివరి ప్రశ్నను చేర్చితే అది మతం, ధర్మానికి

وَمَا كَانَ هٰذَا الْقُرْاٰنُ اَنْ يُّفْتَرٰى مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ تَصْدِيْقَ الَّذِىْ بَيْنَ يَدَيْهِ
وَتَفْصِيْلَ الْكِتٰبِ لَا رَيْبَ فِيْهِ مِنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۝٣٧ اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ۭ قُلْ
فَاْتُوْا بِسُوْرَةٍ مِّثْلِهٖ وَادْعُوْا مَنِ اسْتَطَعْتُمْ مِّنْ دُوْنِ اللّٰهِ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝٣٨

37 ఈ ఖుర్‌ఆన్ అల్లాహ్ పంపే వహీ బోధనలు లేకుండా రచించుకోగలిగేది కాదు. వాస్తవంగా ఇది, ముందు వచ్చేసిన దాన్ని ధ్రువపరిచేది, ఉద్గ్రంథానికి వివరణ కూడా.[45] ఇది నిఖిల విశ్వపరిపాలకుని వద్ద నుంచి వచ్చింది, ఇందులో ఎలాంటి సందేహం లేదు.

38 - 41 ప్రవక్త స్వయంగా దీన్ని రచించుకున్నాడని వీరు అంటున్నారా? చెప్పు, "ఈ ఆరోపణలో మీరు నిజాయితీపరులే అయితే ఒక్క సూరా ఇటువంటిది రచించి తీసుకురండి; ఒక్క దైవాన్ని వదలి ఎవరెవరిని పిలుచుకోగలుగుతారో సహాయానికి తోడుగా పిలుచుకోండి."[46]

సంబంధించిన సమస్య మొత్తాన్ని తీర్చివేస్తుంది. మానవుని అవసరాలన్నీ రెండు కోవలకు చెందినవే. ఒక రకానికి చెందిన అవసరాల రీత్యా మానవునికి ఒక పోషక ప్రభువు, ఆపదల్లో ఆదుకునేవాడు, మొరలాలకించేవాడు, అవసరాలను తీర్చేవాడు కావాలి. ఈ సాధనాయుత లోకంలోని అస్థిర ఆధారాల మధ్య జీవిస్తూ మనిషి, ఆయన అందించే శాశ్వత ఆధారాన్నే పట్టుకోగలగాలి. అందువల్ల పైన పేర్కొన్న ప్రశ్నలు, ఈ అవసరాన్ని తీర్చేవాడు ఒక్క దైవం తప్ప మరెవడూ లేడని తేల్చి వేశాయి. రెండవ రకానికి చెందిన అవసరాలలో ప్రపంచంలో జీవితం గడిపే సరయిన సూత్రాలను తెలిపే ఒక మార్గదర్శి కావాలి; ఆయన అందజేసిన జీవన నియమాలను మానవులు పూర్తి విశ్వాసంతో, సంతృప్తితో అనుసరించగలగాలి. ఇక ఈ చివరి ప్రశ్న వల్ల ఇది కూడా తేలిపోయింది, ఇలాంటి మార్గదర్శకత్వం అందజేసేవాడు కూడా ఒక్క దైవమే అని. దీని తరువాత, బహుదైవారాధనా ప్రధానమయిన మతాలనో లేదా మతాతీత (Secular), నాగరిక, నైతిక, రాజకీయ సూత్రాలనో పట్టుకుని వ్రేలాడటానికి మానవునికి మంకుతనం, మొండి పట్టు తప్ప మరే ఆధారం మిగులదు.

44. అంటే మతాలు సృష్టించిన వారు, తత్వశాస్త్రాలు రచించిన వారు, జీవన నియమాలు ప్రతిపాదించిన వారు ఇదంతా జ్ఞానం ఆధారంగా కాదు కేవలం ఊహ, స్వంత ఆలోచనల ఆధారంగానే చేశారు. ఈ మత సంబంధమయిన, ప్రపంచ సంబంధమయిన మార్గదర్శకులను అనుసరించినవారు కూడా తెలుసుకుని, అర్థం చేసుకుని కాదు, కేవలం ఒక ఊహ, ఒక సదభిప్రాయం ప్రధానంగానే వారిని అనుసరించారు. ఇంత పెద్దపెద్ద వారంతా చెబుతూ ఉంటే, మా తాత ముత్తాతలు వారిని నమ్ముతూ వస్తున్నప్పుడు, ప్రపంచమే వారిని అనుసరిస్తున్నప్పుడు వీరంతా నిజమే చెబుతూ ఉండవచ్చు, అన్న తలంపులతోనే వారిని అనుసరిస్తూ వచ్చారు.

45. "ముందు వచ్చేసిన దాన్ని ధ్రువపరిచేది" అంటే, ఆది నుండి దైవప్రవక్తల (అలైహిముస్సలామ్) ద్వారా మానవులకు అందజేయబడుతూ వచ్చిన సూత్రప్రాయమయిన బోధనల్ని కాదని ఈ ఖుర్‌ఆన్, ఏదో కొత్త విషయాన్ని దేన్నీ ముందు పెట్టడంలేదు. వాటినే ధ్రువీకరిస్తుంది, సత్యపరుస్తుంది. ఇది ఒక కొత్త మతాన్ని ప్రారంభించేవాని మేధా సృజనే అయితే ఇందులో పాత యదార్థాలతోపాటు అతని స్వంత కొత్త రంగులు కూడా కొన్ని కలిపి ప్రత్యేక హంగులు వ్యక్తం చేసే ప్రయత్నం కనిపించేది.

"ఉద్గ్రంథ వివరణ" అంటే సమస్త పూర్వ దైవిక గ్రంథాల మూలసారం (అల్ కితాబ్)లోని సూత్రప్రాయమయిన బోధనలు

بَلْ كَذَّبُوْا بِمَا لَمْ يُحِيْطُوْا بِعِلْمِهٖ وَلَمَّا يَاْتِهِمْ تَاْوِيْلُهٗ ؕ كَذٰلِكَ كَذَّبَ الَّذِيْنَ مِنْ
قَبْلِهِمْ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الظّٰلِمِيْنَ ۝ وَ مِنْهُمْ مَّنْ يُّؤْمِنُ بِهٖ وَمِنْهُمْ
مَّنْ لَّا يُؤْمِنُ بِهٖ ؕ وَ رَبُّكَ اَعْلَمُ بِالْمُفْسِدِيْنَ ۝ وَاِنْ كَذَّبُوْكَ فَقُلْ لِّيْ عَمَلِيْ ع
وَلَكُمْ عَمَلُكُمْ ۚ اَنْتُمْ بَرِيْٓـُٔوْنَ مِمَّآ اَعْمَلُ وَاَنَا بَرِيْٓءٌ مِّمَّا تَعْمَلُوْنَ ۝

వాస్తవానికి, వీరి జ్ఞానపరిధిలోకి రానిదాన్ని, నిదర్శనాంశాలు కూడా పట్టులోకి రాని విషయాన్ని వీరు (అనవసరంగా ఆషామాషీగా) అబద్ధీకరించారు.[47] ఇదే విధంగా కదా వీరికి పూర్వపు జనం కూడా నిరాకరించారు, అప్పుడు ఆ దుర్మార్గుల అంతిమ పరిణామమేమయిందో చూసుకోండి. వీరిలో కొందరు విశ్వసించనున్నారు, కొందరు విశ్వసించబోరు, నీ ప్రభువుకు ఆ దుష్టులెవరో బాగా తెలుసు.[48] (ع 4) వీరు నిన్ను తిరస్కరిస్తూ ఉంటే (ఫరవాలేదు) వీరికి చెప్పివెయ్యి, "నేను చేసేది నాకు వర్తిస్తుంది, మీరు చేసేది మీకే వర్తిస్తుంది. నేను చేసేదానికి మీపైనా ఎటువంటి బాధ్యత లేదు, మరి మీరు చేసే దానికి నాపైనా ఎటువంటి బాధ్యతలేదు."[49]

ఇందులో సవివరంగా, నిదర్శనాలు, సాక్ష్యాధారాలతో పాటు, హితబోధన, అవగాహనను జోడించి, విశదీకరణలు, వివరణలను కలిపి, వాటిని ఆచరణాత్మకంగా సమకాలీన పరిస్థితులకు అన్వయింపజేసి తెలుపడం జరిగింది అని భావం.

46. సాధారణంగా ఈ ఛాలెంజిని కేవలం ఖుర్‌ఆన్ భాష సరళత, భావగర్భత, సాహితీ విశిష్టతలకు సంబంధించిందని చాలా మంది అనుకుంటారు. ఖుర్‌ఆన్ అద్భుతాలను గురించి జరిగిన చర్చల దృష్ట్యా ఇలాంటి అపోహ కలగడం అసంభవమేమీకాదు. కాని ఖుర్‌ఆన్ స్థానం అంతకన్నా ఎంతో ఎత్తయినది. అది తన అనన్యతకు, అపూర్వతకు, అనుపమతత్వానికి నిదర్శనంగా కేవలం తన భాషాశ్రేష్ఠతను ముందుంచడం, దాని ఉన్నతికి తగినదికాదు. ఖుర్‌ఆన్ తన భాషా వైశిష్ట్య రీత్యా కూడా సాటిలేనిదనడంలో సందేహం లేదు. కాని మానవ మస్తిష్కం వల్ల ఇలాంటి పుస్తకం రచించడం సాధ్యం కాదని చెప్పడానికి కారణమయిన అసలు విషయం, ఇందులోని చర్చనీయాంశాలు, బోధనలు. ఇందులో ఏ ఏ కోణాలలో మహత్తు, అద్భుతాలున్నాయో, ఏ కారణాల వల్ల ఇది దైవ ప్రోక్తమని విశ్వసనీయంగా చెప్పడం సాధ్యమో, ఏ ఏ ఆధారాలతో మానవుడు ఇలాంటి రచన చెయ్యగలగడం అసాధ్య మనడం జరుగుతుందో అవన్నీ స్వయంగా ఖుర్‌ఆన్‌లో వివిధ సందర్భాలలో తెలుపడం జరిగింది. ఇలాంటి చోట్లల్లో మేము విశదీకరణలు ఇచ్చాము. మున్ముందు కూడా ఇవ్వగలము. ఇక్కడ సుదీర్ఘతాభయంతో ఆ చర్చను మానుకుంటున్నాము. *(వివరాల కోసం, అత్‌తూర్: పాదసూచి 26, 27 చూడండి)*

47. ఈ గ్రంథం కల్పిత గ్రంథమని రూఢీగా వీరికి తెలిసి ఉంటే దాని ఆధారంగా దీన్ని అసత్యపరచడం సాధ్యమయ్యేది. లేక ఇందులో తెలిపిన యదార్థాలు, అందజేసిన సమాచారం తప్పు అని నిర్ధారణ జరిగినా వారలా చెయ్యడం సమంజసం కావచ్చు. కాని దీన్ని అసత్యపరచడానికి ఈ రెండు కారణాలలో ఏ కారణమూ ఇక్కడ కానరావడం లేదు. ఈ పుస్తకాన్ని కల్పనతో రచించి దాన్ని దైవానికి ఆపాదించడం జరిగిందని, ఏ వ్యక్తి అయినా తనకు జ్ఞానపూర్వకంగా తెలుసని చెప్పలేడు. మరేవ్యక్తి అయినా అజ్ఞాతలోక కవాటాలు తెరుచుకుని చూసి, నిజంగానే అనేక దేవుళ్ళున్నారని, ఈ గ్రంథం అనవసరంగా ఒకే దేవుని సమాచారం అందజేస్తోందని తెలుసుకోనూలేడు. లేదా వాస్తవంగా దైవం, దైవదూతలు, వహీ ఇత్యాది విషయాలు యదార్థం కావు, ఈ గ్రంథంలో వీటన్నింటి గురించి అనవసరంగా కథలల్లడం జరిగిందని చెప్పడానికి కూడా ఎవరూ

وَمِنْهُمْ مَّنْ يَّسْتَمِعُوْنَ اِلَيْكَ ؕ اَفَاَنْتَ تُسْمِعُ الصُّمَّ وَلَوْ كَانُوْا لَا يَعْقِلُوْنَ ﴿٤٢﴾

وَمِنْهُمْ مَّنْ يَّنْظُرُ اِلَيْكَ ؕ اَفَاَنْتَ تَهْدِى الْعُمْىَ وَلَوْ كَانُوْا لَا يُبْصِرُوْنَ ﴿٤٣﴾

42 - 46 వీరిలో చాలా మంది నీ మాటలను వినగలవారున్నారు, కాని నీవు చెవిటివారికి, వారు ఏ మాత్రం అర్థం చేసుకోలేకపోయినా వినిపిస్తావా?[50] వీరిలో చాలా మంది నిన్ను చూడగలవారున్నారు, కాని నీవు గుడ్డివారికి, వారికి ఏ మాత్రం కనబడకపోయినా దారిచూపుతావా?[51]

నిజం తెలుసుకున్నవాడులేదు. పోనీ, ఏ వ్యక్తి అయినా మరణించి, మరో జీవితంగాని అక్కడ ఈ జీవితపు లెక్కలడగటం గాని బహుమానమివ్వడం, శిక్షను విధించడంగాని - ఈ గ్రంథం అందజేసే ఈ సమాచారం అంతా బూటకమని తెలుసుకున్న వాడూ లేడు. అయినప్పటికీ కేవలం, అనుమానం, శంకల ఆధారంగా ఇది కల్పితమని, తప్పు అని, సశాస్త్రీయంగా పరిశోధించి నిర్ధారించినట్లు దీన్ని గట్టిగా అసత్యపరచడం జరుగుతోంది.

48. విశ్వసించని వారిని గురించి, 'దైవానికి ఈ దుష్టులెవరో బాగా తెలుసు' అనడం జరిగింది. అంటే వారు, 'వీరి మాట మాకు ఏమాత్రం బోధపడటం లేదు, బాబు,' అంటూ లోకుల నోళ్ళయితే మూయించగలరు. కాని ఆంతర్యంలో, అంతరాత్మలో దాగిన రహస్యాల నెరిగిన దైవానికి వీరిలోని ప్రతి ఒక్కరిని గురించి తెలుసు. వీరిలో ప్రతిఒక్కడు ఎన్నివిధాలుగా తన మనోమస్తిష్కాలకు తాళాలువేస్తున్నాడో, తన్ను తాను ఏమరు పాటులో పడవేసుకున్నాడో, తన అంతరాత్మ ఘోషను నొక్కి వేశాడో, తన మనస్సులో సత్యసాక్ష్యం తలెత్తకుండా అణచి వేశాడో, తన హృదయంలో సత్యస్వీకార సామర్థ్యాన్ని సమసి పోయేలా చేశాడో, వినీ వినలేదో అర్థంచేసుకునీ అర్థం చేసుకోలేదో, సత్యానికి ప్రతిగా తనలోని దురభిమానాలకు, ప్రాపంచిక ప్రయోజనాలకు, మిథ్యావాదంతో ముడిపడిఉన్న తన లక్ష్యాలకు, తన మనోకాంక్షలకు, తన మానసికాభిరుచులకు ప్రాధాన్యం ఇచ్చాడో - దైవానికి అన్నీ తెలుసు. అందువల్లనే వారు "అమాయకులయిన మార్గ విహీనులు" కారు, వాస్తవానికి నిజమయిన దుష్టులు, దౌష్ట్యకారకులు.

49. అంటే అర్థవిహీనమయిన వాదులాటలు, వక్రచర్చలు జరిపే అవసరమేమీ లేదు. నేను ఒకవేళ అబద్ధాలు సృష్టిస్తున్నట్లయితే నా చర్యలకు నేను స్వయంగానే బాధ్యుణ్ణి, మీకు దీని బాధ్యత ఏ మాత్రం లేదు. కాని ఒకవేళ మీరు నిజాన్ని అసత్యపరుస్తున్నట్లయితే నాకు కలిగే నష్టమేమీలేదు, మిమ్మల్ని మీరే భంగపరచుకుంటున్నారు.

50. 'వినడం' అంటే ఒకటి, పశువులు సయితం ధ్వనిని వినేలాంటిది. మరో విధంగా వినడం అంటే, అర్థాన్ని గ్రహిస్తూ, మాట సమంజసమయినదయితే దాన్ని అంగీకరించాలన్న భావంతో వినడం. ఏదయినా దురభిమానానికి గురయినవారు, తమకు వారసత్వంగా లభించిన నమ్మకాలకు, ఆచారాలకు వ్యతిరేకంగా, తమ మనోకామనలకు, అభిరుచులకు విరుద్ధంగా ఏ మాటనూ - అది ఎంత సమంజసమయినదయినా సరే - ఒప్పుకునేదిలేదని ముందే తీర్మానించుకున్నవారు అంతా విని కూడా ఏమీ వినరు.అలాగే ప్రపంచంలో జంతువుల్లా నిర్లక్ష్య జీవితం గడిపేవారు, మేయడం, ఏరుకుతినడం తప్ప మరే విషయంలోనూ శ్రద్ధలేనివారు, మానసిక రుచులు, కాంక్షల వెంటపడి ఆ మత్తులో, తాము చేస్తున్నది సరయినదేనా కాదా అన్న విచారమే లేని వారు కూడా ఏమీ వినరు. ఇలాంటి వారంతా వీనుల రీత్యా చెవిటి వారు కారు, వారి ఆంతర్యాలు చెవిటివి.

51. ఇక్కడ కూడా పైవాక్యంలో చెప్పిన విషయాన్నే సెలవివ్వడం జరిగింది. ముఖంపైని కళ్ళు తెరచిపెడితే ప్రయోజనం లేదు, వీటిద్వారా పశువులు కూడా చూస్తాయి. అసలు విషయం హృదయ నేత్రాలు తెరచుకుని ఉండటం. ఇది ప్రాప్తం కాని వ్యక్తి సర్వమూ చూస్తూ ఏమీ చూడడు.

ఈ రెండు ఆయత్‌లలోనూ సంబోధన అయితే ప్రవక్త మహనీయులు (సల్లల్లాహు అలైహి వ సల్లం) వైపునే ఉంది కాని నిజానికి దీని ద్వారా, ఆయన సంస్కరించగోరుతున్న వారిని

إِنَّ اللَّهَ لَا يَظْلِمُ النَّاسَ شَيْئًا وَلَٰكِنَّ النَّاسَ أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٤﴾ وَيَوْمَ
يَحْشُرُهُمْ كَأَن لَّمْ يَلْبَثُوا إِلَّا سَاعَةً مِّنَ النَّهَارِ يَتَعَارَفُونَ بَيْنَهُمْ ۚ قَدْ خَسِرَ
الَّذِينَ كَذَّبُوا بِلِقَاءِ اللَّهِ وَمَا كَانُوا مُهْتَدِينَ ﴿٤٥﴾ وَإِمَّا نُرِيَنَّكَ بَعْضَ
الَّذِي نَعِدُهُمْ أَوْ نَتَوَفَّيَنَّكَ فَإِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ اللَّهُ شَهِيدٌ عَلَىٰ مَا يَفْعَلُونَ ﴿٤٦﴾

వాస్తవానికి అల్లాహ్ జనులకు అన్యాయం చేయడు, జనం స్వయంగానే తమకుతాము అన్యాయం చేసుకుంటారు.[52] (నేడు ప్రపంచ జీవితంలో వీరు మైమరచిపోయారు) మరి అల్లాహ్ వీరిని ఏకత్రం చేసిన రోజున (ఈ ప్రాపంచిక జీవితమే వీరికి) ఏదో ఘడియవిఘడియ కాలం, కేవలం పరస్పరం పరిచయం చేసుకునేందుకు మాత్రమే ఆగినట్లు అనిపిస్తుంది.[53] (అప్పటికంతా నిరూపితమయిపోతుంది,) అల్లాహ్‌ను కలుసుకోవడాన్ని కాదన్నవారు వాస్తవంగా తీవ్ర నష్టానికి గురయి ఉంటారు,[54] వారు ఎంతమాత్రం రుజుమార్గాన ఉన్నవారు కారు. మేము ఏ దుష్పరిణామాలను గురించి భయపెడుతూ ఉన్నామో వాటిలో ఒక భాగం నీవు బ్రతికుండగానే చూపించినా లేదా అంతకుముందే నిన్ను రప్పించుకున్నా, ఏది ఏమయినా వీరు రావలసింది మా వైపునకే, వీరు చేస్తూ ఉన్న దానంతటికీ అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు.

అధిక్షేపించడం జరిగింది. ఈ అధిక్షేపణం కూడా కేవలం అధిక్షేపణాలక్ష్యంతోనే కాదు. ఇలా వ్యంగ్య బాణాలతో, చురకత్తులతో గ్రుచ్చి వారిలో నిద్రాణమయివున్న మానవతను మేల్కొలపాలని, తద్వారా వారి కన్నులగుండా, వీనులగుండా గుండెకు పోయే దారి తెరచుకోవాలని, సమంజసమయిన మాట, ఆవేదనాపూరిత మయిన హితవు అక్కడి వరకు చేరాలని ఇలా పలకడం జరిగింది. ఈ భావప్రకటనా శైలిని ఒక ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చు. ఒక సౌజన్యశీలుడయిన మనిషి దుష్ట స్వభావులయిన వారి మధ్యన, అత్యున్నత నైతికత, సౌశీల్యతలతో జీవిస్తూ అత్యంత సంవేదనతో, ఆర్ద్రహృదయంతో, వారు పడివున్న పతనావస్థను గురించి వారికి ఎరుకపరుస్తున్నాడు. ఎంతో సమంజసమయిన రీతిలో, మరెంతో గాంభీర్యంతో వారికి బోధపరచడానికి ప్రయత్నిస్తున్నాడు. వారి జీవిత విధానంలో ఉన్న చెడు ఏమిటో సరయిన జీవిత విధానమేదో తెలుపుతున్నాడు. కాని ఒక్కడూ అతని పరిశుద్ధ జీవితం ద్వారా గుణపాఠం గ్రహించేవాడులేడు, అతని శ్రేయోభిలాషతో కూడుకున్న హితబోధనల్ని శ్రద్ధతో ఆలకించేవాడూలేడు. ఈ పరిస్థితుల్లో సరిగ్గా అతను ఆ ప్రజల్ని బోధపరచడంలో నిమగ్నుడయి ఉండగా, వారు అతని మాటల్ని వినీ విననట్టు ఉపేక్షిస్తున్న సమయాన, అతని మిత్రుడు ఒకడు వచ్చి, 'మిత్రమా, నీవు ఈ చెవిటి వారికి వినిపిస్తున్నావా? ఈ గ్రుడ్డివారికి దారి చూపదలిచావా? వీరి మనోశ్రవణాలు మూసుకుపోయాయి, హృదయ నేత్రాలు జ్యోతి కోల్పోయాయి' అని అంటాడు. మిత్రుడి ఉద్దేశ్యం, తన సంస్కారప్రియుడయిన స్నేహితుడు ఆ సంస్కరణా కృషిని మానుకోవాలన్నది కాదు. నిజంగా అతని ఉద్దేశ్యం, ఇలా వెటకారంగా, నిందార్థంలో మాట్లాడితే నిద్రమత్తు గొన్న ఆ జనానికి కాస్తయినా స్పృహ కలుగుతుందేమో అన్నది.

52. దేవుడయితే వారికి చెవులూ ఇచ్చాడు, కళ్ళూ ఇచ్చాడు, మనస్సూ ఇచ్చాడు. సత్యాసత్యాల వ్యత్యాసాన్ని విచక్షణతో చూడగలగటానికి, అర్థం చేసుకోవడానికి అవసరమయిన వాటిని ఇవ్వడంలో ఆయన తన పక్షంగా ఎలాంటి లోటూ రానివ్వలేదు. కాని జనం మనోకాంక్షల దాస్యంలో, ప్రపంచ వ్యామోహంలోపడి తమ కళ్ళనే పొడుచుకున్నారు, తమ చెవులనే అవిటివి చేసుకున్నారు; తమ ఆంతర్యాలనే రూపుమాపుకున్నారు, వారిలో

وَلِكُلِّ أُمَّةٍ رَّسُولٌ ۚ فَإِذَا جَاءَ رَسُولُهُمْ قُضِيَ بَيْنَهُم بِالْقِسْطِ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٤٧﴾ وَيَقُولُونَ
مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٤٨﴾ قُل لَّا أَمْلِكُ لِنَفْسِي ضَرًّا وَلَا نَفْعًا إِلَّا
مَا شَاءَ اللَّهُ ۗ لِكُلِّ أُمَّةٍ أَجَلٌ ۚ إِذَا جَاءَ أَجَلُهُمْ فَلَا يَسْتَأْخِرُونَ سَاعَةً وَلَا يَسْتَقْدِمُونَ ﴿٤٩﴾

47 ప్రతి సముదాయానికి ఒక సందేశహరుడున్నాడు.[55] ఒక సముదాయం వద్దకు దాని సందేశహరుడు వచ్చేసినట్లయితే ఇక దాని విషయంలో తీర్పు చేసి వెయ్యడం అన్నది అత్యంత న్యాయవంతంగా జరుగుతుంది; దానికి ఎంత మాత్రం అన్యాయం జరగదు.[56]

48 - 52 వారంటారు, ఈ నీ బెదరింపు నిజమయినదయితే అది ఇంకా ఎప్పుడు నెరవేరుతుంది? అని. చెప్పు, "నా అధీనంలోనయితే స్వయంగా నా మేలూ కీడులు సయితం లేవు, ఏదయినా, అంతా ఆ దైవం ఇష్టం మీదనే ఆధారపడివుంది.[57] ప్రతి సముదాయానికి ఒక వ్యవధి అంటూ ఉంది. ఆ వ్యవధి నిండుకోగానే గడియ కాలం కూడా ముందయినా వెనకయినా కాదు."[58]

మంచీ చెడుల తారతమ్యాన్ని తెలుసుకునే విచక్షణా జ్ఞానం, సరయినదీ తప్పయినదీ ఏమిటో గ్రహించే అవగాహనాశక్తి, సజీవమయిన అంతరాత్మ ప్రభావం ఏదీ మిగులలేదు.

53. అంటే పరలోకపు అనంత జీవితం వారి ముందుకు వచ్చినప్పుడు వారు వెనుతిరిగి తమ ప్రాపంచిక జీవితాన్ని పరిశీలించగా తమ భవిష్యత్తుకు సదృశంగా గతం ఎంతో స్వల్పమయినదిగా అనిపిస్తుంది. అప్పుడు వారు గతించిన జీవితంలో అల్పమయిన రుచులూ ప్రయోజనాల కోసం, ఈ శాశ్వత భవిష్యత్తుకు హాని కలగజేసుకుని తాము ఎంత అవివేకానికి లోనయ్యారో అర్థం చేసుకుంటారు.

54. అంటే, ఒక రోజున అల్లాహ్ సమక్షంలో హాజరుకావలసి ఉందన్న మాటను కాదన్నవారు అని భావం.

55. మూలంలో أُمَّةٍ **'ఉమ్మహ్'** అనే పదప్రయోగం జరిగింది. ఉమ్మత్ లేదా సముదాయం అంటే జాతి అని భావం కాదు. ఒక ప్రవక్త ప్రభవించిన తరువాత ఆయన సందేశం అందిన జనులంతా ఆయన 'ఉమ్మత్' (అనుచర సమాజం) లోనివారే. ఇలా ఉమ్మత్‌లో చేరడానికి ప్రవక్త వారి మధ్యన సజీవుడయి ఉండనవసరం లేదు. ప్రవక్త తరువాత ఆయన బోధనలు ప్రజల్లో ఉన్నంతవరకు, ఆయన అందజేసిన సందేశం, ప్రబోధాలు ఏవో తెలుసుకోవడం ప్రతి వ్యక్తికీ సాధ్యమయినంత వరకు, ప్రపంచంలోని జనులంతా ఆయన 'ఉమ్మత్'గానే పరిగణించబడతారు. ముందు రాబోతున్న ఆదేశం వారికీ వర్తిస్తుంది. దీని రీత్యా మహనీయ ముహమ్మద్ (స) ఆవిర్భావం తరువాత సజీవంగా ఉన్న ప్రపంచ మానవులంతా ఆయన 'ఉమ్మత్'లోని వారే. ఖుర్‌ఆన్ దాని నిజ రూపంలో ప్రచురితమవుతున్నంత కాలం ప్రపంచ జనులంతా ఆయన ఉమ్మత్‌గానే పరిగణించబడతారు. ఈ కారణంగానే "ప్రతి జాతికి ఒక సందేశహరుడు" అని చెప్పలేదు;" "ప్రతి ఉమ్మత్ (సముదాయాని)కి ఒక సందేశహరుడు" అని సెలవివ్వబడింది.

56. ఒక మానవ వర్గం వరకు దైవ సందేశహరుని సందేశం అందింది అంటే ఆ వర్గం వరకు దేవుని వాదన పూర్తయింది అన్నమాట. ఆ తరువాత మిగిలింది తీర్పు చెప్పడమే. ఇక వాదన పూర్తి చేయవలసిన మరే అవసరమూ ఉండదు. ఈ తీర్పు పరిపూర్ణమయిన న్యాయ నిబద్ధతతో చెయ్యబడుతుంది. దైవ సందేశహరుని మాటను అంగీకరించి తమ వైఖరిని చక్కదిద్దుకున్న వారు దైవ కారుణ్యానికి అర్హులవుతారు. ఆయన మాటను కాదన్నవారు యాతనకు పాత్రులవుతారు. ఆ యాతన ప్రపంచంలోనూ పరలోకంలోనూ ప్రాప్తం కావచ్చు, లేదా కేవలం పరలోకంలో మాత్రమే కావచ్చు.

57. అంటే, ఆ తీర్పు చేసేవాణ్ణి నేనని, మాట వినని వారిని

قُلْ أَرَءَيْتُمْ إِنْ أَتَىٰكُمْ عَذَابُهُۥ بَيَٰتًا أَوْ نَهَارًا مَّاذَا يَسْتَعْجِلُ مِنْهُ
الْمُجْرِمُونَ ﴿٥٠﴾ أَثُمَّ إِذَا مَا وَقَعَ ءَامَنتُم بِهِۦٓ ءَآلْـَٰٔنَ وَقَدْ كُنتُم بِهِۦ تَسْتَعْجِلُونَ ﴿٥١﴾
ثُمَّ قِيلَ لِلَّذِينَ ظَلَمُوا۟ ذُوقُوا۟ عَذَابَ ٱلْخُلْدِ ۚ هَلْ تُجْزَوْنَ إِلَّا بِمَا كُنتُمْ
تَكْسِبُونَ ﴿٥٢﴾ وَيَسْتَنۢبِـُٔونَكَ أَحَقٌّ هُوَ ۖ قُلْ إِى وَرَبِّىٓ إِنَّهُۥ لَحَقٌّ ۖ وَمَآ أَنتُم
بِمُعْجِزِينَ ﴿٥٣﴾ وَلَوْ أَنَّ لِكُلِّ نَفْسٍ ظَلَمَتْ مَا فِى ٱلْأَرْضِ لَٱفْتَدَتْ بِهِۦ ۗ وَأَسَرُّوا۟
ٱلنَّدَامَةَ لَمَّا رَأَوُا۟ ٱلْعَذَابَ ۚ وَقُضِىَ بَيْنَهُم بِٱلْقِسْطِ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٥٤﴾

వీరికి చెప్పు, మీరెప్పుడయినా ఆలోచించారా, అల్లాహ్ శిక్ష అకస్మాత్తుగా రేయో పగలో వచ్చేస్తే (మీరేం చేయగలరు)? ఈ అపరాధులు ఇంతగా వేగిరపడటానికి, ఇది ఎలాంటి విషయమని అనుకుంటూ ఉన్నారు? అది మీ మీదికి వచ్చిపడినప్పుడే దాన్ని మీరు నమ్ముతారా? – ఇప్పటికి తప్పించుకో గోరుతున్నారా? నిజానికి అది త్వరగా రావాలని స్వయంగా మీరే కదా కోరుతూ ఉండేవారు! తరువాత దుర్మార్గులకు చెప్పడం జరుగుతుంది, ఇక శాశ్వత శిక్షను, యాతనను చవిచూడండి, మీరు సంపాదించుకున్న దానికి శాస్తిగా తప్ప మరే విధంగా మీకు ప్రతిఫలం ఇవ్వడానికి వీలవుతుంది?

53 – 56 మళ్ళీ అడుగుతున్నారు, నీవు చెప్పేదంతా వాస్తవంగా నిజమేనా? అని. చెప్పు, "నా ప్రభువు సాక్షిగా, ఇది సాంతం యదార్థం. దాన్ని సంభవించకుండా ఆపగలిగేంత శక్తిమంతులూ, సమర్థవంతులూ కారు మీరు."(ع5) దౌర్జన్యం చేసిన ప్రతి వ్యక్తికి ధరణిలోని సంపద అంతా ప్రాప్తమయి ఉన్నా ఆ యాతన నుండి రక్షణ కొరకు దాన్ని పరిహారంగా ఇచ్చేందుకు అతను సమాయత్తమవుతాడు. వీరు ఆ యాతనను చూసుకున్నప్పుడు లోలోనే పశ్చాత్తాపం చెందుతారు.[59] కాని వీరి మధ్యన పూర్తిగా న్యాయవంతంగానే తీర్పు చెయ్యడం జరుగుతుంది. ఎలాంటి అన్యాయమూ వారికి జరగదు.

శిక్షించేవాణ్ణినేనని నేనెప్పుడన్నాను? తీర్పు చేసివేసే బెదరింపు ఎప్పుడు నెరవేరుతుందని నన్ను అడుగుతారెందుకూ? బెదరింపు నిచ్చినవాడు అల్లాహ్, ఆయనే తీర్పు చెబుతాడు. తీర్పు ఎప్పుడు చేయాలో, ఏ రూపంలో దాన్ని మీ ముందుకు తీసుకురావాలో అన్నీ ఆయన అధీనంలోని విషయాలు.

58. భావమేమిటంటే, అల్లాహ్ తొందరపాటుగలవాడు కాడు. ప్రవక్త సందేశం ఒక వ్యక్తికి లేదా వర్గానికి అందగానే ఆ వెంటనే విశ్వసించిన వ్యక్తి మటుకు కారుణ్యానికి అర్హుడవడమూ, నమ్మడానికి నిరాకరించినవాడు, లేక నమ్మడంలో తటపటాయించిన వాడు ఆ వెంటనే శిక్షకు పాత్రుడవడమూ ఆయన విధానంలోని అంశాలు కావు. అలాకాక అల్లాహ్ విధానమేమిటంటే, తన సందేశం అందజేసిన తరువాత ఆయన ప్రతి వ్యక్తికీ అతని వ్యక్తిగత స్థాయిని బట్టి, ప్రతి జాతికి లేదా వర్గానికి దాని సామూహిక స్థాయిని బట్టి ఆలోచించే, అర్థం చేసుకునే, కుదుట పడేందుకు చాలినంత సమయం ఇస్తాడు. ఈ వ్యవధి కాలం కొన్ని సార్లు కొన్ని శతాబ్దాల వరకు విస్తరించి ఉంటుంది. ఎవరికి ఎంత గడువునివ్వాలో అల్లాహ్‌కే బాగా తెలుసు. తరువాత పూర్తిగా న్యాయబద్ధంగా ఇచ్చిన ఆ గడువు పూర్తయినప్పుడు,

اَلَآ اِنَّ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ اَلَآ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ ۝ هُوَ يُحْيٖ وَيُمِيْتُ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ۝ يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَتْكُمْ مَّوْعِظَةٌ
مِّنْ رَّبِّكُمْ وَشِفَآءٌ لِّمَا فِي الصُّدُوْرِ ۙ وَهُدًى وَّ رَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ۝ قُلْ بِفَضْلِ
اللّٰهِ وَبِرَحْمَتِهٖ فَبِذٰلِكَ فَلْيَفْرَحُوْا ؕ هُوَ خَيْرٌ مِّمَّا يَجْمَعُوْنَ ۝ قُلْ اَرَءَيْتُمْ مَّآ اَنْزَلَ
اللّٰهُ لَكُمْ مِّنْ رِّزْقٍ فَجَعَلْتُمْ مِّنْهُ حَرَامًا وَّحَلٰلًا ؕ قُلْ آٰللّٰهُ اَذِنَ
لَكُمْ اَمْ عَلَى اللّٰهِ تَفْتَرُوْنَ ۝ وَمَا ظَنُّ الَّذِيْنَ يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ
يَوْمَ الْقِيٰمَةِ ؕ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَشْكُرُوْنَ ۝ ع ١١

వినండి, ఆకాశాల్లోనూ భూమిలోనూ ఉన్నదంతా అల్లాహ్‌కు చెందినదే. బాగా వినండి, అల్లాహ్ వాగ్దానం నిజమయినది, కాని చాలా మంది మనుషులు ఎరుగరు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు, ఆయనే మృత్యువునూ ఇస్తాడు, ఆయన వైపునకే మీరంతా మరలి పోవలసి ఉంది.

57 – 60 జనులారా, మీ వద్దకు మీ ప్రభువు వద్ద నుండి మార్గబోధన వచ్చేసింది. ఇది హృదయాలలోని రోగాల నివారిణి అయినటువంటిది, దీన్ని స్వీకరించినవారికి ఇది మార్గదర్శకత్వమూ కారుణ్యము కూడా. ప్రవక్తా చెప్పు, "ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన కారుణ్యం, తన్మూలంగా ఆయన దీన్ని పంపాడు; ఈ విషయానికి జనులు ఆనందంతో సంబరాలు జరుపుకోవాలి; ఇది ప్రజలు సమకూర్చు కుంటున్న వాటన్నింటికంటే ఎంతో శుభప్రదమయింది." ప్రవక్తా వీరికి చెప్పు, "మీరు ఎప్పుడయినా ఆలోచించారా, అల్లాహ్ మీ కొరకు అవతరింపజేసిన ఉపాధి[60]లోనే ఒకదాన్ని స్వయంగా మీరే హరామ్ (నిషిద్ధం) గాను మరొకదాన్ని హలాల్ (ధర్మ సమ్మతమయింది)గాను నిర్ణయించుకున్నారే!"[61] వీరిని అడుగు, "అల్లాహ్ మీకు దీని అనుమతినిచ్చాడా? లేదా మీరు అల్లాహ్‌కు అబద్ధాలు మోపుతున్నారా?"[62] అల్లాహ్‌కు ఈ అబద్ధాలు ఆపాదించేవారు ప్రళయదినాన తమతో ఎలా వ్యవహరించబడుతుందని ఊహిస్తున్నారో? అల్లాహ్ అయితే మానవుల పట్ల దయాదృక్కులు కలవాడు కాని చాలా మంది మానవులు కృతజ్ఞత కనబరిచేవారు కారు.[63] ع 6

ఆ వ్యక్తి లేక ఆ వర్గం తన తిరుగుబాటు వైఖరిని మానుకోకపోతే అప్పుడు పరమ ప్రభువు తన తీర్పును అమలుజరుపుతాడు. ఈ తీర్పు సమయం అల్లాహ్ నిర్ణయించిన గడువుకు ఒక్క క్షణం ముందూ రాదు, సమయం వచ్చిన తరువాత ఒక్కక్షణమూ ఆగదు.

59. దేన్నయితే జీవితాంతం అసత్యపరుస్తూ ఉన్నారో, దేన్ని అబద్ధమని భావించి జీవితాంతం దుష్కార్యాల్లో గడిపారో, దేని సమాచారం అందజేసిన ప్రవక్తల్ని రకరకాల ఆరోపణలకు గురి చేశారో ఆ విషయం వారి ఆశలకు పూర్తిగా భిన్నంగా, అకస్మాత్తుగా ముందుకు వచ్చి నిలిస్తే వారి పాదాల కింద నేల

జారిపోతుంది. ఇదంతా వాస్తవమయితే ప్రపంచంలో తాము చేసి వచ్చిన దాని పర్యవసానం ఇప్పుడు ఏమి కానున్నదో వారి అంతరాత్మ స్వయంగానే వారికి తెలుపుతుంది. చేసుకున్న వారికి చేసుకున్నంత. నోళ్లు మూసుకుంటాయి. లజ్జ వల్లనూ, నిస్పృహ వల్లనూ హృదయాలు లోలోనే క్రుంగిపోతుంటాయి. కేవలం అనుమానం, ఊహల ఆధారంగా బేరం చేసి తన సర్వస్వం పెట్టుబడిగా పెట్టినవాడు, ఏ శ్రేయోభిలాషి మాటనూ విననివాడు, దివాలాతీసి ఆ తరువాత తన్ను తప్ప మరెవరిని నిందించుకుంటాడు?

60. మూలంలో رِّزْقٍ **'రిజ్క్'** అనే పదప్రయోగం జరిగింది. 'రిజ్క్' అనే దాన్ని సాధారణంగా (ఉర్దూలో) అన్నపానీయాలకే పరిమితం చేశారు. ఈ కారణంగానే చాలామంది, మతపర మయిన మూఢ నమ్మకాలు, మూఢాచార వ్యవహారాల ఆధారంగా తినుబండారాల చిన్నారి ప్రపంచానికిగాను రూపొందించుకున్న నియమాలను ఇక్కడ పట్టుపట్టడం జరిగిందని భావించారు. ఈ అపోహలో పామరులే కాదు, పండితులు కూడా పడి ఉన్నారు. వాస్తవంగా అరబీ భాషలో 'రిజ్క్' అన్నది కేవలం అన్నపానీయాల అర్థానికే పరిమితం కాదు. ప్రదానం చెయ్యడం, ప్రసాదించడం, ప్రాప్తి అనే భావంలో సర్వ సాధారణంగా దీని ప్రయోగముంది. అల్లాహ్ ప్రపంచంలో మానవునికి ప్రసాదించి నదంతా ఆయన 'రిజ్క్'గానే పరిగణించబడుతుంది. కడకు సంతానం కూడా 'రిజ్క్'లో అంతర్భాగమే. 'అస్మా ఉర్రిజాల్'◆ గ్రంథాల్లో చాలామంది ఉల్లేఖకనకర్తల పేర్లు రిజ్క్, రుజైక్, రిజ్కుల్లాహ్ అనివస్తాయి. వీటి అర్థం దాదాపు ఉర్దూలో 'అల్లాహ్ దియా' (తెలుగులో దేవదత్త) అన్న దానికి సమానం. ప్రవక్త బోధించిన ప్రఖ్యాత దుఆ అల్లాహుమ్మ అరినల్ హక్క, హక్కఁ వ్వర్‌జుక్‌నత్తిబాఅహు అంటే, "దేవా, మాకు సత్యాన్ని సత్యంగా విశదపరచు, దాన్ని అనుసరించే సద్బుద్ధిని ప్రసాదించు" అని అర్థం. అరబీ నానుడిలో 'రుజిక ఇల్మన్' ఫలానా వ్యక్తికి జ్ఞానం ఇవ్వబడింది అని అంటారు. హదీసులో ఉంది : అల్లాహ్ ప్రతి గర్భవతి గర్భంలోకి ఒక దైవదూతను పంపుతాడు. అతను పుట్టేవాని 'రిజ్క్'ని, వయోపరిమితిని, అతని కార్యకలాపాలను వ్రాసిపెడతాడు. ఇక్కడ 'రిజ్క్' అంటే కేవలం ఆ పిల్లవానికి భావిలో ప్రాప్తమయ్యే అన్నపానీయాలు మటుకే కాదు, అతనికి ప్రపంచంలో లభించేదంతా అని భావం. స్వయంగా ఖుర్‌ఆన్‌లో ఉంది: వమిమ్మా రజక్నా హుమ్ యున్ఫిఖూన్ ('మేము వారికి ఇచ్చిన దానిలోనుంచి ఖర్చు పెడతారు') కనుక రిజ్క్ అంటే కేవలం అన్నపానీయాల వరకే పరిమితం అని భావించడం, జనం అన్నపానీయాల విషయంలో స్వతహాగా అవలంబిస్తున్న ప్రతిబంధకాలను, స్వేచ్ఛలను ఆక్షేపించడమే ఇక్కడ అల్లాహ్ ఉద్దేశ్యమని అనుకోవడం పెద్ద తప్పు. ఇది సాధారణమయిన తప్పుకాదు. దీని మూలంగా దైవ ధర్మానికి సంబంధించిన మహత్తర సూత్రప్రాయమయిన బోధన జనుల కనుమరుగయి పోయింది. ఈ తప్పుకు పర్యవసానంగానే అన్నపానీయాల విషయంలోనయితే విధినిషేధాలను, ధర్మా ధర్మాలను, ఒక ధార్మిక విషయంగా పరిగణిస్తారు, కాని నాగరికతా పరిధిలోని విస్తృత వ్యవహారాల్లో తనకొరకు హద్దులు నిర్ణయించుకునే హక్కు మనిషికి స్వయంగా ఉందని సూత్రప్రాయంగా నిర్ణయించు కుంటారు. ఈ కారణంగా, దైవాన్ని, దైవ గ్రంథాన్నీ ప్రక్కనపెట్టి శాసన నిర్మాణం జరుగుతూ ఉంటే జనసామాన్యం విషయం అలా ఉంచి, ధార్మిక పండితులు, షరీఅత్ న్యాయనిర్ణేతలు, ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు, హదీస్ ఆచార్యులు కూడా ఈ విషయం ధర్మవిరుద్ధమని తలంచరు. అన్నపానీయాల విషయంలో దైవ శాసనాంగాన్ని (షరీఅత్‌ని) కాదని ధర్మాధర్మాల పరిమితుల్ని స్వేచ్ఛగా నిర్ణయించుకోవడం ఎలా ధర్మవిరుద్ధమో ఇదీ అంతేననీ ఎవరికీ తోచదు.

61. మీరు చేసేదంతా ఎంత తీవ్రమయిన తిరుగుబాటు నేరమో మీకేమన్నా స్పృహ ఉందా? అంతా అల్లాహ్ ప్రసాదించినదే, స్వయంగా మీరున్నూ అల్లాహ్‌కు చెందినవారే; అలాంటప్పుడు, అల్లాహ్‌కు చెందిన సొత్తులో మీ వినియోగానికి, మీ ప్రయోజ నాలకు స్వయంగా మీరే పరిమితులు నిర్ణయించుకునే అధికారం మీకు ఎక్కడిది? ఒక నౌకరు, తన యజమాని సొత్తులో తన వినియోగానికీ, అధికారానికీ పరిధులు నిర్ణయించుకునే హక్కు తనకే ఉందని, ఈ విషయంలో యజమాని ఏమయినా పలికే అవసరం ఏ మాత్రం లేదని వాదిస్తే, అతని గురించి మీ అభిప్రాయమేమిటీ? మీ నౌకరు మీ ఇంట్లో, మీ ఇంటి సామగ్రి

◆*(అస్మా ఉర్రిజాల్ : హదీసులను ఉల్లేఖించిన ఉల్లేఖనకర్తల్ని, వారి చరిత్రను పరిశీలించే పరిశోధనా శాస్త్రం. ఈ శాస్త్రం, ప్రపంచంలో మరే శాస్త్రీయ రంగంలోనూ, మరే సముదాయం లోనూ కానరాదు. హదీసుల ప్రామాణికతను నిర్ధారించడానికి ముస్లిములే దీన్ని కనిపెట్టారు. (అను)*

وَمَا تَكُوْنُ فِيْ شَاْنٍ وَّمَا تَتْلُوْا مِنْهُ مِنْ قُرْاٰنٍ وَّلَا تَعْمَلُوْنَ مِنْ عَمَلٍ اِلَّا كُنَّا
عَلَيْكُمْ شُهُوْدًا اِذْ تُفِيْضُوْنَ فِيْهِ ؕ وَمَا يَعْزُبُ عَنْ رَّبِّكَ مِنْ مِّثْقَالِ ذَرَّةٍ
فِي الْاَرْضِ وَلَا فِي السَّمَآءِ وَلَاۤ اَصْغَرَ مِنْ ذٰلِكَ وَلَاۤ اَكْبَرَ اِلَّا فِيْ كِتٰبٍ مُّبِيْنٍ ﴿٦١﴾

61 - 65 ప్రవక్తా, నీవు ఎటువంటి స్థితిలో ఉన్నా, ఖుర్‌ఆన్‌లో నుంచి ఏమి విని పించినా, జనులారా, మీరు కూడా ఏమి చేస్తూ ఉన్నా, ఈ సందర్భాలన్నింటిలో మేము మిమ్మల్ని కనిపెడుతూనే ఉన్నాము. రవ్వంత వస్తువేదీ ఆకాశంలోనూ, భూమిలోనూ, చిన్నదయినా పెద్దదయినా నీ ప్రభువు దృష్టికి రానిది, ఒక ప్రస్ఫుట గ్రంథంలో నమోదు కానిది ఏదీ లేదు.[64]

అంతటిలో తన చొరవకు, వినియోగానికీ స్వేచ్ఛను, స్వతంత్ర తను ప్రకటిస్తే మీరు అతని పట్ల ఎలా వ్యవహరిస్తారు? - తాను ఎవరికీ నౌకరును కానని, తనకు యజమాని అంటూ ఒకరు ఉన్నాడని, తన అధీనంలో ఉన్నదంతా మరొకరిదని అసలే ఒప్పుకోని నౌకరు విషయం వేరు. అలాంటి దుర్మార్గు డయిన దగాకోరు స్థితిని ఇక్కడ చర్చించడం లేదు. తాను ఒకరికి నౌకరునని స్వయంగా అంగీకరించే నౌకరు ప్రశ్నే చర్చలో ఉంది. ఈ సొత్తు కూడా తన యజమానిదేననీ ఇతను ఒప్పు కుంటాడు; ఆ తరువాత, ఈ సొత్తులో తన వినియోగ అధికారాల పరిధుల్ని నిర్ణయించుకునే హక్కు తనకు దానంతట అదే సంక్ర మించిందని, యజమానిని అడిగే అవసరంలేదని అంటాడు. ఇతని విషయమే చర్చనీయాంశం.

62. అంటే యజమాని స్వయంగా తన సొత్తును, నీవు నీ ఇష్టం ప్రకారం వాడుకో; నీ వినియోగానికీ పరిధులు, నియమాలు, చట్టాలు నిర్ణయించుకునే సమస్త హక్కులు నీకే వప్పజెప్పుతున్నాను అని నీకు అధికారం ఇచ్చిన పక్షంలోనే నీవు తెలిపే ఈ మాట సరిపోతుంది. యజమాని నీకు ఈ అధికారాలు ఇచ్చినట్లు నీ వద్ద ఏదయినా ప్రమాణం ఉందా అన్నదే ప్రశ్న. లేదా ఆయన, నీకు సమస్త హక్కులు ఇచ్చివేశాడని ఎలాంటి ప్రమాణం లేనిదే నీవు ఈ వాదన చేస్తున్నావా? మొదటి మాట నిజమయితే దయచేసి ఆ ప్రమాణం ఏదో చూపు. అలాకాకపోతే నీవు తిరుగుబాటుతో పాటు అబద్ధాలు, అపవాదులు సృష్టించే మరో అపరాధానికి పాల్పడుతున్నావన్నది తేలిపోతుంది.

63. ఇది స్వామి చూపే పరిపూర్ణ దయాగుణానికి ప్రతీక. ఆయన స్వయంగా నౌకరుకు తెలుపుతున్నాడు, తన ఇంట్లో, తన సొత్తులోను, స్వయంగా నౌకరు తన విషయంలోను ఏ వైఖరి నవలంబిస్తే తన ప్రసన్నత, బహుమానం, పదోన్నతి పరిస్తాయో మరే విధానం వల్ల ఆగ్రహం, శిక్ష, అధోగతి ప్రాప్త మవుతాయో తెలుపుతున్నాడు. కాని చాలా మంది తెలివితక్కువ నౌకరులు ఈ అనుగ్రహానికి కృతజ్ఞత చూపరు. అంటే వారి కోరిక ప్రకారం, యజమాని వారిని ఇంటిలోకి తెచ్చి వదలి వెయ్యాలి, సొత్తునంతా వారి అధీనంలో పెట్టాలి, ఆ తరువాత ఏ నౌకరు ఏ పని చేస్తున్నాడో గోప్యంగా ఉంటూ గమనించాలి. ఆ తరువాత తన ఇష్టానికి వ్యతిరేకంగా - ఆ ఇష్టం ఏమిటో పాపం నౌకరుకు తెలియదు- ఏ నౌకరయినా, ఏదయినా చేస్తే అతనికి శిక్ష విధించాలి; వారు ఇలా జరిగితే బావుంటుందని అనుకుంటారు. నిజానికి, స్వామి తన నౌకరులను ఇలాంటి కఠిన పరీక్షలో పడవేసి ఉంటే వారిలో ఏ ఒక్కడయినా శిక్షను తప్పించుకోవడం సాధ్యమయ్యేది కాదు.

64. ఇక్కడ ఈ ప్రస్తావనకు ఉద్దేశ్యం, ప్రవక్తకు ఊరట కలిగించడం, దానితోపాటు ప్రవక్త విరోధుల్ని హెచ్చరించడం. ఒకవైపున ప్రవక్త నుద్దేశించి ఇలా సెలవియ్యడం జరుగుతోంది, "సత్యసందేశ ప్రచారంలోనూ దేవుని సృష్టి (మానవుల) సంస్కరణ లోనూ నీవు ఏ విధంగా నిర్విరామంగా, తనువూ మనసూ ఏకత్రం చేసి సహనస్థయిర్యాలతో శ్రమిస్తున్నావో అంతా మా దృష్టిలో ఉంది. నిన్ను ఈ ప్రమాదభరిత కార్యంలో నియుక్తుణ్ణి చేసి మేము నీ మానాన నిన్ను వదలివెయ్యలేదు. నీవు చేసే

اَلَآ اِنَّ اَوْلِيَآءَ اللّٰهِ لَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝ الَّذِيْنَ اٰمَنُوْا وَكَانُوْا يَتَّقُوْنَ ۝
لَهُمُ الْبُشْرٰى فِي الْحَيٰوةِ الدُّنْيَا وَفِي الْاٰخِرَةِ ۭ لَا تَبْدِيْلَ لِكَلِمٰتِ اللّٰهِ ۭ ذٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ۝ وَلَا يَحْزُنْكَ قَوْلُهُمْ ۘ اِنَّ الْعِزَّةَ لِلّٰهِ جَمِيْعًا ۭ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝
اَلَآ اِنَّ لِلّٰهِ مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ ۭ وَمَا يَتَّبِعُ الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ
دُوْنِ اللّٰهِ شُرَكَاۗءَ ۭ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَاِنْ هُمْ اِلَّا يَخْرُصُوْنَ ۝ هُوَ الَّذِيْ جَعَلَ
لَكُمُ الَّيْلَ لِتَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ۝

వినండి, అల్లాహ్‌కు సన్నిహితులయిన వారికి– ఏ విధమయిన భయమయినా దుఃఖమయినా కలిగే ఆస్కారం లేదు. విశ్వసించినవారికి, నిష్ఠాగరిష్ఠ వైఖరి నవలంబించిన వారికి ప్రపంచంలోనూ పరలోకంలోనూ, ఉభయ జీవితాలలోనూ వీరికి శుభవార్తలే శుభవార్తలు. అల్లాహ్ మాటలు మారజాలవు. మహత్తర సాఫల్యం ఇదే. ప్రవక్తా, వీరు నీ పట్ల కల్పిస్తున్న మాటలు నిన్ను బాధ కలిగించరాదు, గౌరవం అన్నది ఆసాంతం దేవుని అధీనంలోనే ఉంది. ఆయన అంతా వింటాడు, అన్నీ తెలుసుకుంటాడు.

66 – 67 తెలుసుకోండి, ఆకాశంలోనివారయినా, భూవాసులయినా అందరూ అల్లాహ్ పాలితులే! అల్లాహ్‌ను కాదని (తమ కాల్పనిక) దైవ సహవర్తులకు మొరపెట్టుకుంటున్న వారు నిక్కచ్చిగా కేవలం భ్రమలను, అనుమానాలను అనుసరిస్తున్నారు, ఒట్టి ఊహాగానాలు చేస్తున్నారు. మీ కొరకు రేయిని సృష్టించిన వాడు ఆ దైవమే– అందులో మీరు విశ్రమించి నెమ్మది పొందాలని; (ఆయనే) పగలును ప్రకాశమానమయినదిగా చేశాడు. ఇందులో సూచనలున్నాయి, (విప్పారిన చెవులతో ప్రవక్త సందేశాన్ని) వినే వారి కొరకు.[65]

ప్రతి కార్యమూ మేము చూస్తూనే ఉన్నాము, నీ పట్ల జరుగుతున్నది కూడా మేము తెలుసుకోకుండా లేము." మరో వైపున ప్రవక్త విరోధుల్ని హెచ్చరించడం జరిగింది: "ఒక సత్య సందేశదాత, మానవాళి శ్రేయోభిలాషి చేసే సంస్కరణా కృషిలో అవాంతరాలు సృష్టించి, మీ ఈ చేష్టల్ని ఎవరూ గమనించడంలేదని, ఎప్పుడయినా మీ ఈ కుకర్మలకు దండించడం జరగదని అనుకోకండి. జాగ్రత్త, మీరు చేసేదంతా దేవుని చిట్టాలో గ్రంథస్థమవుతూ ఉంది."

65. ఇది వివరణ కోరే విషయం; ఇక్కడ చాలా క్లుప్తమయిన పదాలలో తెలుపబడింది. ఈ విశ్వంలో మన కళ్ళకు కనబడే దానంతటికీ అనుభూతిలోకి వచ్చే దానంతటికీ వెనక ఏదయినా వాస్తవం దాగి ఉందా లేదా? ఉంటే అది ఏమిటి? అనే విషయాన్ని తెలుసుకునే లక్ష్యంతో పనిచేసేదే 'తాత్విక మీమాంస'. వహీ (దైవవాణి), ఇల్హామ్ (దైవ ప్రేరణ) ద్వారా ప్రత్యక్షంగా యదార్థ జ్ఞానం అందని వారు మతం పట్ల ఒక అభిప్రాయానికి రావాలంటే ఉపయోగపడే ఏకైక సాధనం ఇదొక్కటే. ఏ వ్యక్తి అయినా సరే, నాస్తికత అవలంబించినా, బహుదైవారాధన, లేదా దైవభక్తి మార్గాన్ని అనుసరించినా ఒకానొక తాత్విక మీమాంస జరపనిదే మతం విషయంలో ఒక నిర్ణయానికి రాలేడు. దైవ ప్రవక్తలు అందజేసిన మతాన్ని పరిశీలించాలన్నా ఇదే మార్గం. మనిషి తన శక్తి మేరకు తాత్విక చింతన ద్వారా తృప్తిచెందే

قَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا سُبْحٰنَهٗ ؕ هُوَ الْغَنِيُّ ؕ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ؕ اِنْ عِنْدَكُمْ مِّنْ سُلْطٰنٍ بِهٰذَا ؕ اَتَقُوْلُوْنَ عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝
قُلْ اِنَّ الَّذِيْنَ يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ لَا يُفْلِحُوْنَ ۝ مَتَاعٌ فِي الدُّنْيَا
ثُمَّ اِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ نُذِيْقُهُمُ الْعَذَابَ الشَّدِيْدَ بِمَا كَانُوْا يَكْفُرُوْنَ ۝ ع ۷

68 – 70 జనులు చెప్పివేశారు, అల్లాహ్ ఎవరినో కుమారునిగా చేసుకున్నాడు అని.[66] సుబహానల్లాహ్ (పరిశుద్ధుడు అల్లాహ్) ![67] ఆయనయితే నిరపేక్షాపరుడు. ఆకాశాల్లోనూ, భూమిలోనూ ఉన్నదంతా ఆయన స్వంతం.[68] మీరు పలికే ఈ మాటకు మీ వద్ద ఇంతకూ ఏదయినా ఆధారముందా? మీకు అసలే తెలియని విషయాలను మీరు అల్లాహ్‌కు ఆపాదించి చెబుతున్నారా? ముహమ్మద్, చెప్పివెయ్యి, అల్లాహ్ మీద అబద్ధకల్పనలు సృష్టించేవారు ఎంత మాత్రం సాఫల్యం పొందలేరు. కొన్నాళ్ళ ప్రపంచ జీవితంలో సుఖాలు జుర్రుకుంటారేమో, తిరిగి వారు మా వైపునకే మరలి రావలసి ఉంది. అప్పుడు మేము వారు పాల్పడుతున్న తిరస్కారానికి శాస్తిగా వారికి కఠిన శిక్షను చవిచూపిస్తాము. ع 7

కృషి చేయాలి. ప్రవక్తలు విశ్వంలో దర్శనమిచ్చే నిదర్శనాల వెనక ఏ యదార్థం దాగి ఉందని తెలుపుతారో ఆ మాట బుద్ధికందేలా ఉందా లేదా? అన్న మీమాంస ద్వారానే తృప్తిని సాధించగలడు. ఈ మీమాంస సరయినదా తప్పయినదా అన్నది మీమాంసను సాధించే విధానం మీద ఆధారపడి ఉంటుంది. అది తప్పయినదయితే తప్పుడు అభిప్రాయం, సరయినదయితే సరయిన అభిప్రాయం ఏర్పడుతుంది. ఇక ప్రపంచంలో విభిన్న వర్గాలు ఈ మీమాంసను సాధించేందుకు ఏ ఏ విధానాలు అవలంబించారో కాస్త పరిశీలనగా చూద్దాము:

బహుదైవారాధకులయితే తమ అన్వేషణను స్వచ్ఛమయిన మూఢ నమ్మకాల ఆధారంగా రూపొందించుకున్నారు. ప్రాచ్య తత్వ వేత్తలు, యోగులు ధ్యానం, చింతనల నాటకీయతను ప్రదర్శించి, తాము బాహ్యానికి ఆవల తొంగిచూసి అంతర్యాన్ని తిలకిస్తున్నట్లు ప్రకటించారు. కాని వారి ఈ అన్వేషణ కల్పనా ప్రధాన మయినదే. వారు తమ కల్పననే కేంద్రంగా చేసుకుని ధ్యానం చేస్తారు. తమకు కనిపించినట్లు వారు చెప్పేదంతా వాస్తవంగా వారి కాల్పనిక రూపం. తమ కల్పనలో వారు స్థాపించుకున్న భావనపైనే ధ్యానాన్ని కేంద్రీకరిస్తారు. దాని మీదనే మనస్సును లగ్నం చేస్తారు. ఫలితంగా వారి భావనే రూపం దాల్చి కదలాడుతూ కనిపిస్తుంది. తత్వశాస్త్రవేత్తలు ఊహను తమ మీమాంసకు ఆధారం చేసుకున్నారు. ఇది కూడా నిజానికి కల్పనే. కల్పనలోని అవిటితనాన్ని గ్రహించి, వారు తార్కిక నిరూపణ ద్వారా, కృత్రిమ హేతుబద్ధత ద్వారా అవిటితనాన్ని దూరం చేసి దాన్ని నడిపింప ప్రయత్నించారు. దాన్నే ఊహగా పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్రవేత్తలు (సైంటిస్టులు) వైజ్ఞానిక రంగంలో పరిశోధనలు జరిపేటప్పుడు శాస్త్రీయ విధానాన్ని అవలంబించినా ఆధిభౌతిక పరిధుల్లో కాలుపెట్టగానే వారున్నూ శాస్త్రీయ పంథాను వదలి ఊహ, కల్పన, అంచనాల వెంటపడ్డారు.

వీరందరి ఊహలకు, కల్పనలకు దురభిమానాల వ్యాధి కూడా సోకింది. దాని వల్ల వారు ఇతరుల మాటను వినకపోవడానికి, తమకు ప్రియమయిన దారిన మరలడానికి, మరలిన తరువాత ఆ మరలిన దారిలోనే కొనసాగటానికి అశక్తులయిపోయారు.

దివ్యఖుర్‌ఆన్ ఈ రకపు మీమాంసను మౌలికంగా దోషభరితమని చాటుతుంది. మీరు మీ సత్యాన్వేషణను ఊహ, కల్పనల పునాదుల మీద నిర్మిస్తారని, అదే మీ మార్గవిహీనతకు మూల కారణమని, ఆ తరువాత దురభిమానం కారణంగా సహేతుక

మయిన మరే మాటనూ వినడానికి సిద్ధంకారనీ అంటుంది. ఈ రెండింతల తప్పుకు పర్యవసానంగా మీరు స్వయంగా సత్యాన్ని సాధించడం ఎలాగూ సాధ్యపడదు. పోతే, ప్రవక్తలు అందజేసిన ధర్మాన్ని పరిశీలించి సరయిన అభిప్రా యానికి రావడం కూడా అసాధ్యమయిపోతుంది.

దీనికి భిన్నంగా తాత్విక మీమాంసకు ఖుర్‌ఆన్ సరయిన, సశాస్త్రీయమయిన సమంజసమయిన విధానం చూపెట్టింది. మొదట, మేము ఊహ ఆధారంగానో, కల్పనల ఆధారంగానో, ధ్యానం, చింతనల ఆధారంగానో కాకుండా "జ్ఞానం" ఆధారంగా యదార్థమేమిటో చెబుతున్నామని వాదించే వారి మాటను విశాల హృదయంతో ఎలాంటి దురభిమానాలకు తావివ్వకుండా వినాలి. ఆ తరువాత మీ అనుభవంలోకి వచ్చే విశ్వంలోని నిదర్శనాల (కుర్‌ఆన్ పరిభాషలో 'సూచనలు' 'ఆయత్‌లు')ను పరిశీలనగా చూడాలి. అవి అందజేసే నిరూపణల్ని క్రమంలో చేర్చి గమనించాలి. ఇక అన్వేషిస్తూపోవాలి, ఈ విశ్వంలోని బాహ్య ప్రదర్శనాల వెనక ఏ యదార్థాన్ని వీరు ఉందని ఎత్తి చూపుతు న్నారో దాన్ని సూచించే సంకేతాలు ఈ బాహ్యప్రదర్శనల్లోనే కానవస్తున్నాయో లేదో గమనించాలి. ఇలాంటి సంకేతాలు గోచరిస్తే వాటి సూచనలూ స్పష్టంగా ఉంటే, ఈ నిదర్శనాల నిరూపణలకనుగుణంగా ప్రకటన చేసే వారిని అనవసరంగా మీరు కాదనడానికి ఎలాంటి కారణమూ లేదు. ఈ తాత్విక విధానమే ఇస్లామ్ తాత్వికతకు ఆధారభూతమయింది. దీన్ని కాదని ముస్లిమ్ తత్వవేత్తలు కూడా ప్లేటో, అరిస్టాటిల్ అడుగు జాడల్ని అనుసరించారు. ఇది చాలా శోచనీయమయిన విషయం.

ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల ఈ విధానాన్ని ప్రబోధించడమే కాక స్వయంగా విశ్వ నిదర్శనాలను ముందుంచి, వాటి ద్వారా పరిణా మాన్ని గ్రహించేలా, యదార్థం వరకు చేరేలా శిక్షణ గరపడం జరిగింది. ఈ విధంగా ఆలోచించే, అన్వేషించే విధానం మనస్సుల్లో పాదుకోవాలన్నది ప్రయత్నం. కాగా ఈ ఆయత్‌లోనూ ఉదాహరణగా కేవలం రెండు విశ్వ నిదర్శనాలను సూచించడం జరిగింది. రేయి, పగలు. రేయింబవళ్ళలో జరిగే పెనుమార్పు వాస్తవానికి సూర్యుడు, భూమికి మధ్య ఉన్న సంబం ధాల అత్యంత క్రమబద్ధమయిన పరివర్తనల వల్ల సంభవిస్తుంది. ఒక విశ్వజనీన నిర్వహణ కర్త, జగతి మొత్తాన ఆధిపత్యంగల పాలకుని ఉనికికి ఇది అతి స్పష్టమయిన సూచన. ఇందులో విశదమయిన విజ్ఞత, వివేచనలు, లక్ష్యపూర్ణత కూడా కాన వస్తున్నాయి. ధరణిలోని సమస్త చరాచర సృష్టితాలన్నింటి సకల అవసరాలు రేబవళ్ళ భ్రమణంతోనే ముడివడి ఉన్నాయి. ఇందులో పాలన, పోషణ, కారుణ్య లక్షణాలు స్పష్టంగా అగుపడుతున్నాయి. భువిపై సృష్టిరాశిని సృజించిన వాడు స్వయంగానే వాటి ఉనికికి కావలసిన ఆవశ్యకతలను కూడా పొందుపరుస్తున్నాడన్న ఆధారం ప్రాప్తమవుతోంది. ఆ విశ్వజనీన నిర్వాహకుడు ఒక్కడే అని, ఆయన ఉబుసుపోక ఆటలాడేవాడు కాడు, వివేచనాపరుడని, లక్ష్య విహితంగా పనిచేస్తాడని కూడా దీని ద్వారా తెలుస్తోంది. ఆయనే మహాపోషకుడు, మహోపకారి అయినందున ఆరాధనకు అర్హుడు కూడా ఆయనే అని తేలి పోతుంది. ఇంకా రేయింబవళ్ళకు లోబడి జీవించేవారిలో ఎవడూ పాలకుడు కానేరడు, పాలితుడే. పోషకుడు కాదు పోషితుడే, స్వామికాడు దాసుడే. ఈ నిదర్శనా ప్రధానమయిన నిరూపణలకు ప్రతిగా బహుదైవారాధకులు, కల్పనలు, ఊహల ఆధారంగా సృజించుకున్న మతాలు సరయినవి కాగలవా?

66. పై ఆయత్‌లలో 'జ్ఞానం' ఆధారంగాకాక కల్పనలు, ఊహల ఆధారంగా జనులు తమ మతాన్ని నిర్మించుకునే అజ్ఞాన విధా నాన్ని విమర్శించడం జరిగింది. అంతేకాక వీరు, తాము అనుస రించే మతానికి ఏదయినా ఆధారం కూడా ఉందా లేదా అన్న విషయాన్ని శాస్త్రీయ విధానం ద్వారా పరిశోధించే ప్రయత్నమూ చేయరు. ఇప్పుడు ఇదే క్రమంలో, క్రైస్తవులు తదితర మతస్థులు కేవలం ఊహల ఆధారంగా ఎవరినయినా దేవుని కుమారునిగా నిర్ణయించుకోవడం అవివేకం అని ఎత్తిచూపడం జరిగింది.

67. 'సుబ్‌హానల్లాహ్' అనే ఆశ్చర్యార్థక పదాలు ఒక్కోసారి వింతను వ్యక్తం చెయ్యడానికి కూడా ప్రయోగిస్తారు, మరొకసారి దాని యదార్థ భావంలోనూ ప్రయోగిస్తారు – అంటే 'అల్లాహ్ సకల లోపాలకు అతీతుడు, పరిశుద్ధుడు' అనే భావంలో. ఇక్కడ ఈ వచనం రెండు అర్థాలనూ అందజేస్తోంది. జనులు చెప్పే మాట మీద వింతను ప్రకటించడమూ దీని ఉద్దేశ్యమే, దానితో పాటు వారి మాటకు బదులుగా, 'అల్లాహ్ అయితే లోప రహితుడు, ఆయనకు కుమారుణ్ణి ఆపాదించడం భావ్యమెలా అవుతుంది' అని పలకడమూ ఉద్దేశ్యమే.

68. ఇక్కడ వారి మాటను ఖండిస్తూ మూడు మాటలు చెప్పడం జరిగింది. ఒకటి, అల్లాహ్ లోపరహితుడు; రెండు, ఆయన

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ نُوْحٍ ۘ اِذْ قَالَ لِقَوْمِهٖ يٰقَوْمِ اِنْ كَانَ كَبُرَ عَلَيْكُمْ
مَّقَامِيْ وَتَذْكِيْرِيْ بِاٰيٰتِ اللّٰهِ فَعَلَى اللّٰهِ تَوَكَّلْتُ فَاَجْمِعُوْٓا اَمْرَكُمْ وَ شُرَكَآءَكُمْ
ثُمَّ لَا يَكُنْ اَمْرُكُمْ عَلَيْكُمْ غُمَّةً ثُمَّ اقْضُوْٓا اِلَيَّ وَلَا تُنْظِرُوْنِ ۝

71 – 73 వీరికి నూహ్[69] గాధను వినిపించు. అతను తన జాతిని ఇలా సంబోధించినప్పటి గాధ: "నా జాతి సోదరులారా, నేను మీ మధ్యన ఉండటం, అల్లాహ్ ఆయత్‌లను మరీ మరీ వినిపించి, మిమ్మల్ని ఏమరుపాటు నుండి మేల్కొలపడం మీకు రుచించకపోతే సరి, నేనయితే నమ్ముకున్నది అల్లాహ్‌నే; మీరు ఏర్పరచుకున్న దైవ సహవర్తులను తోడుగా దీసుకుని మీరు ఒక ఏకగ్రీవ నిర్ణయానికి రండి; మీ దృష్టిలో ఉన్న పథకాన్ని బాగా పరిశీలించి అర్థం చేసుకోండి, దాని ఏ కోణమూ మీ చూపునకు మరుగున ఉండకుండా జాగ్రత్తపడండి; తరువాత దాన్ని నాకు వ్యతిరేకంగా అమలుపరచండి, నాకు ఏ విధమయిన వ్యవధినీ ఇవ్వకండి.[70]

నిరపేక్షాపరుడు; మూడు, భూమ్యాకాశాల్లో ఉనికి కలిగినవన్నీ ఆయనకు చెందినవే అన్నది. ఈ క్లుప్తమయిన సమాధానాలను కాస్త విశదీకరిస్తే అవి బాగా బోధపడతాయి:

కుమారుడు అంటే తనకు పుట్టినవాడయినా కావాలి లేదా పెంచుకున్నవాడయినా కావాలి. పుట్టిన వాడన్న అర్థంలో ఎవరి నయినా ఈ జనం దేవుని కుమారుడని నిర్ణయిస్తున్నారంటే అర్థం, దైవాన్ని ప్రాణిలా భావించడం అన్నమాట. ప్రాణి నశ్వరమయింది. ప్రాణి అస్తిత్వ పరంపర కొనసాగడానికి అది ఒక లింగరాశిదయి ఉండాలి, దానికి ఆ రాశిలో జత కూడా అవసరం. ఉభయుల మధ్య లైంగిక సంబంధం ద్వారా సంతానం కలగాలి. ఆ సంతానం ద్వారా దాని రాశి ఉనికి, దాని రాశి కార్యకలాపాలు కొనసాగుతాయి. అలాకాక దైవం ఎవరినయినా పెంచుకున్నందువల్ల జనం అతనికి దైవ కుమారుడన్న భావం ఆపాదిస్తే అది రెండు స్థితులలో ఒక దానికి దారి తీస్తుంది. ఒకటి, దైవాన్ని మానవునిగా ఊహించడం. మానవుడు సంతానహీనుడయితే తన రాశికి చెందిన ఒక వ్యక్తిని తన కుమారునిగా చేసుకుంటాడు. అతడు తనకు వారసుడు కావాలని కోరుకుంటాడు; తద్వారా, సంతాన హీనుడవడం చేత కలిగే నష్టాన్ని ఏ కాస్తయినా సరే అతను పూడ్చగలగుతాడని భావిస్తాడు. లేదా దైవం కూడా మానవునిలాగే భావోద్రేక పూర్వకమయిన ప్రవృత్తులు కలిగి ఉంటాడని ఊహించారు. ఆయనకు తన అసంఖ్యాక దాసుల్లో ఒకని పట్ల అమితమయిన ప్రేమ కలిగి అతన్ని ఆయన తన కొడుకుగా చేసుకుంటాడు.

ఈ మూడు పరిస్థితుల్లో దేన్ని తీసుకున్నా ఈ విశ్వాసంలోని మౌలిక భావనల్లో దైవం మీద అనేక లోపాలు, అనేక బలహీనతలు, అనేక కొరతలు, అనేక అవసరాల ఆరోపణ తప్పదు. అందువల్లనే మొదటి మాటలో 'మీరు అల్లాహ్‌కు ఆపాదించే సమస్త లోపాలు, కొరతలు, బలహీనతలకు ఆయన అతీతుడు, పరిశుద్ధుడయిన వాడు' అని చెప్పడం జరిగింది. రెండవ మాటలో నశ్వరులయిన మానవులకు సంతానాన్ని కలిగి ఉండటమో లేదా ఒకరిని పెంపుడు కొడుకుగా చేసుకోవడమో అవసరమవుతుంది. కాని ఇలాంటి అగత్యాల పట్ల అల్లాహ్ నిరపేక్షాపరుడని తెలుపడం జరిగింది. మూడవ దానిలో, స్పష్టంగా, భూమ్యాకాశాల్లోని సర్వులూ ఆయన దాసులూ, ఆయనకు చెందిన వారే, వీరిలో ఎవరి ఎడలనూ ప్రత్యేకంగా అల్లాహ్‌కు వ్యక్తిగత సంబంధమంటూ లేదు. అందువల్ల ఆ సంబంధం ఆధారంగా అందరినీ వదలి అతన్ని ఆయన తన కుమారుడుగానో, ఏకైక సంతానంగానో యువరాజుగానో నియమించనూ లేదు. వ్యక్తుల గుణగణాలు, లక్షణాల ఆధారంగా అల్లాహ్ తన దాసుల్లో కొందరిని కొందరికన్నా అధికంగా ప్రేమపాత్రులుగా పరిగణిస్తాడనడంలో సందేహం లేదు. కాని ఈ ప్రేమకు అర్థం ఒక దాసుణ్ణి దాస్య స్థాయి నుంచి లేవనెత్తి

فَإِنْ تَوَلَّيْتُمْ فَمَا سَأَلْتُكُمْ مِّنْ أَجْرٍ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَى اللَّهِ ۙ وَأُمِرْتُ أَنْ
أَكُونَ مِنَ الْمُسْلِمِينَ ﴿٧٢﴾ فَكَذَّبُوهُ فَنَجَّيْنَاهُ وَمَنْ مَّعَهُ فِي الْفُلْكِ وَجَعَلْنَاهُمْ خَلَائِفَ
وَأَغْرَقْنَا الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا ۖ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنْذَرِينَ ﴿٧٣﴾
ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِ رُسُلًا إِلَىٰ قَوْمِهِمْ فَجَاءُوهُمْ بِالْبَيِّنَاتِ فَمَا كَانُوا
لِيُؤْمِنُوا بِمَا كَذَّبُوا بِهِ مِنْ قَبْلُ ۚ كَذَٰلِكَ نَطْبَعُ عَلَىٰ قُلُوبِ الْمُعْتَدِينَ ﴿٧٤﴾

మీరు నా హితబోధకు విముఖులయితే (నాదేమీ పోదు.) నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ కాంక్షించలేదు. నాకు ప్రతిఫలమివ్వడమయితే అల్లాహ్ బాధ్యత. (ఎవరు నమ్మినా నమ్మక పోయినా) నేను మటుకు ముస్లిమ్‌గానే జీవించాలని నన్ను ఆదేశించడం జరిగింది" – వారు అతన్ని తృణీకరించారు. ఫలితంగా మేము అతన్నీ, అతనితోపాటు పడవలో ఉన్న వారినీ కాపాడుకున్నాము, వారినే భువికి వారసులుగా చేశాము. మా ఆయత్‌లను అబద్ధీకరించి తిరస్కరించిన వారినందరినీ ముంచివేశాము. కాగా మీరే చూసుకోండి, హెచ్చరించబడినవారు (అప్పటికీ నమ్మకపోతే) వారి అంతిమ పరిణామం ఏమయిందో.

74 పిదప, నూహ్ తరువాత మేము విభిన్న సందేశహరుల్ని ఆయా జాతుల వద్దకు పంపాము. వారు ఆ ప్రజల సమక్షంలో అతి ప్రకాశమానమయిన సూచనలు తీసుకువచ్చారు. కాని వారు మునుపు ఒకసారి తిరస్కరించిన దాన్ని తిరిగి విశ్వసించనేలేదు. ఈ విధంగా అవధులు మీరే వారి హృదయాల మీద మేము ముద్ర వేసేస్తాము.[71]

దైవత్వంలో భాగస్వామ్య స్థాయినివ్వడం కాదు. ఈ ప్రేమకు పర్యవసానం మహా అయితే దీనికి పూర్వపు ఆయత్‌లో తెలిపిన విషయమే. "విశ్వసించిన వారికి, నిష్ఠాగరిష్ట వైఖరినవలంబించిన వారికి, ఎలాంటి భయమయినా, దుఃఖమయినా కలిగే ఆస్కారం లేదు. ప్రపంచంలోనూ పరలోకంలోనూ ఉభయ జీవితాలలో వీరికి శుభవార్తలే శుభవార్తలు".

69. ఇంతవరకు వారికి, సమంజసమయిన నిరూపణలు, మనోజ్ఞమయిన హితవుల ద్వారా బోధపరచడం జరిగింది; వారి విశ్వాసాల్లో, ఆలోచనల్లో, విధానాల్లో ఉన్న దోషమేమిటో, అది ఎందుకు దోషమో, దానికి ప్రతిగా సరయిన మార్గమేదో, అది ఎందుకు సరయినదో తెలుపడమూ జరిగింది. ఇప్పుడేమో నేరుగా, స్పష్టంగా చేసే ఈ అవగాహనం, ఉపదేశ విధానాలకు సమాధానంగా వారు అవలంబిస్తున్న వైఖరి వైపునకు దృష్టి మరలించబడుతోంది. పది పదకొండేళ్ళుగా వారు అవలంబిస్తున్న వైఖరి విచిత్రమయింది. ఈ సమంజసమయిన విమర్శను, సరయిన మార్గదర్శనాన్ని పరిశీలించి తమ మార్గవిహీనతల పట్ల పునఃపరిశీలనకు సిద్ధమవలేదు. దానికి బదులు ఎలాంటి స్వప్రయోజనానికి కాక వారి మేలుకే ఈ విషయాలను అంద జేస్తున్న వ్యక్తి పట్ల ప్రాణ శత్రువులుగా రూపొందారు. వారు నిరూపణలకు సమాధానం రాళ్ళతోను, హితబోధలకు సమాధానం దూషణలతోనూ ఇస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పే వాడు, సరయిన మాట తెలిపేవాడు తమ బస్తీలో ఉండటం వారికి ఎంతో ఇష్టంకానిదిగా, ఇంకా చెప్పాలంటే, అసహనీయ మయినదిగా పరిణమించింది. వారి కోరిక, 'కబోదులమయిన మా మధ్యన ఉంటున్న కళ్ళున్నవాడు మా కళ్ళు తెరువడానికి

ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِمْ مُّوْسٰى وَهٰرُوْنَ اِلٰى فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ بِاٰيٰتِنَا فَاسْتَكْبَرُوْا
وَكَانُوْا قَوْمًا مُّجْرِمِيْنَ ۝ فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْٓا اِنَّ هٰذَا لَسِحْرٌ
مُّبِيْنٌ ۝ قَالَ مُوْسٰٓى اَتَقُوْلُوْنَ لِلْحَقِّ لَمَّا جَآءَكُمْ ۭ اَسِحْرٌ هٰذَا ۭ وَلَا يُفْلِحُ السّٰحِرُوْنَ ۝

75 - 82 మళ్ళీ[72] వారి తరువాత మేము మూసాను, హారూన్‌ను మా సూచనలతోపాటు ఫిర్‌ఔన్, అతని నాయకుల వద్దకు పంపాము. కాని వారు పొగరుచూపారు,[73] వారు అపరాధజనులు. కాగా మా వద్ద నుంచి సత్యం వారి ముందుకు వచ్చినప్పుడు వారు, ఇది స్పష్టమయిన మంత్ర జాలం[74] అని అన్నారు. మూసా వారికి, "సత్యం మీ ముందుకు వచ్చేసినా దీన్ని ఇలా అంటారా? ఇది మంత్రజాలమా? వాస్తవానికి మంత్రగాళ్ళు సాఫల్యం పొందేవారుకారే"[75] అని చెప్పాడు.

బదులు తన కళ్ళు కూడా మూసుకోవాలి, లేకపోతే మేము బలవంతాన అతని కళ్ళు పొడచివేస్తాము, కంటి చూపు అన్నదేదీ మా భూభాగంలో లేకుండా చేస్తాము' అన్నది. వారు అవలంబిస్తున్న ఈ వైఖరి మీద మరేమీ వ్యాఖ్యానించకుండా, అల్లాహ్ తన ప్రవక్తకు, నూహ్ గాధను వినిపించమని, ఈ గాధలోనే వారు, నీకూ వారికీ మధ్య ఏర్పడిన వ్యవహారానికి సమాధానాన్ని కూడా తెలుసుకుంటారని పురమాయిస్తున్నాడు.

70. ఇది ఒక విధంగా ఛాలెంజి. నేను నా పనిని మానుకోను, మీరు నాకు వ్యతిరేకంగా చేయదలచుకున్నదంతా చేసుకోండి, నేను అల్లాహ్ మీదనే భారం మోపాను. (పోల్చి చూడండి, హూద్ : 55)

71. అవధులుమీరే వారంటే, ఒకసారి తప్పుకు పాల్పడిన తరువాత తమ మాటమీద పట్టు, మొండితనం, మంకుధోరణి కారణంగా తమ తప్పు పైన్నే గట్టిగా నిలబడిపోయేవారు. ఒక మాటను ఒకసారి తిరస్కరిస్తే ఆ తరువాత ఎంతగా నచ్చజెప్పినా, ఎన్ని హితవులు గరపినా అత్యంత హేతుబద్ధమయిన నిరూపణలు చూపినా మాట వినని వారు. ఇలాంటి వారికి దేవుని ఆక్రోశం వచ్చి సోకిందంటే వారికి మళ్ళీ ఎప్పటికీ సన్మార్గాన వచ్చే సద్బుద్ధి ప్రాప్తంకాదు.

72. ఈ సందర్భంలో మేము ఆరాఫ్ సూరాలో హజ్రత్ మూసా - ఫిర్‌ఔన్‌ల గాధ (ఆయత్ 100-171)ను పురస్కరించుకుని వ్రాసిన పాద సూచికలు చూడండి. అక్కడ విశదీకరించిన విషయాలు ఇక్కడ పునఃప్రస్తావనకి రానవసరముండదు.

73. అంటే వారు తమ సిరిసంపదలు, ప్రభుసత్తా, వైభవ ప్రాభవాల మత్తులో మైమరచి తమను దైవదాస్య స్థాయికి అతీతమయిన వారుగా ఊహించుకున్నారు; విధేయతతో తలవంచడానికి బదులు నిక్కు చూపారు.

74. అంటే మహనీయ ముహమ్మద్ (స) సందేశాన్ని విని మక్కా తిరస్కారులు చెప్పిన మాటనే మహనీయ మూసా (అ) సందేశం విని వారున్నూ పలికారు-"ఈ వ్యక్తిని చూస్తే స్పష్టంగా మంత్ర గాడులా ఉన్నాడు." (ఇదే యూనుస్ సూరా లోని రెండవ ఆయత్‌నే చూడండి).

ఇక్కడ దైవ వచన క్రమాన్ని దృష్టిలో ఉంచుకుని చూస్తే అతి స్పష్టంగా తెల్లమయ్యే విషయం: మహనీయ నూహ్ (అ), ఆయన తరువాత మహనీయ ముహమ్మద్ (స) వరకు వచ్చిన ప్రవక్తలు అందరూ ఏ సేవలకై నియుక్తులయ్యారో మహనీయ మూసా, హారూన్లు(అ) కూడా అదే సేవకై నియుక్తులయ్యారు. ఈ సూరాలో ప్రారంభం నుంచి ఒకే విషయం చర్చలోకి వస్తోంది- సకలలోక ప్రభువయిన అల్లాహ్‌నే మీ ప్రభువుగా, ఆరాధకుడుగా విశ్వసించండి, ఈ జీవితం తరువాత మరో జీవితంలో దైవం సమక్షంలో హాజరయి తమ ఆచరణల లెక్క చూపవలసి ఉందని అంగీకరించండి అన్నది. ఆ తరువాత ప్రవక్త అందజేసే ఈ సందేశాన్ని నమ్మడానికి నిరాకరించే వారికి ఇలా బోధపరచబడుతోంది: 'కేవలం మీ సాఫల్యమే కాదు, సర్వమానవుల సాఫల్యం సదా ఒక్క మాట మీదనే ఆధారపడి ఉండింది. దేవుని ఏకత్వం, పరలోకాలకు సంబంధించిన ఈ సందేశాన్నే, ఎల్ల

قَالُوْٓا اَجِئْتَنَا لِتَلْفِتَنَا عَمَّا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا وَتَكُوْنَ لَكُمَا الْكِبْرِيَآءُ
فِي الْاَرْضِ ۭ وَمَا نَحْنُ لَكُمَا بِمُؤْمِنِيْنَ ۝ وَقَالَ فِرْعَوْنُ ائْتُوْنِيْ بِكُلِّ
سٰحِرٍ عَلِيْمٍ ۝ فَلَمَّا جَاۗءَ السَّحَرَةُ قَالَ لَهُمْ مُّوْسٰٓى اَلْقُوْا مَآ اَنْتُمْ مُّلْقُوْنَ ۝
فَلَمَّآ اَلْقَوْا قَالَ مُوْسٰي مَا جِئْتُمْ بِهِ ۙ السِّحْرُ ۭ اِنَّ اللّٰهَ سَيُبْطِلُهٗ ۭ اِنَّ اللّٰهَ
لَا يُصْلِحُ عَمَلَ الْمُفْسِدِيْنَ ۝ وَيُحِقُّ اللّٰهُ الْحَقَّ بِكَلِمٰتِهٖ وَلَوْ كَرِهَ الْمُجْرِمُوْنَ ۝ ع ۱۳

వారు సమాధానంగా, “మా తాతముత్తాతలు ఆచరిస్తూ ఉండగా మేము చూసిన విధానాన్నుండి మమ్మల్ని మళ్ళించడానికే నీవు వచ్చావా? ఆ పైన మీ ఇద్దరి పెద్దరికం భువిలో నెలకొనాలని చూస్తున్నావా?[76] మీ మాటలనయితే మేము నమ్మేవారము కాము” అని అన్నారు. అప్పుడు ఫిర్‌ఔన్ (తన పరివార గణానికి) చెప్పాడు, “తమ కళలో ఆరితేరిన ఒక్కొక్క మంత్రగాణ్ణీ నా ముందుకు రప్పించండి” అని–మంత్రగాళ్లు చేరుకున్న తరువాత మూసా వారికి చెప్పాడు, “మీరు వేసేదేమిటో వేయండి” అని. వారు తమ పాచికలేవో వేయగానే మూసా అన్నాడు, “మీరు వేసిందేమయినా, అంతా మంత్రజాలమే;[77] ఇదో, అల్లాహ్ ఇప్పుడే దాన్ని మిథ్యపరుస్తాడు; కల్లోలజనకుల కార్యాన్ని అల్లాహ్ కుదరనివ్వడు; అల్లాహ్ తన వచనాల ద్వారా సత్యాన్ని సత్యంగా రుజువుపరుస్తాడు, అది అపరాధులయిన వారికి ఎంతగా రుచించకపోయినా సరే.” ع 8

కాలాల్లో దైవ ప్రవక్తలు అందజేశారు. దీన్నే మానవులు స్వీకరించాలి; తమ జీవన వ్యవస్థను దీని ఆధారంగానే నిర్మించుకోవాలి. దీన్ని పాటించిన వారే సాఫల్యం పొందారు. దీన్ని తిరస్కరించిన ప్రతి జాతి చివరికి సర్వనాశనమయిపోయింది'. ఈ సూరా ప్రధాన విషయం ఇదే. ఈ నేపథ్యంలో చారిత్రక దృష్టాంతాలుగా ఇతర ప్రవక్తల ప్రస్తావన వచ్చిందంటే తప్పనిసరి భావం, ఈ సూరాలో ఉన్న సందేశమే ఆ ప్రవక్తలందరి సందేశం కూడా అనీ, ఈ సందేశాన్నే మహనీయ మూసా, హారూన్లు (అ) కూడా ఫిర్‌ఔన్, అతని జాతి నాయకుల వద్దకు తీసుకు వెళ్ళారని రూఢీ అవుతోంది. కొందరు అనుకున్నట్లు మహనీయ మూసా, హారూన్‌ల(అ) ధ్యేయం ఒక ప్రత్యేక జాతిని ఇతర జాతీయుల బానిసత్వ శృంఖలాల నుండి విముక్తిని కలిగించడమే అయితే ఈ పూర్వోత్తరాల మధ్య ఆ గాధను చారిత్రక దృష్టాంతంగా తీసుకురావడం పూర్తిగా అతకని విషయం. ఈ మహనీయులు ఉభయుల ధ్యేయంలో బనీ ఇస్రాయీల్ (ఒక ముస్లిమ్ సముదాయం)ని ఒక తిరిస్కార జాతి (అది తన తిరస్కారంపైన పట్టుపడితే) దాని బారి నుండి విముక్తిని కలిగించడం కూడా ఒక అంశమే అనే మాటలో సందేహం లేదు. కాని ఇది ఒక ఉప విషయమే తప్ప వారి ఆవిర్భావానికి మూల లక్ష్యంకాదు. ఖుర్‌ఆన్ రీత్యా ప్రవక్తలందరి ఆవిర్భావ లక్ష్యమయినదే వారి అసలు లక్ష్యం. దీన్ని నాజిఆత్ సూరాలో అతి స్పష్టంగా పేర్కొనడం జరిగింది. “ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళు, అతను దాస్య పరిధుల్ని జవదాటాడు. అతనికి చెప్పు, 'నీవు సంస్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నావా? నేను నీ ప్రభువు వైపునకు నీకు మార్గం చూపితే నీవు ఆయనకు భయపడతావా? అని”. కాని ఫిర్‌ఔన్, అతని రాజ్య నాయకులు ఆ సందేశాన్ని స్వీకరించక పోయినందువల్ల, చివరికి మహనీయ మూసా (అ) తన ముస్లిమ్ జాతిని అతని అధీనం నుంచి విముక్తం చేసుకుని తీసుకుపోవడం ఒక్కటే మిగిలింది. ఈ కారణంగా చరిత్రలో వారి ధ్యేయంలోని ఈ అంశమే బహు స్పష్టంగా పైకి వచ్చింది. చరిత్రలో వాస్తవంగా

فَمَآ اٰمَنَ لِمُوْسٰٓى اِلَّا ذُرِّيَّةٌ مِّنْ قَوْمِهٖ عَلٰى خَوْفٍ مِّنْ فِرْعَوْنَ وَمَلَا۟ئِهِمْ
اَنْ يَّفْتِنَهُمْ ؕ وَاِنَّ فِرْعَوْنَ لَعَالٍ فِى الْاَرْضِ ۚ وَاِنَّهٗ لَمِنَ الْمُسْرِفِيْنَ ﴿۸۳﴾

83 (తరువాత) ఆ జాతిలో కొందరు యువకులు[78] తప్ప మరెవరూ మూసాను విశ్వసించలేదు[79]– అది ఫిర్‌ఔన్ భయం కారణంగాను, ఫిర్‌ఔన్ తమను శిక్షా ఉపద్రవానికి గురిచేస్తాడని (భయపడే) తమ జాతి పెద్దల భయం కారణంగాను (వారలా చేశారు). వాస్తవం ఏమిటంటే, ఫిర్‌ఔన్ భువిలో సర్వాధిక్యత గలవాడు, ఇంకా ఏ విధమయిన హద్దూ పద్దుల్లోనూ ఆగనటువంటి వ్యక్తుల్లోనివాడు.[80]

ఉన్నట్టే ఖుర్‌ఆన్‌లోనూ దాన్నే ప్రముఖంగా ఎత్తి చూపడం జరిగింది. ఖుర్‌ఆన్‌లోని సమగ్ర విషయాల నుండి దాని వివరాలను వేరుచేసి చూడటం తప్పు. ఆ తప్పు చేయని వ్యక్తి ఎటువంటి అపోహలకు గురికాజాలడు. ఖుర్‌ఆన్ వివరాలను సమగ్ర విషయాలకు లోబడి పరిశీలించి అర్థం చేసుకుంటే ఒక జాతిని విడుదల చేయించడం, ఏ ప్రవక్త ఆవిర్భావాని కయినా మూల లక్ష్యమని, సత్య సందేశం ఉప లక్ష్యమని అతను భావించడు. *(వివరాలకు, తాహా: 44-52; అజ్ జుఖ్‌రుఫ్ : 46-56; అల్ ముజ్జమ్మిల్ : 15, 16 చూడండి.)*

75. భావమేమిటంటే బాహ్య రూపం రీత్యా, చూడటానికి మంత్రజాలం, మహత్యాల మధ్య పోలిక ఉండటం కారణంగా మీరు సంకోచపడకుండా దాన్ని మంత్రజాలం అని నిర్ణయించారు. కాని అవివేకులారా, మంత్రగాళ్ళ శీల స్వభావాలు, నైతికత ఎలాంటివో, వారు ఏ లక్ష్యంతో మంత్రతంత్రాలను వాడుకుంటారో మీరు గమనించనేలేదు. నిస్వార్థంగా, నిర్భయంగా పరమక్రూరుడు అయిన పరిపాలకుని సభాసదనంలోకి వచ్చి, అతని మార్గవిహీనత పట్ల మందలించి, దైవభక్తి, ఆత్మపరిశుద్ధతలు అవలంబించాలని బోధించడం ఒక మాంత్రికుడు చేసే పనేనా? మీ వద్దకు మాంత్రికుడు ఎవడయినా వస్తే ముందు రాజ దర్బారులోని సర్దారుల వద్దకు వెళ్ళి కాళ్ళా వేళ్లాపడి 'దొరా, నా నైపుణిని ప్రదర్శించే అవకాశం కాస్త కల్పించండి' అంటూ తిరుగుతాడు. ఆ తరువాత సభలోకి ప్రవేశం లభిస్తే భట్రాజులను మించి మరీ హీనంగా దండాలు సమర్పించుకుంటాడు, అయ్య వారి ఆయురారోగ్యాల కొరకు, కీర్తి ఖ్యాతుల కొరకు గొంతు చించుకుని ఆశీర్వచనాలు పలుకుతాడు. ఎంతో ప్రాధేయపడి, 'ప్రభువుల వారు నా హస్త లాఘవాన్ని కాస్త చిత్తగించా'లని మరీ మరీ వేడుకుంటాడు. అతని గారడి అంతా మీరు తిలకించిన తరువాత 'స్వామి కృప చూపండి' అంటూ బహుమానం కోసం చెయ్యిచాపుతాడు.

ఈ విషయాన్నంతటినీ ఒక్క వాక్యంలో సమన్వయపరచడం జరిగింది: 'మాంత్రికులు సాఫల్యం పొందే మానవులుకారు'.

76. మహనీయ మూసా, హారున్‌ల (అ) అసలు కోరిక బనీ ఇస్రాయీల్ విడుదల అయినట్లయితే ఫిర్‌ఔన్, అతని సభాసదులకు ఎటువంటి సంశయమూ కలిగేది కాదు. ఈ మహనీయుల సందేశం వ్యాప్తిచెందితే ఈజిప్ట్ భూభాగంలో ధర్మపథం మారిపోతుందని, దేశంలో తమకు బదులుగా వీరి పెద్దరికం సుస్థిరమవుతుందని వారు అనుకునే వారూ కారు. ఈ విషయం తేటతెల్లమవుతూనే ఉంది. వారు అలా సంశయించడానికి కారణం, హజ్రత్ మూసా (అ) ఈజిప్ట్‌వాసులకు దైవ దాస్యపు పిలుపును ఇవ్వడం. దీనివల్ల ఫిర్‌ఔన్ రాచరికం, అతని నాయకుల నాయకత్వం, మత గురువుల పెద్దరికం – తొణక్కుండా ఉన్న ఆనాటి బహుదైవారాధనా ప్రధానమయిన వ్యవస్థ అంతా – ప్రమాదంలో పడిపోతుందన్నదే వారి భయానికి కారణం. *(మరిన్ని వివరాలకు, అల్ ఆరాఫ్ : పాద సూచి66; అల్ మోమిన్ : పాదసూచి43 చూడండి)*

77. అంటే మంత్రజాలం నేను చూపెట్టింది కాదు, ఇదీ మంత్రజాలం– మీరు చూపెట్టేది.

78. మూలంలో ذُرِّيَّةٌ **'జుర్రియ్యత్'** అనే పద ప్రయోగం జరిగింది, అర్థం సంతానం. మేము దాని అనువాదం 'యువకులు' అని చేశాము. కాని వాస్తవానికి ఈ ప్రత్యేక పదం

ప్రయోగించి ఖుర్‌ఆన్ వివరించదలచిన విషయమేమిటంటే, ఆ ప్రమాదభరితమయిన కాలంలో సత్యాన్ని సమర్థించేందుకు, సత్యధ్వజం చేబూనినవానిని తమ నాయకునిగా అంగీకరించేందుకు కొందరు యువకులు, యువతులు సాహసించారు కాని వారి తల్లిదండ్రులు, జాతిలోని తలపండిన పెద్దలు మాత్రం ఈ సద్బుద్ధికి నోచుకోలేదు. వారిని స్వార్థపూరిత ఔచిత్యం, ప్రాపంచిక ప్రయోజనాల దాస్యం, కడుపులోని చల్ల కదలకుండా గడిపే జీవితం బాగా ఆకట్టుకుంది. ప్రమాదభరితమయినదిగా, కంటకప్రాయమయినదిగా స్పష్టంగా కానవస్తున్న సత్యపథాన తోడుగా నిలువడానికి వారు సిద్ధపడలేదు. పైగా వారు యువకుల్ని కూడా వారిస్తూ ఉన్నారు; మూసా (అ) వద్దకు వెళ్ళవద్దని, లేకపోతే వారు కూడా ఫిర్‌ఔన్ ఆగ్రహానికి గురవుతారని, అంతే కాక తమపైకి కూడా ఆపదలు తెచ్చిపెడతారని హెచ్చరిస్తున్నారు.

ఈ మాటను ప్రత్యేకంగా ఖుర్‌ఆన్ ఎత్తి చూపడానికి కారణం ఉంది. మక్కా జనుల్లోనూ మహనీయ ముహమ్మద్ (స)కు తోడుగా ముందుకు వచ్చిన వారు జాతిలోని పెద్దలు, అనుభవజ్ఞులు, వయోవృద్ధులు కారు. కొందరు ధైర్యవంతులయిన యువకులు. ఈ ఆయత్‌ల అవతరణ కాలంలో జాతి మొత్తం తీవ్రంగా ప్రతిఘటించినా దాన్ని ఎదిరించి ఇస్లామీయ సత్యతను సమర్థిస్తున్న ప్రారంభ ముస్లిములలో, హింసాదౌర్జన్యాల పెనుతుఫానుకు ఎదురొడ్డి చూపుతూ నిలబడిన వారిలో స్వార్థ ఔచిత్య ప్రేమికుడయిన వృద్ధుడు ఒక్కడూలేడు. అందరూ యువకులే. అలీ ఇబ్ను అబీతాలిబ్, జాఫర్ తయ్యార్, జుబైర్, తల్హా, సఅద్ బిన్ అబీవక్కాస్, ముసఅబ్ బిన్ ఉమైర్, అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ (రజి అల్లాహు అన్‌హుమ్) లాంటివారు ఇస్లామ్ స్వీకరించే సమయంలో 20 యేళ్ళ కన్నా తక్కువ వయసున్న వారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, బిలాల్, సుహైబ్ (రజి అల్లాహు అన్‌హుమ్) ప్రభృతుల వయస్సు 20 నుండి 30 ఏళ్ళ లోపుగా ఉండేది. అబూ ఉబైదా బిన్ అల్ జర్రాహ్, జైద్‌బిన్ హారిసా, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, ఉమర్ ఫారూక్ (రజిఅల్లాహు అన్‌హుమ్)లు 30 నుండి 35 ఏళ్ళ వయసుగలవారు. వీరికన్నా వయసున్న వారు హజ్రత్ అబూబక్ర్ సిద్దీక్ (ర). ఇస్లామ్ స్వీకరించే సమయంలో ఆయన వయసు కూడా 38 ఏళ్ళకు మించిలేదు. ప్రారంభ ముస్లిముల్లో, ప్రవక్త మహనీయుని కన్నా అధిక వయసుగల సహచరులు ఒక్కరి పేరే మనకు దొరుకుతుంది. ఆయన హజ్రత్ ఉబైదా బిన్ హారిస్ ముత్తలబీ (ర). బహుశా మొత్తం సముదాయంలో ఒక్క సహచరులు మాత్రమే ప్రవక్తశ్రీకి సమవయస్కులు. ఆయన హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (ర).

79. మూలంలో فَمَا اٰمَنَ لِمُوْسٰٓى **'ఫమా ఆమన లి మూసా'** అనే పదాలున్నాయి. వీటివల్ల కొందరికి అనుమానం కలిగి బహుశా బనీ ఇస్రాయీల్ యావన్మంది తిరస్కారులని, ప్రారంభంలో వారిలోని కేవలం కొంతమంది మాత్రమే విశ్వసించారని అనుకున్నారు. కాని అరబీలో 'ఈమాన్' అనే క్రియకు 'ల' ప్రత్యయం వచ్చినప్పుడు సర్వ సాధారణంగా దానికి విధేయత, అనుసరణ అనే అర్థం వస్తుంది. అంటే ఒకరి మాట వినడం, అతను చెప్పినట్టు నడచుకోవడం అన్నమాట. కాబట్టి ఈ పదాలకు భావం, కొందరు యువకులు తప్ప, బనీ ఇస్రాయీల్ జాతి యావత్తులో ఎవ్వరున్నూ హజ్రత్ మూసా (అ)ను తన నాయకుడుగా, గురువుగా స్వీకరించి ఆయన్ని అనుసరించడానికి, ఆయనకు విధేయత పాటించి ఇస్లామీయ సందేశ ప్రచార ఉద్యమంలో ఆయనకు తోడుగా నిలవటానికి ముందుకు రాలేదన్నమాట. తరువాతి వాక్యం దీన్ని మరింత విశదపరచింది. వారు ఇలా ప్రవర్తించడానికి అసలు కారణం, హజ్రత్ మూసా (అ) సత్యవంతులవడంలోనూ, ఆయన సందేశం సత్యమయినదవడంలోనూ వారికి ఏదయినా అనుమానం కలగటం కాదు, వారి అగ్రనాయకులు, సమాజంలో పెద్దలు హజ్రత్ మూసా (అ)కు తోడ్పాటు అందజేసి, ఫిర్‌ఔన్ క్రౌర్యానికి గురయ్యే ప్రమాదంలో పడడానికి సిద్ధంగా లేకపోవడం మాత్రమే. వీరు వంశావళి రీత్యాను, మతం రీత్యాను హజ్రత్ ఇబ్రాహీమ్, ఇస్‌హాక్, యాకూబ్, యూసుఫ్ (అలైహిముస్సలామ్) అనుచర సమాజమే, ఈ కారణంగా వారంతా ముస్లిములే. అయినప్పటికీ సుదీర్ఘ కాలంగా నైతిక పతనానికి గురయి ఉండటం చేతను, పరాధీనత వల్ల జనించిన ధైర్యరాహిత్యం చేతనూ వారిలో శక్తి, సాహసాలు లోపించాయి. తిరస్కారం, మార్గవిహీనతలు సమాజంలో రాజ్యమేలుతూ ఉండగా వాటికి ప్రతిగా విశ్వాసం, మార్గ నిర్దేశనల జెండా చేతబూని నిలబడలేకపోయారు; కనీసం నిలబడ్డవానికి సహకరించనూ లేకపోయారు.

హజ్రత్ మూసా(అ)కు, ఫిర్‌ఔన్‌కు మధ్య సాగిన ఈ సంఘర్షణలో సాధారణ ఇస్రాయీలీయుల వైఖరి ఎలా ఉండేదో, బైబిల్‌లోని క్రింది వచనాల ద్వారా ఊహించవచ్చు:

وَ قَالَ مُوْسٰى يٰقَوْمِ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ فَعَلَيْهِ تَوَكَّلُوْۤا
اِنْ كُنْتُمْ مُّسْلِمِيْنَ ۝ فَقَالُوْا عَلَى اللّٰهِ تَوَكَّلْنَا ۚ رَبَّنَا لَا تَجْعَلْنَا
فِتْنَةً لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۙ۝ وَ نَجِّنَا بِرَحْمَتِكَ مِنَ الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝

84 - 86 మూసా తన జాతి ప్రజలనుద్దేశించి చెప్పాడు, "జనులారా, మీరు నిజంగానే దైవాన్ని విశ్వసించే వారయితే ఆయనపైనే భారం మోపండి, ముస్లిములయినట్లయితే ."[81] వారు సమాధానంగా ఇలా అన్నారు,[82] "మేము అల్లాహ్‌పైనే భారం మోపాము. మా ప్రభూ, అత్యాచారులయిన వారి కొరకు మమ్మల్ని పరీక్షా ఉపద్రవంగా చేయకు[83], నీ కారుణ్యం ద్వారా మాకు తిరస్కారుల బారి నుండి విముక్తి కలిగించు."

వారు ఫరో యొద్దనుండి బయలుదేరి వచ్చుచు, తమ్మును ఎదుర్కొనుటకు దారిలో నిలిచియున్న మోషే అహరోనులను కలిసికొని– యెహోవా మిమ్ము చూచి న్యాయము తీర్చునుగాక; ఫరో యెదుటను అతని దాసుల యెదుటను మమ్మును అసహ్యులు నుగా చేసి మమ్ము చంపుటకై వారి చేతికి ఖడ్గమిచ్చితిరని వారితో అనగా.... (నిర్గమ: 5 : 20, 21)

తల్ముద్ ప్రకారం, బనీ ఇస్రాయీల్ ప్రజలు, మూసా, హారూన్‌ల (అ)తో ఇలా అనేవారు:

"మా ఉపమానం ఎలా ఉందంటే, ఒక తోడేలు మేకను పట్టుకుంది, ఒక కాపరి వచ్చి దాన్ని రక్షించ యత్నించాడు. ఈ ఉభయుల ఘర్షణలో మేక ముక్కలయి పోయింది. అలాగే నీకూ ఫిర్‌ఔన్‌కు మధ్య గుంజులాటలో మా పని కాస్తా అయి పోతుంది."

ఇదే మాటను ఆరాఫ్ సూరాలోనూ బనీ ఇస్రాయీల్ హజ్రత్ మూసా (అ)తో అన్నట్టు సూచించడం జరిగింది: "నీ రాకకు మునుపు కూడా మాకు పీడన తప్పలేదు, ఇప్పుడు నీవు వచ్చినప్పటికీ మేము పీడనకు గురవుతూనే ఉన్నాము." *(ఆరాఫ్ : 129)*

80. మూలంలో مُسْرِفِيْنَ **'ముస్రిఫీన్'** అన్న పదప్రయోగం జరిగింది. దీని అర్థం 'మితిమీరి ప్రవర్తించే వారు' అని. కాని ఈ శాబ్దిక అనువాదం వల్ల దీని మూలసారం వెలికిరాదు. ముస్రిఫీన్ అంటే తమ స్వార్థం కొరకు హీనాతిహీనమయిన విధానాన్నీ అవలంబించడానికి జంకనివారు అని భావం. వీరు ఎలాంటి అక్రమానికయినా, ఎలాంటి అవినీతికయినా, ఎలాంటి క్రౌర్యానికయినా, కిరాతకానికయినా పాల్పడటానికి వెనుకాడరు. తమ కోర్కెల వెంటబడి, దేని అంతునయినా చూడగలరు. వీరికి ఏ హద్దూ పద్దూ లేదు, ఎక్కడా ఆగరు.

81. ఏదయినా తిరస్కార జాతినుద్దేశించి ఈ మాటలు పలికే అవకాశంలేదు. హజ్రత్ మూసా(అ) నుడివిన ఈ మాటలను బట్టి బనీ ఇస్రాయీల్ జాతి మొత్తం ఆ సమయంలో ముస్లిమ్ జాతే అని స్పష్టంగా తెలుస్తోంది. దీని ద్వారా హజ్రత్ మూసా (అ) వారికి హితవు గరపుతున్న విషయం, 'మీరు ప్రకటిస్తున్నట్లు మీరు నిజంగానే ముస్లిములయితే, ఫిర్‌ఔన్ బలానికి భయపడకండి, అల్లాహ్ శక్తి మీద నమ్మకముంచండి' అన్నది.

82. మూసా (అ) తో సహకరించడానికి సమ్మతించిన యువకుల సమాధానమిది. ఇక్కడ 'వారు చెప్పారు' అన్న పదంలోని సర్వనామం జాతికి సంబంధించింది కాదు, యువకులకు సంబంధించింది. మాటల పూర్వోత్తర సందర్భాన్నిబట్టే ఇది ద్యోతకమవుతోంది.

83. ఆ సత్యవిశ్వాసులయిన యువకుల ఈ ప్రార్థన, "మమ్మల్ని దుర్మార్గులయిన వారి కొరకు పరీక్షా ఉపద్రవంగా చేయకు," చాలా విస్తృతార్థాన్ని సూచిస్తుంది. సర్వత్రా మార్గవిహీనత రాజ్యమేలుతున్న స్థితిలో కొందరు సత్యస్థాపనకు లేచి నిలబడితే వారికి విభిన్న రకాల దౌర్జన్యపరులు ఎదురవుతారు. ఒకవైపున అసలు సిసలయిన మిథ్యావాదులుంటారు. వారు సత్యసందేశకులను

وَ اَوۡحَيۡنَاۤ اِلٰى مُوۡسٰى وَ اَخِيۡهِ اَنۡ تَبَوَّاٰ لِقَوۡمِكُمَا بِمِصۡرَ
بُيُوۡتًا وَّاجۡعَلُوۡا بُيُوۡتَكُمۡ قِبۡلَةً وَّاَقِيۡمُوا الصَّلٰوةَ ؕ وَبَشِّرِ الۡمُؤۡمِنِيۡنَ ۝

87 మేము మూసాకు, అతని సోదరునికి సంకేతమిచ్చాము, "ఈజిప్ట్‌లో మీ జాతి వారి కొరకు కొన్ని ఇళ్ళను పొందుపరచండి, మీ ఈ ఇళ్ళను కిబ్లాగా ఏర్పరచుకుని నమాజ్ వ్యవస్థను స్థాపించండి,[84] విశ్వసించిన వారికి శుభవార్తను అందజేయండి."[85]

అణగద్రొక్కాలని చూస్తారు. మరో వైపున పేరుకు మటుకే సత్య ప్రియులయిన వారుంటారు. వీరు సత్యాన్ని అంగీకరిస్తున్నట్లు ప్రకటించినా దౌర్జన్యపరమయిన మిథ్యావాద పరిపాలన సమక్షంలో సత్యస్థాపన కృషిని అనావశ్యమని, నిష్ఫలమని, అవివేకమని భావిస్తారు. తాము సత్యం పట్ల పాటిస్తున్న ఈ విద్రోహాన్ని అన్ని విధాలా సరయినదని నిరూపించాలని వీరు విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. పైగా సత్యధర్మస్థాపనా సందేశం అందజేసేవారినే అపమార్గాన, మిథ్యామార్గాన ఉన్నట్టు నిరూపించి దాని కారణంగా తమ ఆంతర్యాల లోతుల్లో స్పష్టంగానో, అస్పష్టంగానో రేగే అంతరాత్మ ఆవేదనను అణగద్రొక్కడానికి శాయశక్తులా యత్నిస్తుంటారు. మూడవ వైపున సాధారణ జనముంటారు, వీరు వేరుగా నిలబడి వేడుక చూస్తుంటారు. వీరి వోటు, ఏ శక్తి ఆధిక్యత పొందుతుందో దాని పక్షాన పడుతుంది, ఆ శక్తి సత్యమయినదా, అసత్యమయినదా అన్నది ముఖ్యం కాదు. పరిస్థితుల ఈ స్వరూపంలో, సత్యసందేశకుల ప్రతి అపజయం, ప్రతి ఆగడం, ప్రతి పొరపాటు, ప్రతి కొరత, ప్రతి బలహీనత ఈ విభిన్న వర్గాలకు భిన్నభిన్న రూపాలలో పరీక్షా ఉపద్రవంగా పరిణమిస్తుంది. సత్యసందేశకులు అణచివేయబడినా, ఓడిపోయినా మొదటి వర్గం, 'సత్యం అన్నది మా పక్షాన ఉంది, ఈ ఓడిపోయిన మూఢుల పక్షంలో కాదు' అని అంటుంది. రెండవ వర్గం, 'చూశారుగా, మేమంటూనే ఉన్నాము, ఇలాంటి పెద్దపెద్ద శక్తులతో తలపడితే కొన్ని అమూల్యమయిన ప్రాణాలు కోల్పోవడం తప్ప ఫలితం దక్కదని. ఈ వినాశానికి గురి అయ్యేందుకు, షరీఅత్ అసలు మనపై బాధ్యత ఎక్కడ మోపిందనీ? ధర్మానికి సంబంధించిన కనీస అవసరాలయితే, సమకాలీన ఫిర్‌ఔన్‌లు ఇచ్చిన అనుమతికి లోబడి మనం అవలంబిస్తున్న విశ్వాసాలు, ఆచరణల ద్వారా నెరవేరుతూనే ఉన్నాయిగా' అని ఎత్తిపొడుస్తుంది. మూడవ వర్గమయితే, ఏది ఆధిక్యత పొందితే అదే సత్య వర్గం అని తీర్పు చెప్పివేస్తుంది. అలాగే సందేశదాతలు తమ సందేశ ప్రచార కార్యంలో ఏదయినా తప్పుచేస్తే, లేదా కష్టాలను, బాధలను భరించలేక బలహీనత కనబరిస్తే లేదా వారిచేతనయినా, వారిలోని ఏ ఒక్క వ్యక్తిచేతనయినా ఏదయినా నైతిక దోషం సంభవిస్తే అసత్యాన్ని పెనవేసుకుని కూర్చునేందుకు చాలామందికి వేలాది సాకులు దొరుకుతాయి. పైగా ఈ సందేశోద్యమం అపజయం పాలయితే బహుదీర్ఘకాలం వరకు మరో సందేశోద్యమం తలెత్తే అవకాశాలు పూజ్యమవుతాయి. కనుక ఇది ఎంతో అర్థవంతమయిన ప్రార్థన; మహనీయ మూసా(అలైహిస్సలామ్) సహచరులు వేడుకున్న దానికి భావం ఇది: 'దేవా, మమ్మల్ని అనుగ్రహించు, మేము దుర్మార్గులకు పరీక్షా ఉపద్రవంగా మారకుండా చెయ్యి. అంటే మమ్మల్ని తప్పుల నుండి, లోపాల నుండి, బలహీనతల నుండి కాపాడు; మా ప్రయత్నాలను ప్రపంచంలో ఫలవంతం చెయ్యి, మా ఉనికి వల్ల నీ సృష్టిలో మానవులకు మంచి మార్గం సుగమమవ్వాలి తప్ప, దుర్మార్గులకు చెడును ప్రోదిచేసుకునే సాధనం ఏర్పడరాదు.'

84. ఈ ఆయత్‌కు భావం చెప్పడంలో వ్యాఖ్యాతల మధ్య అభిప్రాయ భేదం ఉంది. దీని పదాల కూర్పును, ఈ పదాలు పలికినప్పటి వాతావరణాన్ని గురించి పరిశీలించిన తరువాత నేను ఈ విధంగా అర్థం చేసుకున్నాను: బహుశా ఈజిప్ట్ ప్రభుత్వం జరిపిన హింసాకాండ వల్లనూ, స్వయంగా బనీ ఇస్రాయీల్‌లోని విశ్వాస బలహీనత వల్లనూ ఇస్రాయీలీయులయిన ముస్లిములు, ఈజిప్ట్ ముస్లిములలో సామూహిక నమాజ్ వ్యవస్థ సమసిపోయి ఉంటుంది. వారి సంఘటిత శక్తి ఛిన్నాభిన్నమవడానికి, వారి ధార్మికతాత్మ మృతి చెందడానికి ఇది చాలా పెద్ద

وَقَالَ مُوسٰى رَبَّنَآ اِنَّكَ اٰتَيْتَ فِرْعَوْنَ وَمَلَاَهٗ زِيْنَةً وَّاَمْوَالًا فِى
الْحَيٰوةِ الدُّنْيَا ۙ رَبَّنَا لِيُضِلُّوْا عَنْ سَبِيْلِكَ ۚ رَبَّنَا اطْمِسْ عَلٰٓى اَمْوَالِهِمْ
وَاشْدُدْ عَلٰى قُلُوْبِهِمْ فَلَا يُؤْمِنُوْا حَتّٰى يَرَوُا الْعَذَابَ الْاَلِيْمَ ۝ قَالَ قَدْ
اُجِيْبَتْ دَّعْوَتُكُمَا فَاسْتَقِيْمَا وَلَا تَتَّبِعٰٓنِّ سَبِيْلَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ ۝

88 – 89 మూసా ఇలా ప్రార్థించాడు,[86] "మా ప్రభూ, నీవు ఫిర్‌ఔన్‌కు, అతని నాయకులకు ప్రపంచ జీవితంలో వైభవాన్ని,[87] ధన సంపత్తులను[88] బహూకరించి పెట్టావు. ప్రభూ, వారు ప్రజల్ని నీ మార్గాన్నుండి తప్పించాలని ఇలా చేశావా? ప్రభూ, వారి ధనరాశుల్ని వినాశపరచు, వారి హృదయాలపైన ముద్ర వేసేయి, వ్యధాభరితమయిన శిక్షను చూడనంత వరకు వారు విశ్వసించకుండా చేయి."[89] అల్లాహ్ సమాధానంగా ఇలా పలికాడు, "మీరుభయుల ప్రార్థన స్వీకరించబడింది. స్థయిర్యంగా నిలబడండి, జ్ఞానం లేనివారి విధానాన్ని ఎంత మాత్రం అనుసరించకండి."[90]

కారణమయింది. అందువల్ల ఈ వ్యవస్థను పునఃస్థాపించాలని హజ్రత్ మూసా(అ)కు ఆదేశమివ్వడం జరిగింది. దీనిగ్గాను ఈజిప్ట్‌లో కొన్ని కట్టడాలను ఈ లక్ష్యంతో నిర్మించుకోవడమో, నిర్ణయించుకోవడమో చెయ్యాలని, అక్కడ సామూహికంగా నమాజ్ నిర్వహించాలని ఆజ్ఞాపించబడింది కూడా. భ్రష్టుపట్టి ఛిన్నాభిన్నమయిపోయిన ముస్లిమ్ సముదాయంలో ధార్మిక తాత్మను పునరుజ్జీవింపజెయ్యడానికి విచ్ఛిన్నమయిన దాని శక్తిని పునరేకీకరించాలంటే, ఇస్లామీయ పద్ధతిలో ఏ ప్రయత్నం జరిగినా దాని తొలిమెట్టు తప్పనిసరిగా సామూహిక నమాజ్ వ్యవస్థను స్థాపించడమే కాగలదు. ఆ కట్టడాలను కిబ్లా (అభిముఖ దిశ)గా నిర్ణయించడమంటే నా దృష్టిలో ఆ కట్టడాలన్నింటినీ జాతి మొత్తం కొరకు కేంద్రాలుగా, సమావేశ స్థలాలుగా నిర్ణయించడమన్న మాట. ఆ వెనువెంటనే "నమాజ్‌ని స్థాపించు" అని చెప్పడంలో గల భావం, ఒక్కొక్కరు తమ తమ స్థానాల్లో నమాజ్ చేసుకోవడానికి బదులు జనం ఈ నిర్ణీత స్థానాల్లో సమావేశమయి నమాజ్ చెయ్యాలి అన్నది. ఖుర్‌ఆన్ పరిభాషలో "నమాజ్ సంస్థాపన" అంటే తప్పనిసరిగా దాని భావంలో సామూహిక నమాజ్ కూడా ఉంటుంది.

85. అంటే విశ్వసించిన వారి మీద ఆవహించిన నిరాశా నిస్పృహలు, పరాంకితభావం, మ్లానహృదయతల స్థితిని దూరం చెయ్యి, వారిలో ఆశ జనింపజెయ్యి, వారికి ధైర్యం నూరిపొయ్యి, వారిలో సాహసాన్ని ఉత్తేజపరచు. "శుభవార్తనివ్వు" అనే పదాలలో ఈ అర్థాలన్నీ ఇమిడి ఉన్నాయి.

86. పైన ఇంతకుముందు వచ్చిన వచనాలు హజ్రత్ మూసా (అ) సందేశం అందజేసే కాలంలోని ప్రారంభ దశకు సంబంధించినవి. అయితే ఈ ప్రార్థన మటుకు ఈజిప్ట్‌లో నివాసమున్న చిట్టచివరి రోజుల్లోనిది. మధ్యలో ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ కాలముంది. దాని వివరాలు ఇక్కడ ప్రస్తావించబడలేదు. దివ్య ఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల ఈ మధ్య కాలంలో సంభవించిన పరిస్థితుల సవివరమయిన కథనముంది.

87. అంటే ఠీవి, దర్పం, వైభవ ప్రాభవాలు, సంస్కృతీ నాగరిక తల సొగసులు అని భావం; వీటి కారణంగానే ప్రపంచం వారి పట్లను, వారి విధానాల పట్లను సమ్మోహితమయిపోతుంది, ప్రతి వ్యక్తీ వారిలానే కాగలగాలని మనసారా కోరుకుంటాడు.

88. అంటే సాధనా సంపత్తి; వీటి విరివి వల్లనే తమ పథకాలకు రూప కల్పన చేయడానికి అవసరమయిన సకల విధాల సౌలభ్యాలు వారికి ప్రాప్తమయ్యాయి. అవి లేని కారణంగానే సత్య సేవకులు తమ పథకాలకు ఒక రూపునివ్వలేకపోతున్నారు.

89. మేము ఇంతకు ముందే చెప్పినట్లు ఈ వేడుకోలు హజ్రత్

وَجٰوَزْنَا بِبَنِيْٓ اِسْرَآءِيْلَ الْبَحْرَ فَاَتْبَعَهُمْ فِرْعَوْنُ وَ جُنُوْدُهٗ بَغْيًا وَّعَدْوًا ؕ حَتّٰٓى اِذَآ
اَدْرَكَهُ الْغَرَقُ ۙ قَالَ اٰمَنْتُ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا الَّذِيْٓ اٰمَنَتْ بِهٖ بَنُوْٓا اِسْرَآءِيْلَ وَاَنَا مِنَ
الْمُسْلِمِيْنَ ۝ آٰلْـٰٔنَ وَقَدْ عَصَيْتَ قَبْلُ وَكُنْتَ مِنَ الْمُفْسِدِيْنَ ۝ فَالْيَوْمَ نُنَجِّيْكَ بِبَدَنِكَ
لِتَكُوْنَ لِمَنْ خَلْفَكَ اٰيَةً ؕ وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ عَنْ اٰيٰتِنَا لَغٰفِلُوْنَ ۝ ع

90 - 92 పిదప మేము బనీ ఇస్రాయీల్‌ని సముద్రం దాటజేశాము. మరి ఫిర్‌ఔన్ అతని సేనలు దౌర్జన్యం, అత్యాచారం జరిపే ఉద్దేశ్యంతో వారి వెనకనే వెంబడించారు - చివరికి ఫిర్‌ఔన్ మునిగి పోతున్నప్పుడు పలికాడు, "నేను ఒప్పుకున్నాను, యదార్థ దైవం, బనీ ఇస్రాయీల్ విశ్వసించినవాడే తప్ప మరెవ్వడూ కాడని; నేను సయితం విధేయతతో, వినమ్రుడయిన వాడినయ్యాను."[91] (సమాధానంగా ఇలా చెప్పడం జరిగింది) "ఇప్పుడా విశ్వసించేది! నిజానికి ఇంతకు క్రితం వరకు నీవు అవిధేయతకే పాల్పడుతూ ఉన్నావు, కల్లోల జనకులలోని వాడివిగా ఉన్నావు. ఇకనయితే మేము నీ కళేబరాన్ని మాత్రమే భద్రపరుస్తాము. తద్వారా భావి తరాల వారికి నీవు గుణపాఠం గరిపే చిహ్నం కాగలగాలి[92]- నిజానికి చాలా మంది మనుజులు మా నిదర్శనా చిహ్నాల పట్ల ఉపేక్షాభావంతో వ్యవహరిస్తారన్నది వేరే విషయం."[93] ع 9

మూసా (అ) ఈజిప్ట్‌లో నివాసమున్న చివరి రోజుల్లో చేసింది. అప్పుడు ఒకదాని వెంట మరొకటి అనేక సూచనలు చూసినప్పటికీ, ధర్మం అందజేసే వాదన పూర్తి అయినప్పటికీ ఫిర్‌ఔన్, అతని రాజ్య ప్రముఖులు సత్య విరోధం పట్ల చెప్పలేనంత మొండిగా వ్యవహరిస్తున్నారు. అలాంటి తరుణంలో ఈ ప్రార్థన చెయ్యడం జరిగింది. ఇటువంటి పరిస్థితిలో తిరస్కారం పట్ల మొండిపట్టువహించే వారికి, ఆ తరువాత ఎన్నడూ విశ్వాసం గ్రహించే సద్బుద్ధి కలగజెయ్యరాదు అని ప్రవక్త చేసే అభిశాపం కూడా సరిగ్గా పరమ ప్రభువు దైవం చేసే నిర్ణయమే అయి ఉంటుంది.

90. యదార్థాన్ని ఎరుగని వారు, పరమ ప్రభువయిన అల్లాహ్ ఔచితీ విజ్ఞతను అర్థంచేసుకోని వారు, అసత్యానికి ఎదురుగా సత్యం బలహీనపడటం, సత్య సంస్థాపనకు కృషి జరిపేవారి నిరంతర అపజయాలు, మిథ్యా నాయకుల ఠీవీ దర్పాలు, వారి ప్రాపంచిక విజయ పరంపరలు చూసి, బహుశా అల్లాహ్‌కు ఇదే సమ్మతమేమో, విద్రోహులయిన వారు ప్రపంచమంతటా వ్యాపించి ఆధిక్యత కలిగి ఉండాలన్నదే ఆయనకు ఇష్టమేమో, బహుశా సత్య ప్రభువే మిథ్యకు వ్యతిరేకంగా సత్యాన్ని బలపరచకోరడంలేదేమో అని కుశంకలకు గురవుతుంటారు. కడకు ఆ మూఢులు తమ కుశంకల ఆధారంగా ఇలా నిర్ణయానికి వస్తారు: సత్య సంస్థాపనం ఫలించని శ్రమ మాత్రమే, ఇక తిరస్కారమూ, పాపమూ పరిపాలించే వ్యవస్థలో లభించే అనుమతి మేరకు, ఆ మాత్రపు ధార్మికతపైన సంతృప్తి చెంది కూర్చోవడమే సముచితమైన విధానం అనే నిర్ణయించుకుంటారు. ఈ ఆయత్‌లో అల్లాహ్, ఈ తప్పుకు పాల్పడకుండా ఉండాలనే హజ్రత్ మూసా, ఆయన అనుయాయులకు తాకీదు చేస్తున్నాడు. దైవం సెలవిచ్చిన దాని ఉద్దేశ్యమేమిటంటే, సహనంతో ఈ ప్రతికూల పరిస్థితుల్లోనే పనిచేస్తూ పోండి, ఇలాంటి పరిస్థితుల్లో మూఢులకు, మూర్ఖులకు సాధారణంగా కలిగే అపార్థమే మీకు కూడా కలిగే ఆస్కారముంది, అలా జరగనివ్వకండి.

91. బైబిల్‌లో ఈ సంఘటన ప్రస్తావనే లేదు. కాని తల్ముద్‌లోని

وَلَقَدْ بَوَّاْنَا بَنِيٓ اِسْرَآءِيْلَ مُبَوَّاَ صِدْقٍ وَّرَزَقْنٰهُمْ مِّنَ الطَّيِّبٰتِ ۚ فَمَا اخْتَلَفُوْا
حَتّٰى جَآءَهُمُ الْعِلْمُ ۭ اِنَّ رَبَّكَ يَقْضِيْ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ
يَخْتَلِفُوْنَ ۝ فَاِنْ كُنْتَ فِيْ شَكٍّ مِّمَّآ اَنْزَلْنَآ اِلَيْكَ فَسْـَٔـلِ الَّذِيْنَ يَقْرَءُوْنَ الْكِتٰبَ
مِنْ قَبْلِكَ ۚ لَقَدْ جَآءَكَ الْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ۝
وَلَا تَكُوْنَنَّ مِنَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ فَتَكُوْنَ مِنَ الْخٰسِرِيْنَ ۝

93 మేము బనీ ఇస్రాయీల్‌కు ఎంతో మంచి నివేశనా స్థలాన్ని అనుగ్రహించాము.[94] మరి అత్యుత్తమ బ్రతుకు తెరువులను వారికి ప్రసాదించాము. ఆ పైన వారు తమ వద్దకు నిజ జ్ఞానం వచ్చిన తరువాత గాని పరస్పరం విభేదాలకు లోనవలేదు.[95] నిశ్చయంగా ప్రళయ దినాన నీ ప్రభువు, వారు విభేదిస్తూ ఉన్న విషయాన్ని గురించి వారి మధ్యన తీర్పు చేసివేస్తాడు.

94 - 95 ఇక, మేము నీకు అవతరింపజేసిన మార్గదర్శకత్వం పట్ల నీకు ఏదయినా అనుమానం ఉన్నట్లయితే పూర్వం నుంచే గ్రంథం చదువుతూ ఉన్న వారిని అడిగి తెలుసుకో. వాస్తవంగా నీ వద్దకు వచ్చింది నీ ప్రభువు పంపిన సత్యమే; అందువల్ల నీవు శంకలో పడే వారిలో చేరకు, ఆ విధంగా అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించిన వారిలో చేరిపోకు, లేకపోతే నీవు నష్టపోయే వారిలో ఉండిపోతావు.[96]

వివరణ ప్రకారం ఫిర్‌ఔన్ మునుగుతూ ఇలా అన్నాడు, "నేను నిన్నే విశ్వసిస్తున్నాను, దేవా, నీవు తప్ప మరే దేవుడు లేడు."

92. ఫిర్‌ఔన్ మృతకళేబరం సముద్రంలో తేలియాడుతూ కనిపించిన ఆ స్థలం సినాయ్ ద్వీపకల్పంలోని పశ్చిమ తీరాన నేటికీ భద్రంగా ఉంది. దాన్ని నేటి కాలంలో 'ఫిర్‌ఔన్ కొండ'గా పేర్కొంటారు. దానికి దాపులోనే ఒక వేడి చెలమ ఉంది. దాన్ని స్థానిక ప్రజలు 'ఫిర్‌ఔన్ స్నానశాల'గా పేర్కొంటారు. ఇది అబూ జనీమకు కొన్ని మైళ్ళ దూరాన ఉత్తర దిశలో ఉంది. ఆ ప్రాంతం ప్రజలు ఆ స్థానాన్నే చూపెట్టి ఫిర్‌ఔన్ కళేబరం ఇక్కడే పడి ఉండిందని చెబుతారు.

మునిగిన ఈ ఫిర్‌ఔన్, నేటి పరిశోధనల ప్రకారం మూసా కాలం నాటి ఫిర్‌ఔన్‌గా చెప్పబడుతున్న 'మున్‌ఫత్ ఫిర్‌ఔనే' అయినట్లయితే ఇతని మృత కళేబరం నేటికీ కైరో ప్రదర్శన శాలలో ఉంది. 1907లో సర్ గ్రాఫ్టన్ ఇలియట్ స్మిత్ దీని మమ్మీ మీది నుండి కట్లను విడదీసినప్పుడు ఆ కళేబరం మీద ఉప్పు పొర ఒకటి అగుపించింది. ఉప్పునీటిలో అతని ముంపునకు ఇది స్పష్టమయిన నిరూపణ.

93. అంటే మేము గుణపాఠం గరిపే, సద్బుద్ధిని కలిగించే సూచనలు చూపిస్తూనే ఉంటాము. నిజానికి ఎంత పెద్ద గుణ పాఠం గరిపే సూచనను చూసినప్పటికీ చాలా మంది మానవుల కళ్ళు తెరచుకోవు.

94. అంటే ఉద్దేశ్యం, ఈజిప్ట్ నుండి బయల్దేరిన తరువాత ప్రాప్తమయిన పాలస్తీనా భూభాగమన్న మాట.

95. భావమేమిటంటే, తరువాత వారు తమ ధర్మంలో తామే లేవనెత్తిన విభేదాలకు, సృజించుకున్న కొంగ్రొత్త మతాలకు కారణం, వారికి వాస్తవికతా జ్ఞానం ఇవ్వకపోవడం కాదు, అలా తెలియకపోవడంచేత గత్యంతరంలేక వారు ఆ విధంగా చేయలేదు. నిజానికి, ఇదంతా వారి మనోగత దౌష్ట్యాల కారణంగా జరిగింది. దైవం తరఫున వారికి, సత్యధర్మమేదో దాని సిద్ధాంతాలేవో, అది కోరేదేమిటో, దాని ఆవశ్యకతలేమిటో,

إِنَّ الَّذِينَ حَقَّتْ عَلَيْهِمْ كَلِمَتُ رَبِّكَ لَا يُؤْمِنُونَ ﴿٩٦﴾ وَلَوْ جَاءَتْهُمْ كُلُّ آيَةٍ حَتَّىٰ
يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿٩٧﴾ فَلَوْلَا كَانَتْ قَرْيَةٌ آمَنَتْ فَنَفَعَهَا إِيمَانُهَا إِلَّا قَوْمَ يُونُسَ ۖ
لَمَّا آمَنُوا كَشَفْنَا عَنْهُمْ عَذَابَ الْخِزْيِ فِي الْحَيَاةِ الدُّنْيَا وَمَتَّعْنَاهُمْ إِلَىٰ حِينٍ ﴿٩٨﴾

96 - 98 వాస్తవానికి, ఎవరి విషయంలో నీ ప్రభువు మాట పూర్తిగా నిజమయిందో[97] వారి సమక్షాన ఏ నిదర్శనం ముందుకు వచ్చినా వారు విశ్వసించబోరు, బాధాకరమయిన శిక్ష దాపురిస్తూ ఉండడం చూడనంతవరకు. అయితే, ఒక జనావాసం, శిక్షను చూసి విశ్వసించగా, దాని ఆ విశ్వాసం దానికి ఉపయోగపడినట్లు ఒక్క దృష్టాంతమయినా ఉందా? యూనుస్ జాతి తప్ప[98] (ఇలాంటి మరో దృష్టాంతమేదీ లేదు). ఆ జాతి విశ్వసించినప్పుడు మాత్రం మేము, ప్రపంచ జీవితంలో పరాభవ శిక్షను దానిపై నుంచి తొలిగించాము,[99] ఇంకా దానికి కొంత కాలం వరకు జీవితాన్ని అనుభవించే అవకాశాన్ని ఇచ్చి ఉన్నాము.[100]

సత్య తిరస్కారం, స్వీకారాల ప్రత్యేక పరిధులేవో, విధేయత అంటే ఏమిటో, పాపకార్యమంటే ఏమిటో, దైవం సమక్షంలో ఏ విషయాలకు సమాధానం చెప్పుకోవలసి ఉంటుందో, ప్రపంచంలో మానవ జీవితం ఏ నియమాల ప్రకారం సాగాలో విశదంగా తెలుపడం జరిగింది. కాని ఈ అతి స్పష్టమయిన నిర్దేశాలున్నప్పటికీ వారు ఒకే ధర్మంలో నుంచి అసంఖ్యాక మతాలను సృజించుకున్నారు. దైవం ప్రసాదించిన ఆధారాలను కాదని ఏవో ఇతర ప్రాతిపదికల మీద తమ ధార్మిక వర్గాల కట్టడాలు నిర్మించుకున్నారు.

96. ఇందులో బయటికయితే ప్రవక్త మహనీయుల (స)ను సంబోధించడం జరిగింది. కాని నిజానికి ఆయన సందేశాన్ని సందేహిస్తున్న వారికి మాటను వినిపించాలన్నది అసలు ఉద్దేశ్యం. గ్రంథవహులను ప్రస్తావించడానికి కారణముంది. అరబ్బు సామాన్య జనమయితే దైవిక గ్రంథాలను ఏ మాత్రం ఎరుగరు, వారికి ఇదొక క్రొత్త వాణి, కాని గ్రంథవహుల పండితుల్లో ధర్మనిష్ఠ గలవారు, న్యాయ శీలురయినవారు, ఖుర్‌ఆన్ అందజేసే సందేశం, వెనుకటి ప్రవక్తలందరూ అందజేసిన సందేశమే అని ధ్రువపరచగలరు, అందువల్ల వారిని అడగమని చెప్పడం జరిగింది.

97. అంటే, స్వయంగా సత్యార్థులు కానివారు, తమ మనస్సులకు మంకుతనం, దురభిమానం, మొండిపట్టు వంటి తాళాలు వేసుకున్నవారు, ప్రపంచ వ్యామోహంలోపడి ఉన్మత్తులయిన వారు, అంతిమ పరిణామం పట్ల చింతలేనివారు- ఇలాంటి వారందరికీ విశ్వాసం గ్రహించే సద్బుద్ధి ప్రాప్తం కాదని నీ ప్రభువు పలికిన మాట.

98. మహనీయ యూనుస్ (అలైహిస్సలామ్) (ఈయన పేరు బైబిల్‌లో యోనా-Jonah అని ఉంది. ఈయన కాలం క్రీ.పూ. 860-784 మధ్య కాలమని చెబుతారు) ఇస్రాయీలీ ప్రవక్త అయినప్పటికీ ఈయన్ని అషూర్ (అసీరియా) జనుల మార్గదర్శకత్వానికి గాను సిరియాకు పంపడం జరిగింది. అందువల్లనే అషూరీయుల్ని ఇక్కడ యూనుస్ జాతిగా పేర్కొనడం జరిగింది. ఈ జాతి రాజధాని ఆ కాలంలో నీనెవా అనే ప్రఖ్యాత నగరం. దీని విస్తారమయిన శిథిలాలు, దజ్‌లా నదీ తూర్పు ఒడ్డున ఉన్న మూసిల్ నగరానికి సరిగ్గా ఎదురుగా నేటికీ కానవస్తాయి. ఈ ప్రాంతంలోనే 'యూనుస్ నబి' అనే పేరుతోనూ ఒక స్థల ముంది. ఆ జాతి ప్రగతిని అంచనా వేయడానికి దాని రాజధాని నీనెవాను చూస్తే బోధపడుతుంది. అది దాదాపు 60 చదరపు మైళ్ళ పరిధిలో విస్తరించి ఉండింది.

99. ఖుర్‌ఆన్‌లో ఈ గాథకు సంబంధించిన సూచన మూడు చోట్ల వచ్చింది, వివరాలు లేవు. (అల్ అన్బియా : 87,88;

فِي الْحَيٰوةِ الدُّنْيَا وَمَتَّعْنٰهُمْ اِلٰى حِيْنٍ ۝ وَلَوْ شَآءَ رَبُّكَ لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ
كُلُّهُمْ جَمِيْعًا ؕ اَفَاَنْتَ تُكْرِهُ النَّاسَ حَتّٰى يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ۝ وَمَا كَانَ لِنَفْسٍ
اَنْ تُؤْمِنَ اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ وَ يَجْعَلُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ۝

99 – 100 (భువిలో ఎల్లరూ విశ్వాసులు, విధేయులే కావాలని) నీ ప్రభువేచ్ఛ అయినట్లయితే భూమిపై నివసించే వారందరూ విశ్వసించి ఉండేవారు.[101] అలాంటప్పుడు నీవు, విశ్వాసులే అవ్వాలని అందరినీ బలవంతం చేస్తావా?[102] ఏ ప్రాణీ అల్లాహ్ అనుజ్ఞలేనిదే విశ్వసించలేడు,[103] మరి అల్లాహ్ పద్ధతి ఏమిటంటే ఆయన, తమ బుద్ధినుపయోగించని వారిని మాలిన్యమే చుట్టుముట్టేలాజేస్తాడు.[104]

అస్సాఫ్ఫాత్: 139, 148; అల్‌కలమ్: 48, 50 చూడండి) అందువల్ల ఈ జాతికి, ఏ ప్రత్యేక కారణాల చేత దేవుని ఒక నియమం నుండి మినహాయింపు లభించిందో నమ్మకంగా చెప్పలేము. ఆ దైవ నియమం, 'శిక్షనిచ్చే నిర్ణయం జరిగిన తరువాత విశ్వాసాన్ని గ్రహించడం ఎవరికయినా ప్రయోజనకరం కాదు' అన్నది. బైబిల్‌లో 'యోనా' పేరుతో గల క్లుప్తమయిన గ్రంథంలో కొన్ని వివరాలయితే ఉన్నాయి కాని అవి ఏ మాత్రం విశ్వసనీయంగా లేవు. కారణం, మొదటగా అది దైవిక గ్రంథమూ కాదు, స్వయంగా హజ్రత్ యూనుస్(అ) వ్రాసిందీ కాదు. ఆయన గతించిన నాలుగయిదు వందల ఏళ్ళ తరువాత ఎవరో అజ్ఞాత వ్యక్తి దాన్ని యూనుస్ (అ) చరిత్ర రూపంలో వ్రాసి పవిత్ర గ్రంథాల సముదాయంలో చేర్చాడు. రెండవది, అందులో కొన్ని విషయాలు అస్పష్టంగా ఉన్నాయి, అవి నమ్మశక్యం కావు. అయినప్పటికీ ఖుర్‌ఆన్‌లో సంకేత ప్రాయంగా ఉన్న విషయాలు, యోనా గ్రంథంలోని వివరాలు పరిశీలిస్తే, ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు తెలిపిన విషయమే సరయినదిగా తోస్తోంది. హజ్రత్ యూనుస్ (అ) శిక్షను గురించిన సమాచారాన్ని జాతికి అందజేసిన తరువాత, అల్లాహ్ అనుమతి లేకుండా, తన నివాస స్థలాన్ని వదలివెళ్ళిపోయారు. శిక్ష వచ్చే సూచన అగుపడగానే అషూరీయులు పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరిలారు, మన్నింపును అర్థించారు; అల్లాహ్ వారిని క్షమించాడు. దివ్యఖుర్‌ఆన్‌లో, దైవ నియమావళిలోని సూత్రాలు, సమగ్ర నియమాలు తెలుపడం జరిగింది. వాటిలో ఒకటి శాశ్వత స్థాయి నిబంధన కూడా ఉంది; ఒక జాతిని దైవం శిక్షించాలంటే దానికి తన వాదనను పూర్తిచేయనంతవరకు సంభవం కాదన్నది. కాగా, ప్రస్తుత సందర్భంలో ఆ జాతికి ఇచ్చిన వ్యవధిలో చివరి ఘడియ వరకు దైవ ప్రవక్త, తన హితబోధనా క్రమాన్ని కొన సాగించలేదు, పైగా దైవం నిర్ణయించిన గడువుకు ముందే తాను స్వయంగా అక్కడి నుండి వలసపోయారు, ఈ కారణంగా అల్లాహ్ న్యాయశీలత, ఆ ప్రజకు శిక్ష విధించడానికి ఇష్టపడ లేదు. కారణం, ఆ జాతికి వాదన పూర్తిచేసే నియమం పూర్తి కాలేదు. (మరిన్ని వివరాలకు, అస్సాఫ్ఫాత్: పాదసూచి 85 చూడండి)

100. ఆ జాతి విశ్వసించగా దాని వయోపరిమితి పెంచబడింది. ఆ తరువాత అది మళ్ళీ ఆలోచన, ఆచరణలలో అపమార్గాలను అవలంబించసాగింది. నాహూమ్ ప్రవక్త (క్రీ.పూ. 720–698) ఆ జాతిని హెచ్చరించాడు, ఫలితం లేదు. తరువాత సఫ్‌నియాహ్ (జెఫన్యా) ప్రవక్త (క్రీ.పూ. 640–609) వీరిని చివరిసారిగా హెచ్చరించాడు. అదీ ప్రభావం చూపలేకపోయింది. చివరికి క్రీ.పూ. 612 ప్రాంతంలో దైవం మేడియాకు చెందిన జనులకు దాని మీద ఆధిక్యతనిచ్చాడు. మేడియా రాజు బాబిలోనియా వారి సహాయంతో అష్షూరు ప్రాంతం మీద దాడి జరిపాడు. అష్షూరీ సేనలు పరాజయం పాలయి నీనెవా కోటలో రక్షణ పొంది, కొంతకాలం వారిని బలంగా ఎదుర్కొగలిగాయి. తరువాత దజలా నదిలో వరదలు వచ్చి నగర కోటగోడ కూలి పోయింది. దండెత్తిన సిపాయిలు లోనికి చొరబడ్డారు. నగరా న్నంతా దహించి బూడిద చేసివేశారు. చుట్టుపట్ల ప్రాంతానికీ ఇదే గతి పట్టించారు. అష్షూరు రాజు స్వయంగా తన భవనానికి నిప్పంటించి ఆత్మదహనానికి పాల్పడ్డాడు. దానితోపాటు అష్షూరీ

قُلِ انْظُرُوْا مَاذَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَمَا تُغْنِي الْاٰيٰتُ وَالنُّذُرُ عَنْ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ ۝
فَهَلْ يَنْتَظِرُوْنَ اِلَّا مِثْلَ اَيَّامِ الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلِهِمْ ۭ قُلْ فَانْتَظِرُوْٓا اِنِّىْ
مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝ ثُمَّ نُنَجِّيْ رُسُلَنَا وَالَّذِيْنَ اٰمَنُوْا كَذٰلِكَ ۚ حَقًّا عَلَيْنَا نُنْجِ الْمُؤْمِنِيْنَ ۝ ع

101 - 103 వీరికి చెప్పు, "భూమిలోనూ ఆకాశాల్లోనూ ఉన్న దాన్నంతటినీ కళ్ళు తెరచి చూడండి" అని. ఎవరయితే విశ్వసించడానికే అసలు ఇష్టపడరో వారికి నిదర్శనా చిహ్నాలు, హెచ్చరికలు మరెలా ఉపకరిస్తాయి?[105] ఈ జనులు దేనికోసం నిరీక్షిస్తున్నారు, వీరికి పూర్వపు జనులు చవిచూసినటువంటి దుర్దినాలను చూడాలని తప్ప? వీరికి చెప్పు, "సరే, నిరీక్షించండి, మీతోపాటు నేనూ నిరీక్షిస్తాను" అని. అయితే (ఇలాంటి సమయం దాపురించినప్పుడు) మేము మా ప్రవక్తల్ని, విశ్వాసంగల వారినీ రక్షించుకుంటాము. మా పద్ధతి ఇదే. విశ్వసించిన వారిని రక్షించుకోవడం, మాపై ఉన్న బాధ్యత. ع 10

రాజ్యం, వారి సంస్కృతి చిరకాలానికి సమసిపోయింది. ఇటీవల ఆ ప్రాంతంలో పురావస్తు త్రవ్వకాలు జరిగినప్పుడు అక్కడ దహన కాండకు సంబంధించిన చిహ్నాలు విరివిగా బయల్పడ్డాయి.

101. అల్లాహ్ తన భూమి మీద కేవలం విధేయతా తత్పరులే జీవించాలని, తిరస్కారం, అవిధేయతలు అన్నవేవీ మిగులకుండా చేయాలని కోరుకుంటే భువిలోనివారినందరినీ విశ్వసించే వారుగా, విధేయులుగా సృష్టించడం ఆయనకు కష్టమేమీ కాదు. లేక అందరి మనస్సుల్నీ ఒక్క సంజ్ఞతో విశ్వాసం, విధేయతల వైపునకు మరలించడమూ ఆయనకు కష్టం కాదు. కాని ఆయన దృష్టిలోగల, మానవాళి సృష్టికి సంబంధించిన ఔచితీ విజ్ఞతల లక్ష్యం నెరవేరాలంటే సృష్టి నిర్దేశన ద్వారానో, ప్రకృతి పరమయిన ఆదేశం ద్వారానో నిర్బంధించడం వల్ల అది పూర్తిగా విఫలమవుతుంది. అందువల్ల, మానవులు విశ్వసించడాని కయినా, విశ్వసించకపోవడానికయినా, విధేయత పాటించడాని కయినా, పాటించకపోవడానికయినా వారికి స్వేచ్ఛనివ్వాలని అల్లాహ్ స్వయంగా కోరుకుంటున్నాడు.

102. అంటే, దైవ ప్రవక్త జనాన్ని బలవంతాన ముస్లిములుగా మార్చకోరుతున్నారని, అల్లాహ్ అలా చెయ్యకుండా ఆపుతున్నాడనీ దీని భావం కాదు. ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల మనకు పరిచయమయ్యే భావప్రకటనా విధానమే ఈ వాక్యంలోనూ ప్రయోగించడం జరిగింది. ఇందులో సంబోధన ప్రవక్త మహనీయుల (స) వైపునే ఉన్నప్పటికీ విషయాన్ని ప్రజలకు వినిపించడమే అసలు ఉద్దేశ్యం. ఇక్కడ చెప్పదలచుకున్నదల్లా, "జనులారా, వాదన, నిదర్శనాల ద్వారా సన్మార్గం, అపమార్గాల మధ్య భేదాన్ని విడమర్చి తెలుపడం, రుజుమార్గాన్ని అత్యంత స్పష్టంగా విశదీకరించడం వరకు మా ప్రవక్త తన బాధ్యతనయితే పూర్తిగా నెరవేర్చాడు. ఇక స్వయంగా మీరే సన్మార్గగాములు కాగోరకపోతే, ఎవరో మిమ్మల్ని బలవంతాన సన్మార్గాన తీసుకు వస్తే తప్ప మీరు రుజువర్తనులవడం సాధ్యం కాకపోతే, ప్రవక్తకు ఇలాంటి బాధ్యత అప్పగించడం జరగలేదని మీరు తెలుసు కోవాలి. ఇలా బలవంతాన విశ్వాసం రుద్దడం అల్లాహ్‌కు సమ్మత మయితే దానికి ప్రవక్తల్ని పంపే అవసరమేముందని? ఈ పనయితే తాను కోరినప్పుడెప్పుడయినా ఆయన స్వయంగానే చేయగలడు."

103. సమస్త వరప్రసాదాలు ఒక్క అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. ఏ వ్యక్తి అయినా అల్లాహ్ అనుజ్ఞలేనిదే ఏ వరప్రసాదాన్నీ తాను స్వయంగానూ సాధించలేడు మరి ఇతరులకూ ప్రసాదించలేడు. అలాగే ఒక వ్యక్తి విశ్వాసం గ్రహించడం, రుజుమార్గ బోధన పొందడం కూడా వరప్రసాదమే. ఈ వరప్రసాదం కూడా దేవుని అనుజ్ఞ మీదనే ఆధారపడి ఉంది. ఏ వ్యక్తి అయినా ఈ వరప్రసాదాన్ని దేవుని అనుజ్ఞలేకుండా స్వయంగానూ పొందలేడు, తాను కోరిన వారికి దీన్ని ప్రసాదించడం కూడా ఏ మానవుడి అధీనంలోనూ లేదు. అంటే ప్రవక్త మనఃపూర్వకంగా జనుల్ని విశ్వాసులుగా చెయ్యగోరినా

قُلْ يٰٓاَيُّهَا النَّاسُ اِنْ كُنْتُمْ فِيْ شَكٍّ مِّنْ دِيْنِيْ فَلَآ اَعْبُدُ الَّذِيْنَ تَعْبُدُوْنَ مِنْ
دُوْنِ اللّٰهِ وَلٰكِنْ اَعْبُدُ اللّٰهَ الَّذِيْ يَتَوَفّٰىكُمْ ۖ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۙ

104 - 107 ప్రవక్తా చెప్పివెయ్యి,[106] "జనులారా, మీరు ఇంకనూ నా ధర్మం పట్ల ఏదయినా శంకలో పడి ఉన్నట్లయితే వినండి, అల్లాహ్‌ను కాదని ఎవరి దాస్యం మీరు చేస్తున్నారో, నేను వారి దాస్యం చెయ్యను; అయితే మీ మృత్యువు ఎవరి అధీనంలో ఉందో,[107] కేవలం ఆ దైవాన్ని మాత్రమే ఆరాధిస్తాను. నేను విశ్వసించే వారిలోని వాడినవ్వాలని నాకు ఆదేశమయింది.

చేయలేదు. దీనికి అల్లాహ్ అనుజ్ఞ, ఆయన ఇచ్చే సద్బుద్ధి అవసరం.

104. అల్లాహ్ అనుజ్ఞ అయినా ఆయన ఇచ్చే సద్బుద్ధి అయినా గుడ్డివాని పంపకం కాదు-ఎలాంటి వివేచన, విచక్షణ లేకుండా, మరెలాంటి సమంజస నియమం లేకుండా ఎవరికయినా విశ్వాస భాగ్యం కలగజెయ్యడానికి, మరెవరికయినా ఆ అవకాశం లేకుండా చేయడానికి. దానికి ఒక అత్యంత వివేచనా భరిత మయిన నియమం ఉంది. సత్యాన్వేషణలో ఎలాంటి అభిమాన దురభిమానాలకు తావివ్వకుండా, తన బుద్ధిని నిష్కర్షగా వినియో గించే వ్యక్తి కొరకు అతని కృషికి, జిజ్ఞాసకు, తగిన విధంగా సత్యప్రాప్తి మార్గాలు, సాధనాలు అల్లాహ్ సుగమం చేస్తాడు. నిజ జ్ఞాన ప్రాప్తికి, విశ్వాస గ్రహణకు సద్బుద్ధినీ ప్రసాదిస్తాడు. పోతే, అసలు సత్యాన్వేషకులు కాని వారు, తమ బుద్ధిని దురభి మానాల చిక్కుముడుల్లో పడవేసేవారు, లేదా సత్యాన్వేషణలో బుద్ధిని అసలు ఉపయోగించని వారు - ఇలాంటి వారికి అల్లాహ్ అదృష్ట నిధిలో నుంచి అజ్ఞానం, అపమార్గం, వక్రదృష్టి, వక్రాచర ణల మాలిన్యం తప్ప మరేమీ ప్రాప్తంకాదు. వారు ఈ మాలిన్యా లకే యోగ్యులమని తమ్ముతాము నిరూపించుకుంటారు. ఇవే వారి విధిలో వ్రాయబడతాయి.

105. వారు విశ్వసించడానికి షరతుగా, 'నీ దైవ దౌత్యం నిజమయినదని మాకు గట్టి నమ్మకం కుదిరేందుకు ఏదయినా సూచన చూప'మని కోరేవారు. ఇది దానికి చివరి, ఖండిత మయిన బదులు. ఇందులో ఆ కోరికకు బదులుగా, మీలో సత్యాన్ని గ్రహించే ప్రగాఢ వాంఛ, సత్యాన్ని స్వీకరించే సంసిద్ధత ఉన్నట్లయితే భూమ్యాకాశాలలో అన్ని వైపులా విస్తరించి ఉన్న అసంఖ్యాకమయిన సూచనలున్నాయి. ముహమ్మద్ (స) సందేశాన్ని సత్యమయినదని మిమ్మల్ని సంతృప్తపరచడానికి అవి లెక్కకు మిక్కుటంగా ఉన్నాయి. కళ్ళు తెరచి వాటిని చూడటమే అవసరం. కాని అసలు ఆ వాంఛ, ఆ సంసిద్ధతలే మీలో లేకపోతే ఏ సూచన అయినా అది ఎంతటి అపూర్వమయినదీ, అద్భుత మయినదీ మరెంతటి వింతయినదీ అయినా సరే- మీకు విశ్వాస సౌభాగ్యాన్ని కలుగజేయజాలదు. ప్రతి మహత్యాన్ని చూసి మీరు, ఫిర్‌ఔన్, అతని జాతి నాయకుల్లా, ఇది మంత్రజాలమని కొట్టి పారేస్తారు. ఈ వ్యాధికి లోనయిన వారి కళ్ళు తెరిపించాలంటే, దేవుని ప్రచండ ఆగ్రహం, దాని భయోత్పాత తీవ్రతతో వారి మీదికి విరుచుకుపడాలి. ఫిర్‌ఔన్ కళ్ళు అతను మునిగే సమయంలో తెరచుకున్నట్లు వీరి కళ్ళూ తెరచుకుంటాయి. కాని సరిగ్గా పట్టుబడుతున్న సమయాన చేసే పరితాప పరివర్తనకు ఎలాంటి విలువ లేదు.

106. ఈ ప్రసంగాన్ని ప్రారంభించిన విషయంతోటే దీన్ని ఇక ముగించడమూ జరుగుతోంది. పోల్చి చూడటానికి మొదటి పది ఆయత్‌లను పునశ్చరణ చేసుకుంటే సరిపోతుంది.

107. మూలంలో يَتَوَفّٰىكُمْ **'యతవఫ్ఫాకుమ్'** అనే పదప్రయోగం జరిగింది. దానికి శాబ్దిక అనువాదం, 'మీకు మృత్యువునిచ్చేవాడు' అన్నది. కాని ఈ శాబ్దిక అనువాదం వల్ల దాని నిజసారం వ్యక్త మవదు. ఈ వచనంలోని అసలు భావం ఇది: "మీ ప్రాణాలు ఎవరి అధీనంలో ఉన్నాయో, మీ పైన సంపూర్ణ అధికార సత్తా ఎవరికి ఉందో, ఎవరి ఇష్టమున్నంత కాలమే మీరు జీవించ గలుగుతారో, ఎవరు సంజ్ఞ చేయగానే మరుక్షణం మీరు మీ ప్రాణాలను ఆ ప్రాణదాతకు అప్పగించవలసి ఉంటుందో

وَاَنْ اَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ حَنِيْفًا ۚ وَلَا تَكُوْنَنَّ مِنَ الْمُشْرِكِيْنَ ۝ وَلَا تَدْعُ مِنْ
دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكَ وَلَا يَضُرُّكَ ۚ فَاِنْ فَعَلْتَ فَاِنَّكَ اِذًا مِّنَ الظّٰلِمِيْنَ ۝
وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗۤ اِلَّا هُوَ ۚ وَاِنْ يُّرِدْكَ بِخَيْرٍ فَلَا
رَآدَّ لِفَضْلِهٖ ؕ يُصِيْبُ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ؕ وَهُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ۝

నాకు ఇంకా ఇలా పురమాయించడం జరిగింది, "నీవు ఏకోన్ముఖుడవయి నిన్ను నీవు సరిగ్గా ఈ ధర్మం మీదనే సుస్థిరంగా నిలుపుకో;[108] మరెంత మాత్రమూ బహుదైవారాధకుల్లో చేరనేచేరకు;[109] ఇంకా అల్లాహ్‌ను కాదని, నీకు లాభమూ చేకూర్చని, నష్టమూ కలిగించని, ఏ అస్తిత్వానికీ మొరపెట్టుకోకు. ఒకవేళ నీవు ఇలా చేసినట్లయితే అత్యాచారుల్లోని వాడివయిపోతావు. అల్లాహ్ నిన్ను ఏదయినా విపత్తులో పడవేస్తే, ఈ విపత్తును తొలగించేవాడు స్వయంగా ఆయనే తప్ప మరెవ్వడూలేడు; అలాగే ఆయన నీకు ఏదయినా మంచి చేయదలిస్తే ఆయన అనుగ్రహాన్ని తప్పించేవాడు కూడా మరెవ్వడూ లేడు. ఆయన తన దాసుల్లో తాను కోరిన వారికి తన అనుగ్రహ భాగ్యాన్ని కలుగజేస్తాడు, మరాయన క్షమాశీలి, కరుణానిధి."

కేవలం ఆయన్నే నేను పూజిస్తాను, ఆయన ఆరాధన దాస్యాలను ఆయన విధేయత ఆజ్ఞాపాలనలను మాత్రమే అంగీకరిస్తాను." ఇక్కడ మరో విషయం అర్థం చేసుకోవాలి. మక్కా బహుదైవారాధకులయినా – నేడు కూడా అన్ని రకాల బహుదైవారాధకులయినా – మరణం కేవలం సకలలోక ప్రభువయిన అల్లాహ్ అధీనంలోనే ఉందని అంగీకరిస్తారు, ఇతరులెవరికీ దాని మీద అధికారం లేదని ఒప్పుకుంటారు. కడకు, దైవిక గుణగణాల్లోనూ, అధికారాల్లోనూ దైవానికి సహవర్తులని ఏ మహనీయులను గురించి ఈ బహుదైవారాధకులు భావిస్తారో వారు కూడా తమ మృత్యు సమయాన్ని దాటవేయలేకపోయారని వారే ఒప్పుకుంటారు. కాగా, అసలు ఉద్దేశ్యాన్ని వెల్లడించడానికి, అసంఖ్యాకమయిన అల్లాహ్ గుణగణాల్లో మరే ఇతర గుణాన్నీ ప్రస్తావించడానికి బదులు ఈ ప్రత్యేక గుణం, 'మృత్యువునిచ్చేవాడు' అనే దాన్ని ఇక్కడ ఎన్నుకోవడం జరిగింది. దీనికి కారణం, తన ఆలోచనా విధానాన్ని తెలుపడంతో పాటు అది సరయినదనడానికి నిదర్శనం కూడా వెల్లడించడం. అంటే అందరినీ వదలి నేను ఆయన్నే సేవించడానికి కారణం, జీవన్మరణాల మీద కేవలం ఆయన ఒక్కడికే అధికారముంది. ఆయన్ని కాదని ఇతరుల్ని ఆరాధించే అవకాశమేముందనీ – ఇతరుల జీవన్మరణాల మీద వారికి అధికారమలా ఉంచి స్వయంగా తమ జీవన్మరణాల మీద కూడా వారికి అధికారం లేదే? పైగా ఎంతో పరిపూర్ణమయిన భావగర్భిత వాక్యంలో, 'ఆయన నాకు మృత్యువునిచ్చేవాడు' అనడానికి బదులు 'మీకు మృత్యువునిచ్చేవాడు' అనడం జరిగింది. ఈ విధంగా ఒక పదంలో ఉద్దేశ్య వ్యక్తీకరణం, ఉద్దేశ్య నిదర్శనం, ఉద్దేశ్య ప్రచారం – మూడు ప్రయోజనాలు సంగ్రహపరచడం జరిగింది. 'నాకు మృత్యువునిచ్చేవానికి నేను దాస్యం చేస్తాను' అని పలికి ఉంటే, 'నేను ఆయన దాస్యం చేయడం తప్ప గత్యంతరం లేదు' అనే భావం స్ఫురిస్తుంది. 'మీకు మృత్యువునిచ్చే వానికే నేను దాస్యం చేస్తాను' అనడం వల్ల, "నేను మాత్రమే కాదు, మీరు కూడా ఆయనకే దాస్యం చేయాలి, ఆయన్నికాదని ఇతరుల దాస్యం చేస్తూ మీరు తప్పుచేస్తున్నారు" అనే భావం స్ఫురింపజేయడం జరిగింది.

108. ఈ ఆదేశంలోని తీవ్రత గమనార్హమయింది. అదే మాటను ఇలా కూడా చెప్పవచ్చు, "ఈ ధర్మాన్ని స్వీకరించు" లేదా "ఈ ధర్మాన్ని అవలంబించు" లేదా "ఈ ధర్మాన్ని అనుసరించు".

కాని అల్లాహ్‌కు ఈ వ్యక్తీకరణలన్నీ నిస్సారమయినవిగా అగు పించాయి. ఈ ధర్మాన్ని ఎంత గట్టిగా, బిగుతుగా, పకడ్బందీగా అనుసరించడం అవసరమో అలాంటి వ్యక్తీకరణకు ఈ బలహీన పదాలు సరిపోవు. అందువల్ల ఆ నిర్దేశనను ఇలా తెలుపడం జరిగింది: 'అకిమ్ వజహక లిద్దీని హనీఫా'. 'అకిమ్ వజహక' అన్న పదాలకు శాబ్దిక అర్థం, "నీ ముఖాన్ని స్థిరంగా పెట్టు" అన్నది. దీని భావం, నీ దిశ ఒకే వైపున స్థిరంగా ఉండాలి, అటూ ఇటూ కదులుతూ డోలాయమానంగా ఉండరాదు, ముందూ వెనక్కీ కుడి ఎడమలకి మరలుతూ ఉండరాదు; ముక్కుకు సూటిగా, నీకు చూపించిన దారి మీదనే చూపు నిలిపి ముందుకు సాగు. ఈ వాక్య నిర్మాణమే చాలా బిగుతుగా ఉంది. అది చాలలేదు, దాని మీద 'హనీఫా' అన్న నిర్బంధం పెట్టడం జరిగింది. హనీఫ్ అంటే, అన్ని వైపుల నుండి ముఖం మరల్చుకుని ఒకే దిశకు అంకితమయిన వాడు అని భావం. కాగా దైవం కోరేదేమిటంటే, ఈ ధర్మాన్ని, ఈ దైవ దాస్య విధా నాన్ని, ఈ జీవిత విధానాన్ని, అంటే, పూజ, దాస్యం, సేవ, అనుసరణ, విధేయత, ఆజ్ఞాపాలన-సర్వాన్నీ కేవలం సర్వలోక ప్రభువుకే ప్రత్యేకించాలి. అది ఎంతో ఏకోన్ముఖతతో జరగాలి, మరే ఇతర విధానం పట్ల మ్రొగ్గుచూపడమో, అభిరుచి కలిగి ఉండటమో జరగరాదు. ఈ దారిన వచ్చిన తరువాత, నీవు వదలి వచ్చిన దారుల పట్ల ఏ మాత్రం మక్కువ మిగులరాదు, ప్రపంచం ఉరుకులు పరుగులుగా సాగిపోతున్న వక్ర మార్గాల మీద పొరపాటున కూడా చూపు పడరాదు.

109. అంటే అల్లాహ్ ఉనికిలో, ఆయన లక్షణాల్లో, ఆయన హక్కుల్లో, ఆయన అధికారాల్లో ఎందులోనూ, ఏ రూపంలోనూ దైవేతరుల్ని సహవర్తులుగా భావించేవారిలో ఎంతమాత్రం చేరిపోకు. వారు అలా భావించే ఆ దైవేతర శక్తి స్వయంగా వారి మనస్సు కావచ్చు, మరే ఇతర మానవుడూ కావచ్చు, లేదా మానవుల సమూహమూ కావచ్చు, ఏదయినా ఆత్మ కావచ్చు, జిన్ను కావచ్చు, దైవదూత కావచ్చు, మరే ఇతర భౌతికమయిన, ఊహాజనితమయిన, మూఢమయిన ఉనికీ కావచ్చు. ఈ నిర్దేశన సకారాత్మకంగా, స్వచ్ఛమయిన ఏకేశ్వరో పాసనా మార్గాన్ని పూర్తి నిలకడతో అవలంబించాలన్నది మాత్రమే కాదు, ఇందులో నకారాత్మకంగా, ఏ రూపంలో నయినా, ఏ విధంగానయినా షిర్క్ చేసే (దైవత్వంలో భాగస్వామ్యం కల్పించే) వారికి దూరంగా మెలగాలనే విషయం కూడా ఉంది. విశ్వాసంలోనే కాక ఆచరణలోనూ, వ్యక్తిగత జీవితంలోనే కాక సామూహిక జీవన వ్యవస్థలోనూ, ఆరాధనా లయాలు, పూజా మందిరాల్లోనే కాక పాఠశాలల్లో, న్యాయ స్థానాల్లో, శాసన సభల్లో, రాజకీయ సదనాల్లో - ఆర్థిక, వాణిజ్య రంగాల్లోనూ - అంటే ప్రతి చోటా దీన్ని పాటించాలి. తమ ఆలోచనలు, ఆచరణల వ్యవస్థనంతటా దైవభక్తితోపాటు దైవేతర శక్తుల భక్తి కూడా సమ్మిశ్రమం చేసుకున్న వారితో తన విధానాన్ని ప్రతి చోటా వేరుచేసుకోవాలి. ఏకేశ్వరోపాసన పాటించే వ్యక్తి, జీవితపు ఏ కోణంలోనూ, ఏ రంగంలోనూ బహుదైవభావనను అనుసరించే వారితో కలసి నడవలేడు. అలాంటిది, వారు ముందుండి నడపగా ఇతను వారి వెనుక నడవటం, అయి నప్పటికీ ఇతని ఏకేశ్వరోపాసనా విధులు సంతృప్తికరంగా నెరవేరటం అనేది సంభవమవుతుందా?!

ఈ నిర్దేశన కోరేది, బయటికి కనిపించే బహుదైవభావన (షిర్కెజలి)కు దూరంగా ఉండాలని మటుకే కాదు, గోప్యమయిన బహుదైవభావనా (షిర్కెఖఫి) విధానానికీ పూర్తిగా, నిక్కచ్చిగా దూరంగా మెలగాలని కూడా కోరుతుంది. అంతేకాదు గోప్య మయిన బహుదైవభావన (షిర్కెఖఫి) మరింత భయంకర మయింది. దీనిపట్ల అప్రమత్తంగా ఉండటం మరీ అవసరం. కొందరు అవివేకులు గోప్యమయిన బహుదైవారాధన (షిర్కెఖఫి)ని తేలికయిన బహుదైవభావన (షిర్కె ఖఫీఫ్)గా అపార్థం చేసు కుంటారు. దీని వ్యవహారం అంతగా ముఖ్యమయింది కాదని, షిర్కెజలి(కనిపించే బహుదైవభావన) లాంటి ప్రాముఖ్యం దీనికి లేదని అనుకుంటారు. వాస్తవానికి 'ఖఫీ' అంటే అర్థం 'ఖఫీఫ్' అన్నది కాదు. గోప్యమయింది, దాగినది అని అర్థం. ఇక ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, పూర్తిగా బయటపడి, పట్టపగలే ముందుకు వచ్చే శత్రువు ఎక్కువ భయంకరమయిన వాడా లేక చంక కింద దాక్కుని లేక మిత్రుని వేషంలో వచ్చి ఆలింగనం చేసుకునే శత్రువా? చిహ్నాలన్నీ బాగా వ్యక్తమయ్యే వ్యాధి వినాశకరమయినదా లేక బహుకాలం ఆరోగ్యంగా ఉన్నట్లు

قُلْ يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الْحَقُّ مِنْ رَّبِّكُمْ ۚ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا
يَهْتَدِيْ لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَمَآ اَنَا عَلَيْكُمْ بِوَكِيْلٍ ۝
وَاتَّبِعْ مَا يُوْحٰٓى اِلَيْكَ وَاصْبِرْ حَتّٰى يَحْكُمَ اللّٰهُ ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ۝ ع

108 – 109 ముహమ్మద్, చెప్పివెయ్యి, "జనులారా, మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యం వచ్చేసింది. ఇక ఎవరయితే రుజు మార్గాన్ని అవలంబిస్తాడో, ఆ మార్గావలంబన అతనికే లాభదాయకం; మరెవరయితే అపమార్గానే ఉండిపోతాడో ఆ మార్గవిహీనత అతనికే వినాశకరమవుతుంది. మరి నేనయితే మీ మీద కాపలాదారునేమీ కాను." ప్రవక్తా, నీ వద్దకు వహీ ద్వారా పంపబడుతున్న మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తూ ఉండు. సహనం వహించు, అల్లాహ్ తీర్పు చేసి వేసే వరకూ; అత్యుత్తమ తీర్పరి ఆయనే. ع 11

వంచిస్తూ లోలోనే ఆరోగ్యాన్ని గుల్లచేసేదా? ప్రతి వ్యక్తీ తొలి చూపులోనే ఇది షిర్క్ అని చెప్పగలిగేదానితో ఏకేశ్వరో పాసనా ధర్మం ఘర్షణపడటం సుస్పష్టం. కాని ఏ షిర్క్‌ని అర్థం చేసు కునేందుకు లోతుగా చూడగలిగే దృష్టి, ఏకేశ్వరోపాసనకు సంబంధించిన విధుల సువిస్తర అవగాహన అవసరమో అది తన కానరాని వ్రేళ్ళను ధార్మిక వ్యవస్థలో పాదుకునేలా చేసి సాధారణ ఏకేశ్వరోపాసకులకు వాటి సమాచారం కూడా అంద కుండా చేస్తుంది. అది క్రమేణ ఎవ్వరికీ అంతుపట్టని విధంగా నిజ ధర్మసారాన్ని మింగివేస్తుంది. ప్రమాదపు గంట మ్రోగే ప్రసక్తే తలెత్తదు!

11. హూద్
هُوْد

ప్రవేశిక

11. హూద్

అవతరణ కాలం: ఈ సూరాలోని విషయాలను పరిశీలిస్తే ఇది కూడా యూనుస్ సూరా అవతరించిన కాలంలోనే అవతరించి ఉంటుందని అర్థమవుతుంది. ఆ సూరా తోపాటు వెనువెంటనే అవతరించి ఉండటం కూడా అసంభవం కాదు. దీని ప్రసంగ విషయం ఆ సూరాలోనిదే కాని హెచ్చరించే విధానం దానికన్నా తీవ్రతరమయినది.

ఒక హదీసు ప్రకారం, మహనీయ అబూబక్ర్ (రజిఅల్లాహు అన్‌హు) ప్రవక్త మహనీయులు (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)ని ఒకసారి, "మీరు రానురాను వృద్ధులవుతున్నట్లు నేను గమనిస్తున్నాను, కారణ మేమిటి?" అని అడిగారు. సమాధానంగా ప్రవక్తశ్రీ(స), "హూద్ సూరా, దాని సహ విషయాలున్న సూరాలు నన్ను వృద్ధుణ్ణి చేసివేశాయి" అని అన్నారు. దీనివల్ల ఆ కాలం ప్రవక్త మహనీయునికి ఎంత కఠినమయినదో ఊహించవచ్చు. ఒకవైపున కురైష్ తిరస్కారులు తమ సాధనాలన్నీ వినియోగించి ఈ సత్యసందేశాన్ని అణచివేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు, మరో వైపున అల్లాహ్ పక్షంగా ఎడతెరపి లేకుండా ఈ హెచ్చరికలు అవతరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో, అల్లాహ్ అనుగ్రహించిన వ్యవధి అంతమయిపోతుందేమో అన్న బెంగ, అల్లాహ్ ఒక జాతికి శిక్ష విధించి పట్టుకునే నిర్ణయం చేసే చివరి గడియ వచ్చేస్తుందేమో అన్న భయం ఆయన్ని అను నిత్యం లోలోనే కృశింపజేసి ఉంటాయి. వాస్తవంగానూ ఈ సూరా చదువుతూ ఉంటే, ఒక వరద కట్ట తెగనున్నదని, దాని ముంపునకు గురికానున్న ప్రమత్తులయిన జనానికి అంతిమ హెచ్చరిక చేయడం జరుగుతోందని అనిపిస్తుంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశాలు: ప్రసంగ విషయం, ఇదివరకే చెప్పినట్లు, యూనుస్ సూరాలోనిదే. అంటే, సందేశం, అవగతపరచే కృషి, హెచ్చరిక. భేదమేమిటంటే, యూనుస్ సూరాను పోల్చి చూస్తే ఇందులో సందేశం క్లుప్తంగా, అవగతపరచడంలో నిదర్శనాలు తక్కువ గాను హితబోధ అధికంగాను, హెచ్చరిక సవివరంగా, బలవత్తరంగా ఉన్నాయి.

సందేశంలో ప్రవక్త మాట వినాలని, బహుదైవారాధనను మానుకోవాలని, అన్నింటి దాస్యం వదలి దేవునికే దాసులు కావాలని, తమ ప్రాపంచిక జీవితపు వ్యవస్థనంతటినీ పరలోక బాధ్యతా భావం ఆధారంగా నిర్మించుకోవాలని చెప్పడం జరిగింది. అవగాహన కలిగించడానికి ఇలా బోధపరచడం జరిగింది. ప్రాపంచిక జీవితపు బాహ్య కోణాన్ని నమ్ముకుని, అల్లాహ్, ఆయన సందేశహరుల సందేశాన్ని తృణీకరించిన జాతులు పూర్వం చాలా చెడ్డ పరిణామాన్ని చవిచూశాయి, చరిత్రలో జరిగిన నిరంతర అనుభవాల వల్ల వినాశకర మార్గమని తేలిన దారినే మీరున్నూ అవలంబించే అవసరమేమిటీ అని హెచ్చరించడం జరిగింది.

హెచ్చరికగా, దేవుని శిక్ష రావడంలో జరుగుతున్న జాప్యానికి కారణం చెబుతూ, వాస్తవానికి ఇది దైవం తన అనుగ్రహం వల్ల ప్రసాదిస్తున్న వ్యవధి; ఈ గడవులోపుగా మీరు సంస్కరించుకోక పోతే ఎవరూ ఎంతగా ప్రయత్నించినా తప్పిపోని శిక్ష వచ్చేస్తుంది; విశ్వసించినవారు పిడికెడు మంది తప్ప మీ జాతి యావత్తును భువి నుంచి రూపుమాపడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది.

ఈ విషయాన్ని వెల్లడించడానికి నేరుగా సంబోధించి చెప్పే బదులు నూహ్ జాతి, ఆద్, సమూద్, లూత్ జాతులు, మద్‌యన్ ప్రజలు, ఫిర్‌ఔన్ జాతి గాధల్ని ఇతోధికంగా వినియోగించుకోవడం జరిగింది. ఈ గాధల్లో ప్రముఖంగా ఎత్తి చూపిన విషయం: దైవం తీర్పు చెయ్యాలని అనుకుంటే, పూర్తి నిష్పక్షపాత వైఖరి నవలంబిస్తాడు. అప్పుడు ఎవరికీ ఎలాంటి రాయితీ నివ్వడం జరగదు. ఆ సందర్భంలో ఎవరు ఎవరి సంతానమో ఎవరి బంధువో అన్న విషయం చూడటం జరగదు. రుజుమార్గాన్ని అవలంబించే వారికే కారుణ్యం వరిస్తుంది. కానప్పుడు దైవాగ్రహం నుండి ఏ ప్రవక్త కుమారుడూ తప్పించుకోలేడు, ఏ ప్రవక్త అర్ధాంగి కూడా తన్ను తాను కాపాడుకోజాలదు. అంతే కాదు, విశ్వాసం, తిరస్కారాల మధ్య నిష్కర్షగా తీర్పు జరుగుతున్నప్పుడు సహజంగా ధర్మం కోరేది కూడా అదే, అదే ధర్మనైజం. విశ్వాసి కూడా తండ్రి, తనయుడు, భర్త భార్య అన్న బంధుత్వాలను మరచిపోవాలి. దేవుని న్యాయదండంలా పూర్తి నిష్పక్షపాత ధోరణితో ఒక్క 'సత్యత' బాంధవ్యం తప్ప సమస్త బంధుత్వాలను త్రెంచివేయాలి. ఇలాంటి సందర్భాలలో రక్త సంబంధాలను, వంశ బంధనాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడమయినా అది ఇస్లామ్ బోధనాసారానికి అతి విరుద్ధమయిన విషయం. ఈ బోధన, శిక్షణల ప్రభావాన్నే మూడు, నాలుగేళ్ళ తరువాత మక్కా నుంచి వలస వెళ్ళిన ముహాజిర్లు బద్ర్ మైదానంలో ప్రదర్శించారు.

سُوْرَةُ هُوْدٍ مَّكِّيَّةٌ - (٥٢) (١١) آياتها ١٢٣ رکوعاتها ١٠

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ ۚ كِتٰبٌ اُحْكِمَتْ اٰيٰتُهٗ ثُمَّ فُصِّلَتْ مِنْ لَّدُنْ حَكِيْمٍ خَبِيْرٍ ۝١ اَلَّا تَعْبُدُوْٓا اِلَّا اللّٰهَ ؕ
اِنَّنِيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ وَّبَشِيْرٌ ۝٢ وَّاَنِ اسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ تُوْبُوْٓا اِلَيْهِ يُمَتِّعْكُمْ مَّتَاعًا
حَسَنًا اِلٰٓى اَجَلٍ مُّسَمًّى وَّيُؤْتِ كُلَّ ذِيْ فَضْلٍ فَضْلَهٗ ؕ وَاِنْ تَوَلَّوْا فَاِنِّيْٓ
اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ كَبِيْرٍ ۝٣ اِلَى اللّٰهِ مَرْجِعُكُمْ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٤

123 ఆయత్‌లు | 11. హూద్ | మక్కా అవతరణ | 10 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 4 అలిఫ్ లామ్ రా; ఇది ఆదేశ పత్రం[1]- దీని ఆయత్‌లు పరిపక్వమయినవి, సవివరంగా ప్రవచించబడినవి[2]- ఒక పరమ వివేచనాపర, జ్ఞానసంపన్న అస్తిత్వం ద్వారా : మీరు ఒక్క అల్లాహ్‌కు తప్ప మరెవరికీ దాస్యం చేయరాదని - నేను ఆయన పక్షాన మిమ్మల్ని హెచ్చరించేవాడినీ, శుభవార్త నిచ్చేవాడిని కూడా - ఇంకా, మీరు మీ ప్రభువును క్షమాభిక్ష అర్థించాలని; ఆయన వైపునకు మరలి రావాలని. అప్పుడు ఆయన ఒక ప్రత్యేక వ్యవధి వరకు మీకు ఉత్తమ జీవన సామగ్రిని[3] ప్రసాదిస్తాడు, ఘనతగల ప్రతి వ్యక్తికీ అతనికి యోగ్యమయిన ఘనతనూ ప్రసాదిస్తాడు.[4] కాని మీరు విముఖులయితే, మీ కొరకు దాపురించే ఒక అతి భయంకర దినం యాతనను గురించి నేను భయపడుతున్నాను. మీరందరూ అల్లాహ్ వైపునకు మరలవలసిందే, ఆయన సర్వమూ చేయగల సమర్థుడు.

---

1. మూలంలోని 'కితాబ్' అన్న పదాన్ని ఇక్కడ సందర్భానుసారం 'ఆదేశం' అని అనువదించాము. అరబీ భాషలో కితాబ్ అనే పదం 'పుస్తకం', 'వ్రాయబడినది' అనే అర్థంలోనే కాక ఆజ్ఞ, రాజాజ్ఞ అనే అర్థంలోనూ ప్రయోగించబడుతుంది. స్వయంగా ఖుర్‌ఆన్‌లోనూ అనేక సందర్భాలలో ఈ అర్థంలోనే ఈ పద ప్రయోగముంది.

2. అంటే ఈ ఆదేశంలో నుడివిన విషయాలు పటిష్ఠమయినవి, తిరుగులేనివి, ఆచితూచి పలికినవి; కేవలం పదగుంభనం కాదు, ఉపన్యాస మంత్రజాలం కాదు, ఊహాజనిత కవనం కాదు; సరయిన సత్యాలు చెప్పబడ్డాయి, వాస్తవికతకన్నా తక్కువగా గాని, ఎక్కువగా గాని ఒక్క పదమూ ఇందులో లేదు. ఈ వచనాలు సవివరంగా కూడా ఉన్నాయి. వీటిలో ఒక్కొక్క విషయం విడమర్చి, విశదంగా సెలవీయడం జరిగింది. చిక్కుముడిలా, గజిబిజి అయిన అస్పష్టమయిన శైలి కాదు. ప్రతి విషయాన్ని వేర్వేరుగా, అతి స్పష్టంగా బోధపరచి తెలుపడం జరిగింది.

3. ప్రపంచంలో మీరు నివసించేందుకు నిర్ణయమయి ఉన్న సమయం వరకు ఆయన మిమ్మల్ని చెడ్డ స్థితిలో కాదు మంచి స్థితిలోనే నివసింపనిస్తాడు. ఆయన వరప్రసాదాలు మీపైన వర్షిస్తాయి; ఆయన అందజేసే శుభశ్రేయాలతో మీరు తులతూగుతారు; సమృద్ధి కలిగి సుసంపన్నులయి జీవిస్తారు. జీవితంలో

اَلَآ اِنَّهُمْ يَثْنُوْنَ صُدُوْرَهُمْ لِيَسْتَخْفُوْا مِنْهُ ۭ اَلَا حِيْنَ يَسْتَغْشُوْنَ ثِيَابَهُمْ ۙ يَعْلَمُ مَا يُسِرُّوْنَ وَمَا يُعْلِنُوْنَ ۚ اِنَّهٗ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ۝

5-6 చూడండి, వీరు తమ రొమ్ములను మరల్చుకుంటున్నారు, అతని నుండి దాక్కోవాలని.[5] జాగ్రత్త, వీరు బట్టలతో తమ్ము తాము కప్పుకునే సమయాన, అల్లాహ్‌కు వీరి గోప్యమయిన విషయాలూ తెలుసు, వ్యక్తమయినవీ తెలుసు. ఆయనకయితే వీరి అంతర్యాల్లో దాగి ఉన్న రహస్యాలు సయితం ఎరుకే.

సుఖం, శాంతి, నెమ్మది ప్రాప్తిస్తాయి. పరాభవం, పరాధీనతలతో కాదు, గౌరవోన్నతులతో, సుప్రతిష్ఠతో శోభిల్లుతారు. ఇదే విషయాన్ని మరో సందర్భంలో ఈ విధంగా సెలవీయడం జరిగింది: "ఎవరు విశ్వాసంతోపాటు సదాచారాన్ని పాటిస్తారో, పురుషుడయినా స్త్రీ అయినా, మేము వారిని పరిశుద్ధ జీవితం గడపజేస్తాము" (అన్‌నహ్ల్:97). ఇలా చెప్పి ఒక సర్వసాధారణ మయిన అపార్థాన్ని తొలగించడం జరిగింది. ఈ అపార్థాన్ని షైతాన్, అవివేకి అయిన ప్రతి ప్రపంచ ప్రియుని మనసులో నాటాడు. దాని ప్రకారం, దైవభక్తి, నిజాయితీ, బాధ్యతాభావాల విధానాన్ని అవలంబించడం చేత మనిషికి పరలోకం సిద్ధిస్తే సిద్ధిస్తుందేమో కాని, అతని ప్రపంచం మటుకు తప్పక చెడి పోతుంది; ఇంకా, ఇలాంటి వారికి ప్రపంచంలో ఆకలి దప్పులు, దారిద్ర్యం తప్ప మరో విధమయిన జీవితం ప్రాప్తం కాదు. ఈ అపార్థాన్ని అల్లాహ్ ఖండిస్తున్నాడు, రుజుమార్గాన్ని అవలంబించడం చేత కేవలం మీ పరలోకమే కాదు ప్రపంచం కూడా బాగుపడుతుంది. పరలోకంలో మాదిరిగానే ఈ ప్రపంచంలోనూ వాస్తవ గౌరవ సాఫల్యాలు, నిజమయిన దైవభక్తితో, రుజువర్తనాభూషితమయిన జీవితం గడిపిన వారికే ప్రాప్తమవుతాయి; అటువంటి వారి గుణగణాలు పరిశుద్ధమయినవయి, వ్యవహారాలు సక్రమమయినవయి ఉంటాయి; వారిని ప్రతి వ్యవహారంలోనూ నమ్మవచ్చు; వారి ద్వారా ప్రతి వ్యక్తీ మంచినే ఆశించగలడు; వారివల్ల ఏ వ్యక్తికయినా, ఏ జాతికయినా చెడు కలిగే భయముండదు.

అంతేకాక మూలంలోని مَّتَاعًا حَسَنًا **'మతా ఉన్ హసన్'** (ఉత్తమ జీవన సామగ్రి) అనే మాటల్లో మరో కోణముంది; అదీ కనుమరుగు కారాదు. ప్రపంచ జీవన సామగ్రి ఖుర్‌ఆన్ ప్రకారం రెండు విధాలయినది: ఒకటి, దైవానికి విముఖులయిన వారికి, పరీక్షా ఉపద్రవంలో పడ వేసే సామగ్రి. దీనివల్ల మోసపోయి ఇటువంటివారు, ప్రపంచ వ్యామోహంలో, దైవ విస్మరణలో మరింతగా కూరుకుపోతారు. ఇది బయటికి వరప్రసాదమే అయినా వాస్తవానికి వారి విషయంలో దేవుని అభిశాపం, ఆయన విధించే శిక్షకు పైరగాలి వంటిది. దివ్యఖుర్‌ఆన్ దీన్ని "మతా ఉన్ గురూర్" (మోసపుచ్చే జీవన సామగ్రి) అని పేర్కొంటుంది. రెండవది, మనిషిని సౌభాగ్యవంతునిగా చేస్తుంది. తద్వారా అతను శక్తిశాలి అవుతాడు, తన దైవానికి ఇతోధికంగా కృతజ్ఞతలు అర్పించుకుంటాడు. దైవం హక్కుల్ని, ఆయన దాసుల హక్కుల్ని, స్వయంగా తన హక్కుల్నీ అత్యుత్తమ రీతిలో నెరవేరుస్తాడు; దైవం ప్రసాదించిన సాధనాసంపత్తి వల్ల శక్తి గడించి ప్రపంచంలో శుభశ్రేయాల ప్రగతీ వికాసాలకు, కలతలు కల్లోలాల నిర్మూలనకు ఇతోధికంగా ఫలవంతమయిన కృషి సలుపుతాడు. ఖుర్‌ఆన్ పరిభాషలో ఇది 'మతా ఉన్ హసన్', అంటే కేవలం ప్రపంచ సౌలభ్యాల వరకే పరిమితమయ్యే జీవిత సామగ్రి కాదు, పరిణామఫలంగా పరలోక సౌభాగ్యానికీ మార్గమయ్యే సామగ్రి అన్న మాట.

4. అంటే నైతికతలో, సదాచరణలో ఏ వ్యక్తి ఎంతగా పురోగమిస్తాడో అల్లాహ్ అతనికి అంతగానే ఉన్నత స్థానాన్ని ప్రసాదిస్తాడు. దేవుని సన్నిధిలో ఏ వ్యక్తి మంచితనాన్నీ కొట్టిపారేయడం జరగదు. ఆయన దృష్టిలో ఏ విధంగా చెడుగుకు ఏ విలువా లేదో అదే విధంగా మంచికి విలువ కట్టకపోవడమూ జరగదు. ఆయన రాజ్యంలో "మేలు జాతి గుర్రాన్ని కొరడాలతో గాయపరచి, గాడిద మెడలో బంగరు పతకం వేయడం" జరగదు. అక్కడ ఏ వ్యక్తి అయినా తన శీలం, చరిత్రల ద్వారా తన్ను తాను ఏ స్థానానికి యోగ్యునిగా నిరూపించుకుంటాడో అతనికి ఆ స్థానం తప్పక దొరుకుతుంది.

وَمَا مِنْ دَآبَّةٍ فِي الْاَرْضِ اِلَّا عَلَى اللّٰهِ رِزْقُهَا وَيَعْلَمُ مُسْتَقَرَّهَا وَمُسْتَوْدَعَهَا ؕ
كُلٌّ فِيْ كِتٰبٍ مُّبِيْنٍ ۝ وَهُوَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ وَّكَانَ
عَرْشُهٗ عَلَى الْمَآءِ لِيَبْلُوَكُمْ اَيُّكُمْ اَحْسَنُ عَمَلًا ؕ وَلَئِنْ قُلْتَ اِنَّكُمْ مَّبْعُوْثُوْنَ
مِنْۢ بَعْدِ الْمَوْتِ لَيَقُوْلَنَّ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ۝
وَلَئِنْ اَخَّرْنَا عَنْهُمُ الْعَذَابَ اِلٰٓى اُمَّةٍ مَّعْدُوْدَةٍ لَّيَقُوْلُنَّ مَا يَحْبِسُهٗ ؕ
اَلَا يَوْمَ يَاْتِيْهِمْ لَيْسَ مَصْرُوْفًا عَنْهُمْ وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝ ع ۱

భువిలో సంచరించే ఏ ప్రాణి అయినా దాని జీవిక బాధ్యత అల్లాహ్‌పై లేనిది లేనేలేదు; అది ఎక్కడ ఉంటున్నదో, చివరికి అది ఎక్కడ అప్పగించబడనున్నదో ఆయనకు తెలియకుండా లేదు.[6] సర్వం ఒక స్పష్టమయిన పుస్తకంలో గ్రంథస్థమయి ఉంది.

7 – 8 ఆయనే కదా ఆకాశాలనూ భూమినీ ఆరు రోజులలో పుట్టించాడు – అంతకు పూర్వం ఆయన పరిపాలనా పీఠం నీటి మీద ఉండేది[7] – తద్వారా మీలో ఉత్తమ ఆచరణ గలవారెవరో పరిశీలించాలని.[8] ఇప్పుడు, ముహమ్మద్, 'జనులారా, మరణించిన తరువాత మీరు తిరిగి ప్రభవింపబడతార'ని నీవు అన్నావంటే తిరస్కారులు వెంటనే అంటారు, ఇది స్పష్టమయిన మాయాజాలం అని.[9] మేము ఒక ప్రత్యేక వ్యవధి వరకు వారి శిక్షను దాటవేస్తూ ఉంటే, వారు, ఇంతకూ దాన్ని ఆపిపెట్టిందేమిటీ? అని అంటారు. వినండి, ఆ శిక్ష పడే రోజు వచ్చేసిందంటే దాన్ని ఎవరు మళ్లించాలన్నా అది మరలదు; నేడు వారు దేన్ని ఎగతాళి చేస్తున్నారో అదే వచ్చి వారిని చుట్టుముడుతుంది. ع 1

5. మక్కాలో ప్రవక్త మహనీయుల (స) సందేశ ప్రచారం జరుగుతున్నప్పుడు చాలా మంది ఎక్కువగా వ్యతిరేకించకపోయినా ఆ సందేశం పట్ల అయిష్టత కనబరచేవారు. ఆయనంటే దూరంగా తొలగిపోయేవారు, ఆయన మాటను వినేవారే కారు, ఆయన ఎక్కడయినా కూర్చున్నట్లు గమనిస్తే వెనుతిరిగి వెళ్ళిపోయేవారు, ఆయన రావడం చూసుకుని దూరం నుంచే దారి మళ్లించుకునే వారు లేదా ముఖానికి బట్ట చాటుగా వేసుకునేవారు, ఎదురయితే ఆయన తమను సంబోధించి తన సందేశం ఏదయినా వినిపిస్తారేమోనని ముఖం చాటు చేసుకునేవారు. ఇలాంటి వారిని గురించే ఇక్కడ సూచనప్రాయంగా ప్రస్తావించడం జరిగింది – వీరు సత్యాన్ని ఎదుర్కోవడం పట్ల గాభరాపడు తున్నారు, నిప్పు కోడిలా తలదాచుకుని, తాము ముఖం చాటు వేసుకుంటే యదార్థమే మటుమాయమయిందని తలపోస్తు న్నారు. వాస్తవానికి యదార్థం దాని స్థానాన అది భద్రంగానే ఉంది; ఈ అవివేకులు దాన్నుండి తప్పించుకునేందుకు ముఖం త్రిప్పుకున్న వైనాన్ని అది గమనిస్తూనే ఉంది.

6. అంటే ఒక్కొక్క పిట్ట గూడును, ఒక్కొక్క పురుగు బిలాన్నీ ఎరిగినవాడు, దానికి దాని స్థానానే దాని ఉపాధిని అందజేస్తున్న వాడు, ఏ ప్రాణి ఎక్కడ ఉందో, ఎక్కడ తన ప్రాణాన్ని ప్రాణదాతకు అప్పగిస్తుందో అనుక్షణం సమాచారం అందుకుంటున్న వాడు– ఇలాంటి జ్ఞాన సంపన్నుడయిన దైవం పట్ల మీరు ఇలా అనుకోవడం ఎంత అవివేకం! ఈ విధంగా ముఖం చాటు

وَلَئِنْ اَذَقْنَا الْاِنْسَانَ مِنَّا رَحْمَةً ثُمَّ نَزَعْنٰهَا مِنْهُ اِنَّهٗ لَيَئُوْسٌ كَفُوْرٌ ۝ وَلَئِنْ
اَذَقْنٰهُ نَعْمَآءَ بَعْدَ ضَرَّآءَ مَسَّتْهُ لَيَقُوْلَنَّ ذَهَبَ السَّيِّاٰتُ عَنِّيْ ؕ اِنَّهٗ لَفَرِحٌ فَخُوْرٌ ۝

9 - 11 మేము ఎప్పుడయినా మానవుణ్ణి మా కారుణ్యంతో అలరించి తరువాత దానికి దూరం చేసినట్లయితే అతడు నిరాశ చెందుతాడు, కృతఘ్నతకు పాల్పడతాడు. అలాగే అతనికి ముప్పు మూడిన తరువాత మేము వరప్రసాదాన్ని రుచి చూపించినట్లయితే, నా దారిద్ర్యమంతా తొలిగిపోయిందని చాటి, సంబరంతో ఉబ్బితబ్బిబ్బయిపోతాడు, నిక్కుచూపుతాడు.[10]

వేసుకుని, చెవుల్లో వ్రేళ్ళు దోపుకుని, కళ్ళపై తెర కప్పుకుని మీరు ఆయన పట్టు నుండి తప్పించుకోవాలని అనుకుంటున్నారు, ఎంత అవివేకులు! సత్యసందేశదాత నుండి మీరు ముఖం మరల్చుకున్నా దాని ప్రయోజనం? మీరు దైవానికీ మరుగయిపోయారా? ఒక వ్యక్తి మీకు సత్యం గురించి ఎరుకపరచాలని యత్నిస్తున్నాడు, మీరేమో అతని మాట ఏదీ మీ చెవులకు సోక కూడదని ప్రయత్నిస్తున్నారు, ఇదంతా దైవం చూడటం లేదా?

7. ఇదొక అవాంతర వాక్యం. బహుశా జనం వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. ఆ ప్రశ్న, పూర్వం భూమ్యాకాశాలు లేకపోతే, తరువాతనే సృష్టించబడితే అంతకు ముందు ఏముండేది? అన్నది. ఈ ప్రశ్నను ఉటంకించకుండా దానికి ఈ క్లుప్తమయిన వాక్యం ద్వారా అంతకు ముందు నీరుండేదని జవాబు చెప్పడం జరిగింది. ఇక్కడ నీరు అంటే ఉద్దేశ్యమేమిటో మేము చెప్పలేము. మనం నీరుగా ఎరిగిన ఈ నీరేనా లేదా నీటి రూపం ధరించకముందు భౌతిక పదార్థం (Matter) ఉన్న ద్రవ (Fluid) రూపమా? నీరు అనే పదాన్ని కేవలం ఆకారాన్ని సూచించడానికి వృత్యర్థంలో ప్రయోగించడం జరిగిందా? చెప్పలేము. పోతే దేవుని అధికారాసనం పూర్వం నీటి మీద ఉండేది అన్నదానికి భావం మాకు బోధపడిన మేరకు, దేవుని సామ్రాజ్యం అంతటా తొలుత నీరే ఉండి ఉంటుంది.

8. ఇలా సెలవిచ్చిన దానికి భావం, అల్లాహ్ భూమ్యాకాశాలను సృష్టించింది, మిమ్మల్ని (అంటే మానవుల్ని) సృష్టించే ఉద్దేశ్యంతోనే; మిమ్మల్ని సృష్టించింది, మీ మీద నైతిక బాధ్యత మోపి, మీకు ప్రాతినిధ్య (ఖిలాఫత్) అధికారాలు అప్పజెప్పాలని, ఆ తరువాత ఈ అధికారాలను, ఈ నైతిక బాధ్యతా భారాన్ని మీలో ఎవరు ఏ విధంగా నిర్వర్తిస్తారో చూడాలని మాత్రమే. ఈ సృష్టి క్రియకు ప్రాతిపదికగా ఈ ఉద్దేశ్యం లేకపోతే, సృష్టి క్రియ అంతా ఒక అర్థవిహీనమయిన ఆట అయ్యేది. మనిషికి అధికారాలు అప్పజెప్పినప్పటికీ పరీక్షించడం, లెక్క అడగటం, ప్రశ్నించడం, బహుమానం ఇవ్వడం, శిక్షించడం అనే విషయాలే లేకపోతే, ఈ 'ఉనికి హంగామా' అంతా వ్యర్థకార్యం తప్ప మరేమీ కాకపోయేది. మనిషి నైతిక బాధ్యత కలిగి ఉన్నప్పటికీ అతను ఎటువంటి పరిణామం లేకుండా ఇట్టే మరణించి మట్టిలో కలసిపోవడమే జరగవలసి ఉంటే ఇదంతా అవసరమే ఉండేది కాదని చెప్పవలసి వస్తుంది.

9. అంటే ఈ అవివేకులు, విశ్వ వ్యవస్థను ఒక చిలిపి పిల్లవాని ఇసుక గూడు అని, తాము అతని మనో ఉల్లాసానికి ఆట వస్తువులమని భావిస్తున్నారు. ఈ అవివేకపు భావనలో మైమరచిపోయారు. నీవు వీరికి, ఈ జీవన కర్మాగారపు గంభీర ఉద్దేశ్యాన్ని గురించి, స్వయంగా వారి ఉనికికి గల సమంజసమయిన లక్ష్యం, ధ్యేయం గురించి తెలిపితే పగలబడి నవ్వుతారు, ఈ మనిషయితే మంత్రాల్లాంటి మాటలు అల్లుతున్నాడు అని నిన్ను ఎత్తి పొడుస్తారు.

10. ఇదీ మానవుని పోకిరితనం, స్థూల దృష్టి, చింతనా రాహిత్యాల స్థితి. దీని అనుభవం జీవితంలో ఎల్లవేళలా కలుగుతూ ఉంటుంది. సాధారణంగా ఎవరయినా ఆత్మపరిశీలన చేసుకుని తమలోనూ దీన్ని దర్శించుకోవచ్చు. నేడు సుసంపన్నులయి, బలశాలులయినందుకు విర్రవీగుతున్నారు, గర్వపడుతున్నారు. "శ్రావణ మాసపు అంధునిలా వారికి ఎల్లెడలా పచ్చ పచ్చగానే కానవస్తోంది," ఈ వసంతానికి గ్రీష్మం కూడా సోకుతుందన్న ఆలోచన కూడా వీరికి కలగటం లేదు. రేపటికి ఏదయినా ఆపద చక్రంలో చిక్కుకుంటే అల్లల్లాడుతారు, మూర్తీభవించిన నిరాశానిస్పృహలయిపోతారు. మరీ విలవిల్లాడితే దైవాన్ని ఆడిపోసుకుంటారు, ఆయన దైవత్వాన్ని ఎత్తిపొడిచి తమ అక్కసు

إِلَّا الَّذِينَ صَبَرُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ۙ أُولَٰئِكَ لَهُم مَّغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ﴿١١﴾ فَلَعَلَّكَ
تَارِكٌ بَعْضَ مَا يُوحَىٰ إِلَيْكَ وَضَائِقٌ بِهِ صَدْرُكَ أَن يَقُولُوا لَوْلَا أُنزِلَ عَلَيْهِ
كَنزٌ أَوْ جَاءَ مَعَهُ مَلَكٌ ۚ إِنَّمَا أَنتَ نَذِيرٌ ۚ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ وَكِيلٌ ﴿١٢﴾

ఈ లోపం లేనివారు కేవలం సహనం వహించేవారు,[11] సద్వర్తనులయినవారే; వీరికే క్షమాభిక్ష దొరకనుంది, మహా ప్రతిఫలమూ లభించనుంది.[12]

12 అయితే ప్రవక్తా, నీకు వహీ చేసిన విషయాల్లో దేన్నయినా (అందజేయకుండా)నీవు వదలివేయడం జరగరాదు; ఇంకా "ఈ వ్యక్తి కొరకు ఏదయినా నిధి ఎందుకు దిగిరావటం లేదు" అనీ, లేదా "ఇతని వెంట దైవదూత ఎవరయినా ఎందుకు రాలేదు" అనీ వారంటారని నీవు మనసు చిన్నబుచ్చుకోరాదు. నీవు వాస్తవంగా కేవలం హెచ్చరించేవాడివి. ఆపైన ప్రతిదానికీ బాధ్యుడయినవాడు అల్లాహ్ మాత్రమే.[13]

వెళ్ళగక్కుకుంటారు. ఆ తరువాత దుర్దినాలు దాటిపోయి, మంచి రోజులు రాగానే తిరిగి అదే నిక్కబొడుచుకోవడం, అవే ప్రగల్భాలు, భోగభాగ్యాల మైకంలో అవే మత్తుగొన్న రీతులు మళ్ళీ ప్రారంభం అవుతాయి.

మానవుని ఈ నీచగుణాన్ని ఇక్కడ ప్రస్తావించడం దేనికీ? దీని ఉద్దేశ్యం, అతి సూక్ష్మమయిన రూపంలో జనుల్ని ఇలా హెచ్చరించడం: నేడు ప్రశాంత వాతావరణంలో మా ప్రవక్త మిమ్మల్ని జాగరూకపరుస్తున్నాడు, మీరు దేవుని అవిధేయతలకే పాల్పడుతూ ఉంటే మీపై శిక్ష వచ్చిపడుతుందని. కాని మీరు అతని మాట విని పగలబడి నవ్వుతున్నారు, 'పిచ్చోడా, నీవు చూడటం లేదా, మాపై భోగభాగ్యాల వర్షం కురుస్తోంది, అన్నివైపులా మా పెద్దరికపు జెండా ఎగురుతోంది, అలాంటప్పుడు పట్టపగలే ఏదయినా భయంకరమయిన కలగన్నావా? మాపై ఏదో శిక్ష విరుచుకుపడబోతుందని అంటున్నావు?' అంటూ అతని మాటను కొట్టిపారేస్తున్నారు. వాస్తవానికి ప్రవక్త హితోపదేశానికి బదులుగా మీ ఈ నవ్వులాట మీ నీచ గుణానికి ఒక నీచతర మయిన ప్రదర్శన. దేవుడయితే మీ మార్గవిహీనతల్ని, మీ దౌష్ట్యాలను గమనించినప్పటికీ కేవలం తన దయ, కరుణల వల్ల మిమ్మల్ని శిక్షించడంలో జాప్యం చూపుతున్నాడు, మిమ్మల్ని మీరు చక్కదిద్దుకోవాలని అవకాశమిస్తున్నాడు. కాని ఈ గడువు కాలంలో మీరు ఊహా లోకాల్లో విహరిస్తున్నారు. మీ కలిమి ఎంతటి గట్టి పునాదులపై నిలిచి ఉందో అని, మీ ఈ ఉద్యానవనం నిత్య వసంతంతో ఎలా కళకళలాడుతుందో అని, దీనికి గ్రీష్మం వచ్చే ప్రమాదమే లేదని ఆలోచించుకుంటూ సంబరపడుతున్నారు.

11. ఇక్కడ సహనం **صبر సబ్ర్** అన్న పదానికి మరో భావం వెలుగులోకి వస్తోంది. ఇక్కడ సహనం అన్నది పైన ప్రస్తావించిన తుంటరితనానికి వ్యతిరేక పదం. కాలంతోపాటు మారుతున్న పరిస్థితుల్లో తన బుద్ధి సంతులనాన్ని నిలబెట్టుకున్న వ్యక్తి సహన శీలుడు – ఇంకా ప్రతి కాలభ్రమణానికి ప్రభావితుడయి తన నైజాన్ని మార్చుకుంటూ పోనివాడు, ఒక సమంజసమయిన, సరయిన వైఖరి మీద అన్ని పరిస్థితుల్లోనూ నిలకడ కనబరిచేవాడు. పరిస్థితులు అనుకూలించి సిరిసంపదలు, అధికారం, పేరు ప్రతిష్ఠలు వరించి ఆకాశాల నెక్కిపోతున్నప్పుడు పెద్దరికపు మత్తులో వళ్ళుమరచి ప్రవర్తించనివాడు. మరెప్పుడయినా కష్టాలు, విపత్తులు వచ్చి పిండి పిండి చేసివేసినా తనలోని మానవతా మకరందాన్ని పోగొట్టుకోనివాడు. దేవుని పరీక్ష వరప్రసాదాల రూపంలో వచ్చినా, విపత్తుల రూపంలో వచ్చినా ఉభయ సందర్భాలలోనూ అతని సహనశీలత స్థానం తప్పదు; నిండు కుండలా తొణక్కుండా బెణక్కుండా మెలిగేవాడు.

12. అంటే అల్లాహ్ ఇలాంటి వారి తప్పులూ మన్నిస్తాడు, వారి మంచి పనులకు ప్రతిఫలమూ ఇస్తాడు.

13. ఈ దైవ వచనాన్ని అర్థంచేసుకునేందుకు ఇది సెలవిచ్చిన

أَمْ يَقُولُونَ افْتَرَاهُ ۖ قُلْ فَأْتُوا بِعَشْرِ سُوَرٍ مِّثْلِهِ مُفْتَرَيَاتٍ وَّادْعُوا
مَنِ اسْتَطَعْتُم مِّن دُونِ اللَّهِ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٣﴾ فَإِلَّمْ يَسْتَجِيبُوا لَكُمْ
فَاعْلَمُوا أَنَّمَا أُنزِلَ بِعِلْمِ اللَّهِ وَأَن لَّا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَهَلْ أَنتُم مُّسْلِمُونَ ﴿١٤﴾

13 – 14 ప్రవక్త స్వయంగా ఈ గ్రంథం రచించాడని ఈ జనం అంటున్నారా? వారికి చెప్పు, "సరే ఇదే నిజమయితే దీనిలాగే రచించిన పది సూరాలు మీరు కూర్చి తీసుకురండి. అల్లాహ్ తప్ప ఎవరెవరు (మీ ఆరాధ్యులుగా) ఉన్నారో (వారిని ఆరాధ్యులని భావించడంలో) మీరు సత్యవంతులే అయితే, వారినీ సహాయానికి పిలుచుకోగలిగితే పిలుచుకోండి. ఇక (మీ ఆరాధ్యులయిన) వారు మీ సహాయానికి రాకపోతే తెలుసుకోండి, ఇది అల్లాహ్ జ్ఞానంతో అవతరించిందని, అల్లాహ్ తప్ప మరే నిజమయిన ఆరాధ్యుడూ లేడని. మరయితే మీరు (ఈ సత్య విషయం సమక్షంలో) విధేయతగా తలవంచుతున్నారా?"[14]

పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకోవాలి. మక్కా ఒక విశేష తెగకు కేంద్ర స్థానం. అరేబియా అంతటిపైనా అది, తన మతపరమయిన అధికారం, సంపద, వాణిజ్యం, రాజకీయ దర్పం రీత్యా ఆధిక్యతగల తెగ. దాని ప్రజలు తమ కీర్తి శిఖరాలనెక్కి ఠీవి ప్రదర్శిస్తున్న కాలంలో ఆ నగరంలోని ఒక వ్యక్తి లేచి బహిరంగంగా ప్రకటిస్తున్నాడు, 'మీరు నాయకత్వం వహిస్తున్న మతం ఆసాంతం అపమార్గం, మీ ఆధిపత్యంలోని నాగరిక వ్యవస్థ సమూలంగా క్రుళ్ళిపోయిన వ్యవస్థ. దేవుని ఆగ్రహం, శిక్ష మీ మీద విరుచుకుపడటానికి రెక్కలు విప్పింది. దాన్ని తప్పించు కోవడానికి, నేను దైవం పక్షాన మీ ముందుంచుతున్న సత్యధర్మాన్ని, శిష్ట వ్యవస్థను స్వీకరించడం తప్ప మీకు మరో మార్గంలేదు.' ఈ వ్యక్తిని దైవం నియమించాడని జనసామాన్యం నమ్మడానికి అతనికి తోడుగా అతని పరిశుద్ధ చరిత్ర, సహేతుక బోధనలు తప్ప మరే అసాధారణ విషయమూ లేదు. చుట్టుపట్ల నున్న పరిస్థితుల్లోనూ మతం, నైతికత, నాగరికతల రీత్యా చాలా లోతయిన, మౌలికమయిన చెడుగులు చోటుచేసుకున్నాయి తప్ప దేవుని ఆగ్రహం అవతరిస్తుందనడానికి మరో సూచన ఏదీ బాహ్యంలో కానరావడం లేదు. దీనికి ప్రతిగా పైకి కనిపించే సూచనలన్నింటి ప్రకారం వారి మీద దేవుని (వారి నమ్మకం ప్రకారం దేవతల) అనుగ్రహమే మెండుగా ఉంది, వారు చేస్తున్న దంతా సవ్యంగానే ఉన్నట్లు అనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితిలో ఆ మాటలకు ఫలితం ఒక్కటే, ఆ ఒక్క ఫలితం తప్ప మరొకటి సాధ్యం కూడా కాదు, కొందరు అత్యంత సద్బుద్ధిగలవారు, యదార్థాన్ని గ్రహించగలవారు తప్ప ఆ పురజనులంతా అతని వెంటబడతారు. ఒకడు దౌర్జన్యంతో, హింసతో అతణ్ణి అణచి వెయ్యాలని చూస్తాడు; మరొకడు అపనిందలు మోపి, హేయమయిన అభ్యంతరాలు లేవనెత్తి అతని మాట చెల్లకుండా యత్నిస్తాడు; ఒకడు దురభిమానపూర్వకమయిన నిర్లక్ష్యంతో ధైర్యాన్ని సడలగొట్టజూస్తాడు; మరొకడు అవహేళన చేసి, పోకిరి కేకలువేసి, వ్యంగ్యోక్తులు విసిరి, అపహసించి అతని మాటల్ని ఇట్టే కొట్టిపారేస్తాడు. ఇలా ఈ సందేశానికి సంవత్సరాల తరబడి లభించిన ఈ స్వాగతం ఎంత హృదయభంజకమో, నిరాశాజనకమో తెలుస్తూనే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దైవం తన ప్రవక్తకు ధైర్యం కూడగట్టడానికి ఇలా హితవు గరపుతున్నాడు: పరిస్థితులు సానుకూలంగా ఉంటే ఉబ్బితబ్బిబ్బవడం, పరిస్థితులు ప్రతికూలమయితే నిస్పృహకులోనవడం అల్పులయిన వారి నైజం. రుజువర్తనుడయి, రుజుమార్గాన స్థిరచిత్తంతో, సాహసంతో ముందుకు సాగే వ్యక్తి మా దృష్టిలో విలువయిన మనిషి. అందువల్ల దురభిమానంతో, నిర్లక్ష్యంతో, అవహేళన, అపహాస్యాలతో, మూర్ఖత్వపు ఆక్షేపణలతో నిన్ను వ్యతిరేకించడం వల్ల నీ పాద స్థయిర్యంలో ఏ మాత్రం తొట్రుపాటు రాకూడదు. వహీ ద్వారా నీకు ఆవిష్కృతమయిన సత్యతను వ్యక్తపరచడంలోనూ, ప్రకటించడంలోనూ, దాని సందేశాన్ని అందజేయడంలోనూ ఎంతమాత్రం జంకు

مَنْ كَانَ يُرِيْدُ الْحَيٰوةَ الدُّنْيَا وَ زِيْنَتَهَا نُوَفِّ اِلَيْهِمْ اَعْمَالَهُمْ
فِيْهَا وَهُمْ فِيْهَا لَا يُبْخَسُوْنَ ۝١٥ اُولٰٓئِكَ الَّذِيْنَ لَيْسَ لَهُمْ فِي الْاٰخِرَةِ
اِلَّا النَّارُ ۖ وَحَبِطَ مَا صَنَعُوْا فِيْهَا وَبٰطِلٌ مَّا كَانُوْا يَعْمَلُوْنَ ۝١٦

15 - 16 ఎవరయితే కేవలం ఈ ప్రపంచ జీవితాన్నీ దాని శోభలనే కోరుకుంటారో[15] వారి కార్యకలాపాల పూర్తి ప్రతిఫలాన్ని మేము వారికి ఇక్కడే ఇచ్చివేస్తాము. వారికి అందులో ఏ విధమయిన కొరత జరగదు. కాని పరలోకంలో ఇలాంటి వారికి నిప్పు మంట తప్ప ఏమీ మిగులదు.[16] (అక్కడ తెలిసిపోతుంది:) ప్రపంచంలో వారు నిర్మించుకున్నదంతా మట్టిపాలయిపోయిందని, ఇక వారు చేసుకున్నదంతా కేవలం మిథ్య అని.

పనికిరాదు. ఫలానా విషయం ఎలా చెప్పాలి, జనం వింటూనే పరిహసిస్తారే; ఫలానా యదార్థం ఎలా వ్యక్తం చేయాలి, దాన్ని వినడానికి కూడా ఎవ్వడూ సిద్ధంగా లేరే అనే ఆలోచన కూడా నీ మనస్సులో రాకూడదు. ఎవరు నమ్మినా నమ్మకపోయినా నీవు సత్యమని భావించినదాన్ని ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా, నిర్భయంగా ప్రకటించు, ఆపైన వ్యవహారాలు చక్క బరచడం అల్లాహ్ బాధ్యత.

14. ఇక్కడ ఒకే ఆధారం ద్వారా ఖుర్‌ఆన్ దైవ వచనమనే నిరూపణతోపాటు దేవుని ఏకత్వపు నిరూపణ కూడా పొందు పరచడం జరిగింది. ఆ ఆధారంలోని అంశాలు క్లుప్తంగా ఇవి:

1) మీ దృష్టిలో ఇది మానవ వచనమయితే ఇలాంటి వచనం చెప్పడం ఏ మానవునికయినా సాధ్యం కావాలి. అందువల్ల, నేనే స్వయంగా దీన్ని రచించానని మీ వాదనయితే మీరు ఇలాంటి పుస్తకాన్నొకదాన్ని రచించి చూపండి, అప్పుడే మీ వాదన సరయినదవుతుంది. కాని మాటిమాటికీ ఛాలెంజి చేసినా మీరంతా కలసి కూడా ఇలాంటి దృష్టాంతం ఒకటి ముందుంచ లేకపోతే నేను ఈ గ్రంథ రచయితను కాను, ఇది అల్లాహ్ జ్ఞానం ఆధారంగా అవతరించింది అనే నా వాదనే సరయినది.

2) ఈ గ్రంథంలో మీ ఆరాధ్యుల్ని సయితం బహిరంగంగా వ్యతిరేకించడం జరిగింది. వీటికి దైవత్వంలో ఏ మాత్రం భాగస్వామ్యం లేదు, అందువల్ల వీటి ఆరాధనను వదలివేయండి అని అతి స్పష్టంగా చెప్పడం జరిగింది. మీ ఆరాధ్యులు కూడా (వాటిలో ఏదయినా శక్తి అంటూ ఉంటే) నా వాదనను అబద్ధమని నిరూపించడంలో, ఈ గ్రంథానికి మరో దృష్టాంతం తెచ్చిపెట్టడంలో మీకు సహకరించవలసింది. కాని ఈ నిర్ణయాత్మకమయిన ఘడియలోనూ అవి మీకు ఎలాంటి సహాయం అందజేయకపోతే, ఇలాంటి గ్రంథానికి మారుగా మరో గ్రంథం తయారు చేయడానికి మీలో వారు ఎలాంటి శక్తినీ ఊపిరి పోయలేకపోతే మీరు అనవసరంగానే వాటిని ఆరాధ్యులు చేసుకున్నారన్నది స్పష్టంగా తేలిపోతుంది. దైవాలయ్యే అర్హత ఉండటానికి నిజానికి వాటిలో ఎలాంటి శక్తీ లేదు, దైవత్వపు ఏ ఛాయా లేదు.

ఈ ఆయత్ ద్వారా మరో విషయం కూడా ద్యోతకమవుతోంది. ఈ సూరా అవతరణాక్రమం రీత్యా యూనుస్ సూరాకు పూర్వం అవతరించింది. పది సూరాలు రచించి తీసుకురమ్మన్న ఛాలెంజి ఈ సూరాలో చేయడం జరిగింది. దీనికి వారు (మక్కావాసులు) సమాధానం చెప్పలేకపోయేసరికి యూనుస్ సూరాలో, సరే పోనివ్వండి ఒక్క సూరానయినా దీనిలాంటిది రచించి తీసుకు రండి అనడం జరిగింది. (యూనుస్ :38, పాద సూచిక 46)

15. ఈ వచన క్రమంలో ఈ మాట చెప్పడానికి ఒక ఔచిత్యం ఉంది. ఖుర్‌ఆన్ సందేశాన్ని తిరస్కరించిన వారు, ఆ కాలంలో నయినా ఈ కాలంలోనయినా, ఎవరి మనోమస్తిష్కాల మీద ప్రపంచ వ్యామోహం అలముకున్నదో వారే. దైవ సందేశాన్ని నిరాకరించడానికి వారు లేవనెత్తే వాదనల పిల్లిమొగ్గలు అసలు విషయాలు కావు. వారి తిరస్కారానికి అసలు మూలకారణ

أَفَمَنْ كَانَ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّهِ وَيَتْلُوهُ شَاهِدٌ مِّنْهُ وَمِن قَبْلِهِ كِتَابُ مُوسَىٰ
إِمَامًا وَرَحْمَةً ۚ أُولَٰئِكَ يُؤْمِنُونَ بِهِ ۚ وَمَن يَكْفُرْ بِهِ مِنَ الْأَحْزَابِ فَالنَّارُ مَوْعِدُهُ ۚ
فَلَا تَكُ فِي مِرْيَةٍ مِّنْهُ ۚ إِنَّهُ الْحَقُّ مِن رَّبِّكَ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ﴿١٧﴾

17 మరయితే తన ప్రభువు పక్షాన ఒక స్పష్టమయిన నిరూపణ[17] పొందిన వ్యక్తి, పైగా (అతని నిరూపణను సమర్థిస్తూ) ఒక సాక్ష్యం కూడా ప్రభువు వద్ద నుండి వచ్చేసి ఉండగా[18] ఇంకా, ముందుగానే వచ్చేసిన మూసా గ్రంథం కూడా మార్గదర్శకంగా, కారుణ్యంగా ఉన్నప్పుడు (అతను కూడా ప్రపంచ వ్యామోహపరుల్లా దీన్ని తిరస్కరించగలడా?) ఇలాంటి వారయితే దీన్ని విశ్వసించేతీరుతారు.[19] మానవ వర్గాల్లో ఎవరయితే దీన్ని తిరస్కరిస్తారో వారి కొరకు వాగ్దానం చేయబడిన స్థలమయితే నరకం. కనుక ప్రవక్తా, నీవు దీని విషయంలో ఎలాంటి శంకకు లోనవరాదు, ఇది సత్యం, నీ ప్రభువు వద్ద నుండి వచ్చింది, కాని చాలా మంది నమ్మరు.

మయిన ప్రధాన విషయం వేరు. అది, ప్రపంచం, దాని భౌతిక ప్రయోజనాలను మించి ఏ వస్తువూ విలువయినది కాదనీ, ఈ ప్రయోజనాల ద్వారా లాభమొందడానికి వారికి పూర్తి స్వేచ్ఛ అవసరం అనీ వారి అంతర్యాలు చేసుకున్న నిర్ణయం.

16. అంటే కేవలం ప్రపంచం, దాని ప్రయోజనాలు దృష్టిలో ఉన్న వ్యక్తి తన ప్రపంచాన్ని బాగుపరచుకోవడానికి ఏ విధ మయిన కృషి ఇక్కడ చేస్తాడో అలాంటి ప్రతిఫలమే అతనికి ఇక్కడ లభిస్తుంది. కాని పరలోకం అతని దృష్టిలోనే లేనప్పుడు, దానికి అతను చేసే ప్రయత్నము ఏదీ లేనప్పుడు, అతని ప్రపంచ వ్యామోహపు కృషి ఫలితాల పరంపరను పరలోకం వరకు పొడగింపబడటానికి ఏ కారణమూ లేదు. మనిషి పరలోకంలో ప్రయోజనకరమయ్యే పనులలో కృషి చేసినప్పుడు మాత్రమే అక్కడ ప్రతిఫలం పొందే అవకాశం సాధ్యమవుతుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి తాను నివసించడానికి ఒక వైభవోపేతమయిన భవంతి కావాలని కోరుకుంటే, భవనాలు నిర్మించడానికి అవసరమయ్యే పద్ధతులను అనుసరిస్తాడు. అప్పుడు ఒక గొప్ప భవనం తప్పక తయారవుతుంది. ఆ నిర్మించే వాడు ఒక దైవ తిరస్కారి అయినందువల్ల ఏ ఇటుక కూడా అమరడానికి నిరాకరించదు. కాని ఈ వ్యక్తి మృత్యువు ఆసన్నమయినప్పుడు, తన ఈ భవంతిని, దాని సమస్త సామగ్రిని చివరి శ్వాసతో పాటు ప్రపంచంలో వదలివేయవలసి ఉంటుంది. దాని ఏ ఒక్క వస్తువునూ అతను తనతోపాటు మరో ప్రపంచంలోకి తీసుకువెళ్ళలేడు. ఒకవేళ పరలోకంలో భవంతి నిర్మించుకోవడానికి అతను ఏమీ చేయలేకపోతే ఇక్కడ నిర్మించుకున్న మహలు అతనితోపాటు అక్కడికీ చేరడానికి సహేతుకమయిన కారణం ఏదీలేదు. అతను అక్కడ ఒక మహలు కావాలనుకుంటే ఒకటే మార్గం, దైవ నియమానుసారం పరలోకంలో మహలు నిర్మాణానికి అవసరమయ్యే పనులకే తన ప్రపంచ కృషిని అతను కేంద్రీకృతం చేయవలసి ఉంటుంది.

పోతే, ఒక ప్రశ్న. ఈ నిదర్శనం వల్ల, ఆ వ్యక్తికి పరలోకంలో భవంతి ఏదీ దొరకరాదని మాత్రమే తేలుతుంది. కాని అతనికి మహలుకు బదులు అక్కడ నరకాగ్ని ప్రాప్తమవడం ఏమిటీ? దానికి సమాధానం ఇది: (ఇది విభిన్న సందర్భాలలో స్వయంగా ఖుర్‌ఆన్ ఇచ్చిన సమాధానమే) ఏ వ్యక్తి పరలోకాన్ని ఉపేక్షించి కేవలం ప్రపంచం కొరకు మాత్రమే ప్రయత్నాలు చేస్తాడో అతను అవలంబించే విధానాలు పరలోకంలో సహజంగా, తప్పనిసరిగా, మహలుకు బదులు అగ్నిగుండం తయారుచేసేవే కాగలవు. (యూనుస్: పాద సూచిక 12 చూడండి)

17. అంటే, ఈ ప్రపంచానికి కర్త, స్వామి, పోషకుడు, పరిపాలకుడు, శాసకుడు అయినవాడు ఒక్క దేవుడు మాత్రమే అనే విషయానికి స్వయంగా తన ఉనికిలోను, భూమీ ఆకాశాల నిర్మాణంలోనూ, విశ్వ పరిపాలనా వ్యవస్థలోనూ అతి స్పష్ట

وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا ؕ اُولٰٓئِكَ يُعْرَضُوْنَ عَلٰى رَبِّهِمْ وَيَقُوْلُ الْاَشْهَادُ
هٰٓؤُلَآءِ الَّذِيْنَ كَذَبُوْا عَلٰى رَبِّهِمْ ۚ اَلَا لَعْنَةُ اللّٰهِ عَلَى الظّٰلِمِيْنَ ۙ﴿۱۸﴾ الَّذِيْنَ
يَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ؕ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ كٰفِرُوْنَ ﴿۱۹﴾ اُولٰٓئِكَ
لَمْ يَكُوْنُوْا مُعْجِزِيْنَ فِى الْاَرْضِ وَمَا كَانَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ اَوْلِيَآءَ ؕ
يُضٰعَفُ لَهُمُ الْعَذَابُ ؕ مَا كَانُوْا يَسْتَطِيْعُوْنَ السَّمْعَ وَمَا كَانُوْا يُبْصِرُوْنَ ﴿۲۰﴾

18 – 24 అల్లాహ్ పట్ల అబద్ధాన్ని కల్పించేవానికన్నా అత్యాచారి మరెవడు కాగలడు?[20] ఇలాంటి వారు తమ ప్రభువు సన్నిధిలో హాజరవుతారు, తమ ప్రభువు పట్ల అబద్ధాన్ని కల్పించిన వారు వీరే అని సాక్షులు సాక్ష్యం పలుకుతారు. వినండి, అత్యాచారుల మీద దేవుని అభిశాపం పడుతుంది,[21] ఈ దుర్మార్గులు[22] దైవమార్గాన్ని అనుసరించకుండా జనుల్ని వారిస్తారు, దైవ మార్గాన్ని వక్రీకరించ పూనుకున్నారు,[23] పరలోకాన్ని తిరస్కరిస్తారు – వారు[24] భువిలో అల్లాహ్‌ను వివశుణ్ణి చేయగలవారు కారు. అల్లాహ్‌కు ప్రతిగా వారిని బలపరిచేవాడు కూడా ఎవడూ లేకపోయాడు. వారికి ఇక ద్విగుణీకృత శిక్షపడుతుంది.[25] వారు ఎవరి మాటనూ వినేవారు కారు, వారికి స్వయంగానూ ఏదయినా తట్టేదికాదు.

మయిన నిరూపణలను కానగలిగిన వ్యక్తి అని అర్థం. ఈ నిరూపణల్ని చూసి, ఈ జీవితానికి తదుపరి మరో జీవితం తప్పక నెలకొనాలని, ఆ జీవితంలో మానవుడు తన దైవానికి తన ఆచరణల లెక్క చూపడం అవసరమని, తన ఆచరణలకు సద్ఫలితమో దుష్ఫలితమో పొందడం కూడా అవసరమని అతని ఆంతర్యం ముందు నుంచే సాక్ష్యమిస్తూ ఉన్నటువంటి వ్యక్తి అన్నమాట.

18. అంటే ఖుర్‌ఆన్; అది వచ్చి మానవుని ఈ సహజమయిన, సమంజసమయిన సాక్ష్యాన్ని సమర్థించింది; విశ్వంలోను, స్వయంగా తనలోనూ మనిషి కనుగొన్న నిదర్శనాలు ఏ విషయాన్ని సూచిస్తున్నాయో నిజానికి అదే యదార్థం అని తెలిపింది.

19. వచనక్రమాన్ని బట్టి ఈ ఆయత్‌కు భావం ఏమిటంటే: ప్రాపంచిక జీవితపు బాహ్యకోణాలను, దాని సొగసుల్ని చూసి వాటి వ్యామోహంలో పడిపోయినవారయితే ఖుర్‌ఆన్ సందేశాన్ని తిరస్కరించడం సులువే. కాని, తన వ్యక్తిత్వంలోను, విశ్వ వ్యవస్థలోను ముందు నుంచే దేవుని ఏకత్వం, పరలోకాలకు సంబంధించిన స్పష్టమయిన నిరూపణలు చూసిన వ్యక్తి, తన లోనూ తనకు బయటనూ తాను పరిశీలించిన నిరూపణలనే, సరిగ్గా వాటినే ఖుర్‌ఆన్ వచ్చి బలపరచినప్పుడు, పైగా ఖుర్‌ఆన్‌కు ముందు వచ్చిన దైవగ్రంథంలోనూ దానికి సమర్థన ప్రాప్తమయినప్పుడు, అతను ఇంతటి బలవత్తర సాక్ష్యాల పట్ల కళ్ళు మూసుకుని ఈ తిరస్కారులకు తోడుగా నిలువడం ఎలా సాధ్యం? అన్నది. దీనివల్ల స్పష్టంగా తెలిసేదేమిటంటే, ప్రవక్త మహనీయులు (స) ఖుర్‌ఆన్ అవతరణకు పూర్వమే అగోచర విషయాల పట్ల విశ్వాసం కలిగి ఉండే దశను దాటి పోయారు. అన్‌ఆమ్ సూరాలో మహనీయ ఇబ్రాహీమ్ (అ)ను గురించి, ఆయన ప్రవక్త కాకమునుపే విశ్వ నిదర్శనాల పరిశీలన ద్వారా దేవుని ఏకత్వ జ్ఞానం పొందారని ఉంది. అదే విధంగా ప్రవక్త మహనీయులు (స) కూడా పరిశీలన, చింతనల ద్వారా ఈ యదార్థాన్ని గ్రహించారని ఈ ఆయత్ తెలుపుతోంది; ఆ తరువాత ఖుర్‌ఆన్ వచ్చి దాన్నీ ధ్రువీకరించింది, ధ్రువపరచింది. ఇంకా ఆయనకు నేరుగా ఈ యదార్థానికి సంబంధించిన జ్ఞానాన్నీ ప్రసాదించడం జరిగింది.

20. అంటే దైవత్వంలో, దాస్యం చేయించుకునే అర్హతలో

أُولَٰئِكَ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٢١﴾ لَا جَرَمَ
أَنَّهُمْ فِي الْآخِرَةِ هُمُ الْأَخْسَرُونَ ﴿٢٢﴾ إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَ
أَخْبَتُوا إِلَىٰ رَبِّهِمْ أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٣﴾ مَثَلُ الْفَرِيقَيْنِ
كَالْأَعْمَىٰ وَالْأَصَمِّ وَالْبَصِيرِ وَالسَّمِيعِ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا أَفَلَا تَذَكَّرُونَ ﴿٢٤﴾ ع ٢

వారు తమ్ముతాము నష్టంలో పడవేసుకున్న జనం. వారు కల్పనతో నిర్మించుకున్నదంతా వారి నుండి తప్పుకుపోయింది.[26] పరలోకంలో అందరికన్నా అధికంగా నష్టానికి గురయ్యేవారు వీరే కావడం అనివార్యం. పోతే ఎవరయితే విశ్వసించారో, మరెవరయితే సత్కార్యాలు ఆచరించారో, తమ ప్రభువుకే చెందిన వారయ్యారో, వారు నిశ్చయంగా స్వర్గవాసులు, వారు స్వర్గంలో ఎల్లకాలం ఉంటారు.[27] ఈ ఉభయ ప్రత్యర్థుల ఉపమానం ఇలా ఉంది, ఒక వ్యక్తి అయితే గుడ్డివాడు, చెవిటివాడు, మరొకతను చూడగలవాడు, వినగలవాడు. వీరిరువురూ సమానం కాగలరా?[28] మీరు (ఈ ఉపమానం వల్ల) ఏ గుణపాఠమూ గ్రహించరా? ع 2

దైవంతోపాటు ఇతరులు కూడా భాగస్వాములు అని చెప్పేవాడు. లేదా దైవానికి తన దాసుల సన్మార్గావలంబన, దుర్మార్గానుసరణ పట్ల ఎలాంటి ఆసక్తి లేదని, మానవుల మార్గదర్శకత్వానికి ఆయన ఏ గ్రంథాన్నీ, ఏ ప్రవక్తనూ పంపలేదని, ఏ విధానాన్నయినా అనుసరించడానికి మానవుల్ని స్వేచ్ఛగా వదలివేశాడని అనేవాడు, లేదా దైవం మనల్ని ఉత్తుత్తినే ఆటగా పుట్టించాడు, మళ్ళీ అట్టే అంతమొందిస్తాడు, ఆయన సమక్షంలో ఎలాంటి జవాబు చెప్పుకోవలసిన పని లేదు, ఏ ప్రతిఫలం దక్కేదీ లేదు, ఏ శిక్షపడేదీ లేదు అని పలికేవాడు అన్నమాట.

21. ఇది పరలోక వ్యవహారం, అక్కడే ఈ ప్రకటన జరుగుతుందన్నమాట.

22. ఇది అవాంతర వాక్యం. నేడు ప్రపంచంలో ఈ చేష్టలకు పాల్పడుతున్న దుర్మార్గులను గురించే దేవుని అభిశాపం పడుతుందని అక్కడ ప్రకటించడం జరుగుతుంది అన్నమాట.

23. అంటే వీరి సమక్షంలో అందజేయబడుతున్న రుజు మార్గాన్ని వీరు ఇష్టపడటం లేదు, ఈ మార్గం వారి మనోకాంక్షలు, వారి అజ్ఞాన పూర్వకమయిన దురభిమానాలు, వారి మూఢనమ్మకాలు, ఊహల కనుగుణంగా వక్రంగా ఉంటే స్వీకరించాలని కోరుకుంటున్నారు.

24. మరోసారి ఇది పరలోకానికి సంబంధించిన ప్రస్తావన.

25. ఒక యాతనేమో స్వయంగా మార్గవిహీనులయినందుకు, మరొకటి ఇతరుల్ని మార్గవిహీనులుగా చేసి తరువాతి తరాల వారి కొరకు అపమార్గపు వారసత్వం వదలి వెళ్ళినందుకు. (ఆరాఫ్: పాద సూచిక 30 చూడండి)

26. అంటే వారు దైవం, విశ్వం, తమ వ్యక్తిత్వం గురించి కల్పించుకున్న సిద్ధాంతాలన్నీ గాలిలో కలసిపోయాయి; వారు తమ ఆరాధ్యులు, సిఫారసుదారులు, సంరక్షకుల మీద పెట్టుకున్న నమ్మకాలన్ని కూడా అసత్యమయినవిగా రుజువయ్యాయి; వారు మరణానంతర జీవితం విషయంలో రూపొందించుకున్న ఊహలు కూడా తప్పుగా నిరూపితమయ్యాయి.

27. ఇక్కడ పరలోక ప్రస్తావన ముగిసింది.

28. అంటే ఈ ఉభయుల వైఖరి, చివరికి ఉభయుల అంతిమ పరిణామం ఒక్కటే కాగలదా? తాను స్వయంగానూ దారి చూడని వాడు, దారి చూపే వ్యక్తి మాటా వినని వాడు తప్పక ఎక్కడో ఎదురు దెబ్బ తింటాడు, ఎక్కడో అతి ఘోరమయిన దుర్ఘటనకు గురవుతాడు. దీనికి భిన్నంగా, స్వయంగా తానూ దారిచూస్తున్న వ్యక్తి, దారి తెలిసిన మరో వ్యక్తి మార్గదర్శకత్వం వల్ల ప్రయోజనమూ పొందుతున్న వాడు తప్పక తన గమ్యానికి క్షేమంగా చేరుతాడు. ఇదే వ్యత్యాసం ఈ ఇద్దరి మధ్యనూ ఉంటుంది.

وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖٓ ۙ اِنِّىْ لَكُمْ نَذِيْرٌ مُّبِيْنٌ ۝ اَنْ لَّا تَعْبُدُوْٓا
اِلَّا اللّٰهَ ۭ اِنِّىْٓ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ اَلِيْمٍ ۝ فَقَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا
مِنْ قَوْمِهٖ مَا نَرٰىكَ اِلَّا بَشَرًا مِّثْلَنَا وَمَا نَرٰىكَ اتَّبَعَكَ اِلَّا الَّذِيْنَ هُمْ
اَرَاذِلُنَا بَادِيَ الرَّاْيِ ۚ وَمَا نَرٰى لَكُمْ عَلَيْنَا مِنْ فَضْلٍۢ بَلْ نَظُنُّكُمْ كٰذِبِيْنَ ۝

25 – 31 (ఇలాంటి పరిస్థితుల్లోనే) మేము నూహ్‌ను అతని జాతి వైపునకు పంపాము.[29] (అతను ఇలా అన్నాడు) "నేను మీకు అతి స్పష్టంగా హెచ్చరిస్తున్నాను – అల్లాహ్ తప్ప మరెవరి ఆరాధనా చేయరాదని; అలా కాకపోతే ఒక రోజున యాతనా భరితమయిన శిక్ష మీపైన పడుతుందన్న భయం నాకు కలుగుతోంది."[30] దానికి సమాధానంగా అతని జాతి నాయకులు, అతని మాటను త్రోసిపుచ్చిన వారు, ఇలా అన్నారు, "మా దృష్టిలో నీవు కేవలం మాలాంటి ఒక మానవుడివి తప్ప మరేమీ కావు.[31] ఇంకా మేము గమనిస్తూనే ఉన్నాము, మా జాతిలో కేవలం, మాలోని అతి నీచులయిన వారు మటుకే, అనాలోచితంగా నిన్ను అనుసరిస్తున్నారు.[32] మీరంతా మాకన్నా ఏ విధంగానయినా అధికులనడానికి ఏ విషయమూ మాకు కానరావడం లేదు;[33] పైగా మేమయితే మిమ్మల్ని అసత్యవాదులుగా భావిస్తున్నాము."

వీరిలో ఒకడు తన కళ్ళతోనూ విశ్వంలోని యదార్థాల చిహ్నాలను పరిశీలిస్తాడు, దైవం పంపిన మార్గదర్శకుల మాటా వింటాడు. మరొకతను స్వయంగా తన కళ్ళను తెరచి దేవుని నిదర్శనాలనూ చూడడు, ప్రవక్తల మాటనూ వినడు. జీవితంలో వీరుభయుల వైఖరి ఒకేలా ఉండటం ఎలా సంభవం? అలాంటప్పుడు, వీరి అంతిమ పరిణామంలో వ్యత్యాసముండకపోవడానికి కారణమేముంది?

29. ఈ సందర్భంలో ఆరాఫ్ సూరా: పాద సూచికలు 47-50 దృష్టిలో ఉంచుకోవడం సముచితం.

30. ఈ సూరా ప్రారంభంలో మహనీయ ముహమ్మద్ (స) నోట పలికించిన మాటే ఇది.

31. మక్కాపురవాసులు మహనీయ ముహమ్మద్ (స)కు ప్రతిగా లేవనెత్తే అజ్ఞానపూర్వకమయిన అభ్యంతరంలాంటిదే ఇది. మాలాంటి ఒక సాధారణ వ్యక్తి, మాలానే తింటూ, త్రాగుతూ, సంచరిస్తూ ఉంటాడు, నిద్రపోతాడు, మేల్కొంటాడు, భార్యా పిల్లలున్నారు. ఈ మనిషిని దైవం ప్రవక్తగా నియమించాడని ఎలా నమ్మడం? (చూడండి, యాసీన్ : పాద సూచిక-11)

32. ఇది కూడా మక్కాలోని పెద్దలు, అగ్ర వర్ణాలకు చెందిన వారు ప్రవక్తశ్రీని గురించి చెప్పే మాటలే. ఈయన గారి వెంట ఉన్న దెవరు? కొందరు తల తిరిగిన కుర్రకారు. వీరికున్న ప్రపంచ అనుభవం ఏపాటిది? పోతే కొందరు బానిసలు, అల్ప వర్గానికి చెందిన సామాన్యులు. వీరికి బుద్ధి అంటూ లేదు, నమ్మకం రీత్యా అతి బలహీనులు.

(చూడండి, అన్‌ఆమ్ : పాద సూచికలు 34-37; యూనుస్ : పాద సూచిక 78)

33. అంటే, దేవుని అనుగ్రహం, ఆయన కారుణ్యం మీతోపాటే ఉన్నాయనీ, మీ దారిని అవలంబించని వారే దేవుని ఆగ్రహానికి లోనయినవారు అనీ నీవు చేసే ప్రకటన సత్యమయినదనడానికి మాకు ఎలాంటి నిదర్శనమూ కానరావడం లేదు. అనుగ్రహమంటూ ఉంటే అది మాపైనే ఉంది. సిరిసంపదలు, సేవకులు, పదవులు మాకే ఉన్నాయి. ప్రపంచం మా నాయకత్వాన్ని అంగీకరించింది. ఆగర్భ అల్పులయిన మీరు ఏ విషయంలో మమ్మల్ని మించిపోయారు, మిమ్మల్ని దేవుని ప్రేమపాత్రులనడానికి మీ గొప్పతనమేమిటీ?

قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَاٰتٰنِيْ رَحْمَةً مِّنْ عِنْدِهٖ فَعُمِّيَتْ
عَلَيْكُمْ ؕ اَنُلْزِمُكُمُوْهَا وَاَنْتُمْ لَهَا كٰرِهُوْنَ ۝ وَيٰقَوْمِ لَاۤ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مَالًا ؕ اِنْ اَجْرِيَ
اِلَّا عَلَى اللّٰهِ وَمَاۤ اَنَا بِطَارِدِ الَّذِيْنَ اٰمَنُوْا ؕ اِنَّهُمْ مُّلٰقُوْا رَبِّهِمْ وَلٰكِنِّيْۤ اَرٰىكُمْ قَوْمًا
تَجْهَلُوْنَ ۝ وَيٰقَوْمِ مَنْ يَّنْصُرُنِيْ مِنَ اللّٰهِ اِنْ طَرَدْتُّهُمْ ؕ اَفَلَا تَذَكَّرُوْنَ ۝ وَلَاۤ اَقُوْلُ لَكُمْ
عِنْدِيْ خَزَآئِنُ اللّٰهِ وَلَاۤ اَعْلَمُ الْغَيْبَ وَلَاۤ اَقُوْلُ اِنِّيْ مَلَكٌ وَّلَاۤ اَقُوْلُ لِلَّذِيْنَ تَزْدَرِيْۤ
اَعْيُنُكُمْ لَنْ يُّؤْتِيَهُمُ اللّٰهُ خَيْرًا ؕ اَللّٰهُ اَعْلَمُ بِمَا فِيْۤ اَنْفُسِهِمْ ۚ اِنِّيْۤ اِذًا لَّمِنَ الظّٰلِمِيْنَ ۝

అతను ఇలా పలికాడు: "నా జాతి సోదరులారా, మీరే కాస్త ఆలోచించండి, నేను నా ప్రభువు అందజేసిన ఒక స్పష్టమయిన సాక్ష్యం ఆధారంగా స్థిరపడి ఉండగా, ఆయన నాకు తన ప్రత్యేక కారుణ్య సౌభాగ్యాన్నీ కలగజేశాడు,[34] కాని అది మీకు అగుపించలేదు. అలాంటప్పుడు మా వద్ద ఏ మార్గముందనీ–మీరు అంగీకరించడానికి ఇష్టపడకపోయినప్పటికీ మీ నెత్తిన దాన్ని బలవంతాన రుద్దడానికి? మరి నా జాతి సోదరులారా, నేను ఈ సేవకు (బదులుగా) మీ వద్ద ఏ ధనాన్నీ కోరడంలేదు;[35] నాకు ప్రతిఫలమివ్వడ మయితే అల్లాహ్ భారం. నా మాటను నమ్మినవారిని తరిమివెయ్యడం కూడా నా వల్ల కానిపని, వారు స్వయంగానే తమ ప్రభు సన్నిధిన చేరనున్నారు.[36] కాని, నేను మిమ్మల్ని మూఢత్వంలో మ్రగ్గుతున్న జనంగా గమనిస్తున్నాను. మరి, నా జాతి జనులారా, నేను ఒకవేళ ఈ జనుల్ని తరిమికొడితే నన్ను దేవుని పట్టు నుండి తప్పించడానికి ఎవరు రాగలరు? మీకు ఈ మాత్రం మాట కూడా బోధపడటం లేదా? నా వద్ద దేవుని ఖజానాలున్నాయని నేను మీతో అనడం లేదు, నాకు అగోచర జ్ఞానం ఉందనీ నేను పలకడం లేదు, నేను దైవదూతనని కూడా వాదించడం లేదు.[37] మీ కళ్ళు ఎవరినయితే అసహ్యంగా చూస్తున్నాయో వారికి అల్లాహ్ ఏ శుభాన్నీ ఇవ్వలేదని కూడా చెప్పలేను, వారి ఆంతర్యంలోని స్థితి అల్లాహ్‌కే బాగా తెలుసు, నేనలా అన్నట్లయితే దుర్మార్గుణ్ణవుతాను."

34. వెనుకటి ఆయత్‌లలో ప్రవక్త ముహమ్మద్ (స) చేత పలికించిన మాటే ఇది, 'నేను స్వయంగా విశ్వంలోనూ నా ఉనికిపాటులోనూ దేవుని సూచనలు చూసి దేవుని ఏకత్వపు వాస్తవికతను గ్రహించాను. తరువాత దైవం తన కారుణ్యం (వహీ)తో నన్ను సత్కరించాడు. నా ఆంతర్యం తొలి నుంచీ సాక్ష్యం పలుకుతూ వచ్చిన యదార్థ జ్ఞానం నాకు నేరుగా ప్రసాదించాడు.' దీనివల్ల తెలిసే మరో విషయం, దైవ ప్రవక్త లందరూ, దైవదౌత్య బాధ్యతలు పొందకమునుపు తమ చింతన ద్వారా అగోచర విషయాల పట్ల విశ్వాసం సాధించి ఉంటారు. ఆ తరువాత అల్లాహ్ వారికి దైవదౌత్యం ప్రసాదించేటప్పుడు పరిశీలనా ఆధారమయిన విశ్వాసాన్ని ప్రసాదిస్తాడు.

35. అంటే నేనొక నిస్వార్థ హితైషిని, నా స్వప్రయోజనమేదీ లేదు, మీ మేలు కొరకే ఈ అష్టకష్టాలు భరిస్తున్నాను. ఈ సత్య సందేశాన్ని అందజేయడంలో, ఈ ప్రాణ విదారక శ్రమకు లోనవడంలో, కష్టాలను భరించడంలో నా స్వప్రయోజన మేదయినా ఉన్నట్టు మీరు సూచించలేరు. (చూడండి, అల్

قَالُوْا يٰنُوْحُ قَدْ جٰدَلْتَنَا فَاَكْثَرْتَ جِدَالَنَا فَاْتِنَا بِمَا تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ﴿٣٢﴾
قَالَ اِنَّمَا يَاْتِيْكُمْ بِهِ اللّٰهُ اِنْ شَآءَ وَمَآ اَنْتُمْ بِمُعْجِزِيْنَ ﴿٣٣﴾ وَلَا يَنْفَعُكُمْ نُصْحِيْٓ اِنْ
اَرَدْتُّ اَنْ اَنْصَحَ لَكُمْ اِنْ كَانَ اللّٰهُ يُرِيْدُ اَنْ يُّغْوِيَكُمْ ۭ هُوَ رَبُّكُمْ ڬ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٣٤﴾
اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ۭ قُلْ اِنِ افْتَرَيْتُهٗ فَعَلَيَّ اِجْرَامِيْ وَاَنَا بَرِيْۗءٌ مِّمَّا تُجْرِمُوْنَ ﴿٣٥﴾ ع ۳

32 – 34 చివరికి వారు, "నూహ్! నీవు మాతో జగడమాడావు, బాగానే వాదులాడావు. చాలు, ఇక నీవు సత్యవంతుడవే అయితే, మమ్మల్ని బెదిరిస్తున్న ఆ శిక్షనే తీసుకురా," అని అన్నారు. దానికి నూహ్ ఇలా బదులిచ్చాడు, "అల్లాహ్ మాత్రమే తాను కోరితే దాన్ని తీసుకురాగలడు; దాన్ని ఆపగలిగేంత శక్తీ, స్తోమత మీకు లేదు. అల్లాహ్ స్వయంగానే మిమ్మల్ని దారితప్పించ సంకల్పించుకున్నప్పుడు,[38] ఇక నేను మీ మేలును కోరి ఏదయినా చేయదలచినా, నా శ్రేయోభిలాష మీకు ఏ విధమయిన మేలునూ చేకూర్చజాలదు. ఆయనే మీ నిజ ప్రభువు, ఆయన వైపునకే మీరు మరలవలసి ఉంది."

35 ముహమ్మద్, ఈ వ్యక్తి తానే దీన్నంతటినీ కల్పించి రచించాడని వీరు అంటున్నారా? వీరికి చెప్పు, "ఇది నేనే గనక కల్పించి ఉంటే నా అపరాధ భారం నాపైనే పడుతుంది, మీరు చేసే అపరాధ భారం పట్ల నాకు ఏ మాత్రం బాధ్యత లేదు."[39] ع 3

మూ'మినూన్ : పాద సూచిక 70; యాసీన్ : పాద సూచిక : 17; అష్‌షూరా : పాద సూచిక 41)

36. అంటే వీరికి విలువ ఏమయినా ఉంటే అది వారి ప్రభువుకు తెలుసు. ఆయన సన్నిధిలోనే అది బయటపడుతుంది. వీరు అమూల్యమయిన మాణిక్యాలయితే నేనూ లేదా మీరు పార వేయడం వల్ల రాళ్ళయిపోరు; వారు విలువలేని రాళ్ళయి ఉంటే, వారి యజమాని ఇష్టం, ఎక్కడయినా పారవేయగలడు. (చూడండి, అల్ అన్‌ఆమ్ : 52; అల్ కహ్ఫ్: 28)

37. నీవు మాలాంటి మనిషివి గానే మాకు అగుపిస్తున్నావు అని విరోధులు చెప్పే మాటకు ఇది సమాధానం. దీనికి హజ్రత్ నూహ్ చెప్పేదేమిటంటే, నిజంగా నేను ఒక మానవుణ్ణే, నేను మానవుణ్ణి కాక మరేమోనని ఎప్పుడయినా వాదించానా మీరు అభ్యంతరం తెలపడానికి? నేను చెప్పేదల్లా ఒక్కటే, దైవం నాకు జ్ఞానం, ఆచరణల రుజుమార్గాన్ని చూపాడు. దాన్ని మీరెన్ని విధాలనయినా పరీక్షించుకోండి. కాని నా ఈ వాదనను పరీక్షించే మీ విధానమేమిటీ? ఒక్కోసారి మీరు అగోచర సమాచారం అడుగుతారు, ఒక్కోసారి, దేవుని ఖజానాల తాళపుచెవులన్నీ నా వద్దనే ఉన్నట్టు విచిత్రమయిన కోరికలు కోరుతారు, మరోసారి నేను మానవుల్లా తింటూ త్రాగుతూ తిరుగుతుంటానని ఆక్షేపిస్తారు, నేనేమయినా దైవదూతనని ప్రకటించానా? ఒక మనిషి విశ్వాసాలు, నైతికత, నాగరికతల విషయంలో సరయిన మార్గం చూపుతానని వాదించినప్పుడు అతన్ని ఆ విషయాలను గురించి ఎన్నయినా, ఏమయినా అడగండి. కాని మీరంతా విచిత్రమయిన మనుషులు, ఈ వ్యక్తిని మీరు అడిగేదేమిటి? గేదె ఆడ దూడను ఈనుతుందా మగ దూడనా? అని. అంటే మానవ జీవితానికి సరయిన నైతిక, నాగరిక నియమాలకు ఒక సంబంధం గేదె ఈనడంతో కూడా ఉందన్న మాట! (చూడండి, అల్ అన్‌ఆమ్: పాదసూచికలు 31,32)

38. అంటే, అల్లాహ్ మీ మంకుతనం, దుష్టబుద్ధిని, శుభకర మయిన దాని పట్ల మీ అయిష్టతను చూసి మీకు రుజుమార్గం పొందే సద్బుద్ధిని ఇవ్వరాదని, మీరు ఏ దారుల్లో తచ్చాడాలని కోరుకుంటున్నారో వాటిలోనే మిమ్మల్ని వదలివెయ్యాలని

وَ اُوْحِیَ اِلٰی نُوْحٍ اَنَّهٗ لَنْ یُّؤْمِنَ مِنْ قَوْمِكَ اِلَّا مَنْ قَدْ اٰمَنَ
فَلَا تَبْتَىِٕسْ بِمَا كَانُوْا یَفْعَلُوْنَ ۚ۬ وَاصْنَعِ الْفُلْكَ بِاَعْیُنِنَا
وَوَحْیِنَا وَلَا تُخَاطِبْنِیْ فِی الَّذِیْنَ ظَلَمُوْا ۚ اِنَّهُمْ مُّغْرَقُوْنَ ۝۳۷

36 – 37 నూహ్‌కు వహీ పంపడం జరిగింది, 'నీ జాతిలో ఎవరయితే విశ్వసించారో వారే ఇక విశ్వసించినట్లు, ఇంకా విశ్వసించేవారు మరెవరూ లేరు. వీరి చేష్టల పట్ల విచారించడం మానివెయ్యి, మా పర్యవేక్షణలో, మేము పంపే వహీ సందేశాన్ని అనుసరించి ఒక ఓడను నిర్మించడం ప్రారంభించు. చూడు, ఎవరయితే అత్యాచారం చేశారో వారిని గురించి నాకు ఎలాంటి సిఫారసు చేయబాకు, వీరు మొత్తానికి మొత్తం మునిగిపోయేవారే.'[40]

నిర్ణయిస్తే మీ మేలు కోరి నేను చేసే ఏ ప్రయత్నమూ ఫలవంతం కాజాలదు.

39. భావ ప్రకటనను బట్టి చూస్తే, ప్రవక్త మహనీయుల నోట హజ్రత్ నూహ్ గాధ విన్న విరోధులు ఆక్షేపించి ఉంటారు, 'మాపై అతికేవిధంగా కథలల్లి ముహమ్మద్ (స) మా ముందుకు తెస్తున్నాడు. నేరుగా మా మీద వదలరాదని అనుకున్న ఎత్తి పొడుపు మాటలు ఒక కథ అల్లి ఇతరుల్ని అడ్డుగా పెట్టుకుని మాపైన దెబ్బతీస్తున్నాడు' అని చెప్పి ఉంటారు. అందువల్ల ప్రసంగక్రమాన్ని ఆపి వారి ఆక్షేపణకు ఈ అవాంతర వాక్యం ద్వారా సమాధానం ఇవ్వడం జరిగింది.

వాస్తవానికి అల్పులయిన వారి బుద్ధి సదా చెడు కోణంలోనే ఆలోచిస్తుంది, మంచి పట్ల వారు శ్రద్ధచూపరు, కనుక మంచి కోణం వైపునకు వారి దృష్టిపోదు. ఒక వ్యక్తి ఏదయినా విజ్ఞతతో కూడుకున్న మాట చెబుతూ ఉంటే లేదా మీకు ఏదయినా బోధపరచదలిస్తే, లేదా మీ తప్పును దేన్నయినా ఎత్తిచూపి హెచ్చరిస్తే దానివల్ల ప్రయోజనం పొందండి, మిమ్మల్ని మీరు చక్కదిద్దుకోండి; ఇదీ పద్ధతి. కాని నీచుడయిన మనిషి అందులోనూ ఏదో ఒక చెడు కోణాన్ని వెదికి, ఆ విజ్ఞత, హితవునంతా నీటిపాలు చేసివేస్తాడు. తాను స్వయంగా తన చెడుగుపైన నిలకడ కనబరచడమేకాక చెప్పేవానిపైన కూడా ఏదయినా చెడును రుద్దుతాడు. అత్యుత్తమమయిన హితోపదేశం కూడా వ్యర్థమయిపోతుంది – వినేవాడు దాన్ని శ్రేయోభిలాషగా కాక ఎద్దేవా చేస్తున్నట్లు భావిస్తే, అతని బుద్ధి తన తప్పును అవగతం చేసుకోవడానికి బదులు దానికి తప్పుడు అర్థాలు తీస్తుంది. ఇలాంటి వారు సదా తమ ఆలోచనను అనుమానపు పునాది పైన నిలబెడతారు. ఒక విషయం వాస్తవమూ కావచ్చు లేదా కాల్పనిక గాధ కూడా కావచ్చు. రెండు విధాలా అవకాశముంది. కాని అది సరిగ్గా నీ స్థితికి అతుకుతున్నప్పుడు, అది నీ తప్పును దేన్నయినా ఎత్తి చూపుతున్నప్పుడు, దాన్ని యదార్థంగా భావించి అందులోని గుణపాఠాన్ని గ్రహించి ప్రయోజనం పొందినట్లయితే నీవు బుద్ధి కుశలతగల మనిషివి కాగలవు. కాని ఎలాంటి నిరూపణ లేకుండా, చెప్పే వాడు ఈ గాధను కేవలం మాకు అతుకుతుందని కల్పించాడని నింద మోపినట్లయితే నీవు ఒక అనుమానపు పిశాచివిగా, వక్ర దృష్టి గలవాడివిగా రూపొందుతావు. దీని దృష్ట్యానే, ఈ గాధను నేను కల్పించి రచిస్తే అపరాధానికి నేను బాధ్యుణ్ణి, కాని మీరు చేస్తున్న అపరాధం మటుకు తొలిగిపోదు. దాని బాధ్యత మీదే; మీరే పట్టుకోబడతారు.

40. ఏదయినా జాతికి ఒక ప్రవక్త సందేశం అందిన తరువాత, అందులోనుంచి కొందరు సజ్జనులు వెలికివచ్చి దాన్ని స్వీకరించే అవకాశం ఉన్నంత వరకు మాత్రమే ఆ జాతికి వ్యవధి లభిస్తుంది. కాని అందులోని సజ్జనులంతా వెలికి వచ్చిన తరువాత, అందులో కేవలం దుష్ట జనం మాత్రమే మిగిలిపోతే, అల్లాహ్ ఆ జాతికి ఇక ఎలాంటి వ్యవధినీ ఇవ్వదు. ఆయన కారుణ్యం ప్రాప్తం కావాలంటే అవసరమయింది కూడా ఇదే – కుళ్ళిపోయిన కాయల ఆ గంపను బహుదూరంగా పారవేయాలి. లేకపోతే అది మిగతా మంచి కాయల్ని కూడా కుళ్ళ జేసివేస్తుంది. దాని

وَيَصْنَعُ الْفُلْكَ ۖ وَكُلَّمَا مَرَّ عَلَيْهِ مَلَأٌ مِّن قَوْمِهِ سَخِرُوا مِنْهُ ۚ قَالَ إِن تَسْخَرُوا مِنَّا
فَإِنَّا نَسْخَرُ مِنكُمْ كَمَا تَسْخَرُونَ ﴿٣٨﴾ فَسَوْفَ تَعْلَمُونَ ۙ مَن يَأْتِيهِ عَذَابٌ يُخْزِيهِ وَيَحِلُّ
عَلَيْهِ عَذَابٌ مُّقِيمٌ ﴿٣٩﴾ حَتَّىٰ إِذَا جَاءَ أَمْرُنَا وَفَارَ التَّنُّورُ ۙ قُلْنَا احْمِلْ فِيهَا مِن كُلٍّ
زَوْجَيْنِ اثْنَيْنِ وَأَهْلَكَ إِلَّا مَن سَبَقَ عَلَيْهِ الْقَوْلُ وَمَنْ آمَنَ ۚ وَمَا آمَنَ مَعَهُ إِلَّا قَلِيلٌ ﴿٤٠﴾

38 - 39 నూహ్ ఓడ నిర్మిస్తూ ఉన్నాడు, అతని జాతి నాయకుల్లో ఎవరు అటునుంచి దగ్గరగా వెళ్ళినా అతన్ని పరిహసించేవారు. అతను వారితో ఇలా అన్నాడు, "మీరు మమ్మల్ని పరిహసిస్తూ ఉంటే, మేమూ మిమ్మల్ని పరిహసిస్తున్నాము, అనతి కాలంలోనే మీకు తెలిసిపోతుంది, పరాభావంపాలు చేసే ఆ శిక్ష ఎవరికి దాపురిస్తుందో; ఎంతగా దాటవేసినా దాటవేయనలవికాని ఆ విపత్తు ఎవరి మీద విరుచుకుపడుతుందో తెలుస్తుంది."[41]

40 - 41 చివరికి మా ఆజ్ఞ వచ్చేసిన పిదప ఆ తన్నూర్ (పొయ్యి)[42] ఉబికి పడినప్పుడు మేము ఇలా ఆదేశించాము, "ప్రతి జాతికి చెందిన జంతువుల ఒక్కొక్క జత ఓడలోకి ఎక్కించుకో, నీ ఇంటి వారిని సయితం - ముందే సూచించిన వ్యక్తులు తప్ప[43]- ఎల్లరినీ అందులోకి ఎక్కించుకో, ఇంకా విశ్వసించిన వారినీ అందులో కూచోబెట్టుకో."[44] అయితే నూహ్‌తోపాటు విశ్వసించిన వారు కొందరు మాత్రమే.

మీద దయ తలచడమంటే, ప్రపంచం మొత్తంమీద, రాబోయే మానవ సంతతి మీద దయచూపకపోవడమన్న మాట.

41. ఇది చాలా విచిత్రమయిన వ్యవహారం. దీన్ని కాస్త లోతుగా గమనిస్తే, మానవుడు ప్రపంచంలో కంటికి కనిపించే దాన్ని మాత్రమే చూసి ఎంతగా మోసపోతాడో ద్యోతకమవుతుంది. మహనీయ నూహ్ (అ) సముద్రానికి బహుదూరంగా నేలపైన తన ఓడ నిర్మిస్తున్నప్పుడు నిజంగానే జనులకు అదొక హాస్యాస్పదమయిన చర్యగా అనిపించి ఉంటుంది. వారు నవ్వుకుని పరస్పరం, పెద్దాయనకు పిచ్చిపట్టి కడకు ఇలా తేలింది; ఇక ఈయన నేలపై ఓడ నడపుతాడు! అని అనుకుని ఉంటారు. అప్పట్లో ఎవ్వరూ కలలోనూ ఊహించి ఉండరు - కొన్ని రోజుల తరువాత అక్కడ నిజంగానే ఓడ నీటిపై తేలియాడుతూ నడుస్తుందన్న మాటను. హజ్రత్ నూహ్ (అ) చేపట్టిన కార్యం ఆయన మతిభ్రమించిన దానికి స్పష్టమయిన నిరూపణగా ఎంచి ఉంటారు. ఒక్కొక్క వ్యక్తిని పట్టుకుని, ముందు నీకు ఈ వ్యక్తి పిచ్చిదనం పట్ల ఏదయినా శంక ఉన్నట్లయితే ఇక నీ కళ్ళతో నీవే చూసుకో ఇతనేం చేస్తున్నాడో అని చెప్పి ఉంటారు. కాని యదార్థాన్ని ఎరిగిన వ్యక్తి, రేపు ఇక్కడ ఓడ అవసరమేముంటుందో తెలిసిన వ్యక్తి, జనం అజ్ఞానానికి, ఎరుకలేమికి, తెలివిలేని సంతృప్తికి బాగా నవ్వుకుని ఉంటాడు. ఈ జనం ఎంత అవివేకులు, విపత్తు వీరి తలల మీద వ్రేలాడుతోంది, అది వచ్చేస్తోందని నేను హెచ్చరించాను కూడా; దాన్నుండి కాపాడుకోవడానికి వాళ్ళ కళ్ళెదుటే రక్షణోపాయాన్నీ సిద్ధం చేసుకుంటున్నాను. వీరేమో నిశ్చింతగా, తృప్తిగా కూర్చున్నారు, పైగా నన్నే పిచ్చి వాళ్ళల్లో జమకడుతున్నారు. ఈ వ్యవహారాన్ని కాస్త విస్తృతపరచి చూసినట్లయితే, ప్రపంచంలో గోచరవిషయాల రీత్యా తెలివయినవిగా, తెలివిలేని విగా నిర్ణయించే ప్రమాణాలు, యదార్థ జ్ఞానం దృష్ట్యా నిర్ణయమయ్యే ప్రమాణాల కన్నా ఎంతగా భిన్నమయినవో తెలిసిపోతుంది. స్థూల దృష్టి గల మనిషి ఏ విషయాన్ని బుద్ధి కుశలతగలదిగా గ్రహిస్తాడో దాన్ని యదార్థ జ్ఞానంగల వ్యక్తి బుద్ధివిహీనమయినదిగా పరిగణిస్తాడు. ఇంకా స్థూల దృష్టిగల

وَقَالَ ارْكَبُوْا فِيْهَا بِسْمِ اللّٰهِ مَجْرٖىهَا وَمُرْسٰىهَا ؕ اِنَّ رَبِّيْ لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿٤١﴾ وَهِيَ تَجْرِيْ
بِهِمْ فِيْ مَوْجٍ كَالْجِبَالِ ۫ وَنَادٰى نُوْحُ ِۨ ابْنَهٗ وَكَانَ فِيْ مَعْزِلٍ يّٰبُنَيَّ ارْكَبْ مَّعَنَا وَلَا
تَكُنْ مَّعَ الْكٰفِرِيْنَ ﴿٤٢﴾ قَالَ سَاٰوِيْۤ اِلٰى جَبَلٍ يَّعْصِمُنِيْ مِنَ الْمَآءِ ؕ قَالَ لَا عَاصِمَ
الْيَوْمَ مِنْ اَمْرِ اللّٰهِ اِلَّا مَنْ رَّحِمَ ۚ وَحَالَ بَيْنَهُمَا الْمَوْجُ فَكَانَ مِنَ الْمُغْرَقِيْنَ ﴿٤٣﴾

నూహ్ వారికి చెప్పాడు, "ఎక్కండి, ఇందులోకి, అల్లాహ్ పేరు మీదుగానే ఇది నడవడమయినా ఆగడమయినా జరుగుతుంది, నా ప్రభువు మహా క్షమాశీలి, దయామయుడు."[45]

42 - 43 ఓడ వారిని తీసుకుని ముందుకు సాగుతూ ఉంది, ఒక్కొక్క అల కొండలా పైకెగుస్తూ ఉంది. నూహ్ కుమారుడు, దూరాన, బహుదూరాన ఉన్నాడు. నూహ్ ఎలుగెత్తి పిలిచి చెప్పాడు, "బాబూ, మాతోపాటు ఎక్కు, తిరస్కారులతోపాటు ఉండిపోకు" అని. దానికి సమాధానంగా అతడు "నేను ఇప్పుడే ఒక కొండ నెక్కుతాను, అది నన్ను నీటి దాడి నుండి కాపాడుతుంది" అని అన్నాడు. నూహ్, "నేడు ఏదీ అల్లాహ్ ఆజ్ఞ బారి నుండి రక్షించజాలదు - అల్లాహ్ స్వయంగా ఎవరినయినా కటాక్షిస్తే తప్ప" అని అన్నాడు. ఇంతలో ఒక పెద్ద అల ఇద్దరి మధ్య అడ్డు వచ్చేసింది, అతను కూడా మునిగే వారిలో చేరిపోయాడు.

మనిషికి ఏ విషయం అర్థవిహీనమయినది, ఉన్మాదమయ మయినది, హాస్యాస్పదమయినదిగా కనిపిస్తుందో, దాన్ని యదార్థ అవగాహన గల వ్యక్తి నిశిత బుద్ధికి, గాంభీర్యానికి, సామంజస్య తకు ప్రతీకగా భావిస్తాడు.

42. (మూలంలో تَنُّور **తన్నూర్** అనే పద ప్రయోగం జరిగింది. దాన్ని మేము పొయ్యిగా అనువదించాము - అను). దీన్ని గురించి వ్యాఖ్యాతలు విభిన్న వాక్కులు వినిపించారు. కాని మా దృష్టిలో, ఖుర్‌ఆన్‌లోని విస్పష్ట పదాల ద్వారా బోధపడేదే సరయినది. తుఫాను ఒక ప్రత్యేకమయిన తన్నూర్ (పొయ్యి) నుంచి మొదలయింది. దాని క్రింది నుంచి నీటి ఊట బయల్పడింది. తరువాత ఒక వైపున ఆకాశాన్నుంచి కుండపోతగా వాన కురియడం మొదలయింది, మరో వైపున నేలలో పలు చోట్ల నీటి ఊటలు ఉబకసాగాయి. ఇక్కడ కేవలం పొయ్యి ఉబికిన ప్రస్తావన ఉంది, ముమ్మందు వర్షం గురించిన సూచన కూడా ఉంది. కాని 'అల్ కమర్' సూరాలో దాని వివరణ ఉంది: "మేము ఆకాశ ద్వారాలు తెరచి వేశాము. వాటి నుండి నిరంతరం వర్షం కురియసాగింది; భూమిని చీల్చివేశాము, అన్ని వైపులా ఊటలు పెల్లుబికాయి. రెండు విధాలుగా నీరు విధి యుక్తమయిన కార్యాన్ని నెరవేర్చడానికి ఏకమయింది." ఇంకా 'తన్నూర్' అనే పదానికి ال 'అల్' జోడించడం వల్ల, దైవం, ఒక ప్రత్యేక తన్నూర్‌ను ఆ కార్య ప్రారంభానికి ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. దానికి సూచన అందగానే సరయిన సమయానికి పెల్లుబకసాగింది. ఆ తరువాత అది 'తుఫాను తన్నూర్'గా ప్రసిద్ధి చెంది ఉంటుంది. మోమినూన్ సూరా 27వ ఆయత్‌లో, ఆ తన్నూర్‌ను ముందు నుంచే నిర్ణయించడం జరిగిందన్న వివరణ కూడా ఉంది.

43. అంటే నీ కుటుంబ సభ్యుల్లో తిరస్కారులని, దైవకారుణ్యానికి అర్హులు కారని, వారిని ఓడలో కూర్చోబెట్టరాదని ముందే పేర్కొన్న వారన్నమాట. బహుశా వీరు ఇద్దరే. ఒకరు, హజ్రత్ నూహ్(అ) కొడుకు, అతను మునిగిపోయాడన్న ప్రస్తావన ఇప్పుడే వస్తుంది. మరొకరు, హజ్రత్ నూహ్ (అ) భార్య. ఈవిడ ప్రస్తావన తహ్రీమ్ సూరాలో వచ్చింది. కుటుంబ సభ్యుల్లో ఇంకా ఇతరులు కూడా ఉండవచ్చు కాని ఖుర్‌ఆన్‌లో వారి ప్రస్తావన లేదు.

44. మానవ సంతతి వంశ వృక్షాలన్నింటినీ హజ్రత్ నూహ్

7వ పటం : నూహ్ ప్రవక్త జాతి నివసించిన ప్రాంతం, జూదీ పర్వతం

وَقِيْلَ يٰٓاَرْضُ ابْلَعِيْ مَآءَكِ وَيٰسَمَآءُ اَقْلِعِيْ وَغِيْضَ الْمَآءُ وَ قُضِيَ
الْاَمْرُ وَاسْتَوَتْ عَلَى الْجُوْدِيِّ وَقِيْلَ بُعْدًا لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۝٤٤

44 ఆదేశమయింది, "భూమీ! నీ నీటినంతా మింగివేయి, ఆకాశమా, ఆగిపో." తదనుగుణంగా నీరు నేలలోకి ఇంకిపోయింది, తీర్పు నెరవేరింది, ఓడ 'జూదీ' మీద నిలిచిపోయింది;[46] దౌర్జన్యపరుల జాతి దూరమయిపోయిందని ప్రకటించడమూ జరిగింది!

(అ) కుమారులు ముగ్గురి వరకు పరిమితం చేసి ముగించే చరిత్రకారులు, వంశావళుల పండితుల సిద్ధాంతాలు దీనివల్ల పటాపంచలవుతాయి. యదార్థంగా ఇస్రాయీలీ ఉల్లేఖనాల వల్ల ఆ తుఫానులో హజ్రత్ నూహ్ (అ) ఆయన ముగ్గురు కుమారులు, వారి భార్యలు తప్ప ఎవ్వరూ బ్రతికి బయటపడలేదన్న తప్పుడు సమాచారం వ్యాప్తిలోకి వచ్చింది. (చూడండి, పరిశుద్ధ గ్రంథం- ఆదికాండం: 6 : 18; 7 :7; 9 : 1, 19) కాని ఖుర్‌ఆన్ పలుచోట్ల, హజ్రత్ నూహ్ (అ) వంశం మాత్రమే కాక ఆయన జాతిలోని కొద్ది మందే అయినా ఎన్నదగిన జనాన్ని అల్లాహ్ తుఫాను బారినుండి రక్షించాడని విశదపరుస్తుంది. ఇంకా తరువాతి తరాలన్నీ కేవలం నూహ్(అ) సంతానమేకాక, ఆయనతోపాటు ఓడలో దైవం కూర్చుండబెట్టిన వారందరి సంతానమని కూడా చెబుతుంది. మేము నూహ్‌తోపాటు ఓడలోకి ఎక్కించినవారి సంతానమే మీరు. (బనీ ఇస్రాయీల్ : 3) ..... ఆదమ్ సంతతిలోని వారు, నూహ్‌తోపాటు ఓడలో మేము ఎక్కించినవారి సంతతిలోని వారు.... (మర్యమ్ : 58)

45. ఇదీ విశ్వాసి గొప్పతనం. అతను ప్రపంచంలోని అందరి మాదిరిగానే ప్రకృతి నియమాలకనుగుణంగా సాధనా జగత్తులోని సమస్త ఉపాయాలు అవలంబిస్తాడు. కాని అతని నమ్మకం ఆ ఉపాయాల మీద కాక అల్లాహ్ మీదనే ఉంటుంది. అల్లాహ్ అనుగ్రహం, ఆయన దయాదాక్షిణ్యాలు లేనిదే ఏ ఉపాయమూ సరిగ్గా మొదలూ కాదని, ముందుకూ సాగదని, కడకు లక్ష్యాన్నీ చేరదని అతనికి బాగా తెలుసు.

46. 'జూదీ' పర్వతం కుర్దిస్తాన్ ప్రాంతంలోని ఇబ్ను ఉమర్ ద్వీపానికి ఈశాన్యాన ఉంది. బైబిల్‌లో అది నిలిచిన స్థలం 'అరారాత్' అని ఉంది. ఇది ఆర్మేనియాలోని ఒక పర్వతం పేరు, ఒక పర్వత శ్రేణి పేరు కూడా. పర్వత శ్రేణిగా చెప్పబడే అరారాత్ ఆర్మేనియా పీఠభూమిలో మొదలయి దక్షిణాన కుర్దిస్తాన్ వరకు సాగుతుంది. జూదీ పర్వతం ఆ పర్వత శ్రేణిలోని ఒక పర్వతం. నేటికీ అది జూదీ అనే పేరుతోనే ప్రసిద్ధి చెందింది. ప్రాచీన చరిత్రగ్రంథాల్లో ఆ ఓడ నిలిచిన స్థలం ఇదే అని పేర్కొనడం జరిగింది. క్రీ.పూ. 250లో బాబిలోనియాలోని ఒక మత గురువు బెరాసున్ (BERASUS) ప్రాచీన 'కల్దానీ' ఉల్లేఖనాల ఆధారంగా తన దేశ చరిత్ర వ్రాసి అందులో నూహ్ ఓడ నిలిచిన స్థలం 'జూదీ' అనే పేర్కొన్నాడు. అరిస్టాటిల్ శిష్యుడు అబిడినూస్ (ABYDENUS) కూడా తన చరిత్ర గ్రంథంలో దీన్ని ధ్రువీకరించాడు. తన కాలపు విశేషాలను ప్రస్తావిస్తూ ఇరాక్‌లో చాలా మంది వద్ద ఆ ఓడ ముక్కలు భద్రంగా ఉండేవని, వాటిని వారు నీటిలో రంగరించి రోగుల చికిత్స చేసేవారని వ్రాశాడు.

ఇక్కడ ప్రస్తావించిన తుఫాను భూలోకమంతా విస్తరించిందా లేక నూహ్ (అ) జాతి నివసించే ప్రత్యేక ప్రాంతంలో మాత్రమే వచ్చిందా అన్న ప్రశ్నకు నేటి వరకు సమాధానం దొరకలేదు. ఇస్రాయీలీయుల ఉల్లేఖనాల ప్రకారం భూమండలమంతా దాని తాకిడికి గురైందన్నది సాధారణ అభిప్రాయం. (ఆదికాండం: 7 : 18-24) కాని ఖుర్‌ఆన్‌లో ఈ మాట ఎక్కడా లేదు. ఖుర్‌ఆన్‌లోని సూచనల్నిబట్టి తరువాతి మానవ సంతతులన్నీ నూహ్ తుఫాను నుండి రక్షించబడిన వారి సంతానమే అన్న విషయం తెలుస్తున్నప్పటికీ, ఈ తుఫాను భూమండలాన్నంతా ఆక్రమించుకుని ఉండటం దీనివల్ల తప్పనిసరి కాదు. ఆ కాలంలో ఆదమ్ సంతతి (మానవాళి) తుఫాను వచ్చిన భూభాగం వరకే పరిమితమయి ఉన్నా ఈ మాట నిజమవుతుంది. తుఫాను తరువాత పుట్టిన సంతతులు క్రమేణ ప్రపంచమంతటా వ్యాపించి ఉంటాయి. ఈ సిద్ధాంతం రెండు ఆధారాల వల్ల రూఢీ అవుతుంది. దజలా, ఫరాత్ నదుల భూభాగంలో అత్యంత తీవ్రమయిన ఒక తుఫాను వచ్చిన దాఖలాలు చారిత్రక ఉల్లేఖనాల ద్వారా, పురాతత్వ నిదర్శనాల ద్వారా, భూభౌతిక

وَنَادٰى نُوْحٌ رَّبَّهٗ فَقَالَ رَبِّ اِنَّ ابْنِىْ مِنْ اَهْلِىْ وَاِنَّ وَعْدَكَ الْحَقُّ وَاَنْتَ اَحْكَمُ
الْحٰكِمِيْنَ ۝ قَالَ يٰنُوْحُ اِنَّهٗ لَيْسَ مِنْ اَهْلِكَ ۚ اِنَّهٗ عَمَلٌ غَيْرُ صَالِحٍ ۖ فَلَا تَسْـَٔلْنِ مَا
لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ ۭ اِنِّىْٓ اَعِظُكَ اَنْ تَكُوْنَ مِنَ الْجٰهِلِيْنَ ۝ قَالَ رَبِّ اِنِّىْٓ اَعُوْذُ بِكَ
اَنْ اَسْـَٔلَكَ مَا لَيْسَ لِىْ بِهٖ عِلْمٌ ۭ وَاِلَّا تَغْفِرْ لِىْ وَتَرْحَمْنِىْٓ اَكُنْ مِّنَ الْخٰسِرِيْنَ ۝

45 – 47 నూహ్ తన ప్రభువును పిలిచాడు, "ప్రభూ, నా కుమారుడు నా ఇంటివారిలోని వాడే, నీ వాగ్దానం సత్యమయినది,[47] నీవు సకల పాలకులకన్నా ఉన్నతమయిన, ఉత్తమమయిన పాలకుడవు"[48] అని విన్నవించుకున్నాడు. జవాబుగా ఇలా సెలవీయడం జరిగింది, "నూహ్, అతడు నీ ఇంటివారిలోని వాడు కాదు, అతడు ఒక మేలు లేని వ్యవహారం.[49] అందువల్ల నీవు యదార్థం ఎరుగని విషయాన్ని గురించి నన్ను అర్థించకు; నిన్ను నీవు మూర్ఖులవలె చేసుకోవద్దని నేను నీకు హితవు గరుపుతున్నాను."[50] నూహ్ వెంటనే ఇలా విన్నవించుకున్నాడు. "నా ప్రభూ, నేను నీ శరణు వేడుతున్నాను, నాకు ఎరుకలేని వస్తువును గురించి నిన్ను అర్థించకుండా (కాపాడు). నీవు నన్ను మన్నించకపోతే, కరుణించకపోతే నేను నాశనమయిపోతాను."[51]

పరిశోధనల ద్వారా కూడా నిర్ధారితమవుతాయి. కాని ఒక ప్రపంచ వ్యాపితమయిన తుఫాను వచ్చిందని నమ్మడానికి భూమండలంలోని సమస్త భూభాగా ల్లోనూ ఎలాంటి ఆధారం దొరకదు. రెండవ విషయం, భూమండలంలోని అత్యధిక జాతుల్లో ఒక మహత్తరమయిన పెను తుఫాను వచ్చిన ఉల్లేఖ నాలు పురాతన కాలం నుంచీ ప్రసిద్ధమయి ఉన్నాయి. చివరికి ఆస్ట్రేలియా, అమెరికా, న్యూగని లాంటి బహుదూర ప్రాంతాల ప్రాచీన ఉల్లేఖనాలలోనూ దీని ప్రస్తావన కానవస్తుంది. దీన్నిబట్టి, ఒకప్పుడు ఈ జాతులన్నింటి పూర్వీకులు ఈ తుఫాను వచ్చిన ఆ ప్రాంతంలోనే నివసించి ఉండవచ్చు అనే నిర్ణయానికి రాగల అవకాశముంది. ఆ తరువాత వారి సంతానం భూమిలోని విభిన్న ప్రాంతాలలో వ్యాపించినప్పుడు వారితోపాటు ఈ ఉల్లేఖ నాలూ వెళ్ళాయి. (చూడండి, ఆరాఫ్: పాద సూచిక 47)

47. అంటే, నా ఇంటివారిని ఈ వినాశం నుండి కాపాడతానని నీవు వాగ్దానం చేశావు, నా కొడుకు కూడా నా ఇంటివారిలోని వాడే, అతన్నీ కాపాడు అని అర్థం.

48. అంటే నీ తీర్పు చివరి తీర్పు, దానికి అప్పీలు లేదు. నీవు చేసే తీర్పు ఏదయినా స్వచ్ఛమయిన జ్ఞానం ఆధారంగా, పూర్ణ న్యాయంతోనే చేస్తావు.

49. ఒక వ్యక్తి శరీరంలో ఒక అవయవం రోగగ్రస్తమయి క్రుళ్ళిపోగా దాన్ని శస్త్ర చికిత్స ద్వారా తీసివేయాలని డాక్టరు తీసుకున్న నిర్ణయం లాంటిది ఇది. రోగి ఏమో ఇది నా శరీర భాగం కదా దీన్ని ఎందుకు తీసివేస్తావని డాక్టర్ని అడుగు తున్నాడు; డాక్టరు దానికి బదులుగా, ఇది నీ శరీర భాగం కాదు, ఇది క్రుళ్ళిపోయింది అని అంటున్నాడు. అసలు ఆ క్రుళ్ళిపోయిన అవయవానికి శరీరంతో ఎలాంటి సంబంధం లేదని దీని భావం కాదు. నిజానికి భావమేమిటంటే, నీ శరీరానికి కావలసింది ఆరోగ్యవంతమయిన, ఉపయోగకరమయిన అవయవాలే గాని క్రుళ్ళిపోయినవి కావు. ఇవి స్వయంగానూ పనికిరావు. అవి మిగతా శరీరానికీ హాని కలిగిస్తాయి. అందు వల్ల శరీరానికి అవయవాల ఆవశ్యకత రీత్యా చెడిపోయిన ఈ అవయవం నీ శరీర భాగంగా మిగల్లేదు అన్నది. ఇదే విధంగా ఒక సుగుణశీలుడయిన తండ్రికి, నీ ఈ కొడుకు నీ కుటుంబం లోని వాడు కాదు, నైతికత, ఆచరణల రీత్యా చెడిపోయాడు అని చెప్పడమంటే అతన్ని కొడుకు కాడని చెప్పడం కాదు, ఈ చెడి పోయిన వ్యక్తి నీ సంస్కారవంతమయిన కుటుంబ సభ్యుడు అయ్యే అర్హత కోల్పోయాడు; అతను వంశావళి రీత్యా కుటుంబ సభ్యుడే కావచ్చు కాని నీ నైతిక కుటుంబంతో అతనికి ఎలాంటి

సంబంధం లేదు అని చెప్పడం మాత్రమే. నేడు జరుగుతున్న తీర్పు వంశం లేదా జాతి వివాదానికి సంబంధించింది కాదు, ఒక వంశావళిని రక్షించాలని, మరో వంశావళిని నాశనం చెయ్యాలని కాదు. ఇది తిరస్కారం– విశ్వాసాల మధ్య వివాదానికి తీర్పు. దీని ప్రకారం, కేవలం సౌజన్యశీలురు కాపాడబడతారు, దుష్టులు నిర్మూలించబడతారు.

కొడుకును 'మేలులేని వ్యవహారం' అని ప్రకటించి మరో యదార్థాన్ని గుర్తు చేయడం కూడా జరిగింది. స్థూల దృష్టిగల మనిషి తన సంతానాన్ని పోషించేదీ ప్రేమించేదీ కేవలం అది అతని కడుపున పుట్టిందని మాత్రమే. ఆ సంతానం గుణవంత మయినదా గుణహీనమయినదా అన్నది ముఖ్యం కాదు. కాని విశ్వాసి దృష్టి యదార్థ దృష్టి కాగలగాలి. అతను సంతానాన్ని ప్రకృతి నియమానుసారం దైవం తనకు అప్పగించిన మానవు లుగా భావించాలి. వారిని పెంచి పోషించి, శిక్షణ గరిపి, దైవం ప్రపంచంలో మానవుణ్ణి సృష్టించిన ఉద్దేశ్యం కొరకు వారిని సిద్ధపరచడం తన బాధ్యతగా భావించాలి. ఇక అతని సకల ప్రయత్నాలు, శ్రమ వల్ల కూడా అతని ఇంట పుట్టిన వ్యక్తి ఆ ఉద్దేశ్యాన్ని నెరవేర్చేవాడు కాలేకపోయాడు. ఇంకా విశ్వాసి అయిన తండ్రికి తనను అప్పజెప్పిన దైవానికీ విశ్వసనీయ దాసుడూ కాలేకపోయాడు. ఈ విధంగా తన ప్రయత్నం, శ్రమ అంతా వృధా పోయిందని ఆ తండ్రి భావించాలి. ఇలాంటి సంతానం పట్ల తండ్రికి ఏ మాత్రమయినా అనురాగం మిగలడానికి ఏ కారణమూ లేదు.

అలాంటప్పుడు సంతానం లాంటి ప్రియప్రదమయిన వారి విషయంలోనే ఈ వ్యవహారమయితే ఇక ఇతర బంధుగణం గురించి విశ్వాసి దృక్పథమేమయి ఉంటుందో అర్థం చేసుకో వచ్చు. విశ్వాసం అన్నది ఒక చింతనా ప్రధానమయిన, నైతిక గుణం. విశ్వాసి ఈ గుణం రీత్యానే విశ్వాసిగా పరిగణించబడ తాడు. ఒక విశ్వాసిగా ఇతర మానవులతో అతని అనుబంధం నైతిక ప్రధానమయినది, విశ్వాసపరమయినదే తప్ప మరో విధంగా రూపొందదు. శారీరక సంబంధంతో అతనికి బంధువు లయినవారు ఈ గుణంలో కూడా అతనితో పాటు సహచరు లయితే నిస్సందేహంగా వారు అతని నిజ బంధువులే. కాని ఒకవేళ వారు ఈ గుణం లేని వారయితే, విశ్వాసి వారితో కేవలం భౌతికమయిన బాంధవ్యం కలిగి ఉంటాడు, అతని మనఃపూర్వకమయిన, ఆత్మప్రధానమయిన సంబంధం వారితో ఏర్పడజాలదు. విశ్వాసం, తిరస్కారాల వివాదంలో వారు విశ్వాసికి వ్యతిరేకంగా ఎదురయితే, అతని దృష్టిలో తన వారయినా, పరాయి వారయినా సమానమే.

50. ఇలా సెలవిచ్చిన దాన్నిబట్టి మహనీయ నూహ్ (అ)లో విశ్వాస తేజం కొరవడిందేమోనని, లేదా ఆయనలో అజ్ఞానపు ఛాయ ఉండేదేమోనని అనుకోవడం తప్పు. వాస్తవానికి ప్రవక్తలు కూడా మానవులే. ఒక విశ్వాసికి ఉద్దిష్టమయిన పరిపక్వత, ప్రామాణికత పైన స్థిరంగా నిలువడం ఏ మానవునికయినా సులువుగా సాధ్యమయ్యే విషయం కాదు. పలుమార్లు అతిసున్నితమయిన మానసికావస్థల్లో ప్రవక్తలాంటి ఉన్నతుడు, శ్రేష్ఠుడూ కూడా కాస్సేపటికి తన మానవీయ బలహీనతకు లోనవగలడు. కాని ఆయనకు తన పాదం ఉద్దిష్ట ప్రమాణానికి దిగువన పడుతుందన్న స్పృహ కలగగానే లేదా దైవం చేత స్పృహ కలిగించబడగానే ఆయన తౌబా (పశ్చాత్తాపంతో మరలడం) చేస్తాడు, తన తప్పును సరిదిద్దుకోవడానికి ఒక్క క్షణం కూడా ఆలసించడు. మహనీయ నూహ్ (అ) నైతిక ఉన్నతికి ఇంతకన్నా మహత్తర నిరూపణ మరేం కాగలదు: ఇప్పుడిప్పుడే తన కళ్ళముందరే నవయవ్వనంలో ఉన్న కుమారుడు నీట మునిగిపోయాడు; ఆ దృశ్యం వల్ల గుండె గొంతులోకి వచ్చేస్తోంది; కాని సత్యాన్ని వదలి అసత్యానికి తోడ్పాటు ఇచ్చిన కొడుకును, కేవలం తన కడుపున పుట్టాడని తనవాడుగా భావించడం అజ్ఞానపు భావనే కాని మరేమీ కాదని అల్లాహ్ హెచ్చరించగానే ఆయన తన గుండె గాయాన్ని ఖాతరు చేయకుండా ఇస్లామ్ కోరే ఆలోచనా విధానానికి మరలుతారు. ఇది సాధారణ నైతిక స్థాయి కాదు!

51. నూహ్ (అ) కుమారుని ఈ గాధ వివరించి తద్వారా, అల్లాహ్ తన న్యాయ నిర్ణయం ఎంత నిష్పక్షమయినదో, అది ఎంత ఖచ్చితమయినదో అతి హృద్యంగా తెలిపాడు. మక్కా బహు దైవారాధకులు, తాము ఎలాంటి పనులు చేసినా తమపైన దేవుని ఆగ్రహం కలగదని భావించేవారు, తాము హజ్రత్ ఇబ్రాహీమ్ సంతానమని, తమకు ఫలానా దేవతల అండదండలున్నాయని ధీమాతో అలా అనుకునేవారు. క్రైస్తవులు, యూదులు కూడా అలాగే భావించేవారు, నేటికీ భావిస్తున్నారు. చాలా మంది తప్పుడు భావనలకు లోనయిన ముస్లిములు కూడా ఇలాంటి అసత్యపు నమ్మకాల ఆధారంగా నేడు జీవిస్తున్నారు. మేము ఫలానా అయ్యగారి సంతానం,

قِيْلَ يٰنُوْحُ اهْبِطْ بِسَلٰمٍ مِّنَّا وَبَرَكٰتٍ عَلَيْكَ وَ عَلٰٓى اُمَمٍ مِّمَّنْ مَّعَكَ ؕ وَاُمَمٌ سَنُمَتِّعُهُمْ
ثُمَّ يَمَسُّهُمْ مِّنَّا عَذَابٌ اَلِيْمٌ ۝ تِلْكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهَآ اِلَيْكَ ۚ مَا كُنْتَ
تَعْلَمُهَآ اَنْتَ وَلَا قَوْمُكَ مِنْ قَبْلِ هٰذَا ۛ فَاصْبِرْ ؕ اِنَّ الْعَاقِبَةَ لِلْمُتَّقِيْنَ ۝ ع ۴ ۴
وَاِلٰى عَادٍ اَخَاهُمْ هُوْدًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اِنْ اَنْتُمْ اِلَّا مُفْتَرُوْنَ ۝
يٰقَوْمِ لَآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا ؕ اِنْ اَجْرِيَ اِلَّا عَلَى الَّذِيْ فَطَرَنِيْ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ۝

48 ఆదేశమయింది, "నూహ్, దిగిపో,[52] మా పక్షాన శాంతిశ్రేయాలు, శుభాలు – నీకూ, నీతోపాటు ఉన్న వర్గాలకు; మరికొన్ని వర్గాలకయితే, మేము కొంత కాలానికిగాను జీవన సామగ్రిని అనుగ్రహిస్తాము, ఆ తరువాత మా వద్ద నుండి వ్యధాభరితమయిన శిక్ష వారిని పట్టుకుంటుంది."

49 ముహమ్మద్, ఇవన్నీ అజ్ఞాత సమాచారాలు, వీటిని మేము నీ వద్దకు వహీ ద్వారా పంపుతున్నాము. ఇతఃపూర్వం వీటిని నీవూ ఎరుగవు, నీ జాతీ ఎరుగదు. కనుక సహనం వహించు, పరిణామఫలం నిష్ఠాపరులయిన వారి పక్షానే తేలుతుంది.[53] (ع 4)

50 – 52 ఇంకా ఆద్ (జాతి) వద్దకు మేము వారి సోదరుడు హూద్‌ను పంపాము.[54] అతను ఇలా అన్నాడు, 'నా సోదర జాతీయులారా, అల్లాహ్‌నే ఆరాధించండి, ఆయన తప్ప మరో దేవుడెవడు మీకు లేడు. మీరు కేవలం అబద్ధాలనే కల్పించుకున్నారు.[55] నా జాతి సోదరులారా, ఈ పనికి నేను మీ నుంచి ఎలాంటి ప్రతిఫలాన్నీ కోరడం లేదు. నా ప్రతిఫలం బాధ్యత అయితే నన్ను సృష్టించిన వానిపైనే ఉంది. మీరు ఏ కాస్తయినా బుద్ధినుపయోగించరా?[56]

ఫలానా గురువుగారి ఆసరా గలవారము, వారి సిఫారసు ద్వారా అల్లాహ్ న్యాయ నిర్ణయం నుంచి తప్పించుకోవచ్చు అని భావిస్తారు. కాని ఇక్కడ చూపించిన దృశ్యంలో, అతి గౌరవనీయుడయిన ఒక ప్రవక్త తన కళ్ళ ఎదుట తన గుండె ముక్క మునిగిపోతూ ఉంటే చూస్తూ ఎనలేని ఆవేదనతో తన కొడుకు క్షమాభిక్షకై వేడుకుంటాడు. కాని దైవ సన్నిధానం నుంచి మందలింపు ప్రాప్తిస్తుంది. తండ్రి ప్రవక్త కావడం కూడా ఒక దుష్టుడయిన కొడుకును దైవయాతన నుండి కాపాడలేదు.

52. అంటే, ఓడ నిలిచిన కొండ మీది నుంచి అన్న మాట.

53. అంటే, నూహ్ (అ), ఆయన సహచరులే చివరికి విజయులయినట్లే, నీవూ నీ సహచరులూ విజయులవుతారని భావం. దేవుని నియమం ఇదే. ప్రారంభంలో సత్య విరోధులు ఎంతగా విజయం సాధించినా అంతిమ విజయం మటుకు, ఆలోచన, ఆచరణల అపమార్గాలను తప్పించుకుని, దైవ భయంతో, సత్య ధ్యేయంతో పని చేసేవారినే వరిస్తుంది. అందువల్ల ప్రస్తుతం నీకు ఎదురవుతున్న ఆపదలు, విపత్తులు, కష్టాలకు, నీ సందేశాన్ని అణచివెయ్యడంలో నీ విరోధులకు ప్రాప్తమవుతున్నట్లు కనిపిస్తున్న విజయాలకు నీవు ఖిన్నుడవరాదు. ధైర్యంతో సహనంతో నీ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ ముందుకు సాగాలి.

54. ఆరాఫ్ సూరా, 32 నుండి 39వ ఆయత్‌లలోని పాద సూచికలు కూడా చూడండి.

55. అంటే మీరు సేవ, పూజాపురస్కారాలు అర్పించుకునే ఇతర

وَ يٰقَوْمِ اسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ تُوْبُوْٓا اِلَيْهِ يُرْسِلِ السَّمَآءَ عَلَيْكُمْ مِّدْرَارًا وَّيَزِدْكُمْ
قُوَّةً اِلٰى قُوَّتِكُمْ وَلَا تَتَوَلَّوْا مُجْرِمِيْنَ ۝ قَالُوْا يٰهُوْدُ مَا جِئْتَنَا بِبَيِّنَةٍ وَّمَا نَحْنُ
بِتَارِكِيْٓ اٰلِهَتِنَا عَنْ قَوْلِكَ وَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِيْنَ ۝ اِنْ نَّقُوْلُ اِلَّا اعْتَرٰىكَ بَعْضُ
اٰلِهَتِنَا بِسُوْٓءٍ ۭ قَالَ اِنِّىْٓ اُشْهِدُ اللّٰهَ وَاشْهَدُوْٓا اَنِّىْ بَرِيْۗءٌ مِّمَّا تُشْرِكُوْنَ ۝

నా జాతి ప్రజలారా, మీ ప్రభువుని క్షమాభిక్షకై అర్థించండి. ఆపైన ఆయన వైపునకు మరలండి, ఆయన మీ కొరకు ఆకాశగవాక్షాలు తెరచివేస్తాడు, నేటి మీ శక్తికి మరింత శక్తిని (కలిపి) వృద్ధిచేస్తాడు.[57] అపరాధులవలె (దైవదాస్యం నుండి) విముఖులవకండి."

53 - 54... వారు బదులుగా ఇలా అన్నారు, "హూద్, నీవు మా వద్దకు స్పష్టమయిన నిరూపణ ఏదీ తీసుకురాలేదు,[58] నీవు చెప్పినంత మాత్రాన మేము మా ఆరాధ్యులను వదులుకోలేము. ఇంతకూ మేము నిన్ను విశ్వసించేవారము కాము. మా అభిప్రాయంలో నీపైన మా ఆరాధ్యులలో ఎవరిదో వ్రేటు పడినట్లుంది."[59]

...54 - 57 హూద్ ఇలా పలికాడు, "నేను అల్లాహ్ నిరూపణను మీ ముందుంచుతున్నాను.[60] మీరే సాక్షులుగా ఉండండి, దైవాన్ని కాదని ఇతరుల నెవరినయితే మీరు దైవత్వంలో సహవర్తులుగా ఎంచుతున్నారో వారి పట్ల నేను నా సంబంధరాహిత్యాన్ని ప్రకటిస్తున్నాను.[61]

ఆరాధ్యులకు, వాస్తవానికి, ఎలాంటి దైవత్వపు లక్షణాలు, శక్తులు లేవు; దాస్యం, ఆరాధనలకు ఎలాంటి అర్హతా వారికి లేదు. మీరు అనవసరంగా వారిని ఆరాధ్యులుగా చేసుకున్నారు; వారు మీ అవసరాలు తీరుస్తారని అకారణంగా ఆశపెట్టుకున్నారు.

56. ఇది ఎంతో భావగర్భితమయిన వాక్యం. ఇందులో ఒక పెద్ద నిరూపణ దాగి ఉంది. దీని భావమేమిటంటే, ఏ విధంగా నయితే మీరు నా మాటను మరీ స్థూల దృష్టితో ఉపేక్షిస్తున్నారో, దాన్ని గురించి గంభీరంగా యోచించడం లేదో దాన్నిబట్టి చూస్తే మీరు బుద్ధి నుపయోగించడంలేదని తేలుతోంది. మీరు బుద్ధినుప యోగించేవారయితే తప్పక ఆలోచించేవారు: ఒక వ్యక్తి తన స్వార్థమేదీ లేకుండా సందేశం, ప్రచార ప్రబోధాలు, హితోప దేశాల ఈ ఇక్కట్లన్నీ భరిస్తున్నాడంటే, అతని ఈ శ్రమ, కృషిలో అతని వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనమేదీ కానరానప్పుడు, అతనికి గల అచంచల విశ్వాసం, సందేహరాహిత్యాలకు ఏదో గట్టి ఆధారం, అతని అంతరాత్మ తృప్తికి ఏదో దృఢమయిన కారణం తప్పక ఉంటుంది. అందువల్లనే అతను తన సౌఖ్యాలు, సౌకర్యాలు అన్నీ త్యజించి తన బాగోగులను ఖాతరు చేయకుండా తనను తాను ప్రమాదంలో పడవేసుకున్నాడు. శతాబ్దుల తరబడి పేరుకుపోయి కరుడుగట్టిన నమ్మకాలకు, ఆచారాలకు, జీవిత విధానానికి వ్యతిరేకంగా నిలబడి పర్యవసానంగా ప్రపంచ మంతటితో శత్రుత్వం కొనితెచ్చుకున్నాడు. ఇలాంటి వ్యక్తి మాట తేలికయినది కారాదు. కాస్తయినా ఆలోచించకుండా ఇట్టే కొట్టి పారేయడం, దాని గురించి గంభీరంగా పరిశీలించే, యోచించే శ్రమ కూడా మనస్సుకు కలిగించకపోవడం జరగరాదు.

57. ఇది కూడా మొదటి రుకూలో మహనీయ ముహమ్మద్(స) చేత పలికించిన మాటే. అంటే, 'మీ ప్రభువును క్షమాభిక్షకై వేడుకోండి, ఆయన వైపునకు మరలిరండి, ఆయన మీకు ఉత్తమ జీవిత సామగ్రినిస్తాడు' అన్నది. దీన్నిబట్టి పరలోకంలో మటుకే కాదు, ప్రపంచంలోనూ జాతుల అదృష్టాల ఉత్థాన పతనాలు నైతికత ఆధారంగానే జరుగుతాయని తెలుస్తోంది. పరమ

مِنْ دُوْنِهٖ فَكِيْدُوْنِيْ جَمِيْعًا ثُمَّ لَا تُنْظِرُوْنِ ۝ اِنِّيْ تَوَكَّلْتُ عَلَى اللّٰهِ رَبِّيْ
وَرَبِّكُمْ ؕ مَا مِنْ دَآبَّةٍ اِلَّا هُوَ اٰخِذٌ بِنَاصِيَتِهَا ؕ اِنَّ رَبِّيْ عَلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ۝ فَاِنْ تَوَلَّوْا فَقَدْ اَبْلَغْتُكُمْ مَّآ اُرْسِلْتُ بِهٖٓ اِلَيْكُمْ ؕ وَيَسْتَخْلِفُ
رَبِّيْ قَوْمًا غَيْرَكُمْ ۫ وَلَا تَضُرُّوْنَهٗ شَيْـًٔا ؕ اِنَّ رَبِّيْ عَلٰى كُلِّ شَيْءٍ حَفِيْظٌ ۝

మీరందరూ కలసి నాకు వ్యతిరేకంగా చేయదలచుకున్నదేమిటో అందులో ఎలాంటి లోటు రానివ్వకండి, నాకూ ఏ మాత్రం వ్యవధినివ్వకండి,[62] నా భారమయితే అల్లాహ్‌పైనే మోపాను, ఆయనే నాకూ ప్రభువు, మీకూ ప్రభువు. ఏ ప్రాణి లలాటకురులూ ఆయన పట్టుకు దొరకకుండా లేవు. నిస్సందేహంగా నా ప్రభువు రుజుమార్గానే ఉన్నాడు.[63] మీరు విముఖులవుతున్నట్లయితే అలాగే కానివ్వండి; ఏ సందేశమయితే ఇచ్చి నన్ను మీ వద్దకు పంపించడం జరిగిందో అది మాత్రం నేను మీకు అందజేశాను. ఇక నా ప్రభువు మీ స్థానే మరో జాతిని ఆవిర్భవింపజేస్తాడు, మీరు ఆయనకు ఏ హానీ తలపెట్టలేరు.[64] నిశ్చయంగా ప్రతి దాన్ని పరిరక్షించేవాడు నా ప్రభువే.”

ప్రభువు అల్లాహ్, ఈ విశ్వాన్ని పరిపాలిస్తున్న విధానం నైతిక సూత్రాల ఆధారంగా ఏర్పడిందే తప్ప, నీతిపరమయిన మంచీ చెడుల విచక్షణలేని భౌతిక సూత్రాల ఆధారంగా కాదు. ఈ మాటను ఖుర్‌ఆన్‌లో పలు చోట్ల ప్రస్తావించడం జరిగింది. ఒక జాతికి ప్రవక్త ద్వారా దేవుని సందేశం అందినప్పుడు ఆ జాతి భాగ్యం ఆ సందేశంతో ముడివడి పోతుంది. ఆ జాతి దాన్ని స్వీకరిస్తే అల్లాహ్ దాని కొరకు తన వరప్రసాదాలు, శుభాల ద్వారాలు బార్లా తెరచివేస్తాడు. దాన్ని తిరస్కరిస్తే ఆ జాతిని నిర్మూలించడం జరుగుతుంది. అంటే దైవం మానవునితో వ్యవహరించేందుకు ఏర్పరచిన నైతిక నియమావళిలో ఇదొక అధికరణ లాంటిది. అదే విధంగా ఈ నియమావళిలోని మరో అధికరణ, ప్రాపంచిక సౌఖ్యాలకు మోసపోయి అధర్మం, అపరాధాల దారుల్లో నడిచే జాతి అంతిమ పరిణామం వినాశం అన్నది. కాని అది తన ఆ దుష్టపరిణామం వైపునకు కళ్ళు మూసుకుని పరిగెడుతున్న సమయంలో అది తన తప్పును తెలుసుకుని, అవిధేయతా విధానాన్ని విడనాడి దైవదాస్యం వైపునకు మరలి వస్తే దాని అదృష్టం పండుతుంది; దాని కార్య వ్యవధిలో వృద్ధి చేయడం జరుగుతుంది; భవిష్యత్తులో దానికి శిక్షకు బదులు బహుమానం, పదోన్నతి, ఘనత లభించే నిర్ణయం జరుగుతుంది.

58. అంటే ఏదయినా కళ్ళకు కట్టినట్టు కనిపించే చిహ్నం, లేదా ఏదయినా స్పష్టమయిన నిరూపణ. దాని ద్వారా, దైవం నిన్ను పంపాడని, నీవు అందజేసే విషయం సత్యమయినదేనని మేము సందేహరహితంగా తెలుసుకోగలగాలి.

59. అంటే, నీవు ఏదేనీ, దేవతకో లేదా ఏ మత పురుషుని ఆస్థానంలోనో ఏదో అపచారం చేసి ఉంటావు. దాని దుష్పరిణామమే అనుభవిస్తున్నావు - మతిచలించినట్లు మాట్లాడుతున్నావు. నిన్న గౌరవంగా సత్కరించిన బస్తీలలోనే నేడు నిన్ను తిట్లతో, రాళ్ళతో సత్కరించడం జరుగుతోంది.

60. అంటే, నేను ఏ సాక్ష్యమూ తీసుకురాలేదని కదూ మీరంటున్నారు. నిజానికి చిన్నచిన్న సాక్ష్యాలు ఉంచడానికి బదులు నేను అన్నింటికంటే పెద్ద సాక్ష్యాన్నే మీ ముందు పెడుతున్నాను. అది దేవుని సాక్ష్యం. ఆయన తన దైవత్వంతోపాటు, నిఖిల జగతినంతటా, మూలమూలన, ప్రతిగోచర సృష్టికళారూపంలో సాక్ష్యమిస్తున్నాడు. నేను మీకు వివరించే యదార్థాలన్నీ ఆసాంతం సత్యమని, వాటిలో అసత్యపు ఛాయకూడా లేదని, మీరు ఏర్పరచుకున్న భావనలు కేవలం కల్పనలని, వాటిలో సత్యత అన్నది ఏ కోశానా లేదని సాక్ష్యమిస్తున్నాడాయన.

61. 'నీవు చెబితే మేము మా ఆరాధ్యుల్ని వదలుకోలేమని'

وَلَمَّا جَآءَ اَمۡرُنَا نَجَّيۡنَا هُوۡدًا وَّالَّذِيۡنَ اٰمَنُوۡا مَعَهٗ بِرَحۡمَةٍ مِّنَّا ۚ وَنَجَّيۡنٰهُمۡ مِّنۡ عَذَابٍ غَلِيۡظٍ ۝

وَتِلۡكَ عَادٌ ۖ جَحَدُوۡا بِاٰيٰتِ رَبِّهِمۡ وَعَصَوۡا رُسُلَهٗ وَاتَّبَعُوۡۤا اَمۡرَ كُلِّ جَبَّارٍ عَنِيۡدٍ ۝ وَاُتۡبِعُوۡا فِىۡ هٰذِهِ الدُّنۡيَا لَعۡنَةً وَّيَوۡمَ الۡقِيٰمَةِ ؕ اَلَاۤ اِنَّ عَادًا كَفَرُوۡا رَبَّهُمۡ ؕ اَلَا بُعۡدًا لِّعَادٍ قَوۡمِ هُوۡدٍ ۝

وَاِلٰى ثَمُوۡدَ اَخَاهُمۡ صٰلِحًا ؕ قَالَ يٰقَوۡمِ اعۡبُدُوا اللّٰهَ مَا لَكُمۡ مِّنۡ اِلٰهٍ غَيۡرُهٗ ؕ هُوَ اَنۡشَاَكُمۡ مِّنَ الۡاَرۡضِ وَاسۡتَعۡمَرَكُمۡ فِيۡهَا فَاسۡتَغۡفِرُوۡهُ ثُمَّ تُوۡبُوۡۤا اِلَيۡهِ ؕ اِنَّ رَبِّىۡ قَرِيۡبٌ مُّجِيۡبٌ ۝

58 తరువాత మా ఆదేశం వచ్చేసినపుడు మేము మా కారుణ్యంతో హూద్‌కు, అతనితోపాటు విశ్వసించిన వారికీ విముక్తిని కలిగించాము. అత్యంత కఠినమయిన యాతన నుండి వారిని కాపాడాము.

59 - 60 ఇదో వీరు ఆద్ (ప్రజలు); తమ ప్రభువు ఆయత్‌లను వారు తిరస్కరించారు, ఆయన సందేశహరుల మాటను కాదన్నారు,[65] ప్రతి బలాఢ్యుడయిన సత్య విరోధిని అనుసరిస్తూ వచ్చారు. కడకు ఈ లోకంలోనూ వారిని అభిశపించడం జరిగింది, ప్రళయ దినాన కూడా జరుగుతుంది. బాగా వినండి, ఆద్ తమ ప్రభువునే తిరస్కరించిన వారు, వినండి, దూరాన విసిరివేయబడ్డారు ఆద్, హూద్ జాతి ప్రజలు. ع 5

61 సమూద్ జాతి వద్దకు మేము వారి సోదరుడు సాలిహ్‌ని పంపాము.[66] అతడు చెప్పాడు, "నా జాతి జనులారా, అల్లాహ్ దాస్యం చేయండి, ఆయన తప్ప మీకు దేవుడు మరెవడూ లేడు. ఆయనే మిమ్మల్ని భువిలో నుండి సృజించాడు, ఇక్కడ మిమ్మల్ని వసింపజేశాడు.[67] కనుక మీరు ఆయన్ని క్షమాభిక్షను అర్థించండి,[68] ఆయన వైపునకు మరలిరండి, నిశ్చయంగా నా ప్రభువు అతి సమీపాన ఉన్నాడు, వేడుకోళ్ళకు ఆయన సమాధానమూ ఇస్తాడు."[69]

చెప్పేవారి వాదనకు ఇది సమాధానం, 'నా తీర్పు కూడా వినండి, మీ ఈ ఆరాధ్యుల పట్ల నాకూ ఎటువంటి సంబంధం లేదు' అని సెలవీయడం జరిగింది.

62. 'నీపైన మా ఆరాధ్యుల వ్రేటు పడింది' అని వారన్న దానికి ఇది బదులు. (చూడండి, యూనుస్ : 71)

63. అంటే ఆయన ఏది చేసినా సరయినదే చేస్తాడు. ఆయన చేసే ప్రతి పనీ సవ్యమయినది. ఆయన సన్నిధానం చీకటి రాజ్యం కాదు, పరిపూర్ణమయిన సత్యం, న్యాయం ఆధారంగా ఆయన దైవత్వపు పరిపాలన చేస్తున్నాడు. మీరు మార్గవిహీనులు, దుష్టులూ అయినప్పటికీ సాఫల్యం పొందడం, అలాగే నేను రుజువర్తనుడనయి సదాచారుడనయి కూడా నష్టపోవడం ఎలా సంభవం?

64. మేము నిన్ను విశ్వసించేవారము కాము అని వారు అన్న దానికి ఇది సమాధానం.

65. వీరి వద్దకు వచ్చిన దైవ సందేశహరుడు ఒక్కడే అయినా, అతను అందజేసే సందేశం మటుకు, సర్వకాలాల్లో, సమస్త జాతుల్లో దేవుని సందేశహరులు సదా అందజేస్తూ వచ్చిన సందేశమే. అందువల్లనే ఒక్క ప్రవక్త పట్ల అవిధేయత చూపినా ప్రవక్తలందరి పట్ల అవిధేయతగానే పరిగణించబడుతుంది.

66. ఇక్కడ ఆరాఫ్ సూరా: 73-84 ఆయత్‌లలోని పాద సూచికలూ ముందుంచుకోవాలి.

67. అల్లాహ్ తప్ప మరో నిజ ఆరాధ్యుడు లేడని మొదటి వాక్యంలో చేసిన వాదనకు ఇది నిరూపణ. ముష్రికులు

قَالُوْا يٰصٰلِحُ قَدْ كُنْتَ فِيْنَا مَرْجُوًّا قَبْلَ هٰذَآ اَتَنْهٰىنَآ اَنْ نَّعْبُدَ
مَا يَعْبُدُ اٰبَآؤُنَا وَاِنَّنَا لَفِيْ شَكٍّ مِّمَّا تَدْعُوْنَآ اِلَيْهِ مُرِيْبٍ ۝

62 వారిలా అన్నారు, "సాలిహ్! లోగడ మేము ఎన్నో ఆశలు పెట్టుకున్నటువంటి వ్యక్తివి మాలో నీవే.[70] (అలాంటిది), మా తాతముత్తాతలు[71] పూజిస్తూ వచ్చిన ఆరాధ్యుల పూజ నుండి నీవు మమ్మల్ని వారించాలని అనుకుంటున్నావా? నీవు మమ్మల్ని ఆహ్వానిస్తున్న విధానం పట్ల మాకు తీవ్రమయిన ఆశంక ఏర్పడింది, అది మమ్మల్ని మరీ సందిగ్ధావస్థలో పడవేసింది."[72]

(బహుదైవారాధకులు) కూడా స్వయంగా తమ సృష్టికర్త దేవుడే అని అంగీకరిస్తారు. అదే అంగీకృత యదార్థాన్ని నిరూపణగా ముందుంచి హజ్రత్ సాలిహ్ వారికి బోధపరుస్తున్నారు. భూమిలోని నిర్జీవ పదార్థాల మిశ్రమంతో మీకు ఈ మానవ అస్తిత్వాన్ని ప్రసాదించినవాడు అల్లాహ్ అయినప్పుడు, మిమ్మల్ని భూమిలో వసింపజేసిన వాడూ ఆయనే అయినప్పుడు, అల్లాహ్ తప్ప మరెవరి దైవత్వమయినా ఎలా సాధ్యం? మీరు దాస్యం, ఆరాధన చేసేందుకు ఇతరులకు ఎవరికయినా హక్కు ఎలా ప్రాప్తిస్తుంది?

68. అంటే ఇప్పటి వరకు మీరు ఇతరులకు చేసిన సేవ, పూజా పురస్కారాల అపరాధానికి మీ ప్రభువును క్షమాభిక్ష అర్థించండి.

69. ఇది బహుదైవారాధకుల ఒక పెద్ద అపోహకు ఖండన, ఈ అపోహ సాధారణంగా వీరందరిలోనూ కానవస్తుంది. అన్ని కాలాల్లోనూ మానవుణ్ణి బహుదైవారాధనకు గురిచేసిన ప్రముఖ కారణాల్లో ఇదొకటి. వీరు దైవాన్ని తమ రాజులు, చక్రవర్తులు, పాదుషాల వలె ఊహించుకుంటారు. వారంతా తమ పాలిత ప్రజలకు దూరంగా తమ భవంతుల్లో భోగవిలాసాలు సాగిస్తుంటారు. వారి సన్నిధానంలోకి సాధారణ ప్రజల్లో ఎవ్వరూ ప్రవేశించలేరు. వారికి ఏదయినా విన్నపం పెట్టుకోవాలంటే అయ్యగారి ఆస్థాన సన్నిహితులను పట్టుకోవలసి ఉంటుంది. అదృష్టం పండి ఎవరి విన్నపమయినా అయ్యవారి ఉన్నత ఆస్థానానికి చేరుకుంటే ఆ అర్థకునికి స్వయంగా సమాధాన మివ్వడానికి వారి దైవత్వపు దర్పం అంగీకరించదు. బదులిచ్చే బాధ్యత కూడా ఆ సన్నిహితుల్లోనే ఎవరికయినా అప్పగించడం జరుగుతుంది. ఈ అపోహ కారణంగా జనం అలాగే నమ్మారు, చతురులయిన వారు జనాన్ని అలా నమ్మింప యత్నించారు కూడా. 'విశ్వవిరాట్టు' పవిత్ర ఆస్థానం సాధారణ మానవులకు అందుబాటులో ఉండదు, అది సుదూర విషయం. ఆ మహా సదనంలోకి ఓ సాధారణ వ్యక్తి ఎలా చేరగలుగుతాడు. అక్కడి వరకు ప్రార్థనలు చేరడం, తిరిగి బదులు దొరకడం ఏ విధంగానూ సాధ్యం కాదు. ఆ పరిశుద్ధ పరిజనుల మధ్యవర్తిత్వం అన్వేషించ నంతవరకు, పై వారికి మొక్కుబడులు, మొరలు, అర్చనలు అందజేసే కిటుకు తెలిసిన మత గురువుల సేవలు పొందనంత వరకు అది సాధ్యం కాదు. ఈ అపార్థం కారణంగానే దైవమూ మనుషుల మధ్యన అసంఖ్యాకమయిన చిల్లర దేవుళ్ళు, సిఫారసు దారుల పెద్ద గుంపు ఒకటి ఏర్పడింది. దానితోపాటు అర్చకులు, పూజారుల వ్యవస్థ (Priesthood) ఒకటి రూపొందింది. దీని మాధ్యమంలేనిదే అజ్ఞానపరమయిన మతాల అనుయాయులు పుట్టుక నుండి గిట్టుట వరకు ఏ మతపరమయిన ఆచారాన్నీ నిర్వర్తించలేరు.

హజ్రత్ సాలిహ్ (అ) అజ్ఞానపు మంత్రజాలాన్ని కేవలం రెండు పదాలతో పటాపంచలు చేసివేస్తారు. ఒకటి, అల్లాహ్ అతి సమీపాన ఉన్నాడు, రెండు, ఆయన సమాధానమిస్తాడు. అంటే, ఆయన మీకు సుదూరమయి ఉన్నాడన్న మీ అభిప్రాయం తప్పయినది; అలాగే మీరు నేరుగా ఆయన్ని పిలిచి తమ మొరలకు బదులు పొందలేరన్న అభిప్రాయం కూడా తప్పయినదే. ఆయన పరమోన్నత ప్రభువయినప్పటికీ ఆయన మీకు చాలా సమీపాన ఉన్నాడు. మీలో ఒక్కొక్క వ్యక్తీ ఆయన్ని తనకు చేరువన కనుగొనగలడు, ఆయనతో గుసగుసలాడ గలడు, ఒంటరిగానూ, అందరి మధ్యనూ, బహిరంగంగానూ, రహస్యంగానూ తన దరఖాస్తులు ఆయన సన్నిధిలో సమర్పించు కోగలడు. పైగా ఆయన ప్రతి దాసుని ప్రార్థనలకు నేరుగా సమాధానమిస్తాడు. విశ్వవిరాట్టు నెలకొలిపిన ప్రజా సదస్సు అన్ని వేళలా, ప్రతి వ్యక్తి కొరకూ తెరచివున్నప్పుడు, ప్రతి వ్యక్తికీ

قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَاٰتٰىنِيْ مِنْهُ رَحْمَةً فَمَنْ يَّنْصُرُنِيْ
مِنَ اللّٰهِ اِنْ عَصَيْتُهٗ ۫ فَمَا تَزِيْدُوْنَنِيْ غَيْرَ تَخْسِيْرٍ ﴿٦٣﴾ وَيٰقَوْمِ هٰذِهٖ نَاقَةُ اللّٰهِ لَكُمْ
اٰيَةً فَذَرُوْهَا تَاْكُلْ فِيْٓ اَرْضِ اللّٰهِ وَلَا تَمَسُّوْهَا بِسُوْٓءٍ فَيَاْخُذَكُمْ عَذَابٌ قَرِيْبٌ ﴿٦٤﴾

63 – 64 సాలిహ్ బదులుగా ఇలా పలికాడు, "సోదర జాతీయులారా, మీరు ఒక విషయాన్ని గురించి ఏమయినా ఆలోచించారా? నేను నా ప్రభువు వద్ద నుండి ఒక స్పష్టమయిన నిరూపణ పొంది ఉండగా ఆపైన ఆయన తన కారుణ్యంతో నన్ను అనుగ్రహించాడు. అలాంటప్పుడు నేను ఒకవేళ ఆయన పట్ల అవిధేయత కనబరచినట్లయితే అల్లాహ్ పట్టు నుండి నన్ను కాపాడే వాడెవడయినా ఉన్నాడా? మీరు నాకు ఏ విధంగా తోడ్పడగలరు – నన్ను మరింత నష్టంలో పడవేయడం తప్ప?[73] నా జాతి సోదరులారా, చూడండి ఇదో ఈ అల్లాహ్ ఒంటె మీకు ఒక సూచనవంటిది. దీన్ని దేవుని భూమిలో మేయడానికి స్వేచ్ఛగా వదలిపెట్టండి. దాన్ని ఎంత మాత్రం అడ్డగించకండి, లేకపోతే మీపైకి దేవుని శిక్ష తారసిల్లడానికి ఎంతోసేపు పట్టదు."

సమీపంగానే ఉన్నప్పుడు మీరు ఏ అవివేకానికి గురయ్యారు, ఆయన కోసం మధ్యవర్తుల్నీ, మాధ్యమాలనూ వెదుకుతూ తిరుగుతారేమీ? (బకర సూరా : పాద సూచిక 188 చూడండి.)

70. అంటే నీ బుద్ధి కుశలత, గ్రహణశక్తి, తెలివితేటలు, గాంభీర్యం, ఉదాత్తత, హుందాతనం చూసి నీవు గొప్ప వ్యక్తివి అవుతావని ఆశించాము. నీవూ బాగుపడతావు, మేము కూడా ఇతర జాతులు, తెగలకు ప్రతిగా నీ నేర్పూ ప్రతిభల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం దొరుకుతుందని ఎదురు చూశాము. కాని నీవేమో, దేవుని ఏకత్వమంటూ, పరలోక మంటూ కొత్త రాగాలాపన చేసి మా ఆశలనన్నింటినీ నీట ముంచావు. ఇలాంటి అభిప్రాయాలే మహనీయ ముహమ్మద్ (స)ని గురించి ఆయన సోదర జాతీయుల్లో కాన వచ్చేవి. వారు కూడా, ఆయన ప్రవక్తగా నియుక్తులు కాకమునుపు ఆయనలోని ఉత్తమ శక్తిసామర్థ్యాలను అంగీకరించేవారు. ఈ మనిషి గొప్ప వర్తకుడవుతాడని తమలో తాము అనుకునేవారు. ఇతని నిత్యజాగరూక బుద్ధి వల్ల తమకూ లాభాలు ఒనగూడుతాయని ఆశించేవారు. కాని వారి ఆశలకు విరుద్ధంగా ఆయన ఏకేశ్వరారాధన, పరలోక విశ్వాసం, ఉత్తమ నైతిక ప్రవర్తనలను గురించి సందేశ ప్రచారం చెయ్యడం మొదలుపెట్టగానే వారు ఆయన పట్ల నిస్పృహ చెందడమే కాక అయిష్టాన్నీ పెంచుకున్నారు. చాలా యోగ్యుడయిన మనిషండి, ఇతనికిదేమి పిచ్చి పట్టుకుందో, తన జీవితాన్నీ నిష్ప్రయోజనం చేసుకున్నాడు, మా ఆశలనూ వమ్ము చేశాడు అనుకోసాగారు.

71. అంటే, ఈ ఆరాధ్యులు ఆరాధనకు ఎందుకు అర్హులో, వాటి పూజ ఎందుకు చెయ్యాలో అన్న విషయానికి బహుశా ఇది నిరూపణ కాబోలు. ఇక్కడ అజ్ఞానం, ఇస్లామ్‌ల మధ్యన హేతుబద్ధ వాదనలో గల వ్యత్యాసం తేటతెల్లమయి ముందుకు వస్తుంది. మహనీయ సాలిహ్ (అ) ఏమో, అల్లాహ్ తప్ప మరో నిజమయిన ఆరాధ్యుడు లేడని అన్నారు. దానికి నిరూపణగా మిమ్మల్ని పుట్టించింది, భూమిపై వసింపజేసిందీ అల్లాహ్ కదా అని చెప్పారు. దానికి సమాధానంగా బహుదైవారాధకులయిన ఆయన జాతి ప్రజలు, మా ఈ ఆరాధ్యులు కూడా ఆరాధనార్హులే, వీరి ఆరాధనను త్యజించడం సాధ్యం కాదు, ఎందుకంటే తాత ముత్తాతల నాటి నుంచి వీరి ఆరాధన జరుగుతూ వస్తోంది. అంటే ఒకప్పుడెవడో తెలివిలేనివాడు వాతలు పెట్టుకున్నాడని వాతలు పెట్టుకుంటూనే ఉండాలి, చాలా కాలంగా ఇలా వాతలు పెట్టుకోవడం జరుగుతుందన్నది తప్ప మరో హేతుబద్ధమయిన, సమంజసమయిన కారణం ఏదీ అవసరం లేదన్న మాట!

72. ఈ అనుమానం, ఈ సంశయం ఏ విషయాన్ని గురించి? దీన్ని ఇక్కడ విశదపరచలేదు. కారణం, సంశయానికయితే అందరూ లోనయ్యారు, కాని ప్రతి ఒక్కరి సంశయం తీరువేరు.

فَعَقَرُوْهَا فَقَالَ تَمَتَّعُوْا فِيْ دَارِكُمْ ثَلٰثَةَ اَيَّامٍ ؕ ذٰلِكَ وَعْدٌ غَيْرُ مَكْذُوْبٍ ۝ فَلَمَّا
جَآءَ اَمْرُنَا نَجَّيْنَا صٰلِحًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَمِنْ خِزْيِ يَوْمِئِذٍ ؕ اِنَّ
رَبَّكَ هُوَ الْقَوِيُّ الْعَزِيْزُ ۝ وَاَخَذَ الَّذِيْنَ ظَلَمُوا الصَّيْحَةُ فَاَصْبَحُوْا فِيْ دِيَارِهِمْ
جٰثِمِيْنَ ۝ كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ؕ اَلَآ اِنَّ ثَمُوْدَا كَفَرُوْا رَبَّهُمْ ؕ اَلَا بُعْدًا لِّثَمُوْدَ ۝ ع ۶

65 కాని వారు ఒంటెను చంపివేశారు.దాని మీదట సాలిహ్ వారిని హెచ్చరించాడు, "సరే, ఇక మూడు రోజులపాటు ఇంకా మీ ఇళ్ళల్లో హాయి అనుభవించండి; ఈ గడువు అబద్ధంగా రుజువయ్యేది కాదు."

66 - 68... చివరికి మా తీర్పు సమయం ఆసన్నమయినప్పుడు మేము మా కారుణ్యంతో సాలిహ్‌ని, అతనితోపాటు విశ్వాసం గైకొన్న వారినీ కాపాడుకున్నాము, ఆనాటి పరాభవం నుండి వారిని రక్షించాము.[74] నిస్సందేహంగా నీ ప్రభువే నిజానికి సర్వశక్తిమాన్యుడూ సర్వాధికుడూను. పోతే, ఎవరయితే దౌర్జన్యం జరిపారో వారిని ఒక బలోపేతమయిన విస్ఫోటనం పట్టుకుంది. వారు తమ జనవాసాల్లో చలనరహితంగా పడి, అలాగే పడిపోయారు - అక్కడ వారు ఎప్పుడూ నివసించనే లేదన్నట్టుగా!

.... 68 ఇదో, సమూద్ ప్రజలు తమ ప్రభువు పట్ల తిరస్కారం చూపారు; అదో, దూరాన విసిరివేయబడ్డారు సమూద్! ع 6

ఇది సత్య సందేశంలోని ప్రత్యేకత. అది ప్రారంభమయినప్పుడు జనుల మనశ్శాంతి మాయమవుతుంది. ఒక విధమయిన వ్యాకులత సర్వసామాన్యమయిపోతుంది. అయితే ప్రతి వ్యక్తి భావాలు, అభిప్రాయాలు, అనుభూతులు వేరయినప్పటికీ ఈ వ్యాకులత అన్నది మటుకు అందరికీ ఎంతో కొంత ఉంటుంది. దీనికి పూర్వం ఎంతో సంతృప్తితో జనులు తమ మార్గ విహీనతల్లో కొట్టుమిట్టాడుకుంటూ ఉండేవారు. తాము చేస్తున్నదేమిటో ఆలోచించే అవసరం కూడా వారికి కలిగేది కాదు. కాని ఈ సందేశం ప్రారంభమయిన తరువాత ఆ తృప్తి అన్నది మిగులదు, మిగులజాలదు కూడా. (తృప్తి అన్నది మాయమయి, అసంతృప్తి నెలకొనడానికి కారణాలుగా ఈ విషయాలు ముందుకు వస్తాయి - అను): అజ్ఞాన వ్యవస్థలోని బలహీనతల్ని సత్య సందేశకుడు నిర్దయగా చేసే విమర్శనలు, సత్యాన్ని ధ్రువపరచేందుకు అతను అందజేసే బలవత్తరమయిన, మనసులను హత్తుకునే నిదర్శనాలు; పైగా అతని ఉన్నత నైతికత, సహనశీలత, హృదయ సౌజన్యత, నిజాయితీ తత్పరత, సంకల్ప నిరతి, నిష్కర్ష వైఖరి; వీటన్నింటికీ మకుటాయమానంగా ఎంతటి మొండి కట్టె హృదయాన్నయినా దోచుకునే అతని వివేచనాభరిత వ్యవహార శైలి; సమాజంలోని ఉత్తమ వ్యక్తిత్వాలన్నీ అతనికి ప్రభావితులయి, సత్యసందేశం కారణంగా వారి జీవితాల్లో అసాధారణమయిన విప్లవం సంభవించడం-ఇదంతా కలసి, సత్యం వచ్చిన తరువాత కూడా పాత అజ్ఞానపు విధానాలకే సమున్నతి చేకూరాలని కోరుకునే వారందరి హృదయాలలో ఆందోళనను రేకెత్తించేది.

73. అంటే నేను నా అంతర్‌జ్ఞానానికి విరుద్ధంగా, దైవం నాకు ప్రసాదించిన జ్ఞానానికి వ్యతిరేకంగా కేవలం మిమ్మల్ని సంతోషపెట్టడానికి అపమార్గాన్ని అవలంబించినట్లయితే దైవం పట్టు నుండి మీరు నన్ను తప్పించలేకపోవడమేకాక, మీ కారణంగా నా అపరాధం మరీ పెరిగిపోతుంది. నేను మీకు రుజుమార్గాన్ని చూపడానికి బదులు మిమ్మల్ని అపమార్గం పట్టించినందుకు అల్లాహ్ నన్ను మరింతగా శిక్షిస్తాడు.

74. సినాయ్ ద్వీపకల్పంలో ప్రసిద్ధి చెందిన కథనాలను బట్టి, సమూద్ జాతిపైన శిక్ష వచ్చిపడినప్పుడు హజ్రత్ సాలిహ్ అక్కడి నుండి హిజ్రత్ చేసి వెళ్ళిపోయారు. మహనీయ మూసా

وَلَقَدْ جَآءَتْ رُسُلُنَآ اِبْرٰهِيْمَ بِالْبُشْرٰى قَالُوْا سَلٰمًا ۭ قَالَ سَلٰمٌ فَمَا
لَبِثَ اَنْ جَآءَ بِعِجْلٍ حَنِيْذٍ ۝ فَلَمَّا رَآٰ اَيْدِيَهُمْ لَا تَصِلُ اِلَيْهِ نَكِرَهُمْ
وَاَوْجَسَ مِنْهُمْ خِيْفَةً ۭ قَالُوْا لَا تَخَفْ اِنَّآ اُرْسِلْنَآ اِلٰى قَوْمِ لُوْطٍ ۝
وَامْرَاَتُهٗ قَاۗىِٕمَةٌ فَضَحِكَتْ فَبَشَّرْنٰهَا بِاِسْحٰقَ ۙ وَمِنْ وَّرَاۗءِ اِسْحٰقَ يَعْقُوْبَ ۝

69 – 73 ఇదీ గమనించండి, మా దూతలు ఇబ్రాహీమ్ వద్దకు శుభవార్త తీసుకు వెళ్ళారు. నీకు సలామ్ (శాంతి కలుగుగాక) అని అన్నారు. సమాధానంగా ఇబ్రాహీమ్ కూడా మీకూ సలామ్ అని పలికాడు. మరికొద్ది సేపటిలోనే ఇబ్రాహీమ్ ఒక వేయించిన లేదూడ (వారి ఆతిథ్యానికి) తీసుకువచ్చాడు.[75] కాని వారి చేతులు భోజనం ముట్టకపోయేసరికి అతను వారి పట్ల అనుమానానికి లోనయ్యాడు, మనసులో వారి ఎడల భయపడసాగాడు.[76] వారన్నారు, "భయపడకు, మేమయితే లూత్ జాతి వద్దకు పంపబడ్డాము."[77] ఇబ్రాహీమ్ సతీమణి కూడా అక్కడే నిలబడి ఉంది, అది విని నవ్వేసింది.[78] అప్పుడు మేము ఆమెకు ఇస్‌హాక్‌ని గురించి, ఇస్‌హాక్ తరువాత యాకూబ్‌ని గురించి శుభవార్తనిచ్చాము.[79]

(అ)కు సంబంధించిన కొండ దాపులోనే మరో కొండ, నబి సాలిహ్ (ప్రవక్త సాలిహ్) అనే పేరుతో ఉంది. ఇక్కడే ఆ మహనీయుడు నివాసమున్నారని చెప్పుకుంటారు.

75. దైవదూతలు మహనీయ ఇబ్రాహీమ్ (అ) వద్దకు మానవ రూపంలో వెళ్ళారని దీన్నిబట్టి తెలుస్తోంది. ప్రారంభంలో వారు తమ్ము పరిచయం చేసుకోలేదు. ఆ కారణంగా వీరెవరో అపరిచిత అతిథులని హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) భావించారు. వారు రాగానే వారి ఆతిథ్యానికి ఏర్పాట్లు చేశారు.

76. కొందరు వ్యాఖ్యాతల ప్రకారం ఆ భయానికి కారణం, ఆగంతకులు భోంచేయడానికి జంకగానే హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) కు వారి సంకల్పం పట్ల అనుమానం వేయడం; వీరు ఏదయినా వైర సంకల్పంతో రాలేదు కదా అన్న ఆలోచన వచ్చి ఆయన భయాక్రాంతులయ్యారు. అరేబియాలో ఎవరయినా ఒకరి ఇంట ఆతిథ్యం స్వీకరించడానికి తిరస్కరిస్తే అతను అతిథిగా రాలేదు, ఏదో వినాశం తలపెట్టి వచ్చాడని భావిస్తారు. కాని ఈ వ్యాఖ్యానాన్ని తరువాతి ఆయత్ సమర్థించదు.

77. భోజనం పట్ల వారి నిరాసక్తిని బట్టి వారు దైవ దూతలని హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) పసిగట్టినట్లు వచన శైలిని బట్టి తెలుస్తోంది. దైవ దూతలు బహిరంగంగా మానవాకారంలో రావడం అసాధారణ పరిస్థితుల్లోనే జరుగుతుంది గనక హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) భీతిల్లారు. తన ఇంటి వారి వల్ల, లేదా బస్తీవాసుల వల్ల లేదా స్వయంగా తన వల్ల ఏదయినా తప్పు జరగలేదు గదా, దాన్ని గురించి మందలింపుగా దైవదూతలు ఈ రూపంలో రాలేదు గదా అన్నదే నిజానికి ఆయన భయం. కొందరు వ్యాఖ్యాతలు భావించిన (పైన పేర్కొన్న) విషయం భయానికి కారణమయి ఉంటే, దైవదూతలు, "భయపడకు, మేము నీ ప్రభువు పంపిన దైవదూతలం" అని అభయ మిచ్చేవారు. కాని వారు, ఆయన భయాన్ని పోగొట్టడానికి, "మేము 'లూత్' జాతి వైపునకు పంప బడ్డాము" అని అన్నారు. దీన్నిబట్టి హజ్రత్ ఇబ్రాహీమ్ (అ), వీరు దైవదూతలని తెలుసుకున్నట్టు ద్యోతకమవుతోంది. అయితే ఆయన ఆందోళనకు కారణం ఈ మహనీయులు పరీక్షా విపత్తు రూపంలో వేంచేశారే, ఎవరికి ముప్పు మూడనుంది, ఆ దౌర్భాగ్యుడెవడయి ఉంటాడు అన్న విషయమే.

78. దీన్నిబట్టి, దైవదూతలు మానవాకారంలో వచ్చినట్లు వినగానే ఇంటిల్లిపాది అందరూ ఆందోళనకు లోనయ్యారు. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) సతీమణి కూడా తత్తరపడుతూ వెలుపలికి వచ్చేశారు. తమ ఇంటిపైనో లేదా బస్తీ పైనో ఎలాంటి విపత్తు రావడం లేదని ఆవిడగారు వినగానే ఆవిడగారికి ప్రాణం లేచివచ్చినట్లయింది, ఆవిడ సంతోషించారు.

قَالَتْ يٰوَيْلَتٰى ءَاَلِدُ وَاَنَا عَجُوْزٌ وَّهٰذَا بَعْلِىْ شَيْخًا ۭ اِنَّ هٰذَا لَشَيْءٌ عَجِيْبٌ ۝ قَالُوْٓا اَتَعْجَبِيْنَ مِنْ اَمْرِ اللّٰهِ ۣ رَحْمَتُ اللّٰهِ وَبَرَكٰتُهٗ عَلَيْكُمْ اَهْلَ الْبَيْتِ ۭ اِنَّهٗ حَمِيْدٌ مَّجِيْدٌ ۝ فَلَمَّا ذَهَبَ عَنْ اِبْرٰهِيْمَ الرَّوْعُ وَجَاۗءَتْهُ الْبُشْرٰى يُجَادِلُنَا فِيْ قَوْمِ لُوْطٍ ۝

ఆమె ఇలా అన్నది, "అయ్యో, నా పాడుగాను,[80] నాకు ఇప్పుడు సంతానం కలగడం ఏమిటీ, నేనూ ముసలిపండునయిపోయాను, మా ఆయనా ముసలివారయిపోయారే?[81] ఇది మరీ చోద్యంగా ఉందే!" దైవదూతలు ఇలా పలికారు, "అల్లాహ్ ఆదేశం పట్ల ఆశ్చర్యపోతావా?[82] ఇబ్రాహీమ్ ఇంటివారలారా, మీపైనయితే అల్లాహ్ కారుణ్యం ఆయన శుభాలు వర్షిస్తున్నాయి. నిశ్చయంగా అల్లాహ్ అత్యంత స్తవనీయుడు, గొప్ప వైభవోపేతుడు."

74 - 76 తరువాత ఇబ్రాహీమ్ కలవరపాటు దూరమయి, (సంతాన ప్రాప్తి శుభవార్త వల్ల) అతని మనసుకు ఉల్లాసం కలగగా అతను లూత్ జాతి వ్యవహారంలో మాతో వాదులాట మొదలుపెట్టాడు.[83]

79. దైవదూతలు ఈ శుభవార్తను హజ్రత్ ఇబ్రాహీమ్‌కు బదులు హజ్రత్ సారాకు వినిపించడానికి కారణం ఏమిటంటే, ఇతఃపూర్వం హజ్రత్ ఇబ్రాహీమ్‌కు, ఆయన రెండవ భార్య హజ్రత్ హాజిరా వల్ల సయ్యిదినా ఇస్మాయీల్ (అలైహిస్సలామ్) కలిగి ఉన్నారు. హజ్రత్ సారా అప్పటి వరకు సంతానహీనగానే ఉన్నారు, ఆ కారణంగా ఆవిడగారి మనస్సు ఎంతో ఖేదావృత మయి ఉంది. ఆవిడ గారి ఆవేదనను దూరం చేయడానికి దైవదూతలు ఇస్‌హాక్ లాంటి మహా ఆదరణీయుడయిన కొడుకు పుడతాడన్న శుభవార్త మాత్రమే వినిపించలేదు, ఆ కొడుకు, తరువాత మనుమడు యాకూబ్ కూడా గొప్ప ప్రవక్త అవుతాడని తెలిపారు.

80. హజ్రత్ సారా నిజంగా సంతోషించడానికి బదులు దాన్ని తన దౌర్భాగ్యంగా భావించారని దీని అర్థంకాదు. మహిళలు సాధారణంగా ఆశ్చర్యకరమయిన సందర్భాలలో పలికే మాటల వంటిది ఇది. సాధారణంగా ఈ మాటల ఉద్దేశ్యం వీటి శాబ్దిక అర్థమయి ఉండదు, కేవలం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడమే అసలు ఉద్దేశ్యం.

81. బైబిల్ ప్రకారం, అప్పటికి హజ్రత్ ఇబ్రాహీమ్ వయస్సు 100 ఏళ్ళనీ, హజ్రత్ సారా వయస్సు 90 ఏళ్ళనీ తెలుస్తోంది.

82. భావమేమిటంటే, సాధారణతః ఈ వయసులో మానవులకు సంతానం కలుగదు. కాని దేవుని సృష్టిలో ఇలా జరగడం అసంభవమేమీ కాదు. పైగా ఈ శుభవార్త దైవం తరపున అందజేయబడినప్పుడు నీలాంటి విశ్వాసురాలు దీనికి ఆశ్చర్యపడవలసిన కారణమే లేదు.

83. 'వాదులాట' అన్న పదం ఈ సందర్భంలో హజ్రత్ ఇబ్రాహీమ్‌కు తన దైవంతో గల ప్రేమాతిశయ సంబంధాన్నీ, అభిమానాన్నీ సూచిస్తుంది. ఈ పదం వల్ల, దైవం, దాసుల మధ్య చాలా సేపటి వరకు అవును కాదనే చర్చ జరిగిన సన్నివేశం కళ్లముందర దర్శనమిస్తుంది. దాసుడు ఎలాగయినా 'లూత్' జాతికి విధించిన శిక్షను దాటవేయాలని పట్టుపడుతున్నాడు, దేవుడు సమాధానంగా ఈ జాతిలో ఇక శుభమంటూ ఏదీ మిగులలేదు, అపరాధాలు హద్దులు దాటి మన్నింపునకు తావులేకుండా చేశాయి అని అంటున్నాడు. కాని దాసుడు తిరిగి అదే విన్నపం చేస్తున్నాడు, 'ప్రభూ, ఇందులో ఏ మాత్రం మంచి అన్నది ఉన్నా దానికి కాస్త గడువు పెంచు, బహుశా ఆ 'మంచి' ఫలించి పెరగవచ్చునేమో!' బైబిల్‌లో ఈ వాదులాట వివరాలు కూడా కొన్ని ఉన్నాయి. కాని ఖుర్‌ఆన్‌లోని సంగ్రహ రూపంలో అర్థ విస్తృతి మెండుగా ఉంది. (పోల్చి చూడండి, ఆదికాండం - 18 : 23 - 32)

إِنَّ إِبْرٰهِيمَ لَحَلِيمٌ أَوَّاهٌ مُّنِيبٌ ۝ يٰإِبْرٰهِيمُ أَعْرِضْ عَنْ هٰذَا ۚ
إِنَّهُ قَدْ جَآءَ أَمْرُ رَبِّكَ ۖ وَإِنَّهُمْ آتِيهِمْ عَذَابٌ غَيْرُ مَرْدُودٍ ۝

యదార్థంగా ఇబ్రాహీమ్ ఎంతో సౌమ్యశీలుడు, మృదుస్వభావుడు, ఎట్టి పరిస్థితుల్లోనూ మా వైపునకు మరలేవాడు. (చివరికి మా దూతలు అతనికి ఇలా చెప్పారు), "ఇబ్రాహీమ్, ఈ విషయాన్ని వదలివెయ్యి, నీ ప్రభువు ఆదేశమయిపోయింది. ఇక ఆ జనావళికి ఈ శిక్ష పడి తీరుతుంది, దాన్ని ఎవ్వరూ మళ్ళించలేరు.[84]"

84. ఈ ప్రసంగ క్రమంలో, ముఖ్యంగా హజ్రత్ లూత్ (అ) గాధకు భూమికగా, హజ్రత్ ఇబ్రాహీమ్ (అ)కు చెందిన ఈ గాధ స్థూలంగా చూస్తే అతకనట్టుగానే కనిపిస్తుంది. కాని యదార్థానికి, గత చరిత్రలోని ఈ ఉదంతాలను ఇక్కడ ఉటంకించే ఉద్దేశ్యం రీత్యా ఇవి, సందర్భోచితమయినవిగానే ఉన్నాయి. దీని సంబంధాన్ని అర్థం చేసుకునేందుకు క్రింది విషయాలు రెంటిని దృష్టిలో ఉంచుకోవాలి:

1. సంబోధిత జనం కురైష్‌కి చెందిన వారు, హజ్రత్ ఇబ్రాహీమ్ సంతానం కావడం చేత అరేబియా మొత్తానికి గురు సంతానం (పీర్జాదె)గా వినుతికెక్కినవారు; కాబా గృహానికి పీఠాధిపతులు, మత, నైతిక, రాజకీయ, నాగరిక నాయకత్వాన్ని స్వంతం చేసుకున్నవారు; మాకు దేవుని ఆగ్రహం ఎలా సోకుతుంది, మేము దేవునికి ప్రియమయిన దాసుని సంతానం కదా, దైవ సన్నిధిలో మా విషయంలో సిఫారసు చేయడానికి ఆయన ఎలాగూ ఉన్నాడాయె అని గర్వాతిశయంలో మునిగితేలుతున్న వారు. ఈ తప్పుడు అహంభావాన్ని దెబ్బతీయటానికి మొదట ఒక సన్నివేశం చూపెట్టడం జరిగింది: హజ్రత్ నూహ్ (అ) లాంటి ఘనతగల ప్రవక్త తన కళ్ళెదుటే తన గుండె ముక్క మునుగుతూ ఉండగా చూసి తన కొడుకును కాపాడవలసిందని ఆవేదనా పూర్వకంగా దైవాన్ని వేడుకుంటున్నాడు. ఆయన సిఫారసు కొడుకుకు ఉపకరించకపోగా సిఫారసు చేసినందుకు తండ్రికి మందలింపు కూడా వినవలసి వచ్చింది. ఆ తరువాత ఇది రెండవ సన్నివేశం, స్వయంగా హజ్రత్ ఇబ్రాహీమ్ (అ)కు సంబంధించింది: ఒక వైపున ఆయనపైన అంతులేని అనుగ్రహాలు క్రుమ్మరించడం జరుగుతోంది, ఎంతో ప్రేమపూర్వకంగా ప్రస్తావించడం జరుగుతోంది, మరో వైపున ఆ ఇబ్రాహీమ్ 'ఖలీల్' (ఆప్తమిత్రుడు) కూడా న్యాయ వ్యవహారంలో జోక్యం చేసుకుంటే, ఆయన ఎంతగా పట్టుపట్టినా, అపరాధ జాతి విషయంలో ఆయన గారి సిఫారసును అల్లాహ్ త్రోసిపుచ్చాడు.

2. ఈ ప్రసంగం ద్వారా కురైష్‌కు మరో విషయం కూడా అవగతపరచాలన్నది ఉద్దేశ్యం. అది దేవుని ప్రతిచర్య ధర్మానికి సంబంధించింది. దాని విషయంలో జనులు పూర్తిగా తృప్తిచెంది నిర్భీతితో కూర్చున్నారు. అది చరిత్ర అంతటా ఏ విధంగా నిరంతరాయంగా, నియమబద్ధంగా వ్యక్తమవుతూ వచ్చిందో, స్వయంగా వారి చుట్టుపట్ల ఏ విధమయిన బహిరంగ నిదర్శనాలు దానికి సంబంధించినవి కానవస్తున్నాయో ఎత్తి చూపడం జరిగింది. ఒక వైపున హజ్రత్ ఇబ్రాహీమ్, ధర్మం కొరకు సత్యం కొరకు ఇల్లూ వాకిలీ వదలి ఒక కొత్త దేశంలో నివాసముంటున్నారు, పైకి ఎలాంటి శక్తీ ఆయనకు ఉన్నట్లు కానరావడం లేదు. కాని అల్లాహ్, ఆయన సదాచారానికి ఫలితంగా వృద్ధాప్యంలో ఇస్‌హాక్ (అ)ని వంధ్య భార్య కడుపున పండిస్తాడు. ఆ తరువాత ఇస్‌హాక్ ఇంట యాకూబ్ (అ) పుడతాడు. ఆయన ద్వారా బనీ ఇస్రాయీల్ వంటి మహోజ్వలమయిన సంతతి వెలిసింది. దాని ప్రాభవ ధ్వజం శతాబ్దాల తరబడి ఎగురుతూ ఉండింది. అదీ, హజ్రత్ ఇబ్రాహీమ్ ఇల్లూ వాకిలీ కోల్పోయిన కాందీశీకునిలా వచ్చి నివసించిన సిరియా పాలస్తీనా ప్రాంతంలో ఎగిరింది! మరో వైపున లూత్ జాతి, అదే భూభాగాన తన సంపన్నత, సౌభాగ్యాల మత్తులో మైమరచి దుశ్చేష్టలలో మునిగి తేలుతోంది. అది తన చేష్టలకు శాస్తి అనుభవించే సూచన ఏదీ బహుదూరాల వరకు కానరావడం లేదు. 'లూత్' (అ) చేసిన హితోపదేశాలను అది ఖాతరు చేయడం లేదు. అయితే ఇబ్రాహీమ్ (అ) సంతానం ద్వారా ఒక కీర్తిమంతమయిన జాతిని ఆవిర్భవింపజేయాలని నిర్ణయమయిన తేదీన, సరిగ్గా అదే తేదీన ఈ దుర్నీతిపరమయిన

وَلَمَّا جَآءَتْ رُسُلُنَا لُوْطًا سِيْٓءَ بِهِمْ وَضَاقَ بِهِمْ ذَرْعًا وَّقَالَ هٰذَا يَوْمٌ عَصِيْبٌ ۝
وَجَآءَهٗ قَوْمُهٗ يُهْرَعُوْنَ اِلَيْهِ ؕ وَمِنْ قَبْلُ كَانُوْا يَعْمَلُوْنَ السَّيِّاٰتِ ؕ قَالَ يٰقَوْمِ
هٰٓؤُلَآءِ بَنَاتِيْ هُنَّ اَطْهَرُ لَكُمْ فَاتَّقُوا اللّٰهَ وَلَا تُخْزُوْنِ فِيْ ضَيْفِيْ ؕ اَلَيْسَ مِنْكُمْ رَجُلٌ
رَّشِيْدٌ ۝ قَالُوْا لَقَدْ عَلِمْتَ مَا لَنَا فِيْ بَنٰتِكَ مِنْ حَقٍّ ۚ وَاِنَّكَ لَتَعْلَمُ مَا نُرِيْدُ ۝

77 – 81 ఆపైన మా దూతలు లూత్ వద్దకు వెళ్ళినప్పుడు[85] వారి రాక వల్ల అతను చాలా కళవళపడ్డాడు, ఆంతర్యంలో కుంచించుకుపోయాడు, నేడు చాలా విపత్కరమయిన రోజు అని అనుకున్నాడు.[86] (ఈ అతిథులు వచ్చీ రాగానే) అతని జాతి వారు అదుపు తప్పి అతని ఇంటి వైపునకు పరుగెత్తారు. మునుపటి నుండి కూడా వారు ఇలాంటి దుష్కృత్యాలకే పాల్పడేవారు. లూత్ వారితో ఇలా అన్నాడు, "సోదరులారా, ఇదో నా కూతుళ్ళున్నారు, వీరు మీకు పరిశుద్ధతరమయినవారు.[87] కాస్తయినా దైవానికి భయపడండి, నా అతిథుల విషయంలో నన్ను నీచంగా కించపరచకండి. మీలో ఒక్కడూ సద్బుద్ధిగలవాడే లేదా?" వారు సమాధానంగా ఇలా అన్నారు, "నీకు బాగా తెలుసు కదా, నీ కూతుళ్ళల్లో మాకు ఎలాంటి వాటా లేదని,[88] ఇంకా, మేము కోరుకునేదేమిటో కూడా నీకు బాగా తెలుసు."

జాతిని సర్వనాశనం చేసి ప్రపంచం నుంచి నిర్మూలించాలన్న ఆదేశాలు జారీ అయ్యాయి. అది ఎంతో నీతిని గరిపే రీతిలో నాశనమవుతుంది. ఎంత వెదికినా నేడు దాని బస్తీల అవశేషాలు కాదు, ఒక్క చిహ్నం కూడా కానరాదు.

85. ఆరాఫ్ సూరా 73-84 ఆయత్‌ల పాద సూచికలూ చూడండి.

86. దివ్యఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడిన ఈ గాధ వివరాలను పరిశీలిస్తే స్పష్టంగా తెలిసేదేమిటంటే, దైవదూతలు హజ్రత్ 'లూత్' (అ) ఇంటికి అందమయిన కుర్రవాళ్ళ రూపంలో వెళ్ళారు. వీరు దైవదూతలన్న విషయం హజ్రత్ లూత్‌కు తెలియదు. అందువల్లనే ఈ అతిథుల రాక వల్ల ఆయన ఎంతో ఆందోళన చెందారు, మనస్సు కుమిలిపోయింది. తన జాతి ఎంతటి దుర్నీతిపరమయినదో ఎంత లజ్జా విహీనమయినదో ఆయనకు తెలిసిన విషయమే కదా.

87. హజ్రత్ లూత్ సంకేతం జాతి యువతుల విషయంలో కావచ్చు; ప్రవక్త తన జాతికి తండ్రితో సమానమయిన వాడు గనక జాతి యువతులు అతని దృష్టిలో తన కూతుళ్ళకు సమానమే అవుతారు. లేదా ఆయన స్వయంగా తన కూతుళ్ళని ఉద్దేశించే ఉండవచ్చు. ఉభయ సందర్భాల్లోనూ హజ్రత్ లూత్ వారిని వ్యభిచారానికి పురికొలిపారని అపోహపడటానికి ఎలాంటి ఆస్కారం లేదు. "వీరు మీకు పరిశుద్ధతరమయిన వారు" అనే పదాలు ఇలాంటి అపార్థానికి తావివ్వవు. హజ్రత్ లూత్ ఉద్దేశం స్పష్టంగానే ఉంది. మీరు మీ కోరికను తీర్చుకోవడానికి దైవం నిర్ణయించిన సహజమయిన, ధర్మసమ్మత మయిన, పరిశుద్ధమయిన విధానాన్ని అనుసరించండి, దానికి స్త్రీలు కొదువేమీ కాదు.

88. ఈ వాక్యం వాళ్ళ ఆంతర్యానికి బాగా అద్దంపడుతోంది. వారు ఆ రొంపిలో ఏ మేరకు కూరుకుపోయారో దీన్నిబట్టి తెలుస్తోంది. సహజమయిన, పరిశుద్ధమయిన మార్గాన్ని కాదని మురికికూపంలోకి, అసహజమయిన దారిన సాగడం వరకే వారి వ్యవహారం పరిమితం కాదు, పరిస్థితులు ఏ స్థాయికి చేరుకున్నాయంటే, వారి అభిరుచి, ఆసక్తి ఇప్పుడు కేవలం ఆ బురద దారికే పరిమితమయి పోయాయి. వారి ఆంతర్యంలో ఆ మలిన మార్గం కోరికే మిగిలింది. సహజమయిన పరిశుద్ధ మయిన దారిని గురించి, అది తమకు చెందినది కానే కాదని చెప్పడానికి వారికి ఏ మాత్రం సిగ్గు అనిపించడం లేదు. ఇది నైతిక పతనానికి, ఆంతర్య భ్రష్టత్వానికి పరాకాష్ఠ. ఇంతకన్నా దిగజారిన స్థాయిని ఊహించడమూ సాధ్యం కాదు. కేవలం

قَالَ لَوْ اَنَّ لِیْ بِكُمْ قُوَّةً اَوْ اٰوِیْۤ اِلٰى رُكْنٍ شَدِیْدٍ ۝ قَالُوْا یٰلُوْطُ اِنَّا رُسُلُ
رَبِّكَ لَنْ یَّصِلُوْۤا اِلَیْكَ فَاَسْرِ بِاَهْلِكَ بِقِطْعٍ مِّنَ الَّیْلِ وَلَا یَلْتَفِتْ مِنْكُمْ اَحَدٌ
اِلَّا امْرَاَتَكَ ؕ اِنَّهٗ مُصِیْبُهَا مَاۤ اَصَابَهُمْ ؕ اِنَّ مَوْعِدَهُمُ الصُّبْحُ ؕ اَلَیْسَ الصُّبْحُ
بِقَرِیْبٍ ۝ فَلَمَّا جَآءَ اَمْرُنَا جَعَلْنَا عَالِیَهَا سَافِلَهَا وَاَمْطَرْنَا عَلَیْهَا حِجَارَةً مِّنْ
سِجِّیْلٍ ۙ مَّنْضُوْدٍ ۝ مُّسَوَّمَةً عِنْدَ رَبِّكَ ؕ وَمَا هِیَ مِنَ الظّٰلِمِیْنَ بِبَعِیْدٍ ۝ ع

النصف ع

లూత్ పలికాడు, "అవును, నాకే గనక మిమ్మల్ని చక్కబెట్టగలిగేంత శక్తి ఉన్నట్లయితే ఎంత బావుండేది! లేదా పటిష్ఠమయిన ఆధారం ఏదయినా లభిస్తే దాని శరణు పొంది ఉండేవాడినే!" అప్పుడు దైవదూతలు అతనికి చెప్పారు, "లూత్, మేము నీ ప్రభువు పంపిన దూతలము. వీరు నీకు ఏ హానీ చేయజాలరు; నీవు మటుకు కాస్తంత రేయి ఉండగానే ఇంటిల్లిపాదిని తీసుకుని బయలుదేరు. జాగ్రత్త, మీలో ఎవ్వరూ వెనక్కి తిరిగి చూడరాదు.[89] అయితే నీ భార్య (మీ వెంట వెళ్ళరాదు), ఎందుకంటే వీరందరికీ సంభవించేదే ఈవిడకూ సంభవించనున్నది.[90] వీరి వినాశానికి ప్రాతఃకాలం నిర్ణయమయి ఉంది – తెల్లవారడానికి ఇంకా ఎంతసేపుందనీ!"

82 - 83 మరి మా తీర్పు ఘడియ ఆసన్నమయినప్పుడు మేము ఆ జనావాసాన్ని తల్లక్రిందులు చేసివేశాము, దాని మీదికి కాలిన మట్టి రాళ్ళు కుప్పతెప్పలుగా, తెరలు తెరలుగా కురిపించాము.[91] వాటిలో ప్రతి శిల నీ ప్రభువు వద్ద గుర్తువేయబడినదయి ఉండింది.[92] దుర్మార్గులయిన వారికి ఈ శిక్ష ఎంతో దూరంలో లేదు.[93] ع 7

మానసిక బలహీనత కారణంగా అధర్మ (హరామ్) క్రియకు పాల్పడే వ్యక్తి వ్యవహారం తేలికపాటి వ్యవహారం. ఇతను ధర్మసమ్మతమయినదే (హలాల్) అభిలషణీయమయినదని, హరామ్, దూరంగా ఉండవలసినదనీ నమ్ముతాడు. ఇలాంటి వ్యక్తి ఎప్పటికయినా బాగుపడే అవకాశముంది. ఒకవేళ బాగుపడకపోతే ఇతను ఒక దారి తప్పిన వ్యక్తి అని మాత్రమే అనగలము. కాని ఒక వ్యక్తి అభిరుచి అంతా హరామ్‌కే పరిమిత మయితే, హలాల్ తనకు వర్తించేది కాదనీ అతను అనుకుంటే అతన్ని మానవుల్లో పరిగణించడం సాధ్యం కాదు. అతను నిజానికి మురికి పురుగు, మురికిలోనే పెరగగలుగుతాడు, పరిశుద్ధమయినది అతని నైజానికి సరిపడదు. పరిశుద్ధతను ఇష్టపడే వ్యక్తి ఇంట్లో ఇలాంటి పురుగులు పుట్టినట్లయితే అతను తీరిక దొరకగానే ఫినైల్ వేసి వాటి ఉనికే లేకుండా తన ఇంటిని ప్రక్షాళిస్తాడు. మరలాంటప్పుడు దేవుడు తన ధరణిలో ఈ మలిన కీటకాల మందను ఎంత కాలమని సహించగలుగుతాడు?

89. భావం ఏమిటంటే, ఏ విధంగానయినా ఈ ప్రాంతం నుండి వీలయినంత త్వరగా బయటపడిపోవాలన్న చింత ఒక్కటే మీకుండాలి. వెనక ప్రేలుళ్ళ చప్పుళ్ళు, గోల విని మీరు దారిలోనే ఆగిపోవడం, శిక్ష వచ్చి పడిన తరువాత కూడా దైవ శిక్షకు పాత్రమయిన భూభాగంలో మీలో ఎవరయినా మిగిలిపోకుండా ఉండటం తగదు, తొందరపడండి.

90. ఇది ఈ సూరాలో గుణపాఠం గరిపే మూడవ సంఘటన. మీకు ఏ మహనీయుడితో గల బాంధవ్యమయినా, మరే మహాత్ముని సిఫారసు అయినా మీ అపరాధాలకు విధించే శిక్ష నుండి మిమ్మల్ని కాపాడజాలదని దీని ద్వారా కూడా బోధించడం జరిగింది.

وَاِلٰى مَدْيَنَ اَخَاهُمْ شُعَيْبًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ وَلَا
تَنْقُصُوا الْمِكْيَالَ وَالْمِيْزَانَ اِنِّيْۤ اَرٰىكُمْ بِخَيْرٍ وَّاِنِّيْۤ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ مُّحِيْطٍ ۝
وَيٰقَوْمِ اَوْفُوا الْمِكْيَالَ وَالْمِيْزَانَ بِالْقِسْطِ وَلَا تَبْخَسُوا النَّاسَ اَشْيَآءَهُمْ وَلَا
تَعْثَوْا فِى الْاَرْضِ مُفْسِدِيْنَ ۝ بَقِيَّتُ اللّٰهِ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۚ
وَمَاۤ اَنَا عَلَيْكُمْ بِحَفِيْظٍ ۝ قَالُوْا يٰشُعَيْبُ اَصَلٰوتُكَ تَاْمُرُكَ اَنْ نَّتْرُكَ مَا يَعْبُدُ
اٰبَآؤُنَاۤ اَوْ اَنْ نَّفْعَلَ فِىْۤ اَمْوَالِنَا مَا نَشٰٓؤُا ؕ اِنَّكَ لَاَنْتَ الْحَلِيْمُ الرَّشِيْدُ ۝

84 - 86 మద్‌యన్ వారి వద్దకు మేము వారి సోదరుడు షుఅయ్‌బ్‌ని పంపాము.[94] అతను ఇలా అన్నాడు, "నా జాతి జనులారా, అల్లాహ్ దాస్యం చేయండి, ఆయన తప్ప మీ దేవుడు మరొకడెవడూ లేడు. కొలతల్లో, తూనికల్లో కొరత చేయకండి. నేను నేడు మిమ్మల్ని మంచి స్థితిలో చూస్తున్నాను, కాని నాకు భయం కలుగుతోంది – రేపు మీకు ఒక దినం దాపురించనున్నదని, దాని శిక్ష అందరినీ చుట్టుముట్టుతుందని. నా సోదర దేశవాసులారా, సరిగ్గా న్యాయంగా పూర్తిగా కొలవండి, తూయండి, జనులకు వారి సరుకులలో తరుగు చేయకండి, భువిలో కల్లోలాన్ని రేకెత్తిస్తూ తిరగకండి. అల్లాహ్ ప్రసాదించే మిగులే మీకు మేలయినది – మీరు విశ్వాసంగల వారే అయితే. ఇంతకు, ఎట్టి పరిస్థితిలోనూ నేను మీపైన కాపలాదారుని మాత్రం కాను.[95]

87 వారిలా జవాబు ఇచ్చారు, "షుఅయ్‌బ్, అయితే, నీకు నీ నమాజ్ నేర్పేది ఇదేనా[96], మేము, మా తండ్రీ తాతలు పూజిస్తూ ఉన్న ఆరాధ్యులను వదలిపెట్టాలా? లేదా మా స్వంత సొమ్ములో మా ఇష్టం ప్రకారం ఖర్చు చేసుకునే అధికారం మాకు ఉండకూడదా?[97] ఇకనయితే, నీవు ఒక్కడివే ఉన్నత మనస్కుడవు, నిజాయితీపరుడవు మిగిలిపోయావన్న మాట!"

91. బహుశా ఈ శిక్ష ఒక తీవ్రమయిన భూకంపం, నిప్పుకొండ ప్రేలుడు రూపంలో వచ్చి ఉంటుంది. భూకంపం ఆ బస్తీలను తల్లక్రిందులు చేసివేసింది. అగ్ని పర్వతం బ్రద్దలవడం చేత వారి మీద భీకరంగా రాళ్ళ వర్షం కురిసి ఉంటుంది. కాలిన మట్టి రాళ్ళు అంటే బహుశా అగ్ని పర్వతముండే ప్రాంతంలో భూగర్భంలోని ఉష్ణోగ్రత, లావాల ప్రభావం చేత రాళ్ళలా గట్టిపడిన శిలాజాలయి ఉంటాయి. నేటి వరకూ మృతసముద్రం దక్షిణ, తూర్పు ప్రాంతాలలో రాళ్ళ వర్షం కురిసిన సూచనలూ ప్రస్ఫుటంగా కానవస్తాయి.

92. అంటే ప్రతి రాయి దైవం తరఫున నిర్దిష్టమయి ఉండేది, ఏ రాయితో ఏ ముప్పు మూడాలో ఏది ఏ అపరాధి మీద పడాలో కూడా నిర్ణయమయి ఉండేది.

93. అంటే నేడు అత్యాచార మార్గాన నడిచేవారు ఆ శిక్ష తమకు బహుదూరంగా ఉందని భావించరాదు. లూత్ జాతికి శిక్ష విధించబడినప్పుడు వీరికి మాత్రం శిక్ష ఎందుకు పడదు? లూత్ జాతీ దైవాన్ని అధిగమించలేదు, వీరూ అధిగమించలేరు.

94. ఆరాఫ్ సూరా 85 – 92 ఆయత్‌ల మధ్యన గల పాద సూచికల్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి.

قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَرَزَقَنِيْ مِنْهُ رِزْقًا
حَسَنًا ۭ وَمَآ اُرِيْدُ اَنْ اُخَالِفَكُمْ اِلٰى مَآ اَنْهٰىكُمْ عَنْهُ ۭ اِنْ اُرِيْدُ اِلَّا الْاِصْلَاحَ
مَا اسْتَطَعْتُ ۭ وَمَا تَوْفِيْقِيْٓ اِلَّا بِاللّٰهِ ۭ عَلَيْهِ تَوَكَّلْتُ وَاِلَيْهِ اُنِيْبُ ۝

88 - 90 షుఅయ్‌బ్ ఇలా చెప్పాడు, "సోదరులారా, మీరే ఆలోచించండి, నేను నా ప్రభువు వద్ద నుండి లభించిన స్పష్టమయిన నిరూపణ పొంది ఉన్నాను, ఇంకా ఆయన తన వద్ద నుండి నాకు ఉత్తమ ఉపాధినీ ప్రసాదించాడు,[98] (అయినప్పటికీ నేను మీ మార్గవిహీనతలలో, మీ అధర్మ సంపాదనలలో మీకు తోడుగా ఎలా మెలగగలను?) అలాంటప్పుడు, నేను మిమ్మల్ని ఏ పనుల నుండి వారిస్తున్నానో వాటికి స్వయంగా నేనే పాల్పడాలని ఎన్నటికీ కోరుకోవడం లేదు.[99] నేనయితే నాకు సాధ్యమయిన మేర సంస్కరించాలనే కోరుకుంటున్నాను. మరి ఇలా నేను చేయదలచుకున్నదంతా దైవం ప్రసాదించే సద్బుద్ధిపైనే ఆధారభూతమయి ఉంది, నేను ఆయన్నే నమ్ముకున్నాను, ప్రతి వ్యవహారంలోనూ నేను ఆయన వైపునకే మరలుతుంటాను.

95. అంటే నాకు మీపైన ఎలాంటి అధికారం లేదు. నేను కేవలం మీ మంచిని కోరే ఉపదేశకుణ్ణి మాత్రమే. నేను చేయ గలిగింది మహా అయితే మీకు బోధపరచడం. ఆ తరువాత మీ ఇష్టం, ఇష్టమయితే నమ్మండి, లేకపోతే మానుకోండి. నా విచారణకు భయపడటమో భయపడక పోవడమో కాదు ప్రశ్న. అసలు విషయం దేవుని విచారణకు సంబంధించింది. మీకు దాని భయం ఏ మాత్రమున్నా మీ ఈ దుశ్చేష్టలను మానుకోండి.

96. నిజానికి ఇది వ్యంగ్య పూర్వకమయిన వాక్యం. దైవాన్ని మరచి పాపాలలో, అపరాధాలలో కూరుకుపోయిన ప్రతి సమాజంలోనూ నేడు కూడా దీని వాసనలు సోకుతుంటాయి. ధార్మికతకు ప్రప్రథమ, అత్యంత ప్రస్ఫుట చిహ్నం నమాజ్. పాపంలో నిండా మునిగిన అపరాధులు ధార్మికతను అన్నింటినీ మించిన అపాయకరమయిన వ్యాధిగా భావిస్తారు. అందువల్ల ఇలాంటి వారి సమాజంలో నమాజ్‌ను ఆరాధనకు బదులు వ్యాధి చిహ్నంగా భావించడం జరుగుతుంది. తమ మధ్య ఒక వ్యక్తి నమాజ్ చేయడం చూసిన వెంటనే, ఇతనికి 'ధార్మికతా వ్యాధి' సోకిందని వారికి అనిపిస్తుంది. ధార్మికతలోని ఒక ప్రత్యేకత కూడా వారికి బాగా తెలుసు. ధార్మికత ఏ వ్యక్తిలో పుట్టినా అతను కేవలం తన సదాచారం వరకు సంతుష్టుడయి ఉండడు, ఇతరుల్ని కూడా చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తాడు; ధర్మ రాహిత్యాన్ని, నీతి రాహిత్యాన్ని అతడు విమర్శించకుండా ఉండలేడు. నమాజ్ పట్ల వారి ఆందోళనకు కారణం ఒక సోదరునికి ధార్మికత తెరలు ముసురుకున్నాయన్నదొక్కటే కాదు, ఆ తరువాత త్వరలోనే నీతీ నిజాయితీల ఉపదేశ బోధన ప్రారంభమవుతుందన్న భయమూ వారిని పట్టుకుంటుంది. అంతేకాక సామూహిక జీవితంలోని ప్రతి రంగంలోనూ తప్పులెన్నే అంతంకాని వాగ్వరంపర మొదలవుతుందని కూడా వారు భయపడుతుంటారు. ఈ కారణంగానే ఇలాంటి సమాజంలో అన్నింటికన్నా అధికంగా నమాజ్ ఒక్కటే వెటకారపు మాటలకు, తిట్లకు, తూట్లకూ గురవుతూ ఉంటుంది. ఒక వ్యక్తి చేసే నమాజ్ మూలంగా పుట్టిన భయాందోళనల కనుగుణంగా, ఒకవేళ అతను చెడులను విమర్శించడం, మంచిని బోధించడం మొదలెడితే ఇక చెప్పనక్కరలేదు, ఈ గొడవంతా నమాజ్ కారణంగానే దాపురించినట్టు దాన్ని ఆడిపోసుకోవడం జరుగుతుంది.

97. ఇది ఇస్లామ్‌కు ప్రతిగా అజ్ఞానపు సిద్ధాంతానికి సరయిన భావ నిర్వచనం. ఇస్లామ్ దృక్కోణం ప్రకారం దైవదాస్య విధానం తప్ప మరే విధానమయినా తప్పయినదే, దాన్ని అనుసరించ రాదు. ఇతర ఏ విధానానికయినా బౌద్ధికంగా, శాస్త్రీయంగా, దైవిక గ్రంథాల ఆధారంగా ఎలాంటి నిరూపణ లేదు. ఇంకా

وَيٰقَوْمِ لَا يَجْرِمَنَّكُمْ شِقَاقِيْٓ اَنْ يُّصِيْبَكُمْ مِّثْلُ مَآ اَصَابَ قَوْمَ نُوْحٍ اَوْ قَوْمَ هُوْدٍ اَوْ قَوْمَ صٰلِحٍ ۭ وَمَا قَوْمُ لُوْطٍ مِّنْكُمْ بِبَعِيْدٍ ۝ وَاسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ تُوْبُوْٓا اِلَيْهِ ۭ اِنَّ رَبِّيْ رَحِيْمٌ وَّدُوْدٌ ۝

మరి నా సోదర జాతీయులారా, నాకు వ్యతిరేకంగా మీరు చూపుతున్న మంకుపట్టు, కడకు మిమ్మల్ని కూడా నూహ్ లేదా హూద్ లేదా సాలిహ్ జాతి వారికి దాపురించిన శిక్షకే లోనయ్యేలా చేస్తుందో ఏమో! మరి లూత్ జాతి అయితే మీకు ఎంతో దూరంగా కూడా లేదు.[100] చూడండి, మీ ప్రభువును క్షమాభిక్షకై అర్థించండి, ఆయన వైపునకు మరలిరండి, నిస్సందేహంగా నా ప్రభువు కరుణామయుడు, తన సృష్టితాల పట్ల ఎంతో ప్రేమ గలవాడు."[101]

98. మూలంలో رزق 'రిజ్క్' అనే పద ప్రయోగం జరిగింది. అది ఇక్కడ రెండర్థాలు స్ఫురింపజేస్తోంది. ఒక అర్థమేమో పరమ ప్రభువు ప్రసాదించిన సత్యజ్ఞానం అన్నది. రెండవది, సాధారణతః ఈ పదానికి వర్తించే అర్థం. అంటే, దైవం తన దాసులయిన మానవులకు అందజేసే జీవితం గడిపే సాధనాలు. మొదటి అర్థం రీత్యా ఈ సూరాలో మహనీయ ముహమ్మద్ (స) నోట, మహనీయ నూహ్ (అ) నోట, మహనీయ సాలిహ్ (అ) నోట వ్యక్తం అయిన విషయాన్నే ఈ ఆయత్ తెలుపుతోంది. అది : దైవ దౌత్యానికి పూర్వం కూడా నేను నా వ్యక్తిత్వంలోనూ, విశ్వ నిదర్శనాలలోనూ, నా ప్రభువు పంపిన సత్యానికి సంబంధించిన ప్రస్ఫుట సాక్ష్యాలను కనుగొంటూ ఉన్నాను. ఆ తరువాత నా ప్రభువు నాకు నేరుగానే సత్యజ్ఞానాన్నీ ప్రసాదించాడు. ఇక మీరు లోనయి ఉన్న అపమార్గాల్లోనూ, అనైతిక చర్యల్లోనూ నేను తెలిసీ మీకు తోడునివ్వడం ఎలా సాధ్యం? అన్నది. రెండవ అర్థంరీత్యా, వారు హజ్రత్ షుఅయ్‌బ్‌ను "ఇక నయితే, నీవు ఒక్కడివే ఉన్నత మనస్కుడవు, నిజాయితీపరుడవు మిగిలిపోయావన్నమాట" అని ఎత్తిపొడిచిన దానికి ఈ ఆయత్ సమాధానం. ఆ వెగటు దాడికి ఎంతో సౌమ్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది, సోదరులారా, నా ప్రభువు నాకు సత్యాన్ని గ్రహించే అంతర్ దృష్టినిచ్చాడు, ధర్మసమ్మతమయిన జీవికను ప్రసాదించాడు, మీరు ఎత్తిపొడిచినంత మాత్రాన ఆ దైవానుగ్రహం, దైవానుగ్రహం కాకపోతుందా? దైవం నాపైన అనుగ్రహాల వర్షం కురిపించినప్పుడు మీ మార్గవిహీనతల్ని సత్యమయినవని, మీ అధర్మ సంపదల్ని ధర్మసమ్మతమయినవని చెప్పి దైవం పట్ల కృతఘ్నత కనబరచడం నాకెలా న్యాయమవుతుంది?

దైవ దాస్య విధానం కేవలం ఒక పరిమిత మత పరిధిలో మటుకే అనుసరించడం కాదు, నాగరిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర జీవన రంగాలన్నింటిలో దాన్ని అనుసరించాలి. ఎందుకంటే, మానవుని వద్ద ఉన్నదేదయినా అది అల్లాహ్‌కు చెందినదే. అల్లాహ్ అభీష్టాన్ని కాదని ఏ వస్తువునూ స్వేచ్ఛగా వినియోగించే అధికారం మానవునికి లేదు. దీనికి విరుద్ధంగా అజ్ఞానపు సిద్ధాంతం ప్రకారం, తాత ముత్తాతల నుండి వస్తున్న పద్ధతినే మానవుడు అనుసరించాలి. దాన్ని అనుసరించడానికి, అది తాత ముత్తాతల విధానమవడం తప్ప మరో ఆధారం, నిదర్శనం అవసరమే లేదు. ఇంకా, మతం, ధర్మం అంతా పూజా పురస్కారాలకు సంబంధించిన వ్యవహారం. మానవ జీవితపు సాధారణ ప్రాపంచిక వ్యవహారాలన్నింటిలో మానవునికి స్వేచ్ఛ కావాలి, మనిషి ఇష్టమయిన విధంగా వాటిని నడుపుకోగలగాలి.

దీని ద్వారా తెలిసే మరో విషయం, జీవితాన్ని మతం – ప్రపంచం అనే పరిధుల్లో వేర్వేరుగా విభజించే భావం నేడేదో కొత్తగా పుట్టింది కాదు. నేడు పాశ్చాత్యులు, వారి ప్రాచ్య శిష్యగణం ఈ విభజనకు పట్టు పడుతున్నట్లే నేటికి దాదాపు మూడున్నర వేల సంవత్సరాల క్రితం మహనీయ షుఅయ్‌బ్ (అ) జాతి కూడా దానికై పట్టుపట్టింది. ఇది వాస్తవంగా నేడు మానవునికి "బుద్ధిపరిణామ ప్రగతుల" మూలంగా ప్రాప్తించిన "కొత్త వెలుగు" ఎంత మాత్రం కాదు. నిజానికి ఇది వేనవేల సంవత్సరాల క్రితం అజ్ఞాన కాలంలోనూ ఇంతే గొప్పగా అలరారిన ప్రాచీన "భావాంధకారమే." దీనికి వ్యతిరేకంగా జరిగే ఇస్లామ్ సంఘర్షణ కూడా నేటిది కాదు, అదీ అంతే ప్రాచీన మయింది.

قَالُوْا يٰشُعَيْبُ مَا نَفْقَهُ كَثِيْرًا مِّمَّا تَقُوْلُ وَاِنَّا لَنَرٰىكَ
فِيْنَا ضَعِيْفًا ۚ وَلَوْلَا رَهْطُكَ لَرَجَمْنٰكَ ۡ وَمَآ اَنْتَ عَلَيْنَا بِعَزِيْزٍ ۝

91 వారు ఇలా బదులిచ్చారు, "షుఅయ్‌బ్, నీవు చెప్పే చాలా విషయాలయితే మాకసలు బోధపడటమే లేదు.[102] మేమూ చూస్తూనే ఉన్నాము, నీవు మా మధ్యన ఎలాంటి బలం లేని మనిషివి. నీ సముదాయమే లేకపోతే మేము నిన్ను ఎప్పుడో రాళ్ళు రువ్వి అంతమొందించి ఉండేవారము; నీకు మాత్రం మా పైన ఆధిక్యత పొందేంత శక్తి లేదు."[103]

99. నాలోని సత్యతను పరిశీలించడానికి ఒక విషయాన్ని మీరు గమనించవచ్చు. నేను ఇతరులకు చెప్పేదాన్ని స్వయంగా ఆచరిస్తాను. నేను మిమ్మల్ని దైవేతర శక్తుల ఆస్థానాల నుండి దూరం చేసి స్వయంగా ఏదయినా ఒక ధర్మపీఠానికి అధిపతినయి కూర్చుంటే, నా గురుపీఠం ప్రజల్లో వెలిగిపోవాలని ఇతరుల అంగళ్ళను అప్రతిష్టపాలు చెయ్యడానికి నేను పూనుకున్నట్టు మీరు ఆరోపిస్తే నిస్సందేహంగా సరిపోయేది. నేను అధర్మసంపాదన తినరాదని మీకు బోధించి నా స్వంత వ్యాపారంలో అవినీతికి పాల్పడితే, నేను నా నిజాయితీ దండోరా వేయించి నా పరపతిని పెంచుకున్నానని మీరు అనుమానించడం సబబే అయ్యేది. కాని మీరు గమనిస్తూనే ఉన్నారు, ఏ చెడులకు దూరంగా ఉండమని మీకు బోధిస్తున్నానో వాటికి స్వయంగా నేనూ దూరంగా ఉంటున్నాను. మిమ్మల్ని ఏ మాలిన్యాల నుండి ప్రక్షాళించాలని కోరుకుంటున్నానో నాజీవితం కూడా ఆ మచ్చలు లేకుండా పరిశుద్ధంగా ఉంది. ఏ విధానం వైపునకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నానో నేను నా కొరకు కూడా ఆ విధానాన్నే ఇష్టపడుతున్నాను. నేను నా సందేశం పట్ల సత్యవంతుణ్ణి, చిత్తశుద్ధిగల వాణ్ణి అనడానికి ఈ ఒక్క విషయం ఇచ్చే సాక్ష్యం చాలు.

100. అంటే, లూత్ జాతి ఉదంతం ఇటీవలే జరిగింది, మీ సమీప ప్రాంతంలోనే సంభవించింది. బహుశా లూత్ జాతి సర్వనాశనం జరిగి అప్పటికి ఆరేడు శతాబ్దులకన్నా అధికమయి ఉండదు. భౌగోళికంగా కూడా షుఅయ్‌బ్ జాతి నివసించే దేశం లూత్ జాతి నివసించే ప్రాంతానికి పొరుగుననే ఉండేది.

101. అంటే అల్లాహ్ శిలా హృదయుడు, దయారహితుడు కాదు. ఆయనకు తన సృష్టితాల పట్ల వైరమేమీ లేదు– అనవసరంగా శిక్షించాలని కోరుకోవడానికి, తన దాసులను సంహరించి ఆనందించడానికి. మీరు మీ తిరుగుబాటులో హద్దులు మీరి ప్రవర్తిస్తూ కల్లోలాన్ని వ్యాపింపజేయడాన్ని ఏ విధంగానూ మానుకోకపోతేనే ఆయన మిమ్మల్ని అయిష్టంగానే శిక్షిస్తాడు. నిజానికి ఆయన మాటే వేరు, మీరు ఎన్నెన్ని తప్పిదాలు చేసినా, మీ చేష్టలకు మీరు సిగ్గిల్లి ఆయన వైపునకు ఎప్పుడు మరలినా ఆయన కారుణ్యచ్ఛాయ మిమ్మల్ని విశాలంగా ఆవరిస్తుంది; ఆయనకు తన సృష్టి అంటే అపారమయిన ప్రేమ.

ఈ విషయాన్ని ప్రవక్త మహనీయులు (స) రెండు అతి సూక్ష్మమయిన ఉదాహరణల ద్వారా విశదీకరించారు. ఆయన ఇచ్చిన ఒక ఉదాహరణ: మీలో ఒకరి ఒంటె నీటి బొట్టూ దొరకని, గడ్డిపరకా కానరాని ఎడారిలో తప్పిపోయిందనుకోండి. అతని ఆహార పానీయాలు సయితం ఆ ఒంటెపైనే ఉండిపోయాయి. ఆ వ్యక్తి దాన్ని వెదకి వేసారి నిరాశకులోనయిపోయాడు. కడకు బ్రతుకు మీదే ఆశ వదలుకుని నిస్పృహతో ఓ చెట్టు కింద నడుం వాల్చాడు. సరిగ్గా ఆ స్థితిలో ఉండగా అకస్మాత్తుగా అతని ఒంటె అతని ముందు నిల్చొని అగుపడుతుంది. అప్పుడు అతనిలో కలిగే ఆనందం ఎలాంటిదో అంతకన్నా అధికమయిన ఆనందం, అల్లాహ్‌కు తన దారితప్పిన దాసుడు మరలి వచ్చినప్పుడు కలుగుతుంది. మరో ఉదాహరణ ఇంతకన్నా ప్రభావవంతంగా ఉంది. హజ్రత్ ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించారు, 'ఒకసారి ప్రవక్త మహనీయుల సన్నిధిలో కొందరు యుద్ధ ఖైదీలు బందీలయి వచ్చారు. వారిలో ఒక స్త్రీ కూడా ఉంది. పాలు త్రాగే ప్రాయంలోని ఆమె శిశువు తప్పిపోయింది. ఆ తల్లి మమతావేదనతో తల్లడిల్లిపోతోంది. ఎక్కడ ఏ పాప కనిపించినా గుండెకు హత్తుకుంటూ పాలు పడుతోంది. ప్రవక్త మహనీయులు (స) ఆమె స్థితి చూసి, "ఈ తల్లి తన పాపను

قَالَ يٰقَوْمِ اَرَهْطِيْٓ اَعَزُّ عَلَيْكُمْ مِّنَ اللّٰهِ ۭ وَاتَّخَذْتُمُوْهُ وَرَاۗءَكُمْ ظِهْرِيًّا ۭ اِنَّ رَبِّيْ بِمَا
تَعْمَلُوْنَ مُحِيْطٌ ۝ وَيٰقَوْمِ اعْمَلُوْا عَلٰي مَكَانَتِكُمْ اِنِّىْ عَامِلٌ ۭ سَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ
يَّاْتِيْهِ عَذَابٌ يُّخْزِيْهِ وَمَنْ هُوَ كَاذِبٌ ۭ وَارْتَقِبُوْٓا اِنِّىْ مَعَكُمْ رَقِيْبٌ ۝

92 - 93 షుఅయ్‌బ్ అన్నాడు, "సోదరులారా, నా సముదాయం మీకు అల్లాహ్ కన్నా బలవత్తరమయినదయి పోయిందా, మీరు (సముదాయానికయితే భయపడ్డారు) అల్లాహ్‌ను పూర్తిగా వెనక్కి నెట్టే వేశారా? బాగా గుర్తుంచుకోండి, మీరు చేసేదంతా అల్లాహ్ పట్టు పరిధిలోనే ఉంది. నా జాతి జనులారా, మీరు మీ విధానాన్ని అనుసరించి పని చేసుకుంటూ వెళ్ళండి, నేను నా విధానాన్ని ఆచరిస్తూ ఉంటాను. త్వరలోనే మీకు తెలిసిపోతుంది, ఎవరికి పరాభవకరమయిన శిక్ష మూడుతుందో, మరెవరు అసత్యవాదులో; మీరూ నిరీక్షిస్తూ ఉండండి, నేను కూడా మీతోపాటు ప్రతీక్షిస్తూ వుంటాను."

చేజేతులా నిప్పులో పడవేస్తుందని మీరు ఆశించగలరా?" అని మమ్మల్ని అడిగారు; మేము, "ఎంత మాత్రం కాదు, ఆమె నిప్పులో పడవేయడం అలా ఉంచి, ఆ పాప అలా పడిపోతూ ఉంటే పాపను కాపాడటానికి తన వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తుంది" అని విన్నవించుకున్నాము. అప్పుడు ఆయన (స) ఇలా సెలవిచ్చారు: "తన దాసుల పట్ల అల్లాహ్‌కు గల కరుణ, ఈ స్త్రీకి తన బిడ్డ పట్ల గల దాని కన్నా ఎన్నో రెట్లు అధికం."

అంతేకాకుండా ఆలోచిస్తే ఈ విషయం అతి స్పష్టంగా బోధపడుతుంది. బిడ్డల పాలన, పోషణ కొరకు తల్లిదండ్రుల హృదయాలలో మమతానురాగాలు పుట్టించినవాడు పరమ ప్రభువే కదా. అలాకాక, దైవం ఈ మమతను పుట్టించి ఉండకపోతే వాస్తవానికి తల్లిదండ్రులను మించిన పిల్లల శత్రువు మరెవరూ కాకపోయే వారు. ఎందుకంటే అందరికన్నా అధికంగా పిల్లలే తల్లిదండ్రులకు కష్టాలు తెచ్చిపెడతారు. అలాంటప్పుడు తల్లి ప్రేమకు, తండ్రి వాత్సల్యానికి స్రష్ట అయిన దైవానికి స్వయంగా తన సృష్టితాల పట్ల ఎంత ఘనమయిన ప్రేమ ఉంటుందో ఎవరయినా ఇట్టే గ్రహించగలరు.

102. ఇలా అర్థం కాకపోవడమన్నది, హజ్రత్ షుఅయ్‌బ్ ఏదో పరాయి భాషలో మాట్లాడటం చేత కాదు, లేదా ఆయన మాటలు అస్పష్టమయినవి, చిక్కుపడినవి అయినందువల్లనూ కాదు. ఆయన చెప్పేదంతా శుద్ధంగా, స్పష్టంగా, నేరుగా వారు మాట్లాడే భాషలోనే చెప్పేవారు. కాని వారి బుద్ధి స్వరూపమే ఎంతో వక్రంగా తయారయింది. హజ్రత్ షుఅయ్‌బ్ చెప్పే సరళ మయిన మాటలు వారికి ఏ విధంగానూ మింగుడుపడటం లేదు. యదార్థమేమిటంటే, దురభిమానాలు, మనోకాంక్షల దాస్యంలో లోతుగా కూరుకుపోయిన వారు, ఓ ప్రత్యేకమయిన ఆలోచనా తీరుకు బద్ధులయి దానికే కట్టుబడిపోయిన వారు తమ ఆలోచనలకు భిన్నమయిన మాటను అసలు వినలేరు, విన్నా ఇవన్నీ మరో లోకపు విషయాలు చర్చించబడుతున్నట్టు వారికసలు అర్థమే కాదు.

103. సరిగ్గా ఇదే స్థితి ఈ వచనాలు అవతరించే కాలంలో మక్కాలో ఎదురవుతుంది. అప్పుడు కురైష్ ప్రజలు కూడా అదే విధంగా మహనీయ ముహమ్మద్ (స) రక్తపిపాసులయి పోయారు. ఆయన జీవితాన్ని అంతమొందించాలని కోరుకుంటున్నారు. కాని ఆయన మీద చెయ్యి చేసుకోవడానికి భయపడుతున్నారంటే కారణం బనీ హాషిమ్ (తెగ) ఆయన వెనకాల ఉండటం ఒక్కటే. కనుక హజ్రత్ షుఅయ్‌బ్ (అ), ఆయన జాతికి చెందిన ఈ గాధ, మహనీయ ముహమ్మద్ (స), కురైష్ ప్రజల వ్యవహారానికి సరిగ్గా అతికినట్లు వివరించడం జరుగుతోంది. ఆపైన హజ్రత్ షుఅయ్‌బ్ ఇచ్చిన గుణపాఠం గరిపే సమాధానాన్ని గమనిస్తే అందులో దాగి ఉన్న భావం కూడా గోచరిస్తుంది. కురైష్ ప్రజలారా, మహనీయ ముహమ్మద్ (స) నుంచి మీకు కూడా ఇదే సమాధానం లభిస్తుంది.

وَلَمَّا جَآءَ اَمْرُنَا نَجَّيْنَا شُعَيْبًا وَّ الَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَاَخَذَتِ الَّذِيْنَ ظَلَمُوا
الصَّيْحَةُ فَاَصْبَحُوْا فِيْ دِيَارِهِمْ جٰثِمِيْنَ ﴿٩٤﴾ كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ؕ اَلَا بُعْدًا لِّمَدْيَنَ كَمَا بَعِدَتْ
ثَمُوْدُ ﴿٩٥﴾ وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَا وَسُلْطٰنٍ مُّبِيْنٍ ﴿٩٦﴾ اِلٰى فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَاتَّبَعُوْۤا
اَمْرَ فِرْعَوْنَ ۚ وَمَاۤ اَمْرُ فِرْعَوْنَ بِرَشِيْدٍ ﴿٩٧﴾ يَقْدُمُ قَوْمَهٗ يَوْمَ الْقِيٰمَةِ فَاَوْرَدَهُمُ النَّارَ ؕ وَبِئْسَ
الْوِرْدُ الْمَوْرُوْدُ ﴿٩٨﴾ وَ اُتْبِعُوْا فِيْ هٰذِهٖ لَعْنَةً وَّ يَوْمَ الْقِيٰمَةِ ؕ بِئْسَ الرِّفْدُ الْمَرْفُوْدُ ﴿٩٩﴾

ع ٨

94 – 95... చివరికి మా తీర్పు సమయం ఆసన్నమయినప్పుడు, మేము మా కారుణ్యంతో షుఅయ్‌బ్‌ని అతని సహచర విశ్వాసుల్ని రక్షించుకున్నాము, మరి అత్యాచారులయిన వారిని ఒక అతి తీవ్రమయిన విస్ఫోటనం ముట్టడించింది, ఫలితంగా వారు తమ జనవాసాల్లో చలనరహితంగా పడి, అలాగే పడిపోయారు, మునుపెన్నడూ వారక్కడ నివసించనే లేదన్నట్టుగా.

..95 వినండి, సమూద్ ప్రజలు విసిరివేయబడినట్లే మద్యన్ వారు కూడా దూరాన విసిరివేయబడ్డారు.

ع 8

96 – 99 మరి మూసాను మేము మా సూచనలతో, అతి స్పష్టమయిన నియామక ప్రమాణాలతో ఫిర్‌ఔన్, అతని సామ్రాజ్యపు పెత్తనందారుల వద్దకు పంపాము. కాని వారు (ఆ పెత్తనందారులు) ఫిర్‌ఔన్ ఆదేశాన్నే అనుసరించారు, మరి నిజానికి ఫిర్‌ఔన్ ఆదేశమేమో సరయిన పథాన లేదు. ప్రళయ దినాన అతడు తన జాతిలో అగ్రగామిగా ఉంటాడు, తన నేతృత్వంలో వారిని నరకం వైపునకు తోడుకుపోతాడు.[104] ఎవరు చేరడానికయినా ఎంత దుష్టమయినది ఆ గమ్యం! ఆ జనంపైన ప్రపంచంలోనూ అభిశాపం మూడింది, ప్రళయం నాడు కూడా తప్పక మూడుతుంది. ఎవరికి దక్కినా ఎంత దుష్టమయినది ఈ ప్రతిఫలం!

104. ఈ ఆయత్ ద్వారాను, దివ్యఖుర్‌ఆన్‌లోని కొన్ని ఇతర వివరణల ద్వారాను తెలిసేదేమిటంటే, ఒక జాతికి లేదా ఒక వర్గానికి ప్రపంచంలో నాయకులయిన వారే ప్రళయ దినాన కూడా దాని నాయకులవుతారు. వారు ప్రపంచంలో సత్యం, ధర్మం, సదాచరణల మార్గం చూపెట్టి ఉంటే, వారిని ఇక్కడ అనుసరించిన వారు ప్రళయ దినాన కూడా వారి ధ్వజం క్రిందనే సమావేశమవుతారు, వారి నాయకత్వంలోనే స్వర్గం వైపునకు సాగుతారు. వారు ప్రపంచంలో మార్గవిహీనత, నీతిబాహ్యత, సత్యధర్మానికి భిన్నమయిన ఏ మార్గం వైపునకు జనుల్ని పిలిచి ఉన్నా, వారిని ఇక్కడ అనుసరించిన వారు అక్కడ కూడా వారి వెనుకనే ఉంటారు, వారి నేతృత్వంలోనే నరకం వైపునకు బయలుదేరుతారు. ఈ విషయమే ప్రవక్త మహనీయులు (స) సెలవిచ్చిన ఈ ప్రవచనంలోనూ దర్శనమిస్తుంది: 'ప్రళయం రోజున అజ్ఞాన కవిత్వ ధ్వజం ఉమరా ఉల్ కైస్ చేతిలో ఉంటుంది, అరబ్బు అజ్ఞాన కవులంతా అతని నేతృత్వంలో నరకం దారి పడతారు.' ఈ రెండు రకాల ప్రస్థానాలు ఏ రీతితో తమ తమ గమ్యస్థానాల వైపునకు బయలువెడలుతాయో ఆ దృశ్యాన్ని ప్రతి వ్యక్తిలోని భావనా శక్తీ అతని కళ్ళ ముందు చిత్రించగలదు. ప్రపంచంలో జనుల్ని దారి తప్పించి సత్య విరుద్ధ మార్గాలలో నడిపిన లీడర్ల అనుయాయులు, ఈ దుర్మార్గులు తమను ఎలాంటి భయంకర పరిణామం వైపునకు లాగుకు వచ్చారో తమ కళ్ళారా చూసుకుంటే, తమ ఇక్కట్లన్నింటికీ

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْقُرٰى نَقُصُّهٗ عَلَيْكَ مِنْهَا قَآئِمٌ وَّحَصِيْدٌ ۝١٠٠ وَمَا ظَلَمْنٰهُمْ وَلٰكِنْ
ظَلَمُوْٓا اَنْفُسَهُمْ فَمَآ اَغْنَتْ عَنْهُمْ اٰلِهَتُهُمُ الَّتِيْ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مِنْ شَيْءٍ
لَّمَّا جَآءَ اَمْرُ رَبِّكَ ۭ وَمَا زَادُوْهُمْ غَيْرَ تَتْبِيْبٍ ۝١٠١ وَكَذٰلِكَ اَخْذُ رَبِّكَ اِذَآ اَخَذَ
الْقُرٰى وَهِيَ ظَالِمَةٌ ۭ اِنَّ اَخْذَهٗٓ اَلِيْمٌ شَدِيْدٌ ۝١٠٢ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّمَنْ
خَافَ عَذَابَ الْاٰخِرَةِ ۭ ذٰلِكَ يَوْمٌ مَّجْمُوْعٌ ۙ لَّهُ النَّاسُ وَذٰلِكَ يَوْمٌ مَّشْهُوْدٌ ۝

100 - 101 కొన్ని పట్టణాల వృత్తాంతాలివి, మేము నీకు వినిపిస్తున్నాము. వీటిలో కొన్ని ఇప్పటికీ నిలబడే ఉన్నాయి, మరికొన్నింటి పంట కోతా జరిగింది. వారికి అన్యాయం చేసింది మేము కాదు, వారు తమకు తామే అన్యాయానికి ఒడిగట్టారు. మరి అల్లాహ్ ఆదేశం వచ్చేసినప్పుడు, వారు అల్లాహ్‌ను కాదని ఎవరికయితే మొరపెట్టుకునేవారో ఆ దైవాలు వారికి ఏ విధంగానూ ఉపయోగపడలేదు, అవి వారికి సంహారం, సర్వనాశనాలు తప్ప మరే లాభమూ చేకూర్చలేదు.

102 - 108 మరి నీ ప్రభువు ఏదయినా అత్యాచార నగరాన్ని పట్టుకున్నప్పుడు ఆయన పట్టు ఇలాగే ఉంటుంది, యదార్థంగా ఆయన పట్టు చాలా తీవ్రమయినది, మరెంతో వ్యధాభరితమయినది. వాస్తవంగా ఇందులో ఒక సూచన ఉంది, పరలోక యాతన పట్ల భయపడే ప్రతి వ్యక్తికీ.[105] అది ఒక రోజు, ఆ రోజున మానవులంతా సమావేశమవుతారు; ఆ రోజున జరిగేదంతా అందరి కళ్ళెదుటే సంభవిస్తుంది.

బాధ్యులు వీరేనని భావించడం స్వాభావికం. వారి ప్రస్థానం నరక మార్గాన సాగుతూ ఉంటుంది, ముమ్ముందు ఆ నాయకులుంటారు, వారి వెనక వారి అనుయాయుల పెద్ద గుంపు వారిని తిడుతూ, వారిపై శాపనార్థాలు గుప్పిస్తూ వెడుతూ ఉంటుంది. దీనికి భిన్నంగా, ఎవరి నాయకత్వపు మూలంగా జనులు సర్వ సౌభాగ్యాల స్వర్గ ధామానికి అర్హులయ్యారో వారి అనుయాయులు తమ ఈ శుభ పరిణామాన్ని చూసుకుని తమ నాయకుల కొరకు దుఆలు చేసుకుంటూ, వారికి శుభాకాంక్షలు అందజేసుకుంటూ, ప్రశంసలూ పొగడ్తల పూలు కురిపించుకుంటూ నడుస్తుంటారు.

105. అంటే చరిత్రలో జరిగిన ఈ సంఘటనలలో ఒక సూచన ఉంది. దాన్ని మనిషి పరిశీలిస్తే పరలోక యాతన తప్పక సంభవించనున్నదనీ, దాన్ని గురించి ప్రవక్తలు అందజేసిన సమాచారం సత్యమయినదని గట్టి నమ్మకం కుదురుతుంది. ఇంకా ఈ సూచన ద్వారానే అతను, పరలోక యాతన ఎంత తీవ్రంగా ఉంటుందో కూడా గ్రహించగలుగుతాడు. ఈ గ్రహింపు అతని మనస్సులో భయాన్ని సృష్టిస్తుంది, అతన్ని చక్కదిద్దుతుంది.

పోతే, పరలోకపు ఆ యాతనకు సూచన అనదగ్గ విషయం చరిత్రలో ఏముందీ? చరిత్ర కేవలం ఘటనల సంచయనం మాత్రమే అని భావించక, ఆ ఘటనలలో అంతర్లీనమయి ఉన్న తర్కాన్ని గురించి కూడా కొంత యోచన చేసేవాడు, వాటి ద్వారా ఫలితాలను కూడా గ్రహించగలిగే అలవాటున్న ప్రతి వ్యక్తీ దీన్ని సులువుగా అర్థం చేసుకోగలుగుతాడు. వేనవేల సంవత్సరాల మానవ చరిత్రలో జాతులు, వర్గాల ఉత్థాన పతనాలు క్రమంగా, నియమబద్ధంగా జరుగుతూ వచ్చాయి. ఇది వాస్తవం. ఇంకా ఆ ఉత్థాన పతనాలలో అతి స్పష్టంగా కొన్ని నైతిక కారణాలు క్రియాశీలమయి ఉన్నాయి. ఇంకా, పతనమయిన జాతులు ఎన్నెన్ని విధాల గుణపాఠం గరిపే తీరుల్లో

وَمَا نُؤَخِّرُهٗۤ اِلَّا لِاَجَلٍ مَّعۡدُوۡدٍ ۝ يَوۡمَ يَاۡتِ لَا تَكَلَّمُ نَفۡسٌ اِلَّا بِاِذۡنِهٖ ۚ فَمِنۡهُمۡ
شَقِىٌّ وَّ سَعِيۡدٌ ۝ فَاَمَّا الَّذِيۡنَ شَقُوۡا فَفِى النَّارِ لَهُمۡ فِيۡهَا زَفِيۡرٌ وَّشَهِيۡقٌ ۝

మేము దాన్ని రప్పించడంలో మరీ ఎంతో ఆలస్యం చెయ్యడం లేదు, కేవలం లెక్కించి పెట్టిన ఒక వ్యవధి మాత్రమే దానికి నిర్ణయమయి ఉంది. అది ఆసన్నమయితే ఎవ్వరికీ మాట్లాడే సాహసం కలగదు– దైవం ఆనతి పొంది ఏమన్నా విన్నవించుకోవడంతప్ప![106] మరి ఆ రోజున కొందరు దౌర్భాగ్యులయినవారుంటారు, కొందరు సౌభాగ్యులయిన వారుంటారు. దౌర్భాగ్యులయిన వారు నరకంలోకి పోతారు (అక్కడ వేడిమి, దప్పికల బాధ వల్ల) వారు వగరుస్తూ, బుసలు కొడుతూ ఉంటారు,

పతనమయ్యాయో గమనిస్తే, ఇవన్నీ అతి స్పష్టంగా ఒక యదార్థాన్ని సూచిస్తాయి. అదేమిటంటే, మానవుడు విశ్వంలో ఒక సజీవ పరిపాలనలో పాలితుడు. అది కేవలం భౌతిక ధర్మాల గుడ్డి నియమాల ఆధారంగానే పరిపాలించడం లేదు, దానికి అతి సమంజసమయిన ఒక నైతిక నియమావళి కూడా ఉంది. దాని కనుగుణంగా అది, ఓ ప్రత్యేక నైతికతా పరిధిపైన ఉండే వారికి సద్ఫలాన్ని ఇస్తుంది. దాని క్రిందికి దిగజారే వారికి కొంత వ్యవధి వరకు సడలింపునిస్తూ ఉంటుంది, వారు మరీ క్రిందికి జారిపోతే ఇక వారిని పడదోసి పారవేస్తుంది, వారొక గుణపాఠంగల గాథగా మిగిలిపోతారు. ఇలాంటి ఘటనలు సదా ఒక క్రమంలో జరుగుతూ ఉండటం వల్ల ప్రతిఫలం, ప్రతిచర్య అనేవి ఈ విశ్వ సామ్రాజ్యంలో ఒక శాశ్వత నియమంగా ఉన్నాయన్న విషయం సందేహ రహితంగా రుజువవుతుంది.

విభిన్న జాతులకు దాపురించిన శిక్షా యాతనల్ని మరికాస్త లోతుగా పరిశీలిస్తే ఒక విషయం గ్రహించవచ్చు. ప్రతిఫలం, ప్రతిచర్యల నియమాల రీత్యా అనివార్యమయ్యే న్యాయబద్ధ మయిన నైతిక అవసరాలు, కొంత మేరకు ఈ శిక్షలవల్ల తప్పక నెరవేరాయి; కాని చాలామటుకు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ఎందువల్లనంటే ప్రపంచంలో ఏ శిక్ష పడినా అది కేవలం ఆ శిక్షా సమయంలో ఉన్న ఒక్క తరాన్నే పట్టుకుంది. చెడుగుల విత్తనాలు నాటి దౌర్జన్యం, దౌష్ట్యం, నీతి విహీనతల పంటలు పండించిన తరాల దుశ్చేష్టల దుష్పరిణామాలనే తరువాతి తరాలు అనుభవించవలసి వచ్చింది. అంటే ఆ పంటల కోతలకు మునుపే ప్రపంచం నుంచి నిష్క్రమించిన తరాలు ప్రతిచర్య నియమానికి సంబంధించిన ఫలితాల నుండి క్షేమంగా తప్పించుకుపోయాయి. మనం చరిత్ర అధ్యయనం ద్వారా విశ్వ సామ్రాజ్య నైజాన్ని సరిగ్గా అవగతం చేసుకునే ప్రయత్నం చేయాలి. మన ఈ అధ్యయనం ఒక విషయానికి స్పష్టమయిన సాక్ష్యం పలుకుతుంది. బుద్ధి తెలిపే, న్యాయం కోరే ప్రతిచర్య నియమాన్ని అనుసరించి పైన పేర్కొన్న అసంపూర్తి అయిన నైతిక అవసరాల పరిపూర్తి కొరకు ఈ న్యాయపూర్వకమయిన విశ్వ ప్రభుత తప్పనిసరిగా మరో వ్యవస్థను నెలకొలుపుతుంది. అక్కడ దౌర్జన్యపరులందరికీ వారి దుశ్చేష్టలకు పరిపూర్ణమయిన ప్రతిఫలాన్ని అందజెయ్యడం జరుగుతుంది. ఆ ప్రతిఫలం ప్రపంచంలో పడే శిక్షకన్నా ఎంతో తీవ్రమయింది, కఠిన మయింది. (చూడండి, ఆరాఫ్ : పాద సూచిక–30; యూనుస్: పాద సూచిక–10)

106. అంటే ఫలానా మహనీయులు సిఫారసు చేసి తమను రక్షించుకుంటారని, ఫలానా గురువులు హఠం చేసి కూర్చుని తన శిష్యులు ఒక్కొక్కరూ మోక్షం పొందనిదే వదలరని, ఫలానా మహాశయుడు దైవానికి ఎంతో ఇష్టుడు, స్వర్గం దారిలో పెంకిగా కూర్చుండిపోయి తన ఆశ్రయం పొందిన వారందరి ముక్తి పత్రం పొందనిదే కదలడని ఈ బుద్ధిహీనులు తమంతట తాము నమ్మకం పెట్టుకుని ఉన్నారు. వాస్తవానికి హఠం చెయ్యడం, పెంకితనం చూపడం అలా ఉంచి ఆ ప్రతాపోపేత, తేజోమయ న్యాయపీఠం సమక్షంలో ఏ మహా మహోన్నత మానవుడయినా, మహా గౌరవోపేత దైవదూత అయినా పల్లెత్తు మాట పలకడానికీ సాహసించలేడు. ఎవరయినా ఏమయినా పలికినా, అది కేవలం అధికారాధికారి, దైవం స్వయంగా అతనికి విన్నవించుకునే అనుజ్ఞ ఇచ్చినప్పుడే సాధ్యం. దైవేతర ఆస్థానాల్లో మొక్కుబడులు, అర్చనలు అర్పించుకునే వారు, ఆ శక్తులకు దైవం సన్నిధిలో

خٰلِدِيْنَ فِيْهَا مَا دَامَتِ السَّمٰوٰتُ وَالْاَرْضُ اِلَّا مَا شَآءَ رَبُّكَ ؕ اِنَّ رَبَّكَ
فَعَّالٌ لِّمَا يُرِيْدُ ۝١٠٧ وَ اَمَّا الَّذِيْنَ سُعِدُوْا فَفِى الْجَنَّةِ خٰلِدِيْنَ فِيْهَا
مَا دَامَتِ السَّمٰوٰتُ وَالْاَرْضُ اِلَّا مَا شَآءَ رَبُّكَ ؕ عَطَآءً غَيْرَ مَجْذُوْذٍ ۝١٠٨
فَلَا تَكُ فِىْ مِرْيَةٍ مِّمَّا يَعْبُدُ هٰٓؤُلَآءِ ؕ مَا يَعْبُدُوْنَ اِلَّا كَمَا يَعْبُدُ
اٰبَآؤُهُمْ مِّنْ قَبْلُ ؕ وَاِنَّا لَمُوَفُّوْهُمْ نَصِيْبَهُمْ غَيْرَ مَنْقُوْصٍ ۝١٠٩ ع ٩

అదే స్థితిలో సదా భూమ్యాకాశాలు స్థిరంగా ఉన్నంత కాలం ఉండిపోతారు[107]– నీ ప్రభువు మరేదయినా తలిస్తే తప్ప. నిస్సంకోచంగా నీ ప్రభువు తాను కోరుకున్నది చేయగల అధికారం గలవాడు.[108] పోతే, సౌభాగ్యవంతులయిన వారు మటుకు స్వర్గంలోకి వెడతారు, అక్కడే ఎప్పటికీ భూమ్యాకాశాలున్నంత కాలం ఉండిపోతారు – నీ ప్రభువు మరో విధంగా కోరుకుంటే తప్ప.[109] వారికి లభించే బహూకరణ నిరంతరమయినది, ఎన్నటికీ అంతం కానటువంటిది.

109 కాగా ప్రవక్తా, వీరు ఆరాధిస్తూ ఉన్న ఈ ఆరాధ్యుల విషయంలో నీవు ఎలాంటి ఆశంకకు గురికారాదు. వీరయితే (కేవలం గిరిగీసుకు కూర్చున్నారు) పూర్వం వీరి తాత ముత్తాతలు ఏ విధంగా ఆచరించే వారో అలాగే పూజాపురస్కారాలు పాటిస్తూ ఉన్నారు తప్ప మరేమీకాదు;[110] మరి మేము వీరి వాటానయితే వీరికి పూర్తిగానే ఇస్తాము – అందులో ఎలాంటి కోత, కొరత లేకుండా. (ع 9)

గొప్ప పరపతి, మాట చెల్లుబడి ఉందన్న భ్రమవల్ల ఇలా చేస్తున్న వారు, వారి సిఫారసు లభిస్తుందన్న భరోసా మీద తమ ఆచరణా పత్రాలను నల్లబరచుకుంటున్నారు – వీరందరూ అక్కడ తీవ్రమయిన మనస్తాపానికీ, నిరాశకూ గురి కావలసి వస్తుంది.

107. ఈ పదాల ఉద్దేశ్యం పరలోక వ్యవస్థలోని భూమ్యాకాశాలయినా కావచ్చు లేదా కేవలం నానుడిగా భూమ్యాకాశాలు అనే పదాలను నిత్యత, శాశ్వతత అనే అర్థంలో ప్రయోగించడమూ సాధ్యమే. ఏది ఏమయినప్పటికీ ప్రస్తుత భూమ్యాకాశాలయితే కాజాలవు. ఎందువల్లనంటే ఖుర్‌ఆన్ ప్రకారం ఇవి ప్రళయ దినాన పూర్తిగా మార్చివేయబడతాయి, మరి ఇక్కడ ప్రస్తావిత ఉదంతాలేమో ప్రళయం తరువాత సంభవించేవి.

108. అంటే వీరిని ఈ శాశ్వత యాతన నుండి తప్పించగలిగే శక్తి మరేదీ లేదు. ఇంతకు, అల్లాహ్ స్వయంగానే ఒకరి పరిణామాన్ని మార్చదలచినా లేదా శాశ్వత యాతనకు బదులు కొంత కాలం యాతన పెట్టి క్షమించే నిర్ణయం చేసినా ఆయనకు పూర్తి అధికారాలున్నాయి. ఎందుకంటే ఈ నియమాల నిర్మాత కూడా ఆయనే, ఆయన అధికారాలను పరిమితం చేయగల ఉన్నత శాసనం మరేదీ లేదు.

109. అంటే వారు స్వర్గంలో నివాసముండటానికి ఆధారం ఏ ఉన్నత శాసనమూ కాదు, అది అల్లాహ్‌ను అలా అశక్తునిగా చేయనూ జాలదు. వారిని అక్కడ ఉండనివ్వడం పూర్తిగా కేవలం అల్లాహ్ దయవల్ల మాత్రమే. వారి అదృష్టాన్ని మార్చదలిస్తే మార్చివేసే పూర్తి అధికారం ఆయనకు ఉంది.

110. ప్రవక్త మహనీయులు (స) నిజంగానే ఆ ఆరాధ్యుల

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ فَاخْتُلِفَ فِيْهِ ۭ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَقُضِيَ
بَيْنَهُمْ ۭ وَاِنَّهُمْ لَفِيْ شَكٍّ مِّنْهُ مُرِيْبٍ ۝ وَاِنَّ كُلًّا لَّمَّا لَيُوَفِّيَنَّهُمْ رَبُّكَ
اَعْمَالَهُمْ ۭ اِنَّهٗ بِمَا يَعْمَلُوْنَ خَبِيْرٌ ۝ فَاسْتَقِمْ كَمَآ اُمِرْتَ وَمَنْ تَابَ مَعَكَ
وَلَا تَطْغَوْا ۭ اِنَّهٗ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝ وَلَا تَرْكَنُوْٓا اِلَى الَّذِيْنَ ظَلَمُوْا
فَتَمَسَّكُمُ النَّارُ ۙ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ اَوْلِيَاۗءَ ثُمَّ لَا تُنْصَرُوْنَ ۝

110 - 115 లోగడ మేము మూసాకు కూడా గ్రంథం ఇచ్చి ఉన్నాము, దాన్ని గురించి కూడా విభేదించడం జరిగింది (నేడు నీకు ఇచ్చిన గ్రంథాన్ని గురించి విభేదిస్తున్నట్లు).[111] నీ ప్రభువు పక్షాన మునుపే ఒక మాట నిర్ణయమయి ఉండకపోతే ఇలా విభేదించే వారి మధ్యన ఎప్పుడో తీర్పు జరిగి ఉండేది.[112] వాస్తవం ఏమిటంటే దీన్ని గురించి వీరు సంశయంలో, సందిగ్ధంలో పడిపొయ్యారు. ఇంకా నీ ప్రభువు వీరికి, వీరి చేష్టలకు పరిపూర్ణ ప్రతిఫలాన్నీ ఇచ్చి తీరుతాడన్నది కూడా వాస్తవమే; నిస్సందేహంగా ఆయనకు వీరి చేష్టలన్నింటి గురించి బాగా ఎరుకే. కనుక ముహమ్మద్, నీవూ (తిరస్కారం, తిరుగుబాటు బాటల నుండి విశ్వాసం, విధేయతా మార్గానికి) మరలి వచ్చిన నీ సహచరులూ నీకు ఆదేశించిన విధంగా సరిగ్గా రుజుమార్గాన స్థిరంగా నిలకడ కనబరచండి. దాస్య పరిధులను మీరి ప్రవర్తించకండి. మీరు చేసేదంతా నీ ప్రభువు కనిపెడుతూనే ఉన్నాడు. ఈ దుర్మార్గుల వైపునకు ఏ మాత్రం మొగ్గుచూపకండి లేకపోతే మీరు నరక జ్వాలల తాకిడికి గురయిపోతారు, ఇంకా దైవం నుండి మిమ్మల్ని కాపాడగలిగినటువంటి ఆదరువు, అండ మీకు ఎవ్వడూ దొరకదు, మరెక్కడి నుండి కూడా ఎలాంటి సహాయమూ మీకు ప్రాప్తం కాదు.

విషయంలో ఏదో సందేహంలో ఉన్నారని దీనికి అర్థం కాదు. ఈ మాటలు ప్రవక్త మహనీయులను సంబోధించి పలికినా నిజానికి సామాన్య ప్రజలకే వినిపించడం జరుగుతోంది. భావమేమిటంటే, వీరు ఈ ఆరాధ్యుల్ని పూజించి తమ కోరికల పరిపూర్తి కోసం వీటిని అర్థిస్తున్నారంటే, వారు వీటిలో ఏదో చూసి ఉంటారని, ఆ కారణంగానే వీటి నుండి ప్రయోజనాలు ఆశిస్తున్నారని బుద్ధిగల ఏ వ్యక్తికీ అనుమానం కలగరాదు. వాస్తవానికి ఈ పూజలు, మొక్కుబడులు, అర్చనలు, ప్రార్థనలు ఏదో జ్ఞానం ఆధారంగా, ఏదో అనుభవం దృష్ట్యా, ఏదో వాస్తవ పరిశీలన కారణంగా జరగడం లేదు. ఇవి కేవలం అంధానుకరణ వల్లనే జరుగుతున్నాయి. మరి ఇలాంటి ఆలయాలే గతించిన జాతులకూ ఉండేవి. ఇలాంటి మహత్యాలే వారిలోనూ ప్రసిద్ధి చెంది ఉండేవి. కాని దేవుని శిక్ష వచ్చిపడి నప్పుడు అవన్నీ అంతమయ్యాయి. ఆలయాలు, ఆస్థానాలు ఇట్టే, ఏమీ చేయలేకపోయాయి.

111. నేడు ఈ ఖుర్‌ఆన్‌ని గురించి విభిన్న జనులు విభిన్న విధాలుగా గుసగుస లాడుకోవడం ఈవేళ కొత్తేమీ కాదు. దీనికి పూర్వం మూసా (అ)కు గ్రంథం ఇచ్చినప్పుడు దాని గురించి కూడా ఇలాగే రకరకాల అభిప్రాయాలు వెల్లడించడం జరిగింది. అందువల్ల ముహమ్మద్, ఇలాంటి సరళమయిన, సవ్యమయిన, స్పష్టమయిన విషయాలు ఖుర్‌ఆన్ ద్వారా అందజేస్తూ ఉన్నప్పటికీ జనులు వీటిని స్వీకరించడం లేదేమిటీ అని నీవు ఖిన్నుడవటం, భగ్న మనస్కుడవటం తగదు.

112. ఈ వాక్యం కూడా ప్రవక్త మహనీయులను, విశ్వాసులను

وَاَقِمِ الصَّلٰوةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا مِّنَ الَّيْلِ ۭ اِنَّ الْحَسَنٰتِ يُذْهِبْنَ السَّيِّاٰتِ ۭ
ذٰلِكَ ذِكْرٰى لِلذّٰكِرِيْنَ ۝ وَاصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ۝
فَلَوْلَا كَانَ مِنَ الْقُرُوْنِ مِنْ قَبْلِكُمْ اُولُوْا بَقِيَّةٍ يَّنْهَوْنَ عَنِ الْفَسَادِ فِي
الْاَرْضِ اِلَّا قَلِيْلًا مِّمَّنْ اَنْجَيْنَا مِنْهُمْ ۚ وَاتَّبَعَ الَّذِيْنَ ظَلَمُوْا مَآ اُتْرِفُوْا فِيْهِ وَكَانُوْا
مُجْرِمِيْنَ ۝ وَمَا كَانَ رَبُّكَ لِيُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ وَّاَهْلُهَا مُصْلِحُوْنَ ۝
وَلَوْ شَاۗءَ رَبُّكَ لَجَعَلَ النَّاسَ اُمَّةً وَّاحِدَةً وَّلَا يَزَالُوْنَ مُخْتَلِفِيْنَ ۝

గుర్తుంచుకోండి, పగటి అంచులు రెంటిలోనూ కొంత రేయి గడచిన పిదపనూ నమాజ్‌ను స్థాపించండి.[113] వాస్తవానికి సత్కార్యాలు దుష్కార్యాల దోషాన్ని దూరం చేసివేస్తాయి, ఇదొక జ్ఞాపిక, దైవాన్ని జ్ఞాపకముంచుకునే వారికి.[114] సహనం వహించు, అల్లాహ్ సదాచారుల సద్ఫలితాన్ని ఎన్నడూ వృధా పోనివ్వడు.

116 - 119 అయితే మీకు పూర్వం కడచిన జాతుల్లో, భువిలో కల్లోలాన్ని రేకెత్తించకుండా జనుల్ని వారించేటటువంటి సజ్జనులు ఎందుకు లేకపోయారు? ఇలాంటి వారు ఉన్నా చాలా తక్కువ; వారు; ఆ జాతులలో నుండి మేము కాపాడుకున్నవారు, నిజానికి, దుర్మార్గులయిన వారు తమకు సమృద్ధిగా సమకూర్చబడిన సాధనాల రుచుల ఆస్వాదన వెంటపడి ఉండిపోయారు, ఇలా అపరాధులయి పొయ్యారు. జనావాసాలలోని పురజనులు సంస్కార ప్రియులైనా వాటిని అధర్మంగా నాశనం చేసేటటువంటివాడుకాడు నీ ప్రభువు.[115] నిస్సందేహంగా నీ ప్రభువు కోరినట్లయితే మానవులనందరినీ ఒకే సముదాయంగా చేయగలిగేవాడే, కాని ఇకనేమో వారు విభిన్న విధానాలనే ఆచరిస్తూ ఉంటారు,

సంతృప్తపరచడానికి, సహనం చేకూర్చడానికి ఉద్దేశించబడింది. భావం, ఈ ఖుర్‌ఆన్‌ని గురించి విభేదాలు రేకెత్తించే వారి తీర్పు త్వరగా తేల్చి వేయాలని మీరు ఆందోళన చెందకండి. పరమ ప్రభువు ముందే నిర్ణయించాడు. గడువుకు ముందు తీర్పు చెయ్యడం జరగదు. ప్రపంచ ప్రజలు తీర్పునకు తొందర పెట్టినట్లు అల్లాహ్ తీర్పు చెయ్యడంలో తొందరపాటు చూపడు.

113. పగటి రెండు అంచులు అంటే తెల్లవారు ఝాము (అంటే ఫజ్ర్) అనీ, ప్రొద్దు గ్రుంకే వేళ (అంటే మగ్రిబ్) అనీ, కొంత రేయి గడచిని పిదప అంటే ఇషా సమయమనీ అర్థం. ఈ ఆదేశం, నమాజ్‌కు అయిదు వేళలు ఇంకా నిర్ణయం కానప్పటిదని దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. దీని తరువాతనే 'మేరాజ్' ఘటన జరిగింది. అందులోనే అయిదు వేళల నమాజ్ విధిగా నిర్ణయ మయింది. (వివరాలకు చూడండి, బనీ ఇస్రాయీల్: పాద సూచిక-95; తాహా : పాద సూచిక-111; అర్‌రూమ్: పాద సూచిక-124).

114. అంటే ప్రపంచంలో వ్యాపించిన చెడుగులు, సత్య సందేశం పట్ల శత్రుత్వంతో నీపైన జరిగే దౌష్ట్యాలు - వీటినన్నింటి నిష్కృతికి సరయిన విధానం, నీవు స్వయంగా ఇతోధికంగా సద్వర్తనుడవడం, నీ మంచితనంతో ఈ చెడుగుల్ని ఓడించడం. పోతే, నిన్ను మంచివానిగా తీర్చిదిద్దే అత్యుత్తమ మార్గం ఈ

إِلَّا مَنْ رَّحِمَ رَبُّكَ ۚ وَلِذٰلِكَ خَلَقَهُمْ ۗ وَ تَمَّتْ كَلِمَةُ رَبِّكَ لَاَمْلَئَنَّ جَهَنَّمَ
مِنَ الْجِنَّةِ وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿۱۱۹﴾ وَكُلًّا نَّقُصُّ عَلَيْكَ مِنْ اَنْۢبَآءِ الرُّسُلِ
مَا نُثَبِّتُ بِهٖ فُؤَادَكَ ۚ وَجَآءَكَ فِيْ هٰذِهِ الْحَقُّ وَمَوْعِظَةٌ وَّذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿۱۲۰﴾

అయితే నీ ప్రభువు కారుణ్యం ప్రాప్తించిన వారే మార్గవిహీనతల నుండి రక్షించబడతారు. ఈ (ఎన్నుకునే, అవలంబించే స్వేచ్ఛ) కొరకే కదా ఆయన వీరిని సృష్టించాడు.[116] నేను నరకాన్ని జిన్నులూ మానవులు అందరితోను నింపివేస్తాను అని నీ ప్రభువు పలికిన ఆ మాట ఇలా నెరవేరింది.

120 - 123 మరి ముహమ్మద్, మేము నీకు వినిపిస్తున్న ఈ దైవ ప్రవక్తల గాధలన్నీ ఎటువంటి వంటే, వీటి ద్వారా మేము నీ హృదయాన్ని పటిష్ఠపరుస్తున్నాము. వీటి ద్వారా నీకు యదార్థ విషయజ్ఞానం ప్రాప్తమయింది, విశ్వసించే వారికి హితోపదేశమూ, జాగృతి ప్రాప్తమయ్యాయి.

నమాజ్; ఇది దేవుని సంస్మరణను నిత్యనూతనం చేస్తూ ఉంటుంది, దీని శక్తితో నీవు చెడుల ఈ సంఘటితమయిన తుఫానును ఎదుర్కోవడమే కాక దాన్ని దూరంగా పారద్రోలి ప్రపంచంలో ఆచరణాత్మకంగా శుభశ్రేయాల వ్యవస్థను కూడా స్థాపించగలవు. (వివరణకు చూడండి, అల్ అన్ కబూత్ : పాద సూచిక-77-79)

115. గతించిన ఎనభయి పైచిలుకు ఆయత్‌లలో ఏ జాతుల చరిత్ర ప్రస్తావించబడిందో వాటి వినాశానికి గల అసలు కారణాలపైన ఎంతో గుణపాఠం గరిపే విధంగా ఈ ఆయత్‌లలో వెలుగు చిమ్మడం జరిగింది. ఈ చరిత్రను సమీక్షిస్తూ ఇలా సెలవీయడం జరిగింది- కేవలం ఈ జాతులను మాత్రమే కాదు, గతించిన మానవ చరిత్రలో ఎన్ని జాతుల నిర్మూలన జరిగిందో వాటినన్నింటిని పతనానికి చేర్చింది ఒక్క విషయమే. అల్లాహ్ వారిని తన వరప్రసాదాలతో భాసిల్లజేసినప్పుడు వారు తమ సంపన్నతా మత్తులో మైమరచి భువిలో కల్లోలాన్ని రేకెత్తించసాగారు. వారి సామూహిక అంతరాత్మ ఎంతో పతనమయిపోయింది. వారిని చెడుల నుండి నిరోధించే మంచివారు లేకుండా పోయారు లేదా ఇలాంటి వారు కొందరు బయలుదేరినా వారు చాలా అల్ప సంఖ్యలో ఉండటం చేత వారి కంఠం అతి బలహీనమయి పోయింది, వారు ఆపినా కల్లోలం ఆగలేకపోయింది. ఈ కారణంగానే కడకు ఆ జాతులు దేవుని ఆగ్రహపాత్రులయి పోయాయి. లేకపోతే దైవానికి తన దాసుల పట్ల శత్రుత్వమేమీ లేదు - వారు మంచి పనులు చేస్తూ ఉన్నా అల్లాహ్ వారిని అనవసరంగా యాతనకు గురి చెయ్యడానికి. ఈ వచనాల ద్వారా ఇక్కడ మూడు విషయాలు సుబోధకం చెయ్యడం ముఖ్యోద్దేశ్యం:

ఒకటి, ప్రతి సామూహిక వ్యవస్థలో, మంచి వైపునకు పిలుపునిచ్చేవారు, చెడు నుంచి వారించేవారు సజ్జనులు కొందరు తప్పనిసరిగా ఉండాలి. ఎందుకంటే అల్లాహ్ దృష్టిలో అసలు వాంఛనీయమయింది కేవలం మంచి అన్నదొక్కటే. అల్లాహ్ జనుల చెడుగును సహిస్తున్నాడంటే, వారిలోని మంచి కోసం మటుకే సహిస్తాడు, వారిలో మంచి ప్రతిఫలించే అవకాశం ఏ మాత్రమయినా ఉన్నంత వరకే సహిస్తాడు. కాని ఒక మానవ వర్గం సద్వర్తనులతో లుప్తమయి పోయినప్పుడు, అందులో దుష్టులు మాత్రమే మిగిలి ఉన్నప్పుడు, లేదా సదాచారులున్నా వారి మాటను ఎవరూ ఖాతరు చేయనప్పుడు, పూర్తి జాతికి జాతే నైతిక అరాచకపు బాటలో ముందుకు సాగి పోతున్నప్పుడు ఇక దేవుని శిక్ష దాని తల మీద వ్రేలాడుతూ వుంటుంది - నెలలు నిండిన నిండు చూలాలిలా, ఎప్పుడు ప్రసవిస్తుందో ఏమీ చెప్పలేని స్థితి.

రెండు, ఒక జాతి మరేమయినా, ఎన్నయినా సహించినప్పటికీ దాన్ని చెడు నుండి నిరోధించే, మంచి వైపునకు పిలుపునిచ్చే కొందరు ఎన్నదగ్గ వారిని సహించదంటే ఇక దానికి చెడ్డ రోజులు దాపురించాయని అనుకోవాలి. ఇప్పుడిక, అది స్వయంగానే

وَ قُلْ لِّلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنَّا عٰمِلُوْنَ ۝١٢١ وَ
انْتَظِرُوْا اِنَّا مُنْتَظِرُوْنَ ۝١٢٢ وَلِلّٰهِ غَيْبُ السَّمٰوٰتِ وَ الْاَرْضِ وَاِلَيْهِ يُرْجَعُ
الْاَمْرُ كُلُّهٗ فَاعْبُدْهُ وَ تَوَكَّلْ عَلَيْهِ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ۝١٢٣

పోతే, విశ్వసించని వారి విషయం, వారికి చెప్పివెయ్యి, మీరు మీ విధానాన్ని అనుసరించి ఆచరిస్తూ ఉండండి, మేము మా పద్ధతి ప్రకారం ఆచరిస్తూ ఉంటాము, పరిణామ ఫలం కొరకు మీరున్నూ నిరీక్షించండి మేమున్నూ ఎదురుచూస్తూ ఉంటాము. ఆకాశాల్లోనూ భూమిలోనూ దాగి ఉన్నదంతా అల్లాహ్ అధికారాధీనమయి ఉంది; వ్యవహారమంతా ఆయన వైపునకే మరలించబడుతుంది. కాగా ప్రవక్తా, నీవు ఆయనకే దాస్యం చెయ్యి, ఆయన పైన్నే భారం వెయ్యి, మీరంతా చేసేదేమయినా నీ ప్రభువుకు తెలియకుండా లేదు.[117] ع10

తనకు తానే శత్రువయిపోయింది. దాని వినాశానికి కారణమయ్యేవన్నీ దానికి ప్రియపాత్రమయిపోయాయి, అసలు దాని మనుగడకు హామీ నివ్వగలదొక్కటే దానికి పడటం లేదు.

మూడు, ఒక జాతి శిక్షకు లోనవడం, కాకపోవడం అనే చివరి తీర్మానం, అందులో శుభ సందేశానికి సకారాత్మకంగా స్పందించే శక్తులు ఏమేరకున్నాయనే అంశంపైన ఆధారపడి ఉంటుంది. అందులో కల్లోలాన్ని రూపుమాపి, సదాచార వ్యవస్థను స్థాపించడానికి కావలసినవారు తగినంత సంఖ్యలో లభ్యమయితే ఆ జాతికి శిక్షపడదు; ఆ సంస్కారవాద శక్తులకు పరిస్థితుల్ని చక్కదిద్దే అవకాశాన్ని ఇవ్వడం జరుగుతుంది. కాని నిరంతర కృషి ద్వారా కూడా అందులో పరిస్థితుల్ని మెరుగుపరిచే మేరకు వ్యక్తులు లభ్యం కాలేకపోతే, ఆ జాతి తనలోని కొన్ని వజ్రాలు పారవేసిన తరువాత ఇక తన వద్ద మిగిలినదంతా కేవలం బొగ్గు తప్ప మరేమీ కాదని తన వైఖరి వల్ల రుజువు చేసినప్పుడు ఇక ఆలస్యం జరగదు; ఆ బొగ్గును మాడ్చి వేసేందుకు కొలిమి రాజేయడమే తరువాయి. (వివరాలకు చూడండి, అజ్‌జారియాత్: పాద సూచిక-34)

116. ఇలాంటి సందర్భాలలో 'అదృష్టం' పేరిట ప్రస్తావించే సందేహానికి ఇది సమాధానం. పైన గతించిన జాతుల వినాశానికి గల కారణాన్ని చూపెట్టడం జరిగింది. దానిమీద ఒక అభ్యంతరం తలెత్తవచ్చు. ఆ జాతుల్లో శుభప్రియులు లేకపోవడం కూడా లేదా చాలా తక్కువ మంది మాత్రమే ఉండటం కూడా అల్లాహ్ నిర్ణయం ప్రకారమే కదా జరిగింది, అలాంటప్పుడు ఆ నిందారోపణ ఆ జాతుల మీద వెయ్యడం ఎంత వరకు సబబు? అల్లాహ్ స్వయంగా వారిలో చాలా మంది మంచి వారిని ఎందుకు పుట్టించకూడదు? అన్నది. ఈ అభ్యంతరానికి సమాధానంగా ఒక యదార్థాన్ని అతి ప్రస్ఫుటంగా వివరించడం జరిగింది. దైవేచ్ఛ మానవుల విషయంలో వేరయినది. జంతురాశి, వృక్షరాశి తదితర సృష్టితాల మాదిరిగా మనిషిని కూడా ప్రకృతిసిద్ధంగా ఒక విధానానికి కట్టుబడి జీవించేలా, దాన్ని మీరి అది ప్రవర్తించే అవకాశమే లేకుండా చెయ్యడం దేవుని అభీష్టం కాదు. ఇదే దైవేచ్ఛ అయినట్లయితే విశ్వాస సందేశం, ప్రవక్తల ప్రభవన, గ్రంథాల అవతరణ - వీటన్నింటి ఆవశ్యకత ఏముంటుంది? మానవులంతా ముస్లిములు (దైవ విధేయులు)గా, మోమినులు (దైవ విశ్వాసులు)గా పుట్టేవారు, తిరస్కారానికి, పాప కార్యాలకు అసలు ఎంత మాత్రం అవకాశమే లేకుండాపోయేది. కాని అల్లాహ్ మానవుని గురించి చేసిన నిర్ణయం ఏమిటంటే, అతనికి ఎన్నుకునే, స్వీకరించే స్వేచ్ఛను ఇవ్వాలి; అతనికి, తన ఇష్టమయిన విధంగా విభిన్న మార్గాలను అనుసరించే అధికారమివ్వాలి; అతని ముందు స్వర్గ నరకాల ఉభయ మార్గాలు తెరచి ఉంచాలి; ఆ తరువాత ప్రతి మానవునికి, ప్రతి మానవ వర్గానికి వాటిలో ఏ దారినయినా తన కోసం ఎన్నుకుని ఆ దారిన నడిచే అవకాశం ఇవ్వాలి. అప్పుడే ప్రతి ఒక్కరు ఏది పొందినా కేవలం తమ కృషి, సంపాదన ఫలితంగానే

పొందగలుగుతారు. కనుక మానవుడు సృష్టించబడిన పథకం, ఎన్నుకునే స్వేచ్ఛ, విశ్వాసం లేదా తిరస్కారాన్ని అవలంబించే స్వేచ్ఛ అనే సూత్రం ఆధారంగా రూపొందినప్పుడు, ఒక జాతి స్వయంగా దుష్ట మార్గాన ముందుకు సాగిపోవాలని కోరుకుంటే అల్లాహ్ బలవంతాన దాన్ని శిష్ట మార్గాన మరలించడమన్నది ఎలా సాధ్యం? ఒక జాతి మానవ నిర్మాణానికి తానే స్వయంగా ఎన్నుకుని కర్మాగారాలు తయారు చేస్తుంది, అక్కడ ఒకరిని మించిన మరొక దుర్వర్తనుడు, దౌర్జన్యపరుడు, పాపాతురులను మలచి వెలికితీస్తూ ఉండగా, ఆ అపసవ్యమయిన పోతలను సరిచెయ్యడానికి అల్లాహ్ నేరుగా కలుగజేసుకుని జన్మతః సజ్జనులయిన వారిని సరఫరా చేయాలా? ఇలా కలుగజేసుకోవడం దేవుని నియమావళిలో లేని విషయం. మంచివారయినా చెడ్డవారయినా రెండు రకాల మనుషుల్ని ప్రతి జాతి స్వయంగానే సిద్ధపరచుకోవాలి. ఒక జాతి, జాతి మొత్తంగా చెడు దారినే ఎన్నుకుంటుంది, మంచి కోసం పిలుపు నిచ్చే తగినంత వర్గం అందులో నుంచి ఆవిర్భవించదు, తన సామూహిక వ్యవస్థలో సంస్కరణ ప్రయత్నాలు ఫలించి ప్రవర్ధమానమయ్యే ఏ అవకాశమూ అది వదలదు, అలాంటప్పుడు దాన్ని బలవంతాన సదాచారాభిముఖంగా తీసుకువచ్చేంత అవసరం దైవానికి ఏం పట్టింది? అది స్వయంగా తన కోసం ఎన్నుకున్న పరిణామం వైపునకే దాన్ని ముందుకు తోస్తాడు. అయితే దేవుని కారుణ్యానికి అర్హత పొందే జాతి ఏదయినా ఉందంటే అది ఒక్కటే, అందులో చాలా మంది స్వయంగా శుభ సందేశాన్ని స్వీకరించేవారయి ఉండాలి, అది దాని సామూహిక వ్యవస్థలో, ఈ యోగ్యత కలిగి వుండాలి, సంస్కరణ ప్రయత్నాలు చేసేవారు అందులో తృప్తిగా పరిశ్రమించగలగాలి. (మరిన్ని వివరాలకు చూడండి, అల్ అన్‌ఆమ్: పాద సూచిక-24).

117. అంటే ఇస్లామ్ - తిరస్కారాల సంఘర్షణలో ఇరు వర్గాలూ చేస్తున్నదేమిటో అంతా దేవుని దృష్టిలో ఉంది. అల్లాహ్ సామ్రాజ్యం ఏదో 'గుడ్డి రాజు, చీకటి రాజ్యం' లాంటిది కాదు, అందులో ఏమి జరుగుతున్నా 'నిద్రబోతున్న మారాజు ఏమీ పట్టించుకోడు' అన్నది అంతకన్నా కాదు. ఇక్కడ వివేచన, సహిష్ణుత కారణంగా ఆలస్యం జరిగితే జరుగుతుందేమో కాని అక్రమం మాత్రం జరగదు. సంస్కరణాకృషిలో నిమగ్నులయిన వారు, తమ శ్రమ వృధాపోదని గట్టి నమ్మకం కలిగి ఉండాలి. అలాగే కల్లోలం సృష్టించేవారు, దాన్ని కొనసాగేలా యత్నిస్తున్న వారు, సంస్కరణ కృషిలో ఉన్న వారి మీద దౌర్జన్యం, అత్యాచారాలు జరుపుతున్న వారు, ఈ సంస్కరణ కార్యం ఏ విధంగానయినా ముందుకు సాగరాదని శాయశక్తులా ప్రయత్నిస్తున్న వారు - వీరు కూడా జాగ్రత్తగా ఉండాలి, వీరు చేస్తున్న ఈ చేష్టలన్నీ అల్లాహ్ ఎరుకలో ఉన్నాయి. వారు దానికి శాస్తి అనుభవించక తప్పదు.

12. యూసుఫ్

يُوسُف ؑ

pre-final

ప్రవేశిక

12. యూసుఫ్

అవతరణ కాలం, అవతరణ కారణం: ఈ సూరా విషయాన్ని బట్టి చూస్తే ఇది కూడా మక్కాలో నివాసమున్న చివరి రోజుల్లో అవతరించి ఉంటుంది. అప్పుడు కురైష్ ప్రజలు ప్రవక్త మహనీయుని (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) హతమార్చాలని లేదా దేశ బహిష్కరణ చేయాలని లేదా బందీ చెయ్యాలని ఆలోచిస్తూ ఉన్నారు. ఆ కాలంలో మక్కాకు చెందిన కొందరు తిరస్కారులు (బహుశా యూదుల సంకేతంతో) ప్రవక్త మహనీయుని(స) పరీక్షించడానికి, బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ వెళ్ళే కారణం ఏమిటీ అని ఆయన్ని ప్రశ్నించారు. అరేబియా ప్రజలు ఈ గాధను గురించి ఏమీ ఎరుగరు. అక్కడి సాంప్రదాయిక కథనాలలో ఇది చూచాయగా కూడా ప్రస్తావనలోకి రాలేదు. స్వయంగా ప్రవక్త మహనీయుని (స) నోట కూడా దాని ప్రస్తావన ఎన్నడూ వినిపించలేదు. అందువల్ల ఆయన (స) ఈ ప్రశ్నకు సవివరమయిన సమాధానం ఇవ్వలేరని, లేదా తత్సమయానికి దాటవేసి తరువాత ఎవరయినా యూదుని అడిగే ప్రయత్నం చేస్తారని, ఇలా ఆయనగారి గుట్టురట్టవుతుందని వారు ఆశించారు. కాని ఈ పరీక్షలో వారు ఎదురుదెబ్బ తినవలసివచ్చింది. అల్లాహ్ వెంటనే అప్పటికప్పుడు హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలామ్) గాధను ఆయన నోట వినిపించాడు. అంతేకాక, కురైష్ ప్రజలు ప్రవక్తశ్రీ (స) పట్ల యూసుఫ్ (అ) సోదరుల మాదిరిగానే వ్యవహరిస్తున్న తీరుకు అతికినట్లు ఈ గాధను ఎత్తి చూపాడు.

అవతరణ లక్ష్యాలు : ఈ విధంగా ఈ గాధ రెండు లక్ష్యాలతో అవతరింపజేయబడింది.

ఒకటి, ముహమ్మద్ (స) దైవ దౌత్యానికి నిరూపణ, అదీ విరోధులు కోరిన నిరూపణ అందజేయడం. వారు స్వయంగా ప్రతిపాదించిన పరీక్ష ద్వారా ఆయన వినికిడి మాటలు పలకరని, ఆయనకు నిజంగానే వహీ ద్వారా జ్ఞానం సంప్రాప్తమవుతుందని నిరూపించడం. ఈ లక్ష్యాన్ని 3,7వ ఆయత్‌లలో అతి స్పష్టంగా విశదీకరించడం జరిగింది. 102, 103వ ఆయత్‌లలోనూ దీన్ని బలంగా విశదీకరించడం జరిగింది.

రెండు, కురైష్ నాయకులు, మహనీయ ముహమ్మద్ (స) మధ్య అప్పుడు సాగుతున్న వ్యవహారాన్ని, యూసుఫ్ సోదరులు, మహనీయ యూసుఫ్ (అ)ల గాధతో పోల్చడం. మహనీయ యూసుఫ్ (అ) సోదరులు ఆయన పట్ల వ్యవహరించినట్లే నేడు మీరున్నూ మీ సోదరుని పట్ల వ్యవహరిస్తున్నారు అని కురైష్ ప్రజలకు తెలుపడం. అయితే వారు దైవ నిర్ణయాలతో పోరాడటంలో కృతకృత్యులు కాకపోయి, చివరికి తాము అత్యంత నిర్దయతో బావిలో పడవేసిన సోదరునికే పాదాక్రాంతం కావలసి వచ్చినట్లే మీరు చేస్తున్న బలప్రదర్శన కూడా దైవికమయిన యుక్తి సమక్షంలో సఫలం కాజాలదు; నేడు మీరు తుదముట్టించడానికి ఒడిగట్టిన ఈ సోదరుణ్ణే, ఒక రోజున మీరు కూడా దయాదాక్షిణ్యాల భిక్ష వేడుకోవలసి వస్తుందని హెచ్చరించడం. ఈ లక్ష్యాన్ని సయితం సూరా ప్రారంభంలో అతి స్పష్టంగా వివరించడం జరిగింది. తదనుగుణంగా, "యూసుఫ్, అతని సోదరుల గాధలో, ఈ ప్రశ్నించే వారికి గొప్ప సూచనలున్నాయి" (ఆయత్:7) అని సెలవీయడం జరిగింది.

యదార్థానికి మహనీయ యూసుఫ్ (అ) గాధను మహనీయ ముహమ్మద్ (స), కురైషీయుల వ్యవహారంతో సరిపోల్చి దివ్య ఖుర్‌ఆన్ ఒక విధంగా ప్రస్ఫుటంగానే ఒక భవిష్యవాణిని పలికింది. దాన్ని ఆ తరువాతి పది సంవత్సరాల సంఘటనలు అక్షరమక్షరమూ నిజం చేసి చూపాయి. ఈ సూరా అవతరించి రెండేళ్ళు కూడా గడవక మునుపే కురైష్ ప్రజలు, యూసుఫ్ సోదరుల వలె మహనీయ ముహమ్మద్ (స)ను హత్యచేసే కుట్రపన్నారు. ఆయన మార్గాంతరం లేక వారి బారి నుండి ప్రాణం కాపాడుకుని మక్కా నుండి బయట పడవలసివచ్చింది. ఆ తరువాత వారు ఆశించినదానికి భిన్నంగా పరదేశంలో ఆయనకు కూడా మహనీయ యూసుఫ్ (అ)కు లభించినట్లే, ఉన్నతి, అధికారాలు ప్రాప్తమయ్యాయి. తరువాత ఈజిప్ట్ రాజధానిలో యూసుఫ్ (అ) సమక్షాన ఆయన సోదరులు కడసారిగా హాజరయినప్పుడు సంభవించిన సంఘటనలు, మక్కా విజయం సందర్భంలోనూ సరిగ్గా అదే విధంగా సంభవించాయి. అక్కడ యూసుఫ్ సోదరులు అత్యంత వినయ వినమ్రతలతో, వివశులయి

pre-final

ఆయన ఎదుట చేతులు చాచి నిల్చొని 'మాకు దానం చేయండి, దానం చేసే వారికి దైవం మంచి ప్రతిఫలాన్నిస్తాడు' (ఆయత్ : 88) అని వేడుకుంటు న్నప్పుడు ప్రతీకారం తీర్చుకునే శక్తి ఉన్నా హజ్రత్ యూసుఫ్ (అ) వారిని క్షమించారు. ఇంకా "నేడు మిమ్మల్ని పట్టుకునేది లేదు, అల్లాహ్ మిమ్మల్ని మన్నించుగాక, ఆయన కరుణించే వారందరికన్నా అధికంగా కరుణించేవాడు" (ఆయత్ : 92) అని అన్నారు. అలాగే ఇక్కడ పరాజితులయిన కురైష్ ప్రజలు మహనీయ ముహమ్మద్ (స) ఎదుట తలవంచుకుని నిలబడ్డప్పుడు ప్రవక్తశ్రీ (స) వారు చేసిన ఒక్కొక్క ఆగడానికి ప్రతీకారం తీర్చుకునే స్థితిలో ఉన్నారు. అయి నప్పటికీ అప్పుడు ఆయన (స) వారిని అడిగారు, నేను మీతో ఎలా వ్యవహరిస్తానని మీరనుకుంటున్నారు? అని. వారిలా విన్నవించు కున్నారు, 'మీరొక విశాల హృదయులయిన సోదరులు, మరో విశాల హృదయుడయిన సోదరుని తనయులు'. దాని మీదట ఆయన ఇలా ప్రకటించారు: "యూసుఫ్ తన సోదరు లకు ఇచ్చిన సమా ధానమే నేను మీకు ఇస్తున్నాను. నేడు మిమ్మల్ని పట్టుకునేది లేదు, మిమ్మల్ని మన్నించివేశాను, మీరు వెళ్ళవచ్చు."

చర్చనీయాంశాలు, ముఖ్య విషయాలు: పైన పేర్కొన్న రెండు కోణాలయితే ఈ గాధలో లక్ష్య ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. కాని ఈ గాధను కూడా దివ్యఖుర్‌ఆన్ కేవలం గాధాకథనం, చరిత్ర ఉల్లేఖనంలా వినిపించదు. తన నియమానుసారం దాన్ని తన అసలు సందేశం, సందేశ ప్రచారం కొరకు వినియోగిస్తుంది.

అది ఈ గాధ మొత్తాన హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ ఇస్‌హాక్, హజ్రత్ యాకూబ్, హజ్రత్ యూసుఫ్ (అలైహిముస్సలామ్) అనుసరించిన ధర్మం కూడా ప్రవక్త ముహమ్మద్ అనుసరించే ధర్మమే అని ప్రస్ఫుట పరచి చూపుతుంది. వారు కూడా నేడు మహనీయ ముహమ్మద్ (స) పిలుపునిస్తున్న వైపునకే పిలిచేవారు అని విశదపరుస్తుంది.

ఆ తరువాత అది ఒకవైపున హజ్రత్ యాకూబ్, హజ్రత్ యూసుఫ్ పాత్రల్నీ, మరో వైపున యూసుఫ్ సోదరులు, వాణిజ్య బృందం, ఈజిప్ట్ ప్రధానాధికారి, అతని భార్య, ఇతర అధికారుల సతీమణులు, ఈజిప్ట్ అధికారుల పాత్రల్ని ఎదురుబొదురుగా పెట్టి తన భావ ప్రకటన ద్వారానే శ్రోతలు, పాఠకుల ముందు ఓ ప్రశ్నను అతి మౌనంగా పెడుతుంది, 'కాస్త గమనించండి, ఇస్లామ్, అంటే దేవుని దాస్యం, పరలోక విశ్వాసం వల్ల జనించే ఒక విధమయిన ఆదర్శ ప్రాయమయిన పాత్రలయితే ఇవి, మరో విధమయిన పాత్రలేమో, తిరస్కారం, అజ్ఞానం, ప్రపంచ వ్యామోహం ఇంకా దైవం, పరలోక విశ్వాసం పట్ల ఉపేక్షాభావం పొతలో మలచబడి తయారయ్యేవి. ఇక మీరే స్వయంగా మీ అంతరాత్మను అడగండి, అది ఎలాంటి ఆదర్శాలను ఇష్టపడుతుందో.'

ఇంకా ఈ గాధ ద్వారా ఖుర్‌ఆన్, మరో లోతయిన యదార్థాన్నీ మనిషికి మనోగతం చేస్తుంది. అల్లాహ్ చెయ్యదలచుకున్న పని ఎట్టి పరిస్థితి లోనూ నెరవేరితీరుతుంది. మనిషి తన ఉపాయాల ద్వారా ఆయన పథకాలను అడ్డుకోవడంలోనూ వాటిని మార్చడం లోనూ ఎన్నడూ విజయం సాధించలేడు. పైగా మనిషి పలుమార్లు తన పథకం ప్రకారం ఒక పని చేస్తాడు, తాను గురి చూసి దెబ్బకొట్టా నని అనుకుంటాడు కూడా. కాని ఫలితం మరో విధంగా తేలుతుంది. అతని పథకానికి వ్యతిరేకంగా, దేవుని పథకానికి అనుకూలంగా మనిషిచేత దైవం పని చేయిస్తాడు. యూసుఫ్ (అ)ని బావిలో పడవేస్తున్నప్పుడు ఆయన సోదరులు, తాము తమ దారిలోని ముల్లు చిరకాలానికిగాను తొలిగించుకున్నామని అనుకున్నారు. కాని వాస్తవానికి వారు యూసుఫ్‌ను ఉన్నత శిఖరారోహణ కొరకు అతని ప్రథమ సోపానాన నిలబెట్టారు. అల్లాహ్ ఆయన్ని చేర్చాలనుకున్నది కూడా అక్కడికే. వారు తాము చేసిన ఈ చేష్ట వల్ల తమ కొరకు సాధించుకున్న దేమీ లేదు. యూసుఫ్ (అ) ఉన్నత శిఖరాలను అధిరోహించిన తరువాత వారు గౌరవప్రదంగా తమ సోదరుని కలుసుకోవడానికి వెళ్ళే బదులు, అవమానం, తలవంపుల లజ్జా భారంతో క్రుంగిపోతూ ఆ సోదరుని సమక్షంలో వినమ్ర శిరస్కులయి నిలబడవలసి వచ్చింది.

ఈజిప్ట్ ఉన్నతాధికారి భార్య యూసుఫ్(అ)ను కారాగారంలోకి పంపి తన అభిప్రాయం ప్రకారం, ఆయన పట్ల ప్రతీకారాన్ని తీర్చుకుంది. కాని నిజానికి ఆవిడ అధికారాసనానికి చేరే మార్గాన్ని ఆయనకు సుగమం చేసింది. తన ఈ ఉపాయం వల్ల తన కోసం ఆవిడ సాధిం చింది ఏమీ లేదు; పైగా సమయం వచ్చినప్పుడు దేశ అత్యున్నతాధి కారికి శిక్షణ గరిపిన మహిళ అనిపించుకోవడానికి బదులు ఆవిడ బహిరంగంగా తాను చేసిన విద్రోహాన్ని అంగీకరించక తప్పలేదు, పరాభావ భారాన్ని మోయవలసి వచ్చింది. ఇవి కేవలం సాధారణ ధోరణికి భిన్నంగా సంభవించిన రెండు మూడు సంఘటనలు కాదు, చరిత్రలో ఇలాంటి సంఘటనల ఉదాహరణలు కోకొల్లలు. వీటివల్ల ఒక యదార్థం రుజువవుతుంది, దైవం ఒకరిని పైకి లేవనెత్తదలిస్తే ప్రపంచమంతా కలిసి కూడా అతన్ని పడవెయ్యజాలదు. అంతే కాదు,

అతని పతనానికి అత్యంత ప్రభావవంతమయిన యుక్తిగా భావించి ప్రపంచం అవలంబించే విధానంలో నుంచే అల్లాహ్ అతని ఉత్థాన మార్గాలు తీసి పెడతాడు. అతన్ని పడదోయాలని కోరుకున్న వారి వాటాలో పరాభవం తప్ప మరేమీ మిగులదు. అదే విధంగా దైవం ఒకరిని పతనానికి గురిచేయదలచినట్లయితే వారిని ఎన్ని ఉపాయాలయినా చక్కదిద్దలేవు. పైగా చక్కబరిచే ఉపాయాలన్నీ విలోమంగా పరిణమించి, ఈ ఉపాయాలకు పాల్పడే వారు ఎదురుదెబ్బలు తినవలసివస్తుంది.

ఈ వాస్తవాన్ని ఎవరయినా అర్థం చేసుకుంటే కలిగే మొదటి గుణపాఠం, మనిషి తన ఆశయాలు, ఉపాయాలు, రెంటి విషయం లోనూ తన కోసం దైవ నియమావళిలో నిర్ణీతమయిన హద్దులను మీరి ప్రవర్తించరాదు అన్నది. సఫలతా నిష్ఫలతలయితే అల్లాహ్ హస్తగతమయి ఉన్నాయి. కాని పరిశుద్ధ లక్ష్యం కొరకు నేరుగా ధర్మబద్ధమయిన ఉపాయాన్ని అవలంబించేవాడు నిష్ఫలుడయినా అతను అవమానానికీ, పరాభవానికీ గురికాడు. మరి అపరిశుద్ధ ఆశయానికి వక్రమయిన ఉపాయాలు పాటించేవాడు పరలోకం లోనయితే ఎటూ తప్పనిసరిగా పరాభవం పాలవుతాడు. కాని ప్రపంచంలోనూ అతనికి అవమానం కలిగే ప్రమాదం తక్కువేమీ కాదు. రెండవ గుణపాఠం దైవంపైన భారం మోపడం, ఏ పనినయినా దైవానికి అప్పగించడం లాంటి భావాలు జనిస్తాయి. సత్యానికి, ధర్మానికిగాను కృషి జరిపే వారిని ప్రపంచం తుడిచిపెట్టాలని నడుం కట్టుకున్నప్పుడు, సత్యత కోసం కష్టపడేవారు ఈ యదార్థాన్ని దృష్టిలో ఉంచుకుంటే వారికి అసాధారణమయిన ఊరట కలుగుతుంది. ప్రతీపశక్తుల భయంకర ఎత్తుగడలు చూసి వారు ఎంత మాత్రం భీతావహులవరు. ఫలితాలను దైవానికి అప్పగించి తమ నైతిక ధర్మాన్ని నిర్వర్తిస్తూ పోతారు.

కాని అన్నింటికన్నా గొప్ప పాఠం ఈ గాథ ద్వారా మరొకటి లభిస్తుంది. ఒక విశ్వాసి వాస్తవంగానే ఇస్లామీయ శీల స్వభావాలు కలిగి ఉంటే, ఔచితీ విజ్ఞతలు కూడా కలిగి ఉంటే, కేవలం తన నైతిక ప్రవర్తన ద్వారా ఒక దేశం మొత్తాన్ని గెలవగలడు. యూసుఫ్ (అలైహిస్సలామ్)ని గమనించండి, 17 ఏళ్ళ ప్రాయం, ఒంటరి బ్రతుకు, నిరాధారస్థితి, కొత్త దేశం, అధమాతిఅధమ బలహీన దశలో, బానిసగా అమ్ముడుబోయారు. ఆనాటి చరిత్రలో బానిసల స్థితిగతులేమిటో ఎవరికీ తెలియనివి కావు. పైగా ఒక తీవ్రమయిన నైతిక నేరారోపణ మీద జైల్లోకి తోయబడ్డారు. దానికి నిర్ణీత శిక్షా వ్యవధి అంటూ లేదు. ఈ స్థితికి చేరిన తరువాత ఆయన కేవలం తన విశ్వాసం, నైతికతల ఆధారంగా పైకి ఎదుగుతారు, కడకు దేశాన్నంతా లోబరచుకుంటారు.

చారిత్రక, భౌగోళిక పరిస్థితులు : ఈ గాథను అర్థం చేసుకోవడానికి దానికి సంబంధించిన కొన్ని చారిత్రక, భౌగోళిక విషయాలు కూడా క్లుప్తంగా పాఠకులు తెలుసుకోవడం అవసరం:

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలామ్), హజ్రత్ యాకూబ్ (అ) కుమారులు, హజ్రత్ ఇస్‌హాక్ మనుమలు, హజ్రత్ ఇబ్రాహీమ్ మునిమనుమలు. బైబిల్ వివరణల ప్రకారం (దీన్ని ఖుర్‌ఆన్‌లోని సూచనలు కూడా బలపరుస్తున్నాయి) హజ్రత్ యాకూబ్‌కు నలుగురు భార్యల వల్ల పన్నెండు మంది కుమారులు కలిగారు. హజ్రత్ యూసుఫ్, ఆయన తమ్ముడు బిన్ యమీన్ ఒక భార్య వల్ల అయితే మిగతా పది మంది ఇతర భార్యల వల్ల కలిగినవారు.

పాలస్తీనాలో హజ్రత్ యాకూబ్ నివాసం హిబ్రూన్ (ప్రస్తుత అల్ ఖీల్) లోయలో ఉండేది. అక్కడే హజ్రత్ ఇస్‌హాక్ (అ), అంతకు పూర్వం హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) నివసించేవారు. అదీకాక హజ్రత్ యాకూబ్‌కు చెందిన కొంత భూమి సిక్కిమ్ (ప్రస్తుత నాబలస్) లో కూడా ఉండేది.

బైబిల్ విద్వాంసుల పరిశోధన సరయినదని అంగీకరిస్తే హజ్రత్ యూసుఫ్ జననం క్రీ.పూ. 1906 ప్రాంతాల్లో జరిగి ఉంటుంది. ఈ గాథ ప్రారంభమయిన సంఘటన దాదాపు క్రీ.పూ. 1890 ప్రాంతంలో సంభవించి ఉంటుంది. అంటే కల కనడం, బావిలో విసిరివెయ్యడం. అప్పుడు హజ్రత్ యూసుఫ్ (అ) వయస్సు పదిహేడేళ్ళు. బైబిల్, తల్ముద్‌లోని ఉల్లేఖనాల ప్రకారం, ఆయన్ని పారవేసిన బావి సిక్కిమ్ (షెకెము) ఉత్తరాన దూతన్ (ప్రస్తుత దుసాన్)కు దగ్గరలో ఉండేది. ఆయన్ని బావిలోనుంచి తీసిన బిడారం 'జిల్‌ఆద్' (తూర్పు జోర్డాన్) నుండి వస్తూ ఈజిప్ట్ వైపునకు వెడుతూ ఉంటుంది. (జిల్‌ఆద్ శిథిలాలు నేటికీ జోర్డాన్ నదీ తూర్పు తీరాన అల్ యాబిస్ లోయ అంచున కానవస్తాయి).

ఆ కాలంలో, ఈజిప్ట్ చరిత్రలో కాపరి రాజులు (Hyksos Kings) గా పిలువబడే వారి పదిహేనవ తరం ఈజిప్ట్‌ని పరిపాలిస్తూ ఉండేది. వీరసలు అరబ్బు జాతికి చెందినవారు. పాలస్తీనా, సిరియాల నుండి వచ్చి క్రీస్తుకు పూర్వం దాదాపు రెండు వేల ఏళ్ళకు ముందు ఈజిప్ట్

8వ పటం : ప్రవక్త యూసుఫ్ గాధకు సంబంధించిన ప్రాంతాలు



1. **దోతన్:** పాతనిబంధన ప్రకారం యూసుఫ్ సోదరులు ఆయన్ని బావిలో పడవేసిన చోటు.
2. **సిక్కిమ్ :** ప్రవక్త యూసుఫ్ పూర్వీకుల నివాస స్థలం. నేడు అది నాబులస్ అనబడుతుంది.
3. **హెబ్రాన్ :** ప్రవక్త యూసుఫ్ నివసించిన స్థలం. నేడు అది అల్ ఖలీల్ అనబడుతుంది.
4. **మెమ్‌ఫిస్ :** ప్రాచీన ఈజిప్ట్ రాజధాని. నేడు అది మినిఫ్ అనబడుతుంది.
5. **గోషేన్ :** పాత నిబంధన ప్రకారం యూసుఫ్ ప్రవక్త తన తండ్రి, సోదరుల్ని వసింపజేసిన స్థలం.

రాజ్యాన్ని వశపరచుకున్నారు. అరేబియా చరిత్రకారులు, ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు వీరిని 'అమాలీక్' అనే పేరుతో పిలిచారు. ఆధునిక ఈజిప్ట్ చారిత్రక పరిశోధనల దృష్ట్యా ఇది సరిగ్గా అతుకుతుంది. ఈజిప్ట్‌లో వీరు అపరిచితులుగా దాడి జరిపినా దేశంలోని అంతర్గత కలహాల వల్లనే వీరికి తమ పరిపాలనను సుస్థిరం చేసుకునే అవకాశం దొరికింది. ఈ కారణంగానే వారి ప్రభుత్వంలో హజ్రత్ యూసుఫ్‌కు ఉన్నత సోపానాలు అధిరోహించే అవకాశం ప్రాప్తమయింది, ఇంకా ఆ తరువాత బనీ ఇస్రాయీల్‌కు హృదయపూర్వకంగా స్వాగతమూ లభించింది. వారికి దేశంలోని అత్యుత్తమ సారవంతమయిన భూమిపై నివసించే అవకాశంతోపాటు గొప్ప పరపతి, పలుకుబడి ప్రాప్తమయ్యాయి. వారు ఆ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న విదేశీ పాలకుల స్వజాతీయులు కావటాన ఇదంతా సులభసాధ్యమయింది. క్రీ.పూ. 15వ శతాబ్ది చివరి వరకు వీరు ఈజిప్ట్‌ని తమ అధీనంలో ఉంచుకున్నారు. వారి కాలంలో ఈజిప్ట్ అధికారాలన్నీ ఆచరణాత్మకంగా బనీ ఇస్రాయీల్ హస్తగతమయ్యాయి. ఆ కాలాన్నే మాఇద సూరా 20వ ఆయత్‌లో సూచనప్రాయంగా ఎత్తిచూపడం జరిగింది. "ఆయన మీలో ప్రవక్తల్ని ప్రభవింపజేశాడు, మిమ్మల్ని పాలకులుగా జేశాడు." ఆ తరువాత దేశంలో బలవత్తరమయిన జాతీయోద్యమం వెలిసింది. అది హిక్సోస్ (Hyksos)పరిపాలనను తిరుగుబాటు ద్వారా తొలగించింది. రెండున్నర లక్షల 'అమాలీక్'లను దేశం నుండి బహిష్కరించడం జరిగింది. ఒక అత్యంత పక్షపాతం, దురభిమానం గల 'కిబ్తి' జాతి (ఈజిప్ట్ జాతి)కి చెందిన వంశం అధికారంలోకి వచ్చింది. అది 'అమాలీక్'ల కాలంనాటి గుర్తులనన్నింటినీ ఒక్కొక్క దాన్ని తుడిచిపెట్టింది. బనీ ఇస్రాయీల్‌పైన వారి దౌర్జన్యాల పరంపర ప్రారంభమయింది. హజ్రత్ మూసా (అ) గాథలో ఆ దౌర్జన్యాల ప్రస్తావన వస్తుంది.

ఈజిప్ట్ చరిత్ర ద్వారా, ఈ గొడ్ల కాపరి రాజులు ఈజిప్ట్ దేవతల్ని స్వీకరించ లేదని, తమ దేవతల్ని సిరియా నుండి తీసుకువచ్చారని తెలుస్తోంది. ఈజిప్ట్‌లో తమ మతాన్ని ప్రాచుర్యంలోకి తేవాలని వారు కృషి చేశారు. ఈ కారణంగానే దివ్యఖుర్‌ఆన్ హజ్రత్ యూసుఫ్ సమకాలీన రాజును 'ఫిర్‌ఔన్'గా పేర్కొనదు. ఎందుకంటే 'ఫిర్‌ఔన్' అన్నది ఈజిప్ట్ మత పరిభాషకు చెందిన పదం. గొడ్ల కాపరి రాజులేమో ఈజిప్ట్ మతాన్ని అంగీకరించే వారు కాదు. కాని బైబిల్‌లో పొరపాటుగా ఆనాటి రాజును కూడా 'ఫిర్‌ఔన్' అని పేర్కొనడం జరిగింది. దాన్ని సంకలనం చేసిన వారు బహుశా ఈజిప్ట్ రాజులందరూ 'ఫిర్‌ఔన్ల'ని భావించి ఉంటారు.

ఆధునిక పరిశోధకులు, బైబిల్‌ని, ఈజిప్ట్ చరిత్రను తులనాత్మకంగా అధ్యయనం చేసినవారు, సాధారణంగా గొడ్ల కాపరి రాజుల్లో ఈజిప్ట్ చరిత్రలో అపోఫిస్ (APOPHIS)గా పేర్కొనబడే పరిపాలకుడే హజ్రత్ యూసుఫ్ (అ) సమకాలీనుడని అభిప్రాయపడుతున్నారు.

ఈజిప్ట్ రాజధాని ఆ కాలంలో 'మిమ్‌ఫిస్' (మినిఫ్) అనే నగరం. దాని శిథిలాలు కైరోకు దక్షిణాన 14 మైళ్ళ దూరాన నేటికీ కానవస్తాయి. హజ్రత్ యూసుఫ్ 17, 18 ఏళ్ళ ప్రాయంలో అక్కడికి చేరారు. రెండు మూడేళ్ళు ఈజిప్ట్ ఉన్నతాధికారి ఇంట ఉన్నారు. ఎనిమిది, తొమ్మిదేళ్ళు జైల్లో గడిపారు. 30 ఏళ్ళ వయసులో దేశంలో పరిపాలనా బాధ్యతలు గ్రహించారు. ఎనభయ్యేళ్ళ వరకు మరెవరి జోక్యమూ లేకుండా ఈజిప్ట్ రాజ్యాన్ని పరిపాలించారు. తన పరిపాలనలో తొమ్మిదవ లేదా పదవ సంవత్సరం ఆయన హజ్రత్ యాకూబ్‌ను ఆయన కుటుంబ సమేతంగా పాలస్తీనా నుండి ఈజిప్ట్‌కు రప్పించుకున్నారు. వారిని 'దిమ్‌యాత్'- కైరో'ల మధ్య ఉన్న ప్రాంతంలో నివసింపజేశారు. బైబిల్‌లో ఈ ప్రాంతాన్ని 'జుషన్' లేక 'గోషన్'గా వ్యవహరించడం జరిగింది. హజ్రత్ మూసా (అ) కాలం వరకు వారు ఆ ప్రాంతంలోనే నివసించారు. బైబిల్ ప్రకారం హజ్రత్ యూసుఫ్ నూటపదేళ్ళ వయసులో పరమపదించారు. మరణ సమయాన ఆయన బనీ ఇస్రాయీల్‌కు 'వీలునామా'గా హితవు గరిపారు, 'మీరు ఈ దేశాన్ని వదలి వెళ్ళేటప్పుడు నా అస్థికలు మీతోపాటు తీసుకువెళ్ళండి' అని కోరారు.

బైబిల్‌లోనూ తల్మూద్‌లోనూ ఉన్న మహనీయ యూసుఫ్ (అ) గాథ వివరాలు ఖుర్‌ఆన్‌లోని వివరాలకు చాలా మటుకు భిన్నంగా ఉన్నాయి. కాని గాథలోని ముఖ్యాంశాలలో ఈ మూడూ ఏకాభిప్రాయం కలిగివున్నాయి. మా పాదసూచికల్లో అవసరమున్నచోట ఆ విభేదాలను విశదపరుస్తూపోతాము.

سُوْرَةُ يُوْسُفَ مَكِّيَّةٌ (۵۳) (۱۲) اٰيَاتُهَا ۱۱۱ رُكُوْعَاتُهَا ۱۲

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ۝۱ اِنَّآ اَنْزَلْنٰهُ قُرْءٰنًا عَرَبِيًّا
لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ۝۲ نَحْنُ نَقُصُّ عَلَيْكَ اَحْسَنَ الْقَصَصِ بِمَآ اَوْحَيْنَآ
اِلَيْكَ هٰذَا الْقُرْاٰنَ ۖ وَ اِنْ كُنْتَ مِنْ قَبْلِهٖ لَمِنَ الْغٰفِلِيْنَ ۝۳

111 ఆయత్‌లు	12. యూసుఫ్	మక్కా అవతరణ	12 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 3 అలిఫ్, లామ్, రా–ఇవి తన ఉద్దేశ్యాన్ని ప్రకాశమానంగా విడమర్చి తెలిపే గ్రంథం ఆయత్‌లు. మేము దీన్ని 'ఖుర్‌ఆన్'[1]గా చేసి అరబీ భాషలో అవతరింపజేశాము – తద్వారా మీరు (అరబ్బువాసులు) దీన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని.[2] ముహమ్మద్, మేము ఈ ఖుర్‌ఆన్‌ని నీ వద్దకు వహీగా పంపి అత్యుత్తమ శైలిలో సంఘటనల్నీ, వాస్తవాలనూ నీకు వివరిస్తున్నాము; లేకపోతే ఇంతకు ముందు నీవు (ఈ విషయాలను గురించి) ఎంత మాత్రం ఎరుగని వాడివి.[3]

1. 'ఖుర్‌ఆన్' అన్నది కరఅ, యక్రఉ అనే క్రియలకు ధాతువు. దీని మూలార్థం 'చదువుట'. ధాతువునే దేనికయినా పేరుగా ప్రయోగిస్తే, ఆ వస్తువులో ధాతువులోని అర్థం పరిపూర్ణ స్థితిలో ఉందని భావం వస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తిని మనం శూరుడు అనడానికి బదులు 'శూరత్వం' అని అంటే, అతనిలో శౌర్యం అత్యంత పరిపూర్ణ రూపం దాల్చి అతనూ శౌర్యం ఒక్కటే అయ్యాయి అనే అర్థం వస్తుందన్న మాట. తదనుగుణంగా ఈ గ్రంథాన్ని 'ఖుర్‌ఆన్' (చదువుట) అని పేరుపెట్టడం వల్ల, ఇది సామాన్యులు, ప్రముఖులు అందరూ పఠించడానికి ఉద్దేశించ బడిందని, ఇతోధికంగా పఠించబడేదని భావం వస్తుంది.

2. ఇది ప్రత్యేకంగా అరబ్బుల కోసమే అవతరింపజెయ్యబడిన గ్రంథమని దీని భావం కాదు. ఈ వాక్యంలోని అసలు ఉద్దేశ్యం, అరబ్బుల్ని సంబోధించి ఇలా పలకడం: 'మీకు ఈ మాటలు, ఏదో గ్రీకు లేదా పర్షియన్ భాషల్లో వినిపించడంలేదు కదా, మీ స్వంత భాషలోనే ఉన్నాయి. కనుక మీరు ఈ మాటలు మాకు అర్థం కావడం లేదని సాకులు చెప్పలేరు. పోతే ఈ గ్రంథం దైవ వచనమని నిరూపించే దీనిలోని మహిమాన్విత కోణాలు మీ దృష్టిలోకి రాకుండా గోప్యంగా ఉండే అవకాశమూ లేదు.'

కొందరు దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ విధమయిన వాక్యాలను చూసి ఆక్షేపిస్తారు, ఈ గ్రంథమయితే అరబ్బుల కోసమే కాని అరబ్బేతరుల కోసం అవతరించలేదు, అలాంటప్పుడు దీన్ని మానవాళి అంతటికీ మార్గదర్శకత్వం అని చెప్పడం ఎలా సాధ్యమవుతుంది? అని అంటారు. కాని ఇది చాలా స్థూలమయిన ఆక్షేపణ, యదార్థాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యకుండా చేసిన ఆక్షేపణ. మానవులందరికీ సర్వసామాన్యమయిన మార్గదర్శకత్వంగా అందజేసే ఏ గ్రంథమయినా అది ఎట్టి పరిస్థితిలోనూ మానవుల భాషల్లో ఏదో ఒక దానిలోనే అందజెయ్యడం జరుగుతుంది. అందజేసే వ్యక్తి కూడా తాను అందజేసే ప్రజలనే మొదట తన బోధన ద్వారా పూర్తిగా ప్రభావితం చెయ్యాలన్న ప్రయత్నం చేస్తాడు. ఆ తరువాత అదే జాతి, ఇతర జాతులకు ఆ బోధనను చేరవెయ్యడానికి సాధనంగా రూపొందుతుంది. ఏ సందేశాన్న

اِذْ قَالَ يُوْسُفُ لِاَبِيْهِ يٰٓاَبَتِ اِنِّيْ رَاَيْتُ اَحَدَ عَشَرَ كَوْكَبًا وَّالشَّمْسَ وَالْقَمَرَ رَاَيْتُهُمْ
لِيْ سٰجِدِيْنَ ۝ قَالَ يٰبُنَيَّ لَا تَقْصُصْ رُءْيَاكَ عَلٰٓى اِخْوَتِكَ فَيَكِيْدُوْا لَكَ
كَيْدًا ۭ اِنَّ الشَّيْطٰنَ لِلْاِنْسَانِ عَدُوٌّ مُّبِيْنٌ ۝ وَكَذٰلِكَ يَجْتَبِيْكَ رَبُّكَ
وَيُعَلِّمُكَ مِنْ تَاْوِيْلِ الْاَحَادِيْثِ وَيُتِمُّ نِعْمَتَهٗ عَلَيْكَ وَعَلٰٓى اٰلِ يَعْقُوْبَ كَمَآ
اَتَمَّهَا عَلٰٓى اَبَوَيْكَ مِنْ قَبْلُ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ ۭ اِنَّ رَبَّكَ عَلِيْمٌ حَكِيْمٌ ۝ ع ۱

4 – 6 ఇది ఒకప్పటి గాథ, అప్పుడు యూసుఫ్ తన తండ్రితో అన్నాడు, "నాన్నగారు, నేనొక కలగన్నాను, పదకొండు నక్షత్రాలు, సూర్యుడు, చంద్రుడు నా ఎదుట సాష్టాంగపడి సజ్దా చేస్తున్నట్లు వాటిని చూశాను." దానికి అతని తండ్రి సమాధానంగా ఇలా అన్నాడు, "బాబు, నీ ఈ కలను గురించి నీ సోదరులకు చెప్పబాకు, లేకపోతే వారు నిన్ను బాధించడం మొదలెడతారు.[4] వాస్తవానికి సైతాన్ మానవుని బాహాట శత్రువు. (నీవు కలగన్నట్టు) అలాగే అవుతుంది, నీ ప్రభువు నిన్ను (తన కార్యం కొరకు) ఎన్నుకుంటాడు;[5] నీకు మాటల అంతు తెలుసుకునే విద్య గరుపుతాడు[6]; నీకూ, యాకూబ్ సంతానానికీ తన వరప్రసాదాలను పరిపూర్ణంగా అందజేస్తాడు, నీ పూర్వీకులయిన పెద్దలు ఇబ్రాహీమ్, ఇస్‌హాక్‌లకు పరిపూర్ణంగా అందజేసినట్లే; నిశ్చయంగా నీ ప్రభువు విజ్ఞాన సంపన్నుడు, వివేచనాధురంధరుడు."[7] (ع 1)

యినా మరే ఉద్యమాన్నయినా అంతర్జాతీయ స్థాయిలో వ్యాపింపజేయాలంటే ఇదొక్కటే సహజమయిన విధానం.

3. సూరా ప్రవేశికలో మేము తెలిపాము, మక్కా తిరస్కారుల్లో కొందరు, ప్రవక్త మహనీయుల (స)ను పరీక్షించడానికి, ఇంకా తమ అభిప్రాయంలో, ఆయన గుట్టు రట్టుచెయ్యడానికి, బహుశా యూదుల సంకేతంతో ఆయన సమక్షంలో అకస్మాత్తుగా ఈ ప్రశ్న ప్రవేశపెట్టారు – బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ చేరేందుకు మూలకారణం ఏమిటీ అని. అందువల్లనే వారికి సమాధానంగా బనీ ఇస్రాయీల్ చరిత్రలోని ఒక అధ్యాయాన్ని ముందుంచడానికి పూర్వం ఉపోద్ఘాతంగా ఈ వాక్యం సెలవియ్యడం జరిగింది: "ముహమ్మద్ (స), నీవు ఈ సంఘటనల విషయంలో ఏమీ ఎరుగని వాడివి. వాస్తవానికి నీకు వహీ ద్వారా వీటి సమాచారాన్ని అందజేస్తున్నది మేమే". బయటికి ఈ వాక్యంలో ప్రవక్త మహనీయులనే సంబోధించడం జరిగింది. కాని వాస్తవానికి, విరోధులనే సంబోధించడం జరిగింది. ఈ విరోధులు, ఆయనకు ఏ విషయజ్ఞానం ప్రాప్తమయినా వహీ ద్వారా మాత్రమే ప్రాప్తమవుతుందన్న నమ్మకమే లేనివారు.

4. దీని వెనక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే, హజ్రత్ యూసుఫ్ (అ) సోదరులు పది మంది. వీరు ఇతర తల్లుల సంతానం. హజ్రత్ యాకూబ్‌కు తెలుసు – ఈ సవతి సోదరులు యూసుఫ్ (అ) పట్ల అసూయ కలిగి ఉన్నారనీ, నైతికంగానూ అంతగా సద్వర్తనులూ కారనీ, తమ ప్రయోజనార్థం ఏదయినా అక్రమ చర్యకూ వెనుకాడేవారు కారని. అందువల్లనే ఆయన తన సౌజన్యశీలుడయిన కుమారునికి హెచ్చరిక చేశారు, వారి విషయంలో జాగ్రత్తగా మెలగమని. ఆ కల వల్ల అతి స్పష్టంగా తేలే భావం: సూర్యుడు అంటే హజ్రత్ యాకూబ్ (అ), చంద్రుడు అంటే ఆయనగారి సతీమణి (హజ్రత్ యూసుఫ్ సవతి తల్లి), పదకొండు నక్షత్రాలంటే పదకొండు మంది సోదరులు అన్నది.

5. అంటే దైవ ప్రవక్త బాధ్యత అనుగ్రహిస్తాడు.

6. మూలంలో تَاْوِيْلِ الْاَحَادِيْثِ **'తా వీలుల్ అహాదీస్'** అనే

لَقَدْ كَانَ فِيْ يُوْسُفَ وَاِخْوَتِهٖٓ اٰيٰتٌ لِّلسَّآئِلِيْنَ ۝ اِذْ قَالُوْا لَيُوْسُفُ وَاَخُوْهُ اَحَبُّ
اِلٰٓى اَبِيْنَا مِنَّا وَ نَحْنُ عُصْبَةٌ ۭ اِنَّ اَبَانَا لَفِيْ ضَلٰلٍ مُّبِيْنِ ۝ اقْتُلُوْا يُوْسُفَ
اَوِاطْرَحُوْهُ اَرْضًا يَّخْلُ لَكُمْ وَجْهُ اَبِيْكُمْ وَتَكُوْنُوْا مِنْۢ بَعْدِهٖ قَوْمًا صٰلِحِيْنَ ۝

7 – 18 యదార్థానికి, యూసుఫ్, అతని సోదరుల గాధలో ఈ ప్రశ్నించే వారికి గొప్ప సూచన లున్నాయి. ఆ గాధ ఇలా మొదలవుతుంది – అతని సోదరులు తమలో తాము అనుకున్నారు, "ఈ యూసుఫ్, అతని సోదరుడు,[8] ఉభయులూ మన పితాశ్రీకి మనందరికన్నా ప్రేమపాత్రులయిన వారు, వాస్తవానికి మనమంతా ఒక ముఠాగా ఉన్నాము. నిజం చెప్పాలంటే మన నాన్నగారికి పూర్తిగా మతిభ్రమించింది.[9] పదండి, యూసుఫ్‌ని చంపివెయ్యడమో లేదా అతన్ని ఎక్క డయినా పారవెయ్యడమో, ఏదో చెయ్యాలి; అప్పుడే మీ తండ్రి గారి శ్రద్ధ కేవలం మీ వైపునకే మరలి ఉంటుంది. ఇదొక్క పని కానిచ్చి ఆ తరువాత అంతా మంచి వాళ్ళమయిపోదాము."[10]

పదప్రయోగం జరిగింది. అంటే చాలా మంది అనుకున్నట్లు, కేవలం కలల అంతరార్థ జ్ఞానం మాత్రమే కాదు. దీని భావం ఏమిటంటే, అల్లాహ్ నీకు వ్యవహారాల పట్ల అవగాహనా శక్తిని, సత్యతా గ్రహణ శక్తిని అందజేస్తాడు, నీవు ప్రతి వ్యవహారంలోని లోతుపాతుల్ని తెలుసుకుని వాటి అంతరార్థాన్ని గ్రహించగలిగే యోగ్యుడవు అవుతావు, అటువంటి అంతర్ దృష్టిని ఆయన నీకు ప్రసాదిస్తాడు.

7. బైబిల్, తల్ముద్‌లోని వివరాలు ఖుర్‌ఆన్‌లోని ఈ వివరాలకు భిన్నంగా ఉన్నాయి. అవి చెప్పేదేమిటంటే, హజ్రత్ యాకూబ్ కల వివరాలు విని కొడుకును బాగా మందలించారు, 'అయితే, నీవు కలలు కనడం కూడా మొదలెట్టావన్నమాట, నేను, నీ తల్లి, నీ సోదరులు అందరూ నీకు సజ్దా చేస్తారని కలలు కంటున్నావన్న మాట!' అని అన్నారు. కాని కాస్త పరిశీలనగా గమనిస్తే తేలిపోతుంది, హజ్రత్ యాకూబ్ (అ)కు గల దైవదౌత్య శీల స్వభావాలతో ఖుర్‌ఆన్ వివరణే సరితూగుతుంది కాని, బైబిల్, తల్ముద్‌ల వివరణ కాదు. హజ్రత్ యూసుఫ్ (అ) కలనే కదా చెప్పారు, తన ఆశనో ఆకాంక్షనో తెలుపలేదు కదా. హజ్రత్ యాకూబ్ (అ) ఆ కలకు చెప్పిన భాష్యం అది నిజ మయిన కల అని భావించే చెప్పారని తెలుస్తూనే ఉంది. కల నిజమయినదయితే దీని స్పష్టమయిన అర్థం, ఇది యూసుఫ్ (అ) వాంఛ కాదు, ఒకానొకప్పుడు ఆయనకు ఆ ఉన్నతి ప్రాప్తం కావాలన్నది దైవ నిర్ణయం అని తేలుతుంది. అలాంటప్పుడు ఒక దైవప్రవక్త మాట అలా ఉంచి, సామాన్య జ్ఞానమున్న ఏ మనిషయినా ఇలాంటి మాట విని ఆగ్రహించడం, కలగనే వ్యక్తిని అనుచితంగా మందలించడం సహేతుకమయిన విషయమేనా? ఏ సౌజన్యవంతుడయిన తండ్రి అయినా తన స్వంత కుమారుడు భావిలో ఉన్నత శిఖరాలనధిరోహించగలడన్న శుభవార్తవిని సంతోషించడానికి బదులు ఆగ్రహోదగ్రుడవుతాడా?

8. అంటే హజ్రత్ యూసుఫ్ స్వంత తమ్ముడు 'బిన్ యమీన్' అన్న మాట; ఆయనకన్నా ఎన్నో యేళ్ళ చిన్నవారు. ఈయన జనన సమయంలోనే తల్లి మరణించారు. ఈ కారణంగానే హజ్రత్ యాకూబ్ తల్లిలేని ఈ ఇద్దరు బిడ్డల్ని ఎక్కువగా చూసుకునే వారు. అదీకాక ఈ ప్రేమకు మరో కారణమూ ఉంది. తన సంతానం మొత్తాన కేవలం హజ్రత్ యూసుఫ్‌లోనే ఆయనకు మార్గదర్శకత్వం గ్రహించే శుభసూచనలు అగుపించేవి. పైన హజ్రత్ యూసుఫ్ కన్న కలను గురించి విని ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాన్ని బట్టి ద్యోతకమయ్యేది ఏమిటంటే, ఆయనకు తన ఈ కుమారుని అసాధారణ యోగ్యతలను గురించి బాగా తెలుసు. మరోవైపు, పది మంది పెద్ద కుమారుల చరిత్ర ఎలాంటిదో ముమ్మందు వస్తున్న సంఘటనల ద్వారా కూడా తెలిసిపోతుంది. అలాంటప్పుడు ఒక సజ్జనుడైన వ్యక్తి ఇలాంటి సంతానం పట్ల సంతుష్టుడయి ఉంటాడని ఎలా ఆశించగలం? కాని చిత్రం ఏమిటంటే, బైబిల్‌లో యూసుఫ్ సోదరుల అసూయకు కారణంగా చెప్పిన విషయాన్ని బట్టి

قَالَ قَآئِلٌ مِّنْهُمْ لَا تَقْتُلُوْا يُوْسُفَ وَاَلْقُوْهُ فِيْ غَيٰبَتِ الْجُبِّ يَلْتَقِطْهُ بَعْضُ
السَّيَّارَةِ اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ۝١٠ قَالُوْا يٰٓاَبَانَا مَالَكَ لَا تَاْمَنَّا عَلٰى يُوْسُفَ وَاِنَّا
لَهٗ لَنٰصِحُوْنَ ۝١١ اَرْسِلْهُ مَعَنَا غَدًا يَّرْتَعْ وَيَلْعَبْ وَاِنَّا لَهٗ لَحٰفِظُوْنَ ۝١٢ قَالَ اِنِّيْ
لَيَحْزُنُنِيْٓ اَنْ تَذْهَبُوْا بِهٖ وَاَخَافُ اَنْ يَّاْكُلَهُ الذِّئْبُ وَاَنْتُمْ عَنْهُ غٰفِلُوْنَ ۝١٣

దీనికి వారిలో ఒకడు సలహా ఇచ్చాడు, "యూసుఫ్‌ని చంపకండి, ఏమయినా చెయ్యాలనే అనుకుంటే ఏదయినా వట్టిపోయిన బావిలో పడవేయండి; వచ్చిపోయే బిడారు ఏదో ఒకటి అతన్ని తీసుకుపోతుంది." ఈ నిర్ణయం ప్రకారం వారు తమ తండ్రితో అన్నారు, "పితాశ్రీ, ఏమిటీ మీ వ్యవహారం, యూసుఫ్ విషయంలో మీరు మమ్మల్ని ఏ మాత్రం నమ్మరేమిటీ? నిజానికి మేము ఎంతసేపటికీ అతని మేలే కోరుకునేవారము. రేపు అతన్ని మాతోపాటు పంపించండి, ఏదో కాస్త తింటాడు, తిరుగుతాడు, ఉల్లాసంగా ఆటలాడుకుంటాడు. మేమున్నాముగా అతన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి."[11] తండ్రి, "మీరు అతన్ని అసలు తీసుకువెళ్ళడమే నాకు ఎంతో గుండె భారమనిపింపజేస్తోంది, నాకు భయంగా ఉంది, మీరు అతని పట్ల ఏదో ఏమరుపాటులో ఉన్నప్పుడు అతన్ని ఏదయినా తోడేలు చంపుకు తింటుందేమోనన్న బాధ పీడిస్తోంది" అని అన్నాడు.

హజ్రత్ యూసుఫ్ పైనే ఆరోపణ వస్తుంది. బైబిల్ ప్రకారం మహనీయ యూసుఫ్ తన తండ్రితో సోదరుల చాడీలు చెప్పే వారట, ఈ కారణంగానే ఆయన సోదరులు ఆయన పట్ల ఆగ్రహించారట!

9. ఈ వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి, దీని సారాన్ని గ్రహించడానికి, అరేబియాలోని పల్లెవాసుల తెగల వ్యవస్థలో దేశదిమ్మరుల వంటి జీవన పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవడం అవసరం. అక్కడ ప్రభుత, పరిపాలన అంటూ ఏదీ ఉండదు. స్వతంత్ర తెగలు ప్రక్క ప్రక్కనే నివాసముంటాయి. అక్కడ ఒక వ్యక్తి బలమంతా అతని సంతానం మీద ఆధారపడి ఉంటుంది. అతని కొడుకులు, మనుమళ్ళు, అన్నదమ్ములు, వాళ్ళ సంతానం వీరంతా ఇతోధికంగా ఉంటే సమయం వచ్చినప్పుడు అతని ధన, మాన ప్రాణాల రక్షణకు తోడ్పాటునివ్వగలుగుతారు. ఇలాంటి పరిస్థితుల్లో స్త్రీలు, బాలలకన్నా, సహజంగానే మనిషికి యువకులయిన తనయులు ఎంతో ప్రియపాత్రమయి ఉంటారు. శత్రువుల్ని ఎదుర్కోగలిగేది వీరే. ఈ కారణంగానే ఆ సోదరులు అనుకున్నారు, మన నాన్నగారికి వృద్ధాప్యంలో బుద్ధి మంద గించింది, కష్టకాలంలో పనికివచ్చే యువ కుమారుల మా ముఠా ప్రియమయినదికాక ఆయనకు ఏ విధంగానూ ఉపకరించని ఆ చిన్న పిల్లలే ప్రేమపాత్రులయ్యారు, నిజానికి వారికే రక్షణ అవసరమవుతుంది.

10. ఈ వాక్యం కొందరి మానసిక స్థితిని అత్యుత్తమంగా ప్రతిఫలింపజేస్తుంది. వీరు తమ్ముతాము మనోకాంక్షలకు పూర్తిగా దాసోహ మనడంతోపాటు విశ్వాసం, సదాచారాలతోనూ ఎంతో కొంత సంబంధాన్ని కలిగి ఉంటారు. ఇలాంటి వారి పద్ధతి ఏమిటంటే, వారి మనస్సు వారిని దుష్కార్యానికి ప్రేరేపించినప్పుడల్లా వారు విశ్వాసపు అవసరాలను ప్రక్కనపెట్టి, ముందు తమ మనస్సు కోరే కోరికల పరిపూర్తికి ఉద్యుక్తులవుతారు. లోనుంచి అంతరాత్మ గీపెడితే దాన్ని ఓదార్చడానికి ప్రయత్నిస్తారు. కాస్త ఓర్పు వహించమంటారు, 'అనివార్యమయిన ఈ పాపంలోనే మా పని ఇరుక్కుంది, దాన్ని కానిచ్చి ఆ తరువాత, (ఇన్‌షా అల్లాహ్) దైవచిత్తమయితే, మేము పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలి, తౌబా చేసుకుని నీవు కోరినట్లే సజ్జనులమయిపోతాము' అని అంతరాత్మను ఊరడిస్తారు.

قَالُوْا لَئِنْ اَكَلَهُ الذِّئْبُ وَنَحْنُ عُصْبَةٌ اِنَّآ اِذًا لَّخٰسِرُوْنَ ﴿١٤﴾ فَلَمَّا ذَهَبُوْا بِهٖ وَاَجْمَعُوْٓا اَنْ يَّجْعَلُوْهُ
فِيْ غَيٰبَتِ الْجُبِّ ۚ وَاَوْحَيْنَآ اِلَيْهِ لَتُنَبِّئَنَّهُمْ بِاَمْرِهِمْ هٰذَا وَهُمْ لَا يَشْعُرُوْنَ ﴿١٥﴾ وَجَآءُوْٓ اَبَاهُمْ
عِشَآءً يَّبْكُوْنَ ﴿١٦﴾ قَالُوْا يٰٓاَبَانَآ اِنَّا ذَهَبْنَا نَسْتَبِقُ وَتَرَكْنَا يُوْسُفَ عِنْدَ مَتَاعِنَا فَاَكَلَهُ
الذِّئْبُ ۚ وَمَآ اَنْتَ بِمُؤْمِنٍ لَّنَا وَلَوْ كُنَّا صٰدِقِيْنَ ﴿١٧﴾ وَجَآءُوْ عَلٰى قَمِيْصِهٖ بِدَمٍ كَذِبٍ ۭ
قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ اَنْفُسُكُمْ اَمْرًا ۭ فَصَبْرٌ جَمِيْلٌ ۭ وَاللّٰهُ الْمُسْتَعَانُ عَلٰي مَا تَصِفُوْنَ ﴿١٨﴾

దానికి వారు సమాధానంగా, "మేముండగానే అతన్ని తోడేలు తినివేస్తే మేమంతా ఇలా ముఠాగా ఉండి కూడా చవటవాళ్ళమన్నమాట" అని అన్నారు. ఈ విధంగా పట్టుపట్టి వారు అతన్ని తీసుకువెళ్ళి అలా ఒక వట్టిపోయిన బావిలో వదలివేద్దామని నిర్ణయించుకున్నారు. అప్పుడు మేము యూసుఫ్‌కు వహీ చేశాము,"ఒక రోజు రానున్నది, అప్పుడు నీవు వీరి ఈ కుచేష్టను గురించి వీరికి ఎత్తిచూపుతావు, వీరు తమ ఈ చర్య పర్యవసానాలను గురించి ఏమీ ఎరుగరు."[12] సాయంత్రానికి వారు రోదిస్తూ వగరుస్తూ తమ తండ్రి వద్దకు వచ్చి, "నాన్నగారు, మేము పరుగు పందెంలో లీనమయి యూసుఫ్‌ని మా సామాను వద్ద వదలిపెట్టాము; ఇంతలో తోడేలు వచ్చి అతన్ని కాజేసింది. మేము నిజమే చెప్పినా మా మాటను మీరు నమ్మరు" అని అన్నారు. వారు యూసుఫ్ చొక్కాకు బూటకపు నెత్తురు అంటించి తీసుకు వచ్చారు. ఇది విన్న వాళ్ళ నాన్న ఇలా పలికాడు, "అదికాదు, మీ ఆంతర్యం ఒక ఘోరమయిన పనిని మీకు సులభతరం చేసి వేసింది. సరే, సహనం వహిస్తాను, సవ్యంగా సహిస్తాను,[13] మీరు కల్పిస్తున్న విషయంలో ఒక్క అల్లాహ్ సహాయాన్ని మాత్రమే అర్థించడం సాధ్యం."[14]

11. ఈ విషయం కూడా బైబిల్, తల్ముద్‌ల వివరణకు భిన్నంగా ఉంది. వాటి ఉల్లేఖనాల ప్రకారం, యూసుఫ్ సోదరులు తమ పశువులను మేపుకోడానికి సిక్కిమ్ (షెకెము) వైపుగా వెళ్ళారు. వారి వెనకాల, వారిని వెదకడానికి హజ్రత్ యూసుఫ్‌ను హజ్రత్ యాకూబ్ (అ) పంపారు. కాని ఈ విషయం ఊహించనలవి కానిది. హజ్రత్ యాకూబ్‌కు, యూసుఫ్ (అ) పట్ల ఆయన సోదరుల ఈర్ష్య విషయం తెలిసినప్పటికీ ఆయన్ని చేజేతులా మృత్యుముఖంలోకి పంపి ఉంటాడని నమ్మలేము. అందువల్ల ఖుర్‌ఆన్ చెప్పే వివరణే పరిస్థితులకనుగుణంగా ఉంది.

12. మూలంలో وَهُمْ لَا يَشْعُرُوْنَ **'వహుమ్ లాయష్‌ఉరూన్'** (అయితే వీరికి తాము చేస్తున్నదేమిటో తెలియదు) అనే పదాలు వచ్చిన తీరును బట్టి చూస్తే వాటికి మూడు అర్థాలు వర్తిస్తాయి. మూడూ సరిగ్గా అతికేలానే అనిపిస్తున్నాయి. ఒకటి, మేము యూసుఫ్‌కు ఇలా సాంత్వన వచనాలు పలుకుతున్నాము, కాని మేమిలా వహీ చేస్తున్న విషయం అతని సోదరులకు ఏ మాత్రం తెలియదు. రెండు, నీవు ఉండగలవని వీరు ఊహించనయినా లేని చోట నీవు ఉంటావు, వీరి ఈ చేష్టను నీవు వీరికి ఎత్తి చూపే స్థితిలో ఉంటావు. మూడు, నేడు వీరు ముందాలోచన లేకుండా ఈ చేష్టకు పాల్పడుతున్నారు; దీని పర్యవసానాలు ముమ్ముందు ఎలా రూపొందగలవో ఏ మాత్రం ఎరుగరు.

ఆ సమయాన యూసుఫ్ (అ) కు అల్లాహ్ ఏవయినా సాంత్వన వచనాలు పలికినట్లు బైబిల్‌లోనూ, తల్ముద్‌లోనూ ఎలాంటి ప్రస్తావన లేదు. దీనికి భిన్నంగా తల్ముద్‌లోని ఉల్లేఖనం ప్రకారం, హజ్రత్ యూసుఫ్‌ని బావిలో పడవేసినప్పుడు ఆయన బాగా విలవిల్లాడారు, బాగా కేకలు పెట్టి సోదరులకు మొరపెట్టుకున్నారు. ఖుర్‌ఆన్ కథనాన్ని చదివితే మరో విధంగా ఉంది.

وَجَآءَتْ سَيَّارَةٌ فَأَرْسَلُوا وَارِدَهُمْ فَأَدْلَىٰ دَلْوَهُ ۖ قَالَ يَا بُشْرَىٰ هَٰذَا غُلَامٌ ۚ وَأَسَرُّوهُ بِضَاعَةً ۚ وَاللَّهُ
عَلِيمٌ بِمَا يَعْمَلُونَ ﴿١٩﴾ وَشَرَوْهُ بِثَمَنٍ بَخْسٍ دَرَاهِمَ مَعْدُودَةٍ ۚ وَكَانُوا فِيهِ مِنَ الزَّاهِدِينَ ﴿٢٠﴾ ع ٢ ١٢

19 – 20 అటుగా ఒక బిడారు వచ్చింది, అది దాని నీళ్ళవాణ్ణి నీటికోసం పంపింది. వాడు– బావిలో చేద వేయగానే (యూసుఫ్‌ను చూసి) అరిచాడు, "శుభం, ఇక్కడయితే ఓ బాలుడున్నాడు." వాళ్ళు అతన్ని విక్రయ సామగ్రిగా భావించి భద్రపరచుకున్నారు, నిజానికి వారు చేస్తున్నదేమిటో దైవం అంతా తెలుసుకుంటూనే ఉన్నాడు. కడకు వారతన్ని చాలా స్వల్పమయిన మూల్యానికి, కొన్ని దిర్‌హములకే అమ్మివేశారు,[15] అతని మూల్యం గురించి వారు ఎంతో పెద్దగా ఆశించనూలేదు. (ع 2)

ముస్మందు మానవ చరిత్రలోని అత్యున్నత వ్యక్తిత్వాల్లో గణించ బడబోతున్న యువకునికి సంబంధించిన సమాచారంలా అనిపిస్తుంది. అదే తల్మూద్‌ని చదివితే, ఎడారిలో కొందరు బద్దూ పల్లెవాసులు ఒక అబ్బాయిని బావిలో పడవేయగా, సాధారణంగా ప్రతి కుర్రవాడూ చేసేదే ఆ కుర్రవాడూ చేస్తున్నట్లు అనిపిస్తుంది.

13. మూలంలో صَبْرٌ جَمِيلٌ 'సబరున్ జమీలున్' అనే పదాలు వచ్చాయి. వాటి శాబ్దిక అర్థం 'మంచి సహనం' కాగలదు. దీని ఉద్దేశ్యం, ఎలాంటి ఫిర్యాదులేని సహనమని, ఎవరిపైనా నిందలేని సహనమని, కీచులాట, వాదులాట లేని సహనమని, ఒక ఉన్నత మనస్కుడయిన వ్యక్తిపైన వచ్చి పడిన ఆ విపత్తును స్థిరచిత్తంతో భరించే సహన మని వ్యక్తమవుతుంది.

14. బైబిల్, తల్మూద్‌లలో హజ్రత్ యాకూబ్ (అ) పైన పడిన ప్రభావం చిత్రణ కూడా ఒక సాధారణ తండ్రికి భిన్నమయినదిగా ఎంతమాత్రం లేదు. బైబిల్ ప్రకారం: "యాకోబు తన బట్టలు చింపుకుని తన నడుమున గోనెపట్ట కట్టుకొని అనేక దినములు తన కుమారుని నిమిత్తము అంగలార్చుచుండెను." (ఆది : 37:35). తల్మూద్ కథనం ప్రకారం యాకూబ్ (అ) తన కుమారుని అంగిని గుర్తుపట్టగానే నేలపైన బోర్లాపడి పోయాడు; చాలాసేపు చేష్టలుడిగి పడి ఉన్నాడు; తరువాత లేచి బిగ్గరగా కేకవేశాడు, అవును ఇది నా కుమారుని అంగియే.... అతను ఏళ్ళ తరబడి యూసుఫ్‌ని గురించి రోదించాడు. సాధారణంగా ఇలాంటి సందర్భాలలో ఒక తండ్రి ప్రవర్తించే విధంగానే హజ్రత్ యాకూబ్ ప్రవర్తిస్తున్నట్లు ఈ చిత్రణ ద్వారా కానవస్తుంది. కాని ఖుర్‌ఆన్ కథనంలోని చిత్రణ వల్ల ఒక అసాధారణ మానవుని చిత్రం మనముందుకు వస్తుంది. అతను పరిణతి చెందిన సహనశీలుడు, నిబ్బరంగల వ్యక్తి. ఇంత పెద్ద బాధాకర మయిన సమాచారం విన్నప్పటికీ తన మానసిక సంతులనాన్ని జారవిడవడు. తన అంతర్ దృష్టితో, బుద్ధి కుశలతతో వ్యవహారం లోని అసలు స్థితిని సరిగ్గా పసిగడతాడు. అదొక కట్టుకథ అని, ఈర్ష్యగొన్న తన కుమారులు దాన్ని కల్పించి చెబుతున్నారని తెలుసుకుంటాడు. ఉన్నత మనస్కుడయిన మానవునిలా దైవంపైన భారం మోపి సహనం వహిస్తాడు.

15. ఈ సంఘటన జరిగిన సాధారణ రూపం ఇదయి ఉంటుంది: యూసుఫ్ సోదరులు హజ్రత్ యూసుఫ్ (అ)ను బావిలో పడవేసి వెళ్ళిపోతారు. తరువాత బిడారు వారు వచ్చి ఆయన్ని అక్కడి నుండి ఈజిప్ట్‌కు తీసుకు వెళ్ళి అమ్మివేస్తారు. కాని బైబిల్ కథనం ప్రకారం, యూసుఫ్ సోదరులు తరువాత ఇస్మాయీలీయుల బృందాన్నొకదాన్ని చూసి, యూసుఫ్‌ని బావి నుండి తీసి వారికి అమ్మివెయ్యాలని అనుకున్నారు. కాని అంతకుముందే మద్‌యన్ వర్తకులు ఆయన్ని బావి నుండి తీసివేశారు. ఆ వర్తకులు హజ్రత్ యూసుఫ్‌ను 20 వెండి నాణాలకుగాను ఇస్మాయీలీయులకు అమ్మివేశారు. ఆ తరువాత ముందుకు సాగి బైబిల్ రచయితలు, పైన యూసుఫ్‌ను ఇస్మాయీలీయులకు తాము అమ్మించివేసిన విషయం మరచిపోతారు. ఆ కారణంగా వారు ఇస్మాయీలీయులకు బదులుగా మళ్ళీ మద్‌యన్ వర్తకులచేతనే ఆయన్ని మరోసారి ఈజిప్ట్‌లో అమ్మజేస్తారు. (వివరాలకు చూడండి, ఆది: 37:25-28; 36) దీనికి భిన్నంగా తల్మూద్ ప్రకారం మద్యన్ వర్తకులు యూసుఫ్(అ)ను బావినుండి తీసి తమ దాసుడుగా చేసుకున్నారు. తరువాత యూసుఫ్ సోదరులు హజ్రత్ యూసుఫ్‌ను వారి అధీనంలో చూసి వారితో వాదులాడారు. చివరకు వారు 20

وَقَالَ الَّذِي اشْتَرَاهُ مِن مِّصْرَ لِامْرَأَتِهِ أَكْرِمِي مَثْوَاهُ عَسَىٰ أَن يَنفَعَنَا أَوْ نَتَّخِذَهُ وَلَدًا ۚ
وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِي الْأَرْضِ وَلِنُعَلِّمَهُ مِن تَأْوِيلِ الْأَحَادِيثِ ۚ وَاللَّهُ غَالِبٌ عَلَىٰ أَمْرِهِ وَلَٰكِنَّ
أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٢١﴾ وَلَمَّا بَلَغَ أَشُدَّهُ آتَيْنَاهُ حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿٢٢﴾

21 - 22 అతన్ని కొన్న ఈజిప్ట్ వ్యక్తి[16] తన అర్ధాంగికి[17] ఇలా చెప్పాడు, "ఇతన్ని చాలా జాగ్రత్తగా చూసుకో, ఇతను మనకు బాగా ప్రయోజకుడు కావడమూ సాధ్యమే, లేదా ఇతన్ని మనం కొడుకుగానూ[18] చేసుకోవచ్చు." ఈ విధంగా మేము యూసుఫ్‌కు ఆ నేలలో కాలుమోపే ఏర్పాటు చేశాము; అతనికి వ్యవహారాల అవగాహనా విద్య గరిపే ప్రబంధమూ చేశాము.[19] అల్లాహ్ తన పనిని నెరవేర్చుకునే తీరుతాడు, కాని చాలా మంది గ్రహించలేరు. ఆపైన అతడు నిండు యవ్వనానికి చేరినప్పుడు మేము అతనికి నిర్ణయ శక్తినీ, విజ్ఞానాన్నీ ప్రసాదించాము,[20] ఈ విధంగా మేము సదాచారయోగులకు సాఫల్యాన్ని అనుగ్రహిస్తాము.

దిర్‌హాముల వెల చెల్లించి యూసుఫ్ సోదరుల్ని ఒప్పిస్తారు. తరువాత వారు 20 దిర్‌హాములకే యూసుఫ్ (అ)ను ఇస్మాయీలీయులకు అమ్మివేస్తారు. ఇస్మాయీలీయులేమో ఈజిప్ట్‌కు తీసుకువెళ్ళి ఆయన్ని అమ్మివేస్తారు. దీని ఆధారంగానే ముస్లిముల్లో, యూసుఫ్ సోదరులు హఖ్రత్ యూసుఫ్‌ను అమ్మివేశారన్న కథనం ప్రతీతి పొందింది. కాని ఖుర్‌ఆన్ ఈ కథనాన్ని సమర్థించదన్న విషయం గుర్తుంచుకోవాలి.

16. బైబిల్‌లో ఈ వ్యక్తి పేరు 'పోతీఫరు' అని ఉంది. దివ్య ఖుర్‌ఆన్‌లో ముమ్ముందు అతన్ని 'అజీజ్' అనే బిరుదుతో ప్రస్తావించడం జరుగుతుంది. మరో సందర్భంలో ఈ బిరుదును మహనీయ యూసుఫ్ (అ)ను సంబోధించి కూడా ప్రయోగిస్తుంది దివ్య ఖుర్‌ఆన్. దీనివల్ల ఈ వ్యక్తి ఈజిప్ట్‌లో ఏదో పెద్ద హోదాగల వ్యక్తి అని ద్యోతకమవుతుంది. 'అజీజ్' అంటే ఎదురులేని అధికారంగల వ్యక్తి అని భావం. బైబిల్, తల్ముద్‌లలో అతన్ని రాజ అంగరక్షక దళాధిపతిగా చెప్పడం జరిగింది. ఇబ్ను జరీర్, హఖ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ ద్వారా గ్రహించి ఉల్లేఖించిన దాని ప్రకారం అతను రాజ్య ఖజానాకు ప్రధానాధికారి.

17. తల్ముద్‌లో ఈ స్త్రీ పేరు జలీఖా (Zelicha) అని ఉంది. దీని ద్వారానే ఈ పేరు ముస్లిముల ఉల్లేఖనాల్లో చోటు చేసుకుంది. కాని ముస్లిముల ప్రసిద్ధ కథనాలలో ఉన్నట్లు, ఆ (ఉదంతమంతా ముగిసిన) తరువాత హఖ్రత్ యూసుఫ్‌తో ఆమె పెళ్ళి జరిగిందన్న విషయం నిరాధారమయింది. ఖుర్‌ఆన్‌లోనూ లేదు, ఇస్మాయీలీయుల చరిత్రలోనూ లేదు. వాస్తవమేమిటంటే, ఒక స్త్రీ దుష్ట స్వభావాన్ని గురించి ఒక ప్రవక్తకు స్వీయ అనుభవం వల్ల తెలిసినప్పుడు అలాంటి స్త్రీతో పెళ్లాడటం ఆయన స్థానానికి ఎంత మాత్రం తగదు. దివ్యఖుర్‌ఆన్‌లో ఒక సూత్రప్రాయమయిన నియమం ఉంది. దాని ప్రకారం, "అశుద్ధ స్త్రీలు అశుద్ధ పురుషులకు, అశుద్ధ పురుషులు అశుద్ధ స్త్రీలకు, పరిశుద్ధ మహిళలు పరిశుద్ధ పురుషులకు, పరిశుద్ధ పురుషులు పరిశుద్ధ మహిళలకు" వర్తిస్తారు. (అన్‌నూర్ : 26)

18. తల్ముద్ ప్రకారం మహనీయ యూసుఫ్ (అ) వయసు అప్పటికి 18 సంవత్సరాలు. పోతిఫర్ ఆయన గొప్ప విగ్రహాన్ని చూసే గ్రహించాడు, ఈ కుర్రవాడు బానిసకాడని, ఏదో పెద్ద సౌజన్యవంతుల ఉన్నత కుటుంబానికి చెందినవాడని, అతను పరిస్థితుల ప్రాబల్యం వల్ల అక్కడికి చేరుకున్నాడని, కనుక ఆయన్ని అతను కొనుగోలు చేసేటప్పుడే వర్తకులకు చెప్పాడు, ఇతను బానిసలా కనిపించడం లేదే అని, వారెక్కడి నుంచో దొంగిలించి తెస్తున్నారన్న అనుమానం తనకు కలుగుతోందని. ఈ కారణంగానే పోతీఫర్ అతని పట్ల బానిసలా వ్యవహరించ లేదు. తన ఇంటికీ, తన ఆస్తులన్నింటికీ సర్వాధికారిగా చేశాడు. బైబిల్ ప్రకారం, "అతడు తనకు కలిగినదంతయు యోసేపు చేతికప్పగించి, తాను ఆహారము తినుట తప్ప తనకేమి ఉన్నదో ఏమి లేదో విచారించినవాడు కాడు." (ఆది : 39 : 6)

وَرَاوَدَتْهُ الَّتِيْ هُوَ فِيْ بَيْتِهَا عَنْ نَّفْسِهٖ وَغَلَّقَتِ الْاَبْوَابَ وَقَالَتْ هَيْتَ لَكَ ؕ قَالَ مَعَاذَ
اللّٰهِ اِنَّهٗ رَبِّيْٓ اَحْسَنَ مَثْوَايَ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿۲۳﴾ وَلَقَدْ هَمَّتْ بِهٖ ۚ وَهَمَّ بِهَا لَوْلَآ اَنْ
رَّاٰ بُرْهَانَ رَبِّهٖ ؕ كَذٰلِكَ لِنَصْرِفَ عَنْهُ السُّوْٓءَ وَالْفَحْشَآءَ ؕ اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُخْلَصِيْنَ ﴿۲۴﴾

23 - 29 అతను ఏ స్త్రీ ఇంట నివసించేవాడో ఆవిడ అతని మీద వలలు పన్నసాగింది; ఒక రోజున తలుపులు మూసివేసి, "రా, రమ్మ"ని పిలిచింది. యూసుఫ్ పలికాడు, "దైవమే శరణం, నా ప్రభువయితే నాకు గౌరవప్రదంగా ఉత్తమ స్థానాన్ని ప్రసాదించాడు (మరి నేనేమో ఈ పని చేయడమా!) ఇటువంటి దుర్మార్గులు ఎన్నటికీ సాఫల్యం సాధించలేరు."[21] ఆమె అతని వైపునకు ముందంజవేసింది, యూసుఫ్ కూడా ఆమె వైపునకు అడుగువేసే వాడే కాని తన ప్రభువు నిదర్శనాన్ని గమనించి ఉండకపోతే[22] (జారిపడేవాడే). ఇలా జరిగింది, ఆ విధంగా మేము అతని నుండి చెడుగునూ అశ్లీలాన్నీ దూరం చేయాలని.[23] వాస్తవానికి అతను మేము ఎన్నుకున్న ప్రత్యేక దాసులలోని వాడు.

19. హజ్రత్ యూసుఫ్ శిక్షణ అప్పటి వరకు ఎడారిలో దాదాపు దేశదిమ్మరుల్లాంటి వాతావరణంలో, పశువుల కాపరి లాంటి స్థితిలో జరిగింది. కన్నాన్, ఉత్తర అరేబియా ప్రాంతంలో ఆనాడు సంఘటిత రాజ్యమూ లేదు, నాగరికతా సంస్కృతులే పెద్దగా ప్రగతి సాధించలేదు. కొన్ని స్వతంత్ర తెగలుండేవి. అవి అప్పుడప్పుడు వలస పోతూ ఉండేవి. కొన్ని తెగలయితే విభిన్న ప్రాంతాల్లో శాశ్వత నివాసాలు ఏర్పరచుకుని చిన్న చిన్న రాజ్యాలు కూడా స్థాపించుకున్నాయి. ఈజిప్ట్ సరిహద్దుల్లో వీరి స్థితి కూడా మన ఉపఖండంలోని వాయవ్య సరిహద్దుల్లోని స్వతంత్ర ప్రాంతాల పఠాన్ తెగల్లా ఉండేది. ఇక్కడ హజ్రత్ యూసుఫ్‌కు లభ్యమయిన బోధనా శిక్షణలలో అరేబియా పల్లెవాసుల జీవితంలోని మేళ్ళు, మహనీయ ఇబ్రాహీమ్ (అ) వంశావళిలోని దైవభక్తి, ధార్మికత కలగలసి ఉన్నాయి. కాని ఆనాటి అత్యంత నాగరిక, వృద్ధి చెందిన దేశం అంటే ఈజిప్ట్‌లో అల్లాహ్ ఆయన చేత చేయించదలచిన మహాకార్యానికి కావలసిన తెలివిడి, అనుభవం, అంతర్ దృష్టి ఇత్యాదివి వికసించే అవకాశమేదీ ఆయనకు తన పల్లె జీవితంలో ప్రాప్తంకాలేదు. అందువల్ల అల్లాహ్ తన శక్తి సమృద్ధి ద్వారా ఈ ఏర్పాటు కూడా చేశాడు. ఆయన్ని ఈజిప్ట్ సామ్రాజ్యానికి చెందిన ఒక గొప్ప హోదా గల వ్యక్తి ఇంట చేర్చాడు. అతను ఆయనలోని అసాధారణ ప్రజ్ఞా పాటవాలను చూసి ఆయన్ని తన ఇంటికే, తన యావదాస్తికే సర్వాధికారిగా చేశాడు. ఈ విధంగా, ఇప్పటి వరకు ప్రయోగం లోకి రాలేకపోయిన ఆయనలోని శక్తిసామర్థ్యాలన్నీ పూర్తి స్థాయిలో పరిపక్వత చెందే అవకాశం దొరికింది. ఆయనకు ఒక చిన్న జాగీరును నిర్వహించే అనుభవం కలిగింది. ఆ అనుభవం, ఆ తరువాత ఒక పెద్ద సామ్రాజ్యాన్ని పరిపాలించేం దుకు ఎంతో అవసరమయినది. ఈ విషయాన్నే ఈ ఆయత్‌లో సూచనప్రాయంగా ప్రస్తావించడం జరిగింది.

20. ఖుర్‌ఆన్ పరిభాషలో ఈ పదాలకు భావం సాధారణతః "దైవదౌత్య బాధ్యతను ప్రసాదించడం." 'హుక్మ్' అంటే నిర్ణయ శక్తి అని కూడా అర్థం వస్తుంది, అధికారం అని కూడా వస్తుంది. కాగా అల్లాహ్ పక్షాన ఒక దైవదాసునికి 'హుక్మ్' అందజేయడ మంటే అల్లాహ్ అతనికి మానవ జీవితంలోని వ్యవహారాల్లో నిర్ణయాలు గైకొనే యోగ్యత కూడా ప్రసాదించాడని, అధికారా లను కూడా అప్పజెప్పాడని భావం. పోతే 'ఇల్మ్' లేదా జ్ఞానం అంటే ఉద్దేశ్యం, దైవ సందేశహరులకు 'వహీ' ద్వారా నేరుగా అందజేసే యదార్థ విషయాల ప్రత్యేక జ్ఞానమన్న మాట.

21. సాధారణంగా వ్యాఖ్యాతలు, అనువాదకులు ఇక్కడ 'నా ప్రభువు' అన్న మాటను మహనీయ యూసుఫ్ (అ), తాను ఉద్యోగం చేస్తున్న యజమానిని ఉద్దేశించి పలికినట్లు భావిం చారు. దీని ప్రకారం ఆయన సమాధానానికి భావం ఏమిటంటే, నా యజమాని అయితే నన్ను ఇంత ఉత్తమ రీతిలో ఆదరించాడు, నేను అతని భార్యతో వ్యభిచరించి అతని పట్ల నమ్మక ద్రోహానికి

وَاسْتَبَقَا الْبَابَ وَقَدَّتْ قَمِيصَهُ مِن دُبُرٍ وَأَلْفَيَا سَيِّدَهَا لَدَى الْبَابِ ۚ قَالَتْ
مَا جَزَاءُ مَن أَرَادَ بِأَهْلِكَ سُوءًا إِلَّا أَن يُسْجَنَ أَوْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٥﴾

చివరికి అతడూ ఆవిడా ముందూ, వెనకాల తలుపు వైపునకు పరిగెత్తారు; ఆవిడ వెనకాలనుండి యూసుఫ్ చొక్కా (లాగి) చింపివేసింది. తలుపు వద్ద ఇద్దరూ ఆమె భర్తను ఎదుర్కొన్నారు. అతన్ని చూడగానే ఆ స్త్రీ అతనికి చెప్పసాగింది, "ఏ శిక్ష వేస్తావయ్యా, నీ ఇల్లాలిపైన చెడ్డ తలంపులు గలవాడికి? అతన్ని బందీఖానాలో వేయడమో లేదా కఠినంగా శిక్షించడమో తప్ప మరేదయినా కాగలదా?"

ఎలా పాల్పడగలను? అన్నది. కాని నాకు ఈ అనువాదం, ఈ వ్యాఖ్యానం పట్ల తీవ్రమయిన భేదాభిప్రాయముంది. అరబీ భాష ప్రకారం ఈ భావాన్నీ గ్రహించే ఆస్కారమున్నప్పటికీ, అరబీలో 'రబ్' (ప్రభువు) అనే పదం, యజమాని అనే భావంలోనూ ప్రయోగించబడినప్పటికీ ఒక ప్రవక్తకు ఇది తగని పని: తాను ఒక పాపానికి పాల్పడకుండా ఉండటానికి కారణంగా పరమ ప్రభువయిన అల్లాహ్‌ను కాక సాధారణ మానవుని పట్ల మర్యాదను అడ్డుగా చూపెట్టడం చాలా దిగజారిన విషయం. అంతేగాక, ఒక ప్రవక్త, దైవాన్ని కాక ఇతరుల్ని తన 'రబ్' (ప్రభువు)గా పేర్కొన్న ఏ దృష్టాంతం కూడా ఖుర్‌ఆన్‌లో కానరాదు. ముందు వచ్చే 41,42, 50వ ఆయత్‌లలో మహనీయ యూసుఫ్ (అ) తన పంథాలో, ఈజిప్ట్‌వాసుల పంథాలోనూ గల ఈ వ్యత్యాసాన్ని మాటిమాటికీ విశదపరుస్తారు. తన ప్రభువేమో (రబ్) అల్లాహ్ అనీ, ఈజిప్ట్‌వాసులు, అల్లాహ్ దాసులయిన మానవుల్ని తమ ప్రభువు (రబ్)గా చేసుకున్నారని చెబుతారు. పైగా ఆయత్‌లోని పదాలలో మహనీయ యూసుఫ్ 'రబ్బీ' (నా ప్రభువు) అని అల్లాహ్‌ను ఉద్దేశించి పలికినట్లు భావించే అవకాశమున్నప్పుడు, స్పష్టంగా దోషభూయిష్ట కోణమున్న అర్థాన్ని గ్రహించే అవసరమేముంది?

22. మూలంలో بُرْهَانَ **'బుర్‌హాన్'** అనే మాట వచ్చింది. దీనికి నిదర్శనం, ఆధారం, తర్కం అని అర్థం. ప్రభువు నిదర్శనం అంటే భావం, మనసులో దైవం కల్పించిన నిదర్శనం అన్న మాట. దాని ఆధారంగా హజ్రత్ యూసుఫ్ అంతరాత్మ, ఈ స్త్రీ అందజేసే భోగవిలాసపు పిలుపును స్వీకరించడం నీకు శోభించదని ఆయన మనస్సును ఒప్పించింది. మరి ఆ నిదర్శనం ఏమిటీ? వెనుకటి వాక్యంలో దాన్ని తెలుపడం జరిగింది. అంటే, "నా ప్రభువు నాకు ఈ ఉన్నత స్థానాన్ని ప్రసాదించగా నేను ఈ పాడు పని చేయాలా? ఇలాంటి దుర్మార్గులకు ఎన్నడూ శుభం ప్రాప్తం కాదు" అనే మాట. ఇదే ఆ సత్యనిదర్శనం. ఇదే మహనీయ యూసుఫ్ (అ)ని ఆ నవనవలాడే యవ్వనంలో, అలాంటి సున్నితమయిన సందర్భంలో పాపం చెయ్యకుండా నిరోధించగలిగింది. తరువాత, "యూసుఫ్ కూడా ముందుకు సాగేవాడే, తన ప్రభువు నిదర్శనాన్ని చూసి ఉండకపోతే" అని సెలవిచ్చిన దాన్నిబట్టి ప్రవక్తలు దోషరహితులవడంలో గల వాస్తవికత ఏమిటో కూడా ద్యోతకమవుతుంది. ప్రవక్త పాప రహితుడు అంటే, ఆయన నుండి పాపంచేసే, తప్పు, పొరపాటు చేసే శక్తిని, సామర్థ్యాన్నీ హరించివేయడం జరిగిందని, కడకు పాపం సంభవించడమే వారి శక్యం కాకపోతుందని భావం కాదు. భావమేమిటంటే, ప్రవక్త పాపం చెయ్యడానికి సమర్థుడయినప్పటికీ మానవ లక్షణాలన్నింటిలో తులతూగుతున్నప్పటికీ, సమస్త మానవ భావోద్రేకాలు, భావాలు, అనుభూతులు, ఆకాంక్షలు కలిగి ఉన్నప్పటికీ ప్రవక్త సౌజన్యశీలుడు, దైవభక్తి పరాయణుడుగా అలరారుతాడు; తెలిసీ ఎన్నడూ పాపసంకల్పం చెయ్యడు. ఆయన తన అంతరాత్మలో తన ప్రభువు తెలిపిన బలవత్తరమయిన తార్కికవాదనలు, నిదర్శనాలు కలిగి ఉంటాడు. వాటికి ప్రతిగా మనోకాంక్ష ఎన్నడూ విజయం పొందజాలదు. మరెప్పుడయినా ఒకవేళ తెలియక ఏదయినా పొరపాటు జరిగినా వెంటనే వ్యక్తమయ్యే వహీ ద్వారా అల్లాహ్ దాన్ని సంస్కరిస్తాడు. ఎందుకంటే ప్రవక్త పొరపాటు కేవలం ఆయన ఒక్కని పొరపాటు కాదు, అది ఒక సముదాయం మొత్తం చేసే పొరపాటు అవుతుంది. ఆయన రుజుమార్గం నుండి వెంట్రుకవాసి తప్పినట్లయితే ప్రపంచం అపమార్గాన మైళ్ళకొద్దీ దూరమయిపోతుంది.

قَالَ هِيَ رَاوَدَتْنِي عَن نَّفْسِي وَشَهِدَ شَاهِدٌ مِّنْ أَهْلِهَا إِن كَانَ قَمِيصُهُ قُدَّ مِن
قُبُلٍ فَصَدَقَتْ وَهُوَ مِنَ الْكَاذِبِينَ ﴿٢٦﴾ وَإِن كَانَ قَمِيصُهُ قُدَّ مِن دُبُرٍ فَكَذَبَتْ وَهُوَ
مِنَ الصَّادِقِينَ ﴿٢٧﴾ فَلَمَّا رَأَىٰ قَمِيصَهُ قُدَّ مِن دُبُرٍ قَالَ إِنَّهُ مِن كَيْدِكُنَّ ۖ إِنَّ كَيْدَكُنَّ
عَظِيمٌ ﴿٢٨﴾ يُوسُفُ أَعْرِضْ عَنْ هَٰذَا ۚ وَاسْتَغْفِرِي لِذَنبِكِ ۖ إِنَّكِ كُنتِ مِنَ الْخَاطِئِينَ ﴿٢٩﴾ ع ١٣

యూసుఫ్, "ఈవిడే నన్ను మోహంలో బిగించే యత్నాలు చేసింది" అని చెప్పుకున్నాడు. ఆమె కుటుంబం లోని ఒక వ్యక్తి స్వయంగానే (పరిస్థితుల దృష్ట్యా) సాక్ష్యాధారాన్ని ముందుంచాడు:[24] "ఒకవేళ యూసుఫ్ చొక్కా ఎదుటి వైపుగా చిరిగి వుంటే స్త్రీ మాట నిజం ఇతడు అబద్ధం పలుకుతున్నాడు. కాని ఒకవేళ ఇతని చొక్కా వెనుక నుంచి చిరిగివుంటే స్త్రీ అబద్ధాలాడుతోంది, ఇతని మాట నిజం,"[25] యూసుఫ్ చొక్కా వెనుక వైపుగా చిరిగి ఉండటం చూసిన భర్త, "ఇవన్నీ మీ స్త్రీల కుయుక్తులు, నిజంగానే అమోఘంగా వుంటాయి మీ ఎత్తుగడలు. యూసుఫ్ ఈ వ్యవహారాన్ని మన్నించి వెయ్యి. పడతీ నీవు నీ తప్పిదానికి మన్నింపును వేడుకో, అసలు నీవే నేరస్థురాలివి."[25(అ)] (ع3)

23. ఇలా సెలవిచ్చిన దానికి రెండు అర్థాలు కావచ్చు. ఒకటి, అతను ప్రభు నిదర్శనాన్ని చూడటం, పాపం నుండి తప్పించు కోవడం మేము ఇచ్చిన సద్బుద్ధి, బోధన వల్ల సాధ్యమయింది. ఎందుకంటే మేము మా ఈ ఎన్నికగన్న దాసుడి నుండి చెడును, నీతి బాహ్యతను దూరం చెయ్యదలిచాము. మరోభావం కూడా సాధ్యమే, ఇది కాస్త లోతైన భావం. యూసుఫ్ (అ) కు సంభవించిన ఈ వ్యవహారం కూడా వాస్తవంగా ఆయన సుశిక్షణకు సంబంధించిన అత్యవసరమయిన దశ. ఆయన్ని చెడు నుండి, నీతిబాహ్యత నుండి పరిశుద్ధపరచి ఆయన ఆత్మపరిశుద్ధతను పరిపక్వం చేయడానికి దైవ ఔచితీ విజ్ఞత ననుసరించి ఇది అనివార్యమయిన ఘటన. ఆయన ఎదుట పాపకార్యపు అత్యంత సున్నితమయిన అవకాశం రావడం, ఆ పరీక్షా సమయంలో ఆయన తన సంకల్ప శక్తినంతటినీ నిష్ఠా తత్పరత, భయభక్తుల పళ్ళెరంలో వేసి తన ఆంతర్యంలోని చెడు ప్రవృత్తులనన్నింటినీ చిరకాలానికిగాను అంతిమ రూపంలో పరాజితపరచడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా ఈ ప్రత్యేక శిక్షణా విధానాన్ని అవలంబించడంలో గల విజ్ఞత, ప్రాముఖ్యతలు ఆనాటి ఈజిప్ట్ సమాజంలో ఉత్పన్నమయి ఉన్న నైతిక వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుంటే సునాయాసంగా అవగతమవుతాయి. మున్ముందు 30 నుండి 35వ ఆయత్ వరకు నాటి వాతావరణాన్ని కాస్తా చిత్రించి చూపడం జరిగింది. దాన్నిబట్టి నాటి 'నాగరిక ఈజిప్ట్'లో సర్వసాధారణంగాను, ఉన్నతశ్రేణి సమాజంలో ప్రత్యేకంగాను లైంగిక విశృంఖలత, ఏ స్థాయిలో ఉండేదో ద్యోతకమవుతోంది. దాదాపు పాశ్చాత్య ల్లోనూ, పాశ్చాత్య నాగరికత పుణికి పుచ్చుకున్న వర్గాల్లోనూ మనకు నేడు కానవస్తున్న పరిమాణంలోనే అది ఉండేదని అంచనా వేయవచ్చు. మహనీయ యూసుఫ్ ఈ విధంగా చెడిపోయిన ప్రజల్లో ఉంటూనే తన పని చెయ్యవలసి ఉంది. అదీ సాధారణ వ్యక్తిగా కాదు, దేశ పరిపాలకునిగా పని చేయ వలసి ఉంది. ఒక సుందరాకారుడయిన బానిస కోసమే దేని కయినా తెగించిన ఆ మహిళామణులు, ఒక సుందర యువకుడు, పరిపాలకుడయితే అతన్ని వల్లో వేసుకోవడానికి, అతన్ని చెరపడానికి ఎన్నెన్ని కుయుక్తులు పన్నేవారో. దీనికి ముందస్తు ఏర్పాటుగానే అల్లాహ్ ఈ విధంగా చేశాడు. ఒకవైపున ఆదిలోనే ఈ పరీక్షలో ఆరితేరజేసి మహనీయ యూసుఫ్‌లో పరిపక్వత సృష్టించాడు, మరోవైపున ఈజిప్ట్ మహిళామణుల్లోనూ ఈయన పట్ల నిరాశ కలగజేసి ఆ సమస్త ఉపద్రవ పరీక్షల ద్వారాలు మూసివేయించాడు.

24. దీనివల్ల వ్యవహారం చక్కగా బోధపడుతుంది. ఇంటి

pre-final

యజమానితోపాటు ఆ స్త్రీ చుట్టాల్లోని వారు కూడా ఎవరో అటుగా వస్తూ ఉన్నట్టుంది. అతను ఈ వివాదం విని, ఇద్దరూ ఒకరిమీద మరొకరు నిందారోపణలు చేస్తూ ఉంటే, ప్రత్యక్ష సాక్షి ఎవరూ లేరు గనుక పరిస్థితుల దృష్ట్యా సాక్ష్యం (Circumstantial evidence) ఆధారంగా ఈ వ్యవహారాన్ని విచారించవచ్చు అని సూచించి ఉంటాడు. కొన్ని ఉల్లేఖనాలలో ఈ సాక్ష్యాన్ని ఇచ్చినవాడు, అక్కడే ఊయలలో ఆడుకుంటున్న పాలు త్రాగే పసివాడు అని, దైవం అతనికి మాటలాడే శక్తినిచ్చాడని, అతని ద్వారా ఈ సాక్ష్యాన్ని ఇప్పించాడని ఉంది. కాని ఈ ఉల్లేఖనం ఎటువంటి సరయిన ప్రామాణికత ద్వారాను నిర్ధారితం కాలేదు. పైగా ఈ వ్యవహారంలో ఏదో అద్భుతం ద్వారా సహాయాన్ని పొందే అవసరం కూడా ఏ మాత్రం లేదని అనిపిస్తోంది. ఆ ప్రస్తావిత వ్యక్తి సూచించిన పరిస్థితుల సాక్ష్యాన్ని గమనిస్తే అది ఎంతో సమంజసమయినదని తెలుస్తోంది. దీన్నిబట్టి ఆ వ్యక్తి ఎంతో వ్యవహార దక్షతగలవాడని, అనుభవజ్ఞుడని, వ్యవహార స్వరూపం ముందుకు రాగానే దాని లోతుపాతుల్లోకి చూడగలిగాడని ఒక్క చూపులోనే ద్యోతకమవు తోంది. అతను ఒక న్యాయమూర్తి లేదా న్యాయాధిపతి అయి ఉండటం కూడా అసంభవమేమీ కాదు. (వ్యాఖ్యాతలు, పాలు త్రాగే పిల్లవాని సాక్ష్యం గాధను యూదు ఉల్లేఖనాలనుండి గ్రహించారు. పాల్ ఐజక్ కూర్చిన తల్ముద్‌లోని వచనాల సంకలనం, లండన్, క్రీ.శ. 1880, పు. 256 చూడండి).

25. భావమేమిటంటే యూసుఫ్ అంగీ ముందు నుంచి చిరిగి ఉంటే, ఈ చేష్టకు పాల్పడిన వారు యూసుఫ్ అనడానికి, స్త్రీ తన్నుతాను రక్షించుకునేందుకు పెనుగులాడిందనడానికి స్పష్టమయిన నిదర్శనం అన్న మాట. కాని ఒకవేళ యూసుఫ్ అంగీ వెనకాల చిరిగి ఉన్నట్లయితే స్త్రీ అతని వెంట పడిందని, యూసుఫ్ ఆమె నుండి తప్పించుకుపోయేందుకు ప్రయత్నిం చాడని నిరూపిత మవుతుందన్న మాట. ఇదేకాక ఈ సాక్ష్యంలో మరో పరిస్థితుల సాక్ష్యం కూడా నిక్షిప్తమయి ఉంది. ఆ వ్యక్తి కేవలం యూసుఫ్ (అ) అంగీని మాత్రమే సూచించాడు. దీన్నిబట్టి ఆ స్త్రీ శరీరం మీదనో లేదా ఆమె వస్త్రాల మీదనో బలాత్కారం జరిగిన సంకేతం ఎంత మాత్రం లేదని తేటతెల్ల మయిపోయింది. నిజానికి ఒకవేళ ఈ వ్యాజ్యం బలాత్కార మానభంగానికి సంబంధించినదయి ఉంటే స్త్రీ మీద దాని నిదర్శనాలు స్పష్టంగా గోచరించవలసింది.

25(అ). బైబిల్‌లో ఈ గాధను ఎంత వికృతంగా చిత్రించడం జరిగిందో చూడండి: అప్పుడామె అతని వస్త్రము పట్టుకొని తనతో శయనింపుమని చెప్పగా అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచి పెట్టి తప్పించుకొని బయటకి పారిపోయెను. అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచి తప్పించుకొని పోవుట ఆమె చూచినప్పుడు తన ఇంటి మనుష్యులను పిలిచి-చూడండి, అతడు మనలను ఎగతాళి చేయుటకు ఒక హెబ్రీయుని మన యొద్దకు తెచ్చియున్నాడు. నాతో శయనింప వలెనని వీడు నా యొద్దకు రాగా నేను పెద్ద కేక వేసితిని. నేను బిగ్గరగా కేకవేయుట వాడు విని నా దగ్గర తన వస్త్రమును విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెనని వారితో చెప్పి అతని యజమానుడు ఇంటికి వచ్చు వరకు అతని వస్త్రము తన దగ్గర ఉంచుకొనెను. అప్పుడామె తన భర్తతో ఈ మాటల చొప్పున చెప్పెను – నీవు మనయొద్దకు తెచ్చిన ఆ హెబ్రీదాసుడు నన్ను ఎగతాళి చేయుటకు నా యొద్దకు వచ్చెను. నేను బిగ్గరగా కేక వేసినప్పుడు వాడు తన వస్త్రము నా దగ్గర విడిచిపెట్టి తప్పించు కొని బయటికి పారిపోయెననెను. కాబట్టి అతని యజమానుడు – ఇట్లు నీ దాసుడు నన్ను చేసెనని తన భార్య తనతో చెప్పిన మాటలు విన్నప్పుడు కోపముతో మండిపడి అతనిని పట్టుకొని రాజు ఖైదీలు బంధింపబడు చెరసాలలో వేయించెను. అతడక్కడ చెరసాలలో ఉండెను. (ఆది : 39 : 12-20)

ఈ వింతయిన ఉల్లేఖనం ప్రకారం, మహనీయ యూసుఫ్ శరీరం మీద ఉన్న వస్త్రం ఏ విధమయినదో కాని, ఇటు జలీఖా దాని మీద చెయ్యి వెయ్యగానే అటు ఆ వస్త్రమంతా దానంతట అదే ఆమె చేతిలోకి వచ్చేసింది! తమాషా ఏమిటంటే హజ్రత్ యూసుఫ్ ఆ వస్త్రం ఆమె వద్దనే వదిలేసి అలాగే నగ్నంగా పారిపోయారు. ఆయన వస్త్రం (అంటే ఆయన అపరాధానికి తిరుగులేని నిరూపణ) ఆ స్త్రీ వద్దనే ఉండిపోయింది. ఆ తరువాత హజ్రత్ యూసుఫ్ అపరాధి అవడం పట్ల అనుమానం ఏముంటుంది?

ఇదీ బైబిల్ ఉల్లేఖనం. ఇక తల్ముద్‌ని చూస్తే, దాని ప్రకారం పోతీఫర్ తన భార్య చేసిన నిందారోపణ వినగానే యూసుఫ్ (అ)ని చితక బాదించాడు. తరువాత న్యాయస్థానంలో ఆయన మీద కేసు పెట్టాడు. న్యాయస్థాన అధికారులు హజ్రత్ యూసుఫ్ చొక్కాను పరిశీలించి తప్పు స్త్రీదేనని నిర్ధారించారు. కారణం, చొక్కా ముందు భాగాన కాక వెనకాల చిరిగి ఉండటం. కాని

وَ قَالَ نِسْوَةٌ فِي الْمَدِيْنَةِ امْرَاَتُ الْعَزِيْزِ تُرَاوِدُ فَتٰىهَا عَنْ نَّفْسِهٖ ۚ قَدْ شَغَفَهَا حُبًّا ؕ اِنَّا لَنَرٰىهَا
فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝ فَلَمَّا سَمِعَتْ بِمَكْرِهِنَّ اَرْسَلَتْ اِلَيْهِنَّ وَ اَعْتَدَتْ لَهُنَّ مُتَّكَاً وَّ اٰتَتْ
كُلَّ وَاحِدَةٍ مِّنْهُنَّ سِكِّيْنًا وَّ قَالَتِ اخْرُجْ عَلَيْهِنَّ ۚ فَلَمَّا رَاَيْنَهٗۤ اَكْبَرْنَهٗ وَ قَطَّعْنَ اَيْدِيَهُنَّ
وَ قُلْنَ حَاشَ لِلّٰهِ مَا هٰذَا بَشَرًا ؕ اِنْ هٰذَاۤ اِلَّا مَلَكٌ كَرِيْمٌ ۝ قَالَتْ فَذٰلِكُنَّ الَّذِيْ لُمْتُنَّنِيْ فِيْهِ ؕ
وَ لَقَدْ رَاوَدْتُّهٗ عَنْ نَّفْسِهٖ فَاسْتَعْصَمَ ؕ وَ لَئِنْ لَّمْ يَفْعَلْ مَاۤ اٰمُرُهٗ لَيُسْجَنَنَّ وَ لَيَكُوْنًا مِّنَ الصّٰغِرِيْنَ ۝

30 – 34 పుర మహిళలు పరస్పరం చర్చించుకోసాగారు, “అజీజ్ భార్య తన నవయవ్వనుడయిన బానిసవెంట పడింది. ప్రేమ ఆవిడని అదుపు తప్పినట్లు చేసివేస్తోంది, మా దృష్టిలోనయితే ఆవిడ చేస్తున్నది ఖచ్చితంగా తప్పే.” ఆవిడ వీరి వంచనా పూర్వకమయిన మాటలు విని వారిని పిలువనంపింది, వారికోసం ఒరుగు దిండ్లు వేసి పొందికయిన కొలువు ఏర్పరచింది.[26] విందులో ప్రతి ఒకరి ఎదుట ఒక్కొక్క కత్తిపెట్టించింది. (తరువాత సరిగ్గా వారు పళ్ళు కోసుకుంటూ తింటున్నప్పుడు) ఆమె, యూసుఫ్ (అ)కు వారి సమక్షంలోకి రమ్మని సంకేతం చేసింది. అప్పుడు ఆ మహిళల చూపులు అతని పైన పడగానే వారు చకితులయిపోయారు, తమ చేతులు కోసుకున్నారు, అప్రయత్నంగా అరిచారు, “అయ్య దేవుడోయ్, ఈయన నరుడు కానేకాడు, ఇతను ఎవరో పునీతుడయిన దైవదూత.” అజీజ్ భార్య, “చూసుకున్నారమ్మా, ఇతనే ఆ వ్యక్తి, ఇతని విషయంలోనే మీరు నన్ను గురించి ఏమేమో చెప్పుకున్నారు. నేను ఇతన్ని మోహించడానికి ప్రయత్నించింది నిజమే కాని తప్పించుకు పోయాడు. ఇతను నే చెప్పినట్టు నడచుకోకపోతే చెరలో పడతాడు, నీచంగా పరాభవం పాలవుతాడు.”[27]

ఖుర్‌ఆన్ వివరణ తల్ముద్ ఉల్లేఖనం కన్నా వాస్తవానికి దగ్గరగా ఉందని బుద్ధి ఉన్న ప్రతి వ్యక్తీ కాస్త ఆలోచించి మరీ చెప్పగలడు. ఒక పెద్ద హోదా గల స్థితిపరుడయిన వ్యక్తి తన భార్య మీద తన బానిస బలాత్కారం చెయ్యబూనాడన్న వ్యవహారం తీసుకుని తానే స్వయాన న్యాయస్థానానికి వెళ్ళాడంటే నమ్మశక్యమెలా అవుతుంది?

ఖుర్‌ఆన్‌లోనూ, ఇస్రాయీలీయుల ఉల్లేఖనాలలోనూ గల వ్యత్యాసాన్ని చాటిచెప్పే అత్యంత స్పష్టమయిన ఉదాహరణ ఇది. దీని ద్వారా ప్రాచ్యశాస్త్ర నిపుణులయిన పాశ్చాత్యుల ఆరోపణ లోని నిరర్థకత తేటతెల్లమయిపోతుంది. మహనీయ ముహమ్మద్ (స) ఈ గాధలన్నీ బనీ ఇస్రాయీల్ ద్వారా విని వల్లెవేస్తున్నారని వారి ఆరోపణ. వాస్తవానికి ఇస్రాయీలీయుల గాధల్ని ఖుర్‌ఆన్ సంస్కరించింది, అసలు నిజమయిన గాధలేమిటో ప్రపంచానికి చాటిచెప్పింది.

26. అంటే అతిథుల కొరకు ఒరుగు దిండ్లు అమర్చిన సదస్సు అన్న మాట. ఈజిప్ట్ పురావస్తు అవశేషాల ద్వారా, వారి సదస్సుల్లో దిండ్లు చాలా ఎక్కువగా ఉపయోగించేవారన్న విషయం నిర్ధారణ అయింది.

బైబిల్‌లో ఈ విందు ప్రస్తావన లేదు. తల్ముద్‌లో ఈ సంఘటన వివరించడం జరిగింది కాని అది ఖుర్‌ఆన్‌కు చాలా భిన్నంగా ఉంది. ఖుర్‌ఆన్‌లో ఉన్న జీవం, ప్రాణం, సహజత్వం, నైతికత్వం తల్ముద్‌లో ఎంత మాత్రం కానరాదు.

27. దీన్నిబట్టి ఆనాటి ఈజిప్ట్‌లో ఉన్నత వర్గీయుల నైతిక స్థితి ఎలా ఉండేదో అంచనా కట్టవచ్చు. అజీజ్ భార్య పిలిపించిన

قَالَ رَبِّ السِّجْنُ اَحَبُّ اِلَيَّ مِمَّا يَدْعُوْنَنِيْٓ اِلَيْهِ ۚ وَاِلَّا تَصْرِفْ عَنِّيْ كَيْدَهُنَّ اَصْبُ اِلَيْهِنَّ وَاَكُنْ مِّنَ الْجٰهِلِيْنَ ﴿۳۳﴾ فَاسْتَجَابَ لَهٗ رَبُّهٗ فَصَرَفَ عَنْهُ كَيْدَهُنَّ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿۳۴﴾

యూసుఫ్ వేడుకున్నాడు, "నా ప్రభూ, చెరసాల నాకు సమ్మతమే, వీరు నన్ను చెయ్యమని ప్రేరేపిస్తున్న దానికి పాల్పడటం కన్నా అదే మేలు. వీరి ఎత్తుగడల్ని నీవు గనక నా నుంచి దూరం చెయ్యకపోతే నేను వీరి వలలో పడిపోతాను, మూర్ఖుడనయిపోతాను"[28]– అతని ప్రభు అతని వేడికోలు ఆలకించాడు, ఆ స్త్రీల ఎత్తుల్ని అతని నుండి తొలగించాడు;[29] అందరిదీ వినేవాడు, అన్నీ ఎరిగిన వాడు నిస్సందేహంగా ఆయనే.

స్త్రీలు, నాయకులు, పెద్దలు, ప్రధానాధికారుల ఇంటి మహిళా మణులే కాగలరన్నది సుస్పష్టం. ఈ ఉన్నతశ్రేణి మహిళల సమక్షంలో ఆమె తన ప్రియతమ యువకుణ్ణి నిలబెడుతుంది. అతని యవ్వన సౌందర్యాన్ని చూపించి, తాను ఈ వన్నెకాడి కోసం ప్రాణాలకు తెగించకపోతే మరేం చేయగలిగేది అని వారందరినీ ఒప్పించడానికి యత్నిస్తుంది. ఆ గొప్పింటి ఆడపడచులు కూడా వాస్తవంగా తమలో ఎవరయినా సరే ఈ పరిస్థితుల్లో అజీజ్ సతీమణి చేసిందే చేసేవారని ఆచరణరూపేణ నిరూపిస్తారు. దాని మీదట ఆ కులవతుల నిండు సదస్సులో గౌరవ ఆతిథేయురాలికి తన సంకల్పాన్ని బహిరంగంగా ప్రకటిస్తూ కాస్తయినా సిగ్గనిపించ లేదు. ఆ సోయగాల బానిస తన కోరిక తీర్చే ఆటబొమ్మగా మారేందుకు సమ్మతించకపోతే తాను అతన్ని జైల్లోకి పంపించగలదని హెచ్చరిస్తుంది. ఇదంతా చాటిచెప్పేదేమంటే, నేడు యూరపు, అమెరికాలు, వారి ప్రాచ్యశిష్యగణం, స్త్రీల స్వేచ్ఛ, విశృంఖలత్వం ఇత్యాదివి, ఇరువయ్యో శతాబ్దిలోని ప్రగతీవికాసాలు సృష్టించిన అద్భుతాలని భావించేవన్నీ కొత్తవేమీ కావు; చాలా ప్రాచీనమయిన విషయాలు; ఈ స్త్రీ స్వేచ్ఛా భావం నేటి ఆధునిక కాంతిమయ కాలంలో వెలుగొందుతున్నట్లే శతాబ్దుల పూర్వం ఈజిప్ట్‌లోనూ వైభవంగా అలరారేదన్నమాట.

28. ఆ కాలంలో మహనీయ యూసుఫ్ ఎలాంటి పరిస్థితుల్లో చిక్కుకున్నారో వాటికి సంబంధించిన విచిత్రమయిన చిత్రణ చూపిస్తున్నాయి ఈ ఆయత్‌లు. పందొమ్మిది, ఇరువయ్యేళ్ళ అందమయిన యువకుడు, పల్లెవాసి జీవితం వల్ల ఉత్తమమయిన ఆరోగ్యం, సంపూర్ణ యవ్వనం ఉట్టిపడేలా ఉన్నవాడు వచ్చాడు. బీదరికం, స్వదేశానికి బహుదూరంగా, బలాత్కారపు బానిసత్వం దశలన్నీ దాటిన తరువాత అదృష్టం అతన్ని ప్రపంచంలోని అత్యంత నాగరిక దేశ రాజధానిలో ఒక గొప్ప నాయకుని ఇంట చేర్చింది. ఇక్కడ ముందయితే రోజూ తటస్థపడే ఆ నాయకుని సతీమణి స్వయంగా అతని వెంట పడుతుంది. ఆ తరువాత అతని అందాల ఖ్యాతి రాజధాని అంతటా ప్రాకుతుంది. నగరంలోని దొరసానులంతా అతని వ్యామోహంలో పడిపోతారు. ఇప్పుడు ఒక ప్రక్కన అతను ఒక్కడు, మరో ప్రక్కన వందలాది అందమయిన వలలు, అన్ని వేళలా, అన్ని చోట్లా వెంటాడి అతన్ని బంధించడానికి సర్వసన్నద్ధమయి ఉన్నాయి. అతని భావోద్రేకాలను ఉద్దీప్తం చేయడానికి, అతని నిష్ఠను భంగపరచడానికి సకల విధాల ప్రయత్నాలూ సాగుతున్నాయి. 'పాపం', దాని అందచందాల, సమ్మోహనాస్త్రాలతో అతను అడుగుపెట్టే ప్రతిచోటా ద్వారాలు తెరచుకుని నిరీక్షించడం తాను వీక్షిస్తున్నాడు. సాధారణంగా ఎవరయినా అత్యాచారం చెయ్యాలని అవకాశాలను వెదుకుతుంటారు, కాని ఇక్కడ అవకాశాలే అతన్ని వెదుక్కుంటూ వస్తున్నాయి, అతని కోసం మాటువేసి పొంచి చూస్తున్నాయి, అతని ఆంతర్యంలో ఏ కాస్తయినా చెడు వైపు మొగ్గు కనిపించినా తమ్ముతాము అతని సమక్షంలో సమర్పించుకోడానికి సిద్ధంగా ఉన్నాయి. రేయింబవళ్ళు, ఇరువయినాలుగు గంటలూ అతను ఇలాంటి ప్రమాదంలోనే గడుపుతున్నాడు. అతని సంకల్పబంధం క్షణకాలం సడలినా తెరచుకుని వేచి ఉన్న అసంఖ్యాక ద్వారాల్లో దేనిలోనయినా అతను ప్రవేశించడం సంభవమే. ఈ పరిస్థితుల్లో దైవభక్తుడయిన ఈ యువకుడు ఈ పైశాచిక ప్రేరణలను ఎదుర్కొంటున్న తీరు ఎంతయినా ప్రశంసనీయమయింది. కాని మనో నిగ్రహంలో వింతయిన ఈ ఉత్కృష్టస్థానం పొంది, ఆత్మజ్ఞానం,

ثُمَّ بَدَا لَهُمْ مِّنْۢ بَعْدِ مَا رَاَوُا الْاٰيٰتِ لَيَسْجُنُنَّهٗ حَتّٰى حِيْنٍ ۝ وَدَخَلَ مَعَهُ السِّجْنَ ع ۱۴
فَتَيٰنِ ؕ قَالَ اَحَدُهُمَآ اِنِّيْٓ اَرٰىنِيْٓ اَعْصِرُ خَمْرًا ؕ وَ قَالَ الْاٰخَرُ اِنِّيْٓ اَرٰىنِيْٓ اَحْمِلُ
فَوْقَ رَاْسِيْ خُبْزًا تَاْكُلُ الطَّيْرُ مِنْهُ ؕ نَبِّئْنَا بِتَاْوِيْلِهٖ ۚ اِنَّا نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ۝

35 పిదప వారు (స్వయంగానే అతని సచ్ఛీలతకు, తమ స్త్రీల దుర్వర్తనలకు) గట్టి నిదర్శనాలను అప్పటికే చూసుకున్నప్పటికీ, ఒక సుదీర్ఘ వ్యవధి వరకు అతన్ని చెరలో వేయాలన్న తలంపు వారికి కలిగింది.[30] (ع 4)

36 చెరసాలలో[31] అతనితోపాటు ఇంకా ఇద్దరు బానిసలు కూడా ప్రవేశించారు.[32] ఒకరోజున వారిలో ఒకడు అతనితో అన్నాడు, "నేను సారాయిభట్టీ పడుతున్నట్లు కలగన్నాను." మరొకతను చెప్పాడు, "నా తలపైన రొట్టెలున్నట్లు వాటిని పక్షులు భక్షిస్తున్నట్లు కలగన్నాను." ఇద్దరూ కలసి "మాకు దీని అన్వయం ఏమిటో చెప్పండి, మేము గమనిస్తూనే ఉన్నాము, మీరు చాలా మంచి వారు."[33] అని అర్థించారు. యూసుఫ్ సమాధానంగా ఇలా అన్నాడు :

చింతనా పరిశుద్ధతలో సాధించిన పరిణతి కూడా తక్కువేమీ కాదు. ఇంతటి ఉన్నత స్థాయిలోనూ అతని హృదయంలో గర్వపడే ఊహ ఏ క్షణమూ తలెత్తదు; 'ఓహో, ఏమిటీ నా యీ శీల పటిష్ఠత, ఇలాంటి సౌందర్యవతులయిన యువతులు నా కోసం పడి చస్తున్నప్పటికీ, నా అడుగులు తడబడటం లేదే!'అని గర్వించదు. దీనికి బదులు అతను తన మానవీయ బలహీనతల్ని దృష్టిలో ఉంచుకుని కంపించి ఎంతో వినమ్రతతో దైవాన్ని సహాయం కొరకు వేడుకుంటాడు, 'ప్రభూ, నేనొక బలహీన మానవుణ్ణి, ఈ అసాధ్యమయిన ప్రేరణల్ని ఎదుర్కొనే శక్తి యుక్తులు నాకెక్కడివి? నీవే నన్ను ఆదుకోవాలి, నీవే కాపాడాలి, నా కాళ్ళు జారిపోతాయేమోనని భయపడుతున్నాను' – నిజానికి ఇది మహనీయ యుసుఫ్ (అ)కు నైతిక శిక్షణ దృష్ట్యా అత్యంత సున్నితమయిన, మహత్తరమయిన దశ. ఆయనలో దాగి ఉన్న నిజాయితీ తత్పరత, అప్పగింత పట్ల బాధ్యత, సౌశీల్యత, సత్యపరాయణత, సదాచారగమనం, ఆత్మనిగ్రహం, బౌద్ధిక సమతుల్యం లాంటి అసమాన లక్షణాలను గురించి ఆయనకూ తెలియదు. అవన్నీ ఇప్పుడు, ఈ తీవ్ర పరీక్షా కాలంలో పైకెగిసి వచ్చాయి, శక్తిమంతంగా సక్రియమయ్యాయి. ఇప్పుడు తనకు తెలిసివచ్చింది, తనలో దాగి ఉన్న శక్తులేవో, వాటిని ఎలా ఉపయోగించుకోగలడో అన్న విషయం.

29. తొలగించడమంటే భావం, హజ్రత్ యూసుఫ్ (అ) సచ్ఛీలతకు దైవం పటిష్ఠతను ప్రసాదించగా దానికి ప్రతిగా ఆ స్త్రీల సకల కుయుక్తులన్నీ వమ్మయిపోయాయన్న మాట. మరో భావం దైవ నిర్ణయం వల్ల జెయిలు ద్వారాలు అతని కోసం తెరచుకునే ఏర్పాటు జరగడమన్నమాట.

30. ఈ విధంగా హజ్రత్ యూసుఫ్ (అ) జెయిలు పాలవడం యదార్థానికి ఆయన నైతిక విజయానికి, ఈజిప్ట్‌లోని సమస్త అగ్రనాయక వర్గం, అధికార వర్గం పొందిన నైతిక పరాజయానికి పరాకాష్ఠ, దాని బహిరంగ ప్రకటన అన్నమాట. ఇప్పుడు హజ్రత్ యూసుఫ్ ఎవరో అనామక, అప్రసిద్ధ వ్యక్తి కాదు. దేశం మొత్తాన, కనీసం రాజధాని అంతటా సామాన్యులు, ప్రముఖులూ అందరూ ఆయన్ని ఎరిగినవారే. ఒక వ్యక్తి సమ్మోహన వ్యక్తిత్వానికి దాసోహమని, ఒకరో ఇద్దరోకాక, దాదాపు పెద్దింటి పడతులందరూ ఆయనంటే మనసుపడటం, ఆ అపూర్వ సోయగాని వల్ల తమ కుటుంబాలు నాశనమవడం గమనించి, ఈజిప్ట్ అధికారులు అతన్ని బందీచేయడమే శ్రేయస్కరమని భావించడం – ఇదంతా దాచినా దాగే సత్యం కాదు; ఆ వ్యక్తీ దాగి ఉండలేడు. నిస్సందేహంగా ఇంటింటా అతని గురించి చర్చలు జరిగి ఉంటాయి. సాధారణంగా ఆ వ్యక్తి ఎలాంటి ఉన్నత, ఉత్తమ, పరిశుద్ధ నైతికతగల పురుషుడో అన్న విషయం

قَالَ لَا يَأْتِيكُمَا طَعَامٌ تُرْزَقَانِهٖٓ اِلَّا نَبَّاْتُكُمَا بِتَاْوِيْلِهٖ قَبْلَ اَنْ يَّاْتِيَكُمَا ۭ ذٰلِكُمَا
مِمَّا عَلَّمَنِيْ رَبِّيْ ۭ اِنِّىْ تَرَكْتُ مِلَّةَ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ
كٰفِرُوْنَ ۝ وَاتَّبَعْتُ مِلَّةَ اٰبَاۗءِيْٓ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ ۭ مَا كَانَ لَنَآ اَنْ نُّشْرِكَ
بِاللّٰهِ مِنْ شَيْءٍ ۭ ذٰلِكَ مِنْ فَضْلِ اللّٰهِ عَلَيْنَا وَعَلَي النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَشْكُرُوْنَ ۝ يٰصَاحِبَيِ السِّجْنِ ءَاَرْبَابٌ مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ۝

37 - 41 "ఇక్కడ మీకు పెట్టే భోజనం వేళ అయి అది రాకపూర్వమే నేను మీకు మీ కలల అన్వయం చెబుతాను. ఇది నా ప్రభువు నా కొసగిన జ్ఞాన సంపదల్లో ఒకటి. వాస్తవంగా ఎవరయితే అల్లాహ్‌ను విశ్వసించరో, పరలోకాన్ని తిరస్కరిస్తారో వారి విధానాన్ని నేను వదలిపెట్టి నా పూర్వజులయిన ఇబ్రాహీమ్, ఇస్‌హాక్, యాకూబ్‌ల విధానాన్ని అవలంబించాను. అల్లాహ్‌తో పాటు మరెవరినయినా సహవర్తులుగా ఎంచడం మా పద్ధతికాదు. నిజానికి మనపైనా మానవులందరిపైనా ఇది అల్లాహ్ అనుగ్రహమనే చెప్పాలి (ఆయన మనల్ని తనకు తప్ప మరెవరికీ దాసులుగా చేయలేదు), కాని చాలామంది కృతఘ్నులయి మెలగరు. నా చెరసాల సహచరులారా, స్వయంగా మీరే ఆలోచించండి, అనేక విభిన్న ప్రభువులు మేలా లేక అందరిపైనా ఆధిక్యతగల వాడు, అల్లాహ్ ఒక్కడే మేలా?

కూడా అందరికీ తెలిసిపోయి ఉంటుంది. ఇంకా ఈ వ్యక్తిని జెయిలులో పడవేయడం అతను చేసిన అపరాధం వల్ల కాదని, ఈజిప్ట్ అధికారులు తమ స్త్రీలను అదుపులో ఉంచుకోవడం కన్నా ఈ నిరపరాధిని జెయిలుకు పంపించడమే సులభతరమని భావించారని కూడా అందరూ తెలుసుకుని ఉంటారు.

దీనివల్ల తెలిసే మరో విషయం ఏమిటంటే, ఏ వ్యక్తికయినా న్యాయ నిబంధనల ప్రకారం అపరాధిగా నిరూపించకుండా, ఇట్టే నిర్బంధించి జెయిలుకు పంపించడం నీతిలేని పాలకుల పాత సంప్రదాయమే. ఈ వ్యవహారంలోనూ నేటి రాక్షసులకు, నాలుగు వేల సంవత్సరాల పూర్వపు దుష్టులకు పెద్దగా తేడా లేదు. వ్యత్యాసమంటూ ఏదయినా ఉంటే అది, ఆనాటి వారికి 'ప్రజాస్వామ్యం' పేరు చెప్పుకునే తెలివిలేకపోయింది. నేటి వారేమో తమ కుచేష్టలతోపాటు ఈ పేరునూ ఉపయోగించుకుంటారు. వారు చట్టం లేకుండానే చట్ట విరుద్ధమయిన పనులు చేసేవారు, వీరేమో తాము చేసే ప్రతి అసంబద్ధమయిన దౌర్జన్యానికీ ముందు ఒక 'చట్టం' నిర్మించుకుంటారు. వారు స్పష్టంగా తమ స్వప్రయోజనాలకొరకు జనుల పైన చెయ్యి వేసేవారు. కాని వీరు ఎవరి మీద చెయ్యి వేసినా, తమకు కాదు, వీరివల్ల దేశానికీ, జాతికీ ప్రమాదం మూడబోతోందని ప్రపంచాన్ని నమ్మింపజూస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే, వారు కేవలం దుర్మార్గులే; వీరేమో దుర్మార్గులవడంతోపాటు అబద్ధాలాడేవారు, సిగ్గు విడిచి నడిచేవారు కూడా.

31. హజ్రత్ యూసుఫ్‌ని ఖైదు చేసినప్పుడు బహుశా ఆయన వయసు ఇరువయి లేదా ఇరువయి ఒక్క సంవత్సరాలకు మించి ఉండదు. తల్మూద్ ప్రకారం ఆయన జెయిలు నుండి విడుదలయి ఈజిప్ట్ పాలకుడయినప్పుడు ఆయన వయసు ముప్ఫయ్యేళ్ళు. ఆయన జెయిలులో చాలా యేండ్లు ఉన్నారని ఖుర్‌ఆన్ అంటుంది. మూలంలోని 'బిజ్అ' (ఆయత్ 42) అనే పదం అరబీలో ఒకటి నుండి పది అంకెల వరకు వర్తిస్తుంది.

32. మహనీయ యూసుఫ్ (అ)తోపాటు జెయిలు పాలయిన ఇద్దరు బానిసలలో, బైబిల్ ప్రకారం ఒకడు, ఈజిప్ట్ రాజుకు మధుపానం పోసే సేవకుల అధికారి, రెండవ వాడు వంట

مَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِهٖۤ اِلَّاۤ اَسْمَآءً سَمَّيْتُمُوْهَاۤ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ مَّاۤ اَنْزَلَ اللّٰهُ بِهَا
مِنْ سُلْطٰنٍ ؕ اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ اَمَرَ اَلَّا تَعْبُدُوْۤا اِلَّاۤ اِيَّاهُ ؕ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ
وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝ يٰصَاحِبَىِ السِّجْنِ اَمَّاۤ اَحَدُكُمَا فَيَسْقِىْ رَبَّهٗ خَمْرًا ۚ
وَاَمَّا الْاٰخَرُ فَيُصْلَبُ فَتَاْكُلُ الطَّيْرُ مِنْ رَّاْسِهٖ ؕ قُضِىَ الْاَمْرُ الَّذِىْ فِيْهِ تَسْتَفْتِيٰنِ ۝

ఆయన్ని కాదని మీరు ఎవరెవరి దాస్యం చేస్తున్నారో వారంతా కొన్ని పేర్లు తప్ప మరేమీ కారు; అవి కూడా మీరున్నూ మీ తాతముత్తాతలూ పెట్టుకున్నవే, అల్లాహ్ వాటి కొరకు ఎలాంటి ప్రామాణికతను అవతరింపజేయలేదు. పరిపాలనాధికార సత్తా మటుకు ఒక్క అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ లేదు. ఆయనకు తప్ప మరెవ్వరికీ మీరు దాస్యం చేయరాదన్నది స్వయంగా ఆయన చేసిన ఆదేశమే. ఇదొక్కటే నిక్కచ్చయిన సక్రమమయిన జీవన విధానం, కాని చాలా మంది ఎరుగరు. నా చెరసాల సహచరులారా, మీ కలల భావం ఏమిటంటే, మీలో ఒకడు తన ప్రభువు (ఈజిప్ట్ రాజు)కు సారాయి తాపిస్తాడు, పోతే, మరొకడికి శిలువ వేస్తారు, పక్షులు అతని తలను పొడిచి పొడిచి భక్షిస్తాయి. ఏ విషయాన్ని గురించి మీరు ప్రశ్నిస్తున్నారో దానికి సంబంధించిన తీర్మానం ఇదే."[34]

మనుషుల అధికారి. తల్ముద్ ప్రకారం ఈజిప్ట్ రాజు, ఆ ఇద్దరినీ ఖైదులో పడవేయడానికి కారణం, ఒక విందు సమయాన రొట్టెలలో ఏదో ఇసుక లాంటిది కిరకిరలాడటం, మద్యచూషకంలో ఈగ వ్రాలడం!

33. దీన్నిబట్టి, కారాగారంలో హజ్రత్ యూసుఫ్(అ)ను ఏ దృష్టితో చూసేవారో ద్యోతకమవుతోంది. పైన ప్రస్తావించిన సంఘటనల దృష్ట్యా, ఆ ఇద్దరు ఖైదీలు వచ్చి హజ్రత్ యూసుఫ్‌నే తమ కలలకు అన్వయం అడగటం, 'మీరు మంచి వ్యక్తిగా మేము గమనిస్తున్నాము' అని శ్రద్ధా వినయాలు ప్రకటించడం ఆశ్చర్యకరమయిన విషయాలు కావు. జైలు లోపలా బయటా అందరికీ తెలుసు ఈ వ్యక్తి అపరాధికాదని. అతను సద్గుణ శీలుడని, కఠినాతికఠినమయిన పరిస్థితుల్లోనూ నిష్ఠగా నిలబడినవాడని రుజువుచేశాడు. నేడు దేశం మొత్తాన ఇతన్ని మించిన సత్పురుషుడు లేడని, కడకు దేశంలోని మత గురువుల్లోనూ ఇతన్ని పోలినవారు కానరారని కూడా అందరికీ తెలిసిన విషయమే. ఈ కారణంగానే కేవలం ఖైదీలు మాత్రమే ఆయన్ని గౌరవభావంతో చూసేవారు కారు, కారాగార అధికారులు సయితం ఆయన పట్ల శ్రద్ధాభావం కనబరచేవారు.

బైబిల్‌లో ఇలా ఉంది: "చెరసాల అధిపతి ఆ చెరసాలలోనున్న ఖైదీల నందరిని యోసేపు చేతికప్పగించెను. వారక్కడ ఏమి చేసిరో అదంతయు అతడే చేయించువాడు. యెహోవా అతనికి తోడై యుండెను గనుక ఆ చెరసాల అధిపతి అతని చేతికి అప్పగింపబడిన దేని గూర్చియు విచారణ చేయక యుండెను." (ఆది 39 : 22, 23)

34. ఈ గాధ మొత్తానికీ ఈ ప్రసంగం ప్రాణం లాంటిది; స్వయంగా ఖుర్‌ఆన్‌లో ఉన్న దేవుని ఏకత్వానికి సంబంధించిన ఉత్తమ ప్రసంగాలలో ఇదీ ఒకటి. బైబిల్‌లోనూ, తల్ముద్‌లోనూ దీన్ని గురించి చూచాయగా కూడా ప్రస్తావన లేదు. అవి హజ్రత్ యూసుఫ్‌ను ఒక బుద్ధికుశలతగల నిష్ఠాపరుడయిన వ్యక్తిగా మాత్రమే చూపుతాయి. కాని ఖుర్‌ఆన్ ఆయన సచ్చరితకు సంబంధించిన ఈ కోణాలను కూడా బైబిల్ కన్నా, తల్ముద్‌కన్నా ఎంతో ప్రకాశమానంగా చూపుతుంది. అంతేకాక హజ్రత్ యూసుఫ్ (అ) ప్రవక్తగా ఒక ధ్యేయ సంకల్పం ఉన్న వారని, దాని సందేశ ప్రచార కార్యక్రమం ఆయన చెరసాలలోనే ప్రారంభించారని కూడా అది మనకు తెలుపుతుంది.

ఈ ప్రసంగం ఇట్టే, స్థూల దృష్టితో చూసి దాటిపోవలసింది

కాదు, ఇందులో అనేక కోణాలను లోతుగా పరిశీలించవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది:

1. హజ్రత్ యూసుఫ్ (అ) సత్యధర్మప్రచారం చేస్తూ కనిపించే తొలి సందర్భం ఇది. ఇంతకుముందు, ఖుర్‌ఆన్ మన ముందుంచిన ఆయన జీవన గాధలోని భాగాలలో, కేవలం ఆయన ఉత్కృష్ట గుణ సంపదలోని విభిన్న ప్రత్యేకతలే, విభిన్న సందర్భాలలో దర్శనమిస్తాయి. కాని సందేశ ప్రచారం అక్కడ ఏ కోశానా కానరాదు. తొలిదశలు కేవలం సన్నద్ధత, శిక్షణలకు సంబంధించినవని, ఆచరణాత్మకంగా ప్రవక్తా బాధ్యతలు, ఆయనకు చెరసాల దశలో అప్పగించబడ్డాయని దీన్నిబట్టి రుజువవుతోంది. ఒక ప్రవక్తగా ఇది ఆయన తొలి ప్రసంగం అన్న మాట.

2. తనకు సంబంధించిన వాస్తవికతను ఆయన బయటపెట్టిన మొదటి సందర్భం కూడా ఇదే. ఇంతకుముందు ఆయన తనకు ఎదురయిన పరిస్థితుల్ని అన్నింటినీ ఎంతో సహనంతో, సంతుష్టితో స్వీకరిస్తూ వచ్చారు. వ్యాపార బృందం ఆయన్ని పట్టుకుని బానిసగా మార్చినప్పుడయినా, ఈజిప్ట్‌కి తెచ్చినప్పుడయినా, ఈజిప్ట్ ప్రధానాధికారికి తనను అమ్మివేసినప్పుడయినా, తనను చెరసాలపాలు చేసినప్పుడయినా– ఈ సందర్భాలన్నింటిలో దేనిలోనూ ఆయన, తాను ఇబ్రాహీమ్, ఇస్‌హాక్ (అలైహిముస్సలామ్‌ల)మనుమణ్ణిఅని,యాకూబ్ (అలైహిస్సలామ్) కుమారుణ్ణి అని చెప్పుకోలేదు. ఆయన తండ్రి, తాతలు అప్రసిద్ధ వ్యక్తులేమీ కాదు. బిడారు బృందం వారు, మద్యన్ వాసులయినా, ఇస్మాయీలీయులయినా ఉభయులూ ఆయన కుటుంబంతో దగ్గరి సంబంధమున్నవారే. ఈజిప్ట్‌వాసులు కూడా కనీసం హజ్రత్ ఇబ్రాహీమ్ (అ)ను ఎరుగని వారు కారు. (వాస్తవానికి మహనీయ యూసుఫ్ (అ) ఆయన్ని, హజ్రత్ యాకూబ్‌ని, ఇస్‌హాక్‌ని ప్రస్తావించిన తీరునిబట్టి ఈ ముగ్గురు మహనీయుల పేరు ప్రతిష్ఠలు ఈజిప్ట్ వరకు వ్యాపించి ఉన్నాయని ద్యోతకమవుతోంది) కాని హజ్రత్ యూసుఫ్ తన తాత ముత్తాతల పేరు చెప్పుకుని తాను గత నాలుగయిదు ఏళ్ళనుండి ఎదుర్కొంటున్న ఆ పరిస్థితుల నుండి బయటపడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. అల్లాహ్ తనను ఏ కార్యానికి సిద్ధపరచాలనుకుంటున్నాడో దానికి ఈ పరిస్థితులను దాటి వెళ్ళడం అవసరమేనేమో అని బహుశా ఆయన కూడా బాగా గ్రహించి ఉంటారు. కాని ఇప్పుడు తన సందేశ ప్రచార నిమిత్తం ఈ యదార్థాన్ని బయలుపరచి ఉంటారు: నేనేదో సరికొత్త ధర్మాన్ని మీ ముందుంచడంలేదు, నిజానికి నేను ఏకేశ్వరవాదపు విశ్వజనీన ఉద్యమంతో సంబంధమున్నవాణ్ణి, ఇబ్రాహీమ్, ఇస్‌హాక్, యాకూబ్ అలైహిముస్సలామ్ దాని నాయకులు. ఇలా ప్రకటించడం ఇప్పుడు చాలా అవసరం. సత్యసందేశదాత ఎన్నడూ ఇంతకుముందు ఎవరికీ తట్టని కొత్త విషయాన్ని తెలుపుతున్నానని వాదిస్తూ తన సందేశాన్ని ప్రారంభించడు. మొదటి సందర్భంలోనే, నేను అనాది నుండి వస్తున్న శాశ్వత సత్యం వైపునకే పిలుపునిస్తున్నానని, సత్యసందేశకులు సదా దీన్నే ప్రజలకు అందజేస్తూ ఉన్నారని స్పష్టంగా, విశదంగా తెలుపుతాడు.

3. హజ్రత్ యూసుఫ్ తన సందేశ ప్రచారానికి సందర్భాన్ని బట్టి అవకాశాన్ని కల్పించుకున్న తీరు ద్వారా మనకు ప్రచారంలోని ఔచితీ విజ్ఞతకు సంబంధించిన శిక్షణా పాఠం ప్రాప్తమవుతుంది. ఇద్దరు వ్యక్తులు తాము కన్న కలల వివరాలు చెబుతారు. ఆయన పట్ల తమకున్న శ్రద్ధా వినయాలు తెలుపుకుని కల అన్వయాన్ని తెలుపమంటారు. సమాధానంగా ఆయన ఇలా అంటారు, 'అన్వయమయితే నేను తప్పక చెబుతాను, నేను మీకు అన్వయాన్ని తెలుపుతున్నానంటే ఆ జ్ఞానానికి మూలమేదో చెబుతాను వినండి, అది దైవదత్తమయినది.' ఈ విధంగా వారి మాట సందర్భంలోనే తన మాట తెలిపే అవకాశాన్ని ఆయన కల్పించుకుని వారి సమక్షాన తన ధర్మం ఏదో విశదపరచడం మొదలెడతారు. దీనివల్ల మనకు లభించే శిక్షణ ఒకటుంది; వాస్తవంగా ఒక వ్యక్తి మనస్సులో సత్యప్రచార ధ్యేయం చోటు చేసుకుని ఉంటే, ఆ వ్యక్తిలో విజ్ఞత కూడా ఉన్నట్లయితే అతను ఎంత అందంగా సంభాషణను తన సందేశం వైపునకు మలచుకోగలడో! సందేశ ప్రచార ధ్యాస మనసులో లేని వ్యక్తి సమక్షంలో అవకాశాలు అనేకం వస్తుంటాయి కాని ఇది, తన మాట విశదపరిచే అవకాశం అని అతనికి తోచదు. అయితే సందేశ ప్రచారం మీద మనస్సు లగ్నమయి ఉన్న వ్యక్తి అవకాశం కోసం పొంచి ఉంటాడు. అది దొరకగానే తన పని మొదలెడతాడు. ఇంతకు, ఒక విజ్ఞతగల వ్యక్తి అవకాశాన్ని గుర్తించడంలోనూ వివేక హీనుడయిన ప్రచారకుని వికృత ప్రచారంలోనూ ఎంతో వ్యత్యాసముంది. ఇతను సమయం, సందర్భం లేకుండా జనుల చేత తన సందేశాన్ని బలవంతాన మ్రింగించాలని ప్రయత్నిస్తాడు. పైగా సంస్కారహీనంగా వాదులాటకు దిగి, వారికి అసహ్యం కలిగించి, దూరం చేసి వదలుతాడు.

وَقَالَ لِلَّذِيْ ظَنَّ اَنَّهٗ نَاجٍ مِّنْهُمَا اذْكُرْنِيْ عِنْدَ رَبِّكَ ۡ فَاَنْسٰىهُ الشَّيْطٰنُ ذِكْرَ رَبِّهٖ فَلَبِثَ
فِي السِّجْنِ بِضْعَ سِنِيْنَ ۝ وَقَالَ الْمَلِكُ اِنِّيْٓ اَرٰى سَبْعَ بَقَرٰتٍ سِمَانٍ يَّاْكُلُهُنَّ سَبْعٌ ع ۱۵
عِجَافٌ وَّسَبْعَ سُنْۢبُلٰتٍ خُضْرٍ وَّاُخَرَ يٰبِسٰتٍ ۭ يٰٓاَيُّهَا الْمَلَاُ اَفْتُوْنِيْ فِيْ رُءْيَايَ اِنْ كُنْتُمْ
لِلرُّءْيَا تَعْبُرُوْنَ ۝ قَالُوْٓا اَضْغَاثُ اَحْلَامٍ ۚ وَمَا نَحْنُ بِتَاْوِيْلِ الْاَحْلَامِ بِعٰلِمِيْنَ ۝

42 వారిలో విడుదలయిపోతాడని అనుకున్న వానితో యూసుఫ్ (అ), "నీ ప్రభువు (ఈజిప్ట్ రాజు) వద్ద నన్ను గురించి ప్రస్తావించు" అని చెప్పాడు. కాని షైతాన్ అతన్ని ఏమరుపాటుకు గురిచేయగా అతడు తన ప్రభువు (ఈజిప్ట్ రాజు)కు ఇతన్ని గురించి ప్రస్తావించడం మరచిపోయాడు, మరి యూసుఫ్ ఎన్నో ఏళ్ళు చెరసాలలోనే ఉండిపోయాడు.[35] ع 5

43 - 44 ఒక రోజున[36] రాజు ఇలా చెప్పాడు, "నేను కలగన్నాను, ఏడు లావెక్కిన ఆవులున్నాయి వాటిని ఏడు బక్కచిక్కిన ఆవులు భక్షిస్తున్నాయి; ఏడు ధాన్యపు వెన్నులు పచ్చలారుతున్నాయి, మరో ఏడు వెన్నులు ఎండులారుతున్నాయి. సభాసదులారా, నాకు ఈ కల మర్మాన్ని తెలుపండి - మీరు స్వప్నాన్వయం ఎరిగిన వారే అయితే."[37] జనులు, "ఇవన్నీ చెదిరిన కలల విషయాలు, మేము ఇలాంటి స్వప్నాలకు అన్వయం ఎరుగము" అని తెగేసి చెప్పారు.

4. దీనివల్ల ప్రజల ముందు ధర్మసందేశాన్ని అందజేసే సరయిన విధానమేదో కూడా తెలుసుకోవచ్చు. మహనీయ యూసుఫ్ ప్రారంభంలోనే ధర్మంలోని వివరాలు, సూత్రాలు, సిద్ధాంతాలు, నియమాలు తెలుపడం మొదలుపెట్టరు. సత్యవాదులు, అసత్యవాదుల మార్గాలు వేరయ్యే ప్రారంభ బిందువును వారి ముందు విశదపరుస్తారు. అంటే ఏకేశ్వర వాదంలోనూ బహుదైవవాదంలోనూ గల వ్యత్యాసాన్ని తెలుపుతారు. ఈ వ్యత్యాసాన్ని కూడా ఆయన ఎంతో సహేతుకంగా వివరిస్తారు. దాన్ని సాధారణ బుద్ధిగల ఏ వ్యక్తి అయినా అర్థం చేసుకోకుండా ఉండలేడు. విశేషంగా ఆయన సంబోధితులయిన వారి మనో మస్తిష్కాల్లోనయితే ఆ మాట శరవేగంతో జొచ్చుకుపోయి ఉంటుంది. వారు బానిసలు, ఈమాట తమ ఆంతర్యాల లోతుల్లో తాకినట్లు గ్రహించి ఉంటారు. ఒక్క స్వామి దాస్యం చెయ్యడం ఉత్తమమా లేదా అనేక స్వాముల ఊడిగం ఉత్తమమా? సకల లోక స్వామిని సేవించడం ఉత్తమమా లేదా ఆయన దాసుల దాస్యం చెయ్యడమా? అనే విషయం వారికి అర్థమయ్యేంత సులువుగా మరొకరికి ఎలా అవుతుంది? ఆయన వారితో మీ ధర్మాన్ని వదలి నా ధర్మంలోకి వచ్చెయ్యండి అని కూడా అనరు. చాలా విచిత్రమయిన రీతిలో వారిని సంబోధిస్తారు, 'చూశారా, అల్లాహ్ మనల్ని ఎంతగా అనుగ్రహించాడో. ఆయన మనల్ని తనకు తప్ప మరెవరికీ దాసులుగా చేయలేదు. కాని జనం ఆయనకు కృతజ్ఞులయి మెలగరు. అనవసరంగా తమకు అనేక ప్రభువులను స్వయంగానే కల్పించుకుని ఏర్పరచుకుంటారు, వారికి దాస్యం చేస్తారు' అని అంటారు. ఆయన తన సంబోధితుల ధర్మాన్ని కూడా విమర్శిస్తారు, కాని అత్యంత సామంజస్యతతో, వారి మనస్సుల్ని నొప్పిస్తున్నట్లు అనుమానం కూడా కలగకుండా! ఆయన కేవలం ఇలా పలికి ముగిస్తారు, 'ఈ ఆరాధ్యులు - వీరిలో ఒకరిని మీరు అన్నదాతగా, మరొకరిని వరప్రదాతగా, ఇంకొకరిని నేలకు స్వామిగా, ఒకరిని సిరికి దేవతగా, మరొకరిని ఆరోగ్యస్వామిగా పిలుస్తారు. ఇవన్నీ కేవలం పట్టి పేర్లు మాత్రమే. ఈ పేర్ల వెనుక ఏ విధమయిన దాతృత్వమయినా, దైవత్వమయినా, స్వామ్యమయినా ప్రభుసత్తా అయినా లేదు. నిజస్వామి పరమప్రభువు అల్లాహ్ ఒక్కడే. ఆయన్ని మీరున్నూ విశ్వసృష్టగా, విశ్వప్రభువుగా అంగీకరిస్తారు.

وَقَالَ الَّذِيْ نَجَا مِنْهُمَا وَادَّكَرَ بَعْدَ اُمَّةٍ اَنَا اُنَبِّئُكُمْ بِتَاْوِيْلِهٖ فَاَرْسِلُوْنِ ۝

45 ఆ ఇద్దరు ఖైదీలలో విముక్తి పొందినవానికి సుదీర్ఘకాలం తరువాత అప్పుడు మాట గుర్తుకువచ్చింది, అతడు ఇలా అన్నాడు, "నేను చెబుతాను తమరికి దాని అన్వయం, నన్ను కాస్త (చెరసాలలో యూసుఫ్ వద్దకు) పంపే ఏర్పాటు చేయండి."[38]

ఆయన, మీరు చెప్పే వీరిలో ఎవ్వరికీ దైవత్వపు అధికారం, ఆరాధ్యతా ప్రమాణం ఏదీ అనుగ్రహించలేదు. ఆయన పరిపాలనా ప్రధానమయిన సర్వహక్కులు, అధికారాలు తనకే ప్రత్యేకం, పరిమితం చేసుకున్నాడు. ఆయన్నే తప్ప మరెవరినీ ఆరాధించరాదన్నది ఆయన ఆదేశం.'

5. దీన్నిబట్టి మహనీయ యూసుఫ్ (అ) చెరసాలలో ఈ ఎనిమిది పదేళ్ళు ఎలా గడిపారో కూడా ఊహించవచ్చు. ఖుర్‌ఆన్‌లో ఒకే ప్రసంగ ప్రస్తావన ఉంది కాబట్టి ఆయన కేవలం ఒకేసారి ధర్మసందేశానికి నోరు విప్పి ఉంటారని చాలామంది భావిస్తారు. కాని ఒక ప్రవక్త విషయంలో ఆయన తన అసలు బాధ్యత పట్ల ఏమరుపాటు వహించి ఉంటాడని ఊహించడం కూడా కుశంకకు గురికావడంతో సమానం. పైగా ఒక వ్యక్తి ప్రచార నిమగ్నత ఎంతో తీవ్రమయి ఉంటేగాని, ఇద్దరు మనుషులు తమ కలలకు భావం చెప్పమని అడిగిన దానికి, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ధర్మప్రచారం చేయలేదు. అలాంటి వ్యక్తి పట్ల, అతను చెరసాలలో ఈ కొన్నేళ్ళు కూడా మౌనంగానే గడిపి ఉంటాడని అనుమానించడం భావ్యమెలా అవుతుంది?

35. ఈ సందర్భాన్ని కొందరు వ్యాఖ్యాతలు ఇలా వ్యాఖ్యానించారు, "షైతాన్ హజ్రత్ యూసుఫ్ (అ)ను తన ప్రభువు (అంటే దైవం) ధ్యాసపట్ల ఏమరుపాటుకు గురిచేశాడు. దాని పర్యవసానంగా ఆయన దాసుడయిన మానవుణ్ణి అర్థించారు, తన ప్రభువు (ఈజిప్ట్ రాజు)తో తనను గురించి ప్రస్తావించి తన విడుదలకై ప్రయత్నించవలసిందని. ఫలితంగా అల్లాహ్ ఆయన్ని శిక్షించాడు, ఆయన ఏండ్ల తరబడి చెరలో పడి ఉండిపోయారు." నిజానికి ఈ వ్యాఖ్యానం పూర్తిగా తప్పుడు వ్యాఖ్యానం. సరయిన వ్యాఖ్యానం, అల్లామా ఇబ్ను కసీర్, ప్రాచీనుల్లో ముజాహిద్, ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ ప్రభృతులు చెప్పింది: 'కాని షైతాన్ అతన్ని, ఏమరుపాటుకు గురిచేయగా అతను తన ప్రభువుకు ప్రస్తావించడం మరచిపోయాడు' అన్న వాక్యంలో 'అతన్ని' అన్న సర్వనామం, విడుదల అవుతాడని హజ్రత్ యూసుఫ్ ఊహించిన వ్యక్తికి వర్తిస్తుంది. దాని ప్రకారం ఈ ఆయత్ అర్థం, "షైతాన్ అతన్ని తన ప్రభువుతో అతన్ని (హజ్రత్ యూసుఫ్‌ను) గురించి ప్రస్తావించడం మరపింప జేశాడు" అన్నది. ఈ సందర్భంలో ఒక హదీసు కూడా ముందుంచుతారు. దాని ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఇలా అన్నారు, "యూసుఫ్ (అ) పలికిన మాట పలకక ఉన్నట్లయితే చెరలో ఆయన ఎన్నో ఏళ్ళు పడి ఉండేవారు కారు." కాని అల్లామా ఇబ్ను కసీర్ ఈ హదీసును గురించి ఇలా అభిప్రాయపడ్డారు, "ఈ హదీసు ఎన్ని రీతులుగా ఉల్లేఖించబడిందో అవన్నీ బలహీనమయినవి. కొన్ని రీతుల్లో అది 'మర్‌ఫూఅన్' ఉల్లేఖించబడింది, వారిలో సుఫ్యాన్ బిన్ వకీ, ఇబ్రాహీమ్ బిన్ యజీద్ ఉల్లేఖన కర్తలుగా ఉన్నారు; వీరిరువురూ విశ్వసనీయులు కారు. కొన్ని రీతులుగా ఇది 'ముర్సలన్' ఉల్లేఖించబడింది. కాని ఇలాంటి వ్యవహారాల్లో ముర్సల్ హదీసులు విశ్వసనీయం కాజాలవు." పైగా హేతుబద్ధంగా చూసినా ఒక బాధిత వ్యక్తి తన విడుదలకు ప్రాపంచిక ప్రయత్నాలు చెయ్యడాన్ని దైవం పట్ల ఏమరుపాటుగా, దైవంపైన నమ్మకం లేమిగా భావించబడిందనే విషయం కూడా నమ్మశక్యంగా లేదు.

36. మధ్యలో ఎన్నో ఏళ్ళు చెరలో గడిచాయి. వాటిని వదలి హజ్రత్ యూసుఫ్ (అ) ప్రాపంచిక సమున్నతి ప్రారంభమయిన కాల బిందువుతో గాఢాక్రమాన్ని జోడించి చెప్పడం జరుగుతోంది.

37. బైబిల్, తల్ముద్‌ల ప్రకారం ఈ కలల వల్ల రాజు చాలా ఆందోళన చెందాడు. అతను బహిరంగ ప్రకటన ద్వారా తన దేశంలోని మేధావులనందరినీ, జ్యోతిష్కుల్నీ, మత గురువుల్నీ, మాంత్రికుల్నీ సమావేశపరిచి వారందరి ముందు ఈ ప్రశ్న ఉంచాడు.

38. ఇక్కడ ఖుర్‌ఆన్ సంక్షిప్తతను అవలంబించింది. బైబిల్, తల్ముద్‌ల ద్వారా దాని వివరాలు ఇలా ముందుకు వస్తాయి. (ఇలాగే జరిగి ఉంటుందని సహేతుకంగా ఊహిస్తే బోధపడుతుంది) మధుపాన సేవకుల నాయకుడు మహనీయ యూసుఫ్

يُوْسُفُ اَيُّهَا الصِّدِّيْقُ اَفْتِنَا فِيْ سَبْعِ بَقَرٰتٍ سِمَانٍ يَّاْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَّسَبْعِ
سُنْۢبُلٰتٍ خُضْرٍ وَّاُخَرَ يٰبِسٰتٍ ۙ لَّعَلِّيْٓ اَرْجِعُ اِلَى النَّاسِ لَعَلَّهُمْ يَعْلَمُوْنَ ۝ قَالَ تَزْرَعُوْنَ
سَبْعَ سِنِيْنَ دَاَبًا ۚ فَمَا حَصَدْتُّمْ فَذَرُوْهُ فِيْ سُنْۢبُلِهٖٓ اِلَّا قَلِيْلًا مِّمَّا تَاْكُلُوْنَ ۝
ثُمَّ يَاْتِيْ مِنْۢ بَعْدِ ذٰلِكَ سَبْعٌ شِدَادٌ يَّاْكُلْنَ مَا قَدَّمْتُمْ لَهُنَّ اِلَّا قَلِيْلًا مِّمَّا
تُحْصِنُوْنَ ۝ ثُمَّ يَاْتِيْ مِنْۢ بَعْدِ ذٰلِكَ عَامٌ فِيْهِ يُغَاثُ النَّاسُ وَفِيْهِ يَعْصِرُوْنَ ۝ ع ۶ ۱۶

46 – 49 అతడు వెళ్ళి ఇలా చెప్పుకున్నాడు, "యూసుఫ్, సత్యస్వరూపీ,[39] నాకు ఈ కల అన్వయాన్ని తెలుపు. ఏడు బలిసిన గోవుల్ని ఏడు బక్క గోవులు భక్షిస్తున్నాయి; ఏడు వెన్నులు పచ్చగా ఉన్నవయితే ఏడు వెన్నులేమో ఎండిపోయినవి. బహుశా నేను ఆ పెద్దల వద్దకు తిరిగి వెడతాను, అపుడు బహుశా వాళ్ళు గుర్తించగలుగుతారేమో."[40] యూసుఫ్ ఇలా చెప్పాడు, "ఏడేళ్ళ వరకు మీరు ఎడ తెగకుండా సేద్యం చేస్తూ ఉంటారు. ఈ కాలంలో మీరు కోసిన పంటల్లో నుంచి కేవలం కొంత భాగం, మీ ఆహారానికి సరిపడినంత మేరకు తీసుకుని మిగతాదంతా వెన్నుల్లో అట్టే నిలువలు పెట్టండి. ఆ తరువాత చాలా కఠినమయిన ఏడేళ్ళు వస్తాయి, ఆ కాలంలో, మీరప్పటి కొరకు మునుపే నిలువచేసి పెట్టిన ధాన్యమంతా తినవచ్చు. అప్పుడు, మీరేమయినా దాచి భద్రపరచుకుంటే కేవలం అదే మిగులు తుంది. ఆ తరువాత మరొక్క సంవత్సరం వస్తుంది, అందులో కారుణ్య వర్షాల ద్వారా జనావళి మొరలాలకించబడతాయి, అందులో జనం రసం పిండుకుంటారు."[41] ع 6

వృత్తాంతం రాజుతో చెప్పాడు, జెయిల్‌లో తానూ, తన మిత్రుడూ కన్న కలలకు సరయిన అన్వయం చెప్పిన వైనాన్ని కూడా అతను ప్రస్తావించాడు. నేను అతని వద్దకు వెళ్లి మీ కలకు అన్వయం అడిగి వస్తానని, తనకు చెరసాలలోకి వెళ్ళి ఆయన్ని కలసుకునే అనుమతి ఇప్పించమని కూడా వేడు కున్నాడు.

39. మూలంలో صِدِّيْقُ **'సిద్దీక్'** అనే పదప్రయోగం జరిగింది. అరబీలో దీన్ని సత్యతకు, నిజాయితీతత్పరతకు, వీటి అత్యున్నత స్థానానికి వినియోగిస్తారు. దీన్నిబట్టి ఆ వ్యక్తి చెరసాలలో గడపిన కాలంలో హజ్రత్ యూసుఫ్ సచ్ఛీలత వల్ల ఎలాంటి ఉత్తమ ప్రభావాన్ని గ్రహించాడో అదీ ఒక సుదీర్ఘకాలం గడచిన తరువాత కూడా అతనిలో ఎలా గట్టిగా పాదుకుని ఉందో ఊహించవచ్చు. 'సిద్దీక్' అనే పదాన్ని గురించి మరిన్ని వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం: నిసా: పాదసూచి 99 చూడండి.

40. అంటే, మీ విలువ, స్థానం వారు తెలుసుకుంటారేమో, ఎటువంటి వ్యక్తిని వారు ఎక్కడ బందీ చేసిపెట్టారో గుర్తిస్తారేమో, ఈ విధంగా, నేను చెరలో ఉన్న కాలంలో మీకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చే అవకాశం నాకు లభిస్తుందేమో!

41. మూలంలో يَعْصِرُوْنَ **'యా'సిరూన్'** అనే పద ప్రయోగ ముంది. దాని శాబ్దిక అర్థం 'పిండడం' అన్నది. దీని ఉద్దేశ్యం కరవు తరువాత కారుణ్యవర్షాల కారణంగా, నైలు నదిలో నీటి పొంగు కారణంగా ఏర్పడనున్న సస్యత, పంటల సంపన్నత స్థితిని తెలపడం. బాగా నీరు అందినప్పుడు భూమి నుండి నూనె గింజలు, రసమయ ఫలాలు పుష్కలంగా పండుతాయి. పశువులు కూడా సమృద్ధిగా మేత లభించడం చేత బాగా పాలు ఇస్తాయి. ('పిండడం' అనే పదంలో ఈ భావాలన్నీ ఇమిడి ఉన్నాయి – అను.)

యూసుఫ్ (అలైహిస్సలామ్) రాజు కలకు ఈ అన్వయం

وَ قَالَ الْمَلِكُ ائْتُوْنِيْ بِهٖ ۚ فَلَمَّا جَآءَهُ الرَّسُوْلُ قَالَ ارْجِعْ اِلٰى رَبِّكَ فَسْـَٔلْهُ
مَا بَالُ النِّسْوَةِ الّٰتِيْ قَطَّعْنَ اَيْدِيَهُنَّ ؕ اِنَّ رَبِّيْ بِكَيْدِهِنَّ عَلِيْمٌ ۝ قَالَ مَا
خَطْبُكُنَّ اِذْ رَاوَدْتُّنَّ يُوْسُفَ عَنْ نَّفْسِهٖ ؕ قُلْنَ حَاشَ لِلّٰهِ مَا عَلِمْنَا عَلَيْهِ مِنْ سُوْٓءٍ ؕ قَالَتِ
امْرَاَتُ الْعَزِيْزِ الْـٰٔنَ حَصْحَصَ الْحَقُّ ۫ اَنَا رَاوَدْتُّهٗ عَنْ نَّفْسِهٖ وَاِنَّهٗ لَمِنَ الصّٰدِقِيْنَ ۝

50 – 51 రాజు, 'అతన్ని నా వద్దకు తీసుకురండి' అని పురమాయించాడు. కాని రాచసందేశకుడు యూసుఫ్ వద్దకు వెళ్ళినప్పుడు అతడు ఇలా అన్నాడు,[42] "నీ స్వామి వద్దకు తిరిగి వెళ్ళు, తమ చేతులకు కాటు పెట్టుకున్న మహిళల వ్యవహారం ఏమయిందో అతన్ని అడుగు, నా ప్రభువయితే వాళ్ళ టెక్కులెరిగే ఉన్నాడు."[43] దాని మీదట రాజు ఆ స్త్రీలను విచారించాడు,[44] "మీ అనుభవమేమిటి? మీరు యూసుఫ్‌ని మరులుగొలపడానికి ప్రయత్నించినప్పుడు జరిగిందేమిటి?" మహిళలందరూ ఒక్కుమ్మడిగా అన్నారు, "దేవదేవ, మేమయితే అతనిలో చెడు ఛాయనయినా చూడలేదు." అజీజ్ భార్య చెప్పివేసింది, "ఇప్పుడు సత్యం బట్టబయలయిపోయింది, అతన్ని యేమార్చి మరల్చుకోవాలని ప్రయత్నించింది నిజానికి నేనే, అతడు మాత్రం పూర్ణసత్యవంతుడు, అందులో సందేహమే లేదు."[45]

చెప్పడంతో చాలించలేదు, పంటలు పుష్కలంగా పండే ప్రారంభపు ఏడు సంవత్సరాలలో రాబోయే కరవు కాలానికిగాను తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, ధాన్యం నిలువ చేసే ఏర్పాట్లను గురించి కూడా తెలిపారు. అంతేకాక కరవు కాటకాల తరువాత మళ్ళీ మంచి రోజులూ రానున్నాయన్న శుభవార్తనూ అందజేశారు. ఇది రాజు కలలో లేని ప్రస్తావన.

42. ఇక్కడి నుండి రాజు గారిని కలుసుకోవడం వరకు ఖుర్‌ఆన్ చెప్పినదంతా ఈ గాథలో చాలా ప్రముఖమయిన అంశం; ఇది బైబిల్‌లోనూ, తల్ముద్‌లోనూ ప్రస్తావన మాత్రంగా కూడా లేదు. బైబిల్ ప్రకారం, రాజు పిలుపు రాగానే హజ్రత్ యూసుఫ్ వెంటనే బయల్దేరడానికి సన్నద్ధులయ్యారు, క్షవరం చేయించుకున్నారు, దుస్తులు మార్చుకున్నారు, రాజసభలో హాజరయ్యారు. తల్ముద్ ఇంతకన్నా హీనమయిన రీతిలో ఈ సంఘటనను పేర్కొంటుంది. దాని ప్రకారం, "రాజు తన పనివారిని ఉద్దేశించి యూసుఫ్‌ను నా ఎదుట హాజరుపరచమని ఆదేశించాడు. పైగా, అబ్బాయి ఆందోళనపడి సరయిన అన్వయం చెప్పకపోయేటటువంటి పరిస్థితిని కల్పించరాదని మరీ మరీ హెచ్చరించాడు కూడా. తదనుగుణంగా రాజోద్యోగులు యూసుఫ్‌ను చెర నుండి వెలికి తెచ్చి క్షవరం చేయించారు, బట్టలు మార్చారు, రాజసభలో తీసుకువచ్చి నిల బెట్టారు. రాజు తన ఆసనంలో కూర్చుని ఉన్నాడు. అక్కడ జిగేలు మనిపించే వజ్రవైఢూర్యాల మెరుపులు చూసి, రాచసభ ఠీవి చూసి యూసుఫ్ (అ) నిశ్చేష్టుడయి పోయాడు. అతని కళ్ళు చెదిరాయి. రాజాసనానికి ఏడు మెట్లున్నాయి. నియమానుసారం గౌరవనీయుడయిన వ్యక్తి ఎవరయినా రాజుతో ఏదయినా నివేదించుకోదలిస్తే అతను ఆరు మెట్లు ఎక్కి రాజుతో మాట్లాడవలసి ఉంటుంది. కాని అధమ స్థాయి వ్యక్తి రాజదర్బారులో సంబోధనకు పిలువనంపబడితే అతను క్రిందనే నిలబడాలి, రాజు మూడు మెట్లు దిగివచ్చి అతనితో మాట్లాడతాడు. యూసుఫ్ (అ) ఈ నియమానుసారం క్రింద నిలబడి నేలను ముద్దాడి రాజుకు ప్రణామం చేశారు. రాజు మూడవ మెట్టు వరకు దిగి అతనితో మాట్లాడాడు." ఈ చిత్రణ ద్వారా, బనీ ఇస్రాయీల్ తన ఆదరణీయ ప్రవక్తను ఎంతగా దిగజార్చి చూపారో దృష్టిలో ఉంచుకుని, ఆయన ఖైదు నుండి బయటపడటం, రాజును కలసుకోవడం వంటి సంఘటనను దివ్యఖుర్‌ఆన్ ఎంత హుందాగా, ఎంత ఠీవిగా ప్రదర్శిస్తుందో పరిశీలించండి. ఈ రెండు చిత్రాలలో దైవప్రవక్త స్థాయికి అతికే చిత్రమేదో నిర్ణయించుకోవడం సమ్యక్‌దృష్టి గల

వారి పని. పైగా, రాజుతో కలసుకునే సమయం వరకు మహనీయ యూసుఫ్ (అ) స్థానం తల్మూద్‌లో చూపినంతగా దిగజారి ఉంటే స్వప్నాన్వయాన్ని వినగానే అకస్మాత్తుగా ఆయన్ని మొత్తం ప్రభుత్వానికి సర్వాధికారిగా నియమించడం ఎలా సాధ్యం? ఇది సాధారణ బుద్ధికీ అందని విషయం. ఒక సభ్య, సంస్కారవంత, నాగరిక దేశంలో ఇంత పెద్ద ఘనమయిన హోదా ఎవరికయినా ప్రాప్తం కావాలంటే, అతను తన నైతిక, బౌద్ధిక ఆధిక్యతను జనులపైన నెలకొలిపి ఉండాలి. అందువల్ల బుద్ధిననుసరించి కూడా బైబిల్, తల్మూద్‌ల కన్నా ఖుర్‌ఆన్ వివరణే, ఇతోధికంగా యదార్థానికనుగుణంగా ఉందనిపిస్తోంది.

43. అంటే నా ప్రభువు విషయానికి వస్తే ఆయనకు నేను నిర్దోషినన్న విషయం ముందే తెలుసు. పోతే మీ ప్రభువు కూడా, నా విడుదలకు పూర్వం, నన్ను జెయిల్లో వెయ్యడానికి కారణ మయిన ఆ వ్యవహారాన్ని గురించి పూర్తిగా విచారణ జరపాలి. నేను ఏ కుశంక, ఏ అనుమానపు మచ్చతోనూ జనం ముందుకు రాదలచుకోలేదు. నన్ను విడుదల చెయ్యాలని అనుకుంటే, నేను నిర్దోషినన్న విషయం బహిరంగంగా రుజువుకావాలి. దానికి భిన్నంగా, తమ మహిళామణుల చెడు నడత రొచ్చును నా సౌశీల్యం మీద వేసిన మీ రాజ్యపరిపాలకులు, పాలనాధికారులే అసలు అపరాధులు అన్నది బట్టబయలు కావాలి.

హజ్రత్ యూసుఫ్ ఈ కోరికను వ్యక్తం చేసిన పదజాలాన్నిబట్టి, అజీజ్ సతీమణి ఇచ్చిన విందులో సంభవించిన ఉదంతాన్ని గురించి ఈజిప్ట్ రాజుకు ముందే పూర్తిగా తెలుసు అని ధ్వోతక మవుతోంది. అంతేకాదు అది చాలా ప్రసిద్ధమయిన ఉదంతమని, దాన్ని గురించి అలా సంకేతప్రాయంగా తెలిపితేనే సరిపోతుందని కూడా తెలుస్తోంది.

ఈ కోరికలో మహనీయ యూసుఫ్ (అ) అజీజ్ సతీమణి ప్రస్తావనను వదలి వ్రేళ్ళు కోసుకున్న స్త్రీల ప్రస్తావనతో సరి పుచ్చారు. ఇది ఆయన మహత్పూర్వకమయిన సౌజన్యశీలతకు మరో నిదర్శనం. ఆ స్త్రీ ఆయన పట్ల ఎంత దౌష్ట్యంతో వ్యవహ రించినా ఆవిడ భర్త ఈయనకు మహోపకారం చేశాడు. అందువల్ల తన ద్వారా అతని ప్రతిష్ఠకు ఎలాంటి హాని కలగడం ఆయన ఇష్టపడలేదు.

44. రాజ భవనంలో ఆ మహిళలనందరినీ సమావేశపరచి ఈ సాక్ష్యాన్ని పొందుపరచీ ఉండవచ్చు, లేదా రాజు తన ప్రత్యేక విశ్వసనీయ అధికారిని ఎవరినయినా పంపి వేర్వేరుగా వారిని విచారించి కూడా ఉండవచ్చు.

45. ఈ సాక్ష్యాలు తొమ్మిదేళ్ళ నాటి సంఘటనల్ని ఎలా తిరిగి తోడి ఉంటాయో ఊహించుకోవచ్చు. హజ్రత్ యూసుఫ్ వ్యక్తిత్వం ఖైదులోని, సుదీర్ఘ అజ్ఞాతవాసం నుండి బయటపడి అకస్మాత్తుగా మళ్ళీ పైకి వచ్చి ఉంటుంది; ఈజిప్ట్‌లోని శిష్టగణం, గౌరవ నాగరికులు, మధ్యవర్గీయులు, సామాన్యులు – అందరిపైనా ఆయన నైతిక మహత్తు సుస్థాపితమయి ఉంటుంది. పైన బైబిల్, తల్మూద్‌లలో ప్రస్తావించబడినట్లు రాజు, బహిరంగ ప్రకటనచేసి రాజ్యంలోని మేధావులు, విద్వాంసులు, మత గురువులు అందరినీ సమావేశపరిచాడు. వారంతా ఆ కలకు అన్వయమేమిటో చెప్పలేకపోయారు. ఆ తరువాత హజ్రత్ యూసుఫ్ (అ) దానికి భావాన్ని విశదపరిచారు. ఈ సంఘటన మూలంగా మొదటినుంచే దేశమంతా ఆయన్నే కేంద్రీకరించి చూస్తూ ఉండి ఉంటుంది. ఆ తరువాత రాజుగారి ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆయన బయటికి రావడానికి తిరస్కరించినప్పుడు జనమంతా ఆశ్చర్యంలో మునిగి ఉంటారు. ఇతను ఎంత వింతయిన సాహసోపేతుడు, తొమ్మిదేళ్ళు జైల్లో గడిపిన తరువాత రాజు దయతో పిలువనంపితే ఆతురతతో పరుగిడి రాడేమీ? అని అనుకుని ఉంటారు. ఆ తరువాత మహనీయ యూసుఫ్ (అ) తన విడుదలను స్వీకరించడానికి, రాజుతో కలవడానికి విధించిన షరతులేమిటో విన్నప్పుడు, ఆ విచారణ ఫలితాలపైన అందరి దృష్టి కేంద్రీకృతమయి ఉంటుంది. ఫలితాలు విన్నంతనే దేశంలో పిన్నా పెద్దా ప్రతిఒక్కరూ వింతగా 'ఔరా' అనుకుని ఉంటారు. ఈ వ్యక్తి ఎంత పరిశుద్ధ చరితుడు, ఇతని చిత్త పరిశుద్ధతపట్ల నేడు సాక్ష్యమిచ్చేవారు, నాడు అందరూ కలసి ఇతన్ని జెయిల్లో వేసినవారే అని సంభ్రమాశ్చ ర్యాలు ప్రకటించి ఉంటారు. ఈ పరిస్థితుల్ని గమనిస్తే అప్పుడు హజ్రత్ యూసుఫ్ అత్యున్నత స్థానానికి ఎదిగేందుకు వాతా వరణం ఎలా అనుకూలించిందో బాగా అవగతమవుతుంది. ఆ తరువాత హజ్రత్ యూసుఫ్ (అ) రాజుతో సమావేశమయి నప్పుడు, భూ నిధుల్ని తనకు అప్పగించవలసిందన్న కోరిక ఏ మాత్రం జంకులేకుండా ఎలా ముందుంచారో, రాజు దాన్ని ఎందుకు నిస్సంకోచంగా అంగీకరించాడో అనే విషయాలలో ఆశ్చర్యానికి తావే మిగులదు. ఒక ఖైది రాజుగారి ఒక కలకు అన్వయం చెప్పడం వరకే మాట పరిమితమయి ఉంటే, మహా

ذٰلِكَ لِيَعْلَمَ اَنِّيْ لَمْ اَخُنْهُ بِالْغَيْبِ وَ اَنَّ اللّٰهَ لَا يَهْدِيْ كَيْدَ الْخَآئِنِيْنَ ﴿٥٢﴾

وَمَآ اُبَرِّئُ نَفْسِيْ ۚ اِنَّ النَّفْسَ لَاَمَّارَةٌۢ بِالسُّوْٓءِ اِلَّا مَا رَحِمَ رَبِّيْ ۭ اِنَّ رَبِّيْ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٥٣﴾

52 - 53 (యూసుఫ్ అన్నాడు),[46] "దీని ద్వారా నిజం ఏమిటో (అజీజ్) తెలుసుకోవాలన్నది నా ఉద్దేశ్యం - నేను చాటుమాటుగా అతని విషయంలో ఏ విధమయిన ద్రోహానికి పాల్పడలేదని, ఇంకా విద్రోహానికి పాల్పడేవారి పన్నాగాలను అల్లాహ్, నెగ్గుకుపోగల దారి చూపడని. నేనేదో నా అంతర్య పరిశుద్ధతను చాటడం లేదు, అంతర్యమయితే చెడుకు ఉసిగొలుపుతూనే ఉంటుంది, అయితే నా ప్రభువు ఎవరిపైనయినా కారుణ్యం చూపితే అది వేరే విషయం; నిస్సందేహంగా నా ప్రభువు క్షమాశీలి కరుణాస్వరూపి."

అయితే అతను ఏదయినా బహుమానానికి, విడుదలకు అర్హుడయి ఉండేవాడు. రాజుతో అతను, 'దేశ ఖజానాలను నాకప్పగించండి' అని కోరడానికీ, రాజేమో, ఇదో అంతా సమర్పిస్తున్నాను స్వీకరించండి అని అందజేయడానికీ కేవలం ఈ ఒక్క విషయమే సరిపోయేది కాదు కదా!

46. బహుశా విచారణ వివరాలను హజ్రత్ యూసుఫ్‌కు జెయిల్లో తెలిపినప్పుడు ఆయన ఈ మాటలు పలికి ఉంటారు. కొందరు వ్యాఖ్యాతలు, ఇబ్నుతైమియ్య, ఇబ్ను కసీర్ లాంటి మహావిద్వాంసులు కూడా ఈ వాక్యం హజ్రత్ యూసుఫ్ (అ) పలికింది కాదు, అజీజ్ సతీమణి చెప్పిందని అంటారు. వారి వాదన ఏమిటంటే, ఈ వాక్యం అజీజ్ భార్య పలికిన మాటకు వెనువెంటనే వచ్చింది, ఇంకా, "అతడు మాత్రం పూర్ణ సత్య వంతుడు అందులో సందేహమేలేదు" అన్న మాటతో ఆమె మాట ముగిసిందని అనడానికి, తరువాతి వాక్యం హజ్రత్ యూసుఫ్ పలికిందని సూచించడానికి అజీజ్ భార్య మాటకూ ఈ వాక్యానికీ మధ్య తగినటువంటి పదం ఏదీలేదు. వారి ప్రకారం, ఇద్దరు వ్యక్తులు పలికిన మాటలు ప్రక్కప్రక్కనే ఉంటే, ఏ మాట ఎవరు పలికిందో స్పష్టంగా లేకపోతే, ఉభయుల మాటల మధ్యన తేడా పాటించడానికి ఏదయినా ఆనవాలు అవసరం, ఇక్కడ అలాంటి ఆనవాలు ఏదీలేదు. అందువల్ల 'ఇప్పుడు సత్యం బట్టబయలయిపోయింది' మొదలుకుని 'నా ప్రభువు క్షమాశీలుడు, కరుణామయుడు' వరకు అజీజ్ సతీమణి పలుకులే అని ఒప్పుకోక తప్పదు. కాని నాకు ఆశ్చర్యం కలిగించిందేమిటంటే, ఇబ్నుతైమియ్య లాంటి అసాధ్య సాధకుడి దృష్టి, వచన రీవి, ప్రౌఢత్వం కూడా ఒక పెద్ద ఆనవాలు అన్న విషయాన్ని ఎలా గ్రహించలేకపోయిందీ అన్నదే. ఈ ఆనవాలు ఉండగా మరే ఆనవాలూ అవసరముండదు. ప్రస్తుత వచనాల్లో మొదటి వాక్యం అజీజ్ సతీమణికి నప్పుతుంది. కాని దాని తరువాతి రెండవ వాక్యం కూడా ఆమె స్థితికి తగినట్టుగా అతుకుతుందా? ఈ వచన గాంభీర్యం స్పష్టంగా చాటుతోంది, దీన్ని పలికింది అజీజ్ భార్య కాదు, హజ్రత్ యూసుఫ్ (అ) మాత్రమే అని. ఈ వచనాల్లో ధ్వనిస్తున్న సద్భావన, విశాల హృదయత, వినమ్రత, భక్తి భావనలే స్వయంగా చాటిచెబుతున్నాయి ఇవి ఎవరి నోట వెలువడ్డాయో. ఇవి, 'రా రమ్మని' పలికిన నోటి నుండి వెలువడిన పలుకులు కావని, 'ఏ శిక్ష వేస్తావయ్యా, నీ ఇల్లాలిపైన చెడ్డ తలంపులు గలవాడికి?' అన్న నోటి నుండి వచ్చిన మాటలు కావని, నిండు (మహిళల) సభలో 'ఇతను నే చెప్పినట్టు నడచుకోకపోతే చెరలో పడతాడు' అని ప్రకటించిన నోటి మాటలూ కావని. ఇంతటి పరిశుద్ధ వచనాలు పలికే నోరు లోగడ, 'దైవమే శరణం, నా ప్రభువయితే నాకు గౌరవప్రదంగా ఉన్నత స్థానాన్ని ప్రసాదించాడు, (మరి నేనేమో ఈ పని చేయడమా!)' అని పలికినదే కాగలదు; ఇంకా 'నా ప్రభూ, చెరసాల నాకు సమ్మతమే, వీరు నన్ను చెయ్యమని ప్రేరేపిస్తున్న దానికి పాల్పడడం కన్నా అదే మేలు' అని ప్రార్థించిన నోరే కాగలదు; 'వీరి ఎత్తుగడల్ని నీవు గనక నా నుంచి దూరం చేయకపోతే నేను వీరి వలలో పడిపోతాను' అన్న నోటి ద్వారానే ఈ మాటలు వెలువడగలవు. ఇంతటి పవిత్ర వచనాలను సత్యసంధాగ్రేసరుడయిన యూసుఫ్ (అ) పలికినవి కాదని, అజీజ్ భార్య మాటలుగా నమ్మడానికి వీలేలేదు. ఆ దశకు చేరుకునే సరికి ఆమెలో మార్పు వచ్చి, పశ్చాత్తాపపడే, విశ్వాసాన్ని

وَ قَالَ الْمَلِكُ ائْتُوْنِيْ بِهٖۤ اَسْتَخْلِصْهُ لِنَفْسِيْ ۚ فَلَمَّا كَلَّمَهٗ قَالَ اِنَّكَ الْيَوْمَ
لَدَيْنَا مَكِيْنٌ اَمِيْنٌ ﴿۵۴﴾ قَالَ اجْعَلْنِيْ عَلٰى خَزَآئِنِ الْاَرْضِ ۚ اِنِّيْ حَفِيْظٌ عَلِيْمٌ ﴿۵۵﴾

54...రాజు ఆదేశించాడు, "ఆయన గారిని నా వద్దకు తీసుకురండి, ఇక ఆయన్ని నేను నా కోసం ప్రత్యేకించుకుంటాను."

...54 - 55 యూసుఫ్ అతనితో సంభాషించగా అతడు ఇలా అన్నాడు, "ఇప్పుడు మీరు మా దృష్టిలో ఎంతో విలువ, ఉన్నత స్థానంగలవారు, మీ నిజాయితీ మీద చెదరని నమ్మకమేర్పడింది."[47] యూసుఫ్ చెప్పాడు, "దేశ ఖజానాలను నాకు అప్పగించండి, నేను రక్షించేవాడినే కాక విషయజ్ఞానమున్న వాడిని కూడా."[47(అ)]

స్వీకరించే, ఆత్మ ప్రక్షాళన చేసుకునే సద్బుద్ధి కలిగిందనడానికి ఏ నిదర్శనమూ ఆధారంగా దొరకనంతవరకు దాన్ని ఒప్పుకోవ డానికి వీల్లేదు. కాని విచారకరమయిన విషయం ఏమిటంటే ఆమెలో అలాంటి మార్పు కలిగిందనడానికి ఆధారమేదీ లేదు.

47. ఇది రాజుగారి పక్షాన ఒక స్పష్టమయిన సంకేతం, మీకు సర్వాధికారాలతో బాధ్యతాయుత హోదానివ్వడం జరుగుతుంది అనడానికి.

47(అ). దీనికి పూర్వం చేసిన విశదీకరణల వెలుగులో చూస్తే, ఇది ఏదో ఉద్యోగం కోసం పెట్టుకున్న దరఖాస్తు కాదు, ఒక హోదా పిపాసి రాజుగారి సంకేతం పొందగానే పెట్టుకున్న అర్జీ కాదు. వాస్తవానికి ఇది, హజ్రత్ యూసుఫ్ (అ)లోని నైతిక శక్తి ఆధారంగా కడచిన పన్నెండేళ్ళుగా పెరిగి, పెంపొంది వ్యక్తమయ్యేందుకు సిద్ధమయిన విప్లవం కొరకు తలుపులు తెరిచే చివరి దెబ్బ. ఆ తలుపు తెరువడానికి ఇక ఈ ఒక్క దెబ్బే చాలు. మహనీయ యూసుఫ్(అ) పరీక్షల సుదీర్ఘ పరంపరను దాటుకుంటూ వచ్చారు. ఈ పరీక్షలు ఎక్కడో అపరిచితమయిన మూలలో ఎదురవలేదు. రాజు మొదలుకుని, సాధారణ పౌరుడి వరకు ఈజిప్ట్‌లో చిన్న చిన్న పిల్లల వరకు అందరికీ వాటిని గురించి బాగా తెలుసు. ఆ పరీక్షల్లో తాను, నిజాయితీ, సత్య సంధత, సహనశీలత, ఆత్మనిగ్రహత, హృదయ విశాలత, బుద్ధి కుశలత, ఔచితీ విజ్ఞత, వివేచన, వ్యవహార అవగాహన ఇత్యాది విషయాల్లో కనీసం తన సమకాలీన ప్రజల మధ్య తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. ఆయన వ్యక్తిత్వంలోని ఈ గుణగణాలు ఎంతో స్పష్టంగా ముందుకు వచ్చాయి. వాటిని ఇక ఎవరూ కాదనలేరు. వారి నోళ్ళు దానికి సాక్ష్యం పలికాయి. వారి హృదయాలు వాటికి సర్వాధీనమయిపోయాయి. స్వయాన రాజు ఆ గుణగణాల ఎదుట లొంగిపోయాడు. ఆయన 'రక్షించే వాడు', 'విషయ జ్ఞానమున్న వాడు' కావడం ఇప్పుడు కేవలం ఒక వాదన కాదు, అది నేడు ఒక నిర్ధారిత సత్యం. దాన్ని అందరూ నమ్మారు. ఇక మిగిలిందల్లా ఒక్కటే, హజ్రత్ యూసుఫ్ (అ) స్వయంగా ముందుకు వచ్చి పరిపాలనా బాధ్యతలు తన హస్తగతం చేసుకోవడానికి తన సంసిద్ధతను వ్యక్తం చెయ్యడం. ఆ బాధ్యతల నిర్వహణకు, ఆయన్ని మించిన యోగ్యుడయిన వ్యక్తి మరొకడు లేడని రాజు, పరిపాలనాధికారులు కూడా ఒకే అవగాహనకు వచ్చారు. కాగా మిగిలిన ఆ తంతును సయితం ఆయన ఈ వాక్యంతో పూర్తి చేశారు. ఆయన నోట ఈ మాట వెలువడగానే రాజు, ఆయన పరిపాలనా మండలీ ఆ మాటను శిరసావహించి స్వీకరించారు. వారు అలా స్వీకరించిన తీరును బట్టి, ఆ పండు బాగా పండిపోయిందని, అది తెగిపడటానికి కేవలం సైగ చేస్తే సరిపోయే స్థితిలోకి వచ్చిందని రుజువవు తోంది. (తల్ముద్ ప్రకారం, హజ్రత్ యూసుఫ్ (అ)కు పరిపాలనాధికారాలు అప్పజెప్పే బాధ్యత కేవలం రాజు ఒంటరిగా చేయలేదు, రాజమండలి యావత్తు ఏకాభిప్రాయంతో దాన్ని సమర్థించింది).

హజ్రత్ యూసుఫ్ (అ) కోరగా ఆయనకు అప్పగించిన ఈ అధికారాలు ఏ విధమయినవి? సరయిన అవగాహన లేని వ్యక్తులు 'దేశ ఖజానాలు' అన్న పదాలు, ముస్ముందు ధాన్య పంపిణి ప్రస్తావన చూసి, బహుశా ఆయన్ని ఆర్థిక శాఖాధికారి

గానో, రెవెన్యూ శాఖాధికారిగానో, కరవు కాటకాల కమీషనర్ గానో, ఆర్థిక వ్యవహారాల మంత్రిగానో, ఆహార పదార్థాల మంత్రిగానో అలాంటి ఏదయినా పదవిలో నియమించి ఉంటారని ఊహించారు. కాని ఖుర్‌ఆన్, బైబిల్, తల్ముద్- మూడూ సంయుక్తాంగీకారంతో ఇచ్చే సాక్ష్యం ప్రకారం, వాస్తవానికి మహనీయ యూసుఫ్ (అ) ఈజిప్ట్ రాజ్యానికి సర్వాధికారి (రోమను పరిభాషలో డిక్టేటర్)గా చేయబడ్డారు. దేశంలో మంచీ చెడులన్నీ ఆయన అధీనంలో ఇవ్వబడ్డాయి. ఖుర్‌ఆన్ ప్రకారం, హజ్రత్ యాకూబ్ ఈజిప్ట్ చేరినప్పుడు హజ్రత్ యూసుఫ్ అధికార పీఠోపవిష్ఠులయి ఉన్నారు: "తన తల్లి దండ్రుల్ని లేపి తనకు దగ్గరగా ఉన్నతాసనం మీద కూర్చుండ బెట్టుకున్నాడు." అలాగే హజ్రత్ యూసుఫ్ నోట వెలువడిన ఈ వాక్యమూ ఖుర్‌ఆన్ ఉటంకించింది, "నా ప్రభూ, నీవు నాకు ప్రభుసత్తాని ప్రసాదించావు." గిన్నె దొంగతనం ఉదంతంలో ప్రభుత్వోద్యోగులు మహనీయ యూసుఫ్(అ) గిన్నెను రాజుగారి కొలమానంగా ప్రస్తావిస్తారు. హజ్రత్ యూసుఫ్‌కు ఈజిప్ట్‌పైన ప్రాప్తమయిన అధికారాన్ని ప్రస్తావిస్తూ దైవం, ఈజిప్ట్ భూభాగమంతా ఆయనదే ('అందులో తనకు ఇష్టమయిన స్థలంలో చోటు కల్పించుకునే స్వేచ్ఛాధికారం అతనికి ఉండింది') అని పేర్కొంటాడు. పోతే బైబిల్ కూడా దీనికి సాక్ష్యమిస్తుంది: ఫిర్‌ఔన్, హజ్రత్ యూసుఫ్‌ని సంబోధించి ఇలా అంటాడు,

> "నీవు నా యింటికి అధికారివై యుండవలెను, నా ప్రజలందరు నీకు విధేయులైయుందురు; సింహాసన విషయములో మాత్రమే నేను నీకంటె పైవాడనై యుందును....చూడుము, ఐగుప్తు మంతటి మీద నిన్ను నియమించియున్నాను.... నీ సెలవు లేక ఐగుప్తు దేశమందంతటను ఏ మనుష్యుడును తన చేతినైనను కాలినైనను ఎత్తకూడదు. మరియు ఫరో యోసేపునకు జప్నత్‌నేహా (లోక విమోచకుడు) అను పేరు పెట్టెను...." (ఆదికాండము; 41 : 40-45)

తల్ముద్ ప్రకారం, యూసుఫ్ (అ) సోదరులు ఈజిప్ట్ నుండి తిరిగి వెళ్ళి ఈజిప్ట్ పాలకు (యూసుఫ్)ని గురించి ప్రశంసిస్తూ తమ తండ్రితో ఇలా అంటారు:

"తన దేశం పౌరుల మీద అతని అధికారమే సర్వాధికమయింది. అతని ఆదేశం మేరకే వారు ప్రవేశించినా వెలుపలికి వచ్చినా. అతని మాట దేశం మొత్తాన అధికారం చెలాయిస్తుంది. ఏ వ్యవహారంలోనూ ఫిర్‌ఔన్ అనుజ్ఞ అవసరముండదు."

రెండవ ప్రశ్న, హజ్రత్ యూసుఫ్ ఈ అధికారాలు ఏ లక్ష్యంతో కోరి తీసుకున్నారు? అన్నది. ఆయన తన సేవలు అందజేసింది ఒక దైవ తిరస్కార ప్రధానమయిన పరిపాలనా వ్యవస్థను దాని తిరస్కార ప్రధానమయిన నియమాలు, శాసనాల ఆధారంగానే నడపడానికా? లేదా ప్రభుసత్తాను తన హస్తగతం చేసుకుని దేశ నాగరిక వ్యవస్థనూ, నైతిక రాజకీయ విధానాలను ఇస్లామ్ కనుగుణంగా మలచడానికా? ఈ ప్రశ్నకు ఉత్తమమయిన సమాధానం అల్లామా జమఖ్‌షరీ తన వ్యాఖ్యానం కష్షాఫ్‌లో ఇచ్చారు. ఆయన ఇలా వ్రాశారు: **"హజ్రత్ యూసుఫ్, "దేశ ఖజానాలను నాకు అప్పగించండి" అని అడిగిన దాని ఉద్దేశ్యం కేవలం ఒక్కటే. తద్వారా తనకు దైవాదేశాలను అమలు పరచడానికి, సత్య స్థాపనకు, న్యాయ విస్తృతికి అవకాశం దొరకాలన్నదీ, ప్రవక్తలు పంపబడే కార్యసిద్ధికి అవసరమయిన శక్తిని పొందాలన్నది మాత్రమే ఆయన ఉద్దేశ్యం. ఆయన రాజ్యాధికార వ్యామోహంతో, ప్రపంచ లాలసతో ఈ విధంగా కోరలేదు. మరే ఇతర వ్యక్తీ ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగలవాడు లేడన్న విషయం తెలిసే ఇలా కోరారు."**

వాస్తవానికి ఈ ప్రశ్న మరో ప్రశ్నకు కూడా తావిస్తుంది. అది దీనికన్నా ముఖ్యమయింది, మౌలికమయింది. హజ్రత్ యూసుఫ్ అసలు ప్రవక్తేనా కాదా? ఒకవేళ ఆయన ప్రవక్త అయితే ఖుర్‌ఆన్ ప్రకారం ప్రవక్త భావన ఎలాంటిది? ఇస్లామ్ సందేశకుడు స్వయంగా తిరస్కార వ్యవస్థను తిరస్కార సిద్ధాంతాల ఆధారంగా నడపడానికి తన సేవలను అందజేస్తాడా? అంతేకాదు ఈ ప్రశ్న ఇక్కడే ఆగదు. ఇంతకన్నా సున్నితమయిన, కఠినమయిన మరో ప్రశ్నకు దారితీస్తుంది. హజ్రత్ యూసుఫ్ (అ) నిజాయితీ గల, సత్యసంధుడయిన వ్యక్తేనా కాదా? ఆయన సత్యసంధుడయినవాడే, సత్యసంధుడయినందువల్లనే జైల్లో తన ప్రవక్తా స్థాయి సందేశాన్ని, 'చాలామంది ప్రభువులు మేలా లేక అందరి పైనా ఆధిపత్యంగల ఆ ఒక్క అల్లాహ్ మేలా?' అనే ప్రశ్నతో ప్రారంభిస్తాడు. ఈజిప్ట్ వాసులకు కూడా, 'మీరు కల్పించుకున్న అనేక దేవుళ్ళల్లో ఒకడు ఈజిప్ట్ రాజు కూడా ఉన్నాడు' అని మాటిమాటికీ విశదపరుస్తాడు. ఇంకా అతి స్పష్టంగా తన ధ్యేయంలో మౌలికమయిన విశ్వాసం, 'పరిపాలనాధికారం ఒకే

وَكَذٰلِكَ مَكَّنَّا لِيُوْسُفَ فِي الْاَرْضِ ۚ يَتَبَوَّاُ مِنْهَا حَيْثُ يَشَآءُ ۭ نُصِيْبُ بِرَحْمَتِنَا مَنْ نَّشَاۗءُ

وَلَا نُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ۝ وَلَاَجْرُ الْاٰخِرَةِ خَيْرٌ لِّلَّذِيْنَ اٰمَنُوْا وَكَانُوْا يَتَّقُوْنَ ۝ ع

56 – 57 ఈ విధంగా మేము ఆ భూభాగంలో యూసుఫ్‌కు అధికార సత్తా పొందే మార్గం సుగమం చేశాము. అందులో తనకు ఇష్టమయిన స్థలంలో చోటు కల్పించుకునే స్వేచ్ఛాధికారం అతనికి ఉండింది.[48] మేము కోరే వారిని మా కారుణ్యంతో సౌభాగ్యవంతులుగా చేస్తాము; సదాచార తత్పరులయిన వారి ప్రతిఫలం మా వద్ద వృధా పోదు; విశ్వసించిన వారికీ, దైవభక్తి పరాయణతతో కృషి చేసే వారికీ పరలోక ప్రతిఫలమే అత్యంత శుభకరమయినది.[49] (ع 7)

ఒక్కడయిన దైవానికి తప్ప మరెవరికీ చెల్లదు' అని ప్రకటిస్తాడు. అయితే స్వయంగా ఆ నిజాయితీగల సత్యసంధుడయిన వ్యక్తే క్రియాత్మకంగా ఆ ధ్యేయాన్ని పరీక్షపై నిగ్గుదేలవలసిన తరుణం ఆసన్నమయినప్పుడు ఈజిప్ట్ రాజు ఆధిపత్యంలో సాగుతున్న ప్రభుత్వ వ్యవస్థకు సేవకుడుగా, నిర్వాహకుడుగా, సంరక్షకుడుగా, వెన్నుదన్నుగా మారిపోతాడా? ఆ ప్రభుత్వ వ్యవస్థ ప్రాథమిక సిద్ధాంతం, "ప్రభుసత్తాక అధికారాలన్నీ దైవానికి కావు రాజుకే చెల్లుతా"యన్నది కాదా?

వాస్తవానికి ఈ వచనాల వ్యాఖ్యానంలో పతనకాలపు ముస్లిములు, ఒకనాడు యూదులకే ప్రత్యేకమయిన బుద్ధిని ప్రదర్శించారు. యూదులు నైతిక, బౌద్ధిక పతనానికి గురయినప్పుడు గత చరిత్రలో ఏ ఏ మహనీయుల జీవితాలు వారికి ఔన్నత్యాల నెక్కమని బోధించేవో వారినందరినీ వారు అవనతపరచి తమ స్థాయికి దిగజార్చారు – తాము అంతకన్నా అధమ స్థాయికి దిగజారినందుకు సాకులు సృష్టించుకోవడానికి. విచారకరమయిన విషయం ఏమిటంటే ఇదే విధంగా ముస్లిములు కూడా వ్యవహరించారు. వారు తిరస్కారుల ప్రభుత్వాలకు ఊడిగం చెయ్యవలసి ఉండింది. కాని అలా దిగజారుతున్నప్పుడు, ఇస్లామ్, దాని ధ్వజవాహకులయిన మహనీయుల ఔన్నత్యం చూసి వారికి లజ్జ కలిగింది. ఈ సిగ్గును దాచడానికి, తమ అంతరాత్మను మభ్యపుచ్చడానికి వారు తమతోపాటు ఈ మహోన్నత ప్రవక్తను సయితం తీసుకుని తిరస్కార సేవా పంకిలంలోకి తలదూర్చారు. నిజానికి ఆయన జీవితం వారికి మరో విధంగా బోధిస్తూ ఉంది. ఆయన ఆదర్శం ప్రకారం, ఒక దేశంలో కేవలం ఒక్కడంటే ఒక్కడే విశ్వాసి ఉన్నప్పుడు, అతను స్వచ్ఛమయిన ఇస్లామీయ నైతిక సంపద, విశ్వాస ప్రధానమయిన వివేచన, విజ్ఞతలు కలిగి ఉంటే అతను ఒంటరిగానే కేవలం తన నైతికశక్తి విజ్ఞతా బలాలతో ఇస్లామీయ విప్లవాన్ని తీసుకురాగలడు; అంతేకాదు ఒక విశ్వాసిలోని నైతికశక్తి, (అతను దాన్ని వినియోగించడం తెలిసినవాడయితే, వినియోగించే సంకల్పం కూడా ఉన్నవాడయితే) సేన, ఆయుధాలు, ఇతర వస్తు సామగ్రి ఏదీ లేకుండానూ దేశాలను జయించగలదు, రాజ్యాలను స్వాధీనపరచుకోగలదు.

48. అంటే ఇప్పుడు ఈజిప్ట్ భూభాగమంతా అతనిదే. అందులో ప్రతి స్థలాన్నీ తనదిగా అతను చెప్పగలడు. అతన్ని ఏ చోటనయినా నిరోధించగల వారు ఎవరూ లేరు. అంటే, ఆ దేశంలో హజ్రత్ యూసుఫ్‌కు ప్రాప్తమయిన సంపూర్ణ ఆధిపత్యానికి, సర్వతోముఖ అధికారానికి ఇది వివరణ అన్న మాట. ప్రాచీన వ్యాఖ్యాతలు సయితం ఈ ఆయత్‌ని ఈ విధంగానే వ్యాఖ్యానిస్తారు. కాగా ఇబ్ను జైద్ చెప్పినట్లు, అల్లామా ఇబ్ను జరీర్ తబ్రీ తన వ్యాఖ్యాన గ్రంథంలో దీనికి ఈ భావాన్ని వ్రాశారు:

"మేము యూసుఫ్‌ని ఈజిప్ట్‌లో ఉన్న సమస్త వస్తు సామగ్రికి అధిపతిగా చేశాము. ప్రపంచంలోని ఈ ప్రాంతంలో అతను ఎక్కడ, ఏది చేయదలచినా చేయగలిగేవాడు. ఆ భూభాగం అతనికి అప్పగించబడింది. కడకు అతను ఫిర్‌ఔన్‌ని తన చెప్పుచేతల్లో పెట్టుకుని తాను అతని కన్నా ఉన్నత స్థానాన్ని పొందాలని కోరుకుంటే అదీ చేయగలిగేవాడే." రెండవ భావం ఆ అల్లామాగారే ముజాహిద్ చెప్పినట్లు ఉటంకించారు. ముజాహిద్ వ్యాఖ్యాన కర్తలలో అగ్రగణ్యులయిన వారు. ఆయన అభిప్రాయంలో ఈజిప్ట్ రాజు హజ్రత్ యూసుఫ్ ద్వారా ఇస్లామ్ స్వీకరించాడు.

وَجَآءَ اِخْوَةُ يُوْسُفَ فَدَخَلُوْا عَلَيْهِ فَعَرَفَهُمْ وَهُمْ لَهٗ مُنْكِرُوْنَ ۝ وَلَمَّا جَهَّزَهُمْ
بِجَهَازِهِمْ قَالَ ائْتُوْنِيْ بِاَخٍ لَّكُمْ مِّنْ اَبِيْكُمْ ۚ اَلَا تَرَوْنَ اَنِّيْٓ اُوْفِي الْكَيْلَ وَاَنَا
خَيْرُ الْمُنْزِلِيْنَ ۝ فَاِنْ لَّمْ تَاْتُوْنِيْ بِهٖ فَلَا كَيْلَ لَكُمْ عِنْدِيْ وَلَا تَقْرَبُوْنِ ۝

58 - 62 యూసుఫ్ సోదరులు ఈజిప్ట్‌కు వచ్చారు, అతని సమక్షంలో హాజరయ్యారు.[50] అతను వారిని గుర్తుపట్టాడు, కాని వారు అతన్ని గుర్తించలేదు.[51] తరువాత అతను వారికి సరకు సిద్ధం చేయించి ఇచ్చినప్పుడు సాగనంపుతూ వారితో అన్నాడు, "మీ సవితి సోదరుని నా వద్దకు తీసుకురావాలి, మీరే గమనించారుగా నేనేవిధంగా కొలతలతో నింపి ఇస్తున్నానో, ఎలా ఉత్తమ రీతిలో అతిథి సత్కారం చేస్తున్నానో? మీరతన్ని తీసుకు రాకపోతే మీకు నా వద్ద ధాన్యం దొరికేది కల్ల, అసలు మీరు నా దరిదాపులకూ రావద్దు."[52]

49. ఇదొక హెచ్చరిక: ఎవరయినా సరే, ప్రాపంచిక ప్రభుత్వాన్ని, అధికారాలను తన సదాచరణకు, రుజువర్తనానికి నిజమయిన ప్రతిఫలంగా, వాస్తవ వాంఛనీయ ప్రతిఫలంగా భావించరాదు. దానికి భిన్నంగా అత్యుత్తమమయిన ప్రతిఫలం, విశ్వాసికి కావలసిన ప్రతిఫలం అల్లాహ్ పరలోకంలో ప్రసాదించేదే అని అతను తెలుసుకోవాలి.

50. ఇక్కడ ఏడెనిమిదేళ్ళ సంఘటనల్ని మధ్యలో వదిలేసి, బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్‌కు తరలి వచ్చి, హజ్రత్ యాకూబ్ (అ), తప్పి పోయిన తన కుమారుని ఆచూకి తెలుసుకున్నప్పటి తొలి రోజులతో వచనక్రమాన్ని కలపడం జరిగింది. మధ్యలో వదిలేసిన సంఘటనలు క్లుప్తంగా ఇవి: రాజు కన్న కలకు సంబంధించిన భవిష్య సమాచారం ప్రకారం హజ్రత్ యూసుఫ్ (అ) పరిపాలనలో మొదటి ఏడేళ్ళు ఈజిప్ట్‌లో అత్యంత సుభిక్షంగా గడిచాయి. ఈ కాలంలో ఆయన, రాజు కలకు అన్వయం చెప్పినప్పుడు తాను ఇచ్చిన సలహా ప్రకారం రానున్న కరవు కాలానికి గాను ముందు జాగ్రత్తలన్నీ తీసుకున్నారు. ఆ తరువాత కాటకం వచ్చిపడింది. ఒక్క ఈజిప్ట్‌లోనే కాదు, చుట్టు ప్రక్కలున్న దేశాలన్నీ ఆ కాటక ప్రభావానికి గురయ్యాయి. సిరియా, పాలస్తీనా, తూర్పు జోర్డాన్, ఉత్తర అరేబియా అంతటా వర్షాభావం వల్ల కరవు రాజ్యమేలింది. ఈ పరిస్థితుల్లో హజ్రత్ యూసుఫ్ (అ) చేపట్టిన వివేకవంతమయిన ఏర్పాట్ల వల్ల కరవు కాటేసినప్పటికీ కేవలం ఒక్క ఈజిప్ట్‌లో మాత్రమే ధాన్యం పుష్కలంగా ప్రాప్తమవుతోంది. అందువల్ల పొరుగు దేశాల ప్రజలు మార్గాంతరంలేక ధాన్యం కోసం ఈజిప్ట్ రావడం తప్పలేదు. ఆ సందర్భంలోనే హజ్రత్ యూసుఫ్ (అ) సోదరులు ధాన్యం కొనుగోలుకు పాలస్తీనా నుండి ఈజిప్ట్ వచ్చారు. బహుశా హజ్రత్ యూసుఫ్ (అ) చేసిన ఏర్పాట్ల నియమానుసారం విదేశాలకు ప్రత్యేక అనుమతి లేనిదే నిర్ణీత పరిమాణంలో తప్ప ఎక్కువ ధాన్యం ఎగుమతి అయ్యేదికాదు. ఈ కారణంగా యూసుఫ్ సోదరులు విదేశం నుండి వచ్చి ధాన్యం కొనాలని కోరినప్పుడు ప్రత్యేక అనుమతి పొందవలసి వచ్చింది. ఈ విధంగా వారు హజ్రత్ యూసుఫ్ (అ) సమక్షంలో హాజరు కావలసి వచ్చింది.

51. యూసుఫ్ సోదరులు ఆయన్ని గుర్తించకపోవడం ఊహాతీత మేమీ కాదు. ఆయన్ని వారు బావిలో పడవేసినప్పుడు ఆయన కేవలం పదిహేడేళ్ల కుర్రవాడు. ఇప్పుడు ఆయన వయసు దాదాపు 38 ఏళ్ళు. ఇంత సుదీర్ఘకాలం మనిషిని చాలా వరకు మార్చి వేస్తుంది. పైగా తాము బావిలో పడవేసిన తమ సోదరుడు నేడు ఈజిప్ట్‌కు తిరుగులేని అధిపతి కాగలడు అని వారు ఊహించనయినా లేరు.

52. కథన వివరాలు లేని సంక్షిప్తత కారణంగా ఇక్కడ అవగాహనా సంక్లిష్టత ఏర్పడవచ్చు. హజ్రత్ యూసుఫ్ (అ) తన వ్యక్తిత్వాన్ని వారికి వ్యక్తం చేయరాదని అనుకున్నప్పుడు వారి సవతి సోదరుని ప్రస్తావన ఎలా వచ్చి ఉంటుంది, అతన్ని

وَقَالَ لِفِتْيٰنِهِ اجْعَلُوْا بِضَاعَتَهُمْ فِيْ رِحَالِهِمْ لَعَلَّهُمْ يَعْرِفُوْنَهَآ اِذَا انْقَلَبُوْٓا اِلٰٓى
اَهْلِهِمْ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ۝ فَلَمَّا رَجَعُوْٓا اِلٰٓى اَبِيْهِمْ قَالُوْا يٰٓاَبَانَا مُنِعَ مِنَّا
الْكَيْلُ فَاَرْسِلْ مَعَنَآ اَخَانَا نَكْتَلْ وَاِنَّا لَهٗ لَحٰفِظُوْنَ ۝ قَالَ هَلْ اٰمَنُكُمْ عَلَيْهِ
اِلَّا كَمَآ اَمِنْتُكُمْ عَلٰٓى اَخِيْهِ مِنْ قَبْلُ ؕ فَاللّٰهُ خَيْرٌ حٰفِظًا ۪ وَّهُوَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ۝

వారు సమాధానంగా అన్నారు, "అతన్ని మా వెంట పంపించమని మా పితాశ్రీని ఒప్పించడానికి ప్రయత్నిస్తాము, మేమలా తప్పక చేయగలమని ఆశిస్తున్నాము." యూసుఫ్ తన సేవకులకు సంజ్ఞచేసి "వారు ధాన్యానికి బదులుగా ఇచ్చిన సొమ్మును కంటబడకుండా తిరిగి వారి సరకులోనే పెట్టివేయండి" అని పురమాయించాడు. యూసుఫ్ ఇలా చేయడానికి కారణం, ఇంటికి చేరిన తరువాత వారు తిరిగి అందిన తమ సొమ్మును గుర్తుపడతారు (లేదా ఈ దాతృగుణానికి కృతజ్ఞులవుతారు) తిరిగి మరలి రావడమూ సాధ్యమే అన్నది.

63 - 68 వారు తమ తండ్రి వద్దకు వెళ్ళినప్పుడు ఇలా అన్నారు, "పితాశ్రీ, ఇకపైన మాకు ధాన్యం ఇవ్వడానికి నిరాకరించారు, అందువల్ల మీరు మా సోదరుణ్ణి మా వెంట పంపించండి, అప్పుడే మేము ధాన్యం తీసుకురాగలము. అతని భద్రత మా పూచీ." వారి తండ్రి ఇలా బదులిచ్చాడు, "లోగడ ఇతని సోదరుని వ్యవహారంలో నమ్ముకున్నట్లే ఇతని విషయంలోనూ మిమ్మల్ని నమ్మేయమంటారా? అల్లాహ్ మాత్రమే పరమోత్తమ రక్షకుడు, ఆయన మాత్రమే అందరినీ మించిన దయామయుడు."

తీసుకురావడం కోసం అంతగా పట్టుపట్టడంలో గల అర్థ మేమిటీ? ఆ విధంగానయితే రహస్యం బట్టబయలయిపోయేది కాదా? కాస్త పరిశీలనగా చూస్తే విషయం తేటతెల్లమవుతుంది. అక్కడ ధాన్యం నియమిత పరిమితిలో మాత్రమే లభిస్తోంది. ప్రతి వ్యక్తి నిర్ణీత కోటా ప్రకారమే ధాన్యం తీసుకోగలడు. ధాన్యం కొనుగోలుకు వారు పది మంది సోదరులు వచ్చారు. కాని వారు తమ తండ్రి, పదకొండవ సోదరుని భాగం కూడా కోరి ఉంటారు. దాని మీదట హజ్రత్ యూసుఫ్ (అ) వారిని విచారించి, మీ నాన్న స్వయంగా రాకపోవడానికి ఆయన ముసలి వాడు, కంటి చూపు కోల్పోయిన వాడు కావడం సమంజస మయిన కారణం కావచ్చు. కాని మీ సోదరుడు రాకపోవడానికి కారణమేమిటీ? మీరు దొంగ పేరుతో అధిక ధాన్యం కొని అక్రమ వ్యాపారానికయితే పాల్పడటం లేదు కదా అని తన అనుమానాన్ని వ్యక్తం చేసి ఉంటారు. దానికి సమాధానంగా వారు తమ ఇంటి సమాచారం కొంత వివరించి ఉంటారు, అతను తమ సవతి సోదరుడని, కారణాంతరాల వల్ల తమ తండ్రి అతన్ని తమ వెంట పంపించడానికి వెనుకాడుతారని తెలిపి ఉంటారు. అప్పుడు హజ్రత్ యూసుఫ్, సరే, ప్రస్తుతానికి మేము మీ మాటను నమ్మి మీకు ధాన్యం పూర్తిగా ఇస్తున్నాము. కాని మళ్ళీ వచ్చేటప్పుడు మీరు అతన్ని తీసుకురాకపోతే మాత్రం మీపైని నమ్మకం పోతుంది. మీకు ఇక్కడి నుండి ధాన్యం అసలే దొరకదు అని హెచ్చరించి ఉంటారు. ఈ అధికారిక బెదరింపుతో పాటు ఆయన తన ఉపకార వైఖరి, అతిథి సత్కారం వంటి గుణాల వల్లనూ వారిని లోబరచుకుని ఉంటారు. ఎందుకంటే ఆయన మనస్సు సహజంగానే తన తమ్ముణ్ణి చూడాలని, ఇంటి సంగతులు తెలుసుకోవాలని తహతహలాడి ఉంటుంది. సాధారణంగా ఇదే జరిగి ఉంటుంది. కాస్త ఆలోచిస్తే ఇది ఇట్టే బోధపడుతుంది. దీన్నిబట్టి బైబిల్‌లో ఆదికాండం: 42, 43వ అధ్యాయాలలో అనేక కల్పనలతో అల్లిన అతిశయ గాధను నమ్మవలసిన అవసరం లేదని అనిపిస్తుంది.

وَ لَمَّا فَتَحُوْا مَتَاعَهُمْ وَجَدُوْا بِضَاعَتَهُمْ رُدَّتْ اِلَيْهِمْ ؕ قَالُوْا يٰۤاَبَانَا مَا نَبْغِيْ ؕ هٰذِهٖ
بِضَاعَتُنَا رُدَّتْ اِلَيْنَا ۚ وَنَمِيْرُ اَهْلَنَا وَ نَحْفَظُ اَخَانَا وَنَزْدَادُ كَيْلَ بَعِيْرٍ ؕ ذٰلِكَ كَيْلٌ
يَّسِيْرٌ ۝ قَالَ لَنْ اُرْسِلَهٗ مَعَكُمْ حَتّٰى تُؤْتُوْنِ مَوْثِقًا مِّنَ اللّٰهِ لَتَاْتُنَّنِيْ بِهٖۤ اِلَّاۤ اَنْ
يُّحَاطَ بِكُمْ ۚ فَلَمَّاۤ اٰتَوْهُ مَوْثِقَهُمْ قَالَ اللّٰهُ عَلٰى مَا نَقُوْلُ وَكِيْلٌ ۝ وَقَالَ يٰبَنِيَّ
لَا تَدْخُلُوْا مِنْۢ بَابٍ وَّاحِدٍ وَّادْخُلُوْا مِنْ اَبْوَابٍ مُّتَفَرِّقَةٍ ؕ وَمَاۤ اُغْنِيْ عَنْكُمْ
مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ ؕ اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ۝

ఆ తరువాత వారు తమ సరకు విప్పదీయగానే అందులో తమ సొమ్ము కూడా తిరిగి ఇచ్చివేసినట్లు గమనించారు. అది చూసి వారు ఆనందంతో అరిచారు, "పితాశ్రీ, మనకు ఇంకేం కావాలండీ; చూడండి, ఇదో మన సొమ్ము కూడా మనకు తిరిగి ఇచ్చివేశారు. అంతే, ఇక మేము వెడతాము, మా ఇంటిల్లిపాది కోసం సరకు తెచ్చుకుంటాము, మా సోదరుని కాపాడుకుంటాము కూడా; ఒంటె బరువు సరుకు అదనంగా కూడా తెచ్చుకుంటాము, ఇంత అధిక ధాన్యం సులువుగానే దొరుకుతుంది." వాళ్ళ తండ్రి చెప్పాడు, "నేను ఇతన్ని మటుకు మీ వెంట ఎంత మాత్రం పంపేది లేదు; మిమ్మల్ని ఎవరయినా చుట్టుముట్టిన సందర్భంలో తప్ప మళ్ళీ ఇతన్ని నా వద్దకు తప్పకుండా తీసుకువస్తామని మీరు దేవుని పేరు మీద ప్రమాణం చేసి నాకు మాట ఇవ్వనంతవరకు నేను పంపను." అయితే వారు తమ తమ ప్రమాణాలతో మాట ఇచ్చినప్పుడు అతను వారితో అన్నాడు, "చూడండి, మన ఈ ఒప్పందాన్ని అల్లాహ్ కనిపెడుతూనే ఉన్నాడు." ఇంకా ఇలా అన్నాడు, "నా బిడ్డలారా, ఈజిప్ట్ రాజధానిలోకి ఒకే నగర ద్వారం గుండా ప్రవేశించకండి, విభిన్న ద్వారాల గుండా వెళ్ళండి.[53] అయితే దైవ నిర్ణయం నుండి నేను మిమ్మల్ని రక్షించలేను, అసలు ఆదేశం ఆయనదే తప్ప మరెవరిదీ సాగదు, ఆయన్నే నేను నమ్ముకున్నాను, మరెవరు భరోసా ఉంచినా ఆయన మీదనే ఉంచాలి."

53. దీన్నిబట్టి, యూసుఫ్ తరువాత ఆయన సోదరుని పంపేటప్పుడు హజ్రత్ యాకూబ్ (అ) హృదయం ఎలా తల్లడిల్లి ఉంటుందో ఊహించుకోవచ్చు. దైవం మీద నమ్మకంతో సహన స్థయిర్యాలు కలిగి ఉండటంలో ఆయన స్థానం ఎంతో ఉన్నత మయింది. అయినప్పటికీ ఆయనా మానవుడే. రకరకాల భయాలు మనసులో మెదలి ఉంటాయి. ఈ కొడుకు ముఖం కూడా చూడనోచుకుంటానో లేదో అనే తలంపు మాటిమాటికీ మదిని తొలచివేస్తూ ఉంటే వణికిపోయి ఉంటారు. అందువల్ల వీలయినంత మేరకు తన వంతు జాగ్రత్తల్లో ఎలాంటి లోపం రానివ్వకుండా ఉండాలని ఆయన ఆలోచించి ఉంటారు.

సోదరులందరూ ఈజిప్ట్‌లో ఒకే ద్వారంగుండా ప్రవేశించవద్దనే సలహా ముందు జాగ్రత్తగా అగుపిస్తోంది. ఆనాడు ప్రబలి ఉన్న రాజకీయ పరిస్థితుల్ని ఊహించుకుంటే ఈ సలహా ప్రాముఖ్యం బోధపడుతుంది. వీరు ఈజిప్ట్ సరిహద్దులకు ఆవల తెగలు

وَلَمَّا دَخَلُوْا مِنْ حَيْثُ اَمَرَهُمْ اَبُوْهُمْ ؕ مَا كَانَ يُغْنِىْ عَنْهُمْ مِّنَ اللّٰهِ
مِنْ شَىْءٍ اِلَّا حَاجَةً فِىْ نَفْسِ يَعْقُوْبَ قَضٰىهَا ؕ وَاِنَّهٗ لَذُوْ عِلْمٍ لِّمَا
عَلَّمْنٰهُ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿٦٨﴾ وَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰٓى
اِلَيْهِ اَخَاهُ قَالَ اِنِّىْٓ اَنَا اَخُوْكَ فَلَا تَبْتَئِسْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٦٩﴾

ع ١١ ٢

మరి జరిగింది కూడా అదే, వారు తమ తండ్రి నిర్దేశన మేరకు నగరంలోకి (విభిన్న ద్వారాల గుండా) ప్రవేశించినప్పుడు అతని ఈ ముందస్తు జాగ్రత్త అల్లాహ్ నిర్ణయం సమక్షంలో ఏమీ ఉపయోగపడలేదు. కేవలం యాకూబ్ తన మనస్సులో ఉన్న ఒక శంకలాంటి దాన్ని తొలిగించుకునేందుకు తన వంతు ఉపాయం ఏదో చేసుకున్నాడు. నిస్సందేహంగా అతడు మేము ప్రసాదించిన బోధనల వల్ల జ్ఞాన సంపన్నుడయిన వాడే, కాని చాలా మంది అసలు యదార్థం ఏమిటో ఎరుగరు.[54] (8)

69 వీరు యూసుఫ్ దర్బారులోకి వెళ్ళినప్పుడు అతడు తన (స్వంత) సోదరుణ్ణి తన వద్దకు వేరుగా పిలిపించుకున్నాడు, అతనికి చెప్పివేశాడు, "నేను నీ (తప్పిపోయిన) ఆ అన్నను. ఇకపై నీవు వీరు వ్యవహరించే తీరు పట్ల బాధపడకు."[55]

నివసించే స్వతంత్ర ప్రాంతాలకు చెందినవారు. భారత ఉప ఖండాన్ని పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వం సరిహద్దు ప్రాంతాల స్వతంత్ర ప్రజల్ని అనుమానపు దృక్కులతో చూసినట్లే ఈజిప్ట్ పాలకులు సయితం ఈ ప్రాంతాల వారిని అనుమానపు దృక్కులతో చూడటం సహజం. కరవు కాలంలో వీరంతా ఒకే ముఠాగా అక్కడికి ప్రవేశిస్తే దోపిడికి వచ్చినవారుగా వారిని అనుమానించవచ్చు అన్న సంశయం హజ్రత్ యాకూబ్‌కు కలిగి ఉంటుంది. ముందు ఆయత్‌లో హజ్రత్ యాకూబ్ (అ), "మిమ్మల్ని ఎవరయినా చుట్టుముట్టిన సందర్భంలో తప్ప" అని పలకడమే సంకేతమిస్తుంది, ఈ సలహా రాజకీయ కారణాల వల్ల ఇచ్చిందని.

54. దీని భావమేమిటంటే, కార్యసిద్ధికి ఏదయినా ఉపాయం చేయడం, దైవం మీద నమ్మకముంచడం, రెంటిమధ్య కావలసిన సరయిన సంతులనం పైన హజ్రత్ యాకూబ్ (అ) పలికిన మాటల్లో కానవస్తుంది. అది వాస్తవానికి, అల్లాహ్ అనుగ్రహం వల్ల ఆయనకు లభించిన యదార్థజ్ఞానం మహిమే. ఒకవైపున ఆయన అవసరమయిన సాధనా సంపత్తిగల ప్రపంచంలోని నియమాల ప్రకారం, బుద్ధి, ఆలోచన, అనుభవాల కనుగుణంగా అనుసరించవలయిన సకల చర్యలు గైకొంటారు. కొడుకులు చేసిన తొలి అపరాధం వారికి గుర్తుచేసి దండన, హెచ్చరికలు చేస్తారు. అలా వారు తిరిగి అలాంటి అపరాధం చేసేందుకు సాహసించకుండా వారిచేత దైవం పేరిట తమ సవితి తమ్ముణ్ణి రక్షిస్తామని వాగ్దానం కూడా చేయించుకుంటారు. దీనితోపాటు సమకాలీన రాజకీయ పరిస్థితులను బట్టి అవసరమయిన జాగ్రత్తలు కూడా గైకొనే ఆదేశమిస్తారు. ఈ విధంగా వారిని చుట్టుముట్టడానికి బాహ్యకారణం కాగల ఏ అంశమూ మిగులకుండా తనవంతుగా జాగ్రత్తపడతారు. కాని మరో వైపు ఆయన దృష్టిలో అనుక్షణం ఒక విషయం మెదులుతూ ఉంది, దీన్ని ఆయన మాటిమాటికీ వ్యక్తం చేస్తూ ఉంటారు కూడా – అది, ఏ మానవ చర్య అయినా సరే దేవుని అభీష్టాన్ని నెరవేరకుండా ఆపజాలదు, నిజమయిన రక్షణ దైవమిచ్చే రక్షణే, తమ ఉపాయాలపైన కాక దేవుని అనుగ్రహంపైన నమ్మకం కలిగి ఉండాలి. ఈ సంతులనాన్ని తన మాటలలో, చేతలలో పాటించగలగడం యదార్థజ్ఞానమున్న వ్యక్తికే సాధ్యమవుతుంది.

فَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِي رَحْلِ أَخِيهِ ثُمَّ أَذَّنَ
مُؤَذِّنٌ أَيَّتُهَا الْعِيرُ إِنَّكُمْ لَسَارِقُونَ ﴿٧٠﴾ قَالُوا وَأَقْبَلُوا عَلَيْهِم مَّاذَا تَفْقِدُونَ ﴿٧١﴾

70 – 76 యూసుఫ్ ఆ సోదరుల సరకు కట్టిస్తూ ఉన్నప్పుడు తన సోదరుని సరకులో తన గిన్నె ఒకటి పెట్టించాడు.[56] అప్పుడు ఒక చాటింపు చేసేవాడు ఎలుగెత్తి చాటాడు, "బిడారు జనులారా, మీరు ఖచ్చితంగా దొంగలు."[57] వారు వెనుదిరిగి, "మీ వస్తువు ఏమయినా పోయిందా?" అని అడిగారు.

ప్రపంచంలోని బాహ్యజీవితంలో దైవం నియమించిన ప్రకృతి నియమాలు మానవుణ్ణి ఎలాంటి కృషి, ఏ ఆచరణ చేయమని కోరుతాయో అన్న విషయం కూడా తెలిసినవాడయి ఉండాలి. దీనితోపాటు ఈ బాహ్యరూపం వెనక దాగి ఉన్న అసలు వాస్తవికత ఏమిటో, దాని ఆధారంగా నిజమయిన క్రియాశీలశక్తి ఏదో తెలిసినవాడయి, అది క్రియాశీలమయి ఉండగా మనిషి తన కృషి, ఆచరణల మీద నమ్మకముంచడం ఎంత నిరాధార మయిన విషయమో కూడా ఎరిగిన వాడయి ఉండాలి. ఈ విషయమే చాలా మందికి తెలియదు. బాహ్య విషయ ప్రాబల్యం ఎవరి మనస్సులను ఆక్రమించుకుంటుందో వారు దైవం మీద భారం మోపడానికి బదులు తమ ఉపాయాలే సర్వస్వంగా భావిస్తారు. మరెవరి మనస్సయితే ఆత్మ పరిశీలన (అంతర్ముఖత)లో మునిగిపోతుందో వారు ఉపాయాలను పూర్తిగా అలక్ష్యం చేసి దైవం పైన ఉత్తుత్తి భారం మోపి నిష్క్రియా పరత్వంతో జీవన శకటాన్ని నడపాలని కోరుకుంటారు.

55. ఈ ఒక్క వాక్యంలో, దాదాపు ఇరువయి రెండేళ్ళ తరువాత కలసిన ఇద్దరు సోదరుల మధ్య జరిగిన గాధను సంక్షిప్తీకరించడం జరిగింది. తాను ఏ ఏ పరిస్థితుల్ని ఎదుర్కొంటూ ఈ ఉన్నత స్థానానికి చేరుకున్నాడో హజ్రత్ యూసుఫ్ వివరించి ఉంటారు. ఆయన లేనపుడు తమ సవితి సోదరులు తనపట్ల ఎన్నెన్ని ఆగడాలు చేశారో బిన్ యమీన్ తెలిపి ఉంటారు. తరువాత హజ్రత్ యూసుఫ్, నీవు ఇప్పుడు నా వద్దనే ఉంటావు ఈ దుర్మార్గుల చేతుల్లోకి నిన్ను మళ్ళీ వదలను అంటూ ఓదార్చి ఉంటారు. బిన్ యమీన్‌ని ఈజిప్ట్‌లో ఆపుకోవడానికి ప్రయోగించే ఉపాయమేమిటో కూడా ఈ సందర్భంలో ఇద్దరు సోదరుల మధ్య నిర్ణయమయి ఉంటుంది. ఈ ఉపాయం వల్ల హజ్రత్ యూసుఫ్ (అ) ఔచితీ విజ్ఞతల రీత్యా తనను గురించి ఇంకా గోప్యంగా ఉంచాలనుకుంటున్న విషయమూ సాధ్యమవుతుందని భావించి ఉంటారు.

56. కొలమానం అలా పెట్టించే చర్య బహుశా హజ్రత్ యూసుఫ్ తన సోదరుని ఆమోదంతో, అతనికి తెలిపి మరీ చేసి ఉంటారు. వెనుకటి ఆయత్ కూడా దాన్నే సూచిస్తోంది. హజ్రత్ యూసుఫ్ బహుకాలంగా దూరమయిన తన తమ్ముణ్ణి దుర్మార్గులయిన సవితి సోదరుల బారి నుండి కాపాడాలని అనుకుని ఉంటారు. తమ్ముడు కూడా ఆ దుర్మార్గుల వెంట తిరిగి వెళ్ళరాదని అనుకుని ఉంటాడు. కాని బాహాటంగా ఆయన అతన్ని ఆపుకోవడం, అతను ఆగిపోవడం, హజ్రత్ యూసుఫ్ (అ) తన వ్యక్తిత్వాన్ని బయటపెట్టినిదే సాధ్యమయ్యే విషయం కాదు. ఈ దశలో అలా బయటపడటం సబబు కాదు. అందువల్ల ఇద్దరు అన్నదమ్ముల మధ్య అతన్ని ఆపడానికి ఉపాయంగా ఈ పద్ధతిని అవలంబించాలని సలహా జరిగి ఉంటుంది. దీనివల్ల కాస్సేపటికి తమ్మునికి అవమానం జరిగినా, దొంగతనం నేరం మోపబడినా తరువాత ఈ మచ్చను కడిగివెయ్యడం సులువే – ఇద్దరు సోదరులు అసలు విషయాన్ని అందరికీ తెలియజేసినప్పుడు అంతా తేటతెల్ల మయిపోతుంది.

57. ఈ ఆయత్‌లోనూ దీని తరువాతి ఆయత్‌లోనూ ఏ విధమయిన సూచన కానరావడంలేదు; హజ్రత్ యూసుఫ్ తన నౌకరులతో ఈ రహస్యాన్ని పంచుకున్నారనేందుకు, బిడారు వారి మీద తప్పుడు ఆరోపణ చేయవలసిందని వారికి నేర్పారనేందుకూ ఏ ఆధారం లేదు. అది జరిగిన విధానం అతిసాధారణ మయిందిగా అగుపిస్తోంది. కొలమానం పాత్ర ఎవరికీ కానరాకుండా గప్‌చిప్‌గా పెట్టేసి ఉంటారు. తరువాత ప్రభుత్వోద్యోగులు, అది కానరాకపోయేసరికి ఏది ఏమయినా ఇక్కడున్న ఈ బిడారు వారిలోనే ఎవరో దీన్ని తస్కరించి ఉంటారని ఊహించి ఉంటారు.

قَالُوْا نَفْقِدُ صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَآءَ بِهٖ حِمْلُ بَعِيْرٍ وَّاَنَا بِهٖ زَعِيْمٌ ﴿٧٢﴾ قَالُوْا تَاللّٰهِ لَقَدْ
عَلِمْتُمْ مَّا جِئْنَا لِنُفْسِدَ فِي الْاَرْضِ وَمَا كُنَّا سٰرِقِيْنَ ﴿٧٣﴾ قَالُوْا فَمَا جَزَآؤُهٗٓ اِنْ
كُنْتُمْ كٰذِبِيْنَ ﴿٧٤﴾ قَالُوْا جَزَآؤُهٗ مَنْ وُّجِدَ فِيْ رَحْلِهٖ فَهُوَ جَزَآؤُهٗ ؕ كَذٰلِكَ
نَجْزِي الظّٰلِمِيْنَ ﴿٧٥﴾ فَبَدَاَ بِاَوْعِيَتِهِمْ قَبْلَ وِعَآءِ اَخِيْهِ ثُمَّ اسْتَخْرَجَهَا مِنْ
وِّعَآءِ اَخِيْهِ ؕ كَذٰلِكَ كِدْنَا لِيُوْسُفَ ؕ مَا كَانَ لِيَاْخُذَ اَخَاهُ فِيْ دِيْنِ الْمَلِكِ
اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ ؕ نَرْفَعُ دَرَجٰتٍ مَّنْ نَّشَآءُ ؕ وَفَوْقَ كُلِّ ذِيْ عِلْمٍ عَلِيْمٌ ﴿٧٦﴾

దానికి రాజోద్యోగులు, "మా రాజ కొలమానం ఒకటి కానరావడం లేదు" అన్నారు. (వాళ్ళ పెద్ద అధికారి ప్రకటించాడు) "దాన్ని తెచ్చి ఇచ్చిన వారికి ఒంటె బరువు సరకు బహుమానంగా ఇస్తాము, అది నా బాధ్యత." ఆ సోదరులు ఇలా వేడుకున్నారు, "దేవుని మీద ఒట్టు, మీకు బాగా తెలుసు, మేము ఈ దేశంలో కల్లోలం సృష్టించడానికి రాలేదు; మేము దొంగతనాలు చేసేవారము కాము." దానికి వారు అడిగారు, "సరే ఒకవేళ మీ మాట అబద్ధమయితే దొంగకు ఏ శిక్ష విధించాలి?" వారు బదులుగా ఇలా అన్నారు, "దానికి శిక్షా? ఎవరి సరకులో నుంచి ఆ వస్తువు బయటపడుతుందో, శిక్షగా అతన్నే పట్టి ఉంచుకోవాలి; మా చట్టం ప్రకారం ఇలాంటి దుర్మార్గులకు మేము ఈ విధంగానే శిక్షిస్తాము."[58] అప్పుడు యూసుఫ్ తన సోదరుని కన్నా ముందు, వాళ్ల బస్తాలను వెదికించనారంభించాడు, తరువాత తన సోదరుని బస్తాలోనుంచి పోయిన వస్తువు వెలికితీయించాడు – ఈ విధంగా మేము యూసుఫ్‌కు మా ఉపాయం ద్వారా సహకరించాము.[59] రాజ ధర్మం (అంటే ఈజిప్ట్ రాజశాసనం) ప్రకారం తన సోదరుని పట్టుకోవడం అతనికి తగని పని – దైవమే అలా తలచి ఉంటే అది వేరే విషయం.[60] మేము కోరుకున్న వారి గరిమను ఉన్నతం చేసి వేస్తాము, జ్ఞానం కలవారందరిపైనా అత్యధిక జ్ఞానం గలవాడు ఒకడున్నాడు.

58. ఈ సోదరులు ఇబ్రాహీమ్ వంశస్థులని గుర్తుంచుకోవాలి. అందువల్ల వారు దొంగతనం విషయంలో తెలిపిన చట్టం ఇబ్రాహీమ్ (అ) షరీఅత్‌లోని చట్టం. అంటే దొంగతనం చేసిన వాడు, ఎవరి సొమ్మును దొంగలించాడో అతనికి బానిసయి పోవాలి.

59. ఇక్కడ ఒక విషయం ఆలోచించవలసి ఉంది. ఈ సంఘటనా క్రమం మొత్తాన హజ్రత్ యూసుఫ్‌ని సమర్థిస్తూ దైవం అందజేసిన ఉపాయమేమిటీ? పాత్ర పెట్టే ఉపాయ మయితే స్వయాన మహనీయ యూసుఫ్(అ) ఆలోచనే. తస్కరిం చిన అనుమానంతో ప్రభుత్వోద్యోగులు బిడారువారిని ఆపి ఉంచడం కూడా సర్వసాధారణంగా ప్రభుత్వోద్యోగులు అందరూ చేసే పనే. మరి (ఇక్కడ ప్రస్తావించిన) ఆ ప్రత్యేక దైవిక ఉపాయ మేది? పై ఆయత్‌లలో వెదికితే దీనికి తగినట్టు కనిపించేది ఒక్కటే. ప్రభుత్వోద్యోగులు నియమానికి విరుద్ధంగా అనుమానిత లయిన నిందితులనే దొంగతనానికి శిక్షనడగటం, దానికి హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) షరీఅత్ ప్రకారం దొంగకు విధించే శిక్షను వారు చెప్పడం. దీనివల్ల రెండు ప్రయోజనాలు ఒనగూడాయి. ఒకటి, హజ్రత్ యూసుఫ్‌కు ఇబ్రాహీమ్ (అ) షరీఅత్‌ని

అమలుపరిచే అవకాశం దొరికింది. రెండు, తమ్ముణ్ణి లాకప్‌కు పంపే బదులు అతన్ని తన వద్దనే ఉంచుకోగలగడమూ సాధ్య మయింది.

60. అంటే, మహనీయ యూసుఫ్ ఒక ప్రవక్త అయినందున, తన వ్యక్తిగత విషయంలో ఈజిప్ట్ రాచరిక చట్టాన్ని అమలుపరచడం, ఆయన హోదాకు స్థాయికి తగినది కాదు. తన తమ్ముణ్ణి ఆపడానికి ఆయన అవలంబించిన ఉపాయం వల్ల తమ్ముణ్ణయితే ఆపడం సాధ్యమేకాని శిక్ష విషయంలో ఈజిప్ట్ రాజ్య శిక్షాస్మృతిని అమలుపరచవలసి వచ్చేది. ఆయన ఉపాయంలో ఈ లోపం ఉండింది. అయితే ఇస్లామేతర శాసనాల స్థానే ఇస్లామీయ శాసనాంగాన్ని అమలుపరచడానికి పరిపాలనాధికారాలు హస్తగతం చేసుకున్న ప్రవక్త స్థాయికి మాత్రం ఇది ఎంతయినా సముచితమయిన విషయం కాదు. దైవం అనుకున్నట్లయితే తన ప్రవక్త చేత ఈ తప్పు జరిగేలా వదలివేసేవాడే కాని ఆయన దీన్ని ఇష్టపడలేదు. ప్రవక్తకు ఆ మచ్చ ఆపాదించడం ఆయనకు నచ్చలేదు. అందువల్ల ఆయన ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని, తన ఉపాయంతో, దొంగతనానికి శిక్ష ఏమిటో యూసుఫ్ సోదరుల్ని యాదృచ్ఛికంగా అడిగేలా మార్గం కల్పించాడు. వారు దానికి ఇబ్రాహీమ్ (అ) శాసనాంగం ప్రకారం చట్టం తెలిపారు. ఈ విషయం సందర్భానుసారంగా కూడా సరిపోయింది. యూసుఫ్ సోదరులు ఈజిప్ట్ పౌరులు కారు. స్వతంత్ర ప్రాంతం నుండి వచ్చినవారు. అందువల్ల వారు తమ చట్టం ప్రకారం, తమ మనిషిని, అతను ఎవరి సొమ్మును తస్కరించాడో అతనికి బానిసగా అప్పగించడానికి సంసిద్ధులయ్యారు. అలా ఈజిప్ట్ శిక్షాస్మృతిని అమలుపరిచే అవసరమే కలగలేదు. ఈ విషయాన్నే పరమ ప్రభువు అల్లాహ్ తరువాతి రెండు ఆయత్‌లలో తన ఉపకారంగా, తన జ్ఞాన విశిష్టతగా పేర్కొన్నాడు. ఒక దాసుడు తన మానవీయ బలహీనత కారణంగా స్వయంగా ఏదయినా తప్పుకు గురయినప్పుడు అల్లాహ్ అతన్ని రక్షించే ఏర్పాటు తన అగోచర శక్తి ద్వారా చేస్తే ఆ మనిషికి అంతకన్నా ఉన్నత స్థాయి మరేది కాగలదు? ఇలాంటి ఉన్నత స్థాయి అందరికీ ప్రాప్తం కాదు, కేవలం తమ కృషి, ఆచరణల ద్వారా, పెద్ద పెద్ద పరీక్షల్లో తాము (ముహ్సిన్) సదాచార సంపన్నులమన్న విషయాన్ని నిరూపించుకున్న వారికే దక్కుతుంది. హజ్రత్ యూసుఫ్ జ్ఞానసంపన్నులే అయినప్పటికీ, స్వయాన ఎంతో విజ్ఞతతో వ్యవహరించే వారే అయినప్పటికీ, ఈ సందర్భంలో ఆయన జ్ఞానంలో ఒక కొరత ఉండిపోయింది. సమస్త జ్ఞానులకన్నా అధికుడయిన స్వామి ఆ కొరతను తీర్చాడు.

ఇక్కడ కొన్ని విషయాలు వివరాలను కోరుతాయి. మేము వాటిని గురించి క్లుప్తంగా చర్చిస్తాము:

1) సర్వసాధారణంగా ఈ ఆయత్‌ని "యూసుఫ్, రాచరిక చట్టం రీత్యా తన సోదరుణ్ణి నిర్బంధించలేకపోయేవాడు" అని అనువదిస్తారు. అంటే **'మా కాన లియాఖుజ్'** అనే పదాలకు అనువాదకులు, వ్యాఖ్యాతలు అశక్తత అనే భావం కట్టబెడతారు. అపసవ్యత లేదా అనుచితం అనే అర్థంలో కాదు. మొదటగా ఈ అనువాదం, వ్యాఖ్యానం అరబీ నుడికారం, ఖుర్‌ఆన్ ప్రయోగాలను బట్టి సరయినది కాదు. ఎందుకంటే అరబీలో సాధారణంగా 'మాకానలహూ' అంటే అపసవ్యమయినది, అక్రమమయినది, అసంబద్ధమయినది అని అర్థం వస్తుంది. ఖుర్‌ఆన్‌లోనూ ఇదే అర్థంలో ప్రయోగమయింది. ఉదాహరణకు

1. مَا كَانَ لِلّٰهِ اَنْ يَّتَّخِذَ مِنْ وَّلَدٍ ఎవరినయినా తన కుమారునిగా చేసుకోవడం అల్లాహ్‌కు తగని పని. (మర్యమ్ : 35)

2. مَا كَانَ لَنَآ اَنْ نُّشْرِكَ بِاللّٰهِ مِنْ شَيْءٍ అల్లాహ్‌తో పాటు మరెవరినయినా సహవర్తులుగా ఎంచటం మాకు తగదు. (యూసుఫ్ : 38)

3. مَا كَانَ اللّٰهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ మీకు అగోచర విషయాలను గురించి తెలుపడం అల్లాహ్ విధానం కాదు. (ఆలి ఇమ్రాన్ : 179)

4. مَا كَانَ لِيُضِيْعَ اِيْمَانَكُمْ అల్లాహ్, మీ ఈ విశ్వాసాన్ని ఎంతమాత్రం వ్యర్థపరచడు. (బకర : 143)

5. فَمَا كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ పోతే, వారి ఎడల అన్యాయం చెయ్యడం అల్లాహ్‌కు తగని పని. (తౌబా : 70)

6. مَا كَانَ اللّٰهُ لِيَذَرَ الْمُؤْمِنِيْنَ عَلٰى مَآ اَنْتُمْ عَلَيْهِ నేడు మీరున్న స్థితిలో అల్లాహ్ విశ్వాసుల్ని ఎంతమాత్రం వదలిపెట్టడు. (ఆలి ఇమ్రాన్ : 179)

7. مَا كَانَ لِمُؤْمِنٍ اَنْ يَّقْتُلَ مُؤْمِنًا ఒక విశ్వాసి మరో విశ్వాసిని చంపడం అతనికి తగని పని. (అన్ నిసా : 92).

రెండవది, సాధారణంగా అనువాదకులు, వ్యాఖ్యాతలు చెప్పే అర్థాన్ని గ్రహిస్తే విషయం అసలే భావహీనమయిపోతుంది. ఏదిఏమయినా రాజ్యచట్టం ప్రకారం దొంగను పట్టుకోలేకపోవ డానికి ఏదయినా కారణం ఉంటుందా? ప్రపంచంలో దొంగను పట్టుకునే అనుమతినివ్వని చట్టం గల ప్రభుత్వం ఏదయినా, ఎక్కడయినా ఉంటుందా?

2) అల్లాహ్, రాజ్య చట్టానికి **'దీనుల్ మలిక్'** అనే పదాన్ని ప్రయోగించాడు. దీనిద్వారా **'మాకానలియా'ఖుజ్'** కు అర్థమేమిటో సంజ్ఞా మాత్రంగా తెలిపాడు. దైవ సందేశహరుడు ప్రపంచంలో 'దైవధర్మం' అమలుపరచడానికే కాని 'రాజ్యధర్మం' అమలుపరచడానికి ప్రభవించలేదన్నది సుస్పష్టం. ఒకవేళ పరిస్థితుల ప్రాబల్యం వల్ల తన పరిపాలనలో అప్పటి వరకు ఇంకా 'రాజ్యధర్మం' స్థానంలో 'దైవధర్మం' పూర్తిగా అమలులోకి రాలేకపోతే అది వేరే విషయం, అయినప్పటికీ ప్రవక్త తన వ్యక్తిగత విషయంలోనూ రాజ్యధర్మాన్ని అవలంబించడం సముచితం కాదు కదా. అందువల్ల తేలిందేమంటే, మహనీయ యూసుఫ్, రాజ్యధర్మం ప్రకారం తన సోదరుణ్ణి నిర్బంధిం చకపోవడం, రాజ్యధర్మం ప్రకారం అలా చేసే అవకాశం లేకపోవడం వల్ల కాదు, దానికి కారణం, ఒక ప్రవక్తగా తన వ్యక్తిగత స్థాయిలో దైవ ధర్మాన్ని మాత్రమే అనుసరించడం ఆయన విధి కావడం; ఇంకా రాజ్య ధర్మాన్ని అవలంబించడం ఆయనకు ఏ మాత్రం తగని విషయం కావడం.

3) దేశ చట్టం (Law of the Land) అనే భావంలో 'దీన్' (ధర్మం) అనే పదం ప్రయోగించి అల్లాహ్ 'ధర్మం'లోని విస్తృతిని పూర్తిగా విశదపరిచాడు. దీనిద్వారా కొందరు తెలిపే సంకుచితమయిన ధర్మభావన సమూలంగా తుడిచిపెట్టుకు పోతుంది. వారి ప్రకారం, దైవ ప్రవక్తల సందేశం, కేవలం సాధారణ మత భావంలో, ఒకే దేవుని పూజ చేయించడం, కొన్ని మతాచారాలను, నమ్మకాలను పాటింపజేయడం వరకే పరిమితం. మానవ నాగరిక, రాజకీయ, ఆర్థిక, న్యాయ, చట్టపర మయిన విషయాలతో, ఇంకా ఇతర ప్రాపంచిక వ్యవహారాలతో ధర్మానికి ఎలాంటి సంబంధం లేదని వారు భావిస్తారు. ఏదయినా సంబంధమున్నా ఈ విషయాల్లో ధర్మనిర్దేశాలు కేవలం ఐచ్ఛికంగా పాటించే సిఫారసుల వంటివి, వాటిని అమలు జరిపితే మంచిది, కాని అలా అమలు జరపకపోయినా, మానవుడు నిర్మించుకున్న నియమాలను నిబంధనలను అవలంబించినా తప్పులేదు అన్నది వారి భావన. ఇది ఆసాంతం దారి తప్పిన ధర్మభావన. దీన్ని చాలా కాలంగా ముస్లిములో ప్రచారం చెయ్యడం జరుగుతోంది. ముస్లిములు ఇస్లామీయ జీవన వ్యవస్థ సంస్థాపనా కృషి పట్ల ఏమరుపాటుకు గురవడానికి మూలకారణం చాలా వరకు ఇదే. దీని కారణంగానే ముస్లిములు తిరస్కారం, అజ్ఞాన ప్రధానమయిన జీవన వ్యవస్థ పట్ల రాజీపడిపోయారు. అంతేకాక, దీన్ని ఒక ప్రవక్త సంప్రదాయంగా భావించి అటువంటి ఇస్లామేతర వ్యవస్థలో దాని పనిముట్లుగా, ఆ యంత్రాంగంలో భాగంగా మారి, దాన్ని నడపడానికీ సన్నద్ధులయ్యారు. ఇటువంటి ధార్మిక భావన ఈ ఆయత్ దృష్ట్యా పూర్తిగా తప్పు అని నిర్ధారితమవుతుంది. ఇక్కడ అల్లాహ్ స్పష్టంగా తెలుపుతున్నాడు: ఏ విధంగా నమాజ్, రోజా, హజ్జ్ ధర్మంగా పరిగణించబడుతున్నాయో, అదే విధంగా సామాజిక వ్యవస్థను, దేశ పరిపాలనను నడిపే చట్టం కూడా ధర్మంలో అంతర్భాగమే. అందువల్ల "అల్లాహ్ దృష్టిలో ధర్మం కేవలం ఇస్లామ్ ఒక్కటే" (ఆలి ఇమ్రాన్ : 19) ఇంకా "ఈ విధేయత (ఇస్లామ్) వినా మరో విధానాన్ని ఎవరయినా అవలంబించగోరితే అతని ఆ విధానాన్ని ఎంతమాత్రం ఆమోదించడం జరగదు." (ఆలి ఇమ్రాన్ : 85) తదితర ఆయత్‌లలో ధర్మావలంబనకు ఇచ్చిన ఆదేశంలోని దాని ఉద్దేశం, కేవలం నమాజ్, రోజా వరకు మాత్రమే ముగియదు, ఇస్లామ్ ప్రతిపాదించే సామూహిక వ్యవస్థ కూడా ఇందులో ఉంది. దీన్ని కాదని మరే వ్యవస్థను అనుసరించడమయినా దైవం దృష్టిలో ఎంతమాత్రం ఆమోదం పొందజాలదు.

4) ఒక ప్రశ్న తలెత్తవచ్చు; అప్పటి వరకు ఈజిప్ట్‌లో 'దీనుల్ మలిక్' (రాజ్యధర్మం) ఒక్కటే అమలులో ఉండేదని నిరూపిత మవుతుంది. ముందు నిరూపితమయినట్లు అప్పుడు ఆ రాజ్య ప్రధాన పరిపాలనాధికారి మహనీయ యూసుఫ్ (అ). దీన్నిబట్టి హజ్రత్ యూసుఫ్ (అ), దేవుని ప్రవక్త అయినప్పటికీ దేశంలో తన చేతుల మీదుగా తప్పనిసరిగా రాజధర్మాన్ని అమలు జరుపుతూ ఉన్నారన్న మాట. అలాంటప్పుడు తన వ్యక్తిగత వ్యవహారంలో హజ్రత్ యూసుఫ్, 'రాజ్యధర్మాన్ని' కాక ఇబ్రాహీమ్ (అ) షరీఅత్‌ని అమలుపరచినా పెద్ద వ్యత్యాసం ఏర్పడేదే ముంది? ఈ ప్రశ్నకు సమాధానం: హజ్రత్ యూసుఫ్ (అ) దైవ ధర్మం అమలుజరపడానికే నియుక్తులయ్యారు, ప్రవక్తగా ఆయన ధ్యేయం కూడా అదే, ఆయన పరిపాలనా

قَالُوْٓا اِنْ يَّسْرِقْ فَقَدْ سَرَقَ اَخٌ لَّهٗ مِنْ قَبْلُ ۚ فَاَسَرَّهَا يُوْسُفُ فِيْ نَفْسِهٖ
وَلَمْ يُبْدِهَا لَهُمْ ۚ قَالَ اَنْتُمْ شَرٌّ مَّكَانًا ۚ وَاللّٰهُ اَعْلَمُ بِمَا تَصِفُوْنَ ۝

77 ఆ సోదరులు, "ఇతడు దొంగతనం చేసినా ఆశ్చర్యకరమయిన విషయమేమీ కాదు, క్రితంలో ఇతని అన్న (యూసుఫ్) కూడా దొంగతనం చేసినవాడే"[61] అని అన్నారు. యూసుఫ్ వారి ఈ మాట విని లోలోనే దిగమ్రింగాడు, యదార్థాన్ని బయలుపరచలేదు. కేవలం (తనలోనే) ఇలా అనుకున్నాడు, "ఎంత చెడ్డవారయ్యా మీరు, (నా ముఖం మీదనే నాపైన) మీరు ఏ నింద మోపుతున్నారో, దాని వాస్తవికత దైవానికే బాగా తెలుసు."

లక్ష్యం కూడా అదే. కాని ఒక దేశ వ్యవస్థను ఒక్క రోజులో మార్చడం సాధ్యం కాదు. నేడు ఏదయినా దేశ పరిపాలనా భారం ఎవరికయినా లభించి వారు అందులో ఇస్లామీయ వ్యవస్థను స్థాపించాలన్న చిత్తశుద్ధితో దాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నా అక్కడి నాగరిక వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ చట్టాలు క్రియారూపంలో ఒక్కటొక్కటే మార్చే లోపున ఎన్నో ఏళ్ళు గడచిపోతాయి. కొత్త పరిపాలకులు కూడా కొంతకాలం పాత చట్టాలనే అమలుపరచవలసి ఉంటుంది. స్వయంగా ప్రవక్త మహనీయులు (స) సయితం అరేబియా జీవన వ్యవస్థలో పూర్తి స్థాయి ఇస్లామీయ విప్లవాన్ని నెలకొలిపే వరకు తొమ్మిది, పదేళ్ళు పట్టాయనడానికి చరిత్రే సాక్ష్యం. ఆ కాలంలో అంతిమ ప్రవక్త పరిపాలనలోనూ కొన్నేళ్ళు సారాపానం కొనసాగింది. వడ్డీ ఇచ్చిపుచ్చుకోవడాలూ సాగాయి. అజ్ఞానకాలపు వారసత్వ చట్టం అమలులో ఉండేది. పెళ్ళి, విడాకులకు సంబంధించిన పాత చట్టాలు కొనసాగాయి. నిషిద్ధమయిన కొనుగోలుకు సంబంధించిన అనేక విధానాలు అమలులో ఉండేవి. ఇస్లామీయ సివిల్, క్రిమినల్ చట్టాలు తొలినాటి నుంచే పూర్తిగా సమగ్రంగా అమలులోకి రాలేదు. అలాంటప్పుడు మహనీయ యూసుఫ్ (అ) పరిపాలనలో తొలి ఎనిమిది తొమ్మిదేళ్ళు ఈజిప్ట్ రాజుల పాత చట్టాలు కొన్ని అమలులో ఉంటే ఆశ్చర్యమేముంది? దీన్నిబట్టి దైవప్రవక్త ఈజిప్ట్‌లో దైవ ధర్మాన్ని కాక రాజ్యధర్మాన్ని అమలుపరచడానికి నియుక్తుడయ్యాడన్న వాదనకు అర్థమేముంది? పోతే, దేశంలో రాజ్యధర్మం అమలులో ఉండగా కేవలం హజ్రత్ యూసుఫ్ తన వ్యక్తిగత స్థాయిలోనూ దాన్ని అమలుజరపడం ఏ విధంగా ఆయన స్థాయికి తగకపోయేది? ఈ ప్రశ్న కూడా ప్రవక్త మహనీయుల (స) విధానాన్ని పరిశీలిస్తే సులువుగా పరిష్కృతమవుతుంది. ప్రవక్త మహనీయుల(స) ప్రభుత్వంలో ప్రారంభ దినాల్లో ఇస్లామీయ శాసనాలు అమలులోకి రానంతవరకు జనం పాత పద్ధతిలో సారాయి త్రాగేవారు. అయితే ప్రవక్త మహనీయులు (స) కూడా త్రాగారా? జనం వడ్డీ ఇచ్చిపుచ్చుకునే వారు కాని ప్రవక్త కూడా వడ్డీ లావాదేవీలు జరిపారా? జనం ముతా (తాత్కాలిక వివాహం) చేసుకునేవారు, ఇద్దరు సహోదరీలను ఒకే వ్యక్తి వివాహ బంధంలో ఏకత్రం చేసుకునే వారు కాని ఎప్పుడయినా ప్రవక్తశ్రీ(స) అలా చేశారా? దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, ఇస్లామ్ సందేశదాత, ఆచరణాత్మక ఇబ్బందులవల్ల ఇస్లామీయ శాసనాంగం అమలుజరపడంలో పరిణామక్రమాన్ని పాటించడం వేరు, స్వయంగా అతనూ ఆ సంధి కాలంలో అజ్ఞాన విధానాన్ని ఆచరించడం వేరు. సంధి కాలంలోని అనుమతులు ఇతరులకే పరిమితం. సందేశదాత స్వయంగా తాను రూపుమాపడానికి నియుక్తుడయిన విధానాలను అవలంబించడం ఎంతమాత్రం తగని పని.

61. వారు తమ తలవంపును దాచిపెట్టడానికే ఇలా అన్నారు. ముందేమో మేము దొంగలము కాము అని చెప్పారు. కాని ఇప్పుడు వస్తువు తమ సోదరుని సంచిలో నుంచి బయటపడగానే అప్పటికప్పుడు ఒక అబద్ధపు మాట కల్పించి తమకు ఆ సోదరునితో సంబంధంలేనట్టు వేరుచేసుకున్నారు. అతని మొదటి సోదరుణ్ణీ అతనితోపాటు కలిపివేశారు. దీన్నిబట్టి హజ్రత్ యూసుఫ్ (అ) లేనప్పుడు బిన్ యమీన్ పట్ల ఆ సోదరులు ఎలా వ్యవహరించి ఉంటారో, అతను వాళ్ళవెంట వెళ్ళకూడదని హజ్రత్ యూసుఫ్ ఏ కారణాన కోరుకున్నారో ఊహించుకోవచ్చు.

قَالُوْا يٰٓاَيُّهَا الْعَزِيْزُ اِنَّ لَهٗٓ اَبًا شَيْخًا كَبِيْرًا فَخُذْ اَحَدَنَا مَكَانَهٗ ۚ اِنَّا نَرٰىكَ مِنَ
الْمُحْسِنِيْنَ ﴿۷۸﴾ قَالَ مَعَاذَ اللّٰهِ اَنْ نَّاْخُذَ اِلَّا مَنْ وَّجَدْنَا مَتَاعَنَا عِنْدَهٗٓ ۙ اِنَّآ اِذًا لَّظٰلِمُوْنَ ﴿۷۹﴾ ع ۹

78 – 79 వారు ఇలా విన్నవించుకున్నారు, "అధికారాధీశా (అజీజ్), [62] ఇతని తండ్రి పండు ముసలివాడు, ఇతనికి బదులు మాలో నుంచి మరెవరినయినా మీరు పట్టి ఉంచుకోండి, మీరు చాలా మంచి మనసుగల మనిషిగా మేము గమనిస్తున్నాము." యూసుఫ్ చెప్పాడు, "దైవశరణు, దైవశరణు, మరో వ్యక్తినెవరినయినా మేమెలా పట్టి ఉంచగలము? ఎవరి వద్ద మా సొమ్ము దొరికిందో[63] అతన్ని కాక మరొకరిని పట్టి ఉంచినట్లయితే మేము అన్యాయవర్తనులమయిపోతాము." (ع ۹)

62. ఇక్కడ మహనీయ యూసుఫ్(అ)కు 'అజీజ్' అన్న పద ప్రయోగం వల్ల వ్యాఖ్యాతలు, హజ్రత్ యూసుఫ్ కూడా, ఇతః పూర్వం 'జలీఖా' భర్త నియుక్తుడయి ఉన్న హోదాలోనే నియుక్తు లయ్యారని ఊహించారు. దానిమీద మరిన్ని ఊహా సౌధాలను నిర్మించుకున్నారు, మాజీ అజీజ్ మరణించాడని, మహనీయ యూసుఫ్ (అ) అతని స్థానంలోనే నియుక్తులయ్యారని, మహిమ వల్ల జలీఖా సరికొత్తగా యవ్వనవతి అయిందని, ఈజిప్ట్ రాజు ఆమెతో హజ్రత్ యూసుఫ్ పెళ్ళి జరిపించాడని కూడా ఊహిం చారు. కడకు, శోభనరాత్రిన హజ్రత్ యూసుఫ్ జలీఖాల మధ్య జరిగిన సంభాషణ కూడా ఏదో విధంగా మన వ్యాఖ్యాతలకు అందింది! నిజానికి ఈ మాటలన్నీ మూఢనమ్మకాలు. 'అజీజ్' అనే పదాన్ని గురించి మేము ముందే చెప్పాము. ఇది ఈజిప్ట్‌లో ఏదో ప్రత్యేక హోదా పేరు కాదు, ఉన్నతాధికారి అనే భావంలో ప్రయోగించడం జరిగింది. మన దేశంలో పెద్ద హోదాగల వారికి 'ఏలినవారు' అనే ప్రయోగమున్నట్లే ఈజిప్ట్‌లోనూ అలాంటి పదమేదో పారిభాషికంగా ప్రయోగించేవారు. దాన్నే ఖుర్‌ఆన్‌లో 'అజీజ్' అని అనువదించడం జరిగింది. పోతే, జలీఖాతో హజ్రత్ యూసుఫ్ (అ) పెళ్ళి జరిగిన కథ విషయానికి, బైబిల్ లోనూ తల్ముద్‌లోనూ ఉన్న ఆధారం పరిశీలిద్దాము. వాటిలో 'ఫోతీఫరా' కూతురు 'ఆస్నాథ్' తో ఆయన పెళ్ళి ప్రస్తావన ఉంది. జలీఖా భర్త పేరు ఫోతిఫార్. ఈ విషయాలు ఇస్రాయీలీ యులద్వారా ఉల్లేఖనాల రూపంలో ఉటంకింపబడుతూ వ్యాఖ్యాత లకు అందాయి. నోటి పుకారుల నియమానుసారం ఫోతీఫరా అతి సులువుగా ఫోతిఫార్ అయింది. కూతురు కాస్తా పెళ్ళామయిపోయింది. భార్య ఎలాగూ జలీఖాయే గనక ఆమెతో హజ్రత్ యూసుఫ్ పెళ్ళి జరపడానికి ఫోతిఫార్‌ని చంపి వెయ్యడం జరిగింది. ఈ విధంగా "యూసుఫ్ జలీఖా" రచన పూర్తయింది.

63. జాగ్రత్తను కాస్త గమనించండి. 'దొంగ' అని అనడంలేదు, "మా సొమ్ము ఎవరి వద్ద దొరికిందో" అని అంటున్నారు. దీన్నే షరీఅత్ పరిభాషలో 'తౌరియ' అంటారు. అంటే యదార్థాన్ని మరుగుపరచడం లేదా వాస్తవ సమాచారాన్ని దాయడం (అయితే అబద్ధమూ చెప్పకుండా తప్పించుకోవడం). ఒక బాధితుణ్ణి దౌర్జన్యపరుడి బారి నుండి కాపాడేందుకు, లేదా పెద్ద అత్యాచారాన్ని నివారించేందుకు మరే పద్ధతి లేకపోవడంచేత, యదార్థ వ్యతిరేకమయిన మాట పలకడం, లేదా వాస్తవ విరుద్ధమయిన సాకు చెప్పడం ఒక్కటే మార్గంగా మిగిలి ఉంటే, ఇలాంటి సందర్భంలో నిష్ఠాపరుడయిన ఒక వ్యక్తి పూర్తిగా అబద్ధాన్ని పలకకుండా తప్పించుకుంటూ, వాస్తవాన్ని దాచి చెడును నివారించే ఏదయినా మాట పలకడానికో, ఏదయినా ఉపాయం చెయ్యడానికో ప్రయత్నిస్తాడు. ఇలా చెయ్యడం షరీఅత్ రీత్యాను, నైతికంగానూ సక్రమమయిందే. అయితే కేవలం ఏదో పని వెళ్ళదీయడానికికాక, ఏదయినా పెద్ద చెడుగును దూరం చెయ్యడం ఉద్దేశ్యమయి ఉండాలి. ఇక ఈ వ్యవహారమంతటినీ పరిశీలించండి, ఈ సక్రమమయిన 'తౌరియ' పద్ధతికి కావలసిన నిబంధనల్ని హజ్రత్ యూసుఫ్ ఎలా నెరవేర్చారో గమనించండి. తమ్ముడి సమ్మతితో అతని సంచిలో కొలమానం పాత్రను పెట్టారు. కాని దొంగతనం నేరంమోపమని నౌకరులకు చెప్పలేదు. తరువాత ప్రభుత్వో ద్యోగులు దొంగతనం నేరంతో వారిని పట్టుకువచ్చినప్పుడు మెల్లగా లేచి సోదా చేశారు. తరువాత సోదరులు బిన్ యమీన్‌కు

فَلَمَّا اسْتَيْـَٔسُوْا مِنْهُ خَلَصُوْا نَجِيًّا ؕ قَالَ كَبِيْرُهُمْ اَلَمْ تَعْلَمُوْۤا اَنَّ اَبَاكُمْ
قَدْ اَخَذَ عَلَيْكُمْ مَّوْثِقًا مِّنَ اللّٰهِ وَمِنْ قَبْلُ مَا فَرَّطْتُّمْ فِيْ يُوْسُفَ ۚ فَلَنْ
اَبْرَحَ الْاَرْضَ حَتّٰى يَاْذَنَ لِيْۤ اَبِيْۤ اَوْ يَحْكُمَ اللّٰهُ لِيْ ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ۝
اِرْجِعُوْۤا اِلٰۤى اَبِيْكُمْ فَقُوْلُوْا يٰۤاَبَانَاۤ اِنَّ ابْنَكَ سَرَقَ ۚ وَمَا شَهِدْنَاۤ اِلَّا بِمَا
عَلِمْنَا وَمَا كُنَّا لِلْغَيْبِ حٰفِظِيْنَ ۝ وَسْـَٔلِ الْقَرْيَةَ الَّتِيْ كُنَّا فِيْهَا وَالْعِيْرَ
الَّتِيْۤ اَقْبَلْنَا فِيْهَا ۫ وَاِنَّا لَصٰدِقُوْنَ ۝ قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ اَنْفُسُكُمْ اَمْرًا ؕ
فَصَبْرٌ جَمِيْلٌ ؕ عَسَى اللّٰهُ اَنْ يَّاْتِيَنِيْ بِهِمْ جَمِيْعًا ؕ اِنَّهٗ هُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ۝

80 - 82 చివరికి వారు యూసుఫ్ పట్ల నిరాశ చెంది ఒక మూలకు వెళ్ళి పరస్పరం సంప్రతించుకోసాగారు. వాళ్ళల్లో పెద్దవాడు ఇలా చెప్పాడు, "మీకు తెలియదా మీ పితాశ్రీ మీచేత దైవం పేరిట ఏమని ప్రమాణం చేయించుకున్నారో? లోగడ యూసుఫ్ విషయంలో మీరు చేసిన అక్రమం కూడా మీరెరిగినదే. ఇక నేనయితే ఇక్కడి నుండి సుతరామూ వెళ్ళను, నా తండ్రి నాకు అనుమతినివ్వనంత వరకు, లేదా దైవమే ఏదయినా తీర్పు నా విషయంలో చేయనంతవరకు; నిజానికి ఆయనే అందరికన్నా ఉత్తమమయిన తీర్పరి. మీరు వెళ్లి మీ నాన్నగారితో ఇలా చెప్పండి, "పితాశ్రీ మీ కుమారుడు దొంగతనం చేసి పట్టుబడ్డాడు, మేమయితే అతన్ని దొంగతనం చేస్తూ ఉండగా చూడలేదు, మాకు తెలిసింది మాత్రమే చెబుతున్నాము, అజ్ఞాత విషయాలనయితే మేము కనిపెట్టుకుని ఉండలేము కదా. మేము వెళ్ళిన ఆ నగరంలోని ప్రజల్ని మీరు అడిగి తెలుసుకోండి, మేము తోడుగా వచ్చిన బిడారు వారినీ అడిగి తెలుసుకోండి. మేము చెప్పే ఒక్కొక్క మాటా నిజమే చెబుతున్నాము."

83-87 తండ్రి ఈ గాధనంతా విని ఇలా అన్నాడు, "నిజానికి మీ మనస్సు ఒక పెద్ద విషయాన్ని మీకు అతి సులువయినదిగా చేసిపెట్టింది.[64] అలాగే కానివ్వండి, నేను దీనినీ ఓర్చుకుంటాను, మా మంచిగానే ఓర్చుకుంటాను. వాళ్ళనందరినీ తెచ్చి అల్లాహ్ నాకు కలుపుతాడో ఏమో, ఆయనకు అన్నీ తెలుసు, ఆయన పనులన్నీ విజ్ఞత వివేచనలతో కూడుకున్నవయి ఉంటాయి."

బదులు మాలో ఎవరినయినా నిర్బంధించాలి అని చెప్పినప్పుడు దానికి సమాధానంగా, మీ నిర్ణయం ప్రకారం 'ఎవరి సామానుల్లో మీ సొమ్ము లభిస్తుందో వారిని నిర్బంధించండి' అనే వారి మాటనే వారికి అప్పజెప్పారు. మీ సమక్షంలోనే బిన్ యమీన్ సామానులో మా సొమ్ము దొరికింది, అందువల్ల మేము అతన్నే నిర్బంధిస్తాము. అతని స్థానంలో ఇతరుల్ని ఎలా నిర్బంధించగలం? ఇలాంటి తౌరియ దృష్టాంతాలు స్వయాన ప్రవక్త మహనీయులు (స) సలిపిన యుద్ధాల సందర్భాలలోనూ దొరుకుతాయి. ఏ ఆధారంతోనూ దీన్ని నైతికంగా దోషమని చెప్పడం సాధ్యం కాదు.

وَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ يٰٓاَسَفٰى عَلٰى يُوْسُفَ وَابْيَضَّتْ عَيْنٰهُ مِنَ الْحُزْنِ فَهُوَ كَظِيْمٌ ﴿٨٤﴾
قَالُوْا تَاللّٰهِ تَفْتَؤُا تَذْكُرُ يُوْسُفَ حَتّٰى تَكُوْنَ حَرَضًا اَوْ تَكُوْنَ مِنَ الْهٰلِكِيْنَ ﴿٨٥﴾
قَالَ اِنَّمَآ اَشْكُوْا بَثِّيْ وَحُزْنِيْٓ اِلَى اللّٰهِ وَاَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿٨٦﴾ يٰبَنِيَّ اذْهَبُوْا
فَتَحَسَّسُوْا مِنْ يُّوْسُفَ وَاَخِيْهِ وَلَا تَايْـَٔسُوْا مِنْ رَّوْحِ اللّٰهِ ۭ اِنَّهٗ لَا يَايْـَٔسُ مِنْ رَّوْحِ اللّٰهِ
اِلَّا الْقَوْمُ الْكٰفِرُوْنَ ﴿٨٧﴾ فَلَمَّا دَخَلُوْا عَلَيْهِ قَالُوْا يٰٓاَيُّهَا الْعَزِيْزُ مَسَّنَا وَاَهْلَنَا الضُّرُّ
وَجِئْنَا بِبِضَاعَةٍ مُّزْجٰىةٍ فَاَوْفِ لَنَا الْكَيْلَ وَتَصَدَّقْ عَلَيْنَا ۭ اِنَّ اللّٰهَ يَجْزِي
الْمُتَصَدِّقِيْنَ ﴿٨٨﴾ قَالَ هَلْ عَلِمْتُمْ مَّا فَعَلْتُمْ بِيُوْسُفَ وَاَخِيْهِ اِذْ اَنْتُمْ جٰهِلُوْنَ ﴿٨٩﴾

తరువాత అతడు వారి వైపు నుంచి ముఖం త్రిప్పుకుని కూర్చుండిపోయాడు, "అయ్యో, యూసుఫ్" అనుకుంటూ ఉండిపోయాడు – అతను లోలోనే దుఃఖం వల్ల చితికిపోతున్నాడు, కళ్ళు తెల్లబారాయి – కుమారులు విన్నవించుకున్నారు, "దైవమా, ఏమిటీ, మీరయితే మరీ అంతగా నిత్యం యూసుఫ్‌నే గుర్తు చేసుకుంటూ ఉంటారు; పరిస్థితులు మించిపోతున్నాయి, అతని దుఃఖంలో మిమ్మల్ని మీరు క్రుశింపజేసుకుంటారు లేదా ప్రాణాలనే కోల్పోతారులాగుంది." అతడు జవాబుగా చెప్పాడు, "నేను నా ఆవేదనను, బాధను అల్లాహ్‌కు తప్ప మరెవరికీ నివేదించుకోను, అల్లాహ్‌ను నేనెరిగినంతగా మీరెరుగరు. నా బిడ్డలారా, వెళ్ళి యూసుఫ్‌ను గురించి, అతని సోదరుని గురించి కాస్త ఆరాతీయండి, దైవకారుణ్యం పట్ల నిరాశ చెందకండి, ఆయన కారుణ్యం పట్ల కేవలం తిరస్కారులే నిరాశచెందేవారు."

88 - 93 వీరు ఈజిప్ట్ వెళ్ళి యూసుఫ్ దర్బారులో ప్రవేశించినప్పుడు ఇలా విన్నవించుకున్నారు, "అధికారాధీశా, మేమూ మా ఇంటిల్లిపాది తీవ్రమయిన ఆపదలో చిక్కుకున్నాము, మేము అత్యల్పమయిన కొంత రొక్కం తీసుకువచ్చాము, మీరు మటుకు మాకు పూర్తి ధాన్యం అనుగ్రహించండి, మాకు దానమూ చేయండి[65] అల్లాహ్ దానం చేసేవారికి ఉత్తమ ప్రతిఫలాన్నిస్తాడు." (ఇది విన్న యూసుఫ్ ఉండబట్టలేకపోయాడు) అతనన్నాడు, "మీకేమయినా తెలుసా, మీరు యూసుఫ్‌కూ అతని సోదరునికీ ఏమి చేశారో – అప్పుడు మీరు మూర్ఖులయి పొయ్యారు?"

64. అంటే ఉత్తమ గుణగణాలుగలవాడని నాకు బాగా తెలిసిన కొడుకు ఒక పాత్ర దొంగతనం చేశాడని నమ్మడం మీ దృష్టిలో చాలా సులువయిపోయింది. ఇంతకు ముందు ఒక సోదరుణ్ణి తెలిసీ మాయం చేసివెయ్యడం, అతని చొక్కా మీద బూటకపు నెత్తురు పులిమి తీసుకురావడం మీకు సులువయిపోయింది. ఇప్పుడు మరో సోదరుణ్ణి నిజంగానే దొంగగా ఒప్పుకోవడం, వచ్చి నాకు దాని సమాచారాన్ని అందజేయడమూ అలాగే సులువయిపోయింది.

65. అంటే మా ఈ విన్నపాన్ని పురస్కరించుకుని మీరు ఏదయినా ఇస్తే అది మీరు చేసిన దానం అవుతుంది. ఈ

قَالُوْٓا اِنَّكَ لَاَنْتَ يُوْسُفُ ۭ قَالَ اَنَا يُوْسُفُ وَھٰذَآ اَخِيْ ۡ قَدْ مَنَّ اللّٰهُ عَلَيْنَا ۭ
اِنَّهٗ مَنْ يَّتَّقِ وَيَصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ۝ قَالُوْا تَاللّٰهِ لَقَدْ
اٰثَرَكَ اللّٰهُ عَلَيْنَا وَاِنْ كُنَّا لَخٰطِـــِٕيْنَ ۝ قَالَ لَا تَثْرِيْبَ عَلَيْكُمُ الْيَوْمَ ۭ يَغْفِرُ اللّٰهُ
لَكُمْ ۡ وَھُوَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ۝ اِذْهَبُوْا بِقَمِيْصِيْ ھٰذَا فَاَلْقُوْهُ عَلٰي وَجْهِ اَبِيْ
يَاْتِ بَصِيْرًا ۚ وَاْتُوْنِيْ بِاَھْلِكُمْ اَجْمَعِيْنَ ۝ وَلَمَّا فَصَلَتِ الْعِيْرُ قَالَ اَبُوْھُمْ اِنِّىْ
لَاَجِدُ رِيْحَ يُوْسُفَ لَوْلَآ اَنْ تُفَنِّدُوْنِ ۝ قَالُوْا تَاللّٰهِ اِنَّكَ لَفِيْ ضَلٰلِكَ الْقَدِيْمِ ۝

వారు ఉలిక్కిపడ్డారు, అన్నారు, "వోయ్! నువ్వు యూసుఫ్‌వా?" అతను అన్నాడు, "అవును, నేను యూసుఫ్‌నే, ఇతను నా సోదరుడు. అల్లాహ్ మాపై దయచూపాడు; వాస్తవానికి ఎవరయినా భయ భక్తులతో, సహనంతో మెలిగితే అల్లాహ్ సన్నిధిలో ఇలాంటి సదాచారుల సద్‌ఫలితం ఎన్నటికీ కొట్టివేయ బడదు." వారన్నారు, "దేవునితోడు, అల్లాహ్ నీకు మాపైన ఘనతను ప్రసాదించాడు, నిజంగానే మేము మహాపరాధులము." బదులుగా అతను ఇలా చెప్పాడు, "ఈవేళ మిమ్మల్ని దేనికీ పట్టుకోవడం జరగదు, అల్లాహ్ మిమ్మల్ని క్షమించాలి. ఆయన అందరికన్నా అధికంగా కరుణించేవాడు. వెళ్ళండి, నా ఈ చొక్కా తీసుకు వెళ్ళండి, మా పితాశ్రీ ముఖం మీద వేయండి, ఆయనకు చూపు తిరిగి వస్తుంది, ఇంటిల్లిపాది అందరినీ తీసుకుని నా వద్దకు రండి." (ع10)

94 - 95 ఈ బిడారు (అటు ఈజిప్ట్ నుండి) బయల్దేరినప్పుడు వారి తండ్రి (ఇక్కడ కన్‌ఆన్‌లో) అన్నాడు, "నాకు యూసుఫ్ సువాసన బలంగా సోకుతోంది,[66] మీరంతా, ముసలివానికి మతిభ్రమించింది అని అంటారో ఏమో!" ఇంటి వారు అన్నారు, "దైవం సాక్షి, మీరింకా ఆ మీ పాత భ్రమణంలోనే పడి కొట్టాడుతున్నారు."[67]

ధాన్యం కొరకు మేము ఇస్తున్న సొమ్ము మా అవసరాలకు తగినంత ధాన్యం ఇవ్వడానికి నిస్సందేహంగా సరిపోదు.

66. దీన్నిబట్టి ప్రవక్తల అసాధారణ శక్తుల్ని అంచనా కట్టవచ్చు. ఇప్పుడిప్పుడే బిడారు హజ్రత్ యూసుఫ్ చొక్కా తీసుకుని ఈజిప్ట్ నుండి బయలుదేరింది. అక్కడ వందలాది మైళ్ళ దూరాన హజ్రత్ యాకూబ్ (అ) దాని పరిమళాన్ని గ్రహిస్తారు. అలాగే దాన్నిబట్టే, ప్రవక్తల ఈ శక్తులు వారి స్వంతం కావని కూడా తెలుస్తోంది. ఇవి అల్లాహ్ ప్రసాదించగా వారికి ప్రాప్తమయ్యాయి. అల్లాహ్, తాను ఎప్పుడు ఏ మేరకు కోరితే ఆ మేరకు వాటి ప్రభావం పడే అవకాశాన్ని కల్పిస్తాడు. హజ్రత్ యూసుఫ్ (అ) ఏళ్ళ తరబడి ఈజిప్ట్‌లో ఉన్నారు. హజ్రత్ యాకూబ్‌కు ఎప్పుడూ ఆయన పరిమళం సోకలేదు, కాని ఇప్పుడు అకస్మాత్తుగా ఆఘ్రాణశక్తి తీవ్రత పెరిగి, ఇలా ఆయన చొక్కా ఈజిప్ట్ నుండి బయలుదేరిందో లేదో అక్కడ ఆయనకు దాని పరిమళం తాకడం మొదలయింది.

ఇక్కడ మరో విషయం చెప్పడమూ ఆసక్తికరంగా ఉంటుంది. ఒక వైపున దివ్యఖుర్‌ఆన్ హజ్రత్ యాకూబ్ (అ)ని ఇలా ప్రవక్త స్థాయిలో మహత్తుతో ప్రదర్శిస్తోంది. మరో వైపున ఇస్రాయీలీయులు ఆయన్ని ఒక సాధారణ అరేబియా జనపదునిగా చూపిస్తున్నారు. బైబిల్ ప్రకారం, ఆయన కుమారులు వచ్చి,

فَلَمَّآ اَنۡ جَآءَ الۡبَشِيۡرُ اَلۡقٰىهُ عَلٰى وَجۡهِهٖ فَارۡتَدَّ بَصِيۡرًا‌ ۚ قَالَ اَلَمۡ اَقُلۡ لَّـكُمۡ ۚ
اِنِّىۡۤ اَعۡلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعۡلَمُوۡنَ ۝ قَالُوۡا يٰۤاَبَانَا اسۡتَغۡفِرۡ لَنَا ذُنُوۡبَنَاۤ اِنَّا كُنَّا
خٰطِـئِيۡنَ ۝ قَالَ سَوۡفَ اَسۡتَغۡفِرُ لَـكُمۡ رَبِّىۡ‌ ؕ اِنَّهٗ هُوَ الۡغَفُوۡرُ الرَّحِيۡمُ ۝ فَلَمَّا دَخَلُوۡا
عَلٰى يُوۡسُفَ اٰوٰۤى اِلَيۡهِ اَبَوَيۡهِ وَقَالَ ادۡخُلُوۡا مِصۡرَ اِنۡ شَآءَ اللّٰهُ اٰمِنِيۡنَ ۝

96 – 98 తరువాత శుభవార్త తెచ్చేవాడు వచ్చినప్పుడు అతడు యూసుఫ్ చొక్కా అతని ముఖం మీద వేశాడు, అకస్మాత్తుగా అతని చూపు తిరిగి వచ్చేసింది. అప్పుడతను అన్నాడు, "నేను మీకు చెప్పలేదా? మీరెరుగని అనేక విషయాలు నాకు అల్లాహ్ ద్వారా తెలుసునని!" అందరూ ముక్తకంఠంతో చెప్పుకున్నారు, "పితాశ్రీ, మీరు మా పాపాల మన్నింపునకై దైవాన్ని ప్రార్థించండి, మేము నిజంగానే మహాపరాధులము." అతను అన్నాడు, "నేను మీ క్షమాపణకై నా ప్రభువును తప్పక అర్థిస్తాను. ఆయన ఎంతో మన్నించేవాడు మరెంతో కరుణించేవాడు."

99 తరువాత వారంతా యూసుఫ్ వద్దకు చేరినప్పుడు[68] అతను తన తల్లిదండ్రుల్ని తన చెంతన కూర్చోబెట్టుకున్నాడు,[69] ఇంకా (తన కుటుంబం వారందరితో) అన్నాడు, "పదండి, ఇక నగరంలోకి వెడదాము, దైవం తలచినట్లయితే సుఖశాంతులతో జీవించగలుగుతారు."

"యోసేపు ఇంక బ్రతికి యుండి ఐగుప్తు దేశమంతటిని ఏలు చున్నాడని అతనికి తెలియజేసిరి. అయితే అతడు వారి మాట నమ్మలేదు గనుక అతడు నిశ్చేష్టుడాయెను... అతడు తన్ను ఎక్కించుకొని పోవుటకు యోసేపు పంపిన బండ్లు చూచి నప్పుడు వారి తండ్రియైన యాకోబు ప్రాణము తెప్పరిల్లెను." (ఆది: 45: 26, 27)

67. దీన్నిబట్టి, మొత్తం కుటుంబంలో హజ్రత్ యూసుఫ్ (అ) తప్ప తమ తండ్రి విలువను గుర్తించిన వాడెవడూ లేడని, స్వయంగా హజ్రత్ యాకూబ్ (అ) కూడా వారందరి దిగజారిన మానసిక, నైతిక స్థితి పట్ల నిరాశకే గురయి ఉన్నారని తెలు స్తోంది. ఇంటి దీపపు వెలుగు బయటనయితే విరజిమ్ముతోంది. కాని స్వయాన ఇంటి వారు అంధకారంలో పడి ఉన్నారు. వారి దృష్టిలో అది ఒక మట్టి చిప్ప తప్ప మరేమీ కాదు. ప్రకృతి సృష్టించే ఈ విపరీతిని చరిత్రలో తరచుగా పెద్ద పెద్ద వ్యక్తిత్వాలు ఎదుర్కొనవలసి వచ్చింది.

68. బైబిల్ ప్రకారం ఆ సందర్భంలో ఈజిప్ట్ వెళ్ళిన కుటుంబ సభ్యులందరి సంఖ్య 67. ఈ సంఖ్యలో హజ్రత్ యాకూబ్ (అ) కుటుంబ సభ్యులతో వివాహమయిన ఇతర కుటుంబాలకు చెందిన కూతుళ్ళను లెక్కించడం జరగలేదు. అప్పుడు హజ్రత్ యాకూబ్ (అ) వయసు 130 సంవత్సరాలు. ఆ తరువాత ఆయన ఈజిప్ట్‌లో 17 ఏళ్ళు జీవించారు.

ఈ సందర్భంలో ఒక జిజ్ఞాసువుని మనస్సులో ఓ ప్రశ్న తలెత్తవచ్చు. బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్‌లో ప్రవేశించినప్పుడు హజ్రత్ యూసుఫ్ (అ)ను కలుపుకుని వారి సంఖ్య 68. దాదాపు 5 వందల ఏళ్ళ తరువాత వారు ఈజిప్ట్ నుండి బయలువెడలినప్పుడు వారి సంఖ్య లక్షలలో ఉండింది. బైబిల్ ప్రకారం 'నిర్గమం' (**Exodus**) తరువాత రెండవ సంవత్సరం సినాయ్ ఎడారిలో హజ్రత్ మూసా వారి జనాభా లెక్కల్ని చూసినప్పుడు అందులో కేవలం యుద్ధ సామర్థ్యంగల పురుషుల సంఖ్య 603550. అంటే స్త్రీలు, పురుషులు, పిల్లలు అంతా కలసి కనీసం 20 లక్షల మంది ఉంటారు. ఏ లెక్కల ప్రకారమయినా అయిదు వందల ఏళ్ళల్లో 68 మందికి చెందిన

సంతానం ఇంత పెద్ద సంఖ్యగా మారగలదా? అప్పుడు ఈజిప్ట్ జనాభా అంతా 2 కోట్లని అంచనా వేసినా (ఇది ఎంతో అతిశయపూర్వకమయిన సంఖ్య) ఒక్క బనీ ఇస్రాయీలే వారిలో పది శాతం ఉండేవారన్న మాట. ఒక కుటుంబం కేవలం సంతానోత్పత్తి ఆధారంగా ఇంతగా పెరగడం సాధ్యమా? ఈ ప్రశ్నను గురించి ఆలోచించినప్పుడు ఒక ముఖ్యమయిన యదార్థం బయటపడుతుంది. 500 ఏళ్ళల్లో ఒక కుటుంబం ఇంతగా పెరగజాలదన్నది వాస్తవం. కాని బనీ ఇస్రాయీల్ ప్రవక్తల సంతానం. వారు ఈజిప్ట్‌లో కాళ్ళూనడానికి కారణభూతుడయిన వారి నాయకుడు హజ్రత్ యూసుఫ్ (అ) స్వయంగా ప్రవక్త. వారి తరువాత నాలుగయిదు శతాబ్దుల వరకు దేశ అధికారపాశం వారి చేతుల్లోనే ఉండింది. ఈ కాలంలో వారు ఈజిప్ట్‌లో ఇస్లామ్ ప్రచారం ఉధృతంగా చేసి ఉంటారనడంలో సందేహం లేదు. ఈజిప్ట్‌వాసుల్లో ఇస్లామ్ స్వీకరించిన వారు బనీ ఇస్రాయీల్ మతాన్నే కాక వారి నాగరికత, సంస్కృతి, మొత్తం జీవన వ్యవస్థను కూడా స్వీకరించి ఉంటారు. వారు ఈజిప్ట్‌లోని ముస్లిమేతరులకు పూర్తిగా భిన్నమయి బనీ ఇస్రాయీల్‌తో మమేకమయి ఉంటారు. ఈజిప్ట్‌వాసులు ఈ ముస్లిములనందరినీ వేరుగానే పరిగణించి ఉంటారు – భారత దేశంలో హిందువులు, ముస్లిములను వేరుగా పరిగణిస్తూ ఉన్నట్లు. వీరినందరినీ ఇస్రాయీలీయులన్న పదంతోనే పిలిచి ఉంటారు – నేడు అరబ్బేతర ముస్లిములను ముహమ్మదీయులన్న పదం ప్రయోగించి పిలిచినట్లే. వారు స్వయంగానూ ధార్మికంగా, సాంస్కృతికంగా, పెళ్ళి పెటాకుల సంబంధాల రీత్యా ఈజిప్ట్‌లోని ముస్లిమేతరులకు పూర్తిగా భిన్నంగా, బనీ ఇస్రాయీల్‌తో సన్నిహితులయిపోయి ఉంటారు. ఈ కారణంగానే ఈజిప్ట్‌లో జాతితత్వం తుఫానులా విజృంభించినప్పుడు దౌర్జన్యాలు కేవలం బనీ ఇస్రాయీల్ మీదనే జరగలేదు, ఈజిప్ట్ జాతీయులయిన ముస్లిములు కూడా సమానంగా దాని వాతన బడ్డారు. బనీ ఇస్రాయీల్ ప్రజలు దేశం వదలినప్పుడు ఈజిప్ట్ ముస్లిములు కూడా వారితోపాటు బయల్దేరారు. వారంతా బనీ ఇస్రాయీల్‌గానే పరిగణించ బడ్డారు.

మా ఈ అంచనాలు, ఊహల్ని బలపరిచే అనేక ఉల్లేఖనాలు బైబిల్‌లో కానవస్తాయి. ఉదాహరణకు నిర్గమ కాండంలో బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ నుండి బయటపడిన వృత్తాంతమున్న చోట బైబిల్ రచయిత ఇలా అంటాడు – "అనేకులైన అన్యజనుల సమూహమును, గొర్రెలు, ఎద్దులు మొదలైన పశువుల గొప్ప మందయును వారితో కూడా బయలుదేరెను." (12:38) అలాగే సంఖ్యా కాండంలో అతను తిరిగి, "వారి మధ్యనున్న మిశ్రిత జనము మాంసాపేక్ష అధికముగా కనుపరచగా ఇశ్రాయేలీయులును మరల ఏడ్చి – మీకెవరు మాంసము పెట్టెదరు?" (11 : 4) అని ప్రస్తావించాడు. తరువాత క్రమంగా ఈ ఇస్రాయీలేతర ముస్లిముల ప్రస్తావనలో అపరిచితులు, పరదేశీయులు అన్న పదాలు ప్రయోగించసాగారు. తౌరాత్‌లో హజ్రత్ మూసాకు ఇచ్చిన ఆదేశాలలో ఈ వివరాలు కానవస్తాయి:

> సంఘమునకు, అనగా మీకును మీలో నివసించు పరదేశికిని ఒక్కటే కట్టడ; అది మీ తరతరములకుండు నిత్యమైన కట్టడ; యెహోవా సన్నిధిని మీరున్నట్లే పరదేశియు ఉండును. మీకును మీ యొద్ద నివసించు పరదేశికిని ఒక్కటే ఏర్పాటు, ఒక్కటే న్యాయవిధి యుండవలెను. *(సంఖ్య : 15 : 15-16)*
>
> అయితే దేశమందు పుట్టిన వాడే గాని పరదేశియే గాని యెవడైనను సాహసించి పాపము చేసిన యెడల వాడు యెహోవాను తృణీకరించిన వాడగును గనుక అట్టివాడు నిశ్చయముగా జనులలో నుండకుండ కొట్టివేయబడును. *(సంఖ్య : 15 : 30, 31)*
>
> సహోదరులకిని వాని యొద్దనున్న పరదేశికిని న్యాయమును బట్టి మీరు తీర్చవలెను. (ద్వితీయోపదేశ: 1 : 16)

దైవగ్రంథం మూలంలో ఇస్రాయీలీయులుకాని వారికి అసలు ఏ పద ప్రయోగం జరిగిందో, అనువాదకులు దాన్ని "పరదేశీయు"లని అనువాదం చేయడానికి కారణమేమిటో ఇప్పుడు పరిశోధించి చెప్పడం కష్టం.

69. తల్ముద్ ప్రకారం, హజ్రత్ యాకూబ్ (అ) వస్తున్న సమాచారం రాజధానికి చేరగానే మహనీయ యూసుఫ్ (అ) రాజ్యంలోని పెద్ద పెద్ద నాయకులు, హోదాగల వారు వైభవోపేతమయిన సేనను తీసుకుని వారి స్వాగతానికి బయలుదేరారు. ఆయన్ని ఎంతో వైభవోపేతంగా నగరంలోకి తీసుకువచ్చారు. ఆ దినం అక్కడ పర్వదినమయింది. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ ఆ ఉత్సవాన్ని చూడటానికి ప్రోగయ్యారు. దేశమంతటా ఆనందం తాండవించింది.

وَرَفَعَ اَبَوَيْهِ عَلَى الْعَرْشِ وَخَرُّوْا لَهٗ سُجَّدًا ۚ وَقَالَ يٰٓاَبَتِ هٰذَا تَاْوِيْلُ
رُءْيَايَ مِنْ قَبْلُ ۡ قَدْ جَعَلَهَا رَبِّيْ حَقًّا ۭ وَقَدْ اَحْسَنَ بِيْٓ اِذْ
اَخْرَجَنِيْ مِنَ السِّجْنِ وَجَاۗءَ بِكُمْ مِّنَ الْبَدْوِ مِنْۢ بَعْدِ اَنْ نَّزَغَ الشَّيْطٰنُ
بَيْنِيْ وَبَيْنَ اِخْوَتِيْ ۭ اِنَّ رَبِّيْ لَطِيْفٌ لِّمَا يَشَاۗءُ ۭ اِنَّهٗ هُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ۝۱۰۰

100 - 101 (నగరంలో ప్రవేశించిన తరువాత) అతను తన తల్లిదండ్రుల్ని లేపి తనకు దగ్గరగా ఉన్నతాసనం మీద కూర్చోబెట్టుకున్నాడు, అప్పుడు అందరూ అప్రయత్నంగా అతని సమక్షంలో సజ్దా చేస్తూ వినమ్రులయిపోయారు.[70] యూసుఫ్ అన్నాడు, "పితాశ్రీ, నేను లోగడ కన్న ఆనాటి కలకు ఇదీ నిజమయిన అన్వయం. నా ప్రభువు దాన్ని నిజం చేసి చూపించాడు. ఆయన పరమోపకారం చేసి నన్ను చెరసాల నుండి విడుదల చేయించాడు, మిమ్మల్నందరినీ ఎడారి నుండి రప్పించి నన్ను కలసుకునేలా చేశాడు, నిజానికి షైతాన్ నాకూ నా సోదరులకూ మధ్యన లోగడ కలహాన్ని సృష్టించిన వాడే. వాస్తవానికి నా ప్రభువు అతి సూక్ష్మంగా అవ్యక్తమయిన ఉపాయాల ద్వారా తన నిర్ణయాన్ని నెరవేర్చుతాడు, నిస్సందేహంగా ఆయన పరమ జ్ఞాని, అనన్య వివేకి.

70. ఇక్కడ మూలంలో ప్రయోగించిన పదం **'సజ్దా'** వల్ల చాలా మందికి అపోహ కలిగింది. కడకు ఒక వర్గం దీన్ని ఆధారంగా తీసుకుని రాజులకు, మత గురువులకు శుభాకాంక్ష ప్రణామం, గౌరవ సూచక ప్రణామం చెయ్యవచ్చు అన్న అనుమతిని కూడా సాగదీసింది. ఇతరులు ఇందులోగల చెడుగును తప్పించడానికి దానికి ఒక సాకును, కారణాన్ని వెదకవలసి వచ్చింది. దాని ప్రకారం, ప్రాచీన షరీఅత్ (ధర్మశాస్త్రాల)లో కేవలం ఆరాధనా ప్రణామం మాత్రమే దైవేతర శక్తులకు నిషిద్ధమని, ఆరాధనా భావంలేని ప్రణామం లేక 'సజ్దా' నయితే దైవేతర శక్తులకు కూడా చెయ్యవచ్చు అని భావించారు. కాని మహనీయ ముహమ్మద్ అందజేసిన షరీఅత్‌లో అన్ని రకాల సజ్దా (ప్రణామం)ను దైవేతరులకు నిషేధించడం జరిగిందని చెప్పవలసి వచ్చింది. ఈ ఊహలూ అపోహలన్నింటికీ మూలం సజ్దా అనే పదాన్ని నేటి ఇస్లామీయ పరిభాషలోని పదానికి సమానార్థక మని భావించడం. అంటే చేతులు, మోకాళ్ళు, నుదురు నేలపైన ఆనించి చేసే ప్రణామం. నిజానికి 'సజ్దా' అంటే శాబ్దిక అర్థం వినమ్రులవడం, వంగడం అని మాత్రమే. ఇక్కడ ఈ పదాన్ని ఈ అర్థంలోనే ప్రయోగించడం జరిగింది. ప్రాచీన నాగరికతలో ఇది అతి సాధారణం. (నేడు కూడా చాలా జాతుల్లో ఈ సంప్రదాయం ఉంది) ఒకరికి కృతజ్ఞత తెలుపడానికి, లేదా ఒకరికి స్వాగతం చెప్పడానికి లేదా శుభాకాంక్షలు తెలుపడానికి రొమ్ము మీద చేయి కట్టుకుని కొంత మేరకు వంగేవారు. ఇలా వంగడాన్ని అరబీలో సుజూద్ అని, ఇంగ్లీషులో 'Bow' అనే పదాలు ప్రయోగిస్తారు. బైబిల్‌లో దీనికి సంబంధించిన అనేక ఉదాహరణలు మనకు లభిస్తాయి. ఈ విధానం ఆనాటి సభ్యతా మర్యాదగా పరిగణించబడేది. కాగా హజ్రత్ ఇబ్రాహీమ్ (అ)ని గురించి ఒక చోట ఇలా ఉంది: తన గుడారం వైపునకు ముగ్గురు వ్యక్తులు రావడం గమనించి ఆయన వారి స్వాగతానికి ముందు పరుగెత్తి నేల మట్టుకు వంగారు. (ఆది :18:3). అరబీ బైబిల్‌లో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వాడిన పదాలు ఇవి: فلما نظر ركض لاستقبالهم من باب الخيمة وسجد الى الارض (تكوين ۱۸:۲) ఇంకా బనీ హిత్తీ (హేతు కుమారులు) హజ్రత్ సారా ఖననానికి సమాధి స్థలం ఉచితంగా ఇస్తుంది అన్న ప్రస్తావన వచ్చిన సందర్భాన్ని తెలుగులో వాడిన పదాలు ఇవి: ..... "అప్పుడు అబ్రహాము లేచి ఆ దేశపు ప్రజలైన హేతు కుమారులకు సాగిలబడి...." (ఆది : 23:7). వారు సమాధి స్థలమేకాక

رَبِّ قَدْ اٰتَيْتَنِيْ مِنَ الْمُلْكِ وَعَلَّمْتَنِيْ مِنْ تَاْوِيْلِ الْاَحَادِيْثِ ۚ فَاطِرَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ اَنْتَ وَلِيّٖ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ تَوَفَّنِيْ مُسْلِمًا وَّاَلْحِقْنِيْ بِالصّٰلِحِيْنَ ۝۱۰۱

నా ప్రభూ, నీవు నాకు ప్రభుసత్తాని ప్రసాదించావు, విషయాల లోతుపాతులను గ్రహించే విద్యనిచ్చావు. గగన భువనాల నిర్మాతా, ఇహంలోనూ పరంలోనూ నీవే నా సంరక్షకుడివి, నా ముగింపు ఇస్లామ్ (నీ విధేయతా మార్గం) మీద జరిగేలా చూడు, అంతిమ పరిణామం రీత్యా నేను సజ్జనులయిన సదాచారులతో పాటు చేరిపోయేలా చేయి."[71]

ఒక పొలం మొత్తం, ఒక గుహ కూడా కానుకగా ఇచ్చినప్పుడు, "అబ్రహాము ఆ దేశపు ప్రజల యెదుట సాగిలబడి...." (ఆది: 23 : 12). కాని అరబీ అనువాదంలో ఈ రెండు సందర్భాల లోనూ సజ్దా చేయడం అన్న పదాలే ప్రయోగించబడ్డాయి. ఇంగ్లీషు బైబిల్‌లో ఈ సందర్భాలలో ప్రయోగించిన పదాలు ఇలా ఉన్నాయి:

- Bowed himself toward the ground.
- Bowed himself to the people of the land and Abraham bowed down himself before the people of the land.

ఈ విషయానికి సంబంధించిన అనేక ఉదాహరణలు అసంఖ్యాకంగా బైబిల్‌లో దొరుకుతాయి. వీటివల్ల ఈ 'సజ్దా'కు భావం, ఇస్లామీయ పరిభాషలోని 'సజ్దా' అన్న భావం కానేకాదని స్పష్టంగా తేలిపోతుంది.

ఈ వ్యవహారంలో యదార్థాన్ని అర్థంచేసుకోకుండా దీని భాష్యంలో చాలా స్థూలంగా, ప్రాచీన ధర్మశాస్త్రాలలో దైవేతర శక్తులకు గౌరవపురస్సరంగా లేదా అభివాదంగా సజ్దా చెయ్యడం ధర్మ సమ్మతమయి ఉండేదని వ్రాయడం నిజానికి నిరాధార మయిన విషయమే. సజ్దా అంటే అర్థం, ఇస్లామీయ పరిభాష లోని అర్థమే అయినట్లయితే దైవం పంపిన ఏ షరీఅత్‌లోనూ ఎన్నడూ ఏ దైవేతర శక్తికీ 'సజ్దా' చెయ్యడం ధర్మసమ్మతం కాలేదు. బైబిల్ ప్రకారం బాబిలోనియాలో బనీ ఇస్రాయీల్ బందీ అయినప్పుడు అహష్వేరోషు రాజు హామానును తన రాజ్యంలో ప్రధానాధికారిగా చేసుకున్నాడు. అప్పుడు అందరినీ, హామానుకు గౌరవపురస్సర సజ్దా చేస్తూ ఉండాలని ఆజ్ఞాపించాడు. అప్పుడు ఇస్రాయీలీయుల లోని గొప్ప దైవ భక్తుడుగా పరిగణించబడే 'మొర్దెకై' ఈ ఆదేశాన్ని పాలించడాన్ని నిరాకరించాడు. (ఎస్తేరు : 3 : 1-2). తల్ముద్‌లో ఈ సంఘటనను వ్యాఖ్యానిస్తూ ఇచ్చిన దాని వివరణ చదవదగ్గది:

> "రాజభటులు అన్నారు, 'నీవు హామానుకు సజ్దా చేయడానికి నిరాకరిస్తా వెందుకు? మేమూ మనుషులమే, అయితే రాజాజ్ఞను పాటిస్తాము.' అతను సమాధానంగా చెప్పాడు, 'మీరు అమాయకులు, ఒక నశ్వరుడయిన మనిషి, రేపు మట్టిలో కలసిపోయేవాడు, తన గొప్పదనాన్ని అంగీకరించ బడటానికి అర్హుడు కాగలడా? ఒక స్త్రీ కడుపున పుట్టిన వానికి, నిన్న పిల్లవాడుగా ఉండి, నేడు యువకుడయి, రేపు ముసలి వాడయిపోయి ఎల్లుండి చనిపోయే వానికి నేను సజ్దా చేయవలెనా? కాదు, నేను అనాది, అనంతు డయిన దైవానికే మోకరిల్లుతాను, ఆయన నిత్య సజీవుడు, స్థిరంకరుడు... ఆయన విశ్వ సృష్టికర్త, అధిపతి, నేను కేవలం ఆయన్నే గౌరవిస్తాను, మరెవరినీ కాదు."

ఈ ప్రసంగం ఖుర్‌ఆన్ అవతరణకు దాదాపు వెయ్యి సంవత్స రాలకు ముందు ఒక ఇస్రాయీలీయ విశ్వాసి నోట వెలువడింది. ఇందులో దైవేతర శక్తులకు సజ్దా చెయ్యడం, ధర్మసమ్మతం అన్న భావం చూచాయగా కూడా లేదు.

71. ఈ సందర్భంలో మహనీయ యూసుఫ్ (అ) నోట వెలువడిన ఈ కొన్ని వాక్యాలు ఒక నిజమయిన విశ్వాసి సచ్చరితను వింతయిన మనోజ్ఞ రూపంలో చిత్రిస్తున్నాయి. ఎడారి కాపరుల కుటుంబంలోని ఒక వ్యక్తిని స్వయంగా అతని సోదరులే ఈర్ష్య కారణంగా చంపివేయాలని కోరుకోగా, అతను జీవితంలోని మెట్టపల్లాలను చవిచూస్తూ కడకు ప్రాపంచిక ప్రగతి శిఖరాల చివరి మొనకు చేరుకున్నాడు. కరవుకాటుకు దెబ్బతిన్న

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهِ اِلَيْكَ ۚ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ
اَجْمَعُوْٓا اَمْرَهُمْ وَهُمْ يَمْكُرُوْنَ ﴿١٠٢﴾ وَمَآ اَكْثَرُ النَّاسِ وَلَوْ حَرَصْتَ
بِمُؤْمِنِيْنَ ﴿١٠٣﴾ وَمَا تَسْـَٔلُهُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ ۭ اِنْ هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ﴿١٠٤﴾ ع ۱۱

102 - 104 ముహమ్మద్, ఈ గాధ అగోచర సమాచారానికి సంబంధించింది, మేము నీకు వహీ ద్వారా అందజేస్తున్నాము, లేకపోతే, యూసుఫ్ సోదరులు పరస్పరం ఏకీభావంతో కుట్ర పన్నుతున్న సమయాన నీవు అక్కడ లేవు. అయితే నీవు ఎంతగా కోరుకున్నప్పటికీ ఈ జనంలోని అనేక మంది అసలు నమ్మడానికే సిద్ధంగా లేరు.[72] నిజానికి ఈ సేవలొనరుస్తూ నీవు వారి నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అర్థించడం లేదు. ఇదంతా ఒక హితబోధన, ప్రపంచ ప్రజలందరికి సర్వసామాన్యమయినది.[73] ع 11

అతని కుటుంబ సభ్యులు అతని సహాయార్థులయి అతని సన్నిధిలోకి వస్తారు. అతన్ని చంపివెయ్యాలనుకున్న ఈర్ష్యగొన్న అతని సోదరులు కూడా అతని రాజసింహాసనం ముందు తలవంచుకు నిలబడతారు. ఈ సందర్భంలో సాధారణతః ప్రపంచ రీతిననుసరించి, గర్వించడం, గొప్పలు చెప్పుకోవడం, నిందలు నిష్ఠూరాలు మోపడం, వ్యంగ్యం వెటకారాలు, ఎత్తి పొడుపులు విసురుకోవడం జరుగుతుంది. కాని ఒక నిజమయిన దైవభక్తుడు, ఈ సందర్భంలో పూర్తిగా భిన్నమయిన నీతినే ప్రదర్శిస్తాడు. అతను ఈ ప్రగతికి ఉబ్బి గర్వించడానికి బదులు తనకు ఈ స్థానాన్ని ప్రసాదించి దైవం చేసిన మహోపకారాన్ని కొనియాడుతాడు. తన కుటుంబీకులు వయో ప్రారంభంలో తన మీద చేసిన అత్యాచారాలకుగాను వారిని అధిక్షేపించడు. దానికి భిన్నంగా దైవం ఇన్ని దినాల వేర్పాటు తరువాత వారిని కలిపినందుకు కృతజ్ఞతలు అర్పించుకుంటాడు. ఈర్ష్యగొన్న తన సోదరులకు వ్యతిరేకంగా ఒక్క నిష్ఠూరపు మాటనయినా పలకడు. వారు తన ఎడల చెడుగా ప్రవర్తించారని కూడా అనడు. పైగా వారి పక్షాన తానే పూచి తీసుకుని కారణాన్ని తెలుపుతాడు. షైతాన్ తనకూ వారికీ మధ్యన చెడును కల్పించాడని అంటాడు. జరిగిన ఆ చెడుగులోనూ చెడు కోణాన్ని వదలి అందులో ఎదురయిన మంచి కోణాన్ని ఎత్తి చూపుతాడు. దైవం తనను ఈ ఉన్నత స్థానానికి చేర్చదలిచాడు గనుక దానికి ఈ సూక్ష్మమయిన ఉపాయాన్ని ఆయనే ఏర్పాటు చేశాడు అని అంటాడు. అంటే సోదరులచేత దైవం చేయించిన చెడులోనే దైవ వివేచన ప్రకారం, తనకు శుభం ఉండిందన్న మాట. కొన్ని మాటల్లో ఇదంతా తెలిపిన తరువాత అతను పరవశత్వంతో దైవం సమక్షంలో మోకరిల్లుతాడు. ఆయనకు కృతజ్ఞతలు అర్పించుకుంటాడు: నీవు నాకు రాజ్య పరిపాలనాధికారాలు ప్రసాదించావు, నాకు అనేక సామర్థ్యాలు ప్రసాదించావు. వాటి కారణంగా నేను జైలులో పడి కుళ్ళి పోవడానికి బదులు, నేడు ప్రపంచంలోని అతి పెద్ద సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్నాను అంటూ చివరిగా దైవాన్ని కోరేదేమిటీ? - ప్రపంచంలో జీవించి ఉన్నంతకాలం నీ దాస్యం, నీ ఆరాధనా మార్గంపైన సుస్థిరంగా నిలవాలని, ప్రపంచం నుండి నిష్క్రమించే టప్పుడు సజ్జనులయిన దైవభక్తులలో చేరిపోవాలని మాత్రమే కోరుకుంటాడు. ఎంత ఉన్నతం, ఎంత పరిశుద్ధం ఈ శీలం, ఈ దృష్టాంతం.

మహనీయ యూసుఫ్ చేసిన ఈ విలువయిన ప్రసంగం కూడా బైబిల్‌లోనూ, తల్మూద్‌లోనూ చోటు చేసుకోలేకపోయింది. వింతయిన విషయం ఏమిటంటే ఈ గ్రంథాలు గాధల అనవసర వివరాలతోనయితే నిండి ఉన్నాయి కాని నైతికంగా విలువయిన ప్రవక్తల నిజమయిన బోధనల్ని, వారి వాస్తవ ధ్యేయాన్ని, వారి సచ్చరితలోని గుణపాఠం గరిపే కోణాలను తెలిపే వివరాలతో పూర్తిగా లుప్తమయి ఉన్నాయి.

ఇక్కడ ఈ గాధ ముగుస్తోంది. అందువల్ల పఠితలను ఇక్కడ హెచ్చరించడం అవసరం. హజ్రత్ యూసుఫ్ (అ) గాధను గురించి ఖుర్‌ఆన్ చేసిన ఉల్లేఖనం ప్రత్యేకమయిన ఉల్లేఖనం. ఇది బైబిల్ లేదా తల్మూద్‌లోని గాధకు ప్రతిరూపం కాదు. ఈ

وَكَاَيِّنْ مِّنْ اٰيَةٍ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ يَمُرُّوْنَ عَلَيْهَا وَهُمْ عَنْهَا
مُعْرِضُوْنَ ﴿١٠٥﴾ وَمَا يُؤْمِنُ اَكْثَرُهُمْ بِاللّٰهِ اِلَّا وَهُمْ مُّشْرِكُوْنَ ﴿١٠٦﴾

105 - 108 భూమీ[74] ఆకాశాలలో ఎన్నో సూచనలున్నాయి, జనం వాటిని దాటుకుంటూ పోతారు కాని వాటి పట్ల ఏ మాత్రం శ్రద్ధచూపరు.[75] వీరిలో చాలా మంది దైవాన్ని విశ్వసిస్తారు, కాని ఆయనతోపాటు ఇతరుల్నీ ఆయనకు సహవర్తులుగా భావిస్తారు.[76]

మూడు గ్రంథాలను పోల్చి చదివితే గాధలోని అనేక ప్రముఖ అంశాలలో దివ్యఖుర్‌ఆన్‌లోని ఉల్లేఖనం ఈ రెండు గ్రంథాల ఉల్లేఖనాలకు భిన్నంగా ఉందని ఇట్టే తెలుస్తుంది. కొన్ని విషయాలయితే ఖుర్‌ఆన్ ఆ రెంటికీ అదనంగా తెలుపుతుంది. కొన్ని విషయాలు వాటికన్నా తక్కువగా ఉల్లేఖిస్తుంది. కొన్ని అంశాలలో వాటిని ఖండిస్తుంది. అందువల్ల ప్రవక్త మహనీయులు (స) వినిపించిన గాధ బనీ ఇస్రాయీల్ నుండి విని ఉంటారని ఎవరూ చెప్పడానికి వీలు లేదు.

72. అంటే ఈ జనం అవలంబిస్తున్న మొండి వైఖరి వింతగా ఉంది. నీ దైవదౌత్యాన్ని పరీక్షించడానికి వీరు బాగా ఆలోచించి, సలహా సంప్రతింపుల తరువాత ఒక విషయాన్ని కోరారు. వారి కోరిక నీవు నిండు సభలో అప్పటికప్పుడే నెరవేర్చావు. ఇకనయితే వీరు నిన్ను విశ్వసించడానికి ఏ మాత్రం జాప్యం చెయ్యరని బహుశా నీవు ఆశిస్తూ ఉండవచ్చు. ఈ ఖుర్‌ఆన్‌ని నీవు స్వయంగా రచించడం లేదని, నిజంగానే నీకు దైవవాణి అందుతోందని వీరు నమ్మడానికి వెనుకాడరని ఆశించి ఉంటావు. కాని, వీరు ఇప్పటికి కూడా నమ్మరన్నది నిశ్చయంగా తెలుసుకో. తాము తిరస్కారం పైన నిలకడ చూపేందుకు మరేదయినా సాకు వెదికి తీస్తారు. ఎందుకంటే వీరు నమ్మకపోవడానికి అసలు కారణం, నీ నిజాయితీ పట్ల సంతృప్తి చెందక కాదు, ఈ విషయంలో ఏదయినా సమంజసమయిన ఆధారం కావాలని నిండు మనసుతో వీరు ఆకాంక్షిస్తున్నారన్నది, అది వారికి ఇంకా దొరకలేదన్నది మూలకారణం కాదు. అసలు కారణం వీరు నీ మాటను నమ్మదలచకపోవడం. అందువల్ల వారికి కావలసింది విశ్వసించడానికి ఏదయినా నిదర్శనం కాదు, విశ్వసించకపోవడానికి ఏదయినా సాకు. ఇలా చెప్పడంలోగల ఉద్దేశం, ప్రవక్త మహనీయులకు ఏదయినా అపార్థం ఉంటే దాన్ని నివారించడం కాదు, బాహ్యంలో ఆయన్నే సంబోధించినా అసలు ఉద్దేశ్యం ఈ ప్రసంగం వింటున్న సమాజంలోని జనుల్ని సంబోధించడం; ఎంతో సున్నితంగా, భావగర్భితంగా వారి మొండితనాన్ని తెలిపి హెచ్చరించడం. వారు అయన్ని (స) పరీక్షించడానికి తమ సభలోకి పిలిపించారు. అకస్మాత్తుగా బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ వెళ్ళడానికి గల కారణాలను, ఆ గాధను వినిపించమని కోరారు. దానికి బదులుగా అక్కడే, అప్పటికప్పుడే పూర్తి గాధను వారికి వినిపించారు ప్రవక్తశ్రీ(స). చివరిలో ఈ చిన్న వాక్యం వినిపించి వారి ముందు అద్దమూ ఉంచడం జరిగింది. మొండి జనులారా, ఇందులో మీ ముఖాలు చూసుకోండి, మీరు ఏ ముఖంతో పరీక్షించాలని అనుకున్నారు? బుద్ధిగల వారు పరీక్షించినప్పుడు సత్యం రుజువయితే దాన్ని అంగీకరిస్తారు. కాని మీరయితే అడిగిన సాక్ష్యాధారాలు దొరికినప్పటికీ అంగీకరించని మొండిఘటాలు.

73. పై హెచ్చరిక తరువాత ఈ రెండవ హెచ్చరిక మరింత సున్నితమయింది. ఇందులో అధిక్షేపణ కోణం తక్కువగానూ అవగాహనపరిచే కోణం అధికంగానూ ఉంది. దీని సంబోధన కూడా బయటికి దైవ ప్రవక్త (స)ను ఉద్దేశించినట్లే ఉన్నా నిజానికి అసలు సంబోధితులు తిరస్కారుల సమూహమే. ఉద్దేశ్యం ఇలా బోధపరచడం, "బుద్ధిమంతులారా, కాస్త ఆలోచించండి, మీరు అవలంబిస్తున్న ఈ మొండి వైఖరి ఎంత అనుచితమయిందో. ప్రవక్త తన వ్యక్తిగత ప్రయోజనం కొరకు ఈ సందేశ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి ఉన్నా లేదా అతను తన సొంత లాభం కోసం ఏదయినా కోరి ఉన్నా, ఈ స్వార్థపరుని మాట వినే అవసరంలేదని మీరు అనుకునే అవకాశముండేది. కాని మీరు గమనిస్తూనే ఉన్నారు; ఈ వ్యక్తి నిస్వార్థపరుడు, మీ మేలు కొరకు, ప్రపంచ ప్రజలందరి మేలు కొరకు ఈ ఉపదేశాలు

أَفَأَمِنُوٓا۟ أَن تَأْتِيَهُمْ غَٰشِيَةٌ مِّنْ عَذَابِ ٱللَّهِ أَوْ تَأْتِيَهُمُ ٱلسَّاعَةُ
بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿١٠٧﴾ قُلْ هَٰذِهِۦ سَبِيلِىٓ أَدْعُوٓا۟ إِلَى ٱللَّهِ ۚ عَلَىٰ
بَصِيرَةٍ أَنَا۠ وَمَنِ ٱتَّبَعَنِى ۖ وَسُبْحَٰنَ ٱللَّهِ وَمَآ أَنَا۠ مِنَ ٱلْمُشْرِكِينَ ﴿١٠٨﴾

వీరు సంతృప్తి చెంది జీవిస్తున్నారా, దేవుని శిక్షా యాతన ఏదీ వీరిని పట్టి చుట్టుముట్టదనీ లేదా వారు ఏమరుపాటుగా ఉన్నప్పుడు అకస్మాత్తుగా ప్రళయ ఘడియ వచ్చి వారిని ఆక్రమించుకోదనీ[77] ధీమాగా ఉన్నారా? నీవు వారికి స్పష్టంగా చెప్పివెయ్యి, "నా మార్గమయితే ఇది, నేను దైవం వైపునకు పిలుపునిస్తున్నాను, నేను స్వయంగానూ పూర్తి వెలుగులో నా దారిని చూసుకుంటున్నాను, నా సహచరులు కూడా (నాతో పాటున్నారు), అల్లాహ్ పరిశుద్ధుడు,[78] దైవానికి సహవర్తులు కల్పించే వారితో నాకు ఎలాంటి సంబంధం లేదు."

చేస్తున్నాడు. అతని స్వప్రయోజన మేదీ అందులో దాగిలేదు. అలాంటప్పుడు ఈ విధంగా మొండిగా వ్యతిరేకించడంలో గల హేతువేమిటీ? ఒక మనిషి ఒక మాటను ఎలాంటి స్వప్రయోజనం లేకుండా అందరి మేలు కోరి చెబుతున్నప్పుడు అతని పట్ల ఎవరయినా అనవసరంగా మంకుపట్టు వహించే కారణమేముంది? నిండు మనసుతో అతని మాట వినండి. మనసుకు ఒప్పినట్లయితే ఒప్పుకోండి లేకపోతే మానెయ్యండి.

74. పై పదకొండు రుకూల (104 ఆయత్‌ల)లో మహనీయ యూసుఫ్ (అ) గాధ ముగిసింది. దైవవాణి ఉద్దేశ్యం కథ చెప్పడమే అయితే ఇక్కడ ఈ ప్రసంగం ముగియవలసింది. కాని ఈ గాధ వినిపించడంలో ఒక ఉద్దేశ్యం ఉంది. ఆ ఉద్దేశ్య ప్రచారం కొరకు అవకాశం దొరికినా జారవిడిచే ప్రసక్తే లేదు. జనం స్వయంగానే ప్రవక్త (స)ను పిలిచారు కాబట్టి, కథ వినడానికి వారు చెవులొగ్గి ఆసక్తిగా వింటున్నారు గనుక, వారు కోరిన విషయం పూర్తికాగానే కొన్ని వాక్యాలు అసలు ఉద్దేశ్యానికి సంబంధించినవి కూడా చెప్పడం జరిగింది. అత్యంత సమగ్రంగా ఈ కొన్ని వాక్యాల్లోనే ప్రబోధన, సందేశం ఇత్యాది విషయాలన్నీ ఏకత్రం చెయ్యబడ్డాయి.

75. దీని ఉద్దేశ్యం జనుల్ని వారి ఏమరుపాటును గురించి హెచ్చరించడం. భూమ్యాకాశాలలోని సమస్త వస్తువులు వాటి స్థానాన కేవలం ఆయా వస్తువులే కాదు, అవి సంకేతాలు కూడా. ఆ సంకేతాలు యదార్థాన్ని సూచిస్తున్నాయి. ఈ వస్తువుల్ని కేవలం ఆయా వస్తువులుగా చూసేవారు వాటిని మానవీయ దృష్టితోకాక పాశవిక దృష్టితో చూస్తున్నారన్న మాట. చెట్టును చెట్టుగా, గుట్టను గుట్టగా, నీటిని నీరుగా పశువులు కూడా చూస్తాయి. తమ తమ అవసరాల కనుగుణంగా ఆ వస్తువుల ఆవశ్యకత ఏమిటో కూడా ప్రతి జంతువుకు తెలుసు. కాని మనిషికి ఇంద్రియ జ్ఞానంతోపాటు ఆలోచించే మస్తిష్కం కూడా ఇవ్వబడింది. దాని లక్ష్యం కేవలం వస్తువుల్ని వస్తువులుగా చూడటం మాత్రమేకాక, వాటి ఆవశ్యకత, ఉపయోగం తెలుసుకునేందుకు మాత్రమేకాక, దాని అసలు ఉద్దేశ్యం, మనిషి సత్యాన్వేషణ జరపాలన్నది, వస్తువులలోని సంకేతాల ద్వారా సత్యాన్ని ఆవిష్కరించాలన్నది. ఈ విషయంలోనే జనులు అత్యధికంగా ఏమరుపాటు కనబరుస్తున్నారు. ఈ ఏమరుపాటే వారిని మార్గవిహీనతకు గురిచేసింది. హృదయాలకు ఈ విధంగా తాళం వేసుకోవడం జరగకపోతే ప్రవక్తల మాటను అర్థంచేసుకోవడం, వారి మార్గదర్శకత్వం ద్వారా ప్రయోజనం పొందడం జనులకు ఇంత కష్టమయ్యేది కాదు.

76. పై వాక్యంలో సూచనప్రాయంగా తెలిపిన ఏమరుపాటుకు ఇది సహజ పరిణామం. జనులు మార్గ చిహ్నాలను ఉపేక్షించినప్పుడు రుజుమార్గం నుండి తప్పిపోయారు, చుట్టున ఉన్న పొదల్లో చిక్కుకుపోయారు. అప్పటికీ అసలు గమ్యాన్ని పూర్తిగా విస్మరించిన వారు దైవమే తమ సృష్టికర్త అని, పోషకుడని అంగీకరించని వారు తక్కువ. చాలా మంది మార్గ

وَمَآ اَرۡسَلۡنَا مِنۡ قَبۡلِكَ اِلَّا رِجَالًا نُّوۡحِىۡۤ اِلَيۡهِمۡ مِّنۡ اَهۡلِ الۡقُرٰى‌ؕ اَفَلَمۡ يَسِيۡرُوۡا فِى
الۡاَرۡضِ فَيَنۡظُرُوۡا كَيۡفَ كَانَ عَاقِبَةُ الَّذِيۡنَ مِنۡ قَبۡلِهِمۡ‌ؕ وَلَدَارُ الۡاٰخِرَةِ خَيۡرٌ
لِّلَّذِيۡنَ اتَّقَوۡا‌ؕ اَفَلَا تَعۡقِلُوۡنَ ۝ حَتّٰٓى اِذَا اسۡتَيۡـَٔسَ الرُّسُلُ وَ ظَنُّوۡۤا اَنَّهُمۡ قَدۡ
كُذِبُوۡا جَآءَهُمۡ نَصۡرُنَا ۙ فَنُجِّىَ مَنۡ نَّشَآءُ‌ؕ وَلَا يُرَدُّ بَاۡسُنَا عَنِ الۡقَوۡمِ الۡمُجۡرِمِيۡنَ ۝

109 - 110 ముహమ్మద్, నీకు పూర్వం మేము పంపిన సందేశహరులందరు కూడా మానవులే, ఆయా బస్తీలలో నివసించే వారిలోని వారే, వారికే మేము 'వహీ' సందేశాన్ని అందజేస్తూ వచ్చాము. మరయితే వీరు భువిలో సంచరించి చూడలేదా, తమకు పూర్వం గతించిన జాతుల పరిణామఫలం వీరికి కానరాలేదా? నిస్సందేహంగా, (ప్రవక్తల మాట విని) ధర్మనిష్ఠ వైఖరిని అవలంబించిన వారి కొరకు పరలోక గృహమే మరీ ఉత్తమమయినది. మీరు ఇకనైనా అర్థం చేసుకోలేరా?[79] (పూర్వపు ప్రవక్తల విషయంలోనూ ఇదే జరిగింది, వారు సుదీర్ఘకాలాల వరకు బోధపరుస్తూ ఉన్నా జనులు వారి మాట వినలేదు) కడకు, ప్రవక్తలు జనుల పట్ల నిరాశకు లోనయినప్పుడు, జనం కూడా తమకు చెప్పినదంతా అబద్ధమని అనుకుంటూ ఉండగా అకస్మాత్తుగా మా సహాయం దైవ ప్రవక్తలకు అందింది. మరిలాంటి సందర్భం ఆసన్నమయినప్పుడు మా నియమం ప్రకారం మేము తలచిన వారిని కాపాడు కుంటాము, అపరాధుల విషయంలోనయితే మా శిక్షా యాతన దాటవేయడం ఎవరితరమూ కాదు.

విహీనతకులోనై ఉన్నా అది దైవ తిరస్కార మార్గవిహీనత కాదు, బహుదైవారాధన మార్గవిహీనత. అంటే వారు దేవుడులేడని అనరు, దేవుని ఉనికిలో, ఆయన గుణగణాలలో, ఆయన అధికారాల్లో, ఆయన హక్కుల్లో ఏదో విధంగా ఇతరులు కూడా భాగస్వాములన్న అపోహకు లోనయి ఉన్నారు. భూమ్యాకాశాల్లో ఉన్న సూచనల్ని, ఎల్లెడలా, అనుక్షణం దేవుని ఏకత్వానికి సాక్ష్యమిస్తున్న ఆ సూచనల్ని వీరు గుణపాఠం గ్రహించే దృష్టితో చూసి ఉన్నట్లయితే ఈ అపోహకు లోనయి ఉండేవారు కారు.

77. దీని ద్వారా జనుల్ని హెచ్చరించడం అసలు ఉద్దేశ్యం. జీవితపు గడువు, సుదీర్ఘమయిందని భావించి, వర్తమానపు శాంతిని శాశ్వతమనుకుని, భావి చింతను ఎప్పుడో రానున్న కాలానికి వదలిపెట్టకండి. ఏ వ్యక్తికయినా సరే అతని జీవన వ్యవధి ఫలానా కాలం వరకు తప్పనిసరిగా ఉంటుందని చెప్పేందుకు ఎలాంటి గ్యారంటీ లేదు. తనను పట్టుకోవడం అకస్మాత్తుగా ఎప్పుడు జరుగుతుందో, ఎక్కడ ఏ స్థితిలో తనను పట్టుకుని పిలువనంపడం జరుగుతుందో ఎవ్వరికీ తెలియదు. భావి తెర చాటున మీ కొరకు ఏమి దాగి ఉందో ఒక్క క్షణం ముందు వరకు కూడా మీకు సమాచారం అందదు. అందువల్ల ఏదయినా చెయ్యదలిస్తే ఇప్పుడే చేసుకోండి. మీరు పయనిస్తున్న జీవన పథాన ముందుకు సాగే ముందు నిలబడి కాస్త ఆలోచించండి, ఈ మార్గం సరయినదేనా అని. అది సరయినదే అనడానికి నిజంగా మీకు ఆధారం దొరుకుతుందా? అది రుజుమార్గమనడానికి విశ్వనిదర్శనాలలో ఆధారాలు ఏమయినా కానవస్తున్నాయా? ఆ మార్గాన్ని అనుసరించడం వల్ల మానవాళి ఇంతకు ముందు పొందిన ఫలాలూ, నేడు నాగరికతలో ముందుకు వస్తున్నటువంటి దాని ఫలితాలు, మీరు సరిగ్గానే పయనిస్తున్నారని ధ్రువపరుస్తున్నాయా? గమనించండి.

78. అంటే ఆయన తనకు ఆపాదిస్తున్న మాటలకు అతీతుడు పరిశుద్ధుడు; బహుదైవారాధనా విశ్వాసం ఏదయినా సరే, దాని ప్రకారం ఆయనకు తప్పనిసరిగా ఆపాదించబడే కొరతలు,

لَقَدْ كَانَ فِيْ قَصَصِهِمْ عِبْرَةٌ لِّاُولِي الْاَلْبَابِ ؕ مَا كَانَ حَدِيْثًا يُّفْتَرٰى وَلٰكِنْ تَصْدِيْقَ
الَّذِيْ بَيْنَ يَدَيْهِ وَتَفْصِيْلَ كُلِّ شَيْءٍ وَّهُدًى وَّ رَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿۱۱۱﴾ ع ۱۲

111 పూర్వజనుల ఈ గాథల్లో బుద్ధి వివేకాలున్న వారికి గుణపాఠం ఉంది. ఖుర్‌ఆన్‌లో వివరించే ఈ విషయాలన్నీ కాల్పనికమయిన మాటలు కావు, పైగా ఇవి లోగడ వచ్చిన గ్రంథాలనే ధ్రువీకరిస్తున్నాయి, (వీటిలో) ప్రతి విషయానికి వివరణలు,[80] విశ్వాసం గైకొనే వారి కొరకు మార్గదర్శనం, కారుణ్యం కూడా ఉన్నాయి. ع 12

బలహీనతలు అన్నింటిరీత్యా పరిశుద్ధుడు. బహుదైవారాధనకు తార్కిక ఫలితంగా ఆయనకు ఆపాదించే లోపాలు, కొరతలు, చెడుగులు అన్నింటి దృష్ట్యా పరిశుద్ధుడు.

79. ఇక్కడ ఒక పెద్ద విషయాన్ని రెండు మూడు వాక్యాల్లో సంగ్రహంగా చెప్పడం జరిగింది. దాన్ని వివరంగా చెప్పవలసి వస్తే ఇలా చెప్పవచ్చు: ఈ జనం నీ మాట పట్ల శ్రద్ధ చూపక పోవడానికి కారణం, నిన్న వారి పట్టణంలో పుట్టిన వ్యక్తి వారి కళ్ళ ఎదుటే పిల్లవానిగా పెరిగి యువకుడయిన వాడు, యువకునిగా ఎదిగి ముసలివాడయిన వ్యక్తి, అకస్మాత్తుగా దైవం చేత దూతగా నియమించబడ్డాడంటే ఎలా నమ్మడం? ఇదే వారి సంశయం. కాని నిజానికి ఇది వారనుకున్నంత ఆశ్చర్యకర మయిన విషయం కాదు. ప్రపంచంలో వీరికే కొత్తగా కలుగు తున్న తొలి అనుభవం కూడా కాదు. ఇంతకు పూర్వం కూడా దైవం తన ప్రవక్తల్ని పంపాడు. వారంతా మానవులే. ఇంకా అకస్మాత్తుగా ఒక వ్యక్తి ఏదయినా పట్టణంలో సాక్షాత్కరించి నేను ప్రవక్తగా పంపబడ్డాను అని ప్రకటించడం కూడా ఎన్నడూ జరగలేదు. దానికి బదులు మానవుల సంస్కరణకు ప్రభవింప జేయబడిన వారంతా ఆయా బస్తీలకు, నగరాలకు చెందిన వారే. ఈసా, మూసా, ఇబ్రాహీమ్, నూహ్ (అలైహిముస్సలామ్) నిజానికి ఎవరు? ఇక మీరే గమనించండి. వారి సంస్కరణా సందేశాన్ని స్వీకరించని జాతులు, తమ నిరాధారమయిన ఆలోచనల వెంట, కళ్ళెంలేని కోరికల వెంట పరుగెత్తిన జాతులు ఎలాంటి పరిణామ ఫలాన్ని అనుభవించాయో! మీ వాణిజ్య ప్రయాణాలలో ఆద్, సమూద్, మద్యన్, లూత్ జాతులు సర్వనాశనమయిన ప్రాంతాలగుండా మీరు స్వయంగా తిరిగి ఉన్నారు. మీకు అక్కడ ఎలాంటి గుణపాఠం కలగలేదా? ప్రపంచంలో వారు చవిచూసిన ఈ పరిణామమే, పరలోకంలో ఇంతకన్నా హీనమయిన ఫలితాన్ని ఎదుర్కోబోతున్నారని చాటుతుందే, గమనించలేరా? ఇంకా ప్రపంచంలో తమ్ముతాము సంస్కరించుకున్న వారు ప్రపంచంలోనే సవ్యమయిన జీవితం గడుపుతూ ఉండగా పరలోకంలో వారి ఫలితాలు అంతకన్నా ఉత్తమంగా ఉంటాయని అది చాటడం లేదా?

80. అంటే మానవుని మార్గదర్శకత్వం కొరకు అవసరమయిన ప్రతి విషయానికీ వివరణ అన్న మాట. "ప్రతి విషయానికి వివరణ" అంటే కొందరు, లోకంలోగల సమస్త వస్తువుల, విషయాల వివరణ అని అనుకుంటారు. తరువాత వారికి చిక్కులు ఎదురవుతాయి. దివ్యఖుర్‌ఆన్‌లో అడవులను గురించి, వైద్యం గురించి, గణితశాస్త్రం గురించి, ఇంకా ఇతర శాస్త్రాలు, కళల గురించి ఏ వివరాలూ లేవే అని ఆందోళన చెందుతారు.

విషయ అనుక్రమణిక
INDEX OF SUBJECTS

అ

అజ్ఞానం

- ఖుర్‌ఆన్ దృష్టిలో 'అజ్ఞానం' ఏమిటి— 61, 62, 300, 373

అజ్ఞానపు మూఢనమ్మకాలు

(చూడండి 'షిర్క్', 'అరబ్బులు')

అత్యాచారం

(జులుమ్)

- పాప కార్యం, దేవుని అవిధేయత అత్యాచారమే— 11, 72, 74, 76, 118, 313, 319, 343, 367
- దేవుని శాసనాన్ని ఉల్లంఘించడం తమకు తాము అత్యాచారం చేసుకోవడమే— 163
- దురభిమానం, మంకుతనం కారణంగా సత్యాన్ని అంగీకరించకపోవడం తమకు తాము అత్యాచారం చేసుకోవడమే— 252, 320
- సత్యవిరుద్ధమయిన మాట పలకడం అత్యాచారమే— 293
- దైవసందేశహరుల పిలుపునకు విశ్వాసం గైకొనని వారు అత్యాచారులు (జాలిమ్‌లు)—236, 254
- దైవప్రవక్తల్ని తిరస్కరించడం అత్యాచారం— 20, 182, 295, 308, 319
- అల్లాహ్ ఆయత్‌లను కాదనేవారు అత్యాచారులు— 24, 52, 84, 128, 239, 250
- దైవప్రవక్తనని అబద్ధం పలికేవాడు జాలిమ్ (అత్యాచారి)— 20, 239
- షిర్క్ చేసేవారు జాలిమ్ (అత్యాచారు)లు — 67, 276
- పరలోకాన్ని కాదనేవారు అత్యాచారులు— 25, 290
- దైవం ప్రసాదించిన ఇంద్రియ జ్ఞానాన్ని ఆయన అనుగ్రహించిన బుద్ధిని వినియోగించుకోనివారు అత్యాచారులు— 25, 290
- భోగవిలాసాలలో మంచినీ చెడునూ మరచిపోయే వారు అత్యాచారులు— 325
- దైవమార్గాన అవరోధాలు కల్పించే వారు అత్యాచారులు— 25, 290
- ద్వంద్వ నీతిపరులు అత్యాచారులు— 169, 201
- తిరస్కారుల ఎడల ప్రేమ కలిగి ఉండేవారు అత్యాచారులు— 157
- అత్యాచారులకు సన్మార్గ బోధన జరగదు— 156, 201
- అత్యాచారులకు సఫలత ప్రాప్తంకాదు— 343
- అత్యాచారులకు దేవుని అభిశాపం— 25, 290
- అత్యాచారులకు దేవుని శిక్ష ఎంతో దూరాన లేదు— 313
- అత్యాచారుల అంతిమ పరిణామం— 5, 7, 24, 74, 128, 236, 254, 290, 297, 308

అనుసరణ

(తక్లీద్)

- ఆద్ జాతి పూర్వీకుల అనుసరణకు పట్టుపట్టడం— 37
- సమూద్ జాతి పట్టుపట్టడం— 306
- షుఅయ్‌బ్ జాతి పట్టుపట్టడం— 314
- ఫిర్‌ఔన్ జాతి పట్టుపట్టడం— 264
- అరబ్బు ముష్రికులు పట్టుపట్టడం— 15
- అంధానుసరణ, మార్గవిహీనతకు ప్రముఖ కారణాల లోనిది— 322, 323

అన్బియా

(చూడండి 'నబువ్వత్')

అన్సార్

- వారు ఎటువంటి సంకల్ప నిరతితో ప్రవక్త మహ

నీయులను (స) మదీనా విచ్చేసేందుకు ఆహ్వానించారు— 100, 101
- వారికి మక్కా తిరస్కారుల అల్టిమేటం— 101, 103
- బద్ర్ యుద్ధంలో వారి ఆత్మార్పణా నిరతి— 105, 107
- ఇస్లామ్ వారి పరస్పర వైరాన్ని ఎలా రూపు మాపింది— 133

అభిశాపం

(లానత్)
- దేవుని అభిశాపానికి ఎటువంటివారు అర్హులు— 25, 181, 290, 305, 319

అమ్ర్ బిల్ మారూఫ్ నహి అనిల్ మున్కర్

(మంచిని ఆదేశించడం చెడును నిరోధించడం)
- దాని ప్రాముఖ్యత మానవజీవితంలో— 76-78, 324, 325
- అది విశ్వాసుల ప్రత్యేకత — 183, 206
- అది ప్రవక్త (స) సందేశంలో ఒక ప్రధానాంశం— 70

అరబ్బులు
- అజ్ఞానకాలంలో వారి ఆచారాలు— 14, 146, 147, 148, 164-166
- వారు తమ ఈ ఆచారాలను దైవధర్మబోధనలుగా భావించేవారు— 15, 16

  వారి షిర్క్ ఏ విధమయింది

  (చూడండి 'షిర్క్'-అరబ్బు ముష్రికుల షిర్క్ ఏ విధమయినది)
- వారి అజ్ఞాన పూర్వకమయిన ఆలోచనలు— 16, 17, 241
- వారి ఆరాధనా విధానం— 122
- వారు తాత ముత్తాతల అనుకరణకు మొండిపట్టు పట్టేవారు— 15
- ఇస్లామీయ రాజ్యప్రారంభంలో బద్దూ (పల్లెవాసు)ల స్థితి— 193
- అరేబియా నుండి అజ్ఞానాన్ని పారద్రోలడానికి ఇస్లామీయ రాజ్యం చేసిన కృషి —218
- అరేబియాలో ఇస్లామ్ నెలకొల్పిన సర్వతోముఖ విప్లవం— 172-174

  (మరిన్ని వివరాలకు చూడండి 'షిర్క్', 'ముహమ్మద్' (స)

అర్ష్

(విశ్వపరిపాలనా కేంద్రం)
- అల్లాహ్ అర్ష్‌పైన ఆసీనుడయ్యాడంటే భావం— 28, 228
- ఖుర్‌ఆన్‌లో 'ఇస్తవా అలల్‌అర్ష్' (అర్ష్ పైన సుఖాసీనుడయ్యాడు) అనే పదాలు మాటిమాటికీ ఎందుకు వచ్చాయి— 28
- మహోన్నతమయిన అర్ష్ — 221
- అది నీటిపై ఉందంటే భావం— 284

అల్లాహ్
- అహ్మముల్ హాకిమీన్— 300
- అర్హముర్రాహిమీన్ (దయ గలవారిని మించిన దయగలవాడు) — 67, 364, 374
- బసీర్ (అంతా చూసేవాడు) — 123
- తవ్వాబ్ (మాటిమాటికీ మన్నించేవాడు)— 196, 211
- హకీమ్ (వివేచనాపరుడు, విజ్ఞతగలవాడు) — 114, 127, 132, 134, 135, 155, 159, 167, 175, 183, 193, 198, 201, 281, 337, 372, 377
- హమీద్— 310
- ఖబీర్— 282
- ఖైరుల్ హాకిమీన్ (అధికారులలో ఉత్తముడు) — 45, 278, 372
- ఖైరుల్ గాఫిరీన్ (క్షమించేవారిలో ఉత్తముడు) — 69
- ఖైరుల్ ఫాతిహీన్ (విజేతలలో ఉత్తముడు) — 46
- ఖైరుల్ మాకిరీన్ (పన్నాగాలు పన్నడంలో ఘనుడు) — 120

- దైవానికి 'పన్నాగం' అనే పదం ఏ భావంలో ప్రయోగించబడుతుంది—243
- రబ్బుల్ ఆలమీన్ (సకలలోక ప్రభువు) — 28, 32, 35, 53, 57, 249
- రహీమ్ (కరుణామయుడు)— 69, 77, 134, 135, 150, 158, 191, 194, 196, 210, 211, 276, 297, 316, 358, 375
- రఊఫ్ (అమిత దయగలవాడు)— 210
- అతి శీఘ్రంగా చుట్టేసి పట్టుకునేవాడు— 77
- సమీ (అంతా వినేవాడు) — 91, 116, 125, 128, 132, 194, 196, 258, 348
- గట్టిగా పట్టుకునేవాడు— 115, 118, 127, 128
- గోప్యమయినవీ గోచరమయినవీ ఎరిగినవాడు— 193, 196
- అజీజ్ (ఆధిక్యత గలవాడు)— 114, 127, 132, 134, 167, 183, 308
- అల్లాముల్ గుయూబ్ (గోప్యమయిన వాటినన్నింటినీ బాగా ఎరిగినవాడు)—187
- అలీమ్ (అంతా ఎరిగినవాడు, సర్వోపరిజ్ఞాని) — 91, 116, 125, 128, 132, 135, 155, 159, 175, 193, 194, 196, 198, 201, 258, 337, 348, 372, 377
- గఫూర్ (క్షమాశీలి)— 69, 77, 134, 135, 150, 158, 191, 194, 196, 276, 297, 358, 375
- గగన భువనాల స్రష్ట—378
- గని (సర్వ సంపన్నుడు, నిరపేక్షాపరుడు)— 259
- కవి (శక్తిమంతుడు) — 128, 308
- మజీద్ (సౌజన్యమహనీయుడు)— 310
- వాహిద్ (ఒకే ఒక్కడు)— 350
- కహ్హార్ (ఆగ్రహోదగ్రుడు)— 350
- శుభంకరుడు—28
- వదూద్ — 316
- ఫలప్రదాత — 119
- అనుగ్రహశీలి— 119
- లోపాలకు, బలహీనతలకు అతీతుడు — 382
- సుందర నామములన్నీ ఆయనకే— 85
- ఆయన సన్మార్గాన ఉన్నాడు— 304
- మానవ నేత్రం ఆయన్ని చూడజాలదు— 63
- ఆయన దాసులకు సమీపాన ఉన్నాడు— 305
- వాగ్దాన పాలనలో ఆయన్నిమించిన వాడులేడు— 202
- అత్యుత్తమ సమర్థకుడు, సహాయకుడు, అత్యుత్తమ రక్షకుడు— 123
- ప్రార్థనలను వింటాడు, సమాధానమిస్తాడు— 305
- విశ్వాసుల సంరక్షకుడు— 170
- ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు— 32, 35, 38, 44, 62, 72, 162, 221, 287, 302, 305, 314
- ఆయనే ఆరాధనకు అర్హుడు— 32, 35, 38, 44, 162, 228, 281, 292, 302, 305, 314, 326, 351
- ఆయనకు కుమారుడెవడూ లేడు— 259
- ఆయన్నే సహాయాన్ని అర్థించాలి— 59
- ఆయన్నే శరణు కోరాలి— 91
- ఆయనకే భయపడాలి, ఆశలూ ఆయన మీదనే పెట్టుకోవాలి— 31
- ఆయన ఆగ్రహానికే భయపడాలి— 153
- ఆయనపైన్నే నమ్మకముంచాలి— 132, 170, 221
- సహాయానికి ఆయనే చాలు— 132, 221
- ఆయన అనుజ్ఞ లేనిదే ఎవరూ సిఫారసు చేయలేరు— 228
- ఆయన ప్రసన్నతా చింతనే సదా కావాలి— 193
- ఆయన ప్రసన్నతే అన్నింటినీ మించిన వర ప్రసాదం— 183
- ఆయన్ని తమ సంరక్షకునిగా చేసుకోనివారు మార్గ విహీనులు— 16
- ఆయన సరయిన మార్గదర్శి— 247

- ఆయన మార్గదర్శన అనుసరణలోనే మానవుల మేలు— 5, 278
- ఆయనకు తనదాసులంటే ఎంతో ప్రేమ—316, 317
- ఆయన కారుణ్యం ప్రతిదాన్నీ ఆవరించి ఉంది— 70
- ఆయన కారుణ్యం పట్ల నిరాశ చెందడం తిరస్కారులు మార్గవిహీనుల పని— 373
- ఆయన పాలనలో మూలవస్తువు కరుణ, ఆగ్రహం కాదు— 71
- ఆయన తన దాసుల పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడు— 196
- పాపం చేసిన దాసుని పశ్చాత్తాపం ఆయనకు మరీ ప్రియమయినది— 211, 217, 218, 317
- ఆయన శిక్షించడంలో తొందర చేయడు, బాగుపడేందుకు వ్యవధి తరువాత వ్యవధి నిస్తాడు— 235, 236, 243
- మానవుడు ఆయన సమక్షంలో జవాబుదారు కావాలి— 6, 290
- ఆయన వైపునకే అందరూ మరలిపోవలసి ఉంది— 229, 243, 252, 255, 282, 294
- ఆయన న్యాయం నిష్పక్షపాతమయినది— 43, 216, 281, 296-302, 311, 313
- ఆయన దాసుల పట్ల అన్యాయం చేయడు— 128, 82, 252, 320, 324
- ఆయన వద్ద హక్కు గలవారెవరి ప్రతిఫలమూ కాజేయబడదు — 79, 216, 325, 361, 374
- ఆయన సదాచార పరాయణుల నిరాదరణ చేయడు— 282, 283
- ఆయన సదాచారానికి దానికన్నా అధిక ప్రతిఫలం ఇస్తాడు—22, 244
- ఆయన ఎవరికీ వారి అపరాధానికి మించిన శిక్ష విధించడు— 245
- ఆయన పట్టు చాలా గట్టిది —320
- ఆయన నీతి బాహ్యతను ఆదేశించడు —15
- ఆయన హద్దులుమీరేవారిని ఇష్టపడడు—17, 29
- ఆయన పాపాతురులను ఇష్టపడడు— 193
- ఆయన నమ్మకద్రోహులను ఇష్టపడడు — 129
- ఆయన ఆగ్రహానికి అర్హులయిన వారెటువంటి వారు— 37, 69, 115
- ఆయన కేవలం పరిశుద్ధులయిన వారినే ఇష్టపడతాడు — 199
- ఆయన భయభక్తులు గల వారిని ఇష్టపడతాడు— 150, 151
- ఆయన సకల పదార్థాల సృష్టికర్త — 28, 88, 163, 228, 247, 284, 305, 309, 310
- ఆయన విశ్వాన్ని నిరర్థకంగా సృజించలేదు—318
- ఆయనే మానవుణ్ణి నేలపైన వసింపజేశాడు—305
- ఆయనే మానవుని స్వామి, ప్రభువు—28, 227, 228, 245, 246, 294, 304
- ఆయనే విశ్వానికంతటికీ స్వామి, నిర్వాహకుడు, పాలకుడు— 28, 59, 72, 210, 221, 228, 246, 255, 258, 259, 351, 364
- ప్రతిదానినీ కనిపెడుతూ ఉండేవాడు— 304
- ప్రతిదాని సంరక్షకుడు—286
- సకల వ్యవహారాలు తీర్పునకై ఆయన వైపునకే మరలుతాయి—125, 326
- ఆయన నిరపేక్షాపరుడు, జనం ఆయన్ని దైవంగా భావిస్తేనే ఆయన దేవుడవడానికి అవశ్యకత లేనివాడు— 259, 262
- ఆయన అధికారాలకు అవధుల్లేవు— 322
- అన్నింటి పైనా అధీనత గలవాడు— 124, 165, 282
- భూమీ ఆకాశాలలో దాగి ఉన్నదంతా ఆయన స్వాధీనంలోనే ఉంది— 326
- ఆయన పట్టు నుండి ఎవరూ దూరంగాలేరు— 126, 304, 318
- ఆయన ఎత్తుగడకు విరుగుడు లేదు, ఆయన ఎత్తులు బలవత్తరమయినవి—85

- ఆయనకెదురుగా ఎవరి ఏ ఉపాయమూ పారదు— 129, 148, 149, 294, 331, 332, 364, 365
- ఆయనకెదురుగా ఎవరూ ఎవరికీ సహాయపడలేరు —210, 323
- ఆయన ఎవరికి తోడయితే వారిని ఎవరూ ఎదుర్కోలేరు—116
- ఆయనకెవరూ ఏ హానీ కలిగించలేరు—165, 304
- ఆయన వచనాలు మారజాలవు—258
- ఆయన వచనమే ఉన్నతమయింది—167
- విజయమూ సాఫల్యమూ ఆయన ప్రసాదిస్తేనే ప్రాప్తిస్తాయి—114, 133
- ఆయన తన పని నెరవేర్చుకు తీరుతాడు—342
- ఆయన అంతుపట్టని విధంగా తన సంకల్పాన్ని నెరవేర్చుకుంటాడు—50, 51, 85
- 'గౌరవం' సాంతమూ ఆయన ఆధీనంలోనే ఉంది— 258
- ఆయన అనుజ్ఞలేనిదే ఏ వరప్రసాదమూ ఎవరికీ ప్రాప్తంకాదు—274
- ఆయన వేసిన విపత్తును ఎవరూ దూరం చేయలేరు —276
- జీవన్మరణాలు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి— 72, 210, 246, 255
- మానవుని వినికిడి, చూపులకు స్వామి, అధికారి ఆయనే— 246
- తాను కోరిన వారిని భూమికి వారసులుగా చేస్తాడు — 59, 61
- ఆయన ఏది కోరితే అదే అవుతుంది— 88, 253, 294
- తన కారుణ్యంతో తాను కోరిన వారిని అనుగ్రహిస్తాడు— 361
- తాను కోరిన దాసుణ్ణి అనుగ్రహిస్తాడు— 276
- ఎవరిని కోరితే వారికి ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడు— 367
- ఆయన ఎవరి మేలును కోరినా దాన్ని ఎవరూ ఆపలేరు— 276
- తాను కోరిన వారిని మన్నిస్తాడు, తాను కోరిన వారిని శిక్షిస్తాడు— 70, 155, 158, 198, 294
- ఆయన శక్తీ విజ్ఞతల మహిమలు — 28-31, 227, 228, 230, 246, 258, 284
- ఉపాధినిచ్చేవాడు ఆయనే — 246
- ప్రతి ప్రాణి ఉపాధి ఆయన బాధ్యతే — 284
- ఆయన జ్ఞానం ప్రతి దాన్నీ ఆవరించి ఉంది— 46, 137, 187, 210, 282
- జ్ఞానం ఉన్న ప్రతివానికన్నా అధిక జ్ఞానం గలవాడు— 367
- ప్రతి ప్రాణీ నివసించే, మరణించే స్థానం ఆయనకు తెలుసు— 284
- మానవులందరి ఆచరణలను కనిపెట్టుకు ఉంటాడు — 6, 35, 136, 155, 248, 252, 257, 323, 326
- అంతర్యాల్లో దాగిన మర్మాలు సయితం ఆయనెరుగు—117, 125, 283, 293

ఆయన్ని తెలుసుకునే సూచనలు
(చూడండి 'ఆయత్')—
ఆయన అస్తిత్వానికి ఆధారాలు
(చూడండి 'తౌహీద్', 'షిర్క్')

అహంకారం

(తకబ్బుర్)

- దాసునికి అహంకారం చూపే హక్కులేదు— 9, 65, 66,
- అహంకారం, దురహంకారాల వాస్తవికత — 263
- అహంకారం పరిణామాలు— 9, 19, 24, 60, 65, 95

ఆ

ఆచరణలు వృధాపోవడం

- ఆచరణలు వృధా పోవడం అంటే అర్థం—65
- దాని కారణాలు—288
- ఎటువంటి వారి ఆచరణలు వృధాపోతాయి —65, 155, 182, 288

ఆత్మ ప్రక్షాళనం

- దానధర్మాలు (సదకా) దాని ప్రముఖ సాధనాల లోనిది—196

ఆదమ్ (అలైహిస్సలామ్)

- ఆదమ్ హవ్వాలగాథ —7-14
- ఆదమ్ హవ్వాల గాథ - ఫలితాలు—12,13
- మానవాళికి ప్రతినిధి అవడంచేత ఆయనకు సజ్దా చేయించడం జరిగింది—7
- షిర్క్ అపనింద ఖండన—89, 91

ఆద్ —182, 302

- వారి ప్రాంతం, చరిత్ర—36
- నూహ్ జాతి తరువాత ప్రతినిధులుగా చేయబడ్డారు—36
- వారి అసలు మార్గవిహీనత ఏది—36, 37
- హూద్ హూద్‌తో వారి వ్యవహారం, పరిణామం—35, 37, 38, 303-305

ఆయత్, ఆయాత్

- దేవుని ఆయత్‌లను అబద్ధీకరించిన దాని చెడు పరిణామం — 19, 24, 26, 33, 37, 61, 65, 83, 84, 85, 128, 271, 305

ఆయత్

(గుణపాఠ చిహ్నంగా)— 270, 271

ఆయత్

(మహత్యం అనే భావంలో)— 39, 53, 54, 58, 60, 61, 94, 242, 262, 307, 319

ఆయాత్

(దైవగ్రంథవచనాలు, దైవాదేశాలు, ఆజ్ఞలు అనే భావంలో) — 237, 262, 281

- అల్లాహ్ వచనాల పట్ల అన్యాయానికి ఫలితం— 6
- అల్లాహ్ వచనాలను పరిహసించేవారు తిరస్కారులు— 180
- దైవ వచనాల జ్ఞానమున్నప్పటికీ వాటికి విముఖులయిన దాని ఫలితం— 83
- దైవ వచనాలను స్వల్ప మూల్యానికి అమ్మడమంటే భావం — 152
- అల్లాహ్ తన వచనాలను జ్ఞానులకు వివరిస్తాడు—18, 152
- దైవకారుణ్యానికి అర్హులు ఆయన వచనాలను నమ్మేవారే—70
- అల్లాహ్ వచనాలు మానవునికి ఔన్నత్యం ప్రసాదించడానికే—83
- దైవ వచనాల పారాయణ ప్రభావం విశ్వాసులపైన —110

ఆయాత్

(సత్యాన్ని తెలుసుకునే చిహ్నాలు, దేవుని శక్తికి నిదర్శనాలుగా) — 14, 31, 58, 60, 80, 244, 258, 272, 320, 338, 380

- దేవుని ఆయత్‌ల వైపునకు ఆకర్షించడంలోగల ఉద్దేశం — 80
- దేవుని ఆయత్‌ల పట్ల ఏమరుపాటుకు ఫలితం—231
- దేవుని ఆయత్‌లకు విముఖులవడం అంటే —242
- దేవుని ఆయత్‌ల సహాయంతో వాస్తవికతాన్వేషణకు సరయిన పద్ధతి —258-260

  (మరిన్ని వివరాలకు చూడండి 'ఖుర్‌ఆన్- యదార్థాన్వేషణకు అది మానవునికి ఎలా దారిచూపుతుంది')
- దేవుని ఆయత్‌లు ఆలోచించే వారికి వివరించబడతాయి—244
- దేవుని ఆయత్‌లు జ్ఞానమున్న వారికి వివరించబడతాయి —230
- దేవుని ఆయత్‌ల ద్వారా మార్గబోధనకు తప్పనిసరి షరతులు— 230, 231, 258

ఆరాధన

- అర్థం, వివరణ—162, 229
- ఒకరిని చట్ట నిర్మాతగా అంగీకరించి, అతని విధి నిషేధాలను ఎదురు ప్రశ్నించకుండా అనుసరించడం అతన్ని ఆరాధించడమే—162

- మానవునికి ఒకే దైవాన్ని ఆరాధించే ఆదేశమివ్వ బడింది —162
- కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలి—32, 35, 38, 44, 162
- సరయిన ఆరాధనా విధానం—17, 18
- ముష్రికులు (బహుదైవారాధకులు), అజ్ఞానుల ఆరాధన, ఇస్లామీయ ఆరాధనల సూత్రప్రాయ మయిన వ్యత్యాసం —17

ఆరాఫ్
- ఆరాఫ్ వాళ్ళెవరు—26, 27
- ఆరాఫ్ వాళ్ళకు, స్వర్గవాసులకు మధ్య సంభాషణ —26, 27

ఇ

ఇంజీల్
(సువార్తలు)
- అందులో ప్రవక్త మహనీయుల (స) ప్రస్తావన—70, 71
- అందులో బనీ ఇస్రాయీల్‌కు హెచ్చరికలు—78
- దానికీ ఖుర్‌ఆన్‌కు పోలిక—202, 205

ఇన్ఫాక్ ఫీ సబీలిల్లాహ్
(దైవమార్గంలో ఖర్చు పెట్టడం)
- దైవసన్నిధిలో సన్నిహితత్వానికి మార్గం —194
- నిజమయిన విశ్వాసుల ప్రత్యేకత —112
- కపటులు దీనికి విసిగిపోవడం—194, 195
- కపటి చేసే ఖర్చు దైవం వద్ద స్వీకృతి పొందదు—172
- దైవమార్గంలో ఖర్చుపెట్టని వారి పరిణామం—163
- దైవమార్గంలో ఖర్చు పెట్టిన ధనం వృధాపోదు—130, 216
- ఇస్లామీయ రాజ్యం ఆవశ్యకతలకు ధనం వెచ్చించడం ఇన్ఫాక్ ఫీ సబీలిల్లాహ్—132
  (మరిన్ని వివరాలకు చూడండి 'జకాత్')

ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్)—311, 337, 377,378
- ఇబ్రాహీమ్ జాతి ప్రజలు—182
- ఆయన గుణగణాలు—209, 311
- ఆయన తన తండ్రి కొరకు క్షమాభిక్ష ఎందుకు అర్థించారు —208
- ఇబ్రాహీమ్ గాధ—309, 310
- దైవంతో ఆయన సంబంధం—311
- ఆయన ధర్మం ఏది?—350
- పాలస్తీనాలో ఆయన నివాస స్థలం—333
- ఈజిప్ట్‌లో అపరిచితులు కారు—352

ఇబ్లీస్ — 7
(వివరాలకు చూడండి 'షైతాన్')

ఇస్మాయీల్ (అలైహిస్సలామ్) — 310
- ఇస్మాయీల్ సంతతి హజ్రత్ యూసుఫ్ కాలంలో —341, 352

ఇస్లామ్
- మౌలిక బోధనలు—17, 18, 19, 275-278, 350, 351
- ప్రవక్తలందరి ధర్మమూ అదే—58, 262, 267, 270
- ఇందులో సన్యాసత్వం లేదు—17, 18
- ఒక వ్యక్తిని ముస్లిమ్‌గా గుర్తించేందుకు కనీస షరతులు —150
  (మరిన్ని వివరాలకు చూడండి, 'విశ్వాసం', 'ధర్మం')

ఇస్లామీయ రాజ్యం
- దాని విద్యా విధానం—218, 219
- కపటుల విషయంలో దాని విధానం—184, 185, 219
- ఇస్లామీయ రాజ్యపౌరులందరూ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలకు కట్టుబడి ఉండాలి—138
- తిరస్కారుల వద్ద పాలితులుగా ఉన్న ముస్లిముల సహాయం ఇస్లామీయ రాజ్యంపైన ఏ పరిస్థితుల్లో విధి అవుతుంది—137

- ఇస్లామీయ రాజ్యాన్ని అంతర్జాతీయ సమస్యల నుండి కాపాడటానికి ముఖ్యమయిన రాజ్యాంగ నియమం—136
- అంతర్జాతీయ రాజకీయాలు సాహసోపేతంగా ఉండాలి —132
- దీని అవసరాలకు ధనం వెచ్చించడం దైవమార్గంలో ఖర్చు పెట్టడమే—132

ఇస్లామీయ సామూహిక వ్యవస్థ

- ఇస్లామీయ సమాజ నిర్మాణాంశాలు—138
- ఇస్లామీయ సమాజంలో చేరడానికి, అందులోనే ఉండటానికి ఆవశ్యమయిన నిబంధనలు—152, 153
- విశ్వాసుల సంఘం ఎలా ఉండాలి—214-215
- విశ్వాసులు పరస్పరం సహాయకులు, సమర్థకులు కావాలి—137
- పరస్పర సంబంధాలు చక్కగా ఉంచుకునే ఆదేశం—110
- వివాదాలకు, విభేదాలకు దూరంగా ఉండాలి - ఆజ్ఞ —126
- ఆదేశ పాలనకు ఆజ్ఞ—110, 117, 126
- సామూహిక జీవితంలో నిజాయితీకి ఆదేశం, ద్రోహం, విద్రోహాలకు దూరంగా ఉండాలని ఆదేశం—119
- సమాజంలో పాపాతురులు, పాతకుల ఎడల ఎలా ప్రవర్తించాలి—189
- అనుమానిత వ్యక్తుల వైఖరిని కనిపెట్టుకు ఉండాలి—196
- సమాజంలో కపటులు, ద్వంద్వ స్వభావుల చేరికవల్ల నష్టం—169, 185, 186
- ద్వంద్వ స్వభావులు, కపటుల ఎడల ఎలా ప్రవర్తించాలి—185, 186, 189, 193, 195, 219

ఇస్లామీయ శాసనాంగం

శాసన సూత్రాలు, ఆదేశ సూత్రాలు

- హలాల్, హరామ్ పరిమితులు విధించే హక్కు అల్లాహ్‌కుతప్ప మరెవ్వరికీ లేదు—162, 255-257
- సాకులు చెప్పి దైవశాసనంలో అధర్మమయిన దాన్ని ధర్మసమ్మతం చేసుకోవడం తిరస్కార పూర్వకమయిన చర్య —164
- సాకులు అంటే అర్థం—164
- అనుమానం జ్ఞానం కాజాలదు—3
- కేవలం అనుమానం మూలంగా ఒకరికి వ్యతిరేకంగా చర్య తీసుకోవడం సరికాదు—199
- ఒకరిని విశ్వాసం గైకొనాలని బలవంతం చేయరాదు—273

అంతర్జాతీయ చట్టం

- ఒప్పందాలను గౌరవించాలని ఆదేశం—129, 130, 136, 137, 150, 151
- ఒప్పందాల పాటింపునకు తప్పనిసరి నిబంధన—151
- ఒప్పందం భంగపరచిన వారి యెడల ఒప్పందాల పాటింపు జరగదు—151
- ఒప్పందం భంగపరచిన ప్రత్యర్థి పట్ల ఎలా వ్యవహరించాలి—129, 130, 146, 148, 153, 154
- అల్టిమేటం ఇచ్చే విధానం—146, 148, 150
- అల్టిమేటం గడవు దాటకమునుపు ఎటువంటి యుద్ధ చర్యా తీసుకోరాదు—150
- ఒప్పందం అంతమొందిచే నోటీసు ఇవ్వకుండా యుద్ధచర్య తీసుకోగలిగే వినాయింపు పరిస్థితి—131
- యుద్ధ సమయంలో శత్రు జాతి వ్యక్తుల్ని శరణు పొందినవారుగా ప్రవేశం కల్పించడం— 151
- శత్రువు నిషిద్ధ మాసాల గౌరవాన్ని పాటించకపోతే ముస్లిములూ పాటించరాదు—164
- యుద్ధ ఖైదీలు—134
- శత్రువు సంధిని అభ్యర్థిస్తే దైవంపైన భారం మోపి స్వీకరించాలి—132

యుద్ధ శాసనాలు

- ఇస్లామీయ యుద్ధచట్టాల పరిణామక్రమం—110
- యుద్ధంలో నైతిక, యాజమాన్యపరమయిన సంస్కరణ—111

- శత్రువు ఇస్లామ్ స్వీకరించినట్లయితే అతనికి విరుద్ధంగా యుద్ధం విరమించబడుతుంది —150
- శత్రువు ఇస్లామ్ స్వీకరించాడనడానికి కనీసపు నిబంధనలు—151, 153
- యుద్ధఖైదీల పరిహారానికి సంబంధించిన వ్యవహారం —134
- యుద్ధప్రాప్తికి సంబంధించిన స్థితి, దాని విభజనకు నియమం —110, 111, 124
- యుద్ధప్రాప్తిలో అల్లాహ్, దైవప్రవక్తల భాగం, దగ్గరి సంబంధీకుల హక్కు, అంటే ఏమిటి?—124
- జిజ్‌యా- ఆదేశాలు, దాని వివరణ—150, 159, 160
  (మరిన్ని వివరాలకు చూడండి, 'జిహాద్', 'కితాల్ ఫీసబీ లిల్లాహ్')

రాజ్యాంగపరమయిన చట్టం

- దేవుని చట్టపరమయిన ప్రభుసత్తా—351
- చట్ట నిర్మాణంలో సర్వోపరి అధికారాలు ఒక్క అల్లాహ్‌కు తప్ప ఎవ్వరికీలేవు—162, 255, 257
- ఇస్లామీయ సమాజంలో సభ్యత్వానికి నిబంధనలు—153
- నమాజ్, జకాత్, ప్రాముఖ్యత ఇస్లామ్ రాజ్యాంగపరమయిన చట్టంలో —150, 151, 152
- చట్టపరమయిన ముస్లిమ్, నిజమయిన ముస్లిమ్‌ల స్థాయి, స్థితుల వ్యత్యాసం—190, 202-205
- ఒకరి కుఫ్ర్ (తిరస్కారం) లేదా కాపట్యం నిరూపణ కానంతవరకు, కాపట్యం తిరస్కారాల అనుమానం ఉన్న ప్పటికీ అటువంటి వారు చట్టం రీత్యా ముస్లిములుగానే పరిగణించబడతారు—190
- హిజ్రత్ ప్రభావాలు, పరిణామాలు - రాజ్యాంగ చట్టంలో—136, 137
- విశ్వాసుల రాజకీయ స్థితి —137
- ఇస్లామీయ రాజ్య బాధ్యతల్లో దారుల్ ఇస్లామ్ (ఇస్లామీయ రాజ్యం)లో పౌరులు కాని విశ్వాసులకు ఎటువంటి బాధ్యత లేదు—138
- ఇస్లామీయ రాజ్యం ఏ ముస్లిముల పట్ల 'సంరక్షణ' బాధ్యత కలిగి ఉంటుంది మరెవరి పట్ల లేదు—136, 137
- రాజ్యంలోని సమస్తపౌరులు దాని నైతిక బాధ్యతల్లో భాగస్వాములు— 137
  (మరిన్ని వివరాలకు చూడండి 'ఇస్లామీయ రాజ్యం')

సాక్ష్యానికి సంబంధించిన చట్టం

- పరిస్థితుల సాక్ష్యం (Circumstantial evidence)— 345, 346

శిక్షాస్మృతి (Criminal Law)

- ధర్మభ్రష్టతకు శిక్ష —153
- స్వలింగ సంపర్కానికి శిక్ష—41-44

సామాజిక చట్టం

- తిరస్కారులు, బహుదైవారాధకులతో ఎటువంటి సంబంధాలు ధర్మసమ్మతం మరెటువంటివి నిషిద్ధం—150, 151, 155, 157, 159, 208, 209
- కపటుల ఎడల సమజాంలో ఎటువంటి ప్రవర్తన జరగాలి — 185, 189, 193, 198, 199
  (మరిన్ని వివరాలకు చూడండి 'ఇస్లామీయ సాముదాయిక వ్యవస్థ')
- **ఆర్థిక శాసనాలు**
- తక్కువగా కొలవడమయినా తూయడమయినా హరామ్—44, 314
- ధనం కూడబెట్టడం, దాన్ని దైవమార్గంలో ఖర్చుపెట్టక పోవడం తీవ్రమయిన పాపం—163
  (మరిన్ని వివరాలకు చూడండి, 'ఖర్‌ఆన్, దాని ఆర్థిక సిద్ధాంతం)

వారసత్వపు చట్టం

- వారసత్వపు హక్కులకు ఆధారం బంధుత్వం, కేవలం ఇస్లామీయ సాముదాయిక బంధం కాదు—137

ఇస్‌హాక్ (అలైహిస్సలామ్) - 311, 337

- ఆయన జనన శుభవార్త —309
- పాలస్తీనాలో ఆయన నివాసం —333
- ఈయన ధర్మం ఏది? —350

ఇహ్సాన్

(ఉత్తమకార్యం, ఉపకారం)

- ఉత్తమ కార్యశీలురెవరు —191, 216
- అల్లాహ్ కారుణ్యం ఉత్తమ కార్యశీలురకు సమీపాన ఉంది—29
- ఉత్తమ కార్యశీలురకు అల్లాహ్ బహుమానాలు—74

ఈ

ఈమాన్

(విశ్వాసం)

- వేటిని విశ్వసించడం అవసరం —70, 71, 72, 156, 194
- ఈమాన్ వాస్తవికత —160, 202-205, 234
- అగోచర విషయాల విశ్వాసం-విజ్ఞత, ఔచిత్యం — 230, 237
- విశ్వాసి ప్రతిఫలాన్ని పరలోకానికి వాయిదా ఎందుకు—204
- మరణ చిహ్నాలు చూసి విశ్వసించడం వ్యర్థం—270
- దైవశిక్ష రాగా చూసి విశ్వసించడం వ్యర్థం—272
- విశ్వసించడానికి ఏ విషయాలు అవరోధాలవు తాయి— 251, 262, 263, 272, 273, 274, 288
- మానవ స్వేచ్ఛను హరించి అతన్ని బలవంతాన విశ్వాసిగా చేయడం అల్లాహ్ అభిమతం కాదు—273
- ఈమాన్ వరప్రసాదం అల్లాహ్ అనుజ్ఞలేనిదే ప్రాప్తం కాదు—273

  (మరిన్ని వివరాలకు చూడండి 'విధి')
- విశ్వసించనివారి సంరక్షకుడు షైతాన్ —14
- విశ్వాసిలోని విశ్వాసం ఖుర్ఆన్ వల్ల పెరుగుతుంది—217
- విశ్వాసం తరగడం, పెరగడం అంటే—111, 221
- విశ్వాసంలో హెచ్చుతగ్గులు లేవంటే సరయిన భావం—111
- విశ్వాసికి ఖుర్ఆన్ నివారిణి, కారుణ్యం, మార్గ బోధన—27, 94, 255, 383
- విశ్వసించినవారికి ఎందులో మేలుంది—44, 314
- విశ్వసించిన వారిని ఏఏ రీతిలో పరీక్షించడం జరుగుతుంది—116, 155, 203
- ఈమాన్ ఆవశ్యకతలు —110, 112, 117, 119, 123, 124, 153, 157, 165, 167, 179, 194, 204, 208, 216, 267, 281
- విశ్వాసి గుణగణాలు— 110, 112, 137, 153, 156, 174, 183, 190, 194, 202-206, 216, 274, 297
- విశ్వాసం సత్యతకు ప్రమాణం — 107, 145, 147, 154, 155, 157, 165, 166, 168, 189, 190, 191, 192, 194, 196, 197, 214, 281
- విశ్వాసి దృష్టి ప్రపంచ ప్రయోజనాలకు బదులు పరలోక ప్రయోజనాల మీద ఉండాలి —134
- విశ్వాసి బుద్ధి, అతని ఆలోచనా తీరు—300
- విశ్వాసానికి, అల్లాహ్, ఆయన ప్రవక్త ఎడల అవ్యాజానురాగం తప్పనిసరి నిబంధన—191
- విశ్వసించినవారు ప్రవక్తకన్నా తమ ప్రాణాలకు ప్రియమయినదిగా భావించరాదు—216
- ఇస్లామ్ తిరస్కారాల మధ్య పోరులో వెనకబడి ఉండటం విశ్వాసులకు తగదు—168, 216
- విశ్వసించినవారు తిరస్కారుల్ని తమ ప్రాణ స్నేహితులుగా చేసుకోరాదు—155, 157
- విశ్వాసి తన బహుదైవారాధకులయిన బంధువుల క్షమాభిక్షకై వేడుకోవడం తగదు—208
- విశ్వసించినవారు పరస్పరం సహాయకులు కావాలి—137
- విశ్వసించినవారి సంఘం ఎలాంటిదయి ఉండాలి—214-217
- విశ్వసించినవారు అల్లాహ్‌నే నమ్ముకోవాలి—16
- విశ్వసించిన వారి సహాయానికి అల్లాహ్‌మటుకే చాలు—132
- విశ్వాసి సఫలత, నిష్ఫలతల ప్రమాణం—172
- విశ్వాసి, తిరస్కారుల వ్యత్యాసం—133, 170, 172, 291, 315, 332

- విశ్వాసి, ద్వంద్వ స్వభావుల వ్యత్యాసం—183, 217
- పాపం చేసిన విశ్వాసి, కపటుల వ్యత్యాసం—196
- కపటి, పాపం చేసిన విశ్వాసుల మధ్య విచక్షణ ఎలా చేయాలి—197
- నిజమయిన విశ్వాసి, చట్టపరమయిన ముస్లిముల మధ్య వ్యత్యాసం—190, 203, 204
- విశ్వాస ప్రభావం, మానవ శీల నిర్మాణంపైన—58
- విశ్వాసం పరలోకంలోనే కాదు ఇహలోకంలోనూ ప్రయోజనకరమయినదే —46, 50, 258, 282, 303
- ఇహపరలోకాల వరప్రసాదాలపైన విశ్వాసులకే హక్కుంది —18
- విశ్వసించిన వారికి శుభవార్త —206, 226, 258
- భయభక్తులు గల విశ్వాసికి భయమూ లేదు దుఃఖమూ లేదు—258
- భయభక్తులు గల విశ్వాసులందరూ అల్లాహ్‌కు సన్నిహితులు—258
- దైవవిరోధి విశ్వాసుల విరోధి, విశ్వాసుల విరోధి దైవవిరోధి—130
- అల్లాహ్ విశ్వాసి పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడు—69
- అల్లాహ్ కారుణ్యానికి అర్హులు కేవలం ఆయన ఆయత్‌లను విశ్వసించినవారే —70
- విశ్వాసం, సదాచరణల ఫలితం శుభప్రదమయినది —24, 112, 183, 190, 202, 227, 229, 233, 234, 258, 291
- విశ్వసించినవారిపైన అల్లాహ్ అనుగ్రహాలు—116, 216
- విశ్వసించినవారికి అల్లాహ్ సన్నిధిలో నిజమయిన గౌరవం, ఆదరణలున్నాయి—227
- విశ్వాసికి శిక్షనివ్వకపోవడం అల్లాహ్ ధర్మం—274

ఈసా (అలైహిస్సలామ్)

- క్రైస్తవులు ఆయన్ని దేవుని కుమారుడు అనడం—159

ఉ

ఉజైర్

- యూదులు ఆయన్ని 'దైవ కుమారుడు' అనడం—159
- బనీ ఇస్రాయీల్ చరిత్రలో ఆయన స్థానం—159

ఉపాధి

(రిజ్క్)

- దీని విస్తృత భావం—255, 256, 315
- ప్రతి జీవికి ఉపాధి నివ్వడం అల్లాహ్ బాధ్యత—284

(మరిన్ని వివరాలకు చూడండి, 'అల్లాహ్', 'విధి', 'ప్రపంచం')

ఉమ్మత్

(అనుచర సమాజం)

- ప్రవక్త 'ఉమ్మత్' అంటే ఉద్దేశం ఏమిటి — 253

క

కజా వ కద్ర్

(చూడండి 'విధి')

కాదియానీ 'దైవదౌత్యం'

- వారి కొన్ని ఆధార వాదనలు- వాటి సమాధానం—239, 240

కాఫిర్

(చూడండి 'కుఫ్ర్')

కితాబ్

(గ్రంథం)

- దైవ గ్రంథం లేదా దైవగ్రంథాలు అనే అర్థంలో—77, 249, 323
- దైవగ్రంథం ద్వారా ప్రయోజనం పొందే సరయిన విధానం—66
- దైవగ్రంథం అనుసరణలో నిలకడ చూపే నిర్దేశన—66

కితాబ్: దైవాదేశం లేదా దేవుని ప్రకటన అనే అర్థంలో—134, 163, 281

కితాబ్: ఖుర్ఆన్ అనే అర్థంలో — 27, 336

కితాబ్: ఖుర్ఆన్ సూరా అనే అర్థంలో — 4

కితాబ్: తీర్పు, విధివ్రాత అనే అర్థంలో — 323

కితాబ్: పరిరక్షిత ఫలకం లేదా దేవుని రిజిస్టరు అనే అర్థంలో — 257, 284

కితాల్ ఫీ సబీలిల్లాహ్

(దైవమార్గంలో పోరాటం)

- ఇస్లామ్‌లో యుద్ధ లక్ష్యం, మౌలిక సిద్ధాంతం—111, 118, 123, 124, 146, 147, 159, 160
- ధర్మంలో దైవమార్గంలో పోరాటానికి ఉన్న ప్రాముఖ్యత —202, 216
- 'దైవమార్గంలో పోరాటం'లో పాలుపంచుకోవడం, విశ్వసించగానే ఒక విశ్వాసి మరి దైవం మధ్య ఏర్పడే ఒప్పందానికి సరయిన ఆవశ్యకత —202
- దైవమార్గంలో పోరాటం పట్ల వళ్ళుదాచుకోవడం తిరస్కారపరమయిన కపట పరమయిన వైఖరి—188-190
- తిరస్కారం, ఇస్లామ్‌ల మధ్య పోరాటంలో విశ్వాసులు వెనుకనే ఉండిపోరాదు—168, 216
- ఇస్లామీయ రాజ్యం ఎవరినయితే యుద్ధం కొరకు పిలుస్తుందో వారందరి పైనా సైనిక సేవ విధి అవుతుంది —166
- యుద్ధం కొరకు పిలిచినప్పుడు వ్యక్తిగత సౌలభ్యం లేదా కష్టాన్ని ఖాతరు చేయకుండా ప్రతి ముస్లిమ్ బయల్దేర వలసి ఉంటుంది—167, 168
- అయితే ఆ పిలుపునకు బదులు పలకని ప్రతి వ్యక్తి తప్పనిసరిగా మునాఫిక్ కాదు—196
- సానుకూలంగా స్పందించని ముస్లిముల ఎడల వ్యవహరించవలసిన తీరు—197, 210-218
- యుద్ధానికి వెళ్ళకపోవడానికి ధర్మసమ్మతమయిన అవసరాలేవి?—191, 192
- ధర్మసమ్మతమయిన అవసరాలు కూడా దైవానికీ, దైవప్రవక్తకు నిజమయిన విశ్వసనీయులయిన వారి విషయంలోనే స్వీకరించబడతాయి —191
- అసంబద్ధమయిన సాకులు చూపేవారు, లేదా కారణ రహితంగా కూర్చుండిపోయే వారి విషయంలో ఎలా వ్యవహరించాలి —187, 188, 192, 193
- పిరికితనం ఒక అపరిశుద్ధావస్థ, దీన్ని షైతాన్ మనిషి హృదయంలో నాటుతాడు—114
- యుద్ధభూమి నుండి పలాయనం హరామ్ —115
- ముస్లిములు తమ సైనిక శక్తిని ఎల్లప్పుడు పటిష్టంగా నిలుపుకోవాలని ఆదేశం—132
- సైనిక అవసరాలకు ధనం వెచ్చించడంలో పిసినారితనం చూపరాదు—130
- ఇస్లామీయ యుద్ధ నియమాలు —126
- తిరస్కారుల సైన్యం వంటి పోకడలు అవలంబించరాదని నిషేధాజ్ఞలు —126, 127
- శత్రువు సైనిక శక్తిని త్రుంచివేయడం అసలు లక్ష్యం, యుద్ధభూమిలో దీనిపైనే దృష్టి కేంద్రీకృతమయి ఉండాలి —134, 135, 136
- యుద్ధ ఖైదీలకు ఇస్లామ్ ప్రచారం—135
- దౌర్జన్యపరులు, ప్రమాణ భంగం చేసేవారియెడల యుద్ధాదేశం—153, 154, 155
- గ్రంథవహుల కెదురుగా యుద్ధాదేశం —159, 160
- ధర్మభ్రష్టుల ఎడల యుద్ధాదేశం—152

కిబ్లా

- కేంద్ర స్థానం, అందరూ అభిముఖులయ్యే స్థానం అనే అర్థంలో —268

కియామత్

(ప్రళయం)

- యౌమల్ కియామహ్ (ప్రళయదినం) —77, 255, 305, 319
- విచారణ దినం—80
- తీర్పుదినం —271
- తీర్పు ఘడియ (అస్సాఅ) —88, 381

- మానవులంతా ఒకేసారి ఏకత్రం చేయబడే దినం—245, 252, 320
- అల్లాహ్‌ను కలసుకునే దినం —26, 252
- అది అకస్మాత్తుగా వస్తుంది—88, 381
- దాని సమయం నిర్ణయమయి ఉంది—321
- దాని సమయం దైవం తప్ప మరెవరికీ తెలియదు—88
- దాని స్థితిగతులు—88, 321
- ఆచరణల భారం ఆధారంగా తీర్పు జరుగుతుంది—6
- సమస్త విభేదాల వాస్తవం బయటపడుతుంది—వాటి నిర్ణయం జరుగుతుంది —271
- ఆ రోజున దేవుని వరప్రసాదాలన్నీ విశ్వాసులకే—18

(మరిన్ని వివరాలకు చూడండి, 'ఆఖిరత్', 'పునరుత్థానం')

కుఫ్ర్

(తిరస్కారం)

- కుఫ్ర్ వాస్తవికత —203
- ఖుర్‌ఆన్‌ని నమ్మనివారు కాఫిర్లు—289
- ఆఖిరత్‌ని నమ్మనివారు కాఫిర్లు —284, 290
- దైవ వచనాలను ఆటపట్టించేవారు, దైవం, దైవప్రవక్తలను ఎగతాళి చేసేవారు కాఫిర్లు—180, 181, 184, 186
- దైవశాసనంలో సాకులు కల్పించడం తిరస్కారంపైన తిరస్కారం—164
- కపట పూర్వకమయిన విశ్వాసప్రకటన కుఫ్ర్‌గానే పరిగణించబడుతుంది—170, 172, 173, 180, 184, 187, 189, 190, 198, 219
- విశ్వాసి, అవిశ్వాసుల వ్యత్యాసం—291
- తిరస్కారులే అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశచెందుతారు—373
- తిరస్కారుల ఆలోచన విధానం—46
- తిరస్కార ప్రధానమయిన ఆచరణావిధానం—122
- తిరస్కారపరమయిన, విశ్వాసపరమయిన జీవన వైఖరుల వ్యత్యాసం —204
- తిరస్కారి నైతికశక్తి తప్పనిసరిగా విశ్వసించినవారి శక్తికన్నా తక్కువే —133, 134
- తిరస్కారులు అల్లాహ్ మస్జిదుల నిర్వాహకులు కావడానికి అర్హులుకారు —155
- కుఫ్ర్‌కు పాల్పడేవారు అత్యంత హీనమయిన సృష్టితాలు—128
- వారి దుష్ట ఆచరణలు వారికి అందమయినవిగా చేయబడతాయి—164
- కుఫ్ర్ పట్ల పట్టు పట్టేవారి హృదయాలకు సీలు వేయబడుతుంది—51
- వారు అల్లాహ్ సహాయానికి వంచితులవుతారు—116
- అల్లాహ్ వారిని పరాభవంపాలు చేస్తాడు —148
- వారు శిక్షకు పాత్రులు —128
- వారికి క్షమాపణ ప్రాప్తంకాదు—187
- వారి ఆచరణలన్నీ వృధా అవుతాయి—65
- మరణించే సమయాన దైవదూతలు వారిపట్ల ఎలా ప్రవర్తిస్తారు—128
- పరలోకంలో వారు తమ తప్పిదాలను స్వయంగా ఒప్పుకుంటారు—20
- వారి అంతిమ పరిణామం —20, 27, 115, 122, 128, 155, 181, 184, 229, 259, 289, 305, 308
- వారి అంతం ఎంతమాత్రం విచారకరం కాదు—47

కురైష్

- అరేబియాలో వారి పరపతి—122, 311
- వారి మతపరమయిన, వంశపరమయిన వాదనలు-ఖుర్‌ఆన్ తీవ్ర ఖండన —122, 156
- వారు తిరస్కారులుగా ఉన్నంత వరకు వారికి కాబా పీఠాధిపత్యం హక్కు లేదు-అల్లాహ్ ప్రకటన—122
- వారు హుదైబియా ఒప్పందాన్ని బాహాటంగా ఉల్లంఘించారు—131

- వారి అంతిమ పరాజయం—143

(మరిన్ని వివరాలకు చూడండి 'ముహమ్మద్—స)

కృతజ్ఞత

- అల్లాహ్ వరప్రసాదాల సహజ ఆవశ్యకత—7
- షైతాన్ మానవుణ్ణి కృతఘ్నుడిగా చేయగోరుతున్నాడు—10
- షిర్క్ అల్లాహ్ పట్ల కృతఘ్నత—350
- షరీఅత్ (దైవ ధర్మశాస్త్రం)ని స్వీకరించకపోవడం, స్వయంగా చట్ట నిర్మాత కావడం, దైవం పట్ల కృతఘ్నత—255
- అల్లాహ్ వరప్రసాదాల సరయిన కృతజ్ఞత, ఆయన ఆయత్‌ల ద్వారా గుణపాఠం గ్రహించడం—31
- అల్లాహ్ వరప్రసాదాల సరయిన కృతజ్ఞత, ఆయన, ఆయన సందేశహరుని పిలుపునకు అనుస్పందించడం —119
- అల్లాహ్ వరప్రసాదాల సరయిన కృతజ్ఞత, అల్లాహ్ ప్రసాదించిన దానికి సంతుష్టులయి ఉండటం—63

క్రైస్తవులు

- వారి విశ్వాసంలో గల లోపం—160, 162
- వారి మార్గ విహీనతలు—161
- దేవుని కుమారుడు అన్న విశ్వాసాన్ని ఖండించడం—259, 260

ఖ

ఖిలాఫత్

(ప్రాతినిధ్యం)

- మానవునికి భువిపైన ఖిలాఫత్‌పై నియోగించే ముందు ప్రమాణ స్వీకారం చేయించబడింది—80, 81
- ఖిలాఫత్ పరీక్షగా ప్రదానం చేయబడుతుంది—59, 236
- నూహ్ జాతి తరువాత ఆద్ జాతిని ఖలీఫాగా నియోగించడం జరిగింది—36
- ఆద్ జాతికి బెదిరించడం జరిగింది-దేవుడు మీచోట మరొకరిని ఖలీఫాగా నియోగించగలడు—304
- ఆద్ తరువాత సమూద్ ఖలీఫాగా చేయబడ్డారు—38
- బనీ ఇస్రాయీల్‌కు ఖలీఫాగా నియోగించే వాగ్దానం —59

ఖుర్‌ఆన్

- ఖుర్‌ఆన్ అనే పదానికి అర్థం—336
- దీన్ని పరమప్రభువు అల్లాహ్ అవతరింపజేశాడు—4, 249, 271, 281, 287, 288, 289, 336
- ఇది దైవగ్రంథమవడానికి ఆధారాలు—238, 239, 240, 249, 250, 288
- ఇది అల్లాహ్ తప్ప మరెవరి వచనమూ కాజాలదు—249
- ప్రపంచం దీనికి సమానమయిన దాన్ని రచించి తేవాలని ఛాలెంజి—250, 288
- ఇది మహనీయ ముహమ్మద్(స)కు ఇవ్వబడిన మహిమ —94
- ఏఏ భావాలలో అది మహిమ—250
- అది సత్యమని అనడానికి ఆధారాలు, నిరూపణలు—78, 85, 87, 331, 332, 380
- అది ఆసాంతం సత్యం, సత్యబద్ధంగానే అవతరించింది —271, 278, 289
- అది అరబ్బుల కొరకే అవతరించిందన్న అభిప్రాయ ఖండన—336, 337
- అది అరబీ భాషలో అవతరించింది—336
- జనులు దీన్ని అర్థం చేసుకోవాలని అది అవతరించింది —336
- దీని అవతరణా విధానం—331
- దీని తాజా (కొత్తగా అవతరించిన) ఆదేశాలను ఎలా ప్రకటించడం జరిగేది—221
- దీని సంకలన క్రమం—141
- ఇది సవివరమయినది, ఇందులో ప్రతి విషయ వివరణ ఉందంటే అర్థం—27, 383
- సహచర గణ్యులు దీని భద్రతకు ఎంతగా జాగ్రత్తలు తీసుకున్నారు—141

- దీని ప్రశంస —27, 94, 226, 255, 281, 336, 379, 383
- దీని శుభాలు—94
- ఇది ప్రపంచంలోని ప్రతి సంపదకన్నా విలువయినది —255
- దీన్ని ఏ అర్థంలో 'జిక్ర్' (జ్ఞాపిక) అని చెప్పడం జరిగింది —82
- దీన్ని నమ్మేవారి కొరకు ఇది 'నివారిణి', 'కారుణ్యం' —27
- దీని అవతరణా ఉద్దేశ్యం—4
- దీని సందేశం—5, 30
- సవ్యమయిన మేధగల వ్యక్తి దీని సందేశాన్ని స్వీకరించకుండా ఉండలేడు—290
- గత దైవిక గ్రంథాల సందేశమే దీని సందేశం— 272
- దీనిని వినే మర్యాదలు—94
- విశ్వసించిన వారిపైన దీని ప్రభావాలు—217
- మునాఫికులపైన దీని ప్రభావాలు —220
- దీని పైన మక్కా తిరస్కారుల ఆక్షేపణలు, వాటి సమాధానాలు—120, 121, 226, 237, 249
- దీని భావప్రకటనా శైలి —29, 30, 34, 35, 47, 84, 247, 251, 271, 272, 332
- మక్కా కాలపు చివరిరోజుల్లోని సూరాల శైలి—3, 225, 281
- దీని నిరూపణాశైలి —16, 18, 29, 30, 37, 87, 88-90, 227, 229, 230, 231, 238, 239, 240, 242, 246-249, 258, 259, 260, 265, 275, 283, 285, 288, 303, 305, 307, 320
- అది మానవుని బుద్ధీ వివేకాలను ఆకర్షిస్తుంది—87, 237, 243, 244, 246, 247, 248, 258, 291, 302, 303, 381, 382, 383
- విశ్వవ్యవస్థను గురించి దాని ప్రకటన —28, 29, 30, 227, 228, 230
- ఆధిభౌతిక వాస్తవాలను గురించి దాని ప్రకటన— 7-15, 20, 25, 26, 28, 30, 80-84, 284

  మానవసృష్టి గురించి దాని ప్రకటన (చూడండి 'మానవుడు')
- మతాల నిజరూపం గురించి దాని ప్రకటన—241
- అది దైవిక గ్రంథాలనన్నింటినీ ధ్రువీకరిస్తుంది— 249, 383
- దైవిక గ్రంథాలు దాన్ని ధ్రువపరుస్తాయి—271
- పూర్వం వచ్చిన గ్రంథాల బోధనల్ని అది సవివరంగా అందజేస్తుంది—249
- అది బనీఇస్రాయీల్ ప్రవక్తల్ని బనీఇస్రాయీల్ స్వయంగా ఆపాదించిన అపనిందలనుంచి పరిశుద్ధ పరుస్తుంది—68
- దాని చరిత్ర తత్వం (ఫిలాసఫీ)—5, 19, 30, 32, 34, 47-53, 59, 60, 128, 182, 183, 231, 236, 241, 254, 281, 303, 311, 320-321, 324-325
- దాని నైతికతా తత్వం (ఫిలాసఫీ)—12, 21-23, 24, 41, 66, 70, 76, 77, 84, 85, 114, 117-119, 132, 133, 134, 202, 231-233, 234, 238-239, 324-325, 333
- దాని నైతిక సిద్ధాంతం —9, 25, 156, 157, 170, 171, 239, 282, 338

  దాని నైతిక బోధనలు (చూడండి 'నీతి, నైతిక బోధనలు')
- దాని నాగరికత, సామాజికత తత్వం (ఫిలాసఫీ) — 12, 18, 29, 88
- దాని మనోవిజ్ఞానం—12, 49, 51, 52, 66, 81-84, 133, 134, 318
- అందులో ఇస్లామీయ తాత్విక జ్ఞానానికి పునాదులు —258-260
- అది సత్యాన్వేషణకు ఎటువంటి విధానం వైపునకు దారిచూపుతుంది—87, 229-233, 258-260, 275, 381, 383
- అందులో ఏ ఉద్దేశ్యంతో గాధలు ఉటంకించబడ్డాయి —32, 34-36, 47, 50, 281, 318, 325, 381, 383

- ఆదమ్ హవ్వాల గాధ ఉదాహరించిన దాని ఉద్దేశ్యం —13
- నూహ్ గాధ వినిపించిన దాని ఉద్దేశ్యం —32, 226, 261, 262, 292, 295
- ఇబ్రాహీమ్ గాధ వివరించిన దాని ఉద్దేశ్యం—311
- లూత్ గాధను వినిపించిన దాని ఉద్దేశ్యం —311, 313
- యూసుఫ్ గాధను వివరించిన దాని ఉద్దేశ్యం—331, 332, 339
- మూసా, బనీఇస్రాయీల్ గాధ ఉదాహరించిన దాని ఉద్దేశ్యం—52, 226, 263
- ఖుర్ఆన్ గాధల భావం కురైష్‌కు బాగా తెలుసు—295
- గాధలు వినిపించడంలో ఖుర్ఆన్ విధానం—332
- అది బనీఇస్రాయీల్ ఉల్లేఖనాలను ఉటంకిస్తుందన్న ప్రాచ్య నిపుణుల ఆరోపణల ఖండన —347, 379

ఖుర్ఆన్ ఆదేశాలు

(అహ్కాముల్ ఖుర్ఆన్)

- సూత్రప్రాయమయిన ఆజ్ఞలు —5, 17-19, 30, 32, 35, 38, 44, 63, 65, 117, 126, 157, 163, 208, 216, 255-257, 314, 323
- విశ్వాసాలు —72, 85, 275-278, 351
- ఆరాధనలు —16, 17, 29, 30, 95-96, 175-179, 199, 228, 281, 292, 302

ఇస్లామీయ రాజ్యం, ఇస్లామీయ సామూహిక వ్యవస్థ (చూడండి 'ఇస్లామీయ రాజ్యం', 'ఇస్లామీయ సామూహిక వ్యవస్థ')

చట్టం (చూడండి 'ఇస్లామీయ చట్టం')

యుద్ధం (చూడండి, 'జిహాద్', 'చట్టం', 'దైవమార్గంలో పోరు')—

నైతికత (చూడండి, నైతికత, నైతిక బోధనలు, ఖుర్ఆన్ నైతిక దృక్పథం, దాని నైతిక తాత్వికత)

సందేశ ప్రచారం (చూడండి, ప్రచార విజ్ఞత, సత్య సందేశం)

మస్జిదులు (చూడండి, మస్జిదుల్ హరామ్, అల్లాహ్ మస్జిదులు)

- నాగరికత, సామాజికత—15, 163, 314,
- ఆర్థిక వ్యవహారాలు—44, 163
- వారసత్వం—138
- అన్నపానీయాలు —255-257

ఖుర్ఆన్ ఉపమానాలు

- దైవదౌత్యం (నబువ్వత) దైవకారుణ్య మేఘాలు—31
- సత్యజ్ఞానమున్నప్పటికీ ప్రపంచ వ్యామోహంలో పడి పోయినవారు—83, 84
- దైవం పట్ల నిర్భయులయి జీవించేవారు—201
- ప్రపంచ జీవితం—244

ఖుర్ఆన్ గాధలు

- ఆదమ్ హవ్వాల గాధ—7-15
- నూహ్ (అ) గాధ —32-36, 261, 262, 292-302
- హూద్ (అ) గాధ —35-37, 302-305
- సాలిహ్ (అ) గాధ—38-41, 305-308
- ఇబ్రాహీమ్ (అ) గాధ—309-311
- లూత్ (అ) గాధ—41-42,309, 310, 312-313
- యూసుఫ్ (అ) గాధ—331-380
- షుఅయ్‌బ్ (అ) గాధ—44-47, 314-319
- మూసా (అ) గాధ—52-74, 263, 271, 319

ఖుర్ఆన్ నేర్పిన వేడుకోళ్ళు (దుఆలు)

- హజ్రత్ ఆదమ్ హవ్వాలు క్షమాపణకై చేసుకున్న దుఆ —11
- ఆరాఫ్ వారు చేసుకునే వేడుకోలు—26
- హజ్రత్ షుఅయ్‌బ్ చేసుకున్న వేడుకోలు—46
- ఈజిప్ట్ మంత్రగాళ్ళు విశ్వసించిన తరువాత చేసుకున్న దుఆ—58
- హజ్రత్ మూసా క్షమాపణకై చేసుకున్న వేడుకోలు —67, 69, 70

- ఫిర్‌ఔన్ దౌర్జన్యాల బారి నుండి విముక్తికి బనీ ఇస్రాయీల్ చేసుకున్న దుఆ—267
- ఫిర్‌ఔన్ పట్ల హజ్రత్ మూసా చేసిన అభిశాపం—269
- హజ్రత్ నూహ్ చేసుకున్న క్షమాపణకై దుఆ—300
- ఈజిప్ట్ స్త్రీల ఉపద్రవం నుండి రక్షణకు హజ్రత్ యూసుఫ్ దుఆ—348
- హజ్రత్ యూసుఫ్ అంతిమ ప్రార్థన —378

గ

గ్రంథవహులు
(అహ్లుల్ కితాబ్)

- మక్కా కాలంలో వారిని సంబోధించడం మొదలు—3
- వారిని ప్రవక్త మహనీయుల్ని విశ్వసించేందుకు ఆహ్వానించడం—70, 72
- అరేబియాలో గ్రంథవహుల పండితుల స్థానం—272
- వారి పండితుల సత్యవిరోధం—163
- వారి పండితులు, సన్యాసుల అధర్మ సంపాదనలు—163
- వారి విశ్వాస ప్రకటన విశ్వసనీయం కాదు-ఎందుకు—160, 161, 162
- వారిని ఎదిరించి పోరాడమని ఆదేశం— 159, 160

జ

జకాత్ - 156, 183

- జకాత్ చెల్లించినవారే అల్లాహ్ కారుణ్యానికి అర్హులవుతారు—70
- జకాత్ సదా దైవధర్మంలో భాగంగా అలరారింది—70
- అది అల్లాహ్‌కే అందుతుంది—196
- అల్లాహ్ సదకా చెల్లించేవారికి ప్రతిఫలం ఇస్తాడు—373
- ఆత్మ ప్రక్షాళనానికి అదొక మార్గం—196
- తౌబాను ప్రభావ వంతం చేసేందుకు అదొక మార్గం —198
- దాని ప్రాముఖ్యత-ఇస్లామీయ రాజ్యాంగ చట్టంలో —152
- దాని ప్రాముఖ్యత - ఇస్లామీయ యుద్ధ శాసనంలో —151
- జకాత్ ఇవ్వ నిరాకరించిన వారితో యుద్ధం సలిపేందుకు హజ్రత్ అబూబక్ర్ చూపిన ఆధారం—151
- అరేబియా జీవితంలో జకాత్ వ్యవస్థ వల్ల ఏర్పడిన మహత్తర విప్లవం—174
- జకాత్ వసూలు చేసే బాధ్యత ఇస్లామీయ ప్రభుత్వానిది —196
- జకాత్‌కు అర్హులయినవారు—175-179
- బనీ హాషిమ్ జకాత్ తీసుకోవడం నిషిద్ధం—176
- బనీ హాషిం తమలో తాము జకాత్ పంచుకోగలరా—176
- ఫకీర్ (నిర్ధనుడు), మిస్కీన్ (బీదవాడు) పదాల వివరణ—175, 176
- 'ముఅల్లఫతుల్ కులూబ్' వాటా రద్దయిపోయిందా?—176-178
- బానిసల విడుదలకు జకాత్ ధనం వినియోగం—178
- రుణగ్రస్తుల సహాయానికి దీన్ని ఉపయోగించడం—178
- 'ఫీ సబీలిల్లాహ్' (దైవమార్గంలో) అంటే విశదీకరణ—178
- బాటసారుల ఆతిథ్యానికి జకాత్ ఉపయోగం—179

జబ్ర్ వ కద్ర్
(చూడండి 'విధి')

జిక్ర్

- ఖుర్‌ఆన్ అనే అర్థంలో—379
- దైవగ్రంథం అనే అర్థంలో—33, 36
- దైవసంస్మరణ అనే అర్థంలో—95
- అల్లాహ్‌ను ఇతోధికంగా జ్ఞాపకం చేసే ఆదేశం—126

- అల్లాహ్ సంస్మరణ ఎలా చెయ్యాలి—95, 96
- జ్ఞాపిక అనే అర్థంలో—4, 82

జిన్న్ — 20, 84, 87, 325

జిరార్ మస్జిద్

(చూడండి, "తబూక్ యుద్ధం" "కపటులు, తబూక్ యుద్ధం సందర్భంలో వారి వైఖరి")

జిహాద్ ఫీ సబీలిల్లాహ్

(దైవమార్గంలో సతత సమరం)

- జిహాద్ అంటే అర్థం—185
- జిహాద్ ఫీ సబీలిల్లాహ్ అన్నదేమిటి?—178
- జిహాద్, కితాల్ (యుద్ధం)ల మధ్య వ్యత్యాసం—179
- ఇస్లామ్‌లో దీని ప్రాముఖ్యత—155, 157, 216
- ఈమాన్‌కు గీటురాయి—169, 173, 189-192, 197, 205, 214
- దీని ఘనత —156, 157, 216
- దీని ప్రతిఫలం—216
- ఇందులోనే విశ్వసించిన వారి మేలుంది—167
- దీనికి వెనుకాడే వారు కపటులు, ద్వంద్వ స్వభావులు — 188, 189
- ముజాహిద్‌ల సహాయార్థం జకాత్ ధనం వెచ్చించడం —179
- మునాఫిక్‌లు, తిరస్కారులకు ప్రతిగా జిహాద్ చేయ డమంటే —185

జులైఖా

- ఈమెతో హజ్రత్ యూసుఫ్ పెళ్ళి జరిగిందన్న తప్పుడు ఉల్లేఖనాలు —342, 371

త

తక్వా

(భయభక్తులు)

- దాని అర్థం—34, 35, 79
- తక్వావేరు విశ్వాసం లేనిదే నాటుకోదు—71
- సన్మార్గ బోధన పొందడానికి తక్వా తప్పనిసరి షరతు—230, 231
- తక్వా మూలంలో లేని ప్రతిజీవితం ముగింపు వినాశమే —201
- తక్వా ఆవశ్యకతలు—110, 129, 150, 163, 216, 220, 246, 361
- 'ముత్తకీన్' తక్వా గలవారి గుణగణాలు, వారి వైఖరి —91-94, 134, 151, 168
- ముత్తకీలయిన విశ్వాసులందరూ దేవుని 'వలీ' (సహచరు)లే —258
- అల్లాహ్‌కు ముత్తకీ (భయభక్తులు కలవారు)లంటే ఇష్టం —150, 151
- అల్లాహ్ ముత్తకీలతోపాటే ఉంటాడు—163, 217
- ముత్తకీలే దైవకారుణ్యానికి పాత్రులు—70
- తక్వా దుస్తుల నిర్వచనం—14, 16
- తక్వా అంతం ఉత్తమం —19, 34, 49, 59, 77, 119, 258, 302, 374, 382

తబూక్ యుద్ధం

- దాని కారణాలు—143, 144
- దాని ప్రాముఖ్యత—144, 145, 166
- ఆనాటి పరిస్థితులు—141-146
- దాని ప్రభావాలు, అరేబియా రాజకీయాలపైన— 143-146
- దాని నిర్ణయం ఎటువంటి పరిస్థితుల్లో జరిగింది— 144-145, 167
- యుద్ధానికి పురికొల్పేందుకు అవతరించిన ప్రసంగం—165
- ప్రవక్త మహనీయులు(స) చేసిన సాహసోపేత మయిన పాలసీ నిర్ణయం—143-145
- యుద్ధంలో పాల్గొనలేకపోయిన నిజవిశ్వాసుల మనస్థితి—191, 192,
- మునాఫికుల (కపటుల) వైఖరి—144, 145, 168, 169, 170, 171, 172, 180, 184, 186, 187, 188, 190, 192, 193, 198-201

- జిరార్ మస్జిద్, అబూ ఆమిర్ సన్యాసి కార్యకలాపాలు—144, 145, 198-201
- మదీనా చుట్టుపట్లనున్న బద్దుల (పల్లె జనుల) వైఖరి—193, 194
- యుద్ధం జరగకపోవడానికి అసలు కారణం—145
- ఈ సందర్భంలో ఇస్లామీయ సమాజంలో బయల్పడిన బలహీనతలు, వాటిని దూరం చేయడానికి అమలు పరచిన ఉపాయాలు—218
- యుద్ధం తరువాత అవతరించిన ప్రసంగం—184
- యుద్ధానికి వెనుక ఉండిపోయిన వారి పట్ల ఆగ్రహం—188, 189
- ఆత్మబలహీనత కారణంగా యుద్ధానికి వెళ్ళలేక పోయిన విశ్వాసుల వ్యవహారం—196-198, 210-218
- యుద్ధం నుండి తిరిగి వచ్చి, వెనక ఉండిపోయిన వారి విచారణ —211
- మునాఫికుల విచారణ—211
- తప్పుచేసిన విశ్వాసుల విచారణ—211
- హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ గుణపాఠం గరిపే సంఘటన—210-218

తల్ముద్ - 41, 267, 270, 333, 338, 341, 342, 350, 354, 359, 360, 371, 376, 378
- ఖుర్ఆన్, తల్ముద్‌ల మధ్య విభేదాలు—337, 340, 341, 346, 347, 351, 356, 379

తవక్కుల్

(దైవంపైన భారం మోపడం)
- దాని వాస్తవికత—299
- దాని ఆచరణాత్మక ఫలాలు—333
- ప్రాపంచిక సాధనాలను, ఉపాయాలను వాడుకోవడం 'తవక్కుల్'కు వ్యతిరేకం కాదు—354
- ఉపాయం, దైవంపైన భారం మోపడం- రెంటి సరయిన సంబంధం—363-365
- దైవంపైన భారం మోపడం విశ్వాసానికి ఆవశ్యకత —110, 267
- అది మహత్తర శక్తిపైన భారం మోపడం—127
- దానివల్ల సంకల్పం బలోపేతమవుతుంది—46, 132, 263, 315
- అది కష్టాల్లో భయోత్పాతాన్నుండి, అసంతృప్తి నుండి రక్షిస్తుంది—170, 326, 340
- అది సాహసాన్ని సృజిస్తుంది—132, 267, 304
- అది సంతుష్టి(contentment)ని సృజిస్తుంది)—221

తౌబా

(పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలడం)
- అది ఈమాన్ (విశ్వాసం) ఉంటేనే ప్రయోజనకరం—69
- దాని వాస్తవికత—206
- ఎటువంటివారి తౌబా స్వీకరించబడుతుంది—196, 197, 210
- అల్లాహ్‌కు పాపులయిన తన దాసుల తౌబా ఎంతో ఇష్టం —316, 317
- సిగ్గిల్లిన విశ్వాసి చేసే తౌబా ఎంతో ఉదాత్తంగా స్వీకరించబడుతుంది—211, 217
- తౌబాను ప్రభావశీలం చేసే పద్ధతి—198
- తౌబా, ఇస్తిగ్ఫార్ (క్షమాపణకై వేడుకోలు) ఫలితాలు—282, 303, 304

తౌరాత్ -351
- దాని ఆదేశాలు రాతి ఫలకాలపైన వ్రాసి ఇవ్వబడ్డాయి —65
- దాని ప్రశంస —69
- అందులో యూదుల ప్రక్షిప్తాలు—205, 206
- అందులో ప్రవక్త మహనీయుల ప్రస్తావన—70
- ఖుర్ఆన్ దాన్ని సాక్ష్యంగా పేర్కొనడం—77, 78

తౌహీద్

(దేవుని ఏకత్వం)
- దాని వివరణ, దాని వాస్తవికత—159, 162, 228, 247, 275-278, 350, 351
- దాని ఆధారాలు—6, 28, 29, 80-84, 246, 247, 248, 259, 288, 305, 350-352

- తౌహీద్ విశ్వాసం మానవ ప్రకృతిలో నిబిడీకృతమయి ఉంది—81, 82, 243
- తౌహీద్ విశ్వాసం—ఆవశ్యకతలు—30, 31, 32, 161, 162, 228, 229, 275-278

ద

దుఆ

(వేడుకోలు)

- దైవేతరుల్ని వేడుకోవడం మిథ్య (వృథా)—90, 91
- అల్లాహ్‌ను కాదని ఇతరుల్ని అర్ధించడం— చెడు పరిణామం—20
- బహుదైవారాధకులు దైవేతరుల్ని వేడుకోవడానికి అసలు కారణం —305, 306
- దైవేతరుల్ని అర్ధించడం దౌష్ట్యం, దాన్ని నిర్మూలించేందుకే ప్రవక్తలు ఆవిర్భవించారు —29, 31
- అల్లాహ్‌ను వేడుకోవడానికి తప్పనిసరి నిబంధనలు —16, 17
- అల్లాహ్‌కు ఏ విధంగా మొరపెట్టుకోవాలి—29, 31
- అల్లాహ్ తన దాసులలో ప్రతి ఒక్కనికి చేరువనే ఉన్నాడు, మొరలకు బదులిస్తాడు—305
- ప్రార్థనను స్వీకరించడం, స్వీకరించకపోవడం అల్లాహ్ అభీష్టంపైన ఆధారపడి ఉంది—229
- ప్రవక్త ప్రార్థన కూడా స్వీకరించకపోవచ్చు—300

(ఇంకా చూడండి 'ఖుర్‌ఆన్ నేర్పిన దుఆలు')

దుబారా ఖర్చు

(చూడండి 'నైతికత', 'దుబారా చేసేవారు')

దుబారా ఖర్చు చేసేవారు

- దుబారా ఖర్చు చేసేవారంటే ఎలాంటివారు—267

దుస్తులు

- మానవ నైజం దీన్ని కోరుతుంది-దేనికీ?—12, 15
- దీని ఉద్దేశ్యం—14
- అది దేవుని సంకేతాలలో ఒకటి —15, 16
- దాని నైతిక ఆవశ్యకత భౌతిక ఆవశ్యకత కన్నా ప్రధానమయింది —15
- దైవభీతి పరమయిన దుస్తులు ఏవి? —15, 16
- దుస్తుల విషయంలో ఇస్లామీయ దృక్పథం—15
- ఈ విషయంలో షైతాన్ శిష్యుల మౌలిక అపోహ—16
- ఆరాధనల సమయంలో ఎటువంటి దుస్తులు కావలెను —17

దురహంకారం

(ఇస్తిక్బార్)

(చూడండి నైతిక బోధనలు-అహంకారం)

దైవదూత

(ఫరిష్తా)

- దైవదూతల గుణగణాలు—95
- 'రసూల్' దైవదూత అనే అర్థంలో—20, 242, 309
- మానవుల ఆచరణలు నమోదు చేస్తుంటారు—242
- మానవ ఆత్మలను స్వాధీనపరచుకుంటారు—20, 128
- వారు మానవ ఆకారంలో వస్తారు—309, 312, 313
- బద్ర్ యుద్ధంలో వారు ముస్లిముల సహాయానికి రావడం —114-115
- వారిని ఆదమ్ (అ)కు సజ్దా చేయమని ఆదేశించడం జరిగింది—7

దైవదౌత్యం

(నబువ్వత్)

- ప్రతి సముదాయానికి ఒక ప్రవక్త—253
- మానవునికి దైవప్రవక్త మార్గదర్శకత్వం అవసరం—14, 15
- దీని సమర్థనలో బౌద్ధిక ఆధారాలు—227
- ప్రవక్తలందరూ మానవులే—33, 36, 292, 294, 382
- ప్రపంచంలో మూఢజనం తమలాంటి మానవుల్ని ప్రవక్తగా స్వీకరించడానికి నిరాకరించారు— 33, 36, 227, 292

- ఒకరికి దైవ దౌత్యం అనుగ్రహించడమంటే అల్లాహ్ వరప్రసాదాల పరిపూర్తి, ఆయన కారుణ్యం—337
- నిజమయిన ప్రవక్త, బూటకపు ప్రవక్త వ్యత్యాసం—240
- ప్రవక్త సత్యతను తెలుసుకునే అంశాలు—293, 303, 317, 380
- తాను దైవప్రవక్తనని అబద్ధంగా ప్రకటించేవాడు మహా దుర్మార్గుడు —20, 239
- ప్రవక్త ప్రసంగంలోనూ ప్రపంచ వ్యామోహపరుల ప్రసంగంలోనూ వ్యత్యాసం—227
- ప్రవక్త, మంత్రగాళ్ళ వ్యత్యాసం —265
- దైవప్రవక్తలందరూ దైవదౌత్యానికి ముందు బుద్ధీ జ్ఞానాల నుపయోగించి దేవుని ఏకత్వపు యదార్థాన్ని గ్రహిస్తారు —289, 293, 307, 312
- వహీని గ్రహించడానికి ప్రవక్తను ఎలా సిద్ధపరచడం జరుగుతుంది—63
- సాధారణ మానవులకు ప్రాప్తం కాని జ్ఞానాన్ని ప్రవక్తలకు ప్రసాదించబడుతుంది—32
- ప్రవక్తను అల్లాహ్ యదార్థజ్ఞాని, వ్యవహార అవగాహన గలవానిగా సృజిస్తాడు—337
- ప్రవక్తలకు ఆదేశం, జ్ఞానం ఇవ్వబడతాయి—342
- వారు దేవుని శిష్యులు (తలామీజుర్రహ్మాన్)గా ఉంటారు — 352
- ప్రచారానికి ఉద్దేశించిన వహీ మాత్రమే కాక ఇతర నిర్దేశాలూ ప్రవక్తలకు అందుతుంటాయి—295
- ప్రవక్త దేవుని చేత ఎన్నుకోబడిన వ్యక్తి—337
- ప్రవక్తల అసాధారణమయిన శక్తులు—374
- ప్రవక్తలు అగోచర జ్ఞానం గలవారు, మానవాతీత గుణగణాలు గలవారు కారు—293
- ప్రవక్తలు, తమకు అల్లాహ్ తెలిపినన్ని అగోచర విషయాలనే ఎరుగుదురు—374
- ప్రవక్తలు పాపరహితులు అంటే దాని వాస్తవికత—301, 344, 368
- ప్రజల్ని సన్మార్గాన తీసుకువచ్చి తీరవలసిందే అన్నది ప్రవక్త పని కాదు—278, 293, 314
- ప్రవక్తను 'ముజక్కిర్' (జ్ఞాపకం చేసేవాడు) అని ఏ భావంలో అంటారు—82
- కేవలం దైవవాణి(వహీ)ని అనుసరించడమే ప్రవక్త పని—278
- ప్రవక్తల ఆవిర్భావానికి లక్ష్యం—30, 82, 162
- మానవాళికి ప్రవక్తరాక, నేలకు వానరాక వంటిదే—31, 32
- మానవ సాఫల్యం ప్రవక్తల అనుసరణపై ఆధారపడి ఉంది—19
- ప్రవక్తరాక, ఒక జాతి భాగ్యనిర్ణయ ఘడియ—253
- ప్రవక్త అనుసరణ లేనిదే దైవభక్తికి అర్థమే లేదు—204
- ప్రవక్తలు విశ్వసనీయులయినవారు—36
- ప్రవక్తలు తమ జాతి శ్రేయోభిలాషులు—32, 36, 41, 47
- వారు సత్యవిరుద్ధమయిన మాట పలుకరు—53
- ప్రవక్త తన పనిలో నిస్వార్థి—262, 293, 302
- ప్రవక్తల సందేశం—263
- ప్రవక్తలందరి బోధన, సందేశం ఒక్కటే—32, 35, 36, 38, 44, 45, 62, 261, 263, 292, 302, 304, 305, 314, 332, 350
- ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే—352
- ఏ ప్రవక్త ఏ కొత్త మతాన్ని ప్రారంభించలేదు—352
- దైవశాసనం తప్ప మరే చట్టాన్నయినా అనుసరించడం ప్రవక్తల పనికాదు—368, 369
- ప్రవక్తలు దైవతిరస్కారుల ప్రభుత్వాన్ని అనుసరించడానికి ఆవిర్భవించరు—56
- ప్రవక్తలు కేవలం 'మతం' అనే దాన్ని మటుకేకాదు, పూర్తి జీవన వ్యవస్థ సంస్కరణకు వస్తారు—56, 369
- దైవవిధేయతతోపాటు ప్రవక్త అనుసరణకు ఆదేశం—110, 117, 126, 183
- ప్రవక్తలకు మహిమలు ప్రదానం చేయ్యడానికి కారణం—54

- నిర్భయంగా తన సందేశం అందజేయడం ప్రవక్త విధి—4
- ఒక ప్రవక్త పట్ల అవిధేయత ప్రవక్తలందరి అవిధేయతే—305
- దైవదౌత్యానికి యోగ్యత—6, 344
- ప్రవక్తనేరుగా ఏ జాతినయితే సంబోధిస్తాడో దాని స్థాయి, పరోక్షంగా సందేశం అందిన జాతికి భిన్న మయింది—35
- ప్రవక్తను వ్యతిరేకించడం, దైవాన్ని వ్యతిరేకించడమే, దాని శిక్ష కఠినమయినది—115
- ప్రవక్తను తిరస్కరించినవారిపైన శిక్ష ఎప్పుడు అవతరిస్తుంది—121
- ప్రవక్త ఏ పరిస్థితుల్లో అభిశాపం పలుకుతాడు—269
- ప్రవక్తను బాధించడం— దాని పరిణామం—179
- ప్రవక్త ఎడల కాపట్యవైఖరి— దాని పరిణామం—3
- అల్లాహ్‌ను, దైవసందేశహరుణ్ణి ఎదిరించేవారి పరిణామం—179
- ప్రవక్తల్ని తిరస్కరించినవారి దుష్టపరిణామం—19, 33, 37, 40, 42, 47, 49, 50, 182, 236, 237, 239, 262, 297, 305, 308, 313, 319, 382
- ప్రవక్తల మాట వినని వారికి పరలోకంలో పశ్చాత్తాపం తప్పదు—27, 254
- ప్రవక్తలే సత్యమయిన వారు అన్నమాట పరలోకంలో నిర్ధారణ అయిపోతుంది—24, 27

ధ

ధర్మం

(దీన్)

- అర్థం, వివరణ—162, 163, 248
- దేని చట్టం దేశంలో చెలామణి ఉంటుందో ఆ ధర్మమే దేశధర్మం—367, 368
- ధర్మం (దీన్) అంటే పూజాపురస్కారాలు, మత సంప్రదాయాల వరకే పరిమితంగా భావించే వారి అభిప్రాయాలు తప్పు—369
- తన ధర్మాన్ని అల్లాహ్ కొరకు ప్రత్యేకం చేసుకోవడం అంటే భావం—16, 243
- ధర్మం పరిపూర్ణంగా దైవం కొరకే ప్రత్యేకం కావాలి—123
- సత్యధర్మాన్ని సకల 'ధర్మపదార్థం' పైన ఆధిక్యత కలిగించడం అంటే భావం—162
- తిరస్కార ప్రధానమయిన చట్టాలను అమలుజరపడానికి హజ్రత్ యూసుఫ్ (అ) జీవిత చరిత్ర ద్వారా ఆధారం గైకొనేవారి అభిప్రాయం తప్పు—369
- ధర్మాన్ని ఆటగా కాలక్షేప వస్తువుగా చేసుకున్న దాని ఫలితం—26

ధర్మభ్రష్టత

- దాని ప్రాపంచిక శిక్ష—152
- సిద్దీకీ (అబూ బక్ర్ సిద్దీక్) ఖిలాఫత్‌లో ధర్మభ్రష్టతా ఉపద్రవం లేవడానికి కారణం—195
- సిద్దీకీ ఖిలాఫత్ కాలంలో వచ్చిన ధర్మభ్రష్టతా ఉపద్రవం పట్ల ఖుర్‌ఆన్‌లో ముందు జాగ్రత్త—149
- ధర్మభ్రష్టులకై వ్యతిరేకంగా హజ్రత్ అబూబక్ర్ తీసుకున్న యుద్ధచర్య ఖుర్‌ఆన్ కనుగుణమయినదే—153
- జకాత్ ఇవ్వనిరాకరించిన వారికి ప్రతిగా హజ్రత్ అబూ బక్ర్ ఏ ఆధారాలతో యుద్ధం చేశారు—151

ధర్మవిహీనత'

- అర్థం, విశదీకరణ—86

ధర్మసంస్థాపనం

(చూడండి 'సత్యసందేశం')

న

నఫ్స్

(అదనపు)

- అర్థం, వివరణ—111

నమాజ్ - 79, 112, 156, 183

- దాని నైతిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు—324
- దాని నైతిక, సామూహిక ప్రాముఖ్యత—314, 315
- దాని ప్రాముఖ్యత ఇస్లామీయ జీవన వ్యవస్థలో—268, 269
- దాని ప్రాముఖ్యత ఇకామతుద్దీన్ ఉద్యమంలో—324
- దాని ప్రాముఖ్యత ఇస్లామ్ రాజ్యాంగ శాసనంలో—153
- దాని ప్రాముఖ్యత ఇస్లామ్ యుద్ధశాసనంలో—151
- దాన్ని ఎత్తిపొడవటం అజ్ఞానుల పాత అలవాటు—315
- నమాజ్ స్థాపన భావంలో జమాఅత్‌తోటి నమాజ్ చేరి ఉంది—269
- జమాఅత్ తోటి నమాజ్ విశ్వాసి, కపటుల వ్యత్యాసాన్ని విడమర్చి తెలుపుతుంది—172
- నమాజ్ వేళలు—324
- నమాజ్‌లో ఇమామ్ వెనక పారాయణం—94
- కపటి జనాజా నమాజ్ అధర్మం—189
- పాపాతురులు, ధర్మాన్ని అతిక్రమించేవారి జనాజా నమాజ్ జాతి నాయకులు చేయరాదు—189

నరకం

- ఎటువంటి వారి కొరకు—11, 19, 20, 24, 84, 115, 122, 127, 155, 163, 170, 180, 181, 184, 188, 193, 201, 208, 231, 245, 288, 290, 321
- దాని స్థితి—188, 229, 245, 321
- అది శాశ్వతం—19, 155, 180,181, 245, 322
- అది జిన్నులు, మానవులతో నింపివేయబడుతుంది—325
- ప్రతి మార్గవిహీన వర్గానికి దాని నాయకులే ప్రళయ దినాన దానిని నరకం వైపునకు తోడుకుపోతారు—319
- నరకవాసులు ఒండొకరితో పోరాడతారు—20
- స్వర్గవాసులు, నరకవాసుల మధ్య సంభాషణ—26

నష్టం

- ఎటువంటి వారికి—6, 27, 47, 50, 67, 84, 122, 182, 252, 271, 291, 307

నసారా

(చూడండి 'క్రైస్తవం')

నసి

- దాని వివరణ—164, 165
- దాన్ని అరికట్టడం—147, 164, 166

నిఫాక్

(చూడండి 'మునాఫిక్')

నిర్ణయ ఘడియ = అస్సాఅ — 88, 381

(ప్రళయం)

నీతి, నైతిక బోధనలు

- అల్లాహ్‌ను అగోచర విషయ జ్ఞానిగా నమ్మడం- దాని నైతిక పరిణామాలు—283
- సజ్జనులు, పాపాత్ముల నైతికతలో వ్యత్యాసం—24, 25, 285
- అమానతు (అప్పగింత)కు విస్తృతభావం—119
- విధి నిర్వహణ-దాని ప్రాముఖ్యత—214
- సహనం దాని నైతిక ప్రాముఖ్యం—286
- సిగ్గు మానవ నైజంలోని భాగం—12
- హితవును తప్పుడు రీతిలో స్వీకరించిన దాని నష్టం—295
- ఒప్పందాలను గౌరవించే ఆదేశం—130
- వాగ్దాన భంగం హేయమయిన పాపం—129
- కల్లోల జనకుల అనుసరణ కూడదు—63
- అప్పగింత పట్ల ద్రోహం నిషిద్ధం—119, 130
- స్వలింగ సంపర్కం నీచమయినది—41, 42
- అహంకారం ఖండనీయమయినది—9, 65, 66

(మరిన్ని వివరాలకు చూడండి 'మానవుల హక్కులు', 'ఖుర్‌ఆన్-దాని నైతిక దృక్పథం', 'దాని నైతిక తాత్వికత')

నూహ్ (అ) — 182, 316

- ఆయన గాథ—32-33, 261-262, 292-302
- దాన్ని ప్రస్తావించడంలోగల ఉద్దేశ్యం—32, 226, 262, 292, 293, 295

- నూహ్ జాతి ఏ ప్రాంతంలో నివసించేది—32
- దైవదౌత్యానికి పూర్వం తన బుద్ధీ వివేకాలతో దేవుని ఏకత్వం గ్రహించారు—293
- దైవదౌత్యంపైన నియామకం—32, 292
- ఆయన సందేశం—32, 33, 292
- ఆయన ధర్మమూ ఇస్లామ్ మాత్రమే—262
- నాకు గోప్య విషయాల జ్ఞానం లేదని, మానవాతీత శక్తుల్లేవని ఆయన ఒప్పుకోలు—293
- మనలాంటి మానవుణ్ణి ప్రవక్తగా ఎలా నమ్మేది అని ఆయన జాతి అభిప్రాయం—33, 292
- ఆయన జాతి అసలు ఏ మార్గవిహీనతలో ఉండేది—33, 292
- ఆయన్ని వాస్తవానికి కేవలం యువకులు, నిరుపేదలే విశ్వసించారు—292
- శిక్ష కొరకు జాతి ఆరాటం—294
- నావను తయారు చేయాలని ఆదేశం—295
- నావ ప్రత్యేకంగా అల్లాహ్ పర్యవేక్షణలో నిర్మాణ మయింది—295
- నావ నిర్మాణం చూసి జాతి ప్రజలు హజ్రత్ నూహ్‌ని ఆటపట్టించేవారు—296
- ఒక పొయ్యి నుంచి తుఫాను ప్రారంభం—296
- తుఫాన్ ఎలా ఉండేది—297
- నావలో ఎవరెవరిని ఎక్కించుకోవడం జరిగింది—296
- నావలో ఎక్కిన వారందరూ కాపాడబడ్డారు, వారే భూమిలో వసింపజేయబడ్డారు—33, 262
- హజ్రత్ నూహ్ భార్య, ఆయన కుమారుడు శిక్షకు లోనయ్యారు—297
- నూహ్ కుమారుని స్థితి—297, 300
- నావ ఆగినచోటు, జూది స్థానం—33, 299
- నూహ్ తుఫాను సర్వతోముఖమయిందా?—299, 300
- నూహ్ తుఫాను ఉల్లేఖనాలు ప్రపంచ జాతుల న్నింటిలో కానవస్తాయి—33
- నేటి మానవులంతా నూహ్ (అ) సంతానమన్న అపోహకు కారణం—297, 299

ప

పరలోకం

(ఆఖిరత్)

- తౌహీద్ (దేవుని ఏకత్వం) తరువాత రెండవ మౌలిక విశ్వాసం—229
- దాని ఆధారాలు—6, 22, 229, 247, 284, 320, 321, 383
- దాని ఆవశ్యకత—229, 230
- అది సంభవిస్తుందని విశ్వవ్యవస్థ ఆధారాలు—230, 231
- అది సంభవించడం బుద్ధి, న్యాయం కోరే ఆవశ్యకత—230, 321
- దాని సమర్థనలో అనుభవాల ఆధారాలు—231
- పరలోక విశ్వాసం, దాని నైతిక పరిణామాలు—117, 118, 165, 168, 187, 193, 196, 233
- పరలోక తిరస్కారుల ఒక వాదనకు సమాధానం—232
- పరలోకాన్ని విశ్వసించకపోతే పరిణామాలు—65, 66, 231, 235
- పరలోకంపైన ఇహలోకానికి ప్రాధాన్యత, పరిణామాలు—166
- పరలోక తిరస్కారం, హేతు విరుద్ధం—22
- పరలోక తిరస్కారుల అంతిమ పరిణామం—25, 26, 66, 231, 252, 290, 291
- పరలోక వ్యవస్థలోని పరిస్థితుల వర్ణన ఉద్దేశం—226
- పరలోక వ్యవస్థ చిత్రణ—25-26, 319
- దైవం దృష్టిలో అసలు ప్రాముఖ్యత పరలోకానికే—134, 361
- పరలోకానికి ప్రతిగా ఇహలోకం నిరర్థకం—165, 166, 253

- విశ్వాసుల ప్రతిఫలాన్ని పరలోకానికి ఎత్తి పెట్టింది ఎందుకు—204
- పరలోక విశ్వాసం, దాని వివరాలు—229
- అక్కడ సాఫల్యం పొందడం ఏ ఒక్కరి వ్యక్తిగత కుటుంబ గుత్తాధిపత్యం కాదు—78
- అక్కడ ఏ వ్యక్తీ పరిహారం చెల్లించి విముక్తి పొందలేడు—254
- అక్కడ అల్లాహ్ పట్టు నుండి తప్పించే వాడెవ్వడూ ఉండడు—245, 291
- ప్రతి వ్యక్తి తాను చేసిన దాని ఫలితం చూసుకుంటాడు—245
- జనం ప్రపంచంలో చేసినదేమిటో అక్కడ అల్లాహ్ చూపిస్తాడు—193, 196, 243
- తాను మార్గవిహీనులయిన వారిలో పుట్టినందుకు ఏ వ్యక్తీ తప్పించుకోలేడు—80
- పరలోకపు మంచిని కోరుకోని వ్యక్తికి అక్కడ ఏ మేలూ ప్రాప్తం కాదు—288
- ప్రతి వర్గం ప్రపంచంలో తాను అనుసరించిన నాయకుల నేతృత్వంలోనే వస్తుంది—319
- అక్కడ ప్రశ్నించబడేది దేని గురించి?—6
- అక్కడ ఉపయోగపడే విషయం ఏది?—166
- అక్కడి న్యాయస్థానం ఎలా ఉంటుంది?— 6, 7, 245, 290
- అక్కడ మనిషిపైన వాదన ఎలా స్థాపితమవుతుంది—80-84, 245, 246
- అపరాధులను దేవుని న్యాయస్థానంలో ఎలా ప్రవేశ పెడతారు—290
- సాక్షులు ముందుంచబడతారు—290
- ఆచరణలు తూయబడటం అంటే భావం—6
- దుష్టనాయకులు, వారి అనుయాయులూ అక్కడ ఒకరి కొకరు శత్రువులవుతారు—20, 23
- ముష్రికుల 'సిఫారసు నమ్మకం' తప్పుగా రుజువవుతుంది—27, 291, 321
- తిరస్కారులు, ముష్రికుల అభిప్రాయాల తప్పు బట్టబయలయిపోతుంది—21, 246, 291
- ప్రవక్తలే సత్యమయిన వారన్నది రుజువవుతుంది—25, 27
- అల్లాహ్ వాగ్దానం నిజమయినదని రుజువవుతుంది—25
- సత్యతిరస్కారులు పశ్చాత్తాపం చెందవలసి ఉంటుంది—27, 254
- అక్కడి సఫలత కేవలం భయభక్తులు కలవారికే — 77

(మరిన్ని వివరాలకు చూడండి, పునరుత్థానం, మరణానంతర జీవితం, కియామత్ (ప్రళయం)

పరిశుద్ధతను కీర్తించడం (తస్బీహ్)

- అర్థం, వివరణ—95
- 'సుబహానల్లాహ్' అంటే భావం—260, 381

పరీక్ష

- మానవుల సృష్టికి ఉద్దేశ్యం పరీక్ష—283
- ప్రపంచ జీవితం వాస్తవానికి పరీక్షా వ్యవధి—226
- పరీక్ష ఉద్దేశం—77
- మానవజీవితంలో పరీక్ష ప్రాముఖ్యత—70
- దైవం తరఫున మానవుని పరీక్ష ఎన్నిరూపాల్లో—60, 70, 74-76, 119, 236, 241
- విశ్వసించినవారి పరీక్ష ఎన్ని విధాలు—62, 116, 203, 246
- పరీక్ష సుశిక్షణ కొరకు—344, 345, 349
- విశ్వాసి, కపటి మధ్య వ్యత్యాసం పరీక్షలో నిగ్గు తేలుతుంది, ఎలా—220, 221

పవిత్ర మాసాలు

(అష్‌హురె హురుమ్) — 164

పాపం

- అసలు పాపం ఏది?—17
- పాపం వాస్తవికత—19
- సామూహిక పాపం ఏది?—41, 76, 77, 118
- మహాపాపాలు - వీటితోపాటు ఏ సత్కార్యమూ ప్రయోజనకరం కాదు—115
(మరిన్ని వివరాలకు చూడండి 'నైతికత')

పుణ్యఫలం
- ఎటువంటి వారు దానికి అర్హులవుతారు?—119, 286, 361
- దైవం వద్ద అర్హులయినవారి ఎవరి పుణ్యఫలమూ కొట్టివేయబడదు—79, 216, 324, 361, 374
- అల్లాహ్ సత్కార్యానికి ప్రతిఫలం మనిషి చేసిన పుణ్యకార్యంకన్నా అధికంగా ప్రసాదిస్తాడు—244
- సత్కార్యానికి ప్రతిఫలమివ్వడం పట్ల అల్లాహ్ నియమం, చెడుకు ఇచ్చే శిక్షకు భిన్నమయింది—216, 245
- అల్లాహ్‌వద్ద మహత్తర పుణ్యఫలముంది—119, 157

పునర్జన్మ
- దాని ఖండన—22

ప్రచార విజ్ఞత — 3, 84, 91-95, 246, 324, 352, 354, 381
(మరిన్ని వివరాలకు చూడండి 'సత్య సందేశం')

ప్రపంచం
- ఇది పరీక్ష నిలయం—59, 236, 241, 284
- ప్రపంచ జీవితం వాస్తవానికి మానవునికి ఇవ్వబడిన పరీక్షా వ్యవధి—226
- ప్రపంచ జీవిత వాస్తవికత—244
- పరలోకానికి ప్రతిగా దీని అల్పస్థాయి—165, 252
- ప్రపంచ జీవితంలో మనిషి ఎలా పరీక్షింపబడుతున్నాడు—231
- ఏమరుపాటుకు లోనయిన మానవులు ప్రపంచ జీవితంలోని బాహ్యకోణాల వల్ల ఎలా మోసపోతారు—296
- ప్రపంచ వరప్రసాదాలు రెండు రకాలు, 'మోసపూరితమయిన సామగ్రి' 'ఉత్తమమయిన సామగ్రి'—283
- ప్రపంచ వరప్రసాదాలను అవివేక జనులు సదా దైవసన్నిధిలో స్వీకృతికి ఆనవాలుగా భావిస్తూ వచ్చారు—292
- ప్రపంచ వరప్రసాదాలు పొందినవాడు దేవుని ప్రేమ పాత్రుడు అనడానికి ఆ వరప్రసాదాలు గుర్తులు కావు—172, 182, 189, 240, 283
- నీతి నిజాయితీని, సత్యతను అవలంబించడం చేత మనిషికి ప్రపంచ ప్రయోజనాలన్నీ నాశనమయిపోతాయని మార్గవిహీనులయినవారు సదా నమ్ముతూ వచ్చారు—46, 283
- నీతి నిజాయితీని పాటించడం వల్ల ప్రపంచ ప్రయోజనాలు చెడిపోతాయన్న అభిప్రాయం తప్పయినది—303
- ప్రపంచ సఫలతలు ఖుర్‌ఆన్ పరిభాషలో 'సాఫల్యం' కావు—240
- ప్రపంచం మాత్రమే కావాలని కోరుకునే వ్యక్తికి పరలోకంలో నరకం తప్ప మరేమీ లేదు—288
- ప్రపంచ జీవితం పట్ల మోసపోయిన దాని చెడు పరిణామం—26
- పరలోకం పట్ల అశ్రద్ధ చేసి ప్రపంచ జీవితంతో సంతృప్తి చెందడం పట్ల పరిణామం—231
- పరలోకానికి ప్రతిగా ప్రపంచానికి ప్రాధాన్యత నిచ్చినదాని పరిణామం—165
- ప్రపంచంలో తిరస్కారులకు, దౌర్జన్యపరులకు దైవ వరప్రసాదాలు ఎందుకు ప్రాప్తమవుతాయి—18

ప్రమాణం
- ఖుర్‌ఆన్‌లో దాని విస్తృత అర్థం—52
- సృష్టి ఆదిలో సకల మానవాళి చేత చేయించిన ప్రమాణం—80
- విశ్వాసం గైకొనగానే దైవం, దైవదాసుల మధ్య నెలకొనే ప్రమాణం—202, 206
- ప్రమాణ భంగం అతిహేయమయిన పాపం—129

ప్రవక్తలు
(చూడండి 'దైవదౌత్యం')

ఫ

ఫలాహ్
(సాఫల్యం)
- దీని భావం ఖుర్‌ఆన్ పరిభాషలో—240
- దీన్ని పొందే మార్గం—36, 126

- అది ఎటువంటి వారికి లభిస్తుంది—6, 70, 190, 343
- ఎటువంటివారు దాన్ని పొందలేరు—239, 259, 263

ఫసాద్

(కల్లోలం)

- 'ఫసాద్ ఫిల్ అర్జ్' అంటే ఏమిటి?—30
- దీన్ని వారించడం—31, 38, 44
- దాన్ని వారించడానికి ప్రయత్నించకపోవడం- దాని ఫలితాలు—324, 325
- కుఫ్ర్ (తిరస్కార) ఆధిక్యత ఫసాదే—138
- ముఫ్సిదీన్ (కల్లోల జనకులు) అంటే ఎవరు—52, 63, 250, 270, 314
- కల్లోల జనకులను అనుసరించరాదు—63
- వీరి పనుల్ని అల్లాహ్ సరిపడనివ్వడు—264

ఫాసిక్

(పాపాతురుడు)

(చూడండి ఫిస్క్)

ఫిక్హ్

(అనువర్తన విద్య)

- దీని అర్థం—219
- చెలామణిలోఉన్న భావంలోని తప్పు, దాని ప్రభావం- ముస్లిముల ధర్మ భావనపైన, ధార్మిక విద్యపైన—219

ఫిత్నా

(ఉపద్రవం)

పరీక్ష అనే అర్థంలో — (చూడండి 'పరీక్ష')

- తిరస్కారం ఆధిక్యత పొందడం అనే అర్థంలో—137
- దౌష్ట్యం అనే భావంలో—169
- అత్యాచారం, దౌర్జన్యం అనే భావంలో—265
- దౌర్జన్యపరులకు విశ్వాసులు 'ఫిత్నా' అవడం అంటే భావం—267, 268
- సామూహిక ఫిత్నా దాని ఫలితాలు—118
- ఇస్లామ్‌లో యుద్ధంచేసి రూపుమాపాలని ఏ ఫిత్నాని గురించి ఆదేశించడం జరిగింది—123

ఫిత్నయే ఇర్తిదాద్ (ధర్మభ్రష్టత ఉపద్రవం), చూడండి 'ఇర్తిదాద్'

ఫిర్‌ఔన్

- దీని అర్థం—53
- ఈజిప్ట్ రాజులందరు ఫిర్‌ఔన్లే కాదు—335
- మహనీయ మూసా సమకాలీన ఫిర్‌ఔన్‌లు ఎవరెవరు—53, 59
- ఫిర్‌ఔన్ జాతి అసలు మార్గవిహీనత ఏది—53, 319
- అతనికి భయం పుడుతుంది — మహనీయ మూసా (అ) సందేశం వల్ల ఈజిప్ట్‌లో రాజకీయ విప్లవం చెలరేగుతుందని—55, 264, 265
- అతని రాజకీయ ఎత్తుగడలు—57, 58
- అతని దౌర్జన్యాలు—58, 59, 62, 265
- అతని మంకుతనం—56, 60, 61, 263
- అతని జాతిపైన ఒకదానివెంట మరొకటి విపత్తుల అవతరణ—60
- అతని పట్ల చెడు కలగాలని హజ్రత్ మూసా ప్రార్థన—269
- మునిగిపోతూ అతను విశ్వాసం గైకొనడం—270
- అతనికీ అతని సైనిక బలగాలకూ గుణపాఠం గరిపే శిక్ష—128
- అతని కళేబరాన్ని అల్లాహ్ గుణపాఠంగా భద్ర పరిచాడు—270
- ప్రళయ దినాన అతని జాతి అతని నాయకత్వంలో నరకం వైపునకు వెడుతుంది—319

ఫిస్క్

(పాతకం)

- ఫాసికీన్ (పాతకులు) ఎవరు—51, 65, 74, 151, 157, 172, 187, 193
- వీరికి సన్మార్గం చూపడం జరగదు—157, 187
- వీరికి ప్రపంచంలో ఏ శిక్ష విధించబడుతుంది—51, 65, 75, 76, 246
- వీరంటే అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు—193

ఫాజ్

(విజయం, సఫలత)

- 'ఫౌజున్ అజీమ్' అంటే ఏమిటి—183, 190, 195, 202, 258
- 'ఫాయిజీన్' (సఫలత పొందినవారు) ఎవరు—157

బ

బద్ర్ యుద్ధం

- దాని కారణాలు—103, 104
- దాని ప్రాముఖ్యత—104, 113, 116
- తిరస్కారులు ఎటువంటి సంకల్పంతో వచ్చారు—104, 116, 126
- ఎటువంటి ఠీవితో వచ్చారు—126, 127
- వారి సైన్యబలం—104
- ప్రవక్త మహనీయులు యుద్ధానికి బయల్దేరాలన్న నిర్ణయం ఎటువంటి పరిస్థితుల్లో గైకొన్నారు—104
- ఆయన యుద్ధ లక్ష్యం—107
- దైవం దృష్టిలో ఉన్న ఉద్దేశ్యం—113, 125
- యుద్ధానికి బయల్దేరేటప్పుడు ముస్లిముల మనఃస్థితి—112, 125
- వారి సంఖ్యాబలం—105
- యుద్ధ సన్నాహాలు—105
- యుద్ధం ఎలా ప్రారంభమయింది (యుద్ధ గాధలు (మగాజీ) ఉల్లేఖనాలు, ఖుర్ఆన్ ప్రకటనల వ్యత్యాసం)—113
- దైవప్రవక్త (స) చేసిన దుఆ—107
- తిరస్కారులతోపాటు షైతాన్ ఉన్నాడు కాని దైవశిక్ష చూసి పారిపోయాడు—127
- దైవం ముస్లిములను ఏవిధంగా ఆదుకున్నాడు—114, 125
- విశ్వసించినవారి పరీక్ష—116
- ముహాజిర్లు, అన్సారులు ప్రాణం ధారపోయడానికి సంసిద్ధత—105, 107, 281
- మునాఫికుల (కపటుల) వైఖరి—105, 127, 129
- మదీనా యూదుల వైఖరి—129
- కురైష్ శక్తిపైన తొలిదెబ్బ—107
- కురైష్ పరాజయం, వారికి ప్రతిగా అల్లాహ్ నిర్ణయం—116, 124, 125
- అది వారిపాలిట దేవుని శిక్ష—122
- హతులయిన తిరస్కారుల అంతిమ పరిణామం—128
- యుద్ధప్రాప్తి విభజనలో ముస్లిముల మధ్య విభేదాలు — నిర్ణయం—110, 126
- ముస్లిములు చేసిన పోరాటం — దైవాగ్రహం—134, 135
- యుద్ధం ప్రభావాలు, పరిణామాలు—107, 109
- యుద్ధంపైన ఖుర్ఆన్ సమీక్ష—107, 109
- యుద్ధ ఖైదీలకు సంబోధన—135

బనీ ఇస్రాయీల్

(ఇస్రాయెలీయులు)

- వీరి చరిత్ర అత్యంత గుణపాఠంగరిపే కోణం—51
- వీరి అసలు మతం ఇస్లామ్—266, 267, 270
- ధర్మంలో వీరి విభేదాలు అజ్ఞానం కారణంగా కాదు, జ్ఞానంతోపాటే ఉండేవి—271
- వీరి చరిత్ర — హజ్రత్ యూసుఫ్ (అ) మొదలుకొని హజ్రత్ మూసా (అ) పుట్టుక వరకు—335, 337
- వీరు ఈజిప్ట్ చేరడం—374, 375
- ఈజిప్ట్‌కు చేరేటప్పుడు వారి సంఖ్య—375
- హజ్రత్ యూసుఫ్, ఆయన తరువాత వచ్చిన ప్రచారకుల ద్వారా ఇస్లామ్ ప్రచారం ఏమేరకు జరిగింది—376
- హజ్రత్ మూసా ప్రభవన కాలంలో వీరి స్థితి—265, 266, 267
- ఈజిప్ట్‌లో బానిసత్వ ప్రభావాలు—62, 68
- హజ్రత్ మూసా(అ) వీరి విడుదలకు ఫిర్‌ఔన్‌ని కోరడం—53, 60
- వీరిపైన ఫిర్‌ఔన్ దౌర్జన్యాలు—59, 62, 265, 266
- దౌర్జన్యాలు ఇరువురు ఫిర్‌ఔనుల కాలంలో జరిగాయి—59

- వీరికి 'ఖిలాఫత్' (భువిపైన ప్రాతినిధ్య అధికారాలు) ప్రసాదించే వాగ్దానం—59
- వీరికి ప్రపంచ జాతులపైన ఆధిక్యత నివ్వడం జరిగింది—62
- ఈజిప్ట్‌లో హాజ్రత్ మూసా వారిని ఎలా సంఘటిత పరిచారు—268
- ఈజిప్ట్ నుండి వారి 'నిర్గమం'—270
- సముద్రాన్ని ఎక్కడ దాటడం జరిగింది—62
- ఈజిప్ట్ నుండి బయలువెడలగానే ఓ కాల్పనిక దేవుడు కావాలని కోరుతారు—61
- సినాయ్ కొండ దిగువన నివాసం—65
- సినాయ్ ఎడారితో వారిపైన అల్లాహ్ మహోప కారాలు—72-74
- ఆవు దూడను ఆరాధ్యదైవంగా చేసుకుంటారు—67
- బహు దైవారాధన పట్ల తౌబా (పశ్చాత్తాపంతో మరలడం)—67
- మహనీయ మూసా (అ) ఆగ్రహం—67
- బనీ ఇస్రాయీల్ ప్రతినిధులు 70 మంది గోవారాధన పట్ల క్షమాపణ వేడుకోవడానికి వెడతారు—69
- షరీఅత్ (ధర్మశాస్త్రం) ప్రసాదించబడుతుంది—63-65
- వారిచేత ఒప్పందం చేయించబడుతుంది—79
- సినాయ్ ఎడారిలో వారి తొలి జనగణన—375
- వారి సామూహిక సంఘటన ఎలా జరిగింది—72
- వారి నైతిక, ధార్మిక పతనం—68, 69, 70, 78
- వారి అవిధేయతలు—74-79
- వారిపైన ఆకాశం నుండి శిక్ష అవతరణ—74
- వారికి 'సబ్బత్' ఉల్లంఘనకు శిక్ష—75, 78
- బనీ ఇస్రాయీల్ ప్రవక్తలు వారిని చెడు నడతగల స్త్రీతో పోల్చుతారు—68
- బనీ ఇస్రాయీల్ ప్రవక్తలు చేసిన ఒక దానివెంట మరొకటి అనేక హెచ్చరికలు—78
- వారిపైన ప్రళయం వరకు దుర్మార్గులకు ఆధిపత్యం ఇవ్వబడుతుంది, వారు కఠినాతికఠిన శిక్షలు విధిస్తారు—77, 78
- బనీ ఇస్రాయీల్‌లో అందరూ దారితప్పిన వారు కారు—72
- వారికి ప్రవక్త మహనీయుల్ని నమ్మే పిలుపు నివ్వడం జరుగుతుంది—70-72

బర్కత్

(శుభం)

- అర్థం, వివరణ—30
- అల్లాహ్ బర్కత్ ప్రదాత (శుభంకరుడు) అంటే భావం—30

బర్జఖ్

- సమాధి యాతన (బర్జఖ్ యాతన) రుజువు—128

బానిసత్వం

- బానిసల స్వేచ్ఛకు ఇస్లామ్ సృజించిన విధానాలు—178

బిషారత్

(శుభవార్త)

- అర్థం, వివరణ—270

బీదరికం

- అర్థం, వివరణ—176

(మిస్కీక్ (బీదవాడు) నిర్వచనానికి చూడండి 'జకాత్')

బైబిల్ — 32, 41, 47, 66, 73, 75, 78, 79, 206, 266, 270, 310, 333, 335, 342, 350, 354, 359, 360, 371, 375, 376, 377, 378

- బైబిల్ ఖుర్‌ఆన్‌ల మధ్య విభేదాలు—41, 42, 68, 72, 270, 297, 299, 335, 338, 340, 341, 342, 346, 347, 351, 356, 363, 374, 379
- బైబిల్‌లో యూనుస్ (జోనాహ్) గ్రంథం వాస్తవికత—272, 273

భ

భూవారసత్వం

- అల్లాహ్ తాను కోరిన వారిని తన భూమికి వారసులుగా చేస్తాడు—51, 59, 61

మ

మంత్రజాలం

- దాని వాస్తవికత—56,
- మహిమ, మంత్రజాలాల వ్యత్యాసం—56, 57, 60
- ప్రవక్త, మంత్రగాళ్ళ వ్యత్యాసం—265

మక్కా

(చూడండి, 'ఇబ్రాహీం(అ)', 'ముహమ్మద్' 'కురైష్')

మగ్‌ఫిరత్

(క్షమాపణ)

- ఎటువంటివారికి ప్రాప్తమవుతుంది—69, 112, 135, 137, 286
- ఎటువంటి వారికి ప్రాప్తం కాదు—187
- క్షమాపణకు షరతు—119, 123
- ముష్రికులకు క్షమాపణ కావాలని దుఆ చెయ్యడం అధర్మం—208

మతాలు

- మతపరమయిన వర్గాలు, విభేదాలు— మూల కారణం—241
- ఈ విభేదాల వాస్తవికత ప్రళయదినాన వ్యక్తమవు తుంది—271, 323
- వీటి తీర్పు ఇహలోక జీవితంలో ఎందుకు జరగదు—241
- మతపరమయిన పరిశోధనలో తప్పుడు విధానాలకు ఖుర్‌ఆన్ పట్టు, సరయిన విధానం వైపునకు మార్గ నిర్దేశన—258, 259
- మిథ్యా మతాలకు వ్యతిరేకంగా ఖుర్‌ఆన్ వాదన—15, 16, 18, 246-248

మద్‌యన్

- మద్‌యన్ ప్రజలు—182
- వారి ప్రాంతం, చరిత్ర—44
- మద్‌యన్ ప్రజలు మహనీయ యూసుఫ్‌కాలంలో—341, 352
- వారి నైతిక, మతపరమయిన స్థితి—45, 314
- వారి అసలు మార్గవిహీనత ఏది—45, 315
- హజ్రత్ షుఅయ్‌బ్ నాయకత్వాన్ని స్వీకరించకపోవ డానికి వారి సాకులు—46
- గుణపాఠం గరిపే వారి అంతం—47, 319

మదీనా

(చూడండి, 'అన్సార్', 'ముహమ్మద్', 'మునాఫికులు—కపటులు', 'యూదులు')

మనుమళ్ళు—73

మనోవాంఛ

(హవా)

- మనోవాంఛల అనుసరణకు ఫలితాలు—83, 84

మన్ను వ సల్వా—72

మరణానంతర జీవితం- 14, 16

- దీన్నికాదన్నవారు తిరస్కారులు (కాఫిర్‌లు)—284
- దీని అవకాశం, సంభవానికి ఆధారాలు—31, 229, 230

మసాజిదుల్లాహ్

(అల్లాహ్ ఆరాధనాలయాలు)

- బహుదైవారాధకులు, తిరస్కారులు వాటి పరిరక్షకులు కాలేరు—155
- వాటి పరిరక్షణ బాధ్యత ఎవరిది—156
- వాటిలో బహుదైవారాధకుల ప్రవేశం— షరీఅత్ ఆదేశం—159, 160
- నమాజ్ చేసేందుకు అర్హమయినది దైవ నిష్టపైన ఆధారభూతమయి నిర్మించిన మస్జిద్ మాత్రమే—కలతలు, ఉపద్రవాలు సృష్టించడానికి ఉద్దేశించ బడింది కాదు—199

మస్జిదుల్ హరామ్

- తిరస్కారులు దాని ముతవల్లి (పరిరక్షకులు) కాలేరు—122
- దాని ధర్మబద్ధమయిన ముతవల్లీలు కేవలం ధర్మనిష్ట గల వారే—122
- బహుదైవారాధకులు దాని పరిరక్షణభారం నుండి క్రియాత్మకంగా తొలగించబడ్డారు—146, 155

- బహుదైవారాధకులు దాని సమీపానికి వెళ్ళడం కూడా నిషిద్ధమే—159

మహిమలు

(మోజిజాత్)

- మోజిజా వాస్తవికత—54
- మోజిజా సత్యమయినదనడానికి ఆధారం—54
- మహిమ, మంత్రజాలం- రెంటి వ్యత్యాసం—56, 57, 60
- మహిమల్ని భౌతికమయినవి సహజ సంఘటనలని నిరూపించేవారి తప్పిదం—54
- ప్రవక్తలకు మహిమలు ఎందుకు ఇవ్వబడతాయి—54
- హజ్రత్ సాలిహ్ ఒంటె మహిమ—38, 39, 40, 307
- హజ్రత్ ఇబ్రాహీమ్‌కు ముసలితనంలో సంతానం—309
- హజ్రత్ యూసుఫ్ మహిమ—374
- హజ్రత్ మూసాకు ప్రదానమయిన మహిమలు—54, 56, 57, 60, 72
- ప్రవక్త మహనీయుల(స)కు దైవదౌత్యానికి ఆధారంగా కేవలం ఖుర్‌ఆన్ మహిమ—94
- మక్కా తిరస్కారులు మహిమలు కావాలని కోరడం- వాటికి సమాధానాలు—94, 95, 242, 275, 286

మానవుడు

- మానవ సృష్టిపట్ల ఖుర్‌ఆన్ అభిభాషణ—7, 8, 88
- డార్విన్ పరిణామ సిద్ధాంతం, ఖుర్‌ఆన్—8
- దైవదూతల చేత ఇతనికి సజ్దా చేయించబడింది—7
- ప్రపంచంలో ఇతని స్థానం—7
- ఇతనికి ఆది దినంనాడే వాస్తవికతా జ్ఞానం ఇవ్వ బడింది—80, 81
- అతన్ని పరీక్ష నిమిత్తం సృజించబడింది—284
- మానవులంతా ఒకే జంట ద్వారా సృజించబడ్డారు—88
- మానవ ఆత్మ మరణించి అంతరించిపోదు—128
- మానవ నైజం చెడును ఇష్టపడదు—12
- ఇతనిలో ఔన్నత్యాన్ని, శాశ్వతతను పొందే కోరిక ఉంది—12
- లజ్జ, వ్రీడ, మానవునిలో నిబడీకృతమయి ఉంది—12
- ఇతని అధఃచేతనలో దేవుని ఏకత్వపు సాక్ష్యముంది—81, 82, 243
- ప్రపంచంలోకి రాకపూర్వం ఇతనిచేత దేవుని ఏకత్వం అంగీకరింపజేయబడింది—80, 81
- ప్రారంభంలో మానవులందరి మతం ఒక్కటే—241
- మానవ స్వభావాల్లో, ఆలోచనలు, అలవాట్లలో భిన్నత్వం- సహజావశ్యకతలు—324, 326
- మానవ నైజంలోని బలహీనతలు—235, 285
- మానవుని ఎడల షైతాన్ ఆది శతృత్వం—10, 11, 14
- ఇతన్ని దారి తప్పించడానికి షైతాన్‌నకు ప్రళయం వరకు వ్యవధి—10
- షైతాన్‌కు ఇతనిపై ఎటువంటి అధికారాల్విబడ్డాయి—10, 11
- స్వర్గంలో మానవుడు షైతాన్‌ల మధ్య తొలి ఘర్షణ, దాని ఫలితాలు—13
- అతన్ని దారి తప్పించడానికి షైతాన్ ఎత్తుగడలు—11, 12, 14, 83, 85, 127
- షైతాన్ ఉచ్చు నుండి తప్పించుకునేందుకు అతనికి ఒకే మార్గం—111, 112
- అతనికి సరయిన విధానమేది—13, 19, 29, 40, 41
- అతని మోక్షం దేనిపై ఆధారపడి ఉంది—25
- ఇతని నిజమయిన అభివృద్ధి ఏమార్గంలో—95
- ఇతని వినాశం ఏ మార్గంలో—19, 27
- ఇతని మార్గనిర్దేశనకు దైవదౌత్యం ఆవశ్యకత—15, 16

  ఇతని మార్గనిర్దేశనకు అల్లాహ్ బోధనలు (చూడండి "ఇస్లాం-దాని మౌలిక బోధనలు")

- అతను నైతిక పతనానికి లోనయ్యే కారణాలు—11, 14, 16, 83, 85, 95

  అతను మార్గ విహీనతకు లోనయ్యే కారణాలు (చూడండి "మార్గవిహీనత—దాని కారణాలు")
- తన మార్గవిహీనతకు అతనే బాధ్యుడు—80, 83
- తన ఆచరణవల్ల ఇతరుల జీవితంపైన పడే ప్రభావాలకూ అతనే బాధ్యుడు—21, 22
- మార్గవిహీనతను గ్రహించేవాని బాధ్యత దారి తప్పించే వానికన్నా తక్కువ కాదు—20, 23
- మానవుని బాధ్యత అతని స్వంతశక్తి రీత్యానే—24
- అతను తన ఆచరణలకు దైవం సమక్షంలో బాధ్యుడు—6, 290, 291

మానవులపైన మానవుల హక్కులు
- నిరుపేదల హక్కులు—176
- బాటసారుల హక్కులు—175, 179

మార్గవిహీనత
- దీన్ని అవలంబించి మనిషి స్వయంగా తనకే నష్టం కలిగించుకుంటాడు—278
- మార్గవిహీనతను అవలంబించేవారి బాధ్యత దారి తప్పించేవారి బాధ్యతకన్నా తక్కువ కాదు—20

మార్గవిహీనతకు కారణాలు
- అంధానుకరణ—15, 37, 80, 248, 264, 274, 314, 322, 323
- దేవుని గుణగణాల సరయిన భావన లేకపోవడం—305, 306
- దైవాన్ని మరిచిపోవడం—95
- అల్లాహ్ మార్గబోధన వదలి షైతాన్‌ల బోధనను అనుసరించడం—16
- అల్లాహ్ సన్నిధిలో జవాబుదారీతనం పట్ల ఏమరు పాటుకు లోనవడం—26
- మేము ఏమిచేసినా అల్లాహ్ సన్నిధిలో కొందరు సిఫారసుదారులు మమ్మల్ని కాపాడతారని ఆశించడం—78, 321
- జ్ఞానాన్ని వదలి ఊహను, అనుమానాన్ని అనుసరించడం—248
- దైవం ప్రసాదించిన బుద్ధిని, జ్ఞానేంద్రియాలను వినియోగించకపోవడం—67, 84, 117, 273
- దేవుని ఆయత్‌ల పట్ల ఏమరుపాటు—60, 61, 66, 381
- అవివేక పూర్వకమయిన చరిత్రభావన, చరిత్రలో గుణపాఠం గరిపే వాస్తవాల పట్ల ఉపేక్ష—49, 50, 51
- అంతరాత్మను మోసపుచ్చడం—242, 243
- సత్యానికి విరుద్ధంగా మంకుపట్టు, మొండితనం—52, 53, 56, 60, 61, 66, 172
- దురహంకారం, ఆత్మగర్వం—9, 19, 24, 60, 65, 66
- తన మార్గవిహీనత, పాపకార్యాలకు విధి బలీయమన్న నమ్మకం చోటు చేసుకోవడం—10
- ధర్మం విషయంలో అసలు గంభీరంగా భావించక పోవడం—26
- తన ఆచరణకు బదులుగా ఇతరుల్ని తన దురదృష్టానికి బాధ్యులుగా నిర్ణయించడం—60
- ప్రపంచ జీవితపు బాహ్యరూపానికి మోసపోవడం, ప్రపంచ వ్యామోహంలో కొట్టుకుపోవడం—26, 286, 288, 292
- సంపన్నతలో మత్తుగొనడం—235
- ప్రపంచ వరప్రసాదాలు దైవసన్నిధిలో ఇష్టమయినందుకు, బీదరికం దైవాగ్రహానికి రూఢమయిన సంకేతాలన్న నమ్మకం—240, 292
- నిజాయితీ, సత్యానుసరణ వల్ల ప్రపంచం చెడిపోతుందన్న అభిప్రాయం—46
- తిరస్కారుల పటాటోపం చూసి మోసపోవడం—270
- మార్గవిహీనులయిన జాతుల రాజకీయ, ఆలోచనాత్మక ఆధిక్యతల ప్రభావం—61, 62
- మనిషి ప్రవక్త కాలేడు, ప్రవక్త మనిషీ కాలేడన్న అభిప్రాయం—33, 36, 227, 292
- ప్రవక్తల బోధనలను మరచిపోవడం—76

- దైవవచనాల జ్ఞానమున్నప్పటికీ మనోకాంక్షల అనుసరణ—83, 84
- దైవశాసన విషయంలో సాకులు వెదకడం—164
- మార్గవిహీనతకు సమగ్ర వివరణ—251, 272

మార్గబోధన

- దాని విస్తృత భావం—4, 247, 248
- సత్యమార్గ బోధన అర్థం—247, 248
- మానవులకు సరయిన మార్గదర్శకత్వం కేవలం అల్లాహ్ పంపిన బోధనల్లోనే సాధ్యం—247, 249
- అల్లాహ్ మార్గదర్శకత్వంలో తప్ప ఎవరికీ మార్గ బోధన ప్రాప్తం కాదు—24, 84, 87
- అల్లాహ్ తాను కోరినవారికి మార్గబోధన చేస్తాడు—233
- అల్లాహ్ ఎటువంటివారికి మార్గబోధన చేస్తాడు—233
- మార్గబోధన పొందేవారు ఎవరు—156
- పరలోకాన్ని తిరస్కరించినవారు మార్గబోధన పొందే వారు కారు—252
- మార్గబోధన పొందడానికి తప్పనిసరి షరతులు—230
- మార్గబోధన పొందే ఒకే విధానం, విశ్వాసం, ప్రవక్త అనుసరణ—70
- మార్గబోధనను అనుసరించేవాడు స్వయంగా తనకే మేలు చేసుకుంటాడు—278

మీజాన్

(త్రాసు)

- ప్రళయదినాన ఆచరణలు తూయబడతాయంటే అర్థం—6

మీసాక్

(ప్రమాణం, ఒప్పందం)

- అర్థం, వివరణ—136-138

మునాఫికులు

(కపటులు)

- వారి గుణాలు, వైఖరి—117, 170, 172, 173, 180, 181, 186, 187, 193, 194
- వారసలు తిరస్కారులు—170, 172, 173, 180, 184, 187, 189, 190, 198, 202, 217, 220
- వారు పాపాతురులు—172, 181, 187, 189, 193
- కాపట్యం ఓ అపరిశుద్ధత—193, 220
- ద్వంద్వ స్వభావానికి కారణాలు—186, 193, 218, 221
- ఖుర్ఆన్ అధ్యయనం వల్ల ద్వంద్వ స్వభావిలో కాపట్యపు అపరిశుద్ధత పెరుగుతుంది—220
- కాపట్యపు ప్రభావం మానవశీల స్వభావాలపై—219
- విశ్వాసి, కపటి (ద్వంద్వ స్వభావి) మధ్య వ్యత్యాసం—183
- అపరాధి అయిన విశ్వాసి, కపటి- మధ్య వ్యత్యాసం—196
- విశ్వాసి, కపటి మధ్య వ్యత్యాసం ఎలా బయట పడుతుంది—221
- జమాఅత్ తోటి నమాజ్ మునాఫిక్‌ని విశ్వాసితో వేరుగా ప్రస్ఫుటపరుస్తుంది—172
- మునాఫిక్, పాపం చేసిన విశ్వాసి మధ్య వ్యత్యాసాన్ని ఎలా తెలుసుకోవాలి—197
- ఇస్లామీయ సమాజంలో కపటులు కలిసి ఉండటం వల్ల నష్టం—169, 193, 217-220
- మదీనాలోని మునాఫికుల నైతిక మానసిక స్థితి—173, 174, 179, 193, 194, 196, 199, 221, 222
- బద్ర్ యుద్ధం సందర్భంలో వారి వైఖరి—105, 127
- తబూక్ యుద్ధం సందర్భంలో వారి వైఖరి—144, 145, 168, 169, 170, 171, 172, 180, 186, 187, 190, 192, 193, 198-201
- ప్రవక్త మహనీయుల పట్ల వారి అభ్యంతరాలు—174, 175, 179
- వారి అణిచివేతకు ఖుర్ఆన్‌లో చివరి ఆదేశాలు—147
- వారికి ప్రతిగా ప్రవక్తశ్రీ (స) ఉపాయాలు—147, 185, 188, 189

- వారిపట్ల ఇస్లామీయ సమాజం వైఖరి—185, 189, 193, 196, 220
- వారి విషయంలో ఇస్లామీయ రాజ్యం పాలిసీ—185, 220
- దైవమార్గంలో మునాఫిక్ చేసే ఖర్చు స్వీకరించ బడదు—172
- వారికి క్షమాపణ ప్రాప్తం కాదు—187
- మునాఫికుల అంతం—3, 172, 179, 180, 181, 184, 189, 193, 195, 220

ముహమ్మద్

(సల్లల్లాహు అలైహి వ సల్లమ్)

- నిరక్షరాసి అయిన ప్రవక్త—70, 71, 72, 73
- స్పష్టంగా భయపెట్టేవాడు—87
- భయపెట్టేవాడు, శుభవార్తనిచ్చేవాడు—88, 281, 286
- మానవులందరి వైపునకు సందేశహరునిగా పంప బడ్డారు—72, 253
- గ్రంథవహులకు కూడా ఆయన్ని నమ్మే పిలుపు—71, 72
- తౌరాత్‌లోనూ, ఇంజీల్‌లోనూ అయన ప్రస్తావన—70
- ఆయన్ని విశ్వసించినవారే సాఫల్యం పొందుతారు—70
- ఆయన సందేశాన్ని స్వీకరిస్తే పరిణామాలు—282
- స్వీకరించకపోతే పరిణామాలు—282
- ఆయన్ని బాధపెట్టేవారి అంతం—179
- ఆయన దైవదౌత్యం— ఆధారాలు—87, 237, 238, 239, 242, 331, 379, 380
- ఆయన సందేశం—225, 229, 263, 281, 282, 381
- ఆయన సందేశం దైవప్రవక్తలందరి సందేశమే—263, 290

  ఆయన తెచ్చిన ధర్మం మౌలిక బోధనలు (చూడండి 'ఇస్లామ్')
- ఆయన్ని ఏ కార్యసిద్ధి కొరకు పంపడం జరిగింది—70, 162
- ఆయన ఆవిర్భావానికి అర్థం, ఇక ప్రాతినిధ్య అవ కాశం అరబ్బులకు ఇవ్వబడుతుందన్నమాట—236
- ఆయన దైవదౌత్యానికి నిదర్శనంగా ఖుర్‌ఆన్ తప్ప మరే మహిమ ఇవ్వబడలేదు—94
- తిరస్కారులు మహిమలను కోరడం, దానికి సమాధానాలు—94, 242, 275, 286, 287
- ఆయన దైవదౌత్యానికి పూర్వం, బుద్ధిజ్ఞానాల సరయిన ఉపయోగం ద్వారా దేవుని ఏకత్వపు వాస్తవి కతను గ్రహించారు—290
- వహీ ద్వారా తెలిసిన విషయాలను ఆయన దైవ దౌత్యానికి పూర్వం ఎరుగరు—302, 336, 337
- ఆయన బాధ్యత కేవలం దైవం పంపిన వహీని అనుసరించడమే—94, 237
- ఆయన గోప్య విషయాల జ్ఞాని కాదు—88, 195
- ఆయనకు ప్రళయ సమయం తెలియదు—88
- ఆయనకు స్వయంగా తన లాభనష్టాలపైన అధికారం లేదు—88, 253
- ఆయన మనిషే—226
- దైవదౌత్యానికి పూర్వం ఆయన జీవితం—238, 239
- దైవదౌత్యానికి పూర్వం ఆయన్ని గురించి మక్కా వాసుల అభిప్రాయాలు—238, 307
- ఆయన ఎన్నడూ అజ్ఞానకాలపు చట్టాలను అనుస రించలేదు—370
- దైవదౌత్య కార్యంలో పూర్తిగా నిస్వార్థి—379, 380
- ఆయన అంతర్ దృష్టి—145
- శౌర్యం—143, 144, 145, 158, 167
- దాతృత్వం, విస్తృత సాహసం—159, 189
- తోటి మానవుల ఎడల ప్రేమ, శ్రేయోభిలాష—221, 281
- ఒక నాయకునిగా, జాతి అధినేతగా ఆయన గుణగణాలు - 179, 211, 215
- ఒక నిర్వహణకర్తగా ఆయన గుణగణాలు—144, 146

- ఒక సేనా నాయకునిగా ఆయన గుణగణాలు—144
- ఆయన అరేబియాలో ఇస్లామీయ ఆదేశాలను ఏ ప్రాధాన్యతా క్రమంలో జారీచేశారు—370
- ధర్మవ్యాప్తి కొరకు ఆయనకు ఇవ్వబడిన నిర్దేశనలు—91-95, 246, 324, 352, 353, 354, 381
  (మరిన్ని వివరాలకు చూడండి 'సత్యసందేశం')
- మక్కాలో ఆయనకు, కురైష్ ప్రజలకు మధ్య సంఘర్షణ—34, 47, 52, 87, 90, 91, 120, 121, 283, 286
- ఆయన సందేశం పట్ల వారి ఆశ్చర్యం—226
- వారి అభ్యంతరాలు, అపనిందలు, సందేహాలు, వ్యతిరేకతకు కారణాలు—87, 227, 237, 284, 292, 294, 382
- ప్రభవన కాల ప్రారంభంలో మక్కాలో ఏడేళ్ళ కరవు, అప్పుడు, దాని తరువాత, తిరస్కారుల వైఖరి—50, 235, 242, 243
- తిరస్కారుల మంకుతనం—50, 242, 243, 259, 262, 380, 381
- ఆయన ఎడల వారి వైఖరి, యూసుఫ్ సోదరుల వైఖరి వంటిది—331, 332
- ధర్మంలో ఏదయినా సవరణచేసి ఆయన వారితో సంధి చేసుకోవాలని వారి కోరిక—237
- శిక్ష అవతరింపజేయాలని వారు మాటిమాటికీ ఆయన్ని ఛాలెంజి చేయడం—121, 284
- ఆయన్ని అబద్ధాలాడుతున్నారని తిరస్కరించినప్పటికీ మక్కావాసులకు శిక్ష ఎందుకు పడలేదు—121
- తిరస్కారులు ఆయనపై చెయ్యి చేసుకునేందుకు ఎందుకు భయపడేవారు—318
- మక్కా కాలంలో ఇస్లామ్, ముస్లింల స్థితి—99, 100, 118
- ఆ కాలంలో విశ్వసించినవారు బహుధా యువకులు—266
- కఠిన రోజుల్లో సహనం, స్థయిర్యం వహించాలని అల్లాహ్ ఉపదేశం—278, 286
- మక్కా కాలంలో ఇస్లామీయ సందేశకార్యం ఎంతవరకు జరిగింది—99, 100
- మదీనా కాలం ఎలా ప్రారంభమయ్యింది—100-103
- అకబా ఒప్పందం—100, 101
- హిజ్రత్—100, 101, 167
- సౌర్ గుహ సంఘటన—167
- మక్కా తిరస్కారులు ఆయన హిజ్రత్ చెయ్యడాన్ని ప్రమాదకరంగా భావించేవారు—101, 103
- హిజ్రత్ పరిణామాలు, ప్రభావాలు—101
- మదీనావాసులకు తిరస్కారుల అల్టిమేటమ్, ముస్లిములకు హజ్జ్ కట్టడి—103
- హిజ్రత్ తరువాత మక్కా తిరస్కారులు ముస్లిములను ఎలా వేధించారు—103
- హిజ్రత్ తరువాత ఆయన ఉపాయాలు—103, 129, 138
- హిజ్రత్ తరువాత మదీనా ప్రగతి—187
- కురైష్ పక్షాన యుద్ధం— గిల్లికజ్జాలు ప్రారంభం—103
  బద్ర్ యుద్ధం (చూడండి 'బద్ర్ యుద్ధం')
- హుదైబియా ఒప్పందం భంగమయిన తరువాత ఆయన ఏ కారణాల వల్ల మక్కాపైకి దండెత్తారు—131
- మక్కా విజయం, కురైష్ అంతిమ పరాజయం—143
  తబూక్ యుద్ధం (చూడండి 'తబూక్ యుద్ధం')
- తబూక్ ప్రయాణంలో ఆయన 'సమూద్' శిథిలాలకు వెళ్ళడం, ముస్లిములు దాని ద్వారా గుణపాఠం గ్రహించాలని ఉపదేశం—39
- తబూక్ ప్రయాణంలో ఆయన్ని హత్య చేయాలని కపటుల పన్నాగం—186
- అరేబియాపైన ఇస్లామ్ ఆధిక్యత అంతిమ దశలు—143, 146, 147, 148, 149, 150, 154, 155, 158, 159
- షిర్క్ (బహుదైవారాధన)ను నిర్మూలించడానికి ఆయన చర్యలు—146
- అజ్ఞాన కాలపు ఆచారాల నిర్మూలన—146, 147, 148, 164

- బహుదైవారాధకులకు హజ్జ్ పట్ల నిర్బంధం—148, 159
- హజ్జతుల్ విదా—148, 165
- ప్రాచీన హజ్జ్ విధానాల సంస్కరణ—148
- కాబా పీఠాధిపత్యం నుండి బహుదైవారాధకుల తొలగింపు—155, 156

(మరిన్ని వివరాలకు చూడండి 'నబువ్వత్' (దైవ దౌత్యం)

ముహాజిరీన్

(వలసపోయినవారు)

- బద్ర్ యుద్ధంలో వారు ప్రాణాలొడ్డి పోరాడటం—105, 107

ముష్రిక్

(చూడండి షిర్క్)

'మూతా' యుద్ధం

- దీని ప్రభావాలు, పరిణామాలు—144, 146,

మూ'మిన్

(విశ్వాసి) (చూడండి ఈమాన్)

మూసా (అ) -52-75, 263-270, 281, 319, 323, 335, 336

- ఆయన కాలం—53
- దైవదౌత్యానికి పూర్వపు జీవితం—56
- వ్యక్తిత్వం, సామర్థ్యాలు—56
- ఆయన ప్రభవన కాలంలో బనీ ఇస్రాయీల్—265, 266
- ఆయన సందేశం—54
- ప్రభవన ఉద్దేశ్యం—263, 265
- ఆయనకు ప్రదానమయిన మహిమలు—54, 57, 60, 72
- ఈజిప్ట్‌లో ఆయన బనీఇస్రాయీల్‌ని ఎలా సంఘటిత పరిచారు—268
- ఫిర్‌ఔన్‌కు ఆయన ద్వారా రాజకీయ విప్లవం వస్తుందన్న ప్రమాదం ఎందుకు—55, 264, 265
- అతను ఆయనకు పోటీగా మంత్రగాళ్ళను ఎందుకు పిలిపించాడు—56, 57
- మంత్రగాళ్ళతో పోటీ—55-58, 264
- వారు విశ్వసించడం, అకస్మాత్తుగా వారిలో నైతిక విప్లవం—57, 58
- పిర్‌ఔన్‌కు ఆయన అభిశాపం—269
- ఈజిప్ట్ నుండి బనీఇస్రాయీల్‌ని తీసుకుని బయలు దేరుతారు—61, 270
- బనీఇస్రాయీల్‌తోపాటు బనీ ఇస్రాయీలేతర ముస్లిములూ అనేకమంది ఉన్నారు—375
- సముద్రం దాటినచోటు—62
- బనీఇస్రాయీల్ ఆయన్ని ఓ కాల్పనిక దైవాన్ని కోరుతారు—61, 62
- ఆయనకు షరీఅత్, గ్రంథం ఇవ్వబడతాయి—63, 65
- అల్లాహ్‌ను చూడాలన్న సాహసం, దానికి తౌబా—63
- అల్లాహ్ ఆయనతో మాటలాడటం—63
- హజ్రత్ హారూన్‌ని తన ఖలీఫాగా చేసుకుంటారు—63
- ఆయన వెనకాల బనీఇస్రాయీల్ దూడను దైవంగా చేసుకోవడం—67, 68
- సినాయ్ ఎడారిలో తొలిసారిగా ఇస్రాయీల్ జనగణన చేయిస్తారు—357

(మరిన్ని వివరాలకు చూడండి, 'బనీ ఇస్రాయీల్')

య

యాకూబ్ (అ)

- ఆయన పుట్టుక శుభవార్త—309
- పాలస్తీనాలో ఆయన నివాసస్థలం—333
- ఉన్నతమయిన ఆయన దూరదృష్టి—337, 340, 364, 365, 372
- ఆయన ఉన్నత నైతికత—340, 341
- దైవంపైన ఆయన భరోసా—364, 372

- ఆయన, దైవం అనుగ్రహించిన జ్ఞానం మూలంగా జ్ఞాన సంపన్నుడు—365
- ఆయనలో సహనం—373
- దైవంతో ఆయన సంబంధం—373
- అసాధారణమయిన ఆయన శక్తులు—374
- హజ్రత్ యూసుఫ్ వియోగంతో ఆయన స్థితి—373
- ఆయనకు చూపు తిరిగిరావడం—375
- ఆయన ఈజిప్ట్ వెళ్ళడం—375
- ఈజిప్ట్‌లో ఆయన మునుపు కూడా అపరిచితుడు కాడు—352
- ఆయన వయసు, ఈజిప్ట్‌లో ఆయన నివాస కాలం—375
- ఆయన ధర్మం ఏది—350

యుద్ధం

(చూడండి, 'జిహాద్', 'దైవమార్గంలో పోరాటం')

యుద్ధప్రాప్తి (గనీమత్)

(చూడండి 'ఇస్లామీయ శాసనం')

యూదులు

- వారి నైతిక, ధార్మిక పతనం, దాని కారణాలు—72, 205
- వారి విశ్వాసంలోని లోపాలు—159, 162
- తమ ప్రవక్తల శీలస్వభావాల పట్ల వారి తప్పుడు భావాలు—338, 340, 341, 356, 374
- తమ ప్రవక్తలపైన వారి అపనిందలు—41, 68
- తౌరాత్ పట్ల వారి వైఖరి—205, 206
- సబ్బత్ ఆదేశాలనువారు బహిరంగంగా అతిక్రమించడం—75
- మదీనా యూదుల వైఖరి—129

(మరిన్ని వివరాలకు చూడండి, '(గ్రంథవహులు' 'బనీఇస్రాయీల్' 'ముహమ్మద్(స)'

యూనుస్ (అ)

- ఆయన పరిస్థితులు—272
- ఆయన జాతి విశ్వాసం గైకొనడం— దైవశిక్ష వచ్చిన తరువాత ఎందుకు స్వీకరించడం జరిగింది—272
- బైబిల్‌లో యూనుస్(యోనా) గ్రంథం వాస్తవికత—272
- యూనుస్ జాతి కడపటి వినాశనం—273

యూసుఫ్ (అ)

- యూసుఫ్(అ) గాధ—331-379
- ఆయన గాధ వల్ల నీతి, పరిణామాలు—332-333, 361
- ఈ గాధ ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించడానికి ఉద్దేశ్యం—331
- యూసుఫ్ గాధ, ప్రవక్త మహనీయుల పరిస్థితుల్లో పోలిక—331
- యూసుఫ్ సూరా ప్రవక్తశ్రీ(స) దైవదౌత్యానికి విశద మయిన నిరూపణ—380
- హజ్రత్ యూసుఫ్ పరిస్థితులు—333, 335
- ఆయన కాలంలో ఈజిప్ట్ రాజకుటుంబం—335
- ఆయన పట్ల ఆయన సోదరుల ఈర్ష్య—337, 338
- ఆయన దైవదౌత్యం-శుభవార్త—337
- ఆయన, తండ్రికి ప్రియమయినవారు-ఎందుకు —338
- సోదరుల కుట్ర—338-340
- యూసుఫ్ సోదరుల నైతిక స్థితి—338-340, 370
- బావిలో పడవేయడం—340
- బానిసగా అమ్మివేయడం—341
- బిడారువారి నిజాయితీ రాహిత్యం—341
- ఈజిప్ట్ అధికారి ఇంట చేరుతారు—342
- 'అజీజ్' పదానికి అర్థం—342, 371
- ఈజిప్ట్‌కు చేరేటప్పుడు ఆయన వయస్సు—342
- ప్రపంచ విషయాల అవగాహనకు అల్లాహ్ చేసిన ఏర్పాట్లు—343
- అల్లాహ్ తరఫున 'హుక్మ్', 'ఇల్మ్' (అధికారం, జ్ఞానం) ప్రసాదించడం—342
- హజ్రత్ యూసుఫ్ ఈజిప్ట్ అధికారిని తన 'రబ్' (ప్రభువు) అన్నారన్న అపోహ—343, 344
- జులైఖా దుష్టసంకల్పం, ఆయన దానికి దూరమవడం—343

- ఆయన్ని పాపం నుండి రక్షించిన ఆ దైవం తరఫున అందిన నిదర్శనం ఏది—344
- అల్లాహ్ పక్షాన ఆయన నైతిక శిక్షణ—344, 345
- ఆ కాలంలో ఈజిప్ట్ నైతిక పరిస్థితులు—345, 347, 348
- జులైఖా వంచనా శిల్పం—344
- హజ్రత్ యూసుఫ్ విషయంలో సాక్ష్యం పలికినవాడు ఓ పిల్లవాడు అనే అపోహ—345
- జులైఖా అబద్ధం ఎలా బ్రద్ధలయింది—345
- ఈజిప్ట్ మహిళల్లో జులైఖా ప్రణయ పుకార్లు—347
- ఈజిప్ట్ మహిళలు యూసుఫ్ అందానికి దాసోహ మనడం—347
- హజ్రత్ యూసుఫ్ పవిత్రతకు జులైఖా తొలి సాక్ష్యం—347
- చెరలో పడవేసే బెదిరింపుతో దుష్కార్యానికి ప్రేరేపి స్తుంది—347
- ఆయన పాపం చేయడానికి బదులు ఖైదును స్వీకరి స్తారు—348
- పాపంనుండి రక్షణకు ఆయన దైవాన్ని వేడుకుం టారు—348
- ఆయన శీలస్వభావాల పటిష్ఠత, ఆత్మజ్ఞానం, దైవం వైపునకు మరలడం—348
- నిరపరాధి అయి జైలులో వేయబడతారు—349
- ఈజిప్ట్‌లో 'సేఫ్టీ యాక్టు'—350
- ఈజిప్ట్‌లోని 'సేఫ్టీ యాక్టు' లోనూ ఖైదుకు కాల నిర్ణయం లేదు—350
- ఈ 'సేఫ్టీ యాక్టు'లో 'దేశ ప్రయోజనాల' పేరిట ఏ తప్పిదాలపైన జనం పట్టుబడ తారు—350
- ఈజిప్ట్‌లో హజ్రత్ యూసుఫ్ ప్రతిష్ట ప్రారంభం—349, 350
- ఈజిప్ట్ అధికారగణంపైన ఆయన నైతిక విజయం—349
- జైలులో ఆయన నైతిక పరపతి—351
- జైలులో ఇద్దరు ఖైదీలు తమ కలను వినిపిస్తారు—349, 351
- జైలులో తౌహీద్ (దేవుని ఏకత్వపు) బోధన—350, 351
- హజ్రత్ యూసుఫ్ తన దైవదౌత్య ప్రచారం ఎప్పుడు ప్రారంభించారు—352
- ఆయన ప్రచార విధానంలో విజ్ఞత, వివేచనలు—351, 354
- జైలునుండి విడుదలకు ఉపాయం, ఆయన చేసిన ఈ ఉపాయం దైవ విస్మరణకు ఫలితం కాదు—354
- జైలులో ఆయన పని—354
- ఈజిప్ట్ చక్రవర్తి కల, మత నాయకులు ఏమీ తాత్పర్యం చెప్పలేని స్థితి—353
- హజ్రత్ యూసుఫ్‌ను దాని తాత్పర్యం అడుగుతారు—354
- తాత్పర్యంతోపాటు కరువు నుండి రక్షణకు ఉపా యాలు చెబుతారు—355
- రాజదర్బారులో పిలువనంపటం—356
- విడుదలకు పూర్వం తనను ఖైదుచేసిన ఆ వ్యవహారం విచారణను కోరుతారు—356
- ఆయన స్వీయశ్రేష్ఠత—357
- ఆయన పవిత్రత పట్ల ఈజిప్ట్ నారీమణుల ఏకగ్రీవ సాక్ష్యం—356
- స్వయంగా జులైఖా కూడా తిరిగి సాక్ష్యం ఇస్తుంది—356
- ఆయన ఉన్నత శిఖరాలకు చేరడానికి వాస్తవ కార ణాలు—357, 359
- ఆయన ఆత్మగర్వానికి అతీతులు, పరిశుద్ధులు—358
- రాజును కలుసుకోవడం-ఆయన హోదా ఇచ్చే ప్రతిపాదన—359
- ఈజిప్ట్ రాజ్యానికి సర్వాధికారిగా నియుక్తులవు తారు—359, 360, 361
- ఆయనకు 'అజీజ్' బిరుదు—371, 373
- జులైఖాతో ఆయన వివాహం తప్పుడు ఉల్లేఖనం—342, 371
- ఆయన తిరస్కార వ్యవస్థను నడపడానికి ఈజిప్ట్ రాజ ఉద్యోగంలో చేరలేదు—360

- తిరస్కార శాసనాల అనుసరణకు హజ్రత్ యూసుఫ్ సచ్చరితను నిదర్శనంగా చూపే వ్యక్తుల తప్పిదం—368, 370
- ఈజిప్ట్ చక్రవర్తి ముస్లిమయ్యాడన్న ఉల్లేఖనం—361
- హజ్రత్ యూసుఫ్ పరిపాలనా సౌందర్యం—362
- యూసుఫ్ సోదరుల తొలి రాక—362
- యూసుఫ్(అ) తన సోదరుడు బిన్ యమీన్‌ని తీసుకురావాలని సోదరుల్ని కోరుతారు—362
- బిన్ యమీన్ ఆయనకు స్వంత సోదరులు—338
- బిన్ యమీన్ రక్షణకు హజ్రత్ యాకూబ్ ముందస్తు ఉపాయాలు—364
- యూసుఫ్ సోదరులు రెండవ రాక, బిన్ యమీన్‌ని ఆయన కలుసుకోవడం-ఆయన్ని తన వద్ద ఉంచుకునేందుకు ఆయన ఉపాయాలు—365, 367
- అల్లాహ్, ఈజిప్ట్ రాచరిక శాసనాన్ని అమలుపరుచ కుండా ఎలా కాపాడాడు—367, 368
- హజ్రత్ యూసుఫ్ సంయమనం—370
- ఆయన బిన్ యమీన్‌ని ఆపుకుంటారు—371, 372
- ఆయన 'తౌరియా'—371
- యూసుఫ్ సోదరులు తిరిగిపోవడం, హజ్రత్ యాకూబ్ పరిస్థితి—372, 373
- యూసుఫ్ సోదరుల మూడవ రాక, హజ్రత్ యూసుఫ్ తన్నుతాను ప్రకటించు కోవడం—373, 374
- సోదరులు తమ తప్పిదాన్ని ఒప్పుకోవడం, ఆయన వారిని క్షమించడం—374
- హజ్రత్ యూసుఫ్ మహిమ—హజ్రత్ యూకూబ్‌కు పోయిన కంటిచూపు వస్తుంది—374, 375
- బనీ ఇస్రాయీల్, హజ్రత్ యాకూబ్ ఈజిప్ట్ చేరడం—374, 375
- హజ్రత్ యూసుఫ్ కడపటి ప్రసంగం- తల్లిదండ్రులు, సోదరుల సమక్షంలో—377, 378
- ఆయన బాల్యంలో కన్న కలకు తాత్పర్యం—377
- తల్లిదండ్రులు, సోదరులు ఆయనకు ఏ భావంలో సజ్దా చేశారు—377
- యూసుఫ్ శీలస్వభావాల చరిత్రపైన ఓ సమీక్ష—378, 379

ర

రబ్

(ప్రభువు, పోషకుడు)

- అల్లాహ్ మాత్రమే సకల జగతికి ప్రభువు—28, 32, 35, 53, 57, 249
- ఆయనే మానవుల ప్రభువు—28, 227, 228, 245, 246, 294, 304
- ఒకరిని చట్టనిర్మాతగా అంగీకరించి అతని విధి నిషేధాలను ఎదురు ప్రశ్నించకుండా పాటించడం నిజానికి అతన్ని తన ప్రభువుగా నమ్మడన్నమాట—15
- ఒకరిని రాజుగా దేశానికి సర్వసత్తాక పాలకునిగా అంగీకరించడం అతన్ని తన ప్రభువుగా ఒప్పుకోవ డమే—351, 353, 357

రసూల్

'దైవదూత' అనే అర్థంలో, చూడండి 'దైవదూత'
'ప్రవక్త' అనే అర్థంలో, చూడండి "దైవ దౌత్యం"

రహ్మత్

(కారుణ్యం)

- విశ్వవ్యవస్థ అల్లాహ్ కారుణ్యం ఆధారంగా స్థాపిత మయి ఉంది—70
- 'రహ్మత్' వర్షం అనే అర్థంలో—31
- సత్యజ్ఞానం అల్లాహ్ కారుణ్యమే—293, 307
- విభేదాల నుండి రక్షించబడటం దైవకారుణ్యమే—325
- పాపంనుండి తప్పించుకోవడం అల్లాహ్ కారు ణ్యమే—358
- దైవకారుణ్యం పట్ల నిరాశ చెందడం తిరస్కారులు, మార్గవిహీనుల పని—373
- అల్లాహ్ కారుణ్యం ఎటువంటి వారికి ప్రాప్తమవు తుంది—29, 33, 70, 157, 183, 194, 310, 319

- దైవకారుణ్యం పొందే మార్గం—94

రబ్బానియ్యత్

(సన్యాసత్వం)

- సన్యాసత్వం బోధించే ధర్మమేదీ దైవం పక్షాన కాజాలదు—18
- ఇస్లామ్‌లో సన్యాసత్వం లేదు—17

ల

లూత్ (అ)

- ఆయన గాథ—41-42, 309, 310, 312-313
- లూత్ జాతి ప్రాంతం—41
- లూత్ జాతి జనావాసాలకు 'మూతఫికాత్" అని అంటారు—183
- లూత్ జాతి నైతిక పతనం—42, 43, 312
- హజ్రత్ లూత్ (అ) సతీమణి అంతం—42

వ

వలీ

- మనిషి ఎవరినయితే ఎదురు ప్రశ్నవేయక విధేయత పాటిస్తాడో అతన్ని తన వలీ చేసుకున్నాడన్నమాట—4
- అల్లాహ్‌ను తప్ప ఇతరుల్ని ఎవరినీ వలీ చేసుకోకండి—4
- విశ్వసించనివారి వలీ షైతాన్—14
- సదాచారుల వలీ అల్లాహ్ ఒక్కడే—90
- భయభక్తులు గల విశ్వాసులు అల్లాహ్‌కు వలీ (సన్నిహితులన్న అర్థంలో) అవుతారు—258
- 'వలీ'కి వివరణ-ఒక శాసనాంగ పరిభాషగా—136

వహీ

- ఆలోచనకు ప్రేరణ అనే అర్థంలో—340
- ప్రవక్తకాని వారికి వహీ—340
- దైవదూతలు (మలాయిక)కు వహీ—114
- ప్రవక్తల వద్దకు దైవసందేశ వహీ—226, 382
- దైవసందేశ వహీ దైవకారుణ్యం—293, 307
- దైవసందేశ వహీకి కేవలం 'ఇల్మ్' (జ్ఞానం) ప్రసాదించే పదం—342
- ప్రవక్తలకు వచ్చే వహీ కేవలం ప్రజలకు అందజేసే బోధనలు మటుకే కాదు, ఇతర నిర్దేశాలూ అందుతాయి—57, 73, 268, 295
- వహీ ద్వారా ఖుర్‌ఆన్ అవతరణ—237, 286, 302, 336, 379

వారసత్వం

(చూడండి ఇస్లామీయ శాసనాంగం)

విద్య

- ఇస్లామ్‌లో విద్య లక్ష్యం—218
- ఇస్లామీయ రాజ్యం విద్యావిధానం ఎలా ఉండాలి—218-219
- ఇస్లామీయ ప్రభుత్వంలో అరేబియా అజ్ఞానాన్ని దూరం చేయడానికి చేపట్టిన ప్రయత్నాలు—218
- ప్రస్తుత మత విద్యలోని మౌలికమయిన లోపాలు—219

విధి

- అదృష్ట నిర్మాణమయినా విచ్ఛిత్తి అయిన దైవాధీనం—60
- అల్లాహ్ కోరిన దానికెదురుగా మానవుల ఉపాయాలు పనిచేయవు—331, 332, 364, 365
- తాను కోరిన వారిని అల్లాహ్ తన అనుగ్రహంతో సంపన్నునిగా చేస్తాడు—159
- ఆయన అనుగ్రహాన్ని ఎవరూ ఆపలేరు—276
- ఆయన విధించిన కష్టాన్ని ఎవరూ దూరం చేయలేరు—276
- విజయం ఆయన అనుజ్ఞతోనే ప్రాప్తమవుతుంది—133
- జనుల హృదయాలను కలపడం, సమైక్యత సృష్టించడం ఆయన పనే—132
- ఆయన తాను కోరినవారిని భూమికి వారసులుగా చేస్తాడు—59, 61

- ప్రతి వ్యక్తి తన విధివ్రాతనుబట్టి తన వాటాను పొందు తాడు—20
- ప్రతి జాతికి ఒక ఆచరణా వ్యవధి నిర్ణయమవు తుంది—19, 253
- మార్గబోధన అయినా మార్గవిహీనత అయినా అల్లాహ్ ఆధీనంలోఉంది—244
- దుష్టజనుల ఆచరణ వారికి అందంగా చేయబడు తుంది—235
- మానవునికి సంకల్పం, అవలంబనల అధికారం ఇవ్వడం, తిరస్కారం, విశ్వాసాల నిర్ణయానికి స్వేచ్ఛగా వదలడం సరిగ్గా దైవనిర్ణయమే—274
- మానవులలో భిన్నత్వానికి అసలు కారణం, అల్లాహ్ మానవునికి ఎన్నుకునే, సంకల్పించుకునే స్వేచ్ఛ నివ్వడం—325, 326
- సన్మార్గ బోధన గ్రహించేవాడు స్వయంగా తనకే మేలు చేసుకుంటాడు, మార్గవిహీనత గ్రహించేవాడు స్వయంగా తనకే నష్టం చేకూర్చుకుంటాడు—278
- మానవ స్వేచ్ఛ—వాస్తవికత—202
- మానవ ప్రయత్నం, దైవనిర్ణయం— రెంటి పరస్పర సంబంధం—299, 315
- మానవ సంకల్పం నెరవేరడం దైవనిర్ణయంపైన ఆధారపడి ఉంది—46
- తన మార్గవిహీనతకు దైవాన్ని బాధ్యునిగా చెప్పడం షైతాన్ చర్య—10
- జాతుల అదృష్ట నిర్మాణ-విచ్ఛిన్నతలకు సంబంధిం చిన అల్లాహ్ నియమం—128, 165, 182, 303, 324, 325, 326
- దారిచూపడమయినా, దారి చూపకపోవడమయినా-అందులో దైవ నియమం—300
- అల్లాహ్ ఒకరికి దారిచూపడం, మరొకరికి దారి చూపకపోవడం అంటే భావం—69, 84, 210, 294
- అల్లాహ్ ఎవరినయినా ఉపద్రవ పరీక్షలో పడ వేయడం అంటే—220
- కొందరిని నరకం కొరకే పుట్టించడం అంటే భావం—84
- ఎటువంటి వారి హృదయాలకు ముద్ర వేయబడు తుంది—51, 190, 192, 262
- ఎటువంటి వారిని మార్గవిహీనతకు గురిచేయడం జరుగుతుంది—66, 87
- మార్గవిహీనతకు గురిచేసే విధానాలు—65, 66
- ఎటువంటి వారికి సదాచరణకు, విశ్వాసానికి సద్బుద్ధి ఇవ్వబడదు—117, 169, 246, 269, 271, 273
- ఎటువంటివారిని సన్మార్గ బోధనకు దూరంగా ఉంచడం జరుగుతుంది—156, 157, 164, 187, 201
- ఎటువంటివారి అంతర్యాలను సత్యానికి విముఖం చెయ్యడం జరుగుతుంది—220
- ఎటువంటివారిని దారితప్పి తిరగాడటానికి వదిలి వేయడం జరుగుతుంది—235, 242
- ఎటువంటి వారి హృదయాలపైన తిరస్కారానికి ఆధిక్యతనివ్వడం జరుగుతుంది—189
- ఎటువంటివారి హృదయాలలో కాపట్యం సృష్టించ బడుతుంది—187
- ఎటువంటివారిని చెడునుండి రక్షించబడుతుంది—368
- ఎటువంటివారికి సన్మార్గ బోధన ప్రసాదించబడు తుంది—233
- విధిపట్ల నమ్మకం— దాని నైతిక పరిణామాలు—170, 332, 333

శ

శనివారపు వాళ్ళు— 74 - 76

శిక్ష, యాతన

(అజాబ్)

- ప్రపంచ శిక్షలోగల విజ్ఞత—296
- ప్రపంచ శిక్ష-అసలు స్థానం—6, 321
- శిక్ష విధించే ముందు అవిధేయులకు అల్లాహ్ సరిజేసుకునే అవకాశాలు చాలినంతగా ఇస్తాడు—235, 242

- ప్రపంచంలో శిక్ష అవతరించే నియమం—5, 33, 34, 38, 43, 49, 50, 51, 60, 74-76, 85, 118, 120, 121, 128, 165, 235-236, 254, 272, 274, 281, 295, 296, 300, 305, 307, 308, 313, 319, 320, 324, 325, 326, 382
- ప్రపంచంలో శిక్ష అవతరించే విభిన్నరూపాలు—33, 40, 42, 47, 49, 50, 60, 69, 77, 122, 128, 153, 158, 165, 171, 172, 189, 195, 236, 262, 270, 295-299, 308, 312, 313, 319
- ప్రవక్తను తిరస్కరిస్తే శిక్ష ఎప్పుడు అవతరిస్తుంది—121, 295
- దేవుని శిక్ష తీవ్రత—254
- దేవుని శిక్ష పట్ల నిశ్చింతగా ఉండరాదు—381
- దేవుని శిక్షను దాటవేయలేము—254, 284, 294, 311, 382
- దాన్నుండి ఎవ్వరూ కాపాడలేరు—297
- సమాధి శిక్ష (బర్జఖ్ శిక్ష) — దాని నిరూపణ—128
- పరలోకంలో శిక్ష నియమం—20, 23, 24, 128
- పరలోక శిక్ష ఎటువంటివారికి—163, 180, 181, 187, 190, 195, 229, 254, 259, 282, 290, 291
- నిత్యత గల శిక్ష—254

శుభవార్త

- అర్థం, వివరణ—269

ష

షరీఅత్

(ధర్మశాస్త్రం)

- షరీఅత్ ప్రసాదించడం అల్లాహ్ కృప—257

షరీఅత్‌లో విజ్ఞత

- కొత్త ఆదేశాలను జారీ చేసే ముందు తగిన వాతావరణాన్ని సృజించడం అవసరం—370
- ఆదేశాలు విధించడంలో క్రమానుగతి పాటించడం—370
- ఇస్లామ్‌లో ఆరాధనలకు చంద్రమానం తేదీలు ఎందుకు?—165

షిర్క్

(బహుదైవారాధన)

- దాని వాస్తవికత, వివరణ—89-91, 161, 162, 241, 276, 277
- మధ్యవర్తిత్వం, సిఫారసుకు సంబంధించిన బహుదైవ భావనా ప్రధానమయిన భావనలు—241
- షిర్క్ మతంలోని మూడు అంశాలు—91
- గోప్యమయిన షిర్క్-దాని నష్టాలు—277
- అరేబియా ముష్రికుల షిర్క్ ఏ విధమయినది—89-91, 241, 246, 275
- మనిషి షిర్క్‌కు లోనవడానికి కారణాలు—306, 381
- మానవాళిలో పురోహితులు, పాదరీల పుట్టుక ఎలా జరిగింది—306
- షిర్క్‌కు వ్యతిరేకంగా ఖుర్‌ఆన్ ఆధారాలు—37, 68, 88-90, 241, 243, 244, 246, 247, 248, 258-262, 275, 277, 287, 288, 305, 306, 319, 322, 350, 353, 381, 382
- దానికి అల్లాహ్ ఎటువంటి సాధికార ప్రమాణాన్నీ అవతరింపజేయలేదు—18, 37
- దాని మూలాధారం కేవలం ఊహా అనుమానాలే—258
- దాన్ని సమర్థిస్తూ ఏ ఆధారం, ప్రమాణం లేదు—259
- అదొక అజ్ఞానం—61
- అది కేవలం అబద్ధం—302
- అది ఆసాంతం మిథ్య—61
- అది దౌర్జన్యం—67, 276
- అది అల్లాహ్ పట్ల కృతఘ్నత—350
- ముష్రికులు కేవలం అంధానుకరణ చేసేవారు—248, 249, 307, 322

- వారి ఆరాధ్యులకు, తమను పూజించడం జరుగుతుందన్న విషయం ఏమాత్రం తెలియదు—245
- వారి ఆరాధ్యులు ఎన్నడూ వారిని దైవశిక్ష నుండి కాపాడలేకపోయారు—320
- వారి నమ్మకాలన్నీ మిథ్యా నమ్మకాలని పరలోకంలో తేలిపోతుంది—245, 321
- ముష్రికుల అధఃచేతనలో షిర్క్ అసత్యమని, తౌహీద్ సత్య మనీ నమ్మకముంటుందనే నిరూపణ—243
- వారి ఆచరణలన్నీ వృధాపోతాయి—155
- ప్రపంచంలో షిర్క్ ఫలితాలు—69, 155
- పరలోకంలో షిర్క్ ఫలితాలు—69, 155
- ముష్రికులు ఏ భావంలో అపరిశుద్ధులు—160
- ముష్రికులకు పాప క్షమాపణ ధర్మవిరుద్ధం—208
- మస్జిదుల్లో ముష్రికుల ప్రవేశం—160

షుఅయ్‌బ్ (అ)

- ఆయన గాథ—44-47, 314-319
- ఆయన శీలస్వభావాలు—315, 316
- తన జాతిలో ఆయన స్థానం—317

షైతాన్

- వాడి సృష్టి పదార్థం—9
- వాడి అహంకారం—9
- వాని ప్రత్యేకతలు—5, 14, 127
- తన మార్గవిహీనతకుగాను దైవాన్ని నిందిస్తాడు—10
- దైవిక శక్తిని ఎదుర్కొనేందుకు భయపడతాడు—127
- ఆదమ్(అ)కు సజ్దాచేసేందుకు వాడి నిరాకరణ—9
- మానవ ఘనతను కాదనడానికి దైవాన్ని ఛాలెంజి చేస్తాడు—10
- మానవుణ్ణి దారి తప్పించే దృఢసంకల్పం చేసుకుంటాడు—10
- వాడికి ప్రళయం వరకు వ్యవధినివ్వబడింది, తన ఈ సంకల్పాన్ని నెరవేర్చు కునేందుకు—10
- వాడికి మానవునిపైన ఎటువంటి అధికారాలివ్వ బడ్డాయి—9, 10
- స్వర్గంలో మానవుడితో అతని తొలి భేటి, దాని ఫలితాలు—11, 14
- వాడు మానవుని ఆది శత్రువు—10, 11, 14, 337
- మానవుని లజ్జావిహీనునిగా చేయదలుస్తాడు—11, 14
- వాడి మార్గదర్శనంలో మనిషి తన సహజ ప్రకృతికే విముఖుడయిపోతాడు—15
- వాడి అనుసరణ మనిషిని తప్పనిసరిగా దారి తప్పిస్తుంది—16
- మానవుణ్ణి దారి తప్పించేందుకు వాడి ఎత్తుగడలు—12, 127
- వాడు మానవుణ్ణి ఏవిధంగా ప్రపంచవ్యామోహపరునిగా చేస్తాడు—83, 84
- మానవుని హృదయంలో పిరికితనం ఉత్పన్నం చేస్తాడు—114
- విశ్వసించనివారి సంరక్షకుడు—14
- సత్యసందేశాన్ని పరాజితం చేసేందుకు వాడి ఎత్తుగడలు—91

స

సజ్దా

- పారిభాషిక 'సజ్దా', నిఘంటువు 'సజ్దా'లో తేడా—377
- వెనుకటి షరీఅత్ (ధర్మశాస్త్రాల)లో దైవేతరులకు సజ్దా చెయ్యడం ధర్మసమ్మతం అన్న అభిప్రాయం తప్పు—377, 378
- ఖుర్‌ఆన్‌లో ఎన్ని సజ్దాలున్నాయి—96
- తిలావత్ సజ్దా, దాని వివేచన, దాని ఆదేశాలు—96

సత్యం

- దాని వివరణ—247, 248
- అల్లాహ్ విశ్వవ్యవస్థను 'సత్య' ప్రధానంగా సృష్టించాడు—230
- సత్యం వైపునకు మార్గబోధన అల్లాహ్ మాత్రమే చేయగలడు—247

- సత్యాన్ని అవలంబించడం మనిషికి ప్రయోజనకరం, తిరస్కరించడం అతనికే నష్టదాయకం—278
- అల్లాహ్ సత్యాన్ని సత్యంగా నిరూపించి తీరుతాడు—264

సత్యధర్మం
(చూడండి 'ఇస్లాం')

సత్యసందేశం
దీనికి సరయిన పద్ధతి (చూడండి 'ప్రచార విజ్ఞత)
- దీని సఫలత సాధనా సంపత్తి పైన ఆధారపడిలేదు—52, 333, 361
- దీని వెల్లడి అజ్ఞాన సమాజంలో ఏవిధంగా కలకలం రేపుతుంది—307
- దాని సున్నితమయిన దశలు—267, 268
- దాని మార్గాన అవరోధాలు—269
- ఇందులో సహనం ప్రాముఖ్యత—270, 278, 286, 323, 324
- ఇందులో బుద్ధీవివేకాలు, సరయిన చింతనా విధానం ప్రాముఖ్యత—270
- ఇందులో నమాజ్ ప్రాముఖ్యత—324
- ఇందులో జమాఅత్‌తోపాటు నమాజ్ ప్రాముఖ్యత—268
- సత్యసందేశకుడు ధర్మం విషయంలో సంధి, సర్దుబాటు, వెనుకంజ వేయడం ఇత్యాది విషయాలకు సన్నద్ధుడు కారాదు—323
- అతను అజ్ఞానపు చట్టాలను అనుసరించరాదు—369
- అతను విభేదాల వల్ల భయపడరాదు—323
- అతను మంచిద్వారా చెడులను వారించాలి—324

సదకా
(చూడండి 'జకాత్')

సదాచరణ
- దీని అర్థం—216
- సదాచారుల గుణగణాలు—286
- దీని సద్ఫలితం—19
(మరిన్ని వివరాలకు చూడండి 'ఈమాన్' విశ్వాసం)

సదాచారులు
- ఎటువంటివారు—79

సద్ఫలితం, శిక్ష
- దేవుని ప్రతిక్రియ శాసనం - ఆధారాలు మానవ చరిత్రలు—320, 321
- ప్రతి వ్యక్తికి ఫలితం అతని ఆచరణ ప్రకారం—66, 85, 127, 128, 254
- ప్రతి ఒక్కరికి అతను చేసినదాని పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది—322
- దేవుని అవిధేయతకు పాల్పడే ఎంతటి పెద్దవారయినా శిక్ష నుండి తప్పించుకోలేడు—237
- సత్కార్యాలకు సద్ఫలితం ఇవ్వడంలో దైవశాసనం, చెడులకు శిక్షనివ్వడంకన్నా భిన్నమయినది—216, 245
- ఆచరణకు ప్రతిఫలం సరిగ్గా, న్యాయంగా ఇవ్వబడుతుంది—253, 254
- దేవుని నిష్పక్షపాత న్యాయం—43, 281, 297-302, 311, 313

సబ్త్
(సబ్బత్)
- యూదు షరీఅత్‌లో దీనిచట్టం—75
- బనీఇస్రాయీల్ సబ్త్‌ని భంగపరచడం-దాని శిక్ష—76

సమూద్
(జాతి) — 182, 319
- ఆద్ జాతి తరువాత భువిలో ప్రతినిధులుగా చేయబడతారు—38
- వారి చరిత్ర, ప్రాంతం, పురావస్తు అవశేషాలు—38, 39, 40
- హజ్రత్ సాలిహ్ సందేశానికి ప్రతిగా వారి వైఖరి, పరిణామం—38-41, 305, 308

సలాత్ —
(కారుణ్యార్థం ప్రార్థన అనే భావంలో)—194, 196

సలాత్
(నమాజ్ అనే భావంలో) చూడండి 'నమాజ్'

సహనం—58, 59, 278
(సబ్రీ)
- దాని అర్థం—126, 286
- సబ్రున్ జమీల్ (ఉత్తమ సహనం) ఏది—340, 372
- దాని నైతిక ప్రాముఖ్యం—133, 134, 286
- ధర్మసందేశంలో దాని ప్రాముఖ్యం—270, 302, 324
- దాని శుభాలు, ఫలితాలు—61, 374
- అల్లాహ్ సహనశీలురతోపాటు ఉన్నాడు—126, 133

సహాబా మహనీయులు
(ప్రవక్త సహచరులు)
- వీరి విశ్వాస సత్యత పట్ల ఖుర్ఆన్ నిర్ణయాత్మక మయిన సాక్ష్యం—137
- వీరు దైవసన్నిధిలో స్వీకృతి పొందడం, స్వర్గవాసు లవడం పట్ల ఖుర్ఆన్ సాక్ష్యం—195
- ప్రవక్తశ్రీ (స)కి తోడ్పాటునివ్వడం అంటే ఏమిటో వారికి బాగా తెలుసు—100, 101
- బద్ర్ యుద్ధంలో వారి త్యాగాలు—105, 107
- వారి త్యాగాలు తబూక్ యుద్ధ సందర్భంలో—145
- ఖుర్ఆర్ పరిరక్షణకు వారు చేసిన ఏర్పాట్లు—141
- వారి సంస్థాగత సుశిక్షణ, క్రమశిక్షణ, నియమాను సరణ, వారి అత్యున్నత నైతిక ప్రమాణం—211-215

సాక్ష్యం
(చూడండి 'ఇస్లామ్ శాసనాంగం')

సాలిహ్ (అ)
- ఆయన గాధ—38-41, 305, 308
- ఆయన బోధనలు—38, 305
- దైవదౌత్యానికి పూర్వం జాతీలో ఆయన స్థానం—307
- ఆయన మహిమ—39, 40, 41, 307, 308
- సమూద్ వినాశం తరువాత సినాయ్ ద్వీపకల్పంలో ఆయన నివాసం—65, 308
- సాలిహ్ (అ) జాతి—316

సిద్దీక్
- దాని అర్థం—355

సిఫారసు
- సిఫారసుకు సంబంధించిన బహుదైవ భావనా విశ్వాసం, దాని ఖండన—241
- సిఫారసుకు సంబంధించిన ఇస్లామీయ విశ్వాసం—228
- ఇస్లామీయ విశ్వాసం, బహుదైవభావనా విశ్వాసా లలో వ్యత్యాసం—311, 321
- హజ్రత్ నూహ్(అ) తన కుమారుని విషయంలో చేసిన సిఫారసు స్వీకరించబడలేదు—300
- హజ్రత్ ఇబ్రాహీం(అ) లూత్ జాతి కొరకు చేసిన సిఫారసు స్వీకరించబడలేదు—310, 311
- ప్రవక్త మహనీయులకు చెప్పబడింది, నీవు 70 పర్యాయాలు మునాఫికుల కొరకు క్షమాభిక్షకై దుఆ చేసినా అల్లాహ్ వారిని క్షమించడు—187
- పరలోకంలో ముష్రికుల సిఫారసు విశ్వాసం తప్పయి నదిగా రుజువవుతుంది—27, 291, 321

సులైమాన్ (అ)
- ఆయన సైనిక బలం, యుద్ధనౌక—75

స్వర్గం
- ఎటువంటి వారికి?—24, 157, 183, 190, 195, 202, 233, 244, 291, 322
- దాని స్థితి—24, 157, 183, 195, 233, 244, 322
- అది శాశ్వతం—24, 157, 183, 190, 195, 244, 291, 322
- మనిషి తన సదాచారాల ద్వారా దాన్ని పొందు తాడు—24
- స్వర్గవాసులకు దేవుని అనుగ్రహాలు—25, 26
- స్వర్గవాసుల నైతికత—25, 234
- అక్కడ ప్రవేశానికి పూర్వం ప్రపంచ జీవితంలోని సమస్త మచ్చలు ప్రక్షాళించబడతాయి—24

- స్వర్గవాసుల హృదయాలనుండి పరస్పర వైషమ్యాలు తొలగించబడతాయి—24
- స్వర్గంలో ప్రవేశించలేనివారెవరు—24, 148
- దాని వరప్రసాదాలు తిరస్కారులకు నిషిద్ధం—26
- స్వర్గవాసులు, నరకవాసుల మధ్య సంభాషణ—26
- అక్కడ 'ఆదమ్', 'హవ్వా'ల నివాసం, పరీక్ష—11-13

హా

హజ్జ్

- దాని ప్రాచీన పద్ధతుల సంస్కరణ—148, 165, 166
- హజ్జుల్ అక్బర్ లేదా పెద్ద హజ్జ్ దినం అంటే ఉద్దేశం—150

హజ్జతుల్ విదా (చూడండి 'ముహమ్మద్(స)'

హనీఫ్

(ఏకోన్ముఖుడు)

- అర్థం, వివరణ—276

హలాల్, హరామ్

(ధర్మాధర్మాలు)

- మానవునికి స్వయంగానే హలాల్ హరామ్‌ల పరిధులు నిర్ణయించుకునే అధికారంలేదు— 255-257

హవ్వా

- ఆవిడ, ఆదమ్(అ)ని దారితప్పించడంలో షైతాన్‌కు ఏజెంట్‌గా వ్యవహరించారనడాన్ని ఖుర్‌ఆన్ ఖండిస్తుంది—12

హారూన్ (అ)—57, 263

- హజ్రత్ మూసా లేని సందర్భంలో ఆయనస్థానే పని చేశారు—63
- ఆయన ప్రాతినిధ్యంలోనే బనీఇస్రాయీల్ దూడను దేవతగా చేసుకున్నారు—67
- ఆయనపైన యూదులు మోపిన అపనింద—68

హిజ్రత్

(వలసపోవడం)

ప్రవక్త మహనీయుల హిజ్రత్ (చూడండి 'ముహమ్మద్')

హిజ్రత్-చట్టపరమయిన ప్రభావాలు (చూడండి ఇస్లామీయ శాసనాంగం, రాజ్యాంగ శాసనం')

హుదూదుల్లాహ్

(దేవుని పరిధులు)

- ఇవి తెలియకపోవడం మనిషిని కాపట్యంలో, అజ్ఞానంలో పడవేస్తుంది—193
- వీటిని కాపాడటం విశ్వాసుల ప్రత్యేకత—206
- వీటిని కాపాడటం-దాని విస్తృత భావం—207, 208

హునైన్ యుద్ధం

- అరేబియా తిరస్కారుల శక్తి చిరకాలానికిగాను అంతమయిపోయిన చివరి పోరాటం—143
- ఇందులో తొలుత ముస్లిములకు ఎదురయిన పరాజయానికి కారణాలు—158
- ఇందులో అల్లాహ్ ఏవిధంగా ముస్లిములను ఆదుకున్నాడు—158
- దీని ప్రభావం ఇస్లామ్ వ్యాప్తి విషయంలో—159

హూద్ (అ)

- ఆయన గాధ—35-37, 302-305
- ఆయన బోధన—35, 36
- హూద్ జాతి—316

Notes

Notes